UNIVERSAL
LIBRARY

OU_204338

UNIVERSAL
LIBRARY

OUP—391 - 29-4-72—10,000

OSMANIA UNIVERSITY LIBRARY

Call No. T 8 1 R17M Accession No. T1098

Author

Title శ్రీరామయ్యతో మోథానకొన్ని ఘట్టాలశ్రేష్ఠ

This book should be returned on or before the date last marked **below.**

శ్రీ రామాయణా యోధ్యాకాణ్డఫలశ్రుతిః.

పట్టాభిషేకసంభారా న్వసిషేణ ప్రచోదితాత్,
శృణ్వ న్నహీపతి ర్భూత్వా స్థిరం రాజ్య మవాప్నుయాత్.
తురీయవర్ణక మిదం బ్రహ్మవిష్ణుశివాత్మకం,
శ్రుణ్వతాం సర్వపాపఘ్నం సంసారభయనాశనమ్.
వనవాసస్య సంఖ్యాయే త్యత్ర పంచమవర్ణకం,
గాయత్ర్యా మానస శ్చ్రుత్వా సూర్యద్వారా త్పరంవ్రజేత్.
రాజా సత్యంచ ధర్మజ్ఞే త్యత్ర షష్ఠాక్షరం బుధః,
శ్రుత్వా దేవా నుమాప్నోతి రాఘవస్య సరూపతామ్.
నిరీక్ష్య స ముహూర్తం తి్వత్యత్ర దేవ్యా స్తు స ప్తమం,
వర్ణం శ్రుత్వా ధూతపాపో రామసాయుజ్య మాప్నుయాత్.
రామః కృతార్థం భరతం షష్ఠాక్షాశ్వాసయ దాత్మవాన్,
ఇత్యాదిశ్రవణా త్పుంసాం వై రాగ్యం జాయతే భృశమ్.
రఘునాథస్య మాతు శ్చ భరతస్య సుభాషితం,
శృణ్వతాం సర్వకార్యాణి సిద్ధ్యంత్యేవ న సంశయః.
రఘునాథ ప్రసా దేన రామసాయుజ్య మాప్నుయాత్,
అత్రే శ్చ దర్శనం పశ్చా దనసూయాభిదర్శనమ్.
అనసూయా ప్రణామం చ పాతివ్రత్యస్తుతిం తథా,
సీతాకల్యాణసంప్రశ్న మంగరాగస్య చార్పణమ్.
శ్రుత్వా కన్యా సదా భర్త్రా రమతే ఽరుంధతీ యథా,
సాకేతకాణ్డస్య ఫలం వక్తుం వర్షాయుతై రపి.
న శక్యతే మహాదేవి! క్వచి ల్కించి త్పవ చ్మ్యహం,
అయోధ్యాకాణ్డ మిఖలం యే శృణ్వ న్తి నరోత్తమాః.
తే సర్వే హరిసాయుజ్యం ప్రాప్నువ న్తి న సంశయః.

శ్రీః

స్మార్తాదీనాం సర్వేషాం శ్రీరామాయణపారాయణాదౌ
కర్తవ్యపూజావిధానమ్.

ఆచమ్య, ప్రాణానాయమ్య, మమోపాత్త....శుభే శోభనే ముహూర్తే అస్యాం శుభతిథౌ శ్రీసీతాలక్ష్మణభరతశత్రుఘ్నహనుమత్సమేత శ్రీరామచంద్రదేవతా ప్రీత్యర్థం యావచ్ఛక్తిధ్యానావాహనాదిషోడశోపచారపూజాం కరిష్యే ఆదౌ నిర్విఘ్నేన పరిసమాప్త్యర్థం గణాధిపతిపూజాం కరిష్యే. తదంగత్వేన కలశపూజాం కరిష్యే. కలశపూజాం గణపతిపూజాంచ కృత్వా, వైదేహీసహితం సురద్రుమతలే హైమే మహామంటపే మధ్యేపుష్పక మాసనే మణిమయే వీరాసనే సుస్థితమ్, అగ్రే వాచయతి ప్రభంజనసుతే తత్త్వం మునిభ్యఃపరం వ్యాఖ్యాంతం భరతాదిభిఃపరివృతం రామం భజే శ్యామలమ్. తత శ్రీమతోఽశోపరి శ్రీరామధ్యానావాహనాది నైవేద్యాంతపూజావిధేయా. శ్రీరామచంద్రదేవతాభ్యాం నమః ధ్యానావాహనాదిషోడశోపచారపూజాం చ కృత్వా,

---

శ్రీమద్రామాయణపారాయణారంభక్రమః.

సద్గురుసకాశాల్లబ్ధోపదేశోవక్ష్యమాణరీత్యాశ్రీరామాయణపారాయణం కుర్యాత్ - దేశకాలౌ సంకీర్త్యః—

అస్య శ్రీరామాయణమహామంత్రస్య వాల్మీకిర్భగవాన్ ఋషిః - అనుష్టుప్ ఛందః - శ్రీసీతాలక్ష్మణభరతశత్రుఘ్నహనుమత్సమేతశ్రీరామచంద్రో దేవతా - రాం బీజం - శ్రీం శక్తిఃమం కీలకం - మమ శ్రీసీతాలక్ష్మణభరతశత్రుఘ్నహనుమత్సమేతశ్రీరామచంద్ర ప్రసాదసిద్ధ్యర్థే పారాయణజపే వి

యోగః-రాం అంగుష్ఠాభ్యాన్నమః - రీం తర్జనీభ్యాం స్వాహా-
రూం మధ్యమాభ్యాం వషట్-రైం అనామికాభ్యాం హుం-
రౌం కనిష్ఠికాభ్యాం వౌషట్-రః కరతలకరపృష్ఠాభ్యాం ఫట్-
రాం హృదయాయ నమః-రీం శిరసే స్వాహా - రూం శిఖాయై
వషట్-రైం కవచాయ హుం-రౌం నేత్రత్రయాయ వౌషట్-
రః అస్త్రాయ ఫట్. లోకత్రయేణ దిగ్బంధః. ధ్యానం.—

కాలాంభోధరకాంతికాంతమనిశం పీతాంబరాధ్యాసినం
ముద్రాం జ్ఞానమయీం దధాన మపరం హస్తాంబుజం జానుని,
సీతాంపార్శ్వగతాం సరోరుహకరాం విద్యున్నిభాం రాఘవం,
పశ్యంతం మకుటాంగదాదివివిధాకల్పోజ్జ్వలాంగం భజే.

అథ మానసికపూజా.

లం పృథివ్యాత్మనే శ్రీరామచంద్రపరబ్రహ్మణే గంధం
సమర్పయామి-హం ఆకాశాత్మనే శ్రీరామచంద్ర పరబ్రహ్మణే
పుష్పం సమర్పయామి - యం వాయ్వాత్మనే శ్రీరామచంద్ర
పరబ్రహ్మణే ధూపమాఘ్రాపయామి - రం అగ్న్యాత్మనే శ్రీ
రామచంద్రపరబ్రహ్మణే దీపం దర్శయామి-వం అమృతాత్మనే
శ్రీరామచంద్రపరబ్రహ్మణే అమృతోపహారం సమర్పయామి -
సం సర్వాత్మనే శ్రీరామచంద్రపరబ్రహ్మణే సర్వోపచారపూజా
స్సమర్పయామి - ఇతి మానసికపూజా.

మూలమంత్రః.—ధర్మాత్మా సత్యసంధశ్చ రామో
దాశరథి ర్యది,పౌరుషేచా ప్రతిద్వంద్వో న్యైర్న సంజహి రావణిమ్.

ఇతి యథాశక్తి జపిత్వా శ్రీరామాయణపారాయణం
కుర్యాత్. అనంతరం పునః ధ్యానం మానసికపూజాం న్యా
యాదిన్యాసం చ కుర్యాత్ - లోకత్రయేణ దిగ్బంధో.

గుహ్యాతిగుహ్యగోప్తా త్వం గృహాణాస్మత్కృతం జపం,
సిద్ధిర్భవతు మే దేవ త్వత్ప్రసాదా ద్రఘూద్వహ!.

శ్రీవైష్ణవానాం

ప్రముద్రాయాం ఉపరనోపక్రమానుసంధేయక్రమః.

ప్రథమతః 'శ్రీశైలేశే'త్యాదినా స్వస్వసంప్రదాయనిర్వాహకా చార్యానుసంధానం, తతః 'లక్ష్మీనాథే' త్యారభ్య 'ప్రణతోస్మి నిత్య' మిత్యంతం, అనంతరం శ్రీశైలపూర్ణవిషయం, 'పితామహ' స్యేతి శ్లోకమారభ్య శ్రీభాష్యకార ప్రభృతిస్వాచార్యపర్యంతవిషయా న్సంస్మరామి ఇతిశ్లోకాంతా అనుసంధేయాః యదా శ్రీధరాదిస్వాచార్యపర్యంతాః ప్రతిశ్లోకా అనుసంధేయాః. తతః —

కూజంతం రామ రామేతి మధురం మధురాక్షరమ్,
ఆరుహ్య కవితాశాఖాం వందే వాల్మీకికోకిలమ్
వాల్మీకేర్మునిసింహస్య కవితావనచారిణః,
శృణ్వన్ రామకథానాదం కో న యాతి పరాం గతిమ్
యది పుంసాం సతతం రామచరితామృతసాగరమ్,
అత్రృప్తస్యం ముని వందే ప్రాచేతస మకల్మషమ్.
గోష్పదీకృతవారాశిం మశకీకృతరాక్షసమ్,
రామాయణమహామాలారత్నం వందే ఽనిలాత్మజమ్.
అంజనానందనం వీరం జానకీశోకనాశనమ్,
కపీశ మక్షహంతారం వందే లంకాభయంకరమ్.
మనోజవం మారుతతుల్యవేగం జితేంద్రియం బుద్ధిమతాం వరిష్ఠమ్, వాతాత్మజం వానరయూథముఖ్యం శ్రీరామదూతం శిరసా నమామి.

ఉల్లంఘ్యసింధో స్సలిలం సలీలం యశ్శోకవహ్నిం జనకాత్మజా
యాః, ఆదాయ తేనైన దదాహ లంకాం నమామి తం ప్రాం
జలి రాంజనేయమ్.
ఆంజనేయ మతిపాటలాననం కాంచనా ద్రికమనీయవిగ్రహమ్,
పారిజాతతరుమూలవాసినం భావయామి పవమాననందనమ్.
యత్రయత్ర రఘునాథకీర్తనం తత్రతత్ర కృతమస్తకాంజలిమ్,
బాష్పవారిపరిపూర్ణలోచనంమారుతింనమతరాక్షసాంతకమ్.
వేదవేద్యే పరే పుంసి జాతే దశరథాత్మజే,
వేదః ప్రాచేతసా దాసీ త్సాక్షా ద్రామాయణాత్మనా.
తదుపగతసమాససంధిమోగం సమమధురాపదతార్థవాక్య
బద్ధమ్, రఘువరచరితం మునిప్రణీతం దశశిరసశ్చ వధంనిశామ
యధ్వమ్. శ్రీరాఘవం దశరథాత్మజ మప్రమేయం సీతాపతిం
రఘుకులాన్వయరత్నదీపమ్, ఆజానుబాహుం మరవింరదళాయ
తాక్షం రామం నిశాచరవినాశకరం నమామి.
నైదేహీసహితం సురద్రుమతలే హైమే మహామంటపే
మధ్యేపుష్పక మాసనే మణిమయే వీరాసనే సుస్థితమ్,
అగ్రే వాచయతి ప్రభంజనసుతే తత్త్వం మునిభ్యఃపరమ్
వ్యాఖ్యాంతం భరతాదిభిఃపరివృతం రామం భజేశ్యామలమ్
తతో యధాశక్తి శ్రీరోశోపరి భగవదారాధనం కర్తవ్యమ్.

పారాయణసమాపనక్రమః.

ఏవ మేత త్పురావృత్త మాఖ్యానం భద్ర మస్తు వః,
ప్రవ్యాహరత విస్రబ్ధం బలం నిష్ణోః ప్రవర్ధతామ్.
లాభ స్తేషాం జయ స్తేషాం కుత స్తేషాం పరాభవః,
యేషా మిందీవరశ్యామో హృదయే సుప్రతిష్ఠితః

కాలే వర్షతు పర్జన్యః పృథ్వీ సస్యశాలినీ,
దేశోఽయం క్షోభరహితో బ్రాహ్మణా స్సంతు నిర్భయాః.
కావేరీ వర్ధతాం కాలే కాలే వర్షతు వాసవః,
శ్రీరంగనాథో జయతు శ్రీరంగశ్చ వర్ధతామ్.
స్వస్తిప్రజాభ్యః పరిపాలయంతాం న్యాయ్యేనమార్గేణమహీం
మహీశాః, గో బ్రాహ్మణేభ్య శ్శుభ మస్తు నిత్యం లోకా స్సమ
స్తా స్సుఖినో భవంతు.
మంగళం కోసలేంద్రాయ మహనీయగుణాబ్ధయే,
చక్రవర్తితనూజాయ సార్వభౌమాయ మంగళమ్.
వేదవేదాంతవేద్యాయ మేఘశ్యామలమూర్తయే,
పుంసాం మోహనరూపాయ పుణ్యశ్లోకాయ మంగళమ్.
విశ్వామిత్రాంతరంగాయ మిథిలానగరీపతేః,
భాగ్యానాం పరిపాకాయ భవ్యరూపాయ మంగళమ్.
పితృభక్తాయ సతతం భ్రాతృభి స్సహ సీతయా,
నందితాఖిలలోకాయ రామభద్రాయ మంగళమ్.
త్యక్తసాకేతవాసాయ చిత్రకూటవిహారిణే,
సేవ్యాయ సర్వయమినాం భేరోండారాయ మంగళమ్.
సౌమిత్రిణా చ జానక్యా చాపబాణాసిధారిణే,
సంసేవ్యాయ సదా భక్త్యా స్వామినే మమ మంగళమ్.
దండకారణ్యవాసాయ ఖండితామరశత్రవే,
గృధ్రరాజాయ భక్తాయ ముక్తిదాయాస్తు మంగళమ్.
సాదరం శబరీద త్తఫలమూలాభిలాషిణే,
సౌలభ్యపరిపూర్ణాయ సత్యోద్రిక్తాయ మంగళమ్.
హనుమత్సమవేతాయ హరీశాభీష్టదాయినే,
వాలిప్రమథనా యాస్తు మహాధీరాయ మంగళమ్.

శ్రీమతే రఘువీరాయ సేతూల్లంఘితసింధవే,
జితరాక్షసరాజాయ రణధీరాయ మంగళమ్.
ఆసాద్య నగరీం దివ్యాం అభిషిక్తాయ సీతయా,
రాజాధిరాజరాజాయ రామభద్రాయ మంగళమ్.
మంగళాశాసనపరైర్ బ్రహ్మాచార్యపురోగమైః,
సర్వైశ్చ పూర్వైర్ ఆచార్యైర్ అనుజ్ఞాతా యాస్తు మంగళమ్.
తతః పితామహ స్తోత్ర ఆరభ్య స్వాచార్యాంతా శ్లోకా అనుసంధేయాః.

శ్రీస్తార్కసుధ్వాదీనాం శ్రీమద్రామాయణ
పరనోపక్రమానుసంధేయక్రమః.

శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్,
ప్రసన్నవదనం ధ్యాయే త్సర్వవిఘ్నోపశాంతయే.
వాగీశాద్యా స్సుమనస స్సర్వార్థానా ముపక్రమే,
యం నత్వా కృతకృత్యాస్ స్యుస్ తం నమామి గజాననమ్.
తతః శ్రీమచ్ఛంకరాచార్యాదిగురుపరంపరా అనుసంధేయా.
వోర్భిర్యక్తాచతుర్భిస్స్ఫటికమణిమయీ మక్షమాలాంచధానా
హస్తైర్నైకేన పద్మం సిత మపి చ శుకం పుస్తకం చాపరేణ,
భాసాకుం చేందుశంఖస్ఫటికమణినిభా భాసమానా అసమానా
సా మే వాగ్దేవ తేయం నివసతు వదనే సర్వదా సుప్రసన్నా.
కూజంతం రామరామేతి మధురం మధురాక్షరమ్,
ఆరుహ్య కవితాశాఖాం వందే వాల్మీకికోకిలమ్.
వాల్మీకే ర్ముసిసింహస్య కవితావనచారిణః,
శృణ్వన్ రామకథానాదం కో నయాతి పరాం గతిమ్.
యః పిబన్ సతతం రామచరితామృతసాగరమ్,

అతృప్తన్తం మునిం వందే ప్రాచేతస మకల్మషమ్.
గోష్పదీకృతవారాశిం మశకీకృతరాక్షసమ్,
రామాయణమహామాలారత్నం వందేఽనిలాత్మజమ్.
అంజనానందనం వీరం జానకీశోకనాశనమ్,
కపిశ మక్షహంతారం వందే లంకాభయంకరమ్.
ఉల్లంఘ్య సింధోః సలిలం సలీలం యశ్శోకవహ్నిం జనకాత్మ
జాయాః, ఆదాయ తేనైవ దదాహ లంకాం నమామి తం
ప్రాంజలి రాంజనేయమ్.
ఆంజనేయ మతి పాటలాననం కాంచనాద్రికమనీయవిగ్రహమ్,
పారిజాతతరుమూలవాసినం భావయామి పవమానసూనుమ్.
యత్రయత్ర రఘునాథకీర్తనం తత్రతత్ర కృతమస్తకాంజలిమ్,
బాష్పవారిపరిపూర్ణలోచనం మారుతింనమత రాక్షసాంతకమ్.
మనోజవం మారుతతుల్యవేగం జితేంద్రియం బుద్ధిమతాం వరిష్ఠమ్,
వాతాత్మజం వానరయూథముఖ్యం శ్రీరామదూతం
శిరసా నమామి.
యః కర్ణాంజలిసంపుటైః రసారహ స్సమ్య క్పిబ త్యాదరా
ద్వాల్మీకే ర్వదనారవిందగళితం రామాయణాఖ్యం మధు,
జన్మవ్యాధిజరావిపత్తిమరణై ర్దత్త్వా నసోపద్రవమ్
సంసారం స విహాయ గచ్ఛతి పుమా న్విష్ణోర్ని భగం శాశ్వతమ్.
తదుపగతసమాససంధియోగం సమమధురోపనతాక్షరాకృత
బద్ధమ్, రఘుపరచరితం మునిప్రణీతం దశశిరసశ్చ వధం నిశామ
యధ్వమ్.
వాల్మీకిగిరిసంభూతా రామసాగరగామినీ,
పునాతి భువనం పుణ్యా రామాయణమహానదీ.
శ్లోకసారసమాకీర్ణం సర్గకల్లోలసంకులమ్,

కాండగ్రాహమహామీనం వందే రామాయణార్ణవమ్,
వేదవేద్యే పరే పుంసి జాతే దశరథాత్మజే,
వేదః ప్రాచేతసా దాసీత్ సాక్షా ద్రామాయణాత్మనా.
వై దేహీసహితం సురద్రుమతలే హైమే మహామంటపే
మధ్యేపుష్పక మాసనే మణిమయే వీరాసనే సుస్థితమ్,
అగ్రే వాచయతిప్రభంజనసుతే తత్త్వం మునిభ్యఃపరమ్
వ్యాఖ్యాంతం భరతాదిభిఃపరివృతం రామం భజే శ్యామలమ్.
వామే భూమిసుతా పురశ్చ హనుమా న్పశ్చా త్సుమిత్రాసుత
శ్చత్రుఘ్నో భరతశ్చ పార్శ్వదళయో ర్వాయ్వాదికోణేషు చ,
సుగ్రీవశ్చ విభీషణశ్చ యువరాట్ తారాసుతో జాంబవా
న్మధ్యే నీలసరోజకోమలరుచిం రామం భజే శ్యామలమ్.
నమోఽస్తు రామాయ సలక్ష్మణాయ దేవ్యై చ తస్యై జనకా
త్మజాయై, నమోఽస్తు రుద్రేంద్రయమానిలేభ్యో నమోఽ స్తు
చంద్రార్క మరుద్గణేభ్యఃశ్చ.
తతఃశ్రీకోశోసరి శ్రీరామానామానాదినై వేద్యాంతపూజా
విధేయా. పారాయణావసానే చ పునఃపూజా కర్తవ్యా.

పారాయణసమాపనసమయానుసంధేయక్రమఃశ్చ.

స్వస్తి ప్రజాభ్యఃపరిపాలయంతాం న్యాయేన మార్గేణ
మహీం మహీశాఃశ్చ, గోబ్రాహ్మణేభ్యఃశుభమస్తు నిత్యం లోకా
స్సమస్తా స్సుఖినో భవంతు.
కాలే వర్షతు పర్జన్యఃపృథివీ సస్యశాలినీ,
దేశోఽయం క్షోభరహితో బ్రాహ్మణా స్సంతు నిర్భయాఃశ్చ.
అపుత్రాఃపుత్రిణ స్సంతు పుత్రిణ స్సంతు పౌత్రిణఃశ్చ,
అధనా స్సధనా స్సంతు జీవంతు శరదాం శతమ్.

చరితం రఘునాథస్య శతకోటిప్రవిస్తరమ్,
ఏకైక మక్షరం ప్రోక్తం మహాపాతకనాశనమ్.
శృణ్వన్రామాయణం భక్త్యా యః పఠం పఠ మేవ వా,
స యాతి బ్రహ్మణ స్థానం బ్రహ్మణా పూజ్యతే సదా.
రామాయ రామభద్రాయ రామచంద్రాయ వేధసే,
రఘునాథాయ నాథాయ సీతాయాఃపతయే నమః.
యన్నామంగళం సనూస్రాక్షీ సర్వదేవనమస్కృతే,
వృత్రనాశే సమభవ త్తత్తే భవతు మంగళమ్.
యన్నామంగళం సుపర్ణస్య వినతాఽకల్పయ త్పురా,
అమృతం ప్రార్థయానస్య తత్తే భవతు మంగళమ్.
మంగళం కోసలేంద్రాయ మహనీయగుణాత్మనే,
చక్రవర్తి తనూజాయ సార్వభౌమాయ మంగళమ్.
అమృతోత్పాదనే దైత్యాన్ ఘ్నతో వజ్రధరస్య యత్,
అదితి ర్మంగళం ప్రాదా త్తత్తే భవతు మంగళమ్.
త్రీన్విక్రమాన్ ప్రక్రమతో విష్ణోరమిత తేజసః,
యత్పాంసవ స్మంగళం రామ తత్తే భవతు మంగళమ్.
ఋషివ న్నాగరా ద్వీపా న్వేదా నివ చతుష్కా దిశ శ్చతే,
మంగళాని మహాబాహో! దిశంతు తవ సర్వదా.

కాయేన వాచా మనసేంద్రియైర్వా బుద్ధ్యాఽఽత్మనా వాప్ర
కృతే స్స్వభావాత్, కరోమి యద్యత్సకలం పరస్మై నారాయ
ణాయేతి సమర్పయామి

శ్రీగాయత్రీరామాయణమ్.

తపస్వాధ్యాయనిరతం తపస్వీ వాగ్విదాం వరమ్,
నారదం పరిపప్రచ్ఛ వాల్మీకిర్మునిపుంగవమ్. ౧
సమగ్రం ధర్మశీలం చ సర్వభూతహితే రతమ్,
ఋషిభిః పూజితం సమ్యగ్ గన్ధర్వైంద్రో విజయీ పురా. ౨
విశ్వామిత్రసఖం ధర్మాత్మానం తాపసం జనకభాషితమ్,
వాల్మీకిర్నారదం రామం పప్రచ్ఛ మునిపుంగవమ్. ౩
తుష్టో వాల్మీకయే తదా వంశం ప్రవిశ్య స విశాంపతేః,
శయనీయం నరేంద్రస్య తదానాద్య వ్యతిష్ఠత. ౪
వనవాసం హి సంఖ్యాయ వాసాం స్యాభరణాని చ,
భర్తార మనుగచ్ఛంత్యై సీతాయై శ్వశురో దదౌ. ౫
రాజా సత్యం చ ధర్మం చ రాజా కులవతాం కులమ్,
రాజా మాతా పితా చైవ రాజా హితకరో నృణామ్. ౬
నిరీక్ష్య స ముహూర్తం తు దదర్శ భరతో గురుమ్,
ఉటజే రామ మాసీనం జటావల్కలధారిణమ్. ౭
యది బుద్ధిర్ కృతా ద్రష్టుం మయా స్థానం తం మహామునిమ్,
అద్యైవ గమనే బుద్ధిం రోచయస్వ మహాయశాః. ౮
భరత స్యాస్యపుత్రస్య శ్వశ్రూణాం మమ చ ప్రభో,
మృగరూప మిదం వ్యక్తం విస్మయం జనయిష్యతి. ౯
గచ్ఛ శీఘ్ర మితో రామ సుగ్రీవం తం మహాబలమ్,
వయస్యం తం కురుష్వేహ మితో గత్వాఽద్య రాఘవ. ౧౦
దేశకాలౌ ప్రతీక్షస్వ క్షమమాణః ప్రియాప్రియే,
సుఖదుఃఖసహాః కాలే సుగ్రీవబలగో భవ. ౧౧

పంద్యా స్తేతు తపస్సిద్ధా స్తపసా వీతకల్మషాః,
ప్రష్టవ్యా శ్చాపి సీతాయాః ప్రవృత్తిం వినయాన్వితైః. ౧౨
స నిర్దిశ్య పురీం శ్రేష్ఠాం లంకాం తాం కామరూపిణీమ్,
విక్రమేణ మహాతేజా హనుమాన్ మారుతాత్మజః. ౧౩
ధన్యా దేవా స్సగంధర్వా స్సిద్ధా శ్చ పరమర్షయః,
మమ పశ్యంతి యే నాథం రామం రాజీవలోచనమ్. ౧౪
మంగళాభిముఖీ తస్య సా తదాసీ న్మహాకపేః,
ఉపతస్థే విశాలాక్షీ ప్రయతా హవ్యవాహనమ్. ౧౫
హితం మహార్థం మృదుపూర్వసంహితం వ్యతీతకాలాయతి
సంప్రతిక్షమమ్, నిశమ్య తద్వాక్య ముపస్థితజ్వరః ప్రసంగవా
న్ముక్తర మేత దబ్రవీత్. ౧౬
ధన్యాత్మా రక్షసాం శ్రేష్ఠ స్సంప్రాప్తో ఽయం విభీషణః,
లంకైశ్వర్యం ధ్రువం ప్రాప్తం త్వయా నయం ప్రాప్తో త్యకంటకమ్.
యో వ్యపాతాళనిసన్నిపాతా న్న చుక్షుభే నాపి చచాల రా
జా, స రామబాణాభిహతో భృశార్త శ్చచాల చాపం చ
ముమోచ వీరః ౧౮
యస్య విక్రమ మాశ్రిత్య రాక్షసా నిధనం గతాః,
తం మన్యే లక్ష్మణం వీరం నారాయణ మనామయమ్. ౧౯
న తే దద్యుశ్చరే రామం సహంత మరివాహినీమ్,
మోహితాః పరమాస్త్రేణ గాంధర్వేణ మహాత్మనా. ౨౦
ప్రణమ్య దేవతాభ్యశ్చ బ్రాహ్మణేభ్యశ్చ మైథిలీ,
బద్ధాంజలిపుటా చేద మువా చాగ్నిసమీపతః. ౨౧
చలనా త్పర్వతేంద్రస్య గణా దేవాశ్చ కంపితాః,
చచాల పార్వతీ చాపి తదాశ్లిష్టా మహేశ్వరమ్. ౨౨

శ్రీరస్తు.

అయోధ్యాకాండ తాత్పర్యము.

ప్రథమసర్గము.

భరతుండు మాతులగృహంబునకుఁ బోవుమనపుడు నిస్పాపుండును, ఎల్లస్వామియు బగతుఁడు జంపువాఁడునగు శత్రుఘ్నునిం బిలువఁగా నతండు స్నేహంబుగలవాఁడు కాపున నతని వెంబడించిపోయెను. ౧

ఆభరతుండు మాతులగృహంబున ఆశ్వపతియు మాతులుండునగు యుధాజిత్తుచే నానావిధసమ్మానంబుల సమ్మానింపఁబడుచుఁబ్రహ్లాదుండుంబోలె పాలింపఁబడుచుఁ దమ్ముండగు శత్రుఘ్నునితోఁగూడ సుఖంబుగానుండెను. ౨

ఆభరతశత్రుఘ్నులు సమస్తసౌఖ్యంబులు గలిగియున్న మాతులగృహంబునంగుండియు నచ్చల మాతులుండు దాము కోరఁదగు పదార్థంబులన్నియుఁ బడుకొసంగి సంతోషంబు సేయుచున్నను, జాల బితృభక్తి గలవారగుటంజేసి "మనతండ్రి దశరథమహారాజు స్వర్గస్థుఁడు రాచకార్యంబులనేమి మఱియితరకార్యంబులనేమి యెట్లు నెఱవేర్చుకొనుచుండునో మన కితనినేవించుట యిట్టికాలంబునంగు లభింపదయ్యె" అని తలంచుచుండిరి. ౩

లోకోత్తరులగు పుత్రుల నొంగుటవలనం గలిగిన యధికప్రమయినకాంతి గల దశరథమహారాజును గొడుకులయం దతిప్రీతిగలవాఁడగుటంజేసి రామలక్ష్మణులతోఁ గూడియున్నను దేశాంతరమునందున్న దేవేంద్రసవరణులకు సరివచ్చుకొడుకుల భరతశత్రుఘ్నుల నిద్దఱను నీకిరీతిగా స్మరింపుచుండెను.

ఆదశరథుఁడు పురుషోత్తములగురామలక్ష్మణ భరతశత్రుఘ్నులయందు వల్వరియందును లోకంబులయందు నాలుగుచేతులుగలవాఁడు దనకున్న

స్వశరీరా ద్వినిర్వృత్తా శ్చత్వార ఇవ బాహవః. ౫

తేషా మపి మహాతేజా రామో రతికరస్సి పితుః,
స్వయమ్భూరివ భూతానాం బభూవ గుణవత్తరః ౬

స హి దేవై రుదీర్ణస్య రావణస్య వధార్థిభిః,
అర్థితో మానుషే లోకే జజ్ఞే విష్ణు స్సనాతనః. ౭

కౌసల్యా శుశుభే తేన పుత్రేణామిత తేజసా,
యథా వరేణ దేవానా మదితి ర్వజ్ర పాణినా. ౮

సహి రూపోపపన్నశ్చ వీర్యవా ననసూయకః,
భూమా వనుపమ స్సానుక్రోశ ర్దిశరథోఽమః. ౯

సచ నిత్యం ప్రశాన్తాత్మా మృదుపూర్వం తు భాషతే,
ఉచ్యమానోఽపి పరుషం నో త్తరం ప్రతిపద్యతే. ౧౦

కథంచి దుపకారేణ కృతే నైకేన తుష్యతి,
నస్మర త్యపకారాణాం శతమ ప్యాత్మవత్తయా. ౧౧

శీలవృద్ధై ర్జ్ఞానవృద్ధై ర్వయోవృద్ధైశ్చ సజ్జనైః,
కథయ న్నాస్త వైనిత్య మస్త్రయోగాన్తరేష్వపి. ౧౨

యన్నిచేతులయందు నేకరీతిగాఁ బ్రీతియుండునట్లు నీకరీతిగాఁ బ్రీతిగలిగియే యుండెను. ౫

భూతంబులలోపల బ్రహ్మదేవుం డధికగుణవంతుం డగునట్లు రాముండానల్వురిలోపలను మిక్కిలియు గుణవంతుండు మహాతేజుండుఁ గావునఁ దండ్రియగు దశరథునకు నతనియందె యధికంబుగాఁ బ్రీతిగలిగియుండెను.

శాశ్వతుండగు విష్ణుదేవుండు బలబలంబున గర్వించియున్నరాక్షసుని జంపుటకొఱకు దేవతలచేఁ బ్రార్థింపఁబడి మనుష్యలోకంబున రాముఁడుగాఁ బుట్టెనుగదా!. ౭

ఆందఱికొడుకులలోపలను శ్రేష్ఠుండును వప్రమేయంబగు పరాక్రమంబు గలవాఁడునగు రామునిం బుత్రునిగాఁ బడసి కాసల్య దేవి తా శ్రేష్ఠంబగు నింగ్రునింగన్న యదితివోలెఁ బ్రకాశించెను. ౮

ఆరాముండు సౌందర్యముగలిగి పరాక్రమశాలియయి ఆనూయలేని చాఁడై గుణంబుల దశరథునింబోలుచు ఇల్లు సమస్తగుణంబులు గలిగియుండుటంజేసి "ఇట్టికొడుకెవ్వరికిని లేఁ" డని యానందగియుండెను. ౯

ఆరాముండు తనుఁజూచి యెవ్వరైని పరుషముగా మాటలాడినను ఆతఁడు దానికి బగులు పరుషంబుగా నెంతమాత్రమును జెప్పఁడు. మఱియు నెల్లప్పుడును గోపంబులేని మనంబుగలవాఁ డగుటంజేసి తిన్నగానే యతనికిం జెప్పును. ౧౦

రాముండు తన కెవ్వండైన నేవిధముగానైనను ఒక్కమాటుపకారంబు చేసెనేని దాని కెల్లప్పుడును సంతోషించియుండును. ఎవ్వఁడుగాని యెన్నియపకారములు చేసినను మంచిమనసుగలవాఁడు గావున వాని నెప్పుడును స్మరింపఁడు. ౧౧

ఆరాముండు ఎల్లప్పుడును అస్త్రాభ్యాసము నేయుకాలమువంటి యకాలమునందును సజ్జనులగు సదాచారసంపన్నులు మోక్షమునుగోరువారలు మునులలోనివారలతోఁగూడ సదాచారములను గుఱించియు వేదాంతరహస్యంబులను గుఱించియు సంప్రదాయములనుగుఱించియు మాటలాడుచుండును.

బుద్ధిమాన్ స్మధురాభాషీ పూర్వభాషీ ప్రియంవదః,
వీర్యవాన్ స్నచ వీర్యేణ మహతా స్వేన విస్మితః. ౧౩

న చానృతకథో విద్వాన్ వృద్ధానాం ప్రతిపూజకః,
అనుద్ధతప్రజాశ్చైవ ప్రజా శ్చాప్యనురఞ్జతే. ౧౪

సానుక్రోశో జితక్రోధో బ్రాహ్మణప్రతిపూజకః,
దీనానుకమ్పీ ధర్మజ్ఞో నిత్యం ప్రగ్రహవాం శ్చుచిః. ౧౫

కులోచితమతిః క్షాత్రం ధర్మం స్వం బహుమన్యతే,
మన్యతే పరయా కీర్త్యా మహా స్వర్గఫలం తతః. ౧౬

నాఽశ్రేయసి రతో విద్వాన్ స్నవిరుద్ధకథారుచిః,
ఉత్తరోత్తరయుక్తా చ వక్తా వాచస్పతి ర్యథా. ౧౭

అనోగస్తరుణో వాగ్మీ వపుష్మాన్ దేశకాలవిత్,
లోకే పురుషసారజ్ఞ స్సాధు రేకో వినిర్మితః ౧౮

రాముండు మంచిబుద్ధిగలిగి మధురంబుగా మాటలాడువాఁడై ఎట్టిని చునితోనైనను దానె మున్ను మాటలాడుచుఁ బరుల కార్యాశ్చర్యంబు గలిగించు పరాక్రమంబు గలవాఁడైనను ఎంతమాత్రమును దనపరాక్రమంబునకు గర్వింపకయుండెను. ౧౩

రాముండు దబ్బఱలాడఁడు; పండితుండు; స్నిగ్ధులకుఁ (బ్రాహ్మణులకు) బూజసేయువాఁడు; ప్రజ లతనియందుఁ బ్రేమగల్గియుండిరి; అతండును బ్రజలయం దనురాగంబు గల్గియుండెను. ౧౪

రాముండు దయగలవాఁడు; కోపంబు జయించినవాఁడు; బ్రాహ్మణులం గన్నమాత్రమున నెదురొ్కొని పూజించునాఁడు; దరిద్రులను జూచినప్పుడె వారల దానమానాదుల నాదరించువాఁడు, ధర్మంబుల నెఱింగినవాఁడు; ఎప్పుడును జలనంబులేని నియమంబు గలవాఁడు; పరిధనంబు గోరఁడు. ౧౫

రాముండు తనకులంబునకుఁ దగినట్లు దయ, దాక్షిణ్యము, శరణాగత సంరక్షణము మొదలగునానియం దాసక్తంబగు బుద్ధిగలవాఁడు: తనక్షత్రియధర్మమునే యధికముగా నెంచును, తనక్షత్రిధర్మము చక్కఁగా ననుష్ఠింపఁబడునేని దానివలననే, మహాకీర్తియు, స్వర్గంబును గల్గునని తలంచును.

రాముఁడు పండితుండు కావున మంచిది కానివానియం దాసక్తుండు కాఁడు; ధర్మవిరుద్ధములయినమాటలు చెప్పఁడు, బృహస్పతివలె బదులుకు బదులు యుక్తులుచెప్పును. ౧౭

రాముండు వ్యాధియేమియులేనివాఁడు; మంచియౌవనంబు గలవాఁడు; చక్కఁగా మాటలాడువాఁడు; దృఢంబగు దేహంబు గలవాఁడు; దేశకాలంబులకుఁ దగినట్లు నడుపఁజేర్చినవాఁడు; చూచినమాత్రమునె పురుషనిర్వ్యాదయంబు గనుంగొనువాఁడు, లోకంబునందంతయు అపకారులపైఁ గోపంబులేని సాధువితండొకండె యని నిశ్చయింపఁబడెను. ౧౮

స తు శ్రేష్ఠైర్గుణైర్యుక్తో ప్రజానాం పార్థివాత్మజః,
బహిశ్చర ఇవ ప్రాణో బభూవ గుణతః ప్రియః. ౯

సమ్యగ్విద్యావ్రతస్నాతో యథావత్తాన్యవేదవిత్,
ఇష్వస్త్రేచ పితు శ్శ్రేష్ఠో బభూవ భరతాగ్రజః. ౧౦

కల్యాణాభిజన స్సాధు రదీన స్సత్యవాగృజుః,
వృద్ధై రభివినీతశ్చ దివ్యైశ్చార్థదర్శిభిః. ౧౧

ధర్మకామార్థతత్త్వజ్ఞ స్స్మృతిమాన్ప్రతిభానవాన్,
లోకికే సమయాచారే కృతకల్పో విశారదః. ౧౨

నిభృత స్సంవృతాకారో గుప్తమన్త్ర స్సహాయవాన్,
అమోఘక్రోధహర్షశ్చ త్యాగసంయమకాలవిత్. ౧౩

దృఢభక్తి స్థిరప్రజ్ఞో నాసద్గ్రాహీ న దుర్వచాః,
నిస్తన్ద్రి రప్రమత్తశ్చ స్వదోషపరదోషవిత్. ౧౪

ఇట్లుత్తమంబులగు గుణంబులు గలిగియున్న రాముండు, తన గుణంబులచేఁ బ్రజలకు బైటనుండు ప్రాణంబుంబోలెఁ బ్రియుండుగా నుండెను.

భరతున కన్నయగురాముండు చక్కఁగా వేదంబుల నధ్యయనించి స్నాతంబు లాచరించి స్నాతకమును జేసికొని శిక్షా వ్యాకరణాది వేదాంగంబులను, వేదములను అర్థంబులతో నెఱింగినవాఁడై విలువిద్యయందు నస్త్రంబులందుఁ దండ్రికన్న నెచ్చైనవాఁడై యుండెను. ౨౦

రాముండు ఎప్పుడును మంగళంబులు గలవాఁడు (మంగళములుగల తలిదండ్రులపలంబులు గలవాఁడు), నిర్దోషుఁడు; ఎట్టియాపదలందును దైన్యంబు నొందనివాఁడు; ఎట్టికష్టములనైనను సత్యమునే మాటలాడువాఁడు; ఎక్కబుద్ధిలేనివాఁడు, గ్రంథంబుల నెఱింగిన పెద్దలగు బ్రాహ్మణులచే శిక్షింపఁబడినవాఁడు. ౨౧

రాముండు ధర్మము గామము, అర్థము వీనిలోనేదేది యెప్పు డెప్పుడు సేయవలయునో ఆయానిర్ణయంబులనెఱింగినవాఁడు, మఱపు లేనివాఁడు; వివాదమునందగు క్రొత్తకొత్తగా వికాసము నొందుచుండు ప్రతిభ యనెడు బుద్ధివిశేషము గలవాఁడు; లౌకికంబగు సాంకేతికాచారంబువిషయమైయున్యాయంబులఁ దెలిసినవాఁడు, పండితుండు. ౨౨

రాముండు వినయముగలవాఁడు, తనమనసునందుండు నభిప్రాయంబెవ్వరికినిం దెలియనట్లు బొమముడి మొదలగు వికారంబుల నొందఁడు; ఆతండు సేయు నాలోచనంబు ఫలపర్యంతం బెవ్వరికినిం దెలియగు; సహాయపంతుండు; అతనికోపముగాని సంతోషముగాని వ్యర్థముకాదు; ఎప్పుడు దాను దానము సేయవలయునో దా నార్జించునది యెప్పుడో యట్టికాలవిశేషంబులఁ దెలిసినవాఁడు. ౨౩

రాముండు పెద్దలయందు నిశ్చలంబగు భక్తిగలవాఁడు, మఱపులేని బుద్ధిగలవాఁడు; మంచిదికానివానిఁగాని దుష్టులఁగాని గ్రహింపఁడు; ఒకరి కప్రియంబగుమాటఁ జెప్పఁడు; ఆలస్యంబును యేమఱుపాటు లేనివాఁడు;

శాస్త్రజ్ఞ శ్చ కృతజ్ఞ శ్చ పురుషా న్తరకోవిదః,
యది ప్రగ్రహానుగ్రహయో ర్యథాన్యాయం విచక్షణః. ౨౫

సన్నిగ్రహప్రగ్రహణే స్థానవి న్నిగ్రహస్య చ,
ఆయకర్మ ణ్యుపాయజ్ఞ స్సన్దృష్టవ్యయకర్మవిత్. ౨౬

శైల్యం శాస్త్రసమూహేషు ప్రాప్తో వాగ్మిశ్రకేషు చ,
అర్థధర్మౌ చ సఙ్గృహ్య సుఖప్తో న చాలసః. ౨౭

వైహారికాణాం శిల్పానాం విజ్ఞాతా ఽర్థవిభాగవిత్,
ఆరోహే వినయే చైవ యుక్తో వారణవాజినామ్. ౨౮

లోకంబులో నందఱును బెఱవారిదోషంబులఁ జక్కఁగా నెఱుంగుదురు; ఎవ్వనికిని దనదోషంబు దెలియదు; ఇతఁడట్లుకాదు; తనదోషంబు నెఱుఁటి వానిదోషంబు నెఱుంగును. ౨౪

రాముండు శాస్త్రముల నెఱింగినవాఁడు; ఎవ్వఁడేని తనకు స్వల్పోపకారము చేసినను దాని నధికముగాఁ దలంచువాఁడు (సిద్ధాంతముల నెఱింగినవాఁడు); పురుషుల తారతమ్యము దెలిసినవాఁడు (పురుషుల హృదయంబు నెఱుంగువాఁడు). శాస్త్రంబుతప్పక మిత్రులు మున్నగువారల స్వీకరించుటకును వారి ననుగ్రహించుట యుంగునుం బండితుండు ౨౫

రాముండు పెద్దల స్వీకరించి పాలింప సమర్థుండు; దుష్టులు శిక్షింపను దగినకాలము దెలిసినవాఁడు, పుష్పంబులనుండి మధుకరంబుంబోలె ప్రజలనుండి వారలకుఁ గష్టంబు లేనట్లుగాఁ ద్రవ్యంబుగొన సమర్థుండు; ''నెచ్చుబడిలో సగముపాలుగానినాలవపాలుగాని మూఁడుపాల్లుగాని నెలపన్నేయనచ్చును'' అని శాస్త్రమునందుఁ జెప్పఁబడినరీతిగా నెలవున్నేయును ౨౬

రాముండు న్యాయవైశేషిక వేదాంత వ్యాకరణ మీమాంసాది శాస్త్రంబులందును, కావ్యనాటకాది సంస్కృతప్రాకృత గ్రంథములందును బండితులగువారలలో శ్రేష్ఠుండని నుతికెక్కినవాఁడు; అర్థమును ధర్మంబును సంపాదించియే సుఖంబు సేవించును; సోమరితనమును లేనివాఁడు ౨౭

రాముండు విహారార్థంబులగు సంగీతాదిశిల్పంబులఁ జక్కఁగా నెఱుంగును; ''ధర్మాయ యశసేఽర్థాయఆత్మనే స్వజనాయచ, పంచధా విభజన్ విత్తమిహాముత్ర సుఖోదయే'' (ధర్మముకొఱకును గీర్తికొఱకును లౌకికకార్యముకొఱకుఁ, దనకొఱకు, బంధుస్నేహితులకొఱకు ఇల్లుఆయిదుభాగంబులుగా ధనంబు విభజించువాఁడీలోకంబునను బరలోకంబునను ప్రకాశించును) అని చెప్పఁబడిన రీతిని ధనము విభజించు ప్రకారంబు దెలిసినవాఁడు; ఏనుఁగులను గుఱ్ఱంబులను ఎక్కి నానావిధంబులుగా నడుపుటయందును శిక్షించుటయందును సమర్థుండు. ౨౮

ధనుర్వేదవిదాం శ్రేష్ఠో లోకేఽతిరథసమ్మతః,
అభియాతా ప్రహర్తా చ సేనానయవిశారదః. ౨౯

(అప్రధృష్యశ్చ సఙ్గ్రామే క్రుద్ధైరపి సురాసురైః,)

అనసూయో జితక్రోధో న కృష్టో నచ ఋష్యకీ,
న చానృతా భూతానాం నచ కాలస్యానుగః, ౩౦

ఏవం శ్రేష్ఠగుణైర్యుక్తో ప్రజానాం పార్థివాత్మజః,
సమ్మతో త్రిషు లోకేషు
నృపతాయాం తు మూర్ధన్యైః. ౩౧
బుద్ధ్యా బృహస్పతేస్తుల్యో వీర్యే ణాపి శచీపతేః,
తథా సర్వప్రజాకాన్తైర్ ప్రీతిసఞ్జననైర్ పితుః. ౩౨
గుణైర్ నిరుపమైర్ రామో దీప్త స్సూర్య ఇవాంశుభిః,

త మేవం వ్రతసమ్పన్న మప్రధృష్యపరాక్రమమ్. ౩౩
లోకపాలోపమం నాథ మకామయత మేదినీ,

రాముండు ధనుర్వేదంబు చెలిసినవారిలో శ్రేష్ఠుండు, లోకంబునం దంతటను చెప్పఁబిలుకాండ్రతోఁ బోరఁగలయట్టివారిచేతనుం బూజింపఁ బడినవాఁడు; లోకంబున నెరాజేని శత్రువులు తనమీఁదికిఁ దెత్తించినప్పుడు వానితోఁ యుద్ధము సేయును. అప్పుడు సేనాముఖంబున నుండఁడు. ఇతం డట్లు కాదు. శత్రువులయొద్దకుఁ దానె పోయి సేనాముఖంబున నిలిచి యుద్ధము సేసి శత్రువులం జంపువాఁడు; శత్రుసేన తనసేనలోనికిఁజొర నవకాశంబు గలుగకుండునట్లు తనసేనను వ్యూహంబులం దీర్చ సమర్థుఁడు. 28

(నరాసురులు విరోధంబు విడిచి కోపంబున నచ్చిరేని వారును యుద్ధమునందు రాము నెదిరింపలేరు)

రాముండు మంచియందు దోషము నారోపింపఁడు, కోపమును దన యధీనముచేసికొనినవాఁడు, గర్వితుండు కాఁడు; మచ్చరములేనివాఁడు; ప్రాణుల నవమానింపఁడు; ఆయ్యోకాలములం గల్గుకోపరాజసములను లొంగఁడు. 30

రాముండు జనులలో నెవ్వరియందును దొరకని యిట్టిలోకోత్తరగుణంబులు గలవాఁడు; ముల్లోకంబులందును జనొందెను. 30½

రాముండు ఓర్పు మొదలగునానిచే భూమిసరియగును; బుద్ధియందు బృహస్పతికి సరిపచ్చును; పరాక్రమంబున దేవేంద్రునకసమానుండు. 31½

ఆట్లు స్త్రీలకును బాలురకును యోధవంతులకును స్వర్గులకును భూములకును బండితులకును సంతోషంబు గలిగించునవియుఁ దండ్రియగు దశరథునకుఁ బ్రీతిఁ బుట్టించునవియునగు గుణంబులచే స్వతస్సుందరుండైన యారాముఁడు స్వతఃప్రకాశవంతుండగునూర్యుండు తనకిరణంబులచేతంబోలెఁ బ్రకాశించెను. 34

భూమి యిట్లు ఆశ్రితసంరక్షణమందు బద్ధవ్రతుండై ఎదురులేని పరాక్రమంబు గల్గి దిల్వాలురకు సరిపచ్చుచున్నరామునిం దనకుఁ బ్రభువు కాఁ గోరెను. 33½

ఏతైస్తు బహుభి ర్యుక్తం గుణై రనుపమై స్సుతమ్. 3౮
సృష్ట్వా దశరథో రాజా చక్రే చిన్తాం పరన్తపః,

అథ రాజ్ఞో బభూ వైనం వృద్ధిస్య చిరజీవినః. 3౯
ప్రీతి రేషా కథం నామో రాజా స్యా న్మ్యయి జీవతి,

ఏషా హ్యస్య పరా వీతి ర్యస్మా దిష్టం పరిష్వజే. 3౯
కథా నామ సుతం ద్రక్ష్యే మ్యభిషి క్తమహం ప్రియమ్,

వృద్ధి నామో హి లోకస్య సర్వభూతానుకమ్పనః. 3౨
మత్తర ప్రియతరో లోకే పర్జన్య ఇవ వృష్టిమాన్,

యమ శక్ర సమో వీర్యే బృహస్పతిసమో మతౌ. 3౭
మహీధరసమో ధృత్యాం మత్త శ్చ గుణవత్తరః,

మహీ మహా మిమాం కృత్స్నా న్న మధిత్ష్ణ్య సుతాత్మజం. 3౮
అనేన వయసా వృద్ధ్యా యుధా స్వర్గ మవాప్నుయామ్,

ఇత్యేతై ర్వివిధై స్సై స్సై రన్యపార్థివసమ్మతై ర్గుణైః. ౪౦
పుత్రై రపరిమేయైశ్చ లోకే లోకోత్తరై ర్గుణైః,
తం సమీక్ష్య మహారాజో యుక్తం సముదితై శ్శుభైః. ౪౧
నిశ్చిత్య సచివై స్సార్ధం యువరాజ మమన్యత,
దివ్యన్తరిక్షే భూమౌచ ఘోర ముత్పాతజం భయమ్. ౪౨
సంచచక్షే ఽథ మేధావీ శరీరే చాత్మనో జరాం,

ఇ శ్వైశ్వర్యయుంగు నగపడని లెక్క_లేని గుణంబులతో గూడియున్న తనకుమారుండగు రాముని జూచి, శత్రువులసంహరించునాడైన దశరథమహారాజు ఆలోచించెను. 3౪౫

అంత బహుకాలము బ్రతికి వృద్ధుండగుటంజేసి దశరథమహారాజు ఈప్రకారము "నేను బ్రతికియుండగా రాముం డెట్లు రాజు కాగలడ" నని యిట్లు చింతించెను 3౫౫

"ఎప్పుడు నేను రాజ్యమునం దభిషిక్తుండగు నాప్రియకుమారుం డైన రాముం జూచెదనను" ఇట్లు దశరథుండు ఎల్లప్పుడును మనంబునం గోరుచుండును. 3౬౫

నాకుమారుండగు రాముండు జనుల వృద్ధిని గోరును; సమస్తప్రాణులంగును దయగలవాడు; వానగురి కుచుండు మేఘముబోలె జనులసంతోషమును హరించునాడు; నాకన్నను జనుల కితండు చాల ప్రియుండు 3౭౫

రాముండు పరాక్రమంబున యముడేనింగ్రులవంటివాడు; బృహస్పతివలె జాలబుద్ధిశాలి; ధైర్యంబున బర్వతమునకు సరివచ్చును; నాకన్నను అధికగుణసంతుడు. 3౮౫

నా న్యాయమున నే రాముండు ఈభూమండలము నంతయుం బాలింపగా నతనిం జూచి, స్వర్గంబునొందునట్లు ఘటిల్లునాయేమి? అని దశరథుండు చింతించెను. 3౯౫

ఇట్లు నానావిధంబులను ఇతరరాజగుర్లభంబులనగు నీగుణంబులను మతి లెక్కకురాని లోకోత్తరంబులను మంగళకరములనగు నితరగుణంబులను గలిగియున్న యారాముం జూచి దశరథమహారాజు మంత్రులతో నాలోచించి "రాముండు యువరాజు కాగలండు" అని నిశ్చయించెను.

అంత బుద్ధిమంతుండగు దశరథుండు "స్వర్గమునందును ఆకాశమునందును భూమియందును నానావిధంబులగు నుత్పాతంబులు భయంకరంబులయినవి జనించుచున్నవి; ఇవి రాజునకుం గీడుదెల్పునవి; మతియు నాదే

పూర్ణ చన్ద్రాననా స్యాథ శోకాపనుద మాత్మనః. ౪౩
లోకే రామస్య బుబుధే సమ్ప్రియత్వం మహాత్మనః,

ఆత్మనశ్చ ప్రజానాంచ శ్రేయసే చ పి యేణచ. ౪౪
ప్రాప్తకాలేన ధర్మాత్మా భక్త్యా త్వరితవా న్నృపః,

నానానగరవా స్తవ్యాన్ స్నృథగ్జానపదా నపి. ౪౫
సమానినాయ మేదిన్యాగ ప్రధానాన్ స్నృథివీపతిః,

నతు కేకయరాజానం జనకం వా నరాధిపః. ౪౬
త్వరయా చానయామాస పశ్చా త్తౌ శ్రోష్యతగ ప్రియమ్,

తాన్ నేవేశ్య నానాథరణై ర్యథా ఽర్హం ప్రతిపూజితాన్. ౪౭
దదర్శాలఙ్కృతో రాజా ప్రజాపతి రివ ప్రజాః,

అథోపవిష్టే నృపతౌ తస్మి న్నరబలార్ధనే. ౪౮
తతగ ప్రవివిశు శ్చేమా రాజానో లోకసమ్మతాః,

అథ రాజవితీర్ణేషు వివిధే ష్వాసనేషుచ. ౪౯
రాజాన మే వాభిముఖా నిషేదు ర్నియతా నృపాః,

దేహమంగు వార్ధక మధికమగుచున్నది, కావున నీయందుంబుగా రామునకుఁ బట్టంబుఁ గట్టవలయునను" అని మంత్రులకుఁ జెప్పెను. ౮౨

అంత "మిక్కిలి బుద్ధిశాలియు నిండుచంద్రునిబోలు ముఖముగల వాఁడునగు రాముండు జనులకుఁ జాలప్రియుండు; దానఁజేసి అతనికిఁ బట్ట ముగట్టుటకు జను లూర్పరో లేమో యని తనకు దుఃఖములేదు" అని యెఱింగెను. ౮౩

ధర్మాత్ముండైన దశరథమహారాజు తనకును జనులకును మంచియైన సంతోషంబును గలుగుటచే యొక్కింకాంబునఁ బ్రీతియుక్తుండై రామాభిషేకంబునకై త్వరపడెను. ౮౪

దశరథుండు నానానగ్నరంబులనుండు జనంబులను, గ్రామంబులనుండు జనపదులను, ముఖ్యులుగాజాలను, సాధారణులను రాజులను వేఱ్వేఱుగాఁ బిలిపించెను. ౮౫

దశరథమహారాజు అనకాశము లేకుండుటంజేసియు దూరస్థులగుటంజేసియు నేకులుగాజనుగాని జనకమహారాజును గాని "వారలు కార్యమయిన వెనుక నీప్రయోజనార్థ మిందఱలరు" అని తలంచి పిలిపింపఁబడలేదు. ౮౬

దశరథమహారాజు ఆజ్ఞ తనయొద్దనే యిచ్చినవారలను విడుగులు చూపించి నానావిధంబులగు భూషణంబుల నొసంగి సత్కారంబుచేసి యాపిమ్మట బ్రహ్మదేవుఁడు ప్రజలం జూచునట్లు వారలం జూచెను. ౮౭

అంతశత్రుసైన్యంబులంజక్కడంచుటయందుసమర్థుండైన దశరథమహారాజుకూర్చుండినవెనుక జనపదంబుఁగోకయరాజునుం దక్కఁగల దక్షిణజనపదస్థులగురాజులు రాజసభం బ్రవేశించిరి. ౮౮

అంత నారాజులు దశరథునిచే నిర్దిష్టంబులగు నానావిధంబులయిన యాసనంబులందు అతనికెదురుగా, రాజునొద్దఁ గూర్చుండుతెఱంగున నియమంబుగలిగి కూర్చుండిరి. ౮౯

సలబ్ధసూనై ర్విసమూనివేశై ర్నలైర్వి
పులాలయై ర్జ్ఞానపదై ర్శ మానవైః. ౫౦
ఉపోపవిష్టై ర్నృపతి ర్వృతో బభౌ
సుమాస్రచక్షు ర్భగవా నివా మరైః

ఇతి ప్రథమయోధ్యాకాణ్డే ప్రథమ సర్గః.

ద్వితీయ సర్గః.

తతః ప్రభాతం సమవేక్ష్య మూర్ధన్యధ వసుధాధిపః,
హితే ముహూర్తే చైవ ముపాచ ప్రథితం వచః. ౧
ప్రబుద్ధభిన్నోదక పద్మ గన్ధిభి రేణానునాదినా,
స్వరేణ మహతా ఖం జా జీమూత ఇవ నాదయన్. ౨
రాజలక్షణయుక్తేన కాన్తే నానుపమేనచ,
ఉవాచ వసయుక్తో రఘువరేణ నృపతి ర్నృపాన్. ౩
విదితం భవతా మేత న్యథా మే రాజ్య ముత్తమమ్,
పూర్వకై ర్మను రాజేంద్రై స్సుతవ త్పరిపాలితమ్. ౪

సోఽహం మితోత్కుటం స్సర్వై ర్నరేంద్రై రివ పరిపాలితమ్,
శ్రేయసా యోక్తుకామోఽస్మి సుఖార్హా మఖిలంజగత్. ౫

మయా ప్యా చరితం పూర్వై రిద పన్థాన మనుగచ్ఛతా,
ప్రజా నిత్య మనిద్రేణ యథాశ క్త్యభి రక్షితాః. ౬
ఇదం శరీరం కృత్స్నస్య లోకస్య చరతా హితమ్,
పాండురస్యాఽతపత్రస్య ఛాయాయాం జరితం మయా. ౭

దశరథుఁడు పట్టణంబులనుండి గ్రామంబులనుండియు వచ్చిన రాజులును బ్రజలును దన లనఁ బూజసొంది తనవచనంబు వినఁగా వలయునని వినయంబున దగ్గిరఁదగ్గిరఁగావచ్చి తెవగుట్టునుం గూర్చుండఁగా, వారల నడుమనుండునప్పుడు దేవతలనడుమనుండు భగవంతుండగు దేవేంద్రుండుం బోలె బ్రకాశించెను. ౫౦

ఇది మొదటిసర్గము.

రెండవ సర్గము.

అంతి దశరథమహారాజు సభలోని వారలు నందఱిఁజూచి, మేలుసేయుఁడియు సంతోషము గల్గించునదియు సప్తాంగము నగునూఱఁ జెప్పెను. ౧

మనుష్యులకుఁ బ్రభుండగు దశరథమహారాజు భోక్తృత్వనికిని మేఘు గర్జవమునకు సరిపచ్చుచు గంభీరంబై దిక్కులం బ్రతిధ్వని గలిగించుచు రాజాగ్గములకు లక్షణంబు గలిగి మృదువై మనోహరంబయిన స్వరంబున నాసభలోనిరాజులం జూచి చెప్పెను ౨.3

ఇప్పుడు నాచేత నీరాజ్యము నాకు మునుపుండినరఘుమహారాజు మున్నగువారలు ప్రకారంబులె రక్షింపనుండి రనుట మీకుఁ దెలిసియే యున్నది. ౪

ఇక్ష్వాకుసంతతంబునం బుట్టిరరాజులందఱును సుఖంబుగా రక్షింపుచుండిన సుఖార్హంబగు నీరాజ్యంబునకు నే నిపుడు శ్రేయం బొనగూర్పఁగోరెదను. ౫

నేనును మునుపటిరాజు లాచరించినపద్ధతిని ననుసరింపుచు నెప్పుడు నేమఱక జాగరూకుండనై నాకిక్కొలది జనుల రక్షించినాఁడను. ౬

నేను సమస్తలోకంబునకును మేలుసేయుచు సమస్తశత్రువులం జక్కాడుచు నెగ్గురులేక ప్రజలఁపాలింపుచు శ్వేతచ్ఛత్రపు నీడయందే సంచరింపుచు నిట్లు వార్ధక్యము నొందితి ౭

ప్రాప్య వర్షసహస్రాణి బహూని న్యాయయాంసి జీవతాం,
జీర్ణస్యాస్య శరీరస్య విశ్రాన్తి మనిరోచయే. ౭
రాజప్రభావజుష్టాం హి దుర్వహాం మజితేన్ద్రియైః,
పరిశ్రాన్తోఽస్మి లోకస్య గుర్వీం ధర్మధురం వహన్. ౮

సోఽహం విశ్రమమిచ్ఛామి పుత్రం కృత్వా ప్రజాహితే,
సన్నికృష్టా సమాపత్తిః స్వర్వా సమమాన్యా ద్వ్యజర్వభాత్. ౧౦

అనుజాతోహి తం సర్వైర్గుణైర్జ్యేష్ఠో మమాత్మజః,
పురన్దరసమో వీర్యే రామో మమపృథగ్జనాయతః. ౧౧

తం చన్ద్రమివ పుష్యేణ యుక్తం ధర్మభృతాం వరమ్,
యౌవరాజ్యే నియోక్తాఽస్మి ప్రీతిరిష్టా పురుషపుఙ్గవమ్. ౧౨

అనురూపస్తవైవ నాథో లక్ష్మీవాన్ లక్ష్మణాగ్రజః,
త్రైలోక్యమపి నాథేన యేన స్యాన్నాథవత్తరమ్. ౧౩

అనేన శ్రేయసా సద్య స్సంయోజైష్వనుమామహీమ్,
గతక్లేశో భవిష్యామి సుతే తస్మిన్నివేశ్య వై. ౧౪
య దిదం మేఽనురూపార్థం మయా సాధు సుమన్త్రితమ్,
భవన్తో మేఽనుమన్యన్తాం కథం వా కరవాణ్యహమ్. ౧౫

యద్యప్యేషా మమ ప్రీతి ర్హ్రీతా మన్యద్విచిన్త్యతామ్,

నేను అఱువదివేల సంవత్సరములవఱకు జీవించి యిప్పుడు వృద్ధుండనైతి కావున నింక శ్రమపడలేను విశ్రాంతింగోరుచున్నాను. ౬

శౌర్యాగులు గలవానికి మాత్రమే చేయ సాధ్యమును జితేంద్రియులు కానివారలకుఁ జేయ నలవిగానియు మిగులఁ గష్టంబు నగునీధర్మపరిపాలనంబు నేయుచు నలసియున్నాఁడను. ౯

ఇట్లు పరిశ్రాంతుఁడను వృద్ధుండనగు నేను బ్రజారక్షణమందు నాపుత్రు నియమించి యంతరంగభూతులయిన బ్రాహ్మణశ్రేష్ఠులగు వసిష్ఠాదుల నందఱ సమ్మతిపడునట్లు చేసి విశ్రాంతి నొందఁ గోరుచున్నాను ౧౦

నాపెద్దకొడుకు రాముఁడు పరాక్రమంబున దేవేంద్రునకు సరిపచ్చువాఁడు. శత్రుపులపట్టణంబుల జయించువాఁడు. అన్నిగుణంబులను నన్నుఁబోలి పుట్టినాఁడు. ౧౧

ధార్మికులలో శ్రేష్ఠుడును బురుషశ్రేష్ఠుఁడును బుష్యనక్షత్రముతోఁగూడిన చంద్రుఁడుఁబోలె నతిప్రకాశముగలవాఁడునగు నారాముని, సంతోషంబున యువరాజుగాఁ జేయుఁగోరెదను. ౧౨

ఎవ్వఁడు ప్రభువైన మల్లోకంబులను అధికముగా సనాథములగునో అట్టి లక్ష్మీవంతుఁడును తమ్ముడగు లక్ష్మణునియందు దధికప్రీతిగలవాఁడగుటంజేసి యాశ్రితులం దంతటను అట్లే యధికప్రీతి నేయువాఁడు నగు రాముఁడు మీకుఁ దగినవాఁడు. ౧౩

నేను ఈరాజ్యభారమును నాజ్యేష్ఠపుత్రుఁడగు రామున కప్పగించి దీనివలన నిష్పన్నమైరాజ్యంబునకు మేలొనఁగూర్చి విశ్రాంతుఁడ నయ్యెదను.

రాము నభిషేకింపవలయునని తలఁపుగొనుట వృద్ధుఁడగు నా కుచితమగునేని దీని నిర్దోషంబుగా జక్కఁగా నాలోచించితినని మీరుతలంతురేని మీర లూహించుకొనుఁడు నేను మాత్రమెట్లు చేయుఁగలను. ౧౪

రాము నభిషేకింపవలయు ననునది నేను గోరినదైనను వేఱు హితము మీకుఁదోఁచునేని దానిం జెప్పుఁడు నిష్పక్షపాతులగు మధ్యస్థులాలో

అన్యా మధ్యస్థచిన్తా హి విమర్దాభ్యధికోదయా. ౧౬

ఇతి బ్రువంతం ముదితా గి ప్రత్యనన్ద న్న ృపా నృపమ్,
వృష్టిమన్తం మహామేఘం నర్దన్త ఇవ బర్హిణాః. ౧౭

స్నిగ్ధోఽనునాదీ సంజజ్ఞే శత్ర హర్ష సమీరితః,
జనౌఘోద్ధుష్టసంనాదో విమానం కమ్పయ న్నివ. ౧౮

తస్య ధర్మార్థవిదుషో భావ మాజ్ఞాయ సర్వశః,
బ్రాహ్మణా జనముఖ్యా శ్చ పౌరజానపదై స్సహ. ౧౯
సమేత్య మన్త్రయిత్వా తు సమతాగతబుద్ధయః,
ఊచు శ్చ మనసా జ్ఞాత్వా వృద్ధం దశరథం నృపమ్. ౨౦
అనేకవర్షసాహస్రో వృద్ధ స్త్వ మసి పార్థివ,
స రామం యువరాజాన మభిషిఞ్చస్వ ధార్మికమ్. ౨౧
ఇచ్ఛామో హి మహాభాగం రఘువీరం మహాబలమ్,
గజేన మహతా యాన్తం రామం ఛత్రావృతాననమ్. ౨౨

ఇతి తద్వచనం శ్రుత్వా రాజా తేషాం మనఃప్రియమ్,
అజానన్నివ జిజ్ఞాసు రిదం వచన మబ్రవీత్. ౨౩

శ్రుతై్వవ వచనం యన్మే రాఘవం ప్రతి మిచ్ఛథ,
రాజాన స్సంశయోఽయం మే కిమిదం బ్రూత తత్త్వతః. ౨౪

చింపుట దానాలోచింపుటకన్న నెచ్చైనది యుక్తిప్రతియుక్తులచేమఱియు మేలుగూర్చునది. అని దశరథుఁడు సభలో నుండువారలతోఁ జెప్పెను.౧౬

దశరథుఁ డిట్లు చెప్పుట విని యాసభలోనిరాజు లందఱు హర్షించుచున్న మేఘుంబుఁ జూచి మయూరంబులు సంతోషంబునం గూయుచుఁ బ్రశంసించున్నట్లు దశరథునిఁ బ్రశంసించిరి. ౧౭

సంతోషంబునఁజన వాసభనుండు జనులు ''మంచిది!'' అని గట్టిగా నఱవఁగా నాధ్వని స్నిగ్ధంబయి ప్రతిధ్వని గలుగఁజేయుచు నచ్చటివిమాన మును గదలించునో యనునట్లు చెల్లుచేఁగినది. ౧౮

దశరథుఁడు ధర్మార్థంబుల నెఱిఁగి చెప్పినమాట తాత్పర్యంబు నన్ని విధంబులఁ దెలిసికొని పిలిపించి బ్రాహ్మణులును రాజులను బ్రజలతోఁ జేరి యాలోచించి రైకమత్యంబు నొంది తమతెమునంబులోఁ జక్కఁగా వి చారించి వృద్ధుఁడగు దశరథమహారాజుం జూచి యిట్లని చెప్పిరి. ౧౯,౨౦

దశరథమహారాజా! నీవు పెక్కు వేలసంవత్సరంబులు జీవించి వృద్ధుఁడ వైతివి కావున, నీవు రాముని యౌవరాజ్యమునం దభిషేకింపుము. ౨౧

మేము మహాబాహుండును మహాబలుండును రఘుసంశంబునఁ బుట్టిన వారిలో ముఖ్యుండునగు రాముఁడు గొప్పయేనుఁగు నెక్కి శ్వేతచ్ఛత్రంబు నీడను వచ్చుచుండఁగాఁ జూడఁగోరుచున్నాము. అని సభలోనివారలు దశ రథునితోఁ జెప్పిరి. ౨౨

ఇట్లాసభలోనివారలు చెప్పినమాటవిని దశరథమహారాజు వారలమన స్సంతోషం బెఱిఁగిన వాఁడయ్యెను ఎఱుఁగనివాఁడుగాఁబోలె నభినయించి వారలనోటి మూలముగనె యెఱుఁగఁగోరి వారలఁ జూచి యిట్లని చెప్పెను.

రాజులారా! నేను రామాభిషేకము చేసెదనని చెప్పినంతనె మీరు ముందువెనుక లాలోచింపక ''రాముఁడు ప్రభువు కావలయు'' నని తోరు చున్నారలు కావున నాకు సంశయము గలుగుచున్నది. మీరలెందుకు రామాభి షేకముఁ గోరితిరి? యథార్థముగాఁ జెప్పుఁడు. ౨౪

కథం ను మయి ధర్మేణ పృథివీ మనుశాసతి,
భవన్తో ద్రష్టు మిచ్ఛన్తి యువరాజం మమాత్మజమ్. 23

తే తమూచుర్మహాత్మానం పౌరజానపదై స్సహా,
"బహవో నృప కల్యాణా గుణాస్తవ పుత్రస్య సన్తి తే. 24

గుణాన్ గుణవతో దేవ దేవకల్పస్య ధీమతః,
ప్రియానానన్దనాన్కాన్తాన్నప్రియోవాచ్యతా శ్రుణు. 25

దివ్యైర్ధనైర్ధనేశక్రసమో రామ స్సుతస్తవ పరాక్రమైః,
ఇష్వస్త్రేభ్యోఽపి సర్వేభ్యో హ్యతిరిక్తో విశాంపతే. 26

రామ స్సత్పురుషో లోకే సత్యధర్మపరాయణః,
సాక్షాద్రామో దివినిర్వృత్తో ధర్మ శ్చాపి శ్రియా సహ. 27

ప్రజాసుఖాయ చన్ద్రస్య వసుధాయాః క్షమాగుణైః,
బుద్ధ్యా బృహస్పతే స్తుల్యో వీర్యే నాక్షో చ్యచీపతేః. 30

ధర్మజ్ఞ స్సత్యసన్ధశ్చ శీలవా ననసూయకః,
క్షాన్త స్సాన్త్వయితా శ్లక్ష్ణః కృతజ్ఞో విజితేన్ద్రియః. 31

నేను ధర్మంబు దప్పక భూమిని పాలింపుచుండఁగా మీరలు నాకొ
డుకు యువరాజు కాఁగాఁ జూడవలయునని యెట్లు కోరుచున్నారలు? మీ
రట్లుకోరునట్లుగా నే నేమితప్పు గావించితిని. అని దశరథుఁడు సభలోని
వారలతోఁ జెప్పెను. ౧౩

ఆసభలోనిరాజులును బట్టణంబుల గ్రామంబులనుండు జనులును
మహత్తుఁడగు దశరథునితోఁ నిట్లని చెప్పిరి. ౧౪

దశరథమహారాజా! నీకొడుకైనరామునియందు పెక్కుగుణంబులు
మంగళకరంబులయిన వున్నవి. ౧౫

దశరథమహారాజా! గుణవంతుఁడును దేవతుల్యుఁడును బుద్ధిమం
తుఁడు నగురామని ప్రియంబులు సంతోషజనకంబులు నగుగుణంబుల నన్ని
టిని జెప్పెదము వినుము. ౧౬

మనుష్యులకుఁ బ్రభుఁడనయిన దశరథుఁడా! రాముఁ డమానుషంబు
లగు శౌర్యాదిగుణంబులచే దేవేంద్రునకు సరిపచ్చును అమోఘంబగు పరా క్ర
మంబుగలవాఁడు ఇక్ష్వాకువంశమునం బుట్టినవారలలో నందతీక్ష్ణుఁడు
వధించువాఁడు. ౧౭

లోకంబున రాముఁడె సత్పురుషుఁ డనఁదగువాఁడు. సత్యంబునం
గును ధర్మంబునంగును జాల నాసక్తిగలవాఁడు. రామునివలన ధర్మంబును సం
పదయును ఎంతమాత్రము నెడబాయులేక కలిగినవి. ౧౮

రాముఁడు ప్రజలకుసుఖంబు చేయుటయందుఁ జంద్రునివంటివాఁడు.
పృథ్వీ భూమికి సరిపచ్చును బుద్ధియందు బృహస్పతికి సమానుఁడు. దేవేంద్రు
వంతంటి పరాక్రమంబు గలవాఁడు. ౧౯

రాముఁడు ధర్మముల నెఱుఁగును. సత్యసంధుఁడు. మంచిస్వభావము
గలవాఁడు. అసూయలేనివాఁడు. ఎంతటియపరాధంబులనైన క్షమించువాఁ
డు.మఱియుఁ గుపితులగుఋత్విజులఁ దిన్ననిమాటల నూఱటనొందించువాఁడు.
ప్రియంపదుఁడు తనకితరులు కొంచె ముపకారముచేసినను దాని నెమ్మిగా
నలఁచువాఁడు. జితేంద్రియుఁడు. ౨౦

మృదుశ్చ స్థిరచిత్తశ్చ సదా భవ్యోఽనసూయకః,

ప్రియవాదీచ భూతానాం సత్యవాదీచ రాఘవః. 31
బహుశ్రుతానాం వృద్ధానాం బ్రాహ్మణానా ముపాసితా,
తేనా స్యే హాఽతులా కీర్తి ర్యశ శ్తేజశ్చ వర్ధతే. 33

దేవాసురమనుష్యాణాం సర్వాస్త్రేషు విశారదః,
సమ్య గ్విద్యావ్రతస్నాతో యథావ త్సాంగవేదవిత్. 3౪

గాన్ధర్వే చ భువి శ్రేష్ఠో బభూవ భరతా గ్రజః,
కల్యాణాభిజన స్సాధు రదీనాత్మా మహామతిః. 3౫

ద్విజై రభివినీతశ్చ శ్రేష్ఠై ర్ధర్మార్థనైపుణైః,

యదా వ్రజతి సజ్జాయిమం గ్రామార్థే నగరస్య వా. 3౬
గత్వా సౌమిత్రిసహితో నాఽవిజిత్యా నివర్తతే,
సజ్జాయిమా త్పున రాగమ్య కుఙ్జరేణ రథేన వా. 3౭
పౌరాణ స్వజనవ న్నిత్యం కుశలం పరిపృచ్ఛతి,

పుత్రేషు భృత్యేషు దారేషు ప్రేష్యేషిమ్యగణేషు చ. 3౮
నిఖిలే నానుపూర్వ్యా చ్చ పితా పుత్రాఽవారసాఽ,

రాముఁడు తిన్ననివాఁడు. ఎట్టిసంకటంబులందైనను జాంచల్యంబు నొందనిమనంబుగలవాఁడు. ఎప్పుడును మంగళకరాచారము నేయువాఁడు. అసూయలేనివాఁడు. 30

రాముఁడు ప్రాణులకుఁ బ్రియంబును సత్యంబునగుమాటనే చెప్పును. చాలవిద్యాపరిశ్రమముగలిగిన్నగ్ధులయిన బ్రాహ్మణుల సేవించును. 31

అట్లు పెద్దలసేవించుటంజేసి రామునకు వీర్యశౌర్యాదార్యాదులపలనఁ గలిగిన కీర్తియును దేజంబును వృద్ధిఁబొందుచున్నవి. 33

రాముఁడు దేవతలును అసురులును మనుష్యులును ఉపయోగపఱచుకొను నస్త్రంబులన్నిఁటిసిం జక్కఁగాఁ దెలిసినవాఁడు. చక్కఁగా వేదాధ్యయనముచేసి సమానస్థనముచేసికొనినాఁడు. సంప్రయుక్తపద్ధతిని వేదంబులను వేదాంగంబులను ఎఱుఁగును. 34

భరతున కన్నయుగురాముఁడు సంగీతియునందు అందఱికన్న నధికుఁడు మంచినిశంబునందుఁ బుట్టినవాఁడు మంచివాఁడు. ఎట్టికష్టములందును ధైన్యములేనివాఁడు. మహాబుద్ధిశాలి. 35

ధర్మార్థంబులందు సమర్థులు నుత్తములునగు బ్రాహ్మణు లన్నివిషయంబులందును జక్కఁగా రామునకు బోధించియున్నారు. 36

రాముఁడు గ్రామార్థముగాని పట్టణార్థముగాని యుద్ధము సంభవించినప్పుడు లక్ష్మణునిం గూడిపోయి జయంబునొందక మఱలినదిలేదు. 38

రాముం డట్లు యుద్ధంబున జయంబునొంది మఱల నేనుఁగుమీఁద రథంబునఁగాని కూర్చుండి వచ్చి పట్టణంబునందలిజనంబులను దనబంధువులను బోలె క్షేమం బడుగును. 39

యుద్ధంబున జయంబునొంది వచ్చునపుడు పట్టణమునందుండు జనులందఱును తండ్రి, తనభర్తృపత్నికిఁ బుట్టినకొడుములక్షేమం బడుగునట్లు "మీకొడుకులు క్షేమముగా నున్నారా? మీయగ్నిహోత్రములు తప్పక జరుగుచున్నవా? మీభార్యలు భృత్యులు శిష్యులు క్షేమముగా నున్నారా" అని క్రమంబుగా నడుగును. 37

శుశ్రూషన్తే చ వస్త్రీషాగ్ం కచ్చి త్కర్మను దంశితాః. 5౯
ఇతి నగ పురుషవ్యాఘ్ర స్సదా రామోఽభిభాషతే,

వ్యసనేషు మనుష్యాణాం భృశం భవతి దుగ్ఖితః. ౪౦
ఉత్సవేషు చ సర్వేషు పితేవ పరితుష్యతి,

సత్యవాదీ మహేష్వాసో వృద్ధసేవీ జితేన్ద్రియః. ౪౧
స్మితపూర్వాభిభాషీచ భర్తా సర్వాత్మనా శ్రితః,

సమ్యగ్యోక్తా శ్రేయసాం చ నవిగృహ్య కథారుచిః. ౪౨
ఉత్తరోత్తరయుక్తా చ వక్తా వాచస్పతి ర్యథా,
సుభ్రూ రాయతతామ్రాక్షీ సానుక్రోశా దివ్ష్వురివ స్వయమ్. ౪3
రామో లోకాభిరామోఽయం శౌర్య విర్య పరాక్రమైః,

ప్రజాపాలనశక్తస్తో నరాగోపహతేన్ద్రియః. ౪౪
శక్త స్సైన్యోక్యను వ్యేకో భోక్తుం కిన్ను మహీ మిమామ్,

నాస్య క్రోధః ప్రహాదశ్చ నిరర్థోఽస్తి కదాచన. ౪౫
హన్తైవ నియమా ద్వధ్యా నవధ్యే నచ కుప్యతి,

"మీశిష్యులందఱు కార్యముముఖాం దెచ్చరికగల్గి మీకు సేవచేయుచున్నారా యేమి' చక్కఁగా నధ్యయనము సేయుచున్నారాయేమి?" అని పురుషశ్రేష్ఠుఁడగురాముఁడు మున్నుగా నెల్లస్వాదును అడుగుచుండును. 3౯

రాముఁడు బంధువులు మిత్రులు ధనికులు దరిద్రులు మొదలగుభేదమాత్రములేక, మనుష్యసామాన్యమునకుఁ గష్టసంభవించెనేనియుఁ జాలదుర్గుణమునొందును. అట్లు మనుష్యసామాన్యమునకెంతమాత్రం బుత్సహంబు గలిగినను, దండ్రితనతోడుకుల కుత్సవమునుగలిగినస్వాదు సంతోషించునట్లు చాలసంతోషించును. ౪౦

రాముఁడు ఎట్టికష్టములందును అబద్ధంబాడఁడు విలుకాండ్రలో శ్రేష్ఠుఁడు పెద్దలనేవించువాఁడు ఇంద్రియనిగ్రహంబుగలవాఁడు చిఱునగవుగలిగి మాటలాడును ఎంతటికష్టంబునను స్థైర్యంబు విడువఁడు. ౪౧

రాముఁడు ఆశ్రితులకుఁ జక్కఁగా మేలుగలిగించువాఁడు.కలహప్రియుఁడుకాఁడు, బృహస్పతియుఁబోలె బదులుచెబుదులుయుక్తి చెప్పువాఁడు.

మంచికనుబొమలు స్థిరంబులు నెట్టనియెలుగలవియు నగుకండ్లును గలిగి లోకాభిరాముండై యుండు. సీరాముఁడు శౌర్యధైర్యపరాక్రమంబుల మనుష్యత్వంబు నొందిన విష్ణుఁ డెనఁదగి యున్నాఁడు. ౪౩

రాముఁడు జనుల్ఁ బొలింప జక్కఁగాఁ దెలిసెవనాఁడు. రాగద్వేషముల జయించినవాఁడు. ఇతఁడొక్కఁడె ముల్లోకంబులుగుఱుఁడఁ బొలింపఁగలఁడు. ఈభూమినిమాత్రము పాలింపఁజాలునని చెప్పనేల. ౪౪

ఈరామునికోపముగాని యనుగ్రహముగాని యొకప్పుడును నిష్ప్రయోజనంబగుటలేదు. కోపించెనేని యెవ్వనిమీఁదఁ గోపించెనో, యతఁడప్పుడె యవశ్యంబు దానిఫలం బనుభవించును. అనుగ్రహంబు నొందినచో ననుగ్రహింపఁబడినవాఁడు తత్క్షణంబే మహాభాగ్యశాలియగును. విధ్యుల నవశ్యము చంపును. ఆవిధ్యునిపైఁ గోపంబుగూడఁ జేయఁడు. ౪౫

యున క్తైర్వరైర్ప్ర హృష్టై శ్చ త మసౌ యత్ర తుష్యతి..౪౬

తౌ న్తై స్సర్వైప్ర జా పాలైః పీడితస్సజ్జనస్తై ర్వృతామ్,
గుణై ర్విరుదుచే రామో దీప్త స్సూర్య ఇ వాంశుభిః. ౪౭

త మేవం గుణసమ్పన్నం రామం సత్యపరాక్రమమ్,
లోకపాలోపమం నాథ మకామయత మేదినీ. ౪౮
వసు శ్రీర్నయసి జాత స్త్వం దిష్ట్యా ఽసౌ తవ రాఘవ,
దిష్ట్యా పుత్రగుణై ర్వృద్ధ స్తో మారీచ ఇవ కాశ్యపః. ౪౯

బల మూర్జోగ్య మాయు శ్చ కామస్య విదితాత్మనః,
దేవాసురమనుష్యేషు సగన్ధర్వోరగేషు చ. ౫౦
ఆశంసతే జన స్సర్వో రాష్ట్రే పురివ రే తథా,
అభ్యన్తరశ్చ బాహ్యశ్చ పౌరజానపదో జనః. ౫౧

స్త్రియో వృద్ధా సరుణ్యశ్చ సాయం ప్రాతో స్సమాహితాః,
సర్వాన్దేవా న్నమస్యన్తి రాను శ్యార్థే యశస్వినః. ౫౨

తేషా మాయాచితం దేవ త్వత్కృతే ఽసాం త్వమృద్ధ్యతామ్,

రామ మిన్దీవరశ్యామం సర్వశత్రునిబర్హణమ్. ౫౩
పశ్యామో యూవరాజ్యస్థం తవ రాజో త్త మాత్మజమ్,

తం దేవదేవోపమ మాత్మజం తే
సర్వస్య లోకస్య హి తే నివిష్టమ్,

ఈరాముఁడెవ్వనిపై సంతోషంబు నొందునో అతఁడు కోరినవాని నంతయు నతని కొసఁగును. ౪౬

రాముఁడు శాంతిప్రధానములును సమస్తప్రజలకుఁ గోరఁదగినవియును మనుష్యులకిందఅనును సంతోషంబుగలిగించునవియు నగుగుణంబులు గలిగి కిరణంబులుగలిగిన సూర్యుఁడుఁబోలెఁ బ్రకాశించుచున్నాఁడు. ౪౭

ఇట్టి గుణంబులుగలిగి సత్యపరాక్రముఁడై దిక్పాలురకు సాటినేయుఁ డగు యొప్పుచుండురాముని జనులందఱు ప్రభుఁవుగాఁ గోరుచున్నారు. ౪౮

దశరథుఁడా! నీభాగ్యమునఁకేసి జనులకు మేలుగలుగుటకై నీకీర్తి పుట్టుపుట్టెను. నీభాగ్యమునసే పురీచిగొడుకయిన కాశ్యపుఁడుఁబోలెఁ బుత్రు నకుండవలసినగుణంబులు గలిగియున్నాఁడు. ౪౯

దేవతలు నసురులును ఋషులును గంధర్వులును సర్పంబులును ఇతర దేశములనుండువారును ఇతరపట్టణము లంగ ంకువారును అంతఃపురమునం దేమి చెలుపల సేమియుండువారును, మనదేశంబున మనపట్టనంబుల నుండువారు నందఱును బ్రస్తుతింపఁబడు స్వభావంబుగలరామునకు ''బలంబు నారో గ్యంబు నాయుష్కరములగునట్లెను'' అని ప్రార్థించుచున్నారు. ౫౦

స్త్రీలు ముగుసలివారును యౌవనముగలవారును నాయంకాలమందును ప్రాతఃకాలంబునందును సావధానలై రాముని కై నరంబుల నొసంగుటవలనం గలిగినక్లేశముల చేతఁ బొందఁజాలరు సుమా. ౫౧

దశరథమహారాజా! వారలయభీష్టము నీయనుగ్రహంబున నిష్ప్రయాససఫలంబగుఁగాక. ౫౨

రాజశ్రేష్ఠుఁడవగుదశరథుఁడా! నల్లకలనీయుంబోలె నల్లనిరమణీయమూర్తి సమస్తశత్రువులం జంపునాఁడు నీకుమారుఁడు రాముఁడు యువరాజుగా నుండఁగాఁ జూడఁగలము అని సంతసమగుచున్నది. ౫౩

దశరథుఁడా! నీవు కోరినవాని నిచ్చువాఁడవు విష్ణుదేవునకు సరిపెచ్చువాఁడు సమస్తజనంబునకు మేలుసేయువాఁడునగు నీపుత్రుని రాముని మాకు

హితాయ నః ప్రీప్ర ముదారజుష్టం
ముదాఽభిషేక్తుం వరద త్వ మర్హసి. ౨౪

ఇతి శ్రీమదయోధ్యాకాణ్డే ద్వితీయ సర్గః.

తృతీయ సర్గః.

తేషా మఞ్జలివద్మాని ప్రగృహీతాని సర్వశః,
ప్రతిగృహ్య బ్రవీ ద్రాజా తేభ్యర్ది ప్రియహితం వచః. ౧

అహోఽస్మి పరమప్రీతర్ది ప్రభావశ్చాతులో మమ,
యన్మే జ్యేష్ఠం ప్రియం పుత్రం యౌవరాజ్యస్థ మిచ్ఛథ. ౨

ఇతి ప్రత్యర్చ్య తా న్రాజా బ్రాహ్మణా నిద మబ్రవీత్,
వసిష్ఠం వామదేవం చ తేషా మే వోపశృణ్వతామ్. ౩

చైత్ర శ్శ్రీమా నయం మాసర్ది పుణ్యర్ది పుష్పితద్రుమకాననః,
యౌవరాజ్యాయ రామస్య సర్వ మేవోపకల్పతామ్. ౪

రాజ్ఞ స్తూపరతే వా క్యే జనఘోషో మహా నభూత్,

శనై స్తస్మి న్ప్రశాన్తే చ జనఘోషే జనాధిపః. ౫

మేలుగల్గుటకై సంతోషంబున శీఘ్రంబుగా యౌవరాజ్యంబునం దభిషేకింపుము అని సభీకులగువారు దశరథునితోఁ జెప్పిరి. ౪౪

ఇది రెండవసర్గము.

మూఁడవ సర్గము.

ఆసభీకులు శీఘంబునఁ దామరచొగ్గలనంటి చేమోడ్పులంగీలించి చేయు నమస్కారంబుం బ్రతిగ్రహించి దశరథమహారాజు వారలకు సంతోషంబును మేలునుం గల్గునట్లు లీల్లని చెప్పెను. ౧

మీరలు నాకుఁ బ్రియుఁడును జ్యేష్ఠపుత్రుఁడు నగురాముఁడు యువరాజు కావలెనని కోరుచున్నారలు కాన ఆశ్చర్యము! నాకుఁ జాలసంతోషమగుచున్నది ఇట్టిభాగ్యము మఱేయెవ్వరి మున్నది? అని దశరథుఁడు సభీకులతోఁ జెప్పెను. ౨

దశరథమహారాజు సభీకులగు బ్రాహ్మణుల నిట్లు మధురవచనంబుల గౌరవించి వారలు వినుచుండఁగానే వసిష్ఠుని వామదేవునిం జూచి యిట్లని చెప్పెను. ౩

ఇప్పుడు వచ్చియుండు చైత్రమాసము అన్నిమాసములలోను త్తిమమయినది. ఇది రమణీయంబును ఇట్టికార్యములకు దగినపుణ్యమాసంబుగాను ఉన్నది. అడవులలో వృక్షంబులన్నియుఁ బుష్పితంబులయియున్నవి. ఇప్పుడె రామునకు యౌవరాజ్యాభిషేకము సేయుటకై కానలయువానిన్నిటిని సంపాదింపుఁడు. అని దశరథుఁడు వసిష్ఠవామదేవులతోఁ జెప్పెను. ౪

దశరథమహారా జామాటచెప్పి ముగింపఁగానే జనులందఱు "మేము బహుకాలముగాఁ గోరుచుండిన రామాభిషేకమును గండ్లారఁ జూచెదము గదా" యని సంతోషంబీనం జాలధ్వని గావించిరి.

ఆధ్వనియంతయు మెల్లమెల్లఁగా శాంతిఁబొందఁగానే మనుష్యుల కధిపుండగు దశరథుండు వసిష్ఠుని వామదేవునిం జూచి యిట్లని చెప్పెను. ౫

వసిష్ఠం మునిశార్దూలం రాజా వచన మబ్రవీత్,
అభిషేకాయ రామస్య యత్కర్మ సపరిచ్ఛదమ్. ౬
త దవ్య భగవ స్తన్వ మాజ్ఞాపయితు మర్హసి,

త చ్ఛ్రుత్వా భూమిపాలస్య వసిష్ఠో ద్విజసత్తమః. ౭
ఆది దే శాగ్రతో రాజ్ఞ స్థితాన్ న్యక్తాన్ కృతాఞ్జలీన్,

సువర్ణాదీని రత్నాని బలీన్ సర్వౌషధీ గపి. ౮
శుక్లసూత్రాణ్యంశ్చ లాజాంశ్చ పృథక్చ సుధుసర్పిషీ,
అహతాని చ వాసాంసి రథం సర్వాయుధా న్యపి. ౯
చతురఙ్గబలం చైవ గజం చ శుభలక్షణమ్,
చామరవ్యజనే శ్వేతే ధ్వజం ఛత్రంచ పాణ్డురమ్. ౧౦
శతంచ శాతకుమ్భానాం కుమ్భానా మగ్నిసచ్చయామ్,
హిరణ్యశృఙ్గ మృషభం సమగ్రం వ్యాఘ్ర చర్మ చ. ౧౧
ఉపస్థాపయత ప్రాత రగ్న్యగారం మహీపతేః,
యచ్చాన్య త్కించి దేష్టవ్యం త త్సర్వ మువకల్పయతామ్. ౧౨

అన్తఃపురస్య ద్వారాణి సర్వస్య నగరస్య చ,
చన్దనస్రగ్భి రర్చన్తాం ధూపై శ్చ ఘ్రాణహారిభిః. ౧౩
ప్రశస్త మన్నం గుణవ ద్దధిక్షీరోపసేచనమ్,
ద్విజానాం శతసాహస్రే యత్పర్యాప్త మలం భవేత్. ౧౪

సంస్కృత్య ద్విజముఖ్యానాం శ్వశ్చ ప్రభృతే ప్రదీయతామ్,
ఘృతం దధి చ లాజాశ్చ దక్షిణా శ్చాపి పుష్కలాః. ౧౫

ఋసంతులుగాను వసిష్ఠ మహదేవులారా! రాముని యభిషేకంబునకు ఏక ర్మముచేయువలయునో ఏయుపకరణములు కావలయునో దాని నంతయు నిప్పు డానతీయవలయును. అని దశరథుఁడు వసిష్ఠ వామదేవులతోఁ జెప్పెను. ఒ

దశరథమహారాజుమాట విని బ్రాహ్మణశ్రేష్ఠులు వసిష్ఠుండును వామదే వుఁడును దశరథునిమందిరమునందఱ శ్రేష్ఠులు మొగిడ్చి నిలుచుండియున్న సుమంత్రులం జూచి యిట్లు ఆజ్ఞాపించెను. ౭

మీరు బంగారుమొదలయినవానిని ముణులను గానుకలను సమస్తాభ రణములను దెల్లనిపుష్పమాలికలను లేలాలను వేర్వేఱుగఁ గిన్నెలనుంచఁబడిన తేనె నేతులను నూతనవస్త్రంబులను గంధంబును సమస్తాయుధంబులను జతురంగ సేనను, మంచిలక్షణంబులుగల యేనుగును రెండుతెల్లని చామరంబులను ధ్వ జంబును శ్వేతచ్ఛత్రంబును సప్తవర్ణములతో ప్రకాశించు నూఱుబంగారు పాత్రములను బంగారుకవ్వసేసియుండు వెండిపాత్రములుగలవ్యసుధంబును సమగ్రం బగుపులితోలును బ్రాతఃకాలమునను దశరథుని యగ్నిహోత్రగృహమునం జేర్పుఁడు. ౧౧

మఱియితరపదార్థములను గంధము మొదలయినవి యేవేవి యపేక్షిత ములో వాని వన్నిటినిం బూర్ణ సంపాదింపుఁడు. ౧౨

రాజగృహద్వారములయందుఁ బట్టణద్వారంబులం దంతటను శీఘ్రం గముచల్లి పుష్పమాలికలు గట్టి మంచివాసనగల ధూపంబులు వేయుఁడు. ౧౩

లెక్కలేనిబ్రాహ్మణులకైనను ఎంతమాత్రముకొఱఁతలేక చాలునం తటి ప్రశస్తాన్నంబు వ్యంజనంబులుకలదియై పెరుఁగుతోసంస్కరింపఁబడి యయుండునది సంపాదింపఁబడవలయును. ౧౪

రేపు ప్రాతఃకాలంబున నాయన్నంబును బ్రాహ్మణశ్రేష్ఠులకుఁ బూజ చేసి యొసఁగుడు మఱియు వారలకు నేయి పెరుఁగుఁ బేలాలుఁ బుష్క లం బగుదక్షిణయు నొసంగుఁడు. ౧౫

సూర్యేఽభ్యుదితమాత్రే శ్వో భవితా స్వస్తివాచనమ్,
బ్రాహ్మణా శ్చ నియుక్తాస్త్వాం కల్పయన్తా మాసనాని చ. ౧౬
ఆబద్ధస్త్వాం పతాకా శ్చ రాజమార్గ శ్చ సిచ్యతామ్,

సర్వే చ తాళాపచరా గణికా శ్చ సులఙ్కృతాః. ౧౭
కక్ష్యాం ద్వితీయా మాసాద్య తిష్ఠన్తు నృపసేవనాః,
దేవాయతనచైత్యే ష్వపి చాన్యపథేషు చ దర్శితాః. ౧౮
ఉపస్థాపయితవ్యా స్తు ద్వాభ్యా మయోగ్యాః పృథక్పృథక్,

దీక్షాసిబద్ధా యోధా శ్చ సన్నద్ధా వృషభోపమాస్సదా. ౧౯
మహారాజాఙ్గణం సర్వే ప్రవిశన్తు మహోదయమ్,

ఏవం వ్యాదిశ్య విప్రౌ తౌ క్రియా స్సర్వా స్సమర్థితౌ. ౨౦
చక్రతు శ్చైవ యచ్ఛేషం పూర్వాహ్ణాయ నివేద్య చ,

కృత మిత్యేవ చాబ్రూతా మభిగమ్య జనేశ్వరమ్. ౨౧
యథోక్త వచనం ప్రీతౌ హర్షయుక్తౌ ద్విజర్షభౌ,

తత స్సుమన్త్రం ద్యుతిమా న్రాజా వచన మబ్రవీత్. ౨౨
రామః కృతాత్మా భవతా శీఘ్ర మానీయతా మితి,

స తథేతి ప్రతిజ్ఞాయ సుమన్త్రో రాజశాసనాత్. ౨౩
రామం తత్రానయా ఞ్చక్రే రథేన రథినాం వరమ్,

రేపు సూర్యోదయముకాఁగానే స్వస్తివాచనముకాఁగలదు. కావున బ్రాహ్మణులఁ బిలువుఁడు. వారల కాసనంబుల నిర్మింపుఁడు. ౧౬

ఆచ్చటచ్చట ధ్వజములఁ గట్టింపుఁడు. రాజమార్గంబునందు నీళ్లు చల్లించి తడుపునట్లు చేయుఁడు.

నటులును బోగమువాండ్రును జక్కఁగా నలంకరించుకొని రాజగృహంబు రెండవ తొట్టికట్టు చేరియుండునట్లు చేయుఁడు. ౧౭

దేవాలయములందును జతుష్పథములందును గొంద అన్నము పిండివంటలను గొందఱు దక్షిణలను బుష్పమాలికలను సంగ్రహించుకొని యుండిరే యితరులు బ్రాహ్మణులకు నొసంగునట్లు చేయుఁడు. ౧౮

భటులందఱును నిడువాయిన కత్తిసెలఁ బిబిగించికొని కవచముఁ దొడిగికొని పరిశుద్ధమగు వస్త్రము గట్టుకొని మహోదయమగు రాజగృహము ముంగిట నుండునట్లు చేయుఁడు. అని వసిష్ఠవామదేవులు సుమంత్రాదుల కాజ్ఞాపించిరి. ౧౯

శ్రైర్యసంపన్నులగు వావసిష్ఠవామదేవ్య లిట్లు అచ్చటఁ దాము చేయవలసిన కార్యములను, మంత్రుల కాజ్ఞాపించి మిగిలినవానినిఁగూడ దశరథునకును దెల్పి నెఱవేర్చిరి. ౨౦

బ్రాహ్మణశ్రేష్ఠులగు వసిష్ఠవామదేవులు సంతోషించి మనుష్యాటుతోఁ గూడినవారలై దశరథుని జూచి "నీవుచెప్పినమాట ప్రకారము, అంతయుఁజేయఁబడినది" అని చెప్పిరి. ౨౧

అంత రామాభిషేకనిశ్చయంబునంజేసి ప్రశస్తంబయిన కాంతిగల దశరథమహారాజు సుమంత్రునింజూచి "నీవుపోయి విద్యాభ్యాసంబునం బరిశుద్ధంబయిన బుద్ధిగలరాముని వేగ దోడ్కొనిరమ్ము" అని చెప్పెను. ౨౨

అసుమంత్రుఁడు ఆలాగే యని చెప్పి రాజాజ్ఞప్రకారము రథికులలో శ్రేష్ఠుఁడయినరాముని రథముపై నెక్కించుకొని యచ్చటికిఁ దోడ్కొనివచ్చెను. ౨౩

అథ తత్ర సమాగీనా స్సదా దశరథం నృపమ్. ౨౪
ప్రాచ్యా దీచ్యాశ్చ ప్రతీచ్యాశ్చ దాక్షీణాత్యా శ్చ భూమిపాః,
మ్లేచ్ఛా చార్యాశ్చ యేచాన్యే వన శైలా న్తవాసినః. ౨౫
ఉపాసాఞ్చక్రిరే సర్వే నం దేవా ఇవ వాసవమ్,

తేషాం మధ్యే స రాజర్షి ర్గృహీతా మివ వాసవః. ౨౬
ప్రాసాదస్థో రథగతం దద ర్శాయా న్త మాత్మజమ్,

గన్ధర్వరాజప్రతిమం లోకే విఖ్యాతపౌరుషమ్. ౨౭
దీర్ఘ బాహుం మహాస త్త్వం మత్తమాతఙ్గగామినమ్,
చన్ద్రకాన్తాననం రామ మతీవ ప్రియదర్శనమ్ ౨౮
రూపౌదార్యగుణైర ఘుసాం దృష్టిచిత్తాపహారిణమ్,
ఘర్మాభితప్తాని పర్జన్యం హ్లాదయ న్త మివ ప్రజాః. ౨౯
న తతర్ప సమాయా న్తం పశ్యమానో నరాధిపః,

అవతార్య సుమన్త్ర స్తం రాఘవం స్యన్దనో త్తమాత్. 30
పితు స్సమీపం గచ్ఛ న్తం ప్రాఞ్జలిః పృష్ఠతో ఽన్వగాత్,

స తం కై లాసశృఙ్గాభం ప్రాసాదం నరసృఙ్గవః. 3౧
ఆరురోహ నృపం ద్రష్టుం సహ సూతేన రాఘవః,

స ప్రాఞ్జలి రభిప్రేత్య ప్రణతశ్చ పితు ర్బన్ధకే. 3౨

ఆసుమంత్రుఁడు రామునిఁ దోడ్తేఁబోయినపిమ్మట నప్పుడు సభయం దున్న తూర్పుదేశపురాజులు నుత్తరదేశపురాజులుఁ బడమటిదేశపురాజులు ద క్షిణదేశపురాజులు మ్లేచ్ఛరాజులు మతియు నడవియందుఁ బర్వత ప్రదేశము నందుండు నాటవికు లనంబడువారలు పీర లందఱును దేవతలు దేవేంద్రుని సేవించునట్లు దశరథమహారాజును సేవించిరి. 27

ఇంద్రుఁడు దేవతలనడుమనుండునట్లు ఆరాజులనడుమనుండి తేజరిల్లు చున్నదశరథుఁడు మేడపైనుండి దారిలో రథంబుపై వచ్చుచున్న రామునిఁ జూచెను. 28

దశరథుఁడు భోగానుకూలంబులగు రూపవేషంబుల గంధర్వరాజుంబో లువాఁడును లోకంబునం బ్రసిద్ధినహించిన పరాక్రమంబుగలవాఁడును మోఁకాలివఱకు బ్రేలాడు బాహువులుగలవాఁడును మహాబలుండును మదపుటేనుఁగుబోలె మదాలసంబుగ నడుచువాఁడును, చంద్రబింబమువలె సుందరంబగు ముఖంబుగలవాఁడును దనుఁజూచువారల కత్యంతానందంబు గలిగించువాఁడును, సౌందర్యంబున నౌదార్యంబున సౌశీల్యంబునఁ బురుషు లనుఁగూడ మోహింపఁజేయువాఁడును ఎండ్రేఁటినంగ్రాగియుండు జనులకు మేఘుంబువలెఁ జల్లదనంబుఁ బొరయించునాఁడును దనయొద్దకు వచ్చుచు న్నవాఁడు నగుశ్రీరాముని మేడపైనుండి యెడతెగక చూచుచున్నను బ్రేమర సంబు క్షణక్షణంబును బెరుఁగుచుండుటం జేసి తృప్తి నొందఁడయ్యె. 29

సుమంత్రుఁడంతనారాముని రథంబునుండి హస్తప్రదానాదిగౌరవంబు లచేఁదించి యారాముఁడు దశరథునియొద్దకుఁ బోవుచుండఁగాఁ జేతులు మొగి డ్చికొని యతని వెనుకను వెంబడించిపోయెను. 30

పురుషశ్రేష్ఠుఁడగు నారాముఁడుదశరథుంజూచుటకై సుమంత్రుఁడు వెంబడింపఁగాఁ గైలాసశిఖరంబువలె నత్యున్నతంబై లెల్లఁగానుండు నారా జగృహంబుపైకి నారోహించెను. 31

ఆరాముఁడు చేతులు మొగిడ్చికొని తండ్రిసమీపంబునకుఁ బోయి

నామ స్వం శ్రావయ న్రామో వవన్దే చరణౌ పితుః,

తం దృష్ట్వా ప్రణతం పార్శ్వే కృతాఞ్జలిపుటం నృపః. 33
గృహ్యఞ్జలౌ సమూకృష్య సస్వజే ప్రియ మాత్మజమ్,

తస్మై చాభ్యుదితం దివ్యం మణికాఞ్చనభూషితమ్. 34
దిదేశ రాజా సుచిరం రామాయ పరమాసనమ్,

త దాసనవరం ప్రాప్య న్యదీపయత రాఘవః. 35
స్వ యైన ప్రభయా మేరు ముదయే విమలో రవిః,

తేన విభ్రాజతా తత్ర సా సభాఽభిన్యరోచత. 36
విమలగ్రహనక్షత్రా శారదీ ద్యౌ రి వేన్దునా,

తం పశ్యమానో నృపతి స్తుతోష ప్రియ మాత్మజమ్. 37
అలఙ్కృతమి వాత్మాన మాదర్శతలసంస్థితమ్,

స తం సస్మిత మాభాష్య పుత్రం పుత్రవతాం వరః. 38
ఉవా చేదం వచో రాజా దేవేన్ద్ర మివ కాశ్యపః,

జ్యేష్ఠాయా మసి మే పత్న్యాం సదృశ్యాం సదృశ స్సుతః.39
ఉత్పన్న స్త్వం గుణశ్రేష్ఠో మను ర్మాత్మజః ప్రియః!,

సమ్ముఁడై ''రామభద్రాహమస్మి భోఁ'' అని తనపేరు వినిపించుచుఁ దండ్రి పాదములపఁ నమస్కారంబు చేసెను. 30

దశరథమహారాజు అట్లు తనకు నమస్కరించి చేతులు మొగిడ్చికొని తనప్రక్కనున్న ప్రియపుత్రుఁడగు రామునిం జూచి యతని చేమోడ్పు పట్టి యాకర్షించికొని కాఁగిలించెను. 33

దశరథమహారాజు ఆరామమునకు నున్నతంబై దివ్యంబై మణులచేతను బంగారముచేతను అలంకరింపఁబడి మనోహరంబైయుండు మేలయినయాసనం బొసఁగెను. 34

రాముఁడాయాసనంబునఁ గూర్చుండి ఉదయకాలంబున సూర్యుఁడు మేరుపర్వతంబునొంది యప్పర్వతంబును దనకాంతిచేఁ బ్రకాశింపఁజేయునట్లు యయ్యాసనంబును దనకాంతిచేఁ బ్రకాశింపఁజేసెను. 35

స్వచ్ఛములగు గ్రహంబులును నక్షత్రములును గలిగినశరదృతువు నందలి యాకాశమును జంద్రుఁడు ప్రకాశింపఁజేయునట్లు ఆప్రాసాదంబు వసిష్ఠాదులతోఁగూడిన యాసభను రాముఁడు ప్రకాశింపఁజేసెను. 36

దశరథమహారాజు చక్కఁగా నలంకరించికొని తన్ను అద్దంబునఁ జూచుకొని సంతోషించునట్లు తనప్రతిబింబమునం దగు ప్రియపుత్రుఁడైన రామునిఁ జూచి సంతోషించెను 37

రామునివంటి యుత్తమపుత్రుఁడు గలిగినవాఁడగుటచేఁ బుత్రవంతులలో నుత్తముఁ డనఁదగిన దశరథమహారాజు చిఱునగవుతో ''రామా!'' యని పిలిచి కౌశల్యపుండు తనపుత్రుండగు దేవేంద్రునితోఁ జెప్పునట్లు తనపుత్రుండగు రామునితో నిట్లని చెప్పెను. 38

రామఁడా! నీవు *యౌవ్వరాజ్యమునకు నాజ్యేష్ఠపత్నియందుఁ బుట్టిన యౌవ్వరాజ్యుఁడ వగుపుత్రుఁడవు. గుణంబుల శ్రేష్ఠుఁడవు. అట్లు నాకుఁ బ్రియకుమారుఁడవు. 39

యత స్త్వయా ప్రజా శ్చేమా స్సగుప్తై రనురఞ్జితాః. ౪౦
తస్మా త్త్వం ప్రియయోగేన యూవరాజ్య మవాప్నుహి,

కామత స్త్వం ప్రకృ తైక్యా వినీతో గుణవా నసి. ౪౧
గుణవత్యపి తు స్నేహా త్పుత్ర నక్ష్యామి తే హితమ్,

భూయో వినయ మాస్థాయ భవ నిత్యం జితేన్ద్రియః. ౪౨
కామక్రోధసముత్థాని త్యజేథా వ్యసనాని చ,

పరోక్షయా వర్తమానో వృత్తా్యా ప్రత్యక్షయా తథా. ౪౩
అమాత్యప్రభృతీ స్సర్వా ప్రకృతీ శ్చానుగృహ్ణయ,

కోష్ఠాగారాయుధాగారై ర్నికృత్వా సన్నిచయా న్బహూ న్. ౪౪
తుష్టానుర క్తప్రకృతి స్సర్వా పాలయతి మేదినీమ్,
తస్య నన్దన్తి మిత్రాణి లబ్ధ్వా మృత మి వామరాః. ౪౫

తస్మా త్త్వమపి చాత్మానం నియ మైర్యమ సంసూచక,
త చ్ఛ్రుత్వా సుహృద స్తస్య రామస్య ప్రియకారిణః. ౪౬
త్వరితా శ్శీఘ్ర మభ్యేత్య కౌసల్యాయై న్యవేదయన్,

నీవు గుణంబులచేత మమ్ముల నేమి యీజనంబులనేమి చాల సంతోషపఱచినావు. కావున నీజనులందఱు నీకు యీవరాజ్యము కావలెనని చెప్పుచున్నారు. ఆంగువలన నీవు ప్రష్యవక్షత్రంబునాఁడు యీవరాజ్యంబు నొందుము. ౪౦

రామఁడా! నీవు స్వభావంబుననే మిక్కిలియు వినయంబుగలవాఁడవు. గుణవంతుఁడవు. అట్లునీవు గుణవంతుఁడవనియు యుండుటంజేసి నేనునీకుపదేశింపవలసిన నేమియు లేదు. ఆయినను స్నేహంబున నీకు హితంబు జెప్పెదను వినుము. ౪౧

నీ వింకను అధికంబుగా వినయంబు నొంది యెప్పుడును ఇంద్రియనిగ్రహంబుగలిగి ప్రవర్తింపుము "స్త్రీ, జూదము, వేట మద్యము" ఇవి మొదలగు కామజంబులయిన వ్యసనంబులను, బరుషముగా మాటలాడుట, క్రూరముగా దండింపుట, బొక్కసము సెలవుచేయుట" మొదలగు క్రోధజంబులయిన వ్యసనంబులను విడువుము. ౪౨

నీవు చిల్లరపనివాండ్రకు దర్శనం బివ్వక వారికిఁ బరోక్షంబుగానే యుండి యాజ్ఞల నొసంగుచు మంత్రులు మొదలగువారలతో వెల్లప్పుడును గూడియుండి వారిలకుఁ బ్రత్యక్షముగనే కార్యములు జరిగించుచుండుము. మఱియు, మంత్రులు సేనాధిపతులు మొదలగువారిని బ్రజలను అందఱను సంతోషపఱచుచుండుము. ౪౩

ధాన్యంబులను ఆయుధంబులను ఆయగృహంబుల నింపి ధనంబులు మొదలగువాని మెండుగాఁగూర్చి జనులందఱు సంతసింపఁ దనమోదనమును రాగంబుగలిగియుండునట్లు ఎవ్వఁడు భూమి నేలునో ఆతనిఁ జూచి యతని స్నేహితులు అమృతంబుఁబొందిన దేవతలుఁబోలె సంతసింతురు ౪౪

ఆట్లగుటంజేసి నీవును మనంబుఁజూపు ంబునొందనిక యుట్లు నేయుము.

ఆరామునిస్నేహితులు ఆతనికిఁ బ్రియంబుసేయువారలు అట్లు దశరథుఁడు "రామునకు యీవరాజ్యం బాసంగెద"ననుటను విని త్వరితంబుగాఁ

సా హిరణ్యం చ గాశ్చైవ రత్నాని వివిధాని చ. ౪౭
వ్యాదిదేశ ప్రియాఖ్యేభ్యః కౌసల్యా ప్రమదోత్తమా,

అథాఽబ్రవీన్మన్త్రిణం రథ మారుహ్య దాశుషః. ౪౮
యయౌ స్వం ద్యుతిమద్వేశ్మ జనౌఘైః ప్రతిపూజితః,

తే చాపి పౌరా నృపతే ర్వివేశ స్తం
చుక్రోశాథ తథా లాభ మివేష్ట మాశు,
నరేన్ద్ర మామన్త్ర్య గృహాణి గత్వా
దేవా స్సమానర్చు రతిప్రహృష్టాః. ౪౯

ఇతి శ్రీమదయోధ్యాకాణ్డే తృతీయ స్సర్గః.

చతుర్థ స్సర్గః.

గతే ష్వథ నృపో భూయః పౌరేషు సహ మన్త్రిభిః,
మన్త్రయిత్వా తత శ్చక్రే నిశ్చయజ్ఞ స్స నిశ్చయమ్. ౧
శ్వ ఏవ పుష్యో భవితా శ్వోఽభిషేచ్య స్తు మే సుతః,
రామో రాజీవతామ్రాక్షో యౌవరాజ్య ఇతి ప్రభుః. ౨

అథాఽన్తర్గృహ మావిశ్య రాజా దశరథ స్తదా,
సూతం మామన్త్రయామాస రామం పున రిహానయ. ౩

ప్రతిగృహ్య స తద్వాక్యం సూతః పున రుపాయయౌ,
రామస్య భవనం శీఘ్రం రామ మానయితుం పునః. ౪

గౌసల్యకడకుం జని యాదేవితో ''రాముఁడు యువరాజు గాఁగలఁడు'' అని దశరథప్రయత్నమును దెలియఁజెప్పిరి. ౪౬

స్త్రీలలో నుత్తమురాలయిన యాకౌసల్య ఆట్లు తనకు రామాభిషేక రూపంబగు ప్రియవార్త దెలిపిన యూరాముని శ్రీలకు బంగారమును గోవులను నానావిధమణులను ఒసంగెను. ౪౭

ఆంత రాముఁడు తండ్రియగు దశరథమహారాజునకు నమస్కారముఁజేసి రథం బెక్కి జనులు గుంపులుగుంపులుగాఁ దన్నేదురొక్కని పూజింపఁగాఁ గాంతిమంతంబగు తనయింటికిం బోయెను. ౪౮

ఆంతఁ బట్టణవాసిజనులును తెమసు నిష్టలాభం బనందగియున్న దశరథుఁడు చెప్పిన రామాభిషేకవార్త విని యంత దశరథునియొద్ద సెలవఁబొంది శీఘ్రంబుగాఁ దమయిండ్లు చేరి సంతోషంబున శ్రీరామాభిషేకము నిర్విఘ్నం బగుటకై తమతమయిష్టదేవతలం బూజించిరి. ౪౯

ఇది మూఁడవ సర్గము.

నాల్గవ సర్గము.

ఆంతఁ బౌరులందఱు బోయినపిమ్మటఁ గార్యంబుల నిశ్చయించు పద్ధతుల నెఱింగినవాఁడును ప్రభుఁడునగు దశరథమహారాజు సుమంత్ర మంత్రులతో నాలోచించి ''రేపే పుష్యనక్షత్రంబు వచ్చును గావున ఎట్టిదామంచి వ్యవలంబోలు రక్తాంతంబులగు నేత్రంబులు గలవాని నామమాత్రుని రాముని రేపే యౌవరాజ్యంబున నభిషేకించుటది యని నిశ్చయించెను. ౧-౨

ఆంత దశరథమహారాజంతఃపురంబునకుఁ బోయి సుమంత్రునిఁ జూచి ''నీవు రాముని మఱల నిచ్చటికిఁ దోడ్కొనిరమ్ము''

సుమంత్రుఁడు దశరథాజ్ఞను శిరసావహించి
తోడ్కొనివచ్చుటకై శీఘ్రంబుగా రాముని గృహంబునకుఁ

దాశ్చైన రావేదితం తస్య రామాయాఽఽగమనం పునఃr
శ్రుత్వైవ చాపి [illegible] ప్తం ప్రాప్తం శఙ్కానిషోఽభవత్.౫

ప్రవేశ్య చైనం త్వరితం రామో [illegible] చన మబ్రవీత్,

య దాగమనకృత్యం తే భూయ స్తద్బ్రూహ్యశేషతఃr. ౬

త ముచాచ తత స్సూనృతో రాజా త్వాం ద్రష్టు మిచ్ఛతి,
శ్రుత్వా ప్రమాణ మత్ర త్వం గమనా యేతరాయ వా. ౭

ఇతి సూతవచ శ్శ్రుత్వా రామోఽథ త్వరయాఽన్వితఃr,
ప్రయయౌ రాజభవనం పున ర్ద్రష్టుం నరేశ్వరమ్. ౮
తం శ్రుత్వా సమనుప్రాప్తం రామం దశరథో న్నృపఃr,
ప్రవేశయామాస గృహాం వివక్షుఃr ప్రియ ముత్తమమ్. ౯

ప్రవిశన్నేవ చ శ్రీమా న్రాఘవో భవనం పితుఃr,
దదర్శ పితరం దూరా త్ప్రణిపత్యr కృతాఞ్జలిఃr. ౧౦

ప్రణమన్తం సముత్థాప్య తం పరిష్వజ్య భూమిపఃr,
ప్రదిశ్య చాస్మై రుచిర మాసనం పున రబ్రవీత్. ౧౧

[illegible]ను వృద్ధోఽస్మి దీర్ఘాయు ర్భుక్తా భోగా మయేప్సితాఃr,
క్రతుశతై స్తథేష్టం భూరిదక్షిణైఃr. ౧౨

ఆంత ద్వారపాలకు ''లాసుమంత్రుఁడు వాకిట వచ్చియున్నాఁడని రామునకుఁదెల్పిరి రాముఁడును సుమంత్రుఁడు మఱల వచ్చుటకుఁ గారణం బేమొకో'' యని సందేహంబు నొందెను. ౫

రాముఁడు సుమంత్రుని శీఘ్రముగా లోనికి వచ్చునట్లుచేసి యతనిఁ జూచి యిట్లని చెప్పెను. ౬

ని . మఱల నిచ్చటి కేమికార్యముగా వచ్చితివో దాని నంతయు నవి వరంబుగాఁ జెప్పుము. అని రాముఁడు సుమంత్రునితోఁ జెప్పెను. ౭

అంత సూతుఁడు రామునిఁజూచి ''దశరథమహారాజు నిన్ను జూడఁ గోరుచున్నాఁడు. ఈ మాటను విన్నపైని దశరథునియొద్దకుఁ బోవుటకుఁ గాని యూరకుండుటకుఁగాని నీవె ప్రభుండవు'' అని చెప్పెను. ౮

రాము డిట్లు సుమంత్రునిమాటవిని మఱల దశరథమహారాజుఁ జూచుటకై వేగంబుగా రాజగృహంబునకుఁ బోయెను. ౯

దశరథమహారాజు రాముఁడు వాకిట వచ్చియుండుటను ద్వారపాలకుల వలన నెఱింగి ఈ త్తిమంబగు ప్రియవార్తఁ జెప్పఁదలఁచి గృహంబులోనికి వచ్చునట్లు చేసెను. ౯

శ్రీమంతుఁడగు రాముఁడు తండ్రిగృహంబు ప్రవేశించుచునే దూరం బునుండి వినుసాష్టాంగంబుఁజేసి చేఁతులు మొగిడ్చికొని సవినయంబుగఁ దం డ్రియగు దశరథమహారాజును సందర్శించెను. ౧౦

దశరథమహారాజు అట్లు నమస్కరించుచున్న రాము నెత్తి కౌఁగిలించి కొని యతని మనోహరంబగు ఆసనంబునం గూర్చుండఁజేసి యిట్లని చెప్పెను. ౧౧

రాముఁడా! నేను దీర్ఘకాలము బ్రతికి వృద్ధుఁడనైతి. నేను గోరిన భోగంబుల నన్నిటి ననుభవించినాఁడను అట్లు ప్రశస్తంబులయిన యన్న ప్రదానంబులు నధికదక్షిణలుఁ గల పెక్కునూఱులు యాగంబులు చేసి నాఁడను. ౧౨

జాత మిష్ట మపత్యం మే త్వ మ ద్యానుపమం భువి,
ద త్త మిష్ట మధీతం చ మయా పురుషస త్తమ. ౧౩

అనుభూతాని చేష్టాని మయా వీర సుఖా న్యపి,

దేవర్షిపితృవిప్రాణా మనృణోఽస్మి తథాఽఽత్మనః. ౧౪

న కిఞ్చి న్మమ కర్తవ్యం త వాన్య త్రాభిషేచనాత్,
అతో య త్త్వా మహం బ్రూయాం త న్మే త్వం కర్తు మర్హసి. ౧౫

అద్య ప్రకృతయ స్సర్వా స్త్వా మిచ్ఛ న్తి నరాధిపమ్,
అత స్త్వం యువరాజాన మభిషేక్ష్యసి పుత్రక. ౧౬
అపిచా ద్యాఽశుభా న్రామ స్వప్నే పశ్యామి దారుణా,
సనిర్ఘాతా దివో ల్కాచ పత తీహ మహాస్వనా. ౧౭

అవష్టబ్ధం చ మే రామ నక్షత్ర ం దారుణై ర్గ్రహైః,
ఆవేదయ న్తి దైవజ్ఞా సూనర్కాఙ్గారకరాహుభిః. ౧౮

ప్రాయేణ హి నిమిత్తా నా మీదృశానాం సముద్భవే,
రాజాహి మృత్యు మాపో్నతి ఘోరాం వాఽఽపద మృచ్ఛతి.

పురుషశ్రేష్ఠుడవగురాముఁడా! ఇప్పుడు నీవు నాకుఁ బ్రియుఁడవు. భూమియందు సాటిలేనివాఁడవు నగు కుమారుండవైయున్నావు. నేను బెక్కు-దానములుచేసినాఁడను. యాగములుచేసినాఁడను ఆ ట్లధ్వయనంబును జేసినాను. ౧౩

పరాక్రమశాలివగు రాముఁడా! ''ఆనిషిద్ధసుఖత్యాగీ పశురేవ న సంయశ'' (శాస్త్రంబునందు నిషిద్ధంబుకాని సుఖంబును విడుచువాఁడు పశుప్రాయుఁడే సందియములేదు) అని చెప్పఁబడియుండునట్లు శాస్త్రంబున నిషిద్ధంబులుకాని సుఖంబులను యథేష్టంబుగా ననుభవించినాఁడను. ౧౩

అట్లు యాగములుచేయుటంజేసి నాకు దేవతలబుణంబు తీఱెనది అధ్వయనముచేయుటవలన ఋషులబుణముదీఱెనది నిన్నుఁ గనుటవలనఁ బితరులబుణము దీఱినది. నానావిధంబులుగా దానంబులుసేయుటచే బ్రాహ్మణులబుణంబుఁ దీఱెనది ఆట్లు సమస్తసుఖంబులననుభవించినాను గావున శరీరబుణంబునుం దీర్చుకొన్నవాఁడ నైతిని. ౧౪

నీకు రాజ్యాభిషేకము చేయుఁటదక్క- నేను మఱేమియుఁ జేయవలసినది లేదు కావున నేను ని ట్లేమి చెప్పెదనో దాని నీ విప్పుడు నాకొఱకుఁ జేయువలెను ౧౫

చిన్నికొమరుఁడ వగురాముఁడా! ఇప్పుడు ప్రజలందఱు ''నీవు రాజు కావలె'' నని కోరుచున్నారు కావున నీకు యౌవరాజ్యం బొసంగెదను.

రాముఁడా! ఇదిగాకనాకు స్వప్నంబున భయంకరంబులును అనుంగశకరంబులు నగునుత్పాతంబులు కనుపడుచున్నవి ఆకాశంబునుండి పిడుగులతోఁగూడ మంటలేనియుల్కలు గొప్పధ్వనితోఁ బడుచున్నవి ౧౬

రాముఁడా! ''నాజన్మనక్షత్రమును భయంకరులగు సూర్యుఁడు నంగారకుఁడు రాహువు నాక్రమించియున్నా'' రని జ్యోతిషికులు చెప్పుచున్నారు. ౧౭

ఇట్టి దుర్నిమిత్తంబులు గలిగినప్పుడు ప్రాయికముగా రాజునకు మరణంబుగలుగును. అట్లుగాదేని గొప్పయాపదయయినను సంభవించును.

త ద్భావ దేవ మే చేతో న విముహ్యతి రాఘవ,
తా నే వాభిషిఞ్చస్వ చలా హి ప్రాణినాం మతిః. ౧౦

అద్య చన్ద్రోఽభ్యుపగతః పుష్యా త్పూర్వం పునర్వసూ,
శ్వ: పుష్యయోగం నియతం వక్ష్యన్తే దైవచిన్తకాః. ౧౧

తతః ప్రభృత్యభిషిఞ్చస్వ మన స్త్వరయతీవ మామ్,
శ్వ స్త్వాఽహ మభిషేక్ష్యామి యూవరాజ్యే పరన్తప. ౧౨

తస్మా త్త్వయాఽద్య ప్రభృతి ని శేయం నియతాత్మనా,
సహ వధ్వోపవస్తవ్యా కర్భప్రస్తరశాయినా. ౧౩

సుహృద శ్చాప్రమత్తా స్త్వాం రక్షన్త్వద్య సమన్తతః,
భవన్తి బహువిఘ్నాని కార్యా ణ్యేవంవిధాని హి. ౧౪

విప్రోషిత శ్చ భరతో యావదేవ పురా దితః,
తావ దేవాభిషేక స్తే ప్రాప్తకాలో మతో మమ. ౧౫

కామం ఖలు సతాం వృత్తే భ్రాతా తే భరత స్థితః,
జ్యేష్ఠానువర్తీ ధర్మాత్మా సానుక్రోశో జితేన్ద్రియః. ౧౬

కింతు చిత్తం మనుష్యాణా మనిత్య మితి మే మతిః,
సతాం తు ధర్మనిత్యానాం కృతశోభి చ రాఘవ. ౧౭

రాముఁడా! అందువలననే నా కిప్పుడుగలిగిన "నిన్ను యౌవరాజ్యమునం దభిషేకింపవలె" ననియెడుతలంపు మాఱుటకు మునుపే నీ వభిషిక్తుండవగుము. ఆట్లుకాదేని ప్రాణులబుద్ధి చంచలంబు కావున భేదంబు కలుగును. 10

నేఁడు చంద్రుఁడు పుష్యమునకుముందు నక్షత్రంబయిన పునర్వసువు నొందియున్నాఁడు. మన మభిషేకమునకు నిర్ణయించికొనిన పుష్యయోగము రేపు వచ్చునని జ్యోతిషికులు చెప్పుచున్నారు. 11

కావున నీవు పుష్యనక్షత్రంబున నభిషిక్తుండవగుము. నామనసే నన్ను వేగిరపఱచుచున్నట్లున్నది శత్రుపురంజయరాముఁడా! రేపు నీకు యౌవరాజ్యాభిషేకంబు చేసెదను. 12

ఆట్లగుటంజేసి యిదిమొదలు నీవు మనంబు నిశ్చలంబుఁజేసికొని దర్భలపైఁ బరుండియుండి భార్యతోఁగూడ నీరాత్రియంతయు నుపవాసం బుండవలయును. 13

ఇట్టిగొప్పకార్యములకు నధికముగా విఘ్నములు గలుగును గావున నీస్నేహితులందఱును ఎచ్చరికగల్గి నిన్నిప్పుడు సర్వవిధంబులను రక్షింపవలయును. 14

దూరదేశమునకుఁ బోయియున్న భరతుఁడు ఈపట్టణంబున కెంతవఱకు రాకుండునో అంతవఱకే నీకభిషేకమునకుఁ దగినకాలమని నాకుఁ దోఁచుచున్నది. 15

నీతమ్ముఁడగు భరతుఁడు మిక్కిలియు సజ్జనుల యాచారమునంగున్నవాఁడే. అన్నయగు నిన్ననుసరించి యుండునాఁడే, ధర్మబుద్ధిగలవాఁడే, దయగలవాఁడే, జితేంద్రియుఁడే, ఇందేమియు సందియంబు లేదు. 16

ఆట్లయినను మనుష్యులమనస్సు చంచలంబనినానీతాంతము, కొంచెమైనను ధర్మముతప్పని పెద్దలుమాత్రము తనకుఁ జేసినయుపకారమును దలఁతురే కాని యెంతమాత్రము భేదము నొందరు. 17

ఇత్యుక్త స్సోఽభ్యనుజ్ఞాత శ్శ్లోక భావి న్యభిషేచనే,
ప్రజేతి రామమ పిశర మభివా దాభ్యయా ద్గృహామ్. 27

ప్రవిశ్య చా త్మనో వేశ్మ రాజ్ఞోర్దిష్టేఽభిషేచనే,
తత్ష ణేన విసిర్గమ్య మాతు ర స్తదపురం యయౌ. 28
తత్ర తాం ప్రణతా మేవ మాతరం శ్లోమవాసినీమ్,
వాగ్యతాం ప్రణతాగారే దదర్శాఽఽయాచతీం శ్రియమ్.

ప్రాగేవ చాగతా తత్ర సుమిత్రా లక్ష్మణ స్సదా,
సీతా చానయితా శ్రుత్వా ప్రియం రామాభిషేచనమ్. 30

తస్మిన్ కాలే హి కౌసల్యా తష్టా వామిలి తేక్షణా,
సుమిత్రయా ఽన్వాస్యమానా సీతయా లక్ష్మణేన చ. 31

శ్రుత్వా పుష్యేణ పుత్రస్య యౌవరాజ్యేఽభిషేచనమ్,
ప్రాణాయామేన పురుషం ధ్యాయమానా జనార్దనమ్. 32

తథా సన్నియమా మేవ సోఽభిగ మ్యాభివాద్య చ,
ఉవాచ వచనం రామో హర్షయం స్తా మనిన్దితామ్. 33

అమ్బ నిత్యా నియుక్తోఽసి ప్రజాపాలనకర్మణి,
భవితా శ్వోఽభిషేకో మే యుక్తా మే శాసనం పితుః. 34

సీతయా పుపవస్తవ్యా రజ నీయం మయా సహ,

లేపు అభిషేకము జరగఁగలదనుమండఁగా నిట్లు దశరథుఁడు చెప్పి యనుమతి యివ్వఁగానే యారాముఁడు తండ్రికి నమస్కారముచేసి తనయింటికిం బోయెను. 29

రాముఁడు తనయిల్లు ప్రవేశించి రాజు తనకభిషేకంబుసేయుం దలంచుటం జెప్పనటకై తల్లియగుకౌసల్య యింటికిఁబోయెను. 29

రాముఁడెచ్చట దేవతాగృహంబునందుఁగు బట్టునస్త్రంబుధరించి మానంబు నొంది పుత్రార్థంబుగా రాజ్యలక్ష్మింబ్రార్థించుమున్న తల్లియయిన కౌసల్యం జూచెను 30

రాముఁడు వచ్చుటకుమున్నే "ప్రయంబగు రామాభిషేకంబు జరగంగలదని విని సుమిత్రయు నాకౌసల్యయొద్దికువచ్చి యుండినది అప్పుడే లక్ష్మణుఁడును వచ్చెను అంతవారలు దాసీజనంబులం బంపిసీతనుఁగూడ నచ్చటకు రప్పించిరి. 31

అప్పుడు కౌసల్యాదేవి తన్ను సుమిత్రను సీతయు లక్ష్మణుఁడును సేవించుచుండఁగా గండ్లుమూసికొని ధ్యానపరయై యుండెను. 32

పుష్యనక్షత్రమునందుఁ గొడుకునకు యౌవరాజ్యమునందుఁ బట్టాభిషేకంబు జరుగునని విని యాకౌసల్యాదేవి కొడుకునకు మంగళాభివృద్ధిగలుగుటకై పురుషసూక్తమునందుఁ బ్రతిపాదితుండగు నారాయణుని ధ్యానింపుచుండెను. 33

ఆరాముండట్లు త్తమంబగు నియమం బవలంబించియున్నతల్లియొద్దకుఁ బోయి నమస్కరించి యప్పుడాబిడకుఁ సంతోషంబు నెఱపుచు నిట్లని చెప్పెను. 34

అమ్మా! ప్రజలం బాలింపుమని నన్నుఁ దండ్రియగు దశరథమహారాజాజ్ఞాపించెను. రేపు నాకుఁ బట్టాభిషేకంబు జరుగవలయునని దశరథమహారాజానతిచ్చియున్నాఁడు. 35

సీతయును నాతోఁగూడ నేటిరాత్రియుపవాసం బుండవలయును అని

ఏవ మృత్విగుపాధ్యాయై స్సహ మా ముక్తవా న్పితా. 3౬
యాని యా న్యత్ర యోగ్యాని శ్రో భావి న్యభిషేచనే,
తాని మే మఙ్గళా న్యద్య వై చేహ్యాశ్చాపి కారయ. 3౭

ఏత చ్ఛ్రుత్వాతు కౌసల్యా చిరకాలాభికాంక్షితమ్,
హర్ష బాష్పకలం వాక్య మిదం రామ మభాషత. 3౮

వత్స రామ చిరంజీవ హతా స్త్వే పరిశఙ్కినః,
జ్ఞాతీ న్మే త్వం శ్రియా యుక్త స్సుమిత్రాయాశ్చ నన్దయ.3౯

కల్యాణే బత నక్షత్రే సుయి జాతో ఽసి పుత్రక,
యేన త్వయా దశరథో గుణై రారాధితో గి పితా. ౪౦

అమోఘం బత మే ఽస్తం పురుషే పుష్కరేక్షణే,
యేయ మిక్ష్వాకురాజ్యశ్రీ ఃపుత్ర త్వాం సంశ్రయిష్యతి ౪౧

ఇత్యేవ ముక్తో మాత్రేయం రామో భ్రాతర మబ్రవీత్,
ప్రాఞ్జలిం ప్రహ్వా నూనీన మభివీక్ష్య స్మయ న్నివ. ౪౨

లక్ష్మణేమాం మయా సార్ధం ప్రశాధి త్వం వసున్ధరామ్,
ద్వితీయం మే ఽన్తరాత్మానం త్వా మియం శ్రీ రుపస్థితా.౪౩

సౌమిత్రే భుఙ్క్ష్వ భోగాం స్త్వ మిష్టా న్రాజ్యఫలాని చ,

దశరథమహారాజును బుత్విజులును నుపాధ్యాయులును నాతోఁ జెప్పిరి. 3౬

రేపు పట్టాభిషేకము జరగఁగల దగుమండఁగా నేయే మంగళకార్యములుసేయవలయునో ఆమంగళకార్యములన్నింటిని నాకును సీతకును ఇప్పుడు చేయింపుము. అని రాముఁడు కౌసల్యతోఁ జెప్పెను. 3౭

బహుకాలముగాఁ గోరఁబడుచుండు నీపట్టాభిషేకవార్తను వినినంతనేకాసల్యాదేవియానందబాష్పంబులఁజేసి తడఁబడుచు మధురంబుగా నిట్లని చెప్పెను. 3౮

బిడ్డఁడ వగురాముఁడా! నీవు బహుకాలము జీవించుదువుగాక. నీతమ్ములందఱు హితులగుదురుగాక. నీవు రాజ్యలక్ష్మింగూడి నాబంధువులకును మిత్రబంధువులకును సంతోషంబు నేయుము. 3౯

చిన్నికొమరుఁడవగురాముఁడా! సంతోషము! నీవు మంచినక్షత్రమునందు నాయంగు బుట్టినాఁడవు కావుననే, నీవు వినయాదిసద్గుణంబులఁ దండ్రియగు దశరథుని సంతోషపఱచితివి. ౪౦

కుమారుఁడ వగురాముఁడా! ఇక్ష్వాకువంశపురాజులైన యీ రాజ్యలక్ష్మిని నిప్పుడు పొందఁగలగు కావున నేను బుండరీకాక్షుఁడగు నారాయణుని వ్రతోపవాసాదులచే నారాధించిన దంతయు నిప్పుడు సఫలంబయినది. సంతోషము! అని కౌసల్య రామునితోఁ జెప్పెను. ౪౧

రాముఁడిట్లు తల్లిచెప్పినమాట విని తనప్రక్కను జేతులు మొగిడ్చి కొని నమ్రుఁడై కూర్చుండియున్న తమ్ముని లక్ష్మణునిం జూచి చిఱునగవుతో నిట్లని చెప్పెను. ౪౨

లక్ష్మణుఁడా! నీవు నాతోఁగూడ నీభూమిం బరిపాలింపుము. నీవు నాకు రెండవప్రాణంబ వగుటంజేసి నిన్నును నీరాజ్యలక్ష్మీయాశ్రయించియున్నది.

లక్ష్మణుఁడా! నీవు కోరినభోగంబులను మఱియు రాజ్యఫలంబులగు నమూల్యవస్త్రాభరణాదులను అనుభవింపుము. ప్రాణంబునుగాని రాజ్యం

జీవితం చ హి రాజ్యం చ స్వేబర్థ మభికామయే. ౪౪

ఇ త్యుక్త్వా లక్ష్మణం రామో మాతరా వభివాద్య చ,
అభ్యనుజ్ఞాప్య సీతాం చ జగామ స్వం నివేశనమ్. ౪౫

ఇతి శ్రీమదయోధ్యాకాణ్డే చతుర్థ స్సర్గః ౪.

పఞ్చ మ స్సర్గః.

సందిశ్య రామం నృపతి శ్శ్వో భావి న్యభిషేచనే,
పురోహితం సమాహూయ వసిష్ఠ మిద మబ్రవీత్. ౧

గచ్ఛోపవాసం కాకుత్థ్సం కార యాద్య తపోధన,
శ్రీయశో రాజ్యలాభాయ పథ్యా సహా యతవ్రతమ్. ౨

తథేతి చ స రాజాన ముక్త్వా వేదవిదాం వరః,
స్వయం వసిష్ఠో భగవా న్యయా రామనివేశనమ్. ౩
ఉపవాసయితుం రామం మన్త్రవ న్మన్త్రకోవిదః,
బ్రాహ్మం రథవరం యుక్త మాస్థాయ సుసమృద్ధవ్రతః. ౪

స రామభవనం ప్రాప్య పాణ్డురాభ్రఘనప్రభమ్,
తిస్రః కక్ష్యా రథే నైవ వివేశ మునిసత్తమః. ౫

బునుగాని నీకొఱకే నాకుఁ గావఁ బనిసినది. అని రాముఁడు లక్ష్మణునితోఁ జెప్పెను. ౪౪

రాముఁడిట్లు లక్ష్మణునితోఁజెప్పి తల్లులగు కౌసల్యాసుమిత్రలకు నమస్కరించి వారలచే సీత కనుజ్ఞ యిప్పించి సీతంగూడి తనయింటికిఁ బోయెను. ౪౫

ఇది నాల్గవ సర్గము.

ఐదవ సర్గము.

పట్టాభిషేకము మఱునాఁడు జరుగఁగలదిగానుండఁగా దశరథమహారాజు రాముని "నీవు రాత్రి యంతయు నియమంబుతో భార్యాసహితంబుగ నుపవాసం బుండుము" అని యాజ్ఞాపించి పురోహితుఁడగు వసిష్ఠునిఁ బిలిచి యిట్లని చెప్పెను. ౧

తపోధనుఁడవగు వసిష్ఠుఁడా! నీవు పోయి యిప్పుడు దృఢవ్రతుఁడగు రాముఁడు భార్యతోఁగూడ సంపదయు యశంబును రాజ్యంబును లభించుటకై యుపవాసం బుండునట్లు చేయుము. అని దశరథుఁడు వసిష్ఠునితోఁ జెప్పెను. ౨

వేదవేత్తలలో శ్రేష్ఠుఁడు భగవంతుఁడు మంత్రంబులఁ జక్కఁగా నెఱింగినవాఁడు దృఢవ్రతుఁడునగు వసిష్ఠుఁడు దశరథమహారాజుతో "అలాగే" యని చెప్పి గుఱ్ఱములుగట్టి సిద్ధముచేయఁబడిన బ్రాహ్మణులారోహింపయోగ్యం బగురథంబుపై నెక్కి రామునిచే సమంత్రకంబుగా నుపవాసంబు సేయించుటకై మఱి యెవ్వరినిఁ బంపక తానే రామునియింటికిఁ బోయెను. ౩,౪

మునిశ్రేష్ఠుఁడగు వసిష్ఠుఁడు తెల్లనిమేఘంబుఁబోలె దట్టముగానుండు తెల్లనికాంతిగలిగి యొప్పుచుండు రామగృహంబుఁజేరి రథంబునుండి వసిష్ఠుఁడు మూఁడుతొట్టికట్లు దాఁటెను. ౫

తమాగతమృషిం రామస్త్వరన్నివ ససమ్భ్రమః,
మానయిష్యన్నసూనార్థం నిశ్చక్రామ నివేశనాత్. ౬
అభ్యేత్యత్వరమాణశ్చ రథాభ్యాశం మనీషిణః,
తతోఽవతారయామాస పరిగృహ్య రథాత్స్వయమ్. ౭
సచైనం ప్రశ్రితం దృష్ట్వా సమ్మాన్యాభిప్రసాద్య చ,
ప్రియార్హం హర్షయన్రామమిత్యువాచ పురోహితః. ౮

ప్రసన్నస్తే పితా రామ యౌవరాజ్యమవాప్స్యసి,
ఉపవాసం భవానద్య కరోతు సహ సీతయా. ౯

ప్రాతస్త్వామభిషేక్తా హి యౌవరాజ్యే నరాధిపః,
పితా దశరథః ప్రీత్యా యయాతిం నహుషో యథా. ౧౦

ఇత్యుక్త్వా స తదా రామముపవాసం యతవ్రతమ్,
మన్త్రవిత్కారయామాస వైదేహ్యా సహితం మునిః. ౧౧
తతో యథావద్రామేణ స రాజ్ఞో గురు రగ్నిషు,
అభ్యనుజ్ఞాప్య కాకుత్థ్సం యయౌ రామనివేశనాత్. ౧౨
సుహృద్భిశ్చ నృపత్రా మోఽపి సహాసీనః ప్రియంవదైః,
సభాజితో వివేశాఽథ తా ననుజ్ఞాప్య సర్వశః. ౧౩

హృష్టనారీనరయుతం రామవేశ్మ తదా బభౌ,
యథా మత్తద్విజగణం ప్రఫుల్లనలినం సరః. ౧౪

స రాజభవనప్రఖ్యా త్తస్మా ద్రామనివేశనాత్,

ఆరాముఁడును బూజార్హుఁడగు వసిష్ఠుఁడు వచ్చుటఁ జూచి యతనిఁ బూజించుటకై వేగమునఁ దడఁబడుచు గృహంబునుండి బయలువెడలెను.

రాముఁడు వేగమున వసిష్ఠుని రథంబునొద్దకుఁబోయి యంతఁ దానే యతనిచేయిఁ బట్టుకొని రథంబునుండి దించెను. ౭

పురోహితుఁడగు వామదేవుఁడు వినయసంపన్నుఁడగు బ్రియవాక్యం బెప్పుటకుఁ దగినవాఁడు గను వానిచేయుం బూజించి కుశల ంబడిగి ప్రసన్నుని జేసి యతనికి సంతోషంబు గలుగుచు నిట్లని చెప్పెను. ౮

రాముఁడా! నీతండ్రికి నీయందును గ్రహంబు గల్గును గావు యీవిధరాజ్యంబునం దభిషిక్తుఁడవయ్యెదవు నీ విపుడు సీతతోఁగూడ నుపవాసం బుండుము. ౯

నీతండ్రియగు దశరథమహారాజు ప్రాతఃకాలమున నహుషుండు యయాతికింబోలె నీకుఁ జేయంబున యీవిరాజ్యంబున నభిషేకంబుసేయ సమకట్టియున్నాఁడు అని వసిష్ఠుఁడు రామునకుఁ జెప్పెను. ౧౦

ఆవసిష్ఠుఁడిట్లు చెప్పి యున్నంతఁడు సీతచేతను దృఢవ్రతుఁడగు రాముని చేతను సమంత్రికంబుగా నుపవాసంబు చేయించెను. ౧౧

అంత రాజగురుఁడగు వామదేవుఁడు రామునిచే యథాశాస్త్రంబుగఁ బూజింపఁబడి రాముని సమ్మతిపడిచి రామునియిల్లు వదలిపోయెను ౧౨

అచ్చట రాముఁడును ప్రియంవదులగు స్నేహితులతోఁగూడఁ గూర్చుండియుండి వారలచేసంతోషముపఁబడినవాఁడై వారల నందఱను అన్ని విధంబులను ఒప్పించి యంతఃపురంబుఁ బ్రవేశించెను. ౧౩

అప్పుడు రామగృహమునందుండు స్త్రీలును పురుషులును సంతోషంబున ధ్వనులుసేయుచు, వికాసముగొందినముఖంబులు గలిగియుండుటఁ జేసి అత్యాది మదంబున మధురంబుగాఁ గూయుచుండుపక్షులను వికసించినకమలంబులుగలిగి యొప్పుచుండు కొలంకుఁబోలె ప్రకాశించినది ౧౪

ఆవసిష్ఠుఁడు రాజగృహంబుఁబోలె సతివిశాలసుందరంబయియున్న రా

నిర్గత్య సదృశే మార్గం ఽసిక్తో జనసంవృతమ్. ౧౫
బృన్దబృన్దై రయోధ్యాయాం రాజమార్గా స్సుసంస్కృతాః,
బభూవు స్సమ్బాధాః కుతూహాలజనై ర్వృతాః. ౧౬

జనబృంహోర్మి సంఘర్ష సూర్ష స్వనవతా స్వదా,
బభూవ రాజమార్గస్య సాగర స్యేవ నిస్స్వనః. ౧౭

సిక్తసంమృష్టరథ్యా హి తదహా ర్వనమాలినీ,
ఆసీ దయోధ్యా నగరీ సముచ్ఛ్రితగృహధ్వజా. ౧౮

తదా హ్యయోధ్యానిలయ స్సస్త్రీబాలాబలో జనః,
రామాభిషేక మాకాంక్ష న్నాకాంక్ష దుదయం రవేః. ౧౯

ప్రజాలంకారభూతం చ జన స్యానందవర్ధనమ్,
ఉత్సుకోఽభూ జ్జనో ద్రష్టుం త మయోధ్యామహోత్సవమ్.

ఏవం తం జనసమ్బాధం రాజమార్గం పురోహితః,
వ్యూహా న్నివ జనౌఘం తం శనై రాజకులం యయౌ. ౨౧

సితాభ్రశిఖరప్రఖ్యం ప్రాసాద మధిరుహ్య సః,
సమీయాయ నరేన్ద్రేణ శక్రేణేవ బృహస్పతిః. ౨౨

త మాగత మభిప్రేక్ష్య హిత్వా రాజాసనం నృపః,

మునిగృహముజెలుపడి మార్గంబంతయు జనసమ్మర్దంబు గలిగియుంటంజూచెను.

అయోధ్యయందలి రాజమార్గంబులంగు రామాభిషేకముఁజూడ వచ్చి నజనులు గుంపులుగుంపులుగాఁ జేరియుండుటఁజేసి యామార్గంబులు ఇఱుకట ము గల్గి యుండినవి. ౧౬

ఆప్పుడు రాజమార్గంబునంగు గొప్పతరంగంబులంబోలు జనసమూ హంబుల యెఱయికవలనను వారల సంతోషంబులవలనను గలిగినధ్వని సము ద్రంబునకుఁ గల్గుధ్వనింబోలి యుండినది ౧౭

ఆపగటియంగు నయోధ్యాపట్టణమునందలి రాజమార్గంబులన్నియుఁ దడుపఁబడి యలంకరింపఁబడినవి ఆచ్చటచ్చట నరఁటిచెట్లును బోఁకచెట్లు ను అలంకారార్థంబుగాఁగట్టఁబడినవి. ప్రతిగృహంబునను ధ్వజంబు లెత్తఁ బడినవి. ౧౮

అయోధ్యయందుండు స్త్రీలు బాలురు వృద్ధులుమొదలగు జనులంద ఱును రామాభిషేకంబుఁ జూడఁగోరి ''సూర్యోదయం బెప్పుడవ్వడగునో'' యని ఇతరవ్యాపారంబులు మాని కోరుచుండిరి ౧౯

ప్రజల కలంకారము గల్గినయదియును జనుల కధికసంతోషమునే యునదియునగు ఆయోధ్యయందు జయుగఁబోవు శ్రీరామాభిషేకముఁ జూడ జను లందఱు నిచ్చఁగొనిరి. ౨౦

వసిష్ఠుఁ డిట్లుజనులచే నిండియుండురాజమార్గంబుఁజూచుచు నాజనస మూహములను ఆచ్చటచ్చట వ్యూహములుగాఁ బన్నువాఁడుఁబోలె మెల్లఁ గా రాజగృహంబునకుఁ బోయెను. ౨౧

ఆవసిష్ఠుఁడు తెల్లనిమేఘంబును దెల్లని పెన్వెలిశిఖరంబునుంబోలియున్న యారాజగృహంబుపైకిఁ బోయి దేవగురుఁడగు బృహస్పతి దేవేంద్రునొద్ద కుఁ బోవునటుల దశరథమహారాజునొద్దకు బోయెను. ౨౨

దశరథమహారాజుతనయొద్దకువచ్చినవసిష్ఠుఁజూచిసింహాసనంబునుండిలే చి''రామునిచేనుపవాసముచేయించినావా'' యనియడిగెను. అందుకుఆవసిష్ఠుఁ

పప్రచ్ఛ సచ తస్మై త తత్కృత మి త్యభ్యవేదయత్. ౧౩

తేన చైవ పదా ముల్యం సహోతా స్సభాసదః,
ఆసనేభ్య స్సము త్తస్థుః పూజయ న్తః పురోహితమ్. ౧౪

గురుణా త్వభ్యనుజ్ఞాతో మనుజాధిపం విసృజ్య తమ్,
వివే శా న్తఃపురం రాజా సింహో గిరిగుహా మివ. ౧౫

తదగ్ర్యవేషప్రమదాజనాకులమ్
మహేన్ద్రవేశ్మప్రతిమం నివేశనమ్,
విదీపయం శ్చారు వివేశ పార్థివ
శ్శశీవ తారాగణసఙ్కులం నభః. ౧౬

ఇతి శ్రీమదయోధ్యాకాణ్డే షష్ఠ స్సర్గః. ౬.

షష్ఠ స్సర్గః.

గతే పురోహితే రాము స్స్నాతో నియతమానసః,
సహ పత్న్యా విశాలాక్ష్యా నారాయణ ముపాగమత్. ౧

ప్రగృహ్య శిరసా పాత్రీం హవిషో విధివ త్తదా,
మహతే దైవతా యాజ్యం జుహావ జ్వలితే ఽనలే. ౨

శేషం చ హవిష స్తస్య ప్రాశ్యాశాస్యా త్మనః ప్రియమ్,

డును ''రామునిచే నుపనాసము చేయించినాను'' అని దశరథునకు బదులుచె
ప్పెను. ౩౬

అప్పుడు దశరథునితోఁగూడఁ గూర్చుండియుండిన సభికులును బురో
హితుఁడగు వసిష్ఠునిఁ బూజించుటకై దశరథుఁడు లేచునపుడే యూసనంబుల
నుండి లేచిరి. ౩౭

దశరథమహారాజు వసిష్ఠుననుమతి నొంది సభికుల నందఱ వీడ్కొని
సింహంబు పర్వతంబునందలి గుహం బ్రవేశించునట్లు అంతఃపురంబుఁ బ్రవే
శించెను. ౩౮

దశరథమహారాజు చక్కఁగా నలంకరించికొనియుండు స్త్రీలచేనిండి
చేవేంద్రునిగృహంబుతో సాటియగుచుండుతనగృహంబును జంద్రుఁడు న
క్షత్రములచే నిండియున్న యాకాశంబునుం బోలెఁ బ్రకాశించునట్లునే
యముఁబ్రవేశించెను. ౩౯

ఇది బదవ సర్గము.

ఆఱవ సర్గము.

పురోహితుఁడగు వసిష్ఠుఁడు పోఁగానేరాముఁడు స్నానంబుచేసిమున
ను నిశ్చలముచేసికొని విశాలంబులగు నేత్రంబులుగల భార్యతోఁగూడ
నారాయణు నుపాసించెను. ౧

రాముఁడప్పుడు యథాశాస్త్రంబుగా హవిఃపాత్రంబును శిరసాగ్ర
హించి మండినయగ్నిహోత్రమునందు దేవతలలో నుత్తముఁడగు నారా
యణునికొఱ కాజ్యహోమము చేసెను. ౨

రాచకొమరుఁడగు రాముఁడు హోమము సేయఁగా మిగిలిన హవి
స్సునుభుజించి తనమంత్రియము గోరుకొని నారాయణుని ధ్యానించుచు
శ్రీమంతంబగు నానారాయణదేవాలయంబునందు దానే దర్భలఁ బఱచుకొని

ధ్యాయ న్నారాయణం దేవం సాక్షా త్స్త్రీరూపకుశలం స్తదా. ౩
వాగ్యతస్సహ సైవేదేహ్యా భూత్వా నియతమానసః,
శ్రీమ త్యాయతనే విష్ణో శ్శిశ్యే నరవరాత్మజః. ౪
ఏకయామావశిష్టాయాం రాత్ర్యాం ప్రతివిబుద్ధ్య సః,
అలఙ్కారవిధిం కృత్స్నం కారయామాస వేశ్మనః. ౫
తత్ర శృణ్వ న్సుఖా వాచ స్సూనతమాగధవన్దినామ్,
పూర్వాం సన్ధ్యా ముపాసీనో జజాప యతమానసః. ౬

తుష్టాస ప్రణత శ్చైన శిరసా మధుసూదనమ్,
విమలక్షౌమసంవీతో వాచయామాస చ ద్విజాన్. ౭

తేషాం పుణ్యాహఘోషోఽథ గమ్భీరమధుర స్తదా,
అయోధ్యాం పూరయామాస తూర్యఘోషానునాదితః. ౮
కృతోపవాసం తు తదా వైదేహ్యా సహ రాఘవమ్,
అయోధ్యానిలయ శ్శ్రుత్వా సర్వః ప్రముదితో జనః. ౯

తతః పౌరజన స్సర్వ శ్శ్రుత్వా రామాభిషేచనమ్,
ప్రభాతాం రజనీం దృష్ట్వా చక్రే శోభయితుం పురీమ్. ౧౦

సితాభ్రశిఖరాభేషు దేవతాయతనేషు చ,
చతుష్పథేషు రథ్యాసు చైత్యే ష్వట్టాలకేషు చ. ౧౧
నానాపణ్యసమృద్ధేషు వణిజా మాపణేషు చ,
కుటుమ్బినాం సమృద్ధేషు శ్రీమత్సు భవనేషు చ. ౧౨
సభాసుచైవ సర్వాసు వృక్షే ష్వాలక్షితేషు చ,
ధ్వజా స్సముచ్ఛ్రితా శ్చిత్రాః పతాకా శ్చాభవం స్తదా. ౧౩

యందు సీతతోఁగూడ మానంబునొంది మనసు నిశ్చలంబుఁ జేసికొని శయనించెను. 3-ర

రాముఁడు ఒకజాము రాత్రియుండఁగానే నిద్రలేచి గృహంబున కంతయు నలంకారంబు చేయించెను. ౪

రాముఁ డచ్చట సూతమాగధవందిజనంబుల సుఖకరంబులగు మాటల వినుచుఁ బ్రాతస్సంధ్య నుపాసించి మనోనిగ్రహంబు గలిగి గాయత్రీజపము చేసెను. ౬

రాముఁడు విష్ణుదేవుని బ్రస్తుతించి సాష్టాంగంబుగ నమస్కరించెను అంత మఱల స్నానంబుచేసి తెల్లనిపట్టుబట్ట గట్టుకొని బ్రాహ్మణులచేఁ బుణ్యాహవాచనంబు చేయించెను ౭

అంత నప్పుడు ఆబ్రాహ్మణులు పుణ్యాహంబు చెప్పఁగా మధురంబగు నాగోప్పధ్వని వాద్యధ్వనింగూడి యయోధ్యయంతయు నిండినది. ౮

అప్పుడు అయోధ్యానుండు జను లందఱు రాముఁడును సీతయు యథావిధిగ నుపవాసంబు సల్పిన వృత్తాంతము విని చాల సంతసించిరి. ౯

అంతఁ బట్టణమునందుండు జను లందఱును, రామాభిషేకంబు జరుగుటను విన్నవారు గావునఁ దెల్లవాఱుటఁజూచి, పట్టణము నలంకరించుటకై, యరటిచెట్లుగట్టుట మొదలగు కార్యంబులఁ జేసిరి. ౧౦

అప్పుడు తెల్లనిమేఘంబును దెల్లని పర్వతశిఖరంబునుంబోలె నొప్పుచుండు దేవాలయములందును బదుకంబులందును రాజమార్గములందును, బౌద్ధాలయములందును, అట్టాలక మందిరములందును నానావిధంబులగు వస్తువులచే సమృద్ధంబులయియుండు వైశ్యుల యంగళ్ళయందును, శ్రీమంతంబులు సమృద్ధంబులు నగు గృహములందును సమస్తసభాస్థలంబులందును, ఉన్నతములగు హర్మ్యంబులందును రాజచిహ్నంబులు గల పెక్కెంబులను మఱియుఁ బలుతెఱంగులగు రంగులుగల పట్టిపెక్కెంబులను ఎత్తిరి

నటన ర్తకసఙ్ఘానాం గాయకానాం చ గాయతామ్,
మనఃకర్ణసుఖా వాచ శ్శుశ్రువు శ్చ తత స్తతః. ౧౪

రామాభి షేకయుక్తాశ్చ కథా శ్చక్రు ర్మిథో జనాః,
రామాభిషేకే సమ్ప్రాప్తే చత్వ రేషు గృహేషు చ. ౧౫

బాలా అపి క్రీడమానా గృహదా్వ రేషు సంఘశః,
రామాభిషవసంయుక్తా శ్చక్రు రేవం మిథ ః కథాః. ౧౬
కృతపుష్పోపహార శ్చ ధూపగన్ధాధివాసితః,
రాజమార్గః కృత శ్శ్రీమా నేష్పరై రామాభిషేచనే. ౧౭

ప్రకాశ కరణార్థం చ నిశాగమనశఙ్కయా,
దీపవృక్షాం స్తథా చక్రు ర్నరథ్యాసు సర్వశః. ౧౮

అలఙ్కారం పుర స్కృత్యా కృత్వా తత్పురవాసినః,
ఆకాఙ్క్షమాణా రామస్య యౌవరాజ్యాభిషేచనమ్. ౧౯

సమేత్య సంఘశ స్సర్వే చత్వ రేషు సభాసు చ,
కథయన్తో మిథ స్తత్ర ప్రశశంసు ర్దశాధిపమ్. ౨౦

అహో మహాత్మా రాజాఽయ మిక్ష్వాకుకులనన్దనః,
జ్ఞాత్వా యో వృద్ధ మాత్మానం రామం రాజ్యేఽభిషేక్ష్యతి.

సర్వే ష్వనుగృహీతా స్స్మో యన్నో రాజా మహీపతిః,

అంతంతకు, నటులు నర్తకులును మనోహరముగాఁ బాడుచు నభిన
యంబులు నాట్యంబులుఁ జేసిరి. గాయకులు మనోహరంబుగాఁ బాడిరి.
ఆధ్వని చెవులకు శ్రవణమాత్రంబున సంతోషంబునేయుచు నంత మనను
నకు నాహ్లాదంబు నెఱపుచు జనులకు వినవచ్చెను. ౧౪

రామునిపట్టాభిషేకము సమీపింపఁగానే జనులు ముంగిళ్లయందును
గృహంబులలోపలనుం జేరి రామునిపట్టాభిషేకమును గుఱించినమాటలనే పర
స్పరము చెప్పుకొనుచుండిరి. ౧౫

గృహంబులవాకిళ్లయం దాడుకొనుచుండు పిల్లవాండ్రును గూడ
రాముని పట్టాభిషేకమును గుఱించినమాటలనేపరస్పరము చెప్పుకొనుచుండిరి.

రామునిపట్టాభిషేకము నిమిత్తమై యయోధ్యనుండుజనులు, రాజ
మార్గంబుల నంతటను బుష్పంబులఁజల్లిసుగంధిధూపంబులు వేసి యలంకరించి
శ్రీమంతంబులగునట్లు చేసిరి. ౧౬

ఆయోధ్యనుండుజనులు రామాభిషేకము ముగియుటకు మున్ను రాత్రి
వచ్చునని సంశయించి వెల్తురు గల్గుటకై ప్రతిరాజమార్గంబునందును నానా
విధంబులను దీపస్తంభంబులను నృక్షాకారంబుగా నిర్మించిరి. ౧౭

అయోధ్యనుండువారలు ఆపట్టణమున కిట్లలంకారంబు గావించి
రాముని యీవిరాజ్యపట్టాభిషేకమునకు నిశ్చితంబగు ముహూర్తంబు నెదురు
చూచుచుండిరి. ౧౮

పట్టణవాసు లందఱును ముంగిళ్లయందుఁ గొలువుకూటంబులందు
సుంపులుసుంపులుగాఁ జేరి యిచ్చట నొకరితో నొకరు మాటలాడుకొనుచు
దశరథు నిట్లని ప్రశంసించిరి. ౧౯

ఇక్ష్వాకువంశంబును సంతోషింపఁజేయునట్టి యీదశరథమహారాజు
తాను వృద్ధుఁడగుట నెఱిఁగి రాజ్యంబునందు రాము నభిషేకింపఁ దలంచి
వాఁడు కావున నితఁడు మిక్కిలియు బుద్ధిశాలి. ఆశ్చర్యము! ౨౦

మనము బహుకాలముగాఁ గోరునట్లు మనకు లోకంబునందలి యెచ్చు

చిరాయ భవితా గోప్తా దృష్టలోకపరావరః. ౨౪

అనుద్ధతమనా విద్వా న్ధర్మాత్మా భ్రాతృవత్సలః,
యథా చ భ్రాతృషు స్నిగ్ధ స్తథా ఽస్మా స్వపి రాఘవః. ౨౫

చిరం జీవతు ధర్మాత్మా రాజా దశరథో ఽనఘః,
యత్ప్రసా దా న్నాభిషిక్తం రామం ద్రక్ష్యామహే వయమ్. ౨౬

ఏవంవిధం కథయతాం పౌరాణాం శుశ్రువు స్తదా,
దిగ్భ్యపి శ్రుతసృత్తాన్తా ప్రాప్తా జానపదా జనాః. ౨౭

తే తు దిగ్భ్య ఃపురీం ప్రాప్తా ద్రష్టుం రామాభిషేచనమ్,
రామస్య పూరయా మాసుఃపురీం జానపదా జనాః. ౨౮

జనౌఘై స్తై ర్ఋషిసర్పద్భి శ్శుశ్రువే తత్ర నిస్స్వనః,
పర్వ సూదీర్ణవేగస్య సాగర స్యేవ నిస్స్వనః. ౨౯

తత స్త దిన్ద్రక్రియసన్నిభం పురమ్
దిదృక్షుభి ర్జానపదై రుపాగతైః,
సమన్తత స్సస్వన మాకులం బభౌ
సముద్రయాదోభి రి వార్ణవోదకమ్. ౩౦

ఇతి శ్రీయుదయోధ్యాకాణ్డే షష్ఠ స్సర్గఃసర్గము.

తక్కువల నన్నిటి నెఱింగినరాముఁడు రాజును రక్షకుండును గాఁ గలఁడు కావున మనము పరమేశ్వరునిచే ననుగ్రహింపఁబడినవార మగుచున్నాము.

రాముఁడు గర్వములేనివాఁడు పండితుఁడు ధర్మబుద్ధిగలవాఁడు తమ్ములందుఁ జాలఁబ్రేమగలవాఁడు తమ్ములం బెట్టిప్రేమయుంచునో అట్టిప్రేమయె మనయంగును గల్గియున్నాఁడు. 53

మన మెవ్వనియనుగ్రహంబునంజేసి పట్టాభిషిక్తుఁడగు రాముం జూడఁ బోవుచున్నామో ధర్మాత్ముఁడుఁ బూపరహితుఁడు నగునాదశరథుఁడు బహుకాలము జీవించియుండుఁగాక. 54

అప్పుడు రామాభిషేకవృత్తాంతము విని నానాప్రదేశములనుండి వచ్చినజానపదులనుజనులును ఈప్రకారముగా నాపౌరులు మాటలాడుకొను చుండఁగా నామాటలు నాలకించిరి. 55

అట్లు రామాభిషేకవృత్తాంతము విని రాముని యభిషేకంబుఁ జూచుటకై నానాప్రదేశంబులనుండి యయోధ్యకువచ్చియున్న యాగ్రామవాసిజనులు రామునిపట్టణంబగు నయోధ్యయంతయు నిండియుండిరి. 56

ఆయయోధ్యయంగు అట్లు నానాప్రదేశములందుండి వచ్చుచుండు జనసమూహములవలనఁ గలిగినధ్వని పౌర్ణములయందు ఆధిక్యవేగము నొంది యుండు సముద్రమందలి ధ్వనినిబోలె నుండినది. 57

అంత దేవేంద్రునిభవనంబుతో సాటియగు నాయయోధ్యాపట్టణము రామాభిషేకముఁజూడ గోరివచ్చియున్న గ్రామవాసులగుజనులు సేయు ధ్వనులచేతను వారలు గుంపుగుంపుగాఁ దిరుగులాడుటంగల్గిన కలతచేతను జలజంతువులచే రొదగల్గి కలతిపడియుండు సముద్రజలంబుంబోలి ప్రకాశించినది. 58

ఇది ఆఱవసర్గము.

సప్తమస్సర్గః.

జ్ఞాతిదాస్యే యతో జాతా కైకేయ్యా స్తు సహోషితా,
ప్రాసాదం చన్ద్రసంకాశ మారురోహ యదృచ్ఛయా. ౧

సిక్తరాజపథాం కృత్స్నాం ప్రకీర్ణకుసుమోత్కరామ్,
అయోధ్యాం మన్థరా తస్మా త్ప్రాసాదా దన్వవైక్షత. ౨

పతాకాభి ర్వరార్హాభి ర్ధ్వజై శ్చ సమలఙ్కృతామ్,
వృతాం చన్దనపథై శ్చాపి శిరసాన్నతజనై ర్వృతామ్. ౩

మాల్య మోదకహస్తై శ్చ ద్విజేంద్రై రభినాదితామ్,
శుక్ల దేవగృహద్వారాం సర్వవాదిత్రనిస్వనామ్. ౪

సమ్ప్రహృష్టజనాకీర్ణాం బ్రహ్మఘోషాభినాదితామ్,
ప్రహృష్టవరహస్త్యశ్వాం సమ్ప్రణర్దితగోవృషామ్. ౫

ప్రహృష్టముదితైర్నరై రుచ్ఛ్రితధ్వజమాలినీమ్,
అయోధ్యాం మన్థరా దృష్ట్వా పరం విస్మయ మాగతా. ౬

ఏడవసర్గము.

ఎచ్చటనో పుట్టి కైకేయి పుట్టింటివారు కైకేయికి హారణం బివ్వఁగా వచ్చి కైకేయితోఁగూడ నున్న మంథర యనుదాసి యున్నము పూయఁబడి యుంటఁ జేసి చంద్రుఁడుఁ బోలెఁ దెల్లఁగానున్న మేడపై స్వేచ్ఛచే నెక్కెను. ౧

మంథర యామేడపై నిలుచుండి తడుపఁబడిన రాజమార్గంబులతో నొప్పుచు ఆంతటఁ జల్లఁబడిన పూలచేఁ దావులు గుబాళించుచుండు నయోధ్యాపట్టణంబు నంతయుఁ జూచెను. ౨

రాజచిహ్నంబులు వ్రాసిన పెక్కెములచేతను సాధారణధ్వజంబుల చేతను అలంకరింపఁబడి జనులు యథేచ్ఛంబుగా సంచరించుటకై నిర్మింపఁబడినయట్టి వీథులతో నొప్పుచుఁ దలకు స్నానముచేసి పరిశుద్ధులయియుండు జనులతోఁగూడి రామునకుఁ గానుకలు సమర్పించుటకై పుష్పమాలికలుఁ గుడుములుఁ జేతులం బట్టుకొని తిరుగుచుండు బ్రాహ్మణశ్రేష్ఠుల సంతోషధ్వనులచే నిండినదై యున్నము పూయఁబడియుంటఁ జేసి తెల్లఁగానుండు దేవాలయద్వారంబులుగలదై యొల్లవాద్యంబులు వాయింపఁబడుటవలన వానిధ్వనులచే నాదితంబై మిక్కిలియు సంతోషంబు నొందియున్న జనులు గలిగి యచ్చటచ్చట బ్రాహ్మణులు సేయువేదపారాయణంబులం గల్గినధ్వనులచే వ్యాపింపఁబడి రాముని యభిషేకంబు గుఱించి మృగాదులునుగూడ సంతోషంబు నొందుటంజేసి గగుర్పాటునొందిన మేలయినయేనుఁగులను గుఱ్ఱంబులను సంతోషాతిశయంబున అంకెలు వేయుచుండు నాఁబోతులనుం గలిగి సంతోషవిశేషంబున గగుర్పాటునొందిన పౌరజనులచే నెత్తికట్టఁబడిన ధ్వజంబుల నలరారుచున్న యయోధ్యాపట్టణంబు నంతయును మంథరచూచి మిక్కిలి యాశ్చర్యపడెను. ౩-౬

ప్రహర్షోత్ఫుల్లనయనాం పాణ్డురక్షౌమవాసినీమ్,
అవిమూర్ధే స్థితాం దృష్ట్వా ధాత్రీం పప్రచ్ఛ మన్థరా. ౭

ఉత్తమే నాభిసంయుక్తా హర్షే ణార్థపరా సతీ,
రామమాతా ధనం కిన్ను జనేభ్య స్సమ్ప్రయచ్ఛతి. ౮

అతిమాత్రప్రహర్షోఽయం కిం జనస్య చశంస మే,

కాశయిష్యతి కిం వాపి సమ్ప్రహృష్టో మహీపతిః. ౯

విదీర్యమాణా హర్షేణ ధాత్రీ తు పరయా ముదా,
ఆచచక్షేఽథ కుబ్జాయై భూయసీం రాఘవశ్రియమ్. ౧౦

శ్వః పుష్యేణ జితక్రోధం యౌవరాజ్యేన రాఘవమ్,
రాజా దశరథో రామ మభిషేచయితాఽనఘమ్. ౧౧

ధాత్ర్యా స్తు వచనం శ్రుత్వా కుబ్జా శీఘ్ర మవర్షితా,
కైలాసశిఖరాకారా త్ప్రాసాదా దవరోహత. ౧౨

సా దహ్యమానా కోపేన మన్థరా పాపదర్శినీ,
శయానా మేత్య కైకేయీ మిదం వచన మబ్రవీత్. ౧౩

సంతోషవిశేషంబున వికాసంబు నొందియున్న కండ్లుగలిగి తెల్లనిప ట్టుచీరకట్టుకొని తనకు సమీపంబునకే యున్నదాదినిజూచి మంథర యిట్లని యడిగెను. ౭

రామునితల్లి యగుకౌసల్య స్వభావంబున ధనసంగ్రహంబు సేయునది కావున నెవ్వరికి నేమియు నివ్వనిదియైనను ఇప్పుడు అధికముగా సంతోష ము నొంది జనులకు ధనము నిచ్చుచున్నది. ఇందు కేమికారణము. ౮

జనుల కింత యధికమయిన సంతోషం బెందువలనఁ గలిగినది? నాకుఁ జెప్పుము.

లేక భూమికిఁ బ్రభువయిన దశరథమహారాజు సంతోషంబు నొంది యే కార్యమునైనఁ జేయఁబోవుచున్నాఁడా? దీని సవిస్తరంబుగా నాకుఁ జెప్పుము ఆని యడిగెను. ౯

అంత నాదాది లోపల సంతోషం బతిశయించియుండుటవలన నవ యవంబులుబ్బుటంజేసి పగుల్వఁబడుచున్నదో యని యొన్నఁ దగి యొప్పుచు గూనిదైనమంథర కైకేయిపడ్డమునం దుండున దగుటవలన దానికి రామాభి షేకవార్త చెప్పఁదగనిదైనను, సంతోషాతిశయంబున మనంబెఱుంగక యట్టి రామాభిషేకవార్తను ఇట్లని చెప్పెను. ౧౦

దశరథమహారాజు రేపు పుష్యనక్షత్రంబునఁ గోపంబును స్వాధీనపఱు చుకొనినవాఁడును బాపముసేయనివాఁడు నగురాముని యువరాజుదొరతన మునందు ఆభిషేకింపఁబోవుచున్నాఁడు ఆని దాది మంథరకుఁ జెప్పెను. ౧౧

గూని దైనమంథర దాదిచెప్పినమాట విని యాక్షణమే యధికమయిన కోపంబు నొంది తెల్లఁగా నత్యున్నతంబై యుంటంజేసి కైలాసపర్వతశిఖరం బుంబోలెఁ జూపట్టుచున్న యామేడపైనుండి వేగంబుగా దిగెను. ౧౨

పాపముగలిగించుకార్యములనే చేయుఁగోరు స్వభావముగల యామం థర కోపంబున నెల్లుగానుండు ముఖంబు మొదలగు నవయవంబులుగల్గుటం జేసి దహింపఁబడుచున్నదో యనియొన్నఁ దగి యొప్పుచుఁ బరుండియున్న కైకేయికడకుఁ బోయి యాకైకేయిం జూచి యిట్లని చెప్పెను. ౧౩

ఉత్తిష్ఠ మూఢే కిం శేషే భయం త్వా మభివర్తతే,
ఉపప్లుత మహోఘేన కి మాత్మానం న బుధ్యసే. ౧౪

అనిష్టే సుభగాకారే సౌభాగ్యేన వికత్థసే,
చలం హి తవ సౌభాగ్యం నదీ స్రోత ఇ వోష్ణగే. ౧౫

ఏవ ముక్తా తు కైకేయీ రుష్టయా పరుషం వచః,
కుబ్జయా పాపదర్శిన్యా విషాద మగమ త్పరమ్. ౧౬

కైకేయీ త్వబ్రవీ త్కుబ్జాం కచ్చి త్క్షేమం ను మన్థరే,
విషణ్ణవదనాం హి త్వాం లక్ష యే భృశదుఃఖితామ్. ౧౭

మన్థరా తు వచ శ్శ్రుత్వా కైకేయ్యా సుభృశాతురమ్,
ఉవాచ క్రోధసంయుక్తా వాక్యం వాక్యవిశారదా. ౧౮

సా విషణ్ణతరా భూత్వా కుబ్జా తస్యా హితైషిణీ,
విషాదయ న్తీ ప్రోవాచ భేదయ న్తీ చ రాఘవమ్. ౧౯

అక్షయ్యం సుమహ ద్దేవి ప్రవృత్తం త్వద్వినాశనమ్,

రామం దశరథో రాజా యౌవరాజ్యేఽభిషేక్ష్యతి. ౨౦

సాఽస్మ్యగాధే భయే మగ్నా దుఃఖశోకసమన్వితా,

తెలివిలేనిదానా! లెమ్ము. ఏల పరుండియున్నావు? నీకిప్పుడు గొప్పభయంబు రాఁబోవుచున్నది. నీ కింకఁ జెక్కుదుఃఖంబులు కలంగఁబోవుటను దెలసికొనక యేల యూరకున్నావు? ౧౪

నీవు యథార్థంబుగా నీపెనిమిటికిప్రియవు. పైకి భాగ్యంబుగలదానిభంగి నగపడుచున్నావు. మతియు "నాకే భాగ్యంబుగలదు" అని నిన్ను నీవె పొగడుకొనుచుంటివి. ఇప్పుడు ఎండకాలమునందు ఏటిప్రవాహముఁబలె నీభాగ్యం బంతయు నాశమునొందఁబోవుచున్నది. అని మంథర కైకేయితోఁ జెప్పినది. ౧౫

కైకేయి యిట్లు కోపంబు నొందినదియుఁ బాపంబులనే చేయఁగోరు స్వభావంబు గలదియునగు మంథరచెప్పిన పరుషంబగుమాటను విని యధికమయిన దుఃఖము నొందెను. ౧౬

"మంథరా! నాకు క్షేమంబు లేదా యేమి? నీమొగంబున దుఃఖచిహ్నంబులగుపడుటచే నీవుమిగుల దుఃఖమునొందినావని తలంచుచున్నాను" అని కైకేయి గూనిదైన మంథరతోఁ జెప్పెను. ౧౭

ఎప్పటికిఁ దగున ట్లప్పటికి మాటలు చెప్ప సమర్థురాలగు మంథర కోపంబునొందినదై మధురంబగు కైకేయిమాటను విని యాకైకేయిం జూచి యిట్లని చెప్పెను. ౧౮

అట్లు కైకేయిమేలుకోరునట్టి యీమంథర మునుపటికన్నను అధికముగాదుఃఖమునొంది కైకేయికి దుఃఖము గలిగించి రామునిపై విరోధముగలిగించుటకును ఇట్లని చెప్పెను. ౧౯

రాణివగుకైకేయీ! ప్రతిక్రియ లేనట్లుగా సమూలముగా నిన్నుఁ జెఱచుటకై యత్నముచేయఁబడినది.

దశరథమహారాజు రామునికి యౌవరాజ్యంబునఁ బట్టాభిషేకము సేయఁబోవుచున్నాఁడు. ౨౦

నే నెల్లప్పుడును నీమేలుకోరుదాననుగావున నిట్లు జరగఁబోవుటను

దహ్యమానాఽనలే నేవ త్వద్ధితార్థ మిహాగతా. ౧౧

తవ దుఃఖేన కైకేయి మమ దుఃఖం మహా ద్భవేత్,
త్వద్వృద్ధా నుమ పృద్ధిశ్చ భవే దత్ర న సంశయః. ౧౨

నరాధిపకులే జాతా మహిషీ త్వం మహీపతేః,
ఉగ్రత్వం రాజధర్మాణాం కథం దేవి న బుధ్యసే. ౧౩

ధర్మవాదీ శఠో భర్తా శ్లక్ష్ణవాదీ చ దారుణః,
శుద్ధభావేన జానీషే తేనైవ మతిసన్ధితా. ౧౪

ఉపస్థితం ప్రయుంజాన స్త్వయి సాన్త్వ మనర్థకమ్,
అర్థేనైవాద్య తే భర్తా కౌసల్యాం యోజయిష్యతి. ౧౫

అపవాహ్య స దుష్టాత్మా భరతం తవ బన్ధుషు,
కాల్యే స్థాపయితా రామం రాజ్యే నిహతకణ్టకే. ౧౬

శత్రుఃపతిప్రవాదేన మాత్రేవ హితకామ్యయా,

విన్నంతనె మహాభయంబు నొంది యతిదుఃఖంబునంజేసి రోదనంబు సేయుచు నిష్పచే దహింపఁబడుచున్నట్లు బాధపడుచు నీకిష్పుడు రాఁబోవు కీడుఁ బోఁగొట్టుటకై యిచ్చటికి వచ్చితిని. ౭౧

కైకేయీ! నీకు దుఃఖము గలిగినచో నాకును దుఃఖము గలుగును. నీకు మేలు కలుగునేని నాకును మేలు కలుగును. యీవిషయమునందు సందేహములేదు. ౭౨

రాణివగుకైకేయీ! నీవు రాజులనువారివంశమునం బుట్టితివి. మహారాజగు దశరథుని కుత్తమభార్యవుగా నున్నావు. అయినను రాజులనడతలు క్రూరంబు లనుట నీ కెల తెలియదు? ఇది చిత్రముగా నున్నది. ౭౩

నీపెనిమిటి యగుదశరథుఁడు నోట ధర్మమునం జెప్పుచుండును. స్వభావంబున రహస్యముగాఁ గీడుసేయువాఁడు పైకి బహుప్రియంబుగా మాటలాడును; స్వభావమునఁబహుక్రూరుఁడు; నీవుకపటములేనిదానవు కావున నతఁడభినయించువానిని సత్యంబుగా నమ్ముచున్నావు. నిన్నతఁడట్లు మోసపుచ్చుచున్నాఁడు. ౭౪

నీపెనిమిటి యగుదశరథుఁడు ఆయాకాలమునఁకుదగిన మంచిమాటలు చెప్పి నిన్నుబ్బించుచుండి యిప్పుడు కౌసల్యకొప్పళంబు సమకూరునట్లు చేయఁబోవుచున్నాఁడు. ౭౫

దుష్టాత్ముఁడగు నాదశరథుఁడు నీపుట్టింటికి భరతునిఁ బాఁదోలి యతఁడు లేనిసమయము చూచి రేపుప్రాతఃకాలంబున నెంతమాత్రంబును శత్రువులులేకుండుటంజేసి బహుసుఖప్రదంబైనరాజ్యంబునందు రామునకుఁ బట్టాభిషేకము సేయఁబోవుచున్నాఁడు

ఎట్లు సర్పమును బోషించునట్టి చిన్నది తెలివి లేక సర్పములోపల విషము గలదని యెఱుఁగక తనకు మేలు గల్గుటకయి యాసర్పమును దొడపయినుంచుకొని బుజ్జగించునో అట్లు నీవు నీపెనిమిటియగు దశరథుఁడు నీకు యథార్థంబుగా శత్రుఁడని యెఱుంగక ప్రియుఁడని తలంచి తొడపై

ఆశీవిష ఇ వాజ్ఞాన బాలే పరిహృత స్త్వయా. ౨౭

యథా హి కుర్యా త్పుత్రో వా శత్రు ర్వా ప్రత్యవేక్షితః,
రాజా దశరథో నార్య సపుత్రా త్వం తథా కృతా. ౨౮
పాపే నానృతసా క్షేన బాలే! నిత్యం సుఖోచితే,
రామం స్థాపయతా రాజ్యే సానుబన్ధా హతా హ్యసి. ౨౯

సా ప్రాప్తకాలం క్షిప్రం కేయి త్వం కురు హితం తవ,
త్రాయస్వ పుత్ర మూత్మానం మాం చ విస్మయదర్శనే. 30

మన్థరాయా నచ శ్రుత్వా శయానా సా శుభాననా,
ఉత్తస్థౌ హర్ష సంపూర్ణా చన్ద్రరేఖేవ శారదీ. 3౧

అతీవ సా తు సంహృష్టా క్షిప్రం కేయీ విస్మయాన్వితా,
ఏక మాభరణం తస్యై కుబ్జాయై ప్రదదౌ శుభమ్. 3౨

దత్వా త్వాభరణం తస్యై కుబ్జాయై ప్రమదోత్తమా,
క్షిప్రం కేయీ మన్థరాం దృష్ట్వా పున రే వా బ్రవీ దిదమ్. 33
ఇదం తు మన్థరే మహ్య మాఖ్యాసి పరమం ప్రియమ్,
ఏత న్మే ప్రియ మాఖ్యాతుగ కిం వా భూయగ కరోమి తే. 3౪

నుపలాలించుచున్నావు; ఎట్లు తొడపై నానావిధంబుల నుపలాలింపఁబడు చున్న సర్పంబుతనకు మేలుకోరుచుఁ దన్నుఁబోషించుచున్న దానిం గఱచునో యవిధంబున నీపెనిమిటియును దన్ను నమ్మి యుపలాలించుచున్న నీకుఁ గీడు సేయును. కావున సర్పంబును విడుచునట్లు ఆతని విడువవలయును. ౨౭

పాముగాని శత్రువుగాని చంపఁబడక యుపేక్షింపఁబడునేని యెట్లు సేయునో అట్లే యిపుడు దశరథుఁడు నీకును నీకొడుకునకును జేసినాఁడు.

కైకేయీ! నీవెల్లప్పుడును సుఖం బనుభవింపఁదగినదానవు. ఏమి యయం దెలియని చిన్నదానవు. పాపుఁడగు నీదశరథుఁడు ఇన్నినాళ్లు దబ్బఱల యినప్రియవచనంబులచే నిన్ను మోసపుచ్చుచుండి యిపుడు రాముని రాజ్యంబున నభిషేకించి నిన్నును నీకొడుకును నిజనంబులను జెఱుపఁదలం చినాఁడు. ౨౯

చూపరుల కాశ్చర్యము గలిగించునట్టి సుందరములయిన కండ్లుగల కైకేయీ! అట్టిదుఃఖమునకుఁ బాత్రురాలవు కాఁబోయెదవు. కావున నీవి ప్పుడే యిప్పటికిఁ దగినట్లు నీకు మేలుగావింకొనుము. నిన్నును నీకొడుకును నన్నును రక్షించుకొనుము. అని మంథర కైకేయికిఁ జెప్పెను. ౩౦

మంథర చెప్పినమాట విని పరుండియున్న సుందరముఖముగల యా కైక యధికముగా సంతోషమునొంది శరత్కాలమునందలి చంద్రరేఖయుం బోలె వెలుఁగుచు శయనమునుండి లేచెను. ౩౧

ఆకైకేయి మిగుల సంతోషము నొంది యట్టిసంతోషం బాకస్మికం బుగాఁదనకుఁ గల్గుటనుగుఱించి యాశ్చర్యపడుచు నామంథరకు నొకమంచి యాభరణము నిచ్చెను. ౩౨

స్త్రీలలో నుత్తమురాలయిన యాకైక ఆట్లామంథరకు నాభరణంబిచ్చి యంత నామంథరం జూచి యిట్లని చెప్పెను. ౩౩

మంథరా! నీవు నా కిట్టిపరమసంతోషము గలిగించువార్త చెప్పుమన్నావు. ఇట్టి సంతోషవార్తనుజెప్పిన నీకు దీనికన్న నింకనేమిచేయుదును?

రామే వా భరతే వాహం విశేషం నోపలక్షయే,
తస్మా త్తుష్టాఽస్మి యద్రాజా రామం రాజ్యేఽభిషేక్ష్యతి. 31

న మే పరం కించి దితస్త్వయోపునః
ప్రియం ప్రియాహ్నే సువచం వచః పరమ్,
తథా హ్యవోచ స్త్వమతః ప్రియోత్తరం
పరం వరం తే ప్రదదామి తం వృణు. 32

ఇతి శ్రీమదయోధ్యాకాణ్డే సప్తమ స్సర్గః. 7.

అష్టమ స్సర్గః.

మన్థరా త్వథ్యనూయైనా మువాచ జ్వాభరణం చ తత్,
ఉవాచేదం తతో వాక్యం కోపదుఃఖసమన్వితా. 1

హర్షం కిమిద మస్థానే కృతవత్యసి బాలిశే,
శోకసాగరమధ్యస్థ మాత్మానం నావబుధ్యసే. 2

మనసా ప్రహసామి త్వాం దేవి దుఃఖార్దితా సతీ,
యచ్చోచితవ్యే హృష్టాఽసి ప్రాప్యేదం వ్యసనం మహత్. 3

శోచామి దుర్మతి త్వం తే కాహి పాపా ప్రహర్షయేత్,
అరే స్సపత్నీపుత్రస్య వృద్ధిం మృతోరివాగతామ్. 4

రాముఁడుగాని భరతుఁడుగాని నాకిర్వురు నొకటియే; నా కేభేదమును లేదు. దశరథుఁడు రాజ్యమునందు రామునకుఁ బట్టాభిషేకింబు సేయింపఁబోవుచున్నాఁడని వినుటంజేసి మిగుల సంతోషించితిని. 3౫

మంథరా! నీవు సంతోషమునకుఁ దగినదానవు. ఈరామాభిషేకవార్తకన్నను ఇతరమయిన యింతటి ప్రియవార్తను నా కింక నీవు చెప్పలేవు. అట్టి ప్రియవార్తను నీవిప్పుడు చెప్పితివిగావున నీకు ఆన్నిటికన్న నెచ్చుగా సంతోషంబు గలిగించుచున్నవు నిచ్చెదను దానిఁ గోరుకొనుము. అని కైకేయి మంథరకుఁ జెప్పెను. 3౬

ఇది యేడవ సర్గము.

ఎనిమిదవ సర్గము.

ఇట్లు చెప్పినకైకేయిమీఁద మంథర యెంత మేలుబోధించినను వినలేదని యసూయగొంది యది యిచ్చిన యాభరణమును విసర్జించి తానుహితముచెప్పఁగా వినదని కోపమును అనర్థము రాఁబోవుచున్నదని దుఃఖమునుంబొంది కైకేయింజూచి యిట్లని చెప్పెను. ౧

మూఢురాలా! దుఃఖముఁ బొందవలసినకాలమునందు సంతోసమునొందుచున్నావేమి? నీ కిప్పుడు సముద్రమువంటి దుఃఖమువచ్చుటకు సిద్ధముగా నుండఁగా దానినెఱుంగకున్నావు. ౨

రాణివగు కైకేయీ! ఇట్టి గొప్పదుఃఖమునుబొందియును దుఃఖింపవలసియుండఁగా నీవు సంతోషించుచున్నావు కావున నిట్టి నిన్నుఁజూడఁగా నాకు మనంబున నవ్వు వచ్చుచున్నది. 3

నీ కిట్టిదుర్బుద్ధిగలుగుటఁ జూడఁగా నాకు దుఃఖముగలుగుచున్నది. మృత్యువువంటి శత్రువయిన చపతికొడుకునకు వృద్ధిగలుగుటవలనఁ దెలివిగలిగినస్త్రీ యెవ్వతె సంతోషించును? ౪

భరతా దేవ రామస్య రాజ్యసాధారణా ద్భయం,
త ద్విచిన్త్య విషణ్ణాఽస్మి భయం భీతాఽద్ధి జాయతే. ౫

లక్ష్మణో హి నుహేష్వాసో రామం సర్వాత్మనా గతః,
శత్రుఘ్న శ్చాపి భరతం కాకుత్థ్సం లక్ష్మణో యథా. ౬

ప్రత్యాసన్నక్రమే ణాపి భరత సైవ భామిని,
రాజ్యక్రమో విప్రకృష్ట స్తయో స్తావ త్కనీయసోః. ౭

విదుషః ఋత్తచారిత్రే ప్రాజ్ఞస్య ప్రాప్తకారిణః,
భయా త్పరివేపే రామస్య చిన్తయ న్నీత వాత్మజమ్. ౮

సుభగా ఖలు కౌసల్యా యస్యాః పుత్రోఽభిషేక్ష్యతే,

భరతునకుమాత్రమే రామునితో సమానముగా రాజ్యముఁ బొందుటకుఁ దగినయధికారమున్నది. కావున రామునకు భరతునివలన మాత్రమె భయంబుగలుగును. ఎవ్వఁడెవ్వనివలన భయపడునో ఆతనికి వానివలన భయ మవశ్యము మనుష్యులవలన భయపడు సర్పాదులవలన మనుష్యులకుఁ గల్గునట్లు సంభవించును. కాఁబట్టి భరతునివలని రామునకు భయంబుగల్గుటను గుఱించి యాలోచింపఁగా నాకు మిక్కిలియు దుఃఖంబగుచున్నది ౫

లక్ష్మణశత్రుఘ్నులును రాజ్యముఁబొందుట కధికారము గలవారలయ్యును మహాపరాక్రమశాలియగు లక్ష్మణుండు మనోవాక్కాయ కర్మంబుల రాముని నాశ్రయించియున్నాఁడు. ఆట్లు శత్రుఘ్నుండు లక్ష్మణుండు రాము నాశ్రయించినట్లు భరతు నాశ్రయించినాఁడు కావున వారలు రామభరతులప్రాపున నుండుటకాని స్వతంత్రముగా రాజ్యంబు నపేక్షింపరు. అంగువలన రామునకు లక్ష్మణునివలనను భరతునకు శత్రుఘ్నునివలనను భయంబుగలుగదు. ౬

కైకేయీ! జన్మక్రమముచేతను గూడ భరతుండు లక్ష్మణశత్రుఘ్నుల కన్నను ముంగు పుట్టినవాఁడుకావున భరతునికే రాజ్యప్రాప్తియం దధికారము సన్నిహితముగానున్నది. లక్ష్మణశత్రుఘ్నులు భరతునికన్నను వెనుకఁబుట్టినవాండ్రు కావున వారలకు రాజ్యప్రాప్తియం దధికారము సన్నిహితముగాదు. ఆట్లగుటంజేసి రామునికి వెనుక భరతుఁడె రాజ్యాధికారి కావున రామువలన భరతునకే భయముగలుగును. ౭

రాముండు బుద్ధిశాలి; రాజనీతి చక్కఁగాఁ దెలిసినవాఁడు; ఏకాలంబున దేనిఁజేయువలయునో దాని దప్పక యప్పుడే చేయునేర్పరినవాఁడు. నీకొడుకు భరతుం డట్టి సమర్థుండుకాఁడు కావున రామునివలన నీకొడుకునకు భయంబుగలుగునని కొడుకుం దలంచుకొనునప్పుడెల్ల మిక్కిలియు భయమునొందుచున్నాను. ౮

కౌసల్యకొడుకునకు పుష్యనక్షత్రంబున బ్రాహ్మణోత్తములు పూజ్యం

యౌవరాజ్యేన మహతా శ్వః పుష్యేణ ద్విజోత్తమైః. ౯

ప్రాప్తం సుమహతీం ప్రీతిం ప్రతీతాం తాం హతద్విషమ్,
ఉపస్థాస్యసి కౌసల్యాం దాసీవ త్వం కృతాఞ్జలిః. ౧౦

ఏవం చే త్త్వం సహాస్మాభి స్తస్యాః ప్రేష్యా భవిష్యసి,
పుత్ర శ్చ తవ రామస్య ప్రేష్యభావం గమిష్యతి. ౧౧
హృష్టాః ఖలు భవిష్యన్తి రామస్య పరమా స్త్రియః,
అప్రహృష్టా భవిష్యన్తి స్నుషా స్తే భరతక్షయే. ౧౨

తాం దృష్ట్వా పరమప్రీతాం బ్రువన్తీం మన్థరాం తతః,
రామ సైవ గుణా న్దేవీ కైకేయీ ప్రశశంస హ. ౧౩

ధర్మజ్ఞో గురుభి ర్దాన్తః కృతజ్ఞ స్సత్యవా క్శుచిః,
రామో రాజ్ఞ స్సుతో జ్యేష్ఠో యౌవరాజ్య మతోఽర్హతి.

భ్రాతౄ న్బృతాంశ్చ దీప్తాయుధి పితృవ త్పాలయిష్యతి,
సంతప్స్యసే కథం కుబ్జే శ్రుత్వా రామాభిషేచనమ్. ౧౫

భరత శ్చాపి రామస్య ధ్రువం వర్షశతా త్పరమ్,
పితృపై తామహం రాజ్య మవాప్తా పురుషర్షభః. ౧౬

బగు యీవరాజ్యంబునఁ బట్టాభిషేకము సేయఁబోవుచున్నారు. కావున నాకాసల్య మహాభాగ్యముగలదిగదా! ౯

ఆట్లు తనకొడుకు రాముండు పట్టాభిషిక్తుండగుటంజేసి మహాసంతోషంబునొంది లోకంబునంగుఁ బ్రసిద్ధయై చనుతులు మొదలగుశత్రువుల నడఁగఁద్రొక్కి వైభవంబునఁ జెలంగుచుండు కౌసల్యకు నీవు దాసియట్లు చేతులు మొగిడ్చికొని సేవసేయవలసియున్నది. ౧౦

ఇట్లు రాముండు పట్టాభిషిక్తుం డగునేని నీవును, మేమును ఆకౌసల్యకు భృత్యుల మగుదుము.నీకొడుకు భరతుండును రామునకు భృత్యుండగును. ఆట్లు రాముండు పట్టాభిషిక్తుండగునేని యుత్తములగు రాముని స్త్రీలందఱు నానందంబునొంది యుందురు. భరతుండు దరిద్రుండగును గావున భరతునిభార్యలందఱు సంతోషములేక యుందురు. అని మంథర చెప్పినది. ౧౨

అంత నట్లు మిగులనుఃఖంబునొంది నీతులుచెప్పుచున్న మంథరఁ జూచి రాణియగు కైకేయి దానిమాటలఁ జెవులనిండక రామునిగుణంబులనే కొనియాడ నారంభించెను. ౧౩

రాముఁడు ధర్మజ్ఞుఁడు. గురువులచే నింద్రియనిగ్రహము గలుగునట్లు శిక్షింపఁబడినవాఁడు. తన కితరులు కొంచె ముపకారముచేసినను దాని నెచ్చుగాఁ దలంచువాఁడు. దబ్బఱల నెంతమాత్ర మూహఁడు. పరిశుద్ధుఁడు. సుతీయు దశరథమహారాజునకు జ్యేష్ఠసుమారుఁడు కావున నతఁడే యీవరాజ్యంబునకుఁ దగినవాఁడు. ౧౪

మంథరా! దీర్ఘాయుఁ డగురాముఁడు తమ్ములను భృత్యులను దండ్రిఁ బోలె శ్రద్ధతోఁ గాపాడును. అట్టిరామునకుఁ బట్టాభిషేకమగునని విన్నం చున సంతోషంబుగలుగక నీకెట్లు దుఃఖంబుగలిగినది? ౧౫

రాముఁడు నూఱేండ్లు రాజ్యముఁ బాలించినవెనుక బురుషశ్రేష్ఠుఁడగు భరతుఁడును బితృపైతామహం బగురాజ్యంబు నొందఁగలఁడు. ఇది నిశ్చయము. ౧౬

సా త్వ మభ్యుదయే ప్రాప్తే వర్తమానే చ మన్థరే,
భవిష్యతిచ కల్యాణే కిమర్థం పరితప్యసే. ౧౮

యథా మే భరతో మాన్య స్తథా భూయోఽపి రాఘవః,
కౌసల్యాతోఽతిరిక్తం చ సోఽను శుశ్రూషతే హి మామ్.

రాజ్యం యదిహి రామస్య భరత స్యాపి తత్తదా,
మన్యతే హి యథాత్మానం తథా భ్రాతౄంశ్చ రాఘవః. ౧౯

కైకేయీ వచనం శ్రుత్వా మన్థరా భృశ దుఃఖితా,
దీర్ఘ ముష్ణం వినిశ్వస్య కైకేయీ మిద మబ్రవీత్. ౨౦

అనర్థదర్శినీ మార్యా న్నాత్మాన మవబుధ్యసే,
శోకవ్యసనవి స్తీర్ణే నుజ్జిస్తీ దుఃఖసాగరే. ౨౧

భవితా రాఘవో రాజా రాఘవస్య చ యస్సుతః,
రాజవంశా త్తు కైకేయి భరతః పరిహాస్యతే. ౨౨

నహి రాజ్ఞ స్సుతా స్సర్వే రాజ్యే తిష్ఠన్తి భామిని,
స్థాప్యమానేషు సర్వేషు సుమహా నయో భవేత్. ౨౩

మంథరా! ఇప్పుడు రామాభిషేకరూపంబగు మంగళంబు సమీపించి యున్నది. ఇంక భరతాభిషేకరూపమంగళము రాఁగలదు. అట్లు మంగళపరంపరగల్గుచుండ నీవేల దుఃఖించెదవు? ౧౭

రాముఁడు కౌసల్యకుఁ జేయుశుశ్రూషకన్న నెచ్చుగా నాకుశుశ్రూష సేయుచున్నాఁడు కావున నేను భరతునియం దెంత బహుమానం బుంచెవల యునో అంతకన్న నెచ్చుగా రామునిపై నేను బహుమానం బుంచెవల యును. ౧౮

రాముఁడు తన్నెట్లు చూచుకొనునో యట్లే భేదంబులేక తమ్ములనుఁ జూచుకొనువాఁడు కావున రామునకు రాజ్యంబువచ్చునేని యప్పుడు భరతునకును రాజ్యంబువచ్చినట్లే యగుచున్నది. అని కైకేయి మంథరకుఁ జెప్పెను.

మంథర కైకేయిచెప్పినమాటలు విని యినుమడిగా దుఃఖంబునొంది యధికముగా వేఁడినిట్టూర్పులు నిగుడించుచుఁ గైకేయిఁ జూచి యిట్లని చెప్పెను. ౧౯

నీకు మంచిచెడ్డలు తెలియవు. భరతునకు రాజ్యములేకుండుటఁ గల్గు దుఃఖము, చవతికొడుకునకు రాజ్యంబు వచ్చుటఁ గల్గునాపద, చవతికి సేవసేయుట యనెడుగుఃఖము ఇవియన్నియు నీకు సంభవించుటకు సిద్ధములుగా నుండఁగా నీ సజ్ఞానంబున దీనిం దెలిసికొనకుండుటయేగాక నిన్ను నీవే తెలిసికొనలేకున్నావు. ౨౧

కైకేయీ! ఇప్పుడు రాముఁడు రాజగునేని రాముని యనంతరము ఆతనికొడుకైనవాఁడే రాజగును. భరతుఁడుగాని యతనికొడుకులుగాని యింకెప్పటికిని రాజులుగాఁజాలరు. కావున రాజవంశంబున భరతునికేరే యుండదు. ౨౨

కైకేయీ! రాజకొడుకుల కందఱకును రాజ్యంబురాదు. అట్లందఱును రాజ్యంబున రాజులుగాఁ జేయఁబడుదురేని నీతిచెడి రాజ్యంబున కుపద్రవంబుగల్గును. ౨౩

తస్మాజ్జ్యేష్ఠే హి కైకేయి రాజ్యతన్త్రాణి పార్థివాః,
స్థాపయన్త్యనవద్యాఙ్గి గుణవత్సుతరే ష్వపి. ౨౪

అసౌ వంశ్యస్తనిర్భగ్న స్తవ పుత్రో భవిష్యతి,
అనాథస్తు సుఖేభ్యశ్చ రాజవంశాచ్చ వత్సలే. ౨౫

సాఽహంత్వదర్థే సమ్ప్రాప్తా త్వం తు మాం నావబుధ్యసే,
సపత్నివృద్ధా యా మే త్వం ప్రదేయం దాతు మిచ్ఛసి. ౨౬

ధ్రువంతు భరతం రామః ప్రాప్య రాజ్య మకణ్టకమ్,
దేశాన్తరం వా నయితా లోకాన్తర మథాఽపి వా. ౨౭

భాలవీవ హి మాతుల్యం భరతో నాయిత స్త్వయా,
సన్నికర్షాచ్చ సౌహార్దం జాయతే స్థావరే ష్వపి. ౨౮

భరత స్యాప్యనవశ శ్శత్రుఘ్నోఽపి సమం గతః,
లక్ష్మణో హి యథా రామం తథాఽసౌ భరతం గతః. ౨౯

శ్రూయతే హి ద్రుమః కశ్చి చ్ఛేత్తవ్యో వనజీవిభిః,

సుందరములయిన యవయవములుగలకైకేయీ! అట్లు కొడుకులందఱును రాజులౌనుచేని రాజ్యంబున కుపద్రవంబు సంభవించును గావున రాజులందఱును దమకు గుణవంతులగు వేఱుకొడుకులున్నను జ్యేష్ఠునికే రాచకార్యంబుల నప్పగించుచున్నారు. 27

కైకేయీ ! నీవు సాధారణులపైనే దయగలదానవు. నీకొడుకునకు రాఁబోవు నైశ్వర్యంబుం బర్యాలోచించి దయయుంచుము. నీకొడుకునకు అనాథునకుంబోలె నెంతమాత్రమును సుఖంబులేక రాజసంశానుగణనంబులేక దురవస్థకులుగఁబోవుచున్నది. 28

అట్లు నీపై నెనరుంచి నేనునీకు హితంబుగలుగఁజేయుటకై నీయొద్దకువచ్చితిని. చనతి కభ్యుదయంబు గలుగునప్పుడు నాకు బహుమానంబొసంగునంతటి లెలివిలేనిదానవను నీవు మాత్రము నన్నుఁ దెలిసికొనలేదు.

రాముఁడు శత్రువు లెంతమాత్రమునులేని రాజ్యంబునొంది భరతుని దేశాంతరమునకైనను వెడలఁగొట్టును. లేక చంపివేయును. ఇది మాత్రము నిశ్చయము. 29

భరతుఁడు పిన్నవాఁడుగా నుండునప్పుడే నీ వతని మేనమామయింటికిఁ బంపితివి. ఎల్లప్పుడును దగ్గి ఆనుండుటవలన స్నిగ్ధాదులయందును గూడఁ జెలిమి యెచ్చుగాఁ గలుగుచున్నది. అట్లుండ భరతునియందు దశరథునికిఁ బ్రేమగలుగునని చెప్పనేల? అట్టియుపాయంబును నీవ చెఱిపితివి.

భరతునకు విధేయుఁడుగా నుండుశత్రుఘ్నుఁడును భరతునితోఁ గూడఁ బోయినాఁడు. లక్ష్మణుఁడు రాము నాశ్రయించియున్న ట్లతఁడు భరతు నాశ్రయించినవాఁడు కావున వతండున్నను ఇప్పుడు భరతున కనుకూలమయిన ప్రయత్నముసేయును. 30

"ఆపదలోఁ గష్టించినయుపకారిని జీవించువారలు ఒకచెట్టును నాఁకరాఁగా దానిచుట్టునుండు ముండ్లు తీఁగెలు పొదలుమొదలగునవి సహవాసంబునంజేసి దానికిఁ గలిగినభయంబుఁ బోఁగొట్టి దానిరక్షించినవి" అని

సన్నికర్షా దిషీకాభి ర్నోచితః పరమా గ్భయాత్. 30

గోప్తాహి రామం సౌమిత్రి ర్లక్ష్మణం చాపి రాఘవః,
అశ్వినో రివ సౌభ్రాత్రం తయో ర్లోకేషు విశ్రుతమ్. 31

తస్మా న్న లక్ష్మణే రామ ఘి పాపం కించి త్కరిష్యతి,
రామ స్తు భరతే పాపం కుర్యా దితి న సంశయః. 32

తస్మా ద్రాజగృహా దేవ వనం గచ్ఛతు తే సుతః,
ఏత ద్ధి రోచతే మహ్యం భృశం చాపి హితం తవ. 33

ఏవం తే జ్ఞాతిసఘస్య శ్రేయ శ్చై వ భవిష్యతి,
యది చే ద్భరతో ధర్మా త్పితృత్వం రాజ్య మవాప్నుయాత్. 34
న తే సుఖోచితో బాలో రామస్య సహజో రిపుః,
సమృద్ధార్థస్య నష్టార్థో జీవిష్యతి కథం వశే. 35

అభిద్రుత మి వారణ్యే సింహేన గజయూథపమ్,
ప్రచ్ఛాద్య మానం రామేణ భరతం త్రాతు మర్హసి. 36

వినియున్నావుగదా. అట్లు భరతుఁడచ్చటనుండునేని సుఖావాసంబున నతని యందును దశరథునకును ప్రేమకలిగియుండును. 30

లక్ష్మణుఁడు రామునిరక్షించును; అట్లు రాముఁడు లక్ష్మణుని రక్షించును. ఆశ్వినీదేవతల కీర్వురకును గలుగునట్లు వారలకిర్వురకుఁ దోఁబుట్టువులగుటచేఁ గలిగినస్నేహము అధికముగానుండుట లోకమందంతయుఁ బ్రసిద్ధంబైయున్నది. 31

అట్లగుటంజేసి రాముఁడు లక్ష్మణునకేమియుఁ గీడు సేయఁడు; రాముఁడు భరతునకుమాత్రము గీడుసేయును. ఈవిషయంబునంగు సందేహములేదు.

నీకొడుకు భరతుఁడిచ్చటికి వచ్చునేని పట్టాభిషిక్తుఁడగురాముఁడు అతనిఁజంపును కావున భరతుఁడు కేకయరాజగృహంబునుండియె యడవికిఁ బోవునట్లుసేయుము అట్లయినచోఁ బ్రాణహానిగలుగదు ఇది నాకు సరిగాఁ దోఁచుచున్నది అట్లుసేయుదువేని నీకొడుకు బ్రతికియుండునుండును గావున నీకును మేలుగలుగును. 33

భరతుఁడు గర్భంబునఁ బిత్ర్యంబగు రాజ్యంబునకుఁ బట్టాభిషిక్తుఁడగునేని నీబంధువులకును మేలుగలుగును. 34

సుఖం బనుభవింపఁదగిననీకొడుకు భరతుఁడు రామునకుఁ జపతిత్తల్లికొడుకు గావున సహజశత్రువు. అట్లుండఁగా భరతుఁడు రాజ్యంబులేకుండుటవలన నెంతమాత్రము సహాయసంపత్తిలేకుండి పట్టాభిషిక్తుఁడై సర్వాధికారంబులఁ బొల్చుచుండు రాముని వశమునఁజిక్కి యెట్లు జీవింపఁగలఁడు? ఎన్నివిధముల నాలోచించినను రాముఁడు భరతు నెట్లయినఁ జంపివేయునటుట సిద్ధము. 35

అడవియందు సింహముచేఁ దఱుమంబడి చావునకు సిద్ధమైయుండు గజంబునుఁబోలె రామునివశంబునఁ జిక్కి దిక్కులేక చావఁబోవు నీకొడుకు భరతుని రక్షించుకొనుము. 36

సర్వా న్నిధాకృతా పూర్వం త్వయా సౌభాగ్యన త్తయా,
సామమాతా సపత్నీ తే కథం నైరం నయాతయేత్. 32

యదా హి రామః పృథివీ మవాప్స్యతి
ప్రభూతరత్నాకరశైలపత్తనామ్,
తదా గమిష్యస్య సపత్నజం పరాభవం
సపత్నీ దీనా భరతేన భామిని!. 33
యదా హి రామః పృథివీ మవాప్స్యతి
ధ్రువం ప్రణాస్తో భరతో భవిష్యతి,
అతో హి సంచిన్తయ రాజ్య మాత్మజే
పరస్య నైవాద్య వివాసకారణమ్. 34
ఇతి శ్రీమదయోధ్యాకాణ్డేఽష్టమ స్సర్గః. ౮.

న వ మ స్స ర్గః.

ఏవ ముక్తా తు కైకేయీ క్రోధేన జ్వలితాననా,
దీర్ఘ ముష్ణం వినిశ్శ్వస్య మన్థరా మిద మబ్రవీత్. ౧

అన్య థాను మితః శీఘ్రం వసం ప్రస్థాపయా మ్యహమ్,
యౌవరాజ్యే చ భరతం శీఘ్ర మే వాభిషేచయే ౨

ఇదం త్విదానీం సంపశ్య కే నోపాయేన మన్థరే!,
భరతస్తు ప్రాప్నుయా ద్రాజ్యం నతు రామ: కథంచన. 3

పూర్వము నీవు పెనిమిటికి నేనందఱికన్నను ప్రియురాలనుగా నున్నానని గర్వించి నీచపతియగు కౌసల్యను నానావిధంబుల నవమానించి యున్నావు. ఇప్పుడు తనకొడుకు రాజుకాఁగానే కౌసల్య యీపగను దీర్చుకొనకుండునా? అసాధ్యము నిన్నుఁ దనకుఁ బనికత్తెనుగాఁ జేసికొని నానావిధములఁ గాతియపెట్టును. 32

కైకేయీ! రాముఁ డెప్పుడు విస్తారముగా మణులగనులుగల పర్వతములతోను బట్టణములతోను గూడినభూమికి రాజగునో అప్పుడే నీకొడుకును నీవును దారిద్ర్యంబునొంది యమంగళశరంబగుటఁజేసి నోటఁజెప్పరాని యవమానము నొందెదరు. 33

రాముఁ డెప్పుడు భూమికి రాజగునో అప్పుడే భరతుఁడు నాశంబు నొందును. కావున నీకొడుకు భరతునకు రాజ్యంబువచ్చునట్లును రామునిఁ బట్టణంబు వెడలఁగొట్టించునట్లును దగినయుక్తుల నిప్పుడే యాలోచించుకొనుము. అని మంథర కైకేయికిఁ జెప్పినది. 34

ఇది యొనిమిదవ సర్గము.

తొమ్మిదవ సర్గము.

కైకేయి మంథరచెప్పినమాట విని కోపంబున నెల్లగానుండుటఁజేసి మండుచున్నట్లు దోఁచుచుండుముఖంబుగలదై అధికముగా వేఁడినిట్టూర్పులు నిగుడించి మంథరఁజూచి యిట్లనిచెప్పెను. 1

నే నీక్షణంబుననే రాము నిచ్చటనుండి యడవికిఁ బోవునట్లు చేసెదను. శీఘ్రముగానే భరతుని యువరాజుదొరతనంబునఁ బట్టాభిషిక్తునిఁగాఁ జేసెదను. 2

మంథరా! యేయుపాయంబున భరతుఁడు రాజ్యంబునొందును. రామునకు రాజ్యంబులేకుండును? దీనినిమాత్ర మిప్పుడు నీవు చక్కఁగా నాలోచింపుము. అని కైకేయి మంథరతోఁ జెప్పెను. 3

ఏవ ముక్తా తయా దేవ్యా మన్థరా పాపదర్శినీ,
రామార్థ ముపహింస న్తీ కై కేయీ మిద మబ్రవీత్. ౪
హ న్తే దానీం ప్రవక్ష్యామి కై కేయి! స్రూయతాం చ మే,
యథా తే భరతో రాజ్యం పుత్రః ప్రాప్న్యతి కేవలమ్. ౫
కిం న స్మరసి కై కేయి! స్మర న్తీ వా నిగూహసే,
య దుచ్యమాన మాత్మార్థం మత్త స్తం శ్రోతు మిచ్ఛసి. ౬

మయోచ్య మాన మ్యది తే శ్రోతుం ఛన్దో విలాసిని!,
స్రూయతా మభిధాస్యామి శ్రు త్వా చాపి విమృశ్యతామ్. ౭

శ్రు త్వై వం వచనం తస్యా మన్థరా యా స్తు కై కయీ,
కించి దుత్థాయ శయనా త్సా న్వ స్తీర్ణా దిద మబ్రవీత్. ౮

కథయ త్వం మ మోపాయం కే నోపాయేన మన్థరే!,
భరతః ప్రాప్నుయా ద్రాజ్యం న తు రామః కథంచన. ౯

ఏవ ముక్తా తయా దేవ్యా మన్థరా పాపదర్శినీ,
రామార్థ ముపహింస న్తీ కుబ్జా వచన మబ్రవీత్. ౧౦

తవ దై వాసురే యుద్ధే సహ రాజర్షి భిపతిః,
అగచ్ఛ త్త్వా ముపాదాయ దేవరాజస్య సాహ్యకృత్. ౧౧
దిశ మాస్థాయ వై దేవి! దక్షిణాం దణ్డకా న్ప్రతి,
వై జయ న్త మితి ఖ్యాతం పురం యత్ర తిమిధ్వజః. ౧౨

పాపములనే చేయఁదలంచునట్టిమంథరరాణియగుకైకేయిచెప్పినమాట వినిరామునిపట్టాభిషేకముఁ జెఱుపుటకై కైకేయింజూచియిట్లని చెప్పెను.

కైకేయీ! సంతోషము. నికొడుకు భరతుఁడు మాత్రము రాజ్యంబు నొందునట్లుపాయము నిప్పుడు చెప్పెదను. నామాట వినుము. ౪

కైకేయీ! నికుఁ బ్రయోజనముగలుగునుపాయమును నేనేచెప్పఁగా వినవలయునని కోరుచున్నావు ఇంగుకేమికారణము? నివాయుపాయమును మఱచితివాయేమి ? లేక జ్ఞప్తియుండినను నేఁజెప్పఁగా వినవలెనని చెప్పక దాఁచియున్నానా? ౬

సౌందర్యశాలినివగు కైకేయీ! నేను జెప్పఁగా నాయుపాయమును వినవలయునని నికుఁ గోరిక్రియుండునేని యిప్పుడే చెప్పెదను వినుము. ఆట్లువిని నేఁజెప్పినది యుక్తమోకాదోచక్కఁగా నాలోచింపుము. అని మంథరు కైకేయితోఁ జెప్పెను. ౭

ఈప్రకారము ఆమంథర చెప్పఁగా నామాటవిని కైకేయి సుఖంబుగానుండునట్లు చక్కఁగాఁ గల్పింపఁబడిన పాన్పునుండి యాదరాతిశయంబునఁ గొంచెములేచి మంథరఁ జూచి యిట్లని చెప్పెను. ౮

మంథరా! ఏమిచేసిన భరతుఁడు రాజ్యమునొందును ? రామునకు రాజ్యము రాకుండును? నీవు నాకాయుపాయముఁ జెప్పుము. అని కైక మంథరతోఁ జెప్పెను. ౯

ఎల్లప్పుడును బాపంబులనే చేయఁదలంచునదియైయుండు నామంథర యిట్లు రాణి యగుకైకేయి చెప్పినమాట విని రామునకుఁ బట్టాభిషేకంబు జరగకుండునట్లు సేయుటకై యాకైకేయింజూచి యిట్లని చెప్పెను. ౧౦

రాణివగు కైకేయీ! పూర్వము దేవాసురయుద్ధమునందు నీపెనిమిటి దశరథుఁడు దేవేంద్రునకు సాహాయ్యముసేయుటకై తనక్రిందిరాజులతోఁ గూడ నిన్నుఁ బిలుచుకొని దక్షిణపుదిక్కునందు దండకారణ్యంబుఁ జేరి యచ్చట తిమిధ్వజుండగు శంబరాసురుని రాజధానియగు వైజయంతంబను పట్టణంబునకుఁ బోయెను. ౧౧-౧౨

స శమ్బర ఇతి ఖ్యాత శ్శతమాయో మహాసురః,
దదా శక్రస్య సఙ్గ్రామం దేవసంఘై రనిర్జితః. ౧౩
తస్మి న్మహతి సఙ్గ్రామే పురుషా న్దనవిక్షతాన్,
రాత్రౌ ప్రసుప్తా ఘ్నన్తి స్మ తరసాఽఽసాద్య రాక్షసాః ౧౪

త త్రాకరో న్మహా దుగ్రం రాజా దశరథ స్తదా,
అసురై శ్చ మహాబాహు శ్శస్త్రై శ్చ శకలీకృతః. ౧౫

అపవాహ్య త్వయా దేవి! సఙ్గ్రామా న్నష్టచేతనః,
తత్రాపి విక్షిప్త శ్శస్త్రైః పతి స్తే రక్షిత స్త్వయా. ౧౬

తుష్టేన తేన దత్తౌ తే ద్వౌ వరౌ శుభదర్శనే!,

స త్వయోక్తః పతి ర్దేవి! య దేచ్ఛేయం తదా వరౌ. ౧౭
గృహ్ణీయా మితి త త్తేన తథే త్యుక్తం మహాత్మనా,

అనభిజ్ఞా హ్యహం దేవి! త్వ యైవ కథితౌ పురా. ౧౮
క థై పాతపతు స్నేహా న్మనసా ధార్యతే మయా,

నూఱువిధంబులగు మాయలుచేయుఁజాలిన శంబరుఁడను నామహాసురుఁడు దేవతల నందఱను జయించి దేవేంద్రునితో యుద్ధముఁజేసెను ౧౩

ఆమ్లహాయిద్ధంబున మధ్యాహ్నకాలమున యుద్ధముఁ జేసి దేవామంతియు నానావిధంబులగు గాయంబులు దగిలి పరుండి నిద్రించుచున్న పురుషులకడకు రాత్రికాలంబునఁ బోయి యసురులు బలంబున వారలఁ జంపిరి ౧౪

అచ్చట నారాత్రికాలమునందు దశరథసహారాజు ఆయసురులతో మహాయుద్ధము చేసి తుదకు వారలచే నానావిధాయుధంబుల దేవామంతయుఁ దునకలగునట్లు కొట్టఁబడెను. ౧౫

రాణివగు కైకేయీ! ఆప్పుడు సారథ్యము సేయుచున్న నీ యిట్లు యుద్ధమున మూర్ఛిలియున్న నీపెనిమిటి దశరథుని యుద్ధభూమి విడిచి యవ్వలకుఁ గొనిపోయి శీతోపచారంబులఁ దనిపి కాపాడితివి. నీవు గొనిపోయి యున్న యారహస్యస్థలంబునకుఁ గూడ నాయసురులువచ్చి దశరథుని నానావిధాయుధంబులఁ బ్రహరింపఁగా నీ వప్పుడు గూడ మఱియొక్కచోటికిఁ గొనిపోయి మఱలఁ గాపాడితివి. ౧౬

మంగళకరములగు కండ్లుగల కైకేయీ! ఆదశరథుఁడు నీకు రెండు మార్లును జేసిన యుపకారంబునకు సాహసంబునకు సంతసించి నీకు రెండు వరంబు లిచ్చెను.

రాణివగు కైకేయీ! "నేను గోరునప్పు డడిగెదను. అప్పుడు నా కీవరంబుల నిమ్ము" అని నీ వప్పుడు దశరథునితోఁ జెప్పితివి. సత్యవాదియగు నాదశరథుఁడును నీవుచెప్పిన ట్లొప్పుకొనెను.

రాణివగు కైకేయీ! నీవే నీవృత్తాంతము జరిగినది చూడలేదు. మున్ను కప్పుడు నీవే నా కీవృత్తాంతమును జెప్పితివి. నీయందు స్నేహంబువలన "ఇది నీకుఁ జాల నుపయోగపడు" నని తలంచి మఱువక మనంబున నుంచుకొనియున్నాను. ౧౭

రామాభిషేకసమ్భారాన్నిగృహ్య వినివర్తయ. ౧౯

తౌ వదా యాచ భర్తారం భరత స్యాభిషేచనమ్,
ప్రవ్రాజనం చ రామస్య త్వం వర్షాణి చతుర్దశ. ౨౦

చతుర్దశ హి వర్షాణి రామే ప్రవ్రాజితే వనమ్,
ప్రజాభావగతస్నేహ స్థిరః పుత్రో భవిష్యతి. ౨౧

క్రోధాగారం ప్రవి శ్యాఽద్య క్రుద్ధే వాశ్వపతే స్సుతే!,
శేష్వాఽనన్తర్హితాయాం త్వం భూమా మలినవాసినీ. ౨౨

మా స్మైనం ప్రత్యుదీక్షేథా మూ ఢైనమభిభాషథాః,
రుదంతీ చాపి తం దృష్ట్వా జగత్యాం శోకలాలసా. ౨౩

దయితా త్వం సదా భర్తు రత్ర మే నా స్తి సంశయః,
త్వత్కృతే చ మహారాజో విశేదపి హుతాశనమ్. ౨౪

న త్వాం క్రోధయితుం శక్తో న క్రుద్ధాం ప్రత్యుదీక్షితుమ్,
తవ ప్రియార్థం రాజా హి ప్రాణా నపి పరిత్యజేత్. ౨౫

న వ్యతిక్రమితుం శక్త స్తవ వాక్యం మహీపతిః,
మందస్వభావే బుద్ధ్యస్వ సౌభాగ్యబల మాత్మనః. ౨౬

నీవు నీపెనిమిటి దశరథుని బలాత్కరించి రాముని బట్టాభిషిక్తుని జేయుటకై యిప్పుడు జరుగుచుండు ప్రయత్నములను నిలుపునట్లు చేయుము. ౧౯

నీ వారెండువరంబులకును భరతునకుఁ బట్టాభిషేకమునేయుటయుఁ బదునాలుగుసంవత్సరంబులు రాము నడవినుండునట్లు నేయుటయుఁ గావలెనని నీపెనిమిటి దశరథుఁ బడుగుము. ౨౦

రాముఁడు పదునాలుగుసంవత్సరంబు లడవిలో నుండునట్లు చేయుదువేని యీకాలంబులో నీకొడుకు భరతునిపైఁ బ్రజలకు దృఢానురాగము కలిగి యీపై రాముఁడు వచ్చి రాజ్యమునకై యింతప్రయత్నము చేసినను ఆతనిప్రయత్నము సాగక భరతునకు రాజ్యము స్థిరముగా నుండును. ౨౧

ఆశ్వపతియగు కేకయరాజుకూఁతు రైనయికేయీ! నీ విప్పుడు కోపము వచ్చినప్పు డుండు గృహంబునకుఁ బోయి కోపము నొందినట్లు మొగికిబట్టలుఁ గట్టుకొని యీ స్తరణములేని నేలపైఁ బరుండియుండుము. ౨౨

దశరథుఁడు నీయొద్దకు వచ్చినప్పుడు నీ వతనిం దలయెత్తిచూడకుము. అతనితోమాటలాడకుము. నేలపైఁ బడి యతనిపాదాంచి యతిగుఃఖంబున నేడ్చుచుండుము ౨౩

నీపెనిమిటియగు దశరథునకు నీమీఁద నెప్పుడును ప్రీతి యెచ్చుగాఁ గలదు. ఈవిషయమునందు నాకు సందేహము లేదు. నీవు కోరుగువేని యతఁడు నిప్పులోఁగూడ గుముకును. ౨౪

దశరథమహారాజు నీకుఁ గోపముగలుగునట్లుఁ జేయ భయపడును. నీవు కోపించియున్నప్పుడు నిన్నుఁ దలయెత్తిచూడఁజాలఁడు. నీవు కోరుచువేని నీకు సంతోషముగలుగుటకై ప్రాణంబులనుఁగూడ విడుచును. ౨౫

భూమికిఁ బ్రభువయినదశరథుఁడు నీమాటనతిక్రమింపఁజాలఁడు నీవు తెలివిలేనిదానవు. ఇప్పుడు నీసౌందర్యబలం బెంతటిదో తెలిసికొనుము.

మణిముక్తం సువర్ణాని రత్నాని వివిధాని చ,
దదా స్వదశరథో రాజా మాస్మ తేషు మనః కృథాః. 28
యా తౌ దైవాసురే యుద్ధే సరా దశరథోఽవదాత్,
తౌ స్మారయ మహాభాగే! సోఽర్థోమా త్వా మతిక్రమేత్. 29

యదా తు తే నం దదా స్సత్యం ముత్థాప్య రాఘవః,
వ్యవస్థాప్య మహారాజం త్వ మిమం వృణుయా వరమ్. 27

రామం ప్రవ్రాజయారణ్యే నవవర్షాణి పఞ్చ చ,
భరతః క్రియతాం రాజా పృథివ్యాః పార్థివర్షభః. 30

చతుర్దశ హి వర్షాణి రామే ప్రవ్రాజితే వనమ్,
రూఢశ్చ కృతమూలశ్చ శేషం స్థాస్యతి తే సుతః. 31

రామప్రవ్రాజనంచైవ దేవి! యాచస్వ తం వరమ్,

ఏవం సిధ్యత్తి పుత్రస్య సర్వార్థా స్తవ భామిని!. 32

ఏవం ప్రవ్రాజిత శ్చైవ రామోఽరాఘో భవిష్యతి,
భరత శ్చ మహాతామిత్ర స్తవ రాజా భవిష్యతి. 33

దశరథమహారాజు రత్నములను ముత్తెములను బంగారునాణెములను నీకిచ్చును. నీవు వానియందుమాత్రము కొంచెమైనను మనంబుంచకుము. ౨౭

పూజ్యంబగు నదృష్టముగల కైకేయీ! దేవాసురులు చేయుయుద్ధంబున దశరథుఁడు నీ కేవరంబులనిచ్చెనో నీ వావరంబు లతనికి జ్ఞప్తికిఁబెట్టి నట్లు చేయుము. నీప్రయోజనము చెడకుండునట్లు ప్రయత్నింపుము ౨౮

దశరథుఁ డెప్పుడు తానే నిన్నులేపి కూర్చుండఁబెట్టి వరం బిచ్చెదనని చెప్పినో అప్పుడు అతని సత్యంబున నిలువఁద్రొక్కి యీవరం బడుగుము.

రాముఁడు పదునాలుగు సంవత్సరంబు లూరు విడిచి యరణ్యమున నుండునట్లు చేయుము. భరతుఁడు భూమికి రాజుగా రాజులలో మేటిగా నుండునట్లు చేయుము ఆని యీవరము నడుగుము. ౩౦

రాముఁడు పదునాలుగుసంవత్సరంబులు అడవి నుండునట్లు చేయుదువేని యింతలో నిఖిలుకు భరతుఁడు ప్రజల యనురాగంబు నొంది మూలబలము తనయధీనముగాఁ జేసికొనియుండును. కావున రాముఁడు మఱల వచ్చినను రాజ్య మతనికిఁ దక్కదు. అట్లు మిగతికాలమును నీకొడుకే రాజుగా నుండఁగలఁడు. ౩౧

రాణివగుకైకేయీ! అట్లగుటఁజేసి నీవు భరతాభిషేకముఁ గోరుకొనునప్పుడు దానితోఁగూడ నిడువక రాము నడవికిఁ బంపవలె ననియును దశరథు నడుగుకొనుము.

కైకేయీ! నీ విప్పుడు నేను జెప్పినప్రకారము చేయుదువేని నీకొడుకు భరతునకు నెల్లప్రయోజనంబులును సమకూరును. ౩౨

ఈప్రకారముగా రాముఁడు పదునాలుగుసంవత్సరంబు లడవి నుండిన పిమ్మట బహుకాలము చాలదూరమున నుండుటవలనను భరతుఁడును జనులనందఱఁ జక్కగా సంతోషపఱచుచుండుటవలనను జనులకు రామునిపై ననురాగ మెంతమాత్రము నుండదు. (పత్రాంతరమందు ఈప్రకారముగా రాముఁడు

యేన కాలేన రామశ్చ వనా త్ప్రత్యాగమిష్యతి,
తేన కాలేన పుత్రస్తే కృతమూలో భవిష్యతి. 36
సంగృహీతమనుష్యశ్చ సుహృద్భి స్సార్ధ మాత్మవాన్,

ప్రాప్తకాలం తు మే మన్యే రాజానం వీతసాధ్వసా. 37
రామాభిషేకసంభారా న్నిగృహ్య వినివర్తయ,

అనర్థ మర్థరూపేణ గ్రాహితా సా తథ స్త్రయా. 38
హృష్టా ప్రతీతా కైకేయీ మన్థరా మిద మబ్రవీత్,

సా హి వాక్యేన కుబ్జాయాః కిఞ్చి ద్ధీనార్థం గతా. 39
కైకేయీ విస్మయం ప్రాప్తా పరం పరమదర్శనా,

కుబ్జే! త్వాం నాభిజానామి శ్రేష్ఠాం శ్రేష్ఠాభిధాయినీమ్. 40
పృథివ్యా మసి కుబ్జానా ముత్తమా బుద్ధిశ్చయే,

త్వ మేవ తు మమార్థేషు నిత్యయుక్తా హితైషిణీ. 41

పదునాలుగుసంవత్సరంబు లడవి నుండి యాపిమ్మట నిచ్చటికి వచ్చినప్పటికిని రాజైనభరతుని భయంబున పతిని కెవ్వరును సాహాయ్యము సేయువార లుండరు. కావున నతఁ డేకాకిగానేయుండును.) నీకొడుకు భరతుఁడు శత్రువుల జయించి యెప్పటికిని రాజుగా నుండఁగలఁడు. 33

రాముఁ డిచ్చటికి వచ్చువఁతకు ఈపదునాలుగేండ్లలోపల నీకొడుకు భరతుఁడు బుద్ధిమంతుఁడు కావున జనులఁ దనకు వశ్యులఁగాఁజేసికొని స్నేహితుల సంపాదించి యెంతమాత్రము గదలింపఁగూడనివాఁడై స్థిరుఁడై యుండును. 34

నీవు భయము విడిచి దశరథమహారాజును నిర్బంధించి రామునకుఁ బట్టాభిషేకము సేయుటకై సేయ్యప్రయత్నములు నిలిచిపోవునట్లు చేయుము. దాని కిది సరియయిన కాలమనినాకుఁ దోఁచుచున్నది. అనిమంథర కైకయికిఁ జెప్పినది. 35

కైకేయి తనకే ప్రతికూలముగా నుండుదాని ననుకూలముగాఁ దోఁచునట్లు మంథరచే బోధింపఁబడినదై మోహమున నట్లే తనకుఁ బ్రతికూలములగురామవివాసన భరతాభిషేకములను దన కనుకూలంబులుగాఁ దలంచి సంతోషంబు నొంది మంథరం జూచి యిట్లని చెప్పెను. 36

ఆకైకేయి యథాస్థితిని జక్కఁగానెఱుఁగఁ జాలినదయ్యు నామంథరమాటలకు నాశ్చర్యము నొంది బెదరువలన దారి తప్పిన యాఁడుగుట్టు మువలెఁ బట్ట శక్యము గాకుండినది. 37

గూనిదాన వగుమంథరా! నీవింత చక్కఁగా మాటలుచెప్పుదాన వనియును మేలుబోధింపఁగలదాన వనియును బూజ్యురాలవనియును నే నిదివఱకెఱుంగనైతి. గూనివారలే యితరులకన్నను బుద్ధిగలవారలు. నీవు ఆలోచనయంగు భూమినున్నయాగూనివార లందఱికన్నను సమర్థురాలవు. 38

గూనిదానవగుమంథరా! నీవొకతెవె నానార్యములయంగుఁ జాల నాసక్తిగలదానవు. నాకు మేలుగలుగవలెననికోరుదానవు. నీవులేక నేనుమాత్రమే

నాహం సమవబుద్ధ్యేయం కుబ్జే! రాజ్ఞ శ్చికీర్షితమ్,

స న్తి దుస్సంస్థితాః కుబ్జా వక్రాః పరమదారుణాః. ౪౦
త్వం పద్మమివ వా తేన సన్నతా ప్రియదర్శనా,

ఉర స్తే ఽభినివిష్టం వై యావ త్పశ్యా మ్యహం సుమున్నతమ్. ౪౧
అధస్తా చ్చోదరం శీతం సునాభ మివ లజ్జితమ్,

పరిపూర్ణం చ జఘనం సుపీనౌ చ పయోధరౌ. ౪౨
విమలేన్దుసమం వక్త్ర మహో రాజసి మన్థరే!,

జఘనం తవ నిగ్ధమ్ం రశనా దామశోభితమ్. ౪౩
జఘ్నే భృశ ముపన్య స్తే పాదా చాప్యయతా వుభౌ,

త్వ మాయతాభ్యాం వక్షిభ్యాం మన్థరే! క్షౌమవాసినీ. ౪౪
అగ్రతో మమ గచ్ఛ స్తీ రాజహం సేవ రాజసే,
ఆస న్నాశ్శమ్బరే మాయా స్సహస్ర మసురాధిపే. ౪౫
సర్వా స్త్వయి నివిష్టా స్తా భూయ శ్చాన్యా స్సహస్రశః,

యయినచో నిప్పుడు దశరథమహారాజు రామాభిషేకముఁజేసి నన్నుఁ బెఱుపఁ
దలంచుటను దెలిసికొనలేను. 3౯

లోకంబునందు వికృతంబుగా గూడుకొనిన యవయవములుగలిగి
వంకరలయినవారై చూపరులకు భయంబుఁబుట్టించుచుండు గూనివార లనేకు
లున్నారు. నీవుమాత్ర మట్లుకాదు. నీవు చూపరులకుఁ జాలసంతోషము గలి
గించునట్టిసుందరరూపంబుగలదానవు వాతింబునఁ గమలంబువలె పంగియు
న్నావు. గాలిచే పంగినదయ్యును గమలం బెట్లు సుందరంబుగానేయుండునో
నీవునట్లు సహజసుందరవగుటంజేసి వాతోష్ణైకంబనవంగిన దానవయ్యి
నతిసుందరివిగానే యగపడుచున్నావు. ౪౦

నీమోమ్ము మూఁపు లున్నతములుగా నున్నవని యసూయచేఁ బట్టుగల్గి
మూఁపులవెఱకుఁ బొడపైనది దానిక్రింద సుందరమగు బొడ్డుగలకడుపును
"నామోఁ గూడ నుండుమోమ్ము అంత పొడవుగా నున్నది. నాకంత పొడ
వగుటకాలేదు" అని సిగ్గునొందినదో యనునట్లు సన్నముగా నున్నది. ౪౧

నీజఘనము విశాలమయియున్నది నీస్తనములు బలిసినవిగా నున్నవి.
నీముఖంబు కలంకములేనిచంద్రునకు సాటివచ్చుచున్నది నీవు చూపరుల
కాశ్చర్యంబుగలుగునట్లు ప్రకాశించుచున్నావు. ౪౨

నీజఘనంబు మొలనూలిచే నలంకరింపఁబడి ధ్వనించుచున్నది. నీపి
క్కలు సుందరముగా నున్నవి. నీపాదములు రెండును నిడుపుగా సుంద
రములై యున్నవి. ౪౩

మంథరా! నీవు నిడుపులయిన తొడలుగలిగి తెల్లపట్టుబట్ట గట్టుకొని
నాముందటఁ దిరుగుచు రాజహంసియుఁబోలెఁ జూపట్టుచున్నావు. ౪౪

•

అసురుల కధిపుఁడగు శంబరాసురునియం దేమాయలు వేయిసంఖ్య
గలవియుండినవో ఆమాయ లన్నియును మఱియు నితరమాయలును వేనవే
లుగా నీయందున్నవి. ౪౫

త వేదం స్థగు యుద్దీర్ఘం రథఘోణ మి వాయతమ్. ౪౬
మతయః క్షత్రవిద్యా శ్చ మాయా శ్చా త్ర వసన్తి తే,

అత్ర తే ప్రతిమోక్ష్యామి మాలాం కుబ్జే హిరణ్మయీమ్. ౪౭
అభిషిక్తే చ భరతే రాఘవే చ వనం గతే,
జాత్యేన చ సువర్ణేన సునిష్టప్తేన మక్షికే!. ౪౮
లభ్ధార్థా చ ప్రతీతా చ లేపయిష్యామి తే స్థగు,

ముఖే చ తిలకం చిత్రం జాతరూపమయం శుభమ్. ౪౯
కారయిష్యామి తే కుబ్జే! శుభా న్యాభరణాని చ,

పరిధాయ శుభే వస్త్రే చేవ లేవ చరిష్యసి. ౫౦

చన్ద్రవ మావ్యయమానేన ముఖే నా ప్రతిమాననా,
గమిష్యసి గతిం ముఖ్యాం గర్వయ న్తీ ద్విషజ్జనమ్. ౫౧

త వాపి కుబ్జాః కుబ్జాయా స్సర్వాభరణభూషితాః,
పాదా పరిచరిష్యన్తి యద్దైవ త్వాం సదా మమ. ౫౨

ఇతి ప్రశస్యమానా సా కై కేయీ మిద మబ్రవీత్,
శయానాం శయనే శుభ్రే వేద్యా మగ్నిశిఖా మివ. ౫౩

గతోదకే సేతుబన్ధో న కల్యాణి! విధీయతే,

రథచక్రమునసమీపముననుండు మున్నత్ప్రదేశంబువలె దీర్ఘం బై యుండు నీగూనులో, నీబుద్ధులు నీవు నేర్చియుండురాజనీతులను మాయలను ఏసించుచున్నవి. ౪౬

గూనిదాన వగుమంథరా! భరతునకుఁ బట్టాభిషేకముకాగానే నీగూనునందు బంగారుగొలుసువేసెదను. ౪౭

మంథరా! నేను కార్యసిద్ధినొందినపిమ్మట సంతోషించి మంచిజాతిలో నిదియును చక్కఁగాఁ గరఁగింపఁబడినదగుటచే నుత్తమంబునగు బంగారుతోఁ జేయఁబడినకవచము వేసి నీగూను నలంకరించెదను. ౪౮

గూనిదాన వగుమంథరా! నీముఖంబునకు బంగారుతోఁజేయఁబడినానావిధమణులు పొదుగఁబడియుండుటచే నానావిధనవ్యాంబులుగల సుందరమగుతిలకముఁ జేయించెదను. మఱియు నితరములయిన మంచిసొమ్ములఁ జేయించియిచ్చెదను. ౪౯

నీవు చాల విలువగలయుత్తమంబులగు బట్టలఁ గట్టుకొని దేవతయుఁ బోలె వెలుంగుచుఁ దిరుగుచుండఁగలవు. ౫౦

సరిలేనిముఖంబుగ దాన వగునీవు చంద్రునితోఁ బోటిసేయునంతటి సుందరమయినముఖముతో నాశత్రుస్త్రీలఁ జూచి గర్వంచుచు సుందరముగాఁ దిరుగుచుండఁ గలవు. ౫౧

నీవు నాపాదముల నెల్లప్పుడు సేవించు చుండునట్లు సమస్తములయిన సొమ్ములచే నలంకరింపఁబడినకుబ్జలు నీపాదములకును నానావిధంబుగా సేవసేయఁగలరు. అని కైకేయి మంథరతోఁ జెప్పెను. ౫౨

ఆమంథర కైకేయిచే నీప్రకారముగాఁ గొనియాడఁబడినదై తెల్లగానుండు పాన్పునఁ బరుండి వేదియందున్న యగ్నిజ్వాలయుఁబోలె వెలుఁగుచున్న కైకేయింజూచి యిట్లని చెప్పెను. ౫౩

మంగళకరి వగు కైకేయీ! నీశ్లాంతయుఁ బాతిపోయినపిమ్మట గట్టుకట్టి నేమిప్రయోజనము? ఆట్లు రామాభిషేకం బయినపిమ్మట నీవు వరంబుఁగోరిన

ఉత్తిష్ఠ కురు కల్యాణి! రాజాన మనుదర్శయ. ౫౪

తథా ప్రోత్సాహితా దేవీ గత్వా మన్థరయా సహ,
క్రోధాగారం విశాలాక్షీ సౌభాగ్యమదగర్వితా. ౫౫
అనేకశతసాహస్రం ముక్తాహారం వరాంగనా,
అముచ్య వరార్హాణి శుభా న్యాభరణాని చ. ౫౬
తతో హేమోపమా తత్ర కుబ్జా వాక్యవశంగతా,
సంవిశ్య భూమా కై కేయీ మన్థరా మిద మబ్రవీత్. ౫౭

ఇహ వా నూం మృతాం కుబ్జే! నృపా యావేదయిష్యసి,

వనం తు రాఘవే ప్రాప్తే భరతః ప్రాప్స్యతి క్షితిమ్. ౫౮

న సువర్ణేన మే హ్యర్థో న రత్నై ర్న చ భూషణైః,
ఏష మే జీవిత స్యాస్తో రామో యది యభిషిచ్యతే. ౫౯

అథో పున స్తాం సుహృదీం మహీక్షితో
వచోఽని రత్యర్థమహోపరాక్రమైః,
ఉవాచ కుబ్జా భరతస్య మాతరం
హితం వచో రామ ముపేత్య చాహితమ్. ౬౦

యుఁ బ్రయోజనములేదు. కావున నిప్పు డీయుపయోగములేనిమాటలఁ బ్రొద్దుపుచ్చవలదు. లెమ్ము. నేఁ జెప్పినట్లు నేయుము కోపగృహంబు నొంది రాజువచ్చుట కెదురుచూచు చుండుము. ౫౪

విశాలంబులగు నేత్రంబులుగలిగి సౌందర్యమదంబున గర్వించి యుత్తమస్త్రీయయియుండు రాణియగుకైకేయి ఆట్లు మంథరచేఁ బురికొల్పఁబడినదై గూనిదగు మంథరమాటకు లోఁబడి మంథరతోఁగూడ నాకోపగృహంబునకుఁబోయి పెక్కులక్షలు వెలగలముక్తాహారమును మంగళకరంబులును త్తమంబులు నైన యితరభూషణంబులను దీసివేసి రత్నఖచితభూషణంబులు లేకుండుటఁజేసి యచ్చపుబంగారువలె వెలుఁగుచుండుమేనుగల దై యచ్చట నేలపైఁ బరుండి మంథరంజూచి యిట్లని చెప్పెను. ౫౫

గూనిదాన వగుమంథరా! ఒకవేళ దశరథుఁడు నాకు వరంబుల నొసంగకపోవునేని యిచ్చటనే నేను ప్రాణంబులు విడుతునుకాని కార్యసిద్ధినొందక జీవింపను. అప్పుడు ''నకైకేయి కోపగృహంబునం జచ్చినది'' అని నీవు దశరథునకుఁ జెప్పఁగలవు. (లేక నాతండ్రియగు కైకయరాజునకుం జెప్పఁగలవు.

ఆట్లు గాదేని రాముఁ డడవికిఁ బోగా భరతుఁడు భూమికి రాజు కావలయును ఈవెంటిలో నొకటి యేదైనను జరుగుట నిశ్చయము. ౫౬

దశరథుఁడు నాకు బంగార మొసంగినను బ్రయోజనములేదు. మణులనిచ్చినను నుపయోగంబులేదు సొమ్ములనిచ్చినను నేనొప్పను. రామునకు మాత్రము పట్టాభిషేకముజరుగునేని నేనుప్రాణంబులవిడుతును. ఇదినిశ్చయము. ౫౭

అంత నతిక్రూరంబులగుమాటలం జెప్పుగూనిదగు నామంథర దశరథుని యుత్తమభార్యయు భరతునితల్లియు నగు నాకైకకంజూచి యీకైకకు మేలును రామునకుఁ గీడును గలుగుటకై ఇట్లని చెప్పెను. ౫౦

ప్రపద్యస్వ హే రాజ్య మిదం హి రాఘవో
యది ధ్రువం త్వం ససుతా చ తప్స్యసే,
అతో హి కల్యాణి! యథస్వ తత్తథా
యథా సుత స్తే భరతో ఽభిషిచ్యతే. ౯౦

తథా ఽతివిద్ధా మహిషీ తు కుబ్జయా
సమాహితా వాగిషుభి స్సునిస్సితాః,
నిధాయ హస్తౌ హృదయే ఽతివిస్మితా
శశంస కుబ్జాం ప్రతిపూజ్య పునరపి సునః. ౯౧

యమస్య వా మాం విషయం గతా మితో
నిశామ్య కుబ్జే! ప్రతివేదయిష్యసి,
వనం గతే వా సుచిరాయ రాఘవే
సమృద్ధకామో భరతో భవిష్యతి. ౯౨

అహం హి నైవా స్తరణాని నస్రజో
న చన్దనం నాఞ్జనపానభోజనమ్,
న కించి దిచ్ఛామి న చేహ జీవితమ్
న చే దితో గచ్ఛతి రాఘవో వనమ్. ౯౩
అథైత దుక్త్వా వచనం సుదారుణం
నిధాయ సర్వాభరణాని భామినీ,
అసంవృతా మా స్తరణేన మేదినీం
తదా ఽధిశిశ్యే పతితేవ కిన్నరీ. ౯౪
ఉదీర్ణసంరమ్భతమోవృతాననా
తథా ఽవముక్తో త్తమమాల్యభూషణా,

కల్యాణివగుకైకేయీ! రాముఁ డీరాజ్యము నొందునేని నీకొడుకు భరతుఁడును నీవును గుఃఖించెదరు. ఇది నిశ్చయము. కావున రామునకుఁ బట్టాభిషేకముగాక నీకొడుకు భరతునకుఁ బట్టాభిషేకం బగునట్లు ప్రయత్నింపుము. ౭౧

ఆట్లు బాణంబులుఁ బోలెఁ గ్రూరంబులయిన మాటిమాటికి మంథర చెప్పినమాటలకు లోఁబడి కైకేయి మిగుల గుఃఖించి రామునకుఁ బట్టాభిషేకము నేయుంబూనిన దశరథునిపైఁ గోపంబుఁ బూని "నాకు బహుప్రియుని నలె నుండి దశరథుఁ డిట్లు నన్నుఁ జెఱుపఁ దలంచెనుగదా!" యని యాశ్చర్యంబు నొంది ఆలోస్మునం జేతు లిడికొని మంథరం జూచి యిట్లని చెప్పెను. ౭౨

నూనిదానవసు మంథరా! నే నీకోపగృహంబునుండియె మృతినొందఁగా నీవు దానింజూచి దశరథునకుఁ దెలుపుటయుయినను గాఁగలుగు లేక రాముఁడు బహుకాలం బడవిలోనుండఁగా భరతుఁడు శాశ్వతంబుగా రాజ్యసుఖంబులు పొంది పూర్ణకాముఁడుగా నైనను గాఁగలఁడు. ఈ రెంటిలో నొక్కటి యేదైనను జగుల సిద్ధము. వేఱొకలేదు. ౭౩

రాముఁ డిచ్చటనుండి యడవికిఁబోఁడేని నేను బఱపులపైఁ బరుండను. పుష్పమాలికల ధరింపను. చందనముఁ బూసికొనను. అభ్యంజనముఁజేసికొనను. త్రాగను భోజనంబుఁజేయను. నాకేదియుఁ నక్కఱలేదు. ప్రాణములను గూడ విడిచెదను అని కైకేయి మంథరతోఁ జెప్పెను. ౭౪

కైకేయి, యిట్లు భయంకరంబుగా మంథరయెదుటఁ బ్రతిజ్ఞఁజేసి యంత తనసొమ్ము లన్నియు నేలపైఁ దీసివేసి యాస్తరణములేని భూమిపైఁ బుణ్యంబు తఱిగినపిమ్మట నాకాశంబునుండి నేలపైఁబడుకిన్నరియుఁ బోలెఁ బరుండెను. ౭౫

అప్పుడు అతిశయించినకోపం బనెడుచీఁకటిచేఁ గప్పఁబడినముఖం బనుచంద్రుఁడు గలిగి పుష్పమాలికలు సొమ్ములు ననునత్త్రంబులఁ దీసివేసి

నరేన్ద్రపత్నీ విమనా బభూవ సా
తమోవృతా ద్యౌరివ మగ్నతారకా. ౬౬

ఇతి శ్రీయదయోధ్యాకాణ్డే నవమ స్సర్గః ౯.

దశమ స్సర్గః.

విదర్శితా యథా దేవీ కుబ్జయా పాపయా భృశమ్,
తథా శేతే స్మ సా భూమౌ దిగ్ధవిద్ధేవ కిన్నరీ. ౧

నిశ్చిత్య మనసా కృత్యం సా సమ్యగితి భామినీ,
మన్థరాయై శనై స్సర్వ మాచచక్షే విచక్షణా. ౨

సా దీనా నిశ్చయం కృత్వా మన్థరావాక్యమోహితా,
నాగకన్యేవ నిశ్వస్య దీర్ఘ ముష్ణం చ భామినీ. ౩
ముహూర్తం చిన్తయామాస మార్గ మాత్మసుఖావహమ్,
సా సుహృచ్చార్థకామా చ తం నిశమ్య సునిశ్చయమ్. ౪
బభూవ పరమప్రీతా సిద్ధిం ప్రాప్యేవ మన్థరా,

అథ సా రుషితా దేవీ సమ్యక్కృత్వా వినిశ్చయమ్. ౫
సంవివేశ శుభా భూమౌ నివేశ్య భృకుటీం ముఖే,
తత శ్చిత్రాణి మాల్యాని దివ్యా న్యాభరణాని చ. ౬
అపవిద్ధాని కైకేయ్యా తాని భూమిం ప్రపేదిరే,

తయా తా న్యపవిద్ధాని మాల్యా న్యాభరణానిచ. ౭
అశోభయ న్త వసుధాం నక్షత్రాణి యథా నభః,

యున్నయాకైకేయి యట్లు నక్షత్రంబు లన్నియు నస్తమింపఁగాఁ జీఁక టిచే వ్యాపింపఁబడియుండు నాకాశంబుఁబోలెఁ జూపట్టుచుండెను. ఆఆ

ఇది తొమ్మిదవ సర్గము.

పదియవసర్గము.

రాణియైన కైకేయి పాపిష్ఠురాలగుమంథరచేసిన కుత్సితబోధనకులోఁ బడి కిన్నరివిషము పూనినబాణముచేఁ గొట్టఁబడి నేలఁ బడినట్లు నేలపైఁ బరుండెను. ౧

పండితురాలగు నాకైకేయి తనమనంబునఁ జేయవలసినకార్యంబును జక్కఁగా నాలోచించి నిశ్చయించి మంథరనుజూచి మెల్లగా "నీవుచెప్పిన దంతయుఁ జక్కఁగానున్నది" అని చెప్పినది. ౨

ఆకైకేయి యట్లు దుఃఖితురాలై మంథరమాటకు లోఁబడి నిశ్చయించి నాగకన్యయుఁబోలె నధికముగా వేఁడి నిట్టూర్పులు నిగుడించి మఱలఁ దనకు సుఖంబు గలిగించుదానిని గుఱించి యాలోచించెను. ౩

కైకేయికి స్నేహితురాలును గైకేయికార్యమం దాసక్తురాలునగు నామంథర కైకేయిచెప్పిన నిశ్చయప్రకారంబు విని కార్యసిద్ధినొందినప్పుడు పొందఁదగిన సంతోషమంతటి సంతోషమును బొందెను. ౪

అంత నాకైక కోపంబునొందియాప్రకారముగా దృఢమైననిశ్చయం బుఁజేసి ముఖంబున బొమముడిధరించి నేలపైఁ బరుండెను ౫

అంత నాకైకేయి తీసివేసిన నానావర్ణంబులగు పుష్పమాలికలును శ్రేష్ఠంబులగు నాభరణంబులును గోపంబుచే దాఁచిపెట్టనందున నేలపైఁ బడియుండినవి. ౬

ఆకైకేయి నేలఁదీసివేసిన పుష్పమాలికలును సొమ్ములును నక్షత్రంబు లాకాశంబును ప్రకాశింపఁజేయునట్లు నేలను ప్రకాశింపఁజేయుచుండినవి.

కోశాగారే నిపతితా సా బభౌ మలినామ్బరా. ౯
ఏకవేణీధరా దీనా భర్తృచిన్తాపరాయణా,

ఆర్ద్రాయాస్తు చ సుస్నాతో రాఘవస్యాభిషేచనమ్. ౧౦
ఉపస్థానమనుష్ఠాప్య ప్రవివేశ నివేశనమ్,

అథ రామాభిషేకార్థీ సుప్రసిద్ధ ఇతి ద్విజ్ఞవాన్. ౧౧
ప్రియాస్థాం ప్రియసంఖ్యాతాం వివేశాథ స్వలఙ్కృతామ్,

సా కైకేయ్యాస్తు గృహం శ్రేష్ఠం ప్రవివేశ మహాయశాః. ౧౨
పాణ్డురాభ్రమివాకాశం పూర్ణచన్ద్రం నిశాకరః,

తుషారబహ్వాసంపృక్తం క్రౌఞ్చహంసరుతాయుతమ్. ౧౩
వాదిత్రనినసంపృక్తం మృదఙ్గాపణవాయుతమ్,
లతాగృహైశ్చిత్రగృహైశ్చన్దనకాలోకశోభితైః. ౧౪
దాన్తరాజతసౌవర్ణైస్సంవృతం పరమాసనైః,
నిష్కపుష్పఫలైర్వృక్షైర్నానాపీభిశ్చోపశోభితమ్. ౧౫
దాన్తరాజతసౌవర్ణైస్సంవృతం పరమాసనైః,
వివిధైశ్చన్నపానైశ్చ భక్ష్యైశ్చ వివిధైరపి. ౧౬
ఉపపన్నం మహార్హైశ్చ భూషితైస్త్రిదివోపమమ్,
తత్ప్రవిశ్య మహారాజస్సమన్తఃపురమృద్ధిమత్. ౧౭
న దదర్శ ప్రియాం రాజా కైకేయీం శయనోత్తమే,

తల్లి చక్కఁగా గున్నకొనక పెండ్లు లంతయు నొక్కటిగాఁగట్టి ముడివేసికొని మొతికిబట్టలఁ గట్టుకొని కోమ్ములుగాంబునఁ బడియున్న యా పైకయి మృతినొందియుండు కిన్నరస్త్రీలఁ బ్రకాశించుచుండెనది. ఆంత దశరథమహారాజు రామునందుఁ బట్టాభిషేకము సేయునట్లు లాజ్ఞాపించు సచివుల సమ్మతినొంది యంబికయుము ప్రవేశించెను. స్వతంత్రురడగు నాదశరథమహారాజు "భుజ్యతే రామనఁ బట్టాభిషేకము కాఁబోవుచున్నది అని వ్రాయఁబడియున్నది. కావున నిదివఱకు సంతోషవార్తలఁ జెప్పినందుకు మెచ్చి యిచ్చెదఁగాక" అని తలంచి యిట్టి సంతోషవార్తఁ జెప్పినందుకై పైకయికి దానే చెప్పుటకై యంతఃపురంబునకుఁ బోయెను. ౧౦

అధికమయిన క్రోధముచేఁ దశరథరాజు తనకు మరణంబు గలిగెంబోలు నాపైకయిరుండు తెల్లనిమేడ మా డికిఁ బోవుల చెంగ్రుడు తెమ్మనుఁగుట్టి రాహువుతోఁగూడిన లెల్లమబ్బులఁగల యాకాశంబునకు వచ్చినట్లుండెను.

మధుపంబుగాఁ గూయుచుండు చిలుకలు నెమళ్లుఁ గొంచంబులు హంసలు మొదలగుపక్షులుగల్గి పంచిపెట్టినట్లో వాయింపఁబడుచుండు చతుర్విధవాద్యంబులధ్వనులచే వ్యాపింపఁబడి స్త్రీలకును పురుషులకును బొందుగలుగఁజేయుచు నంతఃపురంబునఁ బరిచారికలయియున్న గూనగలస్త్రీలు వామనస్త్రీలు మొదలగువారిలతోఁగూడి రంపెఁగాచెట్లు ఆశోకవృక్షంబులు మొదలగువానిచే నలంకరింపఁబడిన లతాగృహంబులుఁ జిత్రగృహంబులుఁ జుట్టునుఁగలిగి దంతముతోను పెండితోను బంగారముతోను జేయఁబడినతిన్నెలచే నలంకరింపఁబడి మోహదములచే వశాలంబునంగున బూలుఁ బండ్లు మున్నగునవి గలిగియుండుచెట్లును నడబొవులును గలిగి దంతముతోను పెండితోను బంగారముతోను జేయఁబడి శ్రేష్ఠంబులయిన యాసనంబులతో నొప్పుచు నానావిధంబులగు నన్నంబులు మద్యంబులుఁ బలుతెఱంగులైన రుచ్యంబు

స కామబలసంయుక్తో రత్యర్థం మనుజాధిపః. ౧౫
అపశ్యన్దయితాం భార్యాం పప్రచ్ఛ విమసాద చ,

న హి తస్య పురా దేవీ తాం వేలా మత్యవర్తత. ౧౬
న చ రాజా గృహం శూన్యం ప్రవివేశ కదాచన,

తతో గృహగతో రాజా కైకేయీం పర్యపృచ్ఛత. ౧౭
యథాపూర్వ మవిజ్ఞాయ స్వార్థలిప్సు మపణ్డితామ్,

ప్రతిహారీ త్వథోవాచ సంత్రస్తా సుకృతాఞ్జలిః. ౧౮

దేవ దేవీ భృశం క్రుద్ధా క్రోధాగార మభిద్రుతా,

లను భక్ష్యంబులును గల్గి చక్కఁగా సొమ్ములచే నలంకరింపఁ బడియుండు నుత్తమస్త్రీలు గల్గుటఁ జేసి యుప్పరసలతోఁ గూడియుండు స్వర్గంబుతో సాటియగుచు నిట్లు సంపూర్ణంబగు మన్మథోద్దీపనసామగ్రితో నొప్పు చుండు తనయంతఃపురంబుఁ బ్రవేశించి దశరథమహారాజు మన్మథపీడితుఁడై అచ్చట మేలైనపాన్పునందుఁ జూడఁగా నతనికిఁ బ్రియభార్యయగు కైకేయి యగపడదయ్యె. ౧౬

మనుష్యులకుఁ బ్రభుండైన యాదశరథుఁడు అచ్చటనుండు మన్మథోద్దీపనపదార్థములవలన మన్మథోద్రేకంబునొంది శయనంబునందుఁ దన భార్య లేకుండుటఁజూచి రతిలోఁబడి అచ్చటనుండి "కైకేయీ! యెచ్చటనున్నావు" అని యడిగి బదులు పలుకకుండుటఁజేసి, మిక్కిలియు దుఃఖంబు నొందెను. ౧౭

ఇదివఱ కెప్పుడును ఆదశరథునిభార్య యగుకైకేయి ఆతఁడు తనయొద్దకు వచ్చినప్పుడు చక్కఁగా నలంకారముచేసికొని సంతోషముతో నతని యెదురొక్కనికుండినదిలేదు. ఆదశరథుఁడు కైకేయి లేకుండుటఁజేసి శూన్యంబు గానుండు నాగృహం బిదివఱ కెప్పుడును ప్రవేశించినదిలేదు కావున నిప్పుడు విపరీతముగా నుండుటఁజూచిఁగా నతనికి మిగుల దుఃఖంబుగలిగినది.

ఆంత దశరథమహారాజు ఇంటిలోనికిఁబోయి యిప్పుడు కైకేయి స్వప్రయోజనమును గోరునదిగాను రాఁగలదుఃఖము తెలిసికొనలేనిదిగాను ఉన్నసంగతిఁ దెలియనివాఁడు కాఁగా మునుపు కైకేయి లేకున్నప్పుడుగు న్నట్లే అక్కడనున్న ప్రతీహారింజూచి "కైకేయి యెచ్చటనున్నది" అని యడిగెను. ౧౮

అంత ద్వారపాలకురాలు భయంబుతోఁ జేతులుమొగిడ్చికొని దశరథునితో నిట్లనిచెప్పెను. ౧౯

దశరథమహారాజా! రాణియగుకైకేయి మిగులఁ గోపంబుపహించి కోపంబు వచ్చినప్పుడుండు గృహంబునకుఁ బోయియున్నది.

ప్రతీహారా ఽను ప్రస్థాప్య రాజా సరమదుర్మనాః. ౨౧
విమనా ఽథ పున ర్భావో లులితవ్యాకులేన్ద్రియః,

తత్ర తాం సతితాం భూమా శయానా మతథోచితామ్. ౨౨
ప్రత ప్తనయ దుఃఖేన సో ఽపశ్య జ్జగతీపతిః,

సవృద్ధ స్థగుణం భా ర్యం ప్రాణేభ్యో ఽపి గరీయసీమ్. ౨౩
అపాపరి పా ప్తకాల్పాం దసర్న ధర్మణీపతే,
లతామివ వినిష్కృత్తాం సతితాం దేవతా మివ. ౨౪
కిన్నరీ మివ నిర్భ్రాతాం చ్యుతా మప్సరసం యథా,
మాయా మివ పరిభ్రష్టాం హరిణీమివ సంయతామ్. ౨౫
'వామీ మివ పరిభ్రష్టాం' అసి పాతాం.
కరేణు మివ దిగ్ధేన విద్ధాం మృగయునా వనే,

మహాగజ ఇవా ఽత్యన్తం స్నేహా త్పరిమమర్శ తామ్. ౨౬

పరిమృశ్య చ పాణిభ్యా మభిసన్తప్త స్తచేతనః,
కామీ కమలపత్రాక్షీ మువాచ సనితా మిమామ్. ౨౭

నతే ఽహం మథిజానామి క్రోధ మాత్మని సంశ్రితమ్,

కైకేయి యిచ్చట నగపడకుండుట మాత్రముచేతనే మిగుల దుఃఖము నొందియుండు నాదశరథమహారాజు "కైకేయి కోపంబునొంది కోపగృహంబున నున్నది" అని ద్వారపాలకులాలిమాట వినఁగానే చలించి కలంతినొందిన యింద్రియములుగలిగి యింకను అధికముగా దుఃఖంబునొందెను. 17

ఆదశరథమహారాజు ఆకోపగృహంబునకుఁ బోయి యిచ్చట నేల మీఁదఁ బరుండియున్న, యాట్లు నేలమీఁద బరుండఁదగని సుమంత్రశిరోమణియు నాకైకేయిని మహాదుఃఖంబుతోఁ జూచెను. 18

పృథ్వుండును బాపం బెఱుంగనివాఁడునగు నాదశరథుఁడు యౌవన పతియైన పాపంబగు రామునడవికిఁ బంపుటయం దాసగొని ప్రేరింపఁబడిన తీఁగెయుంబోలెఁ బాణ్యంబంతయు నసువిడిచి యొయ్యనపడ్డ నేలంబడిన దేవతఁగని బహుప్రయోగబడిన కిన్నరీవిభుఁడి నాకశరీరుండైన జాతిన యప్సరసగతి నితరుల మోహింపఁజేయుట్లై చేయుఁబడిన మాయురీతి (పా రాంతరోపశ్లేషంగు నేలంబడియుండు నాడుగుబ్బలియొకో) బంధింపఁబడిన లేడిచూడ్కిన నరణ్యంబున వేటకాఁడు విషంబు పూసిన బాణంబుచేఁ గొట్టఁగా నేలంగూలిన యాఁడేనుగువిధంబున భూమింబడియున్న తనభార్య యగుకైకేయిఁ జూచెను. 19

గొప్పదగు పురుషగజంబువచ్చి యరణ్యంబున వేటకానిచే విషము పూసినబాణంబుగం గొట్టఁబడి పడియున్న యాఁడేనుఁగుఁదడవునట్లు ఆదశరథుఁడు కైకేయిని స్నేహంబునఁ దడవెను.

స్వభావంబుననే కామియగుదశరథుఁడు దామరపూఁదేఁకులఁబోలె విశాలంబులును సుందరంబులు నగునేత్రంబులు గలదైయిఁ జూచితనే, యినునుడించిన మన్మథోద్రేకంబునొంది కైకేయిని సుందుచేతులతోనుఁ దడవి "యేమిచెప్పనో" యని భయపడుచు నాకైకేయిం జూచి యిట్లని చెప్పెను. 20

నీకు నాపైఁ గోపముపచ్చటకుఁ దగినకారణమేమియు నాపు జ్ఞప్తికి రాలేదు.

దేవి! కే నాభిశప్తాఽసి కేన వాఽసి విమానితా. 27

య దిదం మమ దుర్గిఖాయ శేషే కల్యాణి! పాంసుషు,

భూమా శేషే కిమర్థం త్వ మయి కల్యాణి జీవతి. 28
భూతోపహతచిత్తేవ మమ చి త్తప్రమూథినీ,

స న్తి మే కుశలా వైద్యా స్త్వభితుష్టాశ్చ సర్వశః. 30
సుఖితాం త్వాం కరిష్య న్తి వ్యాధి మాచక్ష్వ భామిని,

కస్య వా తే ప్రియం కార్యం కేనవా విప్రియం కృతమ్. 31
కర్మ ప్రియం లభతా మద్య కో వా సుమహా దప్రియమ్,

మారోదీ ర్మాచకార్షీ స్త్వం దేవి! సంపరిశోషణమ్. 32

అవధ్యో వధ్యతాం కోవా కోవా వధ్యో విముచ్యతామ్,
దరిద్రశ్చ కో భవ తాఢ్యో ద్రవ్యవా న్వాఽప్యకించనః. 33

రాణివగు కైకేయీ! నీ స్నేహ్యుడైనట్టి దిట్టినారాయేమి? లేక యెప్పుడైన నవమానించినారా యేమి? నాకు జరిగినదంతయు సవిస్తరముగా జెప్పుము. 27

నీవు నాకన్నిమంగళంబులఁ గలిగించుదానవు, మంగళస్వరూపిణివి, నీ వీనేలపై మట్టియందుఁ బరుండియుండుటఁ జూడఁగా నాకుమిగుల దుఃఖం బగుచున్నది.

నీ కెంతేమాత్ర మపకారము రానట్లు చూచుచు మంగళంబుఁ గలిగించునట్టి నేనుండఁగా నీవిట్లు నామనసునకు దుఃఖంబుగలుగునట్లు పిశాచము పట్టినదివలె నేలం బరుండియున్నా వేమి? 28

కైకేయీ! నీ కైన వ్యాధియున్నట్లైన దానిం జెప్పుము. నాయొద్దనుండు వైద్యులు ఎట్టివ్యాధినైనఁ బోఁగొట్టఁ జాలుదురు; నావలన నానావిధసత్కారంబులఁ బొందినవారు కావున నాయందుఁ జాల నెనరుగల్గియున్నవారు; నీవ్యాధిని బోఁగొట్టి నీకు సుఖంబుగలుగునట్లు సేయుదురు. 30

నీ కెవ్వఁడు సంతోషంబుచేసెను? నీ కెవ్వఁడు దుఃఖంబుగలిగించెను? ఇప్పుడు నీ వెవ్వనికి సంతోషముసేయవలెనని కోరుచున్నావు? ఎవ్వనికిఁజాలదుఃఖముగలుగఁజేయవలెనని కోరుచున్నావు? వారలపేర్లం జెప్పుము. ఇప్పుడే నీయిష్టప్రకారము వారల నట్లు గావించెదను.

కైకేయీ! నీవు నాదురాణివి; నీవి ట్లేడ్వవలదు; దేహంబును గృశింపనట్లు చేసికొనవలదు; నీయిష్టమును జెప్పుము; నేను దప్పక దాని నెఱవేర్చెదను. 31

నీ కిప్పు డెవ్వఁడు చావవలయు ననియున్నది? వానిం బేరొక్కనుము; వాఁడు చంపఁదగినవాఁడైనను వాని నీక్షణంబే చంపించెదను; నీకెవ్వని నిప్పుడు కాపాడవలయునని యున్నది? వానిం జెప్పుము; వాఁడు చంపవలసిన వాఁడైనను వాని విడిచి పుచ్చెదను. దరిద్రుఁడుగా నుండువాఁ డెవ్వఁడైన భాగ్యవంతుఁడుగావలయునని నీకుఁ దలంపున్నయెడ వానిం బెల్పుము; వాని

అహంచైవ మదీ యశ్చ సర్వో భవ వశానుగాః,
న తే కించి దభిప్రాయం వ్యాహన్తు మహ మిచ్ఛామి. 3౪
ఆత్మనో జీవి తే నాపి బ్రూహి య స్మ్యస మేచ్ఛసి,

బలా న్మాత్మని జానన్తీ స మాం శఙ్కా మ్మర్షసి. 3౫
కరిష్యామి తవ ప్రీతిం సుకృతే నాపి తే శపె,

యావ దార్యో నివర్తతే చక్రం తావ మే నివర్తతామ్. 3౬
ప్రాచీనా స్సిన్ధుసౌవీరా సౌరాష్ట్రా దక్షిణాపథాః,
వఙ్గాఙ్గమగధా మత్స్యా స్సమృద్ధా కాశికోసలాః. 3౭

తత్ర జాతం బహు ద్రవ్యం ధనధాన్య మజావికమ్,
తతో వృణీష్వ కైకేయి య ద్యత్ర్తం మనసేచ్ఛసి. 3౮

కి మాయా సేన తే భరు! ఉత్తిష్ఠో త్తిష్ఠ శోభనే,

తత్సత్యం మే బ్రూహి కైకేయి! యత స్తే భయ మాగతమ్.
తత్తే వ్యపనయిష్యామి నీహార మివ రశ్మివాన్,

ధనవంతునిఁగాఁజేసెదను;భాగ్యవంతుఁడైనవాఁడేని దరిద్రుఁడుగాఁబలయుననినీవుఁగోరుసెడ వానిచేరుసెప్పుము. వాని ధనమంతయుఁ గొల్లఁబెట్టించి వాని దరిద్రుని గావించెదను 33

నేనును నావారును మేమందఱమును నీవు చెప్పినట్లు వినువారమై; నీకుఁగల కోరికెను జెఱుపఁబడు నాకెంతమాత్రము ఇష్టములేదు. 34

నీవు నాప్రాణనాథుండవఁగాఁదగినకార్యమును గోరినను దానిం జెప్పుము ; నాప్రాణములఁ బోఁగొట్టుకొని యైనను నీకోరికి నీడఁ జెఱ్చెదను.

నీయందు నాప్రేమ గలుఁగుటఁగాన్నఁదని నీమచలియును కాపున నీవు నాయందు సందేహం బుంచుట సరికాదు. 35

నేను దప్పక నీకోర్కి కెంతమాత్రము సంకోచంబుచేసెదను, నీవు సందేహింపవలదు.ప్రాణంబుపై నొట్టుపట్టెదను

సూర్యునికాంతి యెంతెసుఱుగున్నదో యాభరతుమంతయు నాది 36

అందు దూర్వుదేశము సింధుదేశము సౌవీరదేశము సౌరాష్ట్రదేశము దాక్షిణాత్యదేశములు సంగదేశము పుండ్రదేశము మగధదేశము మత్స్యదేశము గోసలదేశము మొదలగుదేశములన్నియు నన్నిటను నిండియున్నవి 37

ఆదేశములందు ధనము ధాన్యము సాలుచులు మొదలగు సమస్తద్రవ్యంబులను గలుగుచున్నవి.

కైకేయీ! ఆద్రవ్యములందు నీ కేదిగావలయునో వానినన్నిటి నడుగుము; ఇచ్చెదను. 38

కైకేయీ! నీకుఁ జాలదియనుకొను స్వభావంబున్నది;ఇట్లు నేలఁబరుండి శ్రమపడుటఁబలదన నేమిరాదు బయోజనంబులేక నీవు మంగళసూత్రవిహీనవి. ఇట్లు నేలం బరుండి యుండఁదగదు లెమ్ము లెమ్ము

కైకేయీ! నీకిష్టుండు దేనివలన భయంబుగల్గినదో దాని నాకుం జెప్పుము; సూర్యుఁడు సంధ్యను బోఁగొట్టునట్లు దాని నేఁ బోఁగొట్టెదను. అని దశరథుఁడు కైకేయితోఁ జెప్పెను. 39

తథోక్తా సా సమాశ్వస్తా వక్తుకామా త దప్రియమ్. ౪౦
పరిపీడయితుం భూయో భర్తార ముపచక్రమే.

ఇతి శ్రీమదయోధ్యాకాణ్డే, దశమ స్సర్గఃం. ౧౦.

ఏ కా ద శ స్స ర్గఃం.

తం మన్థరకరై ర్విద్ధం కామవేగవశానుగమ్,
ఉవాచ పృథివీపాలం కై కేయీ దారుణం వచఃం. ౧

నాస్మి విప్రకృతా దేవ! కేనచి న్నావమానితా,
అభిప్రాయస్తు మే కశ్చి త్త మిచ్ఛామి త్వయా కృతమ్. ౨
ప్రతిజ్ఞాం ప్రతిజానీష్వ యది త్వం కర్తు మిచ్ఛసి,

అథ త దాహ్యహరిష్యామి య దస్యప్రార్థితం మయా. ౩

తా మువాచ మహా తేజాఃగ కై కేయీ మీష దుత్స్మితఃం,
కామీ హ స్తేన సంగృహ్య మూర్ధజేషు శుచిస్మి తామ్. ౪

అవలిప్తే! న జానాసి త్వ త్తఃగ ప్రియతమా మమ,
మనుజో మనుజవ్యాఘ్రో రామా దన్యో న విద్యతే. ౫

కైకేయి దశరథునిచే నట్లు లాశ్వాసింపఁబడి అప్రియంబగురాముని వనమునకుఁ బంపు మనువార్తం జెప్పఁ దలఁచి శపథములుసేయించి యింకను దశరథుని దుఃఖపఱుప నారంభించెను. ౪౦

ఇది పదియవసర్గము.

పదునొకండవ సర్గము.

మన్మథబాణంబులఁ గొట్టఁబడి మన్మథాధీనుఁడైయుండు నాదశరథము హారాజుఁజూచి కైకేయి రామునివనమునకుఁ బంపుటకై ప్రతిజ్ఞచేయించుట కుఁగాఁ జెప్పఁబడునది గావున నతిభయంకరంబయిన మాటఁజెప్పెను. ౧

పెనిమిటి వగుదశరథుఁడా! నాకేరోగమునులేదు నన్నెవ్వఁడు నవమానింపలేదు. నాకొకకోర్కి....యున్నది. దాని నీవు నెఱవేఱుపవలయును. ౨

నీవు దాని నెఱవేర్పఁ గోరుదువేని "నేను నీకోరికను నెఱవేర్చెదను" అని దృఢముగాశపథముసేయుము.

నీవట్లు ప్రతిజ్ఞచేసినపిమ్మట నేను గోరినదానిం జెప్పెదను. అని కైకేయి దశరథునితోఁ జెప్పెను. 3

మహాతేజుఁడును గాముకుఁడు వగుదశరథుఁడు "తనకోరిక నెఱవేర్చుటకే యీకైక తనయందు బహుప్రేమగలనన్ను శపథముసేయు మనుచున్నది" అని చిఱునగవునొంది తెల్లగా సుందరంబుగానుండు చిఱునగవుగల యాకైకను దనకభిముఖయగుటకై తలవెండ్రుకలయందుఁ జేతఁబట్టుకొని యిట్లనిచెప్పెను. ౪

"నాకు స్త్రీలలో నీకన్నఁ బ్రియురాలయినది మఱియొవ్వతెయులేదు; పురుషులలోఁ బురుషశ్రేష్ఠుఁడగు రామునికన్నఁ బ్రియుఁడగు పురుషుండు మఱియొవ్వఁడునులేఁడు." అని మూఢురాలవు కావున నీకుఁ దెలియలేదు. ౫

[illegible] నాజయ్యేన ముఖ్యేన రాఘు[illegible] మహాత్మనా,
శపే [illegible] జీవనార్థాం బ్రూహి యన్మన సేచ్ఛసి ౬

యం ముహూర్త ముశన్యం స్థాన జీనేయు సుహాం ధ్రువమ్,
[illegible]న రామిణ క్తకేయి! శపే [illegible] వచన క్రియామ్. ౭
ఆశ్మనా హాత్మజై శ్చానేన్ స్వయం సునుజస్వభమ్,
[illegible]న రామిణ క్తకేయి శపే తే వచన క్రియామ్. ౮

భద్రే! హృదయ సా వేక్ష దనుమృ శోక్షద్ధరస్వ మే,

ఏత త్సనిష్ఠ్య క్తకేయి! బ్రూహి యత్సాధు మన్యసే. ౯

బల మాత్మని జాన స్త్రీన మాం శఙ్కితు మర్హసి,

కరిష్యామి తవ ప్రీతం సుకృతే నాపి తే శపే. ౧౦

సా తదర్థమనా దేవీ న మభిప్రాయ మాగతమ్,
నిర్భాధ్యస్థాన్య చ్చ హ్వాచ్చ బభాషే దుర్వచం వచః. ౧౧

శత్రువులకు జయింపఁగూడనివాఁడై శ్రేష్ఠుఁడై మహోత్తుఁడై నాప్రాణములకన్న నధికుఁడైయుండు నారాముఁడుసాక్షిగా బాసఁ జేసెదను;నీవు కోరినదానిఁ జెప్పుము. ౬

కైకేయీ! ఎవ్వని గొంచెముసేపు చూడకున్నను నేను బ్రతుకఁజాలనో అట్టిరాముఁడుసాక్షిగా నీవు చెప్పినట్లు చేసెదనని ప్రతిజ్ఞఁ జేసెదను. ౭

కైకేయీ, నన్నుఁ జెఱపుకొనిపోయినను భరతుఁడు మొదలగు కొడుకులఁ బోఁగొట్టుకొనియుయినను మఱేయితెరులగుబంధుగులు మున్నగువారల విడిచియుయినను ఎవ్వని నేగోరుచుండునో అట్టిరాముఁడుసాక్షిగా నీకార్యము చేసెదనని ప్రతిజ్ఞఁజేసెదను. ౮

మంగళస్వరూపిణివగు కైకేయీ! నీవు దేనినోకోరియిట్లు నేలఁబడియుండుటఁ జూడఁజాలక యిట్లు పరితపించుచు దుఃఖితుఁడై "నాప్రాణంబులకన్న నధికుఁడగు రాముఁడుసాక్షిగా నీకార్యంబుచేసెదను" అని ప్రతిజ్ఞఁజేయునంతి నిమిత్తమ బ్రేమమోహంబులు గల్గియుండు నామనసును జూచియుయినను నీకోరికనుజెప్పి నన్నిపుడు గాపాడుము.

నేనిప్పుడు చేసిన బాసలం బర్యాలోచించి నీవుదేనిఁగోరుమన్నావో దాని సందేహంబువిడిచి చక్కఁగా నాకుఁ జెప్పుము. ౯

నీయందు నాకెచ్చుగాఁ బ్రేమయున్నదని నీకుఁదెలియును; నీవు నాయందు సందేహంబుంచుట సరికాదు.

నేను దప్పక నీవుకోరినకార్యంబు నెఱవేర్చినీకు సంతోషంబుగావించెదను; నాపుణ్యంబు సాక్షిగా బాసచేసెదను.అని దశరథుఁడు కైకేయితోఁ జెప్పెను. ౧౦

అకైకేయి యెట్లయిన రాము నడవికిఁ బంపి భరతునకు రాజ్యంబు నిచ్చునట్లు గావలయునను కోర్కిగలదిగావున భరతునియందుఁ బక్షపాతంబున దశరథుఁడు తనకనుకూలుఁడయ్యెనని సంతసించి యట్లు బాసచేసి తన కార్యంబు నెఱవేర్చుట కొప్పుకొన్న దశరథునిఁజూచి శత్రువుతోనైనను జెప్పఁగూడనట్టి కఠినంబైనయీమాటఁ జెప్పెను. ౧౧

తేన వాక్యేన సంహృష్టా త మభిప్రాయ మాగతమ్,
వ్యాజహార మహాఘోర మభ్యాగత మివా న్తకమ్. ౧౨

యథాక్రమేణ శపసి వరం మమ దదాసిచ,
త చ్ఛృణ్వన్తు త్రయస్త్రింశ ద్దేవా స్సాగ్నిపురోగమాః. ౧౩

చన్ద్రాదిత్యౌ నభ శ్చైవ గ్రహా రాత్ర్యహనీ దిశః,
జగ చ్చ పృథివీ చేయం సగన్ధర్వా సరాక్షసా. ౧౪
నిశాచరాణి భూతాని గృహేషు గృహదేవతాః,
యాని చాన్యాని భూతాని జానీయు ర్భాషితం తవ. ౧౫

సత్యసన్ధో మహాతేజా ధర్మజ్ఞ స్సుసమాహితః,
వరం మమ దదా త్వేష త స్మే శృణ్వన్తు దేవతాః. ౧౬

ఇతి దేవీ మహేష్వాసం పరిగృ హ్యాభిశస్య చ,
తతగ పర మువా చేదం వరదం కామమోహితమ్. ౧౭

స్మర రాజ! న్పురా వృ త్తం తస్మి న్దై వాసు రే రణే,

తత్ర చాచ్యావయ చ్ఛత్రు స్తవ జీవిత మన్తరా. ౧౮

తత్రచాపి మయా దేవ! య త్త్వం సమభిరక్షితః,
జాగ్రత్యా యతమానాయా స్తతో మే ప్రాదదా వరౌ. ౧౯

కైకేయి దశరథుఁడుచెప్పినమాటవినిసంతోషించి తనకనుకూలంబుగా నభిప్రాయముపడిన దశరథునిఁజూచి మరణాంతంబను భయంబు గలిగింపనది గావున నెదుటనుండుమృత్యువనం దగియుండుమాటను జెప్పెను. ౧౨

నీవు నీప్రియపుత్రుఁడును బుణ్యంబునుసాక్షిగాఁ గ్రమంబున శపథంబుచేసినాకు వరంబొసంగుటను అగ్నిహోత్రుఁడు మున్నుగాఁగల ముప్పదిమూఁడుకోట్లదేవతలును విందురుగాక. ౧౩

చంద్రసూర్యులును ఇతరగ్రహంబులును ఆకాశంబును రెయుంబవలును దిక్కులును స్వర్గిలోకము మొదలగులోకంబులును, ప్రత్యక్షదేవతయగుభూమియును గంధర్వులును రాక్షసులును రాత్రియందుసంచరించుభూతంబులును గృహంబులందున్నయిలవేల్పులును మఱియు నితరభూతంబులును నీవిప్పుడు చెప్పినదానికి సాక్షులుగా నుందురుగాక. ౧౪

ఎప్పుడు ననృతం బాడనివాఁడు మహాపరాక్రమశాలి ధర్మంబుల నెఱింగినవాఁడు నెచ్చరికగలవాఁడు నగు నీదశరథమహారాజు నాకిప్పుడు వరం బిచ్చుచున్నాఁడు; దీనికి దేవతలందఱు సాక్షులుగా నుందురుగాక.

ఇట్లు కైకేయి మహాధనుర్ధరుఁడగు దశరథునిఁ దనమతిమువందు నిలిపి తనకార్యము నెఱవేఱుటకై యుబ్బించి మన్నథమోహితుఁడై వరంబిచ్చుటకు నిశ్చయించియున్న యాదశరథుంజూచి యిట్లని చెప్పెను. ౧౫

దశరథమహారాజా! పూర్వము దేవతలకు నసురులకు జరిగినయుద్ధమువందు నడచిన వృత్తాంతమును జ్ఞప్తికిఁ దెచ్చుకొనుము.

ఆయుద్ధమునందు శంబరాసురుఁడు నీప్రాణములనుఁ బోఁగొట్టుటకుఁ దక్కఁ దక్కినయస్త్రశస్త్రములను నీకుఁ గలుగఁజేసెను. ౧౭

భర్తవగు దశరథుఁడా! శంబరాసురుఁడు నిన్ను మూర్ఛపోవునట్లుచేసినప్పుడు నేను రాత్రియంతయు మేలుకొనియుండి బహుప్రయత్నంబున నిన్నుఁజావకుండఁ గాపాడినాను. అందువలన నీవు నాకప్పుడు రెండు వరంబు లిచ్చినావు. ౧౮

తౌతు గత్వా వరౌ దేవ! నిషేధౌ మృగయూ మ్యహమ్,
తవైవ పృథివీపాల! సకాశే సత్యసజ్గర!. ౨౦

తత్ప్ర తిశ్రుత్య ధర్మేణ న చే ద్దాస్యసి మే వరమ్,
అద్యైవ హి ప్రహాస్యామి జీవితం త్వద్విమానితా. ౨౧

వాజ్మాత్రేణ తదా రాజా కై కేయ్యా స్సువశే కృతః,
ప్రచస్కన్ద వినాశాయ పాశం మృగ ఇవాత్మనః. ౨౨

తతశ్శపర మువా చేదం వరదం కామమోహితమ్,

వరౌ యౌ మే త్వయా దేవ! తదా గత్వౌ మహీపతే!. ౨౩
తౌ తావ దహ మద్యైవ వక్ష్యామి శృణు మే వచః,

అభిషేకసమారమ్భా రాఘువ స్యోపకల్పితః. ౨౪
అనే నైవాభిషే కేణ భరతో మేఽభిషిచ్యతామ్,

నీవు నా కిప్పుడిచ్చినవరంబులను రెంటిని నీయొద్దనే యిల్లడిగా నుంచియుంటిని; సాధారణంబుగానే రాజునొద్ద బ్రజలు నిక్షేపంబుంచుకొన్నట్టయిన రాజు దాని జాగ్రత్తతోఁ గావఁడియిచ్చును; అంతను నీవు దబ్బఱమాటాడనివాఁడవు; మఱి నాకు భర్తవు; అట్టి నీవు నేను నీయొద్ద దాచిన నిక్షేపమును నాకక్కఱకు ఎప్పుడప్పుడు సిద్ధముగ నిత్తువనినమ్మి నీయొద్ద నుంచితిని; నే నిప్పు డావరంబులనే కోరుచున్నాను గాని నాకే మియుఁ గొత్తగా నీ వీనక్కఱలేదు. ౨౦

అట్లు మునుపు నేను నీకు మహోపకారము చేసినప్పుడు నీవు నాకిచ్చినవరంబులనే నే నడుగుచున్నాను గావున నిట్లు "వరంబుల నిచ్చెద" నని ప్రతిజ్ఞచేసి ధర్మబుద్ధిచే నా వరంబుల నాకీయకుండునేని నిచ్చే నిట్లు లవమానంబునొంది నేను జీవింపఁజాలను ఇప్పుడే నీయెదుటనే ప్రాణంబులను విడిచెదను. అని కైకేయి దశరథునితోఁ జెప్పెను. ౨౧

బోయవాఁడు గానంబు నేయఁగానే దానికి లోఁబడి జింక దనచెఱపుకొఱకుఁ దానే వలలోఁ జిక్కుకొనునట్లు ఆప్పుడు కైకేయి ముందు దనకిచ్చియుండినవరంబు లిమ్మని యడిగినమాటకే దశరథుఁడు "ఆఁట్లే యిచ్చెద"నని యొప్పుకొని తనకువివాశంబుగల్గినని యాలోచింపక ధర్మపాశంబున జిక్కుకొనెను. ౨౨

అటుపిమ్మటఁ గైకేయి మన్మథమోహితుండై తనకు వరంబులీయ నిశ్చయించి యున్నదశరథునుం జూచి యిట్లని చెప్పెను.

నాపెనిమిటి పసుదశరథమహారాజా! ఆరాత్రియుద్ధంబున నీవు నాకిచ్చినవరంబులను రెంటిని విభజించి నాకీయవలసినరీతిని జెప్పెదను, నామాట వినుము. ౨౩

ఇప్పుడు రామునకుం బట్టాభిషేకము సేయుటకై యేయేసామగ్రులు సంపాదింపఁబడియున్నవో ఆసామగ్రులతోనే నాకుఁగా భరతునకుఁ బట్టాభిషేకము సేయఁబలయును. ఇది యొకవరము. ౨౪

యో ద్వితీయో వరో దేవ! దత్తగ ప్రీతేన మే త్వయా. ౩౫
తదా దైవాసురే యుద్ధే తస్య కాలోఽయ మాగతః,

నవ పఞ్చ చ వర్షాణి దణ్డకారణ్య మాశ్రితః. ౩౬
చీరాజినజటాధారీ రామో భవతు తాపసః,

భరతో భజతా మద్య యూవరాజ్య మకంటకమ్. ౩౭

ఏష మే పరమగ కామో దత్త మేవ వరం నృపే,

అద్య చైవ హి పశ్యేయం ప్రయాన్తం రాఘవం వనమ్. ౩౮
స రాజరాజో భవ సత్యసఙ్గరః
కులం చ శీలం చ హి రక్ష జన్మ చ,
పరత్రవాసే హి వద న్యనుత్తమం
తపోధనా స్సత్యవచో హితం నృణామ్. ౩౯

ఇతి శ్రీమదయోధ్యాకాణ్డ ఏకాదశస్సర్గః. ౧౧.

వెనిమిటినగు దశరథమహారాజా! ఆదేవాసురయుద్ధంబునందు నా యందు సంతోషంబునొంది నాకిచ్చిన రెండవవరంబునకును ఇప్పుడే సమయంబు వచ్చియున్నది. ౨౫

రాముఁడు పదునాలుగుసంవత్సరంబులు దండకారణ్యంబున నారచీరలుఁ గృష్ణాజినంబును జటలను ధరించుకొని తాపసుఁడుగా నుండవలయును. ఇది రెండవవరము. ౨౬

ఇప్పుడు భరతుఁడు శత్రువులెంతమాత్రము లేకుండుటంజేసి కష్టము లేక బహుసుఖంబుగానుండు యౌవరాజ్యంబు నొందవలయును. ౨౭

"భరతుఁడు యువరాజు కావలయును. రాముఁడుపదునాలుగుసంవత్సరంబు లరణ్యంబునఁ దాపసుఁడుగా నుండవలయును" ఇది నాదుముఖ్యమయినకోరిక. నీకు మున్ను నేనుజేసిన మహోపకారంబునకు బదులుగా నీవిచ్చిన వరంబులనే యడుగుచున్నాను గాని నిన్నిప్పు డన్యాయంబుగా నిర్బంధింపలేదు.

ఇప్పుడే రాముఁ డడవికిఁబోవుచుండఁగా నేను జూడవలయును. ౨౮

నీవు రాజులకును రాజవు; మఱి సత్యసంధుండవని కీర్తి నొందినవాఁడవు; నీవు దబ్బఱలాడరాదు; ఇప్పుడును నీప్రతిజ్ఞను సత్యముజేసికొనుము; అట్లు నీప్రతిజ్ఞను సత్యముఁ గావించుకొని నీకులమును నీయాచారసంపత్తిని నీజన్మమును రక్షించుకొనుము. స్వర్గలోక ప్రాప్తివిషయమయి మనుష్యులకు సత్యవచనముకన్న నధికముగా మేలుగల్గించునది మఱేమియులేదని తపోధనులగు పెద్దలు చెప్పుట నీకును దెలియును. అని కైకేయి దశరథునితోఁ జెప్పెను. ౨౯

ఇది పదునొకండవసర్గము.

ద్వాదశ స్సర్గః.

తత శ్శ్రుత్వా మహారాజ కైకేయ్యా దారుణం వచః,
చిన్తా మభిసమాపేదే ముహూర్తం ప్రతతాప చ. ౧
కింను మే యది వా స్వప్న శ్చిత్తమోహోఽపి వా మను,
అనుభూతోఽపసర్గో వా మనసో వా ప్యుపద్రవః. ౨

ఇతి సంచిన్త్య తద్రాజా నాధ్యగచ్ఛ త్తదా సుఖమ్,

ప్రతిలభ్య చిరా త్సంజ్ఞాం కైకేయీ వాక్యతాడితః. ౩
వ్యథితో విక్లబ శ్చైవ వ్యాఘ్రీం దృష్ట్వా యథా మృగః,
అసంవృతాయా మాసీనో జగత్యాం దీర్ఘ ముచ్ఛ్వసన్. ౪
మణ్డలే పన్నగో రుద్ధో మన్త్రై రివ మహావిషః,
అహో ధి గితి సామర్షో వాచ ముక్త్వా నరాధిపః. ౫
మోహ మావేదివా న్భూయ శ్శోకోపహతచేతనః,

చిరేణ తు నృప స్సంజ్ఞాం ప్రతిలభ్య సుదుఃఖితః. ౬
కైకేయీ మబ్రవీ త్తు ద్ధ్యా ప్రదహ న్నివ చక్షుషా,

నృశంసే! దుష్టచారిత్రే! కుల స్యాస్య వినాశిని!. ౭
కిం కృతం తవ రామేణ పాపం పాపే! మయాఽపి వా,

పండ్రెండవ సర్గము.

దశరథమహారాజు కైకేయి చెప్పిన భయంకరం బగుమాటనువిని యంతమిగుల దుఃఖంబునొంది కొంతసేపు మూర్ఛనొందెను. ౧

ఇట్టిమాటలు కైకేయియాడుట పారమార్థికముగాఁ దోఁచలేదు. ఇప్పుడునాకు స్వప్నముగల్గినదా? చిత్తభ్రాంతి యేమైనం గలిగెనా? పూర్వ జన్మంబున ననుభవించినది స్మృతికివచ్చుచున్నదా? లేక నామనమునకు రోగ మేమైన వచ్చెనా? నాకిపుడు వీనిలో నేమిసంభవించెను? అని దశరథుఁడు చింతించెను. ౨

దశరథమహారా జీప్రకారము చింతింపుచు దానంజేసి యెంతమూర్ఛం బును సుఖంబు నొందఁ డయ్యెఁ.

ఆట్లు కైకేయిమాటలంగలిగిన దుఃఖాతిశయంబున మూర్ఛపోయిన దశరథమహారాజు అంత బహుకాలంబునకు మూర్ఛదేఁటి కష్టపెట్టుటఁ బెద్దపు లింగనిన జింకయుఁబోలె దుఃఖితుఁడై వెలవెలంబోవుచు నాస్తరణంబులేని నేలపైని గూర్చుండి దీర్ఘంబుగా నిట్టూర్పులుపుచ్చుచు నట్లు మాంత్రి కునిచే యంత్రమండలంబునఁ గట్టువడి కదలలేక నిట్టూర్పులువుచ్చుచుండు మహావిషంబగు సర్పంబుకైవడిఁ జూపట్టుచుఁ గోపంబున "ఇట్లు చెప్పుట యాశ్చర్యముగా నున్నది! ఈకైకేయి మండిపోఁగాక" అనిచెప్పి దుఃఖం బున మఱల మూర్ఛనొందెను. ౩-౫

దశరథమహారా జంత బహుకాలంబునకు మూర్ఛదేఁటి మిక్కిలియు దుఃఖితుఁడై కోపంబున నెట్టనై నిప్పుం బోలియున్నకంటం "కైకేయిని గాల్చనో" యని యెన్నఁదగి యొప్పుమఁ కైకేయితో నిట్లని చెప్పెను. ౬

కైకేయీ! నీవు బహుక్రూరురాలవు; చెడునడతలుగలదానవు; మాకు లంబును నశింపఁజేయుటకుఁ బుట్టినదానవు; పాపిష్ఠురాలవు; నీకు రాముఁడు గాని నేనుగాని యేమి యపరాధంబు గావించితిమి? ౭

యదా తే జననీతుల్యాం వృత్తిం వహతి రాఘవః. ౮
తస్యైవ త్వ మనర్థాయ కిం నిమిత్త మిహోద్యతా,

త్వం మయాఽఽత్మనాశార్థం భవనం స్వం ప్రవేశితా. ౯
అవిజ్ఞానా న్నృపసుతా వ్యాళీ తీక్ష్ణవిషా యథా,

జీవలోకో యదా సర్వో రామ స్యాహ గుణ స్తమమ్. ౧౦
అపరాధం క ముద్దిశ్య త్యక్తో మిష్ట మహం సుతమ్,

కౌసల్యాం వా సుమిత్రాం వా త్వ జేయ మపి వా శ్రియమ్ ౧౧
జీవితం వాఽఽత్మనో రామం న త్వేవ పితృవత్సలమ్,

పరా భవతి మే ప్రీతి ర్దృష్ట్వా తనయ మగ్రజమ్. ౧౨
అపశ్యత స్తు మే రామం నష్టా భవతిచేతనా,
తిష్ఠే ల్లోకో వినా సూర్యం సస్యం వా సలిలం వినా. ౧౩
న తు రామం వినా దేహే తిష్ఠే త్తు మమ జీవితమ్,

త దలం త్వజ్యతా మేష నిశ్చయశ్చ పునర్నిశ్చయే!. ౧౪

అపి తే చరణౌ మూర్ధ్నా స్పృశా మ్యేష ప్రసీదమే,

కి మిదం చి న్తితం పాపే! త్వయా పరమదారుణమ్. ౧౫

అథ జిజ్ఞాసయే మాం త్వం భరతస్య ప్రియా ప్రియే,

రాముఁడు నీకు దల్లికింబోలె శుశ్రూషలు నేయుచున్నాఁడు. అట్లుండి నప్పుడే ఆరామునకే అనర్థంబు గలుగుటకై నీవేల యిట్లు ప్రయత్నపడుచున్నావు. ౪

నేను నిన్నజ్ఞానంబున రాచకొమార్తెవనితలఁచి అతిహేయమైన విషము గలదుష్టసర్పము నింటికిదెచ్చుకొనునట్లు నేను నశించిపోవుటకైయే నాయింటికిఁ దెచ్చుకొంటిని. ౯

పశువులు పక్షులు మొదలుకొని ప్రాణముగల జంతుజాలంబంతయు రామగుణంబులఁ గొనియాడుచుండఁగా నే నతఁ డేమితప్పుచేసినాఁడని నాకుఁ బ్రియపుత్రుఁడగు నారాముని విడువఁవచ్చును. ౧౦

నేను గౌసల్యనైనను సుమిత్రనైనను రాజ్యమునైనను నాప్రాణమునైనను విడువఁగలను గాని తండ్రినగు నాయం దతిప్రీతిభక్తులుగల రామునిమాత్రము నేను విడుచులయేలేదు. ౧౧

నాకు నాజ్యేష్ఠపుత్రుఁడగు రామునిజూడఁగానే బహుసంతోషముగలుగుచున్నది. నే నతని జూడకుందునేని నాప్రాణము పోవును. ౧౨

ఒకవేళ లోకంబైనను సూర్యునివిడిచియుండును. పైరైనను నీళ్లువిడిచియుండును. నేను రాముని విడుతునేని నాప్రాణంబుమాత్రం బొకక్షణంబైనను నాదేహంబున నుండదు. ౧౩

కైకేయీ! నీకిప్పుడు పాపబుద్ధిగలిగియున్నది. ఇదినాకుఁ బ్రాణహానిగల్గించునది కావున నింతెఱుకఁజాలును. దీనివిడువుము. ౧౪

నీపాదంబులకైనను దలసోఁకునట్లు నమస్కారముఁజేసెదను నామీఁదఁ గోపింపవలదు.

పాపిష్ఠురాలగు కైకేయీ! అతిభయంకరంబగు నీయాలోచనను నీవేల చేసినావు? ౧౫

భరతునియందు నాకు ప్రీతిగలదో లేదో అని యేమైనఁ దెలిసికొనఁగోరి యిట్లు చెప్పినావాయేమి?

అస్తు యత్తత్త్వయా పూర్వం వ్యాహృతం రాఘవం ప్రతి.
న మే జ్యేష్ఠ స్సుత శ్శ్రీమా న్ధర్మజ్యేష్ఠ ఇతీవ మే,
తత్తత్త్వయా ప్రియవాదిన్యా సేవార్థం కథితం భవేత్. ౧౬

తచ్ఛ్రుత్వా శోకసంతప్తా సన్తాపయసి మాం భృశమ్,
ఆవిష్టాఽసి గృహం శూన్యం సాశ్వం పరవశం గతా. ౧౭

ఇక్ష్వాకూణాం కులే దేవి! సమ్భృతం సుమహన్నయమ్,
అనయో నయసమ్పన్నే యత్ర తే వికృతా మతిః. ౧౮

నహి కించి దయుక్తం వా విప్రియం వా పురా మమ,
అకరో స్త్వం విశాలాక్షి! తేన నశ్రద్దధా మ్యహమ్. ౧౯

నను తే రాఘవ స్తుల్యో భరతేన మహాత్మనా,
బహుశో హి సుభాషే త్వం కథాసు కథయసే నుమ. ౨౦

తస్య ధర్మాత్మనో దేవి! వనే వాసం యశస్వినః,
కథం రోచయసే భీరు! నవ వర్షాణి పఞ్చ చ. ౨౧

నాకు భరతునియందుఁ బ్రీతియున్నదా లేదా? యని తెలియఁగోరిన చ్లె యగుఁగాక. అట్లయిన రామునియందునీకుం బ్రీతిదటిగియుండుటకుఁగా రణంబులేదు. కావున నీవు భరతునకుఁ రాజ్యంబిమ్ము యడుగుదువుగాని యిట్లు రాముని పనంబున కంపుమనియడుగఁజాలవు. అయిలేమున్ను నీవునాతో రాముఁడు నాకుజ్యేష్ఠపుత్రుఁడు అతఁడందఱికన్ననధికుఁడు. ధర్మజ్యేష్ఠుఁడు అని రాముని గూర్చి చెప్పియున్నావే యామాటలన్నియు నీవు ప్రియవాదినివి కావున నామననుసకు సంతోషంబుగలిగించుటకుగాని నేను నీయం దెప్పటికిని ప్రీతిగలిగియుండునట్లు లేక గావించుకొనుటకుఁగానిరాముని చే శుశ్రూషలు సేయించుకొనుటకుఁగాని చెప్పియుందుఁపు గాని పరమార్థంబుగాఁ జెప్పలేదు. ౧౭

ఆందువలననే నీవు రామాభిషేకవార్త చెవికిసోఁకినంతనే దుఃఖంబు నొంది యతినిర్బంధంబున నన్నును దుఃఖించునట్లుసేయుచున్నావు. మఱియు నితరులబోధనకు లోఁబడి శూన్యంబగు కోపగృహంబున నున్నావు. ౧౮

నీవు పూర్వము మిగుల ధర్మబుద్ధిగలదానవు ఆట్టినీకిప్పుడు ఇట్టి విపరీతబుద్ధిగలిగినది గావున నీయిశ్వాకువంశమునకు గొప్పయనర్థము సంభవించినది. ౧౯

విశాలములగుకండ్లుగల కైకేయీ! నీవింతకుమున్ను నాయందుఁ జాల భక్తి ప్రీతులుగలిగియుంటివి; నాకుఁ గొంచెమయినను అయుక్తమయినదానిఁగాని ప్రియముకానిదానిఁగాని చేసియుండలేదు; కావున నీవిట్లు నాకు బహుదుఃఖముగలిగించుమాటలఁ జెప్పుట సత్యంబని నేను నమ్మఁజాలను. ౨౦

నీకు రాముఁడు మహాత్ముఁడగు భరతునితో సమానుఁడేగదా! చిన్నదానవుకావుననీకుఁ గుటిలబుద్ధిలేకయుండునప్పుడు నీవు పలుమాఱులునాతో "నాకు రాముఁడును భరతుఁడును సమానులే" యని చెప్పుచుంటివిగదా! ౨౧

రాజీవనయనకైకేయీ! నీకున్నధర్మభీతి యిప్పు డెక్కడికిఁ బోయినది? ధర్మాత్ముఁడైజగంబుల గొప్పకీర్తిగల్గినవాఁడై యిదివఱకునీకును బ్రీతిపాత్రుఁ

అత్యన్తసుకుమారస్య తస్య ధర్మే ధృతాత్మనః,
కథం రోచయసే వాస మరణ్యే భృశదారుణే. ౩౩

రోచయ స్యభిరామస్య రామస్య శుభమోచనే!,
తవ శుశ్రూషమాణస్య కిమర్థం విప్రవాసనమ్. ౩౪

రామో హి భరతా ద్భూయ స్తవ శుశ్రూషతే సదా,
విశేషం త్వయి తస్మా త్తు భరతస్య న లక్షయే. ౩౫

శుశ్రూషాం గౌరవం చైవ ప్రమాణం వచనక్రియామ్,
కస్తే భూయ స్తరం శుర్యా దన్యత్ర మనుజర్షభాత్. ౩౬

బహూనాం స్త్రీసహస్రాణాం బహూనాం చోపజీవినామ్,
పరివాదోఽపవాదో వా రాఘవే నోపపద్యతే. ౩౭

సా న్వయ స్సర్వభూతాని రామ శ్శుద్ధేన చేతసా,
గృహ్ణాతి మనుజవ్యాఘ్ర ప్రియై ర్విషయవాసినః. ౩౮

సత్యేన లోకా జయతి దీనా దానేన రాఘవః,
గురూ శ్శుశ్రూషయా వీరో ధనుషా యుధి శౌత్రవాత్. ౩౯

డై యుండు నారాముఁడు పదునాలుగుసంవత్సరంబులుఅరణ్యంబుననుండవల యు ననినీకెట్లు గోరికపుట్టినది? 22

అతిసుకుమారదేహంబుగలవాఁడును ఒక తప్పైనను జేయక ధర్మం బునందే బుద్ధిని దృఢంబుగా జేర్చియున్నవాఁడు నగునట్టి రాముఁడు అతిథ యంకరంబగు వరణ్యంబున వాసంబు నేయవలయు ననినీవెట్లు గోరినావు? 23

మంగళకరంబులగుకండ్లుగల కైకేయీ! రాముఁడు నీకెల్లప్పుడును శుశ్రూషనేయుచున్నాఁడు. అట్టి సర్వాంగసుందరుఁడగురాము నడవికిఁ బం పవలెనని యెందుకుఁ గోరుచున్నావు? 24

నీకు భరతునకన్న నెచ్చుగా రాముఁడు శుశ్రూష నేయుచున్నాఁడు గదా! అందువలన నీవిషయమై రామునికన్న భరతునియందేమియు నతిశయము నా కగపడలేదు. 25

నీకు నేవచేయుచు నీయందు బహుమానంబుంచి నిన్నుఁ బూజించుచు నీవు చెప్పినకార్యంబులు నేయుచుండువాఁడు రాముఁడుదక్క మఱియొ క్కఁ డెవ్వఁడున్నాఁడు? 26

నాకు వేలమందిస్త్రీలున్నారు.అనేకులుభృత్యులున్నారు. వీరలనడుమ నొక్కస్త్రీయయినను ఒకభృత్యుఁడైనను రామునివైనున్నతప్పు చెప్పుటను గాని లేక యనూయచే లేనితప్పు మోపుటనుగాని యిదివఱకు నేనువి న లేదు. 27

పురుషశ్రేష్ఠుఁడగు రాముఁడు కపటము మొదలగుదోషంబులు లేనిద నుటచేఁ బరిశుద్ధమగుహృదయంబుగలిగి సమస్తప్రాణులను తిన్ననిమాటల నో దార్చుచు దేశంబుననుండు జనులకందఱకు కోరినవాని నిచ్చుట మొదలగుకా ర్యంబులచే సంతోషంబు గల్గించుచున్నాఁడు కావున జనులందఱు రాముని యందు బహుప్రీతి గలిగియున్నారు. 28

రాముఁడు "దయావీరుఁడు దానవీరుఁడు ధర్మవీరుఁడు పరాక్రమ వీరుఁ" డని చతుర్విధంబగు వీరత్వంబుగలవాఁడుకావున సత్యవ్రతముచే

సత్యం దానం తప స్త్యాగో మిత్రతా శౌచ మార్జవమ్,
విద్యా చ గురుశుశ్రూషా ధృవా జ్యేష్ఠాని రాఘవే. 30

తస్మి న్నార్జనసమ్పన్నే సదృ సోపమే కథమ్,
పాప మాశంససే రామే మహర్షిసమ తేజసి. 31

న స్మరా మ్యప్రియం వాక్యం లోకస్య ప్రియవాదినః,
స కథం త్వ్వత్కృతే రామం వక్ష్యామి ప్రియ మప్రియమ్. 32

తిమా యస్మి న్దమ స్త్యాగ స్సత్యం ధర్మ కృతజ్ఞతా,
అవిహింసా చ భూతానాం తమృషే కా గతి ర్మమ. 33

మమ వృద్ధస్య కై కేయి గతా న్తస్య తపస్వినః,
దీనం లాలప్యమానస్య కారుణ్యం కర్తు మర్హసి. 34

పృథివ్యాం సాగరాన్తాయాం యత్కించి దధిగమ్యతే,
తత్సర్వం తవ దాస్యామి మాచ త్వాం మన్యు రావిశేత్. 35

స్వర్గాదిలోకంబులనన్నియు స్వాధీనములుగాఁ జేసికొనుచున్నాఁడు;ధనంబు సంగి దరిద్రులను వశీకరించుకొనుచున్నాఁడు; శుశ్రూషచేసి గురువులను దనకు రహస్యంబులు నుపదేశించువారలఁగాఁ జేసికొనుచున్నాఁడు; ధనుర్ధరుఁడై యుద్ధంబునందు శత్రువుల జయించుచున్నాఁడు. 27

సత్యప్రతిమును పరలోకముగల్గుటకై నేయుగోదానాదిదానములును దపంబును బ్రహ్మప్రీత్యర్థముగాఁజేయునీవియును అందఱకును స్నేహితుఁడుగా నుండుటయు బాహ్యాభ్యంతరశుద్ధియును గపటములేకుండుటయు విద్యయు గురువులకుఁ బరిచర్యలు నేయుటయు నీగుణంబులు రామునియం దొకప్పుడును దప్పక వర్తించుచున్నవి. 30

రాణివగుకైకేయీ! కపటములేకుండుట యనుగుణం బెట్టివారియందు నుండుటరుదు. ఆట్టి యుత్తమగుణంబుగల్గి దేవతితో సాటియగుచు మహర్షియుఁబోలెఁ దపస్వియయియున్నరామునిఁగూడ నడవికిఁబంపుమని యెట్లు క్రోరదవు? 31

ప్రపంచంబునకంతయుఁ బ్రియవాక్యలాడునట్టి రాముని విషయమయి యప్రియంబును నేను మనమునంగూడఁ దలంపను.ఆట్టినేను బ్రియుఁడగు రామునితో ''నీవు వనంబునకుఁ బొమ్ము'' అని యతిక్రూరరాలవగు నీకుఁగా నెట్లు చెప్పఁగలను? 32

ఎవ్వనియందు ఓర్పును ఇంద్రియనిగ్రహంబును ఈవియును సత్యంబును ధర్మంబును గృతజ్ఞతయుఁ బ్రాణిమాత్రంబునకు హింసనేయకుండుటయు నీగుణంబు లెల్లప్పుడునువర్తించుచున్నవో అట్టిరాముఁడుదక్క నాకు మఱేమిగతియున్నది? 33

కైకేయీ! నేను ముసలివాఁడను. అందును నేఁడో రేపో చావఁబోవువాఁడను. గరుణింపఁదగినవాఁడను. దిక్కులేక బహుభయంబున మాటిమాటికి రోదనంబు నేయుచున్నవాఁడను. నాపై దయయుంచుము. 34

సమస్తభూమండలంబునను ఎంతమాత్రంబు నాకు నిచ్చుచున్నదో దానినంతయు నీకిచ్చెదను. రామునిపైఁ గోపంబు విడువుము. 35

శఙ్కలిం కుర్మ్మ కైకేయి! పాదౌ చాపి స్పృశామి తే,
అరణం భవ రామస్య మాఽధర్మ్మో మా మిహ స్పృశేత్. 36

ఇతి దుఃఖాభిసన్తప్తం విలపన్త మచేతనమ్,
ఘూర్ణమానం మహారాజం శోకేన సమభిప్లుతమ్. 37
పారం శోకార్ణవ స్యాశు ప్రార్థయన్తం పునఃపునః,
ప్రత్యువా చాథ కైకేయీ రౌద్రా రౌద్రతరం వచః. 38

యది దత్వా వరౌ రాజ! న్పునః ప్రత్యనుతప్యసే,
ధార్మ్మికత్వం కథం వీర! పృథివ్యాం కథయిష్యసి. 39

యదా సమేతా బహవ స్త్వయా రాజర్షయ స్సహ,
కథయిష్యన్తి ధర్మ్మజ్ఞ! తత్ర కిం ప్రతివక్ష్యసి. 40

యస్యాః ప్రసాదే జీవామి యా చ మా మభ్యపాలయత్,
తస్యాః కృతం మయా మిథ్యా కైకేయ్యా ఇతి వక్ష్యసి. 41

కిల్బిషత్వం నరేన్ద్రాణాం కరిష్యసి నరాధిప!,
యో దత్వా వర మైక్ష్వవున రన్యని భాషసే. 42

శైబ్య శ్యేనకపోతీయే స్వమాంసం పక్షిణే దదా,

అలర్క శ్చక్షుషీ దత్వా జగామ గతి ముత్తమామ్. 43

కైకేయీ! నాచేతులుమొగిడ్చెదను; నీపాదములనుగూడఁ బట్టుకొని యెదను; నీవు రామునిరక్షింపుము; రామాభిషేకవిషయమందు నా కధర్మము గలుగకుండునట్లు నేయుము. అని దశరథుఁడు కైకేయితోఁ బెప్పెను. 3౬

అంతే నిట్లు విలపించుచు మూర్ఛితుఁడయి నేలంబొరలుచు రామవిషయంబునఁ గలుగఁబోవుదుఃఖంబునకునిఁగి "నాదుఃఖంబుఁ బోఁ గొట్టుము" అని పలుమాఱులు ప్రార్థించుచున్న యాదశరథమహారాజునిఁ జూచి భయంకరాకార యగుకైకేయి దయలేక భయంకరంబుగా నిట్లని చెప్పెను. 3౭

పరాక్రమశాలివగు దశరథమహారాజా! నాకు వరంబులిచ్చి యాటువెనుక "ఇచ్చితినే" యని యనుతాపంబు నొందుదువేని యింక నీభూమియందు "నేను ధార్మికుఁడను" అని యెట్లు చెప్పుకొనఁగలవు. 3౮

అనేకులగురాజర్షులు నీతోఁ కేరినప్పుడు "నీవు మున్నుకైకేయికి రండువరంబులిచ్చితివే వానికిఁగా నాబిడయేమిగోరినది? నీవేమి యిచ్చినావు?" అని యడుగఁగా నీవేమని బదులుచెప్పెదవు? ౪౦

"ఎవ్వతె నాయం దనుగ్రహంబుంచి నేనుబ్రతుకుటకై ప్రయత్నంబుచేసి నన్నుగాపాడఁగా నే నిప్పుడు జీవించియున్నానో, అట్టికైకేయి 'కిచ్చెద' నని నేనుజెప్పియుండినవరంబులను నే నిప్పలేదు" అని వారలకు బదులుచెప్పుదువాయేమి? ౪౧

నరాధిపుఁడవగు నీవిప్పుడే వరంబులనిచ్చెదనిచెప్పి యిప్పుడు మఱల వేఱువేఱుమాటలఁ బెప్పుచున్నావు కావున నీవంటిరాజులకంతయు నీవలన నపకీర్తిగల్గును. ౪౨

శైబ్యుండనురాజు డేగకును బావురంబునకును విరోధంబుగలిగి యఁదుఁ బావురము దన్ను శరణువేఁడఁగాఁ దనదేహంబునందలి మాంసంబుఁ గోసి డేగ కిచ్చి పావురంబును రక్షించెను.

అలర్కుఁడనురాజర్షి తనొక్కనుడిబ్రాహ్మణుఁడు వరంబడుగఁగా

సాగర స్సమయం కృత్వా న వేలా మతివర్తతే,

సమయం మాఽనృతం కార్షీ ర్మ పూర్వవృత్త మనుస్మర.౪౪

స త్వం ధర్మం పరిత్యజ్య రామం రాజ్యేఽభిషిచ్య చ,
సహ కౌసల్యయా నిత్యం రన్తు మిచ్ఛసి దుర్మతే!. ౪౫

భవత్వధర్మో ధర్మోవా సత్యం వా యదివాఽనృతమ్,
యత్త్వయా సంశ్రుతం మహ్యం తస్య నాస్తి వ్యతిక్రమః.

అహం హి విష మద్యైవ పీత్వా బహు తవాగ్రతః,
పశ్యత స్తే మరిష్యామి రామో యద్యభిషిచ్యతే. ౪౭
ఏకాహ మపి పశ్యేయం యది రామం మహావనమ్,
అఞ్జలిం ప్రతిగృహ్ణన్తీం శ్రేయో నను మృతి ర్మమ. ౪౮

భరతే నాత్మనా చాహం శపే తే మనుజాధిప!,
యథా నాన్యేన తుష్యేయ మృతే రామవివాసనాత్. ౪౯

ఏతావ దుక్త్వా వచనం కైకేయీ విరరామ హ,

నిచ్చెదననిచెప్పి యంత నాబ్రాహ్మణుఁడు ''నీకంష్టను నాకిమ్ము'' అని యడుగఁగానేసంతోషంబునఁ దనకండ్లఁబెఱికి యాబ్రాహ్మణునకిచ్చి యుత్తమగతి వొందెను. ౪౩

సముద్రుఁడు మునుపు దన్ను దేవతలు ''నీవు చెలియలికట్టను దాఁటకుము'' అని ప్రార్థింపఁగా ''ఆలాగే'' యని ప్రతిజ్ఞచేసి యిప్పటికిని జెలియలికట్టను దాఁటకున్నాఁడు.

నీవు నట్లు మునుపటిరాజు లాచరించినవిధము జ్ఞప్తికిఁ దెచ్చుకొని ప్రతిజ్ఞను అసత్యముఁ జేసుకొనక నిర్వహించుకొనుము. ౪౪

దుష్టబుద్ధిగలదశరథుఁడా ! నీవు ధర్మంబువిడిచి రామునిరాజ్యంబున నభిషేకించి యెల్లప్పుడును సుఖంబుగాఁ గౌసల్యంగూడి క్రీడింపుచుండఁ గోరియున్నావు. ౪౫

నేను నిన్ను ''రాము నడవికిఁ బంపి భరతునకు రాజ్యంబిమ్ము'' అని యడుగుట ధర్మంబుగాని యధర్మంబుగాని మంచిదిగాని చెడ్డదిగాని ''నీవడిగిన దిచ్చెద'' నని ప్రతిజ్ఞచేసి యిచ్చియున్నావుగదా దానికిమాత్రము తిరుగుపాటులేదు. ౪౬

రామునకుఁ బట్టాభిషేకంబుసేయుదువేని నేనిప్పుడె నీయెదుట నీవు చూచుచుండఁగానే యధికముగా విషముద్రావి ప్రాణంబులు విడిచెదను. ౪౭

రామునితల్లియగు కౌసల్యకు రాముఁడు రాజగుటవలన జనులు నమస్కరించుచుండుటను ఒక్కదినమైనను జూచుచు బ్రతికియుండుటకన్నను నాకుఁ జచ్చుటయే మంచిది. ౪౮

దశరథమహారాజా ! రాము నడవికిఁ బంపుటదక్క మఱేమిచేసినను నాకుసంతోషంబు గలుగదని భరతుఁడును నాప్రాణంబును సాక్షిగాఁ బ్రమాణముసేయుచున్నాను. అని కైకేయి దశరథునితోఁ జెప్పెను. ౪౯

కైకేయి దశరథునితో నింతవఱకు మాటలుచెప్పి యంత నూరకుండెను.

విలపన్తం చ రాజానం న ప్రతివ్యాజహార సా. ౫౦

శ్రుత్వా తు రాజా కైకేయ్యా వృతం వర మశోభనమ్,
రామస్య చ వనే వాస మైశ్వర్యం భరతస్య చ. ౫౧
నాభ్యభాషత కైకేయీం ముహూర్తం వ్యాకులేన్ద్రియః,

ప్రైక్షత్ తానిమిషో దేవీం ప్రియా మప్రియవాదినీమ్. ౫౨

తాం హి వజ్రసమాం వాచ మాకర్ణ్య హృదయా ప్రియామ్,
దుర్గఖశోకమయీం ఘోరాం రాజా న సుఖితో ఽభవత్. ౫౩

స దేవ్యా వ్యవసాయంచ ఘోరంచ శపథం కృతమ్,
ధ్యాత్వా రా మేతి నిశ్వస్య ఛిన్న స్తరురి వాపతత్. ౫౪
నష్టచిత్తో య థోన్మత్తో విపరీతో యథా ఽఽతురః,
హృతతేజా యథా సర్పో బభూవ జగతీపతిః. ౫౫

దీనయా తు గిరా రాజా ఇతి హోవాచ కైకయీమ్,
అనర్థ మిమ మర్థాభం కేన త్వ ముపదర్శితా. ౫౬
భూతోపహతచిత్తేవ బ్రువ న్తీ మాం న లజ్జసే,

శీలవ్యసన మేత త్తే నాభిజానా మ్యహం పురా. ౫౭
బాలాయా స్త త్త్వదానీం తే లక్షయే విపరీతవత్,
తతో వా తే భయం జాతం యా త్వ మేవంవిధం వరమ్. ౫౮
రామ్రే భరత మాసీనం వృణీషే రాఘవం వనే,

ఆకైకేయి దశరథమహారాజు చెంతవిలపించుచుండినను అందుకు బదులేమి చెప్పినదికాదు. ౫౦

దశరథమహారాజు కైకేయికోరిన యనుంగకొడుకయిన రాముఁడడవి నుండుటయు భరతుఁడు ప్రభుత్వంబునొందుటయును విని దుఃఖంబున నింద్రియంబుల స్వాధీనతదప్పి కొంచెముసేపు కైకేయితో నేమియుంబలుకక యూరకుండెను. ౫౧

ఆదశరథుఁడప్పేమియుంబలుకక యెప్పపాటులేక యప్రియంబులువలుపుమండు తనప్రియభార్యయగు కైకేయిఁ గోపంబునం జూచుచుండెను. ౫౨

దశరథమహారాజు ఏ జ్రముంబోలెఁ గఠినంబై మనసున కప్రియంబై భరతునకు రాజ్యంబిమ్మనుటవలనను రాము నడవికిఁబంపుమనుటవలనను గలిగిన రెండువిధంబు లగుదుఃఖమునుగల్గించుచుభయంకరంబైయున్న కైకేయిచెప్పిన యామాటవిని యెంతమాత్రంబును సుఖంబు నొందఁడయ్యె. ౫౩

ఆదశరథుఁడు భయంకరంబగు కైకయినిశ్చయంబును దాను జేసిన ప్రజ్ఞను దలఁచుకొని నఱుకఁబడినవృక్షముఁబోలె నేలంబడెను. ౫౪

అప్పుడు దశరథమహారాజు మనసే నశించినవానిపోలికిఁ, బిచ్చిపట్టిన వానిభంగి, సన్నిపాతముచేభేదించిన ప్రకృతిగలవానికైవడి, వ్యాధితునియట్లు, మంత్రబలంబునం జేసి నిర్వీర్యంబయినసర్పంబుంబోలెం జూపట్టుచుండెను.

దశరథమహారాజు కైకేయిఁ జూచి చాలదుఃఖంబుతో నిట్లనిచెప్పెను.

నీకెవ్వఁడు మంచిదివలెనగపడు నీయనర్థంబును బోధించినాఁడు? ౫౫

నీవు పిశాచముపట్టినదానియట్లు నిర్భయంబుగా నిట్లు నాయెదుట నుండి నాతో మాటలాడుచున్నావు; నీకుఁ గొంచెమైనను సిగ్గులేదు.

మనుపు నీవు చిన్నదానవుగా నున్నప్పుడు నికిట్టి దుస్స్వభావంబుండ లేదు. ఇప్పుడేమో నీకిట్టి దుర్వృత్తులు గల్గియున్నది. ౫౬

"భరతునకు రాజ్యం బివ్వవలయును; రామునివనంబున కంపుము" అని యిట్టికఠినంబయిన వరంబడుగుచున్నావే! నీకు దేనివలన నింతభయంబు గల్గినది? ౫౭

విక్లవేన చ భావేన త్వ మేతే నానృతేన వా. ౫౯
యది భర్తుర్ప్రియం కార్యం లోకస్య భరతస్య చ,

నృశంసే! పాపసఙ్కల్పే! క్షుద్రే! దుష్కృతకారిణి!. ౬౦
కింను దుఃఖ మతోఽన్యత్ వా మయి రామే చ పశ్యసి,

న కథంచి దృతే రామా ద్భరతో రాజ్య మావసేత్. ౬౧
రామో ఽపి హితం మన్యే ధర్మ్యతో బలవ త్తరమ్,
కథం ద్రక్ష్యామి రామస్య వనం గచ్ఛేతి భాషితే. ౬౨
ముఖవర్ణం వివర్ణం చ యత్తై వేన్దు ముపప్లుతమ్,
తాం హి మే సుకృతాం బుద్ధిం సుహృద్భి స్సమా నిశ్చితామ్.
కథం ద్రక్ష్యే ఽప్యపావృత్తాం పరైరివ హృతాం చమూమ్,

కిం మాం వక్ష్యన్తి రాజానో నానాదిగ్భ్య స్సమాగతాః ౬౪

బాలో బతాయ మైశ్వాక శ్చిరం రాజ్య మకారయత్,

యదా తు బహవో వృద్ధా గుణవన్తో బహుశ్రుతాః. ౬౫
పరిప్రక్ష్యన్తి కాకుత్థ్సం వక్ష్యామి కి మహం తదా,

కై కేయ్యా క్లిశ్యమానేన రామశ్చ ప్రవ్రాజితో మయా. ౬౬
యది సత్యం బ్రవీ మ్యేత త్తదసత్యం భవిష్యతి,

భర్తనగు నాకును బ్రపంచమునకును భరతునకును బ్రియంబుసేయఁ గోరుదువేని భరతునకు రాజ్యంబుగానలెనను నభిప్రాయంబునుగాని పాపజన కంబగు రాము నడవికిఁ బంపవలెనను నభిప్రాయంబునుగాని యీరెంటిని వదలుము. ౪౯

దయలేనిదానా! పాపముసేయవలెనను కోర్కిగలదానా! కుటిలబు ద్ధిగలదానా! పాపిష్ఠురాలా! నావలనను రామునివలనను నీకేమి దుఃఖమువ చ్చునని తలఁచినావు? రాముఁడును నేనును నీకేమి యపరాధంబు గావించి నాము? ౫౦

భరతుఁడు రామునికన్న నెచ్చుగా ధార్మికుఁడు కావున నీవేమిచే సినను ఆతఁడు రామునివిడిచి రాజ్యంబు నంగీకరింపఁడు. ౫౧

"నీ వడవికిఁ బో"మ్మని నేను జెప్పఁగానే వెలవెలంబాటి రాహుగ్ర స్తుఁడగు చంద్రుఁబోలియుండు రామునిముఖంబును నేనెట్లు చూడఁగలను?

స్నేహితులును మంత్రులును జేరి చక్కఁగా నాలోచించి నిశ్చ యించిన రామాభిషేకము సేయవలయునను నాయభిప్రాయంబు, ఇప్పుడు తల క్రిందగుచుండఁగా శత్రువులచేఁ దనసేన కొట్టఁబడుచుండఁగాఁ జూచుచుండునట్లు నే నెట్లు జూచుచుండఁగలను? ౫౩

రామాభిషేకమునకై పలు దిక్కులనుండి నాచే రావింపఁబడియుండు రాజులు నన్నుఁజూచి యేమిచెప్పుదురు? ౫౪

"ఇక్ష్వాకువంశంబునఁ బుట్టినబాలుఁడగు నీరాముఁడు బహుకాలం బు రాజ్యమును బాలింపుచుండెనే" యని పరిహసింతురుగదా!

ఇంక వృద్ధులను గుణవంతులను విద్వాంసులనగు వార లనేకులు వచ్చి "రాముఁడెక్కడ?" అని నన్నడుగఁగా నేనేమి వారలకుఁ జెప్పఁ గలను? ౫౫

"నేను మున్ను కైకేయికి రెండువరంబు లిచ్చియుంటిని. ఆరెంటికినిగా భరతున కభిషేకముసేయుట, రాము నడవికిఁ బంపుట ఈరెంటిని జేయవల

కిం వాం వక్ష్యతి కౌసల్యా రాఘవే వన మాస్థితే. ౬౭

కిం చైనాం ప్రతివక్ష్యామి కృత్వా విప్రియ మీదృశమ్,
యదా యదా హి కౌసల్యా దాసీవ చ్చ సఖీవ చ. ౬౮
భార్యావ ద్భగినీవ చ్చ మాతృవ చ్చోపతిష్ఠతి,
సతతం ప్రియకామా మే ప్రియపుత్రా ప్రియంవదా. ౬౯
న మయా సత్కృతా దేవి సత్కారార్హా కృతే తవ,

ఇదానీం తత్తపతి మాం యన్మయా సుకృతం త్వయి. ౭౦
అపథ్యస్యేష్టనోపేతం భుక్త మన్న మి వాతురమ్,

విప్రకారం చ రామస్య సమ్ప్రీయాణం వనస్య చ. ౭౧
సుమిత్రా ప్రేక్ష్య వై భీతా కథం మే విశ్వసిష్యతి,

కృపణం బత వై దేహీ శ్రోష్యతి ద్వయ మప్రియమ్. ౭౨
మాం చ పశ్చాత్వ మాపన్నం రామం చ వన మాశ్రితమ్,

యునని యిప్పుడు కైకేయి నన్నుఁ బీడింపఁగా రాము నడవికిఁ బంపి నాను'' అని సత్యంబుగా నడిచినసంగతిని జెప్పుగునేని యింతకు మున్ను వసిష్ఠవామదేవాదిమహర్షులయెదుట సభలో ''రామునకు రేపు పట్టాభిషేక ముచేసెదను'' అని నేను జేసినప్రతిజ్ఞ యసత్యంబగును. ౬౬

నేను రాము నడవికిఁ బంపఁగానే కౌస్య నన్నుఁజూచి యేమి చెప్పును? ౬౭

కౌసల్య కిట్టి యపకారముచేసి నేను దాని కేమని చెప్పుదును?

రాణివగునైకేయీ! ఎల్లప్పుడును నాకుఁ బ్రియంబుగోరుచుఁ బుత్రుఁడగు రామునియందును జాలఁ బ్రీతిగలిగి ప్రియవాక్యములుమాత్రమే వలుకుచు నావల సత్కారంబు నొందుటకుఁ దగి నాకు దాసియంబోలెఁ బరిచర్యసేయుచుఁ జెలికత్తెయంబోలె ద్యూతాదివినోదంబులు సెఱపుచు భార్యయంబోలె ధర్మకార్యంబులఁ దోడ్పడుచు భగినియంబోలె నేను మఱి యొకభార్యను వివాహంబాడునప్పుడు ఉపలాలనంబు సేయుచుఁ దల్లియంబోలెఁ బోషణంబుగావింపుచు నన్ను సేవింపుచున్న కౌసల్యకు నీకుఁ గోపంబువచ్చునని నీకుఁగానే, నే నెంతమాత్రంబును సత్కారంబు గావింపనైతిని.

నేను మునుపు నీకుఁజేసిన మేలంతయు నిష్ఫలుఁ నీ చుర్లుణంబు లగపడఁగానే వ్యాధిగలవాఁ డపథ్యాన్నము దినఁగా నది వెనుక నతనిబాధించు నట్లు నన్ను బాధించుచున్నది. ౭౦

నే నట్టిప్రియపుత్రుఁడగు రామునకై నిర్ణయింపఁబడిన యభిషేక మును నిలిపి మఱి రాము నడవికిఁ బంపుటఁ జూచి సుమిత్ర ''ఈదశరథుఁ డతిక్రూరుఁ డవ్యవస్థితచిత్తుఁడు, ఆట్టిరాముసే యిట్లు చేసినాఁడే నాకొడుకు నేమిసేయునో'' యని భయపడి నన్నెంతమాత్రంబును నమ్మఁజాలదు.

సీత యేకకాలంబునసే నేను జచ్చుట రాముఁ డడవికిఁబోవుట యీరెండప్రియంబులను బహుదుఃఖంబున వినఁగలదు. ఇది నాకుఁ జాల దుర్గతముగా నున్నది. ౭౨

వైదేహీ బత మే ప్రాణా న్మోచ న్తీ తు పయిష్యతి. 23
హీనా హిమవతః పార్శ్వే కిన్న రేణేవ కిన్న రీ,
నహి రామ మహం దృష్ట్వా ప్రవస న్తం మహావనే. 24
చిరం జీవితు మాశంసే రుగ న్తం చాపి మైథిలీమ్,
సా నూనం విధవా రాజ్యం సపుత్రా కారయిష్యసి. 25

న హి ప్రవ్రాజితే రామే దేవి! జీవితు ముత్సహే,

సతీం త్వా మహా మత్య న్తం న్యవస్యా మ్యసతీం సతీమ్. 26
రూపిణీం విషసంయుక్తాం పీ త్వేవ మదిరాం నరః,

అనృతై ర్బహు మాం సాన్త్వై స్సా న్త్వయి ష్యతీ స్మ భామసే 27
గీతశ బ్దేన సంరుద్ధ్య లుబ్ధో మృగ మి వాసధీః,

అనార్య ఇతి మా మార్యాగ పుత్రవిక్రాయికం ధ్రువమ్. 28
ధిక్కరిష్య న్తి రథ్యాసు సురాపం బ్రాహ్మణం యథా,

అహో! దుగఖ మహో! కృచ్ఛ్రం యత్ర వాచగ ఖమే తవ.
దుగఖ మేవం విధం ప్రాప్తం పురాకృత మి వాశుభమ్,

చిరం ఖలు మయా పాపే! త్వం పాపే నాభిరక్షి తా. 30
అజ్ఞా నా దుపసమ్పన్నా రజ్జు రుద్బన్ధినీ యథా,

ఆయ్యో! హిమవత్పర్వతసమీపంబునఁ గిన్నరునిం బాసిన కిన్నరి యుఁబోలె సీత నానిమిత్తమై దుఃఖించుచుఁ బ్రాణంబులను విడుచును.

రాముఁ డడవినుండుటను సీత యిచ్చట రోదనంబు సేయుచుండుటనుఁ జూచుచు నేను బహుకాలంబు జీవింపనొల్లను. ౭౪

వునీ నేను బ్రచ్చిపోయినవెనుక ముండమోపివై నీకొడుకు భరతుఁ గూడి రాజ్యంబుసేయుదువు. ౭౫

రాజీవనయన కైకేయీ! రాముఁ డడవికిఁబోఁగానే నేను నిమిషంబయినను జీవింపనొల్లను.

నీవు మంచిరూపంబుగలిగి పైకి మిగుల యోగ్యురాలవలాగున నగపడుచుంటివి పైకిఁజూచుటకు రమ్యంబై విసుంబుగలిపియుండు సారాయిఁ ద్రాగినవెనుకఁ బురుషుఁడు దానియందున్నదోషం బెఱుంగునట్లు నీయందున్నదోషం బిప్పటి కనుభవంబునఁ దెలిసికొంటిని. ౭౭

నీవు ఇదివఱకు కపటంబుగా నన్ను సాంత్వవచనంబుల ననునయించుచుంటివి. ఇప్పుడు బోయవాఁడు గానధ్వనిచే జింకను స్వాధీనపఱచుకొని చంపునట్లు నన్నుఁ జంపినావు. ౭౮

స్త్రీసుఖంబునకై కొడుకు నడవికిఁబంపిన నన్నుఁజూచి రాజవీథులందుఁ బెద్దలందఱు దుష్టుఁడని మద్యపానంబుసేయు బ్రాహ్మణునిఁ బోలె దూషింతురు ౭౯

ఆహా! ఇదియేమిదుఃఖము? ఇదియేమికష్టము? ఇట్టిది నే నెప్పుడు ననుభవింపలేదు; దీనివిషయమై యిప్పుడు నీవుచెప్పు "రాము నడవికిఁ బంపు" మనుకఠినవచనంబునుగూడ సహించియున్నాను; ఇది పూర్వజన్మమునందుఁజేసిన పాపంబుల ఫలంబుంబోలె నెంతమాత్రంబును బ్రతీకారంబులేక నాకు సంభవించినది. ౮౯

పాపిష్ఠురాలవగు కైకేయీ! నేనజ్ఞానంబున నిన్ను మెడకుఁ దగులుకొనియున్న యురివేసికొను ద్రాటినిఁబోలె బహుకాలంబు కాపాడితిని; ఆత్రాడెట్లు ఆమనుష్యునిఁజంపునో అట్లునీవును నన్నుఁ జంపఁ జూచితివి. ౯౦

రమమాణ స్త్వయా సార్ధం మృత్యుం త్వాం నాభిలక్షయే.

బాలో రహసి హస్తేన కృష్ణసర్ప మి వాస్పృశమ్,

మయా వ్యాపిత్రకగ పుత్ర స్స మహాత్మా దురాత్మనా. ౮౨

తం తు మాం జీవలోకోఽయం నూన మా క్రోష్టు మర్హతి,
బాలిశో బత కామాత్మా రాజా దశరథో భృశమ్. ౮౩
యః స్త్రీకృతే ప్రియం పుత్రం వనం ప్రస్థాపయిష్యతి,

వ్రతైశ్చ బ్రహ్మచర్యైశ్చ గురుభి శ్చోపకర్శితః. ౮౪
భోగకాలే మహా తేజాశ్చ్యుం పున రేవ ప్రపత్స్యతే,

నాలం ద్వితీయం వచనం పుత్రో మాం ప్రతిభాషితుమ్. ౮౫
స వనం వ్రవ్ర జేత్యుక్తో బాఢ మి త్యేవ వక్ష్యతి,

యది మే రాఘవగ కుర్యా ద్వనం గ చ్ఛేతి చోదితః. ౮౬
ప్రతికూలం ప్రియం మే స్యా న్న తు వత్సగ కరిష్యతి,

శుద్ధభావో హి భావం మే న తు జ్ఞాస్యతి రాఘవః. ౮౭

నే నిన్నిదినములు నీతోఁ గ్రీడించుచుండియుఁ నీవు నాకు మృత్యువని యొఱుంగఁజాలనైతిని. ౮౧

బాలుఁడజ్ఞానంబున నెవ్వరు లేనప్పుడు కృష్ణసర్పంబును జేతంబట్టు కొనునట్లు నేను వీనిస్తంబుబట్టి నిన్నుఁ జెండ్లాడితిని. ఆకృష్ణసర్పంబు బాలుని మరణంబునకుఁ గారణం బగునట్లు నీవు నాచావునకుఁ గారణంబ వైతివి.

మహోత్కుఁడగు నాకుమారుండు రామునకు గురాత్కుఁడనగు నేను దండ్రినిగానుండియుఁ దండ్రియున్నందువలనగలుగుసుఖంబులేకపోయినది.

జనులందఱు ఆట్టి గుర్వార్గుండనైవనన్ను నిశ్చయముగా దూషింతురు.

ఈదశరథుఁడొక స్త్రీకిఁగాను, ప్రియుఁడగు తనకొడుకును రాముని నడవికిఁ బంపుచున్నాఁడు; ఇతఁడు మిగుల మూర్ఖుఁడు; కేవల కాముకుఁడు. అని జనులు నన్ను దూషింతురు ౮౩

రాముఁడు ఇంతవఱకు వ్రతంబులను బ్రహ్మచర్యంబునను గురువులు సేయు శిక్షలవలనను మిగుల శ్రమపడి యొంతమాత్రము సుఖింపలేదు ఇంక సుఖం బనుభవించుకాలంబునంగును, అతనికి మఱల నంతకన్న మహాకష్టంబు వచ్చినది. ౮౪

నాకొడుకు రాముఁడు నామాటకు రెండవమాటను జెప్పనేరఁడు: "నీ వడవికిఁ బొమ్ము" అని నేనతనితోఁ జెప్పఁగానే అందుకతఁడు "మంచి" దని చెప్పునేగాని యొంతమాత్రము మాఱువలుకఁడు. ౮౫

నేను "వనంబునకుఁబొమ్ము" అని రాము నాజ్ఞాపింపఁగానే యతఁడు "నేను బోఁజాలను" అని చెప్పి నాయాజ్ఞ నతిక్రమించునేని నాకది ప్రియముగా నుండు; రాముఁడు మాత్రము అట్లు ఎన్నటికిని నాయాజ్ఞ నతిక్రమింపఁడు. ౮౬

రాముఁ డొంతమాత్రము కపటములేని పరిశుద్ధంబగు హృదయంబు గలవాఁడు కావున నతఁడు, నేనతఁడు నాయాజ్ఞ నతిక్రమించుట నా

సనం ప్రవ్ర జే త్యుక్తో బాఢ మి త్యేవ వక్ష్యతి,

రాఘవే హి వనం ప్రా ప్తే సర్వలోకస్య ధిక్కృతమ్. ౮౬
మృత్యు రక్షమణీయం మాం నయిష్యతి యమక్షయమ్,

మ్రియే మయి గతే రామే వనం నునుజపుఙ్గవే. ౮౭
ఇష్టే మమ జనే శేషే కిం పాపం ప్రతిపత్స్య కే,
కౌసల్యాం మాం చ రామం చ భ్రాత్రో చ యది హాస్యతి. ౮౦
దుఃఖా న్యసహతీ దేవీ మా మే వానుమరిష్యతి,

కౌసల్యాం చ సుమిత్రాం చ మాం చ పుత్రైస్త్రిభి స్సహ. ౮౧
ప్రతీక్ష్య నరకే సా త్వం కై కేయి! సుఖితా భవ,

మయా రామేణ చ త్యక్తం శాశ్వతం సత్కృతం గుణైః. ౮౨
ఇక్ష్వాకుకుల మఖిలం భర్త్య మాకులం పాలయిష్యసి,

ప్రియం చే ద్భరత స్సై వ తద్రామ ప్రవ్రాజనం భవేత్. ౮౩
మా స్మ మే భరతః కార్షీ త్ప్రేతకృత్యం గతాయుషః,
హ న్తానార్యే! మ మామిత్రే! సకామా భవ కైకయి. ౮౪

కిష్టమని తలఁచి యతనివనంబునకుఁ బొమ్మనిచెప్పుటను దెలిసికొనఁజాలఁడు.

కావున రామునిఁ జూచి నేను "నీవు అడవికిఁబొమ్ము" అనియాజ్ఞాపింపఁగానే అందు కతఁడు "మంచిది" అని చెప్పునే కాని వేఱుమాట పలుకఁడు.

రాముఁ డడవికిఁబోఁగానే మృత్యువు సమస్తజనులచేతను నిందింపఁబడుచున్ననన్ను మహాపాపిష్ఠుఁడ నగుటచే క్షమింపక యమలోకంబునకుం గొనిపోవును. ౮౮

నేను మృతుఁడయి రాముఁ డడవికిఁబోయినపిమ్మట శేషించియుండు కౌసల్య మొదలగు నాయిష్టజనులకు మఁతమిక్కుటము చేయఁగోరుచున్నావు?

రాముఁ డడవికిఁబోవు నేని నేను బ్రాణంబులు విడుతును. నేను మృతుఁడయి రాముఁ డడవికిఁ బోయినపిమ్మట గౌసల్యయు మృతయగు, రామునియం దతిస్నేహభక్తులుగల లక్ష్మణుండుజచ్చును, ఆట్లుశత్రుఘ్నుఁడు నీవృత్తాంతము విన్నంతనే ప్రాణంబులు విడుచును; ఇట్లు నీవు కౌసల్యను నన్నును రాముని లక్ష్మణశత్రుఘ్నులను విడుతువేని సుమిత్రయు నీదుఃఖంబుల సహింపలేక నన్నునుగమించి ప్రాణంబులు విడువంగలదు. ౯౦

కైకేయీ! అతిక్రూరురాలవగు నీవు కౌసల్యను సుమిత్రను నన్నును నాకొడుకులు రాములక్ష్మణ శత్రుఘ్నుల ముష్వరిను దుఃఖంబునొందునట్లు చేసి నీవుమాత్రము సుఖంబుగానుండుము. ౯౧

శాశ్వతంబై గుణంబుల వినుతికెక్కినదియై యశోభ్యంబై నాచేతను రామునిచేతను విడువఁబడి యుండు నీయిక్ష్వాకురాజ్యంబు నిప్పుడు నీవు ఆకులంబుగాఁ బాలించెదవు. ౯౨

రాము నడవికిఁ బంపుటను విని భరతుఁడు సంతోషమునొందునేని నేను మృతుఁడగునప్పుడు నాకు భరతుఁడు చమర్క్రియలు సేయఁదగఁడు.

అయ్యో! దుష్టురాలా! నాకు శత్రువైనదానా! కైకేయీ! రాముని యందు బ్రియంబుగలదానవగుము. ౯౪

మృతే మయి గతే రామే వనం పురుషపుఙ్గవే,
నే దానీం విధవా రాజ్యం సపుత్రా కారయిష్యసి. ౯౫
త్వం రాజపుత్రీవాదేన న్యవసో మమ వేశ్మని,
అకీర్తి శ్చాతులా లోకే ధ్రువగ పరిభవశ్చ మే. ౯౬
సర్వభూతేషు చావజ్ఞా యథా పాపకృత స్తథా,

కథం రథై ర్విభు ర్యాతా గజా శ్వై శ్చ ముహు ర్ముహుః.౯౭
పద్భ్యాం రామో మహారణ్యే ఇతో నే మే విచరిష్యతి,

యస్య త్వాహోరసమయే సూదాగ సుణ్డలధారిణః. ౯౮
అహంపూర్వాగ వచ న్తి న్మ ప్రథ స్తం పానభోజనమ్,
స కథం ను కషాయాణి తిక్తాని కటుకాని చ. ౯౯
భక్షయ న్వన్య మాహారం సుతో మే వ ర్తయిష్యతి,

మహార్హ శస్త్ర సంవీతో భూత్వా చిరసుఖోషితః. ౧౦౦
కాషాయపరిధాన స్తు కథం భూమౌ నివత్స్యతి,

ఇ త్యేత ద్దారుణం వాక్య మేవంవిధ మచి న్తితమ్. ౧౦౧
రామ స్యారణ్యగమనం భరత స్యాభిషేచనమ్,

ధి గస్తు మోమితో నామ శతా స్వార్థపరా సుదా. ౧౦౨
న బ్రవీమి స్త్రియ సురా భరత సైవ మాతరమ్,

నేను మృతుఁడయి పురుషశ్రేష్ఠుఁడగురాముఁడు ఏనంబునకుఁబోయిన పిమ్మట వీపు మండమోపివై నీకొడుకు భరతుఁగూడి దొరతనమునేయుదువు

నీ వొకయనిష్టంబవు; రాచకొమార్తెయనెడుకూపంబునవాయింటనుండితివి; అందువలనఁ బాపిష్ఠనగుఁబోలె నాకు ఈలోకంబున సాటిలేని యపకీర్తియును ఎన్నటికిఁ దఱుఁగని తిరస్కారంబును సమస్తజంతువులయొద్దుట నల్పత్వంబును గలిగినవి. ౯౬

నాప్రియపుత్రుఁడు ప్రభుఁడునగు రాముఁడు పలుమాఱు రథంబులు గజంబులు గుఱ్ఱంబులు మొదలగు దివ్యయానంబులం దిరుగుచుండియిప్పుడు మహారణ్యంబునందుఁ బాదంబుల నెట్లు తిరుగఁగలఁడు? ౯౭

ఎవ్వఁడు భుజింపఁగోరఁగానే కుండలంబులచే నలంకృతులగు ఏంటవాండ్రు "నేను ఏంటచేసెదను. నేను ఏంటచేసెదను" అని పరువులిడుచుఁ బ్రశస్తంబులైన పానీయభోజనంబులను ఏండుచుండిరో అట్టి నాకొడుకు రాముఁడు అడవియందు ఒగరు చేఁదు కారము వీనితోఁగూడిన యాహారంబును భుజింపుచు నెట్లు జీవింపఁగలఁడు? ౯౮

రాముఁడు అతిశ్లాఘ్యంబులగు వస్త్రంబులనుధరించి యెంతకాలంబు గూర్చుండినను బహుసుఖంబుగానుండు నాస్తరణంబులపైఁ బరుండియుండియుఁక వనంబునఁ గాపాయవస్త్రంబులఁ గట్టుకొని నేలపైఁబరుండి యెట్లుండఁగలఁడు? ౧౦౦

"రాముఁ డడవికిఁబోవుట. భరతుఁడు పట్టాభిషిక్తుఁడగుట" యిట్టి దారుణమయిన యీమాటను ఎంతమాత్రము నాలోచింపక యెవ్వఁడు నీకుపదేశించినాఁడు? ౧౦౧

స్త్రీలందఱు తెలియకుండునట్లు కీడుసేయువారలు ఎల్లప్పుడును దమకార్యమునందే యాసక్తులు ఇతరులకార్యము నెంతైనను సరకుసేయరు; స్త్రీలందఱు మండిపోవ్వరుగాక; అయితే పతివ్రతలగు స్త్రీలున్నారు; కావున ఈ స్త్రీలనఁదఱంను నేను నిందింపనొల్లను; భరతునితెల్లియయిన కైకేయినిమాత్రమే నిందించెదను. ౧౦౨

అనర్థభావే ఽర్థపరే! నృంశసే
మమానుతాపాయ నివిష్టభావే!. ౧౦౩
కిమప్రియం పశ్యసి మున్మిత్రం
హితానుకారిణ్యథవా ఽపి రామే,
పరిత్యజేయుర్ధి పితరో హి పుత్రా
న్భార్యాం పతింశ్చాపి కృతానురాగాః. ౧౦౪
కృతన్నం హి సర్వం కుపితం జగత్యా
ద్బల ష్టైవ రామం వ్యసనే నిమగ్నమ్,
అహం సుత ర్దేవకుమారరూప
మలజ్కృతం తం సుత మా వ్రజన్తమ్. ౧౦౫
నన్దామి పశ్య న్నపి దర్శనేన
భవామి దృష్ట్వా చ పున ర్యు వేవ,

వినా ఽపి సూర్యేణ భవే త్పృథివ్యా
రవర్షతా వజ్రధరేణ వా ఽపి. ౧౦౬
రామం తు గచ్ఛన్త మితస్సమీక్ష్య
జీవే న్న కశ్చి త్పురీతి చేతనా మే,
వినాశకామా మహితా మమిత్రా
మా వాసయం మృత్యు మివాత్మన స్త్వామ్. ౧౦౭
చిరం బతా ఽ జ్ఞాన ధృతా ఽసి సర్పీ
మహావిషా తేన హతో ఽస్మి మోహాత్,

మయా చ రామేణ చ లక్ష్మణేన

ఇతరుల కన్నముగలిగిరీతి నభిప్రాయముగలదానవు; స్వకార్యధురం
ధరురాలవు; దయలేనిదానవు; నన్ను దుఃఖింపఁజేయుటకై యే యిట్టి దురభి
ప్రాయంబు నవలంబించినదానవు; నేను నీ కేమికీడుచేసినాను? లేక లోక
మున కంతయు హితముసేయురాముఁడుగాని నీ కేమికీడు గావించినాఁడు?

ప్రేమగలవారయినను దండ్రులు కొడుకులను విడువవచ్చును; అట్లు
పెనిమిటులను భార్యలు విడువవచ్చును; అయితే నేను రామునివిడువఁగా
దుఃఖంబునఁ గుందుచుండు రామునిఁజూచినంతనే ప్రపంచమునందు జంగ
మంబులను స్థావరంబులనుగూడ అన్నియుఁ గోపంబుగొందును. ౧౦౪

లోకంబున నితరులకువలె నాకుమాత్రము పుత్రునియందు సాధారణ
ప్రేమంబెకాదు. విలక్షణంబుగానున్నది. నాకు దేవకుమారుఁడుఁబోలె సహజ
సుందరుఁడై భూషణంబుల నలంకరింపఁబడి మత్తగజేంద్రగమనంబున నా
యొద్దకువచ్చుచున్న రాముని దర్శన జూడఁగానే బహుసంతోషముగలుగు
చున్నది. అంతి నాసమీపమునవచ్చియున్న యతనిం జూచితినేని నే నతి
వృద్ధుఁడ నైనను నాకప్పుడు యౌవనంబు గలిగినవానికిఁబోలె దేహపుష్టి
వీర్యోత్సాహంబులు గలుగుచున్నవి. ౧౦౫

సూర్యుఁడులేకున్నను ఇంద్రుఁడు వానగురియింపున్నను లోకంబులు
చక్కఁగానుండును గాని రాముఁడు ఇచ్చటనుండి వనంబునకుఁ బోవుటను
జూచునేని యొక్కజంతువయినను జీవింపఁజాలదు అని నాయభిప్రాయము.

నాచేటుఁగోరుచు నాకుఁ గీడుసేయుదానవై శత్రువై మృత్యువు
బోలెనున్న నిన్ను నే నింతకాలం బజ్ఞానంబున నాయింట నుంచుకొంటిని.
అతివేగంబగువిషముగల సర్పంబవగు నిన్నుఁ దెలియక బహుకాలము ఆంకం
బునఁ జేర్చుకొనియుంటఁజేసి యిప్పుడు నీచేత నేను జంపఁబడినాను ౧౦౬

నాచేతను లక్ష్మణునిచేతను రామునిచేతను విడువఁబడి భరతుఁడు
నిన్నుఁగూడి పట్టణంబుననుండుజనులను రాజ్యంబుననున్నజనులను బంధు

ప్రశాస్తు హీనో భరత స్త్వయా సహ. ౧౦౪
పురం చ రాష్ట్రం చ నిహత్య బాన్ధవా
న్మమాహితానాం చ భవాభిహర్షిణీ,
నృశంసవృత్తే! వ్యసనప్రహారిణి!
ప్రసహ్య వాక్యం య దిహాద్య భాషసే. ౧౦౫
న నామ తే కేన ముఖా త్పత స్త్యధో
విశీర్యమాణా దశనా స్సుహృత్సధా,
న కించి దా హితమప్రియం వచో
న వేత్తి రామస్య చరుషాణి భాషితుమ్. ౧౦౬
కథం ను రామే హ్యభిరామవాదిని!
బ్రవీషి దోషా న్గుణనిత్యసమ్మతే,

ప్రతాప్య వా ప్రజ్వల వా ప్రణశ్య వా
సహస్రశో వా స్ఫుటితా మహీం వ్రజ. ౧౦౭
న తే కరిష్యామి వచ స్సుదారుణం
మ మాహితం కేకయరాజపాంసని,

తురోపమాం నిత్య మసత్ప్రియంవదాం
ప్రదుష్టభావాం స్వకులోపఘాతినీమ్. ౧౦౮
న జీవితుం త్వాం విషహే ఽమనోరమాం
దిధక్షమాణాం హృదయం సబాంధవమ్,
న జీవితం మే ఽస్తి వినా ఽత్మజే నా ఽత్మవతః కుతో రతిః. ౧౦౯
మ మాహితం దేవి! న కర్తు మర్హసి
స్పృశామి పాదా వపి తే ప్రసీద మే,

ఫల నందఱఁ జంపి దొరతనము సేయుఁగాక. నీవును నాశత్రువులపైఁ బ్రీతి సంతోషంబులఁ నెఱపుచుండుము. ౧౦౯

దయలేనివ్యాపగముగలదానా! ఆపత్కాలమునందుఁ బ్రహరించుదానా! నీ విప్పుడు నాయెదుట భార్యయుండవలసినక్రమంబు నతిక్రమించి స్వాతంత్ర్యంబున నిట్టి క్రూరవాక్యంబు లాడుచున్నావే, ఎందువలన నిప్పుడు నీనోటనుండి పండ్లన్నియు వేయిపతియలుగాఁ బగిలి నేలంబడవు?

రాముఁడు కొంచెమయినను హితంబు కానిమాటనుగాని ప్రియంబు గానిమాటనుగాని పలుకఁడు. పరుషంబుగా మాటలాడుటకే యతనికిఁ జెలియగు. ఆట్లు సర్వజనులకును ప్రియంబులయినమాటలాడువాఁడును గుణవంతుఁడని యందఱిచేతను గొనియాడఁబడువాఁడునను రామునియందు ఆరణ్యంబునకుఁ బంపవలసినదోషంబు లేమియున్నవని చెప్పఁగలవు? ౧౧౦

కైకయురాజకులంబున వారలను జెఱపుటకై పుట్టినదానా! నీవుగుఱిఖుంబునొందుము; కోపంబున మండిపొమ్ము; పర్వతమునుండి వేయిపతియలుగా వితిగి నేలంబడుము; ఏమైనను జేసికొనుము; నీనేమిచేసినను బరమదారుణంబును నాకుఁ గీడుగావించునదియుఁ గావున నీవు కోరినదాని నేఁ జేయుట లేదు. ౧౧౧

మంగలకత్తియుఁబోలె నతిక్రూరురాలవై యెప్పుడును కపటప్రియవాక్యంబులు వలుకుచు గుప్టాభిప్రాయంబుగలిగి నాకులంబును నశింపఁజేయ నిశ్చయించి నామనంబునకు దుఃఖంబుసేయుచు నాప్రాణంబును నాహృదయంబును దహింపఁగోరుచున్న నీవు జీవించియుండుటఁ జూడనొల్లను.

నేను జీవించియే యుండనేరను; నా కిఁక సుఖం బెక్కడిది? ఒక వేళ జీవించియున్నను నాకొడుకు రాముఁడు లేనప్పుడు నా కెక్కడిది సంతోషము? నీవు నాకు భార్యవు కావున నాకు నీవు కీడుసేయరాదు; నీపాదంబులఁ బట్టుకొనెదను; నాకుఁ బ్రసన్నవగుము. అని దశరథుండు కైకేయితోఁ జెప్పెను. ౧౧౩

స భూమిపాలో విలప న్ననాథవత్
స్త్రియా గృహీతో హృదయే2తిమాత్రయా. ౧౧౯
పపాత దేవ్యా శ్చరణౌ ప్రసారితా
వుభా వసంస్పృశ్య యథా2 2తురస్థధా.

ఇతి శ్రీమదయోధ్యాకాణ్డే ద్వాదశ స్సర్గః ౧౨.

త్ర యో ద శ స్స ర్గః.

అతదర్హాం మహారాజం శయాన మతథోచితమ్,
యయాతి మివ పుణ్యాన్తే దేవలోకా త్పరిచ్యుతమ్. ౧
అనర్థరూపా సిద్ధార్థా హ్యభీతా భయదర్శినీ,
పున రాకారయామాస త మేవ పర మంగనా. ౨

త్వం కత్థసే మహారాజ! సత్యవాదీ దృఢవ్రతః,
మమ చేమం వరం కస్మా ద్విధారయితు మిచ్ఛసి. ౩

ఏవ ముక్త స్తు కైకేయ్యా రాజా దశరథ స్తదా,
ప్రత్యువాచ తతశ్శ క్రుద్ధో ముహూర్తం విహ్వలన్నివ. ౪
మృతే మయి గతే రామే వనం మనుజవుఙ్గవే,
హ న్తానార్యే! మ మామిత్రే! సకామా సుఖినీ భవ. ౫

భూమిని పాలించునట్టి దశరథుఁడు స్త్రీమర్యాదనతిక్రమించియున్న కైకేయి యధీనమయిన మనసుగలవాఁడు గావున దాని నిగ్రహింపలేక అనాథునియట్లు విలపించుచు "ఇతఁడు నమస్కరించునేమో దానిఁ గాకుండఁజేయవలె" నని కైకేయి తలఁచి మటియొక్కప్రక్కఁ బాదంబులఁ జాఁచుటఁబలన వానిస్పృశింపక వ్యాధిగ్రస్తుఁడు ఉన్నట్టుండి దౌర్బల్యంబున నేలంబడునట్లు నేలంబడెను. ౧౧౪

ఇది పండ్రెండవసర్గము.

పదుమూఁడవ సర్గము.

అట్టిగుగ్గిళం బనుభవింపఁదగనివాఁడును, అట్లు నేలంబరుండియుండఁదగనివాఁడును,బుణ్యాంబంతయుఁ దతీఁగినపిమ్మటను భూమిపిచ్చిన యయాతియుంబోలెఁ జూపట్టుచున్నవాఁడు నగు దశరథమహారాజుఁ జూచి పాపిష్ఠురాలై సిద్ధంబుగాని ప్రయోజనంబుగల్గదై బరాపవాదమునుండి భయపడక దశరథునకుఁ గల్గియుండుభయంబును గణింపక దశరథుని వెఱపించుదున్న కైకయి మఱల నావరంబు లివ్వవలయునని చెప్పుటకైయే సంబోధించెను. ౨

దశరథమహారాజా! నీవు "నేను దబ్బఱలాడను; పట్టినవ్రతంబు విడువను" అని నిన్నుఁ బొగడుకొనుచున్నావే; ఎందువలన నాకిచ్చెదననిచెప్పిన వరంబు నివ్వనొల్లక గట్టిగాఁ బట్టుకొనియున్నావు? అని కైకేయి దశరథునితోఁ జెప్పెను. ౩

దశరథమహారాజప్పుడు కైకేయిచెప్పినమాటవిని కోపంబునొంది కొంచెమునేపు మూర్ఛపోయి యంతఁ దెలివొంది యిట్లని చెప్పెను. ౪

ఆశ్చర్యము! ఇట్టికార్యము నే నెచ్చటను జూడలేదు! దుష్టురాలా! నాకు శత్రువైనదానా! నేను మరణంబునొంది రాముఁడు వనంబునకుఁ బోయినపిమ్మట నీవు నీకోర్కి లీడేర్చుకొని సుఖంబుగానుండుము. ౫

స్వర్గేఽపి ఖలు రామస్య కుశలం దైవతైః రహమ్,
ప్రత్యాదేశా దభిహితం ధారయిష్యే కథం బత. ౬

కైకేయ్యాగ ప్రియకామేన రామగ స్ప్రవ్రాజితో మయా,
యది సత్యం బ్రవీ మ్యేత త్త దసత్యం భవిష్యతి. ౭

అపుత్రేణ మయా పుత్ర శ్శ్మశానేన మహాతా మహా,
నా మో లబ్ధో మహా బాహు స్స కథం త్యజ్యతే మయా. ౮

శూర శ్చ కృతవిద్య శ్చ జితకోధ్ధః క్షమాపరః,
కథం కమలపత్రాక్షో మయా రామో విహాన్యతే. ౯

కథ మిన్దీవరశ్యామం దీర్ఘ బాహుం మహాబలమ్,
అభిరామ మహం రామం ప్రేషయిష్యామి దణ్డకాన్. ౧౦

సుఖానా ముచిత స్సై వ దుగిఖై రనుచితస్య చ,
దుగిఖం నా మానుపశ్యేయం కథం రామస్య ధీమతః. ౧౧

యది దుగిఖ మకృతాఽద్య మమ సంక్రమణం భవేత్,
అదుగిఖార్హస్య రామస్య తత స్సుఖ మవాప్నుయామ్. ౧౨

శృంశసే! పాపసజ్కల్పే! రామం సత్యపరాక్రమమ్,
కిం విప్రియేణ కైకేయి! ప్రియం యోజయసే మమ. ౧౩

నేను స్వర్గమునకుఁబోయినను అచ్చట దేవతలు రామునిక్షేమంబును గూర్చి తిరస్కారపూర్వకంబుగాఁ జెప్పుమాటలను నేనెట్లు సహింతుమంగును? అచ్చటను నాకు దుఃఖమే కలుగును. అయ్యో! ౬

"కైకేయికి మున్ను రెండువరంబు లిచ్చియుంటిని. ఆవరంబులలో నొకటికిఁగా రాము నడవికిఁ బంపినాను" అని సత్యంబైన యీమాటను జెప్పుగునేని యింతపమున్ను నేను రామునితో "నీకు రేపు రాజ్యం బిచ్చెదను" అని చెప్పినమాట యసత్యమగును. ౭

నేను మున్ను కొడుకులులేకుండి బహుక్రమంబులుపడి చుర్లభుండును మహాబాహుండునగు రామునిఁ గొడుకునుగాఁ బడసినాను. అట్టి రాముని నేనెట్లు విడువఁగలను? ౮

యుద్ధమునం దెంతమాత్రము భయంబులేనివాఁడై సమస్తవిద్యలు నేర్చి కోపంబును జయించి యెఱ్ఱగలిగి తామరపూఁబోలుఁబోలు విశాలంబులగు నేత్రంబులతో వెలుంగుచుండు రాముని నేనెట్లడవికిఁ బంపుదును? ౯

నల్లకలువవలెంబోలె శ్యామవర్ణంబుగలిగి దీర్ఘబాహుండై యధిక బలంబుగలవాఁడై సర్వాంగసుందరుఁడై యుండురాముని నేనెట్లు దండకారణ్యంబున కంపుదును? ౧౦

సుఖంబు లనుభవించుటకు మాత్రమె తగినవాఁడును దుఃఖం బనుభవింపఁగనివాఁడును బుద్ధిమంతుఁడు నగురామునికి దుఃఖంబురాఁగా దానినేనెట్లు చూడఁగలను? ౧౧

ఇప్పుడు దుఃఖ మనుభవించుట కెంతమాత్రము దగినవాఁడు కానట్టి రామునకు దుఃఖంబు నేయకయే నేను మరణంబునొందుదునేని యదియొ నాకు సుఖంబు. ౧౨

దయలేనిదానా! పాపిష్ఠురాలా! కైకేయీ! నాకుఁ బ్రియుండును సత్యపరాక్రముఁడునగు రాము నరణ్యంబునకుఁ బోవలయునని యేలకోరుకున్నావు? ౧౩

అకీర్తి రతులా లోకే ధ్రువ పరిభవ శ్చ మే,

తథా విలపత స్తస్య పరిభ్రమిత చేతసః. ౧౪
అ స్త మభ్యగమ త్సూర్యో రజనీ చాభ్యవ ర్తత,
సా త్రియామా తదా ఽఽ ర్తస్య చన్ద్రమణ్డలమణ్డితా. ౧౫
రాజ్ఞో విలపమానస్య న వ్యభా సత శర్వరీ,

తస్యై వోష్ణం వినిశ్వస్య వృద్ధో దశరథో నృపః. ౧౬
విలలా పా ర్తవ ద్దుఃఖం గగనా స క్తలోచనః,

న ప్రభాతం త్వ యేచ్ఛామి నిశే! నక్షత్రభూషణే!. ౧౭
క్రియతాం మే దయా భద్రే! మయా ఽయం రచితో ఽఞ్జలిః,

అథవా గమ్యతాం శీఘ్రం నాహ మిచ్ఛామి నిర్ఘృణామ్. ౧౮
నృశంసాం కైకయీం ద్రష్టుం యత్కృ తే వ్యసనం మహత్,

ఏవ ముక్త్వా తతో రాజా కైకేయీం సంయతాఞ్జలిః. ౧౯
ప్రసాదయా మాస పునః కైకేయీం చేద మబ్రవీత్,
సాధువృ తస్య దీనస్య త్వద్గతస్య గతాయుషః. ౨౦
ప్రసాదః క్రియతాం దేవి! భద్రే రాజ్ఞో విశేషతః,

శూన్యేన ఖలు సుశ్రోణి! మ యేదం సముదాహృతమ్. ౨౧

ఇందువలన నాకు ఇంకనెచ్చటను పాటిలేని యపకీర్తియును ఇంక నెప్పటికిని దఱుఁగని యవమానంబును గలుగును. అని దశరథుఁడు కైకేయి కిఁ జెప్పెను.

అట్లు దశరథుఁడు తిరుగుడువడినహృదయంబుతోఁ విలపించుచుండఁగా సూర్యుఁ డస్తమించెను; రాత్రివచ్చినది. ౧౪

ఆరాత్రి చంద్రమండలముచే నలంకరింపఁబడినదయ్యో నట్లు దుఃఖితుఁడయి విలపించుచున్న యాదశరథమహారాజునకు ఎంతమాత్రము సంతోషము గల్గింపలేదు. ౧౫

వృద్ధుఁడగు నాదశరథమహారాజు ఆలాగే వేఁడి నిట్టూర్పులువుచ్చి రోగాదులఁ బీడింపఁబడినవానిపోల్కి నాకాశంబుఁజూచి వినువారికిని దుఃఖము గల్గునట్లుగా నిట్లని విలపించెను. ౧౬

నక్షత్రములచే నలంకరింపఁబడినరాత్రీ! నీవు తెల్లవాఱవలదు; నాయందు దయయుంచుము. ఇదిగో చేతులుమొగిడ్చి నీకు నమస్కరించుచున్నాను. ౧౭

ఆటుగాదేని యీరాత్రి శీఘ్రముగాఁ దెల్లవాఱుఁగాక. నా కిట్టిమహాదుఃఖమును గల్గించునట్టి నిర్దయురాలును క్రూరురాలునగుకైకేయిఁ జూడ నాకిష్టములేదు. అని దశరథుఁడు విలపించెను. ౧౮

ఇట్లు విలపించి యంత దశరథమహారాజుచేతులుమొగిడ్చికొని మఱలఁ గైకేయి ననునయింపుచుఁ గైకేయితో నిట్లని చెప్పెను. ౧౯

కైకేయీ! నీవు మంగళస్వరూపిణివి; నాకుభార్యవు; ఇన్నిదినములు మంచియాచారములు గలిగియున్నవాఁడను; దుఃఖితుఁడను; నిన్నుశరణొందియున్నవాఁడను; నేఁడో రేపో చావంబోవువాఁడను; విశేషించి నీకుఁ బ్రభుఁడను; అట్టినేను అసత్యంబునొందకుండ మహావ్యసనంబున మునుఁగకుండ నామీఁద ననుగ్రహంబు నేయుము. ౨౦

సుందరములయిన పిఱుఁదులుగలకైకేయీ! నే నీమాటను ఎవ్వరునులేనిచోటఁ జెప్పలేదు. రాజులు మున్నగువారు వినుచుండఁగాఁ జెప్పినాను.

కురు సాధు ప్రసాదం మే బాలే! సహృదయా హ్యసి,

ప్రసీద దేవి! రామో మే త్వద్దత్తం రాజ్య మవ్యయమ్. ౩౨
లభతా మసితాపాఙ్గే! యశశ్చ పర మవాప్నుహి,

మను రామస్య లోకస్య గురూణాం భరతస్య చ. ౩౩
ప్రియ మేత ద్ధురుశ్రోణి! కురు చారుముఖేక్షణే!,

విశుద్ధభావస్య సుదుష్టభావా
తా మేకృణ స్యాశ్రకలస్య రాజ్ఞః. ౨౪
శ్రుత్వా విచిత్రం కరుణం విలాపం
భర్తు ర్న శేంసా న చకార వాక్యమ్,
తత స్సరాజా పున రేవ మూర్ఛితశ
ప్రియా మదుష్టాం ప్రతికూలభాషిణీమ్ ౩౫
సమీక్ష్య పుత్రస్య వివాసనం ప్రతి
ష్ఠితౌ విసంజ్ఞో నిపపాత దుఃఖితః,
ఇతీవ రాజ్ఞో వ్యథితస్య సా నిశా
జగామ ఘోరం శ్వసతో మనస్వినః ౩౬
విబోధ్యమానశ్చ ప్రతిబోధనం తదా
నివారయామాస స రాజసత్తమః.

ఇతి శ్రీమదయోధ్యాకాణ్డే త్రయోదశ స్సర్గః. ౧౩.

కావున నీవు నన్ను బాధింపవలదు. నాయందుఁ జక్కఁగా నను గ్రహంబుంచుము. నీవు మంచిమనసుగలదానవు. ౨౧

నల్లనికడకండ్లుగల కైకేయీ! కోపంబువిడువుము. నీ వేవరబలంబున నావలన రాజ్యంబునుగ్రహించి మఱల నవ్యయంబగు నారాజ్యంబు రామున కిచ్చి ముల్లోకంబులను వినుతికెక్కినకీర్తిం బొందుము. ౨౨

పెద్దపిఱుఁదులు గలదానవు, సుందరముఖంబును సుందరములయిన కండ్లును గలదానవగు కైకేయీ! నీవు వరంబునకై నావలన రాజ్యంబుగ్రహించి మఱల నీవే రామున కిత్తువేని నాకు రామునకును బ్రహ్మచమునకును గురువులకును భరతునకునును సంతోషంబగును. ఇట్లుచేయుము. అని దశరథుఁడు కైకేయితోఁ జెప్పెను. ౨౩

మిక్కిలియు దుష్టమయిన హృదయముగలదియును క్రూరురాలునగు కైకేయి పరిశుద్ధహృదయుఁడును దుఃఖంబుచే నెఱ్ఱనైనకండ్లుగల్గి కన్నీళ్లతో నిండియుండువాఁడునగు దశరథమహారాజు నానావిధముగా వినువారికిని దయగల్గునట్లుగా నెంతవిలపించినను అతనిమాటప్రకారము చేయలేదు. ౨౪

అంత నాదశరథమహారాజు పూర్వము తనకు మిగుల ననుకూలయై పతివ్రతగానున్న యాకైకేయి యిప్పుడు రాము నడవికిఁ బంపుమని యంత ప్రతికూలముగా మాటలాడుటఁజూచి చేయునదిదోఁచక దుఃఖమున మఱల మూర్ఛనొంది దేహంబు మఱచి నేలంబడెను. ౨౫

ఇట్లు మంచిమనసుగల దశరథమహారాజు దుఃఖితుఁడై చూపరులకు భయముగల్గునట్లు నిట్టూర్పులు వుచ్చుచుండఁగానే యారాత్రి గడచినది. అంతఁ బ్రాతఃకాలమునందు వైతాళికప్రభృతులు దశరథుని మేలుకొలుప నారంభింపఁగానే దశరథుఁడట్లు మేలుకొలుప నక్క అలేదని యాజ్ఞాపించెను. ౨౬

ఇది పదుమూఁడవసర్గము.

చతుర్దశ స్సర్గః.

పుత్రశోకార్దితం పాపా విసంజ్ఞం పతితం భువి,
వివేష్టమాన ముద్వీక్ష్య సైషా కౌసల్యకా మిదమబ్రవీత్. ౧
పాపం కృత్వైవ కిమిదం మమ సంప్రత్య సంశ్రవమ్,
శేషే క్షితితలే సన్నః స్థిత్యాం త్వం స్థాతు మర్హసి. ౨

ఆహు స్సత్యంహి పరమం ధర్మం ధర్మవిదో జనాః,
సత్య మాశ్రిత్య హి మయా త్వం చ ధర్మం ప్రచోదితః. 3

సంప్రత్య శైబ్య శ్యేనాయ స్వాం తనుం జగతిపతిః,
ప్రదాయ పక్షిణే రాజ్ఞ! జగామ గతి ముత్తమామ్. ౪

తథా హ్యాలర్క స్త్రేజస్వీ బాహ్మణే వేదపారగే,
యాచమానే స్వకే నేత్రే ఉద్ధృత్య సుమనా దదా. ౫

సరితాం తు పతి స్సత్యాం మర్యాదాం సత్య మన్వితః,
సత్యానురోధా త్సముయే స్వాం వేలాం నాతివర్తతే. ౬

సత్య మేకపదం బ్రహ్మ సత్యే ధర్మ్మ ప్రతిష్ఠితః,
సత్యమే వాశ్రయా వేదా స్సత్యేనై వాప్యతే పరమ్. ౭

సత్యం సమనువర్తస్వ యది ధర్మే ధృతామతిః,
సఫల స్సమయో మేఽస్తు వరదో హ్యసి సత్తమ. ౮

పదునాలవసర్గము.

పాపిష్ఠురాలయిన యాకైకేయి పుత్రదుఃఖమునఁ బీడింపఁబడినవాఁడై మైమఱచి నేలఁబడిపోరలుచున్న దశరథమహారాజుఁజూచి యిట్లని చెప్పెను.

నీవు నాకు వరంబిచ్చెదనని ప్రతిజ్ఞచేసి ప్రతిజ్ఞతప్పుటచే నధర్మంబునే యాచరించి యిట్లు దుఃఖితుఁడవై నేలంబరుండియున్నావు. దీనినే మియుఁ బ్రయోజనంబులేదు. నీవు సత్యంబు పరిపాలించుట యను మర్యాద నవలంబింపుము. ౧

ధర్మము నెఱిఁగినపెద్దలు "సత్యంబే పరమధర్మం" బని చెప్పుచుందురుగదా! నేను సత్యరూపంబగు పరమధర్మము నవలంబించియే వరం బిమ్మని నిన్నడిగినాను. ౩

దశరథమహారాజా ! మున్ను శైబ్యుఁడనురాజు ప్రతిజ్ఞచేసి దానిప్రకారము పక్షియైన డేగకొఱకుఁ దనదేహముఁ గోసియిచ్చి యుత్తములోకంబుఁ బొందెను. ౪

అట్లు మహాప్రభావుఁడగు నలర్కుఁడు తననేత్రంబుల వేదపారగుండగు నొకబ్రాహ్మణుఁడు యాచింపఁగా నెంతమాత్రమును మనంబునఁ దుఃఖంబునొందక దననేత్రంబులఁ బెఱికి ఆబ్రాహ్మణున కిచ్చెను. ౫

నగులకన్నిటికిని ప్రభువయిన సముద్రుఁడును సత్యంబు ననుసరించియే తనకు వృద్ధికలుగుకాలంబులంగును మిక్కిలియుఁ జిన్నదైనచెలియలికట్టను దాఁటకున్నాఁడు. ౬

సత్యమే పరమప్రాప్యంబును ఓంకారరూపంబునగు బ్రహ్మము; సత్యమునందే ధర్మమంతయుఁ బ్రతిష్ఠింపఁబడియున్నది; నిత్యములగు వేదములన్నియు సత్యమే ప్రధానమని చెప్పుచున్నవి; సత్యమున్నచో పరమపురుషార్థంబగుమోక్షము నొందవచ్చును. ౭

నీవు అందఱిలోను శ్రేష్ఠుఁడవని వినుతికెక్కినవాఁడవు. నీకు ధర్మమునందు బుద్ధిస్థిరంబుననుండుచుసత్యంబునకన్ననధికంబగు నొండుధర్మం

ధర్మ్యా మైశ్య వాభికామార్థం మమ చైవాభిచోదనాత్,
ప్రవ్రాజయ సుతం రామం త్రిరాత్రం తూష్ణీం బ్రవీ న్యహమ్.
సమయం చ మమాఽద్యేమం యది త్వం న కరిష్యసి,
అగ్రతస్తే పరిత్యక్తా పరిత్యక్ష్యామి జీవితమ్. ౧౦

ఏవం ప్రచోదితో రాజా కైకేయ్యా నిర్విశఙ్కయా,
నాశక త్సాధు మున్మోక్తుం బలి రిన్ద్రకృతం యథా. ౧౧

ఉచ్చాభ్యా న్తహృదయ శ్చాపి వివర్ణవదనోఽభవత్,
స ధురోర్యో వై పరిస్పన్ద న్యగచక్రా న్తరం యథా. ౧౨

విహ్వలాభ్యాం చ నేత్రాభ్యా మపశ్య న్నృప భూసతిః,
కృచ్ఛ్రాద్దైర్యేణ సం స్తభ్య కైకేయీ మిద మబ్రవీత్. ౧౩

య స్తే మన్త్రకృతఃి పాణి రగ్నౌ పాపే! మయా ధృతః,
తం త్యజామి స్వజం చైవ తవ పుత్రం సహా త్వయా. ౧౪

ప్రయాతా రజనీ దేవి సూర్య స్యోదయనం ప్రతి,

బులేదు కావున సత్యంబు ననుసరింపుము; నేను గోరినపని౦బు సఫలముగాఁ జేయుము; నీవందతికిని వరంబుల నిచ్చువాఁడవు గదా! ౮

ఇప్పుడు ధర్మంబు సిద్ధించుటకొఱకును నేను భ్రోరించుటకొలదనను నీకొడుకును రాము నడవికిఁబంపుము; నేను నీకు ముమ్మాటులు చెప్పుచున్నాను.

పూజ్యుఁడవగుదశరథుఁడా! నీవు నేనుగోరినట్లు రామునడవికిఁ బంపకుంగువేని నేను నీచే నిట్లు విడువఁబడినదానవై జీవింపఁజాలను; నీయెదుటనే ప్రాణంబులు విడిచెదను. అని కైకేయి దశరథునితోఁ జెప్పెను. ౧౦

దశరథమహారాజిట్లు కైకేయి నిర్భయంబుగాఁ జెప్పినమాటలువిని బలిచక్రవర్తి వామనునకు మూఁడడుగులనేలయిచ్చెదనని మొదటజెప్పి యాపిమ్మట నది విపరీతమయినను సత్యపాశమును బడలించుకొనఁజాలనట్లు ముందుకైకేయి కిచ్చెదనని ప్రతిజ్ఞజేసినవాఁడు కావున సత్యపాశమును విడిపించుకొనఁజాలడయ్యె. ౧౧

ఆదశరథుండు "కైకేయి కిచ్చెద" నని చెప్పినసత్యవాక్యంబు దప్పటకును ప్రియసుతుఁడగు రాముని వనంబునకుఁ బంపుటకును జాలక బండికాఁడికిని చక్రంబునకును నడుమఁ గట్టబడియుండు న్యాయశిక్షఁగి తిరుగుడుపడుచున్న హృదయంబుతోను దుఃఖంబున వెల్లఁబాతినముఖంబుతోను మిన్నకుండెను. ౧౨

దుఃఖంబునఁ గలఁకఁబొందినకండ్లతో నంధుండుఁబోలె నున్నదశరథమహారాజును గ్టంబున దుఃఖంబు నడఁచుకొని కైకేయింజూచి యిట్లని చెప్పెను. ౧౩

పాపిష్ఠురాలవగు కైకేయీ! నే నగ్నిసమీపంబున మంత్రపురస్సరంబుగాగ్రహించిన నీహస్తంబు నిప్పుడు విడిచెదను. ఇంక నీవు నాకు భార్యవు కావు నే నింక నీకు భర్తనుగాను. అట్లు నాకుఁ బుట్టిననీకొడుపునుగూడ నీతోఁగూడ విడిచెదను ౧౪

కైకేయీ! రాత్రిపోయినది, ఇంక సూర్యోదయమయిన పిమ్మట నే

అభిషేకం సంగుజప స్తవ్వీరయిష్యతి నూం ధ్రువమ్ ౧౫
నానాభక్ష్యసంభారై స్తదర్థ ముపకల్పితైః,
రామణ ... యిష్యోమే మృతస్య సలిలక్రియామ్. ౧౬

ఇక్ష్వా సపుత్రశ్చరూ నైవ కర్తవ్యా సలిలక్రియా,
వ్యాహన్తాఽస్మత్సుభాచారో యది ... భిషేచనమ్. ౧౭

నచ శక్ష్యోఽస్మహం ద్రష్టుం దృష్ట్వాపూర్వం తథా సుఖమ్,
పాసూర్వం నిరానన్దం స్సనర్జన మవాఙ్ముఖమ్. ౧౮

తాం తథా బ్రువ ... స్తస్య భూమిపస్య సుసత్కృతః,
ప్రభాతా శర్వరీ పుణ్యా చన్ద్రోపేత్ర శోభినీ. ౧౯

తతస్తు పాపసమాచారా కైకేయీ పార్థివం పునః,
ఉవాచ పరుషం వాక్యం వాక్యజ్ఞా రోషమూర్ఛితా. ౨౦

కిమిదం భాషసే రాజ! న్వాక్యం గరగుజోపమమ్,
ఆనాయయితు మక్లిష్టం పుత్రం రామ మిహార్హసి. ౨౧
స్థాప్య రాజ్యే మమ సుఖం కృత్వా రామం వనేచరమ్,
నిస్సపత్నాం చ మాం కృత్వా కృతకృత్యో భవిష్యసి. ౨౨

సనున్న ఇవ తీక్ష్ణేన ప్రతోదేన హయోత్తమః,
రాజా ప్రచోదితోఽభీక్ష్ణం కైకేయీ మిద మబ్రవీత్. ౨౩

సుతులు రామాభిషేకక్రవ్యంబులతోపచ్చి రామాభిషేకమునుజేయుమని వ
న్నుం దొందరపెట్టుదురు, ఇదినిశ్చేసుము. ౧౫

రామాభిషేకము విఘ్నమొందునేని నాప్రాణంబుపోలను కాన్పున వ
ప్పుసి నాకు రామునిచేతనే యిమ్ము తెర్క్రియలు చేయింపనియ్యును. ౧౬

అసుంగిళ్ళసులు నేయినట్టి కై యీ! నీవు రామునిపట్టాభిషేకమునకు
విఘ్నము సేయుగునేని ఎవ్వుగాని నిశ్చోడుపగాని మృత్యుడైనను నాకు సలిల
క్రియ యొంతమాత్రము చేయరూడదు. ౧౭

నేను మునుపు "రామాభిషేకముచేసెద" నని చెప్పినప్పుడు అట్లు
సంతోషము నొందియున్నజనులను జూచి యిప్పుడు రాముఁడడవికిఁ బోవు
నని వినినంతన సంతోషంబులేక దుఃఖంబునఁ దలపంచి యుండుజనులఁ జూ
డఁజాలను అని దశరథుఁడు కైకేయితోఁ జెప్పెను. ౧౮

మహాత్ముఁడైన నాదశరథమహారాజు ఆట్లుకైకేయితోఁ జెప్పుచుండఁగా
నే చంద్రునిచేతను నక్షత్రములచేతను జెన్నొందుచున్నరాత్రగడచి తెల్లవా
రినది. ౧౯

అంతఁ బాపిష్ఠురాలను మాటలు చెప్పనేర్చినదియు నగుకైకేయి మి
క్కిలియుఁ గోపంబునొంది మఱల దశరథమహారాజుం జూచి పరుషంబులగు
మాటల నిట్లని చెప్పెను. ౨౦

దశరథమహారాజా! మహావ్యాధితో సరియయిన యీపరుషంపుమాట
నేల పల్కెదవు? దుఃఖంబువిడిచి నీకొడుకు రాము నిచ్చటికి రావింపుము. ౨౧

నాకొడుకైనభరతునకు రాజ్యంబొసంగి రాము నడవికిఁ బంపి నాకు
శత్రువులు లేకుండునట్లుచేసి యిట్లు సత్యప్రతిజ్ఞ సాధించినవాఁడవు
కావున నీవు కృతకృత్యుఁడవు కాఁగలవు. ౨౨

ఆదశరథమహారాజు చుఱుకైనమునికోలచే మేలయినగుఱ్ఱము కొట్టఁ
బడునట్లు కైకేయిచేఁ బలుమాఱు కఠినోక్తులఁ బలుకంబడి కైకేయింజూచి
యిట్లని చెప్పెను. ౨౩

ధర్మబన్ధేన బద్ధోఽస్మి నష్టాచ సుమ చేతనా,
జ్యేష్ఠం పుత్రం ప్రియం రామం ద్రష్టు మిచ్ఛామి ధార్మికమ్.

తతస్తి ప్రభాతాం రజనీ ముదితే చ దివాకరే,
ఖ్యస్యే నుఖ శ్రయోగే చ ముహూర్తే చ సమాహి తే. ౧౪
వసిష్ఠో గుహమన్నన్న శ్శిష్యైర్ఋ పరివృతః సదా,
ఉపగ్య హ్యేతు సంభారా స్సర్వవిధేశ పురోత్తమమ్. ౧౫

సిక్తసమ్మార్జితపథాం పతాకో తపశోభితామ్,
విచిత్ర సుసూక్ష్మాం నానాస్రగ్భి ర్వినరాజితామ్. ౧౭
సంహృష్టమనుజో పేతాం సమృద్ధవిపణాపణామ్,
మహోత్సవసమాకీర్ణాం రాఘవార్థే సముత్సుకామ్. ౧౮
చన్దనాగరుధూపై శ్చ సర్వతర ప్రతిధూపితామ్,
తాం పురీం సమతిక్రమ్య పురన్దరపురోపమామ్. ౧౯
దద ర్శాన్తరసంపూర్ణం శ్రేష్ఠం నానాద్విజగణాయుతమ్,
పౌరజానపదాకీర్ణం బ్రహ్మాణై రుపశోభితమ్. ౩౦
యజ్ఞవిద్భి స్సుసంపూర్ణం సర్వసై ర్ఋ పరమద్విజైః,
త దన్తఃపుర మాసాద్య వ్యతిచక్రామ తం జనమ్. ౩౧
వసిష్ఠర చరమ్మీతర పురమర్షి ర్వివేశ చ,
స తత్ప్రశ్య ద్వినిష్క్రా న్తం సుమన్త్రం నామ సారథిమ్. ౩౨
ద్వారే మనుజసింహస్య సచివం ప్రియదర్శనమ్,

త ముపాచ మహాతేజా సుస్నాతవ్రతనం విశారదమ్. ౩౩
వసిష్ఠః శీఘ్ర మాచక్ష్వ నృపతే ర్మా మి హాగతమ్,

నేను ధర్మసారంబుచే బద్ధుఁడనైతి; నాబుద్ధియును నశించినది; ధార్మికుఁడును ప్రియుఁడునగు నాజ్యేష్ఠపుత్రుఁడైనరాముని జూడఁగోరుచున్నాను. అని దశరథుఁడు కైకేయితోఁ జెప్పెను. 27

అంతేఁ దెల్లవాఁడగానే సూర్యుఁడుదయించిన పిమ్మట పట్టాభిషేకంబునకు నిశ్చయింపఁబడిన పుష్యయోగముహూర్తంబు సమీపింపఁగానే యప్పుడు గుణవంతుఁడగు వసిష్ఠుఁడు శిష్యులంగూడి సరయూనదియంగుస్నానము చేసినవాఁడై శీఘ్రముగాఁ బట్టాభిషేకద్రవ్యములుఁ దీసికొని యయోధ్యాపట్టణంబులోనికిం బోయెను. 28

ఆవసిష్ఠుఁడు తడుపఁబడి చిక్కఁబడియుండుమార్గంబులు గలిగి యుత్తమస్త్రీజనంబుల నలంకరింపఁబడి నానావిధపుష్పసంబును నానావిధపుష్పమాలికలను దేజరిల్లుచు సంతోషంబు నొందియున్న మనుష్యులతోఁగూడి విక్రయపదార్థంబులనిండియున్న యంగళ్లతోఁగూడి మహోత్సవంబుల నొప్పుమారాముని పట్టాభిషేకము వినియై చాల నుత్సాహముగలజనుల తోఁగూడి యంతటను చందనాగరుధూపంబుల గుబాళించుచు దేవేంద్రుని పట్టణంబుతో సాటియగుచున్న యాయయోధ్యాపట్టణం బతిక్రమించి నానావిధపక్షులతోఁ గొప్పచుఁ బురజనులతోను గ్రామ్యజనులతోను బ్రాహ్మణులతోను మఱియు యాగవేత్తలు సభికులు సైన యుత్తమబ్రాహ్మణులతోను గూడియున్న దశరథునియంతఃపురంబుఁ జూచెను 29-30

మహర్షియగు వసిష్ఠుఁడు ఆయంతఃపురంబుసొద్దగుఁబోయి, అచ్చట నుండు ద్వారులు మున్నగుజనుల నతిక్రమించి లోనికిఁ బ్రవేశించెను. 31

ఆవసిష్ఠుఁడప్పుడే యింటనుండివచ్చి యచ్చట ద్వారంబుననున్న మనుష్యశ్రేష్ఠుఁడగు దశరథునిమంత్రియుఁ జూపరులకు సంతోషంబు గల్గించువాఁడైనసుమంత్రుఁడనుసారథిం జూచెను. 32

మహాప్రభావుఁడగు వసిష్ఠుఁడు సారథిపుత్రుఁడగు నాసుమంత్రుఁజూచి నేనిచ్చటికి వచ్చితిమన్నాను. అని దశరథమహారాజునకు శీఘ్రంబుగాఁ జెప్పుము అనిచెప్పెను. 33

ఇమే గజోపకక్షుటా [illegible] 3౪

జాదుమ్బరాణాం భద్రపీఠా [illegible] 3౫

సర్వాసీనాం గన్ధాంశ్చ రత్నాని వివిధాని చ. 3౬

క్షౌద్రం దధి ఘృతం లాజా [illegible] స్తుమనసశ్చ యాః,
అష్టౌ చ కన్యాః శుచయ [illegible] 3౭

చతురశ్వో రథ శ్రీమాం [illegible] ధనురుత్తమమ్,
వాహనం సర్వ [illegible] చ శశిసన్నిభమ్. ౩౮

శ్వేతేన వాలవ్యజనే భృఙ్గారాంశ్చ హిరణ్మయాన్,
హేమ చామసినద్ధాంశ్చ కక్షద్యా [illegible] 3౯

కేసరీ చ చతుర్దంష్ట్రో హరిశ్రేష్ఠో మహాబలః,

సింహాసనం వ్యాఘ్రపీఠం సమిద్ధశ్చ హుతాశనః. 3౯

సర్వాదిత్రసఙ్ఘాశ్చ వేశ్యా శ్చాలఙ్కృతా స్త్రియః,

ఆచార్యా బ్రాహ్మణా గావ [illegible] మృగపక్షిణః. ౪౦

గంగానదియొదకంబుతో నిండియుండు నీకాంచనకుంభంబులును, సముద్రజలంబుతో నిండిన యీబంగారుకలశములును రామునియభిషేకమునకై తేబడినవి. 3౪

మేడిపండ్యాభిషేకసిద్ధమైన రాజయోగ్యం బగుపీఠంబును రామునిపట్టాభిషేకంబునకై తేబడినది

ఆకుసుమస్రగ్ధాన్యంబులను నానావిధంబులయినపుణ్యాలను దేబడియున్నవి. 3౫

తేనెయుఁ బెరుగుఁగును నేయియును బేలాలును ద్రాక్షలును బూర్వలును భాలును మధియు మనోహరమైనయన్నమిదివిధంబులకిన్నియలును శుభలక్షణంబు సొంపుగూడిన మత్తగజంబును దెప్పించియున్నాను 3౬

మతియుఁ గాంతిసంపన్నంబయిన నాలుగుకుండలములథంబును ఘంటాంబును ఉత్తమంబగుపుష్పమాలను మోసెడువాంద్రసొంపుగూడిన పల్లకియును జంగ్రుండుబోదె దెల్లగానుండు ఛత్రంబును దేబడియున్నవి. 3౭

తెల్లనిచామరంబులు రెండును బంగారుగిండిపాత్రయును బంగారుపగ్గములతోఁ గట్టబడినదియుఁ బెద్దమూఁపురము గలదియునగు తెల్లనిపృషత్తిమును దేబడియున్నవి. 3౮

మెడయందుఁగు మేలయిసవెంగ్రుకలుగలదియు నాలుగుపండ్లు మొలిచినదియు మహాబలంబు నుత్తమంబునగు గుఱ్ఱమును దేబడియున్నది

సింహాసనంబును, పెద్దపులిచర్మంబును, అగ్నిహోత్రంబును సిద్ధములయియున్నవి. 3౯

సకలస్వాద్యన్నములును దేబడియున్నవి; వేశ్యలును అలంకృతులయిన యితరస్త్రీలును దేబడియున్నారు.

ఆచార్యులును బ్రాహ్మణులును వచ్చియున్నారు; ఆవులును మఱియు నితరములయిన పుణ్యములగుమృగములును బక్షులును దేబడియున్నవి. ౪౦

పౌరజానపదశ్రేష్ఠా నైగమాశ్చ గణైస్సహ,

ఏతే చాన్యే చ బహవస్సమీయుస్తమరిన్దమమ్. ౧౦
అభిషేకాయ రామస్య సహ తిష్ఠన్తి పార్థివైః,

త్వరయస్వేతి మహారాజం యథా సముదితే2హని. ౧౧
పుష్యేణ సహ త్రయోగే చ రామో రాజ్యమవాప్నుయాత్,

ఇతి బ్రువన్తం వచ ప్రస్మృత్వా సూతపుత్రో మహాత్మనః. ౧౨
స్వన న్నివేశనాద్ధర్మాలం ప్రవివేశ నివేశనమ్,
సంతప్తపూర్వోదితం వృద్ధం ద్వారస్థా రాజసమ్మతమ్. ౧౩
న శేకు రభిసంరోద్ధుం రాజ్ఞో ప్రియచికీర్షవః,

స సమీక్ష్యాస్థితో రాజ్ఞస్తా మవస్థా మజఞ్జివాన్. ౧౪
వాగ్భిరప్రతిరూపాభి రభిష్టోతుం ప్రచక్రమే,

తత స్సూతస్తథో యథాకాలంపార్థివస్య నివేశనే. ౧౫
సుమన్త్రస్త్వరితో రూఢ్వా తురగాన్తురగప్లుతమ్,

యథా నన్దతి తేజస్వీ సాగరో భాస్కరోదయే. ౧౬
ప్రీతస్తథా ప్రీతమనా బభూవాన్తర్ధనస్థితః,
ఇక్ష్వాకుణాం తు వేశ్మాయా మభితుష్టావ మాతలిః. ౧౭
సో2జయద్దానవాన్సర్వాం స్తథా త్వాం బోధయామ్యహమ్,

పట్టణవాసులలో గ్రామంబుల నుండుజనులలోను మేటియగువారును వర్తకులును ఆయాపీఠిలోనుండు సమూహమువారును వచ్చియున్నారు

ఇప్పుడు చెప్పఁబడినవారును ఇంక ప్రియంబగుమాటనుమాత్రమే చెప్పువా రనేకులునచ్చుచున్నవారును రాజులును రాముని యభిషేకంబ నిరీక్షించుచున్నారు. ౪౧

శ్రేయస్కరంబగు దినంబునందుఁ బుణ్యంబగు పుష్యనక్షత్రంబున రాముఁడు పట్టాభిషిక్తుఁడగునట్లు దశరథమహారాజును వేగిరపడునట్లు చేయుము. అని పనిచ్చుఁడు సుమంత్రునిఁగూర్చి చెప్పెను. ౪౨

సుమంత్రుఁడు మహోత్సుఁడగు నశిష్యుఁడు చెప్పినమాటవిని రాజశ్రేష్ఠుఁడగుదశరథుని బొగడుచు నంతఃపురంబుఁ బ్రవేశించెను ౪౩

ద్వారపాలకులు దశరథునకుఁ బ్రియంబు సేయువారలు కావున మున్ను "సుమంత్రుఁడు లోనికివచ్చినపుడు వీని నడ్డగింపవలదు. యథేచ్ఛముగా విడువుఁడు" అని దశరథుఁ డాజ్ఞాపించి యుండుటవలన రాజసమ్మతుఁడును వృద్ధుఁడునగు సుమంత్రుఁడు లోనికిం బోరఁబోవఁగా నతని నిరోధింపరైరి. ౪౪

ఆసుమంత్రుఁడు రాజసమీపంబునకుఁబోయి దశరథమహారాజట్టి దురవస్థం బొందియుండుటలు నెఱుంగఁడు. కావున మిక్కిలియు సంతోషముగల్గించునట్టివాక్యంబుల దశరథుఁ బొగడెను ౪౫

అంత సారథియగు సుమంత్రుఁడు దశరథమహారాజగృహంబునఁ గాలంబు గడిపి మించక చేతులు మొగిడ్చికొని దశరథమహారాజు నిట్లని ప్రస్తుతించెను. ౪౬

తేజస్వియగు సముద్రుఁడు ఎట్లు చంద్రోదయంబున సంతోషంబు నొందునో అట్లు నీవు నిప్పుడు సంతోషంబునొందుము. ౪౭

ఈకాలమునందే మాకులి యింద్రునిఁ బొగడెను; ఆయింద్రుఁడు సను స్వదానవునుఁ జయించెను, అట్లు ఆట్టికాలంబుననే నేను నిన్నుఁబొగడి మేలుకొల్పెదను; నీవును అట్లు సమస్తశత్రువులను జయింపఁగలవు. ౪౮

వేదా స్సహాఙ్గవిద్యాశ్చ యథా మాం త్వత్ప్రభవం విభుమ్. ౪౯
బ్రహ్మాణం బోధయ స్త్వమ్య తథా త్వాం బోధయా మ్యహమ్,
ఆదిత్య సుహ చన్ద్రేణ యథా భూతధరాం శుభామ్. ౫౦
బోధయ త్వమ్య పృథివీం తథా త్వాం బోధయా మ్యహమ్,

ఉత్తి ష్ఠాశు సుహా రాజ! కృతకౌతుకమఙ్గళః. ౫౧
విరాజమానో వపుషా మేరో రివ దివాకరః,

సోనుసూర్యా చ తాపర్ణా! రివనై శ్రవణావపి. ౫౨
వరుణ శ్చాగ్ని రిన్ద్రశ్చ విజయం ప్రదశన్తు తే,

కతాభఙ్గనలి గాత్రిణి కృతం కృత్స్న మిదం నవ ౫౩
బుద్ధ్యస్వ నరశార్దూల! కురు కార్య మనన్తరమ్,

ఉపతిష్ఠత రామస్య సమగ్ర మభిషేచనమ్. ౫౪

పౌరజానపదై శ్చాపి నైగమై శ్చ కృతాఞ్జలిః,
స్వయం నసిష్ఠో భగవా న్బ్రహ్మణై స్సహ పిష్ఠతి. ౫౫
శీఘ్ర మాజ్ఞాప్య తాం రాజ! న్రాఘవస్య భిషేచనమ్,

యథా హ్యశ్వసాలాది పశవో యథా సేనా హ్యనాయకా. ౫౬
యథా చన్ద్రేణ వినా రాత్రి ర్యథా గావో వినా వృషమ్,
ఏవం హి భవితా రాష్ట్రం యత్ర రాజా న దృశ్యతే. ౫౭

ఇతి తస్య వచ శ్శ్రుత్వా సా న్త్వపూర్వ మి వార్థవత్,
అభ్యకీర్యత శోకేన భూయ ఏవ మహీపతిః. ౫౮

శిక్ష మొదలగు వంగవిద్యలతోఁ గూడినవేదంబులను సర్వేశ్వరుఁడు నను బ్రహ్మదేవుని బోధించునట్లు నేనిప్పుడు నిన్ను మేలుకొల్పుచున్నాను.

సూర్యుఁడును చంద్రుఁడును సమస్తప్రాణుల రక్షించుచున్నదియు మంగళస్వరూపిణియు నగుభూమిని ఉదయాస్తమయంబుల మేలుకొల్పునట్లు నే నిప్పుడు నిన్ను మేలుకొలుపుచున్నాను. ౧౦

దశరథమహారాజా! నీవు ఉత్సవార్థము మంగళాలంకారంబులుచేసికొని సౌందర్యంబునఁ బ్రకాశించుచు, మేరుసన్నిభమునుండి సూర్యుఁడుదయించునట్లు శీఘ్రంబున లెమ్ము. ౧౧

దశరథమహారాజా! నీకుఁ జంద్రుఁడును సూర్యుఁడును శివుఁడును గుహుఁడును నారాయణుఁడును అగ్నిదేవుఁడును వీనేంద్రుఁడును విజయంబు నొసఁగుదురుగాక. ౧౨

భగవతియయిన రాత్రి గడిచినది; మూఁడవ ప్రాకారంబునందుఁ జేయవలసినకార్యంబులు నెఱవేర్చినావు రాజశ్రేష్ఠుఁడవగు దశరథుఁడా! మేలుకొని యీవ్యాళికార్యంబులఁ జేయుము. ౧౩

రామునియభిషేకంబునకుఁ గావలసిన ద్రవ్యములన్నియు సిద్ధమొందియున్నవి. ౧౪

భగవంతుఁడగువసిష్ఠుఁడును, పౌరజనులును గ్రామ్యజనులును వర్తకులునుఁ గొలువఁగా బ్రాహ్మణులతోఁ గూడఁ గాచుకొనియున్నాఁడు. ౧౫

దశరథమహారాజా! రామునకుఁ బట్టాభిషేకంబుసేయునట్లు శీఘ్రంబుగా నాజ్ఞాపింపుము.

గొల్లవాఁడులేనిపశువులును నాయకుఁడులేనిసేనయును చంద్రుఁడులేనిరాత్రియును ఆఁబోతులేనియూళ్ళును కాంతిచెడియుండునట్లు రాజు ఏరాజ్యంబున జనుల కగపడకుండునో ఆరాజ్యంబును చెడిపోవును. కావున నీవు శీఘ్రంబుగా రమ్ము అని సుమంత్రుఁడు దశరథునిఁ బొగడెను. ౧౬,౧౭

దశరథమహారాజు ఆసుమంత్రుఁడు సానుపూర్వంబుగా సార్థకంబుగాఁ జెప్పినమాటలువిని మునుపటికన్న నధికమయిన దుఃఖము నొందెను.

తత స్సు రాజా తం సూతం సన్నహార్థ స్సుతం ప్రతి,
శోకర క్తేక్షణ శ్శీఘ్రా సుదీర్ఘ ముష్ణం వాచ ధార్మికః. ౫౯

వాక్యై స్తు ఖలు మధ్యాణి సుమ భూయో నికృ న్తసి,

సుమన్త్ర కరుణం శ్రుత్వా దృష్ట్వా దీనం చ పార్థివమ్. ౬౦
ప్రగృహీతాఞ్జలిర్ కించి త్తస్థౌ ద్దేశా దపాక్రమత్,

యదా వక్తుం స్వయం దైన్యా న్న శశాక మహీపతిః. ౬౧
తదా సుమన్త్రం మన్త్రజ్ఞా కైకేయీ ప్రత్యువాచ హ,

సుమన్త్ర ! రాజారజనీం రామహర్షసముత్సుకః. ౬౨
ప్రజాగరపరిశ్రాన్తో నిద్రాయా వశ మేయివాన్,

తద్దచ్ఛ త్వరితం సూత రాజపుత్రం యశస్వినమ్. ౬౩
రామ మానయ భద్రం తే నాత్ర కార్యా విచారణా,

స మన్యమానర్ కల్యాణం హృదయేన నన్ద చ. ౬౪

నిర్జగామ చ సంహృష్టా త్వరితో రాజశాసనాత్,

సుమన్త్ర శ్చిన్తయామాస త్వరితం చోదిత స్తయా. ౬౫

అంతఁ బుత్రదుఃఖంబున సంతోషంబులేకున్న శ్రీమంతుఁడు ధార్మికుండునగు దశరథమహారాజు రోదనంబున నెట్టనైన నేత్రంబులతో సారథియగు సుమంత్రునిఁజూచి యిట్లని చెప్పెఁడు. ౫౯

నేను కైకేయిమాటలచేఁ జాలదుఃఖితుఁడనై యుండునపుడు దుఃఖకాలంబులు ననుచితంబులయి యీస్తుతివాక్యంబులు చెప్పుటచే నాకు ఇనుమడిదుఃఖంబు గలుగుచున్నది. అని దశరథుఁడు సుమంత్రునితోఁ జెప్పెను.

సుమంత్రుఁడువినువారికిని దుఃఖముగల్గించునట్టి యాదశరథునిమాట నవిని దశరథుఁడు చాల దుఃఖితుఁడై యుండుటఁజూచి భయపడి చేతులు మొగిడ్చి కొంతిమూగముగాఁ దొలంగిపోయెను. ౬౦

దశరథమహారాజు దుఃఖంబున "రామునిఁదోడ్కొనిరమ్ము" అనితొను పల్కఁజాలక పోయినందున ఆలోచనలు నేర్చినకైకేయి సుమంత్రుఁజూచి బదులుచెప్పెను. ౬౧

సుమంత్రుఁడా! దశరథమహారాజు రామపట్టాభిషేకంబునుగుఱించిన సంతోషంబునఁజేసి రాత్రియంతయు మేలుకొనియుండి యలసి యిప్పుడు నిద్రకు లోఁబడియున్నాఁడు. ౬౨

సుమంత్రుఁడా! ఆట్లుగానిన నీవు శీఘ్రంబుగాఁబోయి రాజకుమారుఁడును ప్రశస్తంబగుకీర్తిగలవాఁడు నగురాము నిటకుఁ దోడ్కొనిరమ్ము; నీకు మంగళమగుఁగాక; ఈవిషయమునం దాలోచింపవలదు. అని కైకేయి సుమంత్రునితోఁ జెప్పెను. ౬౩

ఆసుమంత్రుఁడు "ఇఁక మంగళంబగు" ననితలంచి మనంబున సంతోషంబునొందెను. ౬౪

ఆసుమంత్రుఁడు కైకేయి చెప్పినది దశరథునకు సమ్మతంబని తలఁచి సంతోషంబునొంది వేగంబుగా వెడలిపోయెను.

సుమంత్రుఁడు ఆకైకేయి వేగంబుగాఁజెప్పిన మాటనువిని యిట్లని మనంబునఁ జింతించెను ౬౫

నైవం రామోఽభిషేకార్థమిహాఽయాస్యతి ధర్మవిత్,

ఇతి సూతో మతిం కృత్వా హార్షేణ మహతాఽఽవృతః.౬౬
నిర్జగామ మహాబాహో రాఘవస్య దివృక్షయా,
సాగరప్రావసజ్కాశా ఋక్షసుస్తోఽ నదన్పురా చ్ఛుభాత్. ౬౭
నిష్క్రమ్యస్య జనసంబాధం దదర్శ ద్వార మగ్రతః,

తతస్త ధురస్తా న్సహసా వినిర్గతో
మహీపతీ ర్ద్వారగతో విలోకయన్. ౬౮
నరర్ష భౌరా న్వివిధా న్మహాధనా
నుపస్థితా ద్వార ముపేత్య విష్ఠితాన్.
ఇతి శ్రీమదయోధ్యాకాండే చతుర్దశ స్సర్గః. ౧౪.

పఞ్చ దశ స్సర్గః.

తే తు తాం రజనీ ముష్య బ్రాహ్మణా వేదపారగాః,
ఉపతస్థు రుపస్థానం సహ రాజపురోహితాః. ౧
అమాత్యా బలముఖ్యా శ్చ ముఖ్యా యే నిగమస్య చ,
రాఘవ స్యాభిషేకార్థే ప్రీయమాణా స్తు సంగతాః. ౨

ఉదితే విమలే సూర్యే పుష్యే చాభ్యాగతేఽహని,
లగ్నే కర్కటకే ప్రాప్తే జన్మ రామస్య చ స్థితే. ౩
అభిషేకాయ రామస్య ద్విజేంద్రై రుపకల్పితమ్,

రాముఁడు పట్టాభిషేకంబునకైయే యిచ్చటికి రాఁబోవుచున్నాఁడు; ఇఁక రామునకుఁ బట్టాభిషేకంబగును; ఇది స్పష్టము. అని సుమంత్రుఁడు చింతించెను.

సుమంత్రుఁడిట్లు చింతించి అధిక మయినసంతోషంబు నొంది మహా బాహుఁడగు రామునిఁ జూడఁగోరి వెడలిపోయెను. ౬౬

సుమంత్రుఁడు గొప్పపట్టణంబగునయోధ్యమధ్యమునంటఁజేసి సముద్రమునడుమనుండు ప్రదంబుచాడ్పున నొప్పుచుండు నంతఃపురంబునుండి వెడలి ముందట ఎచ్చటనులు చేరియుండుటవలన నిఱుకుగానుండు నంతఃపురద్వారంబును చూచెను. ౬౭

అంత నాసుమంత్రుఁడు, శీఘ్రంబున నంతఃపురంబు వెడలి ద్వారంబుఁజేరి అచ్చట నగ్రప్రదేశమునందున్న రాజులనుజూచి యంత కానుకలు దీసికొని గుంపులుచేరి ద్వారమునందున్న నానావిధులగు పట్టణవాసిజనులను జూచెను. ౬౮

ఇది పదునాలవసర్గము

పదునైదవసర్గము.

వేదవేత్తలగు నాబ్రాహ్మణులందఱును రాత్రియంతయు నచ్చటనుండి అంత పనిష్ఠునిఁగూడి సభగాఁజేరిరి. ౧

మఱియు మంత్రులను సేనలోముఖ్యాధికారులగువారును బట్టణంబున ముఖ్యులయియుండువారును రామునిపట్టాభిషేకంబుఁజూచుటకై సంతోషంబున నచ్చటికి వచ్చిరి. ౨

నిర్మలుఁడగు సూర్యుఁడుదయించినపిమ్మటఁ బుష్యనక్షత్రంబునందు రామునిజన్మలగ్నంబయిన కర్కటలగ్నంబురాఁగానే రామునకుఁ బట్టాభిషేకముసేయుటకై కావలసినద్రవ్యంబులనన్నియు బ్రాహ్మణోత్తములు సిద్ధములుచేసిరి. ౩

కాఞ్చనా జలకుంభా శ్చ భద్రపీఠం సుసంస్కృతమ్. ౪
రథ శ్చ సమ్య గాస్తీర్ణో భాస్వతా వ్యాఘ్రచర్మణా,

గఙ్గాయమునయో ర్యత్ర పుణ్యా శ్సంగమా దాహృతం జలమ్. ౫
యా శ్చాన్యా స్సరితో దిశ్యా పుణ్యా హ్రదా శ్చ కూపా స్సరాంసి చ,

ప్రాగ్వహా శ్చోర్ధ్వవాహాశ్చ తిర్యగ్వహా స్సమూహితాః. ౬
తాభ్య శ్చైవాహృతం తోయం సముద్రేభ్య శ్చ సర్వశః,

సలాజా శ్శీరిభి శ్చన్నా ఘటాః కాఞ్చనరాజతాః. ౭
పద్మోత్పలయుతా భాన్తి పూర్ణాః పరమవారిణా,

క్షౌద్రం దధి ఘృతం లాజా దర్భా స్సుమనసశ్చ యాః. ౮

వేశ్యాశ్చైవ శుభాచారా స్సర్వాభరణభూషితాః,

చన్ద్రాంశువికచప్రఖ్యం కాఞ్చనం రత్నభూషితమ్. ౯
సజ్జం తిష్ఠతి రామస్య వాలవ్యజన ముత్తమమ్,

చన్ద్రమణ్డలసఙ్కాశ మాతపత్రంచ పాణ్డురమ్. ౧౦
సజ్జం ద్యుతికరం శ్రీమ దభిషేకపురస్కృతమ్,

నీళ్లతోనిండిన బంగారుకలశంబులను చక్కఁగా నలంకరింపఁబడిన రాజులకూర్చుండుపీఠంబును ప్రకాశించుచున్న పులితోలుతోఁ గప్పఁబడిన రథంబులును సిద్ధములయి ప్రకాశించుచుండినవి. ౪

గంగానదియుఁ యమునానదియుఁ సంగమమునొందుపుణ్యస్థలమునుండియు, పవిత్రములయిన యితరనదులనుండియు హ్రదంబులనుండియుఁ గూపంబులనుండియు సరస్సులనుండియుఁ దేఁబడిన పుణ్యజలంబును సిద్ధమయి ప్రకాశించుచుండినది. ౫

తూర్పుత్తట్టుగాఁ బాఱునట్టి గంగాగోదావర్యాది నగులనుండియు, ఊర్ధ్వముఖముగాఁ బ్రవహించునట్టి బ్రహ్మావర్తము రుద్రావర్తము మున్నగువానినుండియును దక్షిణోత్తరముఖములుగాఁ బ్రవహించు గండకీశోణభద్రమున్నగునదులనుండియు ఇట్టిపుణ్యసరస్సులనుండియు తేఁబడినపుణ్యజలమును సిద్ధమయి ప్రకాశించుచుండినది. ౬

పేలాలతోఁగూడి పాలుగలయశ్వత్థాదిపత్రములతోఁ గప్పఁబడి తామరపూలును గలువలునుఁగూడి పరమజలంబుతోనిండియున్న బంగారుకలశంబులును వెండికలశంబులును ప్రకాశించుచుండినవి. ౭

తేనెయును బెరుఁగును పేలాలును దర్భలును బుష్పంబులును పాలును ఆచ్చట సిద్ధములయి ప్రకాశించుచుండినవి. ౮

పుష్పములుఁ జందనము మొదలగువానిఁదాల్చి సమస్తాభరణంబులను ధరించియుండుభోగమువారును ప్రకాశించుచుండిరి.

చంద్రకిరణంబులంబోలె మిక్కిలియుఁ దెల్లనైనదియు బంగారుముతోఁ జేయఁబడిరత్నములు పొదిగియుండు పిడిగలదియునగు నుత్తమమైన రామునిచామరమును సిద్ధమైయుండిననవి. ౯

చంద్రమండలంబుఁబోలెఁ దెల్లనిదై యుత్తమంబై పట్టాభిషేకము కొఱకుఁ గల్పితంబైన శ్వేతచ్ఛత్రంబును సిద్ధమయియుండినది. ౧౦

పాణ్డుర శ్చ వృష స్సుజ్జి పాణ్డురో ఽశ్వ శ్చ సుస్థితః. ౧౧

ప్రసృతశ్చ గజ శ్శీఘ్రా నౌపవాహ్యఁ ప్రతీక్షతే,

అష్టౌ చ కన్యా మాజ్గల్యా స్సర్వాభరణభూషితాః. ౧౨

వాదిత్రాణి చ సర్వాణి వన్దిన శ్చ తథా పరే,

ఇక్ష్వాకూణాం యథా రాజ్యే సమ్భిషేయే తాభిషేచనమ్. ౧౩
తథా జాతీయ మాదాయ రాజపుత్రాభిషేచనమ్,
తే రాజవచనా త్తత్ర సమవేతా మహీపతిమ్. ౧౪
అపశ్యన్తో ఽబ్రువ న్కాను రాజ్ఞో నఁ ప్రతిపాదయేత్,

న పశ్యామశ్చ రాజాన ముదిత శ్చ దివాకరః. ౧౫
యౌవరాజ్యాభిషేక శ్చ సజ్జో రామస్య ధీమతః,

ఇతి తేషు బ్రువాణేషు సార్వభౌమా న్మహీపతీన్. ౧౬
అబ్రవీ త్తా నిదం సర్వా న్సుమన్త్రో రాజసత్కృతః,
రామం రాజ్ఞో నియోగేన త్వరయా ప్రస్థితో ఽస్మ్యహమ్. ౧౭

పూజ్యా రాజ్ఞో భవన్త స్తు రామస్య చ విశేషతః,

అయం ప్రచ్ఛామి వచనా త్తుఖ మాయుష్మతా మహమ్. ౧౮
రాజ్ఞ స్సుప్రీతి బుద్ధస్య యచ్చాగమనకారణమ్,

తెల్లనియాఁబోతును మదీయము సుందరంబును దెల్లనిదియునగు గుఱ్ఱం బును సిద్ధములయియుండినవి ౧౧

ఎల్లప్పుడును మదజలమును గార్చుచుండునదియు నుత్తమంబునగు రాజు లెక్కఁదగినదియునగు గజంబును సిద్ధమయియుండినది

మంగళార్హులు సమస్తాభరణంబులను ధరించియుండువారునగు కన్యక లెనిమిదిమంది రామునిపట్టాభిషేకంబునకై కనుపెట్టియున్నారు. ౧౨

వీణాదివాద్యములన్నియు సిద్ధములయియుండినవి; అట్లు స్తుతిపాఠకు లును ఇఁక నితరులును సిద్ధులయియుండిరి

ఇక్ష్వాకువంశపురాజులపఁ బట్టాభిషేకమగునపుడు వారల యూచా రముగాఁ బ్రజలసియుండు రత్నాదిపదార్థములఁ గొని యారాజులు రాజాజ్ఞవలన రామునిపట్టాభిషేకంబునకై రాజద్వారంబునఁజేరి దశరథమహా రాజగపడకుండుటఁజేసి "మేమువచ్చియున్నామని దశరథమహారాజున కెవ్వఁ డుచెప్పును?" అని తమలోఁ దా మనుకొనిరి. ౧౩, ౧౪

మన కిదివఱకు దశరథమహారా జగపడకున్నాఁడు. సూర్యోదయం బయినది, రామునిపట్టాభిషేకమునకుఁ గావలసిన ద్రవ్యంబులన్నియు సిద్ధము లయియున్నవి. అని యారాజులు తమలోఁ దా మనుకొనిరి. ౧౫

ఆరాజు లిట్లు చెప్పుకొనుచుండఁగా దశరథునిచే గౌరవింపఁబడు చుండు సుమంత్రుఁడు ఆరాజుల నందఱఁజూచి యిట్లని చెప్పెను. ౧౬

నేను రాజనియోగంబున రామునిఁ దోడ్కొనివచ్చుటకు వేగం బుగాఁ బోవుచున్నాను ౧౭

మీరు దశరథమహారాజునకును విశేషించి రామునకును గౌరవింపఁద గినవారలు.

నేను మీయాజ్ఞవలన నిప్పుడు నిద్రమేల్కొనియుండు దశరథమహా రాజునొద్దకుఁబోయి దశరథునిఁజూచి "నీకు సౌఖ్యమేనా? నీవేల బయిటికి రాలేదు" అని యడిగెదను. అని సుమంత్రుఁడు ఆరాజులతోఁ జెప్పెను. ౧౮

ఇ త్యు క్త్వా న్తఃపురద్వార మాజగామ పురాణవిత్.
సదాఽస క్తంచ త ద్వేశ్మ సుమన్త్ర ప్రవివేశ హ,
తుష్టా వాస్య తదా వంశం ప్రవిశ్య స విశాంపతేః.
శయనీయం నరేన్ద్రస్య తదాఽఽసాద్యావతిష్ఠత,
సోఽశ్వాసాద్యతు త ద్వేశ్మ తిరస్కరిణి మన్తరా.
ఆశీర్భి ర్గుణయుక్తాభి రభితుష్టావ రాఘవమ్,
సోమసూర్యౌ చ కాకుత్స్థ! శివవైశ్రవణా వపి.
వరుణ శ్చాగ్ని రిన్ద్రశ్చ విజయం ప్రదిశన్తు తే,
గతా భగవతీ రాత్రిఃకృతం కృత్య మిదం తవ..
బుధ్యస్వ నృపశార్దూల! కురు కార్య మనన్తరమ్,
బ్రాహ్మణా బలముఖ్యా శ్చ నైగమాశ్చాఽగతా నృప!.
దర్శనం తేఽభికాఙ్క్షన్తే ప్రతిబుధ్యస్వ రాఘవ!,
స్తువ న్తం తం తదా సూతం సుమన్త్రం మన్త్రకోవిదమ్.
ప్రతిబుధ్య తతో రాజా ఇదం వచన మబ్రవీత్,
రామ మానయ సూ తేతి యద స్యభిహితోఽనయా.
కిమిదం కారణం యేన మదాజ్ఞా ప్రతిహన్యతే,

రాజులపురాతనవృత్తాంతంబుల నెఱిఁగియుండు సుమంత్రుండు, ఆ రాజుల కిట్లుచెప్పి మఱల నంతఃపురద్వారంబునకుఁ బోయెను. ౧౯

సుమంత్రుఁడు తా నెప్పుడు దలఁచినను అప్పుడు ప్రవేశింపఁగూడిన యంతఃపురంబును బ్రవేశించెను.

ఆసుమంత్రుఁ డట్లు ప్రవేశించి యాదశరథమహారాజువంశంబును బొగడెను. ౨౦

సుమంత్రుఁడప్పుడు దశరథమహారాజు శయనగృహంబుఁజేరి యచ్చటనిలిచెను.

ఆసుమంత్రుఁడు ఆగృహమున దశరథుఁడు పరుండియుండు స్థలము దగ్గఱకుఁబోయి తెరకుమాత్ర మీవల నిలిచి యాశీర్వచనములుచేయుచు దశరథునిఁ బొగడెను. ౨౧

దశరథుఁడా! చంద్రుఁడును సూర్యుఁడును శివుఁడును గుబేరుఁడును వరుణుఁడును అగ్నిహోత్రుఁడును దేవేంద్రుఁడును నీకు విజయంబు నొసంగుదురుగాక. ౨౨

రాజశ్రేష్ఠుఁడవగుదశరథుఁడా! భగవతియగు రాత్రిగడచినది; నీ వీరాత్రి కాలంబునఁ జేయవలసినకార్యంబుల నెఱవేఱిచినావు; నిద్రమేలుకొనుము; ఇంకఁ జేయవలసినకార్యంబులఁజేయుము. ౨౩

దశరథమహారాజా! బ్రాహ్మణులును సేనలోముఖ్యులగువారలును బట్టణమునందు నివసించువారును వచ్చి నిన్ను జూడఁగోరుచున్నారు; నిద్రమేల్కొనుము. అని సుమంత్రుఁడు దశరథునిఁ బొగడెను. ౨౪

అంతె దశరథుఁడు మేల్కొని ఆప్పుడు ప్రస్తుతించుచున్నవాని మంత్రంబులఁ బండితుఁడగునాని నాసుమంత్రుఁజూచి యిట్లని చెప్పెను. ౨౫

"సుమంత్రుఁడా! రాముందోడ్కొనిరమ్ము" అని యీకైకేయి నీకుఁ జెప్పినదే దాని నేనొప్పుకొనియుండుటవలన నీవియు నాయాజ్ఞయే. అట్టియాజ్ఞను నీవి ట్లుల్లంఘించుటకుఁ గారణంబేమి? ౨౬

న చైవ సమ్పన్నసుహృన్మనా యే హతం రాఘవమ్. ౨౭

ఇతి రాజా దశరథ స్సూనుం తం త్రాన్వశా త్పునః,

స రాజవచనం శ్రుత్వా శిరసా ప్రతిపూజ్య తమ్. ౨౮
నిర్జగామ నృపావాసా న్మన్యమానగ ప్రియం మహత్,

ప్రసన్నో రాజమార్గం చ పతాకాధ్వజశోభితమ్. ౨౯
హృష్టగ ప్రముదిత స్సూతో జగా మాథ విలోకయన్,

స సూత స్తత్ర శుశ్రావ రామాభిషేకణాగ కథాః. ౩౦
అభిషేచనసంయుక్తా స్సర్వలోకస్య హృష్టవత్,
తతో దదర్శ రుచిరం కైలాసశిఖరప్రభమ్. ౩౧
రామవేశ్మ సుమన్త్ర స్తు శక్రవేశ్మ సమప్రభమ్,

మహాకవాటవిహితం వితర్దిశతశోభితమ్. ౩౨
కాఞ్చనప్రతిమైకాగ్రం మణివిద్రుమతోరణమ్,
శారదాభ్రఘనప్రఖ్యం దీప్తం మేరుగుహోపమమ్. ౩౩
మణిభి ర్వరమాల్యానాం సుమహద్భి రలఙ్కృతమ్,
ముక్తామణిభి రాకీర్ణం చన్దనాగరుధూపితమ్. ౩౪
గన్ధా న్మనోజ్ఞా నిసృజ ద్ద్వారం శిఖరం యథా,
సారసై శ్చ మయూరై శ్చ నినదద్భి ర్విరాజితమ్. ౩౫
సుకృ తైర్మహాగాకీర్ణం సుకీర్ణం భక్తిభి స్తథా,
మన శ్చక్షు శ్చ భూతానా మాదద త్తిగ్మతేజసా. ౩౬
చన్ద్రభాస్కరసఙ్కాశం కుబేరభవనోపమమ్,

నేనిప్పుడు నిదురించియుండలేదు; నీవిప్పుడిచ్చటికి శీఘ్రముగా రాము
నిం దోడ్కొ_నిరమ్ము. అని దశరథుఁడు సుమంత్రునకుఁ జెప్పెను. ౨౭

ఇట్లు దశరథమహారాజు, ఆకైకేయి కార్యమునిమిత్తమయి సుమం
త్రునకు మఱలఁ దా నాజ్ఞాపించెను.

ఆసుమంత్రుఁడు, దశరథు నాజ్ఞను విని దశరథునకు నమస్కరించి
'ఇఁక రామునకుఁ బట్టాభిషేకంబగును' అని తలంపుచు రాజగృహంబు వెడ
లెను. ౨౮

సుమంత్రుఁడు నిర్మలహృదయుఁడై గసుర్వాటునొంది పరమసంతో
షంబున రాజచిహ్నంబులు వ్రాసినపెక్కింబులను పట్టిపెక్కింబులను అలం
కృతమయియుండు రాజమార్గముఁ జూచుచు శీఘ్రంబుగాఁ బోయెను. ౨౯

ఆసుమంత్రుఁడు, సంతోషంబునొంది యచ్చటజనులందఱును రాముని
పట్టాభిషేకంబును గుఱించి చెప్పుకొనుమాటలను వినెను. ౩౦

అంత సుమంత్రుఁడు మనోహరంబై కైలాసపర్వతశిఖరంబుంబోలెఁ
జూడనగుచు దేవేంద్రగృహంబునకు సాటివచ్చుచున్న రామునిగృహంబుఁ
జూచెను. ౩౧

సుమంత్రుఁడంత పెద్దతలుపును బెక్కుతిన్నెలునుగలిగి బంగారుప్ర
తిమలతోఁగూడిన శిఖరంబులతోను మణులతోఁ బవడంబులతోఁజేయఁబడిన
బహిర్ద్వారంబులతోను ఒప్పుచు శరత్కాలమునందలి మేఘంబుఁ బోలినదై
ప్రదీప్తంబై మేరుగుహాయుంబోలె గంభీరంబై కట్టఁబడియుండు బం
గారుపుష్పంబులమాలికల మధ్యప్రదేశంబులం గూర్పఁబడిన యుత్త
మమణులఁ దేజరిల్లుచు ముత్తెములతోను రత్నములతోను నిండినదై
చందనాగరుగంధంబుల గుబాళించుచు నట్లు మనోహరవాసనలు గొట్టు
చుండుటఁ జేసి దర్దరపర్వతశిఖరంబుంబోలెఁ జూపట్టుచు మధురంబు
గాఁ గూఁతలు వేయుచుండు సారసపతులచేతను సెమర్లచేతను బ్రకాశిం
చుచు స్తంభంబులఁ జక్కఁగాఁ జేయఁబడియుండు తోడ్మేల్మప్రతిమలఁ గూ

మహేన్ద్రధామప్రతిమం నానాపక్షిసమాకులమ్, 32
మేరుశృఙ్గసమం సూతో రామవేశ్మ దదర్శ హ,
ఉపస్థితైశ్చ సమాకీర్ణం జనైశ్చ రఞ్జలికారిభిః. 33
ఉపాదాయ సమాక్రాన్తై స్తథా జానపదైశ్చ రైః,
రామాభిషేకసుముఖైర్ముఖైశ్చ సమలఙ్కృతమ్. 34
మహామేఘసమప్రఖ్య ముగ్రం సువిభూషితమ్,
నానారత్నసమాకీర్ణం కుబ్జకైరన్తకావృతమ్ 35

స వాజియుక్తేన రథేన సారథి
ర్మహాకులం రాజపథం విలోకయన్,
వరూథినా రామగృహాభిపాతినా
పురస్య సర్వస్య మనాంసి హర్షయన్. 36
తత స్సమాసాద్య మహాధనం మహా
త్ప్రహృష్టరోమా స బభూవ సారథిః,
మృగైర్మయూరైశ్చ సమాకులోల్బణం
గృహం నరేన్ద్రస్య శచీపతేరివ. 37
స తత్ర కైలాసనిభా స్సువిలఙ్కృతా
ప్రవిశ్య కక్ష్యా స్త్రిదశాలయోపమాః,
ప్రియాన్మహారా రామమతేస్థితా నృపాహ్వా
నవాహ్య శుద్ధాన్త ముపస్థితో రథీ. 38
స తత్ర శుశ్రావ చ హర్షయుక్తా
రామాభిషేకార్థకృతా జనానామ్,
నరేన్ద్రసూనో రభిమఙ్గళార్థా

డినచై వప్లంగివారలసూత్నంబులను చిత్రశిల్పంబులనొప్పచు అధికకాంతిగలిగి యుండుటఁజేసి చూపులమనంబుల నేత్రంబుల నాకర్షించుచుఁ జంద్రుని తోను సూర్యునితోను సాటియగుచుఁ గుబేరునిగృహంబుతో సమానంబై దేవేంద్రునిగృహంబుతోఁ దుల్యంబై నానావిధపక్షులసంపూర్ణంబై మేరుపర్వతశిఖరసదృశంబై సమీపంబునకు వచ్చి చేతుల మొగిడ్చికొనియున్న జనులతోఁగూడి యిట్లు గ్రామములనుండి కానుకలఁ దీసికొనివచ్చి రామునకుఁ బట్టాభిషేకంబు కాఁగలదని సంతోషంబునొంది పరమోత్సాహంబుతోమన్న జానపదజనులచే నలంకృతంబై మహామేఘంబుంబోలునట్టై యున్నతంబై, చక్కఁగా నలంకృతంబై నానారత్నంబుల నాకీర్ణంబై గూని వాండ్రును స్వల్పశరీరములవారలును మెండుగాఁగలిగి యొప్పుచున్న రామునిగృహంబుఁ జూచెను. 3౨-౪౦

ఆసుమంత్రుఁడు మనుష్యులు నిండియుండు రామగృహంబునుజూచుచు, మీఁదికప్పుతోఁగూడి గుజ్జములు గట్టియుండురథంబును, రామగృహంబున కభిముఖంబుగాఁ దోలుకొని పోవుచు, నాపట్టణంబుననుండు సమస్తజనులకును సంతోషంబుగల్గునట్లుచేసెను. ౪౧

అంత నాసుమంత్రుఁడు గొప్పడియు మిగుల ధనంబుతోఁ గూడినది యు నెచ్చుగా మృగంబులును మయూరంబులును గలదియునగు నారాముని గృహంబుఁజేరి దేవేంద్రునిగృహంబుఁ జేరినట్లు అధికసంతోషంబున దేహాంబంతయు గగుర్పాటునొందెను. ౪౨

అంత నాసుమంత్రుఁడు, కైలాసపర్వతంబుంబోలెఁ దెల్లఁగా నున్న తంబులయి దేవతలయిండ్లకు సాటివచ్చునన్న తొట్టికట్లఁ బ్రవేశించి రామునకుఁ బ్రియుల రామునిమతంబు ననుసరించువారల నసేకపురుషుల నతిక్రమించి యంతఃపురంబునొద్దకుఁ బోయెను. ౪౩

అచ్చట నాసుమంత్రుఁడు పరమసంతోషంబునొంది జనులు సంతోషంబున రామాభిషేకంబుగుఱించియు, రామునకు సమస్తలోకంబునకు మంగళంబు గలుగుటనుగుఱించియుఁ జెప్పుకొనుచున్న మాటలను వినెను. ౪౪

స్సర్వస్య లోకస్య గిరశ్చ ప్రహృష్టః. ౪౪
మహేన్ద్రసద్మప్రతిమం తు వేశ్మ
రామస్య రమ్యం మృగపక్షిజుష్టమ్,
దదర్శ మేరో రివ శృఙ్గ ముచ్చం
విభ్రాజమానం ప్రభయా సుమన్త్రః. ౪౫
ఉపస్థితై ర్రఞ్జలికారకై శ్చ
సోపాయనై ర్జానపదై శ్చ మర్త్యైః,
కోట్యాపరార్ధై శ్చ విముక్తయానై
స్సమాకులం ద్వారపథం దదర్శ. ౪౬
తతో మహామేఘసుహీధరాభం
ప్రభిన్న మత్యఙ్కుశ మప్రసహ్యమ్,
రామోపవాహ్యం రుచిరం దదర్శ
శత్రుఞ్జయం నాగ ముదగ్ర కాయమ్. ౪౭
స్వలఙ్కృతా న్నాశ్వరథా న్సకుఞ్జరా
నమాత్యముఖ్యాఞ్ శతశశ్చ నల్లభాన్,
వ్యపోహ్య సూత స్సహితా న్సమంతత
స్సమృద్ధ మన్తఃపుర మావివేశ. ౪౮
త దద్రికూటాచలమేఘసన్నిభం
మహావిమానో త్తమవేశ్మ సంఘవత్,
అవార్యమాణశ్చ ప్రవివేశ సారథిశ్చ
ప్రభూతరత్నం మకరో యథార్ణవమ్. ౪౯

ఇతి శ్రీమదయోధ్యాకాణ్డే పఞ్చదశస్సర్గః ౧౫.

——

సుమంత్రుఁడు దేవేంద్రునిగృహంబుంబోలినదై రమణీయంబై మృగపక్షిసేవితంబై ఉన్నతంబగు మేరుశిఖరంబుభంగిఁజూడనొప్పుచుఁ గాంతిచేఁ బ్రకాశించుచున్నరాముఁడు నివసించుగృహంబుఁ జూచెను. ౪౫

ఆసుమంత్రుఁడు, అచ్చట చేమోడ్పులుధరించి కానుకలు దీసికొని వాహనంబులదిగి, నిల్చియుండు బహుకోటిపరార్థసంఖ్యాకులగు గ్రామ్యజనులచేనిండిన ద్వారంబుఁ జూచెను. ౪౬

అంత నాసుమంత్రుఁ డచ్చట, మహామేఘంబునకును బర్వతంబునకు సరివచ్చునదియై మదించి యంకుశము సరకుసేయనిదై యప్రసహ్యంబై రాముని కెక్కుఁదగినదై మనోహరంబై యున్నతంబగు మేనుగలిగి యొప్పుచుండు శత్రుంజయంబను గజంబుఁ జూచెను. ౪౭

సారథియగుసుమంత్రుఁడు అచ్చట సర్వాలంకారంబులఁ జేజరిల్లుచు గుఱ్ఱములతోను రథములతోను గజములతోనుఁ గూడినవారల నొకటిగాఁ జేరినవారల నసేకుల మంత్రిముఖ్యులను రాజవల్లభులను దాఁటి సర్వసంపదలం జెలంగుచుండు నంతఃపురంబుఁ బ్రవేశించెను. ౪౮

సుమంత్రుఁడు, పర్వతశిఖరంబుతోను నిశ్చలమగుమేఘంబులతోను సమానంబై ఏడంతస్తులమిద్దెలతోఁగూడిన గృహంబు లనేకములుగలదై యుండు నాయంతఃపురంబును మకరము రత్నాకరంబగు సముద్రంబు చొచ్చునట్లు ఎంతమాత్రమడ్డిలేనివాఁడై ప్రవేశించెను. ౪౯

ఇది పదునైదవసర్గము.

షోడశ స్సర్గః.

స త దన్తఃపురద్వారం సమతీత్య జనాకులమ్,
ప్రవివిక్తాం తతః కక్ష్యామాసాద పురాణవిత్. ౧

ప్రాసకాన్ముకబిభ్రద్భిర్వ్యవభిర్మ్లష్టకుణ్డలైః,
అప్రమాదిభిరేకాగ్రైస్స్వనురక్తైరధిష్ఠితామ్. ౨

తత్ర కాషాయిణో వృద్ధాన్వేత్రపాణీన్ స్వలఙ్కృతాన్,
ఉదగ్రవిష్ఠితాన్ద్వారి స్త్రక్ధ్యక్షాన్ సుసమాహితాన్. ౩

తే సమీక్ష్య సమాయాన్తం రామప్రియచికీర్షవః,
సహసోత్పతితాస్సర్వే స్వాసనేభ్యస్ససంభ్రమాః. ౪

తానువాచ వినీతాత్మా సూతపుత్రస్సదక్షిణః,
క్షిప్రమాఖ్యాత రామాయ సుమన్త్రో ద్వారి తిష్ఠతి. ౫

తే రామముపసంగమ్య భర్తుస్ప్రియచికీర్షవః,
సహభార్యాయ రామాయ క్షిప్రమేవాభిచక్షిరే. ౬

ప్రతివేదిత మాజ్ఞాయ సూత ముభయన్తరం పితుః,
తత్తైర్వానాయయామాస రాఘవప్రియకామ్యయా. ౭

తం వైశ్రవణసంకాశ ముపవిష్టం స్వలఙ్కృతమ్,

షదునాఱవ సర్గము.

పురాతనరాజవృత్తాంతముల నెఱింగినసుమంత్రుఁడు జనులచే నిండి యుండు నాయంతఃపురద్వారము నతిక్రమించి యంత నీఁటిపెలుమ ధనుస్సులను ధరించి తుడువఁబడిన పగుటఁజేసి కాంతియుక్తంబులైన కుండలంబులతో నొప్పుచు నేమఱుపాటులేక నిశ్చలబుద్ధులయి, రామునియందు దనురాగంబు గల్గియుండు యోధపురుషులచే రక్షింపఁబడుచున్నదియు జనసమృద్ధము లేనిదియునగు తొట్టికట్టుఁజేరెను. ౧,౨

ఆసుమంత్రుఁడిచ్చటఁ గాపాయవస్త్రముధరించి వేత్రములు చేతులందాల్చి చక్కఁగా నలంకరించుకొని వాకిలియందుఁ గావలియున్నవారిల నంతఃపురస్త్రీల కధ్యక్షులం జూచెను. ౩

ఆకావలివాండ్రందఱును రామునకుం బ్రియంబుసేయువారలు కావున సుమంత్రుని గౌరవించిరి. రామునకుఁ బ్రియంబగునని తలంచి సుమంత్రుఁడు పచ్చటంజూచి వేగంబున దమయాసనంబులనుండి లేచిరి. ౪

సుమంత్రుఁడు మిగుల సరళుఁడుగాఁపున వినయంబున వాఁతలఁజూచి "సుమంత్రుఁడు వాకిటవచ్చి కనుపెట్టియున్నాఁడని శీఘ్రముగా రామునకుఁ జెప్పుఁడు" అని చెప్పెను. ౫

ఆకావలివాండ్రు తమకు నాథుఁడగురామునకుఁ బ్రియంబుసేయఁగోరువారలు కావున శీఘ్రముగానే రామునియొద్దకుఁబోయి, భార్యాసహితుఁడై యున్నరామునితో సుమంత్రుఁడు వాకిటవచ్చియున్నాఁడని విన్నవించిరి. ౬

రాముఁడు కావలివాండ్రనలన దనతండ్రియగు దశరథునకు మిక్కిలి యాప్తుఁడైన సుమంత్రుఁడు వచ్చియుండుట నెఱింగి దశరథునకుఁ బ్రియంబగుటకై, భార్యాసహితుఁడై యున్నస్థలంబునకే యాసుమంత్రుని రప్పించెను. ౭

కుబేరునితో సమానుఁడై చక్కఁగా నలంకారంబులు ధరించిన

దదర్శ సూతశ్చ పర్యఙ్కే సౌవర్ణే సో త్తరచ్ఛదే. ౬
వరాహరుధిరాభేణ శుచినా చ సుగన్ధినా,
అనులిప్తం పరార్థ్యేన చన్దనేన పరన్తపమ్. ౯
స్థితయా పార్శ్వతశ్చాపి వాలవ్యజనహస్తయా,
ఉపేతం సీతయా భూయశ్చిత్రయా శశినం యథా. ౧౦

తం తపన్తమి వాదిత్యముపపన్నం స్వతేజసా,
వవన్దే వరదం వన్దీ వినయజ్ఞో వినీతవత్. ౧౧

ప్రాఞ్జలి స్తు సుఖం పృష్ట్వా విసూరశయనాసనే,
రాజపుత్ర మువా చేదం సుమన్త్రో రాజసత్కృతః. ౧౨

కౌసల్యా సుప్రజారామ! పితా త్వాం ద్రష్టు మిచ్ఛతి,
మహిష్యాసహ కైకేయ్యా గమ్యతాం తత్ర మాచిరమ్. ౧౩

ఏవము క్త స్తు సంహృష్టో నరసింహో సుహృద్యుతిః,
తత స్సుమన్త్రానయామాస సీతా మిద మువాచహ. ౧౪

దేవి! దేవశ్చ దేవీ చ సమాగమ్య మదన్తరే,
మన్త్రయే తే ధ్రువం కిఞ్చి దభిషేచనసంహితమ్. ౧౫
లక్షయిత్వా హ్యభిప్రాయం ప్రియకామా సుదక్షిణా,
సంచోదయతి రాజానం మదర్థం మదికేక్షణే!. ౧౬

సా ప్రహృష్టా మహారాజం హితకామానువర్తినీ,
జననీ చార్థకామా మే కేకయాధిపతే! స్సుతా. ౧౭

వాఁడై మేలయినప్రచ్ఛదపటము పటిచియుండుబంగారుపాన్పునందుఁ గూర్చుండి, పందిరెత్తురుఁ బోలె నెల్లఁగాఁ బరిశుద్ధంబై మంచివాసనగలిగియుండు శ్రేష్ఠంబగుచందనంబుబూసికొని ప్రక్కను చామరంబు చేతఁదాల్చి పేచుచున్న సీతతోఁగూడి యుండుటంజేసి యినుమడిగాఁ బ్రకాశించుఁ జిత్రనక్షత్రంబుతోఁగూడిన చంద్రుఁడుఁబోలె జూడనగుచున్నరాముని జూచెను. ౮-౧౦

వినయంబుగల యాసుమంత్రుఁడు సూర్యుఁడుఁబోలె దేహకాంతిచే వెలుంగుచున్నవాని నాశ్రితులకు వరంబులనిచ్చువాని నారాముని వినయంబున నమస్కరించెను. ౧౧

దశరథమహారాజుచే గౌరవింపఁబడునట్టి సుమంత్రుఁడు రాముని "ఏకాంతవిహారాదులందు నీకు సుఖమేనా?" అనియడిగి మఱల నిట్లని చెప్పెను. ౧౨

రామఁడా! నిన్నుఁగనుటచేసి కౌసల్యసుపుత్రయయినది; దశరథుఁడును గైకేయియును నిన్నుఁజూడఁ గోరుచున్నారు. అచ్చటికి శీఘ్రముగా రమ్ము. అని సుమంత్రుఁడు రామునితోఁ జెప్పెను. ౧౩

అధికమయిన కాంతిగలవాఁడును పురుషశ్రేష్ఠుఁడు నగురాముఁడు సుమంత్రునిమాటవిని పరమసంతోషంబునొంది యతని గౌరవించి యంతసీతంజూచి యిట్లని చెప్పెను. ౧౪

సీతా! దశరథుఁడును కైకేయియునుజేరి, నావిషయమయి పట్టాభిషేకమును గుఱించియేమో యాలోచించుచున్నారు; ఇది నిశ్చయము. ౧౫

మదముగప్పినకండ్లు గలసీతా! కైకేయి దశరథునిఁ బ్రియంబు గోరునదియయి మిగుల సమర్థురాలును గావున దశరథుని యభిప్రాయం బెఱిఁగి నాకుఁ బట్టాభిషేకంబు నేయుటకై దశరథునిఁ బ్రేరేపించుచున్నది. ౧౬

కైకేయి నాకుఁదల్లియు లోకంబునకు మేలుగోరునదియును దశరథమహారాజు ననువర్తించునదియు నగుటఁ జేసి సంతోషంబున నాకుఁ బట్టా

దిష్ట్యా ఖలు మహారాజా మహిష్యా ప్రియయా సహ,
సుమన్త్రం ప్రాహిణో ద్దూత మర్థకామకరం మమ. ౧౯

యాదృశీ పరిషత్తత్ర తాదృశో దూత ఆగతః,

ధ్రువ మద్యైవ మాం రాజా యౌవరాజ్యేఽభిషేక్ష్యతి.౧౯

హన్త! శీఘ్ర మితో గత్వా ద్రక్ష్యామి చ మహీపతిమ్,

సహ త్వం పరివారేణ సుఖ మాస్వ రమస్వచ. ౨౦

పతిసమ్హ్రాసితా సీతా భర్తార మసితేక్షణా,
ఆదాయ మనువవ్రాజ మజ్గలా న్యభిదధ్మహే. ౨౧

రాజ్యం ద్విజాతిభి ర్దుష్టం రాజసూయాభిషేచనమ్,
కర్తు మర్హతి తే రాజా వాసవ స్యేవ లోకకృత్. ౨౨
దీక్షితం వ్రతసమ్పన్నం వరాజినధరం శుచిమ్,
కురజ్గశృజ్గపాణిం చ పశ్యన్తీ త్వాం భజా మ్యహమ్. ౨౩

పూర్వాం దిశం వజ్రధరో దక్షిణాం పాతు తే యమః,
వరుణశ్చ పశ్చిమా మాశాం ధనేశ స్తూత్తరాం దిశమ్. ౨౪

భిషేకంబు కావలెనని కోరును. ౧౬

దశరథమహారాజు ప్రియభార్యయగు కైకేయిఁగూడి నాప్రయోజన మునుగోరునట్టి సుమంత్రుని నాయొద్దకు దూతనుగాబంపెనే; ఇది భాగ్యము గదా! ౧౭

అచ్చట ఎట్టిసభచేరియున్నదో, ఆట్టిదూతవచ్చినాఁడు; నాకు దల్లియుఁ దండ్రియునగు వారచ్చటఁజేరి యున్నారు కావున ఆట్లు నాకాప్తుఁడైన దూతను బంపినారు.

దశరథమహారాజు నా కిప్పుడే పట్టాభిషేకము సేయగలఁడు; ఇది నిశ్చయము. ౧౮

సంతోషము ఇప్పుడు శీఘ్రంబుగా నిచ్చటినుండిపోయి దశరథమహారాజును గైకేయినిఁ జూచెదను.

నీవు పరిజనములఁ గూడి సుఖంబుగాఁ గ్రీడింపుచుండుము. అని రాముఁడు సీతతోఁ జెప్పెను. ౧౯

నల్లనికండ్లుగలసీత యిట్లనునయోక్తులఁ బెనిమిటిచే గౌరవింపఁబడినదై పెనిమిటికి మంగళంబులు గలుగవలెనని కోరుచు వాకిలివఱకు పెనిమిటిని వెంబడించెను. ౨౦

బ్రహ్మదేవుఁ డింద్రునకుఁబోలె రాజసూయయాగమునందు యోగ్యతనుగల్గించునట్టి రాజ్యంబును బ్రాహ్మణద్వారముగా దశరథమహారాజునకిచ్చును.

ఆటుపిమ్మట నీవు రాజసూయయాగదీక్షవహింపఁగా వ్రతసంపన్నుఁడవై కృష్ణాజినధరుఁడవై పరిశుద్ధుఁడవై జింకకొమ్ముచేతఁ దాల్చియున్న నిన్నుఁ జూచుచుండఁగోరెదను. ౨౩

నిన్నుఁ దూర్పుదిక్కునందు దేవేంద్రుఁడును, దక్షిణపుదిక్కునందు యముఁడును, పడమటిదిక్కునందు వరుణుఁడును, ఉత్తరపుదిక్కునందు కుబేరుఁడును రక్షింతురుగాక. ఇట్లు సీత రామునకు మంగళంబు గలుగవలెనని తలంచినది. ౨౪

అథ సీతా మనుజ్ఞాప్య కృతకౌతుకమఙ్గళా,
నిశ్చక్రామ సుమన్త్రేణ సహ రామో నివేశనాత్. ౨౫
పర్వతా దివ నిష్క్రమ్య సింహో గిరిగుహాశయః,
లక్ష్మణం ద్వారి సోఽపశ్య త్ప్రహ్వాఞ్జలిపుటం స్థితమ్. ౨౬

అథ మధ్యమకక్ష్యాయాం సమాగచ్ఛ త్సుహృజ్జనైః,
స సర్వా నర్థినో దృష్ట్వా సమేత్య ప్రతినన్ద్య చ. ౨౭
తతగ్ని పావకసంకాశ మారురోహ రథో త్తమమ్,
వైయాఘ్రం పురుషవ్యాఘ్రో రాజతం రాజనన్దనః. ౨౮

మేఘనాద మసంబాధం మణిహేమవిభూషితమ్,
ముష్ణన్త మివ చక్షూంషి ప్రభయా సూర్యవర్చసమ్. ౨౯
కరేణుశిశుకల్పైశ్చ యుక్తం పరమవాజిభిః,
హరియుక్తం సహస్రాక్షో రథ మిన్ద్ర ఇ వాశుగమ్. ౩౦
ప్రయయౌ తూర్ణ మాస్థాయ రాఘవో జ్వలిత శ్రియా,
స వర్జన్య ఇ వాకాశే స్వనవా నభినాదయన్. ౩౧
నికేతా న్నిర్యయౌ శ్రీమా న్మహేన్ద్రా దివ చన్ద్రమాః,

ఛత్ర చామరపాణిస్తు లక్ష్మణో రాఘవానుజః. ౩౨
జుగోప భ్రాతరం భ్రాతా రథ మాస్థాయ పృష్ఠతః,

తతో హలహలాశబ్ద స్తుములస్సమజాయత. ౩౩
తస్య నిష్క్రమమాణస్య జనౌఘస్య సమన్తతః,

అంత పట్టాభిషేకమునకుఁ గావలసిన మంగళాలంకారములు వెలుం
గుచుండురాముఁడు సీత నొప్పించి సుమంత్రుఁగూడి తనగృహంబువెడలెను.

పర్వతగుహాయందుండుం సింహంబు పర్వతంబునుండి వెడలునట్లు
రాముఁడు గృహంబునుండి వెడలి వాకిట నమ్రుఁడై చేతులు మొగిడ్చికొని
యున్నలక్ష్మణుఁ జూచెను. ౨౬

అంతఁ బురుషశ్రేష్ఠుఁడునురాజకుమారుఁడు నగురాముఁడు నడిమితొ
ట్టికట్టునఁ దనస్నేహితులఁజేరి తనపట్టాభిషేకముఁ జూడఁగోరిచ్చిన జను
లనందఱఁజూచి వారియొద్దకుఁబోయి వారల మంచిమాటల నభినందించి
యంత బులితోలుతోఁ గప్పఁబడియుండుబఁజేసి యగ్నిహోత్రముఁబోలె
వెలుంగుచున్నదియు వెండితోఁ జేయఁబడినదియు నగుశ్రేష్ఠమయినరథంబు
నెక్కెను. ౨౭, ౨౮

రాముఁడు, మేఘంబునకుఁ బోలె మహాధ్వనిగలదై విశాలంబై మణు
లచేతను బంగారముచేతను అలంకృతంబై, కాంతిచేఁ జూపరులనేత్రంబుల
నాకర్షించుచు, సూర్యుండుఁబోలె వెలుఁగుచు నేనుఁగుపిల్లలంబోలు శ్రేష్ఠా
శ్వంబులతోఁ గూడినదియునగు రథంబును, ఇంద్రుఁడెక్కినట్లు ఎక్కి
కాంతిచే వెలుంగుచు శీఘ్రంబుగాఁ బోయెను. ౨౯, ౩౦

కాంతిసంపన్నుఁడగు నారాముఁడు ఆకాశంబున మహాధ్వనిగలమే
ఘంబుఁబోలె రథశబ్దంబున దిక్కులఁ ధ్వనింపఁజేయుచు, మహేంద్రపర్వ
తంబునుండి చంద్రుఁడు వెడలునట్లు, గృహంబునుండి వెడలెను. ౩౧

రామునితమ్ముఁడగు లక్ష్మణుఁడు ఒకచేతను ఛత్రంబును మఱియొకచే
తను జామరంబును దాల్చి రథంబు వెనుకటిభాగంబుననిల్చి, యున్నయగు
రామునకు ఎండమొదలగునవి తగులకుండునట్లు రక్షింపుచుండెను. ౩౨

అంత రాముఁడు బయలుదేఱినప్పుడు, తుములంబుగా జనులు కల
కలశబ్దంబుగావించిరి. ౩౩

తతో హాయపరా ముఖ్యా నాగా శ్చ గిరిసన్నిభాః. 3౪
అనుజగ్ము స్తదా రామం శతశో ఽథ సహస్రశః,
అగ్రత శ్చాస్య సన్నద్ధా శ్చన్దనాగరురూషితాః. 3౫
ఖడ్గచాపధరా శ్శూరా జగ్ము రాశంసవో జనాః,

తతో వాదిత్రశబ్దా శ్చ స్తుతిశబ్దా శ్చ వన్దినామ్. 3౬
సింహనాదా శ్చ శూరాణాం తదా శుశ్రువిరే పథి,
హార్మ్యవాతాయనస్థాభి ర్భాషితాభి స్సమంతతః. 3౭
కీర్యమాణ స్సు పుష్పౌఘై ర్యయౌ స్త్రీభి రభిన్దమః,

రామం సర్వానవద్యాంగ్యో రామపి ప్రీషయా తతః. 3౮
వచోభి రగ్ర్యై ర్హర్షిష్ఠాః స్తుతిష్ఠా శ్చ వవన్దిరే,

నూనం నన్దతి తే మాతా కౌసల్యా మాతృనన్దన!. 3౯

పశ్యన్తీ సిద్ధయాత్రం త్వాం పిత్ర్యం రాజ్య మవస్థితమ్,

సర్వసీమన్తినీభ్య శ్చ సీతా సీమన్తినీం వరామ్. ౪౦
అనుస్మన్తి హి తా నార్యో రామస్య హృదయప్రియామ్,
తయా సుచరితం దేవ్యా పురా నూనం మహత్తపః. ౪౧
లోహిణీవ శశాఙ్కేన రామసంయోగ మాప యా,

ఇతి ప్రాసాదశృఙ్గేషు ప్రమదాభి ర్నరోత్తమః. ౪౨
శుశ్రావ రాజమార్గస్థ స్ప్రియావాచ ఉదాహృతాః,
స రాఘవ స్తత్ర కథా ప్రసఙ్గా చ్ఛుశ్రావలోకస్యసమాగతస్య.

అంత నప్పుడు కొందఱు గుఱ్ఱముల నెక్కియును, గొంద ఱేనుఁగుల నెక్కియు నిట్లు వేనవేలుగా రాముని వెంట నేగిరి. 3౪

ఆరాముని ముందటను గపిచంబులు దొడిగి చందనాగరువుల మేన నలంది కొని ఖడ్గంబులను ధనుస్సులను ధరించినవారలు శూరులు రాముని మంగళం బుగోరువారలు నడిచిరి. 3౫

అంత నప్పుడు మార్గంబున వాద్యధ్వనులును స్తుతిపాఠకులు నేయు స్తోత్రశబ్దములును శూరులునేయుసింహనాదంబులును వినంబడినవి. 3౬

శత్రువుల నడఁగఁద్రొక్కఁజాలిన యారాముఁడు, ఆప్పుడు దేవమంతయుఁ జక్కఁగా నలంకరించికొని, మేడలయందలి కిటికీలనుండు స్త్రీలుచల్లు పూలవానలఁ బరిగ్రహించుచు వెళ్లెను. 3౭

అంత నుత్తమస్త్రీలు కొందఱు మేడలపైనుండియుఁ, గొందఱు భూమిపైనుండియు రామునకు సంతోషంబుసేయుంగోరి రాముని ఇట్లని యుత్తమవాక్యంబులం బ్రస్తుతించిరి. 3౮

నీవు తల్లికి సంతోషంబు గలుగఁజేయువాఁడవు; నిన్నుఁజూచి నీతల్లి కౌసల్య నిశ్చయముగా సంతోషించుచున్నది. 3౯

నీగమనము సఫలంబగును; అట్లుపి త్ర్యంబగురాజ్యంబును బొందియున్న, నిన్ను జనులు జూడఁగలరు. అని రామునిఁ బ్రస్తుతించిరి.

ఆస్త్రీలు రామునకు మనఃప్రియురాలగు సీతను సమస్తస్త్రీలకన్నను ఉత్తమురాలనుగాఁ దలఁచియుండిరి. ౪౦

రోహిణీదేవి చంద్రునిఁ గూడినట్లు సీతాదేవి రామునిఁ గూడినది. ఈసీత పూర్వజన్మంబున గొప్ప తపస్సుచేసి యుండును; ఇది నిశ్చయము! అని ఆస్త్రీలు సీతను బొగడిరి. ౪౧

రాజమార్గంబున నున్నరాముఁడు ఇట్లు మేడలపైనుండి యాస్త్రీలుచెప్పిన ప్రియవచనంబుల వినెను. ౪౨

ఆరాముఁడు గ్రామంబులనుండి వచ్చియున్నజనులు చెప్పుకొనుమాట

ఆశ్వాధికారా వివిధాశ్చ వాచః ప్రహృష్టరూపస్యపురోజనస్య.
ఏష శ్రియం గచ్ఛతి రాఘవోఽద్య
రాజప్రసాదా ద్విపులాం గమిష్యతి. ౪౪
యే తే వయం సర్వ సమృద్ధకామా
యేషా మయం నో భవితా ప్రశాస్తా,
లాభో జన స్యాస్య య దేష సర్వం
ప్రపత్స్యతే రాష్ట్ర మిదం చిరాయ. ౪౫
న హ్యప్రియం కించ నజాతు కశ్చి
త్పశ్యే న్న దుఃఖం మనుజాధిపేఽస్మిన్,
సఘోషవద్భి శ్చ హయై ర్మతఙ్గజై ర్
పురస్సరై స్స్వస్తికసూతమాగధైః. ౪౬
మహీయమానః ప్రవరై శ్చ వాదకై
రభిష్టుతో వైశ్రవణో యథా యయౌ,
కరేణుమాతఙ్గరథాశ్వసంకులం
మహాజనౌఘప్రతిపూర్ణచత్వరమ్. ౪౭
ప్రభూతరత్నం బహుపణ్యసంచయం
దదర్శ రామో రుచిరం మహాపథమ్,

ఇతి శ్రీమదయోధ్యాకాణ్డే షోడశ సర్గః. ౧౬.

సప్తదశ సర్గః.

స రామో రథ మాస్థాయ సమ్పరిహృష్టసుహృజ్జనః,
పతాకాధ్వజసమ్పన్నం మహార్హాగరుధూపితమ్. ౧
అపశ్య న్నగరం శ్రీమా న్నానాజనసమాకులమ్,

లను, ఆపట్టణమందలిజనులు గర్వాటునొంది చెప్పకొనుమాటలను వినెను.

ఈరాముఁడు దశరథమహారాజాన్వగ్రహంబువలన నిష్పుడు భూమికధిపతియయి రాజలక్ష్మిఁ బొందఁగలఁడు; మన కిట్టిరాముఁడు రక్షకుఁడు గాఁగలఁడు కావున మనకోర్కులన్నియు నీడేఱఁగలవు. ౪౪

ఈరాముఁడు బహుకాలమునకుఁగా నీరాజ్యమునకంతయు నధిపతి యగుట యాజనులభాగ్యమే. ఇతఁడు రాజుగానుండఁగా నొకానొకఁడును, ఒకానొకప్పుడును కొంచమైనను అప్రియంబునుగాని, దుఃఖంబునుగాని పొందఁడు. ౪౫

ఆరాముఁడు, కేకలువేయుచుండుగుఱ్ఱములతోను గజఘంటలతోనుం గూడి స్తుతిపాఠకులును మాతులును మాగధులును బహుగౌరవంబునఁ బొగడుచు ముందు నడుచుచుండఁగాఁ గుబేరుఁడుంబోలె వెలుంగుచుఁ బోయెను.

ఆఁడేనుఁగులతోను మగయేనుఁగులతోను రథంబులతోను గుఱ్ఱంబులతోను నిండి యచ్చటచ్చట గుంపులుగూడియుండుజనులతో నొప్పుచున్న మధ్యప్రదేశంబులు గలిగి యలంకారార్థంబు వెదచల్లఁబడిన మణిసమూహంబులచేఁ బ్రకాశించుచు విక్రయార్థంబై వర్తకులుంచుకొనియుండు నవేకపదార్థంబుల నొప్పుచు మనోహరంబైయున్న రాజమార్గంబును రాముఁడు చూచెను. ౪౬

ఇది పదునాఱవసర్గము.

పదునేడవసర్గము.

పట్టాభిషేకంబునకుఁ దగునట్టు లలంకారంబులు ధరించి వెలుఁగుచుండు రాముఁడు తనస్నేహితులు సంతోషంబునొందఁగా రథంబు నందుండి నానావిధధ్వజంబులతో నొప్పుచు శ్రేష్ఠమయిన యగరుధూపంబు వేయఁబడియుంటంజేసి వాసనలు గుబాలించుచు నానాదేశముల

సగృహై రభ్రసఙ్కాశై ర్ధవలై రుపశోభితమ్. ౩
రాజమార్గం యయౌ రామో మధ్యే నాగరధూపితమ్,

చన్దనానాం చ ముఖ్యానా మగరూణాం చ సంచయైఃం. ౩
ఉత్తమానాం చ గన్ధానాం క్షౌమకో శామ్బరస్య చ,
అవిద్ధాభి శ్చ ముక్తాభి రుత్తమై స్సంవృతైక రపి. ౪
శోభమాన మసమ్బాధై స్తం రాజపథ ముత్తమమ్,
సంవృతం వివిధై ర్ధపణ్యై ర్ధనవద్భి ర్రుచ్చావచై రపి. ౫

దదర్శ తం రాజపథం దివి దేవపథం యథా,

దధ్యక్షితవాణిజై శ్చాపి సగరుచన్దనైఃం. ౬
నానామాల్యోపగన్ధై శ్చ సదాఽభ్యర్చిత చత్వరమ్,
ఆశీర్వాదా న్బహూఁ శ్శృణ్వ న్సుహృద్భి స్సముదీరితాఁ. ౭
యథార్హం చాపి సంపూజ్య సర్వా నేవ నరా న్యయౌ,

పితామహై రాచరితం తథైవ ప్రపితామహైఃం. ౮
అద్యోపాయాయ తం మార్గ మభిషిక్తోఽనుపాలయ,
యథా స్మ లాలితా రామ పిత్రా యథాపూర్వైఃం పితామహైఃం. ౯
తత స్సుఖతరం రామే వత్స్యామ స్సతి రాజని,

అల మద్య హి భుక్తేన పరమార్థై రలం చ నఃం. ౧౦

నుండి పట్టాభిషేకోత్సవముఁజూచుటకై వచ్చినజనులతో నిండియుండునయో
ధ్యాపట్టణముఁ జూచెను. ౧

ఆరాముఁడు మేఘంబులుంబోలెనుండు దెల్లనిగృహంబులతో నొప్పు
చు నడుమ నగరుధూపంబు వేయఁబడుటంజేసి సువాసనగలిగియుండు రాజమా
ర్గంబుఁ బ్రవేశించెను. ౨

ఉత్తమంబులగు చందనపుఁజెక్కలును అగరుచెక్కలును ఇతరగంధ
ద్రవ్యంబులును తెల్లపట్టు మొదలగు పట్టుబట్టలును శంఖ్రములుంవేయక
నూతనములుగనుండు ముత్తెములును నిర్దోషంబులును శ్రేష్ఠంబులు నగు
స్ఫటికమణులును నానావిధంబులగు పిండివంటలును, ఆట్లు నానావిధంబు
లగు విక్రయపదార్థంబులు గలిగి యొప్పుచుండు నారాజమార్గంబును
రాముఁడు ప్రవేశించెను. ౩-౫

ఆరాముఁడు, స్వర్గంబుననుండు దేవమార్గముంబోలె నొప్పుచున్నయా
రాజమార్గంబుఁ జూచెను.

రాముఁడు, స్నేహితులు సేయు నాశీర్వాదవచనంబుల వినుచు
జనుల నందఱను వారివారియోగ్యతకుఁ దగునట్లు గౌరవించుచు పెరుఁగుఁ
బేలాలు నక్షతలు హవిస్సును జందనాగరుధూపంబులును నానావిధములగు
సుగంధిపుష్పమాలికలును గల్గియుండుమధ్యప్రదేశములతోనొప్పి యెల్లప్పుడు
రమణీయంబై యుండు రాజమార్గంబును బ్రవేశించెను. ౬,౭

రాముఁడా! నీవు ఇప్పుడు పట్టాభిషిక్తుఁడవై మున్ను నీతాతలును
మున్తాతలును గాపాడినపద్ధతిని మమ్ములం గాపాడుము. ౮

మేము రామునితండ్రికాలంబునను అంతకుమున్ను తాతలకాలంబు
లందును ఎంతసుఖంబు ననుభవించుచుంటిమో రాముఁడు రాజుగా నుండఁగా
నంతకన్న నెచ్చుసుఖం బనుభవింపఁగలము. ౯

ఇప్పుడు మాకు భోజనంబేమి భోగాదు లేమి యక్కఱలేదు; స్వర్గ
ముమొదలగు పురుషార్థములు నక్కఱలేదు; రాముఁడు రాజ్యంబు నభిషి

యథా పశ్యామ నిర్యాంతం రామం రాజ్యే ప్రతిష్ఠితమ్,

అతో హి నగ ప్రియతరం నాన్య త్కించి ద్భవిష్యతి. ౧౧
యదాఽభిషేకో రామస్య రాజ్యే నామిత తేజసః,
వీతా శ్చాన్యా శ్చ సుహృదా ముదాసీనగ కథా శ్శుభాః. ౧౨
ఆత్మసంపూజనీ శ్శృణ్వ న్యయూ రామో మహాపథమ్,

నహి తస్య న్మనగ కశ్చి చ్ఛక్తుషీ వానరో త్తమాత్. ౧౩
నర శ్శక్నో త్యపాక్రష్టు మతి క్రాన్తేఽపి రాఘవే,

యశ్చ రామం నపశ్యే త్తు యం చ రామో నపశ్యతి. ౧౪
నిన్దిత స్సవసే ల్లోకే సాఽత్మాఽప్యేనం విగర్హ తే,

సర్వేషాం హి స ధర్మాత్మా వర్ణానాం కురుతే దయామ్. ౧౫
చతుర్ణాం హి వయస్థానాం తేన తే త మనువ్రతాః,

చతుష్పథా న్దేవపథాం శ్చైత్యా న్యాయతనాని చ. ౧౬
ప్రదక్షిణం పరిహార్య జగామ నృపతే స్సుతః,

క్తుండై మఱల గృహంబునకుఁ బోవుచుండునప్పుడు ఆతనిం జక్కఁగాఁ జూచినఁజాలును. ౧౦

కొలఁదిలేని పరాక్రమంబుగల రాముఁడు రాజ్యంబునకుఁ బట్టాభిషిక్తుఁడగుటకన్న నితరం బేదియు మా కంతప్రియంబుకాదు. ౧౧

రాముఁడు స్నేహితులు దనకు మంగళంబుగల్గునట్లు బొగడుచుఁ జెప్పిన యామాటలను, మఱియు నితరములను వినుచు ధీరోదాత్తుండు కావున దన్నుఁ బొగడినప్పుడు గలుగఁబలసిన యుత్సాహంబునొందక నిర్వికారుఁడై రాజమార్గంబున బోయెను. ౧౨

పురుషులనుగూడ నారాముఁ డెంతదూరంబు పోయినప్పటికిని మనస్సులో నతని ధ్యానింపకుండుటకుఁ గాని ఆతికష్టంబున నైనను గండ్లతో నతనినే చూడకుండుటకుఁగాని శక్తులు కాఁజాలరు; ఇఁక స్త్రీల కట్లతనియందనురాగాతిశయంబుండుట యేమిచిత్రము! దగ్గఱఁగానున్నచో సమస్తమును విడిచి యతనినే చూచుచుందురని చెప్పనేల? ౧౩

ఎవ్వఁడు దర్శనమాత్రంబునసే పరమానందంబు గలుగఁజేయునట్టి రామునిఁగూడఁ జూడకుండునో, రాముఁడును తన్నుఁ జూడకుండుటఁజేసి ఎవ్వనిఁ జూడకుండునో, అప్పురుషు నెల్లప్పుడును ప్రపంచంబున నందఱును నిందించుచుండుదురు; ఇతరులుమాత్రమేకాదు. ఆతఁడు తానే తన్ను "రామునిఁజూడనైతి; నాఁవంటిపాపిష్ఠుఁడులేఁడు; నాజన్మంబేల?" యని నిందించుకొనును. ౧౪

ఆరాముఁడు భర్తృడు గావున నాలుగువర్ణంబులవారియందును వారివారివయసునకుఁదగునట్లు దయయుంచియుండుటఁజేసి వారలందఱు ఆరామునియందే మిక్కిలియుఁ బ్రీతిగలిగియున్నవారు. ౧౫

దశరథమహారాజు కుమారుఁడగు రాముఁడు నాలుగుదారులు కలయుస్థానములకును దేవాలయంబులకును రచ్చచెట్లకును సభాస్థానంబులకును ప్రదక్షిణంబగునట్లుగాఁ బోయెను. ౧౬

స రాజకుల మాసాద్య మేఘసంఘోపమై ర్శుభైః. ౧౭
ప్రాసాదశృంగై ర్వివిధై ర్గ కైలాసశిఖరోపమైః,
ఆవారయద్భి ర్గగనం విమానై రివ పాండురైః. ౧౮
వర్ధమానగృహై శ్చాపి రత్నజాలపరిష్కృతైః,
తత్పృథివ్యాం గృహవరం మహేన్ద్రభవనోపమమ్. ౧౯
రాజపుత్రః పితు ర్వేశ్మ ప్రవివేశ శ్రియా జ్వలన్,

సకక్ష్యా ధనినోభి ర్గుప్తా స్తిస్రోఽతిక్రమ్య వాజిభిః. ౨౦
పదాతి రపరే కక్ష్యే ద్వే జగామ నరోత్తమః,

స సరాష్ట్ర స్సుమతిక్రమ్య కక్ష్యా దశరథాత్మజః. ౨౧
సన్నివర్త్య జనం సర్వం శుద్ధా న్తం పున రభ్యగాత్,
తతః ప్రవిష్టో పితు ర్నికేతదా
జన స్స సర్వో ముదితో నృపాత్మజే. ౨౨
ప్రతీక్షతే తస్య పున శ్చ నిర్గమం
యథోదయం చన్ద్రమస స్సరిత్పతిః.
ఇతి శ్రీమదయోధ్యాకాండే సప్తదశస్సర్గః. ౧౭.

అష్టాదశ స్సర్గః.

స దద ర్శాసనే రామో నిషణ్ణం పితరం శుభే,
కైకేయీసహితం దీనం ముఖేన పరిశుష్యతా. ౧

స పితు శ్చరణౌ పూర్వ మభివాద్య వినీతవత్,

రాచకొమరుఁడగు నారాముఁడు దశరథగృహంబుఁజేరి కాంతిచే వెలుంగుచు, మేఘసమూహంబులుఁబోలె నున్నవియును మంగళకరంబులును నానావిధంబులును శైలాసశిఖరంబులుంబోలె ధవళింబులు నున్నతంబులునై చాలదూరము ఆకాశము నడ్డగించి తెల్లనివిమానంబులుఁబోలెఁ జూపట్టుచున్న మేడలును మణిసమూహంబుల నలంకృతంబులై వర్ధమానలక్షణంబుతోఁ గట్టంబడిన యిండ్లునుఁ గలిగి భూలోకంబునందుండు సమస్తగృహంబుల లోను శ్రేష్ఠం బనఁదగి దేవేంద్రునిగృహంబునకు సాటియగుచున్న తన తండ్రి దశరథునిగృహంబుఁ బ్రవేశించెను. ౧౭-౧౯

పురుషశ్రేష్ఠుఁడగు నారాముఁడు ధనుర్ధరులచే నెవరు రాకుండునట్లు రక్షింపఁబడియుండు తొట్టికట్టలను మూఁడింటిని రథంబుపైనుండియే దాటి యవత రథంబు డిగ్గి యవ్వలితొట్టికట్టలను రెండింటిని బాదచారియై దాఁటెను. ౨౦

దశరథునికుమారుఁడగు నారాముఁడు అన్నితొట్టికట్టలనుదాఁటి తనవెంబడివచ్చిన జనులనందఱ మఱలించి అంతఃపురమునకుఁ బోయెను. ౨౧

అంత నప్పుడు రాచకొమరుఁడగురాముఁడు తండ్రియొద్దకుఁబోగానే యతనివెంబడివచ్చిన జనంబంతయు సముద్రంబు చంద్రోదయంబుగోరుమాడ్కి నారామునిరాకఁ గోరుచుండెను. ౨౨

ఇది పదునేడవసర్గము.

పదునెనిమిదవసర్గము.

ఉత్తమంబగు నాసనంబునఁగూర్చుండి కైకేయిఁగూడి కాంతిదఁతిగిన ముఖంబుతో సుఃఖితుఁడైయున్న తండ్రియగు దశరథుని రాముఁడు చూచెను. ౧

ఆరాముఁడు మిగుల నెచ్చరికగలవాఁడై వినయంబున మొదలు తండ్రి

తతో వవన్దే చరణౌ కైకేయ్యా స్సుసమాహితః. ౨

రామే త్యుక్త్వా చ వచనం బాష్పపర్యాకులేక్షణః,
శోకాక్రాన్తో నృపతి ర్దీనో నేక్షితుం నాభిభాషితుమ్. 3

తం దదూర్వం నరపతే ర్దృష్ట్వా రూపం భయావహమ్,
రామోఽపి భయ మాపన్నః పదా స్పృష్ట్వేవ పన్నగమ్. ౪

ఇన్ద్రియై రప్రహృష్టై స్తం శోకసన్తాపకర్శితమ్,
నిశ్వస న్తం మహారాజం వ్యథితాకులచేతసమ్. ౫
ఊర్మిమాలిన మక్షోభ్యం భూమ్యన్త మివ సాగరమ్,
ఉపప్లుత మివాదిత్య ముక్తానృత మృషిం యథా. ౬

అచిన్త్యకల్పం హి పితు స్తంశోక ముపధారయన్,
బభూవ సంరబ్ధతర స్సముద్ర ఇవ పర్వణి. ౭

చిన్తయామాస చ తదా రామః పితృహితే రతః,

కింస్విదద్యైవ నృపతి ర్న మాం ప్రత్యభినన్దతి. ౮

అన్యదా మాం పితా దృష్ట్వా కుపితోఽపి ప్రసీదతి,
తస్య మా మద్య సంప్రేక్ష్య కిమాయాసః ప్రవర్తతే. ౯

యగు దశరథునిపాదంబులకు మ్రొక్కి యటుపిమ్మటఁ గైకేయిపాదంబులకు నమస్కరించెను. 1

దశరథమహారాజు, "రాముఁడా!" అని మాత్రముచెప్పి యంతఁ గండ్లునిండఁ గన్నీరుపెట్టుకొని, పరమదుఃఖంబునొంది రాముని జూచుటకుఁ గాని పైమాటలు వెలువడుటకుఁగాని శక్తుఁడు కాఁడయ్యెఁ. 3

దశరథమహారాజునకు ఎప్పుడును గలుగనియట్టి భయంకరంబగు దుఃఖము గల్గుటఁ జూచి ఎట్టిదుఃఖంబులను సరకుసేయనిరాముఁడునుఁ గూడఁ దన్నుఁ గుఱించి దశరథుఁడు దుఃఖము నొందియుండునని తలంచి పామునుగాలఁద్రొక్కినవాఁడుఁబోలె మిగుల భయంబునొందెను. 2

దుఃఖితంబులగు నింద్రియంబులతోఁ గూడి దుఃఖంబునను సంతాపంబుననుఁ గుందుచు నిట్టూర్పులుపుచ్చుచు దుఃఖంబునం గలఁతఁబొందినమనంబుగలిగి, యెంతమాత్రము క్షోభింపఁజేయరానిదయ్యు క్షోభంబు నొందిన సముద్రంబుఁబోలె నతిధీరుఁడయ్యుఁ దుఃఖితుఁడై రాహుగ్రస్తుఁడగు సూర్యుని భంగి దబ్బళిలాడినబుషియుఁబోలె నిస్తేజస్కుఁడై యున్నయాదశరథమహారాజుఁజూచి రాముఁడు భయంబునొందెను. 4,5

ఆరాముఁడు తండ్రియగు దశరథునకు మనంబునఁగూడఁ దలంపఁగూడనియట్టి దుఃఖము గల్గుటఁజూచి పూర్ణిమలయందు సముద్రుఁడుంబోలె మిక్కిలియుఁ గలఁతనొందెను. 6

తండ్రికి హితముసేయుటయందే మిగుల నాసక్తిగలరాముఁ డప్పుడిట్లని యాలోచించెను.

ఏమో! కారణముతెలియలేదు; ఇప్పుడుమాత్రము దశరథమహారాజునకు నన్నుఁజూచినంత సంతోషముగలుగక దుఃఖంబు గలుగుచున్నది. 7

ఇంతకుమునుపు దశరథుఁడు కోపమునొందియున్నను నన్నుఁజూడగానే కోపంబువిడిచి సంతోషంబునొందును; అట్టిదశరథున కిప్పుడు ననుఁజూడఁగానే దుఃఖంబుగలుగుచున్నదే! ఏమికారణము? అని రాముఁడాలోచించెను. 8

స దీనభవ శోకార్తో విషణ్ణవదనద్యుతిః,
కైకేయీ మభివాద్యైవ రామో వచన మబ్రవీత్. ౧౦

కచ్చి న్మయా నాపరాద్ధ మజ్ఞానా ద్యేన మే పితా,
కుపిత స్తన్మ మాచక్ష్వ త్వం చైవైనం ప్రసాదయ. ౧౧

అప్రసన్నమనాశ్చ కిన్ను సదా మాం ప్రతి పశ్యలః,
విపర్ణవదనో దీనో నహి మా మభిభాష తే. ౧౨

శారీరో మానసో వా పి కచ్చి దేనం న బాధ తే,
సన్తాపో వాఽభితాపోఽవా దుర్లభం హి సదా సుఖమ్. ౧౩

కచ్చి న్న కించి ద్భరతే కుమారే ప్రియదర్శనే,
శత్రుఘ్నే వా మహాసత్త్వే మాతృణాం వా మ మాశుభమ్.

అతోమయ న్మహారాజ మకుర్వ న్వా పితు ర్వచః,
ముహూ ర్తమపి నేచ్ఛేయం జీవితుం కుపితే నృపే. ౧౫

యతో మూలం నరశ్చ పశ్యే త్సాద్యుదర్కోదయ మాత్మనః,
కథం తస్మి న్నవర్తేత ప్రత్యక్షే సతి దైవతే. ౧౬

కచ్చి త్తే పరుషం కించి దభిమానా త్పితా మమ,
ఉక్తో భవత్యా కోపేన యత్రా స్య లులితం మనః. ౧౭

ఏత దాచక్ష్వ మే దేవి! తత్త్వేన పరిపృచ్ఛతః,

ఆరామునకు, ధీరుడయ్యును ధైర్యంబులేనివాడుంబోలె గుఃఖంబు నొంది కాంతిలేనిముఖంబుతోడ కైకేయికి నమస్కరించినంతనే ఆవిడంజూచి యిట్లని చెప్పెను. ౧౦

నే నజ్ఞానంబున నేమైన నపరాధంబుచేయలేగుగదా? నాతండ్రి దశరథుఁడేల యిట్లు కోపించియున్నాఁడు? నాకాకారణంబుఁ జెప్పుము, నీవే యితనికిఁ గోపంబు పోవునట్లుచేయుము. ౧౧

నాయందు చెల్లప్పుడును మిగులఁ బ్రేమగలిగియుండు నాతండ్రి దశరథుఁడు ఇప్పు డెందుఁబలన నన్నుఁజూచి ప్రసన్నుఁడుగాక వెల్లఁబాటినమొగంబుతో గుఃఖితుఁడై నాతో నేమియుఁ బలుకకున్నాఁడు? ౧౨

ఈదశరథమహారాజునకు శరీరవ్యాధిగాని మనోగుఃఖముగాని లేకున్నదిగదా? మనుష్యుల కెల్లప్పుడును సుఖంబె కలుగదు కావున సంశయించెదను. ౧౩

చూపరులను సంతోషంబు గల్గించుబాలుఁడగు భరతునకుఁగాని మహాబలుఁడగు శత్రుఘ్నునకుఁగాని, నాతెల్లులలో నెవ్వరికైనఁగాని యమంఁగళంబేమియు లేగుగదా? ౧౪

నాతండ్రియగు దశరథమహారాజు కోపంబు నొందియుండఁగా నతనికి సంతోషంబుసేయకగాని యతఁడు చెప్పుకార్యంబు నేయకగాని కొంచెము సేపైనను జీవింపనొల్లను. ౧౫

మనుష్యుఁడు తా నీలోకంబునఁ బుట్టుట కెవ్వఁడు కారణమో ఆట్టి ప్రత్యక్షదైవమయిన తండ్రికి వశ్యుఁడై యెట్లుండఁడు? ఆపశ్యము వశ్యుండైయేయుండును. ౧౬

నాతండ్రియగుదశరథునిఁ గూర్చి నీ వేమైన స్నేహగర్వంబునఁ గోపించి కఠినవచనంబులం బలికితివాయేమి? దానిచేత నిట్లు మనసున కాయాసంబుఁగలిగినదా? ౧౭

తల్లివగుకైకేయీ! దశరథమహారాజునకు మును చెప్పుడును గలుగని

కిం నిమిత్త మపూరోర్వేఽయం విశారో మనుజాధిపే. ౧౮

ఏవ ముక్తా తు కై కేయీ రాఘవేణ మహాత్మనా,
ఉవా చేదం సునిర్లజ్జా ధృష్ట మాశ్మహితం వచః. ౧౯

న రాజా కుపితో రామ! వ్యసనం నాస్య కించన,
కిఞ్చి న్మనోగతం త్వేస్య స్వదభయా న్నాభిభాష తే. ౨౦

ప్రియం తా వ్మ ప్రియం వక్తుం వాణీ నా స్యోపవర్తతే,

త దవశ్యం త్వయా కార్యం య దనే నాశ్రుతం మమ. ౨౧

ఏష మహ్యం వరం దత్తా స్వరా మా మభిపూజ్య చ,
స పశ్చా త్తప్యతే రాజా యథాఽన్యఃి ప్రాకృత స్తథా. ౨౨

అతిసృజ్య వదా నీతి వరం మమ విశాంపతిః,
న నిరర్థం గతజలే సేతుం బంధితు మిచ్ఛతి. ౨౩

ధర్మమూల మిదం రామ! విదితం చ సతా మపి,
త త్సత్యం న త్యజే ద్రాజా కుపిత స్త్వత్కృతే యథా. ౨౪

యది త ద్వక్ష్యతే రాజా శుభం వా యది వాఽశుభమ్,

యిట్టివికారం బెందువలనఁ గల్గినది? నాకు దీని యథార్థముగాఁ జెప్పుము. అని రాముఁడు కైకేయితోఁ జెప్పెను. ౧౪

మహాత్ముఁడగు రాముఁడు చెప్పినమాటను విని, కైకేయి పెనిమిటికి దుఃఖంబు గలిగించితి నని యెట్లు చెప్పవచ్చునని సిగ్గొంతమాత్రమును లేనిదై ప్రత్యక్షంబుగా "నీకు బట్టాభిషేకంబవలదు, నీవడవికిఁబొమ్ము" అని యెట్లు చెప్పవచ్చునని యెంతమాత్రము జంకులేక తనకు హితమునట్లుగా రాము నితో నిట్లని చెప్పెను ౧౫

రాముఁడా! దశరథుఁడు కోపంబునొందలేదు. ఇతని కేమియు దుఃఖం బులేదు. ఇతనిమనసున నొకకోరిక-మాత్రమున్నది. నీ వేమిచెప్పుదువో అనుభయంబున దానిం జెప్పకున్నాఁడు. ౧౦

నీవు ప్రియుఁడవు కావున నీ కప్రియవార్తఁజెప్పుటకు నితనికి నో రాడకున్నది

నా కితఁ డేకార్యము చేసెదనని ప్రతిజ్ఞఁజేసియున్నాఁడో ఆకార్య మును నీవవశ్యముచేయువలెను ౧౧

సత్యమునే మాటలాడుదు నసెడుస్తంబు పట్టియుండు నీదశరథమ హారాజు మున్ను నన్ను గౌరవింపవలసినకాలంబున నాకు వరంబొసఁగి నన్ను గౌరవించి యిప్పుడు దబ్బులాడునట్టి తెలివిలేనివాఁడుఁబోలె నేల యిచ్చి తినని దుఃఖించుచున్నాఁడు. ౧౨

ఈదశరథమహారాజు నాను వరంబిచ్చెదనని ప్రతిజ్ఞచేసి చెఱువులోని నీళ్లుపోయినవెనుకఁ గట్టం గట్టఁగోరునట్లు, ఇప్పుడు ఏలప్రతిజ్ఞచేసితి ననని వ్యర్థముగాఁ జింతించుచున్నాఁడు. ౧౩

రాముఁడా! సత్యముధర్మమునకంతయుఁ గారణ మయినది ఆట్లు పెద్దలు చెప్పుచున్నారు కావున దశరథమహారాజు నీకుఁగా నామీఁదఁ గోపించి సత్యంబును విడువకుండునట్లు చేయుము. ౧౪

దశరథమహారాజు చెప్పుకార్యమును ఆది నీకు మేలుగాని కీడుగాని

కరిష్యసి తత స్సత్యం మాఖ్యాస్యామి పున స్త్వహమ్. ౨౫

యది త్వభిహితం రాజ్ఞా త్వయి తన్నవిపక్ష్యతే,
తతోఽహ మభిధాస్యామి న హ్యేష త్వయి వక్ష్యతి. ౨౬

ఏతత్తు వచనం శ్రుత్వా కైకేయ్యా సముదాహృతమ్,
ఉవాచ వ్యథితో రామ స్తాం దేవీం నృపసన్నిధౌ. ౨౭

అహో! ధి జ్ఞార్పానే దేవి నక్తం మా మీదృశం వచః,

అహం హి వచనా ద్రాజ్ఞ ర్ధనేయ మపి పావకే. ౨౮
భక్షయేయం విషం తీక్ష్ణం మజ్జేయ మపి చార్ణవే,

నియుక్తో గురుణా పిత్రా నృపేణ చ హితేన చ. ౨౯

తద్భవ్యహి వచనం దేవి రాజ్ఞో యదభికాంక్షితమ్,
కరిష్యే ప్రతిజానేచ రామో ద్విర్నాభి భాషతే. ౩౦

తం మార్దవసమాయుక్త మనార్యా సత్యవాదినమ్,
ఉవాచ రామం కైకేయీ వచనం భృశదారుణమ్. ౩౧
పురా దైవాసురే యుద్ధే పిత్రా తే మమ రాఘవ,
రక్షితేన వరా దత్తా సశల్యేన మహారణే. ౩౨

చేసెదనని నీవొప్పుకొందువేని నేనే యాకార్యము నంతయు నీకుఁ జెప్పెదను. 27

దశరథమహారాజు చెప్పుమాటలను నిఱ, "అవశ్యము సఫలముగాఁ జేసెదనని" ప్రతిజ్ఞచేయుటనేని యప్పుడు నేను దశరథమహారాజునకు బదులుగాఁ జెప్పెదను. ఆయనకు నీకట్టి యప్రియకార్యంబుఁ జెప్పఁ దోరాడదు. అని కైకేయి రామునితోఁ జెప్పెను. 28

రాముఁడు కైకేయిచెప్పిన యీమాటలు వినినంతనే "తండ్రిచేయు నాజ్ఞాప్రకారము నడచుకొనునో నడచుకొనఁడో" అని నాయందు సంశయం బుంచఁదగినంతటిసిథి నాకుఁ గలిగినదే యని ముఖంబు వొంది దశరథమహారాజుసమీపంబున నాకైకేయిని జూచి యిట్లని చెప్పెను. 29

ఆయ్యో! నేను బ్రతికియుండి యేమి ప్రయోజనము? తల్లి వగుకైకేయీ! నాయం దిట్టిసంశయం బుంచనొల్లఁగు.

దశరథమహారా జాజ్ఞాపింపనేని నేను అగ్నిహోత్రంబునందైనను బడుదును. తీక్ష్ణమగువిషంబునుఁగూడఁ దినుదును సముద్రమునందును గూడఁ బ్రవేశింతును. 30

ఆచార్యులలో ముఖ్యుఁడును దండ్రియును రాజును ఇందునందును మేలుసేయునాఁడునగు దశరథుఁడాజ్ఞాపించినప్పుడు నే నేకార్యమునైనను జేయుదును. సంశయింపఁబలదు 31

కైకేయీ! అందునిమిత్తమున దశరథమహారాజుకోర్కి యేదో దానిఁజెప్పుము. దానిఁజేసెదను. తప్పను ప్రతిజ్ఞఁజేయుటను గూడఁ జేయుదున్నాను. రాముఁడిట్లనుచు ఆబద్ధంబుపలుకఁడు అని రాముఁడు కైకేయితోఁ జెప్పెను.

దుష్టురాలయినకైకేయి యెంతమాత్రము కౌటిల్యములేనివాఁడై సత్యవాదియైయుండు రామునితో మిగుల భయంకరంబగు నీమాటంజెప్పెను. 32

మునుపు దేవతలకు నసురులకు యుద్ధమునుజరిగినప్పుడు మహాయుద్ధంబున నీతండ్రి దశరథునిదేహంబంతయు బాణంబులు గ్రుచ్చుకొనుటఁజేసి యతండు

తత్ర మే యాచితో రాజా భరత స్యాభిషేచనమ్,
గమనం దణ్డకారణ్యే తవ చాద్యైవ రాఘవ. 33

యది సత్యప్రతిజ్ఞం త్వం పితరం కర్తు మిచ్ఛసి,
ఆత్మానం చ నరశ్రేష్ఠ ! మమ వాక్య మిదం శృణు. 34
సన్నిదేశే పితు స్తిష్ఠ యథా తేన ప్రతిశ్రుతమ్,
త్వయాఽరణ్యం ప్రవేష్టవ్యం నవ వర్షాణి పఞ్చ చ. 35

భరత శ్చాభిషిచ్యేత యదే తదభిషేచనమ్,
త్వదర్థే విహితం రాజ్ఞా తేన సర్వేణ రాఘవ!. 36

సప్త సప్త చ వర్షాణి దణ్డకారణ్య మాశ్రితః,
అభిషేక మిమం త్యక్త్వా జటాజినధరో వస. 37
భరతశ్చ కోసలపురే ప్రశాస్తు వసుధా మిమామ్,
నానారత్నసమాకీర్ణాం సవాజిరథకుఞ్జరామ్. 38

ఏతేన త్వాం నరేన్ద్రోఽయం కారుణ్యేన సమాప్లుతః,
శోకసంక్లిష్టవదనో న శక్నోతి నిరీక్షితుమ్. 39

ఏత త్కురు నరేన్ద్రస్య వచనం రఘునన్దన!,

నత్యేన మహతా రామ! తారయన్వ నరేశ్వరమ్. 40

సోలఁగా నే నాబాణంబు లన్నియుఁ బెట్టికి భాగుచేసినాను. కావున నాకు నీతండ్రి రెండువరంబు లిచ్చెను. 3౨

రాముఁడా! నే నారెండువరంబులకును భరతునకుఁ బట్టాభిషేకము గావలెననియు నీవిపుడే దండకారణ్యంబునకుఁ బోవలయుననియు, దశరథ మహారాజు నడిగినాను. 33

పురుషశ్రేష్ఠుఁడవగు రాముఁడా! నీతండ్రియు నీవును ఆబద్ధముచెప్పని వారమని యనిపించుకొనఁగోరితేని యిప్పుడు నేను జెప్పినట్లు వినుము. 3౪

నీవు నీతండ్రియగు దశరథుఁ డాజ్ఞాపించునట్లు నేయుము. అతఁడు నాకు వాగ్దత్తము చేసియున్నట్లు నీవు పదునాలుగుసంవత్సరములు అరణ్యం బుననుండవలెను. 3౫

రాముఁడా! ఇప్పుడు నీకుఁ బట్టాభిషేకము నేయవలయు నని దశరథ మహారాజు సిద్ధముచేసియుండు నభిషేకసామగ్రిచేత భరతునకే పట్టాభిషేక ము నేయవలెను. 3౬

నీ వీపట్టాభిషేకమునువిడిచి, పదునాలుగుసంవత్సరములు దండకారణ్య మందు జడలుఁ గృష్ణాజినంబును దాల్చుచు వాసంబు నేయుము. 3౭

భరతుఁడు అయోధ్యాపట్టణంబుననుండి నానావిధమణులతోను గుఱ్ఱ ములతోను రథములతోను ఏనుఁగులతోనుఁ గూడి, యీరాజ్యంబుఁ బాలిం పుచుండుఁగాక. 3౮

ఈకారణముచేతనే యీదశరథమహారాజు మహాదయాశాలి కావునఁ బ్రియపుత్రుఁడవగు నిన్ను వనంబున కంపవలసివచ్చెనే యని దుఃఖంబున మొగంబు వంచి నిన్నుఁజూడ నేరకున్నాఁడు. 3౯

రాముఁడా! ఈదశరథమహారాజుమాటప్రకారము నీవు పట్టాభిషేకం బు విడిచి యరణ్యంబునఁ బదునాలుగుసంవత్సరంబు లుండుము.

రాముఁడా! నీ వీదశరథమహారాజుమాటను సత్యముగాఁజేసి యితని కసత్యదోషము లేకుండునట్లు నేయుము. ౪౦

ఇతీవ తస్యాం పరుషం వదన్యాం
న చైవ రామగ్రవిశేష శోకమ్,
ప్రవిన్యథే చాపి మహానుభావో
రాజా తు పుత్రవ్యసనాభిన స్తః. ౪౧

ఇతి శ్రీమదయోధ్యాకాణ్డేఽష్టాదశ స్సర్గః. ౧౮.

ఏ కో న వి ం శ స్స ర్గః.

త దప్రియ మమిత్రఘ్నో వచనం మరణోపమమ్,
శ్రుత్వా సవిన్యథే రామ కై కేయీం చేద మబ్రవీత్. ౧

ఏవ మస్తు గమిష్యామి వనం వస్తు మహంత్వితః,
జటాజినధరో రాజ్ఞ ప్రతిజ్ఞా మనుపాలయన్. ౨

ఇద తు జ్ఞాతు మిచ్ఛామి కిమర్థం నాం మహీపతిః,
నాభినన్దతి దుర్ధర్షో యథాపుర మరిన్దమః. 3

మన్యు ర్న చ త్వయా కార్యో దేవి! బూమి తవాగ్రతః,
యాస్యామి భవ సుప్రీతా వనం చీరజటాధరః. ౪

హితేన గురుణా పిత్రా కృతజ్ఞేన నృపేణ చ,
నియుజ్యమానో విస్రబ్ధ కిం న కుర్యా మహం ప్రియమ్. ౫

అలీక మానసం త్వేక మ్ హృదయం దహతీవ మే,
[illegible] మాం రాజా భరత స్వాభిషేచనమ్. ౬

ఆకైకేయి యిట్లు పరుషవచనంబులఁ జెప్పఁగా రామున కెంతమాత్రము సుఖంబుగలుగదయ్యె. మహానుభావుఁడయినను దశరథమహారాజుమాత్రము పుత్రదుఃఖంబునకుఁ గుందుచు మిక్కిలియు మనోవ్యథఁబొందెను. ౪౧

ఇది పదునెనిమిదవ సర్గము.

పందొమ్మిదవ సర్గము.

శత్రువులఁజంపునట్టిరాముఁడు ఆప్రియంబును మరణంబుఁబోలిదియు నగు నామాటను విని యేంతమాత్రమయిన దుఃఖంబు నొందక కైకేయిం జూచి యిట్లని చెప్పెను ౧

నీవు చెప్పినట్లు భరతుఁడు రాజగుఁగాక. నేనును దశరథమహారాజు చేసిన ప్రతిజ్ఞచొప్పున నడవికిఁ బోయి జడలను కృష్ణాజినంబును దాల్చి వాసంబుచేసెదను ౨

శత్రువుల కెదిరింపఁగూడనివాఁడును శత్రువుల నడఁగఁద్రొక్కువాఁడు నగుదశరథమహారాజు మునుపటివలె నన్నేలు యుపలాలింపకున్నాఁడు?దీనినిమాత్రము తెలియఁగోరుచున్నాను. ౩

కైకేయీ! నీవిను గోపంబుసేయవలఁగు నేను నీయెగుటనే నారచీరలును జడలునుఁ దాల్చి యడవికిఁ బోయెదను. మిగుల సంతోషంబు గలిగియుండుము. ౪

దశరథుఁడు నాకు హితుఁడు. ఆచార్యులలో ముఖ్యుఁడు. తండ్రి. కొంచెము మంచిచేసినను దాని నధికముగాఁ దలఁచి బహుమానించువాఁడు. మతియు రాజు. ఆట్టి దశరథుఁడు ఆజ్ఞాపింపఁగా నేను విశ్వాసంబు గలిగి నతనికిఁ బ్రియంబుగకార్యమును దేనిఁ జేయను? ఎద్దియైనఁ జేయుదును. ౫

దశరథమహారాజు భరతునకుఁ బట్టాభిషేకముసేయు వృత్తాంతమును నాకైనా నాతోఁ జెప్పలేదే యనునది ఒకదుఃఖమునుమాత్రము నామనస్సును

అహం హి సీతాం రాజ్యం చ ప్రాణా నిష్టా న్ధనాని చ,
హృష్టో భ్రాత్రే స్వయం దద్యాం భరతా యా ప్రచోదితః. ౬

కింపున ర్మనుజేన్ద్రేణ స్వయం పిత్రా ప్రచోదితః,
తవ చ ప్రియకామార్థం ప్రతిజ్ఞా మనుపాలయన్. ౮

త దాశ్వాసయ హీమం త్వం కి న్నివేదం య న్మహీపతిః,
వసుధాస క్తనయనో మన్ద మస్రాణి ముఞ్చతి. ౯
గచ్ఛన్తు చై వానయితుం దూతా శ్శీఘ్రజనై ర్వాయైః,
భరతం మాతులకులా దద్యైవ నృపశాసనాత్. ౧౦
దణ్డకారణ్య మేషోఽహ మితో గచ్ఛామి సత్వరః,
అవిచార్య పితు ర్వాక్యం సమా వస్తుం చతుర్దశ. ౧౧

సా హృష్టా తస్య త ద్వాక్యం శ్రుత్వా రామస్య కైకయీ,
ప్రస్థానం శ్రద్ధధానా హి త్వరయామాస రాఘవమ్. ౧౨

ఏవం భవతు యాస్యన్తి దూతా శ్శీఘ్రజవై ర్వాయైః,
భరతం మాతులకులా దుపావర్తయితుం నరాః. ౧౩
తవ త్వహం క్షమం మన్యే నోత్సుకస్య విలమ్బనమ్,

రామ! తస్మా దిత శ్శీఘ్రం వనం త్వం గన్తు మర్హసి. ౧౪

వ్రీడాన్విత స్స్వయం య చ్చ నృప స్త్వాం నాభిభాషతే,

దహించునట్లు బాధించుచున్నది. ఒ

నేను ఎవ్వరును బోరింపకున్నను నేనైయే నాతమ్ముఁడగు భరతునకు నాభార్యయగు సీతనుగాని రాజ్యంబునుగాని ప్రియంబులగు ప్రాణంబులనుగాని ధనంబులనుగాని సంతోషంబున నిత్తును. ౭

అట్టినేను నాకుఁ దండ్రియును రాజునగు దశరథుఁడు తానై యాజ్ఞాపింపఁగా నీకును సంతోషంబు గల్గునట్లుండఁగా నేను "నీవుచెప్పినదిచేసెదను" అని ప్రతిజ్ఞచేసియుండఁగా నిట్టిసమయంబున భరతునకు రాజ్యంబును మాత్రము నిత్తునని చెప్పనేల? ౮

అందువలన ని వీదశరథమహారాజు నాశ్వాసింపుము. ఇతఁడు నేలం జూచుచుఁ దిన్నగాఁ గన్నీళ్లు విడుచుచున్నాఁడే. ఇదియేమి ? ౯

ఇప్పుడు రాజాజ్ఞనలన దూతలు వేగంబుగాఁ బోవు గుఱ్ఱంబుల నెక్కి మాతులగృహమునందుండి భరతునిఁదోడ్కొనివచ్చుటకై పోవలయును.

నేను తండ్రియాజ్ఞ నవలంబించి యుక్తాయుక్తంబులు విచారింపక పదునాలుగుసంవత్సరంబులు వాసంబుసేయుటకై శీఘ్రముగా దండకారణ్యమునకుఁ బోయెదను అని రాముఁడు కైకేయితోఁ జెప్పెను. ౧౧

ఆకైకేయి రాముని మాటను విని సంతోషంబునొంది రాముఁడు పయనంబగుటయందు శ్రద్ధగలదై శీఘ్రంబుగాఁ బయనంబగుటకై రాముని వేగిరపఱచెను. ౧౨

నీవు చెప్పిన ట్లగుఁగాక రాయబారులగువారు మాతులగృహంబునందుండి భరతుం గొనివచ్చుటకై వేగంబుగాఁ బోవుగుఱ్ఱంబుల నెక్కి పోవుదురు

నీవు వనంబునకుఁ బోవుట కుత్సాహంబు గల్గియున్నావు. కావున నీవు జాగుసేయుటయుక్తముగాదని నాకుఁ దోఁచుచున్నది ౧౩

రాముఁడా ! అందువలన నీవిచ్చటనుండి జాగుసేయక శీఘ్రంబుగా నడవికిఁ బోవలయును. ౧౪

పురుషశ్రేష్ఠుండవగురాముఁడా! దశరథమహారాజు రాముఁడు నామా

నైవ లిఙ్గం చ స్నరశ్రేష్ఠ! మనుష్య రేపోఽపనీయతామ్. ౧౫

యావత్త్వం న వనం యాతో విదురా వస్తా దభిత్వరన్,
పితా తావన్న తే రామ!స్నానస్య తే భోక్ష్యతేఽపి నా. ౧౬

ధి క్కష్ట మితి నిశ్వస్య రాజా శోకపరిప్లుతః,
మూర్ఛితో న్యపతి త్తస్మి న్పర్యఙ్కే హేమభూషితే. ౧౭

రామో వ్యక్తాస్య రాజానం కై కే యీ మభిచోదితః,
కశయే వాహితో వాజీ నవం గన్తుం కృతత్వరః. ౧౮

తవప్రియ మనార్యాయా నచనం దారుణోదయమ్,
శ్రుత్వా గతవ్యధో రామ కై కే యీం వాక్య మబ్రవీత్. ౧౯

నాహ మర్థపరో దేవి! లోక మిమం మ్తు ముత్సహే,

సిద్ధి మా మృషిభి స్తుల్యం కేవలం ధర్మ మాస్థితమ్. ౨౦

య దత్రభవతో కీర్ష్టి చ్ఛక్యం కర్తుం ప్రియం మయా,
ప్రాణానపి పరిత్యజ్య సర్వథా కృత మేన తత్. ౨౧

నహ్యతో ధర్మచరణం కించి దస్తి మహత్తరమ్,
యథా పితరి శుశ్రూషా తస్య వా వచన క్రియా. ౨౨

టసత్యము సేయునో సేయఁడో అని సిగ్గుపడియుండుటంజేసి నీతో నేమియు మాటలాడకున్నాఁడే కాని వేఱు గాదు. నీవు వనంబునకుఁ బోయి యీసిగ్గునుం బోవునట్లు సేయుము. ౧౫

రాముఁడా! నీ వెంతివఱకు శీఘ్రంబుగా వనంబునకుం బోవక యీరట్టణంబునం దుండెదవో అంతవఱకు నితండ్రి దశరథుఁడు స్నానమునుగాని భోజనమునుగాని చేయఁడు. అని కైకేయి రామునితోఁ జెప్పెను. ౧౬

దశరథమహారాజు కైకేయిచెప్పిన భయంకరవాక్యంబు విని నేను దహింపఁబడుదునుగాక. ఎంతకష్టము. అని చెప్పి దుఃఖంబున మూర్ఛిల్లి బంగారముచే నలంకరింపఁబడియుండు నాశయనంబుపైఁ బడెను. ౧౭

రాముఁడును అట్లు మూర్ఛిల్లినదశరథు నెత్తిపట్టి కైకేయి యట్లు వేగిరపఱచినది కావున, జబుకునం గొట్టంబడిన గుఱ్ఱంబుబోలె నప్పుడే యతివేగంబున వనంబునకుఁ బోను నిశ్చయించెను. ౧౮

రాముఁడు తనకుఁ జెఱుపుచెయ్యుటకై తన్నరణ్యంబునకుఁ బొమ్మనిచెప్పిన దుష్టురాలగు కైకేయిమాటను విని యెంతమాత్రము దుఃఖము నొందక కైకేయితో నిట్లని చెప్పెను. ౧౯

కైకేయీ! నాకు ధనమునం దాసక్తిలేదు. జనులననుసరించియుండవలయునను కోరిక్కయు లేదు.

నేను ఋషివంటివాఁడను, ధర్మమునుమాత్రమే యవలంబించియున్నవాఁడను, ఇంక నెదియు నా కిష్టముగాదు. అని యెఱుంగుము. ౨౦

పూజ్యుఁడగుదశరథుఁడు చెప్పుకార్య మేదైనను అది నాచేఁ ప్రాణంబులు విడిచియయినను జేయఁగూడినదగునేని అట్టికార్యము సిద్ధముగాఁ జేయఁబడినదే యని యెఱుంగుము. ౨౧

"తండ్రికిఁ గాళ్లు పిసుకుట మొదలగు సేవలుచేయుట యతఁడు చెప్పినపనిని జేయుట" దీనికన్నను అధికమయిన ధర్మ మేదియు లేదు. ౨౨

అనుక్తోఽప్యత్రభవతా భవత్యా వచనా దహమ్,
ఏనే వత్యాస్యమి విజనే వర్షా ణీహా చతుర్దశ. 23

న నూనం మయి కైకేయి కిఞ్చి ద్భాశంససే గుణమ్,
య ద్రాజాన మపోచ స్త్వం మ మేశ్వరతరా సతీ. 24

యావ న్నాతరో మాపృచ్ఛే సీతాం చానునయా మ్యహమ్,
తతోఽద్యైవ గమిష్యామి దణ్డకానాం మహా ద్వనమ్. 25

భరతశ్చ పాలయే ద్రాజ్యం శుశ్రూషే చ్చ పితు ర్యథా,
తథా భవత్యా కర్తవ్యం న హి ధర్మ స్సనాతనః. 26

స రామస్య వచ శ్శ్రుత్వా భృశం దుఃఖహతశ్చ పితా,
శోకా దశక్నువ న్ధారయం స్తరుగోద మహా స్వనమ్. 27

పన్దిత్వా చరణౌ రామో విసంజ్ఞస్య పితు స్తదా,
కైకేయ్యా శ్చా ప్యనార్యాయా నిష్పపాత మహాద్యుతిః. 28

స రామశ్చ పితరం కృత్వా కైకేయీం చ ప్రదక్షిణమ్,
నిష్క్రామ న్తరసాపురా త్తస్థౌ తత్ప్వం దదర్శ సుమార్జనమ్. 29
తం బాష్పపరిపూర్ణాక్షశ్చ పృష్ఠతోఽనుజగామ హ,
లక్ష్మణశ్చ పరమక్రుద్ధ స్సుమిత్రానన్దవర్ధనః. 30

పూజ్యుఁడగు నీదశరథుఁడు తానై "అరణ్యంబునకుఁ బొమ్ము" అని నాకుఁ జెప్పకున్నను నీవు చెప్పినావు కావున నే నిప్పుడే విజనంబగునరణ్యం బునకుఁబోయి పదునాలుగు సంవత్సరంబులు వాసంబుచేసెదను. ౨౩

కైకేయి! నీవొకరికన్న నెచ్చుగా నన్నాజ్ఞాపింపఁజాలినదానవై నీ చూటనే నే నవశ్యము వినవలసినవాఁడనై నీవు చెప్పినట్లు సేయుటకు సిద్ధుఁడనై యుండఁగా నీవు భరితుఁడు పట్టాభిషిక్తుఁడు కావలెను నీవరణ్యంబునకుఁ బోవలెను అని నాతోఁ జెప్పక దశరథమహారాజును వరూపంబుగా యాచించితివే. కావున నీవు నాస్వభావంబును గొంచెమైనను విచారింపలేదు. ౨౪

నేను మాతల్లియగు కౌసల్యను వీడ్కొని సీత నూఱడించి యటుపిమ్మట నిమిషమైనను నిలువక యీదినంబున నే దండకారణ్యంబునకుం బోయెదను. ౨౫

భరతుఁడు రాజ్యంబుఁబాలించుచుఁ దండ్రికి శుశ్రూషసేయుచుండునట్లు నీవు సేయువలయును. అట్లు తండ్రికి శుశ్రూషసేయుటయే ముఖ్యధర్మము కావునఁ జెప్పినాను.అని రాముఁడు కైకేయితోఁ జెప్పెను. ౨౬

తండ్రియయిన యాదశరథుఁడు పరమధార్మికంబగు రామునిమాటను విని దుఃఖం బినుమడియగుటఁజేసి కన్నీళ్లనడచుకొనఁజాలక గొప్పధ్వనిగా నేడ్చెను. ౨౭

రాముఁడట్లు మూర్ఛఁబొంది తెలివితెప్పియుండుదండ్రికిని దుష్టురాలగు కైకేయికిని నమస్కరించి అట్టి కష్టంబునందును నెంతమాత్రము దుఃఖంబునొందక "పితృవాక్యపరిపాలనంబునం గల్గుధర్మంబబ్బినదిగదా!" అని సంతోషంబున నినుమడించినకాంతితో నిల్లువెడలెను. ౨౮

ఆరాముఁడట్లు తండ్రికిని కైకేయికిని ప్రదక్షిణంబుఁజేసి యాయంతఃపురంబు వెడలి తనస్నేహితులఁ జూచెను. ౨౯

సుమిత్రకొడుకైన లక్ష్మణుఁడు కన్నీళ్లనిండియుండు కండ్లతోఁ బరమ కోపంబు నొంది యారామునివెనుకఁ బోయెను. ౩౦

ఆభిషేచనికం భాణ్డం కృత్వా రామం ప్రదక్షిణమ్,
శనై ర్జగామ సాపీఠో దృష్టిం తత్ర విచారయన్. 30

న చాస్య మహతీం లక్ష్మీం రాజ్యనాశో ఽపకర్షతి,
లోకకాన్తస్య కాన్తత్వా చ్ఛీతరశ్మే రివ ఓషధీ. 31

న వనం గన్తుకామస్య త్యజత శ్చ నసుహృద్వరాన్,
సర్వలోకాతిగ స్యేన లక్ష్యతే చిత్తవిక్రియా. 32

ప్రతిషిధ్య శుభం ఛత్రం వ్యజనే చ స్వలఙ్కృతే,
విసర్జయిత్వా స్వజనం రథం హైరాం స్తథా జనాన్. 33
ధారయన్మనసా దుఃఖ మిన్ద్రియాణి నిగృహ్య చ,
ప్రవివేశాత్మవాన్ వేశ్మ మాతు రప్రియశంసివాన్. 34

సరో హ్యభిజన శ్రీమాన్ శ్రీమత శ్చత్వనాదినః,
నాలక్ష్యత రామస్య కిఞ్చి దాకార మానసే. 35

ఉచితం చ మహాబాహు ర్మనజహా హర్ష మాత్మనః,
శారద స్సముదీర్ణాంశు శ్చన్ద్రి స్తేజ ఇ వాత్మజమ్. 36

వాచా మధురయా రామ స్సర్వం సమ్మానయ జ్జనమ్,
మాతు స్సమీపం ధీరాత్మా ప్రవివేశ మహాయశాః. 37

తం గుణై స్సమతాం ప్రాప్తో భ్రాతా విపులవిక్రమః,

మంగళపదార్థములు మొదలగువానికిఁ బ్రదక్షిణముసేయుచుఁ బోవల యునని శాస్త్రమునందుఁ విధింపఁబడుటంజేసి రాముఁ డచ్చటనుండు నభిషేక జలసామగ్రికిఁ బ్రదక్షిణముమాత్రముచేసి దానిఁ గంటితోఁగూడఁ జూడక దశరథాజ్ఞ సత్యముకావలెనని ప్రార్థింపుచు మెల్లఁగాఁ బోయెను. 30

లోకంబునకంతయుఁ సంతోషంబు గల్గించునట్టి యారామునిముఖ కాంతి అధికకాంతిగల్గుటంజేసి రాజ్యంబుపోయినను రాత్రియందుఁ జంద్రు నికాంతి తగ్గకుండునట్లు ఎంతమాత్రమును దగ్గదయ్యె. 31

ఆట్లు రాజ్యంబును విడిచి యడవికిఁ బోనిశ్చయించియుండు నారా మునిమనస్సు సమస్తలోకంబుల విడిచియుండు పరమయోగీంద్రునిమనస్సుం బోలె నెంతమాత్రము వికారమునొందకుండినది. 33

ధీరుఁడగునారాముఁడు మంగళకరంబగుఛత్రంబును జక్కఁగా నలం కరింపఁబడిన చామరంబులనువదలి స్నేహితులను రథమును బట్టణవాసిజనులను విడిచి ధీరోదాత్తుఁడు కావున మనంబున దుఃఖంబు నడఁచుకొని యింద్రి యంబుల నిగ్రహించుకొని తల్లి కీయప్రియవార్తం జెప్పుటకై తల్లియింటి కింబోయెను. 32,34

రామునకుఁ బట్టాభిషేకంబు జరుగునని యలంకరించుకొని రామునిఁ జూట్టుకొనియుండు జనులకుఁ శ్రీమంతుఁడును సత్యవాదియగు రాముని మొ గంబున నెంతమాత్రమును వికారం బగపడలేదు. 35

శరదృతువునం దధికకాంతితోఁగూడియుండు చంద్రుండు తనకాం తిని విడవకుండునట్లు మహాభాగుఁడగు రాముఁడు స్వాభావికంబగు తనసం తోషంబు నెంతమాత్రమును విడవఁడయ్యె. 38

మహాయశుఁడగు రాముఁడు దుఃఖంబులకు లోఁబడనిమనసుగలవాఁడు గావునఁ, దా నెంతమాత్రమును దుఃఖింపక, జనులనందఱి మధురవాక్యం బుల గౌరవించుచుఁ దనతమ్ముఁడగులక్ష్మణునితోఁ జేరెను. 37

సౌజన్యాదిగుణంబుల రామునకు సరియయి మహాపరాక్రమశాలి

సౌమిత్రి రనువవ్రాజ ధారయ న్దుఃఖ మాత్మజమ్. 3౯

ప్రవిశ్య వేశ్మాతిభృశం ముదాఽన్వితం
సమీక్ష్య తాం చార్థవిపత్తి మాగతామ్,
నచైవ రామోఽత్ర జగామ విక్రియాం
సుహృజ్జన స్యాశ్మవిపత్తిశఙ్కయా. ౪౦

ఇతి శ్రీమదయోధ్యాకాణ్డ ఏకోనవింశస్సర్గః. ౧౯.

వింశ స్సర్గః.

తస్మిం స్తు పురుషవ్యాఘ్రే నిష్క్రామతి కృతాఞ్జలౌ,
ఆర్తశబ్దో మహాఞ్జజ్ఞే స్త్రీణా మన్తఃపురే తదా. ౧

కృత్యే ష్వచోదితఃపిత్రా సర్వస్యా న్తఃపురస్యచ,
గతి ర్య శ్శరణం చాపి స రామోఽద్య ప్రవత్స్యతి. ౨

కౌసల్యాయాం యథా యుక్తో జనన్యాం వర్తతే సదా,
తథైవ వర్తతేఽస్మాసు జన్మప్రభృతి రాఘవః. 3
న క్రుధ్య త్యభిశప్తోఽపి క్రోధనీయాని వర్జయన్,
క్రుద్ధా న్ప్రసాదయ న్సర్వా న్ను ఇతోఽద్య ప్రవత్స్యతి. ౪

అబుద్ధి ర్బత నో రాజా జీవలోకం చర త్యయమ్,

యయియుండు రామునిశత్రుఁడు లక్ష్మణుఁడు మనంబున దుఃఖంబు నడఁచు
కొని రాముని వెంబడించిపోయెను. 34

రాముఁడు తనకుఁ బట్టాభిషేకంబుగలుగునని మిగుల సంతోషంబుతో
నున్న జనులుగలిగియుండు గృహంబుఁజొచ్చి యిప్పుడు తనకు వాటిల్లిన
రాజ్యభ్రంశంబును వనవాసంబునుఁ దలఁచుకొని యదియుపశ్యము దుఃఖంబు
గలిగించుసందర్భంబయ్యెనుఁ దాను దుఃఖించినచోఁ దనస్నేహితులు ప్రాణం
బులు విడుతురనుభ్రమంబున దుఃఖంబునంతయు మనంబునఁ దానే యణఁచుకొని
యెంతమాత్రమును బైటి కగపడకుండునట్లు వికారంబుఁ జెందకుండెను. 40

ఇది పదొమ్మిదవసర్గము.

ఇరువదియవ సర్గము.

పురుషశ్రేష్ఠుఁడగు రాముఁడు కైకేయీ దశరథులకు నమస్కరించి
చేతులు మొగుడ్చుకొని బయలువెడలఁగానే యంతఃపురమునందలి స్త్రీలు
గట్టిగా నేడ్వనారంభించిరి. 1

ఎవఁడు తండ్రిచెప్పకున్నను అంతఃపురస్త్రీలమను మాకందఱకును
గావలసినకార్యములంజేసి సుస్థులనందఱనుం గాపాడుచుండునో, అట్టి
రాముఁడిప్పుడారువిడిచి యరణ్యంబున కనింపఁబోవుచున్నాఁడు. 2

రాముఁడు తల్లియగు కౌసల్య కెల్లు శుశ్రూషలు సేయుచుండునో
ఆలాగే పుట్టినది మొదలు మాకును శుశ్రూషలు సేయుచుండును. 3

ఎవ్వఁడు, తన్నుఁ బరు లెంతనిందించినను ఎంతమాత్రము కోపంబు
నొందఁడో మఱియు గోపంబుగల్గించుకార్యంబులవిడుచుచుఁ గోపంబునొం
దియుండువారి కోపంబును మంచిమాటలచేఁ బోఁగొట్టుచుండునో అట్టిరాముఁ
డిప్పుడు పట్టణంబువిడిచి యరణ్యంబునకుఁ బోవుచున్నాఁడే! ఏమిసేయు
వచ్చును!. 4

మాదశరథమహారాజు దుర్బుద్ధియగుటఁజేసి సమస్తప్రాణులకును శత్రు

యో గతిం సర్వభూతానాం పరిత్యజతి రాఘవమ్. ౫౫

ఇతి సర్వా మహిష్య స్తా వివత్సా ఇవ ధేనవః,
వతి ప్రచుక్రుశు శ్చైవ సస్వరం చాపి చుక్రుశుః. ౬
స హి చాస్తగిరే ర్ఘోర మా ర్తశబ్దం మహీపతిః,
పుత్రశోకాభిసన్తప్త శ్శ్రుత్వా వ్యాలీయతా ఽసనే. ౭
రామ స్తు భృశ మూయస్తో నిశ్శ్వస న్నివ కుఞ్జరః,
జగామ సహితో భ్రాత్రా మాతు ర న్తగిపురం వశీ. ౮

సో ఽపశ్య త్పురుషం తత్ర వృద్ధం పరమపూజితమ్,
ఉపవిష్టం గృహద్వారి తిష్ఠత శ్చాపరా న్బహూన్. ౯

దృష్ట్వైవతు తదా రామం తే సర్వే సహ సోత్థితాః,
జయేన జయతాం శ్రేష్ఠం వర్ధయ న్తి స్మ రాఘవమ్. ౧౦

ప్రవిశ్య ప్రథమాం కక్ష్యాం ద్వితీయాయాం దదర్శ సః,
బ్రాహ్మణా న్వేదసమ్పన్నా న్వృద్ధా న్రాజ్ఞ ఽభిసత్కృతా న్. ౧౧

ప్రణమ్య రామ స్తా న్విప్రాం స్తృతీయాయాం దదర్శ సః,
స్త్రియో వృద్ధా స్తథా బాలా ద్వారరక్షణతత్పరాః. ౧౨

వర్ధయిత్వా ప్రహృష్టా స్తా ప్రవిశ్య చ గృహం స్త్రియః,
న్యవేదయ న్తత్త్వరితా రామమాతుగి ప్రియం తదా. ౧౩

మండగను రాము నరణ్యంబున కంపి ప్రాణిసమూహంబునకంతయు నాశంబు గలుగఁజేయుమన్నాఁడు. అని యంతఃపుర స్త్రీలందఱు వేడ్కొరి. ౫

ఇట్లు ఆరాజభార్యలందఱు, దూడలంబాసినయావులుంబోలె దుఃఖించుచుఁ బెనిమిటియగు దశరథుని నిందించుచు గట్టిగా నేడ్చిరి. ౬

పుత్రదుఃఖంబునఁ దపించుచుండు నాదశరథమహారాజు అంతఃపుర స్త్రీలయేడ్పులు వినినంతనె దుఃఖం బతిశయించుటంజేసి మూర్ఛనొందెను. ౭

రాముఁడును ఆయంతఃపుర స్త్రీల యేడ్పునువిని మిగుల దుఃఖంబు నొంది యేనుఁగుంబోలె నిట్టూర్పులుపుచ్చుచు నింద్రియంబుల నిగ్రహించుకొని గుఃఖం బడఁచుకొని తమ్ముని లక్ష్మణునిఁగూడి తల్లి యంతఃపురంబునకుఁ బోయెను. ౮

ఆరాముఁ డచ్చట ద్వారంబునఁ గూర్చుండియున్నవాని దశరథమహారాజుచే గౌరవింపఁబడువాని వృద్ధపురుషుని మఱియు నిలుచుండియున్న వారల నసేకులసుఁ జూచెను. ౯

అప్పుడు ఆద్వారపాలకులందఱు రామునిఁ జూచినంతనే దిగ్గునలేచి జయంబుగలవారలలో నుత్తముఁడగునారాముని "నీకు జయంబుగలుగుఁగాక" యని యాశీర్వదించిరి ౧౦

ఆరాముఁడు ఇట్లు మొదటితొట్టికట్టుఁజొచ్చి యంత రెండవతొట్టికట్టున నుండువారల వేదవేత్తల దశరథమహారాజుచేఁ బూజింపఁబడువారల వృద్ధబ్రాహ్మణులఁ జూచెను. ౧౧

ఆరాముఁడు ఆబ్రాహ్మణులను నమస్కరించి యంత మూఁడవతొట్టికట్టుఁ జొచ్చి యచ్చట వాకిలిగాచుచుండువారల వృద్ధస్త్రీలను బాలస్త్రీలనుఁ జూచెను. ౧౨

అప్పు డాస్త్రీలు సంతోషంబునొంది రాము నాశీర్వదించి లోనికిం బోయి వేగిరపాటుతో రాముని తల్లికి సంతోషకరంబగు రామాగమనవార్తఁ జెప్పిరి. ౧౩

కౌసల్యాపి తదా దేవీ రాత్రిం స్థిత్వా సమాహితా,
ప్రభాతే త్వకరో త్పూజాం విష్ణోర్గ వుత్రహిత్తై షిణీ. ౧౪
సా క్షౌమవసనా హృష్టా నిత్యవ్రతపరాయణా,
అగ్నిం జుహోతి స్మ తదా మన్త్రవ త్కృతమఙ్గళా. ౧౫

ప్రవిశ్య చ తదా రామో మాతు ర స్తగృపురం శుభమ్,
దదర్శ మాతరం తత్ర హోవయ న్తీం హుతాశనమ్. ౧౬
దేవకార్యనిమి త్తం చ త త్రాసక్యై తసముద్యతమ్,

దధ్యక్షతం ఘృతం చైవ మోదకా న్హవిష స్తథా. ౧౭
లాజా న్హాల్యాని శుక్లాని పాయసం కృసరం తథా,
సమిధగ పూర్ణకుంభాం శ్చ దదర్శ రఘునన్దనః. ౧౮

తాం శుక్లక్షౌమసంవీతాం వ్రతయోగేన కర్శితామ్,
తర్పయ న్తీం దదర్శాద్భి ర్దేవతాం దేవవర్ణినీమ్. ౧౯

సా చిర స్యాత్మజం దృష్ట్వా మాతృనన్దన మాగతమ్,
అభిచక్రామ సంహృష్టా కిశోరం బడబా యథా. ౨౦

స మాతర మభిక్రాన్తా ముపసంగృహ్య రాఘవః,
పరిష్వ క్తశ్చ బాహుభ్యా ముపఘ్రాతశ్చ మూర్ధని. ౨౧
త ముచా చ దురాధర్షం రాఘవం సుత మాత్మనః,
కౌసల్యా పుత్రవాత్సల్యా దిదం ప్రియహితం వచః. ౨౨

అప్పుడుకౌసల్య రాత్రియంతయునియమంబుననిద్రమేల్కొనియుండితె ల్లవాఁడగానేతనకొడుకురామునకు మేలుగలుగుటకై విష్ణుదేవునిఁబూజించెను.

ఎప్పుడును వ్రతంబులునేయుటయందు మిగుల నాసక్తిగల యాకౌసల్య యప్పుడు తెల్లపట్టుబట్ట గట్టుకొని మంగళాలంకారంబులు ధరించి సంతోషంబున బ్రాహ్మణునిచే హోమముచేయించుచుండెను. ౧౫

అప్పుడు రాముఁడు సుందరంబగు తల్లి యంతఃపురంబులోనికింబోయి యచ్చట బ్రాహ్మణులచే హోమముచేయించుచున్నతల్లిఁ జూచెను. ౧౬

ఆరాముఁడు అచ్చట సిద్ధమయియుంచఁబడియుండు దేవపూజాసామగ్రినిఁ జూచెను.

రాముఁడు అచ్చట దేవపూజకై యుంచఁబడియుండు పెరుఁగు నక్షతలను నేతిని గుడుములను హవిస్సులను శాలాలను దెల్లపూలమాలికలను క్షీరాన్నమును నువ్వులు బెల్లమును సమిత్తులను జలముతోనిండినకలశంబులను జూచెను. ౧౭,౧౮

తెల్లనిపట్టుబట్ట గట్టికొని జలంబుల విష్ణుతర్పణంబుసేయుచున్నదాని వ్రతోపవాసంబునం గృశించియున్నదాని దేవతలకుంబోలెఁ గాంతిగల్గుదానిఁ గౌసల్యను రాముఁడు చూచెను. ౧౯

ఆకౌసల్య ధ్యానంబుసేయుచున్నది కావున: జిరకాలంబునకుఁ దనకు సంతోషంబుగల్గించు కుమారుఁడు రాముఁడు వచ్చియుండుటఁజూచి పరమ సంతోషంబునొంది ఆఁడుగుజ్జము గుజ్జపుపిల్ల నెదురొక్కినట్లు రాము నెదురొక్కెను. ౨౦

ఆరాముండు తనకెదురుగావచ్చిన కౌసల్యకు నమస్కరించె నంత నాకౌసల్య బాహువుల రామునిఁ గౌఁగిలించికొని శిరంబు మూర్కొనెను.

కౌసల్య కొడుకునం దతిప్రేమగలది కావున శత్రువుల కెదిరింపఁగూడనివానిఁ దనకొడుకును రామునింజూచి యతనికి సంతోషంబును మేలును గల్గించునట్టి యీమాటఁ జెప్పెను. ౨౧

వృద్ధానాం ధర్మశీలానాం రాజర్షీణాం మహాత్మనామ్,
ప్రాప్నుహ్యయు శ్చ కీర్తిం చ ధర్మం చోపహితం కులే . ౨౩

సత్యప్రతిజ్ఞం పితరం రాజానం పశ్య రాఘవ!,
అ ద్యైవ హి త్వాం ధర్మాత్మా యౌవరాజ్యేఽభిషేక్ష్యతి.౨౪

దత్త మాసన మాలభ్య భోజనేన నిమన్త్రితః,
మాతరం రాఘవ కిఞ్చి ద్దీర్ఘా త్వాఞ్జలి రబ్రవీత్ . ౨౫

స స్వభావవినీత శ్చ గౌరవా చ్చ తదా నతః,
ప్రష్టితో దణ్డకారణ్య మూ ప్రష్టు ముపచక్రమే. ౨౬

దేవి! నూనం నజానీషే మహా ద్భయ ముపస్థితమ్,
ఇదం తవచ దుఃఖాయ వై దేహ్యో లక్ష్మ ణస్యచ. ౨౭

గమిష్యే దణ్డకారణ్యం కిమనే నాసనేన మే,
విష్టరాసనయోగ్యో హి కాలోఽయం మా ముపస్థితః. ౨౮
చతుర్దశ హి వర్షాణి వత్స్యామి విజనే వనే,
మధుమూలఫలై ర్జీవన్హిత్వా మునివ దామిషమ్. ౨౯

భరతాయ మహారాజో యౌవరాజ్యం ప్రయచ్ఛతి,

వృద్ధులును ధార్మికులును మహాప్రభావులు నగురాజర్షులకుంబోలె నీకు దీర్ఘాయుస్సును గొప్పకీర్తియును నీవంశంబునకుఁ దగినధర్మంబును గలుగుఁగాక. ౨౩

రాముఁడా! నీతండ్రి దశరథమహారాజు ప్రతిజ్ఞతప్పఁడు; ధర్మబుద్ధిగలవాఁడు; నీకిప్పుడే యీవరాజ్యపట్టాభిషేకమునేయును చూడుము. అని కౌసల్య రామునితోఁ జెప్పెను. ౨౪

రాముఁడు కౌసల్య "భోజనంబు నేయు" మనిచెప్పి యాసనంబివ్వఁగా "దన కితరులిచ్చిన యాసనంబునఁ గూర్చుండకున్నను జేతితోనైనను దాఁకవలె" నని శాస్త్రంబుండుటచే దానిందాఁకి "ఇట్లుపచారంబులు సేయుచుఁ దనయం దతివాత్సల్యంబు గల్గియున్న తల్లితో వనవాసవృత్తాంతం బెట్లు చెప్పెదను?" అని కొంచెము లజ్జనొంది చేతులుమొగుడ్చుకొని కౌసల్యతో నిట్లని చెప్పెను. ౨౫

స్వభావంబునఁ జే వినయంబుగల యారాముఁడు మాతృగౌరవంబున నింకను వినయంబుతోఁ దాను దండకారణ్యంబునకుఁ బయనంబగుటకై తల్లియనుజ్ఞనొందుటకై యిట్లనియె వారంభించెను. ౨౬

తల్లీ! ఇప్పుడు మహాభయంబొకటి రాఁబోవుచున్నది; నీకుఁ దెలియఁ జేసెదను; ఇంక నీకును సీతకును లక్ష్మణునకును మహాదుఃఖంబు సంభవించును. ౨౭

నేను దండకారణ్యంబునకుఁ బోయెదనే నా కీమణిమయాసనంబేల? దర్భాసనంబు వేసికొనఁదగినకాలముగదా నాకు వచ్చియున్నది!. ౨౮

నేను దేనెయుఁ గడ్డలును ఫలంబులుఁ దినుచు వంటవాండ్రచేఁ జక్కఁగా సంస్కరింపఁబడిమధురంబైయుండుమాంసమునువిడిచి మునియుంబోలె విజనంబగువనంబునఁ బదునాలుగుసంవత్సరంబులు నివసింపఁబోవుచున్నాను. ౨౯

దశరథమహారాజు భరతునకు యౌవరాజ్యం బొసంగును; నాకుమా

మాం వున ర్దణ్డకారణ్యే వివాసయతి తాపసమ్. 30
స ష ట్చాష్టౌ చ వర్షాణి వత్స్యామి విజనే వనే,
ఆసేవమానో వన్యాని ఫలమూలై శ్చ వర్తయన్. 31

సా నిక్ష త్తేవ సాలస్య యష్టిర్గ పరశునా వనే,
పపాత సహసా దేవీ దేవ తేవ దివ శ్చ్యుతా. 32

తా మదుర్గఖోచితాం దృష్ట్వా పతితాం కదళీ మివ,
రామ స్తూత్థాపయామాస మాతరం గతచేతసమ్. 33

ఉపావృ త్యోత్థితాం దీనాం బడబామివ వాహితామ్,
పాంసుకుణ్ఠితసర్వాఙ్గీం విమమర్శ చ పాణినా. 34

సా రాఘవ ముపాసీన మసుఖార్తా సుఖోచితా,
ఉవాచ పురుష వ్యాఘ్ర ముపశృణ్వతి లక్ష్మణే. 35

యది పుత్ర! న జాయేథా మమ శోకాయ రాఘవ,
న స్మ దుర్గఖ మతో భూయర్గ పశ్యేయ మహ మప్రజాః. 36

ఏక ఏవ హి వన్ధ్యాయా శ్శోకో భవతి మానసః,
అప్రజా ఽస్మీతి సన్తాపో నహ్యన్యర్గ పుత్ర! విద్యతే. 37

త్రము తాపసుఁడై దండకారణ్యంబున నుండున ట్లాజ్ఞాపించినాఁడు. 30

నే నట్లు దశరథుఁ డాజ్ఞాపించుటంజేసి వానప్రస్థకర్తవ్యంబుల నాచరించుకొనుచు ఫలంబులు మూలంబులుఁ దిని జీవించుచుఁ బదునాలుగేండ్లు విజనంబగు దండకారణ్యంబున నుండెదను. అని రాముఁడు కౌసల్యతోఁ జెప్పెను. 31

పట్టపురాణియగుకౌసల్య రాముఁడు చెప్పినమాటలనువిని పరమదుఃఖంబునొంది పనంబున గొడ్డలిచే నఱుకఁబడిన చెట్టుకొమ్మయుంబోలె, స్వర్గంబునసుండి నేలంబడు దేవతాస్త్రీయుంబోలె మూర్ఛనొంది తటాలున నేలంబడెను. 32

రాముఁడు ఎంతమాత్రమును దుఃఖం బనుభవింపఁదగనిదియును మూర్ఛనొంది నేలంబడియున్న యరటిచెట్టుంబోలె నున్నదియునగు తల్లిం జూచి యాబిడసు లేవనెత్తెను. 33

రాముఁడు తాను లేవనెత్తఁగా లేచి గుమ్మకప్పినదేహంబుతోఁ గూడి అలపుదీర్చుకొనుటకై నేలంబోరలి లేచిన భారవహనంబున నలసియుంటను నాఁడుగుఱ్ఱంబుంబోలెఁ జూపట్టుచున్న తల్లిదేహంబంతయుఁ దన చేతఁ దడవెను. 34

ఇట్లు దుఃఖముచేఁ బీడింపఁబడినదియు సుఖం బనుభవించుటకు మాత్రమే తగినదియునగు నాకౌసల్య తన్ను సేవింపుచున్నపురుషశ్రేష్ఠుఁడగు రామునిఁజూచి లక్ష్మణుఁడు వినుచుండఁగా నిట్లని చెప్పెను 35

పుత్రుఁడా! నేను దుఃఖమనుభవించుటకైయే నీవు నాకుఁ బుట్టినావు; నీవు పుట్టకసేయందువేని "నాకు సంతానములేదే" యనుదుఃఖమునకన్న నధికమయినదుఃఖము నాకుఁ గలుగదు. 36

రాముఁడా! గొడ్డురాలికి "నాకు సంతానములేదే" యను నొకదుఃఖమునూత్రమేకదా మనసులోనుండును; ఇట్లు నేలంబడిపొరలుచు నేడ్చునం తటిదుఃఖ మేదియుఁ గలుగదుగదా! 37

న దృష్టపూర్వం కల్యాణం సుఖం వా పతిపౌరుషే,
అపి పుత్రేఽపి పశ్యేయ మితి రామాఽస్థితం మయా. 3౮

సా బహూ న్యమనోజ్ఞాని వాక్యాని హృదయచ్ఛిదామ్,
అహం శ్రోష్యే సపత్నీనా మవరాణాం వరా సతీ. 3౯

అతో దుఃఖతరం కింను ప్రమదానాం భవిష్యతి,
మమ శోకో విలాపశ్చ యాదృశోఽయ మనన్తకః. ౪౦

త్వయి సన్నిహితే హ్యేవ మహా మాసం నిరాకృతా,
కిం పునఃప్రోషితే తాత! ధ్రువం మరణ మేవ మే. ౪౧

అత్యన్తం నిగృహీతాఽస్మి భర్తు ర్నిత్య మతంద్రితా,
పరివారేణ కైకేయ్యా స్సనూవాఽప్యథవాఽవరా. ౪౨

యోఽహి మాం సేవతే కశ్చి దథవా స్యనువర్తతే,
కైకేయ్యాః పుత్ర మన్వీక్ష్య స్వజనో నాభిభాషతే. ౪౩

నిత్యక్రోధతయా తస్యాః కథం ను ఖరవాది తత్,
కైకేయ్యా వచనం ద్రష్టుం పుత్ర! శక్ష్యామి దుర్భగా. ౪౪

దశ సప్తచ వర్షాణి తవ జాతస్య రాఘవ,
అసితాని ప్రకాఙ్క్షన్త్యా మయా దుఃఖపరిక్షయమ్. ౪౫

రాముఁడా! నాకుఁ బెనిమిటి దశరథుఁడు సుఖంబు సేయఁబలసినకాలంబున నేనెంతమాత్రమును సుఖంబునుగాని యేవిధమంగళంబును అనుభవింపలేదు; కొడుకు పుట్టినపిమ్మటనైన నాకొడుకుమూలముగానైనను అనుభవింపనా! యని కోరుచుంటిని. 3౮

ఇఁక చవతులలోఁ నందఱికన్నఁ బూజ్యురాల నగు నన్నుఁజూచి నాకన్నఁ దక్కువయిన చవతులు నామనసునకు దుఃఖంబు గలుగఁజేయుటకై యపమానంబుగాఁ బెక్కుమాటలాడుదురు. 3౯

స్త్రీలకుఁ జవతులచేత మాటపడుటకన్న నధికదుఃఖం బేమియున్నది? కానన నాదుఃఖమును వీడ్కొను ఇంతయని చెప్పనలవిగాదు. దాని కంతము లేదు. ౪౦

నీవు దగ్గిఱనుండునప్పుడును నాకుఁ దిరస్కారంబుగలుగుటను నీవు చూచినావుగదా! నీవు దూరంబుపోఁగా నాకుఁ దిరస్కారంబు గలుగుటను గుఱించి చెప్పనేల? ఇఁక నాకు మరణంబేకాని వేఱులేదు; ఇది నిశ్చయము.

నాపెనిమిటి ఎల్లప్పుడును నన్నుఁ దిరస్కరించుచు నన్నెందుకును బనికిమాలినదానిఁగాఁ జేసినాఁడు; కైకేయి దాసీలతో సమానముగా లేక చక్కఁగా విచారించినచో వారలకన్నఁ దక్కువగానేయున్నాను. ౪౨

ఎవ్వఁడైన నొకఁడు నన్ను సేవించుచుండునేని లేక సేవింపఁబడునంతటిభాగ్యము నాకెక్కడిది! నన్ననుసరించియుండునేని వాఁడును కైకేయికొడుకు భరతుంజూచి భయంబున నాతోఁ బలుకఁడు. ౪౩

రాముఁడా! ఇట్లు గతిలేకుండు నేను నాపై నెప్పుడును గోపంబు వహించియుండుకైకేయి పరుషవాక్యంబులాడఁగా నేను వాని నెట్లు సహింపుచుందును? ౪౪

రాముఁడా! నీ కుపనయనం బయినదిమొదలు ఇప్పటికిఁ బదునేడు సంవత్సరములుగా "నీకు యౌవరాజ్యంబువచ్చును నాదుఃఖంబు నశించును" అని కోరుచు దినంబులు గడపినాను. ౪౫

తద్దుయం మహద్దుఃఖం నోత్సహే సహితుం చిరమ్,
విప్రకారం సపత్నీనా మేవం జీర్ణాఽపి రాఘవ. ౪౬

అపశ్యన్తీ తవ ముఖం పరిపూర్ణశశిప్రభమ్,
కృపణా నార్తయిష్యామి కథం కృపణజీవికామ్. ౪౭

ఉపవాసై శ్చ యోగై శ్చ బహుభి శ్చ పరిశ్రమైః,
దుఃఖం సంవర్ధితో మోహం త్వం హి దుర్గతయా మయా. ౪౮

స్థిరంతు హృదయం మన్యే మమేదం యన్న దీర్యతే,
ప్రావృషీవ మహానద్యా స్సన్నిష్టం కూలం నవామ్భసా. ౪౯

మమైవ నూనం చరణం న విద్యతే
నచాపకాశోఽస్తి యమక్షయేఽపినా,
యదన్తకోఽద్యైవ న మాం జిహీర్షతి
ప్రసహ్య సింహో గుహతం మృగీమివ. ౫౦

స్థిరం హి నూనం హృదయం మమాయసం
న భిద్యతే యద్భువి నావదీర్యతే,
అనేన దుఃఖేన చ దేహ మర్పితం
ధ్రువం హ్యకాలే మరణం న విద్యతే. ౫౧

ఇదం హి దుఃఖం యదనర్థకాని మే
వ్రతాని దానాని చ సంయమాశ్చ హి,
తపశ్చ తప్తం యదపత్యకారణా
త్తునిష్ఫలం బీజమివోప్త మూషరే. ౫౨

యది హ్యకాలే మరణం స్వయేచ్ఛయా
లభేత కశ్చి ద్గురుదుఃఖకర్శితః,

రాముఁడా! నెంతమునులిదానవైనను చవతులుచేయుతిరస్కారమును అట్టిత్తుదిలేనిమహాదుఃఖమును ఓర్వఁజాలను. ౪౬

నేను నిండుచంద్రునిఁబోలు నీముఖంబుఁజూడక దైన్యంబునొంది దుఃఖజీవనంబుఁ జేయుచుండఁజాలను. ౪౭

నేను దరిద్రురాలనగుటచే నుపవాసంబులును దేవతాధ్యానంబులును అనేకములగు వ్రతములునుజేసి యతికష్టంబున నిన్నుఁ బెంచినదంతయు నిష్ఫలు వ్యర్థమయినది. ౪౮

వర్షాకాలంబునఁ గ్రొత్తనీళ్లురాఁగానే మహానదిగట్టు పగులునట్లు ఇట్టి దుఃఖవార్తను వినఁగానే నామనసు పగులకున్నది. కావున నామనసు తాయి వంటిదని తెలంచెదను. ౪౯

సింహం బేడ్చుచున్న లేడింజంపునట్లు నన్నీతృణంజేయముఁడు చంప కుండుటంజేసి "నాకుమాత్రము చావులేదు; యమలోకంబున నన్నుంచుటకు స్థలంబులేదు." అని తోఁచుచున్నది. ౫౦

నాహృదయంబును దేహంబును ఇట్టిదుఃఖంబునొందియును పగిలి తున్నాలై నేలంబడకున్నవి కావునఇనుముతోఁజేయఁబడినవియు స్థిరంబులు అని తోఁచుచున్నది; ఈశ్వరుఁడేర్పఱుపనికాలమునందు మరణంబు గలుగదు నట నిశ్చయము. ౫౧

నేను చేసినవ్రతములును దానములును ధ్యానములును వ్యర్థములయి నవి; మఱియు సంతానముగలుగుటకై నేఁ జేసినతపస్సంతయుఁ జవుటి నేలలో నాటినబీజంబుంబోలె నిష్ప్రయోజనంబయినది; కావుననే నాకిట్టిదుఃఖంబు గల్గినది. ౫౨

ఎవ్వఁడైనను దాను మిగులదుఃఖమునొందియున్నప్పుడు కాలంబు రాకున్నను యథేచ్ఛగాఁ బ్రాణంబులు విడువంగలఁడేని నేను దూడంబాసిన

గతాహ మద్యైవ పరేతసంసదం
వినా త్వయా ధేను రి వాత్మజేన వై. ౨౩
అథాపి కిం జీవిత మద్య మే వృథా
త్వయా వినా చన్ద్రనిభాననప్రభ!,
అనువ్రజిష్యామి వనం త్వ యైవ గౌ
స్సుదుర్బలా వత్స మి వానుకాంక్షయా. ౨౪
భృశ మసుఖ మమర్షి తా తదా
బహువిలలాప సమీక్ష్య రాఘవమ్,
వ్యసన ముపనిశామ్య సా మహా
త్సుతమివ బద్ధ మువేక్ష్య కిన్నరీ. ౨౫

ఇతి శ్రీమదయోధ్యాకాణ్డే వింశస్సర్గః. ౨౦.

ఏ క వి ం శ స్స ర్గః.

తథా తు విలప న్తీం తాం కౌసల్యాం రామమాతరమ్,
ఉవాచ లక్ష్మణో దీన స్తత్కాలసదృశం వచః. ౧
న రోచతే మమా ప్యేతదార్యే! యద్రాఘవో వనమ్,
త్యక్త్వా రాజ్యశ్రియం గచ్ఛేత్ స్త్రియా వాక్యవశం గతః ౨
విపరీత శ్చ వృద్ధ శ్చ విషయై శ్చ ప్రధర్షితః,
నృపతి కిమివ నబ్రూయా చ్ఛోచ్యమాన స్సమన్మథః. ౩

నాన్యాపరాధం పశ్యామి నాపి దోషం తథావిధమ్,
యేన నిర్వాస్యతే రాష్ట్రా ద్వనవాసాయ రాఘవః. ౪
న తం పశ్యా మ్యహం లోకే పరోక్షమపి యో నరః,
స్వమిత్రో ఽపి నిరస్తో ఽపి యో ఽస్యదోష ముదాహరేత్. ౫

యాపుపోల్కి నిన్ను విడిచి యుండఁజాలక యిప్పుడే ప్రాణంబులు విడుతును; అట్లు శక్తిలేదయ్యె. ౧౩

చంద్రునితోసాటియగు ముఖంబుగలరామాఁడా! నీవులేక నేను గుత్సితముగా బ్రతుకుటచే నేమియుఁ బ్రయోజనములేదు; కావున ఆవు దూడను వెంబడించునట్లు నీతోఁగూడ వనంబునకు వచ్చెదను. ౧౪

అప్పుడాకౌసల్య గుఃఖముఁ బట్టఁజాలక యిఁక రాముఁడు వనంబునకుఁ బోయినవెనుకఁ దనకుఁ గల్గుగుఃఖంబు నాలోచించి రాముఁడు దశరథాజ్ఞాబద్ధుఁడై యుండుటంజూచి తనకొడుకును వేఁటకొండ్రుపట్టుకొని బంధించుటంజూచి కిన్నరి గుఃఖించునట్లు మిక్కిలియుఁ గుఃఖించెను. ౧౫

ఇది యిరువదియవ సర్గము.

ఇరువదొకటవసర్గము.

లక్ష్మణుఁడు దీనుండై యట్లు విలపింపుచున్న రామమాతయగు కౌసల్యఁజూచి యాసమయంబునకుఁ దగినట్లుగా నిట్లని చెప్పెను. ౧

పూజ్యురాలవగు కౌసల్యా! ఆఁడుదానిమాటకు లోఁబడి రాముఁడు రాజ్యంబువిడిచి యరణ్యంబునకుఁబోవుట నాకునుసమ్మతముగానుండలేదు. ౨

వృద్ధుఁడగుటవలనఁ జపలంబగుమనసుగలవాఁడును, విషయంబులకు లోఁబడినవాఁడును, మన్మథతాపంబుతోఁగూడినవాఁడునగుదశరథమహారాజు కైకేయి ప్రేరేపించుచుండఁగా నేమాటం బెప్పఁడు? ఏమాట్లనైనం బెప్పును; ఆది యంగీకరింపఁదగినదికాదు. ౩

దేశంబువిడిచి యరణ్యంబుననుండుటకై వెడలఁగొట్టఁదగినంతటి రాజద్రోహంబుగాని పాతకంబుగాని రామునియందు నా కగపడలేదు. ౪

రామునపు మిక్కిలియుఁ శత్రువుగాని రామునివలన నవమానంబు నొందినవాఁడుకాని యెవ్వఁడైనను రామునిపై దోషంబుఁ బెప్పువాఁడు నా కగపడలేదు. ౫

దేవకల్పమృజుం దాన్తం రిపూణా మపి వత్సలమ్,
అవేక్షమాణగ కో ధర్మం త్యజే త్పుత్ర మకారణాత్. ౬

త దిదం వచనం రాజ్ఞగ వున ర్బాల్య ముపేయుషః,
పుత్రగ కో హృదయే కుర్యా ద్రాజవృత్త మనుస్మర. ౭

యావ దేవ న జానాతి కశ్చి దర్థ మిమం నరః,
తావ దేవ మయా సార్ధ మాత్మస్థం కురు శాసనమ్. ౮

మయా పార్శ్వే సధనుషా తవ గుప్తస్య రాఘవ!,
క స్సుఖార్థోఽధికం కర్తుం కృతా న్తస్యేవ తిష్ఠతః. ౯
నిర్మనుష్యా మిమాం కృత్స్నా మయోధ్యాం మనుజర్షభ!,
కరిష్యామి శరై స్తీక్ష్ణై ర్యది స్థాస్యతి విప్రియే. ౧౦

భరత స్యాథ పక్ష్యో వా యో వాఽస్య హిత మిచ్ఛతి,
సర్వా నేతా న్వధిష్యామి మృదుర్హి పరిభూయతే. ౧౧

ప్రోత్సాహితోఽయం కై కేయ్యా స దుష్టో యది నగ పితా,
అమిత్రభూతో నిస్సఙ్గం వధ్యతాం బధ్యతా మపి. ౧౨

గురో ర ప్యవలిప్తస్య కార్యాకార్య మజానతః,

దేవతింబోలినవాఁడును, గౌటిల్యము లేనివాఁడు, నింద్రియనిగ్ర హంబు గలవాఁడును, శత్రువులయందును బ్రేమగలవాఁడునగు కొడుకును, ధార్మికుండగువాఁ డెవ్వఁడు విడుచును? అట్టిగుణంబులు గలరాముని దశర థుండు విడిచినాఁడు కావున,దశరథుండుధార్మికుండు కాఁడు. పరమదుష్టుం డు. ఇతనిమాట యంగీకరింపఁదగినదికాదు.

అందువలన వృద్ధుండైనను మఱులబాలుఁడుంబోలె మన్నథపరవశుండై మూఢుండైయున్న రాజు, ఎగదిగ నిట్లు చెప్పనేని పుత్రుం డెవ్వఁడు రాజ నీతి దెలిసినవాఁడు దాని నంగీకరించును? వెవ్వఁడు నంగీకరింపఁడు కావున మన్మథపరవశుం డైనదశరథుండుచెప్పినమాటను రాముండు వినవలసినదిలేదు.

రాముఁడా! దశరథుండు నిన్ను వనంబునకుఁ బొమ్మన్నసమాచార మె వ్వరికిని దెలియకుండునప్పుడె, నీవు నాతోఁగూడ రాజ్యంబంతయు స్వాధీ నముఁ జేసికొనుము. ౮

నేను ధనుర్ధరుండనై పార్శ్వంబునం గాచియుండఁగా యముండుం బోలెఁ జూపట్టుచున్ననీయాజ్ఞ నెవ్వం డతిక్రమింపఁజాలును? ౯

పురుషశ్రేష్ఠుండవగు రాముఁడా! అయోగ్యయందలిజను లేమైన విరోధమునేయుగురేని, వీరలనందఱను దీక్ష్ణంబులగు బాణంబులచే ఖండిం చి, యయోధ్యలో నొక్క-మనిషియు లేకుండునట్లు గావించెదను. ౧౦

ఇంక భరతునిపక్షము నవలంబించి యుండువారలు కాని, యితరులు కాని యతనిమేలుకోరువార లెవ్వరైన నుందురేని వారలనందఱం జంపెదను; మెత్తగానున్న నవమానంబు పచ్చును; కావున గఠినముగానే దండింప వలయును. ౧౧

దుష్టుండగుమనతండ్రి దశరథుఁడు, కైకేయిమాటవిని మనకు శత్రు వై మనకార్యంబునకు విరోధంబు సేయునేని యతనినిం జంపుదము; లేక యంతఁగాతిన్యమువలదేని బంధించివేయుదము. ౧౨

తండ్రియయినను గర్వించి కామాదులకు లోఁబడి "ఇది చేయఁదగినది

ఉత్పథం ప్రతిపన్నస్య కార్యం భవతి శాసనమ్. ౧౩

బల మేష కి మాశ్రిత్య హేతుం వా పురుషర్షభ!,
ధాతు మిచ్ఛతి కై కేయ్యై రాజ్యం స్థిత మిదం తవ. ౧౪

త్వయా చైవ మయా చైవ కృతా వై రమనుత్తమమ్,
కా ఽస్య శక్తి ర్విలోపయం ధాతుం భరతా యాదిశాసన!. ౧౫
అనురుధ్యో ఽస్మి భావేన భ్రాతరం దేవి! తత్త్వతః,
సత్యేన ధనుషా చైవ దత్తే నేష్టేన తే శపే. ౧౬

దీప్త మగ్ని మరణ్యం వా యది రామ ప్రవేక్ష్యతి,
ప్రవిష్టం తత్ర మాం దేవి! త్వం పూర్వ మవధారయ. ౧౭

హరామి వీర్యా ద్దుగిఖం తే తవ సూనస్య ఇ వోదిగ్ధః,

దేవీ పశ్యతు మే వీర్యం రాఘవ శ్చైవ పశ్యతు. ౧౮

ఏతత్తు వచనం శ్రుత్వా లక్ష్మణస్య మహాత్మనః,
ఉవాచ రామం కౌసల్యా రుదన్తీ శోకలాలసా. ౧౯

భ్రాతు స్తే వదతః పుత్ర! లక్ష్మణస్య శ్రుతం త్వయా,
యద త్రానంతరం కార్యం కురుష్వ యది రోచతే. ౨౦
నచాధర్మ్యం వచ శ్రుత్వా సపత్నా వ్యా మమ భాషితమ్,
విహాయ శోకసంతప్తాం గంతు మర్హసి మా మితః. ౨౧

ఇది చేయఁదగనిది" యని తెలియక, మర్యాద నతిక్రమించి యుత్పథంబు పవలంబించునేని యతనికిని దండనము చేయువలసినది. ౧౩

పురుషశ్రేష్ఠుండవగు రాముఁడా! నీకు ధర్మంబునఁ బ్రాప్తంబైయుండు నీరాజ్యంబును దశరథుండు కైకేయి కియ్యఁగోరుచున్నాఁడే యీదశరథు నకు నిన్ను జయించునంతటి బలంబేమియున్నది? లేక నీకు రాజ్యం బియ్యకుండుటకుఁ దగుకారణం బేమియున్నది? రండుసలేదు. ౧౪

శత్రువులశిక్షించునట్టి రాముఁడా! నీతోను నాతోనువిపరీతంబగువిరోధంబు చేసికొని, భరతునకు రాజ్యంబొసంగుట కీదశరథున కేమిశక్తియున్నది?

కౌసల్యాదేవీ! నాకు యథార్థముగా హృదయమం దన్నయగురాముని మీఁద ననురాగంబున్నది. నేను జ్ఞాతినని శంకింపవలదు. నీముందట సత్యము ను ధనుస్సును దానంబును సాక్షిగాఁ బ్రమాణము చేసెదను. ౧౬

తల్లివగుకౌసల్యా! మండుచున్నయగ్నిహోత్రమును గాని యడవిని గాని రాముఁడు ప్రవేశింప యత్నించునేని నే నతనికన్న మున్నే ప్రవేశించితి ననిసిద్ధముగా నిశ్చయింపుము. ౧౭

సూర్యుఁడుదయించి కాంతిచే జీకటినిం బోఁగొట్టునట్లు నేను బరాక్రమంబున నీదుఃఖముం బోఁగొట్టెదను.

నాపరాక్రమంబును, గౌసల్యయు రాముండును ఇప్పుడు చూతురు గాక. ఆని లక్ష్మణుండు కౌసల్యతోను రామునితోనుం బెప్పెను. ౧౮

మహాపరాక్రమశాలియగు లక్ష్మణుండు చెప్పినమాటను విని కౌసల్య యేడ్చుచు తనదుఃఖంబున కంతంబు గల్గునేమోయని తోరి, రామునిఁజూచి యిట్లని చెప్పెను. ౧౯

రాముఁడా! నితమ్ముఁడు లక్ష్మణుండు చెప్పుమాటలను విన్నావుగదా! ఇఁక నీ కది రుచించునేని పైనఁజేయవలసినకార్యముం జేయుము. ౨౦

నాచపతిచెప్పిన యధర్మవచనంబులు విని దుఃఖంబునం దపించుచున్న నన్ను విడిచి నీవు వనంబున కెంతేమాత్రమును బోఁగూడదు. ౨౧

ధర్మజ్ఞ! యది ధర్మిష్ఠో ధర్మం చరితు మిచ్ఛసి,
శుశ్రూష మా మిహస్థ స్త్వం చర ధర్మ మనుత్తమమ్. ౨౨

శుశ్రూషు ర్జననీం పుత్ర! స్వగృహే నియతో వసన్,
పరేణ తపసా యుక్త్వా కాళ్యప స్త్రిదివం గతః. ౨౩

యథైవ రాజా పూజ్య స్తే గౌరవేణ తథా స్త్వహమ్,
త్వాం నాహ మనుజానామి న గన్తవ్య మితో వనమ్. ౨౪

త్వద్వియోగా న్న మే కార్యం జీవితేన సుఖేన వా,
త్వయా సహ మమ శ్రేయ స్పృణానా మపి భక్షణమ్. ౨౫
యది త్వం యాస్యసి వనం త్యక్త్వా మాం శోకలాలసామ్,
అహం ప్రాయ మి హాసిష్యే న హి శక్ష్యామి జీవితుమ్. ౨౬

తత స్త్వం ప్రాప్స్యసే పుత్ర! నిరయం లోకవిశ్రుతమ్,
బ్రహ్మహత్యా మి వాధర్మా త్సముద్ర స్సరితాం పతిః. ౨౭

విలప న్తీం తథా దీనాం కౌసల్యాం జననీం తతః,
ఉవాచ రామో ధర్మాత్మా వచనం ధర్మసంహితమ్. ౨౮
నా స్తి శక్తిః పితు ర్వాక్యం సమతిక్రమితుం మమ,
ప్రసాదయ త్వాం శిరసా గంతు మిచ్ఛా మ్యహం వనమ్. ౨౯
ఋషిణాచ పితు ర్వాక్యం కుర్వతా వ్రతచారిణా,

రాముఁడా! నీవు సమస్తధర్మంబులనెఱుంగుదువు. నీకు ధర్మం బాచరింపవలెనను కోర్కిగలదేని నీవిచ్చటనె యుండి నాకు శుశ్రూషసేయుచు శ్రేష్ఠంబయినయీధర్మం బాచరింపుము. మాతృశుశ్రూషకన్న నధికమయిన ధర్మము లేదు. 22

రాముఁడా! మున్ను కాశ్యపుండు తల్లి శుశ్రూషచేయుచుఁ దనయింటనె నియమంబుతోనుండి యంగువలన మనోతపస్సునొంది స్వర్గంబు నొందెను. 23

నీకు ఎట్లు తండ్రియగుటచే దశరథమహారాజుమాట్ప్రకారము నడుచుకొనవలసియున్నదో, అట్లే నేను నీకు దల్లినిగావున నామాట్ప్రకారము నీ కవశ్యము నడుచుకొనవలసి యుండుట తప్పదు; నీవడవికిఁబోవుటకు నేను సమ్మతింపను; నీవయోధ్య విడిచి యెంతమాత్రము ఎనంబునకు బోఁగూడదు. నీవు లేకున్నచో నాకు బ్రతుకేటికి? సుఖంబేటికి? నీతోఁగూడ గడ్డితినుచుండుటయయినను నాకు మంచిది. 24

నే నిట్లు దుఃఖంబునం బరితపించుచుండఁగా నీవు నన్నువిడిచి యడవి కేగుదువేని యటుపిమ్మట నేనెంతమాత్రము జీవింపఁజాలను. ఏమియుఁ దినక నీరు దాగికుండి యయినను ప్రాణంబుల విడుతును. 25

ఆట్లు నీనిమిత్తము నేను ప్రాణంబులు విడుచుటంజేసి సముద్రుండు పిప్పలాదమునికి నపకారముచేసియతనికోపంబునఁ గష్టంబునొందినట్లు సమస్తలోకంబులను బ్రసిద్ధికెక్కినదుర్గతిం బొందఁగలవు అని కౌసల్యరామునితోఁ జెప్పెను. 26

అంత నట్లు విలపించుమ దుఃఖితయై యున్నతల్లిని గౌసల్యంజూచి, ధర్మాత్ముండగు రాముండు ధర్మము నవలంబించి యిట్లనిచెప్పెను. 27

తండ్రిమాట నతిక్రమింప నాచేతఁ గాదు, సాష్టాంగంబుగ నమస్కరించి నిన్ను వేఁడుకొనెదను. నే నడవికిం బోవలె పోనిమ్ము. 28

దివ్యజ్ఞానముగలవాఁడును, ఎల్లప్పుడును వ్రతంబులు సేయుచుండు

గార్హ్యా తా జానతా ధర్మం కణ్ణునాఽపి విపశ్చితా. 30

అస్మాకం చ కులే పూర్వం సగర స్యాజ్ఞ యా పితుః,
ఖనద్భి స్సాగరై ర్భూమి మవా ప్తస్సుమహా న్వీధః. 31

జామదగ్న్యేన రామేణ రేణుకా జననీ స్వయమ్,
కృత్తా పరశునాఽరణ్యే పితు ర్వచనకారిణా. 32

ఏతై రన్యై శ్చ బహుభి ర్దేవి! దేవసమైః కృతమ్,
పితు ర్వచన మక్లీబం కరిష్యామి పితు ర్హితమ్. 33

నహ్య ల్పేత రన్యాయ్యం కేన క్రియతే పితృశాసనమ్,
ఏతై రపి కృతం దేవి! యే మయా తవ కీర్తితాః. 34
నాహం ధర్మ మపూర్వం తే ప్రతికూలం ప్రవర్తయే,
పూర్వై ర్వి రయ మభిప్రేతో గతో మార్గోఽనుగమ్య తే. 35

తత్తే తత్తు మయా కార్యం క్రియతే భువి నాన్యథా,
పితు ర్హి వచనం కుర్వ న్న కశ్చి న్నామ హీయతే. 36

తా మేవ ముక్వా జననీం లక్ష్మణం పున రబ్రవీత్,
వాక్యం వాక్యవిదాం శ్రేష్ఠ శ్శ్రేష్ఠ స్సర్వధనుష్మ తామ్. 37

వాఁడును, ధర్మరహస్యం బెఱింగినవాఁడును, బండితుఁడునను కండుమహర్షి యును దండ్రిపనుపు నేయంబూని ఆవునుంగూడఁ జంపినాఁడు. 30

మున్ను మావంశంబునందును దండ్రి సగరునియాజ్ఞ చే సగరపుత్రులంద ఱు భూమింద్రవ్వి భయంకరంబుగా మరణంబునొందిరి. అట్లు వారలు ప్రా ణంబులం బోఁగొట్టుకొనియయినను దండ్రియాజ్ఞం బాలించిరి. కొంతకాల మడవియందు సుఖంబుండుట కేమికష్టము? 31

జమదగ్నికొడుకు పరశురాముండు తండ్రివాక్యంబు నేయంబూని, యరణ్యంబున గొడ్డలిచేఁ దన్నుగన్న తల్లియగు రేణుకనుం జంపినాఁడు; ఆట్లుండుటంజేసి నీకు దుఃఖంబైనను నేను దండ్రియాజ్ఞచొప్పున నడవికిఁ బోవుటఎలన నేమియుం దోషములేదు. 32

తల్లీ! దేవసమానులయిన కండుమహర్షి మొదలగువారలును, ఇంక నితరులును జేసినట్లు, నేనును నాతండ్రికి సంతోషంబుగలుగునట్లునాతండ్రియాజ్ఞచొప్పునఁ జేసెదను. 33

తల్లీ! నే నొక్కండనే తండ్రియాజ్ఞచొప్పునం జేయుటలేదుగదా! ఇప్పుడు నేను నీకుఁ జెప్పిన మహాత్తులను జేసియున్నారే. 34

నేను నీవు దుఃఖింపవలెనని ఇదివఱకులేక పూర్వాచారమునకు విరుద్ధమైయుండు క్రొత్తధర్మము నేయలేదు. మునుపటివారు మహాత్తు లంగీకరించినపద్ధతిని అనుసరించెదను గాని వేఱుగాదు. 35

భూలోకంబున ముఖ్యముగాఁ జేయవలసినదగు నీ పితృవచనమును నేనుమాత్రము చేయకుండఁజాలను; అవశ్యము చేయుదును; ఒకవేళఁ దల్లి మొదలగునితరులకు దుఃఖంబు సంభవిల్లినను దండ్రిపనుపు నెఱవేర్చువానికే దోషంబును గలుగదు అని రాముండు కౌసల్యతోఁ జెప్పెను. 36

చక్కఁగా మాటలాడువారలలో శ్రేష్ఠుండును, విలుకాండ్రయందఱిలోను మేటియు నగురాముఁడు తల్లియగు కౌసల్యతో నీప్రకారము చెప్పి, యంత లక్ష్మణునింజూచి యిట్లనిచెప్పెను. 37

తవ లక్ష్మణ! జానామి మయి స్నేహ మనుత్తమమ్,
విక్రమం చైవ సత్త్వంచ తేజశ్చ సుదురాసదమ్. 3౮

మమ మాతు ర్మహా ద్దుఃఖ మతులం శుభలక్షణ!,
అభిప్రాయ మవిజ్ఞాయ సత్యస్య చ శమస్య చ. 3౯

ధర్మో హి పరమో లోకే ధర్మే సత్యం ప్రతిష్ఠితమ్,
ధర్మసంశ్రిత మేత చ్చ పితు ర్వచన ముత్తమమ్. ౪౦

సంశ్రుత్య చ పితు ర్వాక్యం మాతు ర్వా బ్రాహ్మణస్యవా,
న కర్తవ్యం వృథా వీర! ధర్మ మాశ్రిత్య తిష్ఠతా. ౪౧

సోఽహం న శక్ష్యామి పితు ర్నియోగ మతివర్తితుమ్,
పితు ర్హి వచనా ద్వీర! కై కేయ్యాఽహం ప్రచోదితః. ౪౨

త దేతాం విసృ జానార్యాం క్షుద్రధర్మాశి తాం మతిమ్,
ధర్మ మాశ్రయ మా శైక్ష్ణ్యం మద్బుద్ధి రనుగమ్యతామ్. ౪౩

త మేవ ముక్త్వా సౌహార్దా ద్భ్రాతరం లక్ష్మణా గ్రజః,
ఉవాచ భూయఃకౌసల్యాం ప్రాఞ్జలి శ్శిరసా నతః. ౪౪

లక్ష్మణుఁడా! నీకు నాయం దత్యంతస్నేహంబు గలుగుటయు, నీయట్టిపరాక్రమంబును బలంబును ప్రభావంబును మఱి యెవ్వరియందును లేకుండుటయు నేనెఱుంగుదును. 3౮

మంగళకరములగు లక్షణములుగల లక్ష్మణుఁడా! సత్యంబును శాంతియును జక్కఁగాఁదెలియమిఁజేసి మాతల్లియగు కౌసల్యకు మిగుల దుఃఖంబు గలుగుచున్నది. నీ కవి దెలిసియు నీవేల యిట్లు పలుకుచున్నావు? 3౯

ప్రపంచంబున నన్నిపురుషార్థములలోను ధర్మంబు శ్రేష్ఠంబు. సత్యంబున ధర్మంబుగలుగును. ఉత్తమంబగునీపితృవాక్యపరిపాలనంబువలనను అధిక ధర్మంబుగలుగును. నేను "దశరథుండాజ్ఞాపించినట్లు చేసెదను" అని కైకేయితోఁజెప్పినాను. దశరథునియాజ్ఞయు నైనది, కావున సత్యంబును బితృవాక్యపరిపాలనంబును ఈరెండును నా కవశ్యము చేయవలసినది. ౪౦

లక్ష్మణుఁడా! నీవుమిక్కిలియుఁ బరాక్రమశాలివే; అంగుకు సంతసించెదను. ఆయితే తండ్రికిఁగాని తల్లికిఁగాని బ్రాహ్మణునకుఁగానీఁదైనను జేసెదనని ప్రతిజ్ఞచేసి యీమాటను ఎంతమాత్రము ధర్మమును గోరువాఁడు తప్పరాదు. ౪౧

పరాక్రమశాలివగు లక్ష్మణుఁడా! నేనట్లు తండ్రియాజ్ఞచొప్పునఁ గావించెదనని ప్రతిజ్ఞచేసి తండ్రిమాట నతిక్రమింపంజాలను ఆయితే తండ్రి నిన్నాజ్ఞాపించలేదే కైకేయియేగదా నీతోఁ జెప్పినదని యడుగుగువు కాఁబోలు. తండ్రియాజ్ఞ ననుసరించియొకదా కైకేయి నన్నుఁబోఁదోలించినది.

అందువలన నీవిట్లు క్షాత్రంబు నవలంబించి ధర్మంబును విడిచి యధర్మవచనంబులం బలుకవలదు; ధర్మము నాశ్రయింపుము; శౌర్యంబును విడువుము; నాయిష్టముచొప్పున నుండుము. అని రాముండు లక్ష్మణునితోఁ జెప్పెను. ౪౨

రాముండు భ్రాతృస్నేహంబున నిట్లు లక్ష్మణునకుం జెప్పి యంత మఱలఁ గౌసల్యంజూచి చేతులుమొగిడ్చి సాష్టాంగంబుగ నమస్కరించి యిట్లని చెప్పెను. ౪౩

అనుమన్యస్వ మాం దేవి! గమిష్యన్త మితో వనమ్,
శాపితాఽసి మమ ప్రాణైర్ యథా కురు స్వ స్త్యయనాని మే. ౨౫

తీర్ణప్రతిజ్ఞ శ్చ వనా త్పున రేష్యా మ్యహం పురీమ్,
యయాతి రివ రాజర్షి ర్ పురా హిత్వా పున ర్దివమ్. ౨౬

శోక స్సంధార్యతాం మాత! ర్హృదయే సాధు మాశుచః,
వనవాసాది హైష్యామి పునర్ కృత్వా పితు ర్వచః. ౨౭

త్వయా మయా చ వై దేహ్యా లక్ష్మణేన సుమిత్రయా,
పితు ర్నియోగే స్థాతవ్య మేష ధర్మ స్సనాతనః. ౨౮

అమ్బ! సంహృత్య సంభారాన్ దుర్ఖం హృది నిగృహ్య చ,
వనవాసకృతా బుద్ధి ర్మమ ధర్త్యాఽనువర్త్యతామ్. ౨౯

ఏత ద్వచ స్తస్య నిశమ్య మాతా
సుధర్మ్య మవ్యగ్ర మవిక్లబంచ,
మృతేవ సంజ్ఞాం ప్రతిలభ్య దేవీ
సమీక్ష్య రామం పున రిత్యువాచ. ౩౦
యథైవ తే పుత్ర! పితా తథాఽహం
గురు స్స్వధర్మేణ సుహృత్తయా చ,
న త్వాఽనుజానామి న మాం విహాయ
సుదుర్ఖితా మర్హసి గన్తు మేవమ్. ౩౧
కిం జీవితే నేహ వినా త్వయా మే
లోకేనవా కిం స్వధయాఽమృతేన,

తల్లీ! నేనయోధ్యవిడిచి యడవికిఁబోవ నిశ్చయించితిని; నామీఁదఁ దప్పులుచెప్పక సమ్మతింపుము; నాప్రాణంబులపై నొట్టుపెట్టెదను. మఱియు నాకేమియుఁ గష్టము గలుగకుండున ట్లాశీర్వదింపుము. ౪౫

రాజర్షి యగు యయాతిమహారాజు స్వర్గమునుండి మఱల స్వర్గంబు నొందినట్లు, నేనును నాప్రతిజ్ఞ నెఱవేర్చికొనినంతనె యడవిని విడిచి మఱల నీయయోధ్యాపట్టణంబునకు వచ్చెదను. ౪౬

తల్లీ! నీవిట్లు దుఃఖింపవలదు; దుఃఖంబును మనంబులోనే చక్కఁగా నణంచుకొనుము; నేను దండ్రియనుపుం గావించినంతనె వనంబువిడిచి యిచ్చటికి వచ్చెదను. ౪౭

దశరథుని యాజ్ఞకు లోఁబడవలసినది నాకుమాత్రమెకాదు; నీవును సుమిత్రయును లక్ష్మణుండును సీతయుననుగూడ ఆట్లు దశరథునియాజ్ఞకు లోఁబడనలసియున్నది; ఇదియె శాశ్వతంబగు ధర్మంబు. ౪౮

తల్లీ! ఇప్పుడు నాపట్టాభిషేకమునకై నీవు సంగ్రహించియుండు ద్రవ్యంబులను విడిచి దుఃఖంబును మనంబున నణంచుకొని ధర్మ్యంబగువన వాసము నేయవలెనను నాతలంపునకు నీవును సమ్మతింపుము. ౪౯

పట్టపురాణియు రాముని తల్లియు నగు నాకౌసల్య రాముండుచెప్పిన ధర్మ్యంబును ధీరంబును దిరుగుపాటు లేనిదియునగు మాటనువిని చచ్చినట్లు పడి కొంతపడికిం దెలివొంది రామునింజూచి యిట్లని చెప్పెను. ౫౦

కొడుకా! నిన్నుఁ బోషించుట యనుధర్మంబునను, స్నేహంబునను నీకెట్లు తండ్రి గురువో, ఆట్లు తల్లినగు నేనును గురువైనదానను; కాఁబట్టి నాయనుజ్ఞ లేక నీవు పోఁగూడదు; నీకు వనంబులకుఁబోవ ననుజ్ఞ యొసంగను; నే నిట్లు మహాదుఃఖంబు నొంది పరితపించుచుండఁగా నన్నువిడిచి నీవు పోఁగూడదు. ౫౧

నీవు లేనిచో నాకుబ్రతుకేల? పరలోకముతో నేమికార్యము? పితృలోకంబునం గలుగుస్వధ నాకెందుకు? స్వర్గలోకంబున లభ్యముగు నమృ

శ్రేయో ముహూర్తం తవ సన్నిధానం
మమేహ కృత్వాన్న దపి జీవలోకాత్. ౨౧

నరై రివోల్కాభి రపోహ్యమానో
మహాగజోఽధ్వాన ముపప్రవిష్టః,
భూయశ్చ ప్రజజ్వాల విలాప చేవం
నిశమ్య రామశ్చ కరుణం జనన్యాః. ౨౩
స మాతరం చైవ విసంజ్ఞకల్పా
మార్తం చ సౌమిత్రి ముభిప్రతప్తమ్,
ధర్మే స్థితో ధర్మ్య మువాచ వాక్యం
యథా స ఏ వార్హతి తత్ర వక్తుమ్. ౨౪
అహం హి తే లక్ష్మణ! నిత్య మేవ
జానామి భక్తిం చ పరాక్రమం చ,
మమ త్వభిప్రాయ మసన్నిరీక్ష్య
మాత్రా స హోభ్యర్దసి మాం నుశంసమ్. ౨౫
ధర్మార్థకామాఃఖలు తాత! లోకే
సమీక్షితా ధర్మఫలోదయేషు,
తే తత్ర సర్వే స్యు రసంశయం మే
భార్యేవ పశ్చాదభిమతా సుపుత్రా. ౨౬

యస్మింస్తు సర్వే స్యు రసన్నివిష్టా
ధర్మో యత స్తత్ర దుపక్రమేత,

తంబు నాకేల? నాకేదియు నక్కఱలేదు. నాకు సమస్తప్రాణిలోకంబులకన్నను గొంచెమునేపయినను నీయొద్దనుండుట శ్రేష్ఠము. అని కౌసల్య రాముని తోఁ జెప్పెను. ×2

మ్రగ్గంబునం బడి పోవుచున్నట్టి మహోగజంబు మనుష్య లడ్డగించి కొనివికట్టెలతో నదలింపఁగాఁ బరితపించునట్లు, రాముఁడు తనతల్లి యిట్లు మహోదుఃఖంబుతోఁ జెప్పినమాటలువిని మిగులం బరితపించెను. ×3

ఆరాముఁడు దృఢంబుగా ధర్మంబు నవలంబించి స్మృతిలేనట్లున్న తల్లిని, దుఃఖంబునం బరితపించుచున్న లక్ష్మణునిఁజూచి ధర్మ్యంబగునీమాటం జెప్పెను; ఆట్టిధర్మసంకటకాలమునందు ఆరాముఁడుదక్క ముల్లోకంబులయందును మఱియొవ్వండును అట్లు మాటలాడం జాలఁడు. ×4

లక్ష్మణుఁడా! నీకు నాయందుఁగలభక్తిని నీపరాక్రమంబును నేనెఱుంగుదునుగదా! నీవు తల్లి కౌసల్యతోఁజేరి యిట్లు నాకు మిగుల దుఃఖము గలుగునట్లు బాధించుమన్నావేమి? ×5

నాయనా! లోకమునందు ధర్మము నాచరించువానికి ధర్మార్థకామములు మూఁడును గలుగునని చెప్పఁబడియున్నదిగదా! అట్లు ఒకధర్మము నాచరించినచో ధర్మార్థకామములు మూఁడును సిద్ధించుననువిషయంబునందు నాకు సందేహములేదు; ఒకభార్యయే భర్తకు స్వాధీనురాలైధర్మమును, భ్రియురాలై కామమును, మంచికొడుకునుగని యర్థమును సిద్ధింపఁజేయునట్లు ఒకధర్మమే ధర్మమును గామమును అర్థమును మూఁడిటిని సిద్ధింపఁజేయును.

ఏకర్మమువలన ధర్మార్థకామములలో నేదియుఁ గలుగనేరదో దానిం జేయరాదు. అయితే ఏకర్మమువలన ధర్మార్థకామములు మూఁడును సిద్ధించునో దాని నవశ్యము నేయవలయును. మఱియు, నేకర్మంబువలన నర్థముగాని

ద్వేష్యో భవ త్యర్థపరో హి లోకే
కామాత్మతా ఖ ల్వపి న ప్రశస్తా. ౨౭

గురుశ్చ రాజా చ పితా చ వృద్ధః
క్రోధా త్ప్రహర్తా గ్యది వాఽపి కామాత్,
య దాహ్యదిశే త్కార్య మవేక్ష్య ధర్మం
కస్తన్న కుర్యా దనృశంసవృత్తిః. ౨౮

న వై న శక్నోమి పితుర్ని ప్రతిజ్ఞా
మిమా మకర్తుం సకలాం యథావత్,
న హ్యావయో స్తాత! గురు ర్నియోగే
దేవ్యాశ్చ భర్తా న గతి స్సు ధర్మః. ౨౯

తస్మి న్ననర్జీవతి ధర్మరాజే
విశేషత స్సో పథి వర్తమానే,
దేవీ మయా సార్ధ మితోఽపగచ్ఛే త్
కథం స్వి దన్యా విధ వేవ నారీ. ౩౦

సా మాఽనుమన్యస్వ వనం ప్రజంతం
కురుష్వ న స్సో స్త్యయనాని దేవి!,
యథా సమాప్తే వున రావ్రజేయం
యథా హి సత్యేన వున ర్వ్యయాతిః. ౩౧

కామముగాని గలుగిన ధర్మమాత్రము గలుగునో దానిని జేయవలయును; అయితే అర్థకామంబుల నెండిటినిమాత్రము నిచ్చుకర్మమునుమాత్రము నేయరాదు; ఎంగువలననగా, అర్థమునుమాత్రము గోరువానింజూచి లోకంబున నందఱును నిందింతురు; అట్లు కామమునుమాత్రమె యవలంబించియుండువాడు లోకంబున నిందింతుం డగుచున్నాడు. ౫౭

ఆచార్యుండును రాజును దండ్రియును పృథ్వుండును నగువాడు, కోపంబునంగాని సంతోషంబునంగాని కామంబునంగాని యాజ్ఞాపించినప్పుడు పాపిష్ఠుండు గానివాడెవ్వడు ధర్మంబెఱింగి తండ్రియాజ్ఞను శిరసావహించి యాకార్యంబును జేయకుండును? పాపిష్ఠుండు మాత్రము నేయడుగాని ధార్మికులందఱునుం జేయుదురు. ౫౮

నే వట్లు పాపిష్ఠుండగాను కావున తండ్రి యాజ్ఞాపించిన కార్యము నంతయు జక్కగాజేయకుండజాలను. నాకుమాత్రమె కాదు, దశరథుండు తండ్రికావున నీకును నాకును ఆజ్ఞాపింపగలవాడు; నాతల్లి కౌసల్యకును బెనిమిటికావున నతనియాజ్ఞచొప్పున నడుపవలసినదే; మఱియు నతని విడువగూడదు; అట్లు పెనిమిటిని విడువకుండుట భార్యకు ధర్మము కావున ఈబిడ భర్తనువిడిచి నావెంట రాగూడదు. ౫౯

అట్టిపెనిమిటి యగు దశరథమహారాజు ధర్మంబుగాపాడుమఁ బూర్వరాజులకన్న నెచ్చుగా స్వధర్మంబు దప్పక రాజ్యంబేలుచు బ్రతికియుండగానే పట్టపురాణియై యొప్పుచుండుకౌసల్య మఱియొక్కతె విధవస్త్రీ కొడుకు నాశ్రయించి పోవునట్లు నాతోగూడ వనంబున కెట్లు రావచ్చును? ఎంతమాత్రమును రాగూడదు. అని రాముండు లక్ష్మణునితోఁ జెప్పెను.

పట్టపురాణివగుకౌసల్యా! దశరథుఁడు జీవించి యున్నపుడు నీవు నావెంట రాగూడదు నేనడవికిఁ బోవుటకు సమ్మతింపుము. దౌహిత్రుండిచ్చిన పుణ్యబలంబున యయాతి మఱల స్వర్గంబునొందినట్లు నేనును బదునాలుగు సంవత్సరములు ముగియగానే మఱల సుఖంబున నిచ్చటికి వచ్చునట్లు నాకు మంగళాశీర్వచనంబుల నొసంగుము. ౬౦

యశో హ్యహం కేవలరాజ్యకారణా
న్న పృష్ఠతఃక ర్తు మలం మహోదయమ్,
అదీర్ఘకాలేన తు దేవి! జీవితే
వృణేఽవరా మద్య మహీ మధర్మతః. ౬౨
ప్రసాదయ న్నరవృషభ స్స మాతరం
పరాక్రమా జ్జిగమిషు రేవ దణ్డకాన్,
అ థానుజం భృశ మనుశాస్య దర్శనం
చకార తాం హృది జననీం ప్రదక్షిణమ్. ౬౩

ఇతి శ్రీమదయోధ్యాకాణ్డ ఏకవింశ స్సర్గః. ౨౧.

ద్వా వి ం శ స్సర్గః.

అథ తం వ్యథయా దీనం సవి శేష మమర్షితమ్,
శ్వసన్త మివ నాగేన్ద్రం రోమవిస్ఫారితేక్షణమ్. ౧
ఆసాద్య రామ స్సౌమిత్రిం సుహృదం భ్రాతరం ప్రియమ్,
ఉవా చేదం స ధైర్యేణ ధారయ న్సత్వ మాత్మవాన్. ౨

నిగృహ్య రోషం శోకం చ ధైర్య మాశ్రిత్య కేవలమ్,
అవమానం నిర స్యేమం గృహీత్వా హర్ష ముత్తమమ్. ౩
ఉపక్లప్తం హి యా త్కించి దభిషేకార్థ మద్య మే,
సర్వం వినర్జయ క్షిప్రం కురు కార్యం నిరత్యయమ్. ౪

సౌమిత్రే! యోఽభిషేకార్థే మమసంభారసమ్భ్రమః,
అభిషేకనివృత్త్యర్థే సోఽస్తు సంభారసమ్భ్రమః. ౫

నేను ధర్మంబువిడనాడి ఏట్టిరాజ్యమునకై మహాఫలంబగుకీర్తిని విడువఁజాలను; బ్రతుకునది స్వల్పకాలము. దీనికై యధర్మం బవలంబించి తుచ్ఛంబగు భూమిని సంపాదింప నాకిష్టములేదు. అని రాముండు కౌసల్యతోఁ జెప్పెను. ౬౨

పురుషోత్తముండగు నారాముం డిట్లు తల్లినూఱడించుచు తా నొంటరిగానే తన పరాక్రమంబు మాత్రమె సహాయముగాఁ గొని దండకారణ్యంబునకుఁబోదలంచి తమ్ముండగులక్ష్మణునకును దనయభిప్రాయంబంతయుఁ జక్కఁగాఁ దెలియఁజెప్పి మనస్సులో దల్లికౌసల్యకుఁ బ్రదక్షిణంబుచేసినట్లు భావించెను. ౬౩

ఇది యిరువదొకటవ సర్గము.

ఇరువదిరెండవసర్గము.

అంత దుఃఖంబునొంది దీనుండై మిక్కిలియుఁ గోపంబునొంది నిట్టూర్పులుఁబుచ్చుచుఁ గోపంబున విస్తరిల్లి యుండుకండ్లతోఁ నున్న వానిన్నేహితుండగు వానిఁ బ్రియుండగు వానిదమ్ముని లక్ష్మణునింజూచి రాముండు ధైర్యశాలికావున ధైర్యంబున మనోవికారము బయలుపడకుండ నణంచుకొని యిట్లని చెప్పెను. ౧,౨

నీవు తండ్రిపైఁ గోపంబును, "నా కిట్లు సంభవించినదిగదా" యని దుఃఖమునువిడిచి, ధైర్యం బవలంబించి యారంభించిన యభిషేకము నిలిచిన దీ యనుపమానంబు మనంబున నుంచక యధికంబుగ సంతోషంబునొంది, ఇప్పుడు నాపట్టాభిషేకముకొఱకై చేసియుండు నలంకారాదులను శీఘ్రముగా విసర్జింపుము. జాగుసేయకుము. ౩, ౪

లక్ష్మణుఁడా! నాపట్టాభిషేకమునకై పదార్థములం గూర్చుటయందు నీకుం గల్గియుండు నుత్సాహంబును, నాపట్టాభిషేకంబు నిలిపి నాకు వనవా

యస్యా మదభిషేకార్థే మానసం పరితప్యతే,
మాతా మే సా యథా నస్యా త్సవిశఙ్కా తథా కురు. ౬

తస్యా శ్చ మమయం దుఃఖం ముహూర్త మపి నోత్సహే,
మనసి ప్రతిసంజాతం సౌమిత్రే! ఽహ ముపేక్షితుమ్. ౭
న బుద్ధిపూర్వం నాబుద్ధం స్మరా మ్యాహ కదాచన,
మాతృణాంవా పితుర్వాఽహం కృత మల్పంచ విప్రియమ్.
సత్య స్సన్యాభిసన్ధ శ్చ నిత్యం సత్యపరాక్రమః,
పరలోకభయా ద్భీతో నిర్భయోఽస్తు పితా మమ. ౯

తస్యాఽపి హి భవే దస్మి న్కార్య ణ్యప్రతిసంహృతే,
సత్యం నేతి మనస్తాప స్తస్య తాప స్తవే చ్చ మామ్. ౧౦

అభిషేకవిధానం తు తస్మా త్సంహృత్య లక్ష్మణ!,
అన్వగే వాహ మిచ్ఛామి వనం గన్తు మితశ్చ పునః. ౧౧
మమ ప్రవ్రాజనా దద్య కృతకృత్యా నృపాత్మజా,
సుతం భరత మవ్యగ్ర మభిషేచయితా తతః. ౧౨

మయి చీరాజినధరే జటామణ్డలధారిణి,
గతే ఽరణ్యం చ కైకేయ్యా భవిష్యతి మనస్సుఖమ్. ౧౩

సయోగ్యంబులగు నారచీరమొదలగువాని సముకూర్చి నన్ను వనంబునకుఁ బం
పుటయందుంచిరి. ౫

నాపట్టాభిషేకము నిలిచినదే యని పరితపింపదున్న నాతల్లి కౌసల్య
కు "రాముండు పదునాలుగు సంవత్సరములేక వా వనంబననుండును. అటుపి
మ్మట మఱలనిచ్చటికివచ్చునుగదా! పదునాలుగుసంవత్సరము లనఁగా నెంత?"
ఇట్లు చెప్పి భయంబు లేకుండునట్లు నేయుము. ౬

లక్ష్మణుఁడా! కౌసల్య మనంబున భయంబొందిగుఃఖించుచుండు
టను నేను గొంచెముసేపైనను ఉపేక్షించి యుండఁజాలను. ౭

నేను బుట్టినది మొద లొకప్పుడును దల్లులకుఁగాని తండ్రులకుఁగాని,
తెలిసికాని తెలియకకాని కొంచెమైనను అపకారము చేసి యెఱుంగను. ౮

నాతండ్రి దశరథుండు ఎప్పటికి నబద్ధమాడఁడు.చేసినప్రతిజ్ఞ తప్పి
నవాఁడుకాఁడు ఆమోఘంబగు పరాక్రమంబుగలవాఁడు గావున నీభూలో
కంబున నతనికెందును భయంబులేదు.అయితే "యిప్పుడుచేసిన ప్రతిజ్ఞ త
ప్పునేమో తెప్పినట్టయినఁ బరలోకంబున నగ్నంబునొందవలయునే"ఆని పర
లోకంబువలన భయపడి యున్నాఁడు. అతఁడు నిర్భయుండు కావలయును. ౯

ఇప్పుడు నాపట్టాభిషేకమును నిలుపఁబన్నపత్రమున ఆట్టిదశరథమహా
రాజునకు "నేను గైకేయికి వరంబొసంగినమాట సత్యముకాలేదుగదా!" అని
మనస్తాపము గలుగును. అతనికి మనస్తాపంబు గలుగుటను నేనోర్వఁజాలను.

లక్ష్మణుఁడా! అందువలననే పట్టాభిషేకకార్యమునంతయు విడిచి యి
ప్పుడె యిచ్చటనుండియే వనంబునకుఁ బోఁగోరుచున్నాను. ౧౧

ఇట్లు నేను వనంబునకుఁ బోయినపిదప, రాచకొమార్తెయగు కైకేయి
కృతార్థయయి సంతోషంబునఁ దనకొడుకు భరతునకు నిర్విఘ్నంబుగాఁ
బట్టాభిషేకంబు చేసికొనఁగలదు. ౧౨

నేను నారచీరలుఁ గృష్ణాజినంబునుఁ గట్టుకొని జడలందాల్చి యడవి
కిఁ బోయినపిమ్మట కైకేయిమనంబునకు సంతోషంబుగలుగును. అంతవఱకుఁ
గలుగదు కావున శీఘ్రముగాఁ బోవలయును. ౧౩

బుద్ధిః ప్రణీతా యే నేయం మన శ్చ సుసమాహితమ్,
తం తు నాహ్వామి సంక్లేష్టుం ప్రవ్రజిష్యామి మాచిరమ్. ౧౬

కృతా న్తస్తే ఽవ సౌమిత్రే! ద్రష్టవ్యో మత్ప్రివాసనే,
రాజ్యస్య చ వితీర్ణస్య పున రేవ నివ ర్తనే. ౧౭

కై కేయ్యాః ప్రతిప త్తి ర్హి కథం స్యా న్మమ పీడనే,
యది భావో న దై వో ఽయం కృతా న్తవిహితో భవేత్. ౧౮

జానాసి హి యథా సౌమ్య! న మాతృషు మమా న్తరమ్,
భూతపూర్వం విశేషో వా తస్యా మయి సు లే ఽపి వా. ౧౯

సో ఽభిషేకనివృ త్యర్థైః ప్రవాసా ర్థై శ్చ దుర్వచైః,
ఉగ్రై ర్వాక్యై ర్వహం తస్యా నాన్య ద్దైవా త్సమగ్రథయే. ౨౦

కథం ప్రకృతిసమ్పన్నా రాజపుత్రీ తథా గుణా,
బ్రూయా ద్యా ప్రాకృ తేవ స్త్రీ మత్పీడాం భ ర్తృసన్నిధౌ. ౨౧

ఎవ్వఁడు సత్యపరిపాలనార్థమయి, "రాముండు వనంబునకుఁ బోవలయును" అని తలంచి యట్లు అతికష్టంబున మనసును స్థిరముగాఁ జేసికొని యున్నాఁడో, అట్టినాతండ్రి దశరథమహారాజు దుఃఖించునట్లు చేయఁగూడదు; నేను శీఘ్రముగా నడవికిఁ బోయెదను; జాగుసేయఁగూడదు.

లక్ష్మణుఁడా! నన్నువనంబునకుఁ బంపుటయందును నాకిచ్చిన రాజ్యము నాకు లభ్యముగాకుండుటయందును కైకేయి కారణముకాదు. ఇవన్నియు దైవమువలననే సంభవించినవని యెఱుంగుము. ౧౫

ఇప్పుడు తల్లియగు కైకేయికిం గల్గిన యీయభిప్రాయము దైవముచే గలిగినది కాదేని నాయం దెప్పుడును మిక్కిలియు వాత్సల్యము గలిగియుండునట్టి కైకేయికి నన్ను బాధింపవలయుననుబుద్ధి యెట్లు కలుగును? ౧౬

తిన్ననివాఁడవగు లక్ష్మణుఁడా! ఇదివఱకెప్పుడును నేను దల్లుల యందు ఎంతమాత్రము "కన్నతల్లి చవతితల్లి" అని భేదముంచక సమానముగా జూచుకొనుచుండుటయు అట్లుకైకేయికిని దనకొడుకు భరతునియందును, నాయందును భేదములేక సమానముగాఁ బ్రేమము గల్గియుండుటయు నీకుఁ దెలిసియున్నదిగదా! అట్లుండునప్పుడు దైవప్రేరణము లేకుండునేని అట్టికైకేయి కిట్టిబుద్ధి యేలగల్గును? ౧౭

నేను అట్లు మొదటనుండి యాబిడ్డనాయందతివాత్సల్యంబు గల్గియుండుట ననుభవించి యున్నవాఁడను గావున అట్టికైకేయి యిప్పుడు నన్నుఁ జూచి పట్టాభిషేకమునువిడిచి యరణ్యంబునకుఁ బొమ్మని చెప్పరాని భయంకర వాక్యంబు లాడుటచే దైవంబు దక్క మఱియేదియుఁ గారణముగా నిశ్చయింపనవకాశములేదు కైకేయిస్వభావంబె కారణమయినచో నింతకుమున్ను బహుకాలముగా నామెకు నాయందుం గల్గియుండు వాత్సల్యాతిశయంబు పోవుటకుఁ గారణము గానరాదు. కావున దైవమే యిట్లు సంభవింపఁజేసినది. అట్లగుటంజేసి కైకేయిని నిందింపవలదు. ౧౮

కైకేయి రాచకొమార్తె సద్గుణంబులు గలదియు గావునఁ, బెనిమిటి యొద్ద నెట్లు నడుచుకొనవలయునో యామర్యాదం దెలిసి యట్లే యాచ

యదచిన్త్యం తు తద్దైవం భూతే ష్వపి న హన్యతే,
వ్యక్తం మయిచ తస్యాంచ పతితో హి విపర్యయః. ౨౦

కశ్చి ద్దైవేన సామిత్రే! యోద్ధు ముత్సహతే పుమాన్,
యస్య నగ్రహణం కిఞ్చి త్కర్మణో ఽన్యత్ర దృశ్యతే. ౨౧

వించునది; మఱియు నామీఁదనతివాత్సల్యంబుగలది. అట్టికైకేయి, తనస్వభావంబుతోనేయుండునేని, మునుపటియట్ల భర్తృగౌరవంబును బాటింపక నాయందు వాత్సల్యంబుంజూపక తుద్రస్త్రీయుంబోలెఁ బెనిమిటియొద్ద సిగ్గును భయంబును విడిచి తనకును బెనిమిటికిని మిక్కిలియపకారియైయున్ననాకుఁ బీడగలిగించునిట్టిదుర్వాక్యంబులు చెప్పునా? ఎంతమాత్రము చెప్పదు. కావున దైవబలంబుననే యాబిడస్వభావంబు భేదిల్లినది. ౧౯

దైవంబుమహిమము లెక్కింపనలవిగాదు, సమస్తభూతంబులయందును దాని కెదురులేదు. ఇంకు సందియములేదు. ఇప్పుడు అందఱునుజేరి యన్నివిధంబుల నాలోచించి నిష్కర్షించిన నాపట్టాభిషేకము నిలిచినది. అట్లు నాయందతివాత్సల్యంబు గల్గియుండినకైకేయిస్వభావంబు విపరీతంబైనది గదా! కావున దైవంబున కెందును ఎదురులేదనుట సత్యము. ౨౦

లక్ష్మణుఁడా! "ఆదైవంబున్నదనుట కేమిసాధకము? ఉన్నదిపో; పురుషప్రయత్నముచేతదానినేలనివారింపఁగూడదు?" అనియడుగుదువుకాఁబోలు; మనకు దైవమనునది యగపడకున్నను దానికార్యముచేతనది యున్నదని యనుమానించుచున్నాము. మనము చాలశ్రద్ధాశ్రమంబులతోఁజేసినపనులలోఁ గొన్ని సఫలములుకావు. అందు మనకేదియు కారణము కనుపట్టదు. కొన్ని యెంతమాత్రమును శ్రద్ధగాని శ్రమముగాని లేనిదే యధికఫలములు లగుచున్నవి. అట్లగుటకుం దగుసాధనసంపత్తియు మనకుఁ గనుపట్టదు ఈరెంటికిని కారణమే దైవమనంబడును. కారణములేవిదే కార్యముగలుగదు. కావున శ్రమంబు చేసిననుఫలింపకపోవుటయుఁ దగినశ్రమంబులేనిదే యధికఫలం బగుటయును కారణముగల ఎగుచున్నవి. అయితే పైరెండుకార్యములును దైవమునకన్న నితరమగుకారణముగలదికాదని తెలియవచ్చుచున్నది. కాఁబట్టి పైరెండుకార్యములకును దైవమే కారణము. దైవములేనిదే పైరెంటికిని కారణ మెట్లగును? కావున దైవమనునది యొకటి యున్నదని యనుమానప్రమాణముచే సిద్ధించుచున్నది. అట్టిదైవము కార్యము నేయువానికిఁ గంటికగపడదు. అప్పుడది

సుఖదుఃఖే భయక్రోధౌ లాభాలాభౌ భవాభవౌ,
యచ్చ కిఞ్చి త్తథాభూతం నను దైవస్య కర్మ తత్. ౨౪
ఋషయోఽప్యుగ్రతపసో దైవే నాభిప్రపీడితాః,
ఉత్సృజ్య నియమాం స్తీవ్రా న్భిక్ష్యన్తే కామమన్యభిః. ౨౫

అసఙ్కల్పిత మే వేహ యదకస్మా త్ప్రవర్తతే,
నివర్త్యారమ్భ మారబ్ధం నను దైవస్య కర్మ తత్. ౨౬

ఏతయా తత్త్వయా బుద్ధ్యా సంస్తభ్నాత్మాన మాత్మనా,
వ్యవహారేఽభిషేకే మే పరితాపో న విద్యతే. ౨౭

తస్మా దపరితాప స్సంస్త్వ మప్యనువిధాయ మామ్,
ప్రతిసంహారయ క్షిప్ర మాభిషేచనికీం క్రియామ్. ౨౮

ఏభి రేవ ఘటై స్సర్వై రభిషేచనసమ్భృతైః,
మమ లక్ష్మణ! తాపస్యే వ్రతస్నానం భవిష్యతి. ౨౯

యనుకూలమో ప్రతికూలముగ నున్నదో యను సంగతియు దెలియనేరదు. భవిష్యత్సంగతి యెవ్వనికి దెలియును? కార్యము చెడినప్పుడుమాత్రము తమకు దైవము ప్రతికూలముగ నుండినదని యెఱుంగును. అప్పుడు ఆదైవమున కేమి ప్రతికారము సేయనగును? కార్యము చెడిపోవుటకు మున్ను ఆది ప్రతికూలముగ నున్నదని తెలిసినంగదా దానికి ప్రతికారము సేయవచ్చును. మఱియు, నది యెప్పటికిని గంటి కగపడదు గావున ననుమానముఐన ఐస్తస్థితిమాత్రము తెలిసియుఁ బురుషుం డేమి సేయఁగలఁడు? కావున దైవకార్యం బనుభవింపవలసినదేకాని దానికి ప్రతికారంబు లేదు. ౨౧

సుఖము, దుఃఖము, శాంతి, కోపము, లాభము, అలాభము, పుట్టుక, నాశము ఇవి యెవరలుగఁ గారణ మగపడనికార్యములన్నియు దైవకార్యములే.

భయంకరంబుగాఁ దపస్సు సేయుచు నింద్రాగులనుంగూడ సరకుసేయకుండు విశ్వామిత్రాది ఋషులను, దైవబలంబునం బీడితులై తా మవలంబించిన తీక్ష్ణవ్రతంబులం బరిత్యజించి, కామక్రోధంబులకు లోఁబడి తపస్సులం బోఁగొట్టుకొనుచున్నారు. ౨౩

ఈలోకంబునందు బహుప్రయత్నంబున నారంభించినకార్యమును నిలిపి యంతకుమునుపు మనంబులోనుఁగూడఁ దలంపనికార్యము మటియొకటి తటాలున సంభవించుచున్నదే; అది దైవకార్యమే ౨౪

యథార్థమయిన యీన్యాయంబుచే నాకు నేనే మనసును నిగ్రహించుకొని యున్నాను; కావున నాకుఁ బట్టాభిషేకము నిల్చిపోయినను బరితాపము గలుగకున్నది. ౨౫

ఆట్లు నివును నావలెనే దైవశక్తిం బర్యాలోచించి పరితాపంబువిడిచి యిప్పుడు నాపట్టాభిషేకమునకై సేయుచుండు కార్యములను నిలుపుము. ౨౬

లక్ష్మణుఁడా! ఇప్పుడు పట్టాభిషేకమునకై తెచ్చియున్నారే ఈమంగళకలశంబులందలి జలంబంతయు నాపట్టాభిషేకంబున కుపయోగింపకున్న

అథవా కిం మ మైతేన రాజ ద్రవ్యమయేన తు,
ఉద్ధృతం మే స్వయం తోయం వ్రతా దేశం కరిష్యతి. ౨౮

ఉచ లక్ష్మణ! సన్తాపం కార్షీర్లక్ష్మ్యా విపర్యయే,
రాజ్యం వా వనవాసో వా వనవాసో మహోదయః ౨౯

న లక్ష్మ ణాస్మి న్ప్ర లు కర్మవిఘ్నే
మాతా యవీయి స్యతిశఙ్కనీయా,
దైవాభిపన్నా హి వద న్త్యనిష్టం
జానాసి దైవం చ తథా ప్రభావమ్. ౩౦

ఇతి శ్రీమదయోధ్యాకాణ్డే ద్వావింశ స్సర్గః. ౨౨.

త్ర యోవి ం శ స్స ర్గః.

ఇతి బ్రువతి రామే తు లక్ష్మణోఽధశ్శి రా ముహుః,
శ్రుత్వా మధ్యం జగామేవ వనన్తా దుశ్చిన్తహర్ష యోః. ౧

తదా తు బద్ధ్వా భ్రుకుటీం భుశ్వో ర్మధ్యే నరర్షభః,
నిశశ్వాస మహాసర్పో బిలస్థ ఇవ రోషితః. ౨

నేమి? నేను దాపస్యవ్రతం బవలంబించుటకై చేయవలసిన సంకల్పస్నానం బున కుపయోగపడును గాక. 28

ఒక వేళ నీజలము తో స్నానముచేయుదు నేని కైకేయి మతియు సందే హించును గాఁబోలు; ఇది రాజద్రవ్యము; మఱి రాజ్యమునకుపయుక్తములగు ద్రవ్యములతోఁ గూడియున్నది. ఇట్టిజలము నాకేల? నేనే చేఁదుకొని యా జలములో వ్రతస్నానము చేసెదను. 29

లక్ష్మణుఁడా! రాజ్యములేకపోయినదని నీవు పరితాపముపడవలదు. రాజ్యంబునఁ బ్రజాపాలనాదిధర్మములు గలుగును. వనవాసంబునఁ దపస్సు మొదలగునవిగలుగును. రెండును సమానములే. అయితే విచారింపఁగామాత్రము రాజ్యంబుననుండు ప్రజలకృత్యాకృత్యసుఖదుఃఖచింతలేమించేసి పితృవచనపరిపాలనధర్మం బధికంబుగా నుండుటంజేసియు వనవాసంబే యధికము.

లక్ష్మణుఁడా! దైవప్రభావంబు నీ కిప్పుడు తెలిసియేయున్నదిగదా! అట్టిదైవము ప్రేరించుటచేతఁ గైకేయి యీ ప్రకారం బప్రియవాక్యం బలుకుచున్నదికాని వేఱుకాదు కావున నిప్పుడు పట్టాభిషేకంబునకుఁ గైకేయి విఘ్నంబుచేసిన దని తలంపవలదు. విఘ్నముచేసినదిదైవమే. 30

ఇది యిరువదిరెండవసర్గము.

ఇరువదిమూఁడవసర్గము.

రాముఁడిట్లు చెప్పుచుండఁగా లక్ష్మణుఁడు మాటిమాటికిఁ దలవంచుకొనుచు నంతయు విని తనయన్నరాముఁడు మిక్కిలియు ధర్మబుద్ధిగలవాఁడని సంతోషంబును రాజ్యంబు విడుచునని దుఃఖంబును ఆరెంటినిఁ బొంది నట్లుండెను. 1

పురుషశ్రేష్ఠుఁడగు లక్ష్మణుండు, అంతఁ గోపంబున బొమముడి భీకరంబై కనుపట్టఁ గుపితంబైన బిలస్థంబగు మహాసర్పంబుంబోలె నిట్టూర్పులు వుచ్చెను. 2

తస్య దుష్ప్రతివీక్ష్యం త దృష్యకుటీసహితం తదా,
బభౌ క్రుద్ధస్య సింహస్య ముఖస్య సదృశం ముఖమ్. 3

అగ్రహస్తం విధూన్వం స్తు హస్తీ హస్త మి వాత్మనః,
తిర్య గూర్ధ్వం శరీరే చ పాతయిత్వా శిరోధరామ్. ౪
అగ్రాక్ష్ణా వీక్ష్యమాణ స్తు తిర్య గ్భ్రాతర మబ్రవీత్,
అస్థానే సమ్భ్రమో యస్య జాతో వై సుమహా నయమ్. ౫
ధర్మదోష ప్రసక్తేన లోక స్యానతిశఙ్కయా,

కథం హ్యేత దనంభ్రాన్త స్త్వద్విధో వక్తు మర్హతి. ౬
యథా దైవ మశౌణ్డీరం శౌణ్డీర! తృత్రియర్షభ!,

కింనామ కృపణం దైవ మశక్త మభిశంससి. ౭
పాపయో స్తే కథం నామ తయో శ్శఙ్కా న విద్యతే,

సన్తి ధర్మోపధా శ్లక్ష్ణాః ధర్మాత్మ! స్కిం న బుధ్యసే. ౮
తయో స్సుచరితం సార్థం శౌక్ష్యా త్పరిజిహీర్షతోః,

యది నైవం వ్యవసితం స్యాద్ధి ప్రా గేవరాఘవ!. ౯
తయోగ ప్రా గేవ దత్త శ్చ స్యా ద్వరగ ప్రకృత శ్చ సః,

అప్పుడు భయంకరంబగు బొమముడిగల్గి చూపరులకు భయంబుగల్పించుచున్న యాలక్ష్మణునిముఖంబు కుపితంబైనసింహముముఖంబుతో సరియై చూపట్టుచుండినది. 3

ఆలక్ష్మణుఁడు కోపంబునఁ గొనచేతిని విదిలించి మెడను ముందుకు వెనుకకుఁ గ్రిందికిం ద్రిప్పి కడకంట నడ్డముగాఁజూచుచు అన్నయగు రాముని తోఁ నిట్లని చెప్పెను. ర

నీవు సమస్తనీతులం దెలిసినవాఁడవు. అట్టి నీవు, "పిత్రవచనధర్మంబుచెడు" ననియు "నేను ధర్మంబు నాచరింపకుందునేని లోకులు ధర్మంబును విడుతు" రనియు భ్రమించి ఏనంబునకుఁబోఁ వేగిరపడుట యుక్తముగాదు. గ

నీవు శూరులలో మేటివయినవాఁడవు. మతియు క్షత్రియశ్రేష్ఠుఁడవు. నీవుగూడ దుర్బలంబగుదైవంబును మహాప్రబలమునుగాఁ జెప్పుచున్నావే. నీకు భ్రాంతిగలిగినట్లున్నది. అట్లు భ్రాంతిగలుగకుండునేని నీయట్టి వాఁడిట్టిమాఁటం జెప్పఁడు. ఒ

దీనుల నాశ్రయించియుండునదియు శక్తిలేనిదియునగు దైవంబు నేలపొగడెదవు? ఆకైకేయీదశరథులు పాపాత్ములని నీకేల తోఁచలేదు? వారలు పాపాత్ములు గావున వారల పనుపు సేయకుండుటచే నీ కేమియు దోషంబుగలుగదు. ఉ

ధర్మాత్ముఁడవగు రాముఁడా! లోకంబునఁ గొందఱు కపటముగా ధర్మమాచరించునట్లు వేషమువేసికొని స్వకార్యసిద్ధికై ప్రియవాక్యంబు జెప్పునట్లభినయించుచుందురు. అట్లు ఆకైకేయీదశరథులును బైకి నీయందతి వాత్సల్యంబు గలిగియుండున ట్లభినయించుచు, రహస్యముగా మనంబులో నీకుఁ గీడుగోరి చేసినయాలోచనంబు నీకుఁ దెలియదా యేమి? ఙ

రాముఁడా! దశరథుఁడు కైకేయికి వరంబొసంగి బహుకాలంబైనది. అది వాస్తవమగునేని ధర్మజ్ఞుఁడగు దశరథుఁ డిదివఱకు దాని నుపేక్షించి

లోకవిద్విష్ట మారబ్ధం త్వదన్య స్యాభిషేచనమ్. ౧౦
నోత్సహే సహితుం వీర! తత్ర మే క్షన్తు మర్హసి,

యే నేయ మాగతా దైవ్యీధం తవ బుద్ధి ర్మహామతే!. ౧౧
సహి ధర్మో మమ ద్వేష్యీ ప్రసక్తా ద్యస్య ముహ్యసి,

కథం త్వం కర్మణా శక్తీ కైకేయీవశవర్తినః. ౧౨
కరిష్యసి పితు ర్వాక్య మధర్మిష్ఠం విగర్హితమ్,

యుండఁడు; ఇదివఱ కెప్పుడో దానిఁ దీర్చుకొనియేయుండును; ఇదివఱ కాప్రస్తాపమేలేదే;మఱియు నావరంబు నుపయోగపఱచుకొనుటకు ఇదే సమయమా? నీకుఁ బట్టాభిషేకంబు వెల్లడిసేయుట,ఆనంతరము ఈవర్ప్రస్తిగలుగుట వినిఁజూడఁగా, "భరతునకురాజ్యం బివ్వవలయును; జ్యేష్ఠుండగు రాముఁడుండఁగా నదిపొసంగదు; కావున నేను రామునకుఁ బట్టాభిషేకమని వెల్లడిచేసెదను; అప్పుడు నీవు నేను వరంబులొసంగియున్నట్టును ఆవరంబులుఁదెంటికిని భరతాభిషేకంబును రామవివాసనంబును గావలసినట్టును నీవడుగుము; అప్పుడు నేను సత్యపాశబద్ధుఁడ నైనట్లుండి కార్యము నెఱవేర్చుకొనియెదను" అని దశరథుఁ డును గైకేయియును జక్కఁగా నాలోచించుకొనినట్లుతోఁచుచున్నది; అట్లు వారలు ఆలోచింపక నేయుండియుందురేని దశరథుఁడిదివఱ కెన్నఁడో యిచ్చినవరంబులఁ గైకేయియు నూరకపెట్టియుండదు;దశరథుఁడును ఊరకపెట్టుకొనియుండఁడు;ఇదివఱకుఁ గైకేయియెన్నిమాఱులోఆడిగియుండును; దశరథుఁడును ధర్మజ్ఞుఁడు కావున నిదివఱ కెన్నఁడోయిచ్చియుండును; అట్లుకాలేదు కాఁబట్టి వీరలు కృత్రిమంబుగ నాలోచించుకొని రనుట సత్యము. ౯

పరాక్రమశాలివగురాముఁడా! నిన్నువిడిచి నీతమ్మునకుఁ బట్టాభిషేకమునేయుట లోకవిరుద్ధంబయినకార్యము; ఈకైకేయీదశరథులు దానిఁ జేయంబూనినారు;దానినిమిత్తము నే సహింపఁజాలను; ఆవిషయమందుమాత్రము నన్ను నీవు మన్నింపవలసినది. ౧౦

మహాబుద్ధిశాలివగురాముఁడా! ఏధర్మముచేత నీకుఁ బట్టాభిషేకమును విడిచి యరణ్యంబునకుఁ బోవలెనని బుద్ధికిభేదంబుగల్గినదో, ఏధర్మంబుచేతనఁ "జేయకున్నఁ బ్రత్యవాయముగల్గు" నని మోహంబు నొందియున్నావో, అట్టిపితృవచనపరిపాలనరూపధర్మము నా కిష్టముకాదు. ౧౧

నీవు ప్రతికారంబుసేయుటయందు సమర్థుఁడవై దండ్రి కైకేయివల లోఁ జిక్కి చెప్పిన యయోచితంబును నిందితంబునగు వచనంబుసేయవచ్చు

య ద్యయం కిల్బిషా ద్భేదగ్ కృతో ఽప్యేవం న గృహ్యతే
జాయతే తత్ర మే దుఃఖం ధర్మ్మసఙ్గ శ్చ గర్హితః,

మనసా ఽపి కథం కామం కుర్యా స్తస్యం కామవృత్తయోః.౧౪
తయో స్తస్మిహితయో ర్నిత్యం శత్రోర్వగ్ పిత్రభిధానయోః,

య ద్యపి ప్రతిపత్తి స్తే దైవీ చాపి తయో ర్మ్మతమ్. ౧౫
తథా ప్యుపేక్షణీయం తేన మే తదపి రోచతే,

విక్లబో వీర్యహీనో య స్స దైవ మనువర్తతే. ౧౬
వీరా స్సంభావితాత్మానో న దైవం పర్యుపాసతే,

దైవం పురుషకారేణ యశ్చ మర్థగ్ ప్రబాధితుమ్. ౧౭
న దైవేన విపన్నార్థః పురుష స్సోఽవసీదతి,

ద్రక్ష్యన్తి త్వద్య దైవస్య పౌరుషం పురుషస్యచ. ౧౮
దైవమానుషయో రద్య వ్యక్తా వ్యక్తి ర్భవిష్యతి,

అద్య మ త్పౌరుషహతం దైవం ద్రక్ష్యన్తి వై జనాః. ౧౯

నా? నీవు దానిఁ దిరస్కరించి పరాక్రమంబుఁ జూపవలయుఁగాని యెంత మాత్రమును దశరథునిమాటను వినఁగూడదు. ౧౨

నీకై యారంభింపఁబడిన పట్టాభిషేకకార్యమును నిలిపి భరతునకుఁ బట్టాభిషేకమును నీకు వనవాసంబునుగాఁ, గైకేయీదశరథులు కపటబుద్ధిచే తనే చేసియుండియు, నీ కట్లు తోఁచకుండుటవలన మాత్రము నాకు దుఃఖం బగుచున్నది. మతియుఁ గాముకుఁడగు తండ్రిమాటవిని యరణ్యంబునకుఁ బోవుట లోకవిరుద్ధమగు ధర్మమేకాని వేఱుగాదు. ౧౩

కామాధీనులయి నీకెల్లప్పుడును గీడుసేయఁగోరుచుఁ దలిదండ్రులను వేషముతోనుండు శత్రువులయిన యాకైకేయీదశరథులు కామపరవశులయి కోరరానిది కోరఁగా వారల కోర్కినింకూడ నెఱవేఱుపవలయునని నీవు మనసులోనం గూడ నెట్లు దలఁపవచ్చును? ౧౪

"ఆకైకేయీదశరథుల కిట్టి దురభిప్రాయంబుపుట్టుట దైవకృతమే కాని వారల స్వభావంబునం గలిగినదికాదు" అని నీవు తలంచియున్నావు; అది సరిగాదు; నాకెంతమాత్రము దైవము ప్రమాణముగానే దోఁచలేదు.

పరాక్రమంబులేనివాఁడును, దెలివిలేనివాఁడునుమాత్రము దైవంబు ననుసరించును; పరాక్రమశాలులును బుద్ధిమంతులగువారలయినచో నెట్లయిన దమసామర్థ్యంబునఁ గార్యంబు సాధించుకొనుదురేకాని దైవంబునకు లొంగరు. ౧౫

పౌరుషంబున దైవంబు నడఁగఁద్రొక్కుటకు సమర్థుఁడగు పురుషుఁడుమాత్రము ఎప్పుడైను దైవంబునకు వెఱచి స్వార్థంబుఁ బోఁగొట్టుకొని దుఃఖింపఁడు. ౧౬

జనులిప్పుడు దైవసామర్థ్యమును పురుషునిసామర్థ్యమునుఁ జూడఁ గలరు; ఇప్పుడు దైవము ప్రబలమో పురుషుఁడు ప్రబలుఁడో యీసందేహమును తీర్చెదను. ౧౭

ఏదైవమిప్పుడు నీపట్టాభిషేకమును జెఱుపంజూచినదో, ఆదైవము

యద్దైవా దాహతం తేఽద్య దృష్టం రాజ్యాభిషేచనమ్,
అత్యఙ్కుశ మివోద్దామం గజం మదబలోద్ధతమ్. ౨౦
ప్రధావిత మహం దైవం పౌరుషేణ నివర్తయే,

లోకపాలా స్సమస్తా స్తే నాద్య రామాభిషేచనమ్. ౨౧
నచ కృతాన్న స్త్రయో లోకా విహన్యుర్ణ కింపునర్ణ పితా,

యైర్నివాస స్తవారణ్యే మిథో రాజ ! న్సమర్థితః. ౨౨
అరణ్యే తే నివత్స్యన్తి చతుర్దశసమా స్తథా,

అహం తదాశాం ఛేత్స్యామి పితు స్తస్యా శ్చ యా తవ. ౨౩
అభిషేకవిఘూతేన పుత్రరాజ్యాయ వర్తతే,

మద్బలేన విరుద్ధాయ న స్యా ద్దైవబలం తథా. ౨౪
ప్రభవిష్యతి దుర్ణయాయ యథోగ్రం పౌరుషం మమ,

ఊర్ధ్వం వర్ష సహస్రాన్తే ప్రజాపాల్య మనన్తరమ్. ౨౫
ఆర్యపుత్రాణ కరిష్యన్తి వనవాసం గతే త్వయి,

పూర్వరాజర్షి వృత్తా హి వనవాసో విధీయతే. ౨౬
ప్రజా నిక్షిప్య పుత్రేషు పుత్రవ త్పరిపాలనే,

నిప్పుడు నాపౌరుషంబుచేఁ బ్రతిహతంబగుటను జనులందఱుఁ జూడఁగలరు.

అంకుశమును సరకుసేయక నిగళంబు దెంచుకొని మదబలంబున గర్వించి దుర్నివారంబై పరుగిడుచున్న యేనుఁగును సమర్థుఁడగు మావటీఁడు స్వసామర్థ్యంబున మఱల్చినట్లు నే నిప్పుడు దుర్నివారంబని నీచేఁ జెప్పఁబడుచున్న దైవమును నాసామర్థ్యంబున మఱల్చెదను. ౨౦

దిక్పాలురందఱు నొక్కటియయివచ్చినను, ముల్లోకంబులన్నియు నొక్కటైనను ఇప్పుడు నేను సంరంభించియుండఁగా రామునిపట్టాభిషేకము నిలువనేరదు; ఇఁక ముసలివాఁ డొక్కఁడు దశరథుఁ డేమినేయగలఁడు?

మహారాజా! నీకు ఏనవాసంబు గలుగవలయునని యెవ్వరు ప్రాప్యముగా నాలోచించి నిశ్చయించినారో అట్టి పాపాత్ములందఱు వారలు నీకుఁ జెప్పినట్లు పదునాలుగుసంవత్సరములును ఆడవినుండునట్లు గావించెదను.

అందువలన నీపట్టాభిషేకమునకు విఘాతముగావించి తనకొడుకు భరతునకు రాజ్యంబు రావలయునని కోరుచున్న కైకేయికిని దశరథునకును గలిగియున్నదురాశను బోఁగొట్టెదను. ౨౩

అయితే కైకేయీదశరథులకు దైవం బనుకూలంబుగనున్నదే; మన కది ప్రతికూలము; కాపున వారల లోఁగొనుట మనకు దుస్తరమని యందువేమో; నాతోవిరోధించినవానికిమాత్రము దైవమెంతయనుకూలముగానున్నను ఏమియు నుపయోగముండదు; అతఁడు నాపౌరుషంబునకుం జిక్కి దుఃఖించుచునేకాని తప్పించుకొనలేఁడు. ౨౫

ఇట్లు సమస్తరాజ్యసుఖంబు లనుభవించి వేయిసంవత్సరంబులు కడచినపిదప నీవు వానప్రస్థాశ్రమం బవలంబించి వనంబునకుంబోయిన యనంతరము నీకొడుకులు రాజ్యపరిపాలనంబుసేయుదురు; ఇఁక నెప్పటికిని భరతునకు రాజ్యపాలనాధికారమున కవకాశంబులేదు. ౨౬

తాను శక్తియున్నంతవఱకుఁ బ్రజాపరిపాలనంబుచేసి యంతఁ బ్రజలను గొడుకుల కొప్పగించి, "మీరలు మీకొడుకులఁ గాపాడుకొనునట్లు

న చేద్రాజ న్యనేకాగ్రే రాజ్యవిభ్రమశబ్దయా. 28
నైన మిచ్ఛసి ధర్త్తా త్థ! న్రాజ్యం రామ! త్వ మాత్థని,
ప్రతిజానే చ తే వీర! మాభూవం వీరలోకభాక్. 29

రాజ్యం చ తవ రక్షేయ మహాం వే లేవ సాగరమ్,

మజ్ఞైవ రభిషిఞ్చస్వ తత్ర త్వం వ్యాపృతో భవ. 30
అహ మేతో మహీపాలా నలం వారయితుం బలాత్,

న శోభార్థా విమా బాహూ న ధను ర్భూషణాయ మే. 30

నాఽసి రాబంధనార్థాయ న శరా స్తనమ్భ హేతవః,

అమిత్రదమనార్థం మే సర్వ మేత చ్చతుష్టయమ్. 31

ప్రజలను బుత్రవాత్సల్యంబునం గాపాడుచుండవలయు'' నని చెప్పి యిట్లు మునుపటిరాజర్షు లాచరించినవిధంబున వనవాసంబు సేయవలయునని యొక ధా శాస్త్రంబునం జెప్పఁబడియున్నది. 27

ధర్మాత్ముఁడ వగురాముఁడా! ''ఇప్పుడు దశరథమహారాజుమనను చపలముగానున్నది; నేను సాహసించి రాజ్యంబు స్వాధీనము చేసికొనఁజూతు నేని రాజ్యమునం దెన్ని భేదములు గలుగునో వానివన్నిటిని నే నొంటరి గాఁడ నెట్లుసవరించుకొనంగలను?'' అనునీయభిప్రాయంబున నీ వీరాజ్యంబుఁ గోరకుందువేని దానిం జెప్పము; నీవును వీరుఁడవు; నేను నీకుఁ దోడుండఁగా నీకేమిభయము? ''అట్లు భంగముపచ్చినట్లయ్యెనేని నేను వీరలోకంబున కర్హుఁడఁగాకపోవుదును'' అని ప్రతిజ్ఞయుఁజేసెదను. 28

చెలియలికట్ట, సముద్రము నెట్లు పొంగిరాకుండఁ గాచియుండునో, అట్లు నేను నీరాజ్యంబులో నేమియుం గలఁతలేకుండునట్లు కాచియుండెదను.

నీవు వసిష్ఠాదులంజేరి పట్టాభిషేకంబు చేసికొనుము; నీవింక నిష్కాకార్యంబుఁ జూడుము; విరోధంబున నీమీఁదికివచ్చురాజులనందఱ సంహరింపనే నాకండనేచాలుదును. 29

ఈ నాచేతులురెండును యుద్ధముసేయుటకై యున్నవికాని యలంకారమునకుఁ గాదు; నాచేతనుండు ధనుస్సును ఎక్కిడి శత్రువులపై నమ్ములం బ్రయోగించుటకై ధరించియున్నానుగాని యలంకారార్థమైకాదు. 30

ఈకత్తి శత్రువుల నఱుకుటకై యుపయోగించునదేకాని యలంకారముగా మొలలోఁ గట్టుకొనుటకుఁ గాదు. నాయమ్ములపొదిలోనుండుబాణంబులు శత్రువులపైఁ బ్రయోగించుటకై యుంచఁబడినవికాని వ్యర్థముగా నూరకయుంచఁబడినవికావు.

నాకు ఈనాలుగాయుధములును మతియు నితరములయినవియు శత్రువుల నడఁగఁద్రొక్కుటకేకాని మఱిదేనికింగాదు. 30

న చాహం కామయేఽత్యర్థం యస్యాస్య చ్ఛత్రు ర్మతో మమ,
అసినా తీక్ష్ణధారేణ విద్యుచ్చలితవర్చసా. 32
ప్రగృహీతేన వై శత్రుం వజ్రిణం వా నకల్పయే,

ఖడ్గనిష్పేషనిష్పిష్టై ర్గజానా దుశ్చరా చ మే. 33
హస్త్యశ్వనరహస్తోరుశిరోభి ర్భవితా మహీ,

ఖడ్గధారాహతా మేఽద్య దీప్యమానా ఇవాద్రయః. 34
పతిష్యన్తి ద్విపా భూమౌ మేఘా ఇవ సవిద్యుతః,

బద్ధగోధాఙ్గులిత్రాణే ప్రగృహీతశరాసనే. 35
కథం పురుషమానీ స్యా త్పురుషాణాం మయి స్థితే,

బహుభి శ్చైకమత్యస్య న్నేకేన చ బహూ ర్జ్ఞానా. 36
వినియోక్ష్యే మ్యహం బాణా న్నృవాజిగజమర్మసు,

అద్య మేఽస్త్రప్రభావస్య ప్రభావః ప్రభవిష్యతి. 37
రాజ్ఞ శ్చాప్రభుతాం కర్తుం ప్రభుత్వం తవ చ ప్రభో!,

అద్య చన్దనసారస్య కేయూరా మోక్షణస్య చ. 38
వసూనాం చ విమోక్షస్య సుహృదాం పాలనస్యచ,
అనురూపా విమా బాహూ రామ! కర్మ కరిష్యతః. 39
అభిషేచనవిఘ్నస్య కర్తృణాం తే నివారణే,

నాకు శత్రువని యెవ్వఁడు చెప్పఁబడుచున్నాఁడో అతఁడు జీవించుట నెంతమాత్రము నేను సహింపఁజాలను;కఱకుగలిగి మెఱుపుఁబోలె మెఱయుచున్నఖడ్గముం జేకొని, దేవేంద్రుఁడు వజ్రాయుధముతో నెదిరించినను సరకుసేయక చంపుదును. 32

నాఖడ్గప్రహారంబులకుఁ జూర్ణములయి తెగి యేనుఁగులయు గుఱ్ఱంబులయు మనుష్యులయుఁ జేతులుఁగాళ్లుఁ దలలు నెచ్చుగా సందులేకపడియుండుటవలన భూమియందంతటను సంచరించుటకు నవకాశము లేకపోవును.

ఇఁక శీఘ్రంబుగనే నాకత్తిదెబ్బకుందెగి శత్రుగజంబులు నెత్తురు గ్రక్కుచుండుటవలన మండుచున్నకొండలుఁబోలె మెఱపులతోఁగూడిన మేఘంబులుంబోలె జూపట్టుచు నేలంబడఁగలవు. 33

నేను ఉడుముతోలుతోఁగుట్టిన కవచంబును,అల్లెత్రాటిదెబ్బ తాఁకకుండుటకై వ్రేళ్లకుందొడుగుకొని ధనువుధరించి యుద్ధంబునకు సన్నద్ధుండనై నిలువఁగా నెవ్వఁడు నేను బురుషుండనని యెదిరింపఁగలఁడు? అందఱును స్త్రీలుంబోలె భయంబునం బాటిపోరురేకాని యెవ్వఁడును బురుషుఁడ ననియే చెప్పుకొనఁడు. 34

నేను బలవంతు నొక్కనిఁ బెక్కుబాణంబులను, క్షుద్రజనుల నసేకుల నొక్కబాణంబునను వ్రేయుచు నిట్లు నరహయగజంబుల మర్మస్థానంబులందు బాణంబులం బ్రయోగించుచు విహారంబుచేసెదను. 35

ప్రభుండవగురాముఁడా! నాసేర్చినయస్త్రముల మాహాత్మ్యముఁ జూడుము; ఈక్షణంబుననే దశరథనుహారాజు నవలంద్రోసిపుచ్చి నిన్నుఁ బ్రభువుగాఁ జేసెదను. 36

రాముఁడా! చందనరసం బలందికొనుటకును బాహుపురులు ధరించుకొనుటకును యాచకునకు ధనము లిచ్చుటకును స్నేహితులను శత్రుబాధలం జిక్కకుండఁ గాపాడుటకును యోగ్యంబులయిన యీనాబాహువులురెండును ఇప్పుడు నీపట్టాభిషేకంబున కడ్డపడినవారల నందఱును బాఱఁదోలుటకుద్యోగింపఁగలవు. 37,38

బ్రవీహి కోఽద్య నైవ మయా వియుజ్యతాం
త వాసుహృ త్ప్రాణయశస్సుహృజ్జనైః. ౪౦
యథా త వేయం వసుధా వశే భవే
త్తథైవ మాం శాధి త వాస్మి కిఙ్కరః,

విమృజ్య బాష్పం పరిసా న్త్వ్య చాసకృ
త్స లక్ష్మణం రాఘవవంశవర్ధనః. ౪౧
ఉవాచ పిత్ర్యే వచనే వ్యవస్థితం
నిబోధ మా మేష హి సామ్య! సత్పథః.

ఇతి శ్రీమదయోధ్యాకాణ్డే త్రయోవింశస్సర్గః. ౨౩.

చతుర్వింశస్సర్గః.

తం సమీక్ష్య త్వవహితం పితు ర్నిర్దేశపాలనే,
కౌసల్యా బాష్పసంరుద్ధా వచో ధర్మిష్ఠ మబ్రవీత్. ౧

అదృష్టదుఃఖో ధర్మాత్మా సర్వభూతప్రియంవదః,
మయి జాతో దశరథా త్కథ ముఞ్ఛేన వర్తయేత్. ౨

యస్య భృత్యాశ్చ దాసాశ్చ మృష్టా న్యన్నాని భుఞ్జతే,
కథం స భోక్ష్యతే నాథో వనే మూలఫలా న్యయమ్. ౩

నీశత్రుఁడెవ్వఁడు? నే నిప్పు డెవ్వని ప్రాణంబులను గీర్తినిం గొన వలయును? ఎవ్వనిన్నేహితులం జంపవలయు? ఈభూమియంతయు నీయధీన మగునట్టి యుపాయం బవలంబించిమాత్రము న న్నాజ్ఞాపింపుము; ఈక్షణ మే చేసెదను; నేను నీకుఁ గింకరుఁడనుగాని వేఱుగాదు. అని లక్ష్మణుఁడు రామునితోఁ జెప్పెను. ౪౦

లక్ష్మణునిమాటవిని రఘువంశంబును వృద్ధిఁబొందించునట్టిరాముఁడు లక్ష్మణునికండ్లు నీళ్లొదుడిచి పలుమాఱు మంచిమాటలనోదార్చి యతనిఁజూచి "లక్ష్మణుఁడా! నీవెప్పుడును సౌమ్యుఁడవే, ఇప్పుడేల యిట్లు కోపంబునొందితివి? నేను దండ్రిమాటను గొంచెమైన నతిక్రమింపను, ఎట్లైనసేమి? ఆయనచెప్పినట్లే చేయుటకు స్థిరచిత్తుండనై యున్నాఁడనని తెలిసికొనుము; ఆదియే పరమధర్మము" అని చెప్పెను. ౪౧

ఇది యిరువదిమూఁడవసర్గము.

ఇరువదినాలవసర్గము.

రాముఁడు తండ్రియాజ్ఞాప్రకారము సేయుటకు నిశ్చయించి దృఢచిత్తుఁడై యుండుటఁజూచి కౌసల్య కన్నీళ్లివలనం దడఁబడుచు ధర్మిష్ఠంబగు నీమాటంజెప్పెను. ౧

ఎప్పుడును దుఃఖంబనుభవించినవాఁడుగాఁడు ధర్మాత్ముఁడు. సమస్త ప్రాణులకును ప్రియంబగువార్తనే చెప్పువాఁడు. దశరథమహారాజునకును నాకును బుట్టినవాఁడు. ఆట్టిరాముఁడు దైవశంబున నేలరాలినధాన్యకణంబుల నొక్కొక్కటిగా నేరుకొని యెట్లు జీవింపఁగలఁడు? ౨

ఎవ్వని భృత్యులును బరిచారకులును మృష్టాన్నంబులం దినుచున్నారో, అట్టినాథుఁడగు రాముఁడు వనంబున గడ్డలను ఫలంబులనుఁ దినుచు నెట్లు మనియుండఁగలఁడు? ౩

కథ ఏత చ్ఛ్రుత్వా వచ్ఛ్రుత్వా కస్యవా నభవే ద్భయమ్,
గుణవా న్దయితో రాజ్ఞా రామో యది్వవాస్య తే. ౪

నూనం తు బలవాన్ లోకే కృతా న్త స్సర్వ మాదిశ,
లోకే రామాభిరామ స్త్వం వనం యత్ర గమిష్యసి. ౫

అయ న్తు మా మాత్మభవ స్త వాదర్శనమాగతః,
విలాపదుఃఖసమిధో రుదితాశ్రుహుతాహుతిః. ౬
చిన్తా బాష్పగుహాధూమ స్తవాదర్శనచి త్తజః,
కర్మయి త్వా భృశం పుత్ర! నిశ్శ్వాసాయాససమ్భవః. ౭
త్వయా విహీనా మిహ మాం శోకాగ్ని రతులో మహా,
ప్రధక్ష్యతి యథా కక్షం చిత్రభాను ర్హిమాత్యయే. ౮

కథం హి ధేను స్త్వాం వత్సం గచ్ఛ న్తం నానుగచ్ఛతి,
అహం త్వా ఽనుగమిష్యామి యత్ర పుత్ర! గమిష్యసి. ౯

తథా నిగదితం మాత్రా తదా వాక్యం పురుషర్షభః,
శ్రుత్వా రామో ఽబ్రవీ ద్వాక్యం మాతరం భృశదుఃఖితామ్.
కై కేయ్యా వంచితో రాజా మయి చారణ్య మాశ్రితే,
భవత్యా చ పరిత్యక్తో న నూనం వర్తయిష్యతి. ౧౧

భర్తు ర్హి కిల పరిత్యాగో నృశంసఃకేవలం స్త్రియాః,
స భవత్యా న కర్తవ్యో మనసా ఽపి విగర్హితః. ౧౨

దశరథమహారాజు, గుణవంతుఁడును సమస్తప్రాణులకును ప్రియుండునగు రాము నడవికిఁబంపుచున్నాఁడను మాటను వినినను ఇట్టిది యసంభావితము గావున దీని నెవ్వరును నమ్మరు; అట్లు నమ్ముదురేని ప్రాణులందఱును మహాభయంబు నొందుదురు. ౪

నీవుసమస్తప్రాణులకును ప్రియుండవయ్యు ఏదైనమువలనఁ బట్టాభిషేకమునువిడిచి యడవికిఁ బోఁబోవుచున్నావో, లోకమునందు సమస్తకార్యంబులకును మూలకారణంబయిన యాదైవము మిక్కిలిబలంబుగలదే; ఇది నిశ్చయము. ౫

కొడుకా! ఇంక నిన్నుఁ జూడకుండుటవలన నాదేహంబునంబొడమి నీవగపడకుండుటయే గాలిగాను రోదనదుఃఖమె కప్పులుగాను గన్నీరే యూహుతిగాను జింతోష్ణంబే ధూమంబుగాను గలిగి నిట్టూర్పుల వృద్ధింబొంది యతులంబై చెలరేగినదుఃఖాగ్ని శిశిరర్తువునందు మంచుచేఁ దడుపఁబడియుండు పొదను దావాగ్ని క్రమముగా వాడఁజేసి దహించునట్లు, నిన్ను విడిచి యిచ్చట నొంటినున్న నన్నుఁ గృశింపఁజేసి దహింపఁగలదు. ౭-౮

కొడుకా! ఆపు తనమాడను వెంబడించిపోకయుండునా? అట్లునేనును నీవెచ్చటికిఁ బోయెదవో, అచ్చటికి నీతోఁగూడ వచ్చెదను. అని కౌసల్య రామునితోఁ బెట్టెను. ౯

అట్లు తల్లిచెప్పినమాటనువిని పురుషశ్రేష్ఠుఁడగురాముఁడు, మిక్కిలియు దుఃఖమునొందియున్న తల్లింజూచి యిట్లని చెప్పెను. ౧౦

దశరథుఁడు మొదలే కైకేయిచే వంచితుఁడైయున్నవాఁడు; నేనును వనమునకుఁబోయెదను; నీవును అతనివిడిచివర్తువేని, యతఁ డెంతమాత్రము జీవింపలేఁడు; ఇది నిశ్చయము. ౧౧

ఆఁడుది పెనిమిటినివిడుచునేని మహాపాపంబునొందును; కాఁబట్టి నీవు లోకశాస్త్రవిరుద్ధంబగు నాకార్యమును మనసులోనంగూడఁ దలంపరాదు. ౧౨

యావ జ్జీవతి కాకుత్స్థ పితా మే జగతీపతిః,
శుశ్రూషా క్రియతాం తావ త్సహి ధర్మ స్సనాతనః. ౧౩

ఏవ ముక్తా తు రామేణ కౌసల్యా శుభదర్శనా,
తథే త్యువాచ సుప్రీతా రామ మక్లిష్టకారిణమ్. ౧౪

ఏవ ముక్త స్తు వచనం రామో ధర్మభృతాం వరః,
భూయ స్తా మబ్రవీ ద్వాక్యం మాతరం భృశదుఃఖితామ్.౧౫
మయా చైవ భవత్యా చ కర్తవ్యం వచనం పితుః,

రాజా భర్తా గురు శ్శ్రేష్ఠ స్సర్వేషా మీశ్వరః ప్రభుః. ౧౬

ఇమాని తు మహారణ్యే విహృత్య నవ పఞ్చ చ,
వర్షాణి పరమప్రీతః స్థాస్యామి వచనే తవ. ౧౭

ఏవ ముక్తా ప్రియం పుత్రం బాష్పపూర్ణాననా తదా,
ఉవాచ పరమార్తా తు కౌసల్యా పుత్ర వత్సలా. ౧౮

ఆసాం రామ! సపత్నీనాం వస్తుం మధ్యే న మే క్షమమ్,

నయ మా మపి కాకుత్స్థ! వనం వన్యాం మృగీం యథా. ౧౯
యది తే గమనే బుద్ధిః కృతా పితు రపేక్షయా,

నాతండ్రి దశరథమహారాజు బ్రతికియుండునంతవఱకును నీవతనికిం బరిచర్య సేయుచుండుము; నీ కదియే శాశ్వతంబగుధర్మము; ఇంకనేదియు శాశ్వతముగాదు. అని రాముఁడు కౌసల్యతోఁ జెప్పెను. ౧౩

మంగళకరంబగుధర్మబుద్ధిగల కౌసల్యాదేవి, రాముఁడుచెప్పినది విని సంతోషంబునొంది ఎదిటివారిదుఃఖముఁ బోవునట్లు సేయునట్టి రాముం జూచి, "నీవుచెప్పినట్లే చేసెదను" అని చెప్పెను. ౧౪

ధార్మికులలో నుత్తముఁడగురాముఁడు, తల్లిమాటవిని యంతమఱలఁ బరమదుఃఖితయయియున్న తల్లిఁజూచి యిట్లని చెప్పెను. ౧౫

నేనుమాత్రమేకాదు; నీవును నేను ఇద్దఱమును నాతండ్రిదశరథమహారాజు చెప్పినట్లు నడుచుకొనవలసినది.

ఆదశరథుఁడు మనకందఱకును రాజును, బోషించువాఁడును, ఆచార్యుఁడును, బూజింపఁదగినవాఁడును, అధిపతియును, బ్రభుండును గావున మనమందఱమును అతనిమాటకు లోఁబడవలసినవారమే. ౧౬

నేను ఈపదునాలుగుసంవత్సరంబులుమాత్రము మహారణ్యంబునసుఖంబుగాఁ గాలంబుగడపి యటుపిమ్మటఁ బరమసంతోషంబున నీయాజ్ఞలోనేయుండెదను. అని రాముఁడు కౌసల్యతోఁ జెప్పెను. ౧౭

అప్పుడు రాముఁడు చెప్పినది విని కొడుకునం దతిప్రేమంబుగల కౌసల్యాదేవి మొగంబంతయుఁ గన్నీరునిండఁగాఁ బరమదుఃఖితయయి ప్రియపుత్రుండగు రాముఁ జూచి యిట్లని చెప్పెను. ౧౮

రాముఁడా! నాకుశత్రువులయిన యీచపలునడుమనుండుట నాకు మంచిదికాదు; కావున నన్ను నీతోఁగూడఁ దీసికొనిపొమ్ము.

రాముఁడా! నీవు తండ్రియాజ్ఞ చొప్పున నడవికిం బోవ నిశ్చయించితివేని ఆడవిలేడినిం బోలె నన్నును అడవికిం దీసికొనిపొమ్ము; ఆడవిలేడి యడవిలో సంతోషంబుననుండునట్లు, నేనును నీకు శ్రమంబుగలుగఁజేయక సంతోషంబున నుండెదను. అని కౌసల్య రామునితోఁ జెప్పెను. ౧౯

తాం తథా రుదతీం రామో రుద న్వచన మబ్రవీత్. ౨౦

జీవన్త్యా హి స్త్రియా భర్తా దైవతం ప్రభు రేవ చ,

భవత్యా మను చై వాద్య రాజా ప్రభవతి ప్రభుః. ౨౧

న హ్యనాథా వయం రాజ్ఞా లోకనాథేన ధీమతా,

భరతశ్చాపి ధర్మాత్మా సర్వభూతప్రియంవదః. ౨౨

భవతీ మనువర్తేత స హి ధర్మరత స్సదా,

యథా మయి తు నిష్క్రాన్తే పుత్రశోకేన పార్థివః. ౨౩
శ్రమం నా వాప్నుయా త్కించి దప్రమత్తా తథా కురు,

దారుణ శ్చా ప్యయం శోకో య త్తైనం న వినాశయేత్. ౨౪
రాజ్ఞో వృద్ధస్య సతతం హితం చర సమాహితా,

అట్లు పలికి యేడ్చుచున్న తల్లిని గౌసల్యంజూచి రాముఁడును దుఃఖముచున రోదనంబుసేయుచు నిట్లని చెప్పెను. ౨౦

బ్రతికియున్నంతవఱకు ఆఁడుదానికిఁ బెనిమిటియే దేవుఁడుఁబ్రభుఁడు మఱియెవ్వరిని ఆఁడుది యాశ్రయింపఁగూడదు.

అట్లగుటంజేసి దశరథమహారాజు నాకుమాత్రమెకాదు; నాకును నీకును సంగూడ నియామకుఁ డగుచున్నాఁడు. ౨౧

లోకంబునంతయుఁ బాలింపగలవాఁడును ధార్మికుండు నగుదశరథమహారాజు మనకు నాథుఁడై యున్నాఁడుగదా! నీవనాథవుగావే! నీకేమి తక్కువ? అనాథయుంబోలె నేల భయంపడుచున్నావు?

"అయితే నాకుఁ జపతులవలని భయంబున్నదే" యని చెప్పుదువు కాఁబోలు; రాజు కాఁబోవు. భరతుఁడును మిక్కిలి ధార్మికుఁడు; సర్వప్రాణులకును బ్రియముసేయువాఁడు కావున నీయందు మాతృభక్తియుంచి నిన్ను రక్షించుచుండును. భయపడకుము. ౨౨

"అయితే భరతుఁడు స్వభావంబున ధార్మికుండయ్యును నైకేయిమాటవిని యేమైనను అపకారంబుసేయును" అని యందువు కాఁబోలు; అతఁడు ధర్మంబునందు మిక్కిలియుఁ బ్రీతిగలవాఁడు కావున నతఁడెప్పుడును ఎవ్వరుచెప్పినను ధర్మవిరుద్ధంబగు మార్గంబునం బ్రవర్తింపఁడు; ఎల్లప్పుడును నీకుఁ బరిచర్య సేయుచుసేయుండును. ౨౩

నేను వనంబునకుఁబోయినపిదప నీవెంతమాత్రమేమఱుపాటులేనిదానవై దశరథమహారాజునకుఁ బుత్రదుఃఖంబునం గొంచెమయిన నాయాసంబు గల్గకుండునట్లు మంచిమాటలం దేర్చుచు నుపచారంబులు సేయుచుండుము. ౨౪

భయంకరమగు నీపుత్రశోకమున వృద్ధుఁడగు దశరథమహారాజునకు మరణంబు గల్గకుండునట్లు నీ వెచ్చరికతోనుండి యతనికిఁ బ్రియంబులగు నుపచారంబులు సేయుచుండుము. ౨౫

వ్రతోపవాసనిరతా యా నారీ పరమోత్తమా. ౨౫
భర్తారం నానువర్తేత సా తు పాపగతి ర్భవేత్,

భర్తు శ్శుశ్రూషయా నారీ లభతే స్వర్గ ముత్తమమ్. ౨౬
అపి యా నిర్మమస్కారా నిష్పృత్తా దేవపూజనాత్,

శుశ్రూషా మేవ కుర్వీత భర్తు ప్రియహితే రతా. ౨౭

ఏష ధర్మ పురా దృష్టో లోకే వేదే శ్రుతః స్మృతః,

అగ్నికార్యేషు చ సదా సుమనోభి శ్చ దేవతాః. ౨౮
పూజ్యాస్తే మత్కృతే దేవి! బ్రాహ్మణా శ్చైవ సువ్రతాః,

ఏవం కాలం ప్రతీక్షస్వ మమాగమనకాంక్షిణీ. ౨౯
నియతా నియతాహారా భర్తృశుశ్రూషణే రతా,

ప్రాప్స్యసే పరమం కామం మయి ప్రత్యాగతే సతి. ౩౦
యది ధర్మభృతాం శ్రేష్ఠో ధారయిష్యతి జీవితమ్,

ఏవ ముక్తా తు రామేణ బాష్పపర్యాకులేక్షణా. ౩౧
కౌసల్యా పుత్రశోకార్తా రామం వచన మబ్రవీత్,

ఎల్లప్పుడును వ్రతంబులు నుపవాసంబులుఁ జేయుచు మిక్కిలియును నుత్తమ యని పేరుపడిన స్త్రీయును బెనిమిటి ననుసరించియుండదేని పాపిష్ఠురాలేయగును. ౨౫

బ్రాహ్మణులు మొదలగు పెద్దల కెప్పుడును నమస్కరింపక దేవతలం బూజింపకుండు స్త్రీయును భర్తకు భక్తితో శుశ్రూషసేయుచుండు నేని యుత్త మంబగుస్వర్గంబు నొందును. ౨౬

ఆఁడుది యొప్పటికిని బెనిమిటికి మనస్సంతోషంబు గలిగించునదియుం మేలుగలిగించునదియుఁ నగు కార్యంబులం జేయుచు సేవచేయుచునే యుండ వలయును. ౨౭

ఈధర్మము లోకంబునందలిశిష్టాచారమువలనం దెలియవచ్చుచున్నది. అట్లు వేదమునను జెప్పఁబడియున్నది. తదనుకూలముగనే స్మృతులయందు నుం జెప్పఁబడియున్నది.

తల్లీ! నీవు నేను వచ్చువఱకు నాఁకేమార్థమై హోమములచేతను బుష్పాదులచేతను దేవతలం బూజింపుచుండుము. మఱియు బ్రాహ్మణోత్తము లను వివిధదానములచేతం దనుపుచుండుము. ౨౮

నీవిట్లు నేను సుఖంబుగ మఱల నయోధ్యకు వచ్చుటంగోరుచు నియ మం బవలంబించి మధుమాంసాదులవిడిచి శుద్ధంబగు సాత్త్వికాహారంబు గొనుచుఁ బెనిమిటికి శుశ్రూష నేయుచు నీపరుసాలుగు వర్షంబులును గడుపుము. ౨౯

నేను వనంబునుండి మఱల వచ్చినపిమ్మట ధార్మికోత్తముండగు దశర థుండు బ్రతికియున్నపక్షమున నీవు నీకోర్కులనన్నింటినిఁ బొందఁగలవు. అని రాముండు కౌసల్యతోఁ జెప్పెను. ౩౦

కౌసల్యాదేవి రాముఁడు చెప్పినది విని తనప్రియపుత్రుఁడగు రాముఁ డు వనంబునకుఁ బోవుచున్నాఁడే యని పుత్రదుఃఖంబునం బరితపించుచుఁ గండ్లనిండ నీళ్లుగార్చుచు రామునిం జూచి యిట్లని చెప్పెను. ౩౧

గమనే సుకృతాం బుద్ధిం న తే శక్నోమి పుత్రక!. 31
వినివర్తయితుం వీర నూనం కాలో దురత్యయః,

గచ్ఛ పుత్ర! త్వ మేకాగ్రో భద్రం తేఽస్తు సదా విభో!. 32
పున స్త్వయి నివృత్తే తు భవిష్యామి గతవ్యథా,

ప్రత్యాగతే మహాభాగే కృతార్థే చరితవ్రతే. 33
పితు రానృణ్యతాం ప్రాప్తే త్వయి లప్స్యే పరం సుఖమ్,

కృతా న్తస్య గతిర్ వుత్ర! దుర్విభావ్యా సదా భువి.
య స్త్వాం సంచోదయతి మే వచ అచ్ఛిద్య రాఘవ!,

గచ్ఛేదానీం మహాబాహో! క్షేమేణ పున రాగతః. 34
నన్దయిష్యసి మాం పుత్ర! నామ్నా వాక్యేన చారుణా,

అ వీదానీం స కాల స్సాధ్య ద్వనా త్పుత్రాగతం పునః. 35
య త్తా ఏం పుత్రక! పశ్యేయం జటావల్కలధారిణమ్,

తథా హి రామం వనవాసనిశ్చితం
సమీక్ష్య దేవీ పరమేణ చేతసా. 36
ఉవాచ రామం శుభలక్షణం వచో
బభూవ చ స్వస్త్యయనాభికాంక్షిణీ.

ఇతి శ్రీమదయోధ్యాకాణ్డే చతుర్వింశ స్సర్గః. ౨౪.

కొడుకా! నీవు పరాక్రమశాలివి కావున నీకెందును భయములేదు వనంబునకుఁ బోవలయునని నీవు గట్టిగాఁ బట్టియున్నావు. దానిం ద్రిప్పుటకు నాచేతం గాలేదు. కావునఁ గాలము నతిక్రమింప నలవిగాదని చెప్పుదురు. 32

కొడుకా! నీవు చాపలంబునొందక వనంబునకుఁ బొమ్ము. నీకెందును మంగళమే యగునుగాక. 33

నీవు మఱల వనంబునుండి రాఁగానే నాసుఖం బంతయుఁ బోయి నాకు సుఖంబు గలుగును.

మహాభాగుండవగు నీవు పితృవచనపరిపాలనవ్రతం బాచరించి కృతార్థుఁడవై తండ్రిఋణంబు దీర్చుకొనివనంబునుండి మఱల వచ్చినపిదప నేను బరమసౌఖ్యంబు నొందఁగలను. 34

రామచంద్రా! నే నెంత చెప్పినను వినకుండి వనంబునకుఁ బోఁగోరినట్లు నిన్నుఁ బ్రేరేపించుచున్నదే, ఈదైవబలము ఇంతయని యెన్నుట కలవిగాదు. 35

రామచంద్రా! నీవు మహాబాహుండవు కావున, నీ కన్నిటను జయంబె గలుగును. నీవు మఱల క్షేమంబున నిచ్చటికి వచ్చి మనోహరంబగు సామవచనంబున నన్నూఱడింపఁగలవు. 36

వీకాలమునందు నాకు జడలును నారచీరలును దాల్చి వనంబునుండి మఱలివచ్చిననిన్నుఁ జూడఁగలుగునో, ఆట్టి చతుర్దశసంవత్సరానంతరకాలము ఇప్పుడె వచ్చినచో నాకు సంతోషముగా నుండును. 37

కౌసల్యాదేవి, రాముఁడట్లు పితృవచనప్రకారమున వనవాసంబుసేయ నిశ్చయించియున్నాఁడని యెఱింగి మంగళలక్షణంబులతోఁగూడిన యారామునుఁజూచి ఆదరంబుతో నుదాహరింపఁబడినవిధంబునం జెప్పి రాముని కుమంగళాశీర్వచనంబు లొసంగఁగోరెను. 38

ఇది యిరువదినాలవసర్గము.

పంచవింశస్సర్గః.

సాఽఽచమ్య తత మాయాస ముపస్పృశ్య జలం శుచిః,
చకార మాతా రామస్య మఙ్గళాని మనస్వినీ. ౧

నశక్యసే వారయితుం గచ్ఛేదానీం రఘూత్తమ!,
శీఘ్రం చ వినివర్తస్వ వర్తస్వ చ సతాం క్రమే. ౨

యం పాలయసి ధర్మం త్వం ధృత్వా చ నియమేన చ,
స వై రాఘవశార్దూల! ధర్మస్తా మభిరక్షతు. ౩

యేభ్యశ్చ ప్రణమసే వుత్ర! వైశ్వే పాయతనేషు చ,
తే చ త్వా మభిరక్షన్తు వనే సహా మహర్షిభిః. ౪

యాని దత్తాని తేఽస్త్రాణి విశ్వామిత్రేణ ధీమతా,
తాని త్వా మభిరక్షన్తు గురు స్సముదితం సదా. ౫

పితృశుశ్రూషయా వుత్ర మాతృశుశ్రూషయా తథా,
సత్యేన చ మహాబాహో! చిరంజీ వాభిరక్షితః. ౬

సమిత్కుశపవిత్రాణి వేద్యా శ్చాయతనాని చ,
స్థణ్డిలాని చ చిత్రాణి శైలా వృక్షాశ్చ తుషా ప్రదాః. ౭
పతఙ్గాః పన్నగా సింహా స్త్వాం రక్షన్తు నరోత్తమ!,

ఇరువదియైదవసర్గము.

మంచిమనసుగల యాకాసల్యాదేవి యాదుఃఖంబును విడిచి రోదనంబు గావించుటవలనఁ గలిగిన మైలం బోఁగొట్టుకొనుటకై యాచమనంబు చేసి రామునకు మంగళాశీర్వచనంబులు గావించెను. ౧

రాముఁడా! నే నెంతచెప్పినను వినక వనంబునకుఁ బోవ నిశ్చయించియున్నావు. నీయిష్టప్రకార మిప్పుడు వనంబునకుఁ బొమ్ము. అయితే అట్టే యచ్చట నుండక పదునాలుగు సంవత్సరము లయినవెంటనె మఱలిరమ్ము. సత్పురుషులయాచారమును వదలకుము. ౨

రాముఁడా! నీవు సంతోషముగలవాఁడవై నియమనంబున నేధర్మంబును గొంచెమయినను దప్పకుండ ననుష్ఠించుచున్నాఁడవో, ఆధర్మమె నిన్ను సమస్తకాలంబులందును రక్షించుచుండుఁగాక. ౩

రాముకా! నీవు ప్రతిదినమును జతుష్పథంబులయందును, దేవస్థానంబులందును ఏదేవతలకు నమస్కారము సేయుచుందువో, ఆదేవతలు అడవియందు మహర్షులతోఁగూడ నున్న నిన్ను నిన్ను అన్నివిషయములం గాపాడుదురుగాక. ౪

బుద్ధిమంతుఁడగు విశ్వామిత్రుఁడు నీకొసంగినదివ్యాస్త్రంబులన్నియు సద్గుణసంపన్నుండవగునిన్ను ఎల్లప్పుడును సమస్తస్థలంబులందును రక్షించుచుండుఁగాక. ౫

మహాబాహుఁడవగు రాముఁడా! నీవు ధర్మంబుదప్పక చేయుచుండిన పితృసేవయు మాతృసేవయు నీసత్యప్రతంబును నిన్ను అన్నిసంకటంబులనుండి రక్షించుచుండుఁగాక ౬

పురుషశ్రేష్ఠుఁడవగు రాముఁడా! అరణ్యంబునందలి యాశ్రమంబులనుండు సమిత్తులును దర్భలును పవిత్రములును నగ్నివేదికలు దేవస్థానంబులును దేవపూజసేయుటకై యేర్పఱచిన నానావిధస్థలంబులును బర్వతంబులును బెద్దమ్రాఁకులును జిన్నచెట్లును మడుగులును బక్షులును సర్పంబులును సింహంబులును నిన్నుఁ గాపాడుచుండుఁగాక. ౭

స్వస్తి సాధ్యాశ్చ విశ్వే చ మరుతశ్చ మహర్షయః. ౬

స్వస్తి ధాతా విధాతా చ స్వస్తి పూషా భగోఽర్యమా,

లోకపాలాశ్చ తే సర్వే నాసత్యప్రముఖాస్తథా. ౯

ఋతవశ్చైవ షట్చాశ్చ మాసా స్సంవత్సరాః క్షపాః,
దినాని చ ముహూర్తాశ్చ స్వస్తి కుర్వన్తు తే సదా. ౧౦

స్మృతిర్ధృతిశ్చ ధర్మశ్చ పాన్తు త్వాం పుత్ర! సర్వతః,

సన్దిశ్చ భగవాన్దేవ స్సోమశ్చ స బృహస్పతిః. ౧౧
సప్తర్షయో నారదశ్చ తే త్వాం రక్షన్తు సర్వతః,

యాశ్చాపి సర్వతస్సిద్ధా దిశశ్చ సదిగీశ్వరాః. ౧౨
స్తుతా మయా వనే తస్మిన్పాన్తు త్వాం పుత్ర! నిత్యశః,

శైలా స్సర్వే సముద్రాశ్చ రాజా వరుణ ఏవ చ. ౧౩
ద్యౌర న్తరిక్షం పృథివీ నద్య స్సర్వాస్తథైవ చ,
నక్షత్రాణి చ సర్వాణి గ్రహాశ్చ సహదేవతాః. ౧౪
అహోరాత్రే తథా సన్ధ్యే పాన్తు త్వాం వన మాశ్రితమ్,

ఋతవ శ్చైవ షట్పూర్ణా మాసా స్సంవత్సరా స్తథా. ౧౫

సాధ్యులును విశ్వదేవులును వాయువులును మహర్షులును నీకు మంగళం బొసంగుచుందురుగాక. ౬

సమస్తప్రపంచముల కాధారభూతుఁడైన విరాట్పురుషుఁడును బ్రహ్మదేవుఁడును నీకు మంగళం బొసంగుదురుగాక. మఱియు ద్వాదశాదిత్యులలోఁజేరిన పూషయును భగుఁడును అర్యముఁడును నీకు మంగళంబు నిచ్చుచుందురుగాక.

ఆట్లు దేవేంద్రుఁడు మొదలుగాఁగల దిక్పాలురు ఎనమండ్రును నీకు మంగళం బొసంగుచుందురుగాక. ౯

వసంతాదిఋతువులును శుక్లపక్షకృష్ణపక్షంబులును జైత్రాదిమాసంబులును బ్రభవాదిసంవత్సరంబులును రాత్రులును దినములును ముహూర్తంబులును నీ కెల్లప్పుడును మంగళం బొసంగుచుండుఁగాక. ౧౦

కొడుకా! ధ్యానంబును యోగంబును ధర్మంబును వీకస్టమును రాకుండ నిన్ను రక్షించుచుండుఁగాక.

భగవంతుఁడగు కుమారస్వామియును జంద్రుఁడును బృహస్పతియును సప్తర్షులును నారదుఁడును నీ కేమియుఁ గష్టము లేకుండునట్లు నిన్ను రక్షించుచుందురుగాక. ౧౧

కొడుకా! ప్రసిద్ధమయిన దిక్కులును దిక్పాలురును నేను జేయు స్తోత్రంబులచేఁ బ్రసన్నులయి యడవియందు ని న్నెల్లప్పుడును గాపాడుచుందురుగాక. ౧౨

కులపర్వతంబులును సమస్తసముద్రంబులును స్వర్గంబును ఆకాశంబును భూమియును నదులును నక్షత్రంబు లన్నియు నంగారకాదిగ్రహంబులును దదభిమానిదేవతలును అహోరాత్రంబులును సంధ్యలును అడవిలోనున్ననిన్ను రక్షింపుచుండుఁగాక; మఱియును గుబేరుండును వరుణుండును నిన్ను రక్షింపుచుందురుగాక. ౧౩,౧౪

పవిత్రంబులగు ఋతువు లాఱును మాసంబులును సంవత్సరంబులును

కలా శ్చ కాష్ఠా శ్చ తథా తవ శర్మ దిశన్తు తే,
మహావనే విచరతో మునివేషస్య ధీమతః. ౧౬
త వాదిత్యా శ్చ దైత్యా శ్చ భవన్తు సుఖదా స్తదా,

రాక్షసానాం పిశాచానాం రౌద్రాణాం క్రూరకర్మణామ్. ౧౭
క్రవ్యాదానాం చ సర్వేషాం మాభూ త్తుత్రక! తే భయమ్,

ప్లవగా వృశ్చికా దంశామశకా శ్చైవ కాననే. ౧౮
సరీసృపా శ్చ కీటా శ్చ మా భూవ న్గహనే తవ,

మహాద్విపా శ్చ సింహా శ్చ వ్యాఘ్రా ఋక్షా శ్చ దంష్ట్రిణః.
మహిషా శ్చ ఋష్టిణో రౌద్రా న తే ద్రుహ్యన్తు పుత్రక!,

నృమాంసభోజనా రౌద్రా యేచా న్యే స త్త్వజాతయః. ౨౦
మా చ త్వాంహింసిషుః పుత్ర! మయా సమ్భావితా స్నేహ,

ఆగమా స్తే శివా స్సన్తు సిద్ధ్యన్తు చ పరాక్రమాః. ౨౧
సర్వసమ్పత్తయే రామ! స్వస్తిమా న్గచ్ఛ పుత్రక!,

స్వస్తి తే ఽస్త్వన్తరిక్షేభ్యః పార్థివేభ్యః పునశ్చ పునః. ౨౨
సర్వేభ్య శ్చైవ దేవేభ్యో యే చ వై పరిసర్పిణః,

గురు సోమ శ్చ సూర్య శ్చ ధనదో ఽథ యమ స్తథా. ౨౩

గలలును గాప్తులును నీ కరణ్యంబున సౌఖ్యంబిచ్చుచుండుఁగాక. ౧౫

ధర్మబుద్ధిగలవాఁడవై పితృవచనంబున మునివేషంబు ధరించి కాఁ డవిం దిరుగుచున్ననీకు దేవతలు మనురులు నెల్లప్పుడును సౌఖ్యం బొసంగు చుందురుగాక. ౧౬

కొడుకా! మిక్కిలియుఁ గోపమును క్రూరములయిన కార్యములుగల రాక్షసులవలనను, పిశాచములవలనను, సమస్తములయినక్రూరమృగములవలనను నీకు భయము గలుగకుండుఁగాక. ౧౭

చోరరానియరణ్యంబునఁ గోఁతులును దేళ్లు నడవియొఁగలును చోమ లును బాములు నింక నితరములయిన పురుగులును నిన్ను బాధింపకుండెడుఁ గాక. ౧౮

కొడుకా! పెద్దయేనుంగులు సింహంబులుఁ బెద్దపులులు నెలుఁగు బంటులు మొదలగు కోఁలుగలమృగంబులును భయంకరములయిన యెనుఁబో తులు మొదలగు కొమ్ములుగలమృగంబులును ఆడవియందు నిన్ను బాధింప కుండుఁ గాక. ౧౯

మఱియు మనుష్యమాంసంబు దినుచు భయంకరంబులై యుండు నితర మాయిన క్రూరజంతువులను నే నిచ్చటం జేయుపూజచే సంతోషంబునొంది ని న్నడవియం దెంతమాత్రము బాధింపకుండెడుఁగాక. ౨౦

రామఁడా! నీవు పోవుమార్గంబులు నీకు సుఖంబునిచ్చుచుండుఁగాక. అన్ని స్థలములయందును నీపరాక్రమంబున కెదురులేకపోవుఁగాక. నీవెందును మంగళంబునె పొందుచు సమస్తధర్మంబులుం బడయుటకై వనంబునకుం బొమ్ము. ౨౧

అంతరిక్షంబున నుండు దేవతలును భూమియందుండు దేవతలు నితర దేవతలందఱును నీకు మంగళం బొసంగుదురుగాక. నీకు శత్రువులయిన వార లుగూడ నీకు మంగళంబునే సేయుచుందురుగాక. ౨౨

రామఁడా! బృహస్పతియుఁ జంద్రుఁడును సూర్యుఁడును గుబేరుఁడును

పాన్తు త్వా మర్చితా రామ! దణ్డకారణ్య మాశ్రితమ్,

అగ్ని ర్వాయు స్తథా ధూమో మన్త్రాశ్చర్షి ముఖాచ్చ్యుతాః.
ఉపస్పర్శనకాలే తు పాన్తు త్వాం రఘునన్దన!,

సర్వలోకప్రభు ర్బ్రహ్మా భూతభర్తా తథర్షయః. ౨౫
యే చ శేషా స్సురా స్తే త్వాం రక్షన్తు వనవాసినమ్,

ఇతి మాల్యై స్సురగణా న్గన్ధై శ్చాపి యశస్వినీ. ౨౬
స్తుతిభి శ్చానురూపాభి రానర్చాఽయతలోచనా,

జ్వలనం సముపాదాయ బ్రాహ్మణేన మహాత్మనా. ౨౭
హావయామాస విధినా రామమఙ్గలకారణాత్,

ఘృతం శ్వేతాని మాల్యాని సమిధ శ్శ్వేతసర్షపాన్. ౨౮
ఉపసమ్పాదయామాస కౌసల్యా పరమాఙ్గనా,
ఉపాధ్యాయ స్స విధినా హుత్వా శాన్తి మనామయమ్. ౨౯
హుతహావ్యావశేషేణ బాహ్యం బలి మకల్పయత్,

మధుదధ్యక్షతఘృతై ర్స్వస్తి వాచ్య ద్విజాం స్తతః. ౩౦
వాచయామాస రామస్య వనే స్వస్త్యయనక్రియాః,

తత స్తస్మై ద్విజేన్ద్రాయ రామమాతా యశస్వినీ. ౩౧
దక్షిణాం ప్రదదా కామ్యాం రాఘవం చేద మబ్రవీత్,

యముఁడును నేనుజేయుపూజకుఁ దృప్తిఁగొంది దండకారణ్యంబున నివసింపు చున్ననిన్నుఁ గాపాడుదురుగాక. ౨౩

రామఁడా! నీవు నదులలో స్నానముసేయునప్పుడును, అగ్నిదేవుఁడును వాయుదేవుఁడును ఆట్లు అగ్నిహోత్రభూమంబును విశ్వామిత్రమహర్షి నీకుపదేశించినమంత్రంబులును నిన్నుఁ గాపాడుచుండెడుఁగాక. ౨౪

సమస్తలోకంబులకును నాయకుఁడగు బ్రహ్మదేవుఁడును సమస్తప్రాణులను బోషించునట్టి నారాయణుఁడును ఋషులును దక్కినదేవతలును వనవాసంబుసేయునిన్నుఁ గాపాడుచుందురుగాక. ఆనికౌసల్య రామునకు మంగళాశీర్వచనంబులు చేసెను. ౨౫

అధికమయిన కీర్తిగలదియుఁ బెద్దకండ్లు గలదియునగు కౌసల్యయిట్లు రామునకు మంగళాశీర్వచనంబు లొసంగి పుష్పమాలికలచేతను నానావిధస్తోత్రంబులచేతను దేవతలం బూజించెను. ౨౬

కౌసల్య యంత రామునకు మంగళము గల్గుటకై యగ్నిహోత్రంబు గొనితెచ్చి మహాత్ముఁడగుబ్రాహ్మణునిచే యథాశాస్త్రముగా హోమము చేయించెను. ౨౭

స్త్రీలలో నుత్తమయయినకౌసల్యాదేవి హోమమునకై నేయి తెల్లని పుష్పమాలికలు సమిధలు తెల్లయావాలు వీనిఁ బంపించెను. ౨౮

ఆబుత్విజుఁడు సమస్తోపద్రవములు శమించుటకైయును ఆరోగ్యము గలుగుటకైయును యథావిధిగ హోమముచేసి హోమముసేయఁగా మిగిలినహవిస్సుచే బాహ్యబలిం గావించెను. ౨౯

ఋత్విజుండగు నాబ్రాహ్మణుండు, తేనెయుఁ బెరుఁగు నక్షతలును నేయియు దక్షిణలొసంగి బ్రాహ్మణులచేఁ బుణ్యాహంబు చదివించి మతియు వనంబున రామునకు మంగళంబు గలిగించు మంత్రంబులఁ జదివించెను. ౩౦

అంత గొప్పకీర్తిగలరామునితల్లి యగుకౌసల్య యాబ్రాహ్మణోత్తముండగు బుత్విజునకు గొప్పదక్షిణనొసంగి రామునిం జూచి యిట్లని చెప్పెను.

యన్మఙ్గళం సహస్రాక్షే సర్వదేవనమస్కృతే. 31
వృత్రనాశే సమభవత్తత్తే భవతు మఙ్గళమ్,

యన్మఙ్గళం సుపర్ణస్య వినతాఽకల్పయత్పురా. 33
అమృతం ప్రార్థయానస్య తత్తే భవతు మఙ్గళమ్,
అమృతోత్పవనే దైత్యాన్హత్వతో వజ్రధరస్య యత్. 32
అదితిర్మఙ్గళం ప్రాదాత్తత్తే భవతు మఙ్గళమ్,

త్రీన్విక్రమాన్విక్రమతో విష్ణోరమితతేజసః. 3౪
యదాసీన్మఙ్గళం రామ! తత్తే భవతు మఙ్గళమ్,

ఋతవస్సాగరా ద్వీపా వేదా లోకా దిశశ్చ తే. 3౬
మఙ్గళాని మహాబాహో! దిశన్తు శుభమఙ్గళాః,

ఇతి పుత్రస్య శేషాంశ్చ కృత్వా శిరసి భామినీ. 3౭
గన్ధాంశ్చాపి సమాలభ్య రామ మాయతలోచనా,
ఓషధిం చాపి సిద్ధార్థాం విశల్యకరణీం శుభామ్. 3౮
చకార రక్షాం కౌసల్యా మన్త్రవిభిజజాప చ,

ఉవాచాతిప్రహృష్టేవ సా దుఃఖవశేనర్షినీ. 3౯
వాష్పత్రేణ నభావేన వాచా సంసజ్జమానయా,

సమస్తదేవతలచేతను నమస్కరింపఁబడుచుండు దేవేంద్రునకు శత్రువయినపుత్రుండు చచ్చుటంజేసి యేమంగళంబు గలిగెనో, ఆమంగళంబు నీకుఁ గలుగుఁగాక. 30

మునుపు వినత తనకొడుకు గరుత్మంతుఁ డమృతంబు దేరంబోవునప్పుడు తనకిఁ ఏ మంగళంబు గావించెనో, ఆమంగళంబు నీకుఁ గలుగుఁగాక. 33

ఆదితిదేవి యసురులం జంపునట్టి తనకొడుకు దేవేంద్రునకుసముద్రమథనకాలమునందు ఏమంగళం బొసంగెనో, ఆమంగళంబు నీ కిప్పుడు గలుగుఁగాక. 3౪

రాముఁడా! త్రివిక్రమావతారంబున బలిచక్రవర్తియొసంగిన మూఁడడుగులనేలం గొలుచుకొనునప్పుడు కొలందిలేని ప్రభావముగల విష్ణుదేవునకేమంగళం బుండినదో, ఆమంగళంబు నీ కిప్పుడు గలుగుఁగాక. 3౫

పెద్దచేతులుగల రాముఁడా! స్వభావంబునఁ మంగళస్వరూపంబుగా నున్నదానికిని మంగళంబు నొసంగఁజాలిన ఏసంతర్తమొదలయిన ఋక్కులును సముద్రంబులును ద్వీపంబులును వేదములును స్వర్గాదిలోకంబులును దిక్కులును నీకు మంగళంబుల నొసంగుచుండుఁగాక. అనికౌసల్య రామునితోఁ జెప్పినది. 3౬

పెద్దకండ్లుగల కౌసల్యాదేవి యిట్లాశీర్వదించి రామునిశిరంబున నక్షతల నుంచి రామునిదేహమునకు సుగంధంబు నలఁది యిదిఏఱుకుఁ బెక్కుమాయలు పరీక్షింపఁబడి వీర్యవంతమని నిశ్చయింపఁబడిన దేహములోపల నిలుకుకొనినబాణమును వెలికిఁదీయునట్టి విశల్యకరణి యను మూలికను రక్షాకార్థమయి రామునిచేతిలో రక్షగాఁ గట్టి దాని మంత్రంబుఁ నభిమంత్రించెను. 3౭, 3౮

ఆకౌసల్య దుఃఖసముద్రములో మునిఁగియున్నను మనసునఁగాకున్నను బ్రయాణకాలంబున నమంగళంబు సేయరాదు కావున నోటమాత్రము మహాసంతోషంబు నొందినట్లు చూపట్టుచుఁ దొట్రుపాటుతో నిట్లని చెప్పెను. 3౯

అనమ్య మూర్ధ్ని చాఘ్రాయ పరిష్వజ్య యశస్వినీ. ౪౦
అవద త్పుత్ర! సిద్ధార్థో గచ్ఛ రామ! యథాసుఖమ్,

అరోగం సర్వసిద్ధార్థ మయోధ్యాం పున రాగతమ్. ౪౧
పశ్యామి త్వాం సుఖం వత్స ! సుస్థితం రాజవర్త్మని,

ప్రణష్టదుఃఖసఞ్జల్పా హర్షవిద్యోతి తాననా. ౪౨
ద్రక్ష్యామి త్వాం వనా త్పీ స్తం పూర్ణ చన్ద్రమి వోదితమ్,

భద్రాసనగతం రామ! వనవాసా దిహాగతమ్. ౪౩
ద్రక్ష్యామి చ పున స్త్వాంతు తీర్ణవ న్తం పితు ర్వచఃు,

మజ్జన్తే రుపసంపన్నో వనవాసా ది హాగతః. ౪౪
వధ్వా మమ చ నిత్యం త్వం కామా న్సంవర్ధ యాహి భో,

మయార్చితా దేవగణా శ్శివాదయో
మహర్షయో భూతమహోసురోరగాః. ౪౫
అభిప్రయాతస్య వనం చిరాయ తే
హితాని కాంక్షన్తు దివ శ్చ రాఘవ!,

ఇతీవ సాఽశ్రుప్రతిపూర్ణలోచనా
సమాప్య చ స్వ స్త్యయనం యథావిధి. ౪౬
ప్రదక్షిణం చైవ చకార రాఘవం
పునశ్చ పున శ్చాపి నిషీద్య సస్వజే,

తథా తు దేవ్యా చ కృతప్రదక్షిణో
నిషీద్య మాతు శ్చరణౌ పునశ్చపునః. ౪౭

ఆధికమయిన కీర్తిగలకౌసల్యాదేవి రాముని వించి శిరంబున మూర్కొని గవుఁగిలించికొని యిట్లని చెప్పెను. కొడుకా! నీవు కృతకృత్యుఁడవై సుఖంబుగా నడవికిఁ బొమ్ము. ౪౦

బిడ్డఁడవగు రాముఁడా! నీ కేమియు రోగంబు గొందక సమస్తప్రయోజనంబులం బొంది క్షేమంబున మఱల నయోధ్యకు వచ్చి రాజమార్గంబయిన రాజ్యాధిపతిత్వంబు నవలంబించియుండఁగాఁ జూడఁగలను ౪౧

నేను నాదుఃఖంబును జింతయును నశింపఁగా సంతోషంబునఁ బ్రకాశించుముఖంబుతోఁ గూడి దానవై పూర్ణచంద్రుఁడుదయించినట్లు ఆడవినుండి మఱలివచ్చిన నిన్నుఁ జూడఁగలను. ౪౨

రాముఁడా! తండ్రియాజ్ఞను నెఱవేర్చి యడవిని విడిచి యిచ్చటికి వచ్చి సింహాసనంబు నధిష్ఠించియున్న నిన్ను నేను సుఖంబు జూడఁగలను. ౪౩

ఆడవినుండి యిచ్చటికివచ్చి సమస్తమంగళద్రవ్యంబులనుం గూడి నాకును నాకోడలు సీతకును ఎల్లకోర్కులను నెఱవేర్చుచుండుము. ఇప్పుడు నీయిష్టప్రకారము వనంబునకుఁ బొమ్ము. ౪౪

రాముఁడా! దిక్కులను సర్పంబులును అసురులును భూతంబులును మహర్షులును శివుఁడు మున్నగుదేవతెలును నే నిష్పుడు చేసినపూజకుఁ దృప్తి నొంది వనంబునకుఁ బోవుచున్ననీకు బహుకాలము మేలు నేయుచుందురుగాక. అని కౌసల్య రామునితోఁ జెప్పెను. ౪౫

ఆకౌసల్య యిట్లు కండ్లునిండఁ గన్నీరు వొడమఁగా రామునకు యథాశాస్త్రముగ మంగళాశీర్వచనం బొనరించి రక్షోర్థమయి రామునిచుట్టునుఁ దిరిగి యతనిఁ బలుమఱుఁ గవుఁగిలించుకొనెను. ౪౬

అట్లు కౌసల్యాదేవి రక్షోర్థమై ప్రదక్షిణంబు చేసినపిదప నధికమయినకీర్తిగల యారాముఁడు తల్లికౌసల్యపాదంబులకుఁ బలుమాఱు మ్రొక్కి

జగామ సీతానిలయం మహోయశా
స్స రాఘవ ప్రజ్వలిత స్స్వయా శ్రియా.
ఇతి శ్రీమదయోధ్యాకాణ్డే పఞ్చవింశ స్సర్గః. ౨౫.

షడ్వింశ స్సర్గః.

అభివాద్య తు కౌసల్యాం రామ స్సమ్ప్రస్థితో వనమ్,
కృతస్వస్త్యయనో మాత్రా ధర్మిష్ఠే వర్త్మని స్థితః. ౧
విరాజయ న్రాజసుతో రాజమార్గం నరైర్వృతమ్,
హృదయా న్యాకులయ న్నేవ జనస్య గుణవత్తయా. ౨

వైదేహీ చాపి తత్సర్వం నిశమ్యా తపస్వినీ,

తదేవ హృది తస్యా శ్చ యౌవరాజ్యాభిషేచనమ్. 3

దేవకార్యం స్వయం కృత్వా కృతజ్ఞా హృష్టచేతనా,
అభిజ్ఞా రాజధర్మాణాం రాజపుత్రం ప్రతీక్షతే. ౪

ప్రవివేశాథ రామస్తు స్వం వేశ్మ సువిభూషితమ్,
ప్రహృష్టజనసమ్పూర్ణం హ్రియా కిఞ్చి దవాఙ్ముఖః. ౫

అథ సీతా సముత్పత్య వేపమానా చ తం పతిమ్,
అపశ్యత్శోకసంతప్తం చిన్తావ్యాకులితేన్ద్రియమ్. ౬

తాం దృష్ట్వా స హి ధర్మాత్మా నశాకమనోగతమ్,

యది మహాదుఃఖకాలంబయినను గాంతిమంతుఁడు కావున నిజకాంతిచేఁ దేజరిల్లుచు సీతాదేవియింటికిఁ బోయెను ౪౭

ఇది యిరువదియైదవసర్గము.

ఇరువదియాఱవసర్గము.

రాచకొమరుండగురాముఁడు తల్లిచే మంగళాశీర్వచనంబునొంది కాపల్యకు నమస్కరించి ధార్మికంబగుమార్గంబు నవలంబించి వనంబునకుం బోవ సమకట్టి నిజకాంతిం దేజరిల్లుచు మనుష్యులతో నిండియుండు రాజమార్గంబుఁ జొరఁగా గుణవంతుఁడు గావున నారాము నచ్చటిజనులు చూడఁగానే వారలమనంబులు రామునందలిప్రీతివిశేషంబున మిక్కిలియుఁ జలనంబు నొందినవి. ౧, ౨

ఆభిషేకార్థమయి నియమంబున వ్రతం బవలంబించియున్న సీతాదేవికి రామునివనవాసంబు గుఱించినవృత్తాంతం బేమియుఁ దెలియదు.

సీతాదేవి మనంబున రామునకు యౌవరాజ్యంబున బట్టాభిషేకంబు సేయఁబడువనియెయొ తలంచుచుండినది. ౩

సీతాదేవి తానె దేవతాపూజఁజేసి రాజునకుఁ బట్టాభిషేకమయిన పిమ్మటఁ బట్టమహిషి చేయవలసిన కార్యముల నెఱింగినదియుఁ రాజులనడవడికల నెఱింగినదియుఁ గావున రాచకొమరుఁడగురాము నెదురుచూచుచుండెను. ౪

అంత రాముఁడు "ఈదుఃఖవృత్తాంతము నెట్లు సీతకుం జెప్పుదు" నని లజ్జచేఁ దల వంచుకొని చక్కఁగా నలంకరింపఁబడి మహాసంతోషంబు నొందియుండుజనులతో నొప్పుచుండు తనగృహంబుఁ బ్రవేశించెను. ౫

అంత సీతాదేవి తటాలున లేచి భయంబున వడంకుచు మహాదుఃఖంబు నొంది కలతనొందిన యింద్రియంబులతో నున్న పెనిమిటిని రాముని జూచెను. ౬

భర్తృతుండగు నారాముఁడు సీతం జూడఁగానే మనంబులో నున్నదుఃఖ

తం శోకం రాఘవ స్నేహం తతో వివృతతాం గతః. ౬

వివర్ణవదనం దృష్ట్వా తం ప్రస్విన్న మమర్షణమ్,
ఆహ దుఃఖాభిసన్తప్తా కిమిదానీ మిదం ప్రభో!. ౭

అద్య భార్యాస్మ తే శ్రీమా నుక్తపూర్వోఽను రాఘవ,
ప్రోచ్యతే బ్రాహ్మణైః ప్రాజ్ఞైః కేన త్వ మసి దుర్మనాః. ౯

న తే శతకలాకేన జలఫేననిభేన చ,
ఆవృతం వదనం వల్గు ఛత్రేణాపి విరాజతే. ౧౦

వ్యజనాభ్యాం చ ముఖ్యాభ్యాం శతపత్రనిభేక్షణమ్,
చన్ద్రహంసప్రకాశాభ్యాం వీజ్యతే న తవాననమ్. ౧౧

వాగ్మినో వన్దిన శ్చాపి ప్రహృష్టా స్త్వాం నరర్షభ!,
స్తువన్తో నాత్ర దృశ్యన్తే మఙ్గళే సూనితమాగధాః. ౧౨

న తే క్షౌద్రం చ దధి చ బ్రాహ్మణా వేదపారగాః,
మూర్ధ్ని మూర్ధావసిక్తస్య దదతి స్మ విధానతః. ౧౩

న త్వాం ప్రకృతయ స్సర్వా శ్రేణీ ముఖ్యా శ్చ భూషితాః,
అనువ్రజితు మిచ్ఛన్తి పౌరజానపదా స్తథా. ౧౪

ఖంబు నెంతమాత్రము నడంచుకొనలేకపోయెను గావున నతనిదుఃఖము బయలు పడెను. ౭

దేహం బంతయుఁ జెమటపట్టఁగాఁ జెల్లఁబోత్రినముఖంబుతోఁగూడి దుఃఖంబు దాళఁజాలకున్న యారామునిఁ జూచి సీతాదేవి మిగుల దుఃఖంబునొంది యిట్లని చెప్పెను. "నాథుఁడా! నీ విప్పుడేల యిట్లు దుఃఖించుచున్నావు?" ౮

రాముఁడా! పండితులగు బ్రాహ్మణులు, బృహస్పతిదేవతాకంబును సంపద నిచ్చునదియు నిష్పుడు నీపట్టాభిషేకమునకుఁ దగిననక్షత్రముగా నిర్ణయింపఁబడినదియు నగుపుష్యనక్షత్రము ఇప్పుడు వచ్చియున్నదని చెప్పుచున్నారు. నీ వెట్టినుంగళీకమయంబునం దిట్లు దుఃఖించుచున్నావు? ౯

సుందరంబగు నీముఖంబు నూఱు కప్పులు గలిగి నీటినురుఁగుంబోలె ధవళంబై యుండు శ్వేతచ్ఛత్రంబు లేకుండుటంజేసి వానిచేఁ గప్పఁబడుటం గల్గు ప్రకాశంబు నొందకున్నది. ౧౦

తామరపూలవంటికండ్లతో నొప్పుచున్ననీముఖమును జంద్రుఁడును హంసయుంబోలెఁ జెల్లఁగా శ్వేతములయియుండుచామరంబు లెందువలన వీవకున్నవి? ౧౧

పురుషశ్రేష్ఠుఁడవగు రాముఁడా! నాచాలురగు స్తుతిపాఠకులును బూర్వవృత్తాంతంబులం బ్రశంసించు సూతులును వంశావళిం గీర్తించు మాగధులును సంతోషంబున ని న్నిచ్చట మంగళవచనంబులం బ్రస్తుతింపకున్నారేమి? ౧౨

వేదవేదాంతవేత్తలగు బ్రాహ్మణులు, శిరస్నానంబు చేసి పరిశుద్ధుఁడవై యుండునీశిరసునఁ దేనెయుఁ బెరుఁగును యథావిధిగఁ దీర్థోదకముతో నభిషేకింపకున్నారేమి? ౧౩

మంత్రులు మిత్రులు మున్నగువారలును ఆర్యోవీథులజనులలో ముఖ్యులయి యుండువారలును బట్టణవాసిజనులును గ్రామంబులనుండు జనులును జక్కఁగా నలంకరించుకొని నిన్ను వెంబడింపకున్నారేమి? ౧౪

చతుర్భి ర్వేగసమ్పన్నై ర్హయైర్ కాఞ్చనభూషితైః,
ముఖ్యర్ పుష్యరథో యుక్తః కిం న గచ్ఛతి తేఽగ్రతః. ౧౫

న హ్యస్తి చాగ్రత శ్శ్రీమాం స్తవ లక్షణపూజితః,
ప్రయాణే లక్ష్యతే వీర! కృష్ణమేఘుగిరిప్రభః. ౧౬

న చ కాఞ్చనచిత్రం తే పశ్యామి ప్రియదర్శన!,
భద్రాసనం పురస్కృత్య యాన్తం వీరపురస్కృతమ్. ౧౭

అభిషేకో యథా సజ్జ కి మిదానీ మిదం తవ,
అపూర్వో ముఖవర్ణ శ్చ న ప్రహర్ష శ్చ లక్ష్యతే. ౧౮

ఇతీవ విలపన్తీం తాం బ్రోవాచ రఘునన్దనః,

సీతే! తత్రభవాం స్తాతః ప్రవ్రాజయతి మాం వనమ్. ౧౯

కురే మహతి సమ్భ్రాతే! ధర్మజ్ఞే! ధర్మచారిణి!,
శృణు జానకి! యే నేదం క్రమేణాభ్యాగతం మమ. ౨౦

రాజ్ఞా సత్యప్రతిజ్ఞేన పిత్రా దశరథేన చ,
కైకేయ్యై మమ మాత్రే తు పురా దత్తౌ మహావరౌ. ౨౧
తయాఽద్య మమ సజ్జేఽస్మి న్నభిషేకే నృపోద్యతే,
ప్రచోదిత స్స సమయో ధర్మేణ ప్రతినిర్జితః. ౨౨

మంచివేగముగల్గి బంగారముచే నలంకరింపఁబడియుండునాలుగుగుఱ్ఱ
ములుగట్టి యుత్సవార్థమయి సింగారింపఁబడియుండుపుష్యరథంబు నీముం
దట నడవకున్నదేమి? ౧౫

పరాక్రమశాలివగురామఁడా! నల్లనిమేఘంబుపోల్కిఁ బర్వతంబు
మాడ్కిఁ గ్రాలుచు శ్రీమంతంబై శుభలక్షణంబులు గలిగియుండు పట్టపుటే
నుఁగు నీవు వీథిం బోవునప్పుడు నీముందట లేకున్నదేమి? ౧౬

చూపరులకు సంతోషంబుగల్గించునట్టి రామఁడా! నీవు బంగారముచే
నలంకరింపఁబడిన సింహాసనంబును ముందిడుకొని వీరులు వెంట రాఁగా
వీథి నూరేగకున్నావేమి? ౧౭

ఇప్పు డెంతసంతోషముగాఁ బట్టాభిషేకము సన్నద్ధముగానున్నదో,
అంతదుఃఖముగా నిదివఱ కెన్నఁడునులేని యీభంగు నీ మొగమునకుఁ గలిగి
యున్నది. సంతోషము కనుపడలేదు. నీ కిప్పు డింతదుఃఖం బేల వచ్చినది?
అని సీత రామునితోఁ జెప్పెను. ౧౮

ఇట్లు విలపించుచున్న సీతాదేవిం జూచి రాముం డిట్లనియె.

సీతా! పూజ్యుండగునాతండ్రి దశరథమహారాజు న న్నూరువిడిచి
యడవికిఁ బొమ్మని యాజ్ఞాపించు చున్నాఁడు. ౧౯

సీతా! నీవు పూజ్యంబగు వంశంబువం బుట్టినదానవు ధర్మంబు దెలిసి
నదానవు. ధర్మంబునె యాచరించుదానవు. పతివ్రతాధర్మాకుఁడగు జనకునికూఁ
తెవు. కావున ధర్మము నతిక్రమింపవు. నా కీవనవాస మెట్లు సంభ
వించినదో ఆరీతిం జెప్పెదను. వినుము. ౨౦

మనుపు చేసినప్రతిన తప్పనివాఁడుమ నాతండ్రియు నగుదశరథమ
హారాజు నాతల్లి కైకేయికి గొప్పవరంబులు రెండు ఇచ్చినాఁడు. ౨౧

ఇప్పుడు దశరథునియాజ్ఞచొప్పున నాకుఁ బట్టాభిషేకంబు సన్నద్ధ
మయియుండఁగా నాకైకేయి దశరథుని ఆవరంబు లడిగినది. దశరథుండును
ధర్మంబు దప్పనివాఁడు కావున ఆబిడకు లోఁబడినాఁడు. ౨౨

చతుర్దశ హి వర్షాణి వస్తవ్యం దణ్డకే మయా,

పిత్రా మే భరత శ్చాపి యూవరాజ్యే నియోజితః. ౩౩

సోఽహం త్వా మాగతం ద్రష్టుం ప్రస్థితో విజనం వనమ్,

భరతస్య సమీపే తు నాహం కథ్యః కదాచన. ౩౪
బుద్ధియుక్తా హి పురుషా న సహన్తే పర స్పరమ్,

తస్మా న్న తే గుణాఃకథ్యా భరత స్యాగ్రతో మమ. ౩౫

నాపి త్వం తేన భర్తవ్యా విశేషేణ కదాచన,

అనుకూలతయా శక్యం సమీపే త్వస్య వర్తితుమ్. ౩౬

తస్మై దత్తం నృపతినా యూవరాజ్యం సనాతనమ్,

స ప్రసాద్య స్తవయా సీతే! నృపతి శ్చ విశేషతః. ౩౭

అహం చాపి ప్రతిజ్ఞాం తాం గురో స్సమనుపాలయన్,
వన మద్యైవ యాస్యామి స్థిరా భవ మనస్వినీ!. ౩౮

యా తే చ మయి కల్యాణి! వనం మునినిషేవితమ్,
వ్రతోపవాసరతయా భవితవ్యం త్వయాఽనఘే!. ౩౯

ఆరెండు వరంబులలో నొకటికిఁగా నేను దండకారణ్యంబునఁ బదునాలుగుసంవత్సరంబులు వాసంబు సేయువలయును.

ఆరెండవవరంబునకై భరతునిఁ గూడ నప్పుడె నాతండ్రిదశరథమహారాజు యువరాజుగా నుండున ట్లేర్పఱిచినాఁడు. 23

ఆట్లుగావున నే నిప్పుడు విజనంబగువనంబునకుఁ బోవ నిశ్చయించి నిన్ను జూచిపోవుటకై యిచ్చటికి వచ్చినాను.

భరతునిసమీపంబునమాత్రము న న్నెప్పటికిని శ్లాఘింపవలదు. 24

శ్రీమంతులగుపురుషులు తమయెడుట ఇతరపురుషులం బొగడుటను సహింపరు.

అట్లగుటఁజేసి నీవు భరతునియెడుట నాగుణంబులను శ్లాఘించి చెప్పవలగు. 25

ఎప్పటికిని నిన్నుఁ బోషింపవలెనని యంతరాయోచ్చైనయాపేక్షకత భరతునకు లేదు బంధుత్వముచేత సామాన్యముగా నిన్ను వాఁడు పోషింపవలసిన వాఁడేకాని వేఱుకాదు.

నీవీభరతున కనుకూలముగా నున్నట్లయిననే యతనిసమీపంబున నుండఁగలవు. లేనిచో నుండలేవు. 26

దశరథమహారాజు సనాతనంబగు యువరాజుదొరతనమును ఆభరతునకే యిచ్చియున్నాఁడు.

సీతా! నీవు భరతునకును దశరథ మహారాజునకును విశేషించి సంతోషంబు గల్గునట్లు సేయుచుండవలయును. 27

నేను ను దండ్రియగు దశరథమహారాజుచేసిన యాప్రతిజ్ఞం బరిపాలించుటకై యిప్పుడె యడవికిఁ బోయెదను. నీవు మంచిమనస్సుతో నిలుకడగా నుండుము. 28

పాపములేనిదానవు మంగళస్వరూపిణివగుసీతా! నేను మునులు నివసించు దండకారణ్యంబునకుఁ బోయినపిదప నీవు వ్రతంబు నవలంబించి యుపవాసంబులు సలుపుచుండవలయు. 29

కాల్య ముత్థాయ దేవానాం కృత్వా పూజాం యథావిధి,
వన్దితవ్యో దశరథ పితా మమ నరేశ్వరః. 30

మాతా చ మమ కౌసల్యా వృద్ధా సన్తాపకర్శితా,
ధర్మ మే వాగ్రత కృత్వా త్వత్త స్సమ్మాన మర్హతి. 31

వన్దితవ్యా శ్చ తే నిత్యం యా శ్చేపా మమ మాతరః,
స్నేహప్రణయసమ్భోగై స్సమా హి మమ మాతరః. 32

భ్రాతృపుత్రసమా చాపి ద్రష్టవ్యా చ విశేషతః,
త్వయా భరతశత్రుఘ్నా ప్రాణై ప్రియతరా మమ. 33

విప్రియం న చ కర్తవ్యం భరతస్య కదాచన,
స హి రాజా ప్రభు శ్చైవ దేశస్య చ కులస్య చ. 34
ఆరాధితా హి శీలేన ప్రయత్నై శ్చోపసేవితాః,
రాజాన స్సమ్పసీదన్తి కుప్యన్తి చ విపర్యయే. 35

ఔరసా నపి పుత్రా న్హి త్యజ న్త్యహితకారిణః,
నమత్థా స్సంప్రగృహ్ణన్తి జనా నపి జనాధిపాః. 36

సా త్వం వ సేహ కల్యాణి! రాజ్ఞ స్సమనువర్తినీ,
భరతస్య రతా ధర్మే సత్యవ్రతపరాయణా. 37

నీవు ప్రతిదినమును ఉషఃకాలమునందు నిద్రలేచి యథావిధిగ దేవత లంబూజించి మనుష్యుల కందఱకుఁ బ్రభుఁడైన నాతండ్రిదశరథమహారాజు నకు నమస్కారము సేయువలయును. 30

కేలము ధర్మమునే యాశ్రయించియున్నదియు వృద్ధురాలును దుఃఖ సముద్రంబున మునిఁగియున్నదియునగు నాతల్లి కౌసల్యను నీవు గౌరవించు చుండవలయును. 31

నాయందు స్నేహంబును ప్రేమయు నుంచుట, నన్నుఁ గాపాడుట ఈవిషయములందు నాతల్లు లందఱు నాకు సమానలే కావునఁ గౌసల్యకుం బోలె నితరులయిన నాతల్లులకును నీవు నమస్కారంబు చేయుచుండవలయు.

నాకు నాప్రాణంబులకన్న నధికప్రియులయిన భరతశత్రుఘ్నులను నీవు విశేషించి నీతోఁబుట్టువును గొడుకునుం జూచుకొనునట్లు చూచుకొన వలయును. 33

భరతుఁ డీదేశమునకును మనయింటికినిగూడ రాజును ప్రభుఁడును గావున నీ పతని కెప్పుడును విరోధము సేయఁగూడదు. 34

రాజులు తమ కనుకూలముగాఁ బ్రవర్తించి యాలస్యాదులులేక యెల్ల ప్పుడును దమ్ము సేవించుచుండిననే సంతోషింతురు. అట్లుగానిచో మిక్కిలి యుఁ గోపంబు నొందుదురు. 35

రాజులు తమకు విరోధము సేయుచునేని తమకుఁ దమధర్మపత్నులందు బుట్టిన ధర్మప్రదులగు నౌరసపుత్రులనైనను బరిత్యజింతురు. బంధువులు కొని సాధారణజనులయినను సమర్థులను దమకు హితముసేయువారలగుదురేని వారలం బరిగ్రహింతురు. 36

మంగళస్వరూపిణి వగుసీతా! అట్లు భరతున కనుకూలముగాఁ బ్రవర్తిం పనిచో నీకుఁ గష్టములుగుఁ గావున నీవు రాజయిన భరతు ననువర్తింపుచు ధర్మంబు వదలక సత్యంబును నియమంబు నవలంబించి యిచ్చటనె యుండుము. 37

అహం గమిష్యామి మహావనం ప్రియే !
త్వయా హి వస్తవ్య మిహైవ భామిని!,
యథా వ్యళీకం కురుషే న కస్య చి
త్తథా త్వయా కార్య మిదం వచో మమ. 3౮

ఇతి శ్రీమదయోధ్యాకాణ్డే షడ్వింశ స్సర్గః. ౨౬.

సప్తవింశ స్సర్గః.

ఏవ ముక్తా తు వైదేహీ ప్రియార్హా ప్రియవాదినీ,
ప్రణయా దేవ సంక్రుద్ధా భర్తార మిద మబ్రవీత్. ౧

కి మిదం భాషసే రామ! వాక్యం లఘుతయా ధ్రువమ్,
త్వయా య దవహాస్యం మే శ్రుత్వా నరవరాత్మజ!. ౨

ఆర్యపుత్ర! పితా మాతా భ్రాతా పుత్ర స్తథా స్నుషా,
స్వాని పుణ్యాని భుఞ్జానాః స్వం స్వం భాగ్య ముపాసతే. 3

భర్తు ర్భాగ్యం హి భార్యైకా ప్రాప్నో తి పురుషర్షభ!,
అత శ్చైవాహ మాదిష్టా వనే వస్తవ్య మి త్యపి. ౪

న పితా నాత్మజో నాత్మా న మాతా న సఖీజనః,

ప్రియురాలవగుసీతా! నేను గాఅడవిలో నుండఁబోయెదను. నీవు స్త్రీవి కావున నాతో నడవికి రాఁదగవు. నీ విచ్చటనె యుండవలయుఁ గదా! ఇచ్చట నెవ్వనికిని నీపైఁ గోపంబు రాకుండునట్లు మనుకూలముగా నడుచుకొనుచుండుము. ఇదే నేను జెప్పుమాట! అని రాముఁడు సీతాదేవికిం జెప్పెను. 3౮

ఇది యిరువదియాఱవసర్గము.

ఇరువదియేఁడవసర్గము.

సంతోషకరంబులగుమాటలె చెప్పఁదగినదియు సంతోషకరంబుగనె మాటలాడునదియునగు సీతాదేవి పెనిమిటిచెప్పినమాటలను విని స్నేహంబునసె మిక్కిలియుఁ గోపంబుగొంది పెనిమిటిని రాముంజూచి యిట్లని చెప్పె. ౧

రాముఁడా! నీవు రాజపుత్రుండవు; నీ విప్పుడు నావంటియాఁడుదానికింగూడ పరిహాసముసేయఁదగినట్టి పనికిమాలినమాటం జెప్పుచున్నావే! ఇది యేమి విచిత్రము! ఇదివఱ కెన్నఁడును నీనోట నే నిట్టిమాటలను విన్నది లేదు! ౨

పెనిమిటివగురాముఁడా! తండ్రియును దల్లియును దోఁబుట్టువును గొడుకును గోడలును వీరలందఱుఁ దమతమపుణ్యపాపములఫలంబుల ననుభవించుచు వానివలనం దమకుఁగలుగు శుభాశుభకర్మంబులను దామె యనుభవించుచున్నారు 3

పెనిమిటి కర్ధశరీరమయినభార్య యొక్కతెమాత్రమె తనపెనిమిటికిం గలుగుశుభాశుభకర్మంబులను దానును బొందుచున్నది

ఆట్లగుటంజేసి నిన్నాజ్ఞాపించుటమాత్రముచేతనే నన్నును అడవిలో నుండవలయునని యాజ్ఞాపించినట్లె యగుచున్నది. ౪

స్త్రీలకుఁ దండ్రిగాని, కొడుకుగాని, తల్లిగాని, చెలికత్తెలుగాని

ఇహ ప్రేత్య చ నారీణాం పతి రేకో గతి స్సదా. ౫

యది త్వం ప్రస్థితో దుర్గం వనమద్యైవ రాఘవ!,
అగ్రతస్తే గమిష్యామి మృద్నన్తీ కుశకణ్టకాన్. ౬

ఊర్ధ్వారోపౌ బహిష్కృత్య భూకృశేన మి ఓదకమ్,
నయ మాం వీర! విస్రబ్ధం పాపం మయి న విద్యతే. ౭

ప్రాసాదాగ్రైర్విమానైర్వా వైహాయసగతేన వా,
సర్వావస్థాగతా భర్తుం పాదచ్ఛాయా విశిష్యతే. ౮

అనుశిష్టాఽస్మి మాత్రా చ పిత్రా చ వివిధాశ్రయమ్,

నాఽస్మి సమ్ప్రతివక్తవ్యా వర్తితవ్యం యథా మయా. ౯

అహం దుర్గం గమిష్యామి వనం పురుషవర్జితమ్,
నానామృగగణాకీర్ణం శార్దూలవృకసేవితమ్. ౧౦

సుఖం వనే నివత్స్యామి యథైవ భవనే పితుః,
అచిన్తయన్తీ త్రీన్లోకాం శ్చిన్తయన్తీ పతివ్రతమ్. ౧౧

గతికానేరరు, వారలు దమకుఁ దామె స్వతంత్రులను గారు; వెనిమిటి యొక్కఁడు మాత్రమె వారల కీలోకమునందును బరలోకమునందును ఎల్ల ప్పుడును గతియగును; మఱియొవ్వఁడును లేఁడు. ౫౫

రామఁడా! నీ విప్పుడె గహనంబగునరణ్యంబునకుం బోవఁ బయనం బగుదువేని, నేను నీముందట దర్భపొక్కిలి మెత్తగాఁ బాదంబుల నదుము చుఁ బోయెదను; వెనుకవచ్చునట్టినికు వానిపైఁ బాదంబులుంచుటకుఁ గష్ట ముండదు. ౫౬

నీవు పరాక్రమశాలివి; నీకెందును భయములేదు; నావంటివాండ్రసెం దఱిసైనం గాపాడఁజాలుదువు; నేను స్త్రీనని భయపడవలదు; "నేను రాఁ బదనఁగా వినక వీచ్చెదనని చెప్పుచున్నదే" యని యోర్వమియు, "నా మాట నతిక్రమించుచున్నదే" యని కోపంబును ద్రోఁగి మిగిలినజలంబును వి డుచునట్లు పరిత్యజించి నాయందు నమ్మకంబుంచి నన్నును గొనిపొమ్ము; నేను నీకేమియు నపకారంబు సేయలేదు. ౫౭

మేడలపై నుండుటకన్నను విమానంబుల నుండుటకన్నను అణిమాది సిద్ధులంబొంది యాకాశంబునం దిరుగుటకన్నను అన్నియవస్థలందు నేకరీతి గాఁ బెనిమిటి ననుసరించి యతనిపాదంబులకు సేవసేయుటయె యధికము.౫౮

నాతల్లియును, నాతండ్రియును నాకివిషయమునుగుఱించి నానావిధ ములుగా నుపదేశించి యున్నారు.

నే నెల్లు నడుచుకొనవల్లయునో, ఆసంగతి యిప్పుడు నా కెవ్వరు నుదేశింపలసినదిలేదు; నాకిదిఅకె నాతలిదండ్రులుపదేశించి యున్నారు.౫౯

అరణ్యంబు చొరరానిదయ్యు జనులు లేనిదైనను బెద్దపులులు దోడే ళ్లు మొదలగు నానావిధములయిన మృగంబులతో నిండినదైనను నేను ద ప్పక నీతోఁగూడ నరణ్యంబునకు వచ్చెదను. ౬౦

నేను ధైర్యలోకాధిపత్యముసైనను లెక్కింపక వెనిమిటివగునీకు శు శ్రూషసేయుట దక్క మఱి వేఱుతలంపక మాతండ్రియింట నుండునట్లు సు ఖంబుగా వనంబులో నుండెదను. ౬౧

శుశ్రూషమాణా తే నిత్యం నియతా బ్రహ్మచారిణీ,
సహ రంస్యే త్వయా వీర! వనేషు మధుగంధిషు. ౧౨

త్వంహి మే పర్వతో నేక కర్తుం రామ! సంపరిపాలనమ్,
అన్య స్యాపి జన స్యేహ కిం పున ర్మమ మానద!. ౧౩

సహ త్వయా గమిష్యామి వన మన్య న్న సంశయః,

నాహం శక్యా మహాభాగ!నివ ర్తయితు మువ్యథా. ౧౪

ఫలమూలాశనా నిత్యం భవిష్యామి న సంశయః,

నతే దుఃఖం కరిష్యామి నివస న్తీ సహ త్వయా. ౧౫
ఇచ్ఛామి సరిత శ్శైలా న్పల్వలాని వనాని చ,
ద్రష్టుం సర్వత్ర నిర్భీకా త్వయా నాథేన ధీమతా. ౧౬

హంసకారండ వాకీర్ణాః పద్మినీ స్సాధుపుష్పితాః,
ఇచ్ఛేయం సుఖినీ ద్రష్టుం త్వయా వీరేణ సజ్జితా. ౧౭

అభిషేకం కరిష్యామి తాసు నిత్యం యతవ్రతా,

సహ త్వయా విశాలాక్ష! రంస్యే పరమనన్దినీ. ౧౮

ఏవం వర్ష సహస్రాణాం శతం వాఽహం త్వయా సహ,

పరాక్రమశాలివగురామచంద్రా! నేను నిత్యమల్లప్పుడును సేవసేయుచు, నియమంబునఁ దపంబు సల్పుచు, మంచితేనియలు గల్గుటచే సుగంధంబు గుబాళించుచుండ వనంబులందు నిన్నుఁగూడి క్రీడింపుచుండెదను. ౧౨

నామానంబుఁ గాపాడునట్టి రామచంద్రా! నీవు అడవియందు నన్నును ఇంకనితరజనులనుగూడఁ గాపాడుటకు శక్తుండవు; అట్లుండఁగా నన్నుమాత్రము గాపాడుట నీకెంతమాత్రము? ౧౩

నే నిప్పుడు నీతోఁగూడనే యడవికి వచ్చెదను; ఈవిషయంబునందెంతమాత్రమును సందేహములేదు

ఇట్లు వనంబునకు నీతోఁగూడ రావలయునని నిశ్చయించియున్న నన్ను ఇచ్చట నిలుపఁ గలవిగాదు ౧౪

"వనంబున మంచియాహారంబు దొరకదు;పండ్లను గడ్డలను దినియుండవలయును" అనియందువేమి? నే నెల్లప్పుడును బండ్లను గడ్డలనే దినుచుండెదను; మంచియాహారంబే నా కక్కఱలేదు; దీనికి సందేహములేదు.

నేను నికేవిధమయినదుఃఖమునుం జేయకనీతోఁగూడ నుండెదను ౧౫

నేను బుద్ధిమంతుండవు నాథుండవగునీవు తోడుండఁగా నెంతమాత్రము భయములేక అడవియందుండు నదులను బర్వతంబులను నిర్ఝరనిలయంబులపల్లములను వనంబులను వీననన్నిటిని జూడఁగోరుచున్నాను. ౧౬

నేను బరాక్రమశాలివగు నిన్నుఁగూడి భయంబులేక సుఖముగా హంసపక్షులును నీరుకోళ్లును గలిగి చక్కఁగా బూచియుండు తామరకొలంకులం జూడఁగోరుచున్నాను. ౧౭

నేను దృఢమయిననియమం బవలంబించి యాతామరకొలంకులందె స్నానంబుచేసెదను; ఉష్ణోదకంబు గోరను.

విశాలంబులగు నేత్రంబులుగల రామచంద్రా! ఆతామరకొలంకులందు నిన్నుఁగూడి పరమసంతోషమునం గ్రీడించుచుండెదను. ౧౮

ఈప్రకారము నీతోఁగూడ నరణ్యంబున వాసంబు సేయుచు నూఱు

వ్యతిక్రమం న వేత్స్యామి స్వర్గోఽపి న హి మే మతః. ౨౯

స్వర్గేఽపి చ వినా వాసో భవితా యది రాఘవ!,
త్వయా మమ నరవ్యాఘ్ర! నాహం తమపి రోచయే. ౩౦
అహం గమిష్యామి వనం సుదుర్గమం
మృగాయుతం వానరవారణైర్యుతమ్,

వనే నివత్స్యామి యథా పితుర్గృహే
తథా వైవ పాదా వుపగృహ్య సంయతా. ౩౧
అనన్యభావా మనురక్తచేతసం
త్వయా వియుక్తాం మరణాయ నిశ్చితామ్,
నయస్వ మాం సాధు కురుష్వ యాచనాం
న తే మయాఽతో గురుతా భవిష్యతి. ౩౨
తథా బ్రువాణా మపి ధర్మవత్సలో
న చ స్మ సీతాం నృవరో నినీషతి,
ఉవాచ సై నాం బహుసన్నివర్తనే
వనే నివాసస్య చ దుఃఖితాం ప్రతి. ౩౩
ఇతి శ్రీమదయోధ్యాకాణ్డే సప్తవింశస్సర్గః. ౨౭.

అష్టావింశస్సర్గః.

స ఏవం బ్రువతీం సీతాం ధర్మజ్ఞో ధర్మవత్సలః,
న నేతుం కురుతే బుద్ధిం వనే దుఃఖాని చిన్తయన్. ౧

వేలసంవత్సరంబులు గడచినను ఇంతకాలంబై నదని యెఱుంగకుండెదను;ఇంకఁ బదునాలుగుసంవత్సరము లెంతమాత్రము? నిన్నువిడిచి స్వర్గంబులో నుండుటయంతను నా కిష్టముకాదు. ౧౯

పురుషశ్రేష్ఠుఁడవగు రామఁడా! నాకు స్వర్గంబున వాసంబు సిద్ధించినను, నీవులేకున్నచో నేనుదానింగూడ నెంతమాత్రము సమ్మతింపను. ౨౦

నేను ఆడవిలోనికిం జొర నలవి కాకున్నను, అందుఁ గోతులు నీరుంగులు మున్నగుమృగంబులున్నను నేను దప్పక నీతోఁగూడ నడవికి వచ్చెదను.

నేను నియమంబున నీపాదంబుల నాశ్రయించి తండ్రియింటనుండునట్లు సుఖంబుగా వనంబున నుండెదను. ౨౧

నిన్నుఁదక్క మఱియెవ్వనిం గన్నెత్తి చూడనిదానను, నీయందు రాగంబుగలదానను, నీవు విడిచిపోవుగువేని మరణంబునొంద నిశ్చయించినదానను, నన్నుఁగొట్టి నీతోఁగూడ వనంబునకుఁ దీసికొనిపొమ్ము; నాప్రార్థన నంగీకరింపుము; నన్నుఁ గొనిపోవుటవలన నాచే నీకేమియుఁ గష్టముగాదు.

ధర్మునం దతి ప్రీతిగలపురుషోత్తముండగు రాముండు, సీతాదేవి యిట్లుప్రార్థింపుచున్నను, ఆబిడను వనంబునకుఁ దోడ్కొనిపోవ నొప్పఁడయ్యె; ఆబిడను నిలుపనిమిత్తమయి వనవాసంబునం గల్గుసుఖంబులంగూర్చి యధికముగా నాబిడకుం జెప్పెను. ౨౩

ఇది యిరువదియేడవసర్గము.

ఇరువదియెనిమిదవసర్గము.

సీత యిట్లుచెప్పకొన్నను ధర్మంబు నెఱిగినవాఁడును, ధార్మికుండునగురాముండు వనంబునందుఁ గలుగుకష్టంబులం దలంచుకొని యాబిడందనతోఁగూడ నరణ్యంబునకుఁ గొనిపోవుటకు నెంతమాత్ర మంగీకరింపఁడయ్యె. ౧

సా న్వయిత్వా పున స్తాం తు బాష్పదూషితలోచనామ్,
నివర్తనార్థే ధర్మాత్మా వాక్య మేత దువాచ హ. ౨

సీతే మహానులీనాఽసి ధర్మే చ నిరతా సదా,
ఇహాఽచర స్వధర్మం త్వం మా యధా మనస స్సుఖమ్. 3

సీతే! యథా త్వాం వక్ష్యామి తథా కార్యం త్వయాఽబలే!,
వనే దోషా హి బహవో వదత స్తా న్నిబోధ మే. ౪

సీతే! విముచ్యతా మేషా వనవాసకృతా మతిః,
బహుదోషం హి కాన్తారం వన మిత్యభిధీయతే. ౫

హితబుద్ధ్యా ఖలు వచో మయైత దభిధీయతే,
సదా సుఖం న జానామి దుఃఖ మేవ సదా వనమ్. ౬

గిరినిర్ఝరసమ్భూతా గిరికన్దరవాసినామ్,
సింహానాం నినదా దుఃఖా శ్శ్రోతుం దుఃఖ మతో వనమ్. ౭
క్రీడమా నాశ్చ విస్రబ్ధా మత్తా శ్శ్వాన్యే మహామృగాః,
దృష్ట్వా సమభివర్తన్తే సీతే దుఃఖ మతో వనమ్. ౮

సగ్రాహా స్సరిత శ్చైవ పఙ్కవత్య స్సుదు స్తరాః,

ధర్మాత్ముండగురాముండు, కన్నీళ్లగండి కలంకంబాటిన కండ్లతోనున్న సీతాదేవి నూఱడించి యాబిడ నచ్చటనె నిలుపునిమిత్తమయి మఱల నిట్లని చెప్పెను. ౭

సీతా! నీవు, పూజ్యమగుఇక్ష్వాకువంశమునం బుట్టినదానవు; మఱియు నెల్లప్పుడును ధర్మమునంగు మిక్కిలి యాసక్తిగలదానవు; నీ విచ్చటనెయుండి నీ మనసునకు సుఖంబు గల్గునట్లుగా నన్నుద్దేశించి నీవు చేయవలసినధర్మము నాచరించుచుండుము. ౩

ఆబలగుసీతా! నేను నీకెట్లుచెప్పుమన్నానో, నీవట్లు నేయవలయును గాని స్వతంత్రింపఁగూడదు

అడవియందుఁ బెక్కుకష్టములున్నవి, నేను నీకు వానిం జెప్పెదను వినుము. ౪

సీతా! అడవిలో వాసంబు నేయువారలకు ను నీతిలంపును విడువుము.

"ప్రవేశించుటకిశక్యమయిసమహారణ్యంబు నందువారికిఁ బెక్కుకష్టములు సంభవించును" అని జనులు చెప్పుచుండఁగాని యీయున్నావుగదా! ౫

నీమేలుఁగోరియే నే నీమాటం జెప్పుచున్నానుగాని, నన్ను భరించుట కష్టమనికాదు.

అడవిలోనుండుటచే నెప్పటికిని గష్టమేగల్గును, ఒకప్పుడైనను సుఖముగల్గదు; అం దేను నిశ్చయించియున్నాను. ౬

కొండలయందలిసెలయేఱులస్వనులును, గుహలంగుండు సింహంబుల ధ్వనులను వినుట కలవిగావు. కావున నడవిలోనుండుట కష్టము. ౭

సీతా! నిర్జనప్రదేశములంగు భయంబులేక విచ్చలవిడిగాఁ గ్రీడించుచు మదించియుండు సింహశార్దూలాదిక్రూరజంతువులు మనుష్యులం జూచినంతనె సంభ్రమంబుగ మనుష్యులం జంపుటకు మ్రాయొద్దకు వచ్చును కావున వసంబులోనుండుట కష్టము. ౮

అడవిలో నచ్చటచ్చట ఎల్లప్పుడును మొసళ్లుగలిగి విశేషముగా

మత్తైరపి గజై ర్నిత్య మతో దుఃఖతరం వనమ్. ౯

లతాకంటకసఙ్కీర్ణాః కృకవాకూపనాదితాః,
నిరపాశ్చ సుదుర్గాశ్చ మార్గా దుఃఖ మతో వనమ్. ౧౦

సుప్యతే పర్ణశయ్యాసు స్వయంభగ్నాసు భూతలే,
రాత్రిషు శ్రమఖిన్నేన తస్మా ద్దుఃఖ మతో వనమ్. ౧౧

అహోరాత్రం చ సంతోషః కర్తవ్యో నియతాత్మనా,
ఫలై ర్వృక్షావపతితై స్సీతే! దుఃఖతరం వనమ్. ౧౨

ఉపవాసశ్చ కర్తవ్యో యథా ప్రాణేన మైథిలి!,
జటాభారశ్చ కర్తవ్యో వల్కలాంబరధారిణా. ౧౩
దేవతానాం పితౄణాం చ కర్తవ్యం విధిపూర్వకమ్,
ప్రాప్తానా మతిథీనాం చ నిత్యశః ప్రతిపూజనమ్. ౧౪
కార్యస్త్రిరభిషేకశ్చ కాలేకాలే చ నిత్యశః,
చరతా నియమే నైవ తస్మా ద్దుఃఖతరం వనమ్. ౧౫

ఉపహారశ్చ కర్తవ్యః కుసుమైస్స్వయ మాహృతైః,
ఆర్షేణ విధినా వేద్యాం బాలే! దుఃఖమతో వనమ్. ౧౬

యథాలబ్ధేన కర్తవ్యః సంతోషస్తేన మైథిలి!,
యతాహారై ర్వనచరై ర్నిత్యం దుఃఖ మతో వనమ్. ౧౭

బురదతోఁగూడి మత్తజగంబులకైనను దాఁటనలవిగాకుండు నదులుగలవు; వానిని దాఁటి యవ్వలిగట్టుచేర మన కలవిగాదు, కావున వనములో నుండుట మహాకష్టము. ౯

ఆడవిలోనిమార్గంబులు దీఁగెలతోను ముండ్లతోను నిండి భయంకర ములను నడవికోర్లధ్వనులతోఁ గూడి నీళ్లు లొంచెమైనను లేక చోర నలవి గాకుండును; కావున వనంబులలో నుండుట కష్టము. ౧౦

పగలంతయుఁ బండ్లు గడ్డలు దిని యలసి, దుఃఖంబున రాత్రులందు నేలం దమంతనె రాలినపత్రంబులం బఱచుకొని పరుండి నిద్రింపవలయును; కావున నడవిలో నుండుట మహాకష్టము. ౧౧

సీతా! రేయింబవలును నియమంబునఁ దమంతనె చెట్లనుండిరాలినపం డ్లం దిని తృప్తినొంది యుండవలయు; ఇంకేమియు దొరకదు కావున నడవి లో నుండుట కష్టము. ౧౨

సీతా! ఆడవిలోనికిఁ బోయినపిమ్మట యథాశక్తి నుపవాసంబులు నే యవలయు; మఱియు వారచీరలు గట్టుకొని జడలుధరించియుండవలయు.౧౩

నిత్యము దేవతలకును బితరులకును అప్పుడప్పుడు వచ్చుసతిథులకును యథావిధిగఁ బూజనేయుచుండవలయు. ౧౪

ఎల్లప్పుడు నియమం బవలంబించియే యుండవలయు. మఱియుఁ బ్ర తిదినమునందును భ్రాతర్భార్యాహ్నసాయంకాలములందు మూఁడుమాఱులు స్నానముసేయుచుండవలయు. కావున నడవిలోనుండుట మహాకష్టము. ౧౫

వానప్రస్థులగు ఋషులు సేయువిధంబునఁ, దానుగోసితెచ్చిన పూల చేత నగ్నివేదికిఁ బ్రతిదినమును బూజసేయుచుండవలయు;నీవు చిన్నదానవు కావుననిట్టికష్టకార్యంబులుసేయఁజాలవు. కావునవనంబులోనుండుటకష్టము.

సీతా! వనంబున నుండువారలు ఆహారమును నియతముగాఁ జేసికొని యెల్లప్పుడును బండ్లుమొదలగునవి యెంతదొరకునో అంతమాత్రముచేతనే తృప్తిఁబొందుచుండవలయును; కావున వనంబులోనుండుట కష్టము. ౧౭

అతీవ వాతా స్తిమిరం బుభుక్షో చాత్ర నిత్యశః,
భయాని చ మహా న్త్యత్ర తతో దుఃఖతరం వనమ్. ౧౪

సరీసృపా శ్చ బహవో బవురూపా శ్చ భామిని!,
చర న్తి పృథివీం సర్వా న్తతో దుఃఖతరం వనమ్. ౧౫

నదీనిలయసా స్సర్వా నదీకుటిలగామినః,
తిష్ఠ న్త్యాపృత్య పన్థానం తతో దుఃఖతరం వనమ్. ౧౦

పతఙ్గా వృశ్చికా ఘ కీటా దంశా శ్చ ముశకై స్సహ,
బాధ న్తే నిత్య ముబలే సర్వం దుఃఖ మతో వనమ్. ౧౧

ద్రుమా ఘ కణ్టకిన శ్చైవ కుశా ఘ కాశా శ్చ భామిని!,
వనే వ్యాకులశాఖా గ్రాస్తేన దుఃఖతరం వనమ్. ౧౨

కాయ క్లేశా శ్చ బహవో భయాని వివిధాని చ,
అరణ్యవాసే వసతో దుఃఖ మేవ తతో వనమ్. ౧౩
క్రోధలోభా విమో క్తవ్యా కర్తవ్యా తపసే మతిః,
నభేతవ్యం చ భేతవ్యే నిత్యం దుఃఖ మతో వనమ్. ౧౪

తదలం తే వనం గన్తు మహం వనం తవ,
విమృశ న్నిహ పశ్యామి బహుదోషకరం వనమ్. ౧౫

వనమునందు ఎప్పుడును గాలి యెచ్చుగావీచుచుండును. రాత్రులందుఁ జీఁకటి యధికముగానుండును. ఎల్లప్పుడును ఆఁకలి యధికముగాఁ గలిగి యుండును. మఱియుఁ గొప్పభయంబులును గలుగును. కావున వనంబులో నుండుట మహాకష్టము. ౧౪

మిక్కిలియుఁ బెద్దవైనకొండచిలువలు లనేకంబులు గర్వంబుగ నేలపైఁ దిరుగుచుండును. నీవు స్త్రీవి కావున వాఁజూడఁగానే భయంబు నొందుదువు. అందువల్ల వనంబులోనుండుట మహాకష్టము. ౧౫

వనములందుఁబోలెఁ గుటిలంబుగాఁబోవువిరులు వనులయందుండునవియు నగుమహాసర్పంబులు దారికడ్డముగాఁ బరుండియుండును. కావున వనంబులో నుండుట మహాకష్టము. ౧౬

మిడిగుడ్లను దేళ్లను బురుగులు వనవిహారులైనవారలను దోమలను ఎల్లప్పుడు బాధించుచుండును. నీవు స్త్రీవికావు. ఈకష్టము సోర్చియుండలేవు. అందువలన వనంబులోనుండుట మహాకష్టము. ౧౭

అడవియందుఁ బెల్లుగామ్రాను దగ్గరుగా నొకటితోనొకటి యెగసుకొని యుండును. దర్భలును బెల్లుగ దగ్గరుగా మొలిచియుండును. కావున నడచుటకు గొంచెమయినను దారియే యుండదు. అందువల్ల వనంబులోనుండుట మహాకష్టము ౧౮

మఱియుఁ బరణ్యంబులో నుండునారికి దేహకష్టంబు లనేకంబులును నానావిధభయంబులును గలవు కావున వనంబులోనుండుటచాలఁగష్టమే ౧౯

కోసంబును లోభంబును విడువవలయు. తపస్సునందె బుద్ధియుంచవలయు. భయముగల్గించు సింహాదులగపడినను భీతుపడఁగూడదు. కావున వనంబులోనుండుట యెప్పటికిని గష్టము. ౨౦

అట్లగుటంజేసి నీవు వనంబునకు రావలయు ననుకోరికను విడువుము. నీ వడవిలో నుండఁదగినదానవుకావు.

నే నిచ్చటఁ జక్కఁగా నాలోచింపఁగా నాకు వనంబులోనుండుట

వనన్తు నేతుం న కృతా మతి స్తదా
బభూవ రామేణ యదా మహాత్మనా,
న తస్య సీతా వచనం చకార త
త్తతో ఽబ్రవీ ద్రామ మిదం సుదుఃఖితా. ౨౬

ఇతి శ్రీమదయోధ్యాకాణ్డే అష్టావింశ స్సర్గః. ౨౮.

ఏ కో న త్రిం శ స్స ర్గః.

ఏత త్తు వచనం శ్రుత్వా సీతా రామస్య దుఃఖితా,
ప్రసక్తాశ్రుముఖీ మన్ద మిదం వచన మబ్రవీత్. ౧
యే త్వయా కీర్తితా దోషా వనే వస్తవ్యతాం ప్రతి,
గుణా ని త్యేవ తా స్సిద్ధి తవ స్నేహపురస్కృతా. ౨

మృగా స్సింహా గజాశ్చైవ శార్దూలా ఋక్షభా స్తథా,
పక్షిణ స్సృమరా శ్చైవ యేచా న్యే వనచారిణః. ౩
అదృష్టపూర్వరూపత్వా త్తు భ్యే తే తన రాఘవ!,
రూపం దృష్ట్వా ఽపసర్పేయు ర్భయే నభ్యే హి బిభ్యతి. ౪

త్వయా చ సహ గన్తవ్యం మయా గురుజనాజ్ఞయా,

త్వద్వియోగేన మే రామ! త్యక్తవ్య మిహ జీవితమ్. ౫

మిక్కిలియుఁ గష్టమనియే తోఁచుచున్నది. అని రాముఁడు సీతతోఁ జెప్పెను. ౨౫

ఇట్లు మహాత్ముఁడగురాముఁడు సీతను వనంబునకుఁ దోడ్కొనిపోవుటకుసమ్మతింపకుండఁగా సీత యతనిమాటనంగీకరింపక పరమదుఃఖితయయి యారామునింజూచి యిట్లని చెప్పెను. ౨౬

ఇది యిరువదిరెండనిమిదవసర్గము.

ఇరువదితొమ్మిదవసర్గము.

సీతాదేవి రాముఁడు చెప్పినమాటనువిని పరమదుఃఖమునొంది కండ్ల నీళ్లనించుచు రాముఁజూచి తిన్నఁగా నిట్లనిచెప్పెను. ౧

నీవిప్పుడు వసవాసంబు సేయుటయుం దేదోషంబు లున్నవనిచెప్పితివో, అవన్నియు దోషములుగావు. నీవు తోడున్నావు కావున నవన్నియు నాకు గుణంబులే యని యెఱుంగుము. ౨

రాముఁడా! జింకలను, సింహంబులను, ఏనుఁగులను, బెద్దపులులును, శరభంబులును, బెద్దచమరంబులను, బక్షులు, మఱియు నరణ్యంబులో నుండు నితరమృగంబులన్నియు నీరూపమువంటి యమానుషరూపంబును ఇదివఱకెప్పుడును జూచియుండవు. కావున నీరూపమునుజూడఁగానే భయంబున నవ్వలికిం బాఱిపోగలవు. భయంబుగల్గునప్పుడు అందఱును భయము పడుదురుగదా! కావున నాక్రూరజంతువులన నాకేమియుభయంబుగలఁగదు. ౩,౪

ఇదిగాక నిన్ను వనంబునకుఁ బొమ్మని యాజ్ఞాపించుటచేనన్ను నాజ్ఞాపించిన ట్లగుచున్నది. కావునదశరథునియాజ్ఞాప్రకారము నే నవశ్యముసీతోఁగూడ వనంబునకు రావలసినదాన నగుచున్నాను.

రాముఁడా! నీవు నన్నిచ్చటనే విడిచి యరణ్యంబునకుఁ బోదుపేని నే నవశ్యము ప్రాణములు విడువవలసినది ఇది నాధర్మము. ౫

నహి మాం త్వత్సమీపస్థా మపి శక్నోతి రాఘవ!,
సురాణా మీశ్వర శ్శక్ర శ్చ ప్రధర్షయితు మోజసా. ౬
పతిహీనా తు యా నారీ న సా శక్ష్యతి జీవితుమ్,
కామ మేవంవిధం రామ! త్వయా మమ విగర్హితమ్. ౭

అథచాపి మహాప్రాజ్ఞ! బ్రాహ్మణానాం మయా శ్రుతమ్,
పురా పితృగృహే సత్యం వస్తవ్యం కిల మే వనే. ౮

ఋణిభ్యో ద్విజాతిభ్య శ్చ్ర్ష్వాఽహం వచనం పురా,
వసవాసకృతో ధ్యానా నిత్య మేవ మహాబల!. ౯

ఆదేశో వనవాసస్య ప్రాప్తవ్య స్స మయా కిల,

సా త్వయా సహ తత్రాహం యాస్యామి ప్రియ! నాన్యథా.

కృతా దేశా భవిష్యామి గమిష్యామి సహ త్వయా,

కాల శ్చాయం సమృద్ధన్న స్సత్యవా గ్భవతు ద్విజః. ౧౧

వనవాసేఽభిజానామి దుఃఖాని బహుధా కిల,

ప్రాప్యన్తే నియతం వీర! పురుషై రకృతాత్మభిః. ౧౨

రాముఁడా! నేను నీసమీపంబున నుండఁగా, దేవతలకుఁ బ్రభుఁడైన యింద్రుఁడైనను బరాక్రమంబున నన్నవమానింపఁజాలఁడు. ఒ

పెనిమిటిం బాసిన స్త్రీమాత్రము ఎంతమాత్రము జీవింపఁజాలదు.

రాముఁడా ! నీవును బెక్కు మాఱులు నా కీసంగతి నుపదేశించి యున్నావు. ౭

మహాపండితుఁడవగు రాముఁడా! మున్ను నేను నాతండ్రియింట నుండునప్పుడు "నాకుఁ గొంతకాలము వనంబు నుండవలసివచ్చును" అని జ్యోతిశ్శాస్త్రములగు బ్రాహ్మణులు చెప్పఁగా వినియున్నాను. ౮

మహాబలుఁడవగు రాముఁడా! నేను మున్ను సాముద్రికలక్షణములు దెలిసిన బ్రాహ్మణులవల్ల "నాకుఁ గొంతకాలము వనవాసమున్నది" అనుమాట నువిన్నది మొదలు నామనంబున "ఎప్పుడెప్పుడు వనంబునకుఁ బోవుదును" అని చాల నుత్సాహంబు గలిగియున్నది. ౯

లక్షణవేత్తలగు నాబ్రాహ్మణులు చెప్పినట్లు నేను గొంతకాలము వనంబులో నుండవలసిన దాననేకదా.

ప్రియుఁడవగురాముఁడా! నేను వనంబునకు నీతోఁగూడ రావలయునుగాని మతి వేఱొయుపాయము నేను వనంబునకుఁ బోవుట కేదియు లేదు. ౧౦

నే నిప్పుడు నీతోఁగూడ వనంబునకు వచ్చి యా బ్రాహ్మణులవచనంబును సత్యంబుఁ గావించెదను.

అందుకుఁ దగినట్లుగా వనవాసంబు ఘటిల్లఁజేయుకాలమును సంభవించది; కావున నేను దప్పక నీతోఁగూడవచ్చెదను; లక్షణవేత్తలగు నాబ్రాహ్మణులమాట సత్యమగుఁగాక. ౧౧

వనంబునందు వాసంబునేయుటలోఁ బెక్కుకష్టంబులు గలుగునని నాకును దెలిసియున్నది.

నీవు పరాక్రమవంతుఁడవు;నీకేమియు నట్టికష్టంబులు గలుగవు; మనోధైర్యములేనివారికిమాత్రమే యట్టికష్టంబులు సంభవించును. ౧౨

కన్యయా చ పితు ర్గేహే వనవాస శ్రుతో మయా,
భిక్షిణ్యా స్సాధువృత్తాయా మమ మాతు రిహాగ్రతః. ౧౩

ప్రసాదిత శ్చ వై పూర్వం త్వం వై బహువిధం ప్రభో!,

గమనం వనవాసస్య కాంక్షితం హి సహ త్వయా. ౧౪

కృతక్షణా ఽహం భద్రం తే గమనం ప్రతి రాఘవ,
వనవాసస్య శూరస్య చర్యా తే మమ రోచతే ౧౫

శుద్ధాత్మ న్వేశ్మసుభావా ద్ధి భవిష్యామి వికల్మషా,
భర్తార మనుగచ్ఛన్తీ భర్తా హి మమ దైవతమ్. ౧౬

వేశ్మత్యభావే హి కల్యాణ సన్నిధ్మో మే సహ త్వయా,

శ్రుతిర్హి శ్రూయతే పుణ్యా బ్రాహ్మణానాం యశస్వినామ్.౧౭

ఇహలోకే చ పితృభి ర్భార్యాస్త్రీయస్య మహానుతే!,
అద్ధి ర్దత్తా స్వధర్మేణ ప్రేత్యభావే ఽపి తస్య సా. ౧౮

ఏవ మస్మా త్సకాం నారీం సువృత్తాం హి పతివ్రతామ్,
నాభిరోచయసే నేతుం త్వం మాం కే నేహ హేతునా. ౧౯
భక్తాం పతివ్రతాం దీనాం మాం సమాం సుఖదుఃఖయోః,
నేతు మర్హసి కాకుత్స్థ! సమానసుఖదుఃఖినీమ్. ౨౦

నాకుఁ బెండ్లి గాకమునుపు నేను నాతండ్రియింటనుండునపుడు నే నొకనాఁడు నాతల్లిసమీపంబున నుండఁగా సదాచారసంపన్నయగు నొక తాపసస్త్రీ నన్నుఁజూచి నాకుఁ గొంతకాలము నివాసము సంధివించునట్లు చెప్పఁగా వినియున్నాను. ౧౩

నాథుఁడవగు రాముఁడా! ఇదిగాక నేను నీకు ననేకవిధములుగా నే వచేసి సంతోషము గలుగఁజేసియున్నాను; కావున నా యీయాయభీష్టమును నీవు నెఱవేర్పవలయును.

నేను నిన్నుఁగూడి వనంబునకుఁ బోయి యచ్చట వాసముసేయవల యునని యప్పుడప్పుడు కోరుచుంటినిగదా! ౧౪

రాముఁడా! నేను వనంబునకు వచ్చుటకై మిక్కిలియు నుత్సాహంబు గలిగియున్నాను; నీకు మంగళమగుఁగాక; శూరుఁడవగు నీవు వనంబులో వా సముసేయుచుండఁగా నీకు శుశ్రూషసేయవలెనని గోరుచున్నాను. ౧౫

అసూయాగుణములేనిరాముఁడా! నేను స్నేహంబునఁ బెనిమిటివగునిన్ను నుసరించుచుండి నాపాపంబులను నశింపఁజేసికొని కృతార్థురాల నయ్యెదను; నాకుఁ బెనిమిటియే దేవుఁడు; ఆతనికన్న మఱియే దైవము నధికముగాదు. ౧౬

ఇచ్చటమాత్రమెకాదు ; పరలోకమునందును నీతోఁగూడ నాకు ఎడతెగక సంగమంబు గల్గి యుండును.

కీర్తిమంతులగుబ్రాహ్మణులు చదువుకొనుచుండఁగాఁ బవిత్రంబగు నీ వేదవాక్యమును వినియున్నాముగదా! ౧౭

అధికమయిన బుద్ధిగలవాఁడవగురాముఁడా! తండ్రిమొదలగువారలచే నీలోకంబున, నే స్త్రీయేపురుషునకుఁ దమవర్ణాదిధర్మంబు ననుసరించి యుదక పూర్వకముగా నివ్వఁబడునో, ఆస్త్రీకి పరలోకమునందును ఆపురుషుఁడే పెనిమిటిగా నుండును. అనుసర్థముగల వేదవాక్యము వినియున్నాము.

ఇట్లు వేదమునందునుఁ జెప్పఁబడియుండఁగా నీవు సదాచారసంపన్న వు పతివ్రతనుఁ దోడ్కొనిపోవుటకు సమ్మతింపవేమి? ౧౯

రాముఁడా! నీయం దనురాగముగలదానను, పతివ్రతను, నన్నెక్కడ విడిచిపోయెదవో యని దుఃఖమునొందియున్నదానను, సుఖంబుగల్గినను దుఃఖ

యది మాం దుఃఖితా సీతం వనం నేతుం న చేచ్ఛసి,
విష మగ్నిం జలం వాఽఽ శా మూస్థాస్యే మృత్యుకారణాత్.

ఏవం బహువిధం తం . తూచతే గ సంప్రతి,
నానుమేనే మహాబాహు స్తాం నేతుం విజనం వనమ్. ౨౨

ఏవ ముక్తా తు సా చిన్తాం మైథిలీ సముపాగతా,
స్నాపయ న్తీ వ గా ముష్ణై రశ్రుభి ర్నయనచ్యుతైఃి. ౨౩

చి న్తయ న్తీం తథా తాం తు నివ ర్తయితు మాత్మవాక్,
తా మ్రోష్ఠీం సతవా సీతాం కాకుత్థ్సో బహ్వసా న్త్వయత్.

ఇతి శ్రీమదయోధ్యాకాణ్డ ఏకోనత్రింశ స్సర్గఃి. ౨౯.

త్రింశ స్సర్గఃి.

సా న్త్వ్యమానా తు రామేణ మైథిలీ జనకాత్మజా,
వనవాసనిమిత్తాయ భర్తార మిద మబ్రవీత్. ౧

ఖంబు సంభవించినను ఒకచేవిధముగా నుండుదానను. నీకు సుఖంబుగల్గున ప్పుడు సుఖంబునొందుదానను. నీకు దుఃఖంబువచ్చునప్పుడు దుఃఖంబునొం దుదానసగు నన్ను వనంబునకుం దోడ్కొనిపొమ్ము. ౨౦

ఇట్లు పరమదుఃఖంబుఁ బరితపించుచున్న నన్ను వనంబునకుఁ దో డ్కొనిపోవసమ్మతింపవేని నేను విషముద్రావియయిసను అగ్నిహోత్రములోఁ బడియయినను నీళ్లలో దుమికియయినను ప్రాణంబులు విడిచెదను. అని సీత రామునితోఁ జెప్పెను. ౨౧

ఆసీత యీప్రకారము పెక్కువిధంబులఁ దన్నడవికిఁ దోడ్కొని పొమ్మని రామునిఁ బ్రార్థించినను, అధికమయిన బాహుబలంబు గలరాముఁడు "అడవిలో జనులెవ్వరు నుండరే, ఈసీత మిక్కిలియు సుకుమారదేహముగల ది. అచ్చట దీని నెట్లు రక్షింతును" ననునభిప్రాయంబునసీతను వనంబున కుఁ గొనిపోవ సమ్మతింపఁడయ్యె. ౨౨

ఆసీత, యిట్లు రాముఁడు తన్నుఁ దోడ్కొని యడవికిఁబోవ సమ్మతిం పక చెప్పినమాటనువిని నేలయంతయుఁ దడియునట్లు కండ్లనుండి కన్నీళ్లు గాఁగా మిక్కిలియు దుఃఖమునొందెను. ౨౩

బుద్ధిమంతుఁడగురాముఁడు ఆట్లుగుఃఖించుచున్న యాయిష్టునిపెదవులుగల యాసీతాదేవింజూచి యాబిడను నిలుపునిమిత్తమయి మిక్కిలియు నూఱడిం చెను. ౨౪

ఇది యిరువదితొమ్మిదవసర్గము.

ముప్పదియవసర్గము.

జనకునికూఁతురయినసీత యిట్లు రామునిచే నూఱడింపఁబడి యిట్ల యినను వనంబులోనుండ రామునియనుమతిం బొందుటకై మెనిమిటియగు రాముంజూచి యిట్లని చెప్పెను. ౧

సా త ముత్తమసంవిగ్నా సీతా విపులనితమ్,
ప్రణయా చ్చాభిమానా చ్చ పరిచిక్షేప రాఘవమ్. ౨

కిం త్వాఽమన్యత వై దేహీ పితా మే మిథిలాధిపః,
రామ! జామాతరం ప్రాప్య స్త్రియం పురుషవిగ్రహమ్. 3

అనృతం బత లోకోఽయ మజ్ఞానా ద్యద్ధి వక్ష్యతి,
తేజో నా స్తి పరం రామే తప తీవ దివాకరే. ౪

కిం హి కృత్వా విషణ్ణ స్త్వం కుతో వా భయ మస్తి తే,
య త్పరిత్యక్తుకామ స్త్వం మా మనన్యపరాయణామ్. ౫

ద్యుమత్సేనసుతం వీర! సత్యవ న్త మనువ్రతామ్,
సావిత్రీ మివ మాం విద్ధి త్వ మాత్మవశవ ర్తినీమ్. ౬

నత్వహం మనసాఽప్యన్యం ద్రష్టాఽస్మి త్వదృతేఽనఘ!,
త్వయా రాఘవ! గచ్ఛేయం యథాఽన్యా కులపాంసినీ. ౭

స్వయం తు భార్యాం కౌమారీం చిర మధ్యుషితాం సతీమ్,
శైలూషఇవ మాం రామ! పరేభ్యో దాతు మిచ్ఛసి. ౮

ఆసీతాదేవి యిట్లు పరమదుఃఖంబు నొందియున్నది కావున విశాలమగు తొమ్మిదగలిగి శూరుఁడైన రాముఁజూచి స్నేహంబున మిక్కిలియుఁ గోపంబు నొంది యిట్లని తిరస్కారముగాఁ బలికెను. ౨

రాముఁడా! నాతండ్రి జనకమహారాజు స్వభావంబున స్త్రీవి పురుషాకారంబు గలవాఁడవగు నిన్ను అల్లునిఁగాఁ బొందినాఁడే, నీకు నన్నిచ్చునప్పుడు ఆతనికి నీయథార్థస్వరూపము తెలియదుకాఁబోలు; తెలిసియుండిన చో నీకు నన్నిచ్చియుండఁడు. 3

ప్రకాశించుమండు సూర్యునియందుండునట్లు రామునియం దెంతమాత్రము తేజస్సులేదు; గుణజనులు రామునందు సూర్యునందుంబోలె నధికమయిన తేజం బున్నదని చెప్పుచున్నారే యని యందువేమొ? వారజ్ఞానంబున నట్లు చెప్పుచున్నారుగాని వేఱుగాదు; అది సత్యమగుచో సూర్యునందుఁ బోలె రామునందును దేజంబగపడుఁగాక; అట్లు గనుపడకుండుటంజేసి యది యబద్ధమే. ౪

నీవు మనంబున నేమియుంచుకొని యిట్లు దుఃఖమునొందియున్నావు? మఱియు మహాపరాక్రమశాలివగు నీకు దేనివలన భయమున్నది? నీవు తప్ప వేఱొకగతిలేకుండ నన్నేల విడువఁగోరుచున్నావు. ౫

పరాక్రమశాలివగురాముఁడా! సావిత్రీదేవి తనపెనిమిటియగు సత్యమ త్నేనునిఁబాడుకును సత్యవంతు ననుసరించుచు నతని విడువకున్నట్లు నేనును నీయధీనురాలనై నిన్ను విడువకుండుదాననని యెఱుంగుము. ౬

అనఘుఁడవగురాముఁడా! అట్లుగాక దానుబుట్టినకులమును డెబ్బదునట్టి దుష్టస్త్రీయుంబోలె నేనెప్పటికైనను మనంబునైనను నీవుదక్క నితరపురుషుఁ జూచుదాననుగాను; కావున నీతోడ వనంబునకు వత్తును గాని నిన్ను విడిచి యుండఁజాలను. ౭

రాముఁడా! నీవు నూతనయౌవనంబునొందియున్నదాననను, బహుకాలము సహవాసంబునొందినదాననను, పతివ్రతను, భార్యవనునన్ను తనభార్య నితరపురుషులకిచ్చి జీవించువానియట్లు నీవైయే యితరుల కియ్యఁగోరినావు.

యస్య పథ్యం చ రామోఽత్థ యస్య చార్థేఽవరుధ్యసే,
త్వం తస్య భవ వశ్యశ్చ విధేయ శ్చ సదాఽనఘ!. ౯

స మా మనాదాయ వనం న త్వం ప్రస్థాతు మర్హసి,
తపో వా యదివాఽరణ్యం స్వర్గో వా స్యా త్సహ త్వయా.

నచ మే భవితా తత్ర కశ్చి త్పథి పరిశ్రమః,
పృష్ఠత స్తవ గచ్ఛన్త్యా విహారశయనే ష్వివ. ౧౦

కుశకాశశరేషీకా యే చ కణ్టకినో ద్రుమాః,
తూలాజినసమస్పర్శా మార్గే మమ సహ త్వయా. ౧౧

మహావాతసముద్ధూతం యన్మా మపకరిష్యతి,
రజో రమణ! తన్మన్యే పరార్ధ్య మివ చన్దనమ్. ౧౩

శాద్వలేషు యథా శిశ్యే వనా న్తే వనగోచర!,
కుథా స్తరణతల్పేషు కిం స్యా త్సుఖతరం తతః. ౧౪

పత్రం మూలం ఫలం యత్త్వ మల్పం వా యదివా బహు,
దాస్యసి స్వయ మాహృత్య త న్మేఽమృతరసోపమమ్. ౧౫

అనఘుఁడవగుదాముఁడా! నీవిప్పు డెవ్వరికి హితముసేయుమని చెప్పుచున్నావో మఱియు నెవ్వరినిమిత్తమయి గన్నుఁ బనంబువకు రావలదని చెప్పుచున్నావో అట్టికాసల్య దశరథుఁడు మున్నగుగురుజనులకు నీవు ఎల్లప్పుడును ఏర్యుఁడవై నారలు చెప్పుపనులు సేయుచుండుము; నేనో నిన్ననుసరించెదను. ౯

ఇట్లు సమస్తనీతులును దెలిసిననీవు, నన్నిచ్చటవిడిచి వనంబునకుఁ బోఁగూడదు.

తపస్సు సేయుటగాని, యడవిలో నుండుటగాని, స్వర్గంబులో నుండుటగాని నాకు నీతోఁగూడ కావలయునుగాని వేఱులేదు. ౧౦

నేను నీవెనుక వచ్చుచుండఁగా నెట్టికష్టనష్టములందైనను నాకు ఉద్యానంబులం దిరుగునప్పుడును బరుండియుండునప్పుడును సుఖముగానుండునట్లు సుఖముగానేయుండుదును గాని యెంతమాత్రము వలసటగలుగదు.౧౧

దారిలో నున్నదర్భ మొక్కలను ముండ్లపుబ్బలును మఱియు ముండ్లపొత్తంబు లేయున్నవో యవియన్నియును, నీసమీపంబున నుండునప్పుడు నాకు దూదియు జింకతోలు మొదలగుతొల్లినుంబోలెఁ దాఁకుటకు సుఖముగానే యుండును. ౧౨

ప్రియుఁడవగు రాముఁడా! అడవిలోఁ బెద్దగాలికిఁ బైకెగిరి నాదేహంబంతయు నంటుకొనుగుమ్ము గస్తూరిమొదలగునవి గలసిన శ్రేష్ఠంబగు సుగంధంబుగాఁ దలంచెదను. ౧౩

వనవాసంబుసేయురాముఁడా! నాకు వనమధ్యంబున లేఁతపచ్చికలు మొలిచియుండునేలపై నీతోఁగూడఁ బరుండుటకన్న నీచిత్రకంబళముతోను బైఁబఱచెదుపస్త్రములతోనుంగూడిన పాన్పులం దిచ్చట బరుండుటచే నెంతమాత్రము నెచ్చుగా సుఖంబుగలుగదు. ౧౪

వనంబున నీవు పత్రముగాని గడ్డగాని పండుగాని కొంచెముగాఁగాని యెచ్చుగాఁగాని దేని నీచేతులారఁదెచ్చియిత్తువో అది నాకమృతమువంటిది.

న మాతు ర్న పితు స్తత్ర న్మరిష్యామి న వేశ్మనః,
ఆ ర్తవా న్యుపభుఞ్జానా ఫుష్పాణి చ ఫలాని చ. ౧౬

న చ తత్ర గతఠి కించి ద్దుష్టు మర్హ్సా మి విప్రియమ్,
మత్కృ తే న చ తే శోకో న భవిష్యామి దుర్భరా. ౧౭

య స్తవ్యా సహా స స్వర్గో నిరయో య స్త్వయా వినా,
ఇతి జాన న్వరాం ప్రీతిం గచ్ఛ రామ! మయా సహా. ౧౮

అథ మా మేవ మస్యగ్రాం వనం నైవ నయిష్యతి,
విష మ్తు దైవ పాస్యామి మావిశం ద్విషతాం వశమ్. ౧౯

పశ్చా దపి హి దుఠఖేన మమ నై వా స్తి జీవితమ్,
ఉజ్ఝి తాయా స్త్వయా నాథ! త దైవ మరణం వరమ్. ౨౦

ఇమం హి సహితుం శోకం ముహూ ర్త మపి నోత్స హే,
కిం పున ర్దశ వర్షాణి త్రీణి చైకం చ దుఠఖితా. ౨౧

ఇతి సా శోకసంతప్తా విలప్య కరుణం బహు,
చుక్రోశ పతి మాయస్తా భృశ మాలిఙ్గ్య సస్వరమ్. ౨౨

సా విద్ధా బహుభి ర్వాక్యై ర్దిగ్ధై రివ గజాంగనా,

నేను వనంబున నయ్యేబుతువులం గలుగుపుష్పంబులను ధరించి ఫలంబులం దినుచు సుఖముగా నాతల్లినిగాని, నాతండ్రినిగాని,యింటినిగాని యెంతమాత్రమును స్మరింపకుండెదను. ౧౬

నీవు నన్నుఁ దోడ్కొని యడవికింబోయినవెనుక నీకెంతమాత్ర మచ్చట నానిమిత్తమయి కష్టముగాని దుఃఖముగాని గలుగదు; కావున నన్నుఁ గాపాడుట కేమియుఁ గష్టములేదు. ౧౭

రాముఁడా! నాకు నీతోఁగూడ నుండుటయే స్వర్గము; నీవు లేకుండుటయె నరకము; ఇది నామతము; నాకు నీయందుండుప్రీతి యిట్టిదనియె ఱింగి నన్నుఁ దోడ్కొని యడవికింబొమ్ము; ఇచ్చట విడువవలదు. ౧౮

నే నింతదూరము చెప్పినను, నామాటవినక యిట్లు నిన్ననుసరించుట యందు దృఢనిశ్చయముగల నన్నుఁ దోడ్కొనకయే వనంబునకుఁబోదువేని నే నెంతమాత్రము శత్రువులకు భరతాదులవశంబున నుండఁజాలను; ఇప్పుడు నీయెదుటనే విషంబుద్రావి ప్రాణంబులు విడిచెదను. ౧౯

వెనిమిటివగురాముఁడా!ఒకవేళ నేనిప్పుడు చావకున్నను, నీవు నన్ను విడిచిపోయినపిమ్మటనైనను గుఃఖంబునఁ జావవలసినదానవే; కావున నట్లు దుఃఖంబు నొందుటకంటెను నే నీవు నన్నువిడిచిపోవుసప్పుడే ప్రాణంబు విడుచుట మంచిది. ౨౦

నిన్ను విడిచియుండి యాదుఃఖమును ముహూర్తకాలమయినను సహింపఁజాలను; అట్లుండఁగా మొదటసంవత్సరములు పది, ఆపిమ్మట మూఁడు, నటుపిమ్మట నొక్కసంవత్సరమును ఇట్లు పదునాలుగుసంవత్సరములు సహింపఁజాలనని చెప్పనేల? అని సీత రామునితోఁ జెప్పినది. ౨౧

సీతాదేవి మహాదుఃఖంబున నాయాసంబునొంది యిట్లు వినువారలకును దుఃఖముగల్గునట్లు విలపించి, యంతఁ బెనిమిటియగు రాముని దృఢంబుగాఁ గవుఁగిలించుకొని గట్టిగా నేడ్చెను. ౨౨

సీతాదేవి, రాముఁడుచెప్పిన కర్ణకఠోరంబులగు నామాటలకు విషంబు

చిరసన్నియతం బాష్పం ముమో చాగ్నిమి'వారణిః. ౩౩

తస్యా స్స్ఫటికసంకాశం నారి సన్తాపసమ్భవమ్,
నేత్రాభ్యాం పరిసుస్రావ పంకజాభ్యా మి ోదకమ్. ౩౪

త చ్చై వామలచన్ద్రాభం ముఖ మాయతలోచనమ్,
పర్యశుష్యత బాష్పేణ జలోద్ధృత మివామ్బుజమ్. ౩౫

తాం పరిష్వజ్య బాహుభ్యాం విసంజ్ఞా మివ దుఃఖితామ్,
ఉవాచ సచనం రామ పరివిశ్వాసయం స్తదా. ౩౬

న దేవి! తవ దుఃఖేన స్వర్గ మ్యభిరోచయే,

నహి మే ఽస్తి భయం కించి త్స్వయంభో రివ సర్వతః. ౩౭

తవ సర్వ మభిప్రాయ మవిజ్ఞాయ శుభాననే!,
వాసం న రోచయే ఽరణ్యే శ క్తిమా నపి రక్షణే. ౩౮

య త్సృష్టా ఽసి మయా సార్ధం వనవాసాయ మైథిలి,
న విహాతుం మయా శక్యా కీర్తి రాత్మవతా యథా. ౩౯

పూసినబాణంబుల ప్రేటున కాఁడేనుంగుఁబోలె భిన్నయయి యరణి చక్కఁగా మథింపఁబడి బహుకాలముగాఁ దనలో నడంగియున్నయగ్నిం గ్రక్కునట్లు ఆమంగళశంకచే బహుకాలముగా నడంచికొనియుండిన కన్నీళ్లను విడిచెను. 23

అప్పు డాసీతాదేవికండ్లనుండి ధారగాఁ గాఱుచుండుటచేఁ గాటుకంతయుఁ బోయినందున స్ఫటికమువలె స్వచ్ఛముగానుండు కన్నీరు తడుపఁబడిన కమలంబులనుండి నీళ్లుకాఱునట్లు కాఱుచుండెను. 24

స్వచ్ఛమగుచంద్రబింబంబుంబోలెఁ జూడఁగనుచుఁ బెద్దకండ్లతోఁ గొప్పుచున్న సీతాదేవిముఖంబు గన్నీరు గ్రమ్మియుంటంజేసి జలంబునుండి వెలుపలికిఁదీయఁబడినకమలంబు లెండతాఁకఁడుగువాడువలె వాడియుండినది.

అప్పుడు రాముఁడు పరమదుఃఖంబున మూర్ఛనోయినట్లు నేలంబడి యున్నసీతాదేవిని బాహువులం గవుఁగిలించుకొని మంచిమాటలం దేర్చునిట్లని చెప్పెను. 25

సీతా! నీకు దుఃఖముగలుగుటట్టయిన నాకు స్వర్గము ప్రాప్తించినను దానింగూడ సరకుసేయను.

సమస్తజంతుజాలమును బుట్టించుటకును వానినుగుట నాయుఃపరిమాణంబును భాగ్యంబును వ్రాయుటకును దుడుమటకును గర్తయయిన బ్రహ్మదేవున కెందును భయములేనట్లు నాకు దేనివలనను భయములేదు. 26

సుందరంబగు ముఖముగల దానవగుసీతా! నేను నిన్నడవిలోఁ గాపాడుటకు శక్తుండనైనను నీమనసునందలి యభిప్రాయము నాకుఁ దెలియకుండినది కావున నింతవఱకు నీవు నాతోఁగూడ వనంబునకు వచ్చుటకు సమ్మతింపకుంటిని. 27

సీతా! నీవిట్లు అన్నివిధంబులను నాతోడఁగూడ వనములో నుండవలయునని దృఢముగా నిశ్చయించియున్నావు; కావున నెట్టికష్టమునందైనను ధైర్యంబు విడువనివాఁడు కీర్తిని విడువఁజాలనట్లు నేను నిన్నింక విడువఁజాలను. 28

ధర్మ స్తు గజనాసోరు! సద్భి రాచరితః పురా,
తం చాహ మనువర్తేఽద్య యథాసూర్యం సువర్చలా. 30

న ఖ ల్వహం న గచ్ఛేయం వనం జనకనన్దిని!,
వచనం త న్నయతి మాం పితు స్సత్యోపబృంహితమ్. 31

ఏవ ధర్మ స్తు సుశ్రోణి! పితు ర్మాతు శ్చ వశ్యతా,
అత శ్చ తం వ్యతిక్రమ్య నాహం జీవితు ముత్సహే. 32

అస్వాధీనం కథం దైవం ప్రకారై రభిరాధ్యతే,
స్వాధీనం సమతిక్రమ్య మాతరం పితరం గురుమ్. 33

యత్రయం తత్ర్తయో లోకాః పవిత్రం తత్సుసం భువి,
నాన్య దస్తి శుభాపాఙ్గే! తే నేద మభిరాధ్యతే. 34

న సత్యం దానమానౌ వా నయజ్ఞా శ్చా స్తదక్షిణాః,
తథా బలకరా స్సేతే! యథా సేవా పితు ర్హితా. 35

స్వర్గో ధనం వా ధాన్యం వా విద్యాః పుత్రా సుఖాని చ,
గురుపృ త్వనురోధేన న కించి దపి దుర్లభమ్. 36

ఏనుఁగుతొండమువంటి తొడలుగలదానవగుసీతా! భార్య పెనిమిటి యొచ్చటికిఁబోయినను, అచ్చటికిఁ దానతని వెంబడింపవలయునను నీవుచెప్పి నధర్మమును ముందు పెద్ద లాచరించినవే గాని వేఱుగాదు; నువర్చల సూర్య ననుసరించియుండలేదా? అట్లు కావున నీవును నాతోఁగూడ వనంబునకు రమ్ము. నే నాధర్మంబు ననుసరించి నిన్ను వనంబునకుఁ దోడ్కొని పోయెదను. 30

సీతా! నేను పితృవాక్యప్రకారముచే పెదనాన్న కైకేయికిఁ జెప్పినసత్య మును, తండ్రియాజ్ఞయు నన్నువనంబున క్రీడ్చుకొనిపోవుచున్నవి; కావున నే నెంతమాత్రము వెలువను; ఆవశ్యము వనమునకుఁ బోవుదును 31

మంచిపిఱుఁదులుగలసీతా! తండ్రికిని దల్లికిని విధేయుఁడుగానుండు టకన్న యధికమయినధర్మము మఱియొకటిలేదు; ఇందువలన నట్టిధర్మమును విడిచి బ్రతికియుండుట నాకిష్టముగాదు. 32

తనకాజ్ఞాదులుచేసి తాను జేసినసత్కార్యముల కప్పుడే సంతోషంబు నొందునట్టి తల్లి, తండ్రి, గురువు ఈభైవమును విడిచి మనకండ్ల కగపడక కోపసంతోషాదులు మనకుఁ దెలుప నవకాశములేకుండు భైవంబు నెట్లు నారాధింపవచ్చును. 33

సుందరములయిన కడకండ్లుగల సీతా! తల్లియుఁ, దండ్రియు, గురు వును ఈమువ్వురే ముల్లోకంబులను, వీరల నారాధించినచో ముల్లోకంబులను జయింపవచ్చును; వీరలతో సమానమయిన మఱియొకభైవ మెచ్చటనులేదు; అందుచేతనే నేను వారలనే యారాధించుచున్నాను 34

సీతా! పితృశుశ్రూష పరలోకమునకు బలముగల్గించి మేలుసేయునట్లు సత్యముగాని, దానసూనములుగాని, సరియయినదక్షిణలతోఁగూడిన యాగ ములుగాని, పరలోకమునకు బలముగల్గింపవు 35

స్వర్గముగాని, ధనముగాని, ధాన్యముగాని, విద్యలుగాని, మఱియేది గాని పితృశుశ్రూషనేయుచుండినచో నన్నయు సిద్ధించును; పితృశుశ్రూషకు సాధ్యముకాని దేదియులేదు. 36

దేవగన్ధర్వగోలోకా స్బ్రహ్మలోకాం స్తథాఽపరాన్,
ప్రాప్నువన్తి మహాత్మానో మాతాపితృపరాయణాః. 32

స మాం పితా యథా శాస్తి సత్యధర్మపథే స్థితః,
తథా వర్తితు మిచ్ఛామి స హి ధర్మ స్సనాతన. 3౮

మమ సన్నా మతి స్సీతే! త్వాం నేతుం దణ్డకావనమ్,
వసిష్యా మీతి సా త్వం మా మనుయాతుం సునిశ్చితా. 3౯

సా హి సృష్టాఽనవద్యాఙ్గి! వనాయ సుది రేఫణే!,
అనుగచ్ఛస్వ మాం భీరు! సహధర్మచరీ భవ. ౪౦

సర్వథా సదృశం సీతే! మమ స్వస్య కులస్య చ,
వ్యసనాయ మనుక్రాన్తా శాస్త్రే! త్వ మతిశోభనమ్. ౪౧

ఆరభస్వ శుభశ్రోణి! వనవాసక్షమాగ క్రియాః,
నేదానీం త్వదృతే సీతే! స్వర్గోఽపి మను రోచతే. ౪౨

బ్రాహ్మణేభ్య శ్చ రత్నాని భిక్షుకేభ్య శ్చ భోజనమ్,
దేహి చాశంసమానేభ్య స్సంత్వరస్వ చ మాచిరమ్. ౪౩

భూషణాని మహార్హాణి వరవస్త్రాణి యాని చ,
రమణీయా శ్చ యే కేచి త్క్రీడార్థా శ్చాపి వ్యుపస్కరాః. ౪౪

తలిదండ్రులకు విముఖ శుశ్రూషసేయుచుండు మహాత్ములు, దేవలోకమును, గంధర్వలోకమును, గోలోకమును, ఇతరలోకమునుంబొంది ఆట్లుక్రమముగా బ్రహ్మలోకంబు నొందుదురు. 32

ఆట్టినాతండ్రి సత్యమును ధర్మము నవలంబించి నన్నేమి యాజ్ఞాపించుచున్నాడో, నే నాప్రకారము నడుచుకొనఁగోరుచున్నాను.ఆట్లుతండ్రి యాజ్ఞ ననువర్తించుట సనాతనంబగు ధర్మము. 33

సీతా! నా కింతకుమున్ను నిన్ను దండకారణ్యమునకుఁ గొనిపోవచ్చునని తోఁచలేదు; అయితే నీవు పతివ్రత వుగావున ''నేనును వనములోనే యుండెదను'' అని నాతో నడవికిపచ్చుటకు నిశ్చయించుకొన్నావు.ఇప్పుడు నీభావము తెలిసినదిగావున నిన్నుఁ దోడ్కొనిపోయెదను. 34

మదముగప్పిన కండ్లుగలసీతా! నీవు వనంబులోనుండుటకైయే యిట్టి యతిసుందరములయిన సుకుమారావయవంబులతోఁ బుట్టియున్నావు కాఁబోలు. నీవు భయపడుస్వభావంబు గలదానవయ్యును నాతోఁగూడ రమ్ము; నీకేభయమునుగలుగదు; నాతోడ నచ్చుటనే ధర్మము నాచరించుచుండుము. 35

మనోహరంబగు రూపంబుగల సీతా! నీకిప్పుడు, భర్త ననుసరించువలెనను నీప్రయత్నముగలిగియున్నదే; ఇది నీకులంబునకు నాకులంబునకును దగినది; మిక్కిలియు మంచిది. 36

సుందరములయిన పిఱుఁదులుగలసీతా! నీవింక వనవాసంబునకుఁగా వలసినకార్యంబులం జేయుము; ఇఁక నీవులేకున్న నాకు స్వర్గమయినను ఇష్టముగాదు. 37

బ్రాహ్మణులకు నానావిధమణులను భిక్షుకులకు యథేష్టముగా భోజనమునొసంగుము; మఱియు నెవ్వరెవ్వరు దేని యాచింతురో దానినంతయు వారలకిమ్ము; జాగుసేయకుము; త్వరపడుము. 38

ఆట్లు బ్రాహ్మణులకు దానముచేసినపిమ్మట, వెలగసొమ్ములు నుత్తమములైనవస్త్రములును సుందరములును గీడింప నుపయోగించునవియునను నుప

శయనీయాని యానాని మమ చాన్యాని యాని చ,
దేహి స్వభృత్యవర్గస్య బ్రాహ్మణానా మనన్తరమ్. ౪౫

అనుకూలంతు సా భర్తు ర్జ్ఞాత్వా గమన మాత్మనః,
శీఘ్రం ప్రముదితా దేవీ దాతు మే ఽపచక్రమే. ౪౬

తతః ప్రహృష్టా ప్రతిపూర్ణ మానసా
యశస్వినీ భర్తు రవేక్ష్య భాషితమ్,
ధనాని రత్నాని చ దాతు మఙ్గనా
ప్రచక్రమే ధర్మభృతాం మనస్వినీ. ౪౭

ఇతి శ్రీమదయోధ్యాకాణ్డే త్రింశ స్సర్గః. 30.

ఏకత్రింశ స్సర్గః.

ఏవం శ్రుత్వా తు సంవాదం లక్ష్మణః పూర్వ మాగతః,
బాష్పపర్యాకులముఖ శ్శోకం సోఢు మశక్నువన్. ౧
స భ్రాతు శ్చరణౌ గాఢం నిపీడ్య రఘునన్దనః,
సీతా మువా చాతియశా రాఘవం చ మహావ్రతమ్. ౨

యది గన్తుం కృతా బుద్ధి ర్వనం మృగగజాయుతమ్,
అహం త్వా ఽనుగమిష్యామి వన మగ్రే ధనుర్ధరః. ౩

మయా సమేతో ఽరణ్యాని బహూని విచరిష్యసి,
పక్షీభి ర్మృగయూథై శ్చ సంఘుష్టాని సమన్తతః. ౪

కరణములుసుఁ బొన్పులును యానములును నావిగాని నీవిగాని యేవియు న్నవో వానినన్నిటిని మనభృత్యులకిమ్ము. అని రాముఁడు సీతతోఁ జెప్పెను. ౪౪ ౪౫

సీతాదేవి, తా నరణ్యమునకు వచ్చుటకుఁ దనచెనిమిటి సమ్మతించు టను దెలిసికొన్నంతనే మహాసంతోషంబునొంది, శీఘ్రముగాఁ బెనిమిటిచె ప్పినట్లు దానములుసేయ నారంభించెను. ౪౬

అంత మహాకీర్తిగలదియు మంచిమనస్సుగలదియునగు నాసీతాదేవి, రాముఁడుచెప్పినమాటను విని మహాసంతోషంబునొంది మనంబున వేఱుయో చనసేయుక ధార్మికులగువారలకు ధనంబులను రత్నంబులను యథేష్టంబుగా నొసంగ నారంభించెను. ౪౭

ఇది ముప్పదియవసర్గము.

ముప్పదొకటవసర్గము.

అచ్చటికి రామునితోఁగూడవచ్చియున్న మహాకీర్తిశాలియగులక్ష్మణుఁ డు అంతవఱకు సీతకును రామునకును జరిగినసంవాదమును విని "వన దేవా ములో సమర్థమయినసీత వచ్చుటకును బహుకష్టంబున రాముఁ డొప్పుకొ న్నాఁడే ఇఁక నాతేమిచెప్పునో" అని భయపడి కండ్లునిండ నీళ్లుగాఁగా దుఃఖంబుఁబట్టఁజాలక అన్నగారిపాదంబులను గట్టిగాఁ బట్టుకొని సీతను రామునింజూచి యిట్లని చెప్పెను. ౧,౨

మృగములు నేనుఁగులు వ్యాపించియుండువనంబునకుఁ బోవలసినదే యని నిర్ణయింతువేని, నేను నీకు ముందు ధనుర్ధరుఁడనై నిన్ను వెంబడించి వచ్చెదను. 3

నీవు నాచే సేవింపఁబడుచుఁ బక్షులును మృగసమూహములును ధ్వనింపఁగా మనోహరంబులయియుండు పెక్కుడవులం దిరుగఁగలవు. ౪

న దేవలోకాక్రమణం నామరత్వ మహం వృణే,
ఐశ్వర్యం వాపి లోకానాం కామయే నత్వయా వినా. ౫

ఏవం బ్రువాణ సౌమిత్రి ర్వనవాసాయ నిశ్చితః,
రామేణ బహుభి స్సాన్త్వై ర్నిషిద్ధ పున రబ్రవీత్. ౬

అనుజ్ఞాత శ్చ భవతా పూర్వ మేవ యదస్మ్యహం,
కి మిదానీం పున రిదం క్రియతేమన్నివారణమ్. ౭

యదర్థం ప్రతిషేధో మే క్రియతే గన్తు మిచ్ఛతః,
ఏత దిచ్ఛామి విజ్ఞాతుం సంశయో హి మమానఘ!. ౮

తతో ఽబ్రవీ న్మహాతేజా రామో లక్ష్మణ మగ్రతః,
స్థితం ప్రాగ్గామినం వీరం యాచమానం కృతాఞ్జలిమ్. ౯

స్నిగ్ధో ధర్మరతో వీర స్సతతం సత్పథే స్థితః,
ప్రియశ్చ ప్రాణసమో వశ్యో భ్రాతా చాపి సఖా చ మే. ౧౦

మయా ఽద్య సహ సౌమిత్రే! త్వయి గచ్ఛతి తద్వనమ్,
కో భరిష్యతి కౌసల్యాం సుమిత్రాం వా యశస్వినీమ్. ౧౧

అభివర్షతి కామై ర్యో వర్జన్యో పృథివీ మివ,

నీవులేనిచో, నాకు దేవలోకముగాని, దేవత్వముగాని, సమస్తలోకములకును బ్రభుత్వముగాని యేమియుం గక్కఱలేదు. అని లక్ష్మణుఁడు రామునితోఁ బెప్పెను. ౫

లక్ష్మణుఁడు తానును రామునివెంట నరణ్యంబునకుంబోక నిశ్చయించి యీప్రకారముచెప్పి, రాముఁడు నుంచిమాటలతో వలదనఁ జెప్పఁగా మఱల రామునితో నిట్లని చెప్పెను. ౬

నీవు మునుపే నేను నరణ్యంబునకు నీతోవచ్చుట కనుజ్ఞయిచ్చియేయున్నావు; ఆట్లుండఁగా మఱల నన్ను వనంబునకు రావలదనఁ జెప్పుచున్నావే! ఇదియేమి? ౭

పాపములేనిరాముఁడా! నేను నీతోనరణ్యంబునకు వచ్చుట కిచ్చించియుండఁగా నన్ను రావలదనఁ జెప్పుచున్నావే; ఇదియేల? దీనికిఁ గారణము నాకుఁ బెప్పవలయును; నాకు సంశయముగల్గియున్నది. అని లక్ష్మణుఁడు రామునితోఁ బెప్పెను. ౮

అంతి మహాపరాక్రమశాలియగురాముఁడు తెఱముందటఁ జేతులుమొగుడ్చుకొని "నేనును నరణ్యంబునకువచ్చెదను దీనికొనుపాయమని" ప్రార్థించుచు నిలుచున్నవానిఁ, బట్టికిష్టమునందును ఎంతెమాత్రమును వెనుకకుఁ దీయగనట్టిపరాక్రమవంతుని లక్ష్మణునిఁజూచి యిట్లనిచెప్పెను. ౯

నీవు మంచిమనసుగలవాఁడవు ధార్మికుఁడవు పరాక్రమశాలివి ఎల్లప్పుడును సన్మార్గమునందే ప్రవర్తించువాఁడవు; మఱియు నాకుఁ బ్రియుఁడవు ప్రాణసముఁడవు వశ్యుఁడవుతమ్ముఁడవు స్నేహితుఁడివును గావునినీవు నాతోఁ గూడ వత్తువేని నాకేమోసౌఖ్యమే; అందుకు సందేహములేదు. ౧౦

లక్ష్మణుఁడా! ఇప్పుడు నీవు నాతో నడవికివత్తువేని యటుపిమ్మట కౌసల్యను సుమిత్రను వీరల నిర్వుర నెవ్వరు విచారింతురు? అట్టిగావున వారలపోషణముకై నిన్ను రావలదని చెప్పినాను. ౧౧

భూమిమీఁదఁ బర్జన్యుఁడువర్షించుచుట్లు తనవారలతోఁ గ్రొత్తలన్నియుఁ

స కామపాశపర్యస్తో మహాతేజా మహీపతిః. ౧౨

సా హి రాజ్య మిదం ప్రాప్య నృప స్యాశ్వపతే స్సుతా,
దుఃఖితానాం సపత్నీనాం న కరిష్యతి శోభనమ్. ౧౩

న న్మరిష్యతి కౌసల్యాం సుమిత్రాం చ సుదుఃఖితామ్,
భరతో రాజ్య మాసాద్య కైకేయ్యాం పర్యవస్థితః. ౧౪

తా మార్యాం స్వయ మే వేహ రాజానుగ్రహణేన వా,
సౌమిత్రే! భర కౌసల్యా ముక్త మర్థ మిమం చర. ౧౫

ఏవం మమ చ తే భక్తి ర్భవిష్యతి సుదర్శితా,
ధర్మజ్ఞ! గురుపూజాయాం ధర్మ శ్చా ప్యతులో మహాన్. ౧౬

ఏవం కురుష్వ సౌమిత్రే! మత్కృతే రఘునన్దన!,
అస్మాభి ర్విప్రహీణాయా మాతు ర్నో న భవే త్సుఖమ్. ౧౭

ఏవ ముక్త స్తు రామేణ లక్ష్మణ శ్లక్ష్ణయా గిరా,
ప్రత్యువాచ తదా రామం వాక్యజ్ఞో వాక్యకోవిదమ్. ౧౮

త వైవ తేజసా వీర! భరతగ పూజయిష్యతి,
కౌసల్యాం చ సుమిత్రాం చ ప్రయతో నాత్ర సంశయః. ౧౯

కౌసల్యా బిభృయా దార్యా సహస్ర మపి మద్విధాన్,

దీర్ఘనిట్టిపరాక్రమశాలి దశరథమహారాజు ఇప్పుడిట్లు కైకేయికిలోఁబడి కామపాశంబులోఁ జిక్కుకొనియున్నాఁడు. ౧౨

ఆశ్వపతియగు కేకయరాజుకొమార్తయయిన యీకైకేయి యీరాజ్యమునంతయుఁబొంది యలుమిఁదఁ దుఃఖితులయిన తనచపతుల కెంతమాత్రమును మంచినేయదు. ౧౩

భరతుఁడును దొరతనమునొంది రాజ్యగర్వంబుఁగొని గైకేయిమతింబునం దుండవలసి వాఁడగుటవలనను దుఃఖితులయిన కౌసల్యాసుమిత్రల కెంతమాత్రము తలంపఁడు. ౧౪

లక్ష్మణుఁడా! నీవిచ్చటనేయుండి దశరథునిమనుగ్రహంబు సంపాదించిగాని, లేక నీవైయేగాని పూజ్యులగు కౌసల్యాసుమిత్రలం బోషింపుచుండుము; బదులుచెప్పక చెప్పినట్లునేఁ గుము ౧౫

లక్ష్మణుఁడా! నీవు సమస్తధర్మంబుల నెఱింగినవాఁడవు;ని వీప్రకారము నేయుదువేని నీకు నాయందుఁగలభక్తినిఁజూపి ల్లగును. మతియు మాతృపూజలన సదృశమయిన ధర్మమునుఁ బొందఁగుదువు ౧౬

లక్ష్మణుఁడా! నీధార్మికత్వముఁజూచి మహవంశముఁ బుట్టినవారలందఱు సంతసింతురు; నాకుఁగా నేను జెప్పవల్లనే గాము; మఱములేకున్నచో మనతల్లి కెంతమాత్రము సుఖము గలుగదు అని రాముఁడు లక్ష్మణునితోఁ జెప్పెను. ౧౭

అంతఁ జక్కఁగా మాటలాడఁగలిగిన లక్ష్మణుఁడు గృప్రకారము రాముఁడు మధురోపచనంబునం జెప్పినమాటలనువిని, యంత మాటలాడుటలోఁ బండితుఁడగు రాముఁజూచి యిట్లని బదులుచెప్పెను. ౧౮

రాముఁడా! నీవు మహాపరాక్రమశాలివి; నీపరాక్రమంబునకే భీయపడి భరతుఁడు కౌసల్యను సుమిత్రను శ్రద్ధతోఁ జక్కఁగా బూజింపుచుండును; ఇందుకు సందేహములేదు ౧౯

మఱియుఁ గౌసల్యను మఱియొకరు పోషింపవలయునా? ఆటిది

యస్యా స్సహస్రం గ్రామాణాం సమ్ప్రాప్త ముపజీవనమ్. ౩౦

తదాత్మభరణే చైవ మమ మాతు స్తథైవ చ,
పర్యాప్త మద్విధానాం చ భరణాయ యశస్వినీ. ౩౧
కురుష్వ మా మనుచరం వైధర్మ్యం నేహ విద్యతే,
కృతార్థోఽహం భవిష్యామి తవ చార్థ ప్రకల్పనే. ౩౨

ధను రాదాయ సశరం ఖనిత్ర పిటకాధరః,
అగ్రత స్తే గమిష్యామి పన్థాన మనుదర్శయన్. ౩౩
ఆహరిష్యామి తే నిత్యం మూలాని చ ఫలాని చ,
వన్యాని యాని చాన్యాని స్వాదూని తపస్వినామ్. ౩౪
భవాం స్తు సహ వైదేహ్యా గిరిసానుషు రంస్యతే,
అహం సర్వం కరిష్యామి జాగ్రత స్స్వపత శ్చ తే. ౩౫

రామ స్తవ్నేన వాక్యేన సుపీడితమ్ ప్రత్యువాచ తమ్,

వ్రజాఽపృచ్ఛస్వ సౌమిత్రే! సర్వ మేవ సుహృజ్జనమ్. ౩౬

యే చ రాజ్ఞో దదా దివ్యే మహాత్మా నరుణ స్స్వయమ్,
జనకస్య సుయజ్ఞే ధనుషీ రౌద్ర దర్శనే. ౩౭
అభేద్య కవచే దివ్యే తూణీ చాక్షయసాయకౌ,
ఆదిత్యవిమలౌ చోభౌ ఖడ్గౌ హేమపరిష్కృతౌ. ౩౮
సత్కృత్య నిహితం సర్వ మేత దాచార్యసద్మని,
స తవ్ మాయుధ మాదాయ క్షిప్ర మావ్రజ లక్ష్మణ!. ౩౯

ప్రసాదంబునఁజేసి ఆబిడనాశ్రయించి వారలు వేనవేలుగా గ్రామంబులనొం
దినారు; ఆబిడ నావంటివారల వేయిమందినైనం గాపాడఁగలదు. ౨౦

ఆట్లగుటంజేసి మహాకీర్తిశాలిని యగు నాకౌసల్యాదేవి తన్నును
నాతల్లిసుమిత్రను నావంటివారల నేకునుం బోషించుకొనఁగలదు. ౨౧

నన్ను సేవకునిఁగాఁ జేసికొనుము; ఇట్లుచేయుటఁ జేసి నీకర్తవ్యము
గలుగదు; దీనిచే నేనును కృతార్థుఁడ నయ్యెదను; నీకును నేను జేయుశు
శ్రూషలవలనఁ గొంత ప్రయోజనముగలుగును. ౨౨

నేను నీకు ఫలంబులఁ దాల్చి గుండలిని జిన్నగంపనుఁ దీసికొని నీకు
ముందుగా మార్గంబుఁ జూపుచుఁ బోయెదను. ౨౩

నేను నీకెల్లప్పుడును గడ్డలను ఫలంబు లను నుజీయుఁ దపసు లింకం
బుచ్చుకొను వంచియాహారంబునుం గొనితెచ్చి యిచ్చుచుండెదను. ౨౪

నీవును సీతయును గొండనెత్తి మీఁదఁ గ్రీడింపుచుండవచ్చును; నేను
నీవు మేలుకొనియుండునప్పుడును, నీవు నిద్రపోయి యుండునప్పుడును
సమస్తకార్యములనుం జేయుచుండెదను. అని లక్ష్మణుఁడు రాముని తోఁ జెప్పెను.

రాముఁడు లక్ష్మణుఁడు చెప్పినమాటలకుఁ బరమసంతోషంబునొంది య
తనిఁజూచి యిట్లని చెప్పెను.

లక్ష్మణుఁడా! ఆట్లయిన నీవిప్పుడుపోయి నీస్నేహితుల కందఱికిను
జెప్పిరమ్ము. ౨౫

లక్ష్మణుఁడా! జనకమహారాజు యాగంబున మహోత్సుఁడగు వరుణుఁడు
ప్రీతిపూర్వకంబుగా మనకొసంగిన దివ్యంబులను జూచువారలకు భయంకరం
బులు నగుశరములను దివ్యంబులు నభేద్యంబులు నగుకవచంబులును ఎప్పటి
కిని బాణంబులు తరుగకుండు నక్షయతూణీరంబులును బంగారముచే నలంక
రింపఁబడి సూర్యుండుఁబోలె వెలుంగు ఖడ్గంబులును వీనిన న్నిటిని నేను ఆ
చార్యుఁడగు విసిష్ఠునింట నుంచియున్నాను. నీవుపోయి వానిన న్నింటినిఁ దీ
సికొని శీఘ్రముగారమ్ము. అని రాముఁడు లక్ష్మణునకుఁ జెప్పెను. ౨౬-౨౯

స సుహృజ్జన మామన్త్ర్య వనవాసాయ నిశ్చితః,
ఇక్ష్వాకుగురు మామన్త్ర్య జగ్రాహాఽయుధ ముత్తమమ్. 30

త ద్దివ్యం రాజశార్దూల సత్కృతం మాల్యభూషితమ్,
రామాయ చకర్ష యామాస సౌమిత్రి స్సర్వ మాయుధమ్. 31

త మువా చాథ్మవా న్రామ ప్రీత్యా లక్ష్మణ మాగతమ్,

కాలే త్వ మాగత స్సౌమ్య! కాంక్షి తే మమ లక్ష్మణ!. 32

అహం ప్రదాతు మిచ్ఛామి య దిదం మామకం ధనమ్,
బ్రాహ్మణేభ్య స్తపస్వీభ్య స్త్వయా సహ హ నైష్ఠవ!. 33
వస న్నేహ దృఢం భక్త్యా గురుషు ద్విజ సత్తమాః,
తేషా మపి చ మే భూయ స్సర్వేషాం చోపజీవినామ్. 34

వసిష్ఠపుత్ర ంతు సుయజ్ఞ మార్యం
త్వ మానయాశు ప్రవరం ద్విజానామ్,
అగ్నిప్రయాస్యామి వనం సమస్తా
నథర్వచ్ఛ శిష్టా సపరాక్ ద్విజాతీ. 35

ఇతి శ్రీమదయోధ్యాకాణ్డ ఏకత్రింశ స్సర్గః. 31.

ద్వా త్రిం శ స్స ర్గ ః.

తత శ్శాసన మాజ్ఞాయ భ్రాతు శ్శుభతరం ప్రియమ్,
గత్వా స ప్రవివే శాశు సుయజ్ఞస్య నివేశనమ్. 1

అట్లు లక్ష్మణుఁడు ఐనంబులోనుండి నిశ్చయించి స్నేహితులయొద్దకుఁ బోయి వారలవీడ్కొని యిక్ష్వాకులకులాచార్యుఁడైన వసిష్ఠునిగృహంబుననుండు నుత్తమంబులయిన యాయుధంబులం దీసికొనివచ్చెను. 30

లక్ష్మణుఁడు స్వర్గంబునఁబుట్టినవియు గొప్పరాజులచేఁ బూజింపఁబడి నవియుఁ బుష్పమాలికలచే నలంకృతంబులునగు నాయాయుధంబులన్నింటిని రామునకుం జూపెను. 31

మహాధైర్యశాలియగు రాముఁడు అట్లాయుధంబులం దీసికొనివచ్చిన లక్ష్మణుఁజూచి సంతోషించి యిట్లని చెప్పెను.

సౌమ్యుఁడవగులక్ష్మణుఁడా! నేను నీకెగురుసూచుచున్నాను. తగినకాలములోనే నీవును వచ్చినావు 32

శత్రువులఁ దపింపఁజేయునట్టి లక్ష్మణుఁడా! నేను నీతోఁగూడ నాధనమునంతయుఁ దపస్వులకును బ్రాహ్మణులకు నివ్వఁగోరుచున్నాను. 33

ఇచ్చటనుండు దృఢభక్తిగల మహాత్ములైనబ్రాహ్మణులకును నాయాశ్రితులకందఱికును ఎప్పటికంటె నధికముగా దానముసేయఁగోరుచున్నాను. 34

నీ విప్పుడు పోయి బ్రాహ్మణశ్రేష్ఠుఁడును బూజ్యుఁడు నగు వసిష్ఠపుత్రుఁడయిన సుయజ్ఞునిమాత్రము శీఘ్రముగాఁ బిలుచుకొనిరమ్ము.

నేను వసిష్ఠపుత్రుఁడగు నాసుయజ్ఞుని మఱియు మహాత్ములయిన యితరబ్రాహ్మణులనుఁ బూజించి యటుపిమ్మట నరణ్యంబునకుఁ బోయెదను. అని రాముఁడు, లక్ష్మణు నాజ్ఞాపించెను. 35

ఇది ముప్పదొకటవసర్గము.

ముప్పదిరెండవసర్గము.

అంత నాలక్ష్మణుఁడు మంగళకరంబును బ్రియంబునగు తనయన్నగారి యాజ్ఞల శిరసావహించి శీఘ్రంబుగా సుయజ్ఞునియింటికిం బోయెను. 1

తం విప్రమగ్న్యగారస్థం వన్దిత్వా లక్ష్మణోఽబ్రవీత్,

సఖేఽభ్యాగచ్ఛ పశ్య త్వం వేశ్మ దుష్కరకారిణః. 1

తతః స్నాత్వా ముపాస్యాథ గత్వా సౌమిత్రిణా సహ,
జుష్టం తే తాప్యవిశ ల్లక్ష్మ్యా రమ్యం రామనివేశనమ్. 3

తమాగతం వేదవిదం ప్రాఞ్జలి స్సీతయా సహ,
సుయజ్ఞ ముపచక్రామ రాఘవోఽగ్నిం మి వార్చితమ్. 2

జాతరూపమయై ర్ముఖ్యై ర్భద్రాసనై రలఙ్కృతై శ్శుభైః,
సహేమసూత్రై ర్మణిభి ర్కేయూరై ర్వలయై రపి. 4
అన్యై శ్చ రత్నై ర్బహుభి ర్మహార్హై ప్రత్యపూజయత్,

సుయజ్ఞం సత దోవాచ రామ స్సీతాప్రచోదితః. 5

హారం చ హేమసూత్రం చ భార్యాయై మే హరయ,
రళనాం చాధునా సీతా దాతు మిచ్ఛతి తే సఖే!. 2

అఙ్గదాని విచిత్రాణి కేయూరాణి శుభాని చ,
ప్రయచ్ఛతి సఖే! తుభ్యం భార్యాయై గచ్ఛతీ వనమ్. 7

పర్యఙ్క మగ్ర్యా స్తరణం నానారత్నవిభూషితమ్,
త మే పీచ్ఛతి వై దేహీ ప్రతిస్థాపయితుం త్వయి. 8

లక్ష్మణుఁడు, అగ్నిహోత్రగృహంబులోనున్న సుయజ్ఞుఁజూచి సమస్కరించి యిట్లనిచెప్పెను.

స్నేహితుఁడవగు సుయజ్ఞుఁడా! రాముఁడు నివాసంబు నేయఁబోవుచున్నాఁడు. నీవిప్పుడతనియింటికిఁబిచ్చి గుస్తరంబయిన యతనికార్యముఁ జూడుము. అని లక్ష్మణుఁడు సుయజ్ఞునకుఁ జెప్పెను. 2

అంత సుయజ్ఞుఁడు, శీఘ్రముగా సంధ్యానందరముచేసి, లక్ష్మణునితోడఁ బోయి లక్ష్మీసంహస్రంబును పదునీయంబుగు రామగృహముఁ బ్రవేశించెను. 3

అల్లువచ్చి హుతంబగు నగ్నిహోత్రంబుచెందంబుసం దేజరిల్లుచున్న వేదవేత్తకుగు సుయజ్ఞుని రాముఁడు చేమోడ్పులించి సీతతోఁగూడఁ బ్రదక్షిణంబుచేసెను. 4

అంత రాముఁడు శ్రేష్ఠములయిన బంగారుబాహుపురులును మణులు చెక్కినబాహుపురులును, సుందరములయిన కుండలంబులును, బంగారుతోఁగట్టిన మణిసరములును, గంకణంబులును, ఇంకనితరములయిసమణులనేకంబులును సుయజ్ఞున కొసంగెను. 5

అంత రాముఁడు సీత ప్రేరింపఁగా సుయజ్ఞుంజూచి, యిట్లనిపలికెను. 6

సౌమ్యుఁడవగు సుయజ్ఞుఁడా! సీత యిప్పుడు నిభార్యకు హారమును, బంగారుమెడనూలును, మొలనూలును ఇవ్వఁగోరియున్నది; వీనిం దీసికొనిపోయి యాబిడకిమ్ము. 7

స్నేహితుఁడా! ఇప్పు డీసీత వనంబునకుఁ బోవుచున్నది; కావున, నీభార్యకై నీచేతికి నానావిధమణిఖచితంబులౌటచే నానావర్ణములయిన బాహుపురులను పట్టిబంగారు బాహుపురులను ఇచ్చుచున్నది. 8

శ్రేష్ఠమయిన యాస్తరణవస్త్రముగల్గి నానావిధమణుల నలంకృతంబైన యాపాన్పునుంగూడ సీత నీ కియ్యఁగోరుచున్నది. 9

నాగ శ్శత్రుంజయో నామ మాతులో యం దదా మమ,
తం తే గజసహస్రేణ దదామి ద్విజస త్తమ!. ౧౦

ఇ త్యుక్త స్తు హి రామేణ సుయజ్ఞ శ్చ ప్రతిగృహ్య తత్,
రామలక్ష్మణ సీతానాం ప్రయయౌ రాజ శేషభృత్. ౧౧
అథ భ్రాతర మన్యగ్రం ప్రియం రామ ప్రియం వదః,
సౌమిత్రిం త మువా చేదం బ్రహ్మేవ త్రిదశేశ్వరమ్. ౧౨

అగ స్త్యం కౌశికం చైవ తా వుభౌ బ్రాహ్మణో త్తమౌ,
అర్చయా హూయ సౌమిత్రే రతై్న స్సస్యమి వామ్బుభిః.౧౩

తర్పయస్వ మహాబాహో! గోసహస్రై శ్చ మానద!,
సువర్ణై రజతై శ్చైవ మణిభి శ్చ మహాధనైః. ౧౪

కౌసల్యాం చ య ఆశీర్భి ర్భక్తి పర్యుపతిష్ఠతి,
ఆచార్య స్తై త్తిరీయాణా మభిరూప శ్చ వేదవిత్. ౧౫

తస్య యానం చ దాసీశ్చ సౌమిత్రే! సమ్ప్రదాపయ,
కౌశేయాని చ వస్త్రాణి యావ త్తుష్యతి స ద్విజః. ౧౬
సూత శ్చిత్రరథ శ్చార్య స్సచివ స్సుచిరోషితః,

తోష యైనం మహార్హై శ్చ రతై్న ర్వస్తై ర్ధనై స్తథా. ౧౭
పశుకాభి శ్చ సర్వాభి ర్గవాం దశశతేన చ,
యే చేమే కఠకాలాపా బహవో దణ్డమాణవాః. ౧౮
నిత్యస్వాధ్యాయశీలత్వా న్నాన్య త్కుర్వన్తి కించన,

నాకు నామేనమామయిచ్చిన శత్రుంజయం బనుగజం బొకటిగలదు; దానిని ఇంక వేయియేనుంగులనుండేర్చి నీకొసంగెదను. అని రాముఁడు, సుయజ్ఞునితోఁ జెప్పెను. ౧౦

ఆసుయజ్ఞుఁడు, రామునిమాటలు విని వానిసన్నింటిని బ్రతిగ్రహించి, రామసహను లక్ష్మణసహను సీతసహను మంగళాశీర్వచంబు లొసంగెను. ౧౧

అంత ప్రియభాషియగు రాముఁడు, ఏమఱుపాటులేనివాఁడునుఁ బ్రియుఁడును దమ్ముఁడుగాఁగు లక్ష్మణుంజూచి బ్రహ్మదేవుఁడు దేవేంద్రున కాజ్ఞాపించునట్లు ఇట్లనియాజ్ఞాపించెను ౧౨

లక్ష్మణుఁడా! నీవుపోయి అగస్త్యుని, విశ్వామిత్రుని ఈయిద్దఱు బ్రాహ్మణోత్తములనుం దీసికొనివచ్చి పైరును నీళ్లతోడంబోలె వారల రత్నములతోఁ బూజింపుము. ౧౩

మానంబుఁ గాపాడుకొనుట్టి లక్ష్మణుఁడా! మఱియు వారలకుఁ బెక్కువేలయావులను బంగారమును వెండియు నొసంగి సంతోషంబుగలుగునట్లు నేయుము ౧౪

ఎవ్వఁడెల్లప్పుడును శ్రద్ధతోఁ గౌసల్య నాశీర్వదింపుచుండునో, ఆట్టితైత్తిరీయాఖం జగువువారల యుపాధ్యాయుఁడును, బండితుఁడు, వేదంబులు తెలిసినవాఁడు. ౧౫

లక్ష్మణుఁడా! ఆబ్రాహ్మణుఁడు తృప్తిఁబొందువఱకు ఆతనికి వాహనంబులును దాసీలును బట్టుపుట్టల నొసంగుము. ౧౬

చిత్రరథుఁడను సారథియు, మనతండ్రిదశరథమహారాజునకుఁ గావలసినవాఁడు; బహుకాలముగా మనయింట నున్నవాఁడు.

నీ వితనికి ఉత్తమంబులగు మణులును వస్త్రంబులును ధనంబులు అన్ని సన్నివేశంబులు వేయియావులు నొసంగి సంతోషము గల్గునట్లు నేయుము.

మఱియు, నీకఠశాఖాధ్యయనించువారలును గాలాపశాఖాధ్యయనించువారలను సనేకులు పలాశదండధారులగు బ్రహ్మచారులను వీరలందఱు

అలసా స్సాధుతామాశ్చ మహతాం చాపి సమ్మతాః. ౧౯

తేషా మశీతియానాని రత్నపూర్ణాని దాపయ,
శాలివాహసహస్రం చ ద్వేశతే భద్రకాం స్తథా. ౨౦
వ్యక్తజ్ఞానార్థం చ సౌమిత్రే! గోసహస్ర ముపాకురు,

మేఖలీనాం సుహృత్సఙ్ఘ కౌసల్యాం సముపస్థితః. ౨౧
తేషాం సహస్రం సౌమిత్రే! ప్రత్యేకం సమ్ప్రదాపయ,

అమ్బాచ యథాచ సా నన్దే త్కౌసల్యా మను గామినామ్. ౨౨
తథా ద్విజాతీ నుర్వాం స్తా న్లక్ష్మణార్చ్చయ సర్వశః,

తత స్స పురుషవ్యాఘ్ర స్తత్ధనం లక్ష్మణ స్సహ్యమ్. ౨౩
యథోక్తం బ్రాహ్మణేన్ద్రేణా సుదదా ద్ధనదో యథా,

అథాఽబ్రవీ ద్భాష్పగళాం స్సిద్ధార్థ శ్శోకజీవినః. ౨౪
సమ్ప్రదాయ బహు ద్రవ్య మేకైక స్యోపజీవనమ్,

లక్ష్మణస్య చయ ద్వేశ్మ గృహం చ యదిదం మమ. ౨౫
అయోధ్యాం కావ్య మేకైకం యావదాగమనం మమ,

ఇత్యుక్త్వా దుఃఖితం సర్వం జనం తముపజీవినమ్. ౨౬
ఉవా చేదం ధనాధ్యక్షం ధన మానీయతా మితి,

నెల్లప్పుడు వేదాధ్యయనముచేయుచుందురు; మఱి యేకార్యమునుం గొంచె మయిసం జేయువారలుకారు. ౧౮

వారలు కొంచెము సోమరులు; రుచ్యమయిన యాహారమును గోరుచుందురు, పూజ్యులయినవారలుగూడ వారల సమ్మానింపుచుందురు. ౧౯

వారలకు, ఎనుబడిబండ్లమణులును ధాన్యమును మోయుపృషభంబులు వేయింటిని, ఇన్నూఱు గున్నెడు నెద్దులను ఇమ్ము. ౨౦

లక్ష్మణుఁడా! వారలకు భోజనంబునకుఁ బాలుఁ బెరుఁగు నేయి మొదలగువానికొఱకై వేయిగోపులనిమ్ము.

మఱియు సేవకులు బ్రహ్మచారులు కౌసల్య నాశ్రయించియున్నవారు.

లక్ష్మణుఁడా! వారలకుఁ బ్రతిమనిషికిని, వేయిగోపులచొప్పున నొసంగుము.

లక్ష్మణుఁడా! మనతల్లి కౌసల్య సంతోషించుగాక. నీవన్ని విధంబులను ఆబ్రాహ్మణులనందఱం బూజింపవలయును. అని రాముఁడు లక్ష్మణునితోఁ జెప్పెను. ౨౨

అంతఁ బురుశ్రేష్ఠుఁడగు నాలక్ష్మణుఁడు కుబేరుండుఁబోలె నాధన మంతయు రాముఁడుచెప్పినట్లు తానే బహుశ్రద్ధతో బ్రాహ్మణోత్తముల కొసంగెను. ౨౩

అంత రాముఁడు తనయెదుటఁ గన్నీళ్లడంచుకొనుచు (గన్నీళ్లుగార్చుచు) నిలుచున్నపరిచారకులంబూచి వారలు జీవించుటకై యొకొక్కనికి నధికముగా ధనంబొసంగి యిట్లని చెప్పెను. ౨౪

మీరు నేను వచ్చువఱకు నాయింటను లక్ష్మణునింటను ఎవ్వరులేరట్లు సేయక యెల్లప్పుడునుగావలియుండి కాపాడుచుండవలయును. అని రాముఁడు నౌకరులకుం జెప్పెను. ౨౫

రాముఁడు దుఃఖము నొందియున్న పరిచారకులకుంజెప్పి యంతధనాధికారింబూచి ధనమును దీసికొనిరమ్ము. అని యాజ్ఞాపించెను. ౨౬

తతో ఽస్య ధన మాజహ్రు స్సర్వ మే వోపజీవినః. 12
స రాశి స్సుమహాం స్తత్ర దర్శనీయో హ్యదృశ్యత,

తత స్సు పురుషవ్యాఘ్ర స్తద్ధనం సమలఙ్కృతః. 13
ద్విజేభ్యో బాలవృద్ధేభ్యో కృపణేభ్యో హ్యదాపయత్,
త త్రాఽసీ త్పిఙ్గళో గార్గ్య స్త్రిజటో నామ వై ద్విజః. 14
ఉఞ్ఛవృత్తి ర్వనే నిత్యం ఫాలకుద్దాలలాఙ్గలీ,

తం వృద్ధం తరుణీ భార్యా బాలా నాదాయ దారకాన్. 15
అబ్రవీ ద్బ్రాహ్మణం వాక్యం దారిద్ర్యే ణాభిపీడితా,
అపాస్య ఫాలం కుద్దాలం కురుష్వ వచనం మమ. 16
రామం దర్శయ ధర్మజ్ఞం యది కించి దవాప్స్యసి,

స భార్యావచనం శ్రుత్వా శాటీ మాచ్ఛాద్య దుశ్ఛదామ్. 17
స ప్రతిష్ఠత పన్థానం యత్ర రామనివేశనమ్,

భృగ్వఙ్గిరస్సమం దీప్త్యా త్రిజటం జనసంసది. 18
ఆపఛ్చమాయాగ కశ్యో యా నైనం కశ్చి దవారయత్,

స రాజపుత్ర మాసాద్య త్రిజటో వాక్య మబ్రవీత్. 19
నిర్ధనో బహువుత్రో ఽస్మి రాజపుత్ర! మహాయశః!,
ఉఞ్ఛవృత్తి ర్వనే నిత్యం ప్రత్యవేక్ష స్వ మా మితి. 20

అంతఁ బరిచారకు లీరామునిధనసమునంతయుఁ గొనితెచ్చిరి. ౨౭

ఆధనరాశి మిక్కిలియుఁ గొప్పదికావునఁ, జూపరుల కచ్చెరువుగల్గించు చుండినది.

అంతఁ బుగుఁశ్రేష్ఠుఁడగు నారాముఁడు లక్ష్మణునిఁగూడి యాధనము సంతయుఁ దరిద్రబ్రాహ్మణులయిన బాలురకు వృద్ధులకు నొసంగెను. ౨౮

ఆడవిలో నెల్లప్పుడును జిన్నగొడ్డలియును గుద్దలియును దోఁటియును దరించి, కందమూలాదులు త్రవ్వుకొని ఫలములు గోసికొనియుఁ జీవించుచుండువాఁడును, బింగళవర్ణుఁడునగు త్రిజటుఁడను దరిద్రబ్రాహ్మణుఁ డొక్కఁడు దైవవశంబున నప్పు డక్కడ నుండెను. ౨౯

యాపవసవితిమగు సతనిభార్య దారిద్ర్యంబునకుఁ గుందుచు, బాలురను కొడుకులఁదీసికొని వృద్ధుఁడగు నాత్రిజటుఁ జేరఁజని యిట్లని చెప్పినది.

ఇప్పు డీగొడ్డలిని పాఱవైచి నేను జెప్పునట్లునీయుము. ౩౦

రాము నొద్దకుఁబోయి నీకుటుంబము నతనికిఁజూపి నీదారిద్ర్యమును జెప్పుకొనుము. అతఁడు మిక్కిలియుఁ ధార్మికుఁడు; నీవట్లు సేయుదువేని నీకేమైన నిచ్చును.

ఆత్రిజటుఁడు భార్యచెప్పినమాటను విని మిక్కిలియుఁ జీర్ణమయి యయిండుటఁజేసి కప్పుకొన వలవిగానివస్త్రంబుఁ గప్పుకొని, రాముని గృహాం బుండుమార్గంబుఁబట్టి పోయెను. ౩౨

అట్లు జనసమూహంబున నాత్రిజటుండు బ్రహ్మవర్చస్సుచేత సూర్యుం గిరనులుంబోలె వెలుంగుచున్నవాఁడుగావున నతఁడు రామగృహంబులోనికిఁ బోరఁగా నయిదవతొట్టికట్టవఱకును ఎవ్వరు నడ్డగింపరైరి. ౩౩

ఆత్రిజటుండు రాచకొమరుఁడగు రాముంజేరఁజని "రాజపుత్రుఁడా! నీహాకీర్తిగలవాఁడవు; నేనుదరిద్రుఁడను; పెక్కుకొడుకులుగలవాఁడను; నీదునువసనంబునధాన్యంబునొక్కొకటిగా నేరుకొనిజీవించుచున్నాను; నీమీఁదఁ గొంచెము దృష్టియుంచుము" అని యిట్లని చెప్పెను. ౩౪.౩౫

తమువాచ తతో రామగి పరిహాససమన్వితమ్,
గవాం సహస్ర మప్యేకం నతు విశ్రాణితం మయా. 3౬
పరిక్షీపసి దణ్డేన యావత్తాన వవాప్నుసి,

స శాటీం త్వరితగి కట్యాం సమ్భ్రి న్నగి పరివేష్ట్య తామ్. 3౭
ఆవిధ్య దణ్డం చిక్షేప సర్వప్రాణేన వేగితః,

స తీర్త్వా సరయూపారం దణ్డ స్తస్య కరా చ్చ్యుతః. 3౮
గోవ్రజే బహుసాహస్రే సపా తోక్షణసన్నిధౌ,

తం పరిష్వజ్య ధర్మాత్మా ఆ తస్మా త్సరయూతటాత్. 3౯
ఆనయామాస తా గోపై స్త్రిజట స్యాశ్రమం ప్రతి,

ఉవాచ స తతో రామ స్తం గార్గ్య మభిసాన్త్వయన్. ౪౦

మన్యు ర్నఖలు కర్తవ్యగి పరిహాసో హ్యయం మమ,

ఇదం హి తేజ స్తవ యద్దురత్యయం
తత దేవ జిజ్ఞాసితు మిచ్ఛతామయా. ౪౧
ఇదం భవా నర్థ మభిప్రచోదితో
వృణీష్వ కిం చే దపరం వ్యవస్యతి,
బ్రవీమి సత్యేన న తేఽస్తి యన్మృషా
ధనం హి యద్య న్మమ విప్రకారణాత్. ౪౨
భవత్సు సమ్య క్ప్రతిపాదనేన త
త్ప్రయాఽర్జితం ప్రీతియశస్కరం భవేత్,

అంత రాముఁడు, అత్రిజటుఁజూచి పరిహాసంబుగా నిట్లనిచెప్పెను. నేను నీకు వేయిగోవులనైనను ఇవ్వను. 31

నీవు కొయ్యను విసరివేయఁగా నది యెంతదూరముపోవునో అంతదూరములో నుండఁదగినగోవులను నీకిత్తును.అని రాముఁడు త్రిజటునకుఁ జెప్పెను.

అంత నాత్రిజటుండు సంతోషంబునొంది వేగిరపాటున నావస్త్రంబు మొలకుఁజుట్టుకొని వేగంబుగ దండంబు గిరగిరఁ ద్రిప్పి తనయావద్బలమును బూని విసరివైచెను. 32

అట్టు లాత్రిజటుండువైవఁగా నాదండంబు సరయూనది యావలి గట్టును దాఁటి పెక్కువేలగోవుల నతిక్రమించి, యూఁబోతుసమీపమునఁ బడెను. 33

ధర్మాత్ముఁడగురాముఁడు, అత్రిజటుఁజూచి గౌఁగిలించుకొని సరయూనదిగట్టున నతని కొయ్యపడినచోటునుండి యావావుల నన్నిటిని గొల్లవాండ్రచే నాత్రిజటుని యాశ్రమంబునకుఁ దోలించెను. 34

అంత రాముఁడు గార్గ్యుఁడగు నాత్రిజటుని మంచిమాటల ననునయింపుచు నిట్లని చెప్పెను. 80

కోపము నేయకుము. నేను వినోదముగా నీమాటం జెప్పినానుగాని వేఱుగాదు.

నీతేజంబు మిక్కిలి నధికంబుగా నుండుటంజూచి దానింజక్కఁగాఁ దెలిసికొనఁగోరి, నేను నీకు ''కొయ్యను ద్రిప్పివై వు'' మని చెప్పినాను; మఱియేమియుఁగాదు; నీ కింక నేమైనఁ గావలయునని గోర్కెయుండునేని దానిఁజెప్పుము; ఇచ్చెదను. 81

నేను సత్యముగాఁ జెప్పుచున్నాను; నీకు సంకోచ మక్కఱలేదు; నాధన మేదేదియున్నదో,ఆదియంతయు బ్రాహ్మణులకొఱకే గాని వేఱుగాదు; మీయం దది చక్కఁగా వినియోగపడునేని, నేనుసంపాదించినది సుప్రయోజనమై నాకు సంతోషంబును గీర్తియును గలుగును. అని రాముఁడు త్రిజటునకుఁ జెప్పెను. 82

తత స్సభార్య స్త్రిజటో మహాముని
ర్గవా మసేకం ప్రతిగృహ్య మోదితః. ౪౩
యశో బలప్రీతిసుఖోపబృంహిణీ
స్తదాఽఽశిషః ప్రత్యనద న్మహాత్మనః,
స చాపి రామగ ప్రతిపూర్ణ మానసో
మహాద్ధనం ధర్మబలై రుపార్జితమ్. ౪౪
నియోజయామాస సుహృజ్జనేఽచిరా
ద్యథార్హ్హసమ్మానవచః ప్రచోదితః,
ద్విజ స్సుహృ ద్భృత్యజనోఽథవా తదా
దరిద్రభిక్షాచరణ శ్చ మోఽభవత్. ౪౫
న తత్ర కశ్చి న్న బభూవ తర్పితో
యథార్హ్హసమ్మాననదానసమ్భ్రమైః.
ఇతి శ్రీమదయోధ్యాకాణ్డే ద్వాత్రింశ స్సర్గః. 32.

త్రయస్త్రింశ స్సర్గః.

దత్వా తు సహ వై దేహ్యా బ్రాహ్మణేభ్యో ధనం బహు,
జగ్మతుః పితరం ద్రష్టుం సీతయా సహ రాఘవౌ. ౧
తతో గృహీతే దుష్ప్రేక్ష్యే త్వశోభేతాం తదాయుధే,
మాలాదామభి రాబద్ధే సీతయా సమలఙ్కృతే. ౨

తతగ ప్రాసాదహర్మ్యాణి విమానశిఖరాణి చ,
అధిరుహ్య జన శ్శీఘ్ర మసుదాసీనో వ్యలోకయత్. 3

నహి రథ్యా స్సన్న శక్యన్తే గన్తుం బహుజనాకులాః,

అంత మహామునియగు త్రిజటుండును, అతనిభార్యయు నాయాపులం బుచ్చుకొని సంతోషించి, మహేమియుంగోరక మహాత్ముడగురామునకుఁ గీర్తియు బలంబును సంతోషంబును సుఖంబును వృద్ధిఁబొందునట్లు ఆశీర్వచనంబు లొసంగిరి. ౪౩

అంత రాముఁడు పూర్ణంబగుమనంబున వారివారికిఁ దగునట్లు సమ్మానవాక్యంబులాడి తాను ధర్మంబు దప్పక పరాక్రమంబున సంపాదించిన ధనమునంతయు స్నేహితుల కిమ్మని యాజ్ఞాపించెను. ౪౪

ఆయోధ్యయందు బ్రాహ్మణుఁడుగాని రాముని స్నేహితుఁడుగాని యతనిభృత్యజనముగాని బిచ్చమెత్తుకొనువారుగాని యందఱును రాముని వలన యథోచితగౌరవంబును ధనంబును గోవులనుంబొందిమహాసంతోషంబు నొందిరి. ౪౫

ఇది ముప్పదిరెండవసర్గము.

ముప్పదిమూఁడవసర్గము.

రామలక్ష్మణులు సీతతోఁగూడ నట్లు బ్రాహ్మణులకు యథేష్టంబుగా ధనంబొసంగి యంత ఆదశరథుఁ జూచుటకై సీతనుం దీసికొనిపోయిరి. ౧

అంత నారామలక్ష్మణులు పుష్పమాలికల నలంకరింపఁబడిన ధనుఃఖడ్గాద్యాయుధంబుల గ్రహింపఁగా నవి దేఖిచూచి నలవిగాక సీతసమీపంబున నుండుటంజేసి మిక్కిలియుఁ బ్రకాశించినవి. ౨

అంత రామునిపట్టాభిషేకంబుకై యలంకరింపఁబడుచున్నయుండు జనులందఱు సంతోషంబువిడిచి రాజగృహంబులదేవాలయంబులను, విమానశిఖరంబులను ఎక్కి చూచుచుండిరి. ౩

మార్గములలో జను లధికముగా నుండుటవలన అందుఁబోవుటకు వీలు

తత స్సభార్య స్త్రిజటో మహాముని
ర్గవా మసీకం ప్రతిగృహ్య మోదితః. ౪౩
యశో బలప్రీతిసుఖోపబృంహిణీ
స్తదాఽఽశిషః ప్రత్యనద న్మహాత్మనః,
స చాపి రామఃి ప్రతిపూర్ణ మానసో
మహాద్ధనం ధర్మబలై రుపార్జితమ్. ౪౪
నియోజయామాస సుహృజ్జనేఽచిరా
ద్యధార్హ్యసమ్మానవచః ప్రచోదితః,
ద్విజ స్సుహృ ద్భృత్యజనోఽథవా తదా
దరిద్రభిక్షాచరణ శ్చ యోఽభవత్. ౪౫
న తత్ర కశ్చి న్న బభూవ తర్పితో
యథార్హ్యసమ్మాననదానసమ్భ్రమైః.
ఇతి శ్రీమదయోధ్యాకాణ్డే ద్వాత్రింశ స్సర్గః. 32.

త్రయస్త్రింశ స్సర్గః.

దత్వా తు సహ వైదేహ్యా బ్రాహ్మణేభ్యో ధనం బహు,
జగ్మతుః పితరం ద్రష్టుం సీతయా సహ రాఘవౌ. ౧
తతో గృహీతే దుష్పేక్షే త్వశోభేతాం తదాయుధే,
మాలాదామభి రాబద్ధే సీతయా సముపస్కృతే. ౨

తతఃి ప్రాసాదహర్మ్యాణి విమానశిఖరాణి చ,
అధిరుహ్య జన శ్శీఘ్ర మసుదాసీనో వ్యలోకయత్. 3

నహి రథ్యా స్సన్న శక్యన్తే గన్తుం బహుజనాకులాఃి,

అంత మహామునియగు త్రిజటుండును, ఆతనిభార్యయు నాయూవులం బుచ్చుకొని సంతోషించి, మఱేమియుంగోరక మహోత్సుడగురామునకుఁ గీర్తియు బలంబును సంతోషంబును సుఖంబును వృద్ధిఁబొందునట్లు ఆశీర్వచనంబు లొసంగిరి. ౪౩

అంత రాముఁడు పూర్ణంబగుమనంబున వారివారికిఁ దగునట్లు సమ్మానవాక్యంబులాడి తాను ధర్మంబు దప్పక పరాక్రమంబున సంపాదించిన ధనముసంతయు స్నేహితుల కిమ్మని యాజ్ఞాపించెను. ౪౪

ఆయోధ్యయందు బ్రాహ్మణుఁడుగాని రాముని స్నేహితుఁడుగాని యతనిభృత్యజనముగాని బిచ్చమెత్తుకొనువారుగాని యందఱును రాముని వలన యధ్రోచితగౌరవంబును ధనంబును గోవులనుంబొంది మహాసంతోషంబు నొందిరి. ౪౫

ఇది ముప్పదిరెండవసర్గము.

ముప్పదిమూఁడవసర్గము.

రామలక్ష్మణులు సీతతోఁగూడ నట్లు బ్రాహ్మణులకు యథేష్టంబుగా ధనంబొసంగి యంత ఆదశరథుఁ జూచుటకై సీతనుం దీసికొనిపోయిరి. ౧

అంత నారామలక్ష్మణులు పుష్పమాలికల నలంకరింపఁబడిన ధనుఃఖడ్గాద్యాయుధంబుల గ్రహింపఁగా నవి దేవిచూడ నలవిగాక సీతసమీపంబున నుండుటంజేసి మిక్కిలియుఁ బ్రకాశించినవి. ౨

అంత రామునిపట్టాభిషేకంబుకై యలంకరింపఁబడియుండు జనులందఱు సంతోషంబువిడిచి రాజగృహంబులదేవాలయంబులను, విమానశిఖరంబులను ఎక్కి చూచుచుండిరి. ౩

మార్గములలో జను లధికముగా నుండుటవలన అందఱుబోవుటకు వీలు

ఆరుహ్య తస్మా త్ప్రాసాదా న్దీనా గతి పశ్యన్తి రాఘవమ్. ౪

పదాతిం వర్జితచ్ఛత్రం రామం దృష్ట్వా జనా స్తదా,
ఊచు ర్బహువిధా వాచ శ్శోకోపహతచేతసః. ౫

యం యా న్త మనుయాతి స్మ చతురఙ్గబలం మహత్,
త మేకం సీతయా సార్ధ మనుయాతి స్మ లక్ష్మణః. ౬

ఐశ్వర్యస్య రసజ్ఞస్య న్మిత్రాణాం చైవ కామదః,
నేచ్ఛ త్యే వానృతం కర్తుం పితరం ధర్మగౌరవాత్. ౭

యా న శక్యా పురా ద్రష్టుం భూతై రాకాశగై రపి,
తా మద్య సీతాం పశ్యన్తి రాజమార్గగతా జనాః. ౮

అఙ్గరాగోచితాం సీతాం రక్తచన్దనసేవినీమ్,
వర్ష ముష్ణం చ శీతం చ నేష్య న్త్యాశు వివర్ణతామ్. ౯

అద్య నూనం దశరథ స్సత్త్వ మావిశ్య భాషతే,

న హి రాజా ప్రియం పుత్రం వివాసయితు మిచ్ఛతి. ౧౦

నిర్గుణ స్యాపి పుత్రస్య కథం స్యా ద్విప్రవాసనమ్,
కింపున ర్గుణస్య లోకోఽయం జితో వృత్తేన కేవలమ్. ౧౧

గాకుండుటంజేసి జనులు ప్రాసాదంబులనెక్కి దుఃఖంబున రాముఁ జూచుచుండిరి. ౪

అప్పుడు జనులు, రాముఁడు ఛత్రంబుగూడలేక కాల్నడతో నడుచుచుఁ బోవుటంజూచి పరమదుఃఖంబునొంది నానావిధములుగా మాటలాడుకొనిరి. ౫

ఎవ్వఁడు పోఁదుచుండఁగా గొప్పచతురంగసైన్యము వెంబడించుచుండునో, ఇప్పు డట్టిరాముఁ డొక్కఁడై పోవుచుండఁగా సీతయును లక్ష్మణుఁడు నతనివెంబడించుచున్నారు. ౬

రాముఁడు ఐశ్వర్యరసమును జక్కఁగా ననుభవింపుచున్నాఁడు; మఱియు నెవ్వరు దేనిఁగోరుగుఱో వారలకు వాని నొసంగువాఁడు; ఆట్లయినను ధర్మగౌరవంబునఁ దండ్రి కసత్యదోషమెట్లయినను సంభవింపకుండునట్లు చేయఁబూనియున్నాఁడు. ౭

మున్నెవ్వతెను ఆకాశంబునం దిరుగఁజాలిభూతంబులు సైతము చూడలేకుండినవో అట్టిసీత నిప్పుడు రాజమార్గంబులోని జనులందఱుఁ జూచుచున్నారు. ౮

మేలయినను మైపూఁతకుఁ దగినదియు నెప్పుడు నెట్టిచందనంబుఁ బూసుకొనునదియుఁగాను సీతను, ఇంక శీఘ్రముగానే వానయు నెండయుఁ జలియు మాఱురంగుగల్గునట్లు సేయఁగలవు. ౯

ఇప్పుడు దశరథునకుఁ బిశాచముపట్టియున్నది. ఇదినిశ్చయము. కావున నేయిట్లు చెప్పుచున్నాఁడు.

దశరథమహారాజెంతమాత్రము తనప్రియపుత్రుఁడగురాము నడవికిం బంపఁగోరఁడు. ౧౦

నిర్గుణుండైనను కొడుకు నడవికిఁబంపుదురా? అంగు దానాదిధర్మంబులట్లుండఁగా నొకసచ్ఛరిత్రముచేతనే లోకంబుసంతయు జయించిన రాముని వంటిసత్పుత్రు శరణ్యంబునకుఁ బంపరని చెప్పనేల?. ౧౧

ఆనృశంస్య మనుక్రోశ శ్శ్రుతం శీలం దమ శ్శమః,
రాఘవం శోభయ న్త్యే తే షడ్గుణాశ్చ పురుషో త్తమమ్. ౧౨

తస్మా త్తస్యోపఘూ తేన ప్రజాశ్చ పరమపీడితాః,
ఔదకా నీవ సత్త్వాని గ్రీష్మే సలిలసంక్షయాత్. ౧౩

పీడయా పీడితం సర్వం జగ దస్య జగత్పతేః,
మూల స్యే వోపఘూ తేన వృక్షశ్చ పుష్పఫలోపగః. ౧౪

మూలం హ్యేష మనుష్యాణాం ధర్మసారో మహాద్యుతిః,
పుష్పం ఫలం చ పత్రం చ శాఖా శ్చా స్యేతరే జనాః. ౧౫

తే లక్ష్మణ ఇవ క్షిప్రం సపత్న్యా స్సహబాన్ధవాః,
గచ్ఛన్త మనుగచ్ఛామో యేన గచ్ఛతి రాఘవః. ౧౬
ఉద్యానాని పరిత్యజ్య క్షేత్రాణి చ గృహాణి చ,
ఏకదుశ్ఖసుఖా రామ మనుగచ్ఛామ ధార్మికమ్. ౧౭

సముద్ధృతనిధానాని పరిధ్వస్తాజిరాణి చ,
ఉపా త్తధనధాన్యాని హృతసారాణి సర్వశః. ౧౮
రజసా ఽభ్యవకీర్ణాని పరిత్యక్తాని దైవతైః,
మూషకై శ్చ పరిధావద్భి రుద్బిలై రావృతాని చ. ౧౯
అపేతో దకధూమాని హీనసమ్మార్జనాని చ,
వ్రణమ్లబలికర్దమ్యామన్త్రహోమజపాని చ. ౨౦
దుష్కాలే నేవ భగ్నాని భిన్నభాజనవన్తి చ,
అస్మ త్త్యక్తాని వేశ్మాని కై కేయీ ప్రతిపద్యతామ్. ౨౧

అహింసయు, దయయు, విద్యయు, సత్స్వభావమును, ఇంద్రియ నిగ్రహమును, గోపములేకుండుటయు నీయాఱుగుణంబులును రాముని యందు నిత్యంబులైయున్నవి. ౧౨

అట్టిసద్గుణసంపన్నుండగు రామునకుఁ గష్టము సంభవించుటవలన జనులందఱు నెండకాలమున నీళ్లింకఁగా జలజంతువులుంబోలెఁ బరమపీడ నొందియున్నారు. ౧౩

జగత్తునకంతయు నధిపతియయినయట్టిరామునకుఁ గష్టముగలుగుట చేత మూలము నఱుకఁబడిన పిమ్మట పుష్పఫలసహితముగా వృక్షము నాశంబునొందునట్లు ప్రపంచమంతయుఁ గష్టము నొందియున్నది. ౧౪

ధర్మునే యవలంబించి యుండువాఁడును, గాంతిమంతుండునగు నీరాముండు ప్రాణిమయమయిన వృక్షమునకు వేరు; వృక్షమునందలి పుష్పమును ఫలమును బత్రమును గొమ్మలునే సమస్తజనులు. ౧౫

కావున మనము భార్యలను బంధువులనుంగూడి లక్ష్మణుఁడుంబోలె శీఘ్రముగా రాముఁడు పోవుదారింబట్టి యతనివెంట సరుగుదము. ౧౬

మనము ఉద్యానంబులను భూములను గృహంబులను విడిచి రాముండు సుఖించిన సుఖింపుచు, అతండు దుఃఖించిన దుఃఖించుచు ధార్మికుండగురాముని వెంబడించుచుఁ బోవుదము. ౧౭

ఆట్లు, మనము విడిచిపోయినపిమ్మట నిక్షేపములు పెల్లగింపఁబడియు, ముంగిళ్లుచెడియు, ధనధాన్యంబు లన్వలికిం గొనిపోఁబడియు, శయనాసనాదిముఖ్యపదార్థంబులన్నియుఁ దీసికొనిపోఁబడియు నుండుటఁజేసి కాంతివిహీనంబులై దుమ్ముచేసిండి గృహదేవతలచే విడువఁబడినవై బిలంబులు ద్రవ్వుకొని యిటునటుఁ బాఱుచుండు మూషకంబులచే వ్యాపింపఁబడి జలము చిల్కరించుటయుఁ జిమ్ముటయు లేకుండుటవలన సపరిశుద్ధంబులయి వంట లేకుండుటవలన ధూమవిహీనంబులై "బలికర్మము ఇష్టిమంత్రధ్వనిహోమము జపము" ఇవిలేనందున నెంతమాత్రము శోభింపక శ్మశానాదిదుష్టకాలం

వనం నగర మే వాస్తు యేన గచ్ఛతి రాఘవః,
అస్మాభి శ్చ పరిత్యక్తం పురం సమ్పద్యతాం వనమ్. ౨౨

బిలాని దంష్ట్రిణ స్సర్వే సానూని మృగపక్షిణః,
త్యజ న్త్వన్యోన్యభయా దీహితా గజా స్సింహా వనా న్యపి. ౨౩

అస్మ త్ప్ర క్తం ప్రపద్యన్తాం సేవ్యమానం త్యజన్తు చ,

తృణమాంసఫలాదానాం దేశం వ్యాళమృగద్విజమ్. ౨౪
ప్రపద్యతాం హి కై కేయీ సపుత్రా సహ బాన్ధవై ఃి,

రాఘవేణ వనే సర్వే వయం వత్స్యామ నిర్వృతాః. ౨౫

ఇ త్యేవం వివిధా వాచో నానాజనసమీరితాః,
శుశ్రావ రామ స్తాస్తా స్తా చ న విచక్రేఽస్య మానసమ్. ౨౬
స తు వేశ్మ పితు ర్ద్వారా హైమ లాసశిఖరప్రభమ్,
అభిచక్రామ ధర్మాత్మా మత్తమాతఙ్గవిక్రమః. ౨౭

వినీతవీరపురుషం ప్రవిశ్య తు నృపాలయమ్,
దద ర్శావస్థితం దీనం సుమన్త్ర మవిదూరతః. ౨౮

ప్రతీక్షమాణోఽపి జనం తదాఽఽర్త

బులం బొడువడినవివోలెఁ జూపట్టుచు విటిగిపోయిన కుండలతోనుండు మన యిండ్లను దీసికొని కైకేయి సుఖముగా నుండుఁగాక. ౧౮-౧౧

రాముం డడవికిఁ బోవుటవలన నాయడవి పట్టణముగాఁ జేయుండుఁగాక, రాముండును మేమును విడిచి పోయినపిమ్మట నీయయోధ్యాపట్టణమె యడవియగుఁగాక. ౨౦

మన మడవిలోఁ జేరినపిమ్మట మనకు భయంపడి పాములు బిలములను, మృగములుఁ బతులుఁ గొండనెత్తములను, ఏనుంగులు సింహములు నడవులను విడువఁగలవు. ౨౩

ఆక్రూరసర్వాగులు ఆట్లు ఇది నఅకు నానికి నివాసస్థానమయిసవసం బును విడిచి మనచే విడువఁబడిన యీ యయోధ్యాపట్టణంబులో వాసము సేయుచుండుఁగాక.

మనము విడిచినపిమ్మట కైకేయియు, ఆబిడకొడుకును, బంధువులును, జింకలు పులులు సింహములు కాకులు ఇవి మొదలగుక్రూరజంతువులనలన క్రూరపక్షులకును నివాసస్థానమయిన యీదేశమును బొందుదురుగాక. ౨౪

మనమందఅమును అడవిలో రామునితోఁ గూడ సుఖంబుగా వాసము సేయుచుండెదము. అని జనులు పరస్పరము మాటలాడుకొనిరి. ౨౫

రాముం డిట్లు వారువారు నానావిధంబులుగా ననుకొనుమాటలను వినెను; ఆట్లువిన్నను ఆతనికి మనంబున కెంతమాత్రము వికారము గల్గలేదు.

ధర్మాత్ముండును మదపుటేనుఁగుంబోలె గంభీరంబుగా నడచువాఁడు నగురాముండు, దూరంబునఁ గైలాసపర్వతశిఖరంబుంబోలెఁ దెల్లఁగా నత్యున్నతంబైయుండు తనతండ్రిగృహముంజూచి ప్రదక్షిణము చేసెను.

రాముండు వినయవంతులగు వీరపురుషులచే రక్షింపఁబడుచుండు రాజగృహంబుం బ్రవేశించి కొంచెముదూరంబున దుఃఖితుండైయున్న సుమంత్రుం జూచెను. ౨౮

ఆట్లు రాముండు తనతండ్రియాజ్ఞను యథావిధిం జేయుఁగోరి

మనా ర్తరూపగ ప్రహసన్ని వాథ,
జగామ రామగ పితరం దిదృక్షుగ
పితు ర్నిదేశం విధివ చ్చికీర్షుగ. ౨౯

తత్పూర్వ మైక్ష్వాకసుతో మహాత్మా
రామో గమిష్య న్వన మా ర్తరూపమ్,
వ్యతిష్ఠత ప్రేక్ష్య తదా సుమన్త్రం
పితు ర్మహాత్మా ప్రతిహారణార్థమ్. ౩౦
పితు ర్నిదేశేన తు ధర్మవత్సలో
వనప్ర వేశే కృతబుద్ధినిశ్చయగ,
స రాఘవగ ప్రేక్ష్య సుమన్త్ర మబ్రవీ
న్నివేదయ స్వాగమనం నృపాయ మే. ౩౧
ఇతి శ్రీమదయోధ్యాకాణ్డే త్రయస్త్రింశ స్సర్గగ 33.

చ తు స్త్రి ం శ స్స ర్గగ.

తతగ కమలపత్రాక్ష శ్శ్యామో నిరుదరో మహాన్,
ఉవాచ రామ స్తం సూతం పితు రాఖ్యాహి మా మితి. ౧

స రామప్రేషితగ క్షిప్రం సన్తాపకలు మేన్ద్రియగ,
ప్రవిశ్య నృపతిం సూతో నిశ్శ్వస న్తం దదర్శ హ. ౨

ఉపర క్త మి వాదిత్యం భస్మచ్ఛన్న మి వానలమ్,
తటాక మివ నిస్తోయ మపశ్య జ్జగతీపతిమ్. ౩

ఆలోక్య తు మహాప్రాజ్ఞగ పరమాకులచేతసమ్,

తండ్రిం జూచుటకై పోవుచు దారిలో తన్నుఁజూచి దుఃఖితులయిన జనులం జూచియు నెంతమాత్రము దుఃఖము నొందకుండుటయొగాక సవ్వుచున్నట్లు సంతోషమునసే యుండెను. 27

మహోత్సుండును మహాధైర్యశాలియును దశరథపుత్రుండును వనంబున కుఁ బోఁబోవువాఁడునగురాముండు ఆచ్చట తన్నుదశరథుండడవికిఁ బొమ్మన్నది మొదలు దుఃఖితుండైయున్న సుమంత్రుంజూచి తండ్రికిం దనరాకం దెల్పుటకై యతనిం బ్రతీక్షింపుచుఁ గొంతదడవు నిలిచెను. 30

పరమధార్మికుండుగావునఁ దండ్రియాజ్ఞచే వనంబున నుండ నిశ్చయించుకొనియుండు రాముండు సుమంత్రుం జూచి "నేను వచ్చి కనిపెట్టియున్నానని దశరథమహారాజునకుం దెల్పుము" అనిచెప్పెను. 31

ఇది ముప్పదిమూఁడవసర్గము.

ముప్పదినాలవసర్గము.

అంతఁ దామరపూఁతీఁగలుంబోలె విశాల సుందరంబులయిన కండ్లు గలిగి శ్యామలవర్ణంబునొప్పుచు సన్ననడుముగలిగియుండుపూజ్యుండగు రాముండు సారథియగు నాసుమంత్రుంజూచి "నేను వచ్చియున్నానని నాతండ్రికిం జెప్పుము" అని చెప్పెను. 1

ఆసుమంత్రుండు దుఃఖంబున నింద్రియంబులన్నియుఁ గలంకంబొఱఁగా రామునిపంపున శీఘ్రంబున లోనికింబోయి నట్టూర్పులు వుచ్చుచున్నదశరథుం జూచెను. 2

ఆసుమంత్రుఁడుచూచినప్పుడు, దశరథుండు రాహుగ్రస్తుండగు సూర్యునిచందంబున బూడిదచేఁ గప్పఁబడిన యగ్నిహోత్రునికైవడి నీళ్లులేని చెఱువువిధంగి కాంతిహీనుఁడై యుండెను. 3

మహాపండితుఁడగు సుమంత్రుఁడు పరమదుఃఖంబునొంది రామునిం

రామ మే వానుశోచన్తం సూతః ప్రాఞ్జలి రాసదత్. ౪

తం వర్ధయిత్వా రాజానం పూర్వం సూతో జయాశిషా,
భయవిక్లబయా వాచా మన్దయా శ్లక్ష్ణ మబ్రవీత్. ౫

అయం స పురుషవ్యాఘ్రో ద్వారి తిష్ఠతి తే సుతః,
బ్రాహ్మణేభ్యో ధనం దత్వా సర్వం చై వోపజీవినామ్. ౬

స త్వా పశ్యతు భద్రం తే రామ స్సత్యపరాక్రమః,
సర్వా న్సుహృద ఆపృచ్ఛ్య త్వా మిదానీం దిదృక్షతే. ౭

గమిష్యతి మహారణ్యం తం పశ్య జగతీపతే!,
వృతం రాజగుణై స్సర్వై ర్వాదిత్య మివ రశ్మిభిః. ౮

స సత్యవాదీ ధర్మాత్మా గామ్భీర్యా త్సాగరోపమః,
ఆకాశ ఇవ నిష్పఙ్కో నరేన్ద్రః ప్రత్యువాచ తమ్. ౯

సుమన్త్రాఽనయ మే దారా న్యే కేచి దిహ మామకాః,
దారైః పరివృత స్సర్వై ర్ద్రష్టు మిచ్ఛామి ధార్మికమ్. ౧౦
సోఽన్తఃపుర మతీత్యైవ స్త్రియ స్తా వాక్య మబ్రవీత్,

ఆర్యా! హ్వయతి వో రాజా గమ్యతాం తత్ర మా చిరమ్.౧౧

ఏవ ముక్తా స్త్రి యస్సర్వా స్సుమన్త్రేణ నృపాజ్ఞయా,
ప్రచక్రము స్తద్భవనం భర్తు రాజ్ఞాయ శాసనమ్. ౧౨

జేయొక్కనుచు గుఃఖించుచున్నదశరథుం జూచినంతనె చేతులు మొగుడ్చుకొని సమీపంబునకుఁ బోయెను. ౪

సుమంత్రుఁడంత దశరథమహారాజునకు జయముగలుగునట్లు ఆశీర్వచనముచేసి భయంబునం దడఁబాటు మందవాక్యంబుస మధురంబుగా నిట్లని చెప్పెను. ౫

పురుషశ్రేష్ఠుండగునట్టి నీకొమారునకు రాముండు తనధనమునంతయు బ్రాహ్మణులకును భృత్యులకు నొసంగి నిన్నుఁజూచుటకై వచ్చి వాకిటఁ గనిపెట్టియున్నాఁడు. ౬

సత్యపరాక్రముండగు రామునకు నీవిప్పుడు దర్శనం బొసంగుము, ఆతండు మిత్రుల నందఱను వీడుకొని నిన్ను వీడ్కొనుటకై యిచ్చటకు వచ్చి నిన్నుం జూడఁగోరుచున్నాఁడు. ౭

దశరథమహారాజా! ఆరాముం డింక నడవికిఁ బోవుట కున్నాఁడు కాఫున సూర్యుండు కిరణంబులతోఁ గూడియుండునట్లు సమస్తరాజగుణంబులతోనుం గూడియున్నయతని నీవిప్పుడే చూడుము. అని సుమంత్రుఁడు దశరథునతోఁ జెప్పెను. ౮

సత్యవాదియును ధర్మాత్ముండును గాంభీర్యంబున సముద్రంబునకు సరివచ్చువాఁడు నాకాశముంబోలె నిశ్శలుండునగు నాదశరథమహారాజు సుమంత్రుంజూచి యిట్లని చెప్పెను. ౯

సుమంత్రుఁడా! ఇప్పు డిచ్చటనుండు నాభార్యలనందఱం దోడ్కొనిరమ్ము. భార్యలనందఱంగూడి ధార్మికుండగురాముం జూడఁగోరుచున్నాను.

ఆసుమంత్రుఁడు ఆంత నంతఃపురము నతిక్రమించిపోయి దశరథుని భార్యలంజూచి యిట్లని చెప్పెను.

దశరథమహారాజు మిమ్ములం బిలుచుచున్నాఁడు; శీఘ్రముగా నచ్చటికిఁ బొండు. అని సుమంత్రుఁడు దశరథునిభార్యలతోఁ జెప్పెను. ౧౧

ఆదశరథభార్యలు సుమంత్రుఁడు రాజాజ్ఞ ననుసరించిచెప్పినమాటను విని పెనిమిటియాజ్ఞను శిరసావహించి పెనిమిటియుండునింటికిం బోయిరి.

అర్ధస ప్తశతా స్తా స్తు ప్రమదా స్తామ్రలోచనాః,
కౌసల్యాం పరివా ర్యాథ శేషా ర్ధజగ్ము ర్ధృతవ్రతాః. ౧౩

ఆగతేషు చ దా రేషు సమవేక్ష్య మహీపతిః,
ఉవాచ రాజా తం సూతం సుమన్త్రా ఽనయ మే సుతమ్. ౧౪
స సూతో రామ మాదాయ లక్ష్మణం మైథిలీం తదా,
జగా మాభిముఖ స్తూర్ణం సకాశం జగతీపతేః. ౧౫
స రాజా పుత్ర మాయాన్తం దృష్ట్వా దూరా త్కృతాఞ్జలిమ్,
ఉత్పపా తాసనా త్తూర్ణ మార్తస్త్రీజనసంవృతః. ౧౬

సో ఽభిదుద్రావ వేగేన రామం దృష్ట్వా విశాంపతిః,
త మసంప్రాప్య దుఃఖా ర్తః పపాత భువి మూర్ఛితః. ౧౭

తం రామో ఽభ్యపత త్క్షిప్రం లక్ష్మణ శ్చ మహారథః,
విసంజ్ఞ మివ దుఃఖేన సశోకం నృపతిం తదా. ౧౮

స్త్రీసహా స్రనినాద శ్చ సంజజ్ఞే రాజవేశ్మని,
హాహారా మేతి సహసా భూషణధ్వనిమూర్ఛితః. ౧౯

తం పరిష్వజ్య బాహుభ్యాం తా వుభౌ రామలక్ష్మణౌ,
పర్యఙ్కే సీతయా సార్ధం రుదన్త స్సుమువేశయన్. ౨౦
అథ రామో ముహూ ర్తేన లబ్ధసంజ్ఞం మహీపతిమ్,
ఉవాచ ప్రాఞ్జలి ర్భూత్వా శోకార్ణవపరిప్లుతమ్. ౨౧

ఆపృచ్ఛే త్వాం మహారాజ! సర్వేషా మీశ్వరో ఽసి నః,

అంతఁ బతివ్రతలగు నాస్త్రీలు మూఁడునూఱుల యేఁబదిమంది యును రామగుఃఖంబున నెట్టఁగా నుండుకండ్లతోఁ గౌసల్యం బరివేష్టించి మెల్లఁగా నడుచుచుఁ బోయిరి. ౧౩

అట్లు భార్యలందఱు వచ్చుటయు దశరథమహారాజు చూచి సుమంత్రుం బిలిచి, "నాకొడుకు రాముం దీసికొనిరమ్ము" అని చెప్పెను. ౧౪

అప్పుడు సుమంత్రుఁడు రాముని లక్ష్మణుని సీతను బిలుచుకొని శీఘ్రముగా దశరథమహారాజునొద్దకుఁ బోయెను. ౧౫

దశరథమహారాజు దూరంబుననుండి చేతులు మొగుడ్చుకొని వచ్చుచున్నకొడుకును రాముంజూచి గుఃఖితుఁడై భార్యలతోఁగూడ శీఘ్రంబుగా నాసనంబుననుండి లేచెను. ౧౬

అట్లు దశరథుండు రాముంజూచి, వేగంబున లేచి యతనికెదురుగాఁ బోయెను. అంత దుఃఖితుం డగుటవలన రాముండేఁ గరుగంజాలక మూర్ఛితుండై నేలంబడెను. ౧౭

రాముండును మహారథుండగు లక్ష్మణుండును ఆట్లు దుఃఖితుండై గుఃఖంబునఁ బెల్విఁ దప్పినట్లు నేలంబడియున్నదశరథుని లేవనెత్తుటకై తోడనే నేలకు వ్రాలిరి. ౧౮

అంత రాజగృహమునందు దశరథభార్యలందఱు దేహమునందలి భూషణంబులు మ్రోయఁగా హాహాకారంబుల రామునిం బేర్కొని యేడ్వసాగిరి. ౧౯

రామలక్ష్మణులును సీతయును మువ్వురును ఆదశరథునిఁ జేతులం గ్రుచ్చియెత్తి రోదనంబు సేయుచుఁ బాన్పునం గూర్చుండఁబెట్టిరి. ౨౦

అంత రాముండు చేమోడ్పుగీలించి కొంతకాలమునకు మూర్ఛదేఱి దుఃఖసముద్రంబున మునింగియున్న తండ్రియగుదశరథుంజూచి యిట్లని చెప్పెను. ౨౧

మహారాజా! నీవు మాకందఱికిను బ్రభుండవు; నిన్ను వీడొక్కనె

ప్రస్థితం దణ్డకారణ్యం పశ్య త్వం కుశలేన మామ్. ౨౨

లక్ష్మణం చానుజానీహి సీతా చాన్వేతు మాం వనమ్,
కారణైర్బహుభి స్తథ్యైర్వార్యమాణో న చేచ్ఛతః. ౨౩

అనుజానీహి సర్వాన్న శ్శోక ముత్సృజ్య మానద!,
లక్ష్మణం మాంచ సీతాంచ ప్రజాపతి రివ ప్రజాః. ౨౪

ప్రతీతిమాన మవ్యగ్ర మనుజ్ఞాం జగతీపతేః,
ఉవాచ రాజా సమ్ప్రేక్ష్య వనవాసాయ రాఘవమ్. ౨౫
అహం రాఘవ! కైకేయ్యా వరదానేన మోహితః,
అయోధ్యాయా స్త్వ మే వాద్య భవరాజా నిగృహ్య మామ్.

ఏవ ముక్తో నృపతినా రామో ధర్మభృతాం వరః,
ప్రత్యువా చాఞ్జలిం కృత్వా పితరం వాక్యకోవిదః. ౨౭

భవా న్వర్ష సహస్రాయ పృథివ్యా నృపతే! పతిః,
అహం త్వరణ్యే పతాన్యమి న మే కార్యం త్వయాఽనృతమ్.
"నమే కార్య స్త్వమానృతః" ఇతిపాఠాంతరం.

నవ పఞ్చ చ వర్షాణి వనవాసే విహృత్య తే,
పునర్ద పాదా గ్రహీష్యామి ప్రతిజ్ఞాన్తే నరాధిప!. ౨౯

రుద న్నా ర్తర్ ప్రియం పుత్రం సత్యపాశేన సంయతః,

దను; నేనిప్పుడు దండకారణ్యమునకుఁ బోయెదను; నీవిట్లు దుఃఖింపక సుఖంబుగా నన్నుఁ జూడుము. ౨౨

మఱియుఁ, లక్ష్మణునకు ననుజ్ఞయిమ్ము; సీతయుఁ నావెంట నరణ్యంబునకు వచ్చుచున్నది; సీతకు ననుజ్ఞయిమ్ము; వీరలు సరివైన పెక్కు కారణములు చెప్పి యెంతనివారించినను ఇచ్చట నిలుచుటకు సమ్మతింపకున్నారు. ౨౩

మాకందఅకును మానసముఁ గలిగించునట్టివాఁడవు నీవు; ఈ దుఃఖంబు విడిచి లక్ష్మణునకును నాకును సీతకును మాకందఅకును బ్రహ్మదేవుండు ప్రజలకుఁబోలె ననుజ్ఞయొసంగుము. అని రాముఁడు దశరథునితోఁ జెప్పెను. ౨౪

దశరథుఁ డట్లు లాలస్యంబు సేయక, వనవాసంబునకై తనయనుజ్ఞ కొఱకుసూచుచున్నరాముంజూచి యిట్లని చెప్పెను. ౨౫

రాముఁడా! నేను గైకేయికి వరంబిచ్చియుండుటంజేసి మోసపోయి యున్నాను; నీవిప్పుడు నన్ను నిగ్రహించి నివేయయోధ్యకు రాజవగుము. అని దశరథుండు రామునకుఁ జెప్పెను. ౨౬

మాటలఁ జెప్పుటయందుఁ బండితుఁడును, ధార్మికశ్రేష్ఠుండునగు రాముండు తండ్రిచెప్పినది విని చేమోడ్పుగీలించి తండ్రితో నిట్లని చెప్పెను. ౨౭

దశరథమహారాజా! నీవు పెక్కు-సంవత్సరంబులుగా భూమిం బాలించుచున్నావు. అట్టి నీవు నన్నసత్యవంతునిఁగాఁ జేయవలదు; (పాఠాంతరపత్ర మందుఁ: అట్టినీకు నేను గొంచెమయిన నసత్యదోషము గలుగునట్లు చేయఁగూడదు) కావున నేనరణ్యములో నుండెదను. ౨౮

దశరథమహారాజా! నేను బదునాలుగుసంవత్సరంబులు వనంబులో సుఖంబుగానుండి ప్రతిజ్ఞ దీర్చుకొనినపిమ్మట మఱల నిచ్చటికివచ్చి నీపాదంబుల సాశ్రయించెదను. అని రాముండు దశరథునితోఁ జెప్పెను. ౨౯

అంత దశరథుండు సత్యపాశబద్ధుండై రోదనంబు సేయుచు దీనుండై

కైకేయ్యా చోద్యమాన స్తు మిథో రాజా త మబ్రవీత్. 30

శ్రేయసే వృద్ధయే తాత! పునరాగమనాయ చ,
గచ్ఛ స్వాస్థిష్ట మవ్యగ్ర ష్పన్థాన మకుతోభయమ్. 30

న హి సత్యాత్మన స్తాత! ధర్మాభిమనస స్తవ,
విని వర్తయితుం బుద్ధి ర్శక్యతే రఘునన్దన!. 3౧

అద్య త్విదానీం రజనీం పుత్ర! మాగచ్ఛ సర్వథా,
ఏకాహదర్శనే నాపి సాధు తావ చ్చిరా మ్యహమ్. 33

మాతరం మాం చ సమ్పశ్య స్వనే మా మద్య శర్వరీమ్,
తర్పిత సుర్వకామై స్త్వం శ్వ ష్కాలే సాధయిష్యసి. 3౪

దుష్కరం క్రియ తే పుత్ర! సర్వథా రాఘవ! త్వయా,
మత్ప్రియార్థం ప్రియాం స్త్యక్త్వా యదాన్యసి విజనం వనమ్. 3౫

న చైత న్మే ప్రియం పుత్ర! శపే సత్యేన రాఘవ!,
ఛన్నయా చలిత స్త్వస్మి స్త్రియా ఛన్నాగ్నికల్పయా. 3౬

వఞ్చనా యాతు లబ్ధా మే తాం త్వం ని స్తర్తు మిచ్ఛసి,
అనయా వృత్తసాదిన్యా కైకేయ్యా ఽభిప్రచోదితః. 3౭

రహస్యంబుసం గైకేయీప్రేరితుండై ప్రియపుత్రుండను రామునింజూచి యిట్లని చెప్పెను. 30

నాయనా! నీకుఁ బరలోకసుఖంబును, ఐహికసౌఖ్యంబును గలుగుఁ గాక; మఱల నిచ్చటికి వచ్చుటయుఁ గలుగుఁ గాక. మంగళకరంబును గష్టంబులేనిదియుఁ నెంతమాత్రము భయంబులేనిదియుఁ నగుమార్గము నవలంబించి పొమ్ము 31

నాయనా! నిన్నుఁజూడఁగా రఘువంశమునం బుట్టినవారల కందఱకును సంతోషంబు గలుగును నీవు సత్యస్వభావుండవు, పరమధార్మికుండవు, అట్టినీబుద్ధి మాఱునట్లు సేయ నలవిగాదు. 32

కొడుకా! ఇప్పు డనుమాత్రము నీవెట్లయిన నిన్ను బోఁగూడదు ఈరాత్రి యంతయుఁ జచ్చట నేమరుఁదురుము. ఇట్లు ఒకదివసమయినను నిన్నుఁజూచిచు సుఖముగా నుండెదను 33

నీవు నితల్లిని నన్నుం జూచుచు నీరాత్రి యంతయుఁ నిచ్చట నుండుము, మేము నీకోర్కులన్నియుఁ దీర్చి నీవు తృప్తిఁబొందునట్లు చేసెదము; ఆంత రేపుప్రాతఃకాలంబునం బోవచ్చును. 34

రాముఁడా! నాసంతోషముకైకై నీకుఁ బ్రియుంబు గలిగించువాని నన్నిటిని బరిత్యజించి విజనంబగు నరణ్యంబునకుఁ బోవుచున్నావే; ఇట్టి కఠినకార్యము చేయుచున్నావు; ఇట్లెవ్వరును జేయుఁజాలరు. 35

రాముఁడా! నీవి ట్లరణ్యమునకుఁ బోవుట నాకెంతమాత్ర మిష్టము గాదు; అయితే అగ్నిసోత్రము బూడిదచేఁ గప్పఁబడినట్లు సత్యముతో బాసచేసెదను ఈకైకేయి మనసులో వేఱుక్రూరాభిప్రాయంబు నుంచుకొని నన్నుఁ జాపలంబునొందినట్లు చేసినది ఇదిమాత్రము వాస్తవము. 36

నన్నుఁ గైకేయి మోసముచేసినది; అట్టిమోసమునుగూడ నీవు పులాచారముండెఱుఁగు నీకైకేయిమాటవిని సఫలముగాఁ జేయఁగోరుచున్నావు. నీధార్మికతం జూడఁగా నాశ్చర్యము గలుగుచున్నది. 37

నచైత దాశ్చర్యతమం యస్త్వం జ్యేష్ఠ స్సుతో మమ,
అపాస్యతీథం పుత్ర! పితరం కర్తు మిచ్ఛసి. ౩౮

అథ రామ స్తథా శ్రుత్వా పితు రార్తస్య భాషితమ్,
లక్ష్మణేనసహ భ్రాత్రా దీనో వచన మబ్రవీత్. ౩౯
ప్రాప్స్యామి యా నద్య గుణా నో౽ మే శ్వస్తా న్ప్రదాస్యతి,
అపక్రమణ మే వాతి స్సర్వకామై రహం వృణే. ౪౦

ఇయం సరాష్ట్రా సజనా ధనధాన్యసమాకులా,
మయా విసృష్టా వసుధా భరతాయ ప్రదీయతామ్. ౪౧
వనవాసస్థితా బుద్ధి ర్మ చ మేఽద్య చలిష్యతి,

య స్తుష్టేన వరో దత్తః కై కేయ్యై వరద! త్వయా. ౪౨
దీయతాం నిఖిలేనైవ సత్యస్త్వం భవ పార్థివ!,

అహం నిదేశం భవతో యథోక్త మనుపాలయన్. ౪౩
చతుర్దశ సమా వత్స్యే వనే వనచరై స్సహ,
మా విమర్శో వసుమతి భరతాయ ప్రదీయతామ్. ౪౪
న హీ మే కాంక్షితం రాజ్యం సుఖ మాత్మని వా ప్రియమ్,
యథా నిదేశం కర్తుం వై తవైవ రఘునన్దన!. ౪౫
అపగచ్ఛతు తే దుఃఖం మాభూ ర్బాష్పపరిప్లుతః,
నహి తుష్యతి దుర్ధర్ష స్సముద్ర స్సరితాంపతిః. ౪౬

నైవాహం రాజ్య మిచ్ఛామి నసుఖం న చ మైథిలీమ్,

కొడుకా! నాజ్యేష్ఠపుత్రుండవగు నీవు తండ్రినను నా కసత్యదోషంబు లేకుండునట్లు సేయఁగోరుట యంత యాశ్చర్యకరముగాదు. అని దశరథుఁడు రామునితోఁ బెట్టెను. 3౮

అంత రాముండు దుఃఖితుండగు తండ్రిచెప్పినమాటను విని దుఃఖితుండై లక్ష్మణుండును దుఃఖింప నిట్లని చెప్పెను. 3౯

మీరు చెప్పినట్లు ఇప్పుడు నేను మంచిపదార్థంబుల ననుభవించినను వానిని బెట్టు నా కెవ్వఁడిచ్చును? కావున నిప్పుడు గావలెననుటయు వ్యర్థము; అందువలన నాతోర్కులు చక్కఁబడలేదు; ఇప్పుడే వనంబునకుఁ బోవుట గావలసినది. ౪౦

దేశంబుతోఁగూడి జనులతోను ధాన్యములతోను సంపూర్ణంబై యున్న నాచే విసువఁబడిన భూమినంతయు భరతుని కొసంగుము. ౪౧

వనవాసంబు సేయువలయుఁగను నాతలంపు ఇప్పు డెంతమాత్రము చలనము నొందదు.

వరంబుల నివ్వఁజాలినదశరథుఁడా! నీవు సంతోషంబునఁ గైకేయి కేవరం బిచ్చియున్నావో, దానినంతయుఁ గొఅంతలేనట్లు ఆబిడ కిచ్చి సత్యవాది వగుము ౪౨

నీ వాజ్ఞాపించినట్లు వనంబున ఋషులతోడంగూడఁ బదునాలుగు సంవత్సరంబులుండి నీయాజ్ఞను నెఱవేర్చెదను. ౪౩

ఎంతమాత్రము సంశయింపకుము; భరతునకు రాజ్యము నొసంగుము. దశరథుఁడా! నీయాజ్ఞ నెఱవేర్చుటయందు నాకుఁగలంతటికోర్కి రాజ్యమునందుఁగాని, మఱియేసుఖమునందుఁగాని వా కెంతమాత్రములేదు.

ఈదుఃఖమును విడువుము; ఇట్లు కన్నీళ్లు గార్చుచుండవలదు; నదీపతియయినసముద్రుం డెళ్ళవఁడవఁ గలఁతనొందునా? అట్టిసముద్రునివంటివాఁడవు నీవు; ఇట్లింతదుఃఖించుచుండుట సరిగాదు. ౪౬

నాకు రాజ్యమునందుఁగాని సుఖమునందుఁగాని సీతయందుఁగాని

నైవ సర్వా నిమా న్కామా న్న స్వర్గం నైవ జీవితమ్. . ౪౭

త్వా మహం సత్య మిచ్ఛామి నానృతం పురుషర్షభ!,
ప్రత్యక్షం తవ సత్యేన సుకృతేన చ తే శపే. ౪౮
న చ శక్యం మయా తాత! స్థాతుం క్షణమపి ప్రభో,
న శోకం ధారయ స్వేమం న హి మే ఽస్తి విపర్యయః. ౪౯

అర్థితో హ్యస్మి కైకేయ్యా వనం గచ్ఛేతి రాఘవ!,
మయా చోక్తం వ్రజా మీతి తత్సత్య మనుపాలయే. ౫౦

మా చోత్కంఠాం కృథా దేవ వనే రంస్యామహే వయమ్,
ప్రభా న్తహరిణాకీర్ణే నానాశకునినాదితే. ౫౧

పితా హి దైవతం తాత! దేవతా నా మపి స్మృతమ్,
తస్మా ద్దైవత మిత్యేన మిహ స్థాస్యామి పితు ర్వచః. ౫౨

చతుర్దశసు వర్షేషు గతేషు నరసత్తమ!,
పునర్దృష్ట్వాసి మాం ప్రాప్తం సన్తాపో ఽయం విముచ్యతామ్. ౫౩
యేన సంస్తమ్భనీయో ఽయం సరోష్ణ బాష్పగళో జనః,
స త్వం పురుషశార్దూల! కిమర్థం విక్రియాం గతః. ౫౪

పురం చ రాష్ట్రం చ మహీ చ కేవలా
మయా నిసృష్టా భరతాయ దీయతామ్,
అహం నిదేశం భవతో ఽనుపాలయ
న్వనం గమిష్యామి చిరాయ సేవితుమ్. ౫౫

మఱియు నీకామ్యపదార్థములయందుఁగాని స్వర్గమునందుఁగాని ప్రాణము నందుఁగాని నాకెంతమాత్రమును గోర్కిలేదు. ౪౭

పురుషశ్రేష్ఠుఁడవగు దశరథుఁడా! నాకు నీవును సత్యముసె కావలసినది. నీయెదుట సత్యముతోను సుకృతంబుతోను బాసచేయుచున్నాను. ౪౮

ప్రభుండవగుదశరథుఁడా ! ఇచ్చట క్షణకాలమయిన నుండుటకు నా కలవికాదు. నీ వీదుఃఖ ముంచుకొనియుండకుము. నాసంకల్పము మఱలం జలనము నొందదు. ౪౯

దశరథుఁడా ! కైకేయి నన్ను "వనంబునకుఁ బొమ్ము" అని ప్రార్థించినది. అందుకు నేనును "ఆలాగే వనంబునకుఁ బోయెదను" అని చెప్పినాను. కాఁబట్టి నే నిప్పు డాసత్యమును రక్షించుకొనుచున్నాను. ౫౦

దశరథమహారాజా! నీవు మమ్ముగుఱించి దుఃఖింపుచుండకుము మేము శాంతములయినమృగంబులతోఁగూడి మనోహరంబులయిన నానావిధపక్షిస్వనములతో నొప్పుచున్నయరణ్యంబున సుఖంబుగా విహరింపుచుండెదము ౫౧

తండ్రీ! దేవతలకునుంగూడ దండ్రియే దైవతమని చెప్పఁబడి యున్నది గదా! అందువలన తండ్రియే దైవమో యించియే నేను దండ్రియాజ్ఞను నెఱవేర్చెదను. ౫౨

మనుష్యశ్రేష్ఠుండవగు దశరథుఁడా! పదునాలుగేఁడులు గడచిన పిమ్మట వచ్చిన నన్ను మఱల జూచెదవు. ఈదుఃఖము విడుపుము. ౫౩

పురుషశ్రేష్ఠుండవగు దశరథమహారాజా! ఇట్లు డగ్గుత్తికతో సుఃఖింపుచున్న యీజనులందఱను దేర్పవలసినట్టి నీవును ఇట్లుదుఃఖించుచున్నావేమి? ౫౪

నేను బరిత్యజించిన పట్టణమును రాజ్యమును ఈభూమినంతయు భరతున కొసంగుము. నేను నీ వాజ్ఞాపించినట్లు అరణ్యంబునకుఁ బోయి బహుకాలం బుండెదను. ౫౫

మయా నిసృష్టాం భరతో మహీ మిమాం
స్సశైలషణ్డాం సపురాం సకాననామ్,
శివాం సుసీమా మనుశాస్తు కేవలం
త్వయా యదుక్తం నృపతే! తథాఽస్తు తత్. ౩౬

న మే తథా పార్థివ! ధీయతే మనో
మహాత్ము కామేషు నచాత్మనఃప్రియే,
యథా నిదేశే తవ శిష్టసమ్మతే
వ్యపైతు దుఃఖం తవ సత్కృతేఽనఘ. ౩౭

త దవ్యగ్రో వానఘు! రాజ్య మవ్యయం
న సర్వకామాన్న సుఖం న మైథిలీమ్,
న జీవితం త్వా మనృతేన యోజయే
వృణీయ సత్యం వ్రత మస్తు తే తథా. ౩౮

ఫలాని మూలాని చ భక్షయన్వనే
గిరీంశ్చ పశ్యన్సరిత స్సరాంసి చ,
వనం ప్రవి శ్యైవ విచిత్రపాదపం
సుఖీ భవిష్యామి త వాస్తు నిర్వృతిః. ౩౯

ఏవం స రాజా వ్యసనాభిపన్న
శ్శోకేన దుఃఖేన చ తామ్యమానః,
ఆలిఙ్గ్య పుత్రం సువినష్టసంజ్ఞో
మోహాం గతో నైవ చిచేష్ట కించిత్. ౪౦

దేవ్యా స్తత స్సంరుదతు స్సమేతా
స్తాం వర్జయిత్వా నరదేవపత్నీమ్,

దశరథమహారాజా! పర్వతంబులతోను బట్టణంబులతోను వనంబుల తోను ఒప్పుచు స్థిరములయిన యెల్లలుగలుగుటంజేసి సుఖకరంబైయున్న నే ను బరిత్యజించిన యీభూమిని భరతుఁడే పరిపాలింపుచుండుఁగాక. నీ వెట్లు చెప్పితివో అట్లే జరగవలయును. ౪౬

పాపరహితుఁడవగు దశరథమహారాజా! నాకు శిష్టసమ్మతంబగు నీయా జ్ఞ ఁ బరిపాలించుటయం దుత్సాహంబుండునట్లుఉత్కృష్టములయిన కోర్కు లందుఁగాని నాకుఁ బ్రియంబయిన దానియందుఁగాని యుత్సాహంబు లేదు. కావున, నరణ్యంబునకుఁ బోవుట నాకుఁ గష్టమని నీవెంతమాత్రము నాకుఁ గా దుఃఖింపవలదు. ౪౭

పాపరహితుఁడా! మహోత్తుండవగు నీ కసత్యదోషంబు సంభవించున ట్లగునేని సమస్తకామంబులను సుఖంబును సీతను గుదకుఁ బ్రాణంబునుం గూడఁ గోరను; ఇంక నిరాజ్యంబుఁ గోరనని చెప్పనేల? ఎట్లైనను నీసత్యప్రతంబు చెడకుండవలయు. ౪౮

నేను నానావిధంబులగు వృక్షంబుల నొప్పుచుండు నడవికిఁ బోయి యచ్చటనే ఫలంబులను గడ్డలను దినుచుఁ బర్వతంబులను నదులను గొలం కులనుం జూచుచు సుఖంబుగా నుండెదను; నీవు దుఃఖంబు విడిచి సుఖంబు నొందుము. అని రాముండు దశరథునితోఁ జెప్పెను. ౪౯

పరమదుఃఖితుండగు నాదశరథమహారాజు, ఇట్లు తాపంబునను దుఃఖి బునను బరితపించుచుఁ గొడుకుం గవుఁగిలించుకొని తెల్విదప్పి మూర్ఛితుం డై చేష్టలుడిగియుండెను. ౬౦

అంత నాకైకేయిదక్కఁ దక్కినరాజపత్నులందఱు నొక్కటియయి మిక్కుటంబుగ రోదనంబుచేసిరి. సుమంత్రుండును రోదనంబు

రుదన్నుసున్ద్రోఽపి జగామ మూర్ఛాం
హాహాకృతం తత్ర బభూవ సర్వమ్. ౬౧

ఇతి శ్రీమదయోధ్యాకాణ్డే చతుస్త్రింశస్సర్గః. 34.

షట్చత్వారింశ స్సర్గః.

తతో నిగ్రహాయ సహసా శిరో నిశ్వస్య చాసకృత్,
పాణౌ పాణిం వినిష్పిష్య దన్తాన్కటకటాప్య చ ౧
లోచనే కోపసంరక్తే వర్ణం వూరోన్చితం జహత్,
కోపాభిభూత స్సహసా సన్తాప మతులం గతః. ౨
మన స్సమ్మోహమాణశ్చ సూతో దశరథస్య సః,
కమ్పయన్నివ కైకేయ్యా హృదయం వాక్యశల్యకైః. 3
వాక్య వ్రజైః కరుణయా న్నిర్భిన్ద న్నివ చాశుగైః,
కైకేయ్యా స్సర్వమర్థాణి సున్దర్యా ప్రత్యవేదయత్. ౪
యస్యాస్త్వ పతి స్త్వన్తో రాజా దశరథ స్సఖే,
భర్తా సర్వస్య జగత శ్చాతురవర్ణ్యస్య చరస్య చ. ౫
స వ్యాకార్యతయుం కిష్ట్వా త్వయా దేవీ మిహాగతా,
పతిఘ్నీం త్వా మహం మన్యే కులఘ్నీ మపి చాన్తతః. ౬
యన్న హేన్ద్రాగ్నిమి వాజయ్యం దుష్ప్రకమ్ప్యమి వాచలమ్,
మహోదధిమి వాక్షోభ్యం సన్తాపయసి కర్మభిః ౭

మావమంస్థా దశరథం భర్తారం వరదం పతిమ్,
భర్తు రిచ్ఛా హి నారీణాం పుత్రకోట్యా విశిష్యతే. ౮

నేయుచు మూర్ఛితుండయ్యె. అచ్చటి జనులందఱును హాహాకారంబుల రోదనంబుచేసిరి. ౬౦

ఇది ముప్పదినాలవసర్గము.

ముప్పదియైదవసర్గము.

అంత సారథియగుసుమిత్రుండు కోపాతిరేకంబునఁ దలను విదిర్చికొని పలుమాఱు నిట్టూర్పులుపుచ్చి చేతిలోఁ జేయియుంచి నలుపుకొనుచు దంతంబులు కటకటంగొఱికుచుఁ గోపంబునఁ గండ్లనెఱ్ఱజేసుకొని దేహంబంతయుఁ బూర్వవర్ణంబు విడిచి యొయ్యనదనంబునొంద మహాసంతాపంబునొంది దశరథుండు కైకేయిపైఁ గోపంబునొందియుండుటంజూచి తీక్ష్ణంబులగు బాణంబులంబోలువాక్యంబులఁ గైకేయి హృదయంబు గడగడ వడంకునట్లు సేయువాఁడువలె బాణంబులచే మర్మస్థానంబు భేదించునట్లు మాటలచే నాబిడ్డ గుట్టు బట్టబయలు సేయుచు నిట్లని చెప్పెను. ౧-౮

కైకేయీ! పెనిమిటియందును స్థావరజంగమాత్మకమయిన భూమికంతయుఁ బ్రభువునగు దశరథునే వీడిచినావే; నీట్టినీకు నీలోకంబునందంతయుఁ జేయరాని దేదియున్నది? నీ వెట్టియార్యకార్యమునైనం జేయఁగలవు! ౯

దేవేంద్రుఁడుంబోలెఁ జయింపనలవిగానివాఁడును, జద్వతీంబుఁబోలె జలనంబు నొందఁజేయ నలవిగానివాఁడును, సముద్రంబుంబోలె క్షోభమునొందునట్లునేయ నలవిగానివాఁడునగు దశరథమహారాజునకుఁ గూడ దుఃఖంబుగల్గునట్లునేయుచున్నావు; గావున నీవు పెనిమిటిం జంపుదానవు; చక్కఁగా విచారించినచోఁ గులంబునంతయుఁ నశింపఁజేయుదానవని తలంచుచున్నాను. ౭, ౭

అందఱను బోషించువాఁడును, వరంబుల నిచ్చువాఁడును, పెనిమిటియు నగుదశరథు నవమానింపకుము. స్త్రీలకుఁ బెనిమిటి సంతోషించుటయె కోటికొడుకులకన్న నధికము. ౮

యథా వయోహి రాజ్యాని ప్రాప్నువన్తి నృపక్షయే,
ఇక్ష్వాకుకులనాథోఽస్మిం స్తల్లోపయితు మిచ్ఛసి. ౯

రాజా భవతు తే పుత్రో భరత శ్శాస్తు మేదినీమ్,
వయం తత్ర గమిష్యామో యత్ర రామో గమిష్యతి. ౧౦

నహి రే విషయే కశ్చి ద్బ్రాహ్మణో వస్తు మర్హతి,
తా గృహం త్వ మమర్యాద మద్య కర్తు చికీర్షసి. ౧౧

ఆశ్చర్య మివ పశ్యామి యస్యా స్తే నృత్త మీదృశమ్,
ఆచరన్త్యా న విదుషా సదో భవతి మేదినీ. ౧౨

మహా బ్రహ్మర్షిజుష్టా వా జ్వలన్తో గ్నిమరుద్గణాః,
ధి గ్వాగ్దణ్డా న హింసన్తి రామప్రవ్రాజనే స్థితామ్. ౧౩

ఆమ్రం ఛిత్వా కుఠారేణ నిమ్బం పరిచరే త్తు యః,
యశ్చైనం పయసా సిఞ్చే న్నైవాస్య మధురో భవేత్. ౧౪

ఆభిజాత్యం హి తే మన్యే యథా మాతు స్తథా వచ,
నహి నిమ్బా త్ప్రభవే త్క్షౌద్రం లోకే నిగదితం వచః. ౧౫

లోకంబున రాజున కవసానకాలము వచ్చినప్పుడు కొడుకులు వారి వయస్సు ననుసరించి జ్యేష్ఠుడు రాజ్యంబునొందుటయు నితరు లతనిననుసరించుచుండుటయు నిట్లు నడుచుకొనుచుండగురుకదా! అట్లు జ్యేష్ఠుడగుటం జేసి యిక్ష్వాకువంశంబునకుఁ బ్రభువు కాఁదగిన యీరామునివిషయమయి యాధర్మమును జెఱుపఁదలంచితివేమి! ౯

నీకొడుకు భరతుండు రా జగుఁగాక. ఆపుఁడె భూమిం బాలింపు చుండుఁగాక. రాముఁ డెచ్చటికిఁబోవునో మే మందఱము నచ్చటికిఁ బోయెదము. ౧౦

నీదేశమునం దింక నొక్క బ్రాహ్మణుండైన నుండఁడు. అట్లు బ్రాహ్మణులందఱును లేచిపోవునట్లు నీవిప్ప డెంతమాత్రము మర్యాదలేనికార్యము నేయఁదలంచియున్నావు. ౧౧

నీ వెట్టి క్రూరమయిన యాచారమును జేయుచున్నను తత్క్షణమే భూమి పగులకున్నదే! దీనింజూడఁగా నా కాశ్చర్యమగుచున్నది. ౧౨

తీక్ష్ణంబులును జూపరులకు భయంబుఁ బుట్టించునవియగు బ్రహ్మర్షులచేఁ గోపంబునం జెప్పఁబడు "దహింపఁబడుఁగాక" అనుశాపవాక్యంబులయినను రాము నరణ్యంబునకుఁ బంపఁదలఁచియున్న యీకైకేయిం గాతియంపెట్టవేమి! ౧౩

ఎవ్వఁడేని తియ్యనిపండ్ల నొసంగునట్టి మామిడిచెట్టును గొడ్డలిచే నతికి వేఁపచెట్టునకుఁ బాఁదులుగట్టి దానిం బాలచేఁ దడుపుచు వచ్చునే యీవేపచెట్టతనికిఁ దియ్యనిపండ్ల నొసంగక చేదుకాయలనే యిచ్చునట్లు రాము నడవికిఁ బంపి కైకేయికి సంతోషము నేయుటచేత దశరథునకుఁ గష్టమేకాని యెంతమాత్రము కైకేయిఁబలన సుఖంబుగలుగదు. ౧౪

నీసత్స్వభావమును నాకుఁ దెలియును; నీతల్లిస్వభావ మెట్టిదో యట్టిదే నీస్వభావమును; వేఁపచెట్టుననుండి తేనె స్రవింపదను సంగతి లోకంబునం బ్రసిద్ధముగదా! దుష్టురాలకు సుపుత్రి యెట్లుపుట్టును? ౧౫

తవ మాతు రసద్దార్ఢ్యం విద్మ ర్వూర్వం యథాశ్రుతమ్,

పితు స్తే వరదకక్ష్యా ద్దదా వర మనుత్తమమ్. ౧౬

సర్వభూతహితం తస్మా త్సంజజ్ఞే రనుధాధిపః,

తేన తిర్యగ్గతానాం చ భూతానాం విదితం వచః ౧౭

తతో జృమ్భస్య శయనే విరుతా ద్భూరివర్చసః,
పితు స్తే విదితో భావ స్స తత్ర బహుధా ఽహసత్. ౧౮

తత్ర తే జననీ క్రుద్ధా మృత్యుపాశ మధీప్సతి,
హాసం తే నృపతే! సామ్య! జిఘ్రాసా మితి చాబ్రవీత్. ౧౯

నృప శ్చోవాచ తాం దేవీం దేవి! శంసామి తే యది,
తతో మే మరణం సద్యో భవిష్యతి న సంశయః. ౨౦

మాతా తే పితరం దేవి! తతర్ద కేకయ మబ్రవీత్,

శంస మే జీవ వా? మావా? న మా మవహసిష్యసి. ౨౧

ప్రియయాచ తతో క్తస్తు కేకయర్ధి పృథివీపతిః,
తస్మై తం వరదా యార్థం కథయామాస తత్త్వతః. ౨౨

నీతల్లిచేసిన దుశ్చేష్టలన్నియు మున్ను వినియున్నాము. మాకుం దెలి
యును.

వరంబుల నొసంగఁజాలిన యొకానొకమహాత్ముఁడు నీతండ్రికు త్తమం
బగువరం బొక్కటి యొసఁగెను. ౧౬

ఆవరమువలన నతనికి సమస్తప్రాణులు మాటలాడుకొనుమాటలు
దెలియుచు వచ్చెను.

ఆతనికిఁ దిర్యగ్జంతువులు మాటలాడుకొనుమాటలును దెలియుచుం
డినవి. ౧౭

అంత నొక్కనాఁడు, కాంతిమంతుండగు నీతండ్రి శయనసమీపం
బున జృంభంబను నొక్కపిపీలిక పలికినమాటలవల దానియభిప్రాయం
బెఱింగి దానిం దలంచుకొని నలుమాఱు నవ్వెను. ౧౮

అంత నీతల్లి, పెనిమిటి మున్ను నవ్వుటంజూచి తన్నుఁజూచి పరిహ
సించెనని తలంచి యవమానంబు సహింపఁజాలక శరణంబునైనం గోరు
నంతటిలోపంబునొంది పెనిమిటింజూచి "శాంతుఁడవగుమహారాజా! నీ
విప్పుడు నవ్వుటకుఁగల కారణంబును నాకుఁ జెప్పవలయు" అని యడిగెను.

ఏకయమహారాజును భార్యంజూచి "నీకు నే నవ్వినకారణముం
జెప్పితినేని నాకుఁ దత్క్షణంబె మరణంబు గలుగును. ఇందుకు సందేహము
లేదు" అని చెప్పెను. ౨౦

కైకయీ! అంత నీతల్లి నీతండ్రియగు నేకయమహారాజుం జూచి
యిట్లని చెప్పెను.

నీవు వ్రతుయము లేక చచ్చిపొమ్ము. నాకు నక్కఱలేదు నీవు నవ్వి
నకారణము జెప్పుము. నీవు నన్నుఁ బరిహసించినావో లేదో తెలిసికొనవల
యును అని నీతల్లి నీతండ్రితోఁ జెప్పినది. ౨౧

భూమికిఁ బ్రభువైన నేకయమహారాజు భార్యచెప్పినమాటను విని
అసమాచారము నంతయు యథార్థముగా మున్ను తన కావరమునిచ్చినవా
నికిం జెప్పెను. ౨౨

తత స్సు వరద స్సాధూ రాజానం ప్రత్యభాషత,

మ్రియతాం ధ్వంసతాం చేయం మాకృథా స్త్వం మహీపతే!.

స తు చ్ఛిత్వా వచ స్తస్య ప్రసన్నమనసో నృపః,
మాతరం తే నిర స్యాశు విజహార కుబేరవత్. -౨౪

తథా త్వ మపి రాజానం దుర్జనాచరి షే పథి,
అసద్ధ్యాహ మిమం మోహా త్కురుషే పాపదర్శిని!. ౩౫

సత్య శ్చాస్య ప్రవాదో ఽయం లౌకికగ ప్రతిభాతి మా,
పితృ్యా న్సునుజాయ న్తే నరా మాతర మఙ్గనాః. ౩౬

నై వం భవ గృహా ణేవం య దాహ వసుధాధిపః,
"నేయాభవ" ఇతి పాఠాంతరం.
భ ర్తు రిచ్ఛా ముపా స్వేహ జన స్యాస్య గతి ర్భవ. ౩౭

మా త్వం ప్రోత్సాహితా పాపై ర్దేవరాజసమప్రభమ్,
భ ర్తారం లోకభ ర్తార మసద్ధర్మ ముపాదధాః. ౩౮

నహి మిథ్యా ప్రతిజ్ఞాతం కరిష్యతి త వానఘుః,
శ్రీమా న్దశరథో రాజా దేవి! రాజీవలోచనః. ౩౯

అంత సత్పురుషుండగు వానివరంబు నిచ్చినవాఁడు కైకయమహారాజుం జూచి యిట్లని చెప్పెను.

కైకయమహారాజా! ఈబిడ చచ్చినను బ్రతుకఁగాక, లేక చెడిపోయినను జెడిపోవుఁగాక. ఏమిచేసినను నీవెంతమాత్రమును జెప్పకుము. అని వరము నిచ్చినవాఁడు కైకయమహారాజుతోఁ జెప్పెను. 23

ఆ కైకయమహారాజు నిర్మలమానసుండగు వానివరంబు నిచ్చినవాఁడు చెప్పినమాటను విని శీఘ్రముగా నీతల్లిని దిరస్కరించి కుశీరునిఁగి సుఖముగా విహరింపుచుండెను. 24

పాపములుమాత్రము నేయఁగూరనట్టి కైకేయీ! నీవును, నీతల్లివలెనే దుష్టస్త్రీల మార్గంబు నవలంబించి మోహంబున దశరథునకుఁ జెడుపుగల్గునట్లు నేయుచున్నావు. 25

"కొడుకులకుఁ దండ్రిగుణములు వచ్చును. కొమార్తలకుఁ దల్లిగుణములు వచ్చును" అని లోకమునం జెప్పఁబడువార్త ఇప్పుడు నాకు అబద్ధముకాదని తోఁచుచున్నది. 26

నీ పట్టుండకుము. (పారాంతరపక్షమందు: నీపు పెనిమిటియగు దశరథమహారాజునకు విధేయురాల వగుము) అతఁడు చెప్పినట్లు వినుము.

నీపెనిమిటికోర్కిఁజొప్పన నీవును రామునిపట్టాభిషేకంబున కొడంబడుము. ఇప్పుడు రాముని వనవాసమునుగుఱించి పరమసుఖంబు నొంది యున్న యీ పౌరజానపదాదిజనులం గాపాడుము. 27

నీవు పాపిష్ఠులు చెప్పుమాటలు విని దేవేంద్రునకు పాటియయిన వాఁడును, లోకనాయకుండునగు పెనిమిటికి అధర్మము గల్గునట్లు నేయకుము. 28

కైకేయీ! పాపరహితుండును శ్రీమంతుండును గమలంబులుంబోలె విశాలరమణీయంబులయిన నేత్రంబులు గలవాఁడునగు దశరథమహారాజునకు వాగ్దత్తముచేసినదాని నివ్వఁడనుసంకియంబు నీకు వలదు. అతఁడు

జ్యేష్ఠో వదాన్యశ్చ కర్మణ్య స్సుధర్మపరిరక్షితా,
రక్షితా జీవలోకస్య బలీ రామో ఽభిషిచ్యతామ్. 30

పరివాదో హి తే దేవి! మహా న్లోకే చరిష్యతి,
యది రామో వనం యాతి విహాయ పితరం నృపమ్. 31
స రాజ్యం రాఘవశ్చీరం పాతు భవ త్వం విగతజ్వరా,
సహి తే రాఘవా ణన్యః క్షమశ్చ పురవరే వసేత్. 32

రామే హి యూవరాజ్యస్థే రాజా దశరథో వనమ్,
ప్రవేక్ష్యతి మహేష్వాసశ్చ పూర్వవృత్త మనుస్మరన్. 33

ఇతి సాన్త్వైశ్చ తీక్ష్ణైశ్చ కైకేయీం రాజసంసది,
సుమన్త్రశ్చోభయామాస భూయ ఏవ కృతాఞ్జలిః. 34

నైవ సా శుభ్యతే దేవీ న చ స్మపరి దూయతే,
నచాస్యా ముఖవర్ణస్య విక్రియా లక్ష్యతే తదా. 35

ఇతి శ్రీమదయోధ్యాకాణ్డే పఞ్చత్రింశ స్సర్గః.

సత్యసంధుండు గావున, నేవిధమునగైన నివరంబు లొసంగి సంతోషంబు సేయుము.

జ్యేష్ఠుండు మిక్కి లి యుదారుండు, సదాచారసంపన్నుండుఁ, దన తృత్రియధర్మంబు దప్పక నడుచుకొనువాఁడు, జీవలోకంబునంతయుఁ గా పాడఁజాలినవాఁడు, బలవంతుఁడు నిట్లు పట్టాభిషేకయోగ్యంబులగు సద్గుణంబులన్నియు గలిగి యొప్పుచున్నరామునకుఁ బట్టాభిషేకము ఘటిల్లునట్లు నేయుము. 30

కైకేయీ! రాముఁడు మహారాజగానుండు తండ్రిం బాసి యరణ్యంబునకుఁ బోవునేని నీకీలోకంబునందంతయు గొప్పయపవాదము గలుగును.

ఆట్టిసద్గుణసంపన్నుండగురామునిఁడె రాజ్యంబుఁ బాలింపుచుండుఁ గాక. నీ వీపరితాపంబు వడువుము. రాముం డడవికిఁ బోయినచో నీయ యోధ్యయందు మత్రియోగ్యం డెవ్వఁడును లేఁ డంబునేయుఁడు. 3 2

రాముండు యౌవరాజ్యంబు వహించినపిమ్మట మహోపద్రవక్రమశాలి యగుదశరథమహారాజు, మున్నిత్వ్వాకులవంశ్యులు గావించిన యాచారపద్ధతి ననుసరించి వనంబునకుఁ బోవును. ఇదియేగదా యుక్తము! అని సుమంత్రుఁడు కైకేయితోఁ జెప్పెను. 33

ఇట్లు సుమంత్రుఁడు, రాజసభయందు సాంత్వవాక్యంబులచేతను గఠినవాక్యంబులచేతను గైకేయిని క్షోభింపఁజేసి యంత నెప్పటియట్లు చేతులు మొగిడ్చికొనియుండెను.

అప్పు డట్లు ఎంతకఠినంబుగా మాటలాడినను ఆకైకేయికి క్షోభంబు గలుగదయ్యె. ఎంతసాంత్వవాక్యంబు లాడిసను మనంబు గరఁగి దుఃఖంబు నొందదయ్యె. మతియు మొగంబుననుండుక్రూరవర్ణము ఎంతమాత్రము చూఱదయ్యె.

ఇది ముప్పదియైదవసర్గము.

షట్త్రింశ స్సర్గః.

తత స్సుమన్త్ర మైక్ష్వాకం పీడితో ఽత్ర ప్రతిజ్ఞయా,
స బాష్ప మతినిశ్వస్య జగా దేదం పునఃపునః. ౧

సూత! రత్నసుసమ్పూర్ణా చతుర్విధబలా చమూః,
రాఘవ స్యానుయాత్రార్థం క్షిప్రం ప్రతివిధీయతామ్. ౨
రూపాజీవా శ్చ వాదిన్యో వణిజ శ్చ మహాధనాః,
శోభయన్తు కుమారస్య వాహినీం సుప్రసారితాః. ౩

యే చైన ముపజీవన్తి రమతే యై శ్చ వీర్యతః,
తేషాం బహువిధం దత్వా తా న ప్యత్ర నియోజయ. ౪

ఆయుధాని చ ముఖ్యాని నాగరా శ్శకటాని చ,
అనుగచ్ఛన్తు కాకుత్థ్సం వ్యాధా శ్చారణ్యగోచరాః. ౫

నిష్ణ శ్శ్వగార్ కుఞ్జరాం శ్చ పిబం శ్చారణ్యకం మధు,
నదీ శ్చ వివిధాః పశ్య న్నరాజ్యస్య స్మరిష్యతి. ౬

ధాన్యకోశ శ్చ యగ కశ్చి ద్ధనకోశ శ్చ మామకః,
తౌ రామ మనుగచ్ఛేతాం వసన్తం నిర్జనే వనే. ౭
యజ న్పుణ్యేషు దేశేషు విసృజం శ్చాప్తదక్షిణాః,
ఋషిభి శ్చ సమాగమ్య ప్రవత్స్యతి సుఖం వనే. ౮

భరత శ్చ మహాబాహు రయోధ్యాం పాలయిష్యతి,

ముప్పదాఱవసర్గము.

అంత దశరథుఁడు వరదానమునుగుఱించి తాను జేసిన ప్రతిజ్ఞను దప్పించుకొనఁజాలక దుఃఖితుఁడై వేఁడినిట్టూర్పులువుచ్చి, సుమంత్రుంజూచి మాటిమాటికి నిట్లని చెప్పెను. ౧

సుమంత్రుఁడా! ఆడవిలో రామునకు సేవసేయుచుండుటకై, రత్న రాశితోఁగూడినచతురంగసేనను శీఘ్రముగా రామునివెంటం బంపుము. ౨

మాటలచే నితరచిత్తమును వశీకరింపఁజాలినవేశ్యలను రామునివెంటఁ బోఁగురుగాక మఱియుం ధనవంతులగు వైశ్యులు అచ్చటచ్చట పదార్థములం బఱచుకొని విక్రయించుచు రామునివెంటఁబోవు సైన్యంబుల నలంకరింతురుగాక. ౩

ఎవ్వరు రామునాశ్రయించి జీవించుచుందురో, మఱియు నెవ్వరితో రాముండు పిత్యపరీక్షార్థము క్రీడించుచుండునో వారలు నందఱను ఈసేనతో రామునివెంటం బంపుము. ౪

ఉత్తమంబులగునాయుధంబులం దాల్చినవారును బట్టణవాసులును నూనెమొదలగువానిం గొనిపోవుబండ్లును వసంబున మార్గంబుం జూపుటకై వనచరులగుబోయవాండ్రును రామునివెంటం బోదురుగాక. ౫

రాముం డట్లుసైన్యములంగూడి యడవిలో నేనుంగులు మొదలగుమృగంబులం జంపుచు వన్యంబగుతేనియం ద్రావుచు నానావిధంబులయిన వదులం జూచుచు రాజ్యంబునుగూర్చి దలంచుకొనక సుఖముగా నుండును. ౬

నాధాన్యకోశమును ధనకోశమునంతయు వనంబులో నివసింపఁబోవు రామునివెంటం బంపుము. ౭

రాముండు, పుణ్యక్షేత్రంబుల యాగంబులు సేయుచు యథోక్తదక్షిణ లొసంగుచుఁ జతురంగసైన్యంబులను బుఱులనుంగూడి వనంబున సుఖముగా వాసంబు సేయఁగలఁడు. ౮

మహాబాహుండగు భరతుం డిచ్చటనుండి యయోధ్యం బాలింపుచుల

సర్వకామై స్సహ శ్రీమా న్రామ స్సంసాధ్యతా మితి. ౯

ఏవం బ్రువతి కాసల్యే కై కేయ్యా భయ మాగతమ్,
ముఖం చాప్యగమ చ్ఛోషం స్వర శ్చాపి వ్యరుధ్యత. ౧౦
సా విషణ్ణా చ సన్త్రస్తా ముఖేన పరిశుష్యతా,
రాజాన మే వాభిముఖీ కై కేయీ వాక్య మబ్రవీత్. ౧౧
రాజ్యం గవాశ్వనం ధాన్యం! పీతమణ్డాం సుగా మివ,
నిరాస్వాద్యక్షమం తూష్ణీం భరతో నాభిపత్స్యతే. ౧౨

కై కేయ్యాం ముక్తలజ్జాయాం వదన్త్యాం నృతిదారుణమ్,
రాజా దశరథో వాక్య ముపాచా ఽయతలోచనామ్. ౧౩

పహా స్తం కిం తుపసి మాం నియుజ్య ధురి మా ఽహి తే,
అనార్యే! కృతక్ష మారబ్ధం కిం స పూర్వ ముపాధుథః. ౧౪

తస్యైవ తూక్తాధసంయుక్త ముక్తం శ్రుత్వా పరాజ్ఞా,
కై కేయీ ద్విగుణం క్రుద్ధా రాజాన మిద మబ్రవీత్. ౧౫

త వై వ వంశే సగరో జ్యేష్ఠం పుత్ర ముపాధుథత్,
అసమఞ్జ ఇతి ఖ్యాతం తధా ఽయం గన్తు మర్హతి. ౧౬

డుఁగాక; శ్రీమంతుండగు రాముని సమస్తసంపదలతోఁ జేర్చి యడవికిఁ బయనమునేయుము; అని దశరథుఁడు సుమంత్రుఁ గాజ్ఞాపించెను. ౯

ఇట్లు దశరథుండు చెప్పఁగాఁ గైకేయికి మిక్కిలి భయంబు గలిగినది; ఆబిడముఖము శోషిల్లినది! కంతధ్వనియును దగ్గినది. ౧౦

ఆకైకేయి పరమదుఃఖమునొంది భయపడినచై ముఖము శోషిల్లఁగా దశరథమహారాజున కభిముఖియయి యిట్లని చెప్పెను. ౧౧

సత్పురుషుఁడవగు దశరథుఁడా! జనులులేక మంచిపదార్థములుపోయి శూన్యంబై మతియొకరిచేఁ ద్రానఁబడిన సారముగల మద్యమువలెనుండు నీ రాజ్యమును భరతుండు సమ్మతింపఁడు. అని కైకేయి దశరథునితోఁ జెప్పినది.

ఇట్లు కైకేయి సిగ్గువిడిచి కర్ణకఠోరంబగుమాటం జెప్పఁగా దశరథమహారాజు విశాలంబులగు నేత్రంబులతో నొప్పుచుండు నాకైకేయింజూచి యిట్లని చెప్పెను. ౧౨

కైకేయీ! నీవు నాకు శత్రువువు, నన్ను మోసపరుపు మోయుఁగని చెప్పి యట్లునేను మోయుచుండఁగా నన్నేల యింకం బీడించెదవు? దుష్టురాలా! అప్పుడు నేను రాముని వెంటనేలు మొదలగువానిం బంపఁదలంచినానే; అట్లు పంపఁగూడదని నీవేల మున్నే యడ్డుగొనవైతివి? అని దశరథుండు కైకేయితోఁ జెప్పెను. ౧౩

ఉత్తమస్త్రీయయినకైకేయి దశరథమహారాజు కోపంబుతోఁ జెప్పిన మాటను విని ప్రకాశాంతరంబుగఁ దనయభీష్టంబుఁ జెఱుపందలఁచెనని యినుపడికోపంబునొంది దశరథమహారాజుఁ జూచి యిట్లని చెప్పెను. ౧౪

నీవంశమునందే సగరుం డనువాఁడు తనజ్యేష్ఠపుత్రు నసమంజుఁడను వాని వనంబునకుఁ బంపెఁగదా! అప్పు డాయసమంజుఁడు నేనాదులతోఁ గూడి పోయినాఁడా? లేదు: కావున అరణ్యంబునకుఁ బంపవలె ననుటచేతనే "నిర్ధనుండై పోవలె" ననియు నర్థము చున్నది; ఆయసమంజుఁ డెట్లరణ్యంబునకుఁ బోయెనో అట్లు ఈరాముండును నిర్ధనుఁడైయె యరణ్యంబునకుఁ బోవలయును. అని కైకేయి దశరథునితోఁ జెప్పెను. ౧౫

ఏవ ముక్తో ధి గి త్యేవ రాజా దశరథోఽబ్రవీత్,

ప్రీళిత శ్చ జన స్సర్వ స్సా చ తం నావబుధ్యత. ౧౬

తత్ర వృద్ధో మహామా త్ర స్సిద్ధార్థో నామ నానుతః,
శుచి ర్బహుమతో రాజ్ఞ కై కేయీ మిద మబ్రవీత్. ౧౭
అసమఞ్జో గృహీత్వా తు క్రీడతః పథి దారకాన్,
సరయూ౯ ప్రక్షీప న్నప్సు రమతే తేన దుర్మతిః. ౧౮

తం పృష్ట్వా నాగ రా స్సర్వే క్రుద్ధా రాజాన మబ్రువన్,

అసమఞ్జం వృణీ ష్వైక మస్మా న్వా రాష్ట్రవర్ధన!. ౧౯

తా నువాచ తతో రాజా కి న్నిమి త్త మిదం భయమ్,

తా శ్చాపి రాజ్ఞా సమ్పృష్టా వాక్యం ప్రకృతయోఽబ్రువన్.

క్రీడత స్త్వేవ నగ ఫుత్రా న్బాలా నుద్భ్రి న్తచేతనః,
సరయూ౯ ప్రక్షీప న్హర్ష్యా దతులాం ప్రీతి మశ్నుతే. ౨౨

స తాసాం వచనం శ్రుత్వా ప్రకృతీనాం నరాధిపః,
తం తత్యా జాహితం పుత్రం తేషాం ప్రియచికీర్షయా. ౨౩

దశరథమహారాజ్ఞు కైకేయిచెప్పినమాటను విని "పూర్వము దానడుగనిదానినింగూడ నిప్పుడు గోరుచున్నది! ఇది యెంతనీచురాలు! దహింపఁబడుఁగాక" అనిచెప్పి యూరకుండెను.

అట్లు కైకేయి చెప్పుటంజూచి యచ్చటిజనులందఱు జుగుప్సనొందిరి; అట్లు వారు జుగుప్సనొందినను కైకేయి దానిసెంతమాత్రము సరకుసేయ దయ్యె. ౧౭

ఆస్థ డచ్చట వృద్ధుండును బరిశుద్ధుండును దశరథున కిష్టుండునగు సిద్ధార్థుండను నొక్కమంత్రి కైకేయింజూచి యిట్లని చెప్పెను ౧౮

దుర్బుద్ధియగు నసమంజుఁడు మార్గంబున నాటలాడుకొనుచుండు పిల్లకాయలం బట్టితెచ్చి సరయూనదీజలంబులం బడవైచుచు దానం గ్రీడింపుచుండెను. ౧౯

ఆంతఁ బట్టణవాసులందఱు నసమంజుని క్రూరకృత్యముంజూచి కోపంబునొంది సగరచక్రవర్తితో నిట్లని చెప్పిరి.

సగరచక్రవర్తీ! నీవు రాజ్యంబును వృద్ధిఁబొందించువాఁడవు; నీ వసమంజుని నొక్కనినైన నుంచుకొనుము; మే మూరు విడిచిపోయెదము; లేక ఆతని వెడలఁగొట్టి మమ్ములనైన నుంచుకొనుము అని పట్టణవాసులు సగరునితోఁ జెప్పిరి. ౨౦

ఆంత సగరచక్రవర్తి వారలం జూచి "మీ కెందుఖలన నింతభయము గల్గినది?" అని యడిగెను.

అట్లు సగరచక్రవర్తి యడిగినపిమ్మట నాపట్టణవాసిజనులును అతనిం జూచి యిట్లని చెప్పిరి. ౨౧

ఈయసమంజుఁడు బుద్ధిభ్రమంబున నాటలాడుకొనుచుండు మాకొడుకులంబట్టి సరయూనదిలోఁ బడవైచి మార్కుండగుటఖలనఁ బరమసంతోషంబు నొందుచున్నాఁడు. అని జనులు సగరునకుఁ జెప్పిరి. ౨౨

ఆసగరచక్రవర్తి ప్రజలుచెప్పినమాటను విని వారలకు సంతోషంబు సేయఁగోరి ప్రియపుత్రుఁడగు నసమంజుని విడిచెను. ౨౩

తం యానం శీఘ్ర మారోహ్య సభార్యం సపరిచ్ఛదమ్,
యావజ్జీవం వివాస్యోఽయ మితి స్మా నన్యశా త్పితా. 29

సఫాలపిటకం గృహ్య నిరిదుర్గా ణ్యమోచయత్,
దిశ స్సర్వా స్సనుచర స్సయుథా పాపకర్మకృత్. 28

ఇత్యేవ మత్యజ ద్రాజా సగరో వై సుధార్మికః,

రామగి కిముకరో త్పాపం యే నైవ ముపరుధ్యతే. 27

నహి కంచన పశ్యామో రాఘవ స్యాగుణా వయమ్,
దుర్లభో హ్యస్య నిరయ శ్శశౌజ స్యేన కర్మణమ్. 26

అథవా దేవి! దోషం త్వం కఞ్చి త్పశ్యసి రాఘవే,
త మద్య బ్రూహి తత్త్వేన తతో రామో వివాస్యతామ్. 25

అదుష్టస్య హి సన్త్యాగః స తృప్తే నిరశస్య చ,
నిర్దహే దపి శక్రస్య ద్యుతిం ధిగ్ధ్మనిరోధనాత్. 24
త దలం దేవి! రామస్య శ్రియా విహతయా త్వయా,
లోకతోఽపి హి గోవృష్యగి పరివావ శ్యభాననే!. 30

శ్రుత్వా తు సిద్ధార్థవ చో రాజాశ్రా న్తతరస్సనః,
శోకోపహతయా వాచా కై కేయీ మిద మబ్రవీత్. 31

అంత సరయూ డాయసమంజు వైగుడ్డతో భార్యాసమేతంబుగ రథం బు నెక్కించి "అతని యాపజ్జీవము పట్టణమునకు రానీయవలదు. అరణ్యం బులోనే యుండునట్లు నేర్చుఁడు" అని తన భృత్యుల కాజ్ఞాపించెను. ౨౪

ఆయసమంజు మంత గుర్రదలని చిన్నగంపముందాల్చి పాపిష్ఠుండు బోలె నన్నిదిక్కులఁ దిరుగుచుఁ బర్వతములయందలి గహనప్రదేశంబులం జేరి కందమూలాదులు త్రివ్వుకొని జీవించుచుండెను. ౨౫

అట్లు తనకొడుకు మహాపరాధంబు గావించుటంజేసి పరమధార్మికుం డగు సగరచక్రవర్తి చాలదని విడిచినాఁడు.

ఇప్పుడు నీవు రాము నడవికిం బంపుటయుచితమన్నచే; అట్లు రాముం డంతటిపాప మేమిచేసినాఁడు? ౨౬

రామునియం దేగుర్గణంబును మా కిగపడలేదు.

చంద్రునియందు మాలిన్యంబు లేనట్లు రామునియం దెంతమాత్రము దోషములేదు. ౨౭

కైకేయీ! అట్లుగాక నీకు రామునం జేదైన దోషమగపడెనేని ఆని విప్పుడు యథార్థముగాఁ జెప్పుము. అట్లుపట్టక రాము నరణ్యంబునకుఁ బంపవచ్చును. ౨౮

దోషంబు లేనివాఁడును, బరమధార్మికుండు నగువాని వెడలఁగొట్టు నేని అట్టియధర్మంబు జేవేంద్రునిసంపదయైనను నశింపఁజేయును. ౨౯

సుందరంబగు ముఖముగలకైకేయీ! ఎందువలన నింక నీవు రాముని సంపదకు విఘాతంబు నేయుదువు. ఆధర్మదోషం బట్లుండఁగా నీకు లోకం బున నిందగలుగకుండు నట్లైనను జేసికొనవలయుంగదా! అని సిద్ధార్థుండను మంత్రి కైకేయికిఁ జెప్పెను. ౩౦

దశరథుండు సిద్ధార్థుండు చెప్పినమాటలన్నియు విని గుణభంబున మిక్కిలియు హీనంబగుస్వరంబున డగ్గుత్తికగదురఁ గైకేయింజూచి యిట్లని చెప్పెను. ౩౧

ఏతదిచ్ఛో నేచ్ఛసి పాపవృత్తే!
హితం న జానాసి మమాఽత్మనోవా,
ఆస్థాయ మార్గం కృపణం సుచేష్టా
చేష్టా హి తే సాధుపథా దపేతా. 32
అనువ్రజిష్యా మ్యహ మద్య రామం
రాజ్యం పరిత్యజ్య సుఖం ధనం చ,
స హ్యేవ రాజ్ఞా భరతేనచ త్వం
యథాసుఖం భుఙ్క్ష్వ చిరాయ రాజ్యమ్. 33

ఇతి శ్రీమదయోధ్యాకాణ్డే షట్త్రింశ స్సర్గః. 36.

సప్తత్రింశ స్సర్గః.

మహామాత్రవచ శ్శ్రుత్వా రామో దశరథం తదా,
అభ్యభాషత వాక్యన్తు వినయజ్ఞో విసీకవత్. ౧
త్యక్తభోగస్య మే రాజ! న్వనే వన్యేన జీవతః,
కిం కార్య మనుయాత్రేణ త్యక్తసఙ్గస్య సర్వతః. ౨

యో హి దత్త్వా ద్విపశ్రేష్ఠం కక్ష్యాయాం కురుతే మనః,
రజ్జుస్నేహేన కిం తస్య త్యజతశ్చ కుఞ్జరో త్తమమ్. 3

తథా మను సతాం శ్రేష్ఠ! కిం ధ్వజిన్యా జగత్పతే!,
సర్వా న్యే వానుజానామి చీరా న్యేవాఽనయన్తు మే. ౪

పాపిష్ఠురాలా! ఈసిద్ధార్థుండు చెప్పినమాట నంగీకరింపవుగదా! ఇట్లు కుత్సితమార్గంబు నవలంబించి కుచేష్టలు నేయుచు నీమేలనుగాని నామేలనుగాని యొఱుంగకున్నావు. నీకార్యము ఎంతమాత్రము మంచిదిగాదు.

నే నిప్పుడ రాజ్యంబును సుఖంబును ధనంబునుం బరిత్యజించి రాము నివెంటం బోయెదను. నీవు భరతుని రాజుగాఁజేసికొని యతనితోఁగూడ సుఖంబుగా రాజ్యంబు ననుభవింపుచుండుము. అని దశరథుఁడు కైకేయితోఁ జెప్పెను. 33

ఇది ముప్పదియాఱవసర్గము.

ముప్పదియేడవసర్గము.

సిద్ధార్థుండు చెప్పినది విని గురువులయెడ సవినయంబుగా నుండ నేర్పరియయిసరామండు సవినయంబుగా దశరథుంజూచి యీమాటం జెప్పెను.

మహారాజా! సమస్తభోగంబులను విడిచి సమస్తసంగంబులనుం బరిత్యజించి వనంబునం గందమూలాదికంబు దిని జీవించునట్టినాకు ఈనేన మిద లగుదానితో నేమికార్యము? 1

ఉత్తమంబయిన గజంబు నొసంగి దానినడుమునఁ గట్టెడుమోకునం దిచ్చి యుంచునేని అట్లుత్తుగజమునే విడుచుచున్నాఁడే అతనికి త్రాటిచే నేమికార్యము? 3

దశరథమహారాజా! నీవు సత్పురుషులలో శ్రేష్ఠుఁడవు. మదపుటేనుఁగునే విడిచినవానికిఁ దానినడుముత్రాటితో నేమియుఁగార్యములేనట్లు రాజ్యమును భోగములను అన్నిటిని విడిచిన నా కీనేనమొదలగువానితో నేమియుఁ బ్రయోజనంబు లేదు. కావున నిప్పుడు నీవు నా కీఁదలంచినవాని సన్నిటిని నేను భరతున కీయ నిశ్చయించినాను. నాకు వల్కలంబులుమాత్రము దెచ్చియిచ్చివలయును. 2

ఖనిత్రపిటకే చోభే సమాసయత గచ్ఛతః,
చతుర్దశ వనే వాసం వర్షాణి వసతో మమ. ౫

అథ చీరాణి కైకేయీ స్వయ మూహ్యత్య రాఘవమ్,
ఉవాచ పరిధ త్స్వేతి జనౌఘే నిరపత్రపా. ౬
స చీరే పురుషవ్యాఘ్రః కైకేయ్యాస్తి ప్రతిగృహ్య తే,
మూర్ధ్న్యవస్థ్రా యముపస్థాప్య ముని స్త్రా ణ్యన స్త హా. ౭

లక్ష్మణ శ్చాపి సం త్రైవ విహాయ వసనే శుభే,
తాపసాచ్ఛాదనే చైవ జగ్రాహా పితు రగ్రతః. ౮
అథా ఽత్మపరిధానార్థం సీతా కౌశేయవాసినీ,
సమీక్ష్య చీరం సంత్రస్తా పృషతీ వాగురా మివ. ౯
సా హ్యపత్రపమా ణైవ ప్రతిగృహ్యా చ దుర్మనాః,
కైకేయీకుశలచీరే తే జానకీ శుభలక్షణా. ౧౦
అత్రసమూర్ణ నేత్రా చ ధర్మజ్ఞా ధర్మదర్శినీ,
గన్ధర్వరాజ ప్రతిమం భర్తార మిద మబ్రవీత్. ౧౧
కథంను చీరం బధ్నన్తి మునయో వనవాసినః,

ఇతి వ్యాకులలా సీతా సా ముమోహా ముహుర్ముహుః. ౧౨

కృత్వా కణ్ఠే చ సా చీర మేక మాదాయ పాణినా,
తస్థా వ్యాకులలా తత్ర వ్రీళితా జనకాత్మజా. ౧౩

తస్యా స్తద్ధి ప్ర మాగమ్య రామో ధర్మభృతాం వరః,

నే నింక బోయి వసంబునం బగునాఱుసంవత్సరంబులు వాసంబు
సేయవలయును గావున నంతియంతకు గందమూలాదులఁ గొనితెచ్చుకొనుట
కై గుద్దలిని పుటికము ఈరంటిని నాకుఁ దెచ్చి యీవలయును. అని రాముఁ
డు దశరథునితోఁ జెప్పెను. ౫

అంతఁ గైయి యుందలి జనులయెదుట సిగ్గులేనికై తానె వల్కలం
బులం దెచ్చి రాముఁడుం జూచి "వీనిం గట్టుకొమ్ము" అని చెప్పినది. ౬

పురుష శ్రేష్ఠుఁడగు రాముఁడు కైయియొద్దనుండి రెండునారచీర
లఁ బుచ్చుకొని మునుపుగట్టుకొనియున్నసూత్రవస్త్రంబుల విచ్చి మునులుం
బోలె నారచీరలఁ గట్టుకొనెను. ౭

అచ్చటనే లక్ష్మణుఁడును దండ్రియెదుట సుందరంబులగు వస్త్రంబు
లను విచ్చి ఋషులుగట్టుకొను వల్కలంబులం దాల్చెను. ౮

అంతఁ బట్టువస్త్రమును దాల్చియున్నసీతాదేవి తానును గట్టుకొనుట
కై వల్కలమును జూచి వలం జూచిన లేడిపగిది భయంబు నొందినది. ౯

మంగళకరంబులగు లక్షణంబులు గలదియు, ధర్మంబు నెఱింగి యితరు
లకునుం దెలియునట్లు ఆచరించునదియుఁ గాసీతాదేవి కైకేయియొసఁగిన నార
చీరలను మహాదుఃఖంబునం బుచ్చుకొని కండ్లునిండ గన్నీరుగాఁగా గంధ
ర్వరాజంబోలు వెన్నమిటిని రాముంజూచి యిట్లని చెప్పెను. ౧౦,౧౧

ఆరణ్యంబున నివసించునట్టిమునులు వల్కలము నేవిధంబునం గట్టు
కొనుదురు? నాకుఁ జెప్పుము. అని సీత రామునితోఁ జెప్పినది.

ఆసీతాదేవి నారచీరగట్టుకొనఁ దెలియక యీప్రకారము ఏమి
యుఁ దోఁచక భ్రాంతి నొందియుండెను. ౧౨

అచ్చట జనకపుత్రియగు నాసీతాదేవి యావల్కలంబుల రెంటిని
ఒకటిఁ జేతను మఱియొకటి కంఠంబునను ధరించి కట్టుకొనంజాలక సిగ్గు
నొంది యుండెను. ౧౩

అది చూచి ధార్మికశ్రేష్ఠుఁడగు రాముఁడు శీఘ్రముగా సీతయొద్దకు

చీరం బబన్ధ సీతాయాః కౌశేయ స్యోపరి స్వయమ్. ౧౬
రామం ప్రేక్ష్యతు సీతాయా బధ్న న్తం చీర ముత్తమమ్,
అన్తఃపురగతా నార్యో ముముచు ర్వారి నేత్రజమ్. ౧౭
ఊచు శ్చ పర మాయస్తా రామం జ్వలిత తేజసమ్,

వత్స! నైవం నియు క్తేయం వనవాసే మనస్వినీ. ౧౮

పితు ర్వాక్యానురోధేన గతస్య విజనం వనమ్,
తావ ద్దర్శన మస్యా న్న స్సఫలం భవతు ప్రభో!. ౧౯

లక్ష్మణేన సహాయేన వనం గచ్ఛస్వ పుత్రక!,

నేయ మర్హతి కల్యాణీ వస్తుం తాపసవ ద్వనే. ౨౭

కురునో యాచనాం పుత్ర! సీతా తిష్ఠతు భామినీ,
ధర్మనిత్య స్స్వయం స్థాతుం న హీదానీం త్వ మిచ్ఛసి. ౨౮

తాసా మేవంవిధా వాచ శ్శృణ్వ న్దశరథాత్మజః,
బబంధైవ తదా చీరం సీతయా తుల్యశీలయా. ౨౯

చీరే గృహీతే తు తయా సమీక్ష్య నృపతే ర్గురుః,
నివార్య సీతాం కైకేయీం వసిష్ఠో వాక్య మబ్రవీత్. ౩౦
అతిప్రవృత్తే! దుర్మేధే! కైకేయి! కులపాంసని!,
వఞ్చయిత్వా చ రాజానం నప్రమాణేఽవతిష్ఠసే. ౩౧

వచ్చి సీతాదేవి కట్టుకొనియున్నపట్టువస్త్రముపైని నారచీరం గట్టెను. ౧౪

ఆట్లుత్తముఁడగు రాముఁడు సీతను నారచీరఁ గట్టుటం జూచి యంతఃపురంబుననుండు స్త్రీలందఱు గన్నీళ్లుగాఁ రోదనంబు చేసిరి. ౧౫

ఆయంతఃపురస్త్రీలు, పరమాయాసంబు నొంది కాంతిచేఁ బ్రకాశించుచుండురాముం జూచి యిట్లని చెప్పిరి.

రాముఁడా! ఇట్లు వనంబునకుఁ బోవలయుఁగని నీ కాజ్ఞాపింపఁబడియున్నదేకాని సీత కట్లాజ్ఞ లేదు. ౧౬

నాయకుఁడవగు రాముఁడా! నీవు తండ్రిమాట ననుసరించి యరణ్యంబునకుం బోయినవెనుక నీవు వచ్చువఱకును మేము నిన్నుఁజూచుటకు బదులుగా నీసీతిం జూచుచు సంతోషంబు నొందెదము. ౧౭

చిన్నికొడుకా! నీవు లక్ష్మణుని దోడుగాఁ జేసికొని యరణ్యంబునకుఁ బొమ్ము.

ఈసీత మంగళస్వరూపిణి. ఈబిడ బుషివలె నరణ్యంబున నవసింపఁ దగదు. ౧౮

కొడుకా! నీవు ధర్మమునందు నిలుకడగలవాఁడవు గావున నెంతవేఁడుకొన్నను ఇప్పుడు నీ విచ్చటనుండుట కొప్పుకొనవు; అట్లు నీవొప్పుకొనకున్నను ఈసీతనైన నిచ్చటనుంచిపొమ్ము; మేము ప్రార్థించునట్లు సేయుము. అని యంతఃపురస్త్రీలు రాముని తోఁ జెప్పిరి. ౧౯

అప్పుడు దశరథుని కొడుకైన రాముఁడు ఆయంతఃపురస్త్రీ లెన్నివిధంబులఁ జెప్పినను వారిమాటలవినుచునే తప్పక తనవలెనే పరిశుద్ధస్వభావముగల సీతకు నారచీరం గట్టెను. ౨౦

దశరథమహారాజునకు గురుండైన వసిష్ఠుండు ఆసీతాదేవి నారచీరలఁ గట్టుకొనుటంజూచి సీతాదేవిని వారించి కైకేయింజూచి యిట్లని చెప్పెను.

కైకేయీ! నీ వధికప్రసంగము సేయుదానవు; దుర్బుద్ధురాలవు; పంతంబుఁ జెఱుపఁబుట్టినదానవు; నీవు మహారాజును మోసపుచ్చి వరంబులఁ

న గన్తవ్యం వనం దేవ్యా సీతయా శీలవర్జితే!,

అనుష్ఠాస్యతి రామస్య సీతా ప్రకృత మాసనమ్. ౨౩

ఆత్తా హి దారా స్సర్వేషాం దారసంగ్రహవర్తినామ్,
ఆత్మేయ మితి రామస్య పాలయిష్యతి మెదినీమ్. ౨౪

అథ యాస్యతి వై దేహీ వనం రామేణ సంగతా,
వయమ ప్యనుయాస్యామ పురంచేదం గమిష్యతి. ౨౫
అన్తపాలా శ్చ యాస్యన్తి సదారో యత్ర రాఘవః,

సహోపజీవ్యం రాష్ట్రం చ పురం చ సపరిచ్ఛదమ్. ౨౬

భరతశ్చ సశత్రుఘ్న శ్చీరవాసా వనేచరః,
వనే వసన్తం కాకుత్థ్స మనువత్స్యతి పూర్వజమ్. ౨౭
తత శ్శూన్యాం గతజనాం వసుధాం పాదవై స్సహ,
త్వ మేకా శ్రేయాధి దుర్వృత్తా ప్రజానా మహితే స్థితా. ౨౮

నహి తద్భవితా రాష్ట్రం యత్ర రామో న భూపతిః,
తద్వనం భవితా రాష్ట్రం యత్ర రామో నివత్స్యతి. ౨౯

న హ్యదత్తాం మహీం పిత్రా భరత శ్శాస్తు మర్హతి,
త్వయి వా పుత్రవద్వస్తుం యది జాతో మహీపతేః. ౩౦

గొనియు, దేనికి వెరంబుగొంటివో అంతలో నిలువక మటియుం గ్రౌర్యము సేయుచున్నావు. ౨౨

సదాచారములేనిదానా! సీతాదేవి యిప్పు డెంతమాత్రము వసంబు నకుఁ బోవలసినది లేదు.

సీతాదేవి యిప్పుడు రామునకు సిద్ధముగానుండు సింహాసనంబు నధిష్ఠించి రాజ్యంబుఁ బాలింపుచుండఁగలదు. ౨౩

గృహస్థులకందఱకు భార్య స్వరూపమువంటిది. (అట్లు వేదమునందుఁ జెప్పఁబడియున్నది.) అట్లు ఈసీత రామునియాత్మ గావున నతఁడే పాలింపఁదగినభూమిం బాలింపుచుండఁగలదు. ౨౪

ఇంక సీతాదేవి రామునితోఁగూడ నరణ్యంబునకుఁ బోవునేని మేము నంగూడఁ బోయెదము. ఈపట్టణమున నుండువారలందఱునుం బోదురు.

రాముండు భార్యతోఁగూడఁ బోవుచోటికి సేనానాయకులునుం బోదురు.

దశరథుండును దానీదాసాదిసహితంబుగా నీపట్టణంబున నున్నవారు నీదేశంబున నున్నవారు నందఱును రాముని వెంబడించి పోవుదురు. ౨౫

భరతుండును, శత్రుఘ్నుండును వారచీరలంగట్టుకొని యడవికిఁ బోయి వనవాసియగు దమయున్న రామునకు శుశ్రూషసేయుచుండఁగలరు. ౨౬

అంత దురాచారవు, ప్రజలకుఁ గీడుసేయుదానవునగు నీ వొక్కఁ డెవిచ్చటనుండి జనులులేక పాడువడియుండు భూమిని వృక్షములతోఁగూడఁ బాలింపుచుండుము. ౨౭

రాముఁ డెచ్చట రాజుగానుండఁడో ఆది యెంతమాత్రము రాజ్యముగానేరదు; వనముగానే యుండును. ఎచ్చట రాముండు వాసము సేయునో ఆయరణ్యమె రాజ్యమగును. ౨౮

భరతుఁడు దశరథమహారాజునకుఁ బుట్టినవాఁడె యగునేని తనకుఁ దండ్రి మనఃపూర్వకముగా నియ్యనిభూమిం బాలింపఁడు, తండ్రికి విరోధనముచేసి నీయందు మాతృభక్తి నుంచఁడు. ౩౦

యద్యపి త్వం హీతిశలా ద్దగనం చోత్పతిష్యసి,
పితృవంశచరిత్రజ్ఞ స్సోఽన్యథా న కరిష్యతి. 30

త త్త్వయా పుత్రగర్ధిన్యా పుత్రస్య కృత మప్రియమ్,
లోకే హి స న విద్వేత యో న రామ మనువ్రతః. 31

ద్రక్ష్యస్యద్యైవ కైకేయి! పశువ్యాళమృగద్విజాన్,
గచ్ఛత స్సహా రామేణ పాదపాం శ్చ తదున్ముఖాన్. 33

అ థో త్తమాన్యాభరణాని దేవి!
దేహి స్నుషాయై వ్యసనీయ చీరమ్,
న చీర మస్యాశ్ చ్రవిధీయ తేతి
న్యవారయ త్తద్వసనం వసిష్ఠః. 34
ఏకస్య రామస్య వనే నివాస
స్త్వయా వృతశ్ కేకయరాజపుత్రి,
విభూషితేయం ప్రతికర్మనిత్యా
వస త్వరణ్యే సహా రాఘవేణ. 35

యానై శ్చ ముఖ్యైశ్ పరిచారకై శ్చ
సుసంవృతా గచ్ఛతు రాజపుత్రీ,
వస్త్రైశ్చ సారై ర్వ సుహితై ర్విధానై
ర్నేయం వృతా తే వరసమ్పదానే. 36

నీవు భూమినుండి యాకాశమున కెగిరినను దండ్రివంశమునం బుట్టినవారి సదాచారము నెఱింగియున్నట్టి భరతుఁ డెంతమాత్రము నీవుకోరినట్లు సేయఁడు. 30

రాము ననుసరింపకుండువాఁడు ప్రపంచంబునఁ యుండఁడు. అట్లుండఁగా దమ్ముఁడగుభరతునకు రామునియందు స్నేహం బధికంబుగా నుండునని చెప్పనేల? అట్లు నీవు రాజ్యంబు నొసంగినను భరతుఁడు రామునందలి స్నేహంబున నిన్ను శత్రువునుగానె యెంచును. కావున నీవు భరతునియందలిస్నేహంబున నింతమూఢముచేసినను ఇది యంతయు నతని కపకారముచేసినట్లై పర్యవసన్నమగును. 31

కైకేయీ! నీ వింక శీఘ్రంబు నే రామునిఁబెంబడిం బోవు పశువుల నేనుంగులను జింకలనుబక్షులను ఆతనితోఁ బోవంగోరుచున్నట్లుండు వృక్షంబులనుం జూడఁగలవు. 33

కైకేయీ! ఇంక నీవు నీకోడలయి సీతకు మంచిసొమ్ముల నిమ్ము. ఈ బిడకీ నారచీర యెంతమాత్రము దగియుండలేదు. అనిచెప్పి వసిష్ఠుండు సీతాదేవి నారచీరం గట్టుకొనుచుండఁగా దాని నివారించెను. 38

కైకేయీ! నీవు ఒక్కరాముం డడవిలో వాసముసేయుటనే కోరినావు. ఈసీత యడవిలో నుండఁజాలనని కోరవెఱిచి. కావున ఎల్లప్పుడు వలంకారమునకుఁ దగినట్టి సుందరాంగియగు నీసీతాదేవి భూషణంబుల నలంకృతయయి యరణ్యంబున రామునితోఁగూడ వాసంబు సేయఁగాక. దీని కియ్యకొనుము. 3౫

రాచకొమార్తెయగు సీతాదేవి యుత్తమంబులగు వాహనంబులతోను పరిచారకులతోను నానావిధములయిన వస్త్రములతోను సమస్తములయిన యుపకరణములతోనుంగూడి పోనిమ్ము. నీవు వనంబు లడుగుచప్పుడు "ఈబిడ వనంబులో నుండఁజాలయు" నని యడుగలేదు. అని వసిష్ఠుండు కైకేయితోఁ జెప్పెను. 3౬

తస్మిం స్తదా బల్పతి విప్రముఖ్యే
గురా నృపస్యా ప్రతిమప్రభావే,
నైవ స్మ సీతా వినివృత్తభావా
ప్రియస్య భర్తుర్గి ప్రతికారకామా. 32

ఇతి శ్రీమదయోధ్యాకాణ్డే స ప్తత్రింశ స్సర్గః. 32.

అ ష్ట త్రి ం శ స్సు ర్గః.

తస్యాం చీరం వసానాయాం నాథవత్యా మనాథవత్,
ప్రచుక్రోశ జన స్సర్వో ధి క్త్వాం దశరథం త్వితి. ౧

తేన తత్ర ప్రణా దేన దుర్గిక్షిత స్స మహీపతిః,
చిచ్ఛేద జీవితే శ్రద్ధాం ధర్మే యశసి చా ఽత్మనః. ౨

స నిశ్వ స్యోష్ణ మైక్ష్వాక స్తాం భార్యా మిద మబ్రవీత్,
కై కేయి! కుశచీరేణ న సీతా గన్తు మర్హతి. 3
సుకుమారీ చ బాలా చ సతతం చ సుఖోచితా,
నేయం వనస్య యో గ్యేతి సత్య మాహా గురు ర్మమ. ౪

ఇయం హి కస్యా ప్యకరోతి కిల్బి
త్తపస్వినీ రాజవరస్య కన్యా,
యా చీర మాసాద్య జనస్య మధ్యే
స్థితా విసంజ్ఞా శ్రమ ణీవ కాచిత్. ౫
చీరా ణ్యపాస్యా జ్జనకస్య కన్యా
నేయం ప్రతిజ్ఞా మమ దత్తపూర్వా,

బ్రాహ్మణశ్రేష్ఠుండును, దశరథమహారాజు కులగురుఁడును, మహాప్రభావుండునగు వసిష్ఠమహర్షి యావిధంబునం జెప్పుచున్నను భర్తను వెంబడించి యరణ్యంబునకుఁ బో నిశ్చయించిన సీతాదేవియభిప్రాయంబు ఎంతమాత్రము దిరుగదయ్యె. 32

ఇది ముప్పదియేడవసర్గము.

ముప్పదెనిమిదవసర్గము.

లోకనాథుండగురాముండు నాథుండుగానున్నను ఆసీతాదేవి యనాథయయింబోలె వల్కలంబుఁ గట్టుకొనుటంజూచి యచ్చటిజనులందఱు దశరథునిం జూచి "నీవు దహింపఁబడుదువుగాక" అని నిందించిరి. 1

దశరథుఁడట్లు దన్ను జనులందఱు నిందించుటంజూచి పరమదుఃఖంబునొంది తనప్రాణమునందును ధర్మమునందును గీర్తియందును బ్రియము లేనివాఁడయ్యె. 2

అదశరథమహారాజు వేఁడినిట్టూర్పులు వుచ్చి ఆకైకేయిం జూచి యిట్లనిచెప్పెను.

కైకేయీ! సీతాదేవి నారచీరం గట్టుకొని పోఁదగదు. 3

"ఈసీత కోమలదేహముగలది. పిన్నది యెల్లప్పుడును సుఖముగానుండఁదగినది ఎంతమాత్రము వసంబులో నుండఁదగినదిగాదు." అని నాగురుండగు వసిష్ఠుండు చెప్పినది సత్యము. 4

ఈసీతాదేవి వల్కలంబు గట్టుకొని జనులనడుమ మైమఱచి యొకానొక తాపసస్త్రీవలె నున్నదే! శోచనీయయయు రాజశ్రేష్ఠుండగు జనకునికూఁతయు నగుసీత యెవ్వరి కేమియపకారము చేసినది? 5

జనకమహారాజపుత్రియగు సీసీత యిప్పుడు వల్కలంబుల విచ్చివేయుఁగాక. ఈప్రకారము సీతయును వల్కలములం గట్టుకొనునని మున్ను

యథాసుఖం గచ్ఛతు రాజపుత్రీ
వనం సమగ్రా సహ సర్వరత్నైః. ౬

అజీవనార్హేణ మయా నృశంసా
కృతా ప్రతిజ్ఞా నియమేన తావత్,
త్వయా హి బాల్యా త్ప్రతిపన్న మేత
త్తన్మాం దహేద్వేణు మివాత్మపుష్పమ్. ౮

రామేణ యది తే పాపే! కిఞ్చి త్కృత మసోభనమ్,
అపకారగ కథా తేవై దేహ్యా దర్శితోఽధమే!. ౯

మృగీ వోత్ఫుల్లనయనా మృదుశీలా తపస్వినీ,
అపకారం కథ మివ తే కరోతి జనకాత్మజా. ౯

నను పర్యాప్త మేత త్తే పాపే! రామవివాసనమ్,
కిమేభిగ కృపణై ర్భ్యాయగ పాతకై రపి తే కృతైః. ౧౦

ప్రతిజ్ఞాతం మయా తావ త్త్వయోక్తం దేవి! శృణ్వతా,
రామం యభిషేకాయ త మిహాఽగత మబ్రవీః. ౧౧

తత్తేవ్రీత మతిక్రమ్య నిరయం గన్తు మిచ్ఛసి,
మైథిలీ మపి యా హి త్వ మీదృసే చీరవాసినీమ్. ౧౨

నేను నీకు ఏదం బొసంగియుండలేదు. కావున రాచకొమార్తెయగుసీత సమస్తాభరణంబులం దాల్చి సమస్తరత్నంబులంగూడి సుఖంబుగా నడవికిం బోవుఁగాక. ఒ

నా కింక మరణకాలంబు సమీపించినది. కావున నేను "నీ వడిగిన దాని దప్పకచేసెద" నని శపథపూర్వకముగాఁ బ్రతిజ్ఞఁ జేసితిని. అంత నీ వజ్ఞాసంబున రాము నరణ్యంబున్నకుఁ బంపుటయు భరతు నభిషేకించుటయునే కావలయునని నిశ్చయించినావు. ఏమినేయవచ్చును! వెరుగున దాని పుష్పమె దహించునట్లు నేను జేసినప్రతిజ్ఞయే నన్ను దహించుచున్నది. ఇ

పాపిష్ఠురాలవు నీచురాలవు వగు కైకేయీ! ఒక వేళ రాముం డేమైనఁ గొంచెముకష్టము నీకుఁ జేసియుండునేని యీసీత నీకేమి యపకారము చేసినది? ర

లేడివలె సుందరంబులయిన కండ్లుగలదియుఁ దిన్ననిస్వభావము గలదియు శోచనీయయు నగు నీసీత నీ కేమియపకారము సేయుచున్నది? ఱ

పాపిష్ఠురాలా! నీకు రాము నడవికిఁ బంపుట చాలదా? ఇంక నిట్లు కుత్సితముగాఁ బాపములు సేయుటచేఁ బ్రయోజనమేమి? ౧౦

కైకేయీ! నీ విచ్చటికిఁ బట్టాభిషేకమునకై వచ్చిన రాముంజూచి "నీవు నారచీరలు గట్టుకొని యరణ్యంబునఁ బదునాలుగుసంవత్సరంబులుండుము" అని చెప్పితివే; నే నామాటను విని యట్లు రాముం డరణ్యంబునకుఁ బోవుటకే యొప్పుకొంటినిగాని సీత వనంబునకుం బోవుటనుగుఱించి నే నెంతమాత్రము ప్రతిజ్ఞ చేయలేదు. ౧౧

నీవు ఎట్టిదానవో! సీతగూడ నారచీరలం గట్టుకొనియుండఁగాఁ జూడఁగోరుచున్నావు! అట్లు నే నెంతవఱకుఁ బ్రతిజ్ఞ చేసినానో అంతవఱకు నిలువక నరకంబు నొందఁగోరియున్నావు. అని దశరథుఁడు కైకేయితోఁ జెప్పెను. ౧౨

ఇతీవ రాజా విలప న్మహాత్మా
శోకస్య నా న్తం స దదర్శ కిఞ్చిత్,
భృశాతురత్వా చ్చ పపాత భూమా
తే నై వ పుత్రవ్యసనేన మగ్నః. ౧౩

ఏవం బ్రువ న్తం పితరం రామ స్సమ్ప్రస్థితో వనమ్,
అవాక్ఛిరస మాసీన మిదం వచన మబ్రవీత్. ౧౪

ఇయం ధార్మిక! కౌసల్యా మమ మాతా యశస్వినీ,
వృద్ధా చాతీవ శీలా చ న చ త్వాం దేవ! గర్హ్యా తే. ౧౫

మయా విహీనాం వరద! ప్రపన్నాం శోకసాగరమ్,
అదృష్టపూర్వవ్యసనాం భూయ స్సమ్మన్తు మర్హ్యసి. ౧౬

పుత్రశోకం యథా నర్చే త్త్వయా పూజ్యేన పూజితా,
మాం హి సంచి న్తయ న్తీ సా త్వయి జీవే త్తపస్వినీ. ౧౭

ఇమాం మహేన్ద్రోపమజాతగర్ధినీం
తథా విధాతుం జననీం మ మార్హ్యసి,
యథా వనస్థే మయి శోకకర్శితా
న జీవితం న్యస్య యమక్షయం వ్రజేత్. ౧౮

ఇతి శ్రీమదయోధ్యాకాణ్డేఽష్టత్రింశ స్సర్గః. 38.

ఏకోనచత్వారింశ స్సర్గః.

రామస్య తు వచ శ్శ్రుత్వా మునివేషధరం చ తమ్,

మహాధైర్యశాలియగు నాదశరథమహారాజు ఈప్రకారము దుఃఖము నకుఁ గొంచెమయినఁ దుదంగానక, ఆపుత్రదుఃఖంబునఁ జెనిఁగి పరమదుఃఖితుఁడగుటవలన నేలపైఁబడెను. ౧౩

ఇట్లు చెప్పుచుఁ దలవంచుకొని కూర్చుండియున్న తండ్రిం జూచి రాముఁడు ఏనంబునకుఁ బయనంబై యిట్లని చెప్పెను. ౧౪

ధార్మికుఁడవగు దశరథమహారాజా! నాతల్లియయిన యీకౌసల్య కీర్తిమంతురాలు. ముసలిది. మతియు నుత్తమంబగు స్వభావంబుగలది. నీవు ప్రియపుత్రుఁడనైన నన్ను నెనంబునకుఁ బంపుచున్నను నిస్నేమియు నిందింపక చూచుచున్నది. ౧౫

దశరథుఁడా! నీవు వరంబుల నిచ్చువాఁడవు. నేను బోయినవెనుక నన్నుఁబాసి దుఃఖసముద్రంబునం బడియున్న, యిదివఱ కెన్నఁడును దుఃఖంబు ననుభవించియెఱుంగని నాతల్లిని గౌసల్యను నీవు మిక్కిలియు సమ్మానింపుచుండుము. ౧౬

శోచనీయయగుకౌసల్య పుత్రదుఃఖము నొందకుండునట్లు పూజ్యుఁడవగు నీవు పూజింపుచుండుదువేని యీబిడ యెట్లయిన నన్నుఁ దలంచుకొనుచు నీప్రాపున బ్రతికియుండును. ౧౭

దేవేంద్రునకు సాటియయినవాఁడా! పుత్రునియం దధికస్నేహంబుగల నాతల్లి కౌసల్య నే శరణ్యంబుసకుఁ బోయినపిమ్మట దుఃఖంబునం గృశించి ప్రాణంబులు విడువకుండునట్లు నీ వాబిడయం దాదరంబు నూపుచుండవలయును. అని రాముఁడు దశరథునితోఁ జెప్పెను ౧౮

ఇది ముప్పదెనిమిదవసర్గము.

ముప్పదితొమ్మిదవసర్గము.

దశరథమహారాజు రాముఁడు చెప్పినమాటను విని భార్యలతోఁగూడ.

సమీక్ష్య సహభార్యాభీ రాజా విగతచేతనః. ౧

నైనం దుఃఖేన సంతప్తం ప్రత్యవైక్షత రాఘవమ్,
నచైన మభిసమ్పేక్ష్య ప్రత్యభాషత దుర్మనాః. ౨

స ముహూర్త మివాసంజ్ఞో దుఃఖితశ్చ మహీపతిః,
విలలాప మహాబాహూ రామ మే వానుచిన్తయన్. ౩
మన్యే ఖలు మయా పూర్వం వివత్సా బహవః కృతాః,
ప్రాణినో హింసితావాఽపి తస్యా దిద ముపస్థితమ్. ౪
న త్వో వానాగతే కాలే దేహా చ్చ్యవతి జీవితమ్,

కైకేయ్యా క్లిశ్యమానస్య మృత్యు ర్మమ న విద్యతే. ౫
యోఽహం పావకసఙ్కాశం పశ్యామి పురత స్థితమ్,
విహాయ వసనే సూక్ష్మే తాపసాచ్ఛాద మాత్మజమ్. ౬

ఏకస్యాఃఖలు కైకేయ్యాః కృతేఽయం క్లిశ్యతే జనః,
సాఽర్థే ప్రయతమానాయా స్సంశ్రిత్య నికృతిం త్వీమామ్ ౭

ఏవ ముక్త్వా తు వచనం బాష్పేణ పిహితేక్షణః,
రామేతి సకృ దే వోక్త్వా వ్యాహర్తుం న శశాక హ. ౮
సంజ్ఞాం తు పతిలభ్యైవ ముహూర్తా త్తు మహీపతిః,
నేత్రాభ్యా మశ్రుపూర్ణాభ్యాం సుమన్త్ర మిద మబ్రవీత్. ౯
ఔపవాహ్యం రథం యుక్త్వాష్వ మాయాహి వాయో త్తమైః,
ప్రాప యైనం మహాభాగ మితో జనపదా త్పురమ్. ౧౦

నతఁడు మునివేషంబు దాల్చియుండుటం జూచి పరమదుఃఖంబు నొంది మూర్ఛపోయెను. ౧

పరమగుఃఖితుఁడగు నాదశరథుఁడు మునివేషధరుఁడగు రాముం జూడనే లేకపోయెను. చూచియు దుఃఖంబున నేమియుఁ బలుకంజాలకుండెను. ౨

మహాబాహుఁడగు దశరథుఁడు దుఃఖితుఁడై కొంతసేపు మూర్ఛ వోయినట్లుండి రామునే తలంచుకొనుచు రోదనంబుచేసెను. ౩

నేను మున్ననేకుఁ బిడ్డలం జంపియుందును. లేక ప్రాణిహింసయిసం జేసియుందును. కావుననే నా కిట్టిపుత్రదుఃఖము సంభవించినది. ౪

ఆపసాసకాలమురానివో నెవ్వానికిని దేవామునసుండి ప్రాణంబు పోనేపోదు. ౫

నేను అగ్నిహోత్రసమ సాటియగు నాకుమారుఁడు సూత్ప్వస్త్రంబు లం బరిత్యజించి మునులు గట్టుకొను నారచీరలం దాల్చి నామందట నుండఁ గాఁజాచుచు నిట్లు కైకేయిచే బాధింపఁబడుచున్నను నాకు మరణంబు గలుగకున్నది. ౬,౭

ఇట్లు కుట్ర సనలంబించి తనకార్యంబు చక్కఁబెట్టుకొనుటకైయే ప్రయత్నించుచున్న యొక్కకైకేయికిఁగా నీజనులందఱును దుఃఖపడుచున్నారు గదా! దైవగతి కేమిసేయవచ్చును! అని దశరథుఁ డేడ్చెను. ౮

ఆదశరథుఁడు ఇట్లు విలపించి కన్నీటం దోఁగుకండ్లతో 'రాముఁడా' యనియొక్కమాఱుమాత్రము చెప్పి యాపైని మాటలాడంజాలకుండెను. ౯

దశరథుఁడంతఁ గొంతసేపునకుఁ దెలివొంది కండ్లునిండఁ గన్నీరు గాఁగా సుమంత్రుంజూచి యిట్లని చెప్పెను. ౯

నీవు పోయి విలాసార్థముగా నెక్కఁదగిన రథం బొకటి మంచిగుఱ్ఱం బులు గట్టి యిచ్చటికిఁ దెచ్చి మహాభాగుఁడగు నీరాము నెక్కించుకొని పోయి యీదేశంబున కవ్వల నరణ్యంబున విడలిపెట్టి రమ్ము. ౧౦

ఏవం మన్యే గుణవతాం గుణానాం ఫల ముచ్యతే,
పిత్రా మాత్రా చ యా త్వానధు ర్వీరో నిరాస్యతే వనమ్. ౧౧

రాజ్ఞో వచన మాజ్ఞాయ సుమన్త్ర శ్శీఘ్రవిక్రమః,
యోజయిత్వాఽఽయయౌ తత్ర రథ మశ్వై ర్వలజ్కృతమ్.
తం రథం రాజపుత్రాయ సూతశ్చ కనకభూషితమ్,
ఆచచక్ష్యేఽఞ్జలిం కృత్వా యుక్తం పరమవాజిభిః. ౧౩

రాజా సత్వర మాహూయ వ్యాపృతం విత్తసంచయే,
ఉవాచ దేశకాలజ్ఞం నిశ్చితం సర్వత శ్శుచిమ్. ౧౪

వాసాంసి చ మహార్హాణి భూషణాని వరాణి చ,
వర్షా ణ్యేతాని సంఖ్యాయ వైదేహ్యాః శీఘ్ర మానయ. ౧౫

నరేన్ద్రే ణైవ ముక్త స్తు గత్వా కోశగృహం తతః,
ప్రాయచ్ఛ త్సర్వ మాహృత్య సీతాయై సమ మేవ తత్. ౧౬

సా సుజాతా సుజాతాని వైదేహీ ప్రస్థితా వనమ్,
భూషయామాస గాత్రాణి తై ర్విచిత్రై ర్విభూషణైః. ౧౭

వ్యరాజయత వైదేహీ వేశ్మ తత్సువిభూషితా,
ఉద్యతో ఽంశుమతశ్చ కాలే ఖం ప్రభేవ వివస్వతః. ౧౮

తండ్రియుఁ దల్లియుం జేరి సత్పురుషుండును వీర్యవంతుఁడు నగు కొడుకు నరణ్యంబునకుఁ బంపుచున్నారే, గుణవంతులకు గుణంబులు గలుగుట కీదియే ఫలమని తోఁచించుచున్నది. నాకు సత్యాదిగుణములు లేకున్న నేమట్లు రాము నరణ్యంబునకుఁ బంపనుగదా! కావున గుణంబులను గొన్నిసమయంబులఁ గష్టంబు నిచ్చును. అని దశరథుఁడు సుమంత్రునితోఁ జెప్పెను.౧౧

సుమంత్రుఁ డంత రాజాజ్ఞను శిరసావహించి శీఘ్రంబుగాఁ బోయి రథంబు నలంకరించి గుఱ్ఱంబులుగట్టి యచ్చటికిఁ దీసికొనివచ్చెను. ౧౨

సుమంత్రుఁడు "బంగారముచే నలంకరింపఁబడినదియు ను త్తమాశ్వంబులు గట్టినదియునగు రథం బాయత్తంబుగాఁ నున్న" దని చేతులు మొగుడ్చుకొని రాఁజొచ్చి రాముననకుఁ జెప్పెను. ౧౩

అంత దశరథమహారాజు ఏదేశంబున నేకాలంబున నేది నేయవలయునో అవి యంతయుం దెలిసినవాఁడును నిశ్చయవంతుఁడును బాహ్యాభ్యంతరంబులనుం బరిశుద్ధుఁడునగు ధనాధ్యక్షుని సత్వరంబుగాఁ బిలిచి యిట్లని చెప్పెను.

ఇప్పుడు సీత యరణ్యంబున నుండవలసిన సంవత్సరంబులు లెక్కపెట్టుకొని ఈపదునాలుగుసంవత్సరములకును జాలునట్లు, ఉత్తమంబులగు వస్త్రంబులును మంచిసామ్ములును శీఘ్రముగాఁ దెచ్చి సీత కిమ్ము. అని దశరథుఁడు ధనాధ్యక్షున కాజ్ఞాపించెను. ౧౪

అంత దశరథుఁడు చెప్పినట్లు ధనాధ్యక్షుఁడు కోశగృహమునకుఁ బోయి దశరథుండు చెప్పినవన్నియుఁ దీసికొనివచ్చి పదునాలుగుసంవత్సరములకునుం జాలునట్లు సీత కొసంగెను. ౧౫

సుందరియయిన యాసీతాదేవి యరణ్యంబునకుఁ బయనంబయి నానావిధంబులగు నాభూషణంబులను సుందరంబులయిన యవయవంబుల ధరించుకొని యలంకరించుకొనెను. ౧౬

ప్రాతఃకాలంబున సూతవకిరణంబులతో నుదయించుచున్న సూర్యుని కాంతిచే నాకాశంబు ప్రకాశించునట్లు అప్పుడు భూషణంబులం జక్కఁగా నలంకృతయయియున్న సీతచే నాగృహం బంతయుఁ బ్రకాశించినది. ౧౭

తాం భుజాభ్యాం పరిష్వజ్య శ్వశ్రూ ర్వచన మబ్రవీత్,
అనాచరన్తీం కృపణం మూర్ధ్న్యుపాఘ్రాయ మైథిలీమ్. ౯౯
అసత్య స్సర్వలోకేఽస్మి న్సతతం సత్కృతాః ప్రియైః,
భర్తారం నానుమన్యన్తే వినిపాతగతం స్త్రియః. ౧౦

ఏష స్వభావో నారీణా మనుభూయ పురా సుఖమ్,
అల్పా మప్యాపదం ప్రాప్య దుష్యన్తి ప్రజహ త్యపి. ౧౧

అసత్యశీలా వికృతా దుర్గాహ్యాహృదయా స్సదా,
యువత్యో పాపసఙ్కల్పాః క్షణమాత్రా ద్విరాగిణః. ౧౨

న కులం న కృతం విద్యాం న దత్తం నాపి సంగ్రహమ్,
స్త్రీణాం గృహ్ణాతి హృదయ మనిత్యాహృదయా హి తాః. ౧౩

సాధ్వీనాం హి స్థితానాం తు శీలే సత్యే శ్రుతే శమే,
స్త్రీణాం పవిత్రం పరమం పతి రేకో విశిష్యతే. ౧౪

సత్వయా నావమన్తవ్యో పుత్రశ్చ ప్రవ్రాజితో మమ,
తవ దైవత మస్మేహ నిర్ధన స్సధనోఽపి వా. ౧౫

విజ్ఞాయ వచనం సీతా తస్యా ధర్మార్థసంహితమ్,
కృతాఞ్జలి రువాచేదం శ్వశ్రూ మభిముఖే స్థితామ్. ౧౬

అంత నత్తయయిన కౌసల్య తుద్రాచారంబులం జేయనట్టి యా సీతకు జేతులం గుచ్చి కొగిలించికొని శిరంబు మూర్కొని యిట్లని చెప్పెను. ౧౯

ఈలోకమునం దంతయు గుష్టస్త్రీలు తమకుఁ బెనిమిటి యొల్లప్పుడును గోరినదాని నొసంగి సంతోషంబు సేయుచుండినను ఆతనికిఁ గొంచము కష్ట దళ గల్గినప్పుడు ఆతని నెంతమాత్రము లెక్కింపకుండురు. ౨౦

మొదట సుఖం బనుభవించునప్పుడు మంచివారలుగా నుండి యింతో సుఖంబ నుభవించి పిమ్మట భర్తకు దారిద్ర్యము మొదలగు నాపద గొంచెము వచ్చినను గుష్టలయి భర్తను విడువంజూతురు ఆది స్త్రీలకు స్వభావము. ౨౧

స్త్రీలు ఎప్పుడు నబద్ధమునె యాడుచుండురు. వికారముగలిగి ప్రవర్తింతురు. వారిమనంబు నెఱుంగరాదు. మఱియు వారలు పాపమునే నేయుఁ గోరుమండురు స్వల్ప మప్రియము గావించినను ఆదివఱకున్న ప్రేమనం తయు విడుతురు. కాపున వారి నమ్మరాదు. ౨౨

స్త్రీ మనసు సత్కులమును గాని యుపకారమును గాని విద్యనుగాని ధనాదులనుగాని లోకమర్యాదనుగాని దేనిని లెక్కింపదు. వారలమనసు మిక్కిలియుఁ జపలముగా నుండును. కాపున వారల నమ్మఁగరాదు. (ఆని కౌసల్య కపటముగాఁ గైకేయిని నిందించినది). ౨౩

సదాచారము నవలంబించి సత్యంబు దప్పక గురుజను లుపదేశించినట్లు కోపం బెంతమాత్రము లేక ప్రవర్తించునట్టి పతివ్రతలగు వారలకుఁ బరమ పావనరూపుఁడయిన బెనిమిటి యొక్కఁడే యధికుఁడు మఱేదియుఁ గాదు.

అట్లు దుష్టస్త్రీస్వభావంబు నవలంబించి నీవు వనంబునకుఁ బంపఁబడి నాఁడని నాకొడుకు నవమానింపవలదు. ఇతఁడు దరిద్రుఁడైనను ధనికుండైన నేమి? నీవితని దేవతగాఁ జూచుకొనుచుండుము. అని కౌసల్య సీతకుఁ జెప్పినది. ౨౪

సీతాదేవి, కౌసల్య చెప్పినమాట ధర్మ్యముగా నున్నదని తెలిసికొని తనయొద్దటనున్న కౌసల్యం జూచి చేమోడ్పుగీలించి యిట్లని చెప్పెను. ౨౫

కరిష్యే సర్వమేవాహ మార్యా యదనుశాస్తి మామ్,
అభిజ్ఞాఽస్మి యథా భర్తు ర్వర్తితవ్యం శ్రుతం చ మే. 29

న మా మసజ్జనే నార్యా సమానయితు మర్హతి,
ధర్మా ద్విచలితుం నాహ మలం చన్ద్రా దివ ప్రభా. 30

నాతన్త్రీ వాద్యతే వీణా నాచక్రో వర్తతే రథః,
నాపతి స్సుఖ మేధేత యా స్యా దపి శతాత్మజా. 31

మితం దదాతి హి పితా మితం మాతా మితం సుతః,
అమితస్య హి దాతారం భర్తారం కా న పూజయేత్. 30

సాఽహ మేవం గతా శ్రేష్ఠా శ్రుతధర్మపరావరా,
ఆర్యే! కి మవమన్యేఽహం స్త్రీణాం భర్తా హి దైవతమ్. 31

సీతాయా వచనం శ్రుత్వా కౌసల్యా హృదయంగమమ్,
శుద్ధసత్త్వా ముమో చాశ్రు సహసా దుఃఖహర్షజమ్. 32

తాం ప్రాఞ్జలి రభిక్రమ్య మాతృమధ్యేఽతిసత్కృతామ్,
రామః పరమధర్మజ్ఞో మాతరం వాక్య మబ్రవీత్. 33

అమ్మ! మా దుఃఖితా భూ స్త్వం పశ్య త్వం పితరం మమ,

పూజ్యురాలవగు నీవు నా కేది యాజ్ఞాపించుచున్నావో, అదంతయు నట్లేచేసెదను. పెనిమిటివిషయమై నే నెట్లుండవలయునో అది నాకుం దెలియును. నేను వినియున్నాను. 28

పూజ్యురాలవగు నీవు నన్ను దుష్టస్త్రీలతో సాటిసేయవలదు. కాంతి చంద్రుని విడువఁజాలనట్లు, నేను ధర్మంబు నెంతమాత్రమును విడువఁజాలను. 29

వీరిఁగాఁ దండ్రులు లేనివో వాయింపరాగు. రథమునకుఁ జక్రంబులు లేనివో గది నడవదు; అట్లు నూఱుకొడుకులు గలదయ్యును, స్త్రీకిం బెనిమిటి లేనివో నది సుఖంబు నొందఁజాలదు. 30

స్త్రీకిఁ దండ్రి పరిమితిగానే యిచ్చును. తల్లియుఁ బరిమితిగానే యిచ్చును. కొడుకును బరిమితిగానే యిచ్చును. పెనిమిటి యిచ్చుదానికి మాత్రము పరిమితి లేదు. అట్టి పెనిమిటి నెవ్వతె పూజింపకుండును? అట్లు పూజింపనిది దుష్టురాలని చెప్పవలయును 31

ఇట్లు పాతివ్రత్యం బవలంబించి యున్నదానను, మహాపతివ్రతలయిన వారివలన ధర్మంబులసంగతి యంతయు వినియున్నదాన నగునట్టి నే నేల పెనిమిటి నవమానింతును? ఎంతమాత్రము నవమానింపను. స్త్రీలకుఁ బెనిమిటి దేవత గదా! అని సీత కౌసల్యతోఁ జెప్పెను. 32

పరిశుద్ధంబగు సత్త్వగుణముగల కౌసల్యాదేవి, సీతాదేవి చెప్పిన సంతోషకరంబగుమాటను విని అప్పుడే. రాముఁడరణ్యంబునకుఁ బోనున్నాఁడే యని దుఃఖంబును సీత యింత పతివ్రతగా నున్నదని సంతోషంబునుం బెనంగొనఁ గండ్లునిండఁ గన్నీరుగార్చెను. 33

పరమధార్మికుఁడగు రాముఁడు, తల్లి లందటిచేతను మిక్కిలియుఁ బూజింపఁబడిన తల్లికౌసల్యకుఁ జేమోడ్పుగీలించి, ప్రదక్షిణముచేసి యిట్లని చెప్పెను. 34

తల్లీ! నేను ఏనంబున నుండవలసిన పదునాలుగుసంవత్సరములు శీఘ్ర

ఋయో హి వనవాసస్య క్షిప్ర మేవ భవిష్యతి. 34

సుప్తాయా స్తే గమిష్యన్తి నవపఞ్చ చ,
సా సమగ్ర మిహా ప్రాప్తం మాం ద్రక్ష్యసి సుహృద్వృతమ్.

ఏతావ దభినీతార్థ ముక్త్వా స జననీం వచః,
త్రయశ్శతశతార్ధాశ్చ దద ర్శావేక్ష్య మాతరః. 35
తా శ్చాపి సతథై వార్తా మాశ్రు ర్ధశరథాత్మజః,
ధర్మ్యం క్త మిదం వాక్యం నిజగాద కృతాఞ్జలిః. 36
సంవాసా త్పురుషం కించి దజ్ఞానా ద్వాఽపి యత్కృతమ్,
త న్మే సమనుజానీత సర్వా శ్చామన్త్రయామి వః. 37

వచనం రాఘవ స్యైత ద్ధర్మ్యం క్తం సమాహితమ్,
శుశ్రువు స్తాః స్త్రియ స్సర్వా శ్శోకోపహతచేతసః. 38
జజ్ఞేఽథ తాసాం నన్వాదగ కౌంచీనా మివ నిస్స్వనః,
మానవేన్ద్రస్య భార్యాణా మేవం వదతి రాఘవే. 39
మురజపణవమేఘఘోషవ
ద్దశరథవేశ్మ బభూవ యత్పురా,
విలపితపరిదేవనాకులం
వ్యసనగతం త దభూ త్సుదుగ్ధితమ్. 40

ఇతి శ్రీమదయోధ్యాకాణ్డ ఏకోనచత్వారింశ స్సర్గః. 39.

ముగానే గడచిపోవును. కావున నీవు దుఃఖింపకుము. నాతండ్రిని జూచు కొనుచుండుము. 37

నీవు కొంచెముసేపు కండ్లుమూసుకొని నిద్రపొమ్ము. ఇంతలోఁ బదు నాలుగుసంవత్సరంబులు గడచిపోవును. అంత నిచ్చటికి వచ్చి స్నేహితులం గూడి సంపూర్ణకాముఁడవై యున్న నన్నుం జూడఁగలవు. అని రాముఁడు తల్లితోఁ జెప్పెను. 38

రాముఁడు తల్లికి సవినయముగా నింతపట్టుకుఁ జెప్పి, యంత తన తల్లులను మున్నాటయేఁబదిమందిని వినుర్మించి చూచెను. 39

దశరథపుత్రుఁడగు రాముండు, ఆలాగే దుఃఖితలయియున్న యాతల్లులం జూచి చేమోడ్పుగీలించి ధార్మికంబగు నీమాటం జెప్పెను. 40

చిరపరిచయదోషంబునంగాని యజ్ఞానంబునం గాని నే నేమైన నపరాధంబు చేసియుంగునేని దానిని మీరు క్షమింపుఁడు. మిమ్ముల నందఱను వీడ్కొనియెదను. అని రాముఁడు ఆతల్లులతోఁ జెప్పెను. 41

ఆదశరథభార్య లందఱు మహాదుఃఖంబున ధర్మయుక్తంబును మంచి యర్థంబుగలదియు నగురామునిమాటను వినిరి. 42

రాముఁడిట్లు సెప్పుటను విని యాదశరథభార్యలు ఆఁడక్రించపతులంబోలె మనోహరంబగు కంఠస్వరంబున రోదనంబు చేసిరి. 43

మున్ను నిత్యంబును వాయింపఁబడుచుండు మృదంగంబులయు నుడుకలయు మేఘంబులను వాద్యవిశేషంబులయు ధ్వనుల నొప్పుచుండిన దశరథునిల్లు అప్పుడు అందలిజనులందఱు నాపదనొంది మిక్కిలియుం దుఃఖింపుచు రామునిం బ్రస్తుతించుచు నిట్లు నానావిధవాక్యంబు లాడుకొంటచుండ నామాటలచేతను వారలరోదనధ్వనులచేతను వ్యాకులంబై యుండినది. 44

ఇది మూప్పదితొమ్మిదవసర్గము.

చత్వారింశ స్సర్గః.

అథ రామశ్చ సీతా చ లక్ష్మణశ్చ కృతాఞ్జలిః,
ఉపసంగృహ్య రాజానం చక్రుర్దీనాః ప్రదక్షిణమ్. ౧

తం చాపి సమనుజ్ఞాప్య ధర్మజ్ఞ స్సీతయా సహా,
రాఘవ శ్శోకసన్తప్తో జనసీ మభ్యవాదయత్. ౨

అన్వీక్షం లక్ష్మణో భ్రాతుః కౌసల్యా మభ్యవాదయత్,

అథ మాతు స్సుమిత్రాయా జగ్రాహ చరణౌ పునః. ౩

తం వన్దమానం రుదతీ మాతా సౌమిత్రి మబ్రవీత్,
హితకామా మహాబాహుం మూర్ధ్న్యుపాఘ్రాయ లక్ష్మణమ్.

సృష్టస్త్వం వనవాసాయ స్వనురక్తస్సుహృజ్జనే,
రామే ప్రమాదం మాకార్షీః పుత్ర! భ్రాతరి గచ్ఛతి. ౫

వ్యసనీ వా సమృద్ధో వా గతి రేష తవానఘ!,
ఏష లోకే సతాం ధర్మో య జ్జ్యేష్ఠవశగో భవేత్. ౬

ఇదం హి వృత్త ముచితం కుల స్యాస్య సనాతనమ్,
దానం దీక్షాశ్చ యజ్ఞేషు తనుత్యాగో మృధేషు చ. ౭

నలువదియవసర్గము.

అంత రాముఁడును సీతయును లక్ష్మణుఁడును మువ్వురును జేతులు మొగుడ్చుకొని దశరథునకు నమస్కరించి ఖిన్నులగు తలిదండ్రులను విడిచిపోవలయునే అని దుఃఖితులయి ప్రదక్షిణము చేసిరి. ౧

రాముఁడు ధర్మంబునెఱింగినవాఁడు గావున దశరథుని యనుమతిలేక సీతాలక్ష్మణులు తనవెంట రాఁగూడదని తెలిసికొని వారలకును దశరథుని చే ననుజ్ఞనిప్పించి తల్లిని విడిచిపోవలయునే యని మిక్కిలియు దుఃఖితుఁడై తల్లియగు కౌసల్యను నమస్కారము చేసెను. ౨

తనయస్మ రాముఁడు కౌసల్యకు నమస్కారముఁ జేసినవెంటనే, లక్ష్మణుఁడు కౌసల్యకు నమస్కారముఁ జేసెను.

లక్ష్మణుఁడట్లు కౌసల్యకు నమస్కరించినపిమ్మటఁ దనతల్లియయిన సుమిత్రపాదంబులకు నమస్కారము చేసెను. ౩

తల్లియగు సుమిత్ర రోదనంబు సేయుచు లక్ష్మణునిహితంబుఁ గోరి తనకు నమస్కరించుచున్న మహాబాహుఁడగు లక్ష్మణు నెత్తి శిరంబు మూర్కొని యిట్లని చెప్పెను. ౪

తొడుకా! నిన్ను ఆడవిలో నుండుటకై యిట్లు స్నేహితుఁడగు రాముని యం దనురక్తునిఁగా దైవము సృజించినది. నీయన్న రాముఁడు భార్యతోఁ గూడ వనంబుసందలి వైచిత్రిం జూచుచుఁ బరవశుఁడై పోవుచుండునప్పుడు నీ వేమతి యుండవలదు. ౫

పాపరహితుఁడవగు లక్ష్మణుఁడా! ఈరాముఁడు నిర్ధనుండై యుండినను, రాజ్యంబు నొందియుండిన నేమి? యతఁడే నీకు శరణము ఏల యనఁగా గనిష్ఠుఁడు జ్యేష్ఠునకు లోఁబడియుండుట లోకంబునందంతయుఁ బెద్ద లాచరించుధర్మము. ౬

ఇట్లు జ్యేష్ఠు ననుసరించుటయు, దానంబు సేయుటయు, యాగంబు లందు దీక్షవహించుటయు, యుద్ధంబున దేహంబు విడుచుటయు, ఇవన్నియు

లక్ష్మణం చైవ ముక్త్వా సా సంసిద్ధం ప్రియరాఘవమ్,
సుమిత్రా గచ్ఛ గచ్ఛేతి పునర్ పున రువాచ తమ్. ౮

రామం దశరథం విద్ధి మాం విద్ధి జనకాత్మజామ్,
అయోధ్యా మటవీం విద్ధి గచ్ఛతాత! యథాసుఖమ్. ౯
తత స్సుమన్త్రర్ కాకుత్థ్సం పాఞ్జలి ర్వాక్య మబ్రవీత్,
వినీతో వినయజ్ఞ శ్చ సూతలి ర్వాసవం యథా. ౧౦

రథ మారోహ భద్రం తే రాజపుత్ర! మహాయశ!,
తీ ప్రం త్వాం ప్రాపయిష్యామి యత్ర మాం రామ! వక్ష్యసి.

చతుర్దశ హి వర్షాణి వస్తవ్యాని వనే త్వయా,
తా న్యుపక్రమితవ్యాని యాని దేవ్యా సుచోదితః. ౧౨

తం రథం సూర్యసఙ్కాశం సీతా హృష్టేన చేతసా,
ఆరురోహ వరారోహా కృత్వాఽలఙ్కార మాత్మనః ౧౩

అథో జ్వలనసఙ్కాశం చామీకరవిభూషితమ్,
త మారురుహతు స్తూర్ణం భ్రాతరౌ రామలక్ష్మణౌ. ౧౪

వనవాసం హి సంఖ్యాయ వాసాం స్యాభరణాని చ,
భర్తార మనుగచ్ఛన్త్యై సీతాయై శ్వశురో దదౌ. ౧౫
తథైవాఽయుధజాలాని భ్రాతృభ్యాం కవచాని చ,

మీవంశంబునకుఁ దగినవియు సనాతనంబులు నగుధర్మములు. అని సుమిత్ర లక్ష్మణునితోఁ జెప్పెను. ౪

సుమిత్ర రామునితో నరణ్యంబునకుఁ బోవ నుద్యుక్తుఁడయి, రాముఁడు దక్క మఱేదియుఁ బ్రియపదార్థము లేకుండునట్టి లక్ష్మణు కీప్రకారము చెప్పి మాటిమాటికి నీవు వనంబునకుఁ బొమ్మని చెప్పెను. ౮

రామునిఁ దండ్రిగాఁ దలంపుము. సీతను దల్లిగాఁ దలంపుము. ఆడవినే యయోధ్యగాఁ దలంపుము. ఇంక సుఖంబుగా వసంబునకుఁ బొమ్ము.

అంత వినయాచారంబు లెత్తఁగిన సుమంత్రుఁడు వినయంబునఁ జేమోడ్పుగీలించి మాతలి యింద్రునితోఁ జెప్పినట్లు రామునిం జూచి యిట్లని చెప్పెను. ౧౦

అధికమయిన కీర్తిగలవాఁడవగు రాముఁడా! నీవు రథం బెక్కుము. నీకు మంగళంబులు గలుగుఁగాక. నీ వెచ్చటికిఁ గొనిపొమ్మనుదువో అచ్చటికి శీఘ్రంబుగాఁ గొనిపోయెదను ౧౧

నీవు వనంబునందుఁ బదునాలుగుసంవత్సరంబు లుండవలయుఁగదా! కైకేయి నీ కాజ్ఞాపించినట్లు నీ వాపదునాలుగుసంవత్సరంబులు వసంబున నుండ నారంభింపవలసినది. అని సుమంత్రుఁడు రామునితోఁ జెప్పెను. ౧౨

సుందరములయిన పిఱుఁదులుగల సీతాదేవి చక్కఁగా నలంకారంబు చేసికొని సంతుష్టంబగుమనంబున నూర్యునిభంగిఁ దేజరిల్లుచున్న యారథంబు నెక్కెను. ౧౩

అంత బంగారములతో నలంకరింపఁబడి యగ్నిహోత్రమువలె వెలుంగుచున్న యారథంబును, అన్నదమ్ములు రామలక్ష్మణులను శీఘ్రముగా నారోహించిరి. ౧౪

దశరథుఁడు వనంబున నుండవలసినకాలమును లెక్కఁబెట్టి సీతాదేవికి వస్త్రములను సొమ్ములను రామలక్ష్మణులకు నాయుధంబులను గవచంబులను ఇచ్చెనుగదా!. ౧౫

రథోపస్థే ప్రతిన్యస్య సచర్మకలినం చ తత్.
సీతాతృతీయా నారూఢా ద్రుపదా ధృష్ట మచోదయత్,
సుమన్త్ర స్సమ్మతా నశ్వా న్వాయువేగసమా జవే. ౧౬

ప్రతియాతే మహారణ్యం చిరరాత్రాయ రాఘవే,
బభూవ నగరే మూర్ఛా బలమూర్ఛా జనస్య చ. ౧౭

తత్సమాకులసమ్భ్రాన్తం మత్తసంకుపితద్విపమ్,
హయశిఞ్జితనిర్ఘోషం పుర మాసీ న్మహాస్వనమ్. ౧౮

తత స్సబాలవృద్ధా సా పురీ పరమపీడితా,
రామ మే వాభిదుద్రావ ఘుర్మార్తా సలిలం యథా. ౧౯

పార్శ్వతగ పృష్ఠత శ్చాపి లమ్బమానా స్తదున్ముఖాః,
బాష్పపూర్ణముఖా స్సర్వే త మూచు ర్భృశనిస్స్వనాః. ౨౦

సంయచ్ఛ వాజినాం రశ్మీ న్సూత! యాహి శనైశ్శనైః,
ముఖం ద్రక్ష్యామ రామస్య దుర్దర్శం నో భవిష్యతి. ౨౧

అయసం హృదయం నూనం రామమాతు రసంశయమ్,

ఆసుమంత్రుఁడు దశరథుఁ డాసీతారామలక్ష్మణుల కొసంగిన వస్త్ర భూషణంబుల నాయుధవకచంబులను చిన్నపుటికను గుద్దలిని రథంబునడుమ నుంచి యంత సీతారామలక్ష్మణులు మువ్వురును రథంబెక్కి యుంగుటం జూచి శుభలక్షణయుక్తంబులను వాయువునకుం బోలె మహావేగంబు గల వియు నగుగుఱ్ఱంబులను వడిగాఁ దోలెను. ౧౬,౧౭

రాముఁడు బహుకాలము నినసించుటకై వనంబునకుం బోఁగానే పట్టణంబునందలి సమస్తజనులును మూర్ఛఁబొందిరి. మఱియు గుఱ్ఱములు గజములు మొదలగునవియు మూర్ఛఁబొందినవి. రామునియుత్సవంబుఁ జూడ గ్రామంబులనుండి వచ్చినజనులను మూర్ఛనొందిరి. ౧౪

అంత నాయయోధ్యాపట్టణంబున జనులు దుఃఖంబునఁ గలఁతనొంది దొట్రుపాటున నేమియుఁ దోఁచక దిరుగుచుండిరి. వీనుఁగులును గుఃఖాతిశయంబు కోపరూపంబున బరిణమింప మదించి కేకలు వేయుచుండినవి. గుఱ్ఱంబులు భూషణధ్వనిచెలంగ నిట్టట్టు పరుగెత్తినవి. ఇట్లు అయోధ్యాపట్టణంబంతయు మహాధ్వని నిండియుండినది ౧౯

అంత బాలురును మున్నగు నాపట్టణంబునన్న జను లందఱు మహాదుఃఖంబు నొంది దప్పిగొన్నవారు జలంబువెంటం బోవుసట్లు రామువెంటనే పరుగెత్తుచుఁ బోయిరి. ౨౦

ఆజను లందఱును ఆరామునిరథంబునకుఁ బార్శ్వభాగంబులను గొందఱును బృష్ఠభాగంబును గొందఱును బట్టుకొని వంగి తలయెత్తి రామునిముఖంబుతట్టు చూచుచు ముఖంబునిండఁ గన్నీళ్లు గాఱఁ బెద్దయెలుంగున నిట్లని చెప్పిరి. ౨౧

సారథివగు సుమంత్రుఁడా! గుఱ్ఱములపగ్గముల నీడ్చిపట్టుకొని మెల్ల మెల్లఁగాఁ బోనిమ్ము. మేము రాముని ముఖంబుఁ జూచెదము. ఇంక దానిం జూచుటకు మా కవకాశ ముండదు. ౨౨

దేవకుమారునింబోలిన కొడుకు రాముఁ డడవికిఁ బోవుచుండఁగాఁ

యద్దేవగర్భప్రతిమే వనం యాతి నభిధ్యతే. 23

కృతకృత్యా హి వైదేహీ ఛాయే వానుగతా పతిమ్,
న జహాతి రతా ధర్మే మేరు మర్కప్రభా యథా. 24

అహో! లక్ష్మణ! సిద్ధార్థ స్సతతం ప్రియవాదినమ్,
భ్రాతరం దేవసఙ్కాశం యస్త్వం పరిచరిష్యసి. 25
మహా హ్యేషా హి తే సిద్ధి రేష చాభ్యుదయో మహాన్,
ఏష స్వర్గస్య మార్గశ్చ యదేన మనుగచ్ఛసి. 26
ఏవం వదన్త స్తే సోఢుం న శేకు ర్బాష్ప మాగతమ్,
నరా స్త మనుగచ్ఛన్తం ప్రియ మిక్ష్వాకునన్దనమ్. 27
అథ రాజా వృతః స్త్రీభి ర్దీనాభి ర్దీనచేతనః,
నిర్జగామ ప్రియం పుత్రం ద్రష్టుం మీతి బ్రువన్భయాత్. 28
శుశ్రువే చాగ్రతః స్త్రీణాం రుదన్తీనాం మహాస్వనః,
యథా నాగకరేణూనాం బద్ధే మహతి కుఞ్జరే. 29

పితా హి రాజా కాకుత్థ్సం శ్రీమాన్ సన్న స్తదాఽభవత్,
పరిపూర్ణశశీ కాలే గ్రహే ణోపప్లుతో యథా. 30

స చ శ్రీమా నచిన్త్యాత్మా రామో దశరథాత్మజః,
నూతం సంచోదయామాస త్వరితం వాహ్యతా మితి. 31

రామో యా హీతి తం నూతం తిష్ఠేతి స జన స్తదా,
ఉభయం నాశక త్సూతః కర్తు మధ్వని చోదితః. 32

గౌసల్య మనసును పగులకుర్నదే; ఇనుముతోఁ జేయఁబడినది కాఁబోలు. ఇందు సందేహము లేదు. ౨౩

ఓ సీతాదేవి ఛాయవలెఁ బెనిమిటిని వెంబడించినది కావున నీవు కృతార్థురాలైనది. ధర్మమును నాశ్రయించి మేయశక్వతిమును సూర్యకాంతి వదలకుండునట్లు వదలకున్నది. ౨౪

లక్ష్మణుఁడా! నీవు ప్రియవాదియు దేవసమానుఁడు నగు నన్ను కొల్లప్పుడును బరిచర్యసేయుచున్నచిత్తివి కావున నీవు కృతార్థుఁడవు. ౨౫

నీ కీరాముని వెంబడించుటయె గొప్పతపస్సిద్ధి ఇదియె నీ కభ్యుదయము. ఇదియె నీకు స్వర్గము గలిగించునదియు. అని జనులందఱుఁ జెప్పిరి.

ప్రియుఁడగు నారాముని వెంబడించునట్టి యాజనులు ఈ ప్రకారము చెప్పుచుఁ గన్నీళ్లు నఱఁచుకొనసాఁ జాలరైరి. ౨౬

అంత దశరథమహారాజు దుఃఖంబున దుఃఖితులగుభార్యలం గూడి "ప్రియపుత్రుం జూచెదను" అని చెప్పుచు నింటనుండి వెడలెను. ౨౭

అంతే ముందట స్త్రీ లందఱు మహాగజము బంధింపఁబడఁగా నాఁడే నుంగులు దుఃఖించునట్లు రోదసంబు గావించిరి. అందువలన మహాధ్వని గలిగినది. ౨౮

అప్పుడు తండ్రియును శ్రీమంతుఁడునగు దశరథుఁడు రాముదుఃఖంబున గ్రహణకాలమునందు రాహువుచే గ్రసింపఁబడిన చంద్రుఁడువలె క్షీణతఁ బొందెను. ౨౯

శ్రీమంతుఁడును ఇంతమాత్రమని తెలియరాని మహాధైర్యము గల వాఁడునగు "దశరథపుత్రుఁడగు రాముఁడు జనులల్లు తన్ను వెంబడించుటం జూచి శీఘ్రముగాఁ దోలుము"అని సారథి యయిన సుమంత్రున కాజ్ఞాపించెను. ౩౦

అప్పుడు రాముఁ డానుమంత్రుని శీఘ్రముగాఁ దోలు మని యాజ్ఞాపించెను; అజనులు నిలుపుమని చెప్పిరి. ఇట్లు రెండు విధము లగుటవలన సుమంత్రుఁడు రెంటినిం జేయఁజాలఁ డయ్యె. ౩౧

నిర్గచ్ఛతి మహాబాహౌ రామే పౌరజనాశ్రుభిః,
పతితైర్ రథ్యవహితం ప్రశశామ మహీరజః. 33
రుదితాశ్రుపరిద్యూనం హాహాకృత మచేతనమ్,
ప్రయాణే రాఘవ స్యాసీ త్పురం పరమపీడితమ్. 34

ముస్రావ నయనైః స్త్రీణా మాస్రం మాయాసనమ్భవమ్,
నిశ్వాససంక్షోభ చలితైః సలిలం పఙ్కజైర్ ఇవ 35
దృష్ట్వాతు నృపతి శ్శూన్యా నేకచిత్తగతం పురమ్,
నిపపాతైవ దుఃఖేన హతమూల ఇవ ద్రుమః. 36

తతో హలహలాశబ్దో జజ్ఞే రామస్య పృష్ఠతః,
నరాణాం ప్రేక్ష్య రాజానం సీదన్తం భృశదుఃఖితమ్. 37
హా రామేతి జనాః కేచి ద్రామమా తేతి చాపరే,
అన్తఃపురం సమృచ్ఛం చ క్రోశన్తః పర్య దేవయన్. 38

అన్వీక్షమాణో రామ స్తు విషణ్ణం భ్రాన్తచేతసమ్,
రాజానం మాతరం చైవ దదర్శానుగతౌ పథి. 39
సబద్ధ ఇవపాశేన కిశోరో మాతరం యథా,
భర్తృపాశేన సంహీ నామ్ప్రకాశం నాభ్యుదైక్షత. 40

పదాతినౌ చ యానార్హౌ వదుఃఖార్హౌ సుఖోచితౌ,
దృష్ట్వా సంచోదయామాస శీఘ్రం యా హీతి సారథిమ్. 41

నహి తత్పురుషవ్యాఘ్రో దుఃఖదం దర్శనం పితుః,

మహాబాహుఁడగు రాముఁడు వనంబునకు వెడలఁగానే జనసమర్దంబున రేఁగిన దుమ్ములతయు నాజనుల కన్నీళ్లుపడుటవలన నడఁగినది. 33

రామునిప్రయాణకాలమునందు ఆయయోధ్యలోనిజనులందఱు రోదనంబునేయుచు విశేషంబుగాఁ గన్నీళ్లుగార్చుచు హాహాకారంబులు సేయుచు మూర్ఛనొందుచు నిట్లు పరమపీడితులయిరి. 34

అప్పుడు మత్స్యంబులు కదలుటచేఁ గదలినకమలంబులనుండి జలము రాలునట్లు స్త్రీలనేత్రములనుండి దుఃఖంబునఁ గన్నీరు కాఁజొనది. 35

శ్రీమంతుఁడగు దశరథమహారాజు అప్పు డప్పట్టణంబుసనుండు జనులందఱు ఒక్కపెట్టి విధంబున మహాదుఃఖంబునొంది యుండుటం జూచినంతనె దుఃఖం బినుమడింప వేరునఱుకఁగానే వృక్షంబు గూలునట్లు నేలం బడెను. 36

అంత రామునివెనుకం బోవుచుఁ గృశించి పరమదుఃఖితుఁడైయున్న దశరథమహారాజును జూచి జనులందఱు రోదనంబు గావించిరి. 37

కొందఱు జనులు రామునం బేర్కొనుచును మఱికొందఱు కౌసల్యం బేర్కొనుచును రోదనంబు గావించిరి. అట్లంతఃపురస్త్రీలందఱు రోదనంబు గావించిరి. 38

రాముఁ డారోదనధ్వనిని విని వెనుకతట్టు తిరిగిచూచి పరమదుఃఖితులగు తలిదండ్రులు తన్ను వెంబడించి వచ్చుటం జూచెను. 39

ఆరామముఁడు త్రాటం గట్టఁబడిన గుఱ్ఱపుపిల్ల తనతల్లిం జూచుచందంబున ధర్మపాశంబుచే బద్ధుఁడుకావునఁ దలిదండ్రుల వెల్లడిగాఁ జూడక యోరచూపులం జూచుచుండెను. 40

రాముఁడు వాహనాధ్యక్షులయ్యును గాలిసడకను వచ్చుచున్నవారలును దుఃఖంబునకుఁ దగినవారలు గాకున్నను బరమదుఃఖంబు నొందియున్నవారలును సుఖోచితులయినను సుఖము లేకున్నవారలు నగు తలిదండ్రులం జూచి "శీఘ్రంబుగా రథంబును బోనిమ్ము" అని సుమంత్రున కాజ్ఞాపించెను. 41

పురుషశ్రేష్ఠుఁడగు రాముఁడు అట్లు పరమదుఃఖితులయియున్న తలి

మాతు శ్చ సహితుం శక్త స్తోత్రార్దితవ దివ్వసః. ౪౬

ప్రత్యగారమి వాయాన్తీ వత్సలా సవత్సధారిణీ,
బద్ధవత్సా యథా ధేనూ రామమాతా ఽభ్యధావత. ౪౭

తథా రుదన్తీం కౌసల్యాం రథం గమనుధావతీమ్,
క్రోశన్తీం రామ రా మేతి హాసీ! లక్ష్మణే! తి చ. ౪౮
రామలక్ష్మణశోకార్థం స్రవన్తీం వారి నేత్రజమ్,
అనుకర్ష తై ర్ఘృణితం స్పృశన్తీ మివ మాతరమ్. ౪౯

తిష్ఠేతిరాజా చుక్రోశ యాహియా హీతి రాఘవః,
సుమన్త్రస్య బభూ వాత్మా చక్రయో రివ చా న్తరా. ౫౦

నాశ్రౌష మితి రాజాన ముపాలబ్ధో ఽ వశ్యసి,
చిరం దుఃఖస్య పా ప్త మితి రామ న్త మబ్రవీత్. ౫౧

రామస్య స వచః కుర్వ న్ననుజ్ఞాప్య చ తం జనమ్,
వ్రజతో ఽపి హయా ఞ్శీఘ్రం చోదయామాస సారథిః. ౫౨

న్యవర్తత జనో రాజ్ఞో రామం కృత్వా ప్రదక్షిణమ్,
మనసా ప్యుగ్ర వేగైశ్చ న న్యవర్తత మానుషమ్. ౫౩

దండ్రులఁజూచి బరిగోలచేఁ బొడువఁబడిన యేనుఁగుభంగిఁ బరమపీడితుఁడై మరల వారలం జూడఁజాలకుండెను. ౪౨

మూడ యింద్రు గట్టఁబడియుండుటంజేసి మూడయాం దత్తిన్నఁగలది కావున మూడం జేయుటకొఱకై యతివేగంబున నింటికిం బోవు గోవుకైవడి రామునితల్లి యయిన కౌసల్య రథంబుఁ జేరం బరుగెత్తినది. ౪౩

ఆట్లు రోదనంబు సేయుచు రథంబువెంబడిఁ బరుగెత్తుచు "అయ్యో రామఁడా! సీతా! లక్ష్మణుఁడా!" అని యార్తస్వరంబుతోఁ బిలుచుచు సీతారామలక్ష్మణుల దుఃఖంబునఁ గన్నీళ్లు గార్చుచు దుఃఖాతిశయంబున నోడలు దెలియక, నర్తనంబు సేయుచున్నట్లున్న తల్లియగు కౌసల్యను రాముఁడు మాటిమాటికిం జూచెను. ౪౪, ౪౫

దశరథమహారాజు నిలు నిలు మని యాజ్ఞచెను రాముఁడు "శీఘ్రంబుగాఁ దోలు" మని చెప్పెను సుమంత్రుఁడు నిలువఁజాలకును బోవుటకునుం దోఁచక చక్రంబులనడుమనుండినట్లు డోలాయమానమానసుఁడై యుండెను. ౪౬

"దశరథుఁడు నిన్ను నామాట యేమి వినవైతి వని నిందించునేని నీపు దానికి ఆగుంపులో నాకు నీవు చెప్పినది వినలేదని బగలు చెప్పఁజాలను. ఇట్లు వారలు బహుకాలంబు దుఃఖం బనుభవించుచుండుటం జూచి నిలువఁగూడదు." అని రాముఁడు సుమంత్రునితోఁ జెప్పెను. ౪౭

ఆసుమంత్రుఁడు రామునిమాటప్రకారము సేయ నిశ్చయించి రాముని వెంబడి పచ్చుచున్న యంతఃపురజనములకు రామునివలన సనుజ్ఞయిప్పించి గుఱ్ఱంబులు తమంతనే వేగంబుగాఁ బోవుచున్నను వానిం మతీయు వేగంబుగాఁ దోలెను. ౪౮

రాజసంబంధిజనులు రాముఁడుం బ్రదక్షిణంబుచేసి వెనుకకు మరలిరి. ఆట్లు మతీయుఁ గొందఱు మరలిరి గాని మనుష్యమాత్రులుగా నుండువారల కెవ్వరికిని మనంబునందు దుఃఖంబును గన్నులం గాఱుకన్నీళ్లును ఎంత మాత్రము దగ్గలేదు. ౪౯

యది చేచ్ఛేత్పున రాయాన్తం నైనం దూర మనువ్రజేత్,
ఇత్యుపాధ్యాయ మహాబాహు ర్గతథం వచః. ౫౦

తేషాం నచ సర్వగుణోపపన్నం
ప్రసిద్ధన్న గాత్రః ప్రవిషణ్ణరూపః,
నిశమ్య రాజా కృపణ సభార్యో
భృశ్యస్థిత స్తం సుత మిత్యువాచ. ౫౧

ఇతి శ్రీమదయోధ్యాకాణ్డే చత్వారింశ సర్గః. ౪౦.

ఏ క చ త్వా రిం శ స్స ర్గః.

తస్మిం స్తు పురుషవ్యాఘ్రే వినిర్యాతి కృతాఞ్జలౌ,
ఆ ర్తశబ్దో హి సంజజ్ఞే స్త్రీణా మన్తఃపురే మహాన్. ౧

అనాథస్య జనస్యాస్య దుర్బలస్య తపస్వినః,
యో గతి శ్శరణం చాపి తస్య నాథగ కస్యను గచ్ఛతి. ౨

న క్రుద్ధ్యత్యభిశప్తో ఽపి క్రోధనీయాని వర్జయన్,
క్రుద్ధా న్ప్రసాదయ న్సర్వా స్సనుదుఃఖః క్వ గచ్ఛతి. ౩

కౌసల్యాయాం మహాతేజా యథా మాతరి వర్తతే,
తథా యో వర్తతే ఽస్మాసు మహాత్మా క్వను గచ్ఛతి. ౪

కై కేయ్యా క్లిశ్యమానేన రాజ్ఞా సంచోదితో వనమ్,

"ఎవ్వండు శిష్యుండుగా మనల రావలెనని కోరికియున్నదో ఆతని దూరము వెంబడింపరాదు" అని మంత్రులు దశరథమహారాజునకుం జెప్పిరి. ౪౦

దేహం బంతయుఁ జెమటుతోఁ దడిసి మహాదుఃఖంబు నొందియున్న దశరథమహారాజు భార్యతోఁ గూడినవాఁడై ఆమంత్రులు చెప్పిన సుగుణయుక్తంబయిన మాటను విని యంత రాముని వెంబడింపక చలించి ప్రియపుత్రుఁడగు రామునిఁ జూచుచుండెను. ౪౧

ఇది నలువదియవసర్గము.

నలువదొకటవసర్గము.

పురుషశ్రేష్ఠుఁడగు రామాముఁడు చేమోడ్పు గీలించి వెంబునకు వెడలఁగానే యప్పు డంతఃపురమునందలి స్త్రీలు, మహోధ్వని గలుగునట్లు రోదనంబు చేసిరి ౧

ఆనాథులు నశక్తులుఁ గరుణింపఁదగినవారలు నగు నిజనుల కెవ్వఁడు పారిప్యస్థానమై రక్షకుఁడుగా నుండునో, అట్టి నాథుఁడు రాముఁ డిప్పు డెచ్చటికిఁ బోవుచున్నాఁడు? ౨

ఎవ్వఁడు తప్పైనితరులులేనిదోసము నారోపించినప్పటికిని కోపము గలిగించువానిని విడిచి, తాను గోపంబు నొందఁడంచుటయే గాక కోపంబు నొందినవారల నూఱడించుచుండునో, మఱియు నితరులు దుఃఖపడుదురేని తానును దుఃఖపడునో, అట్టి రాముఁ డిప్పు డెచ్చటికిఁ బోవుచున్నాఁడు? ౩

ఎవ్వఁడు తనతల్లియయిన కౌసల్యయంగుఁ బ్రవర్తించినట్లె, చవతితల్లులయిన మాయందునుం బ్రవర్తించునో, అట్టిసుహృత్తేజాంశును మహాత్ముఁడునగు రాముఁ డిప్పు డెచ్చటికిఁ బోవుచున్నాఁడు? ౪

ఈజనులకును బ్రపంచమునకును రక్షకుఁడైన రాముఁడు దశరథుఁడు

పరిత్రాతా జనస్యాస్య జగతశ్చ క్వను గచ్ఛతి. ౫

అహో! నిశ్చేతనో రాజా జీవలోకస్య సంప్రియమ్,
ధర్మ్యం సత్యవ్రతం రామం వనవాసే ప్రసత్స్యతి. ౬

ఇతి సర్వా మహిష్య స్తా వివత్సా ఇవ ధేనవః,
రుగుదు శ్చైవ దుఃఖార్తా స్సుస్వరంచ విచుక్రుశుః. ౭
స త సు స్వరపుత్రే ఘోర మీ ర్తశబ్దం మహీపతిః,
పుత్రశోకాభిసంత ప్త శ్చక్ష్మతా చాగ తుదుఃఖితః. ౮

నాగ్నిహోత్రా ణ్యహాయ స్త నాపచన్గృహమేధినః,
అకుర్వన్న ప్రజాః కార్యం సూర్య శ్చాస్తరధీయత. ౯

వ్యసృజ న్కబళా న్నాగా గావో వత్సా న్న పాయయన్,
పుత్రం ప్రథమజం లబ్ధ్వా జననీ నాభ్యనందత. ౧౦

త్రిశంకు ర్లోహితాంగ శ్చ బృహస్పతిబుధా ఽపి,
చారుణా స్సోమ మభ్యేత్య గ్రహా స్సర్వే వ్యవస్థితాః. ౧౧

నక్షత్రాణి గతార్చీంషి గ్రహా శ్చ గతతేజసః,
విశాఖా స్తు సధూమా శ్చ నభసి ప్రచకాశిరే. ౧౨

కాళికానిలవేగేన మహోదధి రి వోత్థితః,

కైకేయిబాధ పడఁజాలక వనంబునకుఁ బొమ్మని యాజ్ఞాపింపఁగా దానికి లోఁబడి యిప్పు డెచ్చటికిఁ బోవుమన్నాఁడు ? ౪

దశరథమహారాజు ఎంతబుద్ధిలేనివాఁడు! ప్రాణేశ్వరిముఁ గంతియుఁ బిల్లి యుండును ధార్మికుఁడును సత్యవ్రతుఁడుఁగాను రాముఁ వనంబునకుఁ బంపు చున్నాఁడే! అని యంతఃపురస్త్రీలు విలపించిరి. ౬

ఆరాజభాగ్య లందఱు, దూఱను విడిచిన యావులచందంబున రోదనంబు సేయుచు మహాధ్వని గల్గునట్లు ఆఱిచిరి. ౭

పుత్రదుఃఖంబునఁ బరితపించుచుండు నాదశరథమహారాజు అంతఃపురముసందుండి భయంకరం బైవినఁబడుచుండు రోదనశబ్దంబును విని యిమ్మడిదుఃఖంబు నొందెను. ౮

రాముఁడు వనంబునకుఁ బోయెనను దుఃఖంబున నాహితాగ్నులగ్నిహోత్రంబులందు హోమము నేయుటలేదు. గృహస్థులెవ్వరును దమయిండ్లయందు వంటకొనరైరి. జనులన్నిపనులను విడిచిపెట్టి యుండిరి. సూర్యుఁడు వంతర్ధానంబు నొందియుండెను. ౯

ఏనుఁగులాహారమును దినలేదు. ఆవులు తమదూడలకుఁ బాలీయలేదు తల్లి తనయొద్దను మొదటికొనకు వచ్చినప్పుడు ఎంతయాత్మసంతోషింపకుండినది. ౧౦

ఇక్ష్వాకులవంశమునకుఁ గూటస్థుఁడు ఆకాశంబున నక్షత్రరూపంబున నున్నవాఁడును త్రిశంకువును, వంగారకుఁడును బృహస్పతియును బుధుఁడును ఇంక నితరములయిన క్రూరగ్రహములును కొన్నసంగమంబుచేతను గొన్ని దృష్టిచేతను గొన్ని వక్రగతిచేతను జంద్రునిం బొందియుండినవి. ౧౧

ఆకాశంబున నక్షత్రంబులు కాంతిలేనుండినవి గ్రహంబులును నిష్ప్రభంబులై యుండినవి. కోసలదేశనక్షత్రమయిన విశాఖానక్షత్రము పొగతోఁ గూడినట్లు మలినంబై చూపట్టుచుండినది. ౧౨

వర్షాకాలమునందు మేఘసమూహముతోఁ గూడిన మహావాయువేగం

రామే వనం ప్రవ్రజితే నగరం ప్రచచాల తత్. ౧౩

దిశః పర్యాకులా స్సర్వా స్తిమిరేణేవ సంవృతాః,
నగ్రహో నాపి నక్షత్రం ప్రచకాశే న కించన. ౧౪

అకస్మా న్నాగరి స్సర్వో జనో దైన్య ముపాగమత్,
ఆహారే వా విహారే వా నాకశ్ని దనరో న్నసః. ౧౫

శోకపర్యాయసన్తప్త స్సన్తతం దీర్ఘ ముచ్ఛ్వస్య,
అయోధ్యాయాం జన స్సర్వ శ్శోచ జగతీపతిమ్. ౧౬

బాష్పపర్యాకులముఖో రాజమార్గగతో జనః,
న హృష్టో లక్ష్యతే కశ్చి త్సర్వ శ్శోకపరాయణః. ౧౭

నవాతి పవన శ్శీతో న శశీ సౌమ్యదర్శనః,
న సూర్య స్తపతే లోకం సర్వం వ్యసనం జగత్. ౧౮

అనర్థిన స్సుతాః స్త్రీణాం భర్తారో భ్రాతరి స్థితా,
సర్వే సర్వం పరిత్యజ్య రామ మే వాన్వచి న్తయన్. ౧౯

యే తు రామస్య సుహృద స్సర్వే తే మూఢచేతసః,
శోకభారేణ చాక్రాన్తా శ్శయనం న జహు స్తదా. ౨౦
తత స్సాయోధ్యా రహితా మహాత్మనా
పురన్దరేణేవ మహీ సపర్వతా,

బున సముద్రంబు పొంగునట్లు, రాముఁ డడవికిఁ బోగానే అయోధ్యా పట్టణం బంతయుఁ జలనంబు నొందినది. ౧౩

సమస్తములయిన దిక్కులను వ్యాకులంబులయి చీఁకట్లు క్రమ్మిన ట్లుండినవి. గ్రహములుగాని నక్షత్రంబులుగాని, సమస్తమును బ్రకాశము లేకుండినవి. ౧౪

పట్టణమునందున్న జను లందఱును రాముఁ డరణ్యంబునకుఁ బోవుట కన్న నితరకారణంబు లేదయి మహాదుఃఖంబు నొందినది; ఆహారమునందుఁ గాని విహారమునందుఁ గాని, యెవ్వనికిని రుచి గలుగకుండినది. ౧౫

అయోధ్యయందలి జను లందఱు మహాదుఃఖంబు నొంది, యెల్లప్పు డును విడువక నట్టూర్పులు పుచ్చుచు దశరథమహారాజుం బేర్కొని దుఃఖించుచుండిరి. ౧౬

జను లందఱు ముఖంబులుండఁ గన్నీళ్లుగాఁ గృహంబులనుఁ బోవక రాజమార్గంబునం దిరుగుచుండిరి. ఒక్కఁడును సంతోషంబు నొందియుండ లేదు. అందఱును బరమదుఃఖంబు నొందిరి. ౧౭

వాయువు చల్లఁగా వీవఁ డయ్యె. చంద్రుఁడు భయంకరంబుగాఁ జూపట్టె. సూర్యుఁ డెండగాయఁడయ్యె. ఇట్లు ప్రపంచ మంతయుఁ గలత నొందియుండినది. ౧౮

కొడుకులకు తల్లులపై మమత లేకుండినది. భర్తలకు భార్యలపై ప్రేమ దప్పినది. తోఁబుట్టువులు ఒండొరులపై స్నేహంబు వదలిరి. అందఱును అన్నిటిని విడిచి, రామునే చింతింపుచుండిరి. ౧౯

రాముని స్నేహితు లందఱును మహాదుఃఖంబున నేమియుం దోఁచక భ్రాంతి నొంది నేలం బరుండి లేవకైరి. ౨౦

అంత దేవేంద్రుఁడు లేనిచో నీభూమండలము వ్యాకులం బగునట్లు రాముఁడు లేకుండుటంజేసి యయోధ్యాపట్టణం బంతయు వ్యాకులంబై

చచాల ఘోరం భయశోకపీడితా
సనాగయోధాశ్వగణా నినాద చ. ౨౧
ఇతి శ్రీమదయోధ్యాకాండ ఏకచత్వారింశ స్సర్గః. ౪౧.

ద్విచత్వారింశ స్సర్గః.

యావ ద్భు నిర్యత స్తస్య రజోగూప మదృశ్యత,
నై వేక్ష్వాకువర స్తావ త్సంజహా రాఽత్మ చక్షుషీ. ౧

యావ ద్రాజా ప్రియం పుత్రం సశ్య త్యక్తత్య స్తధార్మికమ్,
తావ ద్వ్యవర్ధతే వాస్య ధరణ్యాం పుత్రశర్మనే. ౨

న పశ్యతి రజోఽస్యస్య యదా రామస్య భూమిపః,
తదాఽఽర్తశ్చ విషణ్ణ శ్చ పపాత ధరణీతలే. 3
తస్య దక్షిణ మన్వాగా త్కౌసల్యా బాహు మజ్జనా,
వామం చా న్వాగతా త్సౌమ్యం కై కేయీ భరతప్రియా.

తాం నయేన చ సమ్పన్నో ధర్మేణ వినయేన చ,
ఉవాచ రాజా కై కేయీం సమీక్ష్య వ్యథి తేన్ద్రియః. ౫
కై కేయి! మా మ మాజ్ఞాని స్సాధ్వీ స్త్వం దుష్టచారిణి!,
న హి త్వాం ద్రష్టు మిచ్ఛామి న భార్యా న చ బాన్ధవీ. ౬

యేచ త్వా మనుజీవ న్తి నాహం తేషాం న తే మమ,
కేవలార్థపరాం హి త్వాం త్యక్తధర్మాం త్యజా మ్యహమ్. ౭

గజంబులును భటులును గుఱ్ఱంబులును దుఃఖంబును భయంబు నొంది నాదం బులు సేయఁ జలనంబునొంది మహాధ్వని గల్గియుండినది. ౨౧

ఇది నలువదియొకటవసర్గము.

నలువది రెండవసర్గము.

ఆరాముఁడు పోవుచుండఁగా మార్గంబున రథసంచారములవలనం గలి గిన దుమ్ము ఎంతవఱ కగపడుచుండెనో, అంతవఱకును దశరథమహారాజు విడువక రాముని జూచుచునే యుండెను. ౧

దశరథమహారాజు ప్రియుఁడును బరమధార్మికుఁడు సగు తనకొడు కును రాముని జూచునంతవఱకు ఆరాముఁ డెంతదూరముపోయినను పరాగ ముగపడుచుండుటంజేసి యాదశరథమహారాజును గొడుకును జూడవలెననియే భూమియంగుఁ బరాగ ముద్విగ్నమున వృద్ధిఁ బొందుచుండినట్లు దోఁచు చుండినది. ౨

దశరథమహారా జంత రామునిరథపరాగముగూడఁ గనుపడకపోఁగా నే దీనుఁడును బరమదుఃఖితుఁడు నై నేలంబడెను. ౩

దశరథుఁడు నేలం బడఁగానే కౌసల్య లేవనెత్తుటకై యత్నింపుడిచేతిం బట్టుకొనినది భరతునియంగుమాత్ర మధిక ప్రీతిగల కైకేయియు సతని వామ పార్శ్వంబున నుండినది. ౪

నీతియు ధర్మమును విషయంబునుం గల దశరథమహారాజు తనయెడమ ప్రక్కనున్న యాకైకేయిం జూచి పరమపీడితుఁ డై యిట్లని చెప్పెను. ౫

కైకేయీ! నీవు దుష్టురాలవు. నీవు నాయపయశంబులం దాఁకవలదు. నిన్నుఁ జూచుటకు నా కిచ్చలేదు. నీవు భార్యవు కావు నీకును నాకును సాధారణబంధుత్వమును లేదు. ౬

మఱియు ని న్నెవ్వ రాశ్రయించి యున్నారో వారలకు నేను రాజునుగాను. నాకు వారలు భృత్యులు గారు. నీవు అర్థమునందు మాత్రమె

అగృహ్ణాం యచ్చ తే పాణి మగ్నిం పర్యణయం చ యత్,
అనుజానామి తత్సర్వ మస్మి న్లోకే పరత్ర చ. ౯

భరత శ్చేత్ప్రతీత స్సన్య ద్రాజ్యం ప్రా ప్యేహ మవ్యయమ్,
యన్నే సదద్యా త్పితృర్థం మాం మా త ద్ది త్త మాగమత్. ౯
అథ రేణుసముద్ధూ స్తం సముత్థాప్య నరాధిపమ్,
న్యవ ర్తత తదా దేవీ కౌసల్యా శోకకర్శితా. ౧౦
హ తోవ బ్రాహ్మణం కామా త్పృష్ట్వాఽగ్ని మివ పాణినా,
అన్వీతస్తత ధర్మాత్మా పుత్రం సంచి న్త్య తాపసమ్. ౧౧

నివృ త్తైర్వ నివృ త్తైర్వ సీదతో రథ ముత్తమమ్,
రాజ్ఞో నాతిబభౌ రూపం గ్ర స్త స్యాంశుమతో యథా. ౧౨

విలలాప చ దుఃఖా ర్తః ప్రియం పుత్ర మనుస్మరన్,

నగరా న్త మనుప్రా ప్తం బుద్ధ్వా పుత్ర మ థా బ్రవీత్. ౧౩

వాహనా నాం చ ముఖ్యా నాం సహతా తం మ మాత్మజమ్,
పదాని పథి పృశ్యన్తే సమహా త్మా న పృశ్య తే. ౧౪
య న్నుఖే మూపధా నేషు శేతే చన్దనరూషితః,
వీజ్యమా నో మహార్హాభిః స్త్రీభి ర్మ మసుతో త్తమః. ౧౫
స నూనం క్వచి దే వాద్య వృక్షమూల ముపా శ్రితః,

యాసక్తిగలదానవు. నీకు ధర్మంబు గావలసినది లేదు. కావునన్నిన్ను విడిచెదను. ౭

నే నగ్నిసాక్షికంబుగా నీహస్తమును గ్రహించుటయు, నీతోఁగూడ నగ్నికిం బ్రదక్షిణంబు నేసియుండుటయు గురెంటివలన నీతో నాకుం గలిగినసంబంధమును ఐహికసంబంధముగాని పరలోకసంబంధముగాని యంతయు నిప్పుడు విడుచుచున్నాను. ౮

భరతుఁ డిక్ష్వాకుప్రభువులరాజ్యంబు నొంది సంతోషించునేని భరతుఁడు నన్నుద్దేశించి యొసంగు జలతర్పణాదులు నాకుఁ జేరకుండుఁగాక. ౯

ఆంత దుఃఖమునం గృశించియున్న కౌసల్యాదేవి దుఃఖంబో నిండియున్న దశరథమహారాజును లేవనెత్తి యుత్సంగంబీసికొని మరలిపోయెను. ౧౦

ధార్మికుఁడగు దశరథమహారాజు తాపసవేషమును దాల్చిన తనకొడుకుం దలంచుకొని రావలెనని బ్రాహ్మణునిం జంపినవానికైవడి నాస్తంబున నగ్నిం దాఁకినవానిచందంగి మిక్కిలియు ననుతాపంబు నొందుచుండెను. ౧౧

ఆంత సకలగడుగునకును మార్గములందు మరలి మరలి చూచుచుఁ బరమదుఃఖంబు నొందుచున్న యాకౌసల్యాదశరథులు రాహుగ్రస్తుఁడగు సూర్యునికైవడిఁ బ్రకాశము లేకుండిరి. ౧౨

ఆదశరథుఁడు ప్రియపుత్రుఁడగు రాముం దలంచుకొని పరమదుఃఖితుఁడై రోదనంబు నేయుచుండెను.

ఆదశరథమహారాజంత రాముఁడు పట్టణంబు దాఁటెనని తెలిసికొని దుఃఖంబున నిట్లని చెప్పెను. ౧౩

నాకొడుకయిన రాముని దీసికొనిపోయిన యుత్తమాశ్వంబులయడుగులును మార్గంబున గగపడుచున్నవి. ఆమహాత్ముఁడుమాత్ర మగపడలేదు.౧౪

సుగంధిచందనంబుఁ బూసికొని యుత్తమస్త్రీలు వీవఁగా సుఖకరంబులయిన తెలగడలందుఁ బరుండునట్టి నాప్రియపుత్రుఁడిప్పుడు ఎచ్చటనో యొక్కచోట నొక్కచెట్టుక్రింద కొయ్యను గాని తాతినిగాని తలగడగాఁ జేసికొని పరుండియుండును. ఇది నిశ్చయము. ౧౫,౧౬

కాన్తం వా యదివాఽశ్నాన ముపధాయ శయిష్యతే. ౧౬
ఉత్థాస్యతి చ మేదిన్యాగ కృపణాః పాంసుకుణ్ఠితః,
వినిశ్శ్వస్య స్పృశ్రవణా త్క్ర రేణూనా మివర్షభః. ౧౭

ద్రక్ష్యన్తి నూనం పురుషా దీర్ఘబాహుం నరేచరాః,
రామ ముత్థాయ గచ్ఛన్తం లోకనాథ మనాథవత్. ౧౮

సా నూనం జనక శ్రేష్ఠా సుతా సుఖసదోచితా,
కణ్టకాక్రమణాక్రాన్తా వన మద్య గమిష్యతి. ౧౯

అనభిజ్ఞా నరానాం సా నూనం భయ ముపైష్యతి,
శ్వాపదానర్దితం శ్రుత్వా గమ్భీరం రోమహర్షణమ్. ౨౦

సం మూ భవ కై కేయి! విధవా రాజ్య మావస,
న హి తం పురుషవ్యాఘ్రం వినా జీవితు ముత్సహే. ౨౧

ఇత్యేవం విలప న్రాజా జనౌఘే నాభిసంవృతః,
అపస్నాత ఇ వారిష్టం ప్రవివేశ పురో త్తమమ్. ౨౨

శూన్యచత్వరవేశ్మాన్తాం సంవృతాపణవేదికామ్,
క్లాన్తదుర్బలదుఃఖార్తాం నాత్యాకీర్ణమహాపథామ్. ౨౩
తా మవేక్ష్య పురీం సర్వాం రామమే వానుచి న్తయన్,
విలపన్ ప్రావిశ ద్రాజా గృహం సూర్యఇ వామ్బుదమ్. ౨౪

ఆట్టి నాకొడుకు రాముఁడింక దుఃఖితుఁడై దేహం బంతియుఁ దుమ్ము నిండియుండఁగా నిట్టూర్పులు వుచ్చుచు నెలయేటిసమీపంబునుండి యేనుఁగు లేచునట్లు నేలపైనుండి లేవఁగలఁడు. ౧౭

ఏనవాసులగు పురుషులు మహాబాహుఁడును లోకనాథుఁడు నగు రాముఁడనాథయుంబోలె నేలపైనుండి లేచిపోవఁజుండఁగాఁ జూడఁగలరు. ఇది నిశ్చయము. ౧౮

జనకమహారాజు ప్రియపుత్రియు నెల్లప్పుడును సుఖం బనుభవించుటకే తగినసదియు నగు నాసీత యిప్పుడు ముండ్లపై నడుగులు పెట్టి పాదంబుల యందు ముండ్లు గ్రుచ్చుకొనఁగా బాధపడుచు నడవిలోఁ బోఁగలదు. నిశ్చయము. ౧౯

ఆసీత యెప్పుడు నడవుల నెఱుంగనిది కావున, భయంకరంబును గగుర్పాటు గలిగించునదియునగు క్రూరజంతువులధ్వనిఁ విని భయంబునొందును. ఇది నిశ్చయము. ౨౦

కైకేయీ! నీకోరికి నెఱవేఱినది. ఇంక విధవవై దొరతనము సేయుము. నేనుమాత్రము పురుషశ్రేష్ఠుఁడగు నారాముని విడిచి యొంతమాత్రము జీవింపఁజాలను. అని దశరథుఁడు విలపించెను. ౨౧

దశరథమహారాజు, ఈప్రకారము రోదనము సేయుచు జనసమూహముచేఁ బరివేష్టితుఁడై బంధువు మృతుఁడగునేని స్నానముచేసినవాఁడువలెఁ బరమదీనుఁడై యయోధ్యం బ్రవేశించెను. ౨౨

దశరథమహారాజు, చతుష్పథంబులందును గృహద్వారంబులందును జనులులేనిదియు, మూయఁబడిన యంగడివీథియందలి దేవాలయములు గలదియు, దేవాంబున నడుపశక్తిగల జనులందఱు రాముని వెంబడించిపోయిరి కావున బడలియు దుర్బలులై దుఃఖార్తులయిన జనులుమాత్రమె గలదియు, రాజమార్గమునందుఁగూడఁ గొంచెముగానే జనులు గలదియునగు నయోధ్యా

మహాప్రదమివాక్షోభ్యం సుపర్ణేన హృతోరగమ్,
రామేణ రహితం వేశ్మ వైదేహ్యా లక్ష్మణేన చ. ౨౫

అథ గద్గదశబ్దస్తు విలపన్ననుజాధిపః,
ఉవాచ మృదు మన్దార్థం నచనం దీన మస్వరమ్. ౨౬

కౌసల్యాయా గృహం శీఘ్రం రామమాతు ర్నయన్తు మామ్,
న హ్యస్యత్ర మమాశ్వాసో హృదయస్య భవిష్యతి. ౨౭

ఇతి బ్రువన్తం రాజాన మనయా ద్వారదర్శినః,
కౌసల్యాయా గృహం తత్ర న్యవేశ్యత వినీతవత్. ౨౮
తత స్తస్య ప్రవిష్టస్య కౌసల్యాయా నివేశనమ్,
అధిరుహ్యాపి శయనం బభూవ లులితం మనః. ౨౯
పుత్రవ్యయవిహీనం చ స్నుషయాపి వివర్జితమ్,
అపశ్య ద్భవనం రాజా నష్టచన్ద్ర మివామ్బరమ్. ౩౦
తచ్చ దృష్ట్వా మహారాజో భుజ ముద్యమ్య వీర్యవాన్,
ఉచ్చైశ్చస్వరేణ చుక్రోశ హా! రాఘవ! జహాసి మామ్. ౩౧

సుఖితా బత తం కాలం జీవిష్యన్తి నరోత్తమాః,
పరిష్వజన్తో యే రామం ద్రక్ష్యన్తి పున రాగతమ్. ౩౨

పట్టణమున్ జూచి రామునే తలంచుచు, రోదనంబు నేయుచు సూర్యుడు మేఘమును బ్రవేశించుచట్లు గృహంబును బ్రవేశించెను. ౩౩,౩౪

రాముడును సీతయును లక్ష్మణుడును లేకుండుటంజేసి మహాసర్పంబు గలదగుటవలన జొరరానిదై గరుత్మంతుఁ డాసర్పంబు సహరించుటవలన సుఖసాధ్యంబైయుండు పెద్దపులిగువలె నున్న గృహమును దశరథమహారాజు ప్రవేశించెను. ౩౫

అంత దశరథమహారాజు రోదనంబు నేయుచు డగ్గుత్తికతో గుఱిఖంబున్ దిన్నఁగా నితరులకు నులభముగాఁ దెలియఁదగినంతటి ధ్వనిలేకుండు నట్లు ఈమాటం దెప్పెను. ౩౬

నన్ను శీఘ్రముగా రాముని తల్లియయిన కౌసల్యయింటికిఁ దీసికొని పోవుదురుగాక. ఇంక నెచ్చటను నామనసున కూఱట గలుగదు. అని దశరథమహారాజు చెప్పెను. ౩౭

దశరథుఁ డీప్రకారము చెప్పఁగానే దారిచూపుచున్నట్టివార లతనిఁ గౌసల్యాగృహము చేర్చిరి. అంత నతఁడచ్చట దీనుఁడై యుండెను ౩౮

అంత నాదశరథమహారాజు కౌసల్యాగృహమును బ్రవేశించి శయనంబు నొందియు పరమదుఃఖంబు నొందెను. ౩౯

రాముఁడును లక్ష్మణుఁడును సీతయులేకుండుటంజేసి యాగృహంబు చంద్రుఁడులేని యాకాశంబువలె దశరథునిఁ జూసినఁ జూచినట్లుండెను.

పరాక్రమవంతుఁడగు నాదశరథమహారాజు ఆయింటిసిం జూచి పరమదుఃఖంబు నొంది చేయి యెత్తి గట్టిగా "ఆయ్యో రాముఁడా! నన్ను విడిచిపోవుచున్నావే!" అని యాక్రోశించెను. ౪౦

రాముఁడు మరలవచ్చువఱకును జీవించియుండు పురుషశ్రేష్ఠులందఱును సుఖంబు నొంది పరమసంతోషంబున నొండొరులం గవుఁగిలింపుకొనుచు మరల నిచ్చటికి వచ్చినరాముం జూడఁగలరు. అని దశరథుఁడు విలపించెను. ౪౧

అథ రాత్ర్యాం ప్రపన్నాయాం కాళరాత్ర్యా మివాఽత్మనః,
అర్ధరాత్రే దశరథః కౌసల్యా మిద మబ్రవీత్. 33

రామం మేఽనుగతా దృష్టి ర్దాస్యాపి న నివర్తతే,
న త్వా పశ్యామి కౌసల్యే! సాధు మాం పాణినా స్పృశ. 3౪

తం రామ మే వానువిచి న్తయ స్నం
సమీక్ష్య దేవీ శయనే నరేన్ద్రమ్,
ఉపోపవి శ్యాధిక మూ ర్తగూపా
వినిశ్శ్వస న్తీ విలలాప కృచ్ఛ్రమ్. 3౫
ఇతి శ్రీమదయోధ్యాకాణ్డే ద్విచత్వారింశ స్సర్గః. ౪౨.

త్రి చ త్వా రి ం శ స్స ర్గః.

తత స్సమీక్ష్య శయనే సన్నం శోకేన పార్థివమ్,
కౌసల్యా పుత్రశోకార్తా త మువాచ మహీపతిమ్. ౧

రాఘవే నరశార్దూలే విష ముత్సృ విజిహ్మతామ్,
విచరిష్యతి శై కేయీ నిర్ముక్తే వ హి పన్నగీ. ౨

వివాస్య రామం సుభగా లబ్ధకామా సమాహితా,
త్రాసయిష్యతి మాం భూయో దుష్టాహి రివ వేశ్మని. 3

అంతఁ దనుఁ బ్రళయకాలరుద్రులతె ప్రతిభటుంకరంబైన భోఁకు చున్న రాత్రి రాఁగానే దశరథుఁ డర్ధరాత్రిసమయంబు ఁ గౌసల్యం జూచి యిట్లనిచెప్పెను. 33

కౌసల్యా! నాదృష్టి ఇంకను రామునిపైనే యున్నది. ఇప్పు డు స్వాధీనము గావు న్నది. పిల్లలఁ జేసి నన్నుంగూడఁ జూడఁజాలకున్నాను. నీపు నాయంగు దయయుంచి "కైకేయిమాట విని యింతదూరము చేసి నాఁ" డను కోపంబు విడిచి "యేమో తెలి యక చేసినాఁ" డ మన్నించి నీహస్తముచేత నన్నుఁ జక్కఁ గా స్పృశింపుము. అప్పటికి నాసంతాపము కొంతపాటు అణఁగును. అం దశరథుఁడు కౌసల్యతోఁ జెప్పెను 34

అంతఁ గౌసల్యాదేవి పాన్పుపైనుండి రామునే తలంచుకొనుచు దుఃఖించుచున్న యాదశరథమహారాజుం జూచి యతని సమీపంబునఁ గూర్చుండి పరమదుఃఖంబు నొంది నిట్టూర్పులు పుచ్చుచు రోదనంబు చేసెను 35

ఇది నలువదిరెండవసర్గము

నలువదిమూఁడవసర్గము.

అంతఁ బుత్రదుఃఖంబునం బీడింపఁబడుచున్న కౌసల్య శయ నంబు నందు దుఃఖముచేఁ గృశించియున్న దశరథమహారాజుం జూచి యిట్లని చెప్పెను. 1

కైకేయి పురుషశ్రేష్ఠుండగు రామునకుఁ గుటిలముగా విషంబుపంటి యపకారము గావించినది. ఇంక సుఖముగాఁ గుబుసమువిడిచి పాముపలె సంతోషంబున విహరింపఁగలదు. 2

సుందరాంగియగు కైకేయి రాముని వనంబునకుఁ బోవునట్లుచేసి తన కోర్కిలం దీర్చుకొన్నదై మనస్సమాధానంబు నొంది యింటం జేరిన దుష్ట సర్పమువలె నన్నిఁక మతీయు నధికముగా భయపఱచును. 3

అథ స్మ నగరే రామ శ్చర న్వైభక్షం గృహే వసేత్,
కామకారో వరం దాతు మపిదాసం సు మాత్మజమ్. ౪

పాతయిత్వా తు కై కేయ్యా రామం స్థానా ద్యథేష్టతః,
ప్రదిష్టో రక్షసాం భాగః పర్వణీవా ఽహి తాగ్నినా. ౫

గజరాజగతి ర్వీరో మహాబాహు ర్ధనుర్ధరః,
వన మావిశతే నూనం సభార్య స్సహ లక్ష్మణః. ౬

వనే త్వపహృష్టదుఃఖానాం కై కేయ్యా ఽనుమతే త్వయా,
త్యక్తానాం వనవాసాయ కా న్వవస్థా భవిష్యతి. ౭

తే రత్నహీనా స్తరుణాః ఫలకాలే వినాసితాః,
కథం వత్స్యన్తి కృపణాః ఫలమూలైః కృతాశనాః. ౮

అవీదానీం స కాల స్సాన్త్వ న్మమ శోకక్షయ శ్శివః,
సభార్యం యతుమా భ్రాత్రా పశ్యేయ మిహ రాఘవమ్. ౯

సుప్తౌవ్వా యోపస్థితౌ వీరా కదా ఽయోధ్యాం గమిష్యతః,
యశస్వినీ హృష్టజనా సూచ్ఛ్రితధ్వజమాలినీ. ౧౦

ఇంతకన్న రాముని కన్నముునుం బెట్టక, భరతుని కతని దాసునిగాఁ
గోరుుయుయిన నాకు మంచిదే. ఆపత్సమున రాముఁడు పట్టణంబుని బిచ్చి
మె త్తి తిరుచు భరతునకు సేవచేయుచు గృహంబున నాయెదురనె యుం
డును. ౪౪

నీవు స్వేచ్ఛగా రాముని ప్రత్యక్షా ంబుననుండి పడద్రోసి యాహి
తాగ్నియగునాఁడు'' పర్వకాలంబున దేవతల కీయఁదగిన హవిర్భాగమును
మోహంబు రాక్షసుల కిచ్చుట్లు రాముని కీవలసిన రాజ్యభాగమును
గై ేయి కిచ్చినాఁడు. ౪౫

మహోగజంబున్ంబోలె గంభీరంబగు నడతగలవాఁడును బరాక్రమ
శాలియును మహాబాహుఁడును ధనుర్ధరుఁడు నగు రాముఁడు భార్యను లక్ష్మ
ణునిం గూడి వనంబుగకుఁ బోవుచున్నాఁడు!. ౪౬

నీవు కైకేయిమా ాను విని ఎప్పు ాను ఎవ్వాసగుఃఖంబు ననుభవించి
యెుుంగనట్టి యాసీతా రాములక్ష్మణుల వనంబున నివసింప నాజ్ఞాపించితివే!
వారలు వనంబున నెట్లుందురు?. ౪౭

సీతారామలక్ష్మణులు మంచియాసనకాలంబున భోగంబు లనుభవింప
వలసినప్పుడు శ్రేష్ఠవస్తువులం బాసి నియాజ్ఞవలఁ గారణ్యంబునకుఁ బోయి
దరిద్రులయి ఫలమూలంబులం దినుచు నెట్లుండఁగలరు? ౪౮

ఇప్పుడె యాపగునాలుగు సంవత్సరంబులును గడిచి రాముఁడును
సీతయు లక్ష్మణుఁ ాను ఇచ్చటికి రాఁగా నేను జూచి నాదుఃఖంబు నశిం
పనంతటికాలము గల్గునా యేమి!. ౪౯

పరాక్రమశాలులగు రామలక్ష్మణులు నిద్రపోయి లేచినంత సుఖము
గాను శీఘ్రముగాను అయోధ్యాపట్టణసమీపంబునకు వచ్చి యంత నారు
వచ్చుటను విని జనులు పట్టణం బంతయు నలంకరింపఁగా మహోత్కీర్తిగలదియుఁ
బరమసంతోషంబు నొందినజనులతోను బైకెత్తి కట్టఁబడిన ధ్వజంబులతోను
ఒప్పుచున్నదియు నగు నయోధ్యాపట్టణంబు నెప్పుడు ప్రవేశింతురు?. ౫౦

కదా ప్రేక్ష్య సరవ్యాహ్వ ధన్యా త్వునరాగతౌ,
సన్దిక్ష్యతి పురీ హృష్టా సముద్ర ఇవ పర్వణి. ౧౧

కదా ఽయోధ్యాం మహాబాహుః పురీం వీరః ప్రవేక్ష్యతి,
పురస్కృత్య రథే సీతాం వృషభో గోషధూమివ. ౧౨

కదా ప్రాణిసహస్రాణి రాజమార్గే మమా ఽత్వజా,
లాజై రవకిరిష్యన్తి ప్రవిశన్తా సరిన్దమా. ౧౩

ప్రవిశన్తౌ కదా ఽయోధ్యాం ద్రక్ష్యామి శుభకుణ్డలౌ,
ఉదగ్రాయుధసన్తుష్టౌ సభ్రాతృ విషయర్షభౌ. ౧౪

కదా సుమనసాం కన్యా ద్విజాతీనాం ఫలాని చ,
ప్రదిక్ష్యన్త్యః పురీం హృష్టాః కరిష్యన్తి ప్రదక్షిణమ్. ౧౫

కదా పరిణతో బుద్ధ్యా వయసా చామరప్రభః,
అభ్యుపైష్యతి ధర్మజ్ఞ శిరసా లాలయన్. ౧౬

నిస్సంశయం మయా మన్యే పురా వీర! కదర్యయా,
పాతుకామేషు వత్సేషు మాతృణాం శౌతితా స్తనాః. ౧౭

సా ఽహం గౌరివ సింహేన వివత్సా వత్సలాకృతా,
త్వ కైకేయ్యా పురుషవ్యాఘ్ర! బాలవత్సేవ గౌ ర్బలాత్. ౧౮

ఆడుకొండి మరలవచ్చిన పురుషశ్రేష్ఠులను రామలక్ష్మణులం జూచి, యీపట్టణంబునందలి జనులందఱు, పున్నమనాఁడు సముద్ర ముప్పొంగునట్లు ఎప్పుడు పరమసంతోషంబు నొందుదురు?. ౧౧

మహాబాహువును బరాక్రమవంతుఁడు నగు రాముఁడు ఆఁబోతు గోవుతోఁ గూడినట్లు సీతతోఁ గూడి, రథంబు నెక్కియయోధ్యాపట్టణమున కెప్పుడు వచ్చును?. ౧౨

శత్రుపురుల నడంగఁ ద్రొక్కుఁ బాలిట్టి నాథుఁడుపలు పట్టణప్రవేశము నేయుచుండఁగా రాజమార్గంబున నాపైఁ బేనవేలజను లెప్పుడు పేలాలు చల్లుదురు?. ౧౩

రామలక్ష్మణులు మాల నిచ్చటికి వచ్చి సుందరములగు కుండలంబులతో నొప్పుచు నున్నతంబులగు ధనుఃఖడ్గంబులు ధరించినవారలు గావున శిఖరవంతంబులగు పర్వతంబులకరణిం దేజరిల్లుదురు నీయయోధ్యాపట్టణంబుఁ బ్రవేశించుచుండఁగా నే నెప్పుడు చూడఁగలను?. ౧౪

ఆసీతారామలక్ష్మణులు మంగళకన్యలను బ్రాహ్మణులను బుష్పంబుల ఫలంబుల నొసంగుచు సంతోషంబున నయోధ్యాపట్టణంబున కెప్పుడు ప్రదక్షిణంబు నేయుదురు?. ౧౫

జ్ఞానంబున వృద్ధుఁడును వయసునఁ దనతలుపలె నియతేంద్రియుఁడు ధార్మికుఁడు నగు రాముఁడు మూఁడేండ్లపిల్లవానిభంగి లాలన నేయుచు నాయొద్ద కెప్పుడు వచ్చును?. ౧౬

పరాక్రమశాలివగు దశరథుఁడా! నేను బూర్వజన్మమునందు బిడ్డలు దల్లులయొద్ద బాలుద్రాగుట కుండఁగా ఆతల్లుల స్తనములను ఛేదించియుండుదును. ఇందు సంశయము లేదు అని తలంచెదను. ౧౭

పురుషశ్రేష్ఠుఁడవగు దశరథుఁడా! లేఁతదూడగల యావునలె బిడ్డయందలి ప్రేమగల నన్నును సీతను దూడను జంపి ఆవును దూడలేనిదానిఁగాఁ జేయునట్లు కైకేయి బలాత్కారమువలన బిడ్డలేనిదానిఁగాఁ జేసినది. ౧౮

సహి తావద్దుష్టై ర్దుష్టం సర్వశా స్త్రవిశారదమ్,
ఏకపుత్రా వినా పుత్ర మహం జీవితు ముత్సహే. ౧౯

నహి మే జీవనే కిఞ్చి త్సామర్థ్య మిహ కల్ప్యతే,
అసహ్యన్యాగ్నిః ప్రియం పుత్రం మహాభాగం మహాబలమ్. ౨౦
అయం హి మాం దీపయతే సముత్థి
స్తనూజశోకప్రభవో మహాతాశనిః,
మహీ మిమాం రశ్మిభి రుద్ధత ప్రభో
యథా నిదాఘే భగవా న్దివాకరః. ౨౧

ఇతి శ్రీమదయోధ్యాకాణ్డే త్రిచత్వారింశ స్సర్గః. ౪౩.

చతుశ్చత్వారింశ స్సర్గః.

విలపన్తీం తథా తాం తు కౌసల్యాం ప్రమదోత్తమామ్,
ఇదం ధర్మే స్థితా ధర్మ్యం సుమిత్రా వాక్య మబ్రవీత్. ౧
త వార్యే సద్గుణై ర్యుక్తం పుత్ర స్సపురుషోత్తమః,
కిం తే విలపతే నైవం కృపణం రుదతీవ వా. ౨

యస్తవార్యే గతశ్చిత్ర స్త్యక్త్వా రాజ్యం మహాబలః,
సాధు మన్యే న్మహాత్మానం పితరం సత్యవాదినమ్. ౩
శిష్టై రాచరితం సమ్యక్ స్వర్గ్యం ప్రేత్య ఫలోదయే,
రామో ధర్మే స్థితశ్శ్రేష్ఠో నస శోచ్యతి కదాచన. ౪

నేను లేకలేక యొక్కకొడుకును బెట్టుకొనియున్నాను. లోకంబునఁ గల్యాణగుణంబు లెన్నిగలవో వానియన్నిటితోడం గూడినవాఁడును సమస్తశాస్త్రంబులంగును బండితుఁడునగు నాకొడుకునుం గూడ విడిచి నేను బ్రతుకఁజాలను. ౧౯

మహాభాహుఁడును మహాబలుఁడుఁగు ప్రియపుత్రుం జూడకున్న నా కిప్పుడు జీవించుట యుపాయమును లేదు. ౨౦

ఎండకాలంబున నినుమడికాంతిగల భగవంతుఁడగు సూర్యుఁడు కిరణంబుల భూమిం దపింపఁజేయునట్లు, ఈపుత్రదుఃఖమునం బుట్టిన యగ్ని హోత్రము ప్రజ్వరిల్లి న్నుఁ దపింపఁజేయు చున్నది. అని కాసల్య విలపించినది. ౨౧

ఇది పలువదియూడవసర్గము.

పలువదినాలుగవ సర్గము.

అంత నట్లు విలపించుచున్న యుత్తమస్త్రీ యగు కాసల్యం జూచి ధార్మికురాలగు సుమిత్ర ధర్మ్యంబగు నీమాటం జెప్పెను. ౧

పూజ్యురాలవగు కాసల్యా! నీపుత్రుండు, సమస్తసద్గుణంబులుం గల వాఁడు. పురుషులయందఁతలో నుత్తముఁడు. నీవేల యిట్లు విలపించుచు దుఃఖంబున రోదనంబు చేసెదవు?. ౨

పూజ్యురాలవగు కాసల్యా! మహాబలుఁడగు నీకొడుకు రాముఁడు ఎల్లప్పుడును శిష్టులచే శ్రద్ధతో నాచరింపఁబడుచున్నదియుఁ బరలోకంబునందు మహాఫలంబు గల్గించునదియు నగు ధర్మంబు నవలంబించి మహాత్ముఁడగు తండ్రికిని ఆసత్యదోషంబు నొందనీయక సత్యవాదిం జేయుటకై రాజ్యంబును విడిచి యరణ్యంబునకుఁబోయెను. అట్టి పరమధార్మికుఁడు నుత్తముఁడు నగు రాముని గుఱించి దుఃఖింపరాదు. ౩,౪

వర్తతే చోత్తమాం వృత్తిం లక్ష్మణోఽస్మి న్సదాఽనఘః,
దమం వా నర్వభూతేషు లాభ స్తస్య మహాత్మనః. ౫

అరణ్యవాసే యద్దుఃఖం జానతీ వై సుఖోచితా,
అనుగచ్ఛతి వై దేహీ ధర్మాత్మానం తవాత్మజమ్. ౬

కీర్తిభూతాం పతాకాం యో లోకే భ్రమయతి ప్రభుః,
ధర్మసఖ్యవ్రతధనః కిం న ప్రాప్య స వాత్మజః. ౭

వ్యక్తం గామస్య విజ్ఞాయ శౌచం మాహాత్మ్య ముత్తమమ్,
న గాత్ర మంశుభి స్సూర్య స్సన్తాపయితు మర్హతి. ౮
శివ స్సర్వేషు కాలేషు కాననేభ్యో విని స్సృతః,
రాఘవం యు క్షశీఘ్ర మ్ను స్నేనిష్యతి సుఖోఽనిలః. ౯

శయాన మనఘం రాత్రౌ [illegible] వాభిపరిష్వజ్య,
రశ్మిభి స్సంస్పృశం శ్చీతై శ్చన్ద్రో మాహ్లాదయిష్యతి. ౧౦

పదా చాస్త్రాణి దివ్యాని యస్మై బ్రహ్మా సుహాజనే,
దానవేన్ద్రం హతం సృష్ట్వా తిమిధ్వజసుతం బలీ. ౧౧
న తమారి పురుషవ్యాఘ్రం స్వబాహుబల మాశ్రితమ్,
అసత్ప్రస్థోఽప్యరణ్యస్థో వేశ్మ నీవ నివర్తయతి. ౧౨

య స్యేషుపథ మాసాద్య వినాశం యాన్తి శత్రవః,
కథం న పృథివీ తస్య శాసనే స్థాతు మర్హతి?. ౧౩

పాపరహితుఁడును సమస్తప్రాణులందును దయగలవాఁడు నగు లక్ష్మణుఁడు రామునకు మిక్కిలియు సేవనీయుఁడన్నాఁడు. ఇది మహాత్ముఁడగు నాలక్ష్మణునకు గొప్పలాభము. ౫

ఎల్లప్పుడును సుఖం బనుభవించుటకు తగినదగు సీత వనవాసంబునం గలుగు దుఃఖంబు నెఱింగినదయ్యు పతివ్రత కావు వనంబునకుఁ బోవ్చున్న ధర్మాత్ముఁడగు నికుమారుని వెంబడించినది. ౬

ప్రపంచమునం దంతయు మునులుంబునఁ గీర్తిదెచ్చిపెట్టి మహాసత్యవ్రతుఁడును ధర్మమును సత్యమునె ధనముగా నెంచియున్నవాఁడు నగు రామునకు మిగుల నపాయము గలుగదు. మనస్తశత్రువులను జయించి సుఖంబుగా నిచ్చటికి రాఁగలఁడు. ౭

సూర్యుఁడును రామునిపారిషద్యమును మాహాత్మ్యంబును స్పష్టముగా నెఱింగి రామునిదేహమును దనకిరణములచే నెంతమాత్రము తపింపఁజేయఁడు.

రామునిసన్నిధంబుఁ బొందిచ్చి యిచటనుండి సుఖకరంబయినదియు సమశీతోష్ణంబును మంగళకరంబు నగు వాయువు రామునిపై సమస్తకాలంబులయందును వీచుచుండఁగలదు. ౯

చంద్రుఁడును బాపరహితుఁడగురామునిసన్నిధంబులకు మించి రాముఁడు రాత్రిసమయంబు నందరుండియుండఁగాఁ దండ్రివలె వాత్సల్యంబుఁ జల్లుచుఁ గిరణంబులం గవుఁగిలించి యతని సంతోషింపఁజేయఁగలఁడు. ౧౦

రాముఁడు మహాపరాక్రమశాలి యతఁడు మున్ను దానవశ్రేష్ఠుఁడగు శంబరసుమారుం జంపఁగా నస్త్రాదానం బొంది హర్షించి బ్రహ్మదేవుఁడు రామునకు దివ్యాస్త్రంబుల నొసంగెనుగదా! అట్టి మహాశూరుఁడగు రామునకు వనంబులోనుంటలె యెంతమాత్రము కష్టముగాదు అతఁడడవియందైనను నిర్భయుఁడై యింటనుం బట్లు సుఖంబుగానుండఁగలఁడు.

రాముని బాణంబులకు గుతియగుటచేతనే శత్రువులందఱు నాశంబు నొందుచున్నారే అట్టి రామునియాజ్ఞకు భూమి యెట్లు లోఁబడకుండును? అవశ్యము లోఁబడును. ౧౩

యా శ్రీ శ్శౌర్యం చ రామస్య యా చ కల్యాణస త్త్వతా,
నివృత్తారణ్యవాస స్సు ఖీప్రం భ జ్య మవాప్నుయాత్. ౧౪

సూర్యస్యాపి భవే త్సూర్యో హ్యగ్నే రగ్నిర్ ప్రభోర్ ప్రభుః,
శ్రియః శ్రీ శ్చ భవే దగ్ర్యా కీర్తిర్ కీర్త్యాః క్షమాక్షమా. ౧౫
దైవతం దైవతానాం చ భూతానాం భూతస త్తమః,
తస్య కో హ్యగుణా దేవి! రామస్యై వా ప్యథవా పరే. ౧౬

పృథివ్యా సహవై దేహ్యా శ్రియా చ పురుషర్షభః,
క్షీప్రం తిసృభి ర్వేతాభి స్సహ రామోఽభిషేక్ష్యతి. ౧౭
దుర్ఖజం విసృజ న్వ్యాస్రం నిష్కా్రమన్త ముదీక్ష్య యమ్,
అయోధ్యాయాం జనా స్సర్వే శోకవేగ సమాహతాః. ౧౮

కుశచీరధరం దేవం గచ్ఛన్త మపరాజితమ్,
సీతే వానుగతా లక్ష్మీ స్తస్య కిం నామ దుర్లభమ్. ౧౯

ధనుర్గృహవరో యస్య బాణఖడ్గా స్తూణీభృ త్సువయమ్,
లక్ష్మణో వ్రజతి హ్యగ్రే తస్య కింనాము దుర్లభమ్. ౨౦

నివృత్తవనవాసం తం దృష్ట్వాఽసి పున రాగతమ్,
జహి శోకంచ మోహం చ దేవి! సత్యం బ్రవీమి తే. ౨౧

శిరసా చరణా వేతౌ నన్దమాన మనిన్దితే,

రాముని దేహకాంతియు నతనిపరాక్రమంబును నతనిమహాబలం బును జూడఁగా నతఁడు పదునాలుగుసంవత్సరంబులు నరణ్యంబులో లీల మెయిఁ గడపి శీఘ్రంబుగ రాజ్యంబు నొందునని స్పష్టముగాఁ దెలియ వచ్చుచున్నది. ౧౪

కౌసల్యాదేవీ! రాముఁడు సూర్యునకును సూర్యుఁడు. నిష్ణునకును విష్ణు. నియంతకును నియంత. సంపదకును సంపద. కీర్తికిని గీర్తి. ఓర్పునకును ఓర్పు. దేవతలకును దేవత. భూతంబులకును భూతము. ఆట్టిమహాప్రభావుఁడగు రామునకు దేశమునందుఁగాని పట్టణంబు నందుఁగాని యెవ్వరు విరోధమునేయఁజాలుదురు?. ౧౫,౧౬

గుణయోగ్యయందలి జనులందఱు ఎవ్వఁడు వనంబునకుఁ బోవుటం జూచి పరమదుఃఖంబు నొంది కన్నీళ్లు విడుచుచున్నారో ఆట్టి పురుషశ్రేష్ఠుఁడగు రాముఁడు పదునాలుగుసంవత్సరంబులయినంతనే శీఘ్రంబుగానే సీతను భూదేవిని రాజ్యలక్ష్మిని గూడి పట్టాభిషేకము నొందఁగలఁడు. ౧౭,౧౮

అపజయంబె యెఱుంగని రాముఁడు, దుర్భిక్షనమును నారచీరలుం దాల్చి వనంబునకుఁ బోవునప్పుడు ఆతని సీత వెంబడించినట్లు రాజ్యలక్ష్మి యు వెంబడించినది. ఆట్టి రాముని కిది దుర్లభము? ౧౯

ధనుర్ధరులలో శ్రేష్ఠుఁడు నగులక్ష్మణుఁడు బాణంబులను ఖడ్గంబును ఇతరాయుధంబులను ధరించి రామునిముందుం బోవుచున్నాఁడే! ఆట్టి రామునకు దుర్లభం బెద్ది? ౨౦

కౌసల్యాదేవీ! నీవు యథావిధిగ వనవాసము చేసి మరల వచ్చిన కొడుకుం జూడఁగలవు. ఇట్లజ్ఞానముచే దుఃఖింపవలదు. నీకు సత్యము చెప్పుచున్నాను గాని వేఱుగాదు. ౨౧

ఎవ్వరిచేతను నిందింపఁబడనట్టి కళ్యాణరూపిణివగు కౌసల్యాదేవీ! రాముఁడు వనంబునుండి మరల వచ్చి సర్వలక్షణసంపన్నంబులగు నీపాదంబుల

పున ర్దర్శిష్యసి కల్యాణి! పుత్రం చన్ద్రమి వోదితమ్. ౨౨

పునః ప్రవిష్టం దృష్ట్వా త మభిషిక్తం మహాశ్రియమ్,
సముత్సృష్టస్యసి నేత్రాభ్యాం క్షిప్ర మానన్దజం పయః. ౨౩

మా శోకో దేవి! దుర్గిఖం మా న రామే దృశ్యతేఽశివమ్,
క్షిప్రం ద్రక్ష్యసి పుత్రం త్వం సీతం సహలక్ష్మణమ్. ౨౪

త్వయా శేషో జనశ్చైవ సమాశ్వాస్యో యదాఽనఘే,
కి మిదానీ మిదం దేవి! కరోషి హృది విక్లబమ్. ౨౫

నార్హా త్వం శోచితుం దేవి! యస్యా స్తే రాఘవ స్సుతః,
నహి పశ్యామ్యహం లోకే కిఞ్చిదాత్మనో విశేషతః. ౨౬

అభివాదయమానం తం దృష్ట్వా సహృదయం సుతమ్,
ముదాఽశ్రు మోక్ష్యసే క్షిప్రం మేఘలేఖేవ వార్షికీ. ౨౭

పుత్రస్తే వరదః క్షిప్ర మయోధ్యాం పున రాగతః,
పాణిభ్యాం మృదుపీనాభ్యాం చరణౌ పీడయిష్యతి. ౨౮

అభివాద్య నమస్యన్తం శూరం సహృదయం సుతమ్,
ముదాఽఽస్థిరా ప్రోక్ష్యసి పున ర్మేఘరాజి రివాచలమ్. ౨౯

నమస్కరించుచు ఆప్యాయుడయించిన చంద్రునిభంగి నొప్పుచుండగా నీ సతి
నిం బరమసంతోషంబునం జూడఁగలవు. 32

మరల నీయయోధ్యకు వచ్చి పట్టాభిషిక్తుడై మహాకాంతితో వెలుఁ
గుచున్న రామునిం జూచి నీవు శీఘ్రంబుగానే యానందబాష్పంబుల విడువఁ
గలవు. 33

కౌసల్యాదేవీ! రామున కేమియు నసుంగశీము గలుగదు. నీవు నీ
ట్లు విలపించుటను గాని నిస్వస్థతను గాని చేయవలదు. సీతతోను లక్ష్మ
ణునితోను గూడినరాముఁ శీఘ్రంబుగానే చూడఁగలవు. 34

పాపరహితురాలవగు కౌసల్యాదేవీ! నిన్ను మిగిలినవారలనుంగూడ నా
శ్వాసింపనిలసిదానవై యుండఁగా నీవే యిట్లు మూఁబుఁ గుఃఖించుటన్నా
వేమి? 35

కౌసల్యాదేవీ! నీకు మహోత్సుఁడగు రాముఁడు కొనుగా నున్నాఁ
డు. నీయట్టిది యిట్లు దుఃఖింపఁదగదు. రామునికన్న ధార్మికుఁ డెవ్వఁ
డున్నఁ? 36

రాముఁడు మరల వచ్చుటికి వచ్చి స్నేహితులం గూడి నీకు నమస్కరిం
చుచుండఁగాఁ జూచి నీవు శీఘ్రంబుగానే వర్షాలమేఘంబు జలంబు
విడుచుచుట్లు ఆనందబాష్పంబులు విడువంగలవు. 37

శీఘ్రంబుగానే వరదుఁడగు నీకొడుకు రాముఁడు మరల నయోధ్యకు
వచ్చి మెత్తఁవియు బలిసినవియు నగు హస్తంబులచేత నీపాదంబులం బిను
కఁగలఁడు. 38

రాముఁడు మరల నయోధ్యకు వచ్చి స్నేహితులం గూడి నీకుఁ
బ్రథమోచ్చారణపూర్వకంబుగా నమస్కారము సేయుచుండునప్పుడు నీవు
మేఘసమూహము వర్షాకాలంబునఁ బర్వతముం దడుపునట్లు ఆనందబాష్పం
బుల సతతం దడుపఁగలవు. అని సుమిత్ర కౌసల్య నాశ్వాసించినది. 39

ఆశ్వాసయన్తీ వివిధై శ్చవాక్యై
ర్వాక్యోపచారే కుశలాఽనవద్యా,
రామస్య తాం మాతర మేవ ముక్త్వా
దేవీ సుమిత్రా విరరామ రామా. 30

నిశమ్య తల్లక్ష్మణమాతృవాక్యం
రామస్య మాతు ర్నరదేవపత్న్యాః,
సద్య శ్శరీరే విననాశ శోక
శ్శరద్ఘనో మేఘుఖి వాల్పతోయఃి. 31

ఇతి శ్రీమదయోధ్యాకాణ్డే చతుశ్చత్వారింశ స్సర్గఃి. ర్ర.

పఞ్చచత్వారింశ స్సర్గఃి.

అనురక్తా మహోత్సాహం రామం సత్యపరాక్రమమ్,
అనుజగ్ముఃి ప్రయాన్తం తం వనవాసాయ మానవాఃి. ౧

నివర్తితేఽపి చ బలా త్తుమ్హృద్వర్గే చ రాజని,
నైవ తే సంన్యవర్తన్త రామ స్యానుగతా రథమ్. ౨

అయోధ్యానిలయానాం హి పురుషాణాం మహాయశాఃి,
బభూవ గుణసమ్పన్నఖి పూర్ణచన్ద్ర ఇవ ప్రియఃి. 3

స యాచ్యమానఖి కాకుత్స్థ స్తాభిఖి ప్రకృతిభి స్తదా,
కుర్వాణఖి పితరం సత్యం వన మే వాన్వపద్యత. ర

అవేక్షమాణ స్సస్నేహం చక్షుషా ప్రపిబ న్నివ,
ఉవాచ రామ స్తాఖి ప్రజా స్సాన్వఖి ప్రజా ఇవ. ౫

యా ప్రీతి ర్బహుమానశ్చ మ య్యయోధ్యానివాసినామ్,
మత్ప్రియార్థం విశేషేణ భరతే సా నివేశ్యతామ్. ౬

మాటలచే నుపచారము సేయుటయందు సమర్థురాలును నిందింపఁబడనిదియు నగు నాసుమిత్రాదేవి కౌసల్యాదేవి నాశ్వాసించుచు నీ ప్రకారము నం బెప్పి యంత నూరకుండెను. 30

లక్ష్మణునితల్లి యయిన యాసుమిత్రాదేవి చెప్పినమాటను విన్నంతనే శరదృతువునందు మేఘము నశించునట్లు రాముని తల్లియయిన కౌసల్యాదేవి దుఃఖమంతయు నప్పుడే నశించినది. 31

ఇది నలువదినాలవసర్గము.

నలువదైదవసర్గము.

జను లందఱు రాముపం దనురాగము గలవారలుకావున వనవాసంబు నకై పోవుచున్నమహాత్ముఁడును సత్యపరాక్రముఁడు నగు రాముని వెంబడించిరి. 1

రాముని స్నేహితులును దశరథమహారాజును బలాత్కారంబున వెనుకకుఁ బోయినను రామునిరథంబువెంబడిఁ బోయినజనులు మాత్ర మెంతమాత్ర మతని విడువరైరి. 2

ఆరాముఁడు మహాకీర్తిశాలియు సద్గుణసంపన్నుఁడును గావున అయోధ్యయందలి జనులకు నిండుచంద్రుఁడువలెఁ బ్రియుఁడైయుండెను. 3

ఆరాముఁడు తన ప్రజలు తన్నువనంబులకుఁ బోవలదని యెంత యాచించినను వారలమాటలను వినక అడవికే పోయెను. 4

రాముఁడు సస్నేహంబుగ నేత్రంబులఁ బానంబు సేయునట్లు అజనులను తనచిఱ్ఱలవలెఁ జూచుచు స్నేహంబున నిట్లని చెప్పెను. 5

అయోధ్యానివాసులగు మీకు నాయందుండు ప్రీతియును గౌరవంబును నాప్రీత్యర్థమయి విశేషంబుగ భరతునియం దుంచుఁడు. 6

స హి కల్యాణచారిత్ర శ్శ్రై కేయ్యానన్దవర్ధనః,
కరిష్యతి యథావ ద్వ్యః ప్రియాణిచ హితాని చ. ౭

జ్ఞానవృద్ధో వయోబాలో మృదు ర్వీర్యగుణాన్వితః,
అనురూప స్తవ భర్తా భవిష్యతి భయాపహః. ౮

స హి రాజగుణై ర్యుక్తో యువరాజ స్సుపూజితః,
అపి చాపి మయా శిష్టైర్ కార్యం వో భర్తృశాసనమ్. ౯

న చ తవ్యే దృథా చాసౌ వనవాసం గతే మయి,
మహారాజ స్తథా కార్యో మమ ప్రియచికీర్షయా. ౧౦

యథా యథా దాశరథి ర్ధర్మే వాఽస్థితోఽభవత్,
తథా తథా ప్రకృతయో రామం పతి మకామయన్. ౧౧

బాష్పేణ పిహితం దీనం రామ స్సౌమిత్రిణా సహ,
చకర్షైవ గుణై ర్బద్ధ్వా జనం పురనివాసినమ్. ౧౨

తే ద్విజా స్త్రివిధం వృద్ధా జ్ఞానేన వయసౌజసా,
వయస్థా ప్రకమ్పశిరసో దూరా దూచు రిదం వచః. ౧౩

వహన్తో జవనా రామం భోభో జాత్యా స్తురఙ్గమాః,
నివర్తధ్వం న గన్తవ్యం హితా భవత భర్తరి. ౧౪

కల్యాణగుణంబులుగలవాఁడును కైకేయీపుత్రుండు నగు నాభరతుఁడు మీకుఁ బ్రియంబులును హితంబులు నగు కార్యంబులఁ జక్కఁగాఁ జేయుచుండును. ౪

ఆభరతుఁడు వయసునఁ బిన్నవాఁడయ్యు జ్ఞానంబున వృద్ధుఁడు. మృదువైనను పరాక్రమశాలి. అతిఁడు మీభయంబులం బోఁగొట్టి మీకుఁ దగినభర్త కాఁగలఁడు. ౫

ఆభరతుఁడు రాజగుణంబులు గలవాఁడు. దశరథమహారాజుచే యువరాజుగా నియమింపఁబడినవాఁడు. మీకును నాకును దక్కినవారలకును రాజయిన దశరథుని యాజ్ఞ చొప్పున నడుచుకొనవలయును. ౯

నేను వనంబునకుఁ బోఁగానే దశరథమహారాజు దుఃఖంబు నొంద కున్నట్లుగ మీర లందఱు నానంతోషార్థమయి చేయవలెను. అని రాముఁడు జనులకుం జెప్పెను. ౧౦

రాముఁడు స్థిరముగా ధర్మంబు నవలంబించి ప్రజ లెంత చెప్పినను వారిమాటలను విసక నిరాకరించుకొలందిగా ఆప్రజలకు "రాముఁడే రాజు కావలయును" అని కోర్కి యంతికంతకు వృద్ధిఁ బొందినది. ౧౧

ఆపట్టణమునందు జను లందఱు ముఖంబునిండఁ గన్నీళ్లు గా ఆదీనులై రామలక్ష్మణులచే గుణంబులం గట్టఁబడి యాకర్షింపఁబడుచుండు నట్లు విడువక ఆరామలక్ష్మణులవెంబడిం బోవుచుండిరి. ౧౨

జ్ఞానంబునను వయసునను బ్రహ్మవర్చసంబునను ఇట్లు మూఁడువిధం బులను వృద్ధులగు నాబ్రాహ్మణులు వార్ధికంబున శిరంబులు వడఁక దూరంబున నుండి యిట్లని చెప్పిరి. ౧౩

రాముని మోయుచున్నవియు నతివేగముగలవియు మంచిజాతిలోఁ బుట్టినవియు నగు నోగుఱ్ఱములారా! మీరలు భోవలదు. వెనుకకు మరలుఁడు. మీప్రభువయిన రామునకు హితమునేయుఁడు. ౧౪

కర్ణపన్తి హి భూతాని విశేషేణ తురఙ్గమాః,
యూయం తస్మా న్నివర్తధ్వం యాచనాం ప్రతివేదితాః. ౧౫

ధర్మత స్సు విశుద్ధాత్మా వీర శ్శుభదృఢవ్రతః,
ఉపవాహ్య స్తు హో భర్తా నాపవాహ్యగ పురా ద్వినమ్. ౧౬

ఏవ మార్తప్రలాపాం స్తా న్వృద్ధా న్బాలపతో ద్విజాన్,
అవేక్ష్య సహసా రామో రథా దవతతార హ. ౧౭
పద్భ్యా మేవ జగా మాథ ససీత స్సహలక్ష్మణః,
సన్నికృష్టపదన్యాసో రామో వనపరాయణః. ౧౮

ద్విజాతీం స్తు పదాతీం స్తా న్రామ శ్చారిత్రవత్సలః,
న శశాక ఘృణాచక్షుగ పరిమోక్తుం రథేన సః. ౧౯

గచ్ఛన్త మేవ తం దృష్ట్వా రామం సమ్భ్రాన్తచేతసః,
ఊచుగ పరమసంతప్తా రామం వాక్య మిదం ద్విజాః. ౨౦

బ్రాహ్మణ్యం సర్వ మేత త్తా్వం బ్రహ్మణ్య మనుగచ్ఛతి,
ద్విజస్కన్ధాధిరూఢా స్తా్వ మగ్న మోఽప్యనుయా న్త్యమీ.

జంతువుల యన్నిటిలోను, గుఱ్ఱములు అధికముగాఁ జెవులుగలవి. కావున మీకు మాప్రార్థన చక్కఁగా వినవచ్చును. మీరు మాప్రార్థనను విని శీఘ్రముగా మరలుఁడు. ౧౫

మీప్రభువైన రాముఁడు మహాధార్మికుఁడు. పరిశుద్ధమయిన మనసు గలవాఁడు. పరాక్రమశాలి. ధర్మమునందు దృఢమయిన యభిమానము గల వాఁడు. కావున మీచేతఁ బట్టణంబునకుఁ దీసికొనిపోఁదగినవాఁడే కాని యెంతమాత్రము పట్టణంబుననుండి వనంబునకుఁ గొనిపోఁ దగినవాఁడు కాఁడు. అని వృద్ధబ్రాహ్మణులు రామునిరథంబునకుఁ గట్టఁబడియుండు గుఱ్ఱ ములతోఁ జెప్పిరి. ౧౬

ఇట్లు మహాదుఃఖంబున విలపించుచున్నయావృద్ధబ్రాహ్మణులం జూచి రాముఁడు శీఘ్రంబున రథముననుండి దిగెను. ౧౭

ఆవృద్ధబ్రాహ్మణులు వెనుకను దూరంబున నుండుటంజేసి వారల సాంత్వనంచుటకై, వారలయొద్దకుఁ బోయినచో ప్రతిభంగం బగుననియు వారల నుపేక్షించినచో దోషంబు గలుగు ననియుఁ దలంచి రాముఁడు సీతాలక్ష్మణులం గూడి యావృద్ధబ్రాహ్మణులు తన్నుఁ జేరుటకై మెల్లఁగాఁ గాలినడకచేతనే పోయెను. ౧౮

రాముఁడు, దయాశాలియును సదాచారముఁ గోరువాఁడును గావునఁ జాను రథంబుననుండి కాలినడకచే వచ్చుచున్నయాబ్రాహ్మణులను ఆశ్వాసింప సమ్మతింపఁ డయ్యె. ౧౯

ఆబ్రాహ్మణులు రాముఁడు నిలువక పోవుచునే యుండుటం జూచి సం భ్రాంతులై పరమసంతాపంబు నొంది, రామునితో నిట్లని చెప్పిరి. ౨౦

ఈబ్రాహ్మణు లందఱు బ్రాహ్మణులకుఁ జక్కఁగా నేవనేయసట్టి నిన్ను వెంబడించుచున్నారు. వారలు తమ యగ్నిహోత్రములను అరణ్యారోపితము లఁ జేసి తమమూఁపులపై నుంచుకొని వచ్చుచున్నారు. చూడుము. ౨౧

వాజపేయసముత్థాని ఛత్రాణ్యేతాని పశ్య నః,
పృష్ఠతోఽనుప్రయాతాని మేఘా నివ జలాత్యయే. ౩౯

అనవాప్తపత్రస్య రశ్మిసన్తాపితస్య తే,
ఏభి శ్ఛాయాం కరిష్యామ సైన్య ఛత్రై ర్వాజపేయికైః. ౪౦

యా హి న సుతతం బుద్ధి ర్వేదమన్త్రానుసారిణీ,
త్వత్కృతే నాకృతా వత్స! వనవాసానుసారిణీ. ౪౧
హృదయే ష్వేవ తిష్ఠన్తి వేదా యే నః పరంధనమ్,
వత్స్య న్తేష్వపి గృహే ష్వేవ దారా శ్చారిత్రరక్షితాః. ౪౨

న పున ర్నిశ్చయః కార్య స్త్వద్గతౌ సుకృతా మతిః,
త్వయి ధర్మవ్యపేక్షేతు కింస్యా ద్ధర్మ మపేక్షితుమ్. ౪౩

యాచితో నో నివర్తస్వ హంసశుక్లశిరోరుహైః,
శిరోభి ర్నిభృతాచార మహీపతనపాంసులైః. ౪౪

బహూనాం వితతా యజ్ఞా ద్విజానాం య ఇహా గతాః,
తేషాం సమాప్తి రాయత్తో తవ వత్స! నివర్తనే. ౪౫

భక్తిమన్తి హి భూతాని జఙ్గమాజఙ్గమాని చ,
యాచమానేషు రామ! త్వం భక్తిం భక్తేషు దర్శయ. ౪౬

మాకు వాజపేయయాగంబుస వచ్చినవియు శరదృతువునందలి మేఘుం
బులువలెఁ దెల్లఁగా నున్నవియు నగు శ్వేతచ్ఛత్రంబులను వెంబడించి
వచ్చుచున్నవి. చూడుము. ౨౨

నీవు గొడుగు లేదు కావున నీ కెండ సోఁకునప్పుడు మేము వాజపేయ
యాగము చేసినప్పుడు మాకు వచ్చిన యీఛత్రములచేత నీకు నీడగల్గునట్లు
చేసెదము. ౨౩

బిడ్డఁడా! ఎల్లప్పుడును వేదమంత్రంబుల ననుసరించియుండు మాబు
ద్ధి యిప్పుడు నీకుఁగా వసవాసంబుపైఁ బ్రవర్తించియున్నది. ౨౪

మాకు మహోధనరూపములయిన యీ వేదములు మామనసులోనే యుం
డఁగలవు. మాభార్యలను వారిపాతివ్రత్యమె రక్షించును. వారలను మేము
రక్షింపవలసినది లేదు. కావున వారలు గృహంబులయందె యుండుదురు. ౨౫

ని న్నెట్లయిన న్యాయయోగ్యకుఁ దీసికొని పోవలయునని నిశ్చయిం
చుకొన్నాము. నీ వింక, "ఏనంబునకుఁ బోవలయు" ననుతలంపును విడు
వుము. నీపే యిల్లు. బ్రాహ్మణుల ప్రార్థనం జేయుటయను ధర్మమునం దపేక్ష
లేనివాఁడ వగుదువేని, దీనికన్న నీవు మఱి యేధర్మమును గోరఁగలవు? ౨౬

నిశ్చలమయిన ధర్మానుష్ఠానము గలవాఁడవగు రాముఁడా! మేము, హిం
సపఱుపులువలెఁ దెల్లనైన పెండ్రుకలుగలవియును గుఱుఁబున నేలం బొరలు
టచే దుమ్ము దగిలియున్నవియు నగు శిరంబుల యాచించుచున్నాము. నీ వ
యోధ్యకు రమ్ము. ౨౭

ఆయోధ్యకు వచ్చి యనేకబ్రాహ్మణులు యాగంబులు సేయ నారం
భించి సంభారంబులం గూర్చికొని యున్నారు. నీ వయోధ్యకు వచ్చినఁగాని
ఆయాగములు సమాప్తిఁ బొందవు. నీవు రాకుండువేని వానికి విఘ్నముచేసి
నవాఁడ వగుదువు. ౨౮

రాముఁడా! మేముమాత్రమె కాదు. జంగమంబులను తిర్యగ్జంతువు
లును స్థావరంబులును నీయందు భక్తి గలిగి నీరాకం గోరుచున్నవి. కావున
అట్లు యాచించుచున్న భక్తులయెడ స్నేహంబుఁ జూపుము ౨౯

అనుగన్తు మశక్తా స్త్వాం మూలై రుద్ధతవేగినః,
ఉన్మథా వాయువేగేన విక్రోశ న్తీవ పాదపాః. 30

నిశ్చేష్టాహారసంచారా పృథ్వీకస్థానవిష్ఠితాః,
పక్షిణోఽపి ప్రయాచన్తే సర్వభూతానుకమ్పినమ్. 31

ఏవం విక్రోశతాం తేషాం ద్విజాతీనాం నివర్తనే,
దదృశే తమసా తత్ర వారయ న్తీవ రాఘవమ్. 32

తత స్సుమన్త్రోఽపి రథా ద్విముచ్య
శ్రాన్తా న్హయా న్తనంపరివర్త్య శీఘ్రమ్,
పీతోదకాం స్తోయపరిప్లుతాఙ్గా
నచారయ ద్వై తమసావిదూరే. 33

ఇతి శ్రీమదయోధ్యాకాణ్డే షట్చత్వారింశస్సర్గః. ౪౬.

షట్చత్వారింశ స్సర్గః.

తత స్తు తమసాతీరం రమ్య మాశ్రిత్య రాఘవః,
సీతా ముద్వీక్ష్య సౌమిత్రి మిదం వచన మబ్రవీత్. 1

ఇయ మద్య నిశా పూర్వా సౌమిత్రే! ప్రహితా వనమ్,
వనవాసస్య భద్రం తే స నోత్కణ్ఠితు మర్హసి. 2

ఉన్నతంబులగు వృక్షము లిట్లు వాయువేగంబున శబ్దించుటం జూడఁ గా నవి నీవు వనంబునకుఁ బోవుటం జూచి మహాదుఃఖితంబులై నిన్ను వెంబడింపఁ బూనినయ్యో మూలంబులు కదలకుండుటం జేసి నిన్ను వెంబడింపఁజాలక "రాముని వెంబడించుభాగ్యంబు మాకుఁగలుగదయ్యో" అని యాక్రోశించునట్లు తోఁచుచున్నది. 30

పక్షులును గదలక యాహారంబును సంచారంబును బరిత్యజించి వృక్షంబుల నొకానొకచోటనుండి సమస్తప్రాణులయందును గరుణగలవాఁడవగు నిన్ను అయోధ్యకు రమ్మని యాచించుచున్నవి. అని వృద్ధబ్రాహ్మణులు రాముని తోఁ జెప్పిరి. 31

ఇట్లాక్రోశించుచున్న యాబ్రాహ్మణుల మరలింపక ముందుదిన్నఁగాఁబోవుచున్న రాముని, "ఇదిసరిగాదు. ఆవృద్ధబ్రాహ్మణుల నాశ్వాసించి యాపిమ్మట నీవు పోవలసినది" అని నివారించునదివలెఁ దమసానది రామున కడ్డపడినది.

అంత సుమంత్రుఁడును ఆలసినగుఱ్ఱంబులను రథంబుననుండి విప్పి అల పుదీఱుటకై నేలం బొరలించి నీట్లు త్రాఁగించి నీళ్లచేఁ జక్కఁగాఁ గడిగి యాతమసాతీరంబునం ద్రిప్పెను. 33

ఇది నలువదైదవసర్గము.

నలువదాఱవసర్గము.

అంత రాముఁడు రమణీయంబగు తమసాతీరంబుఁ జేరి సీతం జూచి లక్ష్మణునితో నిట్లని చెప్పెను. 1

లక్ష్మణుఁడా! మనము వనములో నుండవలసిన పదునాలుగు సంవత్సరములలో మొదటిదిన మిప్పుడు వచ్చియున్నది నీకు మంగళముగాక. నీ వింక నిల్లుమొదలగువానిం దలంచుకొనరాదు. 2

పశ్య శూన్యా న్యరణ్యాని రుదన్తీవ సమంతతః,
యథానిలయ మాయద్భి ర్నిలీనాని మృగద్విజైః. 3

అ ద్యాయోధ్యా తు నగరీ రాజధానీ పితు ర్మమ,
స్మస్త్రీపుంసా గతా నస్తాం శోచిష్యతి న సంశయః. ౪

అనురక్తా హి మనుజా రాజానం బహుభి ర్గుణైః,
త్వాం చ మాం చ నరవ్యాఘ్ర! శత్రుఘ్నభరతౌ తథా. ౫

పితరం చానుశోచామి మాతరం చ యశస్వినీమ్,
అపివా ఽన్ధా భవేతాం తు రుదన్తౌ తా వభీక్ష్ణశః. ౬

భరతఠి ఖలు ధర్మాత్మా పితరం మాతరం చ మే,
ధర్మార్థకామసహితై ర్వాక్యై ర్రాశ్వాసయిష్యతి. ౭
భరత స్యానృశంసత్వం విచి న్త్యాహం పునఠపునః,
నానుశోచామి పితరం మాతరం చాపి లక్ష్మణ!. ౮
త్వయా కార్యం నరవ్యాఘ్ర! మా మనువ్రజతా కృతమ్,
అన్వేష్టవ్యా హి వై దేహ్యో రక్షణార్థే సహాయతా. ౯

అద్భిరేవ తు సౌమిత్రే! వర్తాస్య మ్యద్య నిశా మిమామ్,
ఏత ద్ధి రోచతే మహ్యం పన్యే ఽపి వివిధే సతి. ౧౦

ఏవ ముక్త్వా తు సౌమిత్రిం సుమన్త్ర మపి రాఘవః,
అప్రమత్త స్త్వ మశ్వేషు భవ సౌమ్యే త్యువాచ హ. ౧౧

ఈయడవులు తమతమ నెలవులం జేరిన మృగంబులచేతను బిత్తులచేతను వ్యాపింపఁబడి నిష్ప్రభంబులు కావున ఆమృగపక్షులశబ్దంబులచే రోదనంబు సేయుచున్నట్లున్నవి చూడుము. 3

నాతండ్రి రాజధానియయిన యయోధ్యానగరమునందలి స్త్రీలును బురుషులు నందఱును ఆడవికిఁ బోయిన మనలం గూర్చి యిప్పుడు దుఃఖింపుచుందురు. సందేహము లేదు. 4

పురుషశ్రేష్ఠుఁడవగు లక్ష్మణుఁడా! ప్రజలందఱు మనగుణంబులం జూచి దశరథమహారాజునంగును నీయందును నాయందును భరతశత్రుఘ్నులందును మిక్కిలియు ననురాగము గల్గియున్నారు 5

నాకు నాతండ్రిని నాతల్లినిం దలంచుకొనఁగా దుఃఖము వచ్చుచున్నది. వారలు ఆట్లు పలుమాఱు రోదనంబుసేయుచుఁ గండ్లుచెడి గ్రుడ్డివారలగుదురు. 6

భరతుఁడు ధర్మాత్ముఁడు గావున ధర్మార్థకామంబులతోఁ గూడినమాటలం బెప్పి నాతండ్రికిని దల్లికిని ఓఱట గలుగఁజేయును. 7

లక్ష్మణుఁడా! భరతునిసద్గుణంబులందలంచుకొన్నప్పుడుమాత్రమునాకు దలిదండ్రులగుటించి యంతగా దుఃఖము గలుగకున్నది. 8

పురుషశ్రేష్ఠుఁడవగు లక్ష్మణుఁడా! నివు నాతో వనంబునకు వచ్చుట వలన మంచికార్యము చేసితివి. నీవు రాకుందువేని సీతాసంరక్షణమునకై చాలఁ గష్టముగా నుండును. 9

లక్ష్మణుఁడా! నే నీరాత్రి నీళ్లుత్రాగి యుండెదను. నానావిధములయిన వన్యాహారంబు లుండినను నాకిప్పుడిదియె యిష్టముగా నున్నది. అనిరాముఁడు లక్ష్మణునితోఁ బెప్పెను. 10

రాముఁడు ఈప్రకారము లక్ష్మణునితోఁ బెప్పి యంత సుమంత్రుం జూచి 'సౌమ్యుఁడా! గుఱ్ఱంబులవిషయమయియేమఱకుండుము' అనిచెప్పెను.

సోఽశ్వా స్సుమన్త్ర స్సంయమ్య సూర్యేఽస్తం సముపాగతే,
ప్రభూతయవసా న్మత్తా్వా బభూవ ప్రత్యనన్తరః. ౧౨
ఉపాస్యతు శివాం సన్ధ్యాం దృష్ట్వా రాత్రి ముపస్థితామ్,
రామస్య శయనం చక్రే సూత స్సామిత్రిణాసహ. ౧౩
తాం శయ్యాం తమసాతీరే వీక్ష్య వృక్షదళైః కృతామ్,
రామ స్సామిత్రిణా సార్ధం సభార్య స్సంవివేశహ. ౧౪
సభార్యం సంప్రసుప్తం తం భ్రాతరం వీక్ష్య లక్ష్మణః,
కథయామాస సూతాయ రామస్య వివిధా న్గుణాన్. ౧౫
జాగ్రతో హ్యేవ తాం రాత్రిం సౌమిత్రే రుదితో రవిః,
సూతస్య తమసాతీరే రామస్య బ్రువతో గుణాన్. ౧౬
గోకులాకులతీరాయా స్తమసాయా విదూరతః,
అవసత్తత్ర తాం రాత్రిం రామఃప్రకృతిభిస్సహ. ౧౭

ఉత్థాయ చ మహాతేజాఃప్రకృతీ స్తా నిశామ్య చ,
అబ్రవీ ద్భ్రాతరం రామో లక్ష్మణం పుణ్యలక్షణమ్. ౧౮

అస్మద్వ్యపేక్షో నౌసామిత్రే! నిరపేక్షో నృపే పివ,
వృక్షమూలేషు సంసుప్తా న్పశ్య లక్ష్మణ! సామ్ప్రతమ్ ౧౯
యథైతే నియమం పౌరాఃకురు ్వన్త్యస్మన్నివర్తనే,
అపి ప్రాణా న సిధ్యన్తి న తు త్యక్ష్యన్తి నిశ్చయమ్. ౨౦

యావ దేవ తు సంసుప్తా స్తావ దేవ వయం లఘు,
రథ మారుహ్య గచ్ఛామఃపన్థాన మకుతోభయమ్. ౨౧
అతో భూయోఽపి నేదానీ మిక్ష్వాకుపురవాసినః,
స్వపేయు రనురక్తా మాం వృక్షమూలాని సంశ్రితాఃశ. ౨౨

అనుమంత్రుఁడు సూర్యుఁడస్తమించినవెనుక గుఱ్ఱంబులఁ గట్టి వానికిఁ జాలినంత గడ్డి వేసి రాముని సన్నిధానంబున నుండెను. ౧౨

సుమంత్రుఁడు సాయంకాలసంధ్యనుపాసించి రాత్రియగుటఁజూచి లక్ష్మణునితోఁ గూడ రామునకు శయనస్థలం బేర్పఱిచెను. ౧౩

రాముఁడు తమసానదీతీరంబునఁ జెట్లయాకులతోఁ జేయఁబడిన శయనంబుఁ జూచి లక్ష్మణుని సీతనుం గూడి పరుండెను. ౧౪

లక్ష్మణుఁడు! రాముఁడు భార్యతోఁగూడఁజక్కఁగా నిద్రపోవుటం జూచి సుమంత్రునికి రామునిసద్గుణంబుల నన్నిటిని వర్ణించి చెప్పెను. ౧౫

లక్ష్మణుఁడు సుమంత్రునకు రాముని సద్గుణంబులఁ జెప్పుచు నిట్లారాత్రియంతయుం మేలుకొనియుండఁగానే సూర్యుఁ డుదయించెను. ౧౬

రాముఁడు తనవెంట వచ్చిన పట్టణవాసిజనులతోఁ గూడ గోసమూహంబుల నిండియుండు తమసానదీతీరంబునకు సమీపమున నారాత్రియంతయు నుండెను. ౧౭

మహాతేజుఁడగు రాముఁడు నిద్రలేచి యాజనులం గూడి మంగళకరలక్షణంబులతో నొప్పుచునుండు తమ్ముని లక్ష్మణుం జూచి యిట్లని చెప్పెను. ౧౮

లక్ష్మణుఁడా! మనయం దుండు సపేక్షవలన నిండ్లయందు సపేక్ష విడిచి యీచెట్లక్రిందఁ బరుండి నిద్రించిన జనులం జూడుము. ౧౯

ఈపౌరులు మనలను మరల నయోధ్యకు రమ్మని నిర్బంధింపఁగా "వీరలు తమప్రాణంబుల నైనను విడుతురుగాని యిట్లునిర్బంధించుట సెంతమాత్రము విడువరు" అని తోఁచుచున్నది. ౨౦

వీరలు నిద్రమేలుకొనుటను మునుపే మనము శీఘ్రముగా రథంబు నెక్కి నిశ్చయంబుగాఁ బోవుదము. ౨౧

మన మిట్లు సేయుదమేని నాయందనురాగముగల యీయయోధ్యాపురవాసులిట్లింకమీఁద జెట్లక్రిందఁ బడి నిద్రింపకుందురు. ౨౨

పౌరా హ్యాత్మకృతా ద్దుఃఖా ద్విప్రమోచ్యా నృపాత్మజైః,
నతు ఖల్వాత్మనా యోజ్యా దుఃఖేన పురవాసినః. 13

అబ్రవీ ల్లక్ష్మణో రామం సాక్షా ద్ధర్మమివ స్థితమ్,
రోచతే మే తథా ప్రాజ్ఞ! క్షిప్ర మారుహ్యతా మితి. 14

అథ రామోఽబ్రవీ చ్ఛీఘ్రమా న్సుసూన్త్రం యుజ్యతాం రథః,
గమిష్యామి తతోఽరణ్యం గచ్ఛ శీఘ్ర మితశ్చ ప్రభోః!. 15

సూత స్తత స్సంత్వరిత స్సున్దనం తై ర్హయో త్తమైః,
యోజయిత్వాఽథ రామాయ ప్రాఞ్జలిశ్చ ప్రత్యవేదయత్. 16

అయం యుక్తో మహాబాహో! రథ స్తే రథినాం వర!,
త్వ మారోహస్వ భద్రం తే ససీత స్సహలక్ష్మణః. 17

తం స్యన్దన మధిష్ఠాయ రాఘవ స్సపరిచ్ఛదః,
శీఘ్రగా మాకులావర్తాం తమసా మతర న్నదీమ్. 18
న సంతీర్య మహాబాహు శ్శ్రీమా ఞ్ఛివ మకణ్టకమ్,
ప్రపద్యత మహామార్గ మభయం భయదర్శినామ్. 19

మోహనార్థం తు పౌరాణాం సూతం రామోఽబ్రవీ ద్వచః,

రాచకొమరులు తమవలనఁ బట్టణవాసిజనులకు దుఃఖంబు గలుగు నప్పుడు దాని నెట్లయినం బోఁగొట్టవలసినది. తామే తమపట్టణంబునందు జనులకు దుఃఖము గలుగఁజేయరాదు గదా! అని రాముఁడు లక్ష్మణునితోఁ జెప్పెను. ౨౩

అంత లక్ష్మణుఁడు సాక్షాద్ధర్మస్వరూపుఁడైన రామునిఁ జూచి ''నీవు ప్రాజ్ఞుఁడవు. నాకు సదియే సమ్మతముగా నున్నది. శీఘ్రంబుగా రథంబు నెక్కుము'' అని చెప్పెను. ౨౪

అంత శ్రీమంతుఁడగు రాముఁడు సుమంత్రుం జూచి ''సమర్థుఁడవగు సుమంత్రుఁడా! నీవు రథం బాయితంబు సేయుము. నేను రథంబు నెక్కి యడవికిఁ బోయెదను. శీఘ్రముగాఁ బొమ్ము'' అని చెప్పెను. ౨౫

అంత సారథియగు నాసుమంత్రుఁడు శీఘ్రంబున రథంబున కుత్తమం బులయిన యాశుష్టంబులం గట్టి చేతులు మొగుడ్చుకొని రథం బాయితం బయినదని రామునకుం దెలిపెను. ౨౬

.. రథికులలోఁ నుత్తముఁడవు మహాబాహుఁడవు నగు రాముఁడా! ఇది గో రథంబు సిద్ధమయినది. నీకు మంగళము గలుగుఁగాక! నీవు సీతను లక్ష్మణునిఁ గూడి రథంబు నారోహింపుము. అని సుమంత్రుఁడు రామునితోఁ జెప్పెను. ౨౭

రాముఁడు ధనుఃఖడ్గకవచాదిపరికరములతో నారథంబు నెక్కి వడిగాఁ బాఱునదియు నధికముగా సుడులుగలదియు నగు తమసానదిని దాఁటెను.

మహాబాహుఁడును శ్రీమంతుఁడు నగు రాముఁడు తమసానదిని దాఁటి రథము లవ్వలిగట్టుసమీపముం జేరఁగానే డిగ్గి మంగళకరంబును ముండ్లులేనిదియును భీరువులకును భయము లేకుండునదియు నగు పెద్దదారిం బొందెను. ౨౮

రాముఁడు తనవెంట వచ్చిన పట్టణవాసిజనుల మోసపుచ్చుటకై సుమంత్రుం జూచి యిట్లని చెప్పెను.

ఉదఙ్ముఖి ప్రయాహి త్వం రథ మాస్థాయ సారథే. 30
ముహూ ర్తం త్వరితం గత్వా నివ ర్తయ రథం పునఃి,
యథా న విద్యుఃి పౌ రా మాం తథా కురు సమాహితఃి. 31

రామస్య వచనం శ్రుత్వా తథా చక్రే స సారథిఃి,
ప్రత్యాగమ్య చ రామస్య స్యన్దనం ప్రత్యవేదయత్. 32
తౌ సమ్ప్రయు క్తం తు రథం సమాస్థితౌ
తదా ససీతౌ రఘువంశవర్ధనౌ,
ప్రచోదయామాస తత స్తురంగమా
న్స సారథి ర్యేన పథా తపోవనమ్. 33
తత స్సమాస్థాయ రథం మహారథ
స్ససారథి ర్దాశరథి ర్వనం యయౌ,
ఉదఙ్ముఖం తంతు రథం చకార స
ప్రయాణమాఙ్గల్యనిమి త్తదర్శనాత్. 34

ఇతి శ్రీమదయోధ్యాకాణ్డే షట్చత్వారింశ స్సర్గఃి. 46.

సప్తచత్వారింశ స్సర్గఃి.

ప్రభాతాయాం తు శర్వర్యాం పౌరా స్తే రాఘవం వినా,
శోకోపహతనిశ్చేష్టా బభూవు ర్హతచేతసఃి. 1

శోకజాత్రపరిద్యూనా వీక్షమాణా స్తత స్తతఃి,
ఆలోక మపి రామస్య న పశ్యన్తి స్మ దుఃిఖితాఃి. 2

సుమంత్రుఁడా! నీవుమాత్రము రథంబు నెక్కి కొంచెముసేపు ఉత్తర పుదిక్కునఁ బట్టి పొమ్ము. అట్లుసేయుదువేని ఈపౌరు లందఱు ''నే నయోధ్యకే పోతిని' అని తలంచుకొందురు. నీ వట్లు శీఘ్రముగాఁ గొంచెముదూరము పోయి మరల రథంబును మరల్చుకొని వేఱుమార్గంబున రమ్ము. ఈప్రకారము చేసినపక్షమునఁ బౌరజనులకు మనము వనంబునకుఁ బోవుట దెలియకుండును. ఎచ్చరికగలవాఁడవై నేను జెప్పినట్లు సేయుము. అని రాముఁడు సుమంత్రునకుఁ జెప్పెను. 30,31

సుమంత్రుఁడు రామునిమాటను విని యాప్రకారముచేసి మరల వచ్చి రామునకు రథంబు సమర్పించెను. 32

అంత రఘువంశమును వృద్ధిఁ బొందించునట్టి యారామలక్ష్మణులును సీతయును మువ్వురును రథంబు నెక్కిరి. పిమ్మట సుమంత్రుఁడు తపోవనంబు సకిం బోవుమార్గంబుఁ బట్టి గుఱ్ఱంబులం దోలెను. 33

ఆసుమంత్రుఁడు ప్రయాణకాలంబున మంగళసూచనార్థయిమ కొంచె ముత్తరపుమొగముగా రథంబుఁ బోనిచ్చెను. అంతఁ దన్ను సారథిని గుఱ్ఱములనుం గాపాడుకొనుచుఁ బదునొకండువేలమంది విలుకాండ్రతోఁ బోరంజాలునట్టి రాముఁడు సారథింగూడి రథంబు నెక్కి యడవికింబోయెను.

ఇది నలువదొఁబదవసర్గము.

నలువదేడవ సర్గము.

తెల్లవాఱఁగానే ఆపౌరు లందఱు రామునిం గానక మహాదుఃఖంబు కొంది చేష్టను దక్కి మూర్ఛనొందిరి. 1

అంత నాపౌరులు మహాదుఃఖంబునఁ గన్నీటం దోఁగుచు నలుగడ లం జూచుచు రామునిరథపరాగంబు సైనను జూడఁజాలరైరి. 2

తే విషాదార్తవదనా రహితా స్తేన ధీమతా,
కృపణాః కరుణా వాచో వదన్తి స్మ మనస్వినః. 3

ధిగస్తు ఖలు నిద్రాం తాం యయాఽపహృతచేతసః,
నాద్య పశ్యామహే రామం పృథూరస్కం మహాభుజమ్. ౪

కథం నామ మహాబాహు స్సతథాఽవితథక్రియః,
భక్తం జనం పరిత్యజ్య ప్రవాసం రాఘవో గతః. ౫

యో న స్సదా పాలయతి పితా పుత్రా నివౌరసాన్,
కథం రఘూణాం స శ్రేష్ఠ స్త్యక్త్వా నో విపినం గతః. ౬

ఇహైవ నిధనం యామో మహాప్రస్థాన మేవ వా,
రామేణ రహితానాం హి కిమర్థం జీవితం హి నః. ౭

సన్తి శుష్కాణి కాష్ఠాని ప్రభూతాని మహాన్తి చ,
తైః ప్రజ్వాల్య చితాం సర్వే ప్రవిశామోఽథ పావకమ్. ౮

కిం వక్ష్యామో మహాబాహు రనసూయాః ప్రియంవదాః,
సీత స్సరాఘవోఽస్మాభి రితి వక్తుం కథం త్వియమ్. ౯

సా నూనం నగరీ దీనా దృష్ట్వాఽస్మా న్రాఘవం వినా,
భవిష్యతి నిరానన్దా సస్త్రీబాలవయోధికా. ౧౦

నిర్యాతా స్తేన వీరేణ సహ నిత్యం జితాత్మనా,

బుద్ధిమంతుఁడగు నారాముఁడు విడిచిపోవుటంజేసి రామునందధికమయిన యనురాగముగల యీపౌరులు దుఃఖంబున ముఖంబులు వెలవెలఁబోవ దీనులయి దీనస్వరంబున నిట్లని రోదనంబు చేసిరి. 3

మేము నిద్రపోవుటవలనఁ గదా యిప్పుడు విశాలంబగు తొమ్మిదుగల వాఁడును మహాబాహుండు నగు రాముం జూడఁజాలకున్నాము ఆట్టి దుష్టనిద్ర దహింపఁబడుఁగాక. ర

మహాబాహుఁడగురాముఁ డెప్పుడును భక్తులవంచించువాఁడు కాఁడు. ఆట్టిమహాదయాశాలి యిప్పుడు భక్తులమయిన మమ్ము బరిత్యజించి యడవి కెట్లు పోయినాఁడు? ఒ

తండ్రి తనయీరసపుత్రులం గాపాడుకొనునట్లు మమ్ముల నెల్లప్పుడుం గాపాడునట్టి రఘూత్తముఁడగు రాముఁడిప్పుడు మమ్ము విడిచి యరణ్యంబునకుఁ బోయినాఁడేమి? ఒ

మేము ప్రాయోపవేశము చేసిగాని మరణదీక్షాపూర్వకముగా నుత్తరదిశం బట్టి పోయిగాని ప్రాణంబులు విడిచెదము. రాముని విడిచి యింక మాకు బ్రతుకేటికి? ఒ

పెద్దయెండినకొయ్య లధికముగా నున్నవి వానితోఁ జితిపేర్చుకొని వెలిఁగించి మే మందఱము సగ్నిహోత్రముఁ బ్రవేశించెదము. ర

ఇంక సయోధ్యలో రాముని వృత్తాంతము నడుగుజనులకు మే మేమి చెప్పఁగలము? మహాబాహుఁడు నసూయలేనివాఁడును ప్రియవాదియు నగు రాము నడవిలో నదలిపెట్టి వచ్చినాముఅని చెప్పవలయుఁ. ఈ ప్రకార మెట్లు చెప్పవచ్చును? ర

రాముఁడు లేక మేముమాత్రము వచ్చుటం జూచి యయోధ్యలోని జనులు స్త్రీలును బాలురును ముదుసలులును అందఱు పరమదుఃఖంబునొంది నిరానందులు కాఁగలరు. ఇది నిశ్చయము! ౧౦

మే మెల్లప్పుడును మనోనిగ్రహంబు గలిగియుండునట్టి వీరుఁడగు రామునితోఁ గూడ నయోధ్యనుండి వెడలినాము. ఇప్పు డట్టిరాముని విడిచి

విహీనా స్తేన చ పునఃకథం పశ్యేయు తాం పురీమ్. ౧౧

ఇతీవ బహుధా నానో బావాము ద్యమ్య తే జనాః,
విలప న్తి స్మ దుఃఖార్తా వివత్సా ఇవ ధేనవః. ౧౨

తతో మార్గానుసారేణ గత్వా కిఞ్చి త్క్షణం పునః,
మార్గనాశో ద్విషాదేన మహతా సమభిప్లుతాః. ౧౩
రథస్య మార్గనాశేన న్యవర్తన్త మనస్వినః,
కిమిదం కిమ్కరిష్యామో దైవే నోపహతా ఇతి. ౧౪

తతో యథాగతే నైవ మార్గేణ శ్లాన్తచేతసః,
అయోధ్యా మగమ న్సర్వే పురీం వ్యథితసజ్జనామ్. ౧౫

ఆలోక్య నగరీం తాం చ హతయవ్యాకులమానసాః,
అవతీర్య న్త తేఽశ్రూణి నయనై శ్శోకపీడితైః. ౧౬
ఏషా రామేణ నగరీ రహితా నాతిశోభతే,
ఆపగా గరుడే నేవ హ్రదా దుద్ధృతపన్నగా. ౧౭

చన్ద్రహీన మి వాకాశం తోయహీన మి వార్ణవమ్,
అపశ్య న్నిహతానన్దం నగరం తే విచేతసః. ౧౮

తే తాని వేశ్మాని మహాధనాని
దుఃఖేన దుఃఖోపహతా విశన్తః,

మే మెట్లు మరల నయోధ్యం జూతుము? అని యాపౌరులు రోదనంబు చేసిరి. ౧౧

ఆపౌరజనులు దూడలం బాసినగోవులభంగి మహాదుఃఖంబు నొంది చేతులం బైకెత్తి యీప్రకారముగా నానావిధంబులగు వాక్యంబుల రోదనం బు చేసిరి. ౧౨

అంత నాపౌరులు రథంబు పోయినమార్గం బట్టి కొంచెముదూరంబు పోయి యంత మార్గం బగపడకుండుటవల్ల మహాదుఃఖంబు నొందిరి. ౧౩

మంచిమనసుగల యాపౌరులు రథంబుజాడ కనును గానరామిం జేసి 'ఇ దియేమి? ఇంక నేమి సేయఁగలము? దైవమే యిట్లు విరోధించియున్నదే!' అని మరలి వచ్చిరి ౧౪

అంత నాపౌరులందఱు మనంబు దుఃఖంబు గనుఱఁ దాము వచ్చి నదారినే పట్టి దుఃఖితులయిన సత్పురుషులతోఁ గూడిన యయోధ్యాపట్ట ణంబునకుం బోయిరి. ౧౫

ఆపౌరులు అయోధ్యాపట్టణంబుం జూచి తమయిండ్లకుం బోవుటకు ను మనసు లేక పరమదుఃఖంబునఁ గన్నీళ్లు విడిచిరి. ౧౬

రాముఁడు లేకుండుటంజేసి యీయయోధ్యాపట్టణంబు గతత్త్వంబుఁ డు మడుగుననుండి మహాసర్పంబు నెట్టిప్పిమ్మట భయంకరత దక్కియున్న నదివలె శత్రువులకు సుఖసాధ్యముగా నున్నది. అని చెప్పుచుఁ బౌరులు కన్నీ ళ్లు విడిచిరి. ౧౭

అప్పుడు రాముఁడు లేకుండుటంజేసి యానందములేకున్న యాపట్టణ ము పరమదుఃఖితులగు నాపౌరులకుఁ జంద్రుఁడు లేనిరాత్రియందలి యా కాశంబుపగది నీళ్లులేని సముద్రంబుచాడ్పునను జూపట్టుచుండెను. ౧౮

ఎంతమాత్రము సంతోషంబు లేని యాపౌరులు, ఎట్లేని మహాదుఃఖంబున నధికథనముతోఁ గూడిన తమయిండ్లను బ్రవేశించుచుఁ బరమదుఃఖ

నైవ ప్రజజ్ఞు స్స్వజనం జనం వా
నిరీక్షమాణాః ప్రవినష్టహర్షాః. ౧౯

ఇతి శ్రీమదయోధ్యాకాణ్డే సప్తచత్వారింశ స్సర్గః. ౪౭.

అష్టచత్వారింశ స్సర్గః.

తేషా మేవం విషణ్ణానాం పీడితానా మతీవ చ,
బాష్పవిప్లుత నేత్రాణాం సశోకానాం ముమూర్షయా. ౧
అనుగమ్య నివృత్తానాం రామం నగరవాసినామ్,
ఉద్గతా నీవ సత్త్వాని బభూవు రమనస్వినామ్. ౨
స్వం స్వం నిలయ మాగమ్య పుత్రదారై స్సమావృతాః,
అశ్రూణి ముముచు స్సర్వే బాష్పేణ పిహితాననాః. ౩
న చాహ్నాయ న్న చామోద న్వణిజో న ప్రసారయన్,
న చాశోభ న్తపుణ్యాని నాపచన్ గృహమేధినః. ౪

నష్టం దృష్ట్వా నాథ్యనన్ద న్వివులం వా ధనాగమమ్,
పుత్రం ప్రథమజం లబ్ధ్వా జననీ నాభ్యనన్దత. ౫

గృహే గృహే రుదన్త్యశ్చ భర్తారం గృహ మాగతమ్,
వ్యగర్హయ న్త దుఃఖార్తా వాగ్భి స్తోత్రై రివ ద్విషాన్. ౬

కిను తేషాం గృహైః కార్యం కిం దారైః కిం ధనేన వా,
పుత్రైర్వా కిం సుఖై ర్వాపి యే నపశ్యన్తి రాఘవమ్. ౭

ఖితులు కావునఁ దమయెదుట నున్నవారలనుం గూడ స్వజనమో యితరజన మో తెలియఁజాలరైరి. ౧౯

ఇది నలువదియేడవసర్గము.

నలువదియెనిమిదవసర్గము.

అ ట్లాపౌరులు రాముని వెంబడించి మరలివచ్చి దుఃఖితులయి పరమ పీడితులయి నేత్రంబులనుండి కన్నీ ళ్ళు గాఁ మూర్ఛతోఁ గూడినవారలై ధైర్యంబు విడిచి మూర్ఛ నొందిరి. ౧,౨

అంత నాపౌరులు తమతమ గృహంబులకుం బోయి కొడుకులను భార్యలనుం గూడి ముఖంబునిండఁ గన్నీళ్లు గాఁ దుఃఖించిరి. ౩

ఆపౌరులు స్నేహితులు మొదలగువారలం జూచినను సంతోషింప కుండిరి. ఆపూర్వవస్తువు లభించినను అభినందింపరైరి. ఏ ర్తకులు అంగళ్లు పెట్టరైరి. ఎవ్వరును అగ్నిహోత్రాదిపుణ్యకార్యంబులం జేయరైరి గృహస్థులు పండుకొనకుండిరి. ౪

ఆపౌరులు చిరకాలముగా నగపడకుండిన రత్నాదులు మరల నగపడిన ను అధికముగా ధనంబు లభించినను సంతోషింపకుండిరి.

దశరథుని మొదటికొడుకైన రాముని కీగతి సంభవించిన దని మొ దటికొడుకు దగ్గఱకు వచ్చినప్పుడు తల్లి సంతోషింపకుండినది ౫

ఇంటింటను స్త్రీలు పరమదుఃఖితులయి రోదనంబుసేయుచు నంకు శంబులచే నేనుఁగులం బొడుచునట్లు ఇండ్లకు వచ్చిన పెనిమిటులను గతిన వాక్యంబుల నిందించిరి. ౬

రామునిం జూచుటకు లేకపోయినదే; ఇంక మాకు ఇండ్లచేతఁ గాని భార్యలచేతఁ గాని ధనము చేతఁ గాని కొడుకులచేతఁ గాని సుఖంబులచేతఁ గాని యేమి ప్రయోజనము? ౭

ఏక స్సత్పురుషో లోకే లక్ష్మణ స్సహసీతయా,
యో2నుగచ్ఛతి కామత్ స్థం రామం పరిచర న్వనే. ౮

ఆపగాశ్చ కృతపుణ్యా స్తాశ్చ పద్మిన్య శ్చ సరాంసి చ,
యేషు స్నాస్యతి రామ స్త్వం విగాహ్య సలిలం శుచి. ౯

శోభయిష్యన్తి కాకుత్ స్థ మటవ్యో రమ్యకాననాః,
ఆపగా శ్చ మహానూపా స్సానువన్త శ్చ పర్వతాః. ౧౦

కాననం వాపి శైలం వా యం రామో2ధిగమిష్యతి,
ప్రియాతిథి మివ ప్రాప్తం నైనం శక్ష్య న్త్యనర్చితుమ్. ౧౧

విచిత్రకుసుమాపీడా బహుమఞ్జరిధారిణః,
రాఘవం దర్శయిష్యన్తి నగా భ్రమరశాలినః. ౧౨

అకాలే చాపి ముఖ్యాని పుష్పాణి చ ఫలాని చ,
దర్శయిష్య న్త్యనుస్రోతా ద్గిరయో రామ మాగతమ్. ౧౩
ప్రస్రవిష్యన్తి తోయాని విమలాని మహీధరాః,
విదర్శయన్తో వివిధా న్భూమయ శ్చిత్రాం శ్చ నిష్కుటాన్. ౧౪

పాదపాశ్చ పర్వతాగ్రేషు రమయిష్యన్తి రాఘవమ్,

యత్ర రామో భయం నాత్ర నాస్తి తత్ర పరాభవః. ౧౫
స హి శూరో మహాబాహుశ్చ పుత్రో దశరథస్య చ,

వసంబున సీతాసహితుఁడగురామునకుఁ బరిచర్యసేయుటకై యతనివెం బడించి పోయిన లక్ష్మణుఁ డొక్కఁడె ప్రపంచమం దంతయు సత్పురు షుఁడు. ౪

వనంబుగఁ రాముఁడు ఏయే నదులయందును డామరకొలఁకులందును సాధారణంబులగు కొలఁకులందును దిగి స్నానము సేయునో ఆవన్నియుఁ గూడఁ బుణ్యంబుగలవి. ౯

మనోహరంబులగు వృక్షంబులుగల యడవులును, గొప్పజలప్రాయప్ర దేశంబులుగల నదులును, గొప్పసెత్తములుగల పర్వతంబులును రామునకు సంతోషంబు సేయుచుండును. ౧౦

రాముఁడు ఆడవికిఁ గాని పర్వతమునకుఁ గాని యొచ్చటికిఁ బోయి నను ఆవి తమయొద్దకుఁ బ్రియాతిథియంబోలె వచ్చిన యారామునిఁ బూజిం పకుండఁజాలవు. ౧౧

శిఖరంబుల నానావిధపుష్పంబులు గలవియుఁ బెక్కు పూగుత్తుల నొ ప్పుచుండునవియుఁ దుమ్మెదలతో నిండియుండునవియు నగు వృక్షంబులు రామునిమనసంబునకు సంతోషంబు సేయఁగలవు. ౧౨

పర్వతంబులు రామునందలి దయచే నకాలంబునందును మంచిపుష్పం బులను ఫలంబులను రామునకుఁ జూపి సంతోషంబు సేయఁగలవు. ౧౩

పర్వతంబులు రామునకుఁ గానలసినప్పు డంతయు నానావిధముల యిన సెలయేఱులం జూపి స్వచ్ఛములగు జలంబుల నొసంగఁగలవు. ౧౪

పర్వతశిఖరంబులందు వృక్షంబులు రామునకు సంతోషంబు గల్గు నట్లు సేయుచుండును.

రాముఁడు శూరుఁడు మహాబాహుఁడు శూరుఁడగు దశరథమహా రాజుకొడుకుగదా! ఆట్టిరాముఁ డుండుచోట మనకు భయంబుగాని యపమా నంబుగాని యెంతమాత్రమును గలుగదు. ౧౫

పురా భవతి నో దూరా దనుగచ్ఛామ రాఘవమ్. ౧౬

పాదచ్ఛాయా సుఖా భర్తు స్తాదృశస్య మహాత్మనః,
న హి నాథో జన స్యాస్య సగతి స్స పరాయణమ్. ౧౭
వయం పరిచరిష్యామ స్సీతాం యూయం తు రాఘవమ్,
ఇతి పౌరస్త్రియో భర్తృ దుఃఖార్తా స్తత్ర దబ్రువన్. ౧౮
యుష్మాకం రాఘవో ఽరణ్యే యోగక్షేమం విధాస్యతి,
సీతా నారీజన స్యాస్య యోగక్షేమం కరిష్యతి. ౧౯
తో స్వనే నా ప్రతీతేన సోత్కణ్ఠితజనేన చ,
సంప్రీయతా మనోజ్ఞేన వాసేన హృతచేతసా. ౨౦

కైకేయ్యా యది చే ద్రాజ్యం స్యా దధర్మ్య మనాథవత్,
నహి నో జీవితే నార్థ స్సుతై స్సుతో ధనై ర్వా. ౨౧

యయా పుత్రశ్చ భర్తాచ త్యక్తా వైశ్వర్యకారణాత్,
కం సా పరిహరే దన్యం కైకేయీ కులపాంసనీ. ౨౨

కైకేయ్యా న వయం రాజ్యే భృతకా నివసేమ హి,
జీవన్త్యా జాతు జీవన్త్యా సుతై ర్వా పి కథంచన. ౨౩

యా పుత్రం పార్థివేన్ద్రస్య ప్రవాసయతి నిర్ఘృణా,
క స్తాం ప్రాప్య సుఖం జీవే దధర్మ్యాం దుష్టచారిణీమ్. ౨౪

ఉపద్రుత మిదం సర్వ మనాలమ్బ మనాయకమ్,

ఇంక నాలస్యము చేయుదుమేని రాముఁడు మత్రియు దూరముగాఁ బోవును. కావున నిప్పుడె రామునొద్దకుఁ బోవుదము. ౧౬

అట్టిమహాత్ముఁడగు రాముని పాదసేవయే మనకు సుఖకరము. అతఁడె మనకుఁ బ్రభుఁడును గతియును బరమగతియును. ౧౭

మేము సీతకుఁబరిచర్యచేసెదము. మీరురామునకుఁబరిచర్యచేయుఁడు.

అడవియందు రాముఁడు మీయోగక్షేమంబులం జేయును. మాకు సీతాదేవి యోగక్షేమంబులం జేయును. ఈప్రకారముగా నాపట్టణంబునంద లిస్త్రీలు పరమదుఃఖితలయి భీతులతో నయ్యెమాటలం బెప్పిరి ౧౮,౧౯

ఆరాముఁడు లేకుండుటచే నప్రశస్తంబును దుఃఖితజనులతోఁ గూడి నదియు రమ్యంబు కానిదియును మనంబునకుఁ జాలదుఃఖంబు గలిగించుననదియు నగు నీయయోధ్యయం దింక నెవ్వఁడుండును? ౨౦

ఈరాజ్యంబు అధర్మంబున అనాథయుంబోలెఁ గైకేయిదగునేని మాకుఁ బ్రాణంబులపైనసుంగూడ నాసలేదు. ఇంకఁ గొడుకులును ధనంబులు నెందుకు? ౨౧

కైకేయి యైశ్వర్యంబుకొఱకై కొడుకైన రాముని బెనిమిటియయిన దశరథునిం బరిత్యజించినదే. అట్టికులపాంసనియగు కైకేయియింక నెవ్వనిఁ బరిత్యజింపక విడుచును? ౨౨

కైకేయిరాజ్యంబునందు అభిషిక్తబ్రతికియుండఁగా మేము బ్రతికియుండునంతవఱకును భృత్యులం బోలె నెంతమాత్రము నివసించియుండము. మాకొడుకులచే శపథము చేయుదున్నాము. ౨౩

ఎంతమాత్రమును దయలేక రాజశ్రేష్ఠుఁడగు దశరథునికొడుకయిన రాము నరణ్యంబునకుఁ బంపుచున్నదే. అట్టియధార్మికురాలును దుష్టురాలు నగు కైకేయియొద్ద నెవ్వఁడు సుఖంబుగా జీవింపఁగలఁడు? ౨౪

ఈరాజ్యం బంతయు నాధారంబు లేక నాయకుఁడు లేనిదై యుప

కై కేయ్యా హి కృతే సర్వం వినాశ ముపయాస్యతి. ౩౫

నహి ప్రవ్రజితే రామే జీవిష్యతి మహీపతిః,
మృతే దశరథే వ్యక్తం విలాప స్తవన స్తరమ్. ౩౬
తే విషం పిబతా ఒలోడ్య క్షీణపుణ్యా స్సుదుర్గతాః,
రాఘవం వా ఒనుగచ్ఛధ్వ మథ్రతిం వా ఒపి గచ్ఛత. ౩౭

మిథ్యా ప్రవ్రాజితో రామ స్సనీత స్సహలక్ష్మణః,
భరతే సన్నిసృష్టా స్మ సానినీకే పతివో యథా. ౩౮

పూర్ణచన్ద్రాననశ్శ్యామో గూఢజత్రు రరిన్దమః,
ఆజానుబాహుర్మహా పద్మాక్షో రామో లక్ష్మణపూర్వజః. ౩౯
పూర్వాభిభాషీ మధుర స్సత్యవాదీ మహాబలః,
సౌమ్య స్సర్వస్య లోకస్య చన్ద్రవ ప్రియదర్శనః. ౪౦
నూనం పురుషశాస్త్రజ్ఞో మత్తమాతఙ్గవిక్రమః,
శోభయిష్యత్యరణ్యాని విచరన్ స మహారథః. ౪౧

తా స్తథా విలపన్త్యస్తు నగరే నాగరస్త్రియః,
చుక్రుశు ర్దుఃఖసన్తప్తా మృతోవ్య రివ భయాగమే. ౪౨
ఇత్యేవం విలపన్తీనాం స్త్రీణాం వేశ్మసు రాఘవమ్,
జగా మాస్తం దినకరో రజనీ చాభ్యవర్తత. ౪౩

ద్రవంబు నొందియున్నది. ఒక్కకైకేయినిమిత్తమయి యీరాజ్యమంతయును సశించుట కున్నది. ౨౫

రాముఁడడవికిఁ బోయినపిమ్మట దశరథుఁడు జీవింపఁడు. దశరథుఁడు చచ్చినపిమ్మట నెచ్చుగా రోదనంబు గలుగునని చెప్పనక్కఱలేదు. ౨౬

మీరలు పుణ్యములేనివారలు. మిక్కిలియు దరిద్రులు. చక్కఁగా విచారించి విషమునైన ద్రావుఁడు. రామునైనను వెంబడింపుఁడు. లేక ఎచ్చటికిఁబోయినచో మీపేరుంగూడ వినఁబడకుండునో అట్టిదూరదేశమునకైన బొత్తిపొండు. ౨౭

దశరథుఁడు, రాముని సీతను లక్ష్మణుని గపటంబుగా నరణ్యంబు నకుఁ బంపి మనలను బళువులం గసాయివానియొద్ద నుంచుసట్లు, భరతుని యొద్ద నుంచినాఁడు కాఁబోలు. ౨౮

నిండుచందురుఁడువలె సుందరంబయిన ముఖంబుగలవాఁడును నీలవర్ణుఁడును మాంసంబున నణఁగియున్నమూఁపులసంధియెముకలుగలవాఁడును శత్రువుల నడంగఁద్రొక్కుఁ బాలిండువాఁడును మ్రోఁకాళ్లవఱకు దీర్ఘములయిన బాహువులుగలవాఁడును గమలంబులుంబోలె విశాలసుందరంబు లయిన నేత్రంబులుగలవాఁడును ఎవ్వరైన సంధిల్లినప్పుడుముందుగాఁ దానే మాటలాడి వారలకు సంతోషంబునేయువాఁడును మనోహరుఁడును మహాబలశాలియును శాంతుఁడును జంద్రుఁడుంబోలె సమస్తభూతంబులకును దర్శనమాత్రంబున నానందంబు గలిగించువాఁడును బురుషశ్రేష్ఠుఁడును మత్తగజంబు నకుంబోలెఁ బరాక్రమంబు గలవాఁడును దన్నును సారథిని నుట్టుంబులనుం గాపాడుకొనుచుఁ బదునొకండువేలమంది విలుకాండ్రతోఁ బోరంజాలిన వాఁడును లక్ష్మణాగ్రజుఁడునగురాముండు విహరించుటచే నరణ్యంబులన్నియుఁ బ్రకాశించుచుండఁగలవు. అని స్త్రీలు రోదనంబు చేసిరి. ౨౯-౩౧

అయోధ్యాపట్టణమునందు ఆపౌరస్త్రీలు ఆప్రకారమున విలపించుచుఁ బరమదుఃఖితులయి మరణసమయంబునందుంబోలె గట్టిగా నఱచిరి. ౩౨

ఈప్రకారముగా నాస్త్రీలు గృహంబులందు రామునిం గూర్చి విలపించుచుండఁగానే సూర్యుఁడస్తమించెను అంత రాత్రియయినది. ౩౩

నష్టజ్వలనసంపాతా ప్రశాన్తాధ్వయసత్క్రతా,
తిమిరే ణాభిలిప్తేవ సా తదా నగరీ బభౌ. 3౪

ఉపశాన్తనవణిక్పణ్యా నష్టహృష్టా నిరాశ్రయా,
అయోధ్యా నగరీ చాసీన్నష్టతారమి వామ్బరమ్. 3౫

తథా స్త్రియో రామనిమిత్తమాతురా
యథా సుతే భ్రాతరి వా వివాసితే,
విలప్య దీనా రురుదుర్విచేతస
స్సుతైర్హితాసా మధికో హి శోఽభవత్. 3౬
ప్రశాన్తగీతోత్సవనృత్తవాదనా
వ్యపాస్తహర్షా పిహితాపణోదయా,
తదా హ్యయోధ్యా నగరీ బభూవ సా
మహార్ణవ స్సంక్షిపితోదకో యథా. 3౭
ఇతి శ్రీమదయోధ్యాకాణ్డేఽష్టచత్వారింశ స్సర్గఃసర్గము.

ఏకోనపఞ్చాశ స్సర్గఃసర్గము.

రామోఽపి రాత్రిశేషేణ తేనైవ మహదన్తరమ్,
జగామ పురుషవ్యాఘ్రో పితు రాజ్ఞా మనున్మరన్. ౧
తత్రైవ గచ్ఛత స్తస్య వ్యపాయా ద్రజనీ శివా,
ఉపాస్య స శివాం సన్ధ్యాం విషయా న్తం వ్యగాహత. ౨

గ్రామా న్వికృష్టసీమాన్తా న్పుష్పితాని వనాని చ,
పశ్య న్నతియయౌ శీఘ్రం శనైరివ హయోత్తమైః. 3

అప్పుడు అహితాగ్ని లగ్నిహోత్రములం బ్రణయింపరైరి బ్రాహ్మణులు వేదాధ్యయనములం గాని పురాణపాఠంబులం గాని చేయరైరి. కావున నాయయోధ్యాపట్టణ మంతయు చీఁకట్లు క్రమ్మిన ట్లుండెను. 3౪

అప్పు డాయయోధ్యయందు వర్తకు లంగళ్లు నించరైరి. ఎవ్వరికిని సంతోషమె గలుగకుండినది. రాముఁడు లేకుండుటంజేసి దిక్కు లేకుండినది. ఇట్లుండుటవలన నాయయోధ్య గతశ్రీకములేని యాకాశమువలెఁ జూపట్టినది. 3౫

తమకొడుకునుగాని తోఁబుట్టువుగాని యరణ్యంబునకుఁ బోయినచోనెట్లు దుఃఖింతురో ఆప్రకారము ఈపౌరస్త్రీలు రామునినిమిత్తమయిదుఃఖితలయి దీనులయి రోదనంబుచేసిరి. ఆరాముఁడు వారలకుఁ గొడుకులకన్న నెక్కుడుగా నుండెను. 3౬

అప్పు డాయయోధ్యయందుఁ బాటలు నుత్సవంబులు నాటలువాద్యవాదనంబులును నిలిచిపోయినవి. ఎవ్వరికిని సంతోషంబులేకుండినది వర్తకులంగళ్లు మూసివేసిరి. ఇందువలన నాపట్టణము నీళ్లులేనిసముద్రంబుకరణిఁ గాంతిలేకుండినది. 3౭

ఇది నలువదియొకనిమిదవసర్గము.

నలువదితొమ్మిదవసర్గము.

పురుషశ్రేష్ఠుఁడగు రాముఁడు తండ్రియాజ్ఞను స్మరించుచు శూరోత్తదయమగుటకు మున్నే చాలదూరము పోయెను. ౧

రాముఁ డట్లు పోఁగుండఁగానే మంగళకరంబగు రాత్రి కడచినది. అంతరాముఁడు ప్రాతఃకాలసంధ్యనుపాసించి యుత్తరకోసలదేశముదక్షిణపుహద్దుఁ జేరెను. ౨

రాముఁడు విత్తనము చల్లుటకై చక్కఁగా దున్నఁబడియున్న నేలలుగలగ్రామంబులను బుష్పితంబులగు వనంబులనుం జూచుచుఁ బెద్దగ్రామంబు

శృణ్వన్వాచో మనుష్యాణాం గ్రామసంవాసవాసినామ్,

రాజానం ధిగ్దశరథం కామస్యవశమాస్థితమ్. ౪

హా నృశంసాఽద్య కైకేయీ పాపా పాపానుబన్ధినీ,

తీక్ష్ణా సమ్భిన్నమర్యాదా తీక్ష్ణకర్మణి వర్తతే. ౫
యా పుత్రమీదృశం రాజ్ఞి ప్రవాసయతి ధార్మికమ్,
వనవాసే మహాప్రజ్ఞం సానుక్రోశం జితేన్ద్రియమ్. ౬

కథంనామ మహాభాగా సీతా జనకనన్దినీ,
సదా సుఖే వ్యభిరతా దుఃఖా న్యనుభవిష్యతి. ౭

అహో! దశరథో రాజా నిస్స్నేహా స్స్వసుతం ప్రియమ్,
ప్రజానా మనథం రామం పరిత్యక్తు మిహేచ్ఛతి. ౮

ఏతా వాచో మనుష్యాణాం గ్రామసంవాసవాసినామ్,
శృణ్వన్నతియయౌ వీరః కోసలా న్కోసలేశ్వరః. ౯

తతో వేదశ్రుతిం నామ శివవారివహాం నదీమ్,
ఉత్తీర్యాభిముఖః ప్రాయా దగస్త్యోష్యుషితాం దిశమ్. ౧౦
గత్వా తు సుచిరం కాలం తత శ్శీతజలాం నదీమ్,
గోమతీం గోయుతానూపా మతర త్సాగరఙ్గమామ్. ౧౧

లంగును బిన్నగ్రామంబులంగును నివసించు జను లాడుకొనుమాటలు వినుచు శీఘ్రముగానైనను గుఱ్ఱములవలన చాతుర్యముచేతను అచ్చటచ్చటి విశేషములం జూచుటచేతను మెల్లఁగాఁ బోయినట్లై చాలదూరము పోయెను. 3

దశరథమహారాజు కేవలము మన్మథపరుఁడు అతఁడు దహింపఁబడుఁగాక, ४

అయ్యో! కైకేయి యెంతక్రూరురాలు! ఎంతపాపాత్మురాలు! పాపము సేయుటయే యూబిడ సంకల్పము.

ధార్మికుఁడును మహాపండితుఁడును దయాశాలియును జితేంద్రియుఁడునగు నిట్టిరాముని అరణ్యంబునకుఁ బంపుచున్నదే! ఈకైకేయి యెంత క్రూరురాలు! తనకులస్త్రీమర్యాద సతిక్రమించి యెంత క్రూరకార్యము చేసినది. ५,६

మహాభాగురాలును ఎల్లప్పు డును సుఖంబులనె యనుభవించుచుండినది యును జగత్కమహారాజుచే సుఖంబుగానె పెంపఁబడినదియు నగు సీతాదేవి యింక నెట్లు ఏనంబున గుఱుఖుబు లనుభవింపఁగలదు! ६

అయ్యో! దశరథమహారా జెంత దయలేనివాఁడు! కొడుకనియైనను స్నేహంబుంచక తనకుఁ గొడుకును బ్రజలకందఱకును బ్రియుఁడును శాపరహితుఁడు నగు రాముని విడువఁగోరినాఁడే అని గ్రామంబులనుండుజనులు చెప్పుకొనిరి. ७

పరాక్రమశాలియుఁ గోసలదేశాధిపతియు నగురాముఁడు పెద్దగ్రామంబులను చిన్నగ్రామంబులనుండు జనులు చెప్పుకొనుచున్నయీమాటలను వినుచుఁ గోసలదేశంబు దాటిపోయెను. ८

అంత నారాముఁడు మంచినీళ్ల నొప్పుచుండు వేదశ్రుతియను నదిని దాటి యగస్త్యుండున్న దక్షిణపుదిక్కున కభిముఖుఁడై పోయెను. १०

ఆరాముఁ డంత బహుదూరము పోయి మంచినీళ్లు గలదియు జలప్రాయసమీపప్రదేశంబుల నెమ్మెచ్చగా గోవులు గలదియు గంగాద్వారంబున సముద్రగామినియు నగు గోమతీనదిని దాఁటెను. ११

గోమతీం చా ప్యతిక్రమ్య రాఘవ శ్శీఘ్రగై ర్హయైః,
మయూరహంసాభిరుతాం తతార స్యన్దికాం నదీమ్. ౧౨

స మహీం మనునా రాజ్ఞా దత్తా మిక్ష్వాకవే పురా,
స్ఫీతాం రాష్ట్రావృతాం రామో వై దేహీ మన్వదర్శయత్. ౧౩

సూతమిత్యేవ చాభాష్య సారథిం త మభీక్ష్ణశః,
హంసమత్తస్వర శ్శ్లక్ష్ణ మా సువాచ పురుషర్షభః. ౧౪

కదాఽహం పున రాగమ్య సరయ్వాం పుష్పితే వనే,
మృగయాం పర్యటిష్యామి మాత్రా పిత్రా చ సఙ్గతః. ౧౫
రాజర్షీణాం హి లోకేఽస్మిన్ రత్యర్థం మృగయా వనే,

కాలే వృతాం తాం మనుజై ర్ధన్వినా మభికాఙ్క్షితామ్. ౧౬
నాత్యర్థ మభికాఙ్క్షామి మృగయాం సరయూవనే,

రతి ర్హ్యేషాఽతులా లోకే రాజర్షిగణసమ్మతా. ౧౭

స తమధ్వాన మైక్ష్వాక స్సూతం మధురయా గిరా,
తం తమర్థ మభిప్రేత్య యయౌ వాక్య ముదీరయన్. ౧౮

ఇతి శ్రీమదయోధ్యాకాణ్డ ఏకోనషష్ఠిస్సర్గః. ౫౯.

రాముఁడు గుఱ్ఱములు వడిగాఁ బోవుటంజేసి శీఘ్రముగా గోమతీనదిం గూడ నతిక్రమించి మధురంబుగాఁ గూయు మయూరంబుల హంసపక్షుల నొప్పుచుండు స్యందికానదిని దాఁటెను. ౧౨

ఆరాముఁడు మున్ను వైవస్వతమనుపుచే నిక్ష్వాకువు కియ్యఁబడినది యు నధికమయినదియు సవాంతరరాష్ట్రములతోఁ గూడినదియు నగు కోసల దేశమును సీతాదేవికిఁ జూపెను. ౧౩

మదించిన హంసపక్షిస్వరంబునంటిస్వరంబుగలవాఁడును శ్రీమంతుఁడును బురుషశ్రేష్ఠుఁడునగు రాముఁడు శీఘ్రంబుగా నాసుమంత్రుని "సారథీ!" అని పిలిచి యిట్లని చెప్పెను ౧౪

నే నింక నెప్పుడు మరల వచ్చి తెలిదండ్రులం గూడి పుష్పితంబగు సరయూవనంబునందు వేఁటాడుచు విహరింపఁగలను? ౧౫

అడవియందు వేఁటాడుట పరలోకమునందుఁ సుఖప్రదంబు గాకపోయినను రాజర్షులగువారల కీలోకంబున మిక్కిలియు సంతోషంబు గల్గించుచున్నది.

శ్రాద్ధాదికాలంబున మనుష్యులచే నపేక్షింపఁబడినదియు విలుకాండ్రకు లక్ష్యవేధనాభ్యాసార్థమయి ముఖ్యముగాఁ గావలసినదియు నగు నావేఁటను నేను స్వల్పముగానే గోరుదును. నిరంతరము గోరిన దోషముగాని కొంచెమయినచో దోషము లేదు ౧౬

ఈవేట రాజర్షులకు సమ్మతమయినది లోకంబునం దిట్టి క్రీడ మఱేదియు లేదు. అని రాముఁడు సుమంత్రునితోఁ జెప్పెను. ౧౭

అట్లారాముఁడాయావిషయంబుల నుద్దేశించి మధురవచనంబున సారథియగు సుమంత్రునితోఁ జెప్పుచు నామార్గంబు నతిక్రమించెను. ౧౮

ఇది నలుఁబదితొమ్మిదవసర్గము.

పఞ్చాశ స్సర్గః

విశాలా నోకసలాం రమ్యాం న్యాశాం లక్ష్మణపూర్వజః,
అయోధ్యాభిముఖో ధీమాన్ సాఞ్జలిర్వాక్యమబ్రవీత్. ౧

ఆపృచ్ఛే త్వాం పురీశ్రేష్ఠే కాకుత్స్థ పరిపాలితే!,
దైవతాని చ యాని త్వాం పాలయన్తా వసన్తి చ. ౨

నివృత్తవనవాసస్త్వాం మనసాగో జగతీపతేః,
పున ర్ద్రక్ష్యామి మాత్రా చ పిత్రాచ సహ సఙ్గతః. 3

తతో రుధిరతామ్రాక్షో భుజ ముద్యమ్య దక్షిణమ్,
అశ్రుపూర్ణముఖో దీనోఽబ్రవీ జ్జానపదం జనమ్. ౪

అనుక్రోశో దయాచైవ యథార్హం మయి వగ కృతః,
చిరం దుఃఖస్య పాపీయో గమ్యతా మర్థసిద్ధయే. ౫

తేఽభివాద్య మహాత్మానం కృత్వా చాపి ప్రదక్షిణమ్,
విలపన్తో నరా ఘోరం వ్యతిష్ఠన్త క్వచి త్క్వచిత్. ౬

తథా విలపతాం తేషా మతృప్తానాం చ రాఘవః,
అచక్షుర్విషయం ప్రాయా ద్యథాఽర్కః క్షణదాముఖే. ౭

ఏఁబదవ సర్గము.

బుద్ధిమంతుఁడును లక్ష్మణున కన్నయు నగు రాముఁడు విశాలంబును రమ్యంబు నగు కోసలదేశము నతిక్రమించి యయోధ్యకట్టు తిరిగి చేమోడ్పు గీలించి యిట్లని చెప్పెను ౧

కకుత్థ్సవంశముగం బుట్టిన రాజులచేఁ బాలింపఁబడుచుండు నయోధ్యాపట్టణమా! నే నరణ్యంబుకుఁ బోయెదను నిన్ను వీడ్కొనుచున్నాను మతీయు నీయుం దెవ్వరున్నారో ని న్నెవ్వరు పాలించుచున్నారో ఆదేవతలకుం గూడ వీడ్కొనుచున్నాను. ౨

నేను నసంబునఁ బదునాలుగుసంవత్సరంబులు గడపి నాతండ్రి దశరథమహారాజు బుఱంబు దీర్చుకొని నాతలిదండ్రులం గూడి మరల నిన్నుఁ జూచెదను అని రాముఁడయోధ్యాపట్టణముం బ్రార్థించెను. ౩

అంత నెత్తుగునలె నెఱ్ఱని కంన్లుగల రాముఁడు కుడిభుజంబు నెత్తి ముఖంబు నిండఁ గన్నీళ్లు గాఁ దీరుఁజే గ్రామంబులనుండి తన్నుఁ జూడవచ్చిన జనులం జూచి యిట్లని చెప్పెను. ౪

మీరలు నాయంగు యథాయోగ్యముగానే యాదరంబును దయయుఁ జూపినారు. బహుకాలము దుఃఖముతోఁ నుండుట నుంచిదికాగు. నాయొద్ద నుండురేని మీకు దుఃఖము గల్గుచునే యుండును. కావున మీరలిండ్లకుఁ బోయి మీకార్యంబులం జూచుకొనుఁడు. అని రాముఁడు జానపదజనులకుం జెప్పెను. ౫

ఆజానపదజనులు మహాత్ముఁడగు రామునకుఁ బ్రదక్షిణనమస్కారంబులు చేసి భయంకరముగా రోదనంబు సేయుచు రాముం జూడకుండఁ జాలక యచ్చటచ్చట నిలిచి నిలిచి రాముం జూచుచుఁ బోయిరి. ౬

ఆజనులు వట్లు రాముం జూచుటయందుఁ దనివి దీరక రోదనంబు సేయుచుండఁగానే సాయంకాలానంతరము సూర్యుఁ డగపడకుండురీతిని రాముఁడు వారలకండ్లకగపడకుండునట్లు బహుదూరము పోయెను. ౭

తతో ధాన్యధనోపేతా నానాశీలజనా ఋద్ధవాన్,
అకుతశ్చి ద్భయా న్నిత్యం శైలాత్యయూపసమావృతాన్. ౬
ఉద్యానామ్రవణోపేతా నమ్పన్నసలిలాశయాన్,
తుష్టపుష్టజనాకీర్ణాన్ గోకులాకులసేవితాన్. ౯
లఘునీయాన్న రేన్ద్రాణాం బ్రహ్మఘోషాభినాదితాన్,
రథేన పురుషవ్యాఘ్రో కోసలా నత్యవర్తత. ౧౦

మధ్యేన ముదితం స్ఫీతం గమ్యాదాగనసమాకులమ్,
రాజ్యం భోగ్యం నరేన్ద్రాణాం యయౌ ధృతిమతాంవర: ౧౧

తత స్త్రిపథగాం దివ్యాం శివతోయా మశైవలామ్,
దదర్శ రాఘవో గఙ్గాం పుణ్యా మృషినిషేవితామ్. ౧౨

ఆశ్రమై రవిదూరస్థై శ్శోభమద్భి స్సుమలఙ్కృతామ్,
కాలేఽపరోభి ర్హ్లాదిష్టాభి స్సేవితామమ్భ హ్రదాం శివామ్.
దేవదానవగన్ధర్వై రన్నరై రుపశోభితామ్,
నానాగన్ధర్వపత్నీభి స్సేవితాం సతతం శివామ్. ౧౪
దేవాఽఽక్రీడశతాకీర్ణాం దేవోద్యానశతాయుతాం,
దేవార్థ మాకాశగమాం విఖ్యాతాం దేవపద్మినీమ్. ౧౫
జలాఘాతాట్టహాసోగ్రాం ఫేననిర్మలహాసినీమ్,

అంత నట్లు పురుషశ్రేష్ఠుడగు రాముఁడు రథమువలనఁ దనధాన్యం బులతోఁగూడినదియు బహుదాతలగుజనులుగలదియుమంగళకరమును భయం బులేనిదియు సుందరంబైనదియు యూపశాలలతోను యూపస్తంభములతో నుం గూడినదియు నుద్యానవనంబులతోను మామిడితోఁపులతోనుఁ గూడినది యు నిశ్శ్రేణితో నుండిన కొలంకులు గలదియు సంతుష్టులు ధనధాన్యంబులం బు ష్టులునగు జనులు గలదియు ఆవులగుంపులతో నిండినదియును రాజులకుం జూ డఁదగినదియు నెల్లప్పుడును వేదపాఠధ్వనితో నొప్పుచున్నదియు నగుకోస లదేశము నతిక్రమించి పోయెను. ౮౯౦

రాముఁడు సంతుష్టులును సుందరంబులగు నుద్యానంబుల నొప్పుచు న్నదియు రాజుల కనుచితమఁదగినదియు నగుకోసలరాజ్యంబు నడిమిమార్గం బుఁబట్టి యందలి సౌందర్యవిశేషంబులం జూచుచుఁ బోయినను బరమధైర్య శాలులలో నుత్తముఁడు కావున దానియందు మనంబుంచక కోసలదేశంబు నతిక్రమించి పోయెను. ౧౧

ఆకోసలదేశంబునకు దక్షిణపుదిక్కునందు రాముఁడు స్వర్గభూపా తాశంబుల మాఁడిఁటం జరించునదియు మనోహరమయినదియు మంచియు దకము గలదియుఁ బాఁచిలేకుండుటంజేసి స్వచ్ఛముగా నుండునదియుఁ బు ణ్యంబును బుషులచే సేవింపఁబడినదియు నగు గంగానదిం జూచెను. ౧౨

అంత సమీపంబుగందు శ్రీమంతంబులగు నాశ్రమంబులచే నలంకృ తంబు నచ్చటచ్చటి మఱుఁగుల సంతోషంబున జలక్రీడలాడు నచ్చరలతో నొప్పుచున్నదియు, మంగళకరంబును దేవదానవగంధర్వులచేతను గిన్నరుల చేతను నానావిధ గంధర్వపత్నులచేతను క్రీడార్థమయి సేవింపఁ బడినదయ్యు నెప్పటికిని చెడనియుదకంబుగలదియు నసేకంబులగు దేవ క్రీడాపర్వతములును దేవోద్యానంబులును దీరభూములం గలదియు దేవ తలకొఱకై యాకాశంబునం జరించునదియు జగత్ప్రసిద్ధియు దేవతలకుఁ బూజార్థమయిన కమలంబుల నొసంగునదియు నొక్కచోఁ బెద్దటా

క్వచి చ్ఛైణీకృతజలాం క్వచిదావర్తశోభితామ్. ౧౬
క్వచిత్ స్తిమితగమ్భీరాం క్వచి ద్వేగజలాకులామ్,
క్వచి ద్గమ్భీరనిర్ఘోషాం క్వచి ద్వైహగవనిస్వనామ్. ౧౭
దేవసఙ్ఘాప్లుతజలాం నిర్మలోత్పలశోభితామ్,
క్వచి ద్భోగవతీనాం క్వచి న్నిర్మలవాలుకామ్. ౧౮
హంససారససంఘుష్టాం చక్రవాకోపకూజితామ్,
సదామదైశ్చ విహగైరభిసన్నాదితాన్తరామ్. ౧౯
క్వచి త్తీరగతైశ్చర్మమృగైర్నాగాభిరామితశోభితామ్,
క్వచిత్ఫుల్లోత్పలచ్ఛన్నాం క్వచి త్పద్మవనాకులామ్. ౨౦
క్వచి త్తుఙ్గముదపాణ్డైశ్చ కూలైర్నగసమాకులైశ్చ,
నానాపుష్పరజోధ్వస్తాం సమదా మివ చ క్వచిత్. ౨౧
వ్యపేతమలసఙ్ఘాతాం మణినిర్మలదర్శనామ్,
దిశాగజైశ్చ వనగజైర్మత్తైశ్చ వరవారణైః. ౨౨
దేవోపవాహ్యైశ్చ ముహుస్సన్నాదితవనాన్తరామ్,
ప్రమదా మివ యత్నేన భూషితాం భూషణోత్తమైః. ౨౩
ఫలైర్మధుప్రసేకైశ్చ కిసలయైశ్చ పల్లవైర్వృతాం గుల్మైర్నివేశైశ్చ స్థితా,
శింశుమారైశ్చ నక్రైశ్చ భుజఙ్గైశ్చ నిషేవితామ్. ౨౪
విష్ణుపాదచ్యుతాం దివ్యా మపాపాం పాపనాశినీమ్,
తాం శఙ్కరజటాజూటా ద్భ్రష్టాం సాగరతేజసా. ౨౫
సముద్రనిహ్రీంగఙ్గాం సారసక్రౌఞ్చనాదితామ్,
ఆససాద మహాభాగశ్శృఙ్గిబేరపురం ప్రతి. ౨౬

శ్లపై బ్రవాహంబుపడుటం గల్గుశబ్దంబులె పెద్దనవ్వుగా నురుగులే చిఱున వ్వులుగా మిట్టనుండి పల్లంబునకుఁ బోవు ప్రసాపాంబె తలజడగా నుత్త మాంగనకై పడింజూపట్టునదియు, నొక్కచో నావర్తంబులనొప్పుచున్నదియు, నొక్కచో నిశ్చలంబుగా నుండుటంజేసి గంభీరతగల్గినట్లున్నదియు, నొక్కచో నతివేగంబునం బ్రవహించునదియు, నొకచో గంభీరధ్వనిగల్గియుండున దియు, నొక్కచోట భయంకరధ్వనిగలదియు, జలంబులం గ్రుంకులిడుదేవతల తోఁగూడినదియు, స్వచ్ఛంబులుగుకలనాలంజేజరిల్లుచున్నదియు, నొక్కచోఁ బెద్దపెద్ద యిసుకతిన్నెలు గలదియుఁ నొక్కచోట స్వచ్ఛమైన యిసుకగల దియు, నడుమ మధురంబుగాఁగూయుచుఁ దిరుగుచుండుహంసలతోను సార సంబులతోను జక్రవాకంబులతోను మత్తియు మత్తంబులగు నితరపక్షులతో నుం గూడినదియు, నొక్కచోఁ దీరంబుల పరుపగాఁ బెట్లు మొలచియుండు టంజేసి పుష్పమాలికలు వేసికొనినదివలె సగపడునదియు, నొక్కచో వికసిం చినకలువలచేఁ గప్పఁబడినదియు, నొక్కచోఁ గమలంబులతో నిండినదియు, నొక్కచోఁ బెల్లకలువలను మతియు సగమువిరిసిన మొగ్గలుగానుండు నితర పుష్పంబులును మెండుగాఁగలదియును, నొక్కచోఁబుష్పపరాగంబుల నెట్టిఁ గానుండుటవలన మదంబుతోఁగూడినట్లు చూపట్టునదియు నెంతమాత్రమును మలము లేకుండుటంజేసి వైడూర్యమణియంబోలె స్వచ్ఛమయిన జలము గల దియు, మతియు దిగ్గజంబులను మదించినయడవియేనుంగులను దేవతలెక్కు మత్తగజంబులను గేకలువేయఁగా నాహ్వానించే నిండిసతీరభూములందలి వనం బులుగలదియు, ఫలంబులను బుష్పంబులను జిగురులను గుల్మంబులను బత్తుల ను గప్పఁబడియుండుటవలనఁ బ్రయత్నంబుస నుత్తమభూషణంబుల నలంక రించుకొనినవనితయుంబోలె జూడఁదగియున్నదియును, నీరుకోఁతులను దొప్ప ల్లను బాములునుం గలదియును, విష్ణుపాదంబుననుండి జాతినదియును, దివ్య యును, బాపహితంబును బాపంబులంబోఁగొట్టునదియును, భగీరథునితపం బువలన నీశ్వరుజటాజూటంబునుండి యవతరించినదియు, సముద్రుని భార్య యు నగు నాగంగానదిని మహాబాహుఁడగు రాముఁడు శృంగిబేరపురసమీ పంబునం జేరెను. 03-52

తా మూర్ధ్నికలిలావర్తా మన్వవేక్ష్య మహారథః,
సుమన్త్ర మబ్రవీ త్తూత మి హై వాద్య వసామహే. 32

అవిదూరా దయం నద్యా బహువుమ్మప్ర వాళవాన్,
సుమహా నిఙ్గుదీవృక్షో నసామోఽత్రై వ సారథే'. 33
ద్రక్ష్యామ స్తరితాం శ్రేష్ఠాం సమ్తారయసలిలాం శివామ్,
దేవదానగన్ధర్వమృగమానుమ పక్షిణామ్. 34

లక్ష్మణ శ్చ సుమన్త్ర శ్చ బాఢ మి త్యేవ రాఘవమ్,
ఊక్త్వాత మిఙ్గుదీవృక్షం తదోపయయుతు ర్హయైః. 30
రామోఽభిగమ్యయు తం రమ్యం వృక్ష మిక్ష్వాకునన్దనః,
రథా దవాతర త్తస్మా త్తభార్య స్సహలక్ష్మణః. 31

సుమన్త్రోఽప్యవతీ ర్యాస్మా న్హోచయిత్వా హయోత్తమాన్,
వృక్షమూలగతం రామ ముపతస్థే కృతాఞ్జలిః. 3౨

తత్ర రాజా గుహో నామ రామస్యాఽత్మసమ స్సఖా,
నిషాదజాతో బలవాన్ స్థపతి శ్చేతి విశ్రుతః. 33

స శ్రుత్వా పురుషవ్యాఘ్రం రామం విషయ మాగతమ్,
వృద్ధైర్వృ పరివృతోఽమాత్యైః జ్ఞాతిభి శ్చాభ్యుపాగతః. 3౪
తతో నిషాదాధిపతిం దృష్ట్వా దూరా దుపస్థితమ్,
సహ సౌమిత్రిణా రామ స్సమాగచ్ఛ ద్గుహేన సః. 3౫

తన్నును సారథిని గుఱ్ఱములనుం గాపాడుకొనుచుఁ బదునొకండువేల మంది విలుకాండ్రతోఁ బోరంజాలిన మహాశూరుఁడగు రాముఁడు అలల తోను సుడులతోను ఒప్పుచుండు నాగంగానదిం జూచి సారథియగు సుమంత్రునితో "మనమిప్పు డిచ్చటనే యుందము" అని చెప్పెను. ౨౬

ఈగంగానదికి సమీపంబునఁ బూలును జిగుట్లును మెండుగాఁగల యొక్క పెద్దగారచెట్టున్నది. కావున సుమంత్రుఁడా! ఇచ్చటనేయుందము. దేవతలకును దానవులకును గంధర్వులకును మనుష్యులకును మృగంబులకును బక్షులకును గౌరవింపఁదగిన యుదకంబుగలదియు మంగళప్రదయును నదులలోను త్తమయునగు గంగానదిం జూతము అని రాముఁడు సుమంత్రునితోఁ జెప్పెను. ౨౭

ఆంత లక్ష్మణుఁడును సుమంత్రుఁడును రాముఁడు చెప్పినమాట సంగీకరించి రథంబును ఆయింగుదీన్నిచుంబొద్దకుఁ గొనిపోయిరి. ౩౦

ఇక్ష్వాకువంశంబునఁ బుట్టినవారలకు సంతోషంబు సేయునట్టి రాముఁడు సుందరంబగు నా గారచెట్టుఁ జేరినంతనె యారథంబున నుండి భార్యయును లక్ష్మణుఁడును దానుమ దిగెను. ౩౧

సుమంత్రుఁడును రథంబునుండి దిగి యుత్తమంబులగు గుఱ్ఱంబుల విచ్చి చెట్టుకిందనున్న రాముద్దకుఁబోయి చేతులు మొగుడుచ్చుకొని సేవింపుచుండెను. ౩౨

ఆప్పు డాదేశమునందు రామునకుఁ బ్రాణస్నేహితుఁడును బలవంతుఁడును బోయజాతిం బుట్టినవాఁడును నిషాదులకుఁ బ్రభువునగు గుహుఁడను రాజుండెను. ౩౩

ఆగుహుఁడు పురుషశ్రేష్ఠుఁడగు రాముఁడు తన దేశంబునకు వచ్చుటను విని కులవృద్ధులును మంత్రులును తనజాతిలోనివాండ్రునుం బరివేష్టింప రాముద్దకు వచ్చెను. ౩౪

అంత నిషాదాధిపతియయిన గుహుఁడు దూరంబున వచ్చుటం జూచి రాముఁడును లక్ష్మణుఁడును ఆగుహు నెదుర్కొని యతనిం జేరిరి. ౩౫

తమార్త స్సమ్పరిష్వజ్య గుహో రాఘవ మబ్రవీత్,
యథాఽయోధ్యా తథేయం తే రామ! కింకరవాణితే. 3౬

ఊర్మిశం హి మహాబాహో! కఞ్చి ప్రాప్స్య త్యతిథిం ప్రియమ్,

తతో గుణవ దన్నాద్య ముపాదాయ పృథగ్విధమ్. 3౭
అర్ఘ్యం చోపానయ త్ప్రీత్యా వాక్యం చేద మువాచ హ,

స్వాగతం తే మహాబాహో! తవేయ మఖిలా మహీ. 3౮
వయం ప్రేష్యా భవా న్భర్తా సాధు రాజ్యం ప్రశాధి నః,

భక్ష్యం భోజ్యం చ పేయం చ లేహ్యం చేద ముపస్థితమ్.3౯
శయనాని చ ముఖ్యాని వాజినాం భాసనం చ తే,

గుహ మేవం బ్రువాణం తు రాఘవ ప్రత్యువాచ హ రం

అర్చితా శ్చైవ హృష్టా శ్చ భవతా సర్వథా వయమ్,
పదాభ్యా మభిగమా చ్చైవ స్నేహసందర్శనేన చ. ౪౦

భుజాభ్యాం సాధు పీనాభ్యాం పీడయ న్వాక్య మబ్రవీత్,

దిష్ట్యా త్వాం గుహ! పశ్యామి అరోగం సహ బాన్ధవైః.౪౧

గుహుఁడు దుఃఖితుఁడై రాముం గవుఁగిలించుకొని యిట్లని చెప్పెను.

రాముఁడా! అయోధ్య నీ కెట్లు సొంతమో అట్లు నాపట్టణమును నీకు సొంతమే. నీకు నే నేమిచేయవలెను? చెప్పుము. 3౬

మహాభాహుఁడవగు రాముఁడా; నీయట్టిమహానుభావుఁడును బ్రియుఁడు నగు నతిథి యెన్నటికిఁ గల్గును? నీ విచ్చటికి వచ్చుట నాపూర్వపుణ్యఫలము గాఁ వేఱే గాదు. అని గుహుఁడు రామునితోఁ జెప్పెను.

అంత నాగుహుఁడు ఉత్తమంబులగు నానావిధములయిన యన్నదులను గొనితెచ్చి శీఘ్రంబుగా నర్ఘ్యంబునుఁ జెప్పించి రామునిం జూచి యిట్లని చెప్పెను 3౭

మహాభాహుఁడవగు రాముఁడా! నీకు స్వాగతం బగుఁగాక. ఈ నాభూమియంతయుఁ నీది మే మందఱము నీకుఁ బరిచారకులము నీవు మాకుఁ బ్రభుఁడవు. ఇంక మారాజ్యంబును యథేచ్ఛగాఁ బాలింపుము 3౮

ఇదిగో! పిండివంటలునున్నమునుబాగఁ గాదిపేయు ద్రవ్యములునునాకుఁ బగ్గిరసాయనాదులును సిద్ధములయి యున్నవి వీని నారగింపుము. ఉత్తమంబులగు శయనంబు లివిగో వీని నంగీకరింపుము నీగుఱ్ఱంబులకు గడ్డిమొదలగు నవియును సిద్ధముగా నున్నవి. అని గుహుఁడు రామునితోఁ జెప్పెను. 3౯

ఇట్లు గుహుఁడు చెప్పుచుండఁగా రాముఁ డతనిం జూచి యిట్లని చెప్పెను. ౪౦

నీ విట్లు పాదంబుల నడచివచ్చి మమ్మెదుర్కొనుటవలనను మాయందు స్నేహంబు చూపుటవలనను మా కన్నివిధంబులనుం బూజచేసినవాఁడవే యగుచున్నావు. మాకుఁ జాలసంతోషంబునుం గల్గినది. అని రాముఁడు గుహునకుం జెప్పెను. ౪౧

అంతి మఱల రాముఁడు గుహుని బాహువుల గట్టిగాఁ గవుఁగిలించి యిట్లని చెప్పెను.

నాభాగ్యవశంబున బంధువులతోఁ గూడ నేమియుఁ రోగంబులేక సుఖంబుగా నున్న ని న్నిప్పుడు నాకుఁ జూడఁగల్గినది. ౪౨

అపి తే కుశలం రాష్ట్రే మిత్రేషు చ ధనేషు చ,

యత్త్విదం భవతా కించి త్ప్రీత్యా సముపకల్పితమ్. ౪౩
సర్వం తదనుజానామి న హి వర్తే ప్రతిగ్రహే,
కుశచీరాజినధరం ఫలమూలాశినం చ మామ్. ౪౪
విద్ధి ప్రణిహితం ధర్మే తాపసం వనగోచరమ్,

అశ్వానాం భావనే నాహ మర్థీ నాన్యేన కేనచిత్. ౪౫
ఏతావతాఽత్ర భవతా భవిష్యామి సుపూజితః,

ఏతే హి దయితా రాజ్ఞః పితు ర్దశరథస్య మే. ౪౬
ఏతై స్సువిహితై రశ్వై ర్భవిష్యా మ్యహ మర్చితః,

అశ్వానాం ప్రతిపానంచ భాదనం చైవ సోఽన్వశాత్. ౪౭
గుహ స్తతై్ర పురుషాం స్త్వరితం దీయతా మితి,

తత శ్చీరోత్తరాసఙ్గ స్సన్ధ్యా మన్వాస్య పశ్చిమామ్. ౪౮
జల మేవాఽదదే భోజ్యం లక్ష్మణేనాఽహృతం స్వయమ్,

తస్య భూమౌ శయానస్య పాదా ప్రక్షాళ్య లక్ష్మణః. ౪౯
సభార్యస్య తతోఽభ్యేత్య తస్థౌ వృక్ష ముపాశ్రితః,

గుహోఽపి సహ సూతేన సౌమిత్రి మనుభాషయన్. ౫౦
అన్వజాగ్ర త్తతో రామ మప్రమత్తో ధనుర్ధరః.

నీరాజ్యంబున నుపద్రవంబు లేమియు లేక క్షేమంబుగ నున్నదా? నీమిత్రులు క్షేమంబున నున్నవారా? నీధనంబు నాశంబు నొందక నానాటికి వృద్ధిఁబొందుచున్నదిగదా!

నీ విప్పుడు నాయందలిప్రేమచే నాకొఱకు సిద్ధముచేసినవాని నంతయు మరల నీకే యిచ్చెదను. నే నిప్పుడు నాఁబ్రతిగ్రహింపను. ౪౩

నేను బితృవాక్యపరిపాలనరూపంబగు ధర్మంబునం దెచ్చరికగలవాఁడను. పితృజ్ఞాప్రకారము దర్భలను నారచీరలను ధరించి ఫలంబులను మూలంబులనుం దినుచు నడవులలోనుఁదపస్సుచేసుకొనవలయును. అని యెఱుంగుము.

ఈగుఱ్ఱంబులచేఁ గడ్డి యొకటియె నాకుఁ గావలసినది మఱేదియు నక్కఱలేదు. గుసమయమునంగు ఇంతమాత్రము నీవుసేయుదువేని నాకుఁ జక్కఁగాఁ బూజించినవాఁడవగుదువు. ౪౫

ఈగుఱ్ఱములు రాజయిన నాతండ్రి దశరథునకుఁ బ్రియంబు లయినవి. ఈగుఱ్ఱములు చక్కఁగా గడ్డి దిని తృప్తిఁబొందినట్లు సేయుదువేని నన్నుఁ బూజించినవాఁడవు కాఁగలవు. అని రాముఁడు గుహునకుం జెప్పెను. ౪౬

అంత నాగుహుఁడు అచ్చటనే యుండు భృత్యులం బిలిచి "యీగుఱ్ఱంబులకు శీఘ్రముగా బాలును నీరును ద్రాగించి గడ్డి మొదలగునది వేయుఁడు" అని యాజ్ఞాపించెను. ౪౭

అంత రాముఁడు నారచీరనె యుత్తరీయముగా వేసికొని సాయంకాలసంధ్య నుపాసించి లక్ష్మణుఁడు తానె పోయి తెచ్చినగంగాజలమునే యాహారముగాఁ బుచ్చుకొనెను. ౪౮

రాముఁడు పాదప్రక్షాళనంబు చేసికొని యాచమనముచేసి భార్య తోఁగూడ నేలపైఁ బరుండినపిమ్మట లక్ష్మణుఁడు ఆగారచెట్టునొద్దకు వచ్చి కనిపెట్టియుండెను. ౪౯

అంత గుహుఁడును సుమంత్రునితోను లక్ష్మణునితోను రాముని గుణంబుల గుఱించి మాటలాడుచునే ధనుర్ధరుఁడై యేమఱుపాటులేక రామసంరక్షణార్థమయి యారాత్రి యంతయుం మేలుకొనియుండెను. ౫౦

తథా శయానస్య తతోఽస్య ధీమతో
యశస్వినో దాశరథే ర్మహాత్మనః,
అదృష్టదుఃఖస్య సుఖోచితస్య సా
తదా వ్యతీయాయ చిరేణ శర్వరీ. ౫౦

ఇతి శ్రీమదయోధ్యాకాణ్డే షష్ట్యధిక సర్గః. ౫౦.

ఏ క ష ష్ట్యధిక సర్గః.

తం జాగ్రతమదమ్భేన భ్రాతు రర్థాయ లక్ష్మణమ్,
గుహ స్సన్తాపసంతప్తో రాఘవం వాక్య మబ్రవీత్. ౧
ఇయం తాత! సుఖా శయ్యా త్వదర్థ ముపకల్పితా,
ప్రత్యాశ్వసిహి నాధ్వస్యాం రాజపుత్ర! యథాసుఖమ్. ౨

ఉచితోఽయం జనస్సర్వః క్లేశానాం త్వం సుఖోచితః,
గుహ్యర్థం జాగరిష్యామః కాకుత్స్థస్య వయం నిశామ్. ౩

నహి రామా త్ప్రియతమో మమాస్తి భువి కశ్చన,
బ్రవీ మ్యేతదహం సత్యం సత్యేనైవ చ తే శపే. ౪

అస్య ప్రసాదా దాశంసే లోకేఽస్మిన్నమహ ద్యశః,
ధర్మావాప్తిం చ విపులా మర్థావాప్తిం చ కేవలామ్. ౫
సోఽహం ప్రియసఖం రామం శయానం సహ సీతయా,
రక్షిష్యామి ధనుష్పాణి స్సర్వతో జ్ఞాతిభి స్సహ. ౬

అంత నప్పుడు బుద్ధిమంతుఁడును మహాకీర్తిశాలియు మహోత్సుఁడును ఎప్పుడును గుఃఖం శెఱుంగనివాఁడును సుఖంబునే యనుభవింపఁదగిన వాఁడు నగు నారాముఁడు నేలపైఁ బరుండియున్నవాఁడుకావున గొంచెము యినను సుఖనిద్ర పట్టకుండుటవెలసె నతని కారాత్రి బహుకాలముసకుఁ గడచిన ట్లుండినది. ౫౧

ఇది యేబదియవసర్గము.

ఏఁబదియొకటవ సర్గము.

గుహుఁడు అన్నయగు రాముని రక్షించుటకై నిష్కపటంబుగా మేలుకొనియున్న లక్ష్మణుం జూచి పరమదుఃఖితుఁడై యిట్లని చెప్పెను. ౧

నాయనా! నీవు రాచకొమరుఁడవు. ఇట్లు మేలుకొనఁదగదు. ఇదిగో నీకొఱకు సుఖకరమయిన పాన్పు నిర్మింపఁబడియున్నది. నీవు సుఖంబుగా దానిపైఁ బరుండి చక్కఁగా నలసట దీర్చుకొనుము. ౨

నేను మొదలుగ నీజనులందఱును దుఃఖంబు లనుభవింపఁ దగినవారలె. నీవుమాత్ర మట్లుకాదు. సుఖంబులుమాత్రమె యనుభవింపఁదగినవాఁడవు. రామునిరక్షణార్థమయి మేము రాత్రియంతయు మేలుకొనెదము. నీవు పరుండి నిద్రింపుము. ౩

నాకు రామునికన్నఁ బ్రియుఁ డెవ్వఁడును భూలోకంబునందు లేఁడు. ఈమాట యబద్ధముగాదు. నీకు నమ్మకము గలుగుటకై సత్యముచే శపథము సేయుచున్నాను. ౪

నాకు రాముని యనుగ్రహంబు గల్గినంతనె యీలోకంబున నధికకీర్తియు ధర్మంబును ధనంబును గలుగునని నిశ్చయించియున్నాను. ౫

అట్లుగావున నేను నాబంధుపులం గూడి ధనుర్ధరుండ నై సీతాదేవితోఁగూడ శయనించియున్న రాముని సమస్తదిక్కులందును రక్షింపుచుండెదను. ౬

న హి మేఽవిదితం కించి ద్వనేఽస్మిం శ్చరత స్సదా,
చతురఙ్గం వ్యపి బలం సుమహా త్పరిసహేమహి. ౭

లక్ష్మణ స్తం గ దోవాచ రక్ష్యమాణా స్త్వయాఽనఘ!,
నాత్ర భీతా వయం సర్వే ధర్మ మే వానుపశ్యతా. ౮

కథం దాశరథౌ భూమౌ శయానే సహ సీతయా,
శక్యా నిద్రా మయా లబ్ధుం జీవితం వా సుఖాని వా. ౯

యో న దేవాసురై స్సర్వై ర్శక్యః ప్రసహితుం యుధి,
తం పశ్య సుఖసంవిష్టం తృణేషు సహ సీతయా. ౧౦

యో మన్త్రతపసా లబ్ధో వివిధై శ్చ పరిశ్రమైః,
ఏకో దశరథ స్యేష్టః పుత్ర స్సదృశలక్షణః. ౧౧
అస్మి న్పరివ్రాజితే రాజా న చిరం సర్తయిష్యతి,

విధవా మేదినీ నూనం క్షిప్ర మేవ భవిష్యతి. ౧౨

వినద్య సుమహానాదం శ్రమే ణోపరతాః స్త్రియః,
నిర్ఘోషోపరతం చాతో మన్యే రాజనివేశనమ్. ౧౩

కౌసల్యా చైవ రాజా చ తథైవ జననీ మమ,

నే నెల్లప్పుడును ఈవనంబులలోనే దిరుగువాఁడను గావున నాకుఁ దెలియక యిచ్చట నేవిరోధియును రాఁజాలఁడు. మఱియు మాకిచ్చటిరహస్యస్థానంబు లన్నియుఁ దెలియుననుగావునఁ జతురంగసైన్యము నైనను సరకునేయము అని గుహుఁడు లక్ష్మణునితోఁ బెఁ పెను. ౭

అంత లక్ష్మణుఁడు గుహునింజూచి యిట్లని చెప్పెను. పాపరహితుఁడవగు గుహుఁడా! పరమధార్మికుఁడవగు నీవు రక్షించుచుండఁగా మా కెవ్వరికి నిచ్చట నెంతమాత్రమును భయములేదు. ౮

దశరథమహారాజపుత్రుఁడైన రాముఁడు సీతతోఁగూడ నిట్లు నేలపైఁ బరుండియుండఁగా నే నింక నెట్లు నిద్రనుగాని ప్రాణంబులనుగాని సుఖముగాని పొందఁగలను? ౯

దేవతలు నసురులైనను యుద్ధంబున నెవ్వరు నోర్వఁజాలరో అట్టి మహాపరాక్రమశాలియయిన రాముఁ డిప్పుడు సీతతోఁగూడ నేలపైఁ బచ్చి కలయుండుఁ బరుండియున్నాఁడు. చూడుము. ౧౦

ఎవ్వని దశరథుఁడు మంత్రజపంబులను దపస్సులను నానావిధశ్రమంబులను జేసి పొందినాఁడో మఱియు నెవ్వఁడు తండ్రియగు దశరథునకు సమానంబులగు గుణంబులు గల్గి ప్రియపుత్రుఁడై యుండునో అట్టి యీరాముఁ డరణ్యంబునకుఁ బోయినపిమ్మట దశరథమహారాజింక నెంతమాత్రము జీవింపఁడు. ౧౧

దశరథుఁడు జీవింపఁజాలఁడు. గావున నింక శీఘ్రముగనే యీభూమియంతయు విధవ కాగలదు. ఇది నిశ్చయము. ౧౨

రాజగృహమునందలి స్త్రీలు మహాధ్వని గల్గునట్లు రోదనంబు చేసి శ్రమంబున మూకులుండఁగలరు. అంత రాజగృహం బంతయు నిశ్శబ్దముగా నుండఁగలదు. అని తలంచెదను. ౧౩

కౌసల్యయును దశరథమహారాజును మాతల్లి సుమిత్రయును వార

నాశంసే యది జీవన్తి సర్వే తే శర్వరీ మిమామ్. ౧౪

జీవే దపి హి మే మాతా శత్రుఘ్నం స్యాన్న వేక్షయా,
ఇ త్యద్దుఃఖం ఖలు త్వం కౌసల్యా విరసూ ర్వినశిష్యతి. ౧౫

అనురక్తజనాకీర్ణా సుఖా లోకప్రియా యహా,
రాజన్యసంసంసృష్టా సా పురీ వినశిష్యతి. ౧౬

కథం పుత్రం మమాత్మానం జ్యేష్ఠం ప్రియ మపశ్యతః,
శరీరం ధారయిష్యన్తి ప్రాణా రాజ్ఞో మహాత్మనః. ౧౭

వినష్టే నృపతౌ పశ్చా త్కౌసల్యా వినశిష్యతి,
అనన్తరం చ మాతాఽపి మమ నాశ ముపైష్యతి. ౧౮
అతిక్రాన్త మతిక్రాన్త మనవాప్య మనోరథమ్,
రాజ్యే రామ మనిక్షిప్య పితా మే వినశిష్యతి. ౧౯

సిద్ధార్థాః పితరం వృత్తం తస్మి న్కాలేఽప్యుపస్థితే,
ప్రేతకార్యేషు సర్వేషు సంస్కరిష్యన్తి భూమిపమ్. ౨౦

రమ్యచత్వరసంస్థానాం సువిభక్తమహాపథామ్,
హర్మ్యప్రాసాదసమ్పన్నాం గణికావరశోభితామ్. ౨౧
రథాశ్వగజసమ్బాధాం తూర్యనాదవినాదితామ్,

లందఱును ఇఁక బ్రతుకుదురని నాపఁ దోఁచలేదు. ఒక్కఁ డేశ బ్రతుకుదు రేని ఈఁ రాత్రిమాత్రమె బ్రతికి యుందురుగాని ఆపైని బ్రతుకం జాలరు.

నాతల్లి సుమిత్ర శత్రుఘ్నుఁడు మఱియొక్క కొడుకున్నాఁడు గావున నతనిఁ జూచుచు జీవించినను జీవించెను. ఆమెయయినయి నాకు దుఃఖము లేదు. రామునంతటి మహాపరాక్రమశాలిం గన్నట్టి కౌసల్యమాత్రము నాశము నొందునే! దీనిఁ బోలి నాకు దుఃఖకరమగుచున్నది. ౧౫

దశరథుఁడు దనుఁ బాసిపోవుట జరుగుచే నిండినదియు సుఖకరంబును జనులకు సంతోషము సేయుచున్నదియు నగు నాయయోధ్యాపట్టణములోనుండు జనులందఱు రాజు చచ్చుటచే మహాదుఃఖంబునొంది నశింబు నొందఁగలరు. ౧౬

మహాత్ముఁడగు దశరథమహారాజు మహాత్ముఁడును బ్రియుఁడును జ్యేష్ఠపుత్రుఁడు నగు రాముం జూచెద నహంబునఁ బ్రాణంబు లుంచుకొని యిట్లు బ్రతికియుండును. ౧౭

దశరథమహారాజు మృతినొందఁగానే కౌసల్యాదేవి మృతినొందును. ఆబిడ మృతినొందినవెనుక నాతల్లి సుమిత్రయును నాశమునొందును. ౧౮

అతిక్రమించిన దతిక్రమించినదే. ఆపన్నియం దలంచుకొని కార్యము లేదు. నాతండ్రి రామునకుఁ బట్టాభిషేకము సేయుకె తనకోర్కి నీడేర్చుకొనకయె నాశంబునొందును. ఇదిమాత్రము తప్పదు. ౧౯

మరణకాలము వచ్చినప్పుడు సమీపమున నుండి సమస్తప్రేతకార్యములందును మృతుఁడగు తండ్రికి సంస్కారములు సేయుట కృతార్థులగువారలకు సిద్ధించుఁ గాని యితరులకు సిద్ధింపదు. మేము కృతార్థులము కాము గావున మాకు మాతండ్రిమరణకాలమునందు సమీపమునసనుండి సంస్కారము సేయంగలుగదు. ౨౦

సుందరములయిన ముంగిళ్లు గలదియు సిరిప్రక్కలను గ్రమముగా నేర్పడియుండు నిండ్లవరుసలు గలిగి వంకరలేక విశాలములయి యుండు రాజమార్గంబులు గలదియు హర్మ్యంబులతోను ప్రాసాదంబులతోనుంగూడినదియు

సర్వకల్యాణసంపూర్ణాం హృష్టపుష్టజనాకులామ్. ౨౨
ఆరామోద్యానసమ్పన్నాం సమాజోత్సవశాలినీమ్,
సుఖితా విచరిష్యన్తి రాజధానీం పితుర్మమ. ౨౩

అపి జీవేద్దశరథో వనవాసాత్పునర్వయమ్,
ప్రత్యాగమ్య మహాత్మాన మపి పశ్యేమ సువ్రతమ్. ౨౪

అపి సత్యప్రతిజ్ఞేన సార్ధం కుశలినా వయమ్,
నివృత్తే వనవాసేఽస్మి న్నయోధ్యాం ప్రవిశేమహి. ౨౫

పరిదేవయమానస్య దుఃఖార్తస్య మహాత్మనః,
తిష్ఠతో రాజపుత్రస్య శర్వరీ సాఽత్యవర్తత. ౨౬
తథాహి సత్యం బ్రువతి ప్రజాహితే
నరేన్ద్రపుత్రే గురుసాహృదా ద్గుహః,
ముమోచ బాష్పం వ్యసనాభిపీడితో
జ్వరాతురో నాగ ఇవ వ్యథాతురః. ౨౭

ఇతి శ్రీమదయోధ్యాకాణ్డ ఏకపఞ్చాశస్సర్గః. ౫౧.

ద్వి ప ఞ్చా శ స్స ర్గః.

ప్రభాతాయా న్తు శర్వర్యాం పృథువక్షా మహాయశాః,
ఉవాచ రామ స్సౌమిత్రిం లక్ష్మణం శుభలక్షణమ్. ౧

ను త్తమవేశ్యలతో నొప్పుచున్నదియు నెచ్చటఁజూచినను రథంబులను గుఱ్ఱం
బులను గజంబులను నిండియుండునదియు నెల్ల ప్పుడును వాయింపఁబడుచుండు
వాద్యంబులధ్వనులతో నొప్పుచున్నదియు సమస్తమంగళసంపూర్ణంబును సం
తుష్టులును ధనాఢ్యులం బుష్టులు నగు జనులు గలదియు సాధారణోపవనంబులను
రాజులక్రీడావనంబులనుం దేజరిల్లుచున్నదియు జనులు గుంపు లయి సేయుదేవ
తోత్సవంబుల నెంతయుం బ్రకాశించుచున్నదియు నగు నాతండ్రిరాజధాని
యయిన యయోధ్యాపట్టణమునందు సుఖంబు నొందువారు సుఖంబున వివా
హించుచుండఁగలరు. ౨౧-౨౩

ఇంక దశరథుఁడు బ్రతికియుండునా యేమి! బ్రతికియుండినను మేము
వనవాసంబు గడపి మరల మహోత్సుఁడును సుప్రతాపుఁడునగు దశరథుం జూడఁ
గలమా యేమి!. ౨౪

ఈరాముఁడు వనవాసంబు గడపినపిమ్మట సత్యప్రతిజ్ఞుఁడగు దశర
థుఁడు క్షేమంబుగ నుండఁగా నతనిం గూడి యయోధ్యం బ్రవేశింపఁగల
మా యేమి! అని లక్ష్మణుఁడు గుహునితోఁ జెప్పి దుఃఖించెను. ౨౫

మహోత్సుఁడగు నాలక్ష్మణుఁ డిట్లు దుఃఖార్తుఁడై రోదనంబు సేయుచు
మేలుకొని నిలుచుండఁగానే యారాత్రి యతిక్రమించినది. ౨౬

ఇట్లు జనులకుఁ బ్రియుఁడగు లక్ష్మణుఁడు చెప్పినసత్యంబగు మాటను
విని గుహుఁడు అధికస్నేహంబు గలవాఁడుగావున నధికదుఃఖంబును మనో
వ్యథనుం బొంది జ్వరంబు నొందినయేనుఁగుంబోలెఁ గన్నీళ్లు విడిచెను. ౨౭

ఇది యేఁబదియొకటవసర్గము.

ఏఁబదిరెండవసర్గము.

అంతఁ జెల్లవాఁడుగానే విశాలంబగు మొగ్గుగలవాఁడును మహాయ
శుఁడు నగు రాముఁడు శుభలక్షణుఁడగు సుమిత్రాపుత్రుని లక్ష్మణునిం జూచి
యిట్లని చెప్పెను. ౧

భాస్కరోదయకాలోఽయం గతా భవతీనిశా,
అసౌ సుకృష్ణో విహగః కోకిల స్తాత! కూజతి. ౧

బర్హిణానాం చ నిర్ఘోష శ్శ్రూయతే నదతాం వనే,
తరామ జాహ్నవీం సౌమ్య! శీఘ్రగాం సాగరఙ్గమామ్. ౨

విజ్ఞాయ రామస్య వచ సౌమిత్రి ర్గిరిపూర్వనన్దనః,
గుహ మామన్త్ర్య సూతం చ సోఽతిష్ఠ ద్భాగీరథీ మగ్రతః. ౩

స తు రామస్య వచనం నిశమ్య ప్రతిగృహ్య చ,
స్థపతి స్తూర్ణ మాహూయ సచివా నిద మబ్రవీత్. ౪
అస్య వాహనసంయుక్తాం కర్ణగ్రాహవతీం శుభామ్,
సుప్రతారాం దృఢాం తీర్థే శీఘ్రం నావ ముపాహర. ౫

తం నిశమ్య వచో రాజ్ఞ శ్శీఘ్రమాత్యగణో యుక్తో,
ఉపాహృత్య రుచిరాం నావం గుహాయ ప్రత్యవేదయత్. ౬
తత స్స ప్రాఞ్జలి ర్భూత్వా గుహో రాఘవ మబ్రవీత్,

ఉపస్థితేయం నౌ ర్దేవ! భూయః కిం కరవాణి తే. ౭

త మామరసుతప్రఖ్య! తీర్థం సాగరగాం నదీమ్,
నౌ రియం పురుషవ్యాఘ్ర! తాం త్వ మారోహ సువ్రత!. ౮

నాయనా! సూర్యోదయము కాబోవుచున్నది. భగవతీయగు రాత్రి గడచినది. ఇదిగో నల్లని కోయిలపక్షి మధురంబుగా గూయుచున్నది. 2

అడవియందుఁ గేకలువేయుచున్న నెమళ్లధ్వనియు వినవచ్చుచున్నది. సముద్రగామినియగు నీగంగానది మిక్కిలియు పడిగా బాఱుచున్నది. దీని నేలాగైనదాఁటుదము. అని రాముఁడు లక్ష్మణునితోఁ జెప్పెను. 3

స్నేహితులకు సంతోషముతోనేయున్నట్టి లక్ష్మణుఁడు రామునిమాటకు "ఓడ లేనిచో మనము గంగానదిని దాఁటఁజాలము" అనునది యభిప్రాయమని తెలిసికొని దీని గుహుని సుమంత్రునిం బిలిచి వారలకుం జెప్పి యంతఁ దాను అన్నయెదుట నుండెను. 4

అంత నాగుహుఁడును రామునియాజ్ఞను విని శిరసావహించి శీఘ్రంబుగా దనమంత్రులం బిలిచి వారల కిట్లని యాజ్ఞాపించెను 5

ఈరామునికి సులభముగా దాఁటింపనదియు సుందరంబును దృఢంబు "నగునోడ యొకటి తెడ్డు మొదలగువానితోను ఓడనడుపువానితోను జతపఱచి శీఘ్రంబుగా నిక్కడికిఁ దీసికొనిరండు. అని గుహుఁడు మంత్రుల కాజ్ఞాపించెను. 6

గుహునిమంత్రులు అతనియాజ్ఞను విని సుందరమయినయోడను శీఘ్రంబుగా నిక్కడికిం దెచ్చి గుహునకు నివేదించిరి. 7

అంత నాగుహుఁడు చేతులు మొగుడ్చుకొని రామునిం జూచి యిట్లని చెప్పెను.

రామఁడా! నీయాజ్ఞప్రకారము ఓడను దెప్పించినాను. ఇంకను నీకేమి కావలయును చెప్పుము. చేసెదను. 8

పురుషశ్రేష్ఠుఁడవును దేవపుత్రతుల్యుఁడవును మంచివ్రతంబులు గలవాఁడవునగు రామఁడా! నీవు సముద్రగామినియగుగంగానదిని దాఁటుటకై యిదిగో యోడవచ్చియున్నది. నీవు దీనినెక్కుము. అని గుహుఁడు రామునితోఁ జెప్పెను. 9

అథోవాచ మహాతేజా రామో గురు మిదం వచః,
కృతకామోఽస్మి భవతా శీఘ్రి మారోహ్యతా మితి. ౧౦

తతః కలాపా నన్నహ్య ఖడ్గౌ బద్ధ్వా చ ధన్వినౌ,
జగ్మతు ర్యేన తౌ గఙ్గాం సీతయా సహ రాఘవౌ. ౧౧
రామ మేవ తు ధర్మజ్ఞ ముపగమ్య వినీతవత్,
కి మహం కరవాణీతి సూతః ప్రాఞ్జలి రబ్రవీత్. ౧౨
తతోఽబ్రవీద్దాశరథిస్సుమన్త్రం స్నాతకన్ధ రేణోత్తమదక్షిణేన,

సుమన్త్ర!శీఘ్రం పున రేవయాహి రాజ్ఞస్సకాశే భవచా ప్రనుత్తః.

నివర్త స్వోత్సవా చైన మేతావ ద్ధి కృతం నుమ,
రథం విహాయ పదాభ్యం తు గమిష్యామి మహావనమ్. ౧౪

ఆత్మానం త్వభ్యనుజ్ఞాత మవేక్ష్యాఽర్థ స్స నారథిః,
సుమన్త్రః పురుషవ్యాఘ్ర మైక్ష్వాక మిద మబ్రవీత్. ౧౫

నాతిక్రాన్త మిదం లోకే పురుషే ణేహ కేనచిత్,
తవ సభ్రాతృభార్యస్య వాసః ప్రాకృతవ ద్వనే. ౧౬

నహ్యన్యే బ్రహ్మచర్యేఽస్తి స్వధితే వాఫలోదయః,
మార్దవార్జవయో ర్వాపి తాభ్యాం చే ద్వ్యసన మాగతమ్. ౧౭

అంత మహాతేజుఁడగు రాముఁడు గుహుం జూచి "నీవు నాకోర్కి నెఱవేర్చినావు. ఇంక సీతవస్త్రాభరణంబులు మొదలగువాని నోడలోఁ జేర్పుము." అని చెప్పెను. ౧౦

అంత నారామలక్ష్మణులు కవచములును దూణీరంబులును ఖడ్గంబులును ధనువులును ధరించి సీతం గూడి గంగానదికిఁ బోవుమార్గంబుఁబట్టి పోయిరి. సుమంత్రుఁడు చేతులు మొగిడ్చి భగ్నోత్సాహుండగు రాముని యొద్దకుఁబోయి విషయంబున "స్నేమి చేయుము నెదరు" అని మన్వించెను ౧౨

అంత రాముఁడు ఉత్తరంబగు దక్షిణహస్తంబున సుమంత్రుం దాఁకుచు నిట్లని చెప్పెను.

సుమంత్రుఁడా! నీవు శీఘ్రంబుగా మరల దశరథమహారాజునొద్దకుఁ బొమ్ము. ఆతనియొద్ద నేమఱ కుండుము. ౧౩

నీవు నన్ను రథంబున నింతదూరము దీసికొని వచ్చి విడిచిపెట్టినావు గదా! ఇంక నీవు దశరథునొద్దకుఁ బొమ్ము. నేను రథమును విడిచి కాళ్లతో నడిచి యరణ్యంబుసకుఁ బోయెదను. అని రాముఁడు సుమంత్రునకుం జెప్పెను. ౧౪

సారథియగు సుమంత్రుఁడు తమ్ము రాముఁడు దశరథునొద్దకుఁ బొమ్మని చెప్పుటను విని గుఃఖితుఁడై పురుషోత్తముఁడును ఇక్ష్వాకులం బుసం బుట్టినవాఁడు నగు రాముం జూచి యిట్లని చెప్పెను ౧౫

నీవు తమ్మునితోను భార్యతోనుం గూడి తుర్రుఁడుంబోలె నడవిలో వాసముసేయుట యను నీకష్టమును దీర్పివేయుటకు ఈలోకంబున నెవ్వరికి నలవిగాకున్నది. ౧౬

చక్కఁగా బ్రహ్మచర్యవ్రతంబు సల్పి వేదాధ్యయనంబుచేసి దయయు నార్జవంబును గల్గియుండునట్టి నీకే యిట్టికష్టము ప్రాపించినది కావున బ్రహ్మచర్యవ్రతంబునఁదుఁ గాని వేదాధ్యయనమునందుఁ గాని దయగల్గి యుండుటయందుఁ గాని కపటము లేకుండుటయందుఁ గాని యెంతమాత్రము ఫలములేదని తలంచెదను. ౧౭

సహ రాఘవ! వైదేహ్యా భ్రాత్రా చైవ వనే వస,
త్వం గతిం ప్రాప్స్యసే వీర! త్రీన్ లోకాంస్తు జయన్నివ. ౧౮

వయం ఖలు హతా రామ! యే త్వయా పురుషర్షభ,
వైకేయ్యా వశ మేష్యామః పాపాయా దుర్ముఖభాగినః. ౧౯

ఇతి బ్రువన్నాత్మసమం సుమన్త్ర స్సారథిం తదా,
దృష్ట్వా దూరగతం రామం దుర్ముఖాస్తో రురుదే చిరమ్. ౨౦

తత స్తు విగతే బాష్పే సూతం స్పృష్టోదకం శుచిమ్,
రామస్తు మధురం వాక్యం పునఃపున రువాచ తమ్ ౨౧

ఇక్ష్వాకూణాం త్వయా తుల్యం సుహృదం నోపలక్షయే,
యథా దశరథో రాజా మాం న శోచే త్తథా కురు. ౨౨

శోకోపహతచేతా శ్చ వృద్ధ శ్చ జగతీపతిః,
కామభారానవన్నశ్చ తస్మా దేత ద్బ్రవీమి తే. ౨౩
యద్య దాజ్ఞాపయే త్కించి త్తం మహారాజా మహీపతిః,
వైకేయ్యాః ప్రియకామార్థం కార్యం తదవికాఙ్క్షయా. ౨౪

ఏతదర్థం హి రాజ్యాని ప్రశాసతి నరేశ్వరాః,
యదేషాం సర్వకృత్యేషు మనో న ప్రతిహన్యతే. ౨౫
యద్యథా స మహారాజో నాళీక మధిగచ్ఛతి,
నచ శామ్యతి దుర్ముఖేన సుమన్త్ర కురు తత్తథా. ౨౬

పరాక్రమశాలివగు రాముఁడా! నీవు సీతాదేవిని దమ్మునిం గూడి పితృవాక్యపరిపాలనార్థమయి వసంబున వాసముసేయుచు ముల్లోకంబులను జయించి సద్గతిం బొందఁగలవు. ౧౪

మేము నీచేతనుం గూడ వంచింపఁ బడి దుఃఖితులమయి యింకఁ బాపిష్ఠురాలగు కైకేయివశంబునం జిక్కియుండ వలసినవారలము కావున మాతులమయితిమి. అని సుమంత్రుఁడు రామునితోఁ జెప్పెను ౧౫

అప్పుడు సుమంత్రుఁడు ప్రాణతుల్యుఁడగు రాముఁ డింక బహుదూరప్రదేశమునకుఁ బోవునని యెఱింగి పరమదుఃఖితుఁడై రోదనంబు చేసెను. ౧౬

అంతఁ గన్నీరు వెడలుటంజేసి జాలం బాచమించి పరిశుద్ధుఁడై యున్న సుమంత్రుం జూచి రాముఁడు మాటినాటికి మధురంబుగా నిట్లని చెప్పెను. ౧౭

ఇక్ష్వాకువంశమునం బుట్టిన వారలకు నీవంటి స్నేహితుఁడెవ్వఁడును లేఁడు. నీవు దశరథమహారాజు సన్నుఁ దలంచుకొని దుఃఖింపకుండునట్లు చేయుచుండుము. ౧౮

దశరథుఁడు పరమదుఃఖితుఁడై యున్నాఁడు వృద్ధుఁడు మఱియును సతికామంబు నొందియున్నాఁడు రాఁబోవు నేను నీకేమాటం జెప్పుచున్నాను. మహాత్ముఁడగు దశరథమహారాజు కైకేయికి సంతోషంబుగలుగవలెనని యే మేమి యాజ్ఞాపించినను వాని నన్నింటిని ఎంతమాత్రము సంశయింపక నేయనలయును. ౧౯

తమమనసు ఏయే కార్యముసందుఁ బ్రవర్తించుచున్నదో అవన్నియు నిర్విఘ్నముగా సిద్ధించుటకై యే కదా! రాజులు రాజ్యంబులం బాలించెదరు.

సుమంత్రుఁడా! ఏకార్యము నెట్లు చేసినచో దశరథమహారాజు దుఃఖము నొందకుండునో దుఃఖంబునం బరితపింపకుండునో నీ వాకార్యము నట్లు సేయుము. ౨౦

అదృష్టదుఃఖం రాజానం వృద్ధ మార్యం జితేన్ద్రియమ్,
బ్రూయా స్త్వ మభివాద్యైవ మమ హేతోరిదం వచః. 28

నైవా హ మనుశోచామి లక్ష్మణో నచ మైథిలీ,
అయోధ్యాయా శ్చ్యుతా శ్చేతి వనే వత్స్యామ హేతి చ. 29

చతుర్దశసువర్షేషు నివృత్తేషు పునఃపునః,
లక్ష్మణం మాం చ సీతాం చ ద్రక్ష్యసి క్షిప్ర మాగతాన్. 30

ఏవ ముక్త్వా తు రాజానం మాతరం చ సుమన్త్ర! మే,
అన్యా శ్చ దేవీ స్సహితాః కైకేయీం చ పునఃపునః. 30
ఆరోగ్యం బ్రూహి కౌసల్యా మథ పాదాభివన్దనమ్,
సీతాయా మమ చాఽర్యస్య వచనా ల్లక్ష్మణస్య చ. 31
బ్రూయా శ్చ హి మహారాజం భరతం క్షిప్ర మానయ,

ఆగత శ్చాపి భరతః స్థాప్యో నృపసుతే పదే. 32

భరతం చ పరిష్వజ్య యౌవరాజ్యేఽభిషిచ్య చ,
అస్మ త్సన్తాపజం దుఃఖం న త్వా మభిభవిష్యతి. 33

భరత శ్చాపి వక్తవ్యో యథా రాజని వర్తసే,
తథా మాతృషు వర్తేథా స్సర్వా స్వే వావిశేషతః. 34

యథా చ తవ కైకేయీ సుమిత్రా చ విశేషతః,
తథైవ దేవీ కౌసల్యా మమ మాతా విశేషతః. 35

నీవు దుఃఖంబు నెఱుంగనివాఁడును వృద్ధుఁడును బూజనీయుఁడును జితేంద్రియుఁడు నగు దశరథమహారాజునకు నాకు బదులుగా నమస్కరించి యీమాటం దెప్పుము. 28

"ఆయోధ్యారాజ్యమునసనుండి భ్రష్టుల మయితిమి. ఇంక నడవిలో నుండవలయుఁనే" అని నాకును లక్ష్మణునకును సీతకును ఎంతమాత్రమును దుఃఖము లేదు. 29

ఈపదునాలుగుసంవత్సరములును గడచినపిమ్మట లక్ష్మణుఁడును నేనును సీతయును వసంబునసనుండి రాఁగానే మమ్ము మాటిమాటికిఁ జూచుచుండఁ గలవు. అని దశరథునకుఁ దెప్పుము. 30

నుమంత్రుఁడా! ఈమాటను దశరథునకును నాతల్లికౌసల్యకును ఇతరులగు రాజపత్నులకును గైకేయికిని మాటిమాటికిం దెప్పి యంత సీతయు నేనును ఆర్యుఁడగు లక్ష్మణుఁడునుం దెప్పినట్లు కౌసల్యకు మాయారోగ్యంబును నమస్కారంబునుం దెప్పుము. 30,31

దశరథమహారాజునకును ఈమాటం దెప్పుము. భరతుని శిక్షింబుగాఁ దోడ్కొనిరమ్ము.

భరతుఁడు వచ్చినపిమ్మట సతని రాజసమ్మతంబగు రాజ్యపరిపాలనము నందుంచవలయును. 32

భరతునకు యౌవరాజ్యపట్టాభిషేకముచేసి యతనిం గవుఁగిలించుకొందువేని మేము వసంబునకుఁ బోవుటవలనం గలుగుదుఃఖము నిన్ను బాధింపదు. అని దశరథునకుఁ దెప్పుము. 33

భరతునకును ఇట్లని చెప్పవలయును. నీవు దశరథమహారాజునం దెట్లు ప్రవర్తింతువో అట్లే తల్లుల యందఱియందును భేదము లేక ప్రవర్తింపు చుండవలయును. 34

నీకుఁ గైకేయియు శత్రుఘ్నునకు సుమిత్రయు సాక్షాత్తాతలగుట వలన నెచ్చుగా గౌరవింపఁదగినవార లెట్లగెదురో అట్లే నాకు కౌసల్య,

తాతస్య ప్రియకామేన యథావద్రాజ్య మవేక్షితా,
లోకయో రుభయో ర్హ్యస్య నిత్యదా సుఖ మేధితుమ్. 3౬

నివర్త్యమానో రామేణ సుమన్త్ర శ్శోకకర్శితః,
తత్సర్వం వచనం శ్రుత్వా స్నేహా త్కాకుత్స్థ మబ్రవీత్. 3౭

యదహం నోపచారేణ బ్రూయాం స్నేహా దవిక్లబః,
భక్తిమా నితి తత్తావ ద్వాక్యం త్వం క్షన్తు మర్హసి. 3౮

కథం హి త్వద్విహీనోఽహం ప్రతియాస్యామి తాం పురీమ్,
తవ తావ ద్వియోగేన పుత్రశోకాకులా మివ 3౯
స రామ మపి తావ న్నే రథం నృష్ట్వా తదా జనః,
వినా రామం రథం దృష్ట్వా విదీర్యే తాపి సా పురీ. ౪౦

సైన్యం హి నగరీ గచ్ఛే ద్దృష్ట్వా శూన్య మిమం రథమ్,
సూతావశేషం స్వం సైన్యం హతవీర మివాఽహవే. ౪౧

దూరేఽపి నివసన్తం త్వాం మానసే నాగ్రతః స్థితమ్,
చిన్తయన్త్యోఽద్యనూనం త్వాం నిరాహారా కృతాగ్ని ప్రజాః.

సాక్షాత్తాతయగుటవలన నెచ్చుగా గౌరవింపఁ దగినది కావున నీవు కైకే యీసుమిత్రలయం దుంచుట్టి గౌరవమును గౌశల్యయందును ఉంచవలయును. 3౫

నీవు తండ్రిప్రియంబును గోరి యీరాజ్యంబు నవలంబించెదవు గావునఁ దండ్రికి నీవు ఇహపరలోకంబుల రెంటియందును సుఖంబును గల్గింపఁగలవు అని భరతునకుఁ జెప్పుము. అని రాముఁడు సుమంత్రునితోఁ జెప్పెను. 3౬

అంత సుమంత్రుఁడు రామునిచే నయోధ్యకుఁ బొమ్మని చెప్పఁబడిన వాఁడై పరమదుఃఖంబు నొంది యీమాట లన్నియు విని రామునిం జూచి స్నేహంబున నిట్లని చెప్పెను. 3౭

నే నిప్పుడు స్నేహంబున భయము విడిచి యేమి చెప్పుమన్నానో ఆమాట యుపచారార్థము కాదు కావున నీవు "భక్తుఁడు చెప్పినాఁ" డని చాల మన్నింపవలయును. 3౮

నేను నిన్ను విడిచి నిన్ను విడుచుటచేఁ బుత్రదుఃఖంబునం బోలెఁ బరితపించుమన్న యీ యయోధ్యాపట్టణమునకు మగల నెట్లుపోదును.? 3౯

ఆపట్టణంబులోని పశుపక్ష్యాదులును జనులు నందఱును మున్ను రామునితోఁ గూడిన నారథమును జూచినవారలు కావున నిప్పుడు రాముఁడు లేని రథముం జూడఁగానే మహాదుఃఖంబున రెండుబ్రద్దలుగాఁ బగిలిపోదురు. ౪౦

పట్టణములోని జనులందఱును యుద్ధంబున నేనానాయకుఁడు చంపఁబడుటంజేసి పాడుపడియున్న తమసైన్యమునుంబోలె నీవు లేక సారథితో మాత్రము గూడియున్న రథంబుం జూచి మహాదుఃఖంబు నొందుదురు గదా!

ఇప్పుడు అయోధ్యాజనులు నీవు దూరంబున నున్నను మనసుచే నెదుట నున్నవానిఁగా నిన్ను ధ్యానింపుచు నాహారంబునుం గూడ భుజింపకుందురు. ఇది నిశ్చయము. ౪౧

దృష్టం తద్ధి త్వయా రామ! యాదృశం త్వత్పరీవాసనే,
ప్రజానాం సంకులం వృత్తం త్వచ్ఛోకక్లాంతచేతసామ్. ౪౩

ఆర్తనాదో హి యః పౌరైర్ముక్తస్తద్విప్రవాసనే,
న రథం మాం నిశా మైథ్యవ కుర్యుశ్శతగుణం తతః. ౪౪

అహం కించాపి వక్ష్యామి దేవీం తవ సుతోమయా,
సీతోఽసౌ మాతులకులం సన్తాపం మాకృథా ఇతి. ౪౫

అసత్య మపి నైవాహం బ్రూయాం వచన మీదృశమ్,
కథ మప్రియ మే వాహం బ్రూయాం సత్య మిదం వచః. ౪౬

మమ తావ న్నియోగస్థా స్త్వద్బన్ధుజనవాహినః,
కథం రథం త్వయా హీనం ప్రనక్ష్యన్తి హయోత్తమాః. ౪౭
తం నశక్ష్యామ్యహం గన్తు మయోధ్యాం త్వదృతేఽనఘ,
వనవాసానుయానాయ మా మనుజ్ఞాతు మర్హసి. ౪౮

యది మే యాచమానస్య త్యాగమేవ కరిష్యసి,
సరథోఽగ్నిం ప్రవేక్ష్యామి త్యక్తమాత్ర ఇహ త్వయా. ౪౯

భవిష్యన్తి వనే యాని తపో విఘ్నకరాణి తే,
రథేన ప్రతిబాధిష్యే తాని సత్త్వాని రాఘవ!. ౫౦
త్వత్కృతే నమయాఽవాప్తం రథచర్యాకృతం సుఖమ్,
ఆశంసే త్వత్కృతే నాహం వనవాసకృతం సుఖమ్. ౫౧

రాముఁడా! నీవు వనంబునకుఁ బయనం బయినప్పుడు నీవు పోవుచున్నావనుఁ దుఃఖంబున జనులకుం గలిగిన క్షోభంబు సంతయు నీవే చూచియున్నావు గదా! ౪౩

నీవు వనంబునకుఁ బయనంబగుచుఁ బట్టణవాసిజనులు ఎంతమాత్రము రోదనముచేసినారో ఇప్పుడు నీవు లేక రథంబుతోఁ గూడఁ బోయిన నన్నుఁ జూడఁగానే దానికి నూతింతలుగా రోదనంబు గావింతురు. ౪౪

నేను మాత్రమ్మి యేమి చెప్పుదును? "నీకొడుకును నేను మేనమామయింట విడిచిపెట్టి వచ్చినాను. నీవు దుఃఖింపకుము" అని చెప్పఁగునాయేమి? ౪౫

"నేను నీకొడుకును మేనమామయింట విడిచివచ్చితి" నని యబద్ధమునైనను జెప్పుటకు లేదు. "నీకొడుకును వనంబులో విడిచినా" నని యప్రియమయిన సత్యమును జెప్పుటకును లేదు. ఏమి సేయవచ్చును? ౪౬

నాచేఁ దోలఁబడి నిన్నును సీతాదేవిని లక్ష్మణుని వహించుచుండు నీయుత్తమాశ్వంబులు నీవు లేని రథంబును ఎటు లాకర్షించును? ౪౭

పాపరహితుఁడవగు రాముఁడా! ఆట్లగుటంజేసి నేను నిన్ను విడిచి యయోధ్యకుం బోఁజాలను. నేను నీతో వచ్చి యడవిలో నుండెదను. యనుజ్ఞ నొసంగుము. ౪౮

నే నెంతప్రార్థించినను నన్ను వనంబునకుఁ దీసికొనిపోక విడుతువేని నీవు విడిచినంతనె నేను రథంబుతోఁ గూడ నగ్నిలోఁ బడి చచ్చెదను. ౪౯

రాముఁడా! నీతపసునకు విఘ్నము సేయు క్రూరజంతువుల నన్నింటిని నేను రథంబు నెక్కి చంపుచుండెదను. ౫౦

నీయనుగ్రహంబున నేను నీకు రథంబు దోలి దానం గలుగు సుఖంబు ననుభవించితిని. ఇంక నీయనుగ్రహంబుగ నీతోఁ గూడ వనంబులో వాసంబు సేయుచు నీ కచ్చట సేవ సేయుచుండుటవలనం గలుగు సుఖంబు ననుభవింపఁ గోరినాఁడను. ౫౧

వ్రసీ దేచ్ఛామి తేఽరణ్యే భవితుం ప్రత్యనన్తరః,
ప్రీత్యాఽభిహిత మిచ్ఛామి భవ మే ప్రత్యనన్తరః. ౨౨

ఇమే చాపి హయా వీర! యది తే వనవాసినః,
పరిచర్యాం కరిష్యన్తి ప్రాప్స్యన్తి పరమాం గతిమ్. ౨౩
తవ శుశ్రూషణం మూర్ధ్నా కరిష్యామి వనే వసన్,
అయోధ్యాం దేవలోకం వా సర్వథా ప్రజహా మ్యహమ్.

నహి శక్యా ప్రవేష్టుం సా మయాఽయోధ్యా త్వయా వినా,
రాజధానీ మహేన్ద్రస్య యథా దుష్కృతకర్మణా. ౨౫
వనవాసే తవ యం ప్రాప్తే మమ మైథ హి మనోరథః,
య దనేన రథే నైవ త్వాం వహేయం పురీం పునః. ౨౬

చతుర్దశ హి వర్షాణి సహితస్య త్వయా వనే,
క్షణభూతాని యాస్యన్తి శతసంఖ్యా న్యతోఽన్యథా. ౨౭

భృత్యవత్సల! తిష్ఠన్తం భర్తృపుత్రగతే పథి,
భక్తం భృత్యం స్థితం స్థిత్యాం త్వం న మాం హాతు మర్హసి.

ఏవం బహువిధం దీనం యాచమానం పునఃపునః,
రామో భృత్యానుకమ్పీ తు సుమన్త్ర మిద మబ్రవీత్. ౨౯
జానామి పరమాం భక్తిం మయి తే భర్తృవత్సల!,
శృణు చాపి యదర్థం త్వాం ప్రేషయామి పురీ మితః. ౩౦

నేను అడవిలో నీసమీపమున నుండఁ గోరుచున్నాను. అనుగ్రహింపుము. "నాసమీపమున నుండుము" అని ప్రీతితో నీవు చెప్పఁగా వినఁ గోరుచున్నాను. ౨౨

పరాక్రమశాలివగు రాముఁడా! ఈగుణ్యములును నీవు వనంబులో నుండువప్పుడు నీ సేవసేయు నేని పరమగతిం బొందును. ౨౩

నేను నీతోఁగూడ వరణ్యంబున వాసంబు సేయుచు నీపాదంబులకు ఎంగి శుశ్రూష సేయుచుండెదను. అయోధ్యాపట్టణమె కాదు, దేవలోకమయినను నా కక్కఱ లేదు. ౨౪

పాపిష్ఠుఁడగువాఁడు దేవేంద్రునిపురికిం బోఁజాలఁగట్టు నేను నిన్ను విడిచి యయోధ్యాపట్టణంబునకుం బోఁజాలను. ౨౫

వనంబులో నుండవలసిన యీపదునాలుగు సంవత్సరంబులును గడవఁగానే మఱల నీరథముమీఁదనే ని న్నెక్కించుకొని యయోధ్యకుం గొనిపోవలయునని నాకోరిక. ౨౬

నేను నీతో వనంబులో నుందునేని నా కీపదునాలుగు సంవత్సరంబులును క్షణప్రాయంబులయి కడచిపోవును. నిన్ను విడిచియున్నచో ఇవే నూతంతలుగా నుండును. ౨౭

భృత్యులయం దధికప్రేమగల రాముఁడా! భక్తుఁడను భృత్యుఁడను. మర్యాదను విడువక నాకుఁ బ్రభుఁడగు దశరథుని పుత్రుఁడ వగు నిన్ను, వెంబడింపఁ గోరినవాఁడ నగు నన్ను, నీవు విడువం దగదు. అని సుమంత్రుఁడు రామునితోఁ జెప్పెను. ౨౮

భృత్యులయం దధికదయ గల రాముఁడును, ఇట్లు దుఃఖితుఁడై నానావిధంబులుగాఁ బ్రార్థించుచున్న సుమంత్రుం జూచి యిట్లని చెప్పెను.

అధికమయిన రాజభక్తిగల సుమంత్రుఁడా! నీకు నాయం దధికమయిన భక్తియున్న దని నాకుం దెలియును. నిన్ను నే నిప్పు డయోధ్యకుఁ బంపుటకుం గల కారణంబుఁ జెప్పెదను వినుము. ౨౯

నగరీం త్వాం గతం దృష్ట్వా జననీ మే యవీయసీ,
కై కేయీ ప్రత్యయం గచ్ఛే దితి రామో వనం గతః. ౬౧
పరితుష్టా హి సా దేవీ వనవాసం గతే మయి,
రాజానం నాతిశఙ్కేత 'మిథ్యావా దీ'తి ధార్మికమ్. ౬౨

ఏష మే ప్రథమః కల్పో య దమ్బా మే యవీయసీ,
భరతారణ్యతం స్నేహం పుత్రరాజ్య మవాప్నుయాత్. ౬౩
మమ ప్రియార్థం రాజ్ఞశ్చ సరథ స్త్వం పురీం వ్రజ,
సందిష్ట శ్చాసి యా నర్థాం స్తాం స్తా న్బ్రూయా స్తథా తథా.

ఇ త్యుక్త్వా వచనం సూతం సా స్వయిత్వా పునఃపునః,
గుహం వచన మక్లీబో రామో హేతుమ దబ్రవీత్. ౬౫
నేచానీం గుహ! యోగ్యోఽయం వాసో మే సజనే వనే,
అవశ్యం హ్యఽఽశ్రమే వాసః కర్తవ్య స్తద్ధతో విధిః. ౬౬

సోఽహం గృహీత్వా నియమం తపస్విజనభూషణమ్,
హితకామగి పితు ర్భూయ స్నేతాయా లక్ష్మణస్య చ. ౬౭
జటాగి కృత్వా గమిష్యామి న్యగ్రోధక్షీర మానయ,

తత్క్షీరం రాజపుత్రాయ గుహః క్షిప్ర ముపాహరత్. ౬౮

లక్ష్మణ స్యాఽఽత్మన శ్చైవ రామ స్తే నాకరో జ్జటాః,

ధీర్ఘబాహు ర్మరవ్యాఘ్రో జటిలత్వ మధారయత్. ౬౯

నాపిన్నతల్లియగు కైకేయి నీ వయోధ్యకుఁ బోయినవెనుక నిన్నుఁ జూచి "రాముఁడడవికిఁ బోయినాఁడు" అని నమ్మకంబు నొందును. ౭౧

నేను వనంబునకుఁ బోయినపిమ్మటఁ గైకేయి యీసమాచారమును విని సంతోషంబు నొందినవెనుకఁ గదా! ధార్మికుఁడగు దశరథునందు, "అబద్ధంబుఁ జెప్పువాఁడు" అను సంశయమును వదలును. ౭౨

నాపిన్నతల్లి కైకేయి భరతునిచేఁ జక్కఁగాఁ బరిపాలింపఁబడుటం జేసి వృద్ధినొందిన రాజ్యమును బొందుటయె నాకు ముఖ్యము. ౭౪

అట్లుకావున నాకును దశరథునకును ప్రియంబు గలుగుటకై నీ విప్పుడు రథంబుతో నయోధ్యకుఁ బొమ్ము. నీ వేయేమాటలం జెప్పినానో వాని నన్నింటిని ఎచ్చుతక్కువలు లేక వారివారితోఁ జెప్పుము. అని రాముఁడు సుమంత్రునకుం జెప్పెను. ౭౪

సైన్యశాలియగు రాముఁడిట్లు సుమంత్రునకుం జెప్పి యతనిం బలు మాఱు లూఱడించి గుహుం జూచి సహేతుకంబుగా నిట్లని చెప్పెను.

గుహుఁడా! ఇప్పుడు నేను జనసంచారముతోఁ గూడిన యీవనప్ర దేశమునం దుండుట సరిగాదు. అవశ్యముగా నాశ్రమములయందె యుండవలయును. తండ్రియాజ్ఞ యట్లే యున్నది. ౭౬

అట్లు కావున నేను ముఖ్యముగా మహర్షులవలంబించునట్టివ్రతంబు నవలంబించి నాతండ్రి దశరథునకును సీతకును లక్ష్మణునకును మేలు గలుగుటకై జటలు దాల్చి వనంబునకుఁ బోయెదను. నీవు మట్టిపాలు తెమ్ము. అని రాముఁడు గుహునకుఁ జెప్పెను. ౭౭

గుహుఁడు రాచకొమరుఁడగు రామునకు ఆమట్టిపాలను శీఘ్రముగాఁ గొనితెచ్చి యిచ్చెను. ౭౮

రాముఁడు మొదట లక్ష్మణుని ఆమట్టిపాలతో జటల ధరింపఁజేసి తాను జటలం దాల్చెను.

ఇట్లు, మహాబాహుఁడును పురుషశ్రేష్ఠుఁడునగు రాముఁడు జటలం దాల్చెను. ౭౯

తౌ తదా చీరవసనౌ జటామణ్డలధారిణౌ,
అశోభేతా మృషిసమౌ భ్రాతరౌ రామలక్ష్మణౌ. ౭౦
తతో వైఖానసం మార్గ మాస్థిత స్సహలక్ష్మణః,
వ్రత మాదిష్టవా న్రామ స్సఖాయం గుహ మబ్రవీత్. ౭౧

అప్రమత్తో బలే కోశే దుర్గే జనపదే తథా,
భవేథా గుహ! రాజ్యం హి దురారక్ష్యతమం మతమ్. ౭౨

తత స్తం సమనుజ్ఞాయ గుహ మిక్ష్వాకునన్దనః,
జగామ తూర్ణ మవ్యగ్ర స్సభార్య స్సహలక్ష్మణః. ౭౩

స తు దృష్ట్వా నదీతీరే నావ మిక్ష్వాకునన్దనః,
తితీర్షు శ్శీఘ్రగాం గఙ్గా మిదం లక్ష్మణ మబ్రవీత్. ౭౪
ఆరోహ త్వం నరవ్యాఘ్ర! స్థితాం నావ మిమాం శనైః,
సీతాం చారోపయాన్వక్షం పరిగృహ్య మనస్వినీమ్. ౭౫

స భ్రాతు శ్శాసనం శ్రుత్వా సర్వ మప్రతికూలయన్,
ఆరోప్య మైథిలీం పూర్వ మారురోహాత్మవాం స్తతః. ౭౬

అథారురోహ తేజస్వీ స్వయం లక్ష్మణపూర్వజః,
తతో నిషాదాధిపతి ర్గుహో జ్ఞాతీ నచోదయత్. ౭౭

అప్పుడు వల్కలంబులం గట్టుకొని జటాసమూహంబు దాల్చి ముషులంబోలియున్న యారామలక్ష్మణు లెంతయుం, బ్రకాశించిరి. ౭౦

అంత రాముఁడు లక్ష్మణునితోఁ గూడ విభునస్సును మహర్షిచేఁ బెప్పంబడిన మార్గంబున వానప్రస్థవ్రతంబు వహించి తనస్నేహితుఁడగు గుహుం జూచి యిట్లని చెప్పెను. ౭౧

గుహుఁడా! రాజ్యమును రక్షించుట మిక్కిలియుఁ గష్టము కావున నీవు చతురంగబలమునందును బొక్కసమునందును దుర్గములందును దేశమునందును ఎంతమాత్రము నేమఱు పాటు లేకుండ వర్తింపవలయును. అని రాముఁడు గుహునకుం జెప్పెను. ౭౨

అంతి నిక్ష్వాకువంశంబునం బుట్టినవారలకు సంతోషంబు నేయునట్టి రాముఁడు ఆగుహుని వీడుకొల్పి భార్యను లక్ష్మణునిం గూడి యవ్యగ్రుఁడై శీఘ్రంబుగాఁ బోయెను. ౭౩

రాముఁ డట్లుపోయి యేటిగట్టున నోడం జూచి పడిగాఁ బాఱుచున్న గంగానదిని దాఁటం గోరి లక్ష్మణుం జూచి యిట్లని చెప్పెను. ౭౪

పురుషశ్రేష్ఠుఁడవగు లక్ష్మణుఁడా! కదలక నిలిచియున్న యాయోడను నీవు మెల్లఁగా నెక్కుము. పిమ్మట మనస్వినియగు సీతను జేతులతో నెత్తి యెక్కునట్లు సేయుము. అని రాముఁడు లక్ష్మణునకుఁ జెప్పెను.

ఆలక్ష్మణుఁడు అన్నయగు రామునాజ్ఞను విని బుద్ధిమంతుఁడు గావున ముందు సీత నెక్కించి యాపిమ్మటఁ దా నెక్కుటయొ రామునియిష్టంబని యెఱింగి రాము నభిప్రాయంబునకు విరోధంబు గలుగకుండునట్లు మొదల సీత నోడపై నెక్కించి యాపిమ్మటఁ దా నెక్కెను. ౭౫

మహాపరాక్రమశాలియు లక్ష్మణున కన్నయునగు రాముఁడు, ఆటుపిమ్మటఁ దా నోడపై నెక్కెను.

అంత నిషాదులకుఁ బ్రభుఁడైన గుహుఁడు తనబంధువులఁ జూచి 'ఓడను మీర లాపలిగట్టుఁ జేర్పుఁడు. అని యాజ్ఞాపించెను.

రాఘవోఽపి మహాతేజా నావ మారుహ్య తాం తతః,
బ్రహ్మవ త్క్షత్రవ చ్చైవ బజాప హిత మాత్మనః. ౭౮

ఆచమ్య చ యథాశాస్త్రం నదీం తాం సహ సీతయా,
ప్రాణమ త్ప్రీతిసంహృష్టో లక్ష్మణ శ్చామిత్రప్రభః. ౭౯

అనుజ్ఞాయ సు మన్త్రం చ సబలం చైవ తం గుహమ్,
ఆస్థాయ నావం రామ స్తు చోదయామాస నావికాన్. ౮౦
తత స్తై శ్చోదితా సా నౌ ఃకర్ణధారసమాహితా,
శుభస్ఫ్యవేగాభిహతా శీఘ్రం సలిల మత్యగాత్. ౮౧
మధ్యం తు సమనుప్రాప్య భాగీరథ్యా స్తు వీర్యవాన్,
వై దేహీ ప్రాఞ్జలి ర్భూత్వా తాం నదీ మిద మబ్రవీత్. ౮౨
పుత్రో దశరథ స్యాయం మహారాజస్య ధీమతః,
నిదేశం పారయి త్వేమం గఙ్గే! త్వదభిరక్షితః. ౮౩
చతుర్దశ హి వర్షాణి సమగ్రా ణ్యుష్య కాననే,
భ్రాత్రా సహ మయా చైవ పునః ప్రత్యాగమిష్యతి. ౮౪
తత స్త్వాం దేవి! సుభగే! క్షేమేణ పున రాగతా,
యక్ష్యే ప్రముదితా గఙ్గే! సర్వకామసమృద్ధినీ. ౮౫
త్వం హి త్రిపథగా దేవి! బ్రహ్మలోకం సమీక్షసే,
భార్యా చోదధిరాజస్య లోకేఽస్మిన్ సంప్రదృశ్యసే. ౮౬

సా త్వాం దేవి! నమస్యామి ప్రశంసామి చ శోభనే!,

ప్రాప్తరాజ్యే నరవ్యాఘ్రే శివేన పున రాగతే. ౮౭

మహాతేజుఁడగు రాముఁడును ఓడనెక్కి యంత బ్రాహ్మణక్షత్రియులకు రెండుజాతులకును సాధారణముగ జపింపఁదగిన "ద్వైపీ నావం" అను నావారోహణమంత్రమును, తనకు మేలుగలుగుటకై జపించెను. ౭౮

రాముఁడు సీతతోఁగూడ నాచమించి పరమసంతోషంబున దేహం బంతయు గగుర్పాటు నొంద యథాశాస్త్రముగా నాగంగానదికి నమస్కారముచేసెను. అట్లు కొలఁదిలేని కాంతిగల లక్ష్మణుఁడును నమస్కారము చేసెను. ౭౯

రాముఁ డంత సుమంత్రుని సైన్యసమేతుఁడగు గుహుని పిడుకొల్పి ఓడలోఁ గూర్చుండి నావికులను, "ఓడనడుపుం" డని యాజ్ఞాపించెను. ౮౦

అంత నానావికులు ఎచ్చరికగల్గి సుందరంబులగు తెప్పలతో వేగంబున నాయోడం ద్రోయఁగా నది శీఘ్రంబునఁ దరిఁజేరినది. ౮౧

అనిందితయగు సీతాదేవి ఓడ నదీమధ్యప్రదేశమును జేరఁగానే చేతులు మొగుచ్చుకొని గంగానదిం గూర్చి యిట్లని చెప్పినది. ౮౨

భక్తుల కోర్కులం దీర్చునట్టి గంగానదీ! బుద్ధిమంతుఁడగు దశరథ మహారాజు పుత్రుఁడైన యీరాముఁడు పదునాలుగుసంవత్సరంబులు వనంబున నుండి తండ్రియాజ్ఞను నిర్వర్తించి తమ్మునితోను నాతోను గూడి మరల నిచ్చటికి వచ్చినప్పుఁడు నేను క్షేమంబున మరల నిచ్చటికి వచ్చినదానినై సమస్తకామంబులం బొంది పరమసంతోషంబున నిన్నుఁ బూజించెదను. ౮౩

గంగాదేవీ! నీవు స్వర్గమర్త్యపాతాళలోకంబులఁ దిరుగుదానవు గావున బ్రహ్మలోకంబునుం గూడఁ జూచుచున్నావు. సముద్రంబునకుభార్య వుగావున నీలోకంబున కందఱికి నగపడుచున్నావు.

మంగళప్రదవగు గంగాదేవీ! నేను నీకు నమస్కారంబు చేసెదను. నిన్నుఁ బ్రస్తుతించెదను. ౮౪

పురుషశ్రేష్ఠుఁడగు రాముఁడు క్షేమంబున మరల నిచ్చటికి వచ్చి

గవాం శతసహస్రాణి వస్త్రాణ్యన్నంచ పేశలమ్,
బ్రాహ్మణేభ్యశ్చ ప్రయచ్ఛామి తవ ప్రియచికీర్షయా. ౮౪
నురాఘటసహస్రేణ మాంసభూతౌదనేన చ,
యక్ష్యే త్వాం ప్రయతా దేవి! పురీం పున రుపాగతా. ౮౫

యాని త్వత్తీరవాసీని దైవతాని వసన్తి చ,
తాని సర్వాణి యక్ష్యామి తీర్థా న్యాయతనాని చ. ౮౦

పున రేవ మహాబాహు ర్మయా భ్రాత్రా చ సంగతః,
అయోధ్యాం వనవాసా త్తు ప్రవిశ త్వనఘోఽనఘే!. ౮౧

తథా సమ్భాషమాణా సా సీతా గఙ్గా మనిన్దితా,
దక్షిణా దక్షిణం తీరం క్షిప్ర మే వాభ్యుపాగమత్. ౮౨
తీరం తు సమనుప్రాప్య నావం హిత్వా నరర్షభః,
ప్రాతిష్ఠత సహ భ్రాత్రా వైదేహ్యా చ పరన్తపః. ౮3

అథా బ్రవీ న్మహాబాహు స్సుమిత్రానన్దవర్ధనమ్,

భవ సంరక్షణార్థాయ సజనే విజనేఽపి వా. ౮౪

అవశ్యం రక్షణం కార్య మదృష్టే విజనే వనే,

అగ్రతో గచ్ఛసౌమిత్రే! సీతా త్వా మనుగచ్ఛతు. ౮౫
పృష్ఠతోఽహం గమిష్యామి త్వాం చ సీతాం చ పాలయన్,

రాజ్యంబు నొందినపిమ్మట నేను నీకు సంతోషంబు గలుగుటకై లక్ష్మగోవు లును వస్త్రంబులును మనోహరంబగు నన్నంబును బ్రాహ్మణుల కొసంగెదను.

గంగాదేవీ! నేను మరల నయోధ్యకు వచ్చినపిమ్మట పరిశుద్ధంబగు మనంబున నీకు వేయి బానల మద్యంబును మాంసంబును సమర్పించి పూజచేసెదను. ౮౯

నీతీరంబున నేయేదేవత లుందురో వారల నందఱం బూజించెదను. మఱియు నీతీరంబున నున్న తీర్థంబులను దేవాలయంబులను అన్నింటినిం బూజించెదను. ౯౦

ఓ పాపరహితవగు గంగానదీ! పాపరహితుఁడును మహాబాహుఁడు నగు రాముఁడు వనవాసంబు చేసినపిదప నన్నును దమ్మునిం గూడి మరల క్షేమంబున నయోధ్యం బ్రవేశించునట్లు అనుగ్రహింపుము. అని సీతాదేవి గంగానదిం బ్రార్థించినది. ౯౧

నిందింపఁబడనిదియును సమర్థురాలు నగు నాసీతాదేవి యట్లు గంగానదిం బ్రార్థించుచునే శీఘ్రంబున దక్షిణపుగట్టుం జేరెను. ౯౨

శత్రువులం దపింపఁజేయునట్టి పురుషశ్రేష్ఠుఁడగు రాముఁడు ఓడ గంగానదిదక్షిణపుగట్టుఁ జేరఁగానే యోడనుండి డిగ్గి భార్యను దమ్మునిం గూడి యవ్వలిదారిఁ బట్టి పోయెను. ౯౩

అంత మహాబాహుఁడగు రాముఁడు సుమిత్రకు సంతోషంబు సేయు నట్టి లక్ష్మణుం జూచి యిట్లని చెప్పెను.

నీ వింక జనులు లేనిచోటఁ గాని జను లున్నచోటఁ గాని యంతటను జాగ్రత్తతో మమ్ము రక్షించుచుండవలయును. ౯౪

మన మిదివఱ కెప్పుడును జూచియు నెఱుంగని విజనంబగు వనంబునకుఁ బోవుచున్నాము. కావున నవశ్యము రక్షించుకొనవలసినది.

లక్ష్మణుఁడా! నీవు ముందు పొమ్ము సీత నీవెంబడి వచ్చుఁగాక. ౯౫

నేను నిన్నును సీతను మీయిద్దఱను రక్షించుచు సీతవెనుకను వచ్చెదను.

అన్యోన్య స్యేహ నో రక్షా కర్తవ్యా పురుషర్షభ!. ౯౬

న హి తావ దతిక్రాన్తా సుకరా కాచన క్రియా,
అద్య దుఃఖం తు వై దేహీ వనవాసస్య వేత్స్యతి. ౯౭

ప్రణష్టజనసమ్బాధం క్షేత్రారామవివర్జితమ్,
విషమం చ ప్రపాతం చ వన మద్య ప్రవేక్ష్యతి. ౯౮

శ్రుత్వా రామస్య వచనం ప్రతస్థే లక్ష్మణోఽగ్రతః,
అనన్తరం చ సీతాయా రాఘవో రఘునన్దనః. ౯౯

గతం తు గఙ్గాపరపార మాశు
రామం సుమన్త్రః ప్రతతం నిరీక్ష్య,
అధ్వప్రకర్షా ద్వినివృత్తదృష్టి
ర్ముమోచ బాష్పం వ్యథితః స్తపస్వీ. ౧౦౦
స లోకపాలప్రతిమప్రభావవాం
స్తీర్త్వా మహాత్మా వరదో మహానదీమ్,
తతః సమృద్ధా ఞ్ఛుభసస్యమాలినః
క్రమేణ వత్సా న్ముదితా నుపాగమత్. ౧౦౧
తౌ తత్ర హత్వా చతురో మహామృగా
న్వరాహ మృష్యం పృషతం మహారురుమ్,
ఆదాయ మేధ్యం త్వరితం బుభుక్షితౌ
వాసాయ కాలే యయతు ర్వనస్పతిమ్. ౧౦౨

ఇతి శ్రీమదయోధ్యాకాణ్డే ద్విపఞ్చాశ సర్గఃం. ౫౨.

పురుషశ్రేష్ఠుఁడవగు లక్ష్మణుఁడా! ఈవనంబున మనము, ఒకరి నొకరు రక్షించుకొనుచుండవలయును. ౯౬

ఏకార్యమయినను జెడిపోయినపిమ్మట దాని మరల సరిచేయ నలవిగాదు. కావున నట్టి చెడుగురాకుండ మనము ఎచ్చరికతో నుండవలయును. ౯౬

ఇప్పుడు సీతకునుఁ వనంబులో నుండుటవలనం గలుగు దుఃఖము దెలియంగలదు. ౯౭

సీత యిప్పుడు జనసమ్మర్దములేక పంటభూములుగాని దోఁటలుగాని లేక మిట్టపల్లములయి చఱియలు గలిగియున్న వనప్రదేశంబులం బ్రవేశింపఁగలదు. అని రాముఁడు లక్ష్మణునితోఁ జెప్పెను. ౯౮

లక్ష్మణుఁడు రామునిమాటను విని సీతకు ముందు పోయెను. సీత యతనివెంబడిగా నడచినది. రఘువంశముసం బుట్టిన వారల సంతసింపఁజేయు నట్టి రాముఁడు సీతను వెంబడించి పోయెను. ౯౯

శోచనీయుఁడగు సుమంత్రుఁడు రాముఁడు గంగానది యవ్వలిగట్టుఁ జేరువఱకు నతని విడువక చూచుచుండి యంత నతఁడు దూరంబు పోవుట వలన దృష్టి యానకుండుటంజేసి దుఃఖితుఁడై కన్నీళ్లు విడిచెను. ౧౦౦

దేవేంద్రునకుంబోలె మహాప్రభావంబు గలవాఁడును మహోత్సుఁడును భక్తులకు వరంబులొసంగువాఁడు నగు నారాముఁడు గంగానదిని దాఁటి యంతఁ గ్రమంబున మంచిసస్యసమూహంబులు గలిగి సమృద్ధంబయి యున్నదియు సంతసించిన జనులతోఁ గూడినదియు నగు వత్సదేశంబు నొందెను. ౧౦౧

ఆరామలక్ష్మణులు అచ్చట నాఁకలిగొని వరాహంబును మనుఁబోతును దుప్పిని నల్లచాఱులదుప్పిని ఈనాలుగుమృగంబులం జంపి పరిశుద్ధంబగు వాని మాంసంబు నాహారంబుగాఁ గొని సాయంకాలము కాఁగానే నివాసార్థమయి యొకవృక్షము క్రిందం జేరిరి. ౧౦౨

ఇది యేబదిరెండవ సర్గము.

త్రి ష ష్టి త మ స్స ర్గః.

స తం వృక్షం సమాసాద్య సన్ధ్యా మన్వాస్య పశ్చిమామ్,
రామో రమయతాం శ్రేష్ఠ ఇతి హోవాచ లక్ష్మణమ్. ౧

అ ద్యేయం ప్రథమా రాత్రి ర్యాతా జనపదా బ్బహిఃి,
యా సుమన్త్రేణ రహితా తాం నోత్కణ్ఠితు మర్హసి. ౨

జాగ ర్తవ్య మతస్సీభ్యా మద్యప్రభృతి రాత్రిషు,
యోగక్షేమా హి సీతాయా సర్వే తే లక్ష్మణా!ఽఽవయోఃి. 3

రాత్రిం కథంచి దే వేమాం సౌమిత్రే! వ ర్తయామహే,
ఉపావర్తామహే భూమా వా స్థీర్య స్వయ మూర్జితైఃి. ౪

స తు సంవిశ్య మేదిన్యాం మహోర్ష్మ శయనోచితఃి,
ఇమా స్సౌమిత్రయే రామో వ్యాజహార కథా శ్శుభాఃి. ౫
ధ్రువ మద్య మహారాజో దుఃఖం స్వపితి లక్ష్మణ!,
కృతకామా తు కై కేయీ తుష్టా భవితు మర్హతి. ౬

సా హి దేవీ మహారాజం కై కేయీ రాజ్యకారణాత్,
అపి న చ్యావయే త్సీఘ్రా దృష్ట్వా భరత మాగతమ్. ౭

అనాథ శ్చ హి వృద్ధ శ్చ మయా చైవ వినాకృతఃి,
కిం కరిష్యతి కామాత్మా కై కేయీవశ మాగతఃి. ౮

ఏఁబదిమూఁడవ సర్గము.

ఇతరుల సంతసింపఁజేయు వారలలో నుత్తముఁడగు రాముఁడు ఆచెట్ట నొద్దకుఁ బోయి సాయంకాలసంధ్య నుపాసించి లక్ష్మణుం జూచి యిట్లని చెప్పెను. ౧

ఇప్పుడు మనము మనదేశమును దాఁటి వచ్చియున్నాము. సుమంత్రుఁడును బోయినాఁడు. ఇది మనముపసంబున నొంటరిగా నుండు రాత్రులలో మొదటిది. నీవు దుఃఖింపవలదు. ౨

మనయోగక్షేమంబులను మనకు మనమె చూచుకొనఁగలవారలమి యయిసను సీత తనయోగక్షేమంబులం దాను జూచుకొనం జాలదుకావున దాని యోగక్షేమంబులను మనమె మూడవలసియున్నది.కావున ఇది మొదలు రాత్రులందు మనము మేలుకొని యుండవలసినది. ౩

లక్ష్మణుఁడా! మనమిచ్చటికి వచ్చుటకుఁ జేయ స్తమయ మయినది కావున చక్కఁగాఁ బర్ణములచే శయ్యానిర్మించు కొనుట కవకాశములేదు కాఁబట్టి మనమె కొంచెము పండుటాకులు మొదలగువానిం బఱచుకొని పరుండి యిట్లయినను ఈరాత్రిం గడపుదము ఆని రాముఁడు లక్ష్మణునకుఁ జెప్పెను. ౪

ఉత్తమంబగు పాన్పునైన బరుండఁదగినయా రాముఁడునేలం బరుండి లక్ష్మణునకు, ఈప్రకారముగాఁ మంచిమాటలం జెప్పెను. ౫

లక్ష్మణుఁడా! ఇప్పుడుదశరథమహారాజునకు దుఃఖంబున నిద్రచక్కఁగాఁ బట్టకుండును. ఇదినిశ్చయము. కైకేయిమాత్రము తనకోర్కి సెఱవేర్చుకొన్నది కావున సంతోషంబు నొంది యుండును. ౬

ఆకైకేయి భరతుఁడు పట్టాభిషేకమునకై వచ్చినపిదప వానిం జూచి యయినను ఇంకఁ దనకొడుకునకుఁ బట్టాభిషేకంబు గలుగం గలదని రాజ్యాపేక్షచే దశరథమహారాజు ప్రాణంబులు దీయకుండునుగదా! ౭

దశరథుఁ డనాథుఁడు వృద్ధుఁడు. నేను నతనివిడిచివచ్చినాను. కామాత్ముఁడుకావున కైకేయిచేతం జిక్కియున్నాఁడు. ఇంకనేమి సేయఁగలఁడు?

ఇదం వ్యసన మాలోక్య రాజ్ఞ శ్చ మతివిభ్రమమ్,
కామ ఏ వార్థధర్మాభ్యాం గరీయా నితి మే మతిః. ౯

కో హ్యవిద్వా నపి పుమా న్ప్రమదాయాగి కృతే త్యజేత్,
ఛన్దానువర్తినం పుత్రం తాతో మా మివ లక్ష్మణ!. ౧౦

సుఖ బత! సభార్య శ్చ భరతగి కైకయీసుతః,
ముదితా నోకసలా నేకో యో భోక్ష్య త్యధిరాజవత్. ౧౧

స హి సర్వస్య రాజ్యస్య ముఖ మేకం భవిష్యతి,
తాతే చ వయసాఒతీతే మయి చారణ్య మాస్థితే. ౧౨

అర్థధర్మౌ పరిత్యజ్య యగి కామ మనువర్తతే,
ఏవ మాపద్యతే శీఘ్రం రాజా దశరథో యథా. ౧౩

మన్యే దశరథా న్తాయ మమ ప్రవ్రాజనాయ చ,
కైకేయీ సౌమ్య! సమ్ప్రాప్తా రాజ్యాయ భరతస్య చ. ౧౪

అ పీదానీం న కైకేయీ సౌభాగ్యమదమోహితా,
కౌసల్యాం చ సుమిత్రాం చ సమ్ప్రబాధేత మత్కృతే.౧౫

మాస్మ మత్కారణా ద్దేవీ సుమిత్రా దుగిఖ మావసేత్,
అయోధ్యా మిత ఏవ త్వం కాల్యే ప్రవిశ లక్ష్మణ!. ౧౬

అహ మేకో గమిష్యామి సీతయా సహ దణ్డకాన్,

మన కిప్పుడు వచ్చినకష్టమును దశరథుని బుద్ధికిం గల్గిన తిరుగుపాటు నుఁ జూడఁగా నర్థార్థంబులకన్నఁ గామంబె యధికం బని నాకుఁ దోఁచు చున్నది. ౯

లక్ష్మణుఁడా! అపండితుఁ డైనను వీపురుషుఁడును దశరథుఁడు నన్ను విడిచినట్లు ఆఁడుదానిమాట విని తాను జెప్పినట్లు వినుచుండు కొడుకును ఎంతమాత్రమును విడువఁడు. ౧౦

కైకేయికొడుకు భరతుఁడు మహారాజుగా సమృద్ధంబగు కోసలదేశంబు నంతయుఁ బాలింపఁగలడె! అయ్యో! అతనికిఁ అతని భార్యకును మాత్రము ఇంక సుఖమే. ౧౧

ఇంక దశరథుఁడు మృతిఁజొంది నే సరణ్యంబునకుఁ బోయినపిమ్మట భరతుఁడె కదా! సమస్తరాజ్యంబునకు సద్వితీయుంబుగఁ బ్రధానరాజుగా నుండఁ గలఁడు. ౧౨

ఎవ్వఁడు దశరథమహారాజుంబోలె సర్థధర్మంబులం బరిత్యజించి కామమునుమాత్రము సపలంబించునో అతనికి ఇప్పుడు దశరథమహారాజునకు వచ్చినట్లు శీఘ్రముగానే గొప్ప యాపద వచ్చును. ౧౩

శాంతుఁడవగు లక్ష్మణుఁడా! దశరథుఁడు చచ్చుటకును భరతునకు దొరతనంబు వచ్చుటకునే కైకేయి మనయింటం జేరినట్లు నాకుఁ దోఁచు చున్నది. ౧౪

కైకేయి యిప్పుడు తనకుఁగల్గినసౌభాగ్యంబుచేమదించి దేహంబు దెలియక నానిమిత్తమయి కౌసల్యను సుమిత్రను ఆపత్యము బాధించుమనే యుండును. ౧౫

లక్ష్మణుఁడా! నానిమిత్తమయి సుమిత్రయుఁ దుఃఖంబునొందకుండుఁగాక. మన మింక దూరము పోయినపిమ్మటఁ గష్టము. ఇచ్చటనుండియే నీవు ప్రొద్దున లేచి యయోధ్యకుఁ బొమ్ము. ౧౬

నే నొక్కఁడనె సీతతోఁ గూడ దండకారణ్యంబునకుఁ బోయెదను.

అనాథాయా హి నాథ స్త్వం కౌసల్యాయా భవిష్యసి. ౧౬

క్షుద్రకర్మా హి కైకేయీ ద్వేష్య మన్యాయ్య మాచరేత్,

పరిదద్యా హి ధర్మజ్ఞే భరతే మమ మాతరమ్. ౧౭

నూనం జాత్య స్తరే కస్మిం స్త్రియ ఏవ ప్రత్తో ర్వియోజితాః,
జనన్యా మమ సౌమిత్రే! తస్యా దేత దుపస్థితమ్. ౧౮

మయా హి చిరపుష్టేన దుఃఖసంవర్ధితేన చ,
విప్రాయుజ్యత కౌసల్యా ఫలకాలే ధిగస్తు మామ్. ౧౯

మాస్మ సీమ స్త్రినీ శాచి జ్జనయే త్పుత్ర మీదృశమ్,
సౌమిత్రే! యోఽహ మమ్బాయా దద్మి శోక మనన్తకమ్. ౨౦
మన్యే ప్రీతివిశిష్టా సా మత్తో లక్ష్మణ శౌరికా,
యస్యా స్త చ్ఛ్రూయతే వాక్యం శుక పాద మరేర్దశ. ౨౧

శోచన్త్యా శ్చాల్పభాగ్యాయా న కించి దుపకుర్వతా,
పుత్రేణ కి మపుత్రాయా మయా కార్య మరిన్దమ!. ౨౨

అల్పభాగ్యా హి మే మాతా కౌసల్యా రహితా మయా,
శేతే పరమదుఃఖార్తా పతితా శోకసాగరే. ౨౩

కాసల్య యచ్చట దిక్కు-లేకున్నది. నీవు ఆబిడకుఁ గొంతసహాయుఁడవుగా నుందువు. ౧౪

కైకేయి దుష్టురాలు. ఒకవేళఁ దనద్వేషమును దీర్చుకొనుటకై కాసల్య కేదైన గొప్ప యపకారము చేయును.

నీవు నాతల్లిని భరతుని కప్పగింపుము. ఆతఁడు ధర్మజ్ఞుఁడు కావునఁ జక్కఁగా రక్షించును. ౧౫

లక్ష్మణుఁడా! నాతల్లి కాసల్య పూర్వము జన్మాంతరంబున నెప్పుడో కొంతఅస్త్రీలకును వారికొడుకులకును వియోగముగల్గునట్లుచేసియుండును. ఇది వాస్తవము. అందువలననె ఇట్లు సంభవించినది. ౧౬

కాసల్య నన్ను బహుకాలముగాఁ బోషించి మిక్కిలియుఁ గష్టమునం బెంచినది ఇంక నాపలన శుశ్రూష మొదలగుఫలము నొందఁదగిన సమయంబు ననే నాబిడను విడిచి పచ్చినాను. నేను దహింపఁబడుదునుగాక. ౧౦

లక్ష్మణుఁడా! నేను దల్లికిఁ దుదలేని దుఃఖమును గలుగఁజేయుచున్నానే నాయట్టికొడుకు ఏస్త్రీకిని గలుగకుండుఁగాక. ౧౧

లక్ష్మణుఁడా! నాతల్లి కాసల్య పెంచిన గోరువంకపిట్ట మనకాసల్యతో సనంబునకుఁబోయెదమని చెప్పినప్పుడు "చిలుకా! శత్రువైనకైకేయి పాదమును గొఱుకుము" అని చెప్పినదిగదా! తిర్యగ్జాతియగు నాగోరువంకపిట్ట తన్నుఁబెంచినదని కాసల్యకుఁ జేసినంత ప్రియమును గూడ ఆబిడకుఁ బుట్టినపుత్రుఁడను మనుష్యుఁడ నైన నేను జేయనైతిని. కావున నాజన్మము నిరర్థకము. ౧౨

శత్రువుల నడంగఁద్రొక్కి-నట్టి లక్ష్మణుఁడా! ఇట్లు పరమదుఃఖంబు నొంది నేనుదక్కి మఱి వేఱొ కొడుకును లేనిదై పరితపించుచున్న యల్ప భాగ్యురాలగు నాతల్లి కాసల్యకు నేను బుత్రుండనై యుండియుఁ గొంచెమయిన నుపకారముసేయకున్నానే. నాచే నాబిడకేమి ప్రయోజనము? ౧౩

నాతల్లి కాసల్య యల్పభాగ్యురాలు. నేను విడిచివచ్చుటవలనఁ బరమదుఃఖితయయి దుఃఖసముద్రంబునం బడియున్నది. ౧౪

ఏతో హ్యహ మయోధ్యాం చ పృథివీం చాపి లక్ష్మణ,
తరేయ మిషుభిఃక్రుద్ధో నను వీర్య మకారణమ్. ౩౫

అధర్మ్మభయభీతశ్చ పరలోకస్య చాసఘ!,
తేన లక్ష్మణ! నాద్యాహ మాత్మాన మభిషేచయే. ౩౬

ఏత దన్యచ్చ కరుణం విలప్య విజనే బహు,
అశ్రుపూర్ణముఖో రామో నిశి తూష్ణీ ముపావిశత్. ౩౭

విల పోపరతం రామం గతార్చిష మి వానలమ్,
సముద్ర మివ నిర్వేగ మాశ్వాసయత లక్ష్మణః. ౩౮

ధ్రువ మద్య పురీ రాజ! న్నయోధ్యాఽఽయుధినాంవర!,
నిష్ప్రభా త్వయి నిష్క్రాన్తే గతచన్ద్రేవ శర్వరీ. ౩౯

నైత దౌపయికం రామ! య దిదం పరితప్యసే,
విషాదయసి సీతాం చ మాం చైవ పురుషర్షభ!. ౪౦

న చ సీతా త్వయా హీనా న చాహ మపి రాఘవ!,
ముహూర్త మపి జీవావో జలా న్మత్స్యా వి వోద్ధృతౌ. ౪౧

న హి తాతం న శత్రుఘ్నం న సుమిత్రాం పరన్తప,
ద్రష్టు మిచ్ఛేయ మద్యాహం స్వర్గం వాఽపి త్వయా వినా.

తత స్తత్ర సుఖాసీనౌ నాతిదూరే నిరీక్ష్య తామ్,

లక్ష్మణుఁడా! కోపంబు వచ్చునేని నే నొక్కఁడనె అయోధ్యనుమా త్రమెకాదు ఈభూమి నంతయు బాణంబుల నాక్రమింతును. ఇప్పుడిమా త్రము పరాక్రమంబు నవలంబింపఁగూడదు. ౨౫

పాపరహితుఁడవగు లక్ష్మణుఁడా! నేను ఆధర్మంబుసకును బరలోకంబు వకు భయపడియున్నాను. అందుచేతనే యిప్పుడు నేను బట్టాభిషేకము చేసికొనలేదు. అని రాముఁడు లక్ష్మణునితోఁ జెప్పెను. ౨౬

రాముఁడు విజనంబగు వనంబునందు రాత్రికాలంబున నీమాటలును ఇంకఁ గొన్నిమాటలునుం జెప్పి విలపించి ముఖంబునిండఁ గన్నీళ్లు గాఁ అనంత మాటలాడఁజాలక యూరకుండెను. ౨౭

మంటలులేని యగ్నిహోత్రుని పోల్కి వేగరహితుఁడగు సముద్రుని భంగి నిట్లు విలపించి యూరకున్న రాముసిం జూచి లక్ష్మణుఁడూఁ డించెను. ౨౮

ఆయుధధారులలోపల నుత్తముఁడవగు రాముఁడా! నీవు విడిచివచ్చి స్నపిమ్మట నిప్పుడు అయోధ్యాపట్టణంబు చంద్రుఁడు లేని రాత్రియంబోలెఁ గాంతిహీనంబై యుండును. ఇది నిశ్చయము. ౨౯

పురుషశ్రేష్ఠుఁడవగు రాముఁడా! నీవు ఇట్లు పరితపించుట యుక్తము గాదు. దీనివలన నాకును సీతకునుంగూడ దుఃఖము గలుగుచున్నది. ౩౦

రాముఁడా! సీతయు నిన్నువిడిచి యుండదు. నేనును నిన్ను విడిచి యుండఁజాలను. జలంబుననుండి బయటవేయఁబడిన మత్స్యంబులు తొం చెమునేపైనను జీవింపఁజాలనట్లు నిన్నువిడిచి మే మిద్దఱమును గొంచెము నేపయినను జీవింపఁజాలము. ౩౧

శత్రువులం దపింపఁజేయునట్టి రాముఁడా! ఇప్పుడు నిన్ను విడిచి చేను దండ్రినిగాని శత్రుఘ్నునిగాని సుమిత్రనుగాని స్వర్గమునైనను గాని చూడ నొల్లను. అని లక్ష్మణుఁడు రాముని నూఱడించెను. ౩౨

అంత నాభోజనస్థలంబునఁ సుఖోపవిష్టులయి యున్న ధార్మికులగు

న్యగ్రోధే సుకృతాం శయ్యాం భేజాతే ధర్మవత్సలౌ. 33

స లక్ష్మణ స్యోత్తమపుష్కలం వచో
నిశమ్యచైవం వనవాస మాదరాత్,
సమా స్సమస్తా విదధే పరన్తపః
ప్రపద్య ధర్మం సుచిరాయ రాఘవః. 34
తత స్తు తస్మి న్విజనే వనే తదా
మహాబలౌ రాఘవవంశవర్ధనౌ,
న తౌ భయం సమ్భ్రమ మభ్యపేయతు
ర్వృథైవ సింహౌ గిరిసానుగోచరౌ. 35

ఇతి శ్రీమదయోధ్యాకాణ్డే త్రిషష్ట్యాధిక శతతమః సర్గః. 63.

చతుఃషష్ట్యాధిక శతతమః సర్గః.

తే తు తస్మి న్మహావృక్షే ఉషిత్వా రజనీం శివామ్,
వినతే2భ్యుదితే సూర్యే తస్థు ర్దేశా త్ప్రతిష్ఠిరే. 1

యత్ర భాగీరథీం గఙ్గాం యమునా2భిప్రవర్తతే,
జగ్ము స్తం దేశ ముద్దిశ్య విగాహ్య సుమహా ద్వనమ్. 2
తే భూమిభాగా న్వివిధా న్దేశాం శ్చాపి మనోరమా న్,
అదృష్టపూర్వా న్పశ్యన్త స్తత్రతత్ర యశస్వినః. 3
యథా హ్యే మేణ గచ్ఛన్ న పశ్యంశ్చ వివిధా న్దృమా న్,
నివృత్తమాత్రే దివసే రామ స్సౌమిత్రి మబ్రవీత్. 4

ప్రయాగ మభితఃపశ్య సౌమిత్రే! ధూమ మున్నతమ్,

సీతారాములు అచ్చటికి సమీపంబున మత్తిచెట్టు క్రింద లక్ష్మణుఁడు చక్కఁగా నేర్పఱిచిన పాన్పుఁజూచి యందుఁ బవ్వళించిరి. 33

శత్రువులం దపింపఁజేయునట్టి రాముఁడు లక్ష్మణుఁడుచెప్పిన యుక్తమంబును సంపూర్ణార్థంబు నగుమాట నాదరంబునఁ నాలకించి చిరకాలము వాన ప్రస్థవ్రతము నేయనిశ్చయించి లక్ష్మణునితోఁ గూడఁ బదునాలుగు సంవత్సరంబులును వనవాసంబు నేయఁగోరెను. 34

అంత నప్పుడు ఆరామలక్ష్మణు లుండుస్థలము విజనంబగు వనంబైనను మహాబలశాలులును ధైర్యవంతులును గావున వారలు పర్వతసానువులం దిరుగు సింహంబులుంబోలె భయంబును గాని నొట్టుపాటును గాని యెంతమాత్రమును బొందకుండిరి. 35

ఇది యేఁబదిమూఁడవసర్గము.

ఏఁబదినాలవ సర్గము.

ఆసీతారాలక్ష్మణులు ముప్పురును ఆరాత్రియంతయు నాగొప్పచెట్టు క్రింద నుండి నూర్యుఁడు చక్కఁగా నుదయించిన పిమ్మట బయలుదేతి పోయిరి. 1

ఆధికమయినకీర్తిగల యాసీతారామలక్ష్మణులు గొప్పవనంబుఁ బ్రవేశించి ఆచ్చటచ్చట నిదివఱ కెప్పుడును జూడని నానావిధ ప్రదేశములను, మనోహరంబులగు నవాంతరదేశంబులనుం జూచుచు యమునానది భాగీరథి యగు గంగానదితో సంగమించు ప్రదేశంబునఁగూర్చి పోయిరి. 2, 3

ఆరాముఁడు కష్టము లేకుండునట్లు మెల్లగా నడచుచు నానావిధంబులగు వృక్షంబులం జూచుచునుం బోయి స్రాగ్దితిరుగఁగానే లక్ష్మణుంజూచి యిట్లని చెప్పెను. 4

లక్ష్మణుఁడా! ప్రయాగక్షేత్రమునకుఁ జుట్టును భగవంతుఁడగు నగ్ని

అగ్నే ర్భగవతశ్చేతుం మన్యే సన్నిహితో మునిః. ౫

నూనం ప్రాప్తాః స్మ సమ్భేదం గఙ్గాయమునయో ర్వయమ్,
తథాహి శ్రూయతే శబ్దో వారిణో వారిఘట్టితః. ౬

దారూణి పరిభిన్నాని వనజైరుపజీవిభిః,
భరద్వాజాశ్రమే చైతే దృశ్యన్తే వివిధా ద్రుమాః. ౭

ధన్వినౌ తౌ సుఖం గత్వా లమ్బమానే దివాకరే,
గఙ్గాయమునయో స్సన్ధౌ ప్రాపతు ర్నిలయం మునేః. ౮

రామ స్తూశ్రమ మాసాద్య త్రానయ న్మృగపక్షిణః,
గత్వా ముహూర్త మధ్వానం భరద్వాజ ముపాగమత్. ౯

తత స్తూశ్రమ మాసాద్య మునే ర్దర్శన కాఙ్క్షిణౌ,
సీతయాఽనుగతౌ వీరౌ దూరా దేవాఽవతస్థతుః. ౧౦

స ప్రవిశ్య మహాత్మాన మృషిం శిష్యగణై ర్వృతమ్,
సంశితవ్రత మేకాగ్రం తపసా లబ్ధచక్షుషమ్. ౧౧
వవన్దాగ్నిహోత్రం దృష్ట్వైవ మహాభాగం కృతాఞ్జలిః,
రామ స్సామిత్రిణా సార్ధం సీతయా చాభ్యవాదయత్. ౧౨

న్యవేదయత చాత్మానం తస్మై లక్ష్మణపూర్వజః,

హోత్రుని ధ్వజంబగు ధూమంబు గ్రమ్మియున్నది చూడుము. కావున భరద్వాజమహాముని మనకు సమీపంబునఁ నె యున్నాఁడని తలంచుచున్నాను.౫

మన మిప్పుడు నిశ్చయముగా గంగాయమునాసంగమక్షేత్రంబునకు వచ్చినాము. జలంబుల పరస్పరఘట్టనంబునం గలుగుధ్వనియును వినఁబడుచున్నది చూడుము. ౬

ఏన్యంబులగు వృక్షములు మొదలగు వానిచే జీవించుచుండువారలు నటికి పడవేసిన మ్రానులున్నవి చూడుము. మఱియు భరద్వాజాశ్రమంబునందు ఋషులచేఁ జక్కఁగా సంస్కరింపఁబడిన నానావిధవృక్షంబులున్నవి చూడుము. అని రాముఁడు లక్ష్మణునితోఁ జెప్పెను. ౭

ధనుర్ధరులగు నారామలక్ష్మణులు, సుఖంబుగా దారి నడచి సూర్యుఁడు వ్రాలునంతకు, గంగాయమునాసంగమస్థలంబునం దున్న భరద్వాజాశ్రమంబునకుఁ జేరిరి. ౮

అంత రాముఁడు ఆశ్రమంబు ప్రవేశించి, తనయద్భుతాకారంబుఁ జూచి మృగపక్షులు బెదరఁ, గొంచెముదూరము పోయి భరద్వాజుని సమీపంబుఁ జేరెను. ౯

అంతఁ బరాక్రమశాలులగు నారామలక్ష్మణులు, సీతతోఁ గూడ నాశ్రమంబుఁ బ్రవేశించి భరద్వాజమహాముని దర్శనంబు గోరి సమయంబు దెలియుటకై కొంతసేపు దూరంబునఁ నె కనిపెట్టి యుండిరి. ౧౦

అట్లు రాముఁడు భరద్వాజుఁడున్న గృహంబుం బ్రవేశించి, మహాత్ముఁడును శిష్యసమూహంబులచేఁ బరివేష్టితుండును, దీక్షణంబగు నియమము గలవాఁడును, ధ్యానపరుఁడును, దపోబలంబున జ్ఞానచక్షుస్సు సంపాదించినవాఁడును, మహాభాగుఁడు నగు భరద్వాజమహర్షిని హోమానంతరము సందర్శించి చేమోడ్పు గీలించి దానును లక్ష్మణుఁడును సీతయును నమస్కరించిరి. ౧౧,౧౨

లక్ష్మణుని యన్నయగు రాముఁడు భరద్వాజమహర్షికిఁ దనసంగతిఁ గూడఁ దెలుపుకొ నెను.

పుత్రో దశరథ స్యావాం భగవ! న్రామలక్ష్మణౌ. ౧౩

భార్యా మ మేయం వై దేహీ కల్యాణీ జనకాత్మజా,
మాం చానుయాతా విజనం తపోవన మనిన్దితా. ౧౪

పిత్రా ప్రవ్రాజ్యమానం మాం సౌమిత్రి రనుజ్ఞ ప్రియః,
అయ మన్వగమ ద్భ్రాతా వన మేవ దృఢవ్రతః. ౧౫
పిత్రా నియుక్తా భగవ న్ప్రవేక్ష్యామ స్తపోవనమ్,
ధర్మ మేవ చరిష్యామ స్తత్ర మూలఫలాశనాః. ౧౬

తస్య తద్వచనం శ్రుత్వా రాజపుత్రస్య ధీమతః,
ఉపానయత ధర్మాత్మా గా మర్ఘ్య ముదకం తతః. ౧౭

నానావిధా నన్నరసా న్వన్యమూలఫలా శ్చయాన్,
తేభ్యో దదా త్ప్రతిపా వాసం చైవా భ్యకల్పయత్. ౧౮

మృగపక్షి భి రాసీనో మునిభి శ్చ సమ న్తతః,
రామ మాగత మభ్యర్చ్య స్వాగతేనా ఽహ తం మునిః. ౧౯

ప్రతిగృహ్య చ తా మర్చా ముపవిష్టం స రాఘవమ్,
భరద్వాజో ఽబ్రవీ ద్వాక్యం ధర్మయు క్త మిదం తదా. ౨౦
చిరస్య ఖలు కాకుత్స్థ! పశ్యామి త్వా మిహా ఽగతమ్,

శ్రుతం తవ మయా చేదం వివాసన మకారణమ్. ౨౧

భగవంతుఁడవగు భరద్వాజుఁడా! మేము దశరథునిపుత్రులము. రామ లక్ష్మణు లనంబడువారలము. ౧౩

కల్యాణియగు నీబిడ నాభార్య. జనకమహారాజుకూఁతు రయిన సీత. ఈబిడ యనిందిత కావున, నేను విజనంబగు తపోవనంబునకు వచ్చుచున్నను నన్ను వెంబడించి వచ్చినది. ౧౪

దృఢవ్రతుఁడను దమ్ముఁడును ప్రియుఁడు నగు నీలక్ష్మణుఁడు నేను దండ్రిపనుపున నడవికి రాఁగా, వనంబునకై నన్ను వెంబడించి వచ్చినాఁడు.

భగవంతుఁడవగు భరద్వాజుఁడా! మేము తండ్రిపనుపునఁ దపోవనంబునకుఁ బోయెదము. ఆచ్చటఁ దపోవనంబున గడ్డలను ఫలంబులను దినుచు ధర్మంబునె యాచరింపుచుండెదము. అని రాముఁడు భరద్వాజునితోఁ జెప్పెను. ౧౬

ధర్మాత్ముఁడగు భరద్వాజుఁడు, బుద్ధిమంతుఁడగు నారాచలోమరుఁడ యిన యారాముఁడు చెప్పినమాటను విని యంత మధుపర్కమునకై గోవు ను అర్ఘ్యజలంబునుం దెచ్చెను. ౧౭

తపస్వియగు భరద్వాజుఁడు, ఆసీతారాములక్ష్మణులకు ఆడవియందుఁ గల్గిన మూలఫలంబులు మొదలగు నానావిధంబులయిన యన్నంబుల నొసంగి వారలకు రాత్రిఁ బరుండుటకు వాసస్థానంబు నేర్పఱిచెను. ౧౮

భరద్వాజమహాముని చుట్టును మృగపక్షులచేతను మునులచేతనుం బరివేష్టితుఁడై, రాముని "నీకు స్వాగతం బగుఁగాక" యని పూజించి యటుపిమ్మట నతనిఁ జూచి యిట్లని చెప్పెను. ౧౯

ఆపూజం బ్రతిగ్రహించి సుఖోపవిష్టుఁడై యున్న రాముం జూచి యప్పుడు భరద్వాజుఁడు ధర్మయుక్తంబగు నీమాటం జెప్పెను. ౨౦

రాముఁడా! నాకు బహుకాలమునకు ఇచ్చటికి వచ్చిన నిన్నుం జూడం గల్గినది.

నిన్ను దశరథుఁడు నిష్కారణంబుగా నడవికిఁ బంపుటనుంగూడ నేను విన్నాను. ౨౧

అవకాశో వివిక్తోఽయం మహానద్యో సమాగమే,
పుణ్య శ్చ రమణీయ శ్చ వస త్వీహ భవా న్సుఖమ్. ౨౨

ఏవ ముక్త స్తు వచనం భరద్వాజేన రాఘవః,
ప్రత్యువాచ శుభం వాక్యం రామ సర్వహితే రతః. ౨౩
భగవ! న్నిత ఆసన్నగ పౌరజానపదో జనః,

సుదర్శ మిహ మాం ప్రేక్ష్యమన్యేఽహమిమ మాశ్రమమ్. ౨౪
ఆగమిష్యతి వై దేహీం మాం చాపి ప్రేక్షకో జనః,

అనేన కారణే నాహ మిహ వాసం న రోచయే. ౨౫
ఏకా న్తే పశ్య భగవ! న్నాశ్రమస్థాన ముత్తమమ్,
రమేత యత్ర వై దేహీ సుఖార్హా జనకాత్మజా. ౨౬

ఏత చ్ఛ్రుత్వా తు వాక్యం భరద్వాజో మహామునిః,
రాఘవస్య తతో వాక్య మర్థగ్రాహక మబ్రవీత్. ౨౭
దశక్రోశ ఇత స్తాత! గిరి ర్యత్ర నివర్తసే,
మహర్షి సేవితగ పుణ్య స్సర్వత స్సుఖదర్శనః. ౨౮
గోలాఙ్గూలానుచరితో వానరర్క్షనిషేవితః,
చిత్రకూట ఇతి ఖ్యాతో గన్ధమాదనసన్నిభః. ౨౯
యావతా చిత్రకూటస్య నర శ్శృఙ్గా ణ్యవేక్షతే,
కల్యాణాని సమాధత్తే న పాపే కురుతే మనః. ౩౦

ఋషయ స్తత్ర బహవో విహృత్య శరదాం శతమ్,

ఈ గంగాయమునానదుల సంగమప్రదేశము వివిక్తమయినది. పుణ్యంబును రమ్యంబును గావున నీ విచ్చట సుఖంబుగా నుండుము. అని భరద్వాజుఁడు రామునితోఁ జెప్పెను. ౨౨

సమస్తప్రాణులకును మేలుసేయుటయం దాసక్తుఁడగు రాముఁడు భరద్వాజమహర్షి చెప్పినమాటను విని సవినయంబుగా నిట్లని బదులు చెప్పెను.

భగవంతుఁడవగు భరద్వాజుఁడా! ఈస్థలము పట్టణవాసిజనులకును గ్రామవాసిజనులకును సమీపముగా నున్నది.

మమ్ముఁ జూడఁగోరునట్టి జనులు ఇచ్చట నన్ను సుఖంబుగాఁ జూడ వచ్చు నని యెంతేగి నన్నును సీతనుఁ జూచుటకై యీయాశ్రమంబునకు వచ్చుచుందురు. అని తలంచుచున్నాను. ౨౪

ఈకారణముచేత నా కీయాశ్రమంబునం దుండుట కిష్టము లేదు.

కావున భగవంతుఁడవగు నీవు జనుల కెవ్వరికిని దెలియనిచోట నెచ్చటనై నను జనకమహారాజుకూఁతురును సుఖం బనుభవింపఁ దగినదియు నగు సీతకు సంతోషంబు గల్గించునట్టి యుత్తమంబగు నాశ్రమంబు నాలోచించి చెప్పుము. అని రాముఁడు భరద్వాజునితోఁ జెప్పెను. ౨౫

భరద్వాజమహాముని రాముఁడు చెప్పినమాటలను విని యంత రాముఁడు గోరినట్టి స్థలంబు దేటపడ నీమాటం జెప్పెను. ౨౬

నాయనా! ఇచ్చటికిఁ బదికోసులదూరంబున మహర్షిసేవితంబును, పవిత్రంబును, అంతటను రమణీయంబును గొండమొచ్చులును వానరంబులును భల్లూకంబులును గలదియును, గంధమాదనంబునకు సాటివచ్చునదియు నగు చిత్రకూటంబనుపర్వతంబున్నది.అందు నీవు నివసింపవచ్చును. ౨౭,౨౮

మనుష్యుఁ డెప్పుడు చిత్రకూటపర్వతమునిఖరంబులం జూచునో యప్పుడె యతనికిఁ బాపబుద్ధి పదలి మంగళకరంబులగు కార్యములయందే బుద్ధి జనించును. ౩౦

ఆచిత్రకూటపర్వతమునం దసేకులు ఋషులు క్రీడించినట్లు ఆశ్రమం

తపసా దివ మారూఢాగ కపాలశిరసా సహ. 30

ప్రవివిక్త మహం మన్యే తం వాసం భవత స్సుఖమ్,
ఇహ వా వనవాసాయ వస రామ! మయా సహ. 3౯

స రామం సర్వకామైస్తం భరద్వాజగ ప్రియాతిథిమ్,
స భార్యం సహ చ భ్రాత్రా ప్రతిజగ్రాహ ధర్మవిత్. 33
తస్య ప్రయాగే రామస్య తం మహర్షి ముపేయుషగ,
ప్రపన్నా రజనీ పుణ్యా చిత్రాగ కథయతగ కథాగ. 3౪

సీతాతృతీయగ కాకుత్స్థగ పరిశ్రాన్త స్సుఖోచితగ,
భరద్వాజాశ్రమే రమ్యే తాం రాత్రి మవస త్సుఖమ్. 3౫
ప్రభాతాయాం రజన్యాన్తు భరద్వాజ ముపాగమత్,
ఉవాచ నరశార్దూలో మునిం జ్వలిత తేజసమ్. 3౬
శర్వరీం భగవ! న్నద్య సత్యశీల! తవాశ్రమే,
ఉషితాగ స్మేహ వసతి మనుజానాతు నో భవాన్. 3౭

రాత్ర్యాం తు తస్యాం వ్యుష్టాయాం భరద్వాజో ఽబ్రవీదిదమ్,
మధుమూలఫలోపేతం చిత్రకూటం వ్రజేతి హ. 3౮

వాస మాపయికం మన్యే తవ రామ! మహాబల!,

బునఁ గపాలాసనంబు వేయుటవలనఁ దలలోనివెండ్రుకలుఁ బర్ణంబును వీడి కపాలముమాత్రము మిగులునట్లు మహాతపంబు గావించి సశరీరంబుగా స్వర్గంబునకుఁ బోయిరి. 30

రాముఁడా! ఆచిత్రకూటము మిక్కిలియు విజనమయినది. నీ కచ్చట సుఖంబుగానుండునని తోఁచుచున్నది.ఆట్లుగాదేని యిచ్చటనై ననునాతోఁ గూడ నివసింపుచు నీవనవాసవ్రతమును నిర్వర్తించుకొనుము. అని భరద్వాజుఁ డు రామునితోఁ జెప్పెను. 31

భర్ద్వాజుఁడగు నాభరద్వాజుఁడు రామునకును సీతకును లక్ష్మణునకును వారు కోరిన యుపచారంబు లన్నియుఁజేసి సంతోషము గల్గించెను. 33

అట్లు ప్రయాగయందు రాముఁడు ఆభరద్వాజమహర్షి సమీపంబునం గూర్చుండి యయ్యె మాటలం జెప్పుచుండఁగా, బవిత్రంబగు రాత్రి వచ్చినది. 34

సుఖోచితులగు నాసీతారామలక్ష్మణులు పరిశ్రాంతులై రమణీయంబగు నాభరద్వాజాశ్రమంబుసంగు ఆరాత్రి యంతయు సుఖంబుగా నుండిరి. 35

పురుషశ్రేష్ఠుఁడగు రాముఁడు తెల్లవాఱఁగానే కాంతిచేఁ బ్రకాశించుచున్న భరద్వాజమహాముని యొద్దకు వచ్చి యిట్లని చెప్పెను. 36

సత్యస్వభావుఁడవు భగవంతుఁడవగు భరద్వాజుఁడా! మే మీరాత్రి యంతయు నీయాశ్రమమున నుంటిమిగదా? ఇంక నీ వానతిచ్చిన వాసస్థానంబునకుం బోయెదము. అనుజ్ఞ యొసంగుము. అని రాముఁడు భరద్వాజునితోఁ జెప్పెను. 37

ఆరాత్రి కడచినపిమ్మట భరద్వాజుఁడు రాముంజూచి, "నేనె మూలంబుల ఫలంబులు మున్నగువానిచే సమృద్ధంబగు చిత్రకూటంబునకుఁ బొమ్ము" అని చెప్పెను. 38

మహాబలుఁడవగు రాముఁడా! ఆచిత్రకూటపర్వతము నీకు యుక్తమయిన వాసస్థానమని తలంచుచున్నాను.

నానానగగణోపేతః కిన్నరోరగసేవితః. 3౯
మయూరనాదాభిరుతో గజరాజనిషేవితః,
గమ్యతాం భవతా శైల శ్చిత్రకూట స్స విశ్రుతః. ౪౦
పుణ్య శ్చ రమణీయ శ్చ బహుమూలఫలాయుతః,
తత్ర కుఞ్జరయూథాని మృగయూథాని చాభితః. ౪౧
విచరన్తి వనా న్తేఽస్మిం స్తాని ద్రక్ష్యసి రాఘవ!,

సరిత్ప్రస్రవణప్రస్థా న్గదీకన్దరనిర్ఝరా న్. ౪౨
చరతస్సీతయా సార్ధం నన్దిష్యతి మన స్తవ,

ప్రహృష్టకోయష్టికకోకిలస్వనై
ర్నినాదితం తం వసుధాధరం శివమ్,
మృగై శ్చ మత్తై ర్బహుభి శ్చ కుఞ్జరై
స్సురమ్య మాసాద్య సమావసాశ్రమమ్. ౪౩

ఇతి శ్రీమదయోధ్యాకాణ్డే చతుఃపఞ్చాశ స్సర్గః. ౫౪.

పఞ్చపఞ్చాశ స్సర్గః.

ఉషిత్వా రజనీం తత్ర రాజపుత్రా వరిన్దమా,
మహర్షి మభివా ద్యాథ జగ్మతు స్తం గిరిం ప్రతి. ౧

తేషాం చైవ స్వస్త్యయనం మహర్షి స్స చకార హ,
ప్రస్థితాం శ్చైవ తా న్పేక్ష్య పితా పుత్రాని వాన్వగాత్. ౨

నీవు నానావిధవృక్షసమూహంబులతోఁ గూడినదియును గిన్నరోరగ సేవితంబును మయూరధ్వనులతో నొప్పుచున్నదియును ఉత్తమంబులగు సేనులతోఁగూడినదియును బ్రసిద్ధంబును బుణ్యంబును రమణీయంబును పెక్కు గడ్డలును ఫలంబులును గలదియునగు నాచిత్రకూటపర్వతంబునకుఁబొమ్ము. రం

రాముఁడా! ఆచిత్రకూటపర్వతంబున నమగ్యప్రదేశంబునందు ఏనుఁగుల సమూహంబులును బెక్కు జింకలును దిరుగుచుండును. నీవు వానిం జూడఁగలవు. ౪౧

ఆచ్ఛటినదులను సెలయేఱులను గొండసెత్తములను జిన్నగుహలను బెద్ద గుహలను జలప్రవాహంబులను జూచునప్పుడు నీకును సీతకును మిక్కిలియు సంతోషంబు గల్గును. ౪౨

సంతుష్టంబులయి మనోహరంబుగాఁ గూయుచున్న చీకుఁగోక్కెరలతోను గోయిలలతోనుమృగంబులతోను బెక్కుమత్తగజంబులతోను ఒప్పుచున్నదియు సుందరంబును మంగళకరంబు నగు నాచిత్రకూటపర్వతంబుఁ జేరి యం చాశ్రమంబు నిర్మించికొనియుండుము. అని భరద్వాజమహాముని రామునకుం జెప్పెను. ౪౩

ఇది యేఁబదినాలవసర్గము.

ఏఁబదియైదవసర్గము.

శత్రువుల నడఁగఁద్రొక్కంజాలిన రాజపుత్రులగు నారామలక్ష్మణులు అట్లు రాత్రి యంతయు నాభరద్వాజాశ్రమంబున నుండి యంతఁ బ్రాతఃకాలంబున లేచి భరద్వాజమహర్షికి నమస్కరించి, యాచిత్రకూటంబునకుఁ బోవుదారిం బట్టి పోయిరి. ౧

ఆభరద్వాజమహర్షి సీతారామలక్ష్మణులకు మంగళాశీర్వాదంబు లొసంగెను. అంత వారలు పయనం బగుటంజూచి తండ్రి కొడుకులను వెంబడించునట్లు తాను వారల వెంబడించెను. ౨

తతః ప్రచక్రమే వక్తుం వచనం స మహామునిః,
భరద్వాజో మహా తేజా రామం సత్యపరాక్రమమ్. 3

గఙ్గాయమునయో స్సన్ధి మాసాద్య మనుజర్షభౌ,
కాలిన్దీ మనుగచ్ఛేతాం నదీం పశ్చాన్ముఖాశ్రితామ్. ౪

అథాఽసాద్య తు కాలిన్దీం శీఘ్రస్రోతస మాపగామ్,
తస్యా స్తీర్థం ప్రచరితం పురాణం ప్రేక్ష్య రాఘవౌ. ౫
తత్ర యూయం ప్లవం కృత్వా తర తాంశుమతీం నదీమ్,

తతో న్యగ్రోధ మాసాద్య మహా న్తం హరితచ్ఛదమ్. ౬
విమృద్ధం బహుభి ర్వృక్షై శ్శాశ్వతం సిద్ధోపనేవితమ్,
తస్మై సీతాఽఞ్జలిం కృత్వా ప్రయుఞ్జీ తాశిష శ్శివాః. ౭

సమాసాద్య తు తం వృక్షం వసే ద్వాఽతిక్రమేత వా,

క్రోశమాత్రం తతో గత్వా నీలం ద్రక్ష్యథ కాననమ్. ౮
పలాశబదరీమిశ్రం రమ్యం పఞ్చ శ్చ యోజనైః,

స పన్థా శ్చిత్రకూటస్య గత స్సుబహుశో మయా. ౯
గమ్యో మార్దవయుక్త శ్చ వనదావై ర్వివర్జితః,

ఇతి పన్థాన మావేద్య మహర్షి స్స న్యవర్తత. ౧౦

అంత, మహాప్రభావుఁడగు భరద్వాజమహాముని ఎచ్చటను వ్యర్థము కాని పరాక్రమంబు గల రామునిం జూచి యీమాటఁ జెప్ప నారంభించెను. 3

పురుషశ్రేష్ఠులగు రామలక్ష్మణులారా! మీరు మొదట గంగాయమునాసంగమస్థలమునకుఁ బోయి యచ్చట గంగానదీజలవేగముచేతఁ దిరుగుపాటు నొంది కొంచెము పడమరతట్టుగాఁ బాఱుచున్న యమునను సనుసరించి పొండు. ర

రామలక్ష్మణులారా! మీర లంత యమునానది పడిగల్లి పాఱుచుండు స్థలమునకుఁ బోయి యందు పురాతనంబును జనుల కెప్పుడును దాఁటెడు స్థలంబునగు నేవుఁ జేరి యచ్చటఁ జెప్ప నిర్మించుకొని యమునానదిని దాఁటుఁడు. ఱ

అంత నచ్చటఁ బచ్చనియాకులు గలదియుఁ జుట్టును బెక్కు వృక్షంబులఁ బరివేష్టితంబును సిద్ధనేవితంబు నగు శ్యామంబను నొక్క పెద్ద మఱ్ఱిచెట్టు గలదు సీతాదేవి దానికి మ్రొక్కి తనకోర్కి లీడేఱునట్లు ప్రార్థించుకొనునలయును. ఒ,ఒ

ఆమఱ్ఱిచెట్టుఁ జేరి సీత యలసియుండునేని యచ్చటనే కొంతసేపు విశ్రమింపవచ్చును. లేనిచో బోవచ్చును.

అంత నొక్కకోసుదూరము పోయినపిమ్మటఁ బలాశవృక్షములతోను రేగుచెట్లతోను యమునాతీరంబునంబుట్టిన వెదుళ్లతోనుం గూడి రమణీయంబైనల్లఁగా నుండు నొక్కయడవిం జూడఁగలరు. ర

అది చిత్రకూటపర్వతమునకుఁ బోవునట్టిమార్గము నేనామార్గంబునను బెక్కుమార్లు చిత్రకూటంబునకుఁ బోయియున్నాను. అది రమ్యంబుగను నడచుటకు మెత్తఁగాను కార్చిచ్చుబాధ లేకయు నుండును. అని భరద్వాజమహర్షి రామునకుఁ జెప్పెను. ఴ

ఆభరద్వాజమహర్షి యీప్రకారముగా రామునకుఁ జిత్రకూటపర్వతంబునకుఁ బోవుమార్గంబుఁ జెప్పి యంతఁ దానాశ్రమంబునకుఁ బోయెను.౧౦

అభివాద్య త థేత్యుక్త్వా రామేణ వినివ ర్తితః,

ఉపావృత్తే మునౌ తస్మి న్రామో లక్ష్మణ మబ్రవీత్. ౧౧

కృతపుణ్యా స్మ సౌమిత్రే! ముని ర్య న్నోఽనుకమ్పతే,

ఇతి తౌ పురుషవ్యాఘ్రౌ మన్త్రయిత్వా మనస్వినౌ. ౧౨
సీతా మే వాగ్రత కృత్వా కాళిన్దీం జగ్మతు ర్నదీమ్,

అథాఽసాద్య తు కాళిన్దీం శీఘ్రస్రోతోవహాం నదీమ్. ౧౩
చిన్తా మాపేదిరే సర్వే నదీజలతితీర్షవః,

తౌ కాష్ఠసఙ్ఘాత మథో చక్రతు స్సుమహాప్లవమ్. ౧౪
శుష్కై ర్వంశై స్సుమా స్తీర్ణ ముశీరై శ్చ సమావృతమ్,

తతో వేతసశాఖా శ్చ జమ్బ్వాశాఖా శ్చ పీర్యవాఞ్. ౧౫
చకార లక్ష్మణ శ్చిత్వా సీతాయా స్సుఖ మాసనమ్,

తత్ర శ్రియ మివాచిన్త్యాం రామో దాశరథిః ప్రియామ్. ౧౬
ఈష త్సంలజ్జమానాం తా మధ్యారోపయత ప్లవమ్,

పార్శ్వే చ తత్ర వైదేహ్యా వసనే భూషణాని చ. ౧౭
ప్లవే కఠినకాజం చ రామ శ్చక్రే సహాయుధైః,
ఆరోప్య సీతాం ప్రథమం సఙ్ఘాటం పరిగృహ్య తౌ. ౧౮
తతః ప్రతేరతు ర్యత్తౌ వీరౌ దశరథాత్మజౌ,

రాముఁడును, ఆభరద్వాజమహర్షికి నమస్కరించి "ఆలాగే పాం" డని వీడుకొలిపెను.

ఆభరద్వాజమహాముని యాశ్రమంబుసకుఁ బోయినపిమ్మట రాముఁడు లక్ష్మణుం జూచి యిట్లని చెప్పెను. ౧౧

లక్ష్మణుఁడా! భరద్వాజమహాముసికి మనయందు దయ గల్గియున్నది. కావున మనము పుణ్యవంతుల మని తోఁచుచున్నది.

పురుషశ్రేష్ఠులును ధైర్యనంతులు నగు నారామలక్ష్మణులు ఈప్రకారముగా నాలోచించుకొనుచు, సీతాదేవినే ముందిడుకొని యమునానదికిం బోయిరి. ౧౨

ఆంత శీఘ్రముగాఁ బాఱునట్టి యమునానదియొద్దఁ బోయినంతనె ఆసీతారామలక్ష్మణు లందఱును "దీని నెట్లు దాఁటఁగలము" అని చింతనొందిరి. ౧౩

ఆంత నారామలక్ష్మణులె కొయ్యలం దీసి వానికి ఎండినవెదుళ్లను జతపఱచి, దారముసకు బదులుగా నట్టివేళ్లతోఁ గట్టి, పెద్దతెప్పగాఁ జేసిరి. ౧౪

ఆంత పరాక్రమవంతుఁడగు లక్ష్మణుఁడు ప్రబ్బలితీఁగెలను నేరెడు కొమ్మలను నఱికి వానిచే నాతెప్పపై సీతకు సుఖకరంబగు నాసనంబునొకటి నిర్మించెను. ౧౫

ఆచ్చట దశరథపుత్రుఁడగు రాముఁడు లక్ష్మీయుం బోలె నచింత్యంబగు సౌందర్యంబు గలదియుఁ గొంచెము సిగ్గుపడుచున్నదియు నగు తనప్రియురాలిని తెప్పపై నెక్కించెను. ౧౬

రాముఁడు ఆతెప్పపై సీతప్రక్కను, ఆబిడవస్త్రంబులను సొమ్ములను గుద్దలిని మేఁకతోలు గప్పినపుటికను ఆయుధంబులను ఉంచెను. ౧౭

ఆంత దశరథునికొడుకులును బరాక్రమవంతులు నగు నారామలక్ష్మణులు మొదట సీతను తెప్పపై నెక్కించి ఆటుపిమ్మటఁ దాము తెప్ప నెక్కి ప్రయత్నంబున యమునానదిని దాఁటిరి. ౧౮

కాళిన్దీమధ్య మాయాతా సీతా త్వేనా మవన్దత. ౧౯

స్వస్తి దేవి! తరామి త్వాం పారయే న్మే పతి ర్వ్రతమ్,
యక్ష్యే త్వాం గోసహస్రేణ సురాఘటశ తేన చ. ౨౦

స్వస్తి ప్రత్యాగతే రామే పురీ మిక్ష్వాకుపాలితామ్,

కాళిన్దీ మథ సీతా తు యాచమానాకృతాఞ్జలిః. ౨౧
తీరమే వాభిసమ్ప్రాప్తా దక్షిణం వరవర్ణినీ,

తతర ప్లవే నాంశుమతీం శీఘ్రగా మూర్మిమాలినీమ్. ౨౨
తీరజై ర్బహుభి ర్వృక్షై స్సన్తేరు ర్యమునాం నదీమ్,

తే తీర్ణా ప్లవ ముత్సృజ్య ప్రస్థాయ యమునావనాత్. ౨౩
శ్యామం న్యగ్రోధ మాసేదు శ్శీతలం హరితచ్ఛదమ్,

న్యగ్రోధం త ముపాగమ్య వై దేహీ వాక్య మబ్రవీత్. ౨౪
నమ స్తేఽస్తు మహావృక్ష! పారయే న్మే పతి ర్వ్రతమ్,
కౌసల్యాం చైవ పశ్యేయం సుమిత్రాం చ యశస్వినీమ్. ౨౫

ఇతి సీతాఽఞ్జలిం కృత్వా పర్యగచ్ఛ ద్వనస్పతిమ్,

సీతాదేవి తెప్ప యమునానదిమధ్యప్రదేశంబుఁ జేరినంతనె యమునానదికి ఈప్రకారముగా నమస్కారంబు చేసెను. ౧౯

యమునాదేవీ! నే నిస్వాడు నిన్ను దాఁటుచున్నాను. నాకు మంగళము గలుగుఁగాక. నాపెనిమిటి వనవాసవ్రతంబును నిర్వర్తించుకొనునేని నేను నీకు వెయ్యావులను నూఱుమద్యభాండంబుల నొసంగి పూజించెదను.

రాముఁడు సుఖంబుగ మరల నిక్ష్వాకువంశ్యులగురాజులచేఁ బాలింపఁబడునట్టి యయోధ్యాపురంబునకు రాఁగానే నీకు వెయ్యావులను నూఱు మద్యభాండంబులు నొసంగి పూజచేసెదను. అని సీతాదేవి యమునానదిం బ్రార్థించినది.

అంత నట్లు ఉష్ణకాలంబున సుఖశీతలమును శీతకాలమున సుఖోష్ణంబునగు సంగము గలిగి భర్తయం దనురాగముగల యుత్తమవనితయగు సీతాదేవి, చేమోడ్పు గీలించి యమునానదిం బ్రార్థింపుచునే దక్షిణపుగట్టుం జేరినది. ౨౧

ఆ ట్లాసీతారామలక్ష్మణులు తీరంబులం బుట్టిన చెట్టులంగొట్టి తెప్ప గట్టుకొని సూర్యునికొమార్తెయు శిష్యుఁగాఁ బొందుసదియు మిక్కిలియు నలలుగలదియునగు యమునానదిని దాఁటిరి. ౨౨

ఆసీతారామలక్ష్మణులు అట్లు యమునానదిని దాఁటి తెప్పను విడిచి యమునానదీతీరముసందలి ఎనంబుననుండి పయనంబయి పోయి పచ్చనియాకులు గల్గి చల్లగా నుండు శ్యామంబను మఱ్ఱిచెట్టునొద్దకుఁ బోయిరి. ౨౩

సీతాదేవి యామఱ్ఱిచెట్టునొద్దకుఁబోయి యిట్లని ప్రార్థించినది. ౨౪

మహావృక్షమవగు శ్యామమా! నీకు సమస్కరించెదను. నాపెనిమిటి వనవాసవ్రతంబును సమాప్తి నొందింపవలయును. నేను మరలఁ గౌసల్యను మహాకీర్తిశాలినియగు నుమిత్రనుం జూతునుగాక. ౨౫

ఇట్లు ప్రార్థించి సీతాదేవి చేమోడ్పు గీలించి ఆశ్యామవృక్షంబునకుఁ బ్రదక్షిణంబుచేసెను.

అవలోక్య తత స్సీతా మాయాచన్తీ మనిన్దితామ్. 28
దయితాం చ విధేయాం చ రామో లక్ష్మణ మబ్రవీత్,

సీతా మాదాయ గచ్ఛ త్వ మగ్రతో భరతాగ్రజ. 29
పృష్ఠతో2హం గమిష్యామి సాయుధో ద్విపదాం వర!,

య ద్య త్ఫలం ప్రార్థయతే పుష్పం వా జనకాత్మజా. 30
త త్త త్ప్రదద్యా వై దేహ్యో యత్రా2స్యా రమతే మనః,

గచ్ఛతో2స్య తయో ర్మధ్యే బభూవ జనకాత్మజా. 31
మాతఙ్గయో ర్మధ్యగతా శుభా నాగవధూ రివ,

ఏకైకం పాదపం గుల్మం లతాం వా పుష్పశాలినీమ్. 32
అదృష్టపూర్వాం పశ్యన్తీ రామం పప్రచ్ఛ సా2బలా,

రమణీయా స్వభావిథా న్వాదపా న్కు ను మోత్కటా. 33
సీతావచనసంరబ్ధ ఆనయామాస లక్ష్మణః,

విచిత్రవాలుకజలాం హంససారసనాదితామ్. 34
రేమే జనకరాజస్య సుతా ప్రేక్ష్య తదా నదీమ్,

క్రోశమాత్రం తతో గత్వా భ్రాతరౌ రామలక్ష్మణౌ. 35
బహూన్యేథాన్య లగాన్హత్వా చేరతు ర్యమునావనే.

విహృత్య తే బర్హిణవూగనాదితే
శుభే వనే వానరవారణాయుతే,

అంత రాముఁడు ఆట్లు కోర్కులం బ్రార్థించుచున్నదియును సనింది తయును బ్రియురాలును దనకు విధేయురాలు నగు సీతాదేవిఁజూచి సీతాదేవి కలసట గలుగలేదని యెఱింగి లక్ష్మణుం జూచి యిట్లని చెప్పెను. ౨౬

భరతునితమ్ముఁడవుఁ బురుష్రశ్రేష్ఠుఁడవునగు లక్ష్మణుఁడా! సీతను వెంటఁ బెట్టుకొని నీవు ముందు పొమ్ము. నే నాయుధధరుఁడ నై మీయిద్దఱివెంట వచ్చెదను. ౨౭

సీత పండును గాని పుష్పమును గాని దేనిఁ గోరునో దేనిం జూచి సంతసించునో దాని నంతయుఁ దీసికొవచ్చి సీత కిమ్ము అని రాముఁడు లక్ష్మణునితోఁ జెప్పెను. ౨౮

అప్పు డారామలక్ష్మణుల నమమం బోవుచున్న సీతాదేవి మగయేనుం గుల సడుమనున్న సుందరమయిన యూఁడేనుంగువలె నుండెను. ౨౯

సీత మున్ను దా నెప్పుడునుం జూడని వృక్షమును గాని చిన్నచెట్టును గాని మంచిపూలుగల తీఁగెనుగానిచూచినప్పుడు రాము నడుగుచుండెను. ౩౦

లక్ష్మణుఁడు సీత యడిగినంతనె త్వరితుఁడై సుందరంబులును నానా విధంబులు నగు పూలతో నిండిన మండెలను విఱిచి సీతకుఁ దెచ్చి యిచ్చు చుండెను. ౩౧

అప్పుడు జనకమహారాజుకొమార్తె యగు సీతాదేవి సుందరమయిన యిసుకయును నీళ్లును గలదియును మధురంబుగాఁ గూయు హంసపక్షులతోను సారసపక్షులతోనుం గూడినదియు నగుయమునానదిం జూచి సంతోషించెను.

అంత నన్నదమ్ములగు నారామలక్ష్మణులు యమునాతీరవనంబున నొక్క కోసువఱకుఁ బోయి భక్ష్యంబులను మృగంబులం బెక్కులం జంపి భక్షించిరి. ౩౩

అంతటికష్టంబు సంభవించినను ధైర్యంబు నొందని యాసీతారామ లక్ష్మణులు మధురంబుగా ధ్వనించు నెమళ్లతోను గోఁతులతోను గజంబుల

సమం నదీవప్ర ముపేత్య సమ్మతం
నివాస మాజగ్ము రదీనదర్శనాః. 38

ఇతి శ్రీమదయోధ్యాకాణ్డే పఞ్చపఞ్చాశ స్సర్గః. ౫౫.

షట్పఞ్చాశ స్సర్గః.

అథ రాత్ర్యాం వ్యతీతాయా మవసు ప్త మనన్తరమ్,
ప్రబోధయామాస శనై ర్లక్ష్మణం రఘునన్దనః. ౧
సౌమిత్రే! శృణు వన్యానాం వల్గు వ్యాహరతాంస్వనమ్,
సంప్రతిష్ఠామహే కాలః ప్రస్థానస్య పరన్తప!. ౨

స సుప్త స్సుయే భ్రాత్రా లక్ష్మణశ్చ ప్రబోధితః,
జహౌ నిద్రాం చ తన్ద్రీం చ ప్రసక్తం చ పథిశ్రమమ్. ౩

తత ఉత్థాయ తే సర్వే స్పృష్ట్వా నదాన్యా శ్శివం జలమ్,
పన్థాన మృషిణాఽఽదిష్టం చిత్రకూటస్య తం యయుః. ౪

తత స్సంప్రస్థితః కాలే రామ సౌమిత్రిణా సహ,
సీతాం కమలపత్రాక్షీ మిదం వచన మబ్రవీత్. ౫

ఆదీప్తానివ వై దేహి! సర్వతశ్చ పుష్పితా న్నగాన్,
సైవ్యైః పుష్పైః కింశుకాన్ పశ్య మాలిన శ్శిశిరాత్యయే. ౬

లోనుం గూడిన యడవియందు విహరించి మిట్టపల్లములు లేని యేటిగట్టుఁ జేరి తమకు సమ్మతంబగు చోటం బరుండిరి. 38

ఇది ఏఁబదియైదవ సర్గము.

ఏఁబదియాఱవసర్గము.

అంతఁ దెల్లవాటినవెనుక రాముఁడు తాను నిద్రించి లేచినపిమ్మటఁ గొంచెము నిదురించినలక్ష్మణుని మెల్లఁగా మేలుకొలిపెను. 1

శత్రువులం దపింపఁజేయునట్టి లక్ష్మణుఁడా! ఆడవియందుఁ బుట్టిన పత్తులు మనోహరంబుగాఁ గూయుచున్నవి చూడుము. మన మింక బయలుదేఱవలయును. బయలుదేఱవలసిన సమయంబు వచ్చినది. అని రాముఁడు లక్ష్మణుని మేలుకొలిపెను. 2

అట్లు నిద్రవోవుచుండిన లక్ష్మణుఁడు రామునిచే యథాకాలంబున మేలుకొలుపంబడి నిద్రను సోమరితనమును మార్గాయాసంబునుం బరిత్యజించెను. 3

అంత సీతారామలక్ష్మణులు మువ్వురును లేచి శివంబగు నదీజలంబునఁ బ్రాతఃకాలంబునందుఁ జేయవలసిన స్నానాదికార్యంబుల నిర్వర్తించుకొని భరద్వాజమహర్షిచెప్పినట్లు చిత్రకూటపర్వతమార్గంబుఁ బట్టి పోయిరి.

అంత రాముఁడు సరియైన సమయంబునం బయనమయి పోవుచు లక్ష్మణునిఁ దామరపూఁతేకులంబోలు కండ్లు గల సీతనుం జూచి యిట్లని చెప్పెను. 4

సీతా! వసంతర్తువునందుఁ జక్కఁగా విరియఁబూచి యుండుటచే నిప్పుడగిలి మండునట్లున్నవియుఁ, బూలమాలికలు వేసికొనునట్లు చూపట్టుచున్నవియు నగు పలాశవృక్షంబులం జూడుము. 5

పశ్య భల్లాతకాన్ ఫుల్లా న్నరై రనుపసేవితాన్,
ఫలపత్రై ర్వనతా న్మూనం శక్ష్యామి జీవితుమ్. ౭

పశ్య ద్రోణప్రమాణాని లంబమానాని లక్ష్మణ!,
మధూని మధుకారీభి స్సంభృతాని నగే నగే. ౮

ఏష క్రోశతి నద్యూహ స్తం శిఖీ ప్రతికూజతి,
రమణీయే వనోద్దేశే పుష్పసం స్తరసంకటే. ౯

మాతఙ్గయూథానుసృతం పక్షిసంఘానునాదితమ్,
చిత్రకూట మిమం పశ్య ప్రవృద్ధశిఖరం గిరిమ్. ౧౦

నమభూమితలే రమ్యే ద్రుమై ర్బహుభి రావృతే,
పుణ్యే రంస్యామహే తాత! చిత్రకూటస్య కాననే. ౧౧

తత స్తౌ పాదచారేణ గచ్ఛన్తౌ సహసీతయా,
రమ్య మాసేదతు శ్శైలం చిత్రకూటం మనోరమమ్. ౧౨

తస్తు పర్వత మాసాద్య నానాపక్షిగణాయుతమ్,
బహుమూలఫలం రమ్యం సంపన్నం సరసోదకమ్. ౧౩

మనోజ్ఞో ఽయం గిరి స్సౌమ్య! నానాద్రుమలతాయుతః,
బహుమూలఫలో రమ్య స్సాధ్వీజనగ ప్రతిభాతి మే. ౧౪

మునయ శ్చ మహాత్మానో వస న్త్యస్మిన్ శిలోచ్చయే,
అయం వాసో భవే త్తావ దత్ర సౌమ్య! రమేమహి. ౧౫

ఇతి సీతా చ రామ శ్చ లక్ష్మణ శ్చ కృతాఞ్జలిః,
అభిగ మ్యా ఽశ్రమం సర్వే వాల్మీకి మభివాదయన్. ౧౬

చక్కఁగా విరియంబూచినవియు మనుష్యులకుఁ బొందరానివియును బండ్లచేతను బత్రఁబులచేతను పంగియున్నవియు నగు జీడిచెట్లం జూడుము. ఇవన్నియుం నుండుటచే మనమిచ్చట జీవింపవచ్చును. సందియము లేదు. 8

లక్ష్మణుఁడా! తేనెటీఁగలచేఁ గూర్వఁబడి నాలుగుతూములంత తేనె గల తేనెతెట్టెలు ప్రతివృక్షమునంగును వ్రేలుకాడుచున్నవి చూడుము. ౮

నేలపైరాలినపూలచే రమణీయంబయియుండునవ ప్రదేశమునందు ఈ వానకోయిలకూయుచున్నది. దానికినెమలి బదులుకూయుచున్నదిచూడుము. ౯

ఏనుఁగులసమూహముతోఁ గూడినదియును మధురంబుగా ధ్వనించు పక్షులతోఁ గూడినదియును మిక్కిలియుం నున్నతంబులగు శిఖరంబులు గలదియునగు చిత్రకూటపర్వతం బిదిగో కనఁబడుచున్నది చూడుము. ౧౦

నాయనా! మిట్టపల్లములు లేనిదియు మనోహరంబును బహువృక్షంబులు గలదియును బుణ్యంబునగు చిత్రకూటవనంబునం గ్రీడింతము.అని రాముఁడు లక్ష్మణునతోఁ జెప్పెను. ౧౧

అంత సట్లారామలక్ష్మణులు సీతతోఁ గూడఁ గాలినడకం బోవుచు సుందరంబును మనోహరంబునగు చిత్రకూటపర్వతంబు నొందిరి. ౧౨

ఆసీతారామలక్ష్మణులు నానావిధపక్షులతోఁ గూడినదియు నధికంబుగా మూలఫలంబులు గలదియు రమ్యంబును సమృద్ధంబును మంచినీళ్లు గలదియు నగు నాచిత్రకూటపర్వతంబు నొంది "ఈపర్వతంబు మనోహరముగానున్నది. ఇది నానావిధంబులగు వృక్షంబులు లతలును బెక్కుమూలఫలంబులునుంగల్గినది, కావున నిందె సుఖముగా జీవింపవచ్చునని దోఁచుచున్నది. మతియు నీపర్వతంబున,మహాత్ములగు మునులు వాసంబు చేసెదరు. కాఁబట్టి మనకును ఇది వాసస్థానము కావచ్చును. ఇందుఁ గ్రీడింపుచుందము"ఆని పరస్పరము చెప్పుకొనుచు, మువ్వురును వాల్మీకిమహాముని యాశ్రమంబునకుఁ బోయి ఆయనకు నమస్కారంబు చేసిరి. ౧౩-౧౬

తా న్మహర్షి ర్ముదితః పూజయామాన ధర్మవిత్,
ఆస్యతా మితి చోవాచ స్వాగత న్తు నివేద్య చ. ౧౬

తతోఽబ్రవీ న్మహాబాహు ర్లక్ష్మణం లక్ష్మణాగ్రజః,
సంనివేద్య యథాన్యాయ మాత్మాన మృషయే ప్రభుః. ౧౭

లక్ష్మణా! ఽనయ దారూణి దృఢాని చ వరాణి చ,
కురుష్వాఽవసథం సౌమ్య! వా సే మేఽభిరతం మనః. ౧౮

తస్య త ద్వచనం శ్రుత్వా సౌమిత్రి ర్విధాఽ ద్రుమాఽ,
ఆజహార తత శ్చక్రే పర్ణశాలా మరిన్దమః. ౨౦

తాం నిష్ఠితాం బద్ధకటాం దృష్ట్వా రామ స్సుపర్ణనామ్,
శుశ్రూషమాణ మేకాగ్ర మిదం వచన మబ్రవీత్. ౨౧

ఐణేయం మాంస మాహృత్య శాలాంయక్ష్యామ హేవయమ్,
కర్తవ్యం వాస్తుశమనం సౌమిత్రే ! చిరజీవిభిః.

మృగం హత్వాఽఽనయ క్షిప్రం లక్ష్మణేహ శుభేక్షణ!,
కర్తవ్య శ్శాస్త్రదృష్టో హి విధి ర్ధర్మ మనుస్మర. ౨౩

భ్రాతు ర్వచన మాజ్ఞాయ లక్ష్మణ పరవీరహా,
చకార స యథోక్తం చ తం రామగ పునరబ్రవీత్. ౨౪

ధర్మజ్ఞుఁడగు వాల్మీకిమహర్షి, యతిథులు వచ్చినందుకు మిక్కిలియు సంతుష్టుఁడై, యాసీతారామలక్ష్మణులం బూజించి స్వాగతంబుఁ జెప్పి కూర్చుండుఁ డనెను. ౧౭

అంత సమర్థుఁడును మహాబాహుండును లక్ష్మణునకన్నయును రాముఁడు తనసంగతినంతయు యథాక్రమముగా వాల్మీకిమహాముని కిం జెప్పుకొని లక్ష్మణుండూచి యిట్లని చెప్పెను. ౧౮

తిన్ననివాఁడవగు లక్ష్మణుఁడా! దృఢంబులు నుత్తమంబులు నగు మ్రానులంచెచ్చి యిల్లుగట్టుము. నాకు నిల్లుగావలెనని యున్నది. అని రాముఁడు లక్ష్మణునితోఁ జెప్పెను. ౧౯

శత్రువుల నడంగం ద్రొక్కువాఁడగు లక్ష్మణుఁడు, రామునిమాటను విని నానావిధంబులగుమ్రానులం గొట్టితెచ్చి పర్ణశాల నిర్మించెను. ౨౦

రాముఁడు, గాలి వాన మొదలగువానికిఁ గదలింపఁగూడనిదై దృఢమయినయావరణము గలదై సుందరంబై యుండు నాపర్ణశాలంజూచి, తనకుఁ బరిచర్యసేయుచు నింక నేమి యాజ్ఞాపించునోయని సావధానుఁడై యున్న లక్ష్మణుం జూచి యిట్లని చెప్పెను. ౨౧

లక్ష్మణుఁడా! మన మిప్పుడు నల్లయిట్టిమాంసము దెచ్చి దానిచే గృహాధిష్ఠాతృదేవతలం బూజింతము. బహుకాలము చక్కఁగా నుండఁగోరువారలు అవశ్యము వాస్తుశాంతిం జేయవలయు. ౨౨

సుందరంబులగు నేత్రంబులుగల లక్ష్మణుఁడా! నీవు శీఘ్రముగా నల్లయిట్టింజంపి యిచ్చటికిఁ దెమ్ము. శాస్త్రమునందు విధింపఁబడినకార్యము చేయక తప్పదు. నీవును ధర్మమును దలంచుకొనుము. నీకునుం దెలియును. అని రాముఁడు లక్ష్మణునితోఁ జెప్పెను. ౨౩

శత్రువీరులం జంపునట్టి లక్ష్మణుఁడు అన్నచెప్పినమాటను విని యాప్రకారము నల్లయిట్టిం జంపితెచ్చెను; రాముఁడు మఱల నతనిం జూచి యిట్లని చెప్పెను. ౨౪

ఇణేయం శ్రపయ స్సైవీత చ్ఛాలాం యఙ్యామహే వయమ్,
త్వర సౌమ్య! ముహూర్తోఽయం ధ్రువ శ్చ దివసోఽప్యయమ్.

స లక్ష్మణ కృష్ణమృగం హత్వా మేధ్యం ప్రతాపవాన్,
అథ చిక్షేప సౌమిత్రి స్సమిద్ధే జాతవేదసి. ౨౬

తంతు పక్వం సమాజ్ఞాయ నిష్టప్తం ఛిన్నశోణితమ్,
లక్ష్మణ పురుషవ్యాఘ్ర మథ రాఘవ మబ్రవీత్. ౨౭

అయం కృష్ణ స్సమాప్తాజ్ఞ శ్శ్రపితఃకృష్ణమృగో యథా,
దేవతాం దేవసఙ్కాశ! యజస్వ కుశలో హ్యసి. ౨౮

రామ స్స్నాత్వా తు నియతో గురువాక్య జప్యతోవిదః,
సంగ్రహే ణాకరో త్సర్వాన్ మన్త్రా న్సత్రావసానికాన్. ౨౯

ఇష్ట్వా దేవగణా న్సర్వా న్విశేషేణాఽవసథం శుచిః,
బభూవ చ మనోహ్లాదో రామ స్యామిత తేజసః. ౩౦

వైశ్వదేవబలిం కృత్వా రౌద్రం వైష్ణవ మేవ చ,
వాస్తు సంశమనీయాని మఙ్గళాని ప్రపర్తయన్. ౩౧
జపం చ న్యాయతఃకృత్వా స్నాత్వా నద్యాం యథావిధి,
పాపసంశమనం రామ శ్చకార బలి ముత్తమమ్. ౩౨

ఈనల్లయిట్టిమాంసమును బక్వముఁజేయుము. దీనిచే గృహాధిష్ఠాతృదే వతలం బూజింతిము; ఇది శుభముహూర్తము; ఈతిథియు యజమానునకు స్థైర్యము గలిగించునది కావున జాగు సేయవలదు. అని రాముఁడు లక్ష్మణునితోఁ జెప్పెను. 27

పరాక్రమశాలియు సుమిత్రాపుత్రుఁడు నగులక్ష్మణుఁడు బక్ష్యమృగం బులలోఁజేరిన స్థల్లయిట్టిం జంపి యామాంసమును మండుచున్నయగ్నిహో త్రంబునఁ బక్వముచేసెను. 28

లక్ష్మణుఁడు అంత నామాంసము చక్కఁగాఁ గాల్వంబడి నెత్తురులేక పక్వముగానుండుట నెఱింగి పురుషశ్రేష్ఠుఁడగు రాముం జూచి యిట్లని చెప్పెను. 29

ఈనల్లయిట్టిలోని యన్నియవయవంబులమాంసంబులను, నల్ల యిట్టిని వండునట్లె పక్వముగా వండినాను. దేవతలతోఁ సమానుఁడవగు రాముఁడా! నీ వింక వాస్తుదేవతలం బూజింపుము; దానికి నీవే సమర్థుఁడవు. అని లక్ష్మణుఁ డు రామునకుఁ జెప్పెను 30

గుణవంతుఁడును జపింపఁదగిన మంత్రంబులంబండితుఁడునగురాముఁ డు స్నానముచేసి నియతుండై వాస్తుయాగోపయుక్తంబులగు మంత్రంబు లన్నియు సంక్షేపంబుగా జపించి వాస్తుకర్మము గావించెను. 31

ఆట్లు రాముఁడు వాస్తుదేవతల నందఱం బూజించి గృహప్రవేశము చేసెను; దానివలనఁ గొలందిలేని కాంతిగల రామునిమనంబునకు మిగుల నానందంబు గలిగెను. 32

రాముఁడు వైశ్వదేవబలిని రుద్రబలిని విష్ణుబలినంజేసి వాస్తుశాంతికొ ఱకై పుణ్యాహవాచనాదిమంగళకార్యంబులం గావించి క్రమంబుగానయ్యై మంత్రంబుల జపించి యథావిధి నదిలో స్నానంబుఁ జేసి సమస్తపాపశాం త్యర్థమయి మరల నుత్తమంబగు బలిం జేసెను. 33, 34

వేదిస్థండవిధానాని చైత్యా న్యాయతనాని చ,
ఆశ్రమ న్యాసురూపాణి స్థాపయామాస రాఘవః. 33

వన్యై ర్మాల్యైర్మఫలై ర్మూలైర్మపక్వై ర్మాంసై ర్మధావిధి,
అద్భి ర్మజ్జపై శ్చ వేదోక్తై ర్మద్భిర్మై శ్చ సుసమిత్కుశైః. 3౪
తౌ తర్పయిత్వా భూతాని రాఘవౌ సహ సీతయా,
తదా వివిశతు శ్శాలాం సుశుభాం శుభలక్షణౌ. 3౫

తాం వృక్షపర్ణచ్ఛదనాం మనోజ్ఞాం
యథా ప్రదేశం సుకృతాం నివాతామ్,
వాసాయ సర్వే వివిశు స్సమేతా
స్సభాం యథా దేవగణా స్సుధర్మామ్. 3౬

అనేకనానామృగపక్షిసంకులే
విచిత్రపుష్పస్థబకై ర్మద్రిమై ర్వృతే,
వనోత్తమే వ్యాళమృగానునాదితే
తదా విజహ్రు స్సుసుఖం జితేన్ద్రియాః. 3౭

సురమ్య మాసాద్య తు చిత్రకూటం
నదీం చ తాం మాల్యవతీం సుతీర్థామ్,
ననన్ద హృష్టో మృగపక్షిజుష్టాం
జహౌ చ దుఃఖం పురవిప్రవాసాత్. 3౮

ఇతి శ్రీమదయోధ్యాకాండే షట్పఞ్చాశ స్సర్గఃసర్గము.

అంత రాముఁడు బలిహరణాదివేదికలును దేవాలయంబులును అగ్ని హోత్రగృహంబులును ఆశ్రమంబునకుఁ దగునట్లు నిర్మించుకొనెను. 33

మంగళకరంబులగు లక్షణంబులు గలవారలగు నారామలక్ష్మణులు పవ్యంబులగు పుష్పమూలికలచేతను ఫలమూలంబులచేతను బక్ష్యంబులగుచూంప ములచేతను జలతర్పణములచేతను వేదోక్తమంత్రజపంబులచేతను దర్భలచేత ను సమిధలచేతను యథాశాస్త్రముగా భూతంబులకుఁ దృప్తిగలుగఁజేసి సీత తోఁగూడ సుందరంబగు నాపర్ణశాలం బ్రవేశించిరి. 34, 35

సీతారామలక్ష్మణులు మువ్వురును నివసించుటకొఱకు వృక్షపత్రముల చేఁ గప్పఁబడినదియుఁ గనోహరంబును శాస్త్రములం జెప్పినట్లు నిర్మింపఁబ డిన పంటయిల్లు మొదలగుప్రదేశములుగలదియుఁ జెక్కుచెదరి లేనిదియునగు నాపర్ణశాలను దేవతలు సుధర్మయను దేవసభం బ్రవేశించునట్లు ప్రవేశిం చిరి. 36

అప్పుడు జితేంద్రియులగు సీతారామలక్ష్మణులు నానావిధములగు పెక్కుమృగపక్షులతోఁగూడినదియుఁ నానావిధములయిన పూగుత్తులుగల వృక్షములతో నొప్పుచున్నదియుఁ మదించి కేకలువేయుచుండు నేనుంగులు వితరమృగంబులుఁ గలదియునగు నుత్తుంబయిన వనంబునందు సుఖంబుగా విహరించుచుండిరి. 38

రాముఁడు మిగుల రమణీయంబగు చిత్రకూటపర్వతంబును మంచిచేపు గల మాల్యవతీనదినిం జేరినంతనే దేహంబంతయును గరుగ్వనొంద మిక్కి లియు సంతసించి పట్టణంబు విడిచిపోవలనఁ గలుగుదుఃఖంబును వదలెను. 39

ఇది ఏఁబదియాఱవ సర్గము.

సప్తపఞ్చాశ స్సర్గః.

కథయిత్వా సుదుఃఖార్త స్సుమన్త్రేణ చిరం సహ,
రామే దక్షిణకూలస్థే జగామ స్వగృహం గుహః. ౧

భరద్వాజాభిగమనం ప్రయాగే చ సహాఽసనమ్,
ఆగిరే ర్గమనం తేషాం తత్రస్థైరుపలక్షితమ్. ౨

అనుజ్ఞాత స్సుమన్త్రో ఽథ యోజయిత్వా హయోత్తమాన్,
అయోధ్యా మేవ నగరీం ప్రయయౌ గాఢదుర్మనాః. ౩

స సనాని సుగన్ధిని సరిత శ్చ సరాంసి చ,
పశ్యన్నతియయౌ శీఘ్రం గ్రామాణి నగరాణి చ. ౪

తత స్సాయాహ్నసమయే తృతీయేఽహని సారథిః,
అయోధ్యాం సమనుప్రాప్య నిరానన్దాం దదర్శ హ. ౫

స శూన్యా మివ నిశ్శబ్దాం దృష్ట్వా పరమదుర్మనాః,
సుమన్త్ర శ్చిన్తయామాస శోకవేగసమాహతః. ౬
కచ్చి న్న సగజా సాశ్వా సజనా సజనాధిపా,
రామసన్తాపదుఃఖేన దగ్ధా శోకాగ్నినా పురీ. ౭

ఇతి చిన్తాపర స్సూతో వాజిభి శ్శీఘ్రపాతిభిః,
నగరద్వార మాసాద్య త్వరితగ ప్రవివేశ హ. ౮

ఏఁబదియేడవసర్గము.

అంత నచ్చట గుహుఁడు రామాగులు గంగానది దక్షిణపుగట్టు చేరి నపిమ్మట పరమదుఃఖితుఁడై సుమంత్రునితోఁగూడ బహుకాలము మాటలాడుచుండి యతనిం దోడ్కొని తనయింటికిం బోయెను. ౧

అంత నాశృంగిబేరపురంబుననుండి గుహునిచారులు ఆసీతారామలక్ష్మణులు భరద్వాజమహర్షియొద్దకుఁబోవుటయు నాయనతోఁగూడఁ బ్రయాగక్షేత్రంబునసుంపటయు నట్లు వారలు చిత్రకూటపర్వతంబునకుఁ బోవుట అకు జరిగినసంగతులన్నియు సుమంత్రునకుం దెల్పిరి. ౨

అంత సుమంత్రుఁడు గుహుని యనుమతినొంది రథంబునకు నుత్తమంబులగు గుఱ్ఱంబులఁ గట్టి పరమదుఃఖితుఁడై యయోధ్యాపట్టణంబునకే పోయెను. ౩

ఆసుమంత్రుఁడు మార్గంబునఁ బూలతావులు గుబాళించుచుండు వనంబులను నదులను గొలంకులను గ్రామంబులను పట్టణంబులనుం జూచుచుఁ బోయెను. ౪

అంత సుమంత్రుఁడు శృంగిబేరపురంబుననుండి బయలుదేఱిన మూఁడవదినంబునందు సాయంకాలంబున నయోధ్యాపట్టణంబుఁజేరి దుఃఖితులయిన జనులతోఁగూడిన యాపట్టణముం జూచెను. ౫

దుఃఖితుఁడగు సుమంత్రుఁడు పాడుపడినట్లు నిశ్శబ్దంబుగానున్న యాయయోధ్యం జూచి గుఃఖం బినుమడింప నిట్లని చింతించెను. ౬

అయోధ్యాపట్టణము ఏనుంగులతోను గుఱ్ఱంబులతోను జనులతోను రాజుతోనుంగూడ రామదుఃఖంబునం బీడింపఁబడి యాదుఃఖంబును నగ్ని హోత్రముచే దహింపఁబడలేదాయేమి? అని సుమంత్రుఁడు చింతించెను. ౭

సుమంత్రుఁడట్లు చింతించుచుఁ "బట్టణంబు నిశ్శబ్దంబుగనున్నది; రా జెట్లున్నాఁడో" యని వేగంబున గుఱ్ఱములందోలి పట్టణద్వారంబునొంది పట్టణంబుఁ బ్రవేశించెను. ౮

సుమన్త్ర మభియా న్తం తం శతశోఽథ సహస్రశః,
క్వ రామఇతి పృచ్ఛన్త స్సూత మభ్యద్రవ న్నరాః. ౯
తేషాం శశంస గఙ్గాయా మహా నూపృచ్ఛ్య రాఘవమ్,
అనుజ్ఞాతో నివృత్తోఽస్మి ధార్మ్మికేణ మహాత్మనా. ౧౦
తే తీర్ణా ఇతి విజ్ఞాయ బాష్పపూర్ణముఖా జనాః,
అహో ధి గితి నిశ్శ్వస్య హా! రామేతి చ చుక్రుశుః. ౧౧

శుశ్రావ చ వచ స్తేషాం బృన్దంబృన్దం చ తిష్ఠతామ్,

వాతా స్సన్న ఖలు యే నేహ పశ్యామ ఇతి రాఘవమ్. ౧౨
దానయజ్ఞవివాహేషు సమాజేషు మహత్సు చ,
న ద్రక్ష్యామఇ వున ర్జాతు ధార్మ్మికం రామమ స్తరా. ౧౩

కిం సమర్థం జన స్యాస్య కిం ప్రియం కిం సుఖావహమ్,
ఇతి రామేణ నగరం పితృవ త్పరిపాలితమ్. ౧౪

వాతాయనగతానాం చ స్త్రీణా మన్వన్తరాపణమ్,
రామశోకాభితప్తానాం శుశ్రావ పరిదేవనమ్. ౧౫
స రాజమార్గమధ్యేన సుమన్త్రఇ పిహితాననః,
యత్ర రాజా దశరథ స్తదేవోపయయౌ గృహమ్. ౧౬

సోఽవతీర్య రథా చ్ఛీఘ్రం రాజవేశ్మ ప్రవిశ్య చ,
కక్ష్యా స్సప్తాభిచక్రామ మహాజనసమాకులాః. ౧౭

అంత జనులు సుమంత్రుఁడు వచ్చుటంజూచి "రాముఁ డొచ్చెఁట" వని యుడుగుచు గుంపులుగుంపులుగాఁ బరుగెత్తుచు నతని నెదుర్కొనిరి. ౯

నేను గంగాతీరంబున రాముని వీడ్కొని యతని యనుమతినొంది వచ్చినాను; అని సుమంత్రుఁడు జనులకు బదులుచెప్పెను. ౧౦

జనులు "సీతారామలక్ష్మణులు గంగానదిని దాఁటిపోయిరి" అని యెఱింగి ముఖంబునిండఁ గన్నీళ్లుగాఁ "అయ్యో! దహింపఁబడుదుముగాక" అని నిట్టూర్పులుపుచ్చుచు "అయ్యో రాముఁడా!" అని రాముంబేర్కొనుచు రోదనంబుచేసిరి. ౧౧

అంత నచ్చట నాజనులు గుంపులుగుంపులుగా నిలుచుండి చెప్పకొను మాటలను సుమంత్రుఁడు వినెను.

మే మిచ్చట రాముం జూడకుండుటచే వాతులమైతిమి. ౧౨

దానములుసేయు స్థలములంగును గొప్పసభలయందును ఆయ్యెకార్యం బులఁ జక్కఁగా జరిగించుటకై నచ్చియుండు ధార్మికుఁడగురాముని నింక ను మెప్పుడును జూడఁజాలము. ౧౩

జనుల కేది మంచిది? ఏదిప్రియము? ఏది సుఖముగలిగించును? ఇట్లు చక్కఁగా విచారించి రాముఁడు తండ్రికొడుకులంబోలె జనులం గాపాడు చుండెను. అని జనులు చెప్పుకొనెడుమాటలను సుమంత్రుఁడు వినెను. ౧౪

సుమంత్రుఁడంత అంగడివీథింబోవుచు స్త్రీలు రామదుఃఖంబునం బరితపించుచుఁ గిటికీలనుండి తన్నుఁజూచి సేయురోదనంబును వినెను ౧౫

సుమంత్రుఁడు పరమదుఃఖితులగుజనులం జూడఁజాలక తలవంచు కొని రాజమార్గంబునం బోయి దశరథమహారాజు నివసించుగృహంబునకే పోయెను. ౧౬

అంత నాసుమంత్రుఁడు శీఘ్రంబుగ రథంబు డిగ్గి రాజగృహంబుఁ బ్రవేశించి దుఃఖితుఁడగు రాజుం జూచుటకై వచ్చియున్న పెద్దమనుష్యులచే నిండియుండు తొట్టికట్ల నేడింటి నతిక్రమించి పోయెను. ౧౭

హర్మ్యైర్విమానైశ్చ ప్రాసాదైశ్చ రవేర్వథ సమాగతమ్,
హాహాకారకృతా నార్యో రామాదర్శనకర్శితాః. ౧౯

ఆయతైర్విమలైర్నేత్రైరశ్రువేగపరిప్లుతైః,
అన్యోన్యమభివీక్షన్తేఽన్యోన్యం హృతమానసాః స్త్రియః. ౨౦
తతో దశరథస్త్రీణాం ప్రాసాదేభ్యస్తతస్తతః,
రామశోకాభితప్తానాం మన్దం శుశ్రావ జల్పితమ్. ౨౦
సహ రామేణ నిర్యాతో వినా రామమిహాగతః,
నూతనం కిన్నను కౌసల్యాం శోచన్తీం ప్రతివక్ష్యతి. ౨౧

యథా చ నస్యేద్దుర్జీవమేవం నసుకరం ధ్రువమ్,
ఆచ్ఛిద్య పుత్రం నిర్యాతే కౌసల్యా యత్ర జీవతి. ౨౨

సత్యరూపం తు తద్వాక్యం రాజ్ఞః స్త్రీణాం నిశామయన్,
ప్రదీప్త మివ శోకేన వివేశ సహసాగృహమ్. ౨౩

స ప్రవిశ్యాష్టమీం కక్ష్యాం రాజానం దీన మాతురమ్,
పుత్రశోకపరిమ్లానం దదర్శాసాద్య కేగృహే. ౨౪

అభిగమ్య తమాసీనం నరేంద్రమభివాద్య చ,
సుమన్త్రో రామవచనం యథోక్తం ప్రత్యవేదయత్. ౨౫

స తూష్ణీమేవ తచ్ఛ్రుత్వా రాజా విభ్రాన్తచేతనః,
మూర్ఛితో న్యపత ద్భూమౌ రామశోకాభిపీడితః. ౨౬

అంత నచ్చటి స్త్రీలు మేడలనుఏడంతస్తులమేడలను, రాజగృహంబులను ఆరోహించి సుమంత్రుఁడు నచ్చుటం గనుంగొని రాముఁడు లేకుండుటచేఁ బరమదుఃఖితలై హాహానాదంబులు చేసిరి. ౧౪

ఆస్త్రీలు పరమదుఃఖితలై యేమియుఁదెలియుక కన్నీళ్లచేఁ గలంకఁ బాటిన విశాలనేత్రంబుల నొండొరులం జూచుకొనుచుండిరి. ౧౫

అంత సుమంత్రుఁడు అయ్యోధ్యాప్రాసాదంబులనుండి దశరథస్త్రీలు రామగుఃఖంబుచేఁ బరితపించుచుఁ దిన్నగాఁ జెప్పుకొనుమాటలను వినెను.

సుమంత్రుఁడు నిచ్చటనుండి రామునితోఁగూడఁ బోయినాఁడు; ఇప్పుడు రామును విడిచివచ్చినాఁడే! గుఃఖితయగు కౌసల్య కేమి చెప్పఁ గలఁడు? ౧౭

కొడుకు వనంబునకుఁ బోయినను కౌసల్య జీవించియున్నదే ఇది మిక్కిలియుఁ గష్టమయినది; ఇట్టిదుఃఖము గల్గినను జీవించియుండుట కుల భసాధ్యముగాదు; ఇది నిశ్చయము. అని దశరథ స్త్రీలు చెప్పుకొనిరి. ౧౯

ఆసుమంత్రుఁడు దశరథునిభాగ్యాలు చెప్పుకొన్నసత్యమయినమాటను వినుచునే శీఘ్రముగా నందఱును గుఃఖితులయియుండుటవలన మండుచున్నట్లు మనసునకు భయంబుగలిగించుచున్న యంతఃపురగృహమును బ్రవేశించెను. ౨౩

ఆసుమంత్రుఁడు అంత నెన్నిదవతొట్టికట్టులలోనికిం బోయి యచ్చట ధవళగృహంబున దినుఁడై దుఃఖితుఁడై పుత్రగుఃఖంబునం గృశించి యున్న దశరథమహారాజుం జూచెను. ౨౪

సుమంత్రుఁడచ్చటఁ గూర్చుండియున్న దశరథమహారాజునొద్దకుఁ బోయి యతనికి నమస్కరించి రాముఁడు తనతో దశరథునకుఁ జెప్పుమని చెప్పినమాటను క్రమముగాఁ జెప్పెను. ౨౫

పుత్రదుఃఖంబుచేఁ గృశించియున్న యాదశరథమహారాజు ఏమియుఁ బదులుచెప్పక యామాటను విని భ్రాంతమానసుఁడై మూర్ఛనొంది నేలం బడెను. ౨౬

తతోఽన్తఃపుర మావిద్ధం మూర్ఛితే పృథివీపతౌ,
ఉద్ధృత్య బాహూ చుక్రోశ నృపతౌ పతితే క్షితౌ. ౨౭
సుమిత్రయా తు సహితా కౌసల్యా పతితం పతిమ్,
ఉత్థాపయామాస తదా వచనం చేద మబ్రవీత్. ౨౮
ఇమం తస్య మహాభాగ! దూతం దుష్కరకారిణః,
వనవాసా దనుప్రాప్తం కస్మా న్న ప్రతిభాషసే. ౨౯

అద్యేవ మనయం కృత్వా వ్యపత్రపసి రాఘవ!,
ఉత్తిష్ఠ సుకృతం తేఽస్తు శోకే న స్యా త్సహాయతా. ౩౦

దేవ! యస్యా భయా ద్రామం నానుపృచ్ఛసి సారథిమ్,
నేహ తిష్ఠతి కైకేయీ విస్రబ్ధం ప్రతిభాష్యతామ్. ౩౧

సా తథోక్త్వా మహారాజం కౌసల్యా శోకలాలసా,
ధరణ్యాం నిపపాతాఽశు బాష్పవిప్లుతభాషిణీ. ౩౨
తం విలపతీం దృష్ట్వా కౌసల్యాం పతితాం భువి,
పతిం చావేక్ష్య తా స్సర్వా స్సుస్వరం రురుదుః స్త్రియః. ౩౩

తత స్తు మన్తఃపురనాద ముత్థితం
సమీక్ష్య వృద్ధా స్తరుణా శ్చ మానవాః,
స్త్రియ శ్చ సర్వా రురుదు స్సమన్తతః
పురం త దాసీ త్సున రేవ సంకులమ్. ౩౪

ఇతి శ్రీమదయోధ్యాకాణ్డే సప్తషష్ట్యధికశతతమస్సర్గః.

దశరథమహారాజు మూర్ఛనొంది నేలంబడఁగానే యంతఃపురస్త్రీ లందఱును బరమదుఃఖితలై చేతులెత్తి రోదనంబు చేసిరి. ౨౭

ఆప్పుడు కౌసల్య సుమిత్రయుఁ దోడ్పడ నేలంబడినపెనిమిటిని లేవనెత్తి యీమాటం బెప్పెను. ౨౮

మహాభాగుఁడవగు దశరథుఁడా! ఎవ్వరికినిం జేయసలవిగాని కార్యము చేసినరాముఁడు పంపఁగా నతని వాసస్థానమగు నరణ్యంబుననుండి వచ్చిన దూతయైన సుమంత్రునితో నేల మాటలాడవు? ౨౯

దశరథుఁడా! ఇట్లక్రమముగా రాము నడవికిఁబంపి యిప్పుడు లజ్జించుచున్నావు! ఇది నీకుఁ దగదు. లెమ్ము; నీకు సత్యపరిపాలనపుణ్యంబుగలుగును. దుఃఖించినం గార్యము లేదు. ౩౦

దశరథమహారాజా! నీ వెవ్వఁడెవ్వనియంబున సుమంత్రుని రామునిసమాచారం బడుగకున్నావో ఆకైకేయి యిచ్చటలేదు; ఇంక నిర్భయముగా మాటలాడుము. అని కౌసల్య దశరథునితోఁ బెప్పెను. ౩౧

దుఃఖముచేఁ జాపలము నొందియున్నది రావున నాకౌసల్య డగ్గుత్తిగదురసట్లు దశరథమహారాజుతోఁ బెప్పి తత్క్షణంబున నేలంబడెను. ౩౨

ఇట్లు విలపించుచు నేలంబడినకౌసల్యను మూర్ఛిల్లి నేలంబడియున్న దశరథమహారాజునుం జూచి యంతఃపురస్త్రీలందఱును చేరెలుంగున రోదనంబుచేసిరి. ౩౩

అంత నాయంతఃపురస్త్రీ లట్లు రోదనంబుసేయుటంజూచి పట్టణంబు నందలి ముసలివారును, దరుణులును, స్త్రీలును ఇట్లు జనులందఱును రోదనంబుచేసిరి. ఆట్లు ఆపట్టణం బంతయు రాముఁడు వసంబునకుఁ బోవునప్పుడు గల్గినట్లు మరల మహాధ్వని గల్గినది. ౩౪

ఇది యేఁబదియేడవ సర్గము.

అష్టషష్ట్యధికశతతమస్సర్గః.

ప్రత్యాశ్వస్తో యదా రాజా మోహం త్యక్త్వా గతం పునః,
అథాఽబ్రవీదతిం సూతం రామమానేతుమాత్మవత్. ౧

అథ సూతో మహారాజం కృతాఞ్జలిరుపస్థితః,
రామ మే వానుశోచన్తం దుఃఖశోకసమన్వితమ్. ౨
వృద్ధం పరమసన్తప్తం నవగ్రహ మివ ద్విపమ్,
వినిశ్శ్వసన్తం ధ్యాయన్త మస్వస్థ మివ కుఞ్జరమ్ 3

రాజా తు రజసా సూతం ధ్వస్తాఞ్జం సముపస్థితమ్,
అశ్రుపూర్ణముఖం దీన మువాచ పరమార్తవత్. ౪

క్వను వత్స్యతి ధర్మాత్మా వృక్షమూల ముపాశ్రితః,
సోఽత్యన్తసుఖితసూనుత! కిం వక్ష్యతి రాఘవః. ౫

దుఃఖ స్యానుచితో దుఃఖం సుమన్త్ర! శయనోచితః,
భూమిపాలాత్మజో భూమౌ శేతే కథ మనాథవత్. ౬

యం యాన్త మనుయాన్తి స్మ పదాతిరథకుఞ్జరాః,
స వత్స్యతి కథం రామో విజనం వన మాశ్రితః. ౭

వ్యాళైర్మృగైశ్చ రాచరితం కృష్ణసర్పనిషేవితమ్,
కథం కుమారౌ వైదేహ్యా సార్ధం వన ముపస్థితౌ. ౮
సుకుమార్యా తపస్విన్యా సుమన్త్ర! సహ సీతయా,
రాజపుత్త్రౌ కథం పాదై రవరుహ్య రథా ద్గతౌ. ౯

వీఁబదియెనిమిదవసర్గము.

అంత దశరథుఁడు మూర్ఛదేఱినపిమ్మట సుమంత్రునితట్టు తిరిగి రాము నిసమాచారంబు నడుగుటకై సుమంత్రుం బిలిచెను. ౧

అంత రాముచే పేర్కొనఁ దుఃఖించుచున్నవాఁడును బరమదుఃఖితుఁడును వృద్ధుఁడును గొప్పతిగా బట్టువడినయేనుంగుభంగిఁ బరితపించుచున్న వాఁడును, నిట్టూర్పులు పుచ్చుచు దిగ్భ్రమంబునొంది యేమియుం దోఁచకున్న వాఁడును వ్యాధిగ్రస్తంబగు గజంబుపగిది డస్సియున్నవాఁడు నగు దశరథమహారాజునొద్ద జేతులు మొగుడ్చుకొని నిలుచుండెను. ౨, 3

దశరథమహారాజును దనసమీపంబున ధూళిధూసరితాంగుఁడై మొగంబునిండఁ గన్నీళ్లుగాఁ దుఃఖితుఁడై నిలుచున్నసుమంత్రుం జూచి పరమదీనుఁడై యిట్లనిఁ జెప్పెను. ౪

సుమంత్రుఁడా! భర్తృతుఁడును మిక్కిలియుఁ సుఖమనుభవించినవాఁడుగదు నారాముఁడు ఏచెట్టుక్రింద నున్నాఁడు? ఏమి తినుచున్నాఁడు?

సుమంత్రుఁడా! దుఃఖంబనుభవింపందగనివాఁడును మంచిపాన్పుపైఁ బరుండనలసినవాఁడును రాజపుత్రుఁడు నగురాముఁడు అనాథవలె నేలపై నెట్లు పరుండియున్నాఁడు? ౬

ఎవ్వఁడు వెడలఁగాఁ గాలిబంటులును రథంబులును గజంబులును వెంట నడుచునో అట్టిరాముఁ డిప్పుడు జనశూన్యంబగు నరణ్యంబున నెట్లున్నాఁడు? ౭

కూరమృగంబులును గృష్ణసర్పంబులును మెండుగాఁగలవనంబున రామలక్ష్మణులును సీతయు నెట్లున్నారు. ౮

సుమంత్రుఁడా! సుకుమారశరీరయును గరుణింపఁదగినదియునగు సీత తోఁగూడ రాజపుత్రులగు రామలక్ష్మణులు రథంబు డిగ్గి కాలినడకచే నెట్లు పోయిరి. ౯

సిద్ధార్థ: ఖలు సూత! త్వం యేన దృష్టో మమాఽత్మజా,
వనాన్తం ప్రవిశన్తా తా వశ్వినా వివ మన్దరమ్. ౧౦

కిమువాచ వచో రామ: కిమువాచ చ లక్ష్మణ:,
సుమన్త్ర! వన మాసాద్య కిమువాచ చ మైథిలీ. ౧౧
ఆసితం శయితం భుక్తం సూత! రామస్య కీర్తయ,

జీవిష్యా మ్యహ మేతేన యయాతి రివ సాధుషు. ౧౨

ఇతి సూతో నరేన్ద్రేణ చోదిత స్సజ్జమానయా,
ఉవాచ వాచా రాజానం స బాష్పపరిలబ్ధయా. ౧౩
అబ్రవీ న్మాం మహారాజ ! ధర్మ మే వానుపాలయన్,
అఞ్జలిం రాఘవ: కృత్వా శిరసాఽభిప్రణమ్య చ. ౧౪
సూత! మద్వచనా త్తస్య తాతస్య విదితాత్మన:,
శిరసా వన్దనీయస్య వన్దో పాదా పునరభిపునఃన. ౧౫

సర్వ మన్తఃపురం వాచ్యం సూత! మద్వచనా త్త్వయా,
ఆరోగ్య మవిశేషేణ యథార్హం చాభివాదనమ్. ౧౬

మాతా చ మమ కౌసల్యా కుశలం చాభివాదనమ్,
అప్రమాదం చ వక్తవ్యా బ్రూయా శ్చైనా మిదం వచ:. ౧౭
ధర్మనిత్యా యథాకాల మగ్నయ్యగారపరా భవ,

సుమంత్రుఁడా! అశ్వినీదేవతలు మందరపర్వతంబుఁ బ్రవేశించునట్లు వసమధ్యంబుఁ బ్రవేశించుచున్న నాకొడుకులు రామలక్ష్మణులం జూచి నావు కావున నీవు కృతార్థుఁడ వయితివి. ౧౮

సుమంత్రుఁడా! వసంబునకుఁ బోయినపిదప రాముఁ డేమిచెప్పెను? లక్ష్మణుఁ డేమనెను? సీతయు నేమని చెప్పెను? ౧౯

సుమంత్రుడా! రాముఁ డెక్కఁడఁగూర్చుండెను? ఎక్కఁడఁ బరుండెను? ఏమిభుజించెను? నాకు దీని వివరముగాఁ జెప్పుము.

యయాతి స్వర్గంబుననుండి పడునప్పు డేవేంద్రుని దనకు సత్పురుషసమాగమంబుఁ గలుగఁజేయుమని ప్రార్థించుకొని సత్పురుషసమాగమంబు నొంది దుఃఖంబు విడిచియుండినట్లు నేను రాముని చరిత్రంబు వినుటచేఁ గొంచెము దుఃఖంబు దీర్చుకొని జీవించియుండెదను. అని దశరథుఁడును సుమంత్రునితోఁ జెప్పెను. ౨౨

సుమంత్రుఁడిట్లు దశరథునిచే నడగంబడినవాఁడై దశరథమహారాజుం జూచి కన్నీళ్లుగాఁ దడఁబడుచు నీమాటం జెప్పెను. ౨౩

దశరథమహారాజా! రాముఁడు ధర్మమును విడువక నీవిషయమై చేతులు మొగిడ్చి సాష్టాంగముగ నమస్కరించి నాతో నిట్లని చెప్పెను. ౨౪

సుమంత్రుఁడా! నామాటప్రకారము నీవు పరమాత్మవే త్తియు సమస్తరాజులకును నమస్కరింపఁదగినవాఁడును మహోత్తుఁడునగు నాతండ్రి దశరథమహారాజపాదంబులకు సాష్టాంగముగ నమస్కరింపవలయును. ౨౫

సుమంత్రుఁడా! నీవు నామాటచొప్పున సంతఃపుస్త్రీలకందఱకును వీరీతిగా నాయారోగ్యంబుఁ జెప్పి వారివారియోగ్యతకుఁ దగునట్లు నానమస్కారంబు దెలుపవలయు. ౨౬

నాతల్లి కౌసల్యకును నీమఱక నాక్షేమమును నమస్కారమును జెప్పవలయును; మఱియు నీమాటనుం గూడఁ జెప్పుము. ౨౭

తల్లీ! నీవు ధర్మమును వదలక యయ్యోకాలములం దప్పక యగ్నిహో

దేవి! దేవస్య పాదౌ చ దేవవ త్పరిపాలయ. ౧౬

అభిమానం చ మానం చ త్యక్త్వా వర్తస్వ మాతృషు,

అను రాజాన మార్యాం చ కైకేయీ మమ్బ! కారయ.౧౭

కుమారే భరతే వృత్తి ర్వర్తిష్యా చ రాజవత్,
అర్థజ్యేష్ఠా హి రాజానో రాజధర్మ మనుస్మర. ౧౦

భరతశ్చ కుశలం వాచ్యో వాచ్యో మద్వచనేన చ,
సర్వా స్త్వేవ యథాన్యాయం వృత్తిం వర్తస్వ మాతృషు.౧౧

వక్తవ్య శ్చ మహాబాహు రిక్ష్వాకుకులనన్దనః,

పితరం యౌవరాజ్యస్థో రాజ్యస్థ మనుపాలయ. ౧౨
అతిక్రాన్తవయా రాజా మా స్మైనం వ్యవరోరుధః,

కుమారరాజ్యే జీవ త్వం త సైవ హ్యాజ్ఞా ప్రవర్తనాత్. ౧౩

అబ్రవీ చ్చాపి మాం భూయో భృశ మశ్రూణి వర్తయన్,

మాతేవ మమ మాతా తే ద్రష్టవ్యా వృత్తిగర్హిణీ. ౧౪

త్రగృహంబున కుపచరించుచు దశరథమహారాజుపాదంబులకు దేవతకుంబోలె సేవ సేయుచుండుము. ౧౮

నాతల్లులయందతివిషయమయి నీవు కులాభిమానంబును నేను జ్యేష్ఠ పత్ని సనుగర్వమునుఁ బరిత్యజించి వర్తింపుచుండుము.

అమ్మా! దశరథమహారాజునకుఁ బూజ్యురాలగు కైకేయికిని అనుకూల ముగాఁ బ్రవర్తింపుము. ౧౯

రాజునకుంబోలె నీకొడుకు భరతున కుపచారముసేయుము; అతఁడు చిన్నవాఁడని యుపేక్షింపవలదు; రాజులు ధనముచేఁ బెద్దలుగాని వయస్సు నంగాదు, కావున భరతుఁడు రా జగుటవలన సతఁడే యందఱికన్నం బెద్ద యగు; రాజధర్మమును జ్ఞప్తికిఁ దెచ్చుకొనుము; నీకునుం దెలియును అని నాతల్లి కౌసల్యతోఁ బెప్పుము. ౨౦

నీవు నామాటవలన భరతునకు నాక్షేమంబుఁ దెల్పి "నీవు తల్లుల యందఱియెడల భేదములేక యథాన్యాయముగాఁ బ్రవర్తింపవలెనని నేను జెప్పినట్లు చెప్పుము. ౨౧

మహాబాహుఁడును ఇక్ష్వాకువంశంబును సంతసింపఁజేయువాఁడునగు నాభరతునకు ఈమాటను జెప్పుము.

నీవు! యువరాజవై మహారాజుండగు దశరథు ననువర్తించియుండుము.

దశరథమహారాజు మిక్కిలియు ముసలివాఁడు; కావున సతఁడు చెప్పి నట్లు నేను యౌవరాజ్యంబు వహింపనని యతని నిర్బంధింపకుము. ౨౨

వృద్ధుఁడగు దశరథుని యాజ్ఞ సఫలము కావలసినది. కావునఁ నీవు యౌవరాజ్యము నవలంబించి సమస్తభోగంబుల ననుభవింపుచుండుము. అని భరతునితోఁ బెప్పుము. అని రాముఁడు నాతోఁ బెప్పెను. ౨౩

రాముఁడు మరల నన్నుఁజూచి మిక్కిలియుఁ గన్నీర్లుగాఁ నిట్లని చెప్పెను.

భరతుఁడా! నీవు నీతల్లివలె పుత్రదుఃఖంబునొందిన నాతల్లి కౌసల్యం జూచుకొనవలయును. అని రాముఁడు నాతోఁ బెప్పెను. ౨౪

ఇష్యాం భూమిం సుహృద్రాజ ! బ్రువు న్నేన మహాయశాః,
రామో రాజీవతా మ్రాక్షో భృశ మస్రా ణ్యన ర్షయత్. ౨౫

లక్ష్మణ స్తు ససంక్రుద్ధో నిశ్శ్వస న్నాభ్య మబ్రవీత్,

కే నాయ మపరాధేన రాజపుత్రో వినాసితః. ౨౬

రాజ్ఞా తు ఖలు కై కేయ్యా లఘు శ్చాపి శ్రిత్య శాసనమ్,
కృతం నార్య ముకార్యం వా వయం యే నాభిపీడితాః. ౨౭
యది ప్రవ్రాజితో రామో లోభకారణకారితమ్,
వరదాన మిదం వా సర్వధా దుష్కృతం కృతమ్. ౨౮

ఇదం తావ న్మయాకామ మీశ్వరస్య కృతే కృతం,
రామస్య తు పరిత్యాగే న హేతు ముపలక్షయే. ౨౯

అసమీక్ష్య సమారబ్ధం విగుణం బుద్ధిలాఘవాత్,
జనయిష్యతి సంక్రోశం రాఘవస్య వినాసనమ్. ౩౦

అహం తావ న్మహారాజే పితృత్వం నోపలక్షయే,
భ్రాతా భర్తా చ బన్ధుశ్చ పితా చ మమ రాఘవః. ౩౧
సర్వలోకప్రియం త్యక్త్వా సర్వలోకహితే రతమ్,
సర్వలోకో ఽనురజ్యేత కథం త్వా ఽనేన కర్మణా. ౩౨

సర్వప్రజాభిరామం హి రామం ప్రవ్రాజ్య ధార్మికమ్,

దశరథమహారాజా! మహాకీర్తిశాలి యగు రాముఁడు గుణఖంబుసనేత్రంబుల నెఱ్ఱఁదనంబు గదుర నాతో నీమాటలం బెప్పుచుఁ మిగులం గన్నీళ్లు విడిచెను. ౨౫

లక్ష్మణుఁడు మాత్రము మహాకోపంబునొంది నిట్టూర్పులు పుచ్చుచు నిట్లని చెప్పెను.

రాచకొమరుఁడను నీరాముఁ నూరు వెడలఁగొట్టుట కేమికారణము? ఇతఁడేమి యపరాధము గావించినాఁడు? ౨౬

దశరథమహారాజుమాత్రము తుచ్ఛంబగుకైకేయి యాజ్ఞకు లోఁబడి మే మందఱి మిట్టుబాధపడునట్లు చేయుటయొడ్డి కార్యమునే చేసినాఁడు. ౨౭

రాముఁడవికిఁ బంపుట రాజ్యలోభంబనఁ జాలదోషమగుట సరే కదా! కైకేయివరంబుల నిచ్చుటకై పంపఁబడినకు దోషమే యగుచున్నది. కైకేయివరంబుల నిమ్మనినప్పుడు "నేను రాముని వ్రంయనకుఁ బంపను" అని దశరథుఁ డేల చెప్పరాదు? ౨౮

ఇట్లు రామునివిషయమునఁ గారణంబేమియుఁ గానరాదు. కావున దశరథుఁడు కార్యమును బ్రభుస్వగర్వంబున యథేచ్ఛగా జేసినాఁడే కాని వేఱుగాదు. ౨౯

మొదట వివేకంబుస నాలోచింపక చేయఁబడినదియును లోకవిరుద్ధంబునుగావున రామవివాసనము ఇప్పుడు దశరథునకే యనుతాపమును బుట్టించినది. ౩౦

నా కింక దశరథమహారాజునందు దండ్రియను బుద్ధి లేదు; నాకు అన్నయు రాజును బంధువును దండ్రియు రాముఁడే. ౩౧

సమస్తలోకంబులకును బ్రియుండును సమస్తలోకంబులకును మేలు సేయువాఁడునగు రాముని విడిచి ఇట్టి పాపకార్యమునుజేసిన నీయుం దెవ్వని కైన నెట్లనురాగ ముండును? ౩౨

సమస్తలోకంబులకును బ్రియుఁడును ధార్మికుఁడు నగు రాము నడ

సర్వలోకం విరు ద్ధ్యేమం కథం రాజా భవిష్యసి. 33

జానకీ తు మహారాజ! నిశ్శ్వస్యన్తి తపస్వినీ,
భూతోపహతచి త్తేవ విష్ఠితా విస్మృతా స్థితా. 34
అదృష్టపూర్వవ్యసనా రాజపుత్త్రీ యశస్వినీ,
తేన దుఃఖేన రుదతీ నైవ మాం కించి దబ్రవీత్. 35

ఉద్వీక్షమాణా భర్తారం ముఖేన పరిశుష్యతా,
ముమోచ సహసా బాష్పం మాం ప్రయాన్త ముదీక్ష్యసా.
తథైవ రామోఽశ్రుముఖీ కృతాఞ్జలిః
స్థితోఽభి లక్ష్మణబాహుపాలితః,
తథైవ సీతా రుదతీ తపస్వినీ
నిరీక్షతే రాజరథం తథైవ మామ్. 36.

ఇతి శ్రీమదయోధ్యాకాణ్డేఽష్టపఞ్చాశ స్సర్గః.

ఏకోనషష్టితమ స్సర్గః.

[ఇతి బ్రువన్తం తం సూతం సుమన్త్రం మన్త్రిసత్తమమ్,
బ్రూహి శేషం పున రితి రాజా వచన మబ్రవీత్.

తస్య తద్వచనం శ్రుత్వా సుమన్త్రో బాష్పవిక్లబః,
కథయామాస భూయోఽపి రామసందేశవి స్తరమ్.
జటీ కృత్వా మహారాజ! చీరవల్కలధారిణౌ,
గఙ్గా ముత్తీర్య తౌ వీరౌ ప్రయాగాభిముఖౌ గతౌ.

వికిఁ బంపి జనులసందఱ విరోధించుకొని నీ వెల్లు రాజుగా నుండఁగలవు? అని లక్ష్మణుఁడు నీతోఁ జెప్పుమనెను. 33

దశరథమహారాజా! మంచిమనస్సుగల సీతాదేవిమాత్రము నిట్టూర్పులు పుచ్చుచు నేమియుఁ దోఁచక భూతావిష్టగతి నూరకుండినది. 34

ఇదివఱ కెన్నఁడును దుఃఖం బనుభవించియెఱుంగనియుఁ బతివ్రతయును రాచకొమార్తెయు నగుసీతాదేవి యాదుఃఖంబున రోదనంబుసేయుచుండినది, దాని నాతోఁ నేమియుఁ జెప్పలేదు. 35

సీతాదేవి ముఖంబు శోషింపఁ బెనిమిటింజూచుచు నేను బయలుదేతి పోవుటం జూచినంతనే కన్నీళ్లు విడిచినది. 36

అట్లు రాముఁడు లక్ష్మణుండుపచారంబులు సేయఁగాఁ గన్నీళ్లువిడుచుచుఁ జేతులు మొగుడ్చుకొనియుండెను. అట్లే తపస్వినియగు సీతయు, రోదనంబుసేయుచు శపథంబును నన్నునుం జూచుచుండెను అని సుమంత్రుఁడు దశరథునకుఁ జెప్పెను. 37

ఇది యేఁబదియొనిమిదవ సర్గము.

ఏఁబదితొమ్మిదవ సర్గము.

[దశరథమహారాజు ఇట్లు మంత్రిశ్రేష్ఠుఁడును సారథియు నగు నాసుమంత్రుఁడు చెప్పినది విని యతనిం జూచి 'మిగతిసమాచారముం జెప్పుము' అనెను.

సుమంత్రుఁడు దశరథునిమాటను విని కన్నీళ్లు విడుచుచు మఱల రామునివృత్తాంతమును వివరముగాఁ జెప్ప నారంభించెను.

దశరథమహారాజా! పరాక్రమశాలులగు నారామలక్ష్మణులు జటలఁ దాల్చి నారచీరలం గట్టుకొని గంగానదిని దాఁటి ప్రయాగక్షేత్రముసమీపం బోయిరి.

అగ్రతో లక్ష్మణో యాతి పాలయన్రఘునన్దనమ్,

తాం స్తథా గచ్ఛతో దృష్ట్వా నివృత్తోఽస్యవధా స్తదా.]

మమ త్వేకస్య నిర్మృత్తస్య న ప్రాణార్థ మర్థినీ,
ఉష్ణ మశ్రు ప్రముఞ్చన్తో రామే సమ్ప్రస్థితే వనమ్. ౧

ఉభాభ్యాం రాజపుత్రాభ్యా మథ సృక్వ్యేహ మఞ్జలిమ్,
ప్రస్థితో రథ మాస్థాయ త ద్దుఃఖ మనుధారయన్. ౨
గుహేన సార్ధ మాత్మైవ స్థితోఽస్మి దివసా న్బహూన్,
ఆశయా యది మాం రామ పునశ్శబ్దాపయేదితి. ౩
విషయే తే మహారాజ! రామస్యానపరాధినీ,
అపి పృక్తౌ పరిమ్లానా స్సపుష్పాబ్జుకకోరకాః. ౪

ఉపతప్తోదకా నద్యో విపల్వలాని సరాంసి చ,
పరిశుష్కపలాశాని వనా న్యుపవనాని చ. ౫

న చ సమ్పన్ని సత్త్వాని వ్యాళా న ప్రచరన్తి చ,
రామశోకాభిభూతం తన్మృగ్యూథ మనుధావతి. ౬

లీనపుష్కరపత్రా శ్చ నరేన్ద్ర! కలుషోదకాః,
సన్తప్తపద్మాకర పద్మినో లీనమీనవిహఙ్గమాః. ౭

జలజాని చ పుష్పాణి మూలాన్యుత్పలజాని చ,
నాద్య భ్రాన్త్యల్పగన్ధీని ఫలాని చ యథాపురమ్. ౮

లక్ష్మణుఁడు రామునకు శుశ్రూషసేయుచు, వారల యిరువురను ముందు నడచినాఁడు.

[సేనప్పుడట్లు ఆసీతారామలక్ష్మణులం జూచియు పరాధీనుండఁగావున పచ్చినాను]

రాముఁడు వనంబునకుఁ బోయినపిమ్మట నేను మరలఁగానే నాగుఱ్ఱంబులు రామగుఱ్ఱంబున వేఁడికన్నీళ్లు విడుచుచు మార్గంబున సరిగా గడవలేదు. ౧

అంత నేను రామలక్ష్మణుల కిద్దఱకును నమస్కరించి రథంబు నెక్కి యాగుఱ్ఱంబునంతయు శ్రమంబుకొలఁది బయలుదేరి పచ్చినాను. ౨

మరల రాముఁడు మైన వన్నఁడు బీలుదుసేమో యను నాసచేత నే నా శృంగిబేరపురంబునకే గుహునితోఁ గూడ మూఁడుదినంబు లంటిని ౩

దశరథమహారాజా! నీదేశమునందు వృక్షంబులును రామగుఱ్ఱంబుఁగ బూఁతతోను మొలకలతోను మొగ్గతోనుం గూడ నెండియున్నవి. ఇంకమను ష్యులం జెప్పనేల? ౪

నగులలోను నీళ్లు వలిచిన వల్లములలోను గొలంకులందును నీళ్లు వేఁడిగా నున్నవి. వనంబులందును నుద్యానవనంబులందును ఆకులు ఎండిపోయియున్నవి. ౫

అడవియందుఁ జంతువులు కదలుటయేలేదు; క్రూరమృగంబులు ఎదుటి కివచ్చిన జంతువునుంగూడ భక్షింపకున్నవి, అట్లు రామగుఱ్ఱంబున నడవియంతయు నిశ్శబ్దముగా నున్నది. ౬

దశరథమహారాజా! తామరాకులు నీళ్లలోమునింగి నీళ్లు మలినములయి కమలములు వాడువాఁకే మీనంబులును నిశ్చలములయి భక్షించుచారంబులేక తామరకొలంకులు రూపుతీయున్నవి. ౭

జలంబులం బుట్టుపుష్పంబులును స్థలప్రదేశంబులందు జనించుపుష్పంబులును ఫలంబులును మునుపటిసుగంధంబు లేకుండుటచే నెంతమాత్రము ప్రకాశింపకున్నవి. ౮

అ త్రోద్యానాని శూన్యాని ప్రలీనవిహగాని చ,

న చాభిరామా నారామా స్పశ్యామి మనుజర్షభ!. ౯

ప్రవిశ్య మయోధ్యాం మాం న కశ్చి దభినన్దతి,

నరా రాహు మపశ్యన్తో నిశ్శ్వస న్తి ముహు ర్ముహుః. ౧౦

దేవ! రాజరథం దృష్ట్వా వినా రామ మిహా గతమ్,
దుఃఖా దశ్రుముఖ స్సర్వో రాజమార్గగతో జనః. ౧౧
హర్మ్యై ర్వి మానై ఃప్రాసాదై ర వేక్ష్య రథ మాగతమ్,
హాహాకారకృతా నారో్య రామా దర్శనకర్శితాః. ౧౨

అయతై ర్వి మలై ర్నేతై ర్దీర్ఘ వేగపరిప్లుతైః,
అన్యోన్య మభివీక్ష న్తేఽశ్రు క్ష మా ర్తరాః స్త్రియః. ౧౩

నామిత్రాణాం న మిత్రా ణా ముదాసీనజనస్య చ,
అహ మా ర్తతయా కిఞ్చి ద్వి శేష ముపలక్షయే. ౧౪

అప్రహృష్టమనుష్యా చ దీనానాగతరజ్జమా,
ఆ ర్తస్వరపరిమ్లానా వినిశ్శ్వసితనిస్స్వనా. ౧౫
నిరానన్దా మహారాజ ! రామప్రవ్రాజనాతురా,
కౌసల్యా పుత్రహీ నేవ అయోధ్యా ప్రతిభాతి మా. ౧౬

సూతస్య వచనం శ్రుత్వా వాచా పరమదీనయా,
బాష్పోపహతయా రాజా తం సూత మిద మబ్రవీత్. ౧౭

ఇచ్చట నయోధ్యలో నుద్యానవనంబులన్నియు మధురంబులగు పక్షి ధ్వనులులేక పాడుపడియున్నవి.

పురుషశ్రేష్ఠుడవగు దశరథుఁడా! ఒకయుద్యానవనంబైనను నాకుఁ జూడ సుందరముగా నుండదయ్యె. ౯

నే నయోధ్యం బ్రవేశించునప్పుడు నన్నుఁజూచి యొక్కఁడైనను సంతోషంబు నొందలేదు.

జనులందఱు నాతో రాముఁడురాకుండుటంజూచి దుఃఖంబున మాటి మాటికి నిట్టూర్పులు విడుచుచుండిరి. ౧౦

దశరథమహారాజా! రాముఁడు లేక వచ్చిన రాజరథంబుఁ జూచినం తనె రాజమార్గంబుననున్న జనులందఱు దుఃఖమునఁ గన్నీళ్ళు విడిచిరి. ౧౧

స్త్రీలు మేడలను విమానంబులను ప్రాసాదంబులను ఎక్కి రాముఁడు లేక రథంబుమాత్రము వచ్చినదిచూచి పరమదుఃఖితలై హాహాకారంబులు గావించిరి. ౧౨

స్త్రీలు పరమదుఃఖితలై కన్నీళ్లతోనించిన విమలంబులగు దీర్ఘనేత్రంబులఁ జక్కఁగాఁ జూచుటకుశక్తిలేనివారలై యేమియుఁదోఁచక పరస్పరముం జూచుకొనుచుండిరి. ౧౩

నాకు రామవివాసనమునకు దుఃఖించువిషయమునఁ బరస్పరశత్రువుల యందుఁగాని పరస్పరస్నేహితులందుఁగాని యుదాసీనులందుఁగాని యెంత మాత్రము భేదమగపడలేదు. అందఱు నేకరీతిగానే దుఃఖించుచుండిరి. ౧౪

దశరథమహారాజా! అయోధ్య సంతోషంబులేనిజనులతోను, దుఃఖితములగు గజాశ్వంబులతోనుంగూడి రోదనధ్వనిగలిగి క్షీణించినవై నిట్టూర్పుల ధ్వనిదక్క నితరధ్వనిలేనిదై రాముఁడరణ్యంబునకుఁ బోవుటవలనసంతోషంబువిడిచి దుఃఖితయయియున్నది. కావున నీయయోధ్య పుత్రహీనయగు కౌసల్యపగిది నగపడుచున్నది. అని సూతుఁడు దశరథునకుఁ జెప్పెను.

దశరథమహారాజు సుమంత్రునిమాటనువిని యతనింజూచి దుఃఖముచేఁ దడఁబడుచుఁ బరమదీనస్వరంబున నిట్లని చెప్పెను. ౧౫

కైకేయ్యా వినియుక్తేన పాపాభిజనభావయా,
మయా న మన్త్రకుశలైర్వృద్ధైస్సహ సమర్థితమ్ ౧౮

న సుహృద్భిర్న చామాత్యైర్మన్త్రయిత్వా న నైగమైః,
మయా యదర్థస్సమ్మోహాత్ స్త్రీహేతోస్సహసా కృతః.
భవితవ్యతయా నూనమిదం వా వ్యసనం సుతాత్,
కులస్యాస్య వినాశాయ ప్రాప్తం సూత! యదృచ్ఛయా. ౧౯

సూత! యస్య స్తి తే కిఞ్చిన్మయా తు సుకృతం కృతమ్,
త్వంప్రాపయాశు మాంరామం ప్రాణాస్తన్త్వరయన్తి మామ్.

యది దద్యాన్మమ పితా మాఽజ్ఞాం సమవరయతు రాఘవమ్,
న హ్యహం జీవితం జీవితుమ్. ౨౨
అథవాఽపి మహాబాహుర్గతో దూరం భవిష్యతి,
మా మేవరథ మాగోప్య శీఘ్రం రామాయ దర్శయ. ౨౩
వృత్తదంష్ట్రో మహాసర్పస్సా ధ్వీసా లక్ష్మణపూర్వజః,
యది జీవామి సా ధ్వేనం పశ్యేయం గీతయా సహ. ౨౪

లోహితాక్షం మహాబాహుం మామకృతకిల్బిషమ్,
రామం యది న పశ్యేయం గమిష్యామి యమక్షయమ్. ౨౫
అతో నుకిం దుఃఖతరం సోఽహం మిథ్యోపకుర్వతమ్,
ఇమామవస్థాం మాపన్నో నేహ పశ్యామి రాఘవమ్. ౨౬

హా రామ! రామానుజ! హా! హా వైదేహి! తపస్విని!,
న మాం జానీత దుర్గేన మ్రియమాణ మనాథవత్. ౨౭

పాపమునేయుకులంబులోఁబుట్టి యట్టి స్వభావముతోఁగూడియున్న కైకేయి "నీవు రాము నడవికిం బంపు" మని నన్నడుగఁగానే నేను అలోచనములందు సమర్థులగువృద్ధులతో నాలోచనంబైనను జేయనైతిని. ౧౮

నేను స్నేహితులతోఁగానిమంత్రులతోఁ గానిపట్టణవాసిజనులతోఁగానియాలోచింపక స్త్రీయందలిమోహంబుచేఁదటాలునరామునడవికిం బంపినాను.

సుమంత్రుఁడా! అటుకాదేని ఏ ప్రకారము జరగవలసియుండునటనే దైవమె స్వేచ్ఛగా మాకులమునకు వినాశముగలుగుటకై యిట్టికష్టమును మాకుఁ గల్గించియుండును. ఇది నిశ్చయము ౧౯

సుమంత్రుఁడా! నీకు నే నిదివఱఁ కెప్పుడేని గొంచమైన నుపకారము చేసియుందునేని నీవు శీఘ్రముగా నన్ను రామునొద్దకుఁ దీసికొనిపొమ్ము; నా ప్రాణంబులు శీఘ్రముగాఁ బోవునట్లున్నవి ౨౧

ఇప్పుడు నను నాయాజ్ఞ జరుగునేని రాముని మరల నిచ్చటికిఁ దీసికొనిరమ్ము; రాముని విడిచి నేను గొంచెముసేపైనను జీవించియుండఁజాలను. ౨౨

అటుగాదేని మహాబాహుఁడగు రాముఁడు చాలదూరముపోవునోయే మో నీవు నన్నే రథంబు నెక్కించుకొనిపోయి రామునొద్ద విడువుము ౨౩

సుందరములగుదంతములుగలవాఁడును బెద్దవిల్లుగలవాఁడును లక్ష్మణాగ్రజుఁడగు రాముఁడెచ్చటనున్నాఁడు? నేను సీతతోఁగూడ నతనిం జక్కఁగాఁ జూతునేని జీవింపఁగలను. ౨౪

ఎఱ్ఱనికనుఁగొనలుగలవాఁడు మహాబాహుఁడును రత్నకుండలంబులు ధరించినవాఁడు నగురాముఁ జూడకుండునేని యమలోకంబునకుఁ బోదును.

వృద్ధుఁడగునేను ఇంతటిదుఃఖంబునొందినప్పుడును, ఇక్ష్వాకువంశ్యుల కానందంబు నేయున్నట్టిరాముం గండ్లారఁజూడకున్నానే! నా కింతకన్న నేమి దుఃఖమున్నది? ౨౫

ఆయ్యో రాముఁడా! ఆయ్యోలక్ష్మణుఁడా!తపస్వినివగు నయ్యో సీతా! నే నిచ్చటనసనాథవలె దుఃఖంబునం జచ్చుచున్నానే! ఈసంగతి మీకుం దెలియదుగదా! అని దశరథుఁడు విలపించెను. ౨౬

స తేన రాజా దుఃఖేన భృశ మర్పితచేతనః,
అవగాఢ స్సుదుష్పారం శోకసాగర మబ్రవీత్, ౨౮
రామశోకమహాభోగ స్నేహావిరహపారగః,
శ్వసితోర్మిమహావర్తో బాష్పఫేనజలావిలః. ౨౯
బాహువిక్షేపమీనౌఘో విక్రన్దితమహాస్వనః
ప్రకీర్ణకేశశైవాలః కైకేయీబడబాముఖః ౩౦
మ మూశ్రవేగప్రభవః కుబ్జావాక్యమహాగ్రహః,
వరవేలో నృశంసాయా రామప్రవ్రాజనాయతః. ౩౧
యస్మి న్నహ నిమగ్నోఽహం కౌసల్యే! రాఘవం వినా,
దు స్తరో జీవతా దేవి! మయాఽయం శోకసాగరః. ౩౨
అశోభనం యోఽహ మిహాద్య రాఘవం
దిదృక్షమాణో న లభే సలక్ష్మణమ్,

ఇతీవ రాజా విలప న్మహాయశాః
పపాత తూర్ణం శయనే సుమూర్ఛితః. ౩౩
ఇతి విలపతి పార్థివే ప్రణష్టే
కరుణతరం ద్విగుణం చ రామహేతోః,
వచన మను నిశమ్య తస్య దేవీ
భయ మగమ త్పున రేవ రామమాతా. ౩౪
ఇతి శ్రీమదయోధ్యాకాణ్డ ఏకోనషష్టితమ స్సర్గః. ౫౯.

ష ష్టి త మ స్స ర్గః.

తతో భూతోపసృష్టేవ వేపమానా పునఃపునః,
ధరణ్యాం గతస త్త్వేవ కౌసల్యా సూత మబ్రవీత్. ౧

ఆదశరథమహారాజు పరమదుఃఖితుఁడై యగాధంబగు శోకసముద్రం బున మునింగి కౌసల్యం జూచి యిట్లని చెప్పెను. ౨౮

రాణివగుకౌసల్యా! రామదుఃఖమే వైశాల్యముగాను సీతావిరహంబే పారముగాను నిట్టూర్పులే తరంగంబులుగాను సుహృద్గాను గన్నీళ్లునురుఁగుగా నువిసరుకొనంబడు బాహువులే మత్స్యంబులుగాను రోదనధ్వనియే మహాధ్వ నిగాను విరియఁబోసికొనంబడిన తలవెండ్రుకలే పాఁచిగాను గైకేయియే బడ బానలంబుగాను మంథరామంథరలే మహాగ్రాహంబులుగాను గ్రూరురాలగుకై కే యివరంబే జలసమృద్ధిగానురామవివాసనంబే దైర్ఘ్యంబుగాను మహాసముద్రం బుకరణి భయంకరంబై యొప్పుచున్నయీదుఃఖంబును రాముఁడులేనిసోసహిం చి నేను జీవింపజాలను. ౩౨

నే నిప్పు డచ్చట లక్ష్మణునితోఁగూడిన రామునిజూడఁగోరియుఁ జూ డఁజాలనున్నానే దీనికన్న నమంగళంబు సుతేమియున్నది? అని దశరథమ హారాజు విలపించెను.

మహాకీర్తిశాలియగు నాదశరథమహారాజిట్లువిలపించుచు మూర్ఛితుఁ డై శయనంబునం బడెను. ౩౩

ఇట్లు దశరథమహారాజు రామదుఃఖంబున ద్విగుణముగా విలపించుచు మూర్ఛనొందఁగానే రామునితల్లియగుకౌసల్య యతనిమాటలను వీని రామున కేమిసంభవించునో యని భయంబునొందియుండుటంగాక మరల ''దశరథుని కేమికల్గునో'' యని భయంబునొందెను. ౩౪

ఇది యేఁబదితొమ్మిదవసర్గము.

అఱువదియవ సర్గము.

అంతఁ గౌసల్య పరమదుఃఖితయై భూతావిష్టపగిది నేలంబొరలుచుఁ బ్రాణంబులు విడిచినదానికై వడి మూర్ఛితయయి కొంతవడికిదేటి నుమంత్రుం జూచి యిట్లని చెప్పెను. ౧

నయ మాం యత్ర కాకుత్స్థ సీతా యత్ర చ లక్ష్మణః,
తా న్వినా క్షణ మప్యత్ర జీవితుం నోత్సహే హ్యహమ్. 2

నివర్తయ రథం శీఘ్రం దణ్డకాని నయ మా మపి,
అథ తాౕ నానుగచ్ఛామి గమిష్యామి యమక్షయమ్. 3

బాష్పవేగోపహతయా స వాచా సజ్జమానయా,
ఇద మాశ్వాసయ న్దేహీం సూతః ప్రాఞ్జలి రబ్రవీత్. ౪
త్యజ శోకం చ మోహం చ సమ్భ్రమం దుఃఖజం తథా,
వ్యవధూయ చ సన్తాపం వనే వత్స్యతి రాఘవః. ౫
లక్ష్మణ శ్చాపి రామస్య పాదా పరిచర స్వనే,
ఆరాధయతి ధర్మజ్ఞ ఃపరలోకం జితేన్ద్రియః. ౬

విజనేఽపి వనే సీతా వాసం ప్రాప్య గృహే ష్వివ,
విస్రమ్భం లభ తేఽభీతా రామే సంన్యస్తమానసా. ౭
నాస్యా న్దైన్యం కృతం కించి త్సూక్ష్మ మపి లక్ష్యతే,
ఉచి తేవ ప్రవాసానాం వై దేహీ ప్రతిభాతి మా. ౮
నగరోపవనంగత్వా యథా స్మ రమతే పురా,
తథైవ రమతే సీతా నిర్జనేషు వనే ష్వపి. ౯

బాలేవ రమతే సీతాఽబాలచన్ద్రనిభాననా,
రామా రామే హ్యధీనాత్మా విజనేఽపి వనే సతీ. ౧౦

తద్ధతం హృదయం హ్యస్యా స్తదధీనం చ జీవితమ్,
అయోధ్యాఽపి భవే త్తస్యా రామహీనా తథా వనమ్. ౧౧

రాముఁడును సీతయుఁలక్ష్మణుఁడు నెచ్చటనున్నారో అచ్చటికిసన్నుఁ గొనిపొమ్ము; నేను సీతారామలక్ష్మణుల విడిచి క్షణమైన నిచ్చట బ్రతికి యుండఁజాలను. ౨

శీఘ్రముగా రథమును మరలించి నన్నును దండకారణ్యంబునకు గొని పొమ్ము. అట్లు నీవు నన్ను ఆసీతారామలక్ష్మణులయొద్దకుఁ దీసికొనిపోవకుం గువేని నేను యమలోకంబు నొందుదును. ఆని కౌసల్య సుమంత్రునితోఁ జెప్పెను. ౩

ఆసుమంత్రుఁడు చేమోక్పుగీలించుకొని బాష్పవేగంబునంజేసి తడఁ బడు మాటలచే నతికష్టంబుఁ గొసమ్య నూఱడింపుచు నిట్లని చెప్పెను. ౪

నీవు దుఃఖంబును మోహంబును వ్యామోహంబును విడువుము రాముఁడు లోఁచెమయినను దుఃఖంబులేక వనంబున సుఖంబుగా నున్నాఁడు. ౫

లక్ష్మణుఁడును హర్షము నెఱింగినవాఁడు కావున నింద్రియసుఖంబులం దగులక వనంబున రాముపాదంబులకుం బరిచర్య సేయుచుఁ బరలోకసాధన ము సేయుచున్నాఁడు. ౬

సీతాదేవి విజనంబగు వనంబునందైనను ఇండ్లయందువలె భయంబులేక రాముని యందే మనసునుంచి సంతోషంబు నొందియున్నది. ౭

వనవాసదుఃఖము సీతకుఁ గొంచెమయినను గలుగలేదు. కావున సీతా దేవి వనవాసంబులకుఁ దగినదయే నాకుఁ దోచుచున్నది. ౮

సీతాదేవి మున్నిచ్చట నగరోద్యానవనంబున నెట్లు క్రీడించుచుం డునో అదేవిధంబున నిప్పుడు జనసంచారములేని యడవులందును గ్రీడించు చున్నది. ౯

పూర్ణచంద్రునకు సాటియగుముఖముగలదియుఁ బతివ్రతయు నుంద రాంగియు నగుసీతాదేవి రాముసంగు మగ్నంబగు మనసుగలదై విజనంబగు వనంబునందును బసిబిడ్డవలె దుఃఖం బెఱుంగక యాడుకొనుచున్నది. ౧౦

సీతాదేవిహృదయమును బ్రాణంబులును రామునియధీనములె కావున రాముఁడు లేనిచో నీయయోధ్య నాబిడకు వనప్రాయంబె యగును. ౧౧

పథి పృచ్ఛతి వై దేహీ గ్రామాంశ్చ నగరాణి చ,
గతిం దృష్ట్వా నదీనాం చ పాదపా న్వివిధా నపి. ౧౨
రామం హి లక్ష్మణం వాపి పృష్ట్వా జానాతి జానకీ,
అయోధ్యా క్రోశమాత్రే తు విహార మివ సంశ్రితా. ౧౩
ఇద మేవ స్మరా మ్యస్యా స్సహాసై వోపజల్పితమ్,
కై కేయీ సంశ్రితం వాక్యం నేదానీం ప్రతిభాతి మా. ౧౪

ధ్వంసయిత్వా తు తద్వాక్యం ప్రమాదా త్పర్యుపస్థితమ్,
హ్లాదనం వచనం సూతో దేవ్యా మధుర మబ్రవీత్. ౧౫

అధ్వనా వాతవేగేన సమ్భ్రమేణా ఽతపేన చ,
నవిగచ్ఛతి వై దేహ్యా శ్చన్ద్రాంశుసదృశీ ప్రభా. ౧౬

సదృశం శతపత్రస్య పూర్ణచన్ద్రోపమప్రభమ్,
వదనం త ద్వైదాన్యాయా వై దేహ్యా న వికమ్పతే. ౧౭

అలక్తరసరక్తాభా వలక్తరసవర్జితౌ,
అ ద్యాపి చరణౌ తస్యా శ్పద్మకోశసమప్రభౌ. ౧౮

నూపురోద్ఘుష్టహే లేవ ఖేలం గచ్ఛతి భామినీ,
ఇదానీ మపి వై దేహీ తద్రాగా న్న వ్యస్తభూషణా. ౧౯

మార్గంబునం బోవునప్పుడు సీతాదేవి యయోధ్యకుఁ గోసుదూరంబున విహరించుచుండునట్లు సంతోషంబున గ్రామంబులను బట్టణంబులను నదులను నానావిధంబులగువృక్షంబులనుఁ జూచి రామునైన లక్ష్మణునైన నడిగి వాని పేర్లం దెలిసికొనును. ౧౨,౧౩

సుమంత్రుఁడు మొదల సీతాదేవి కైకేయిని దూషించి చెప్పిన యొకానొకమాటను జెప్పనారంభించి "సీత కైకేయినిగుఱించి తటాలున నొక మాటం జెప్పినది" అనునంతివఱకుఁ జెప్పినంతనె "ఇట్టిదుఃఖసమయంబున నీమాటం జెప్పినచోఁ గౌసల్యాదశరథులు మతియుఁ బీడితులయి ప్రాణంబులు విడుతురేమో" యని శంకించి "ఆది నా కిప్పుడు జ్ఞప్తికి రాలేదు" అని మఱుఁగుపఱిచెను. ౧౪

సుమంత్రుఁడు ఇట్లు ప్రమాదంబున నోటికివచ్చిన యామాటను మఱుఁగుపఱిచి కౌసల్యాదేవికి సంతోషంబుగల్గునట్లు మధురంబగు మాటలఁ జెప్పెను. ౧౫

ఎచ్చుగా దారినడిచినను గాలిదగిలినను బులులు మొదలగువానిం జూచి భయపడినను ఎండతాఁకుడుగలిగినను చంద్రకిరణంబులవంటి సీతాదేవి మేనికాంతి వికారము నొందకున్నది. ౧౬

దారినపుచుట మొదలగునవి సంభవించుచుండినను గమలంబునకు సాటివచ్చినదియు నిండుచందురునికాంతి గలదియునగు మధురంబుగా మాటలాడునట్టి యాసీతాదేవి మొగంబు ఎంతమాత్రము వాడకున్నది. ౧౭

లత్తుకరసమువలె నెఱ్ఱనికాంతిగల యాసీతాదేవిపాదములు ఇప్పుడు లత్తుకరసములేకున్నను పనంబులో నెడతెగక తిరుగుచున్నను దామరమొగ్గల కాంతిగల్గి యెంతయు నొప్పుచున్నవి. ౧౮

అడవిలో దారినడచునప్పుడును సీతాదేవి సామ్ములయందలి యాళ్ళచే అందెలు మొదలగు సామ్ములం దాల్చి నడచునప్పుడు అందెలుధ్వనించుట కనుకూలముగా విలాసంబునఁ బోవుచున్నది. ౧౯

గజం వా వీక్ష్య సింహం వా వ్యాఘ్రం వా వన మాశ్రితా,
నాఽహారయతి సన్త్రాసం బాహుభ్యాం రామస్య సంశ్రితా. ౧౦

న శోచ్యా స్తే న చాత్మాన శ్శోచ్యో నాపి జనాధిపః,
ఇదం హి చరితం లోకే ప్రతిష్ఠాస్యతి శాశ్వతమ్. ౧౧

విధూయ శోకం పరిహృష్టమానసా
మహర్షి యాతే పథి సుస్థవస్థితాః,
వనేరతా వన్యఫలాశనాశ్చ పితు
శ్శుభాం ప్రతిజ్ఞాం పరిపాలయన్తి తే. ౧౨
తథాపి సూతేన సుయుక్తవాదినా
నివార్యమాణా సుతశోకకర్శితా,
న చైవ దేవీ విరరామ కూజితా
త్ప్రీ యేతి పుత్రేతి చ రాఘవేతి చ. ౧౩
ఇతి శ్రీమదయోధ్యాకాణ్డే షష్టితమ స్సర్గః ౬౦.

ఏ క ష ష్టి త మ స్సు ర్గః.

వనం గతే ధర్మవరే రామే రమయతాం వరే,
కౌసల్యా రుదతీ స్వార్తా భర్తార మిద మబ్రవీత్. ౧

యద్యపి త్రిషు లోకేషు వ్రథితం తే మహా ద్యశః,
సానుక్రోశో వదాన్య శ్చ ప్రియవాదీ చ రాఘవః. ౨

సీతాదేవి రామబాహువులచేఁ బరిపాలింపఁబడుచున్నది గావున నడవిలో నేనుంగునుగాని సింహమునుగాని పెద్దపులినిగాని చూచి భయంబు నొందదు. ౨౦

పితృవచనపరిపాలనరూపంబను నీచరిత్రము లోకంబున నాచంద్రార్కంబుగా శాశ్వతంబై యుండఁగలదు; కావున నాసీతారామలక్ష్మణులను గూర్చికాని మనలం గూర్చికాని దశరథమహారాజును గూర్చిగాని దుఃఖింపఁదగదు. ౨౧

ఆసీతారామలక్ష్మణులు దుఃఖంబుఁ బరిత్యజించి సంతోషంబున మహర్షులయాచారంబు నవలంబించి దండ్రిచేసిన ప్రతిజ్ఞం బరిపాలించుచున్నారు. అని సుమంత్రుఁడు కౌసల్యకుం జెప్పెను. ౨౨

పుత్రదుఃఖంబునఁ బరితపించుచున్న కౌసల్యాదేవి యట్లు సుమంత్రుఁడు యుక్తవచనంబుల నెంత యూఱడించినను "ప్రియుఁడా! పుత్రుఁడా! రాముఁడా!" అని విడువక యశ్రుచుచునేయుండినది. ౨౩

ఇది యయోధ్యాదవసర్గము.

అయోధ్యాదియొకటవసర్గము.

పరమధార్మికుఁడు, నోరుల నానందింపఁజేయువారలలో నుత్తముఁడు నగు రాముఁడు వనంబునకుఁ బోవుటను గుఱించి కౌసల్య రోదనంబుసేయుచుఁ బరమదుఃఖితయయి వెనిమిటింజూచి యిట్లని చెప్పెను. ౧

"దశరథుఁడు దయగలవాఁడు, మహాదాత, ప్రియవాది" అని నీకీర్తి ముల్లోకంబులం బ్రసిద్ధమయియున్నదిసరే, అయినను అంతకన్న నపకీర్తి గల్గించుకార్యముఁ జేసినావు. ౨

కథం నరవరశ్రేష్ఠ! భ్రాత్రా తౌ సహ సీతయా,
దుఃఖితౌ సుఖసంవృద్ధా వనే దుఃఖం సహిష్యతః. 3

సా నూనం తరుణీ శ్యామా సుకుమారీ సుఖోచితా,
కథ ముష్ణంచ శీతంచ మైథిలీ ప్రసహిష్యతే. ౪
భ్రుక్ష్వాకశనం విశాలాక్షీ సూపదంశాన్వితం శుభమ్,
వన్యం నైవార మాహారం కథం సీ తూపభోక్ష్యతే. ౫

గీతవాదిత్రనిర్ఘోషం శ్రుత్వా శుభ మనిన్దితా,
కథం శ్రవ్యాదసింహానాం శబ్దం శ్రోష్యత్యశోభనమ్. ౬

మహేన్ద్రధ్వజసంకాశః క్వను శేతే మహాభుజః,
భుజం పరిఘసజ్కాశ ముపధాయ మహాబలః. ౭

పద్మవర్ణం సుకేశాన్తం పద్మనిశ్శ్వాస ముత్తమమ్,
కదా ద్రక్ష్యామి రామస్య వదనం పుష్కరేక్షణమ్. ౮

వజ్రసారమయం నూనం హృదయం మే న సంశయః,
అపశ్యన్త్యా న తం యద్వై ఫల తీదం సహస్రధా. ౯

యత్త్వయాకరుణం కర్మ వ్యపోహ్య మమ బాన్ధవాః,
నిరస్తాః పరిధావన్తి సుఖార్హాః కృపణా వనే. ౧౦

యది పఞ్చదశే వర్షే రాఘవః పున రేష్యతి,

రాజశ్రేష్ఠుఁడవగు దశరథుఁడా! చిన్ననాఁటనుండి సుఖముగాఁబెరిగిన యాసీతారామలక్ష్మణులు ఇప్పుడు దుఃఖితులై ఏనంబునందలి కష్టంబెట్లు సహింపఁగలరు? 3

కొంచెము యౌవనమధ్యంబు నొందినదియుఁ గోమలాంగియు సుఖోచితయునగు నాసీత యడవియందలి శీతోష్ణంబుల నెట్లోర్వఁగలదు? ౪

విశాలంబులగు నేత్రంబులుగల సీతాదేవి యిచ్చట నిదివఱకు మంచియూరుఁగాయలతోఁగూడిన మనోహరంబగు నాహారంబుఁ దినుచుండియింకనడివిలో వితక్తకపండెడు తృణధాన్యము నెట్లు భుజింపఁగలదు? ౫

ఆనందితయగు సీత మంగళకరంబగు గీతవాద్యంబులధ్వనిని వినుచుండియింకనరణ్యంబునఁ గ్రూరంబులగు సింహాదిమృగంబుల యమంగళధ్వని నెట్లువినఁగలదు? ౬

ఉత్సవకాలంబున నింద్రునిధ్వజంబువలెఁ బ్రజలకందఱికిను బరమసంతోషంబు గలుగఁజేయువాఁడును మహాభుజుఁడును మహాబలుఁడునగు రాముఁడు ఇనుపగుదియవంటి తనభుజంబునే తలగడగాఁజేసికొని ఏనంబున నెచ్చటఁ బరుండునో. ౭

కమలపర్ణంబును సుందరములయిన వెండ్రుకలకొనలుగలదియుఁ గమలగంధంబుగల నిట్టూర్పులతో నొప్పుచున్నదియుఁ గమలంబులవంటి నేత్రంబులుగలదియు నుత్తమంబునగు రామునిముఖంబు నెప్పుడు చూడఁగలను? ౮

రాముఁడు నన్ను విడిచిపోయినంగూడ నామనసు వేయిపఱ్ఱలయి పగులకున్నది గావున నామనసు కఠినమయిన వజ్రముతోఁ జేయఁబడినది. ఇందు సందియములేదు. ౯

నీవు సుఖార్హులగు సీతారామలక్ష్మణులను బట్టణంబుననుండి దయమఁగొట్టి వారలు దీనులయి యరణ్యంబునం దిరుగునట్లుచేసినావే! ఇది యెంతమాత్రము దయలేక చేసినకార్యము! ౧౦

రాముఁడు పదునైదవసంవత్సరంబున మఱల నిచ్చటికివచ్చినధికను

జహ్యో ద్రాజ్యం చ కోశం చ భరతే నోపభుజ్యతే. ౧౧
భోజయన్తి కిల శ్రాద్ధే కేచి త్సాన్వ నేవ బాన్ధవాన్,
తతగ పశ్చా త్తనూజాన్తే కృతకార్యా ద్విజర్షభాన్. ౧౨

తత్ర యే గుణవన్త శ్చ విద్వాంస శ్చ ద్విజాతయః,
న పశ్చా త్తే ఽభినన్యన్తే సుధా మపి సురోపమామ్. ౧౩

బ్రాహ్మణే ష్వపి తృప్తేషు పశ్చా ద్భోక్తుం ద్విజర్షభాః,
నాభ్యవైతు మలం ప్రాజ్ఞా శ్శ్మశ్రుచ్ఛేద మివ వ్యభాః. ౧౪

ఏవం కనీయసా భ్రాత్రా భుక్తం రాజ్యం విశాంపతే!,
భ్రాతా జ్యేష్ఠో వరిష్ఠ శ్చ కిమర్థం నావమంస్యతే. ౧౫

న పరేణా ఽహృతం భక్ష్యం వ్యాఘ్రగ ఖాదితు మిచ్ఛతి,
ఏవ మేత న్నరవ్యాఘ్రగ పరలీఢం న మన్యతే. ౧౬

హవి రాజ్యం పురోడాశగ కుశా యూపా శ్చ ఖాదిరాః,
నైతాని యాతయామాని కుర్వన్తి పున రధ్వరే. ౧౭

తథా హ్యేత మిదం రాజ్యం హృతసారాం సురా మివ,
నాభిమన్తు మలం రామో నష్టసోమ మివ ద్విజమ్. ౧౮

[న చేమాం ధర్షణాం రామ స్సహిష్యే దత్యమర్షణః,

తుఁడు తనచేతిలోనున్న రాజ్యమును గోళమును ఏదలుట యసంభావితము.

కొందఱు బ్రాహ్మణోత్తములున్నను దా మిచ్చుధనం బంతయుఁ దమవారికే చేరవలయునను నాసచే శ్రాద్ధంబునఁ దమబంధువులనే భుజింపఁ జేసెదరుగదా! అట్లు శ్రాద్ధంబు ముగించి బ్రాహ్మణోత్తములగువారల కిష్టపక్వాలో భోజనం బిడఁగోరెదరు. ౧౨

అందు గుణవంతులను బండితులను దేవతాతుల్యులనగు బ్రాహ్మణోత్తము లెవ్వరుందురో వారలు ఆట్లు తమ్ముఁబిలిచి గుణహీనులగు బ్రాహ్మణులకు శ్రాద్ధభోజనంబిడి పిమ్మట నిష్టపక్వాలో దమ కమ్మృతంబిడినను దాని నెంత మాత్రము సమ్మతింపరు. ౧౩

మొదటభుజించినవారలు బ్రాహ్మణులె యయిననుఁ ఆఁబోతులు తమతోమ్ములనఱుకుటను సహింపఁ జాలనట్లు వారిలు భుజించినపిమ్మట భోజనంబు నేయ సమ్మతింపఁజాలరు. ౧౪

ప్రజానాథుండ వగు దశరథుఁడా! ఇట్లు జ్యేష్ఠభ్రాతయు గుణంబులశ్రేష్ఠుఁడు నగురాముఁడు తమ్మునిచే భోగింపఁబడినరాజ్యంబు నేలగోరును? ౧౫

మతియొక్కమృగంబు దినఁగా మిగిలినమాంసమును బెద్దపులి దినదు. అట్లుపురుషులలోఁ బెద్దపులివంటివాఁడగు రాముఁడును బరుఁ డనుభవించిన దాని నంగీకరింపఁడు. ౧౬

హవిస్సును, ఘృతంబును, బురోడాశంబులును, గుళ్ళును, ఖాదిరంబులు మున్నగుయూపస్తంభములును ఇవి యొకయాగంబున వినియోగింపఁబడిన పిమ్మట మఱల వానినె మతియొకయాగంబున వినియోగింపరు. ౧౭

ఆట్లు రాముఁడు మరల నీరాజ్యం బతనికి ఇచ్చినను, మతియొక్కనిచే గ్రహింపఁబడిన సారాంశముగలమద్యంబునుంబోలె, నశించినసోమల తగలయాగమునుంబోలె దాని నెంతమాత్రము ఇచ్ఛింపఁజాలఁడు. ౧౮

రాముఁడు కోపము నొందియుండునేని యిట్టియవమానం బతనికి

దారయే న్మన్దర మపి స హి క్రుద్ధ శ్శిలా శ్శరైః.

త్వాం తు నోత్సహ తే హన్తుం మహాత్మా పితృగౌరవాత్,

స సోమార్క గ్రహగణం నభ స్తారావిచిత్రితమ్.
పాతయే ద్యోదివం క్రుద్ధ స్సు త్వాం న వ్యతివ ర్తతే,
ప్రక్షోభయే ద్వారయే ద్వా మహీం శైలశతాచితమ్.]

నైవంవిధ మసత్కారం రాఘవో మర్షయిష్యతి,
బలవానివ శూద్రాణాం వాలధే రభిమర్శనమ్. ౯౯
నైతస్య సహితా లోకా భయం కుర్యు ర్మహామృధే,
అధర్మం త్వివ ధర్మాత్మా లోకం ధర్మేణ యోజయేత్. ౧౦

న న్వసౌ కాఙ్క్షతే రాజ్యం ధర్మవీర్యో మహాభుజః,
యుగా న్త ఇవ భూతాని సాగరా నపి నిర్దహేత్. ౧౧

న తాదృశ స్సింహబలో వృషభాక్షో నరర్షభః,
స్వయమేన హతః పిత్రా జలజే నాఽత్మజో యథా. ౧౨

ద్విజాతిచరితో ధర్మ శ్శాస్త్రదృష్ట స్సనాతనః,
యది తే ధర్మనిరతే త్వయా పుత్రే వివాసితే. ౧౩

గతి రేకా పతి ర్నార్యా ద్వితీయా గతి రాత్మజః,

సంభవింపనే సంభవింపదు. అతండు కోపించినచో దీక్షణంబులగు బాణంబుల మందరపర్వతంబు నైనను బగులంజేయును. ౧౯

మహాపరాక్రమశాలియగు రాముఁడు తండ్రియను గౌరవంబున నిన్నుమాత్రము చంపనొల్లఁడు. ౨౦

ఎవ్వఁడు కోపంబునొందునేని చంద్రసూర్యులతోను గ్రహంబులతోను నక్షత్రంబులతోనుంగూడిన యీ యాకాశంబునుగాని స్వర్గంబునుగాని పడఁద్రోయుం జాలునో పెక్కుపర్వతంబులతో నొప్పునట్టి భూమండలంబు నంతయుఁ గలతనొందించి నిశ్చేష్టముగాఁజేయునో అట్టి రాముఁడు నీమాట నతిక్రమింపకున్నాఁడు. ౨౧

బలవంతంబగు పెద్దపులి తనతోఁకనుబట్టి యాడించుటను సహింపనట్లు రాముం డిట్టియవమానంబు నెంతమాత్రము సహింపఁడు. ౧౮

మహాయుద్ధంబునందుఁ బదునాలుగులోకంబులు నొక్కటియయిపచ్చినను రామున కెంతమాత్రము భయంబు సేయంజాలవు; అతఁడు ధర్మాత్ముఁడు గావున ధర్మహీనంబగులోకంబును ధర్మిష్ఠంబుగాఁ జేయుమున్నాఁడు. ౨౦

ఓయి! మహాపరాక్రమశాలియు మహాబాహుఁడునగునీరాముఁడు ప్రళయకాలాగ్ని పంచమహాభూతంబుల దహించునట్లు బంగారుబాణంబుల సముద్రములనైనను దహించును. ౨౧

అట్టి పరాక్రమశాలియు సింహబలుండును వృషభంబునకుంబోలెవిశాలనయనంబులుగలవాఁడును పురుషశ్రేష్ఠుఁడునగు రాముని దండ్రివగు నీవే మత్స్యము దనపిల్లలం జంపుకొనునట్లు నశింపఁజేసితివి. ౨౨

పరమధార్మికుఁడగు నీపుత్రుని రాము నడవికిఁ బంపినావే? ఉత్తములగు ద్విజులచే ననుష్ఠింపఁబడినయీ శాస్త్రచోదితంబును సనాతనంబునగు ధర్మంబు నీకెట్లు గలుగును? ౨౩

దశరథమహారాజా! స్త్రీకిఁ బెనిమిటి ముఖ్యమయినగతి; రెండవది

తృతీయా జ్ఞాతయో రాజం శ్చతుర్థీ నేహవిద్యతే. ౧౪
తత్ర త్వం చైవ మే నాస్తి రామశ్చ వన మాశ్రితః,
న వనం గన్తు మిచ్ఛామి సర్వథా నిహతా త్వయా. ౧౫

హతం త్వయా రాజ్య మిదం సరాష్ట్రం
హత స్తథాఽఽత్మా సహ మన్త్రిభి శ్చ,
హతా సపుత్రాఽస్మి హతాశ్చ పౌరా
స్సుత శ్చ భార్యా చ తవ ప్రహృష్టా. ౧౬

ఇమాం గిరం దారుణశబ్దసంశ్రితాం
నిశమ్య రాజాఽపి ముమోహ దుఃఖితః,
తత స్స శోకం ప్రవివేశ పార్థివ
స్సుదుష్కృతం చాపి పున స్తదా స్మరన్. ౧౭

ఇతి శ్రీమదయోధ్యాకాణ్డ ఏకషష్టితమ స్సర్గః. ౬౧.

ద్విషష్టితమ స్సర్గః.

ఏవం తు క్రుద్ధయా రాజా రామమాత్రా సశోకయా,
శ్రావితః పరుషం వాక్యం చిన్తయామాస దుఃఖితః. ౧

చిన్తయిత్వా స చ నృపో ముమోహ వ్యాకులేన్ద్రియః,
అథ దీర్ఘేణ కాలేన సంజ్ఞా మాప పర న్తపః.

కొడుకు; మూఁడవది జ్ఞాతులు; ఇంక నాలవగతి ఈలోకంబునఁ లేదు. ౨౮

అమూఁడుగతులందును, నీవు నాచనతికి లోఁబడినవాఁడవు కావున నాకు లేవ్వై; రాముఁడైనచో నడవికిఁ బోయినాఁడు; నీవున్నావు కావున నేను రామునితో నడవికిఁబోవుటకు నసమర్థురాలనైతిని; అట్లు ఇతరబంధువుల నాశ్రయించుటయు యుక్తముగాదు; అన్నివిధంబుల నీవు నన్ను నశింపఁజేసినావు. ౨౯

నీవు అవాంతరదేశంబులతోఁ గూడిన యీకోసలదేశంబునంతయు నశింపఁ జేసితివి; నీమంత్రులను నిన్నును నశింపఁజేసికొంటివి; నాకొడుకు రాముని నన్నును నాశంబు నొందించితివి; పట్టణంబులందలి జనులు నందఱ నాశంబు నొందఁజేసితివి; వీకొడుకు భరతుఁడును నీభార్య కైకయును మాత్రము సంతోషంబు నొందునట్లు గావించుకొన్నావు. అని కౌసల్య దశరథమహారాజుతోఁ జెప్పినది. ౩౦

అంత దశరథమహారాజు భయంకరంబగు నామాటను విని పరమదుఃఖితుఁడై మూర్ఛనొందెను. అంతఁ గొంతవడికిందేఱి యంతటి దుఃఖంబునకుఁ గారణభూతంబయిన మున్ను తానుజేసినపాపకృత్యంబుఁ దలంచుకొని మరల దుఃఖంబునొందెను. ౩౧

ఇది యయుభదియొకటవ సర్గము.

అయిదవదిరెండవసర్గము.

దశరథమహారాజు ఇట్లు దుఃఖితయుఁ గోపము నొందినదియునగు కౌసల్యచెప్పిన పరుషవాక్యంబుల నాలకించి పరమదుఃఖితుఁడై చింతించెను. ౧

శత్రువులం దపింపఁజేయునట్టి యాదశరథమహారాజు అట్లు చింతించి వ్యాకులమానసుఁడై మూర్ఛనొంది యంత దీర్ఘకాలంబునకు మూర్ఛదేఱెను. ౨

స సంజ్ఞా ముపల భైవ దీర్ఘముష్ణం చ నిశ్శ్వసన్,
కౌసల్యాం పార్శ్వతో దృష్ట్వా పున శ్చిన్తా ముపాగమత్. 3

తస్య చి న్తయమానస్య ప్రత్యభా త్కర్మ దుష్కృతమ్,
యదనేన కృతం పూర్వ మజ్ఞానా చ్ఛబ్దవేధినా. ౪

అనునా స్తేన శోకేన రానుశో కేన చ ప్రభుః,
ద్వాభ్యామపి మహారాజ శోకాభ్యా మన్వతప్యత. ౫

దహ్యమాన స్స శోకాభ్యాం కౌసల్యామాహ భూపతిః,
వేపమానోఽఞ్జలిం కృత్వా ప్రసాదార్థ మనాజ్ఞుఖః. ౬

ప్రసాదయే త్వాం కౌసల్యే! రచితోఽయం మయాఽఞ్జలిః,
వత్సలా చానృశంసా చ త్వం హి నిత్యం పరే ష్వపి. ౭

భర్తా తు ఖలు నారీణాం గుణవా న్నిర్గుణోఽపినా,
ధర్మం విమృశమానానాం ప్రత్యక్షం దేవి! దైవతమ్. ౮
సా త్వం ధర్మపరా నిత్యం దృష్టలోకపరావరా,
నార్హా సే విప్రియం వక్తుం దుఃఖితాఽపి సుదుఃఖితమ్. ౯

తదాక్యం కరుణం రాజ్ఞః శ్రుత్వా దీనస్య భాషితమ్,
కౌసల్యా వ్యసృజ ద్బాష్పం ప్రణా ళీవ నవోదకమ్. ౧౦

ఆదశరథుఁడు మూర్ఛదేతిసంతనే వేఁడినిట్టూర్పులఁబుచ్చుచు దనపా
ర్శ్వంబుననున్న కౌసల్యంజూచి మఱల ''నాకు గల్గినపుత్రదుఃఖంబునకుఁ
గారణంబగుపాపమును మున్ను నేనేమిగావించితినో'' యని చింతించెను 3

ఆరణ్యంబునం బొంచియుండి యెచ్చటనైనమృగాదులశబ్దంబు వినఁ
బడినచో నామృగంబులు గానరాకున్నను ఆశబ్దంబునె గురిగాఁబట్టి బాణం
బువేసి యామృగంబులం జంపుసట్టిసామర్థ్యంబుగల యాదశరథమహారాజా
మున్నజ్ఞానంబున నేమిపాపంబును జేసినాఁడో అది యిప్పు డతనికి స్ఫురిం
చినది. ౪

దశరథమహారాజా మున్ను దాను జేసినపాపముచేఁ గలిగినదుఃఖము
చేతను రామదుఃఖముచేతను ఈరెండుదుఃఖములచేతను బరితపించు
చుండెను. ౫

భూమిపతియగు నాదశరథుఁడు ఆరెండుదుఃఖంబులఁ బరితపించుచు
గడగడవడంకుచుఁ దలవాంచి చేమోడ్పుగీలించి యనునయార్థమయి కౌస
ల్యంజూచి యిట్లని చెప్పెను. ౬

కౌసల్యా! నీవు ప్రసాదంబు నొందుము; నేను జేతులుమొగుడ్చి
నాను; నీవు శత్రువులయందునుంగూడ నతిదయగలదానవును మంచిమన
సుగలదానవునుగదా! ౭

కౌసల్యా! ధార్మికులగు స్త్రీలకుఁ బెనిమిటిగుణవంతుఁడైనను, నిర్గు
ణుఁడైనను ఆతఁడే ప్రత్యక్షదేవత. ౮

నీ వెల్లప్పుడును ధర్మపరవు; లోకంబునందలి మంచిచెడ్డలు దెలిసిన
దానవు; ఇట్టి నీవు ఎంతదుఃఖంబు నొందియున్నను నాకు మహదుఃఖము
గల్గునట్లు ఇట్టియప్రియంబుఁ జెప్పఁదగదు. అని దశరథుఁడు కౌసల్యతోఁ
జెప్పెను. ౯

కౌసల్య దుఃఖితుఁడగు దశరథమహారాజుచెప్పిన దుఃఖంబును నాయా
టనువిని మేడలపైనుండి వాననీళ్లు నేలంబడుటకై నుంచిన దార్వాదికృతం
బగు జలమార్గము వాననీళ్లను విడుచునట్లు కన్నీళ్లు విడిచెను. ౧౦

సా మూర్ధ్ని బద్ధ్వా రుదతీ రాజ్ఞః పద్మ మివ వాఙ్ముఖీమ్,
సమ్భ్రమా త్ప్రబభీ త్రస్తా త్వరమాణాతురం వచః. ౧౧

ప్రసీద శిరసా యాచే భూమౌ నిపతితా౽స్మి తే,
యాచితాస్మి హతా దేవ! హన్తవ్యా౽హం సహి త్వయా.౧౨

నైషా హి సా స్త్రీ భవతి శ్లాఘనీయేన ధీమతా,
ఉభయోర్లోకయో ర్వీర! పత్యా యా సంప్రసాద్యతే. ౧౩

జానామి ధర్మం ధర్మజ్ఞ! త్వాం జానే సత్యవాదినమ్,
పుత్రశోకార్తయా తత్తు మయా కిమపి భాషితమ్. ౧౪

శోకో నాశయతే ధైర్యం శోకో నాశయతే శ్రుతమ్,
శోకో నాశయతే సర్వం నాస్తి శోకసమో రిపుః. ౧౫

శక్య ఆపతిత స్సోఢుం ప్రహారో రిపుహస్తతః,
సోఢు మాపతిత శ్శోక స్సుసూక్ష్మో౽పి న శక్యతే. ౧౬

[ధర్మజ్ఞా శ్రుతిమన్తో౽పి ఛిన్నధర్మార్థసంశయాః,
యతయో వీర! ముహ్యన్తి శోకసమ్మూఢచేతసః.]

వనవాసాయ రామస్య పఞ్చరాత్రో౽ద్య గణ్యతే,
య శ్శోకహతహర్షాయాః పఞ్చవర్షోపమో మమ. ౧౭

తం హి చిన్తయమానాయా శ్శోకో౽యం హృది వర్ధతే,

ఆకాసల్య ధర్మభీతయయి రోదనంబుసేయుచు దశరథుని చేమోడ్పు
నుం గమలంబుంబోలెఁజేతులంబట్టి శిరంబుసనుంచుకొని సంభ్రమంబునం దొ
ట్రుపడుచు నిట్లని చెప్పెను. ౧౧

దశరథుఁడా! నీవు ప్రసన్నుఁడవగుము; నిన్ను శిరసుచేనమస్కరించి
యాచించుచున్నాను; నేనుభర్తవగు నీచే యాచింపఁబడినాను గావునఁ బాపి
ష్ఠురాలనైతిని. కాఁబట్టి నీవు నన్నుఁ జక్కఁగాఁ బ్రహరింపవలయును. ౧౨

పరాక్రమశాలివగుదశరథుఁడా! ఎవ్వతె స్తుతింపఁదగినవాఁడును బుద్ధి
మంతుఁడునగు నెనిమిటిచే ననునయింపఁబడునో ఆస్త్రీ రెండులోకంబులం
దును సౌఖ్యంబు నొందఁజాలదు. ౧౩

ధర్మజ్ఞుఁడవగు దశరథుఁడా! నేనుధర్మంబు నెఱుంగుదును;నీవు సత్య
వాదివనియు నెఱుంగుదును; అయితే పుత్రదుఃఖంబునంజేసి యాలోచింపక
యనుచితంబగుమాటం జెప్పితిని. క్షమింపవలయు. ౧౪

.దుఃఖముచే ధైర్యము నశించును; దుఃఖముచే విద్యయు నశించును;
అట్లుదుఃఖముచే నన్నియు నశించును. కావున దుఃఖమువంటిశత్రు వెవ్వఁడు
ను లేఁడు. ౧౫

శత్రువు తటాలునం గొట్టినచో నాదెబ్బను సహింపవచ్చును; అట్లు త
టాలున దుఃఖము సంభవించుసేని అది యతిస్వల్పమయినను దాని సహింప
నలవిగాదు. ౧౬

పరాక్రమశాలివగు దశరథుఁడా! ధర్మజ్ఞులును వేదవేత్తలును; ధర్మా
ధర్మంబులవిషయమయి యెంతమాత్రము సందేహంబు లేనివారలుసగు మునీ
శ్వరులునుంగూడ దుఃఖంబుపచ్చునపుడు అజ్ఞానంబు నొందెదరు.

రాముఁడు వనవాసంబుసేయ నారంభించి యిప్పటికి ఆయిదురాత్రుల
యినవి. ఆవి పరమదుఃఖితనైన నాకు ఇప్పుడు ఆయిదుసంత్సరంబులతో
సరిగానున్నవి. ౧౭

ఆరామునిం దలంచుకొనఁగానే నదీవేగముచే సముద్రజలము వృద్ధి

నదీనా మివ వేగేన సముద్రసలిలం మహత్. ౧౮

ఏవం హి కథయన్త్యా స్తు కౌసల్యాయా శ్శుభం వచః,
మన్దరశ్మి రభూ త్సూర్యో రజనీ చాభ్యవ ర్తత. ౧౯
తథా ప్రసాదితో వాక్యై ర్దేవ్యా కౌసల్యయా నృపః,
శోకేన చ సమాక్రాన్తో నిద్రాయా నశ మేయివాన్. ౨౦

ఇతి శ్రీమదయోధ్యాకాణ్డే ద్విషష్టితమ స్సర్గః. ౬౨.

త్రి ష ష్టి త మ స్స ర్గః.

ప్రతిబుద్ధో ముహూ ర్తేన శోకోపహతచేతనః,
అథ రాజా దశరథ స్సు చిన్తా మభ్యపద్యత. ౧
రామలక్ష్మణయో శ్చైవ వివాసా ద్వాసవోపమమ్,
ఆవివే శోపసర్గ స్తం తను సూర్య మివాఽసురమ్. ౨

సభార్యే నిర్గతే రామే కౌసల్యాం కోసలేశ్వరః,
వివక్షు రసితాపాఙ్గాం స్మృత్వా దుష్కృత మాత్మనః. ౩

స రాజా రజనీం షష్ఠీం రామే ప్రవ్రాజితే వనమ్.
అర్ధరాత్రే దశరథ స్సంస్మరన్ దుష్కృతం కృతమ్. ౪

స రాజా పుత్రశోకార్తః స్మృత్వా దుష్కృత మాత్మనః,
కౌసల్యాం పుత్రశోకార్తా మిదం వచన మబ్రవీత్. ౫

య దాచరతి కల్యాణి! శుభం వా యదివాఽశుభమ్,
తదేవ లభతే భద్రే! కర్తా కర్మజ మాత్మనః. ౬

కొంగునట్లు, నామనంబున ఆదుఃఖము వృద్ధిఁబొందుచున్నది. అని కౌసల్య దశరథునితోఁ జెప్పినది. ౧౪

ఇట్లు కౌసల్య మంగళకరంబగుమాటం జెప్పుచుండఁగానే సూర్యుఁడస్తమించె. అంత రాత్రియు వచ్చినది. ౧౯

దశరథుహారాజు ఆట్లు కౌసల్యాదేవి మగురవాక్యంబుల నాశ్వాసింపఁ బరమదుఃఖాక్రాంతుఁడైనను నిగురనొందెను ౩౦

ఇది యయుఏబదిరెండవసర్గము.

అయిదవదిమూఁడవసర్గము.

అంత నాదశరథమహారాజు కొంతవడికి నిద్రమేల్కొని పరమదుఃఖితుఁడై చింతనొందెను. ౧

రామలక్ష్మణులనడవికిఁ బంపుటచే దేవేంద్రతుల్యుఁడగు నాదశరథుఁడు సూర్యుఁడు రాహుపుచే గ్రసింపఁబడునట్లు మహోపద్రవంబు నొందెను. ౨

రాముఁడు భార్యతోఁగూడ వనంబునకుఁ బోయినపిమ్మట కోసలదేశాధిపతి యగుదశరథుఁడు , తాను ముస్నుచేసిన పాపమును దలంచుకొని దాని నల్లనికడుకండ్లుగల కౌసల్యకుఁ జెప్పఁగోరెను. ౩

రాము నడవికిఁ బంపినపిమ్మట నాదశరథమహారాజు ఆఱవరాత్రియందు అర్ధరాత్రంబున ముస్ను దాను జేసినపాపమును దలంచుకొనుచునుండెను. ౪

పుత్రదుఃఖంబునం బరితపించుచున్నయాదశరథమహారాజు తాను ముస్ను చేసినపాపముఁదలంచుకొని తనయట్ల పుత్రదుఃఖంబునొందియున్న కౌసల్యంజూచి యిట్లని చెప్పెను. ౫

మంగళస్వరూపిణివగు కౌసల్యా! మనుష్యుఁడు మంచిదిగాని చెడ్డదిగాని యేకర్మముజేయునో ఆకర్మమువలన నట్టిఫలమునేపొందును. ౬

గురులాఘన మర్థానా మారమేఽ కర్మణాం ఫలమ్,
దోషం వా యో న జానాతి స బాల ఇతి హోచ్యతే. ౭

కశ్చి దామ్రవణం ఛిత్వా పలాశాం శ్చ నిషిఞ్చతి,
పుష్పం దృష్ట్వా ఫలే గృధ్ను స్స శోచతి ఫలాగమే. ౮

అవిజ్ఞాయ ఫలం యో హి కర్మ లేభే వానుధావతి,
స శోచే త్పలవేలాయాం యథా కింశుకసేచకః. ౯

సోఽహ మామ్రవణం ఛిత్వా పలాశాం శ్చ న్యషేచయమ్,
రామం ఫలాగమే త్యక్త్వా పశ్చా చ్ఛోచామి దుర్మతిః. ౧౦

లబ్ధశబ్దేన కాసల్యే! కుమారేణ ధనుష్మతా,
కుమార శ్శబ్దవే ధీతి మయా పాప మిదం కృతమ్. ౧౧

త దిదం మేఽనుసమ్ప్రాప్తం దేవి! దుఃఖం స్వయం కృతమ్,
నమ్మోహా దివ బాలేన యథా స్యా దృషితం విషమ్. ౧౨

యథాఽన్యఃపురుషః కశ్చి త్పలాశై ర్మోహితో భవేత్,
ఏవం మమాఽప్యవిజ్ఞాతం శబ్దవేధ్యమయం ఫలమ్. ౧౩

ఎవ్వఁడు కార్యముల నారంభించుసప్పుడు వాని యొక్కతక్కువ లను గుణదోషంబులను ఎఱుంగఁడో వానినే పండితులు మూఢుండని యందురు. ౭

ఎవ్వఁడు పెద్దదిగా సుందరముగానున్న మోదుగుపువ్వం జూచి యింగుకుఁ దగిసఫలంబె యాపృక్షంబుసఁ గల్గునని యెంచి ఫలమునం దాస గొని రంగులేనిదియుఁ జిన్నదియుఁగను పుష్పంబుగలవి గావున మామిడిచెట్ల ఫలంబును జిన్నవిగానే యుండునను నభిప్రాయంబున మామిడిచెట్లను నటికి మోదుగుచెట్లనే నీళ్లుపోసి పెంచునో అతఁడు ఫలప్రాప్తికాలంబున మోదుగు చెట్లయంగుఁ దాను దలంచినట్లు మహాఫలంబు గాఁగ దుఃఖంబునొందును. ౮

ఎవ్వఁడు కార్యంబులఫలంబు నెఱుంగక నుససునకు ఐచ్చినట్లు కార్య ములంజేయునో అతఁడు మామిడిచెట్లనటికి మోగుగుచెట్లం బెంచిసవాఁడువలె ఫలకాలంబున దుఃఖంబునొందును. ౯

మామిడితోఁపును నటికి మోదుగుచెట్లను నీళ్లువోసి పెంచిగట్లు దుర్బు ద్ధినగు నేను వేఁటాఁడనప్పుడు మృగంబులంజూచి వేయుటమాని వానిశబ్ద ములనె గుఱిగాఁబట్టి బాణము వేయుచుంటిని, దానివలన నిష్ప్ర ఫలప్రాప్తి కాలంబున రామునివిడిచి దుఃఖించుచున్నాను. ౧౦

కౌసల్యా! "ఈచిన్నవాఁడు శబ్దంబునె గుఱిగా పట్టివేయువాఁడ" నని ప్రసిద్ధిగాంచినవాఁడను ధనుష్మంతుఁడ నగు నేను చిన్నప్పుడు ఈపాప ముఁ జేసితిని. ౧౧

ప్రపంచంబున బాలుఁడజ్ఞానంబున విషంబుఁదినునేని యది యతని కాల్లుదుఃఖకరంబగునో అట్లు నే నజ్ఞానంబునఁజేసిన పాపము ఇప్పుడు నామ దుఃఖము గలుగఁజేసినది. ౧౨

ఒకానొక పురుషుఁడు పలాశపుష్పంబులు మంచివిగా నుండుటం జూచి వానిఫలములును మంచివిగా నుండునని భ్రమించినట్లు నేను మృగం బులశ్శబ్దనినే గుఱిగాఁబట్టి బాణంబువేసి వానింజంపుటవలనం గలుగు లోక

దే వ్యనూఢా శ్వ మభవో యువరాజో భనా మ్యహమ్,
తతఽ ప్రావృ డనుప్రాప్తా మదకామవివర్ధనీ. ౧౪

ఉపాస్య హి రసా న్భీమాం స్తప్తా ఽచ జగ దంశుభిః,
పరేతాచరితాం భీమాం రవి రావిశతే దిశమ్. ౧౫

ఉష్ణ మ న్తర్దధే సద్య స్స్నిగ్ధా దదృశిరే ఘనాః,
తతో జహ్లాషిరే సర్వే భేకసారఙ్గబర్హిణాః. ౧౬

క్లిన్నపక్షో త్తరా స్సన్నాఽ కృచ్ఛా ద్దివ పతత్రిణః,
వృష్టివాతావధూతాగ్రా న్వాదపా నభిపేదిరే. ౧౭

పతితే నామ్బుసా చ్ఛన్నఽ పతమానేన చాసకృత్,
ఆబభౌ మత్తసారఙ్గ స్తోయరాశి రివాచలః. ౧౮

పాణ్డురారుణవర్ణాని స్రోతాంసి విమలా న్యపి,
సుస్రువు ర్గిరిధాతుభ్య స్సభస్తాని భుజఙ్గవత్. ౧౯

[ఆకులాగుణతోయాని స్రోతాంసి విమలా న్యపి,
ఉన్మార్గజలవాహీని బభూవు ర్నదదాగమే.]
తస్మి న్నతిసుఖే కాలే ధనుష్మా నిషుమా న్రథీ,
వ్యాయామకృతసఙ్కల్ప స్సరయూ మన్వగాం నదీమ్. ౨౦

నిపానే మహిషం రాత్రౌ గజం వాఽభ్యాగతం నదీమ్,
అన్యం వా శ్వాపదం కంచి జ్జిఘాంసు రజితేన్ద్రియః. ౨౧

ఖ్యాతింజూచి దానిఫలంబును అల్లె సర్వోత్తమంబుగా నుండునని భ్రమంబు నొందితిని. ౧౩

కౌసల్యా! నీ కప్పటికి వివాహము కాలేదు. మాతండ్రిగా రుండిరి. నేనును యువరాజుగా నుంటిని. అట్టికాలంబునకొకానొకప్పుడు మదకామంబుల వృద్ధిఁబొందించునట్టి వర్షాకాలంబు వచ్చినది. ౧౪

సూర్యుఁడు కిరణంబుల భూమియందలి రసంబులను గ్రహించి భూమిని దపింపఁజేసి ప్రేతములచేనధిష్ఠితంబును భయంకరంబునగు దక్షిణదిక్కునొందెను. ౧౫

అప్పుడు వేడిమి నశించినది; చల్లనిమేఘంబులు చూపట్టినవి; అంతఁగప్పలును జాతకపక్షులును సెమిళ్లును సంతోషంబు నొందినవి. ౧౬

పక్షులు అక్కలమోదిభాగములు దడియుటచే స్నానముచేసియున్నట్లు చూపట్టుచుఁ గట్టంబున వాగగాలిచేఁ గదలింపఁబడిన కొమ్మలుగల వృక్షంబుల్పై వ్రాలినవి. ౧౭

మదపుటేనుఁగు నిశ్చలంబై నిరంతరముగాఁ గురియుచున్న వర్షధారలచేఁ గప్పఁబడుచు నిశ్చలస్తబ్ధవంగంబగు సముద్రంబుకరణిం జూపట్టుచుండెను. ౧౮

జలంబులు స్వచ్ఛములయినను జలప్రవాహంబులు గైరికధాతుసంయోగంబున నొక్కచోఁ దెల్లనివై మఱియొకచో నెఱ్ఱనివై కొచ్చిమ్మచేఁ గలిగిన బూడిదతో సర్వములువలెఁ గుటిలముగాఁ బ్రవహించినవి. ౧౯

స్వచ్ఛములను జలప్రవాహములు వర్షముగురియుటచేఁ గలంగి బురదచే నెఱ్ఱనివై మిట్టప్రదేశంబులందునుం గూడఁ బాఱుచుండినవి.

అతిసుఖకరంబగు నాకాలంబున నేను వేఁటాడంగోరి ధనుర్బాణంబులుదాల్చి రథంబునెక్కి సరయూనదియొద్దకుఁ బోతిని. ౨౦

నేను మూఢుండను గావున నచ్చట నీల్లుత్రాగెడిప్రదేశమునం గాచియుండి నీల్లుత్రాగుటకై యేటికివచ్చిన యేనుబోతునుగాని యేనుఁగునుగాని లేక యితరమయిన క్రూరమృగంబునుగాని చంప నిశ్చయించితిని. ౨౧

[తస్మిం స్తత్రాహ మేకాన్తే రాత్రౌ వివృతకార్ముకః,

తత్రాహం సంవృతం వన్యం మహదాస్తీర మాగతమ్.
అన్యం చాపి మృగం హింస్రం శబ్దం శ్రోత్రాఽభ్యుపాగతమ్,]

అథాన్ధకారే త్వశ్రౌషం జలే కుమ్భస్య పూర్యతః,
అచక్షుర్విషయే ఘోషం వారణ స్యేవ నర్దతః ౨౨
తతోఽహం శర మున్ధృత్య దీప్త మాశీవిషోపమమ్,
శబ్దం ప్రతి గజప్రేప్సు రభిలక్ష్య త్వపాతయమ్. ౨౩

అముఞ్చం నిశితం బాణ మహ మాశీవిషోపమమ్,
తత్ర వా గుమసి వ్యక్తా ప్రాదురాసీ ద్వనౌకసః. ౨౪
హా హేతి పతత స్తోయే బాణాభిహతమర్మణః,
తస్మి న్నిపతితే బాణే వా గభూ త్తత్ర మానుషీ. ౨౫

కథ మస్మద్విధే శస్త్రం నిపతే త్తు తపస్విని,
ప్రవివిక్తాం నదీం రాత్రౌ వుదాహారోఽహ మాగతః. ౨౬
ఇషుణాఽభిహతగ కేన కస్యా వా కిం కృతం మయా?,

ఋషే ర్వా న్యస్తదణ్డస్య వనే వన్యేన జీవతః. ౨౭
కథంను శస్త్రేణ వధో మద్విధస్య విధీయతే,

జటాభారధర స్యైవ వల్కలాజినవాససః. ౨౮
కో వధేన మ మార్థీ స్యా? త్కృంవాఽస్యాపకృతం మయా?,

నే నాసరయూనదీతీరంబున నాయవతారప్రదేశంబునందు రాత్రి నేకాంతంబున ధనువు నెక్కుపెట్టి జాగ్రత్తతోనుంటిని.

అచ్చట నేను గుప్తముగానుండి నాదినవచ్చిన శబ్దమును గుఱిపట్టి ఆసరయూతీరమునకువచ్చిన వన్యమృగంబు నొక్కటిని మఱియొక దుష్టమృగమును జంపినాను.

అంతనంధకారంబునఁ గండ్లకగపడనిస్థలంబున నేనుఁగు గర్జాధ్వనివలెనున్న నీటిలోఁ గుంభంబును పంచుటంగలుగుశబ్దమును వింటిని. ౨౨

అంత నేను సర్వంబుభంగి వెలుంగుచున్న బాణంబు నెత్తి యాగజంబుఁ జంపంగోరినవాఁడనై యూధ్వనివచ్చినజాడ నెఱింగి యింతమాత్రముదూరంబున గజంబుండునని నిశ్చయించి బాణప్రయోగంబుచేసితిని. ౨౩

నే నేతల్లు తీక్ష్ణంబగుబాణముం బ్రయోగించితినో ఆతల్లునకుం డియే బాణంబుచే మర్మస్థానమునం గొట్టఁబడి నీటంబడిన యొకానొకమని మరుగునని "అయ్యో!అయ్యో" అనెడు సఱపు స్పష్టముగా వినవచ్చినది.

బాణంబు వేసినంతనే యచ్చటనుండి యిట్లని మనుష్యవాక్కు వినవచ్చినది. ౨౫

నేను దపస్వినే! నాపై నెట్లు బాణంబుపడినది?

నేను నీళ్లు ముంచుకొనిపోవుటకై రాత్రికాలంబున నెవ్వరును లేనప్పుడు ఏటికివచ్చినాను; న న్నెవ్వఁడు బాణముచేఁ గొట్టినాఁడు? నే నెవ్వనికేమి అపకారముగావించితిని? ౨౬

పరుల కెంతమాత్రమును హింససేయక వనంబున ఫలంబులం దినుచుఁ గాలంబును గడుపుచున్న నాయట్టిబుషిని ఆయుధముచే నెట్లు చంపినాఁడు? ౨౭

జటలనుధరించి వారచీరలను కృష్ణాజినంబులనుగట్టుకొనియున్ననన్ను, జంపి యెవ్వఁడు ప్రయోజనంబు నొందఁగోరినాఁడు? ఆతనికి నేనేమియపకారముచేసితిని? ౨౮

ఏవం నిష్ఫల మారబ్ధం కేవలానర్థసంహితమ్. ౨౯

న కశ్చి ద్వానధు మన్యేత య థైవ గురుతల్పగమ్,

నాహం తథా ఽనుశోచామి జీవితక్షయ మాత్మనః. ౩౦
మాతరం పితరం చోభా వనుశోచామి మద్వధే,

త దేత న్మిథునం వృద్ధం చిరకాలభృతం మయా. ౩౧
మయి సఞ్చిన్తయే మాపన్నే కా మస్యం సంవిధాస్యతి,
వృద్ధా చ మాతాపితరా వహం చై కేషుణా హతః. ౩౨
కేన స్మ నిహతా స్సర్వే సుబాలే నాకృతాత్మనా,

తాం గిరం కరుణాం శ్రుత్వా మమ ధర్మానుకాఙ్క్షిణః. ౩౩
కరాభ్యాం సశరం చాపం వ్యథిత స్యాపత ద్భువి,
త స్యాహం కరుణం శ్రుత్వా నిశి లాలపతో బహు. ౩౪
సమూర్ఛా మ్నా శోకవేగేన భృశ మాసం విచేతనః,

తం నేత మహ మాగమ్య దీనస త్త్వ స్సుదుర్మనాః. ౩౫
అపశ్య మిషుణా తీరే సరయ్వా స్తాపసం హతమ్,
అవకీర్ణజటాభారం ప్రవిద్ధకలశోదకమ్ ౩౬
పాంసుశోణితదిగ్ధాఙ్గం శయానం శల్యపీడితమ్,

స మా ముద్వీక్ష్య నేత్రాభ్యాం త్రస్త మస్వస్థచేతసమ్. ౩౭
ఇ త్యువాచ తతశ్చ క్రూరం దిధక్షు న్నివ తేజసా,

ఇట్లు గొప్ప యనర్థమునాత్రము గలుగునట్లు నిష్ఫలంబగుకార్యము సేయఁబడినది. 27

ఎవ్వరైనను ఇట్లు నన్నుఁ జంపినవాని గురుభార్యతోఁ బోయినవానిని ధిక్కరించునట్లు ధిక్కరింతురు.

నన్నుఁజంపినను నాప్రాణంబుపోయినదని నాకు దుఃఖంబులేదు; నేను జచ్చినవెనుక నాతలిదండ్రులం గాపాడువార లెవ్వరును లేదే యని వారలం దలంచుకొని దుఃఖించుచున్నాను గాని వేఱుగాదు. 30

బహుకాలముగా నాచేతఁ బోషింపఁబడుచున్నవృద్ధులగు నీదంపతులిద్దఱును నేను మరణము నొందినపిమ్మట నెట్లు జీవింతురు? 31

మిక్కిలియు మూర్ఖుఁడును జ్ఞానహీనుఁడునగు నెవ్వఁడు ఒక్కబాణంబుస నన్నును నాతలిదండ్రులను మమ్ముల మువ్వురినిం జంపినాఁడు? అని మునికుమారునిమాట వినవచ్చినది 32

దుఃఖకరంబగు నాధ్వనిని విన్నఁతనే ఆధర్మభయంబున నామనంబు వ్యాకులతంబగుటఁజేసి నాచేతులనుండి ధనుర్బాణంబులు నేలంబడినవి. 33

నేను రాత్రికాలంబున నట్లు విలపించుచున్న యామునికుమారకుని దీనాలాపంబులు విని సంభ్రాంతుఁడనై పరమదుఃఖంబునొంది విసంజ్ఞుఁడనైతిని. 34

అంత నేను మనంబున ధైర్యంబు దెచ్చుకొని బరమదుఃఖితుఁడనై యచ్చోటికింబోయి సరయూతీరంబున బాణహతుఁడై నేలంబడి జటలు విరియంబోసికొని కుండలోనుండి కొంచెము చిందినయుదకముచేఁ దడపఁబడి దేహంబంతయు నెత్తురును గుమ్మనుండేరి గ్రమ్ముకొని బాణపీడితుఁడై పడియున్న మునికుమారకుఁ జూచితిని. 35, 36

ఆమునికుమారుఁడు భీతుఁడనై దిగులొందియున్న నన్ను దహించువాఁడువలెఁ జూచుకుఁజూపులంజూచి యంత బరుషవచనంబున నిట్లని చెప్పెను. 38

కిం త వాపకృతం రాజ! న్వనే నివసతా మయా. 3౮
జిహీర్ష్వ రమ్యా గుర్వర్థం య దహం తాడిత స్త్వయా,

ఏకేన ఖలు బాణేన నుర్మ ణ్యభిహతే మయి. 3౯
ద్వా వన్ధా నిహతౌ వృద్ధా మాతా జనయితా చ మే,

తౌ కథం దుర్బలా వన్ధౌ మత్ప్రతీక్షౌ పిపాసితౌ. ౪౦
చిర మాశాకృతాం తృష్ణాం కష్టాం సన్ధారయిష్యతః,

న నూనం తపసో వాఽ స్తి ఫలయోగ శ్రు శ్రుతస్య వా. ౪౧
పితా య న్మాం న జానాతి శయానం పతితం భువి,

జానన్నపి చ కిం కుర్యా దశ క్తి రపరిక్రమః. ౪౨
భిద్యమాన మి వాశ క్త స్తాతు మన్యో నగో నగమ్,

పితు స్త్వ మేవ మే గత్వా శీఘ్ర మాచక్ష్వ రాఘవ!. ౪౩
న త్వా మనుదహే త్కృద్ధో వనం వహ్ని రి వైధితః,

ఇయ మేకపదీ రాజ! న్యతో మే పితు రాశ్రమః. ౪౪
తం ప్రసాదయ గత్వా త్వం న త్వాం స కుపిత శ్శపేత్,

విశల్యం కురు మాం రాజ! న్మర్మ మే నిశిత శ్శరః. ౪౫
రుణద్ధి మృదు సోత్సేధం తీర మమ్బుర యో యథా,

దశరథమహారాజా! తలిదండ్రులకొఱకు నీళ్లుదీసికొనిపోవుటకై పచ్చి న నన్ను బాణంబునం గొట్టినావే! వనంబునఁ దపస్సుగావించుకొనుచున్న నేను నీ కట్టియపకార మేమిచేసితిని? 3౮

నాజీవంబున నొక్క బాణంబు వేసినంతనె నేను జచ్చుటయేగాక వృద్ధులు నంధులునగు నాతలిదండ్రు లిద్దఱునుం గూడఁ జచ్చిపోవుదురు. 3౯

లేవలేనివారలును నంధులునుదప్పిగొని నారాకకెదురుచూచుచున్నవారలునగు నాతలిదండ్రులు బహుకాలమువఱకు "చిన్నవాఁడు నీళ్లుదీసికొనివచ్చు" ననియెడు నాసచే దుస్సహంబగుదప్పి నడంచుకొని యుండఁగలరు. ౪౦

ఎంతపనిచేసినను ఎంతవిద్యసంపాదించినను ఏమియు ఫలంబులేదు; అధికంబగుతపస్సును విద్యయునుంగల నేను ఇప్పుడు మాతండ్రికిఁగూడఁ దెలియనట్లు నేలంబడి పొరలుచున్నానుగదా! ౪౧

నడచుటకునుంగూడ శక్తిలేని నాతండ్రి నే నిట్లు పడియుండుట నెటింగినను ఏమినేయఁగలఁడు? గాలిమొదలగువానిచే వృక్షము విఱిగిపడుచుండఁగా మఱియొక్కవృక్షము చూచుచున్నను దానికేమిసాహాయ్యము నేయఁగలదు? ౪౨

దశరథుఁడా! నీవే శిక్షగాఁ నాతండ్రియొద్దకుంబోయి నాసంగతిం దెప్పుము; ఆంత వృద్ధిఁబొందిన కార్చిచ్చు వనములో దహించునట్లు క్రుద్ధుఁడై నిన్ను దహింపఁడు. లేనిచో దహించును. ౪౩

ఈకాలిత్రోవలోనే పోయినచో నాతండ్రియాశ్రమంబునకుఁ బోఁగలవు. నీవు పోయి ఆయనను బ్రసన్నుంజేయుము. కుపితుఁడై నిన్ను శపింపకుండును. లేనిచో నవశ్యము శపించును. ౪౪

దశరథమహారాజా! నామేనిలోని బాణంబును బెఱికివేయుము; జలప్రవాహము ఉన్నతంబగు నినుకచేసైన తీరంబును గరఁగఁజేయునట్లు ఈ

సశల్యగ క్లిశ్యతే ప్రాణై ర్విశల్యో వినశిష్యతి. ౪౬
ఇతి మా మవిశ చ్చిన్తా తస్య శల్యాపకర్షణే,

దుగిఖితస్య చ దీనస్య మమ శోకాతురస్య చ. ౪౭
లతీయామాస హృదయే చిన్తా ముని సుత స్తదా,

తామ్యమానస్య మాం కృచ్ఛ్రా దుపాచ పగమూర్జనత్. ౪౮
నీయమానో వివృత్తాక్షో వేష్టమానో గతః క్షితిమ్,

సంస్తభ్య శోకం ధైర్యేణ స్థిరచిత్తో భవానఘ!. ౪౯
బ్రహ్మహత్యాకృతం పాపం హృదయం దపనీయతామ్,

న ద్విజాతి రహం రాజ! న్నాభూ త్తే మనసో స్యథా ౫౦
శూద్రాయాం మస్మి వై శ్యేన జాతో జనపదాధిప!,

ఇతీవ వగతగ కృచ్ఛ్రా ద్బాణాభిహతమర్మణః. ౫౧
విమూర్ణతో విచేష్టస్య వేపమానస్య భూతలే,
తస్య త్వానమ్యమానస్య తం బాణ మహ ముద్ధరమ్. ౫౨

స మా ముద్వీక్ష్య సంత్రస్తో జహా పాణాం స్తపోధనః,

జలార్ద్రగాత్ర న్తు విలప్య కృచ్ఛ్రా
న్మర్మవ్రణం సన్తత ముచ్ఛ్వసన్తమ్. ౫౩

తీక్ష్ణబాణంబు నామర్మస్థానంబును హింసించుచున్నది. అనిముని కుమారకుఁడు నాతోఁ జెప్పెను. ౪౫

ఈముని కుమారుఁడు బాణంబుతోనే యుండ్నచో బాధపడును; బాణంబును బెఱికివేయుదునేని మృతిఁబొందును; అని యా బాణంబును బెఱికివేయు విషయమై నాకుఁ జింతగలిగినది. ౪౬

అప్పు డమ్మునికుమారకుఁడు ఇంతటి యకార్యంబుఁ జేసితినే యని దుఃఖితుఁడను బ్రహ్మహత్యగల్గునో యేమో యని దుఃఖపీడితుఁడనగు నామనసునందలిభావమును దెలిసికొనెను. ౪౭

ఆమునికుమారకుఁ డట్లు పరమబాధనొందుచుఁ బరమార్తియుక్తుఁడై దుఃఖితుఁడై దేహంబంతయుఁ దిరుగుడుపడువాఁడై నేలం బొరలుచు మరణకాలగతుఁడై నన్నుఁజూచి యిట్లనఁ జెప్పెను. ౪౮

నేను ధైర్యముచే దుఃఖంబు నణంచుకొని యున్నాను; అట్లు నీవును గళవళపడకుము; నన్నుఁ జంపుటవలన బ్రహ్మహత్య సంభవించిన దనుసంశయంబును విడువుము. ౪౯

దశరథమహారాజా! నేను బ్రాహ్మణుఁడనుగాను; నీవు మనంబునదుఃఖింపవలదు; శూద్రస్త్రీయందు వైశ్యునికిఁబుట్టిన కరణుఁడనువాఁడను; అని యాముని కుమారుఁడు నాతోఁ జెప్పెను. ౫౦

అతికష్టంబున నా కిట్లుచెప్పి మర్మస్థానంబున బాణంబుచే బాధింపఁబడుచున్నవాఁడు కావున నొకప్పుడు దిరుగుడుపడుచు నొకప్పుడు నిశ్చలుఁడై మఱియొక్కప్పుడు నేలం బొరలుచు దేహంబును మణుచుకొనియున్న యాముని కుమారుని దేహమున నాటియుండు బాణంబును బెఱికితిని. ౫౧

ఆంత నాతపోధనుఁడు పరమార్తుఁడై నన్నుంజూచుచునే ప్రాణంబులం బరిత్యజించెను.

మంగళరూపిణివగుకౌసల్యా! అప్పు డిట్లతికష్టంబున రోదనంబుగావించి యంత మాటలాడంజాలక నిట్టూర్పులువుచ్చుచున్నవాని జలముచేఁ

తత స్సరయ్వాం త మహం శయానం
సమీక్ష్య భద్రేఽస్మి భృశం విషణ్ణః.

ఇతి శ్రీమదయోధ్యాకాండే త్రిషష్టితమ స్సర్గః. ౬3.

చ తు ష్ష ష్టి త మ స్స ర్గః.

వధ మప్రతిరూపం తు మహ్షేస్తస్య రాఘవః,
విలప న్నేవ ధర్మాత్మా కౌసల్యాం పున రబ్రవీత్. ౧

తవజ్ఞా నా న్మహ త్పాపం కృతా న్వేహం సంకు లేన్ద్రియః,
ఏక స్త్వ చిన్తయం బుద్ధ్యా కథం ను సుకృతం భవేత్. ౨

తత స్తం ఘట మాదాయ పూర్ణం పరమవారిణా,
ఆశ్రమం త మహం ప్రాప్య యథాఽఽఖ్యాతపథం గతః. 3

త త్రాహం దుర్బలా వన్ధౌ వృద్ధా వపరిణాయకౌ,
అపశ్యం తస్య పితరా లూనపక్షౌ వివ ద్విజౌ. ౪
తన్నిమిత్తాభి రాసీనౌ కథాభి రపరిక్రమౌ,
తా మాళాం మత్కృ తే హీనా వుదాసీనా వనాథవత్. ౫

శోకోపహతచి త్త శ్చ భయసంత్ర స్తచేతనః,
త చ్చాఽశ్రమపదం గత్వా భూయ శ్శోక మహం గతః. ౬

పదశబ్దం తు మే శ్రుత్వా ముని ర్వాక్య మభాషత,

డడిసి జీవస్థానంబున వ్రణంబునొంది సరయూనదీతీరంబునఁ బరుండియున్న వాని నామునికుమారకుంజూచి మిక్కిలియు దుఃఖితుఁడనైతిని. అని దశరథుఁడు కౌసల్యతోఁ జెప్పెను. ౪౩

ఇది యయిదవమూఁడవసర్గము.

అయిదవదినాలవ సర్గము.

ధర్మాత్ముఁడగు నా దశరథుఁడు ఆట్లు ఆమహర్షికుమారుని దా నక్రమంబుగాఁ జంపుటనుగుఱించియే విలపించుచుఁ గౌసల్యంజూచి మఱల నిట్లని చెప్పెను. ౧

అ ట్లజ్ఞానంబున నామహాపాపంబుగావించి యంత మనంబునదుఃఖంబునొంది నే నొక్కండనే "ఇంక నాకు మేలుగలుగువిధం బెట్లు?" అని నాబుద్ధిచే నాలోచించితిని. ౨

అంత నే నామునికుమారకుండు చెప్పినట్లే నేయు నిశ్చయించి పరమంబగుజలముచే నండియున్న యీఘటంబు దీసికొని యతండు చెప్పినదారిలోఁబోయి యాశ్రమంబుఁ జేరితిని. ౩

ఆయాశ్రమంబున గుగ్గిలులును గుడ్డివారలును జేయిపట్టితీసికొనిపోవు మనిషియు లేనివారలును ఒక్కలుదెగిన పక్షులభంగి నున్నవారలును ఆకొడుకునుగుఱించియే యయ్యోమాటలం జెప్పుకొనుచు నడవఁజాలకయావున నొక్కచోఁ గూర్చుండియున్న వారలును నానిమిత్తంబున నాపుత్రవియోగశోకమునుంగూడ విడువఁబోవువారలును బ్రయత్నశూన్యులును అనాథులునగు నామునికుమారకుని తలిదండ్రులం జూచితిని. ౪,౫

ఆమునికుమారకుం జంపుటచేతనే పరమదుఃఖంబును మహాభయంబునుం బొందియున్న నేను ఆయాశ్రమంబునకుఁబోయి యీదంపతులఁ జూచినంతనే నాదుఃఖంబు మఱియు నతిశయించినది. ౬

ఆబుషి నాకాలిచప్పుడు విన్నంతనే యిట్లనిచెప్పెను.

కిం చిరాయసి మే పుత్ర! పానీయం శీఘ్ర మానయ. ౭

యన్నిమిత్త మిదం తాత! సలిలే క్రీడితం త్వయా,
ఉత్కణ్ఠితా తే మాతేయం ప్రవిశ శీఘ్ర మాశ్రమమ్. ౮

య ద్వ్యళీకం కృతం పుత్ర! మాత్రా తే యది వా మయా,
న త న్మనసి కర్తవ్యం త్వయా తాత! తపస్వినా. ౯

త్వం గతి స్త్వగతీనాం చ చక్షు స్త్వం హీనచక్షుషామ్,
సమాసక్తా స్త్వయి ప్రాణాః కిం త్వం నో నాభిభాషసే. ౧౦

ముని మవ్య క్తయా వాచా త మహం సజ్జమానయా,
హీనవ్యఞ్జనయా ప్రేక్ష్య భీతో భీత ఇ వాబ్రువమ్. ౧౧

మనసశ్చ కర్మ చేష్టాభి రభిసం స్తభ్య వాగ్బలమ్,
ఆచచక్షే త్వహం తస్మై పుత్రవ్యసనజం భయమ్. ౧౨

క్షత్రియోఽహం దశరథో నాహం పుత్రో మహాత్మనః,
సజ్జనావమతం దుఃఖ మిదం ప్రాప్తం స్వకర్మజమ్. ౧౩

భగవం! శ్చాపహస్తోఽహం సరయూతీర మాగతః,
జిఘాంసు శ్శ్వాపదం కంచి న్నిపానే చాఽగతం గజమ్. ౧౪

తత శ్శ్రుతో మయా శబ్దో జలే కుమ్భస్య పూర్యతః,
ద్విపోఽయ మితి మత్వాఽయం బాణో నాభిహతో మయా.

నాకొడుకా! ఏల జాగుచేసెదవు? శీఘ్రంబుగా జలము దీసికొని రమ్ము. ౪

నాయనా! నీవిదివఱకు జలమును దీసికొనిరాకుండుటవలననీవు జలంబున నీఁదులాడుచుండినట్లున్నది; నీతల్లి నీవు రానందుఁగ దిగులుపడియున్నది? శీఘ్రముగా నాశ్రమంబులోనికి రమ్ము. ౫

కొడుకా! నీతల్లిగాని నేనుగాని నీకేమైన నప్రియంబుగావించియుండుమేని నీవు తపస్స్వివగుటంజేసి దానిమనంబులో నెంతమాత్రము నుంచవలదు. ౬

మాకు నడచుటకు శక్తిలేకున్నను నీవలఁ నడచుచున్నాము; అంధుల మగుమాకు నీవే నేత్రము; మాప్రాణంబులు నీయందున్నవి; నీవేల మాతోని ప్పుడు మాటలాడకున్నావు? అని యాముఁ జెప్పెను. ౧౦

నేను అముసీశ్వరుంజూచి మిక్కిలియు భయంబునొంది తడఁబడుచుఁ గొన్నియక్షరంబులు వదలుచు గస్పష్టంబగువాక్యంబున నిట్లని చెప్పినాను. ౧౧

నేను వ్యాపారాంతరానుసంధానాదులచే మనసునందలి భయమును నోరు తడఁబడుటను అణంచుకొని అముసీశ్వరునకుఁ బుత్రమరణంబును ఇట్లని చెప్పితిని. ౧౨

నేను క్షత్రియుఁడను; నాపేరు దశరథుఁడని యందురు; నేను మహత్తుఁడవగు నీపుత్రుండనుగాను; పూర్వకర్మమువలన సత్పురుషనిందితంబగు నీదుఃఖం బిప్పుడు వచ్చినది. ౧౩

భగవంతుఁడా! నేను ఏటిలో నీళ్లుత్రాఁగవచ్చిన దుష్టజంతువునుగాని యేనుంగునుగాని చంపఁగోరి ధనుర్ధరుండనై సరయూతీరంబునకు వచ్చినాఁడను. ౧౪

అంత నేను నీటిలోఁ గుండనుముంచుధ్వనిని విని ఏధ్వని యేనుగుధ్వనిగానుండునని తలంచి యాధ్వనినే గురిఁబట్టి బాణమువేసితిని. ౧౫

గత్వా నదీం స్తత స్తీర మపశ్యం మిథునా హృది,
వినిర్భిన్నం గతప్రాణం శయానం భువి తాపసమ్. ౧౬
భగవ! ఇచ్ఛన్ద్ర మాలక్ష్య మయా గజజిఘాంసునా,
విసృష్టోఽభ్యసి నారాచ స్తేన తే నిహత స్సుతః. ౧౭

తత స్త స్సైవ వచనా దుపేత్య పరితప్యతః,
న మయా సహసా బాణ ముద్ధృతో మర్మ్మత స్తదా. ౧౮

స చోద్ధృతేన బాణేన తత్రైవ స్వర్గ మాస్థితః,
భవన్తౌ పితరౌ శోచ న్నన్ధౌ వితి విలప్య చ. ౧౯

అజ్ఞానా ద్భవతగి పుత్ర స్సహసాఽభిహతో మయా,
శేష మేవం గతే యత్తా న్మే త్ప్రసీదతు మే మునిః. ౨౦
స త చ్ఛ్రుత్వా వచగి క్రూరం మయోక్త మృషిళంసినా,
నాళక త్తీవ్ర మాయాస మకర్తుం భగవా నృషిః. ౨౧
స బాష్పపూర్ణవదనో నిశ్శ్వస న్నోకకర్శితః,
మా మువాచ మహా తేజాగి కృతాఞ్జలి ముపస్థితమ్. ౨౨

యద్యేత దశుభం కర్మ న త్వం మే కథయే స్తదా,
ఫలే న్మూర్ధా స్మ తే రాజ! న్నన్యత్ర శ్శతసహస్రధా. ౨౩

క్షత్రియేణ వధో రాజ! న్వానప్రస్థే విశేషతః,
జ్ఞానపూర్వం కృతస్థానా చ్చ్యావయే దపి వజ్రిణమ్. ౨౪

న స్తథా తు ఫలే న్మూర్ధా మునౌ తపసి తిష్ఠతి,
జ్ఞానా ద్విసృజత శ్శస్త్రం తాదృశే బ్రహ్మవాదిని. ౨౫

అంత నేను సదిలోనికిఁబోయి యొమ్మున బాణంబు నాటుటంజేసి ప్రాణంబులు వోయినట్లు నేలంబడియున్న బుషికుమారుం జూచితిని. ౧౬

భగవంతుఁడా! మాహాత్మ్యముగలవాఁడా! నేను ధ్వనిని గుతిపట్టి యేనుంగును జంపఁగోరి జలంబుల బాణంబు విడిచితిని; దానిచే నీకొడుకు చచ్చెను. ౧౭

అంత నే నతనియొద్దకుఁబోయి యతఁడు బాణవేదనను సహింపఁజాలక దానిం బెఱికినేయుమని చెప్పుటచే నతనిమాట ప్రకారము శీఘ్రమున ఆబాణమును బెఱికివేసితిని. ౧౮

ఆబాణంబుఁ బెఱికినంతనె యతఁడు "నాతలిదండ్రులు గుడ్డివారలే వారల నెవ్వరుపోషింతురు" అని మిమ్ములంగూర్చి దుఃఖించుచు స్వర్గంబు నొందెను. ౧౯

నే నజ్ఞానంబున నీకొడుకుం జంపినాను; ఇంకఁ జేయవలసిన దేమి యున్నదో దాని నాసతిమ్ము అని ఆబుషితోఁ జెప్పినాను. ౨౦

భగవంతుఁడగు నామహర్షి నేను జెప్పినదుఃఖకరమును భయంకరంబుసగు మాటనువిని కోపము నణఁచుకొనులకు శక్తుఁడు కాఁడయ్యెఁ. ౨౧

మహాతేజోఁడగు నామహర్షి దుఃఖితుఁడై ముఖంబునిండఁ గన్నీళ్లు గాఁ నిట్టూర్పులువుచ్చుచుఁ జేతులు మొగుడ్చుకొని సమీపంబునన్నున్న నన్నుంజూచి యిట్లని చెప్పెను. ౨౨

దశరథమహారాజా! ఇట్టియమంగళకార్యమును నీవై యే నాకుఁ జెప్పక ఒండువిధమున నాకుఁ దెలియఁ జేసినయాత్మణమె నీతల లక్షపటియలుగా విరిసిపోవును. ౨౩

దశరథమహారాజా! రాజగువాఁడు తెలిసి ఎవ్వనినైన అందువిశేషించి వానప్రస్థుంజంపునేని యతఁడు దేవేంద్రుఁడైనను స్వస్థానంబునందుండి చ్యుతుండగును. ౨౪

తపంబుచేసికొనుచున్న బ్రహ్మవేత్తయగుమునిపైఁ దెలిసి యాయుధంబు వేయునట్టివానిశిరను వెయ్యిపటియలయి పగులును. ౨౫

అజ్ఞానా ద్ధి కృతం యస్తా దిదం తేనైవ జీవసి,
అపి హ్యస్మ్యా కులం న స్యా దిక్ష్వాకూణాం కుతో భవాన్. ౨౯

నయనౌ స్నృప! తం దేశ మితి మాం చాభ్యభాషత,
అద్య తం ద్రష్ట మిచ్ఛావ పుత్రం పశ్చిమదర్శనమ్. ౨౮
రుధిరే ణావసిక్తాఙ్గం ప్రకీర్ణాజినవాససమ్,
శయానం భువి నిస్సంజ్ఞం ధర్మరాజనశం గతమ్. ౨౭
అథాహ మేక స్తం దేశం సీత్వా తౌ భృశదుఃఖితౌ,
అస్పర్శయ మహం పుత్రం తం మునిం సహ భార్యయా. ౨౬

తౌ పుత్ర మాత్మన స్సృష్టౌ త మాసాద్య తపస్వినౌ,
నిపేతతు శ్శరీరేఽస్య పితా చాస్యేద మబ్రవీత్. 30

నాభివాదయసే మాఽద్య న చ మా మభిభాషసే,
కింను శేషే తు భూమౌ త్వం నత్స! కిం కుపితో హ్యసి. 3౧

న త్వహం తే ప్రియ పుత్ర! మాతరం పశ్య ధార్మిక!,
కింను నాలిఙ్గసే పుత్ర! సుకుమార! వచో వద. 3౨

కస్య వాఽపరరాత్రేఽహం శ్రోష్యామి హృదయంగమమ్,
అధీయానస్య మధురం శాస్త్రం వాఽన్య ద్విశేషతః. 33

కో మాం సన్ధ్యా ముపా స్యైవ స్నాత్వా హుతహుతాశనః,
శ్లాఘయిష్య త్యుపాసీనఃపుత్రశోకభయార్దితమ్. 3౪

నీ పితృకార్యమును ఆజ్ఞాపంబునఁ జేసినావు కావునఁ జేసి బ్రతికియున్నావు; తెవిసియే చేసియుండువేని మాయిచ్ఛాకుకులంబంతయు నీక్షణంబున నే నశింపను; ఇంక నీ వెంతమాత్రము? అని యాముని చెప్పెను. 28

దశరథమహారాజా! క్షుత్కాలముసందర్భ నీఁక నెప్పటికిని నాకొడుకుం జూడలేము కావున నిప్పుడు నెత్తుటందోఁగుచుఁ గృష్ణాజినవస్త్రంబు వొలఁగ నేలంబడి నిస్సంజ్ఞుఁడై యమవశంగతుఁడై యున్నపుత్రుంజూడఁ గోరెదము; మమ్ము అదృష్టికిం గొనిపొమ్ము. అని నాతోఁ జెప్పెను. 29, 30

అంత నేను బరమదుఃఖితులగు నాదంపతుల నచ్చోటికిం గొనిపోయి వార లంధులు కావున నేనే యాముని కిని అతనిభార్యకును వారలకొడుకు కళేబరంబును దాఁకించితిని. 31

ఆమునిదంపతు లిర్వురును దమకొడుకునొద్దకుఁబోయి యతనిం జేతులార స్పృశించి దుఃఖంబున నతనిదేహముపైఁబడిరి; అందుఁ దండ్రి యిట్లని విలపించెను. 30

బిడ్డఁడా! నన్నుఁజూచి నమస్కారంబు సేయవు; ఏమియుం బలుకవు; ఊరక నేలపైఁ బరుండియున్నావు; నాపై నేమైనఁ గోపము గొంది యున్నావా యేమి? 31

ధార్మికుఁడవగు కొడుకా! నాపై నీకుఁ బ్రీతిలేదేని నన్నుఁ జూడపలదుసరే; నీతల్లివచ్చియున్నది చూడుము; మమ్ముఁ గౌఁగిలించుకొనకున్నావేమి? మృగుమధురంబగుమాటం జెప్పుము. 32

ఇఁక నెవ్వఁడు అర్ధరాత్రంబునలేచి వేదశాస్త్రంబులనేమి యితరములనేమి చదువుకొనుచుండఁగా మనోహరంబును మధురంబునగు నాధ్వనిని నేను వినఁగలను? 33

ఇఁక నెవ్వఁడు స్నానముచేసి సంధ్యనుపాసించి యగ్నిహోత్రమునందు హోమంబుగావించి నాసమీపంబునం గూర్చుండి పుత్రదుఃఖపీడితుండ నగు నాకు శుశ్రూష సేయంగలఁడు? 34

కన్దమూలఫలం హృత్వా నో మాం ప్రియ మి వాతిథిమ్,
భోజయిష్య త్యకర్మణ్య మప్రగ్రహ మనాయకమ్. 3౫

ఇమా మన్దాం చ వృద్ధాం చ మాతరం తే తపస్వినీమ్,
కథం వత్స! భరిష్యామి కృపణాం పుత్రగర్ధినీమ్. 3౬

తిష్ఠ మాం మాగమ స్సౌమ్య! యమస్య సదనం ప్రతి,
శ్వో మయా సహ గన్తాసి జనన్యా చ సమేధితః. 3౭
ఉభావపి చ శోకార్తా వనాథా కృపణా వనే,
క్షిప్ర మేవ గమిష్యావ స్తవాపి హీనౌ యమక్షయమ్ 3౮

తతో వై వస్వతం దృష్ట్వా తం ప్రవక్ష్యామి భారతీమ్,
క్షమతాం ధర్మరాజో మే బిభృయా త్పితరా వయమ్. 3౯

దాతు మర్హతి ధర్మాత్మా లోకపాలో మహాయశాః,
ఈదృశస్య మమ మాతుర్యా మేకా మభయదక్షిణామ్. ౪౦
అపాపోఽసి యదా పుత్ర! నిహతస్తీవ్రకర్మణా,
తేన సత్యేన గచ్ఛాశు యే లోకా శ్శస్త్రయోధినామ్. ౪౧

యాన్తి శూరా గతిం యాం చ సంగ్రామే వ్యనివర్తినః,
హతా స్త్వభిముఖాస్తస్త్ర! గతిం తాం పరమాం వ్రజ. ౪౨

యాం గతిం సగర శ్శైబ్యో దిలీపో జనమేజయః,

ఇఁక నెవ్వఁడు నీళ్లలోని తామరగడ్డ మున్నగుగడ్డలును మిట్టలోఁ బుట్టు చేమగడ్డలు మున్నగువానిని ఫలంబులను గొనితెచ్చి కర్తానుష్ఠానంబు నందసమర్థుండను నీవారాదిసంగ్రహము లేనివాఁడను గట్టఁబట్టుకొని నడపిం చుకొని పోవువాఁడనుంగూడ లేనివాఁడనగు నాకుఁ బ్రియాతిథికింబోలె భోజనంబుఁ బెట్టుము? 3౫

బిడ్డఁడా! దిక్కులేనియవు నంధురాలును వృద్ధయు దుఃఖితయును గొడుకునం దధికాశగలదియునగు నీతల్లిని నీవు పోయినవెనుక నే నెట్లు పోషిం పఁగలను? 3౬

కొడుకా! నిలువుము; పోవలదు; రేపు నాతోను దల్లితోనుంగూడి యమునియొద్దకుఁ బోవచ్చును. 3౭

అడవియంగు నీచేత విడువంబడి యనాథులమై దుఃఖితులమై దీను లమై నిమిషమైన నుండఁజాలము; మేమును నీతోఁగూడ యమలోకంబునకు వచ్చెదము. 3౮

అంత నేను యముంజూచి "నాకుమారుఁడు తలిదండ్రులకుఁ జక్కఁ గా శుశ్రూషసేయువాఁడు; ఇతఁ డాలస్యంబుగా వచ్చుటకై తొమింపవల యు" అని యిట్లు ప్రార్థించెదను. 3౯

ధర్మాత్ముఁడును మహాయశశ్శాలియు నగు యముండు ఇట్టి యనాథుఁడ నగు నాకు నాశకహితంబగు నీయొక్క యభయదానము నవశ్యము సేయును.

కొడుకా! పాపిష్ఠుఁడగు నీదశరథుఁడు చంపుటచే నీపాపంబు పోయి నది;అందువలన సత్యబలంబున యుద్ధంబుసేయువార లేలోకంబులుగలుగు నో నీ వాలోకంబులం బొందుము. ౪౧

కొడుకా! శూరులు యుద్ధంబుల వెనుకకు మఱలక యభిముఖులయి పోరుచుండి హతులై యేగతిం బొందుదురో నీవును బరమంబయిన ఆగతినిం బొందుదువుగాక. ౪౨

చిన్నికొడుకా! సగరుండును శైబ్యుండును దిలీపుండును జనమే

నవాఞ్ఛో దున్దుమార శ్చ ప్రాప్త స్తాం గచ్ఛ పుత్రక!. ౪౩

యా గతి స్సర్వసాధూనాం స్వాధ్యాయా త్తపసాచ యా,
యా భూమిద స్యాఽహితాగ్నే ర్ఏకపత్నీవ్రతస్యచ. ౪౪
గోసహస్రప్రదాతౄణాం యా యా గురుభృతా మపి,
దేహన్యాసకృతాం యా చ తాం గతిం గచ్ఛ పుత్రక!. ౪౫

నహి త్వస్తి న్యలీకాతో గచ్ఛ త్యకుశలాం గతిమ్,
సతు యాస్యతి యేన త్వం నిహతో మమ బాన్ధవః. ౪౬

ఏవం స కృపణం తత్ర పర్యదేవయ తాసకృత్,

తతోఽస్తై కర్తు ముదకం ప్రవృత్త స్సహభార్యయా. ౪౭

స తు దివ్యేన రూపేణ మునిపుత్ర స్సుకర్మభిః,
స్వర్గ మధ్యారురహ త్క్షిప్రం శక్రేణ సహ ధర్మవిత్. ౪౮
ఆబభాషేచ తౌ వృద్ధౌ సహశక్రేణ తాపసః,
ఆశ్వాస్యచ ముహూర్తం తు పితరౌ వాక్య మబ్రవీత్. ౪౯

స్థాన మస్తి మహ త్ప్రాప్తో భవతోఽపరిచారణాత్,
భవన్తా వపి చ క్షిప్రం మమ మూల ముపైష్యతః. ౫౦

జయుఁడును నహుషుఁడును దుందుమారుఁడును ఏగతింబొందిరో నీ వాగతిం
బొందుదువుగాక. ౪౩

చిన్నికొడుకా! సత్పురుషులకందఱకును ఏగతిగల్గునో వేదాధ్యయన
మును చేసినవారలును దపంబు సల్పినవారలును ఏగతి నధిగమింతురో భూదా
నముఁ జేసినవానికిని అహితాగ్నికిని ఒకభార్యనే స్వీకరించి యూబిడతోఁదక్క
నితరస్త్రీలయందతీయందును ఎప్పుడును సంభోగాదులు సేయనివానికిని ఏగ
తి ప్రాప్తించునో వేయిగోవు లొసంగినవార లేగతింబొందుదురో గురువులం
బోషించినవార లేగతిం బొందుదురో గంగాయమునాసంగమాదులయందు సం
కల్పపూర్వకముగా దేహత్యాగముఁ జేసినవారలకు ఏగతి ప్రాప్తమగునో నీ
వట్టిగతులం బొందుదువుగాక. ౪౪,౪౫

తపోనిష్ఠులమగు మాయంశంబునం బుట్టినవాఁ డెవ్వఁడును గుర్గతింబొం
దఁడు; నాపుత్రుఁడవగు నిన్నుఁ జంపినట్టిదశరథమహారాజుమాత్రము దుర్గ
తిం బొందును. అని యాముని కుమారునితండ్రి విలపించెను. ౪౬

అచ్చట నాముని కుమారకునితండ్రి యిట్లు పలుమాఱు రోదనంబుఁ
జేసెను.

అంత నతఁడు భార్యంగూడి కుమారునకు సంస్కారంబుగావించి
యుదకక్రియలంజేయ నారంభించెను. ౪౭

ధర్మవేత్తయగు నాముని కుమారుఁడు దనపుణ్యకర్మబలంబున దివ్యరూ
పంబునొంది ఇంద్రుఁడు వెంబడింప రథంబున స్వర్గలోకంబునకుం బోయెను.

ఆముని కుమారుఁడు ఇంద్రునితోఁగూడి వృద్ధులగు వతనితలిదండ్రులం
గొంత యూఱడించి యంత నిట్లనిచెప్పెను ౪౮

నేను మీకు శుశ్రూషనేయుచుండుటంజేసి పూజ్యంబగు స్థానము
నొందినాఁడను. మీరును ఇఁక శీఘ్రంబుగానే నాయొద్దకు రాఁగలరు. అని
యాముని కుమారుఁడు తలితండ్రులతోఁ జెప్పెను. ౪౯

ఏవ ముక్త్వా తు దివ్యేన విమానేన వపుష్మతా,
ఆరురోహ దివం శీఘ్రం మునిపుత్రో జితేన్ద్రియఃం. ౫౧

స కృత్వా తూదకం తూర్ణం తాపస స్సహ భార్యయా,
మా మువాచ మహాతేజాగ కృతాఞ్జలి ముపస్థితమ్ ౫౨

అద్యైవ బహి మాం రాజ! న్మరణే నా స్తి మే వ్యథా,
యచ్ఛ రే ణైకపుత్రం మాం త్వ మకార్షీ రఘుత్రకమ్ ౫౩

త్వయా తు యదవిజ్ఞానా న్నిహతో మే సుత శ్శుచిఃం,
తేన త్వా మభిశప్స్యామి సుదుగిఖ మతిదారుణమ్ ౫౪
పుత్రవ్యసనజం దుగిఖం యదేత న్మమ సామ్ప్రతమ్,
ఏవం త్వం పుత్రశోకేన రాజ! న్కాలం కరిష్యసి. ౫౫

అజ్ఞానా త్తు హతో యస్తా త్తత్త్రియేణ త్వయా మునిఃం,
తస్తా త్త్వాం నావిశ త్యాశు బ్రహ్మహత్యా నరాధిప!. ౫౬
త్వా మ ప్యేతాదృశో భావగ శీఘ్రమేవ గమిష్యతి,
జీవితా న్తకరో ఘోరో దాతార మివ దక్షిణా. ౫౭

ఏవం శాపం మయి న్యస్య విలప్య కరుణం బహు,
చితా మారోప్య దేహం త న్నిష్ఠునం స్వర్గ మభ్యయాత్.౫౮

త దేత చ్ఛి న్తయానేన న్మృతం పాపం మయా స్వయమ్,
తదా బాల్యా త్కృతం దేవి! శబ్దవేధ్యానుశీలినా. ౫౯

జితేంద్రియుఁడగు నామునికుమారకుఁడిట్లు తలిదండ్రులకుం జెప్పి ప్రశస్తంబగు దివ్యవిమానంబు నారోహించి శీఘ్రంబున స్వర్గంబు నొందెను. ౪౧

మహాప్రభావుఁడగు నాతాపసుండు భార్యతోఁగూడఁ బుత్రునకు జలతర్పణంబు గావించి సమీపంబునఁ జేమోడ్పుగీలించి నిలుచున్న నన్నుం జూచి యిట్లని చెప్పెను. ౪౨

దశరథమహారాజా! ఒక్కఁడేకొడుకుగల నాతొడుకును బాణంబుచేఁ జంపి నన్ను పుత్రునిఁగాఁ జేసినావు కావున నిప్పుడే నన్నుంగూడఁ జంపుము; నాకు మరణంబు నొందుటచే దుఃఖములేదు. ౪౩

నీవు అజ్ఞానంబున శుద్ధహృదయుండగు నాపుత్రుం జంపితివి కావునఁ జేసి నిప్పుడు నీకు దుఃఖకరంబును భయంకరంబునగు శాపం బొసంగెదను.

దశరథమహారాజా! నా కిప్పు డంత్యకాలమునఁ బుత్రదుఃఖంబుఁ గలిగించితివి గావున నీవిధంబున నీవును, బుత్రదుఃఖంబుచే మృతుఁడ వగుదువు. ౪౫

దశరథమహారాజా! క్షత్రియుఁడవగు నీవు మునిని దెలియక చంపినావు కావున నీ కింగువలన మహాపాతకంబు గలుగదు. ౪౬

ప్రాణక్షయకరంబును భయంకరంబునగు నీస్థితిని నీవు నాతోసంగితివి కావున దక్షిణనొసంగినవాఁడా పుణ్యంబునొందునట్లు నీవును ఇట్టిస్థితిని శీఘ్రముగానే పొందఁగలవు. అని యాముని నాతోఁ జెప్పెను. ౪౭

ఇట్లు నాకు శాపంబు నొసంగి యాదంపతు లిర్వురును దుఃఖకరంబుగా రోదనంబుచేసి యిద్దఱు నొక్కటిగాఁ జితి నారోహించి స్వర్గంబునొందిరి. ౪౮

కాసల్యాదేవీ! మున్ను బాల్యంబున శబ్దంబునే గుఱిపెట్టి మృగంబు నేయ వభ్యాసంబునేయునప్పుడు నేను జేసినపాపము యిప్పు డట్టి యాలో చింపఁగా జ్ఞప్తికివచ్చినది. ౪౯

త స్యాయం కర్మణో దేవి! విపాక స్సముపస్థితః,
అపథ్యై స్సహ సమ్భుక్తే వ్యాధి రన్నరసే యథా. ౬౦
తస్తా న్మా మాగతం భద్రే! త స్యోదారస్య తద్వచః,
యదహం పుత్రశోకేన స న్త్యక్ష్యా మ్యద్య జీవితమ్. ౬౧

చక్షుర్భ్యాం త్వాం నపశ్యామి కౌసల్యే! సాధుమాం స్పృశ,

ఇత్యుక్త్వా స రుదం స్తస్తో భార్యా మాహ చ భూమిపః. ౬౨

ఏత న్మే సదృశం దేవి! యన్మయా రాఘవే కృతమ్,
సదృశం త త్తు త స్యైవ యదనేన కృతం మయి. ౬౩

దుర్వృత్త మపి కులవ త్త్రం త్యజే ద్భువి విచక్షణః,
కిం పున ప్రవ్రాజ్యమానో వా నాసూయే త్పితరం సుతః. ౬౪

యది మాం సంస్పృశే ద్రామ స్సకృ దద్య లభేత వా,
యమక్షయ మనుప్రాప్తాః ద్రక్ష్యన్తే నహి మానవాః. ౬౫

చక్షుషా త్వాం న పశ్యామి స్మృతి ర్మమ విలుప్యతే,
దూతా వై వస్వత స్యైతే కౌసల్యే! త్వరయ న్తి మామ్. ౬౬

కౌసల్యా! అపథ్యభోజనంబుఁజేసిన వ్యాధివచ్చినట్లు ఆపాపకార్యఫలం బిప్పుడు ఈగుఃఖరూపంబున సంప్రాప్తమయినది. ౬౦

మంగళరూపిణివగు కౌసల్యా! నే నిప్పుడు పుత్రదుఃఖము తాళఁజాలక ప్రాణంబు విడువనున్నాను. గావున బూజ్యుఁడగు నాబుషిశాపార్థము ఇప్పుడు నన్నుఁ బొందినది. ౬౧

కౌసల్యా! నాకుఁ గండ్లు దృష్టితప్పియున్నవి గావున నీవు నాకండ్ల కగపడకున్నావు; నన్నుఁ జక్కఁగా స్పృశింపుము. అని దశరథమహారాజు కౌసల్యతోఁ జెప్పెను.

దశరథమహారాజిట్లు చెప్పి రోదనంబుసేయుచు దీనుఁడై మఱల భార్యంజూచి యిట్లని చెప్పెను. ౬౨

కౌసల్యాదేవీ! నేను నిర్దయుండనై రాముని వనంబునకుఁ దతీమిలొ ట్టితినే! ఇది పాపిష్ఠుఁడవగు నాకు సరిగానేయున్నది; రాముఁడు నాయాజ్ఞకు మాఱువలుకక, యాక్షణంబునఁనే యరణ్యంబునకుఁ బోయినాఁడే! ఆది మాత్రము పరిమధార్మికుఁడగు నారామునికిమాత్రమేచెల్లును గాని మఱియెవ్వండు నట్లు ధర్మదృష్టితోఁ జేయఁజాలఁడు. ౬౩

ఈభూమిని కొడుకు దుర్మార్గుఁడైనను ఆతని నెవ్వఁడు పరిత్యజించును? అట్లు తండ్రిచేఁ గొడుకు వనంబునకుఁ బంపఁబడినను, అప్పుడు తండ్రివైఁ గోపము నొందనిపుత్రుఁ డెవ్వఁడు? ౬౪

రామఁడు, ఇప్పు డొక్కమా టిచ్చిచూడికివచ్చి నన్నుఁ దాఁకినంగాని లేక యిచ్చటికివచ్చినంగాని సంతోషమునొందుదును; మరణంబు నొందిన పిమ్మట బంధువులం జూడఁజాలముగదా! ౬౫

కౌసల్యా నన్నుఁ గండ్లతోఁ జూడఁజాలకున్నాను; నాకు స్మృతియుఁగూడ నశించుచున్నది; ఈయమదూతలు వేగరమ్మని తొందరసేయుచున్నారు. ౬౬

అత స్తు కిం దుఃఖతరం యదహం జీవితక్షయే,
న హి పశ్యామి ధర్మజ్ఞం రామం సత్యపరాక్రమమ్. ౬౭
త స్యాదర్శనజ శ్శోక స్సుత స్యావ్రతికర్మణః,
ఉచ్ఛోషయతి మే ప్రాణా న్వారి స్తోక మి వాతపః. ౬౮
న తే మనుష్యా దేవా స్తే యే చారుశుభకుణ్డలమ్,
ముఖం ద్రక్ష్యన్తి రామస్య వర్షే పఞ్చదశే పునః. ౬౯

పద్మపత్రేక్షణం సుభ్రు! సుదంష్ట్రం చారునాసికమ్,
ధన్యా ద్రక్ష్యన్తి రామస్య తారాధిపనిభం ముఖమ్. ౭౦

సదృశం శారద స్యేన్దోర్ఘ ఫుల్లస్య కమలస్య చ,
సుగన్ధి మమ నాథస్య ధన్యా ద్రక్ష్యన్తి తన్ముఖమ్. ౭౧

నివృత్తవనవాసం త మయోధ్యాం పున రాగతమ్,
ద్రక్ష్యన్తి సుఖినో రామం శుక్రం మార్గగతం యథా. ౭౨

క్షానల్యే! చిత్తమోహేన హృదయం సీద తీన మే,
వేదయే నచ సంయుక్తా ఇచ్ఛబ్దస్పర్శరసా నహామ్. ౭౩

చిత్తనాశా ద్వ్యపద్యన్తే సర్వా ణ్యే వేన్ద్రియాణి మే,
క్షీణస్నేహస్య దీపస్య సంసక్తా రశ్మ యో యథా. ౭౪

అయ మాత్మభవ శ్శోకో మా మనాథ మచేతనమ్,
సంసాదయతి వేగేన యథా కూలం నదీరయః. ౭౫

నేను మరణకాలంబున ధర్మజ్ఞుఁడును సత్యపరాక్రముఁడునగు రాముం
జూడకున్నానే; నాకింతకన్న మతివేఱుదుఃఖం బేమియున్నది. ఒ౭

అప్రతికర్ముండగు నారాముని జూడకుండుటచేఁ గలిగినదుఃఖము ఎం
డ లొంచెపునీటినిఁ బీల్చునట్లు ఇప్పుడు నాప్రాణంబులం బీల్చుచున్నది ఒ౮

పదునైదవసంవత్సరంబున మరల నెవ్వరు సుందరంబును సుందరంబు
లగు కుండలములతో నొప్పుచున్నదియునగు రాముని ముఖంబు జూతురో వా
రలు దేవతలుగాని యెంతమాత్రము మనుష్యులుగారు. ఒ౯

తామరపూఁతేకులుంబోలె విశాలసుందరంబులగు కండ్లును సుందర
ములగు కనుబొమ్మలును సుందరములగు దౌడెపండ్లును సుందరమగు ముక్కు
నుంగలిగి చంద్రబింబంబుంబోలె రమణీయంబయియుండునట్టి రాముని ము
ఖంబును బుణ్యవంతులగువారలు చూడఁగలరు. ౬౦

శరదృతువునందలి చంద్రబింబమునకును వికసించినకమలంబునకును
సదృశంబును సుగంధియునగు నానాథుఁడయినరాముని ముఖంబును బుణ్యవం
తులగువారలు చూడఁగలరు. ౬౧

వనవాసంబుసల్పి మరల నయోధ్యంబొంది మాధ్యంబువిడిచి యుచ్చ
మార్గమునొందిన శుక్రుఁడుంబోలె నొప్పుచున్న, ఆరమణీయాకారుండగు రా
మునిఁజూచి పరమసుఖంబు నొందుదురు. ౬౨

కౌసల్యా! నామనను మహాదుఃఖంబు నొందియున్నది. కావున నా
హృదయము నశించునట్లున్నది. మఱియు శబ్దస్పర్శరసంబులు ఇంద్రియసన్ని
కర్షంబునొందినను వానిని నేఁ దెలియఁజాలకున్నాను ౬౩

తైలంబు ముగిసినపిమ్మట దీపమునందు నిత్యసంబంధముగల కిరణంబు
లు నశించునట్లు నామనను నశించుటవలన నింద్రియములన్నియు నాశము
నొందుచున్నవి. ౬౪

నదీప్రవాహము తీరమును నశింపఁజేయునట్లు ఈపుత్రదుఃఖంబు
అనాథుఁడ నచేతనుఁడ నగునన్ను వేగమున నశింపఁజేయుచున్నది. ౬౫

హా రాఘవ! మహాబాహో! హా మమాఽయాసనాశన!,
హా పితృప్రియ! మే నాథ! హాఽద్య క్వాసి గతస్సతా!. 21

హా కౌసల్యే! నశిష్యామి హా సుమిత్రే! తపస్వినీ!,
హా నృశంసే! మ మామిత్రే! కైకేయి! కులపాంసని!. 22

ఇతి రామస్య మాతు శ్చ సుమిత్రాయాశ్చ సన్నిధౌ,
రాజా దశరథ శ్శోచ న్జీవితా న్న ముపాగమత్. 23
యదా తు దీనం కథయ న్నగాధిపగి
ప్రియస్య పు త్రస్య వివాసనాతురః,
గతేఽర్ధరాత్రే భృశదుగిఖపీడిత
స్తదా జహా ప్రాణ ముదారదర్శనః. 24
ఇతి శ్రీమదయోధ్యాకాణ్డే చతుష్షష్టితమస్సర్గః. 64.

పఞ్చషష్టితమస్సర్గః.

అథ రాత్ర్యాం వ్యతీతాయాం ప్రాతరే వాపరేఽహని,
వన్దినగి పర్యుపాతిష్ఠ న్తస్మాత్పార్థివ నివేశనమ్. 1
సూతాగి పరమసంస్కా రా మఙ్గళా శ్చోత్తమశ్రుతాః,
గాయకాః స్తుతిశీలా శ్చ నిగదన్తగి పృథక్పృథక్. 2
రాజానం స్తువతాం తేషా ముదాత్తాభిహితాశిషామ్,
ప్రాసాదాఽభోగవి స్తీర్ణః స్తుతిశబ్దో వ్యవర్తత. 3

తతస్తు స్తువతాం తేషాం సూతానాం పాణివాదకాః,
అపదానా న్యుదాహృత్య పాణివాదా నవాదయన్. 4

అయ్యో రాముఁడా! మహాబాహుఁడా! నాదుఃఖంబును బోఁగొట్టువాఁడా! అయ్యో! తండ్రినయిన నాకుఁ బ్రియుండవగువాఁడా! నానాథుఁడా! అయ్యో! కొడుకా! ఇప్పు డెచ్చటికిఁ బోతివి? ౭౬

అయ్యో! కౌసల్యా! అయ్యో! శోచనీయవగుసుమిత్రా! అయ్యో! క్రూరురాలవు నాకు శత్రువైనదానవు కులపాంసనివగు కైకేయీ! నేను నాశంబు నొందుచున్నాను! ౭౭

దశరథమహారాజు కౌసల్యాసుమిత్రలసమీపంబున నిట్లు రోదనంబు సేయుచు మరణంబునొందెను. ౭౮

ఉదారదర్శనుఁడగు దశరథమహారాజు ప్రియపుత్ర సరణ్యాబునకుఁ బంపి యాదుఃఖముచేఁ బీడితుఁడై యర్ధరాత్రంబున దుఃఖం బతిశయింప సహింపఁజాలక మరణంబునొందెను. ౭౯

ఇది యఱువదినాలవ సర్గము.

అఱువదియైదవ సర్గము.

అంత రాత్రియంతయుఁ గడచినపిమ్మట మఱుసటినాఁటివేకువను స్తుతిపాఠకులును జక్కఁగా నలంకరించికొనియున్న, ఐంద్రావళీకీర్తకులును మంగళంబుపఠించువారలును జక్కఁగా గాంధర్వవిద్యదెలిసినవారలును స్తుతిపాఠకులునగు గాయకులును వేఱువేఱ వారివారికృత్యంబులం జేయుచు మరణంబునొందిన రాజుగల యారాజగృహమును సేవించిరి. ౧,౨

అప్పుడు రాజుం బ్రస్తుతింపుచు నుచ్చైస్స్వరంబుగ నాశీర్వచనంబులు నుడువుచున్నవారల స్తోత్రధ్వని రాజగృహంబులన్నియు నిండి చెలంగినది. ౩

అంత నావంద్రావళీకీర్తకులు రాజుం బొగడుచుండఁగాఁ దాళంబులు వేయువారలు కొంతసేపు పూర్వరాజులను, ఈదశరథమహారాజును జేసియున్న యద్భుతకార్యంబుల నభివర్ణించి యంత తాళంబుల వాయించుచుండిరి. ౪

తేన శబ్దేన విహగా ప్రతిబుద్ధా విసస్వనుః,
శాఖాస్థాః పఙ్కరస్థా శ్చ యే రాజకులగోచరాః. ౫

వ్యాహృతాగ్ని పుణ్యశబ్దా శ్చ వీణానాం చాపి నిస్వనాః,
ఆశీర్గేయం చ గాథానాం పూరయామాస వేశ్మ తత్. ౬

తత శ్చన్దనసమూచారాగ్ని పర్యుపస్థానకోవిదాః,
స్త్రీవర్ష ధరభూయిష్టా ఉపతస్థు ర్గృహాపురమ్. ౭
హరిచన్దనసంపృక్త ముదకం కాఞ్చనై ర్ఘటైః,
ఆనిన్యు స్సాన్నశిక్యాజ్ఞా యథాకాలం యథావిధి. ౮

మఙ్గలాలమ్భనీయాని ప్రాశనీయా న్యుపస్కరాణ,
ఉపనిన్యు స్తథా పత్న్యాగ్ని కుమారీబహులాః స్త్రియః. ౯

సర్వలక్షణసమ్పన్నం సర్వం విధివ దర్చితమ్,
సర్వం సుగుణలక్ష్మీన త్తద్బభూ వాభిహారికమ్. ౧౦

తత్తు సూర్యోదయం యావ త్సర్వం పరిసముత్సుకమ్,
తస్థా వనుపసంప్రాప్తం కింస్వి ది త్యుపశఙ్కితమ్. ౧౧

అథ యాగ్ని కోసలేన్ద్రస్య శయనం ప్రత్యన న్తరాః,
తాః స్త్రియ స్తు సమాగమ్య భర్తారం ప్రత్యబోధయన్. ౧౨
తథా వ్యుచితవృత్తా స్తా వినయేన నయేన చ,
నవ్యాస్య శయనం స్పృష్ట్వా కించి ద వ్యుపలేభిరే. ౧౩

రాజగృహంబున ఆరామవృక్షశాఖలయందును బంజరంబులందునుండు పక్షులన్నియు ఆశబ్దంబునకు నిద్రమేల్కొని మధురంబుగా ధ్వనించినవి. ౫

వారలు చెప్పనట్టిపుణ్యశబ్దంబులును, వారలు వాయించువీణెలధ్వనులును, వారలుసేయు నాశీర్వచనధ్వనులును, వారలుగావించుగానంబుల ధ్వనంబులును ఆరాజగృహంబంతయు వ్యాపించినవి. ౬

అంతఁ బరిశుద్ధాచారులును సేవించుటయందు సమర్థులునగు స్త్రీసపుంసకమయులగు నంతఃపురపరిచారకులు సేవించిరి. ౭

స్నానవిధి జక్కఁగా నెఱింగినట్టిభృత్యులు స్నానంబుసేయువలసిన కాలంబున యథాశాస్త్రంబుగాఁ బసుపుచందనముగలపిన యుదకంబును బంగారుకలశంబులం దెచ్చిరి. ౮

మఱికొందఱు పయసుకత్తెలగువేశ్యలు తైలోద్వర్తనము మొదలగు మంగళానులేపనములను జొషధములు మొదలగుప్రాతఃకాలంబునం దినఁదగిన పదార్థములను పస్త్రాభరణకుసుమాదులనుం దెచ్చిరి. ౯

ఆరాజకీయజనులందఱును సమస్తలక్షణంబులతోనుం గూడినవారలై యథాశాస్త్రంబుగా నలంకరించికొని సమస్తగుణ సంపన్నులై తేజరిల్లుచుండిరి. ౧౦

ఆపరిజనులందఱును రాజసేవాసముత్సుకులై సూర్యోదయంబుపఱకుఁ గాచియుండి యంతకును రాజురాకుండుటంజేసి "రాజున కేమి వాటిల్లినదో" యని శంకకొందియుండిరి. ౧౧

అంత నంతఃపురసంచారయోగ్యులగుస్త్రీలు పచ్చి మహారాజగు దశరథుని మృదువాక్యంబుల మేలుకొలిపిరి. ౧౨

అట్లు మేలుకొపినను లేవమించేసి యాస్త్రీలు అప్పటికిఁ దగిసవ్యాపారంబుల వినయంబుచేతను యుక్తిచేతను మెల్లఁగా దశరథమహారాజుం దాఁకి యుచ్ఛ్వాసనిశ్వాసంబులు లేకుండుటం గనుంగొనిరి. ౧౩

తాః స్త్రియ స్సుప్తశీలజ్ఞా శ్చేష్టాసంచలనాదిషు,

తా వేషథుపరీతా శ్చ రాజ్ఞశ్చ ప్రాణేషు శఙ్కితాః. ౧౪
ప్రతిస్రోత స్తృణాగ్రాణాం సదృశం సంచకాశిరే,

అథ సంవేపమానానాం స్త్రీణాం దృష్ట్వా చ పార్థివమ్. ౧౫
య త్తత్ర దాశఙ్కితం పాపం తస్య జజ్ఞే వినిశ్చయః,
కౌసల్యా చ సుమిత్రా చ పుత్రశోకపరాజితే. ౧౬
ప్రసుప్తే న ప్రబుద్ధ్యేతే యథాకాలసమన్వితే,
నిమ్నభా చ విపణ్ణా చ సన్నా శోకేన సన్నతా. ౧౭
నవ్యరాజత కౌసల్యా తారేవ తిమిరావృతా,

కౌసల్యాఽనన్తరం రాజ్ఞ స్సుమిత్రా తదనన్తరమ్. ౧౮
నన్ద విభ్రాజతే దేవీ శోకాశ్రులులితాననా,

తే చ దృష్ట్వా తదా సుప్తే ఉభే దేవ్యౌ చ తం నృపమ్. ౧౯
సుప్త మేవోద్గతప్రాణ మన్తఃపుర మదృశ్యత,
తతః ప్రచుక్రుశు ర్దీనా స్సస్వరం తా వరాఙ్గనాః. ౨౦
కరేణవ ఇ వారణ్యే స్థానప్రచ్యుతయూథపాః,
తాసా మాక్రన్దశబ్దేన సమ సోద్ధతచేతనే. ౨౧
కౌసల్యా చ సుమిత్రా చ త్యక్తనిద్రే బభూవతుః,
కౌసల్యా చ సుమిత్రా చ దృష్ట్వా స్పృష్ట్వా చ పార్థివమ్. ౨౨
హానా థేతి పరిక్రుశ్య పేతతు ర్ధరణీతలే,

నిద్రాలక్షణంబులు చక్కఁగాఁ దెలిసిన స్త్రీలు అప్పుడు దశరథుని యందు చేతులుగాళ్లుఁ గదలించుట యుచ్ఛ్వాసంబులు విడుచుట ఇవి మొదలగు నిద్రాలక్షణంబులలో నేదియు లేకుండుటం జూచిరి.

అంత నాస్త్రీలు దశరథుఁడు మృతుఁడయ్యెనో యేమో యని సంశయంబునొంది ప్రవాహంబున కెదురున్నతృణంబుల యగ్రంబులువోలె గడగడవడంకిరి. ౧౪

అంత దశరథుంజూచి భయంబునొంది వడంకుచున్నయాస్త్రీలు కొంత సేపునకు దశరథుఁడు మృతినొందెనని నిశ్చయించికొనిరి. ౧౫

కౌసల్యయు సుమిత్రయుఁ బుత్రదుఃఖంబున నలసి నిదురించినవార లగుటంజేసి మృతినొందినవారలఫోల్కి మేలుకొనకుండిరి. ౧౬

కౌసల్యాదేవి కాంతివిహీనయయి తెల్లఁబాతినదేహముగలదై దుఃఖంబునం గృశించి ఉత్పాతభూమునుచేఁ గప్పఁబడిన నక్షత్రంబుపగిదిం బ్రకాశింపకుండినది ౧౭

ప్రథమపక్షంబున దశరథుఁడు మృతుండగుటవలనఁ గాంతిహీనుండైయుండెను; అతనికివెనుకఁ గౌసల్య కన్నీళ్లుగాఁ నేడ్చియేడ్చియున్నది గావునఁ గాంతిహీనయయియుండెను; ఆచిఱివెనుక సుమిత్రయు నట్లె కాంతిహీనయైయుండెను. ౧౮

ఆస్త్రీలు అట్లు నిద్రఁబొందియున్న యాకౌసల్యాసుమిత్రలంజూచి నిద్రవోయి మృతినొందిన దశరథమహారాజునుఁ జూచిరి. ౧౯

అంత నుత్తమలగు నాస్త్రీలు దుర్గతిపాలయి యరణ్యంబున యూథభ్రష్టంబాసిన యూఁడేనుంగులపోల్కిఁ బేరేలుంగున రోదనంబుఁజేసిరి. ౨౦

వారలరోదనధ్వనిచేతఁ గౌసల్యయుసుమిత్రయుఁ దటాలున మెలకువ యైనొంది నిద్రలేచిరి. ౨౧

అంతఁ గౌసల్యయు సుమిత్రయు నిద్రలేచి దశరథుం డాఁకిమాచి మృతుఁడయ్యెనని తెలిసికొని "అయ్యో నాథుఁడా!" అని యార్తిం చుచు నేలంబడిరి. ౨౨

సా కోసలేశ్వర్యదుహితా వేష్టమానా మహీతలే. 13
న బభ్రాజ రజోధ్వస్తా తారేవ గగనా చ్చ్యుతా,

నృపే శాన్తగుణే జాతే కౌసల్యాం పతితాం భువి. 14
అపశ్యం స్తాఃస్త్రియ స్సర్వా హతాం నాగవధూ మివ,
తత స్సర్వా నరేన్ద్రస్య కైకేయీప్రముఖాఃస్త్రియః. 15
రుదన్త్య శ్శోకస న్తప్తా నిపేతు ర్గతచేతనాఃా,

తాభి స్సబలవా న్నాదగ్ం క్రోశ న్తీభి రనుద్రుతఃా. 16
యేన స్థిరీకృతం భూయ స్తద్గృహాం సమనాదయత్,

తచ్చ సత్రస్తసంభ్రాన్తం పర్యుత్సుకజనాకులమ్. 17
సర్వత స్తుములాక్రన్దం పరితాపా ర్తబాన్ధవమ్,
సదోష నిపతితానన్దం దీనవిక్లబదర్శనమ్. 18
బభూవ నరదేవస్య సద్మ దిష్టాన్త మీయుషఃా,

అతీత మాజ్ఞాయ తు పార్థివర్షభం
యశస్వినం సమ్పరివార్య పత్నయఃా. 19
భృశం రుదన్త్యఃా కరుణం సుదుఃఖితాఃా
ప్రగృహ్య బాహూ వ్యలప న్నాథవత్.
ఇతి శ్రీమదయోధ్యాకాణ్డే పఞ్చషష్టితమ స్సర్గఃా. 65.

ష ట్ష ష్టి త మ స్స ర్గఃా.

త మగ్ని మివ సంశాన్త మమ్బుహీన మి వార్ణవమ్,
హతప్రభ మి వాఽదిత్యం స్వర్గస్థం ప్రేక్ష్య పార్థివమ్. 1

కోసలరాజపుత్రియగు నాకౌసల్యాదేవి యట్లు నేలంబొరలుచు దుమ్ము చేఁగప్పఁబడినదై ఆకాశంబుననుండి నేలంబడిననక్షత్రముభోల్కి నై కాంతిహీనయయియుండినది. ౨౩

ఆట్లు దశరథుఁడు మృతినొందినపిమ్మట నేలంబడి చంపఁబడిన యూఁడేనుంగుచందంబుననున్న కౌసల్యాదేవినిఆయంతఃపుర స్త్రీలందఱుఁ జూచిరి.

ఆంతఁ గైకేయి ముస్సగు దశరథునిభార్యలందఱును దశరథుఁడు మృతినొందినదితెలిసి యచ్చటికివచ్చి పరమదుఃఖితలయి రోదనంబుసేయుచు విసంజ్ఞలయి నేలంబడిరి. ౨౪

ఆట్లు కైకేయి ముస్సగువారలును వచ్చి రోదనంబు సేయఁగానే ఆధ్వనియుఁ గౌసల్యాదుల రోదనధ్వనితోఁగలసి యాగృహంబంతయు వ్యాపించి గొప్పప్రతిధ్వనిని గల్గించినది. ౨౫

మున్నధికోత్సాహంబుతోఁ గూడియుండిసజనులుగల యారాజగృహంబంతయు దశరథుఁడు మృతినొందినంతనే జనులందఱు భీతులయ్యును సంభ్రాంతులయ్యును నెచ్చోటంజూచినను రోదనధ్వనులునేయ బంధువులు పరమదుఃఖంబునొంద నెంతమాత్రము సంతోషములేక కొందఱు దీనదృష్టులం జూచుచుండఁ గాంతిహీనమయినది. ౨౬,౨౭

మహాకీర్తిశాలియగు నాదశరథుఁడు మృతుండగుటం దెలిసినంతనే యతనిం బరివేష్టించి పరమదుఃఖితలయి ఒకరిచేతుల నొకరుపట్టుకొని యనాథులంబోలెఁ బరమదుఃఖంబుగా రోదనంబుగావించిరి. ౨౮

ఇది యయిదవదియైనదవసర్గము.

అయిదవదియాఱవసర్గము

మృతుండైచల్లాఱిన యగ్నిహోత్రంబువగిది నీళ్లులేని సముద్రంబు భంగి కాంతిలేనిసూర్యునికైవడిఁ దేజోవిహీనుఁడైయున్న దశరథమహారాజుం

కౌసల్యా బాష్పపూర్ణాక్షీ వివిధం శోకకర్శితా,
ఉపగృహ్య శిరో రాజ్ఞః కైకేయీం ప్రత్యభాషత. ౨

సకామా భవ కైకేయి! భుఙ్క్ష్వ రాజ్య మకణ్టకమ్,
త్యక్త్వా రాజాన మేకాగ్రా నృశంసే! దుష్టచారిణి!. ౩

విహాయ మాం గతో రామో భర్తా చ స్వర్గతో మమ,
విపథే సార్థహీ నేవ నాహం జీవితు ముత్సహే. ౪

భర్తారం తం పరిత్యజ్య కా స్త్రీ దైవత మాత్మనః,
ఇచ్ఛే జ్జీవితు మన్యత్ర కైకేయ్యా స్త్వ త్కృతధర్మణః. ౫
న లుబ్ధో బుద్ధ్యతే దోషా న్కిమ్పాక మివ భక్షయన్,
కుబ్జానిమి త్తం కైకేయ్యా రాఘవాణాం కులం హతమ్. ౬

అనయోగే నియుక్తేన రాజ్ఞా రామం వివాసితమ్,
సభార్యం జనక శ్రుత్వా పరితప్స్య త్యహం యథా. ౭

స మా మనాథాం విధవాం నాద్య జానాతి ధార్మికః,
రామః కమలపత్రాక్షో జీవ న్నాథ మితో గతః. ౮

విదేహరాజస్య సుతా తథా సీతా తపస్వినీ,
దుఃఖ స్యానుచితా దుఃఖం వనే పర్యుద్విజిష్యతి. ౯

గాంచి కౌసల్యాదేవి పరమదుఃఖితయయి కండ్లునిండఁ గన్నీళ్లుగాఁ దుఃఖంబుపట్టఁజాలక దశరథునిశిరంబు దొడపై నిడికొని కైకేయింజూచి యిట్లు నానావిధములుగాఁ బలికెను. ౧౨

క్రూరురాలవు దుష్టురాలవగు కైకేయీ! ఇంక నీవు కృతార్థురాలవగుము. దశరథమహారాజును జచ్చెఁగదా! ఇంకనొంటి మెయి నకంటకంబగు రాజ్యంబు ననుభవింపుము. ౩

నన్నువిడిచి నాకొడుకురాముఁడడవికిఁబోయెను; నాపెనిమిటియుమృతుండయ్యె; మహాభయంబగు మార్గంబునఁ దోడుతప్పిన స్త్రీవలె నేనింకదిక్కులేనిదానవై శత్రుబహుళంబగు నీప్రదేశంబున జీవింపనొల్లను. ౪

ధర్మంబును బరిత్యజించినయున్నకైకేయి దక్కఁ మఱియెవ్వతె తనకుదేవతయయిన పెనిమిటిని విడిచి జీవించియుండంగోరును? ౫

విషమువిషపండునుజూచి ఇదియొ నొకఫలమేయని యెంచి దానిందినువానికి దానివలనంగలుగు కీడు దెలియనట్లు లుబ్ధునకుఁ దనలోభమువలనఁ బోవుదోషములు తెలియవు; ఒకకుబ్జబోధించినది విని కైకేయి యాసగొనిదానిచేఁగలుగుదోషంబుఁ దెలియక రాఘవవంశమునంతయు నశింపఁజేసినది. ౬

మున్ను వరంబుల నిచ్చునప్పుడు ఈవరంబులనే యివ్వనలయుయనునిశ్చయములేకున్నను కైకేయిచే భరతాభిషేచన రామవివాసనంబులనే యివ్వఁబలయునని ఘోరంబుగా నడుగఁబడినవాఁడై దశరథుఁడు రాముని సతనిభార్యతోఁగూడ సరణ్యంబునకుఁ బంపుటనువిని జనకమహారాజును నాపలె దుఃఖింపఁగలఁడు. ౭

బ్రతికియుండినను ఇచ్చట లేకపోవుటచే నష్టప్రాయుండగు భర్తృకుండును దామరసాయతాక్షుండు నైనరాముఁడు ఇప్పుడు అనాథనగు నేనువిధవనగుట నెఱుఁగఁడుగదా! ౮

ఆట్లు శోచనీయయయిను జనకమహారాజపుత్రియు దుఃఖంబనుభవింపఁదగనిదియు నగుసీత యరణ్యంబునందు దుఃఖితయయి భయంబునొంది యుండంగలదు. ౯

నదతాం భీమఘోషాణాం నిశాను మృగపక్షిణామ్,
నిశమ్య నూనం సంత్రస్తా రాఘవం సంశ్రయిష్యతి. ౧౦
వృద్ధ శ్చై వాల్పపుత్ర శ్చ వై దేహీ మనుచిన్తయన్,
సోఽపి శోకసమావిష్టో నను త్యక్ష్యతి జీవితమ్. ౧౧
సాఽహ మద్యైవ దిష్టా న్తం గమిష్యామి పతివ్రతా,
ఇదం శరీర మాలిఙ్గ్య ప్రవేక్ష్యామి హుతాశనమ్. ౧౨
తాం తత స్సంపరిష్వజ్య విలపన్తీం తపస్వినీమ్,
వ్యపనీయ సుదుఃఖార్తాం కౌసల్యాం వ్యావహారికాః. ౧౩

తైలద్రోణ్యా మథాపూర్ణ్యా స్సంవేశ్య జగతీపతిమ్,
రాజ్ఞ స్సర్వా ణ్యథాఽదిష్టా శ్చక్రుః కర్మా ణ్యనన్తరమ్. ౧౪
నతు సజ్ఞ్జలనం రాజ్ఞో వినా పుత్రేణ మన్త్రిణః,
సర్వజ్ఞాః కర్తు మిషు స్తే తతో రక్షన్తి భూమిపమ్. ౧౫

తైలద్రోణ్యాం తు సచివై శ్శాయితం తం నరాధిపమ్,
హా మృతోఽయ మితి జ్ఞాత్వా స్త్రియ స్తాః పర్యదేవయన్.

బాహూ నుద్యమ్య కృపణా నేత్రప్రసవనై ర్ముఖైః,
రుదన్త్య శ్శోకసన్తప్తాః కృపణం పర్యదేవయన్. ౧౭
హా మహారాజ! రామేణ సతతం ప్రియవాదినా,
విహీనా స్సత్యసన్ధేన కిమర్థం విజహాసి నః. ౧౮

కైకేయ్యా దుష్టభావాయా రాఘవేణ వియోజితాః,
కథం పతిష్ణ్వ్యో వత్స్యామ స్సనిూపే విధవా వయమ్?. ౧౯

సీత రాత్రులందు భయంకరంబగు ధ్వనిగలమృగంబులును బక్షులును అఱవఁగా నాధ్వనినివిని భయంపడి రామునుగవుంగిలించుకొని యుండఁగలదు.

వృద్ధుండును గొడుకులులేనివాఁడునగు నాజనకమహారాజును దనకొమార్తెనుసీతం దలంచుకొని దుఃఖితుఁడై ప్రాణంబులు విడుచును. ౧౧

పతివ్రతనగు నేను ఇప్పుడే ప్రాణంబు విడిచెదను; ఈభర్తృదేహముతోఁగూడ నగ్నిహోత్రంబుఁ జొచ్చెదను. అని కౌసల్య రోదనముఁ జేసినది.

అంత సంతఃపురాధ్యక్షులగు స్త్రీలు వచ్చి శోచనీయయుఁ బరమగుఃఖితయు రోదనంబు సేయుచున్నదియునగు నాకౌసల్యం దీసికొని దశరథునికళేబరంబునొద్దనుండి తొలఁగఁగొనిపోయిరి. ౧౩

అంత మంత్రులు వసిష్ఠాదులయాజ్ఞచే దశరథునికళేబరంబును తైలద్రోణియందుంచి యంతమీఁద రాచకార్యంబులనన్నింటినిజరిగించుచుండిరి.

ఆమంత్రులు సమస్తధర్మంబులుఁ దెలిసి వారలు కావునఁ బుత్రుండులేక దశరథునకు సంస్కారముమాత్రము సేయుచైరి; అందువలన నాకళేబరమును జెడకుండ రక్షించిరి. ౧౪

మంత్రులు దశరథకళేబరంబును తైలద్రోణియం గుంచుటం జూచినంతనె యాస్త్రీలందఱు "అయ్యో! దశరథుఁడు చచ్చినాఁడే!" అని మరల రోదనంబు గావించిరి. ౧౫

ఆస్త్రీలు దీనలయి చేతులం బెకెత్తి కండ్లునిండఁ గన్నీళ్లుగాఁగ బరమదుఃఖితులయి కృపణంబుగా రోదనంబుఁ జేసిరి ౧౬

అయ్యో దశరథమహారాజా! మొదలే ప్రియవాదియు సత్యసంధుఁడగురామునిచే విడువఁబడి దుఃఖించుచున్నామే, అట్టిమమ్ములను నీవుమఱచిపోతివి? ౧౭

మేము రామునింబాసి పెనిమిటివగునీవును మృతుండవయినపిదప దుష్టరాలును బతిఘ్నియు నగు కైకేయియొద్ద నెట్లుండఁగలము? ౧౮

స హి నాథ స్సదాఽస్మాకం తవ చ ప్రభు రాత్మవాన్,
వనం రామో గత శ్శ్రీమా న్విహాయ నృపతిశ్రియమ్. ౧౦

త్వయా తేన చ వీరేణ వినా వ్యసనమోహితాః,
కథం వయం నివత్స్యామ కై కేయ్యా చ విధూషితాః?. ౧౧
యయా తు రాజా రామశ్చ లక్ష్మణ శ్చ మహాబలః,
సీతయా సహ స న్త్యక్తా స్సా క మన్యం న హాస్యతి?. ౧౨

తా బాష్పేణ చ సంపీతా శ్శోకేన విపులేన చ,
వ్యవేష్టన్త నిరానన్దా రాఘవస్య వరస్త్రియః. ౧౩
నిశా చన్ద్రవిహీ నేన స్త్రీవ భ ర్తృవిధర్జితా,
పురీ నారాజ తాయోధ్యా హీనా రాజ్ఞా మహాత్మనా. ౧౪

బాష్పపర్యాకులజనా హాహాభూతకులాఙ్గనా,
శూన్యచత్వరవేశ్మాన్తా న బభ్రాజ యథాపురమ్. ౧౫

గతే తు శోకా త్త్రిదివం నరాధిపే
మహీతలస్థాసు నృపాఙ్గనాసు చ,
నివృత్తచార స్సహసా గతో రవిః
ప్రపేదే చారా రజనీ మ్యుపస్థితా. ౧౬
ఋతే తు పుత్రా ద్దహనం మహీపతే
ర్నరోచయ న్తే సుహృద స్సమాగతాః,
ఇతీవ తస్మి న్భయనే న్యవేశయ
న్విచిన్త్య రాజాన మచిన్త్యదర్శనమ్. ౧౭

ఎల్లప్పుడును నీకును మాకును ప్రభుఁడైనవాఁడును మంచిమనసుగల వాఁడును శ్రీమంతుండునగు నారాముఁడు రాజలక్ష్మిం బరిత్యజించియడవికిఁ బోయెనుగదా! ౨౦

మేము రాముని నిన్నును విడిచి యిట్లు పరమదుఃఖితులమయి కైకేయి వలన నానావిధంబులగు బాధల ననుభవింపుచు ఎట్లు జీవించియుండఁగలము? పెనిమిటిని మహారాజుండగు నిన్నును రాముని మహాబలుండగు లక్ష్మణుని సీతనుం గూడఁ బరిత్యజించినట్టి క్రూరురాలగు కైకేయి ఇంక నితరులం బరిత్యజించునని చెప్పనేల? అనియా స్త్రీలు రోదనంబుగావించిరి. ౨౧

ఉత్తమలగు నాదశరథుని భార్యలు బరమదుఃఖితలయి కన్నీళ్లొలుక రోదనంబుసేయుచు నేలం బడి పొరలిరి. ౨౩

చంద్రుఁడులేని రాత్రికైవడి విగతవయగు స్త్రీవలె మహోత్సుఁడగు నాదశరథమహారాజు లేకుండుటంజేసి యాయయోధ్యాపట్టణము కాంతిహీనమయి యుండినది. ౨౪

జనులందఱును కన్నీళ్లు గార్చుచుఁ గుల స్త్రీలందఱు హాహాకారంబులు సేయుచు ముంగిళ్లు గృహమధ్యప్రదేశంబులు పాడుపడియు నుండుటంజేసి యాయయోధ్యాపట్టణము పూర్వమువలెఁ బ్రకాశింపకుండినది. ౨౫

ఇట్లు దశరథమహారాజు మృతినొంది, రాజభార్యలందఱు నేలపైఁ బడి పొరలిపొరలి యేడ్చుచుండఁగానే సూర్యుఁడస్తమించెను. అంతఁ జీఁకట్లు దిక్కులం బిక్కటిల్ల రాత్రికాలంబు వచ్చినది. ౨౬

అప్పుడుకొందఱు "దశరథునకుసత్పుత్రులున్నను వారలెవ్వరు నిప్పుడు లేరు కావున మన మూరకుండుట యుచితముకాదు. ఎట్లయిన నాయనకు దహనాదిసంస్కారంబుసేయుదము" అనియుత్సహించిరి. అయినను అప్పుడచ్చటి బంధువులు వచ్చి కొడుకులేనప్పుడు దశరథునకు సంస్కారమెంతమాత్రము సేయఁగూడదని చెప్పిరి. ఇట్లు నిశ్చయించి యాయనకశేబరంబును దైలదోణియం దునిచిరి. ౨౭

గతప్రభా ద్యౌ రివ భాస్కరం వినా
స్వయేతనక్షత్రగణేవ శర్వరీ,
పురీ బభాసే రహితా మహాత్మనా
న చాస్మణాఽకులమార్గచత్వరా. ౨౮
నరా శ్చ నార్యశ్చ సమేత్య సఙ్ఘశో
విగర్హమాణా భరతస్య మాతరమ్,
తదా నగర్యాం నరదేవసంక్షయే
బభూవు రార్తా న చ శర్మ లేభిరే. ౨౯
ఇతి శ్రీమదయోధ్యాకాణ్డే షట్షష్టితమ స్సర్గః. ౬౬.

స ప్త మ ష్టి త మ స్స ర్గః.

ఆక్రన్దితనిరానన్దా సాస్రకణ్ఠజనాకులా,
అయోధ్యాయా మతితతా సా వ్యతీయాయ శర్వరీ. ౧

వ్యతీతాయా న్తు శర్వర్యా మాదిత్య స్యోదయే తతః,
సమేత్య రాజకర్తార స్సభా మీయు ర్ద్విజాతయః. ౨
మార్కణ్డేయోఽథ మౌద్గల్యో వామదేవ శ్చ కాశ్యపః,
కాత్యాయనో గౌతమ శ్చ జాబాలి శ్చ మహాయశాః. 3
ఏతే ద్విజా స్సహామాత్యై ర్గణ పృథ గ్వాచ ముదీరయన్,
వసిష్ఠ మే వాభిముఖా శ్శ్రేష్ఠం రాజపురోహితమ్. ౪
అతీతా శర్వరీ దుఃఖం యా నో వర్షశతోపమా,
అస్మి న్నుపచితస్నే హపుత్రశోకేన పార్థివే. ౫
స్వర్గతశ్చ మహారాజో రామ శ్చారణ్య మాశ్రితః,
లక్ష్మణ శ్చాపి తేజస్వీ రామేణైవ గతస్సహ. ౬

సూర్యుఁడు లేకుండుటంజేసి కాంతిహీనమయియుండు నాకాశంబు భంగి నత్యంబులులేని రాత్రికైవడి మహాత్ముఁడగు దశరథమహారాజు లేకుండుటవలన నాయయోధ్యాపట్టణము మార్గంబులందును జదుకంబులందును జనులు కన్నీళ్లు గార్చుచుండఁ గాంతిహీనమయియుండినది. ౨౮

అప్పుడు దశరథుఁడు మృతినొందినకాలంబున నాయయోధ్యయందలి పురుషులను స్త్రీలును అచ్చటచ్చట గుంపులు గుంపులుగాఁ జేరి భరతుని తల్లియగు కైకేయిని నిందించుచుఁ బరమదుఃఖితులయి కొంచెమయినను సుఖంబునొందకుండిరి. ౨౯

ఇది యయుపదియాఱవ సర్గము.

అయుపదియేడవసర్గము.

అంత జనులందఱును రోదనంబు సేయుచు నిరానందులై కన్నీళ్లు కార్చుచుండ నారాత్రి దుఃఖంబున నతిదీర్ఘీభూతంబయి యొట్టకేలకుఁ గడచినది. ౧

అంత రాత్రియంతయుఁ గడచి సూర్యోదయంబయినపిదప రాజు సేవ్యులగుచున్నట్టి బ్రాహ్మణులను బిల్చి సభచేరిరి. ౨

మార్కండేయుఁడును మౌద్గల్యుఁడును వామదేవుఁడును గాశ్యపుఁడును గాత్యాయనుఁడును గౌతముఁడును మహాకీర్తిశాలియగు జాబాలియు నీబ్రాహ్మణోత్తములును మంత్రులును రాజపురోహితుఁడును సరోత్తముఁడు నగు వసిష్ఠుం జూచి వేఱొండు నిట్లని చెప్పిరి. ౩,౪

దశరథుఁడు పుత్రదుఃఖంబున మరణంబునొందినపిదప నీరాత్రి నూఱుసంవత్సరంబులుం బోలె నతికష్టంబునం గడచినది. ౪

దశరథమహారాజు మరణంబునొందెను. రాముఁడు వనంబునకుఁ బోయెను. తేజస్వియగు లక్ష్మణుఁడును రామునితోఁ గూడ వనంబునకుఁ బోయెను. ౬

ఉభౌ భరతశత్రుఘ్నౌ కేకయేషు పరన్తపౌ,
పురే రాజగృహే రమ్యే మాతామహనివేశనే. ౬

ఇక్ష్వాకూణా మిహ హ్యైష కశ్చిద్రాజా విధీయతామ్,
అరాజకం హి నో రాష్ట్రం న వినాశ మవాప్నుయాత్. ౯

నారాజకే జనపదే విద్యున్మాలీ మహాస్వనః,
అభివర్షతి పర్జన్యో మహీం దివ్యేన వారిణా. ౯
నారాజకే జనపదే బీజముష్టిః ప్రకీర్యతే,
నారాజకే పితురి పుత్రో భార్యా వా వర్తతే వశే. ౧౦

నారాజకే ధనం చాస్తి నాస్తి భార్యా పరాజకే,
ఇద మత్యాహితం చాన్య త్కుత స్సత్య మరాజకే. ౧౧

నారాజకే జనపదే కారయన్తి సభాం నరాః,
ఉద్యానాని చ రమ్యాణి హృష్టాని పుణ్యగృహాణి చ. ౧౨

నారాజకే జనపదే యజ్ఞశీలా ద్విజాతయః,
సత్రా ణ్యన్వాసతే దాన్తా బ్రాహ్మణా స్సంశితవ్రతాః. ౧౩

నారాజకే జనపదే మహాయజ్ఞేషు యజ్వనః,
బ్రాహ్మణా వసుసంపూర్ణా విసృజ న్త్యాప్తదక్షిణాః. ౧౪

నారాజకే జనపదే ప్రభూతనటనర్తకాః,

శత్రువులం దపింపఁజేయునట్టి భరతశత్రుఘ్నులిద్దఱును సేకయుదేశమునందు రమ్యంబగు రాజగృహంబనుపట్టణంబునందు మాతామహునింట నున్నారు. ౭

ఇప్పుడే యిచ్చట ఇక్ష్వాకువంశము నందుఁ బుట్టినవారలలో నొకఁడు రాజుగా నేర్పఱుపఁబడలేదును రాజులేనిపక్షమునందుఁ రాజ్యం బవశ్యము నాశమునొందును. ౮

రాజులేనిదేశమునందు మేఘము మెఱుపులతో నొప్పుచు గర్జధ్వనులలర దివ్యంబగుజలమును భూమిపై వర్షింపదు. ౯

రాజులేనిదేశమునందు పండినప్పుడు దొంగలు కొట్టుకొనిపోవుదురను భయంబున నెవ్వరును విత్తనములుచల్లరు. అట్లు రాజులేనిదేశంబునందు శిక్షకుఁడు లేకుండుటంజేసి తండ్రికిఁ గొడుకుగాఁడు, పెనిమిటికి భార్యగాని చెప్పినట్లు వినరు. ౧౦

రాజులేనిదేశమునందు ధనంబును దొంగ లపహరింతురు. అట్లు స్త్రీలనీఁచ్చికొనిపోవుదురు భార్యయే యుండదు. ఇదిగాక మఱియొకటి యింతకన్న మహాభయంబున్నది.రాజు లేకుండునేని సత్యంబే నిలువదు. ౧౧

రాజులేనిదేశంబున జనులు సంతుష్టులై యుండరు. దుష్టులు వచ్చి రచ్చ సేయుదురను భయంబున సభచేరరు. అట్లు చేదించివేయుదురను భయంబున రమ్యంబులగు నుద్యానవనంబుల నిర్మింపరు అట్లు దొంగలు దాఁగుటకు దుర్గంబులగునను భయంబున దేవస్థానంబుల నిర్మింపరు ౧౨

రాజులేనిదేశంబున నెల్లప్పుడును యాగంబులు సేయువారలును వేదవేత్తలును దీక్షావ్రతంబులు గలవారలును జితేంద్రియులు నగు బ్రాహ్మణులు మహాయాగంబులు ననుష్ఠింపరు. ౧౩

రాజులేనిదేశమునందు బ్రాహ్మణులు ధనసంపన్నులయినను యాగంబులు సేయునప్పుడు తాము ధనికులని యితరులు దెలిసికొని దోఁచుకొని పోవుదురను భయంబున భూరిదక్షిణల నొసంగరు. ౧౪

రాజులేనిదేశమునందు దుష్టభయంబునను బ్రోత్సాహకుండు లేకుండుట

ఉత్సవా శ్చ సమాజా శ్చ వర్ధన్తే రాష్ట్రవర్ధనాః. ౧౫

నారాజకే జనపదే సిద్ధార్థా వ్యవహారిణః,
కథాభి రనురజ్యన్తే కథాశీలాః కథాప్రియైః. ౧౬

నారాజకే జనపదే ఉద్యానాని సమూగతాః,
సాయాహ్నే క్రీడితుం యాన్తి కుమారోద్యానభూమితాః.

నారాజకే జనపదే వాహనై శ్శీఘ్రగామిభిః,
నరా నిర్యాన్త్యరణ్యాని నారీభి స్సహ కామినః. ౧౮

నారాజకే జనపదే ధనవన్త స్సురక్షితాః,
శేరతే వివృతద్వారాః కృషిగోరక్షజీవినః. ౧౯

నారాజకే జనపదే బద్ధఘణ్టా విషాణినః,
అటన్తి రాజమార్గేషు కుఞ్జరా ష్షష్టిహాయనాః. ౨౦

నారాజకే జనపదే శరా న్నతత మస్యతామ్,
శ్రూయతే తలనిర్ఘోష ఇష్వస్త్రాణా ముపాసనే. ౨౧
నారాజకే జనపదే వణిజో దూరగామినః,
గచ్ఛన్తి క్షేమ మధ్వానం బహుపణ్యసమాచితాః. ౨౨
నారాజకే జనపదే చర త్యేకచరో వశీ,
భావయ న్నాత్మనాఽఽత్మానంయత్ర సాయంగృహో మునిః. ౨౩

మనను దేశంబున కభివృద్ధిఁ గలిగించునట్టి నటన ర్తకులతోఁ గూడిన యుత్స వంబులును సభలును వృద్ధిఁబొందవు. ౧౫

రాజులేనిదేశమునందు క్రయవిక్రయములచే జీవించువారలకుఁగాని చాయభాగాది వ్యవహారములు గలవాణిజకుఁగాని యెంతమాత్రము ప్రయో జనముగలుగదు. మతియు నితిహాసపురాణకథం బెప్పువారును గథలు చెప్పి వినువారివలన ఫలంబు నొందంజాలరు. ౧౬

రాజులేని దేశమునందు దొంగలభయంబువలనఁ గన్యకలు చక్కఁగా సలంకరించుకొని చెలికత్తెలతోఁగూడ సాయంకాలంబున నాడుకొనుటకై యుద్యానవనంబులకుం బోరు. ౧౭

రాజులేనిదేశంబునందు గుప్తభయంబునఁ గాముకులగుపురుషులు స్త్రీల తోఁ గూడ వెడిగాఁబోవు రథంబుల నెక్కి విహారార్థమయి యవతలకుఁ బోఁజాలరు. ౧౮

రాజులేనిదేశంబున దొంగల భయమువలనఁ గృషిచేతను గోవులచేతను జీవించునట్టి ధనవంతులగు వైశ్యులు నిర్భయంబుగా గాలిచ్చుటకై తలు పులు దెఱచుకొని సుఖంబుగా రాత్రికాలంబులం బరుండరు. ౧౯

రాజులేనిదేశంబునందు ఘంటలు గట్టినవియుఁ బ్రశస్తంబులగు దంత ములుగలవియు నఱువదిసంవత్సరముల వయసుగలవియు నగు నేనుంగులు రాజ మార్గంబులం దిరుగుచుండవు. ౨౦

రాజులేనిదేశమునందు ఆయుధంబుల సభ్యసించునప్పుడు విడువక బాణంబులు వేయుటవలనం గలుగు జ్యానాదంబు వినంబడదు. ౨౧

రాజులేనిదేశంబునందు నానావిధపణ్యంబులు దీసికొని దూరదేశంబు లకుఁ బోవునట్టి వ్యక్తులు మార్గంబున క్షేమంబు నొందఁజాలరు. ౨౨

రాజులేనిదేశంబునందు దుష్టులు బాధించుటవలన నొంటిగాఁ దిరుగు వాఁడును జితేంద్రియుండును తిరుగుచుండఁగా నెచ్చట సాయంకాల మగు నో అచ్చటనె నివాసంబు నేయువాఁడునగు యతి సంచరింపఁడు. ౨౩

నారాజకే జనపదే యోగక్షేమం ప్రవర్తతే,
నచాప్యరాజకే సేనా శత్రూ న్విషహతే యుధి. 27
నారాజకే జనపదే హృష్టైర్ నరమవాజిభిః,
నరా స్సంయాన్తి సహనా రథై శ్చ పరిమణ్డితాః. 28

నారాజకే జనపదే నరా శ్శస్త్రవిశారదాః,
సంపదన్తోఽతిష్ఠన్తే వనే షూపవనేషు చ. 29

నారాజకే జనపదే మాల్యమోదకదక్షిణాః,
దేవతాభ్యర్చనార్థాయ కల్ప్యన్తే నియతై ర్జనైః. 30

నారాజకే జనపదే చన్దనాగరుభూషితాః,
రాజపుత్త్రా విరాజన్తే వసన్త ఇవ శోభనః. 31

యథా హ్యనూదకా నద్యో యథానాఽప్యతృణం వనమ్,
అగోపాలా యథా గావ స్తథా రాష్ట్ర మరాజకమ్. 32
ధ్వజో రథస్య ప్రజ్ఞానం ధూమో జ్ఞానం విభావసోః,
తేషాం యో నో ధ్వజో రాజా స దేవత్వ మితో గతః. 33

నారాజకే జనపదే స్వకం భవతి కస్యచిత్,
మత్స్యా ఇవ నరా నిత్యం భక్షయన్తి పరస్పరమ్. 34

యే హి సమ్భిన్నమర్యాదా నాస్తికా శ్ఛిన్నసంశయాః,
తేఽపి భావాయ కల్పన్తే రాజదణ్డనిపీడితాః. 35
యథా దృష్టి శ్శరీరస్య నిత్య మేవ ప్రవర్తతే,

రాజులేనిదేశంబునందు యోగక్షేమంబులు గలుగవు. అట్లు నాయ కుఁడు లేనిఁజేసి సేన యుద్ధంబున శత్రువుల జయింపఁజాలదు. ౨౯

రాజులేనిదేశంబున చోరభయంబువలన జనులు చక్కఁగా నలంకరిం చుకొని యుత్తమాశ్వంబులను రథంబులను ఆరోహించి విహారార్థులయి బయ లువెడలరు. ౩౧

రాజులేనిదేశంబునందు దుష్టభయంబున శాస్త్రంబులం బండితులగువా రలు ముష్యాశ్రమంబు లుండువనంబులందు నుద్యానవనంబులందును శాస్త్రా ర్థంబులు వివరింపుచుండరు. ౩౨

రాజులేనిదేశంబునందు దుష్టులు పెచ్చి చెలుపుదురను భయంబున జను లు పరిశుద్ధులయి దేవతలం బూజించుటకొఱకుఁ బుష్పమాలికలను గుడుము లను దక్షిణలను సంపాదింపరు. ౩౩

రాజులేనిదేశంబునందు రాచకొమరులు చందనంబు నగరుగంధంబునుం బూసికొని వసంతర్తువునందు వృక్షంబులుంబోలెఁ బ్రజలనేత్రంబుల కానం దంబు గల్గింపరు. ౩౪

జలంబులేనినదులును బచ్చికలేని వనంబును గోపాలుఁడులేని గోవులు ను బ్రకాశింపకుండునట్లు రాజులేని రాజ్యం బెంతమాత్రము ప్రకాశింపదు.

ఎట్లు రథంబునకు ధ్వజంబు ప్రకాశము గల్గించునో, ఎట్లు అగ్నిహో త్రునకు ధూమంబు గుఱుతుగా నుండునో అట్లు మన కందఱికిను బ్రకాశ ము గలుగఁజేయువాఁడగు రాజు ఇప్పుడు మృతినొందెను. ౩౫

రాజులేని దేశంబునందు ఎవ్వండును దనధనమును బదిలముగా నుంచు కొనంజాలఁడు. మత్స్యంబులు ఒకదాని నొకటి భక్షించునట్లు ఒకరి ద్రవ్యము నొకరు అపహరించుకొనుచుందురు. ౩౬

వర్ణాశ్రమనుర్యాదలను సరకుసేయక పరలోకభయంబును విడిచి స్వే చ్ఛ మెయిం దిరుగునట్టి నాస్తికులను రాజశిక్షచే సత్పురుషులు కాఁగలరు

ఎట్లు నేత్రము దేహమునకు మంచిని గలుగఁజేయుమఁ డెడుగులను

తథా నరేన్ద్రో రామస్య ప్రభన స్సత్యధర్మయోః. 33

రాజా సత్యం చ ధర్మశ్చ రాజా కులవతాం కులమ్,
రాజా మాతా పితా చైవ రాజా హితకరో నృణామ్. 34

యమో వైశ్రవణ శ్శక్రో వరుణ శ్చ మహాబలః,
విశేషయన్తే నరేన్ద్రేణ పృథ్వీన మహతా తతః. 35

అహో తమ ఇ వేదం స్యా న్నప్రజాయేత కించన,
రాజాచేన్న భవే ల్లోకే విభజ న్నాధ్వనాధునీ. 36

జీవ త్యపి మహారాజే ఇ వైవ వచనం వయమ్,
నాతిక్రమామహే సర్వే వేలాం స్రో త్యేవ సాగరః. 37

స నస్సమీక్ష్య ద్విజవర్య వృత్తం
నృపం వినా రాజ్య మరణ్యభూతమ్,
కుమార మిక్ష్వాకుసుతం వదాన్యం
త్వ మేవ రాజాన మితి హాభిషిఞ్చ. 38

ఇతి శ్రీమదయోధ్యాకాణ్డే సప్తషష్టితమ స్సర్గః ౬౭.

అష్టషష్టితమ స్సర్గః.

తేషాం హి వచనం శ్రుత్వా వసిష్ఠ ప్రత్యువాచ హ,
మిత్రామాత్యగణాన్సర్వా న్బాహ్మణాం స్తా నిదం వచః. 1

దొలఁగించుచు నెల్లప్పుడు నుపకరించునో, అట్లు రాజు రాజ్యంబునందు బాధ లన్నియుఁ దొలఁగించి సత్యధర్మంబుల నిలుపఁ డ్రొక్కును. 33

లోకంబున రాజే సత్యధర్మంబులం బ్రవర్తింపఁ జేయువాఁడు. రాజే సత్కులంబునం బుట్టినవారల సదాచారంబునం బ్రవర్తింపఁజేయువాఁడు. రాజు జనులకు మేలుసేయువాఁడు. కావున దల్లియుఁ దండ్రియు నతఁడే.

అందువలన నిట్లు రాజు సర్వప్రకారంబుల రక్షించువాఁడుకావున దండనముమాత్రము సేయు యముఁడును, ధనదానముసు మాత్రము సేయుకు బేరుఁడును, బాలనముమాత్రము సేయు నింద్రుఁడును, సదాచారంబుమాత్రము నిలుపు వరుణుఁడును రాజునకు దక్కువయుగువారలె యగుచున్నారు.

మంచిచెడ్డలను నిర్ణయించుటకు లోకంబున రాజు లేకపోవునేని అయ్యో! ప్రపంచమంతయుఁ జీకటి క్రమ్మినట్లుండును. లోకంబున నేది యుఁ గలుగదు. 34

దశరథమహారాజుఁ బ్రతికి యున్నప్పుడె మేము సముద్రంబు చెలియలికట్టను దాఁటనట్లు నీమాటను ఎంతమాత్రము దాఁటకుంటిమి. ఇంక నిప్పుడు దశరథుఁడు మృతిఁజెందినపిమ్మట నీమాటను దాఁటమని చెప్పనేల!

బ్రాహ్మణశ్రేష్ఠుఁడ వగు వసిష్ఠుఁడా! మేము చెప్పినదంతయు విని రాజు లేకున్నచో రాజ్యం బంతయు వసప్రాయం బగునని యాలోచించి యిక్ష్వాకువంశజుండగు కుమారు నొక్కని మాకు రాజుగా నేర్పఱిచి యతని కభిషేకంబు సేయుము. 35

ఇది యఱువదియేడవ సర్గము.

అఱువదియెనిమిదవసర్గము.

వారలమాటలు విని వసిష్ఠమహర్షి ఆమిత్రులను మంత్రులను బ్రాహ్మణులను అందఱను జూచి యిట్లని చెప్పెను. 1

యదసౌ మాతులకులే పురే రాజగృహే సుఖీ,
భరతో వసతి భ్రాత్రా శత్రుఘ్నేన సమన్వితః. 1
తచ్ఛీఘ్రం జవనా దూతా గచ్ఛన్తు త్వరితై ర్హయైః,
ఆనేతుం భ్రాతరౌ వీరౌ కిం సమీక్షామహే వయమ్. 3

గచ్ఛన్తి తత స్సర్వే వసిష్ఠం వాక్య మబ్రువన్,

తేషాం తద్వచనం శ్రుత్వా వసిష్ఠో వాక్య మబ్రవీత్. 2
ఏహి సిద్ధార్థ! విజయ! జయన్తాశోక!నన్దన!,
శ్రూయతా మితి కర్తవ్యం సర్వా నేవ బ్రవీమి వః. 4

పురం రాజగృహం గత్వా శీఘ్రం శీఘ్రజవై ర్హయైః,
తత్ర క్షిప్రం రిపం వాచ్య శ్శాసనా ద్భరతో మమ. 5

పురోహితస్తథా స్వాం కుశలం ప్రాహ సర్వే చ మన్త్రిణః,
త్వరమాణ శ్చ నిర్యాహి కృత్య మాత్యయికం త్వయా. 6

మా చాస్మై ప్రోషితం రామం మా చాస్మై పితరం మృతమ్,
భవన్త శ్శంసిషు ర్గత్వా రాఘవాణా మిమం క్షయమ్. 7

కౌశేయాని చ వస్త్రాణి భూషణాని వరాణి చ,
శీఘ్రం మాదాయ రాజ్ఞశ్చ భరతస్య చ గచ్ఛత. 8

దత్తపథ్యశనా దూతా జగ్ము స్స్వం స్వం నివేశనమ్,

భరతుఁడు తమ్ముఁడు శత్రుఘ్నునితోఁ గూడ రాజగృహపురంబున మేనమామయింట సుఖంబుగా నున్నాఁడు గావున నిప్పుడు పరాక్రమవంతులను నాభరతశత్రుఘ్నుల నిర్వురం బిలుచుకొని పచ్చటకై శీఘ్రముగాఁ బోఁజాలినదూతలు వేగవంతంబులను గుఱ్ఱంబుల నెక్కి వేగంబునం బోవుదురుగాక. దశరథుఁడె భరతునకు రాజ్యం బిచ్చియున్నాఁడే! మనము విచారింపవలసినది యేమి యున్నది? అని చెప్పెను. ౨, 3

అంత మంత్రులు మొదలగువారలందఱును "మీరు చెప్పినట్లు దూతలు పోవలసినదే" యని వసిష్ఠునితోఁ జెప్పిరి.

వసిష్ఠమహర్షి యంత వారలు చెప్పినది విని యిట్లని చెప్పెను. ౪

సిద్ధార్థుఁడా! విజయుఁడా! జయంతుఁడా! అశోకుఁడా! నందనుఁడా! మీర లిట్లు రండు. మీర లందఱు నేమిచేయవలయునో దానిం జెప్పెద వినుండు. ౫

మీరలు వేగవంతంబులను గుఱ్ఱంబుల నెక్కి శీఘ్రంబుగా రాజగృహంబునకుఁబోయి దుఃఖంబు దెలియుక భరతుండుచాలి నాయాజ్ఞవలన నతనితో నిట్లని చెప్పవలయును. ౬

పురోహితుఁడగు వసిష్ఠుఁడు మంత్రులందఱును నీతో క్షేమంబుఁజెప్పమన్నారు; నీవొక్కయతిముఖ్యమయిన కార్యమునె చేయవలసియున్నది. కావున జాగుసేయక తత్క్షణంబున వెడలిరమ్ము. అని భరతునికిఁ జెప్పుఁడు. ౭

మీరలు పోయి "రాముఁడడవికిఁ బోయినాఁ" డనిగాని "మీతండ్రి మృతిఁబొందినాఁ" డనిగాని రఘుకులంబునకు వాటిల్లిన యాపాతంబు నెంతమాత్రము భరతునకుఁ జెప్పవలదు. ౮

కేకయరాజునకును భరతునకును గానుక లొసంగుటకుఁ బట్టుబట్టలను మంచిసొమ్ములను శీఘ్రముగాఁ దీసికొని పొండు. అని వసిష్ఠుఁడు దూతల కాజ్ఞాపించెను. ౯

అట్లు చెప్పి బహుకర్చల కిచ్చి పంపఁగానే యాదూతలు వసిష్ఠాస

కేకయాం స్తే గమిష్యన్తో హయా వాహ్యా స్సుతా ఇవ. ౧౦

తతస్తే ప్రస్థానికం కృత్వా కార్యశేష మనన్తరమ్,
ఉషిత్వే నాభ్యనుజ్ఞాతా దూతా స్సంత్వరితా యయుః. ౧౧

న్యస్తే నాపరతాలస్య ప్రలమ్బ స్యోత్తరం ప్రతి,
నిషేవమాణా స్తే జగ్ము ర్నదీం మధ్యేన మాలినీమ్. ౧౨

తే హస్తినాపురే గఙ్గాం తీర్త్వా ప్రత్యఙ్ముఖా యయుః,
పాఞ్చాలదేశ మాసాద్య మధ్యేన కురుజాఙ్గలమ్. ౧౩

సరాంసి చ సుపూర్ణాని నదీ శ్చ విమలోదకాః,
నిరీక్షమాణా స్తే జగ్ము స్తూతాగ్ని కార్యనిధా ద్ధృతమ్. ౧౪

తే ప్రసన్నోదకాం దివ్యాం నానావిహగసేవితామ్,
ఉపాతిజగ్ము ర్వేగేన శరదణ్డాం జనాకులామ్. ౧౫

నికూలవృక్ష మాసాద్య దివ్యం సత్యోపయాచనమ్,
అభిగమ్యాభివాద్యం తం కులిఙ్గాం ప్రావిశ న్పురీమ్. ౧౬

నంబున నుత్తమాశ్వంబుల నారోహించి కేకయదేశంబునకుఁ బోవువారలయి, భార్యాపుత్రులకుఁ దమప్రయాణంబుఁ జెప్పుటకై తమయిండ్లకుం బోయిరి.

అంత వాదూతలు ప్రయాణంబునకుఁ గావలసిన పాథేయసంగ్రహాది కార్యంబులు చేసికొని మరల వసిష్ఠుకొద్దకువచ్చి యతని యనుమతినొంది వేగంబునం బోయిరి. ౧౧

ఆక్కడ ముందట దక్షిణోత్తరంబుగా సపరతాలపర్వతమున్నది. అం గుకుఁబడమర దక్షిణోత్తరంబుఁగాఁ బ్రలంబపర్వతం బున్నది. ఆది పంకర గా నున్నదికావునఁ బూర్వపశ్చిమంబుగాను ఉన్నది ఆదూతలు మొదట ఆ యోధ్యనుండి పశ్చిమాభిముఖులయి కొంతదూరముపోయి యపరతాలపర్వతం బనుదాని దక్షిణంపుఁజివరను అతిక్రమించియంత సపరతాలప్రలంబపర్వతంబు లనడుమ మాలినీతీరమార్గంబునఁ గొంతదవ్వు ఉత్తరంబుగా నరిగి యంతఁ బ్రలంబపర్వతోత్తరభాగంబుననుండి పశ్చిమాభిముఖులయి పోయిరి ౧౨

ఆదూతలు హస్తినాపురంబునొద్ద గంగానదిని దాఁటి కురుజాంగలదే శంబునడుమం బోవుచుఁ బాంచాలదేశంబు నొంది పశ్చిమాభిముఖులయి పోయిరి. ౧౩

ఆదూతలు ఆపాంచాలదేశంబునందుండు జలపూర్ణంబులగు కొలం కులను నిర్మలంబగు జలంబుగల నగులనుం జూచుచుఁ గార్యవశంబున నెచ్చ టను నిలువక శీఘ్రంబుగాఁ బోయిరి. ౧౪

ఆదూతలు వేగంబున నిర్మల మగుసదియు దివ్యంబును నానావిధంబు లగు పక్షులతో నొప్పుచున్నదియు జనులచే నిండియున్నదియు నగు శరదం డానదియొద్దకుఁ బోయి యచ్చోట నిలువక, యానదిని దాఁటి పోయిరి.౧౫

ఆదూతలు శరదండానదియు త్రికతీరంబునను న్న దేవతాధిష్ఠానంబుగలిగి భక్తులకోర్కుల ఫలింపఁజేయుటవలన సత్యోపయాచనంబను నన్వర్థనామం బున నొప్పుచున్న పుణ్యప్పత్తుంబునొంది యందఱిచేతను నమస్కరింపఁదగిన యాపత్తుంబునకుఁ బ్రదక్షిణనమస్కారంబులు చేసి కుళింగాపురంబుఁ బ్రవేశించిరి. ౧౬

అభికాలం తతఃస ప్రాప్య తే బోధిభవనా చ్చ్యుతామ్,
పితృపై తామహీం పుణ్యాం తేరు రితుమతీం నదీమ్. ౧౬

అవే క్ష్యాఞ్జలిపానాం శ్చ బ్రాహ్మణా న్వేదపారగాన్,
యయు ర్మధ్యేన బాహ్లీకాన్ సుదామానం చ పర్వతమ్.౧౭

విష్ణోఃస పదం ప్రేక్షమాణా విపాశాంచాపి శాల్మలీమ్,
నదీ ర్వాపీ స్తటాకాని పల్వలాని సరాంసి చ. ౧౮
పశ్యన్తో వివిధాం శ్చాపి సింహవ్యాఘ్రమృగద్విపాన్,
యయుఃస పథాఽతినుహా తా శాసనం భర్తు రీప్సవః. ౧౯

తే శ్రాన్తవాహనా దూతా విశ్రమ్యేన పథా తతః,
గిరివ్రజం పురవరం శీఘ్ర మూసేదు రఞ్జసా. ౨౦

భర్తుఃస ప్రియార్థం కులరక్షణార్థం
భర్తు శ్చ వంశస్య పరిగ్రహార్థమ్,
అహేడమానా స్త్వరయా స్మ దూతా
రాత్ర్యా న్తే తత్పుర మేవ యాతాః. ౨౧

ఇతి శ్రీమదయోధ్యాకాణ్డేఽష్టషష్టితమ స్సర్గః. ౬౮.

అంత నాదూతలు అభికాలంబను గ్రామంబు నొంది యచ్చట బోధిభవనంబను పర్వతంబునం బుట్టినదియు దశరథవంశ్యులచే ననుభవింపఁ బడిన తీర్థస్థగ్రామంబులు గలదియుఁ బుణ్యంబునను నిక్షుమతీనదిని దాఁటిరి. ౧౭

ఆదూతలు ఆచ్చట దోసెఁడునీళ్లుమాత్రమె యాహారంబుగాఁ గొనుచుఁ దపస్సుచేసికొనుచు నాయిక్షుమతీతీరంబున నున్న వేదపారగులగు బ్రాహ్మణులంజూచి బాహ్లీకదేశంబునకును సుదామపర్వతంబునకును నడిమిదారిఁ బట్టిపోయిరి. ౧౮

ఆదూతలు విష్ణుపదాంకితంబగుపుణ్యస్థానంబును విపాశానదిని తత్తీరస్థంబగు శాల్మలీవృక్షంబునుంజూచుచు నచ్చటచ్చట నదులను నడబావులను జెఱువులను నీళ్లు నిలిచిన పల్లంబులను గొలంకులను నానావిధంబులగుసింహవ్యాఘ్రగజాదిమృగంబులను గనుఁగొనుచురాజాజ్ఞచే నతిదూరంబగు మార్గంబుఁ గడచిపోయిరి. ౧౯,౨౦

అంత నాదూతలు బహుదూరంబు నడచుటచేత గుఱ్ఱంబు లలసట నొంద శీఘ్రింబుగా గిరివ్రజంబను నామాంతరముగల కేకయరాజనగరంబు నొందిరి. ౨౧

శీఘ్రంబుగా భరతునిం దీసికొనిపోయి యతనిచే నౌర్ధ్వదైహికంబు సేయించి తమప్రభుండగు దశరథునకు సంతోషంబు గలుగఁజేయుటకును దశరథునియింటివారందఱును అనాథలుగా నున్నారని వారవుచ భరతు నచ్చటికిఁజేర్చి వారల సనాథులం జేయుటకును అవిలంబముగా నౌర్ధ్వదైహికము జరుగుటవలన దశరథుని ఏంశమునకుఁ బ్రతిష్ఠ గలుగఁజేయుటకును ఆదూతలు ఎంతమాత్రము జాగుసేయక యతిత్వరతో నస్తమయం బయినను రాత్రికాలంబునందును గొంతదారిసడిచి రాత్రిశేషారాజగృహనగరంబుఁజేరిరి. ౨౨

ఇది యఱువదియొకనిమిదవసర్గము.

ఏ కో న స ప్త తి త మ స్స ర్గ ః.

యామేవ రాత్రిం తే దూతాగ్ం ప్రవిశన్తి స్మ తాం పురీమ్,
భరతే నాపి తాం రాత్రిం స్వప్నే దృష్టోఽయ మప్రియః. ౧
వ్యుష్టాం మేనతు తాం రాత్రిం వృష్ట్వా తం స్వప్న మప్రియమ్,
పుత్రో రాజాధిరాజస్య సుభృశం పర్యతప్యత. ౨

తప్యమానం సమాజ్ఞాయ వయస్యాగ్ం ప్రియవాదినః,
ఆయాసం హి వినేష్యన్త స్సభాయాం చక్రిరే కథాః. 3

వాదయన్తి తథా శౌన్తిం లాసయన్త్యపి చాపరే,
నాటకాన్యపరే ప్రాహు ర్హాస్యాని వివిధాని చ. ౪

స తైర్మహాత్మా భరత స్సఖిభిగ్ం ప్రియవాదిభిః,
గోష్ఠీహాస్యాని కుర్వద్భి ర్న ప్రాహృష్యత రాఘవః. ౫

త మబ్రవీ త్పిఠ్ఠమసఖో భరతం సఖిభి ర్వృతమ్,
సుహృద్భిగ్ం పర్యుపాసీనగ్ం కిం సఖే! నానుమోదసే. ౬

ఏవం బ్రువాణం సుహృదం భరతగ్ం ప్రత్యువాచ హ,
శృణు త్వం యన్నిమిత్తం మే దైన్య మేత దుపాగతమ్. ౭

స్వప్నే పితర మద్రాక్షం మలినం ముక్తమూర్ధజమ్,

అఱువదితొమ్మిదవసర్గము.

ఆదూత లేరాత్రియందు గిరిప్రజపురంబుఁ జేరిరో ఆరాత్రియందే భరతునకు దుఃఖకరంబగు నొక్కదుస్స్వప్నంబు గల్గినది. ౧

ఆట్లు రాత్రియందుఁ బ్రభాతకాలంబునఁ దా యాదుఃఖస్వప్నంబుఁ గని రాజాధిరాజసుతుఁడగు భరతుఁడు "ఈస్వప్నం బతిశీఘ్రముగా ఫలము నిచ్చునదే" యని మిక్కిలియుఁ బరితపించెను. ౨

భరతుఁ డిందువలననో దుఃఖితుఁడై యున్నాఁడనితెలిసికొని, ప్రియవాదులగు వతనిస్నేహితులు అతనిమనసునందలి దుఃఖంబును బోఁగొట్టుటకై సభీయంగు నానావిధంబులగు కథలం జెప్పిరి. ౩

భరతునకు దుఃఖశాంతి గలుగుటకై కొందఱు వీణెల వాయించిరి. కొందఱు వేశ్యల నాడించిరి. మఱికొందఱు నాటకంబులం జదివిరి. మఱికొందఱు నవ్వుగిలిగింతమాటలం జెప్పిరి. ౪

మహాత్ముఁడును రఘువంశంబునం బుట్టినవాఁడునగు నాభరతుఁడు ప్రియవాదులగు నాస్నేహితులు సభాయోగ్యంబులయిన హాస్యంబు లెంత చేసినను సంతోషంబు నొందఁడయ్యె. ౫

ఆప్పుడు స్నేహితులనడుమనున్న భరతుం జూచి యంతరంగస్నేహితుం డగువాఁ డొక్కఁడు ఇట్లని చెప్పెను.

స్నేహితుఁడవగు భరతుఁడా! స్నేహితులు నీ కెంతసంతోషకరంబులగు కార్యంబులు చేసినను నీవేల సంతోషంబు నొందకున్నావు? అని ప్రియసఖుండు భరతునితోఁ జెప్పెను. ౬

ఈప్రకారం బాప్రియసఖుఁడు చెప్పినది విని, భరతుఁడు వానిం జూచి యిట్లని బదులుచెప్పెను.

నా కింత దుఃఖంబు గలుగుటకుం దగినకారణంబుఁ జెప్పెదను వినుము. ౭

నేను స్వప్నంబున నాతండ్రి మలినదేహుఁడై తలవెండ్రుకలు విరియఁ

పత న్త మద్రిశిఖరా త్కలుషే గోమయహ్రదే ౭

ప్లవమాన శ్చ మే దృష్ట స్స తస్మి న్గోమయహ్రదే,
పిబ న్నిష్టలినా తైలం హస న్నపి ముహుర్ముహుః. ౮
తత స్తిలోదనం భుక్త్వా పునరి పున రధశ్శిరాః,
తైలే నాభ్యక్తసర్వాఙ్గ స్తైల మే వావగాహత. ౯

స్వప్నే చ సాగరం శుష్కం చన్ద్రం చ పతితం భువి,
ఉపరుద్ధాం చ జగతీం తమ సేవ సమావృతామ్. ౧౧
ఔపవాహ్యస్య నాగస్య విషాణం శకలీకృతమ్,
సహసా చాపి సంశాన్తం జ్వలితం జాతవేదసమ్. ౧౨
అవతీర్ణాం చ పృథివీం శుష్కాం శ్చ వివిధా న్ద్రుమాన్,
అహం పశ్యామి విధ్వస్తా సధూమాం శ్చాపి పర్వతాన్. ౧౩
పీతే కార్ష్ణాయసే చైనం నిషణ్ణం కృష్ణవాససమ్,
ప్రహసన్తి స్మ రాజానం ప్రమదాని కృష్ణపిఙ్గలాః. ౧౪

త్వరమాణ శ్చ ధర్మాత్మా రక్తమాల్యానులేపనః,
రథేనఖరయుక్తేన ప్రయాతో దక్షిణాముఖః. ౧౫

ప్రహస న్తీవ రాజానం ప్రమదా రక్తవాసినీ,
ప్రకర్షన్తీ మయా దృష్టా రాక్షసీ వికృతాననా. ౧౬

ఏవ మేత న్మయా దృష్ట మిమాం రాత్రిం భయావహామ్,

బోసికొని పర్వతశిఖరంబునందుండి కలుషంబగు వేడగుంటలోఁ బడినట్లు చూచినాను. ౮

మఱియు నప్పుడు నాతండ్రి ఆవేడగుంటలోఁ దేలుచు, దోసిలిచే నూనెం ద్రావుచు వికృతంబుగా మాటిమాటికి నవ్వుచు నుండినట్లు గంటిని.

అంత సతీదేవి నువ్వులన్నము భుజించి మాటిమాటికిఁ దలక్రిందులై దేహంబంతయుఁ దైలంబుఁ బూనికొని, తైలములోనే మునింగినట్లు చూచినాను. ౧౦

మఱియు నే నప్పుడు స్వప్నంబు సముద్రంబెండినట్లును చంద్రుఁడు నేలపైఁ బడినట్లును లోక మంతయుఁ జీఁకటి క్రమ్మినట్లు నేమియుఁ గనఁబడకుండినట్లును బట్టసేనుఁగుదంతము తునుకలైనట్లును మండుచున్న యగ్నిహోత్రంబు తటాలున జల్లాఱినట్లునొ భూమి పగిలినట్లును నానావిధములగు వృక్షంబు లెండిపోయినట్లును బర్వతంబు లన్నియు నాశంబు నొంది పొగ రాఁజొచ్చున్నట్లును గంటిని. ౧౧-౧౩

నల్లనిమేను గలవాఁడును గోరోచనపుపసె్ప గలవారలునునగు స్త్రీలు స్వల్పనిబట్టఁగట్టుకొని యినుపపీఁటపైఁ గూర్చుండియున్న నాతండ్రి దశరథ మహారాజును జూచి నవ్వుచున్నట్లు గంటిని ౧౪

మఱియు ధర్మాత్ముఁడగు నాతండ్రి దశరథమహారాజు ఎఱ్ఱనిపుష్పమాలికలను ధరించి స్వల్పనిచందనంబునుఁ బూసికొని వేగంబున గాడిదలు గట్టిన రథంబు నెక్కి దక్షిణపుదిక్కునఁ బట్టి పోయెను. ౧౫

వికృతంబగు ముఖంబుగలదియు నెఱ్ఱబట్ట కట్టుకొని యున్నదియు నగు రాక్షసస్త్రీయొక్కతె వికవికనవ్వుచు దశరథమహారాజును ఆకర్షించుచున్నట్లు గంటిని. ౧౬

ఈప్రకారము ఈరాత్రియందు మహాభయంకరంబగు స్వప్నంబుఁ గంటిని.

అహం రామోఽథవా రాజా లక్ష్మణోవా మరిష్యతి. ౧౮

నరో యానేన యస్స్వప్నే ఖరయుక్తేన యాతి హి,
అచిరా త్తస్య ధూమాగ్రం చితాయాం సంప్రదృశ్యతే.౧౯

ఏతన్నిమిత్తం దీనోఽహం తన్న వః ప్రతిపూజయే,
శుష్యతీవ చ మే కణ్ఠో నస్స్వస్థమివ మే మనః. ౧౯

న పశ్యామి భయస్థానం భయం చైవోపధారయే,
భ్రష్టశ్చ స్వరయోగో మే ఛాయా చోపహతా మమ. ౨౦

జుగుప్సన్నివ చాఽత్మానం న చ పశ్యామి కారణమ్.

ఇమాం హి దుస్స్వప్నగతిం నిశామ్య తా
మనేకరూపా మవితర్కితాం పురా. ౨౧
భయం మహత్తద్ధృదయా న్న యాతి మే
విచిన్త్య రాజాన మచిన్త్యదర్శనమ్.

ఇతి శ్రీమదయోధ్యాకాణ్డ ఏకోనసప్తతితమ స్సర్గః. ౬౯.

సప్తతితమస్సర్గః.

భరతే బ్రువతి స్వప్నం దూతాస్తే క్లాన్తవాహనాః,
ప్రవిశ్యాసహ్యపరిఖం రమ్యం రాజగృహం పురమ్. ౧
సమాగమ్య తు రాజ్ఞా చ రాజపుత్రేణ చార్చితాః,
రాజ్ఞశ్చ పాదౌ గృహీత్వా తు తదా మూచు ర్భరతం వచః. ౨

ఇట్లు స్వప్నంబు గంటిఁ గావున నాకైనను రామునకైనను నాతండ్రి దశరథునకైనను లక్ష్మణునకైనను మరణంబు గల్గును. ౧౭

స్వప్నంబున నెవ్వఁడు గాడిదలుగట్టినరథంబు నెక్కి పోయినట్లు గనుపడునో అతఁడు శీఘ్రంబున మృతినొందు, చితియం దతనిదేహధూమము మూడనగును ౧౮

ఈకారణమువలన నేను గుఃఖితుఁడనై యింటిని గాఁబట్టి మిమ్ముల నాదరింపనెతిని. నాకంఠము ఎండుచున్నది. నాకనుకన నెంతమాత్రము సుఖంబు లేకున్నది. ౧౯

భయంబుగలుగుట కేమియుఁ గారణంబుఁ గానము ఆయినను నాకు వసుస కిప్పుడు నిష్కారణముగా భయంబు గలుగుచున్నది నాకంఠస్వనియు శంచినది నాదేహంబును దెల్లఁబాఱి యున్నది. ౨౦

ఏమో నన్ను నేనే నిందించుకొనుచున్నాను. కారణమేమో తెలియ లేదు.

అనేకరూపమునియనియు నదిఐఅ కెప్పుడును దలంపనిదియునగు నీదుస్స్వప్నంబును జూచి బహుదూరంబునున్న దశరథమహారాజుం దలం చుకొని నామనంబునకు మహాభయంబు గలుగుచున్నది. అని భరతుఁడు దుస్స్వప్నవృత్తాంతమును దనప్రియసఖునకుం జెప్పెను. ౨౧

ఇది యయుఐదితొమ్మిదవసర్గము.

డెబ్బదవసర్గము.

ఇట్లు భరతుఁడు దుస్స్వప్నవృత్తాంతమును జెప్పుచుండఁగానే శాంతవాహనులగు నాదూతులు శత్రువులకు. దాఁటరాని యగడ్తలుగల రమణీయంబగు నారాజగృహపట్టణంబుఁ బ్రవేశించి కేకయమహారాజును రాజపుత్రుఁడగు యుధాజిత్తు నెగురొక్కొని నేయుమన్ననలు గైకొని కేకయమహారాజు పాదంబులకు నమస్కరించి యంత భరతునొద్దకుఁ బోయి యతనితో నిట్లనిచెప్పిరి. ౧,౨

పురోహిత స్త్వాం కుశలం ప్రాహ సర్వే చ మన్త్రిణఃం,
త్వరమాణ శ్చ నిర్యాహి కృత్య మాత్యయికం త్వయా. 3

ఇమాని చ మహార్హాణి వస్త్రా ణ్యభరణాని చ,
పరిగృహ్య విశాలాక్షి! మాతులస్య చ దాపయ. ర

అత్ర వింశతికోట్య స్తు నృపతే ర్మాతులస్య తే,
దశకోట్య స్తు సంపూర్ణా స్తథైవ చ నృపాత్మజ!. ౫

ప్రతిగృహ్యా తు తత్సర్వం స్వనురక్త స్సమాహృజ్జనే,
మాతా మమాచ భరతఠ కామై స్సమ్పూజితపూజ్య తాఁ. ౬

కచ్చి త్సకుశలీ రాజా పితా దశరథో మమ',
కచ్చి చ్చారోగతా రామే లక్ష్మణే చ మహాత్మని'. ౭

ఆర్యా చ ధర్మనిరతా ధర్మజ్ఞా ధర్మదర్శినీ,
అరోగా చాపి కౌసల్యా మాతా రామస్య ధీమతఃం!. ౮

కచ్చి త్సుమిత్రా ధర్మజ్ఞా జననీ లక్ష్మణస్య యా,
శత్రుఘ్నస్య చ వీరస్య సాఽరోగా చాపి మధ్యమా!. ౯

ఆత్మకామా సదా చణ్డీ క్రోధనా ప్రాజ్ఞమానినీ,

పురోహితుఁడగు వసిష్ఠుఁడు నీతో క్షేమంబుఁ జెప్పమన్నాఁడు. అట్లు మంత్రులందఱును నీతో క్షేమంబుఁ జెప్పుచున్నారు. నీవు వేగముగా రావలయును. నీవు ఒక యతిముఖ్యమయిన కార్యమును జేయవలసియున్నది. 3

విశాలంబులగు కండ్లుగల భరతుఁడా! శ్రేష్ఠంబులగు నీవస్త్రంబులను దివ్యాభరణంబులనుఁ దీసి నీమాతామహసహితను మేనమామను ఇప్పించుము. 4

రాజచక్రవర్తివంశమగు భరతుఁడా! ఇంగు నీమాతామహుఁడగు కేకయమహారాజు కివ్వఁదగినవస్త్రాభరణంబులు సరిగా నియుపదికోట్లులు వెలగలవి. అట్లే నీమేనమామకు ఇవ్వఁదగినవి తొమ్మిదికోట్లాభరణము వెలగలవి. కావున నీవే యివ్వవచ్చును. అని దూతలు భరతునితోఁ జెప్పిరి. 5

బంధుజనులయందు మిక్కిలియు ననురాగముగల భరతుఁడు వారి నన్నింటిని దీసికొని మాతామహునకును మాతులునకు కొసంగి యాదూతలను యథేష్టధనాగమం దనిపి యంత వాగలంజాచి యిట్లని చెప్పెను. 6

నాతండ్రిదశరథమహారాజు క్షేమంబుగ నున్నాఁడా యేమి? మఱియు రాముఁడును మహాత్ముఁడగు లక్ష్మణుఁడును ఆరోగ్యముగలిగి యున్నారాయేమి? 7

బుద్ధిమంతుఁడగు రాముని తల్లియుఁ బూజ్యురాలును ధర్మమునం దత్యాసక్తురాలును ధర్మజ్ఞయును బ్రజలయందు గుణమును మాత్రమె గ్రహించుసదియు నగు కౌసల్యాదేవియు నారోగ్యంబు గలిగి యున్నదా యేమి? 8

లక్ష్మణునకును వీరుఁడగు శత్రుఘ్ననకును జననియును ధర్మజ్ఞురాలును మధ్యమాంబయునగు సుమిత్రాదేవి యారోగ్యంబు గలిగియున్నదా యేమి? 9

స్వప్రయోజనపరయు భయంకరురాలును గోపిష్ఠురాలును దనకేమి

అరోగా చాపి మే మాతా కైకేయీ కీ మువాచ హ. ౧౦

ఏవ ముక్తా స్తు తే దూతా భరతేన మహాత్మనా,
ఊచు స్సుప్రశ్రయం వాక్య మిదం తం భరతం తదా. ౧౧
కుశలా స్తే నరవ్యాఘ్ర ! యేషాం కుశల మిచ్ఛసి,

శ్రీశ్చ త్వాం వృణుతే పద్మా యుజ్యతాంచాపి తే రథః.౧౨

భరత శ్చాపి తాన్ దూతా నేవ ముక్తో2భ్యభాషత,
ఆపృచ్ఛే2హం మహారాజం దూతా స్త్వరయ న్తిమామ్.

ఏవ ముక్త్వాతు తాన్ దూతా న్భరతో పార్థివాత్మజః,
దూతై స్సంచోదితో వాక్యం మాతామహ మువాచ హ.౧౩

రాజ! న్నితు ర్గమిష్యామి సకాశం దూతచోదితః,
పున ర్ద్రష్టా మేష్యామి యదా మే త్వం స్మరిష్యసి. ౧౪

భరతే నైవ ముక్తస్తు నృపో మాతామహ స్తదా,
త మువాచ శుభం వాక్యం శిర స్యాఘ్రాయ రాఘవమ్.౧౫

గచ్ఛ తా తానుజానే త్వాం కైకేయీ సుప్రజా స్త్వయా,

యుఁ దెలియకపోయినను దన్నుఁ బండితురాలనుగాఁ దలంచుకొని గర్వించి యున్నదియు నగు నాతల్లి కైకేయి క్షేమంబుగ నున్నదాయేమి? మతియు, మీరు తనబంధువుల యొద్దకు వచ్చినప్పుడు ఆదిశ యేమిసమాచారముఁ జెప్పినది? అని భరతుఁడు దూతల నడిగెను. ౧౦

ఆదూతలు మహాత్ముఁడగు భరతుఁడు చెప్పినమాటను విని యప్పుడా భరతుం జూచి సవినయంబుగా నీమాటం జెప్పిరి. ౧౧

పురుషశ్రేష్ఠుఁడనగు భరతుఁడా! నీ వెవ్వరికుశలంబుఁ గోరుచువో వారలందఱు క్షేమంబుగ నున్నారు.

పద్మహస్తయగు లక్ష్మి నిన్ను వరించుచున్నది. శీఘ్రముగా రథం బాయత్తంబు సేయింపుము అని ఆదూతలు భరతునితోఁ జెప్పిరి. ౧౨

భరతుఁడును ఆదూతలు చెప్పినది విని వారలం జూచి యిట్లనిచెప్పెను.

నేను "దూతలు వచ్చి నన్ను శీఘ్రముగా రమ్మని పిలుచుచున్నా" రని కేకయమహారాజుతోఁ జెప్పి వచ్చెదను. అని భరతుఁడు దూతలతోఁ జెప్పెను. ౧౩

రాచకొమరుఁడగు భరతుఁడు ఇట్లు దూతలకుం జెప్పి దూతలచేఁ బ్రేరింపఁబడినవాఁడై మాతామహుఁడగు కేకయమహారాజునొద్దకుఁ బోయి యిట్లని చెప్పెను. ౧౪

కేకయమహారాజా! నాతండ్రియొద్దనుండి దూతలు వచ్చి నన్నుఁ బిలుచుచున్నారు. కావున నేను నాతండ్రియొద్దకుఁ బోయెదను. మరల ని వెప్పుడు స్మరింతువో అప్పుడు వచ్చెదను. అని భరతుఁడు కేకయమహారాజుతోఁ జెప్పెను. ౧౫

అప్పుడు కేకయమహారాజు భరతుఁడు చెప్పినది విని రఘువంశంబునం బుట్టిన యాభరతునిం గవుఁగిలించుకొని శిరంబు మూర్కొనిమంగళకరంబగు నీమాటం జెప్పెను. ౧౬

శత్రువులం దపింపఁజేయునట్టి భరతుఁడా! యశ్రేష్ఠంబుగాఁ బొమ్ము.

మాతరం కుశలం బ్రూయాః పితరం చ పరన్తప!. ౧౮

పురోహితం చ కుశలం యే చాన్యే ద్విజసత్తమాః,
తౌ చ తాత! మహేష్వాసౌ భ్రాతరౌ రామలక్ష్మణౌ. ౧౯

తస్మై హస్త్యుత్తమాం శ్చిత్రా న్కమ్బళా నజినాని చ,
అభిసత్కృత్య కైకేయీ భరతాయ ధనం దదౌ. ౧౯

రుక్మనిష్కసహస్రే ద్వే ఘోడశాశ్వశతాని చ,
సత్కృత్య కైకియీపుత్రం కేకయీ ధన మాదిశత్. ౨౦

తథాఽమాత్యా నభిప్రేతా నవశాస్యాన్యాం శ్చ గుణాన్వితాన్,
దదౌ సర్వపతిఃశ్రీమాన్ భరతా యాయినఃశుభాయినః. ౨౧

ఐరావతా న్వైన్యకరా న్నాగా న్వైవ ప్రియదర్శనాన్,
ఖరా ఞ్ఛీఘ్రా న్సుసంయుక్తా న్మాతులోఽస్మై ధనం దదౌ. ౨౨

అన్తర్గిరేఽతిసంవృద్ధా వాహ్యవీర్యబలాన్వితాన్,
దంష్ట్రాఽఽయుధా న్మహాకాయా ఞ్ఛుభా శ్చోపాయనం దదౌ.

స దత్తం కేకయేన్ద్రేణ ధనం తన్మాల్యసన్నిభం,
భరతస్తు కైకయీపుత్రో గమనత్వరయా తదా. ౨౪

నే ననుజ్ఞ నొసంగెదను. నీచేఁ గైకేయి సత్పుత్రుఁడు గలదైనది. నీతల్లి కైకేయికిని నీతండ్రి దశరథమహారాజునకును క్షేమంబుఁ జెప్పుము. ౧౭

పురోహితుఁడగు వసిష్ఠునితోను మఱియు నితరులగు బ్రాహ్మణశ్రేష్ఠులెవ్వరు గలరో వారలతోను మహాధనుర్ధరులగు సన్నద్ధులు రామలక్ష్మణుల తోను క్షేమంబుఁ జెప్పుము. అని కేకయమహారాజు భరతునితోఁ జెప్పెను.

కేకయమహారాజు భరతునకు సాదరంబుగా నుత్తమ మత్తగజంబులను జిత్రంబులగు కంబళములను శ్రేష్ఠంబులగు వజినంబులను అధికమగు ధనమును నొసంగెను. ౧౯

కేకయమహారాజు కైకేయీకుమారుఁడగు భరతునిం బూజించి యతనికి బంగారుకంఠహారంబులు రండువేలును బదునాఱువంద లుత్తమాశ్వంబులును అధికంబగు ధనంబును ఇచ్చెను ౨౦

కేకయమహారాజు మఱియు నాభరతునకు సమర్థులను నమ్మదగిన వారలును గుణవంతులును యుద్ధంబున నెంతయుఁ బ్రాణంబులు విడుచువారలునగు వీరులను సహాయులుగా నొసంగెను. ౨౧

ఆభరతుని మేనమామయగు యుధాజిత్తు ఆతనికి చూపరులకు సంతోషంబుగల్గించునట్టి యిరావత్సర్వతోభద్రంబులగు గజంబులను ఐంద్రశిరపర్వతజాతంబులగు నేనుంగులను వేగంబుగలవియు భారములు మోయుటయందు మిక్కిలియు సహ్యాసంబు గలవియునగు గాడిదలను అధికధనంబును ఇచ్చెను. ౨౨

మఱియు నాయుధాజిత్తుభరతునకు అంతఃపురంబునఁ బెంచఁబడినవి యుఁబెద్దపులులకుం బోలె బలపరాక్రమంబులు గలవియు దంతంబులే యాయుధంబులుగాఁ గలవియు మహాకాయంబులు నగు కుక్కలను గానుకగా నొసంగెను. ౨౩

అప్పుడు కైకేయీకుమారుఁడగు భరతుఁడు ప్రయాణమునందలి తొందరచేతఁ గేకయమహారాజు తన కంతిధనం బొసంగినందుకు సంతోషింపఁడయ్యెఁ. ౨౪

బభూవ హ్యస్య హృదయే చిన్తా సుమహతీ తదా,
త్వరయా చాపి సూతానాం స్వప్న స్యాన్త చ దర్శనాత్. ౩౫

స స్వప్నే శ్వాశ్రుతిక్రమ్య నరనాగాశ్వసంవృతమ్,
ప్రప్లవే సుమహా శ్చీమా న్రాజమార్గ మనుత్తమమ్. ౩౬

అభ్యతీత్య తతో ఽపశ్య దన్తఃపుర ముదారధీః,

తత స్తద్భరత శ్శీమా నావివే శాసివారితః. ౩౭

స మాతామహ మాపృచ్ఛ్య మాతులం చ యుధాజితమ్,
రథ మారుహ్య భరత శ్శత్రుఘ్నసహితో యయౌ. ౩౮

రథా న్శీఘ్రలచక్రాం శ్చ యోజయిత్వా పరశ్శతమ్,
ఉష్ట్రగో ఽశ్వబలై ర్భృత్యా భరతం యాన్త మన్వయుః. ౩౯

బలేన గుప్తో భరతో మహాత్మా
సహార్యక స్యాఽత్మసమై రమాత్యైః,
ఆదాయ శత్రుఘ్న మపేతశత్రు
ర్గృహా ద్యయౌ సిద్ధ ఇ వేన్ద్రలోకాత్. ౪౦

ఇతి శ్రీమదయోధ్యాకాణ్డే సప్తతితమ స్సర్గః. ౭౦.

ఏ క స ప్త తి త మ స్స ర్గ ః.

స ప్రాఙ్ముఖో రాజగృహా దభినిర్యాయ రాఘవః,
తత స్సుదామాం ద్యుతిమా న్సన్తీ ర్యావేఙ్క్ష్య తాం నదీమ్.

ఆప్పుడు దూతలు వేగిరపడుటవలనను దుస్వప్నంబు గనియుండుట వలనను ఏమో యనర్థము సంభవించియున్నదని యతఁడు మనంబున మిక్కిలియుఁ జింతిల్లుచుండెను ౨౫

శ్రీమంతుఁడగు నాభరతుఁడు జనులచేతను ఏనుఁగులచేతను గుఱ్ఱంబులచేతనుం బరివేష్టింపఁబడియున్న యాతివిశాలోన్నతంబగు తనగృహంబు వనుండి వెడలి యంత నుత్తమంబగు రాజమార్గంబు నొందెను ౨౬

అంత మహాబుద్ధిశాలి యగు భరతుఁడు ఆరాజమార్గంబు దాఁటి యంతఃపురంబునొద్దకుఁ బోయెను

అటుపిమ్మట శ్రీమంతుఁడగు భరతుఁడు అడ్డములేక ఆయంతఃపురముం బ్రవేశించెను. ౨౭

ఆభరతుఁడు శత్రుఘ్నునిం గూడి తాతయగు కేకయమహారాజును మేనమామయగు యుధాజిత్తును వీడ్కొని రథంబు నెక్కి సయసంబై పోయెను. ౨౮

అంత భృత్యులు మంచిచక్రంబులుగల వెక్కునూఱులు రథంబులం దోలుకొని యొంటెలతోను గోవులతోను గుఱ్ఱములతోను సైన్యంబులతోనుం గూడ పయనంబై పోవు భరతుని వెంబడించిరి. ౨౯

మహోత్సుఁడగు భరతుఁడు మాతామహునిసైన్యముచే రక్షింపఁబడుచు శత్రుఘ్నునిం దీసికొని తనగ్రంబోలెఁ బరాక్రమంబుగల మహావీరులం గూడి స్వర్గంబుననుండి సిద్ధుఁడు వెడలునట్లు గృహంబుననుండి వెడలెను. ౩౦

ఇది డెబ్బదియవసర్గము.

డెబ్బదియొకటవసర్గము.

అంత రఘువంశంబునం బుట్టినవాఁడును శ్రీమంతుఁడును గాంతిమంతుఁడును ఇక్ష్వాకువంశంబునఁ బుట్టినవారల సంతోషింపఁజేయువాఁడు

హ్లాదినీం దూరపారాం చ ప్రత్యక్స్రోతస్తరఙ్గిణీమ్,
శరద్రూపమివర చ్ఛిద్రమాపన్నదీ మిక్ష్వాకునన్దనః. ౨

ఏలాధానే నదీం తీర్త్వా ప్రాప్య చాపరపర్వతాత్,
శిలా మాకుర్వతీం తీర్త్వా ఆక్షేపణం శల్యకర్తనమ్. 3
సత్యసన్ధ శ్శుచి శ్శ్రీమా న్వేశ్మ నూపాన శ్శిలావహామ్,
అత్యయా త్స మహాశైలా న్వనం చైత్రరథం ప్రతి. ౪

సరస్వతీం చ గఙ్గాం చ యుగ్మేన ప్రతిపద్యచ,
ఉత్తరా న్వీరమత్స్యానాం భారుణ్డం ప్రావిశ న్వనమ్. ౫

వేగినీం చ కులిఙ్గాఖ్యాం హ్లాదినీం పర్వతాశ్రితామ్,
యమునాం ప్రాప్య నద్యోగ్రో బల మాశ్వాసయ త్తదా ౬

శీతీకృత్య తు గాత్రాణి క్లాన్తా నాశ్వాన్స్య వాజినః,
తత్ర స్నాత్వా చ పీత్వా చ ప్రయూ దాదాయ చోదకమ్

రాజపుత్త్రో మహారణ్య మనశ్శిష్ట్యోపసేవితమ్,
భద్రో భద్రేణ యానేన మారుతగ ఖ మి వాత్యయాత్. ౮

భాగీరథీం దుష్ప్రతరా మంశుధానే మహానదీమ్,
ఉపాయా ద్రాఘవ స్తూర్ణం ప్రాగ్వటే విశ్రుతే పురే. ౯
స గఙ్గాం ప్రాగ్వటే తీర్త్వా సమాయా త్కుటికోష్ఠికామ్,

నగు నాభరతుఁడు రాజగృహపట్టణంబుసనుండి తూర్పుదిక్కు ను బట్టిపోవుచు సుదామనదిం జూచి దానియందంబునకు నెందంబుసనానందించుచు దాఁటి యతివిశాలంబగు హ్లాదినియను నదిని దరించి పశ్చిమవాహినియుఁ బెక్కు యలలు గలదియు నగు శతద్రూనదినిం దరించెను. ౧,౨

సత్యప్రతిజ్ఞుఁడును బరిశుద్ధుఁడును శ్రీమంతుఁడునగు నాభరతుఁడు ఏలాధాగ్రగ్రామమున శతద్రూనదిం దరించి యపరపర్వతదేశంబు నొంది శిలాకర్షణస్వభావమగు శిలావహానదిని దాఁటి యాజ్ఞేయంబను శల్యకృంతనంబను గ్రామంబును శిలానహానదినిం జూచుచుఁ జైత్రరథవనంబుఁ జూచుకొతుకిం బున మహాపర్వతింబుల నతిక్రమించి పోయెను. ౩ ౪

ఆభరతుఁడంతి సరస్వతీనదిం మఱియొకనదిని నొక్కచోటంబొందించి ప్రేరమత్స్యదేశంబుల కుత్తరంబున నుండు భాయుండంబను వనంబుఁ బ్రవేశించెను. ౫

ఆభరతుఁడు అతివేగంబుగలదియుఁ జూపరులకు సంతోషంబు గలిగించునదియుఁ బర్వతింబులచేఁ బరివేష్టింపఁబడినదియు నగు కులింగయను నదిని యమునానదినిఁ బొంది సంతరించి యంత సైన్యంబును గొంచెము విశ్రమింపఁజేసెను. ౬

ఆ కులింగాయమునాసంగమస్థలంబునందు గుఱ్ఱంబుల యలసటఁదీర్చి, నీళ్లు వేసి తోమించి తానును అచ్చట స్నానంబుఁజేసి జలంబుఁ ద్రావి యిక ముందు నీళ్లు దొరకవు కావున జలంబు సంగ్రహించుకొని పోయెను. ౭

మంగళాకారుఁడగు భరతుఁడు భద్రజాతీయంబగు గజంబు నెక్కి యెచ్చుగా జనసంచారము లేని యామహారణ్యమును వాయువు ఆకాశము నతిక్రమించుచున్నట్లు దాఁటిపోయెను. ౮

అంత భరతుఁడు ప్రాగ్వటపట్టణంబునందు అంశుధానంబను ప్రదేశమున సాధారణముగా దాఁటఁ దలవిగాని గంగానదినిం బొందెను. ౯

ఆభరతుఁడు ప్రాగ్వటంబను పురముసమీపంబున గంగానదిని దాఁటి కుటికోష్ఠికయను నదిం బొందెను.

సబల స్తాం స తీర్త్వాఽథ సమాయాం దర్శవర్శనమ్. ౧౦

తోరణం దక్షిణార్థేన జమ్బూప్రస్థ ముపాగమత్,

వరూధం చ యయౌ రమ్యం గ్రామం దశరథాత్మజః. ౧౧

తత్ర రమ్యే వనే వాసం కృత్వాఽసౌ ప్రాఙ్ముఖో యయౌ,
ఉద్యాన ముజ్జిహానాయాం ప్రియకా యత్ర పాదపాః. ౧౨

సాలాం స్తు ప్రియకాం న్యగ్రోధ శీఘ్రా నాస్థాయ వాజినః,
అనుజ్ఞా ప్యాథ భరతో వాహినీం త్వరితో యయౌ. ౧౩

వాసం కృత్వా సర్వతీర్థే తీర్త్వా చోత్తానికాం నదీమ్,
అన్యా నదీ శ్చ వివిధా పార్వతీయై స్తురఙ్గమైః. ౧౪
హస్తిపృష్ఠక మాసాద్య కుటికా మత్యనర్తత,

తతార చ నరవ్యాఘ్రో లోహి త్యే సకపీవతీమ్. ౧౫

ఏకసాలే స్థాణుమతీం వినతే గోమతీంనదీమ్,
కళిఙ్గనగరే చాపి ప్రాప్య సాలవనం తదా. ౧౬
భరతః శీఘ్ర మాగచ్ఛ త్సపరిశ్రాన్తవాహనః,

వసం చ సమతీత్యాఽశు శర్వర్యా మరుణోదయే. ౧౭
అయోధ్యాం మనునా రాజ్ఞా నిర్మితాం సందదర్శ హ,

ఆభరతుఁడు సైన్యంబుతోఁగూడ నాకుటికోశ్మినదిదాఁటి యంత ధర్మవర్ధనంబను గ్రామముఁ జేరను. ౧౦

ఆభరతుఁడు తోరణగ్రామంబుఁజేరి దానికి దక్షిణపుత్తుగాఁబోయి జంబూప్రస్థంబను గ్రామంబు నొందెను.

దశరథకుమారుఁడగు భరతుఁడు అంత సుందరంబగు ఏరూధమనుగ్రామంబు నొందెను. ౧౧

అంత భరతుఁడు ఆఏరూధగ్రామసమీపంబు నుండు మనోహరంబగు వనంబున వాసంబుఁ జేసి యంతఁ దూర్పుమొగమై యెచ్చటాఁ గదంబవృక్షములు గల యుజ్జిహానాగరి యుద్యానవనంబుఁ జేరెను. ౧౨

భరతుఁడు ఉజ్జిహానాగరిచెంతనుండు కదంబవృక్షంబులం జేరినంతనె యింక సంతమోద నంతయు స్వదేశంబుగాఁ దన నిర్భయంబుగా మెల్లగా రండని సేనకుం జెప్పి యంత వేగసంతంబులగు గుఱ్ఱంబులుగట్టిన రథంబు నారోహించి వేగంబునం బోయెను. ౧౩

ఆభరతుఁడు సర్వతీర్థమను గ్రామంబున వాసంబుఁగావించి యుత్తానికానదిని ఇంక నితరములగు నదులను బర్వతిదేశసంచారయోగ్యంబులగు గుఱ్ఱంబులుగట్టిన రథంబుచేతనె దాఁటి యంతఁ గుటికానదిని మాత్రము ఏనుఁగుపైనుండి దాఁటెను. ౧౪

పురుషశ్రేష్ఠుఁడగు నాభరతుఁడు లౌహిత్యనగరమునంగుఁ గపీవతీనదిని దాఁటెను. ౧౫

భరతుఁడు ఏకసాలగ్రామంబున స్థాణుమతీనదిని దాఁటి వినతనగరంబున గోమతీనదిం దరించి, యంత గుఱ్ఱంబులసటనొందుటవలనఁ గళింగనగర సమీపంబుననున్న సాలవనంబునం గొంత విశ్రమించి, యంత శీఘ్రముగాఁ బోయెను. ౧౬

ఆభరతుఁడు రాత్రియందు శీఘ్రంబున నాసాలవనం బతిక్రమించి యంత నరుణోదయకాలంబున వైవస్వతమనువుచే నిర్మింపఁబడిన యయోధ్యానగరముఁ గనెను. ౧౭

తాం పురీం పురుషవ్యాఘ్ర స్సప్తరాత్రోషితశ్చ పథి. ౧౮
అయోధ్యా మగ్రతో దృష్ట్వా సారథిం వాక్య మబ్రవీత్,
ఏషా నాతిప్రతీతా మే పుణ్యోద్యానా యశస్వినీ. ౧౯
అయోధ్యా దృశ్యతే దూరా త్సారథే! పాణ్డుమృత్తికా,
యజ్వభి ర్గుణసమ్పన్నై ర్బ్రాహ్మణై ర్వేదపారగైః. ౨౦
భూయిష్ఠ మృద్ధై రాకీర్ణా రాజర్షి పరిపాలితా,

అయోధ్యాయాం పురా శబ్ద శ్శ్రూయతే తుములో మహాన్,
సమన్తా న్నరనారీణాం తన్మమద్య న హృణో మ్యహమ్,

ఉద్యానాని చ సాయాహ్నే క్రీడితో పరతై ర్నరైః. ౨౩
సమన్తా త్పరిధావద్భి ర్ప్రకాశన్తే మమాన్యథా,

తా న్య ద్యానురూపా ణ్యేవ పరిత్యక్తాని కామిభిః ౨౩

అరణ్యభూ తేవ పురీ సారథే! ప్రతిభాతి మే,
న హ్యత్ర యానై ర్దృశ్యన్తే న గజై ర్న చ వాజిభిః. ౨౪
నిర్యాన్తో వాఽభియాన్తో వా నరముఖ్యా యథాపురమ్,

ఉద్యానాని పురా భాన్తి మత్తప్రముదితాని చ. ౨౫
జనానాం రతిసంయోగే ష్వత్యన్తగుణవన్తి చ,

పురుషశ్రేష్ఠుఁడగు భరతుఁడు ఆట్లు ఏడురాత్రులు దారి నడచి యంతం దనముందట నున్న యయోధ్యంజూచి సారథితో నిట్లని చెప్పెను. ౧౮

సారథీ! పుణ్యంబులగు నుద్యానంబులు గలదియు సధికంబగు కీర్తిగలజనులు గలదియుఁ బెల్లనిపృత్తిక గలదియు యాగంబులు నేయువారలును గుణవంతులును వేదవేత్తలును సర్వసమృద్ధులు నగు బ్రాహ్మణులతో నొప్పుచున్నదియు రాజర్షియగు దశరథునిచేఁ బాలింపఁబడుచున్నదియు నగు నీయయోధ్యాపట్టణము దూరంబుననుండి యగపడుచున్నది. ఆందలిజనులు ఆంత సంతోషంబుతో నున్నట్లు తోఁచదు. ౧౯, ౨౦

ముస్నయోధ్యయందు సలుప్రక్కలను స్త్రీలును బురుషులును జేయు మహాధ్వని తుములంబుగా వినవచ్చుచుండును. నా కిప్పు డాధ్వని వినరాకున్నది. ౨౧

మున్ను కాముకులగు జనులు రాత్రికాలంబుల నుద్యానవనములకు వచ్చి యత్యేష్టంబుగాఁ గ్రీడించి ప్రాతఃకాలం బయినంతనె వారివారియిండ్లకుం ద్వరత్వరగాఁ బోవుచుండఁగా నాయుద్యానవనంబు లప్పుడొకవిధంబుగాఁ బ్రకాశించుచుండినవి. ౨౨

ఇప్పు డాయుద్యానవనంబులు కాముకు లెవ్వరును లేకుండుటంజేసి యేడ్చినట్లున్నవి. ౨౩

సారథీ! ఆయోధ్యయంతయు నరణ్యం బయినట్లు నా కగపడుచున్నది.

మునుపువలె జనులలో ముఖ్యులగు వారలు రథంబుల నధిష్ఠించియు, నేనుంగుల నెక్కియు, గుట్టంబుల నారోహించియు, పట్టణంబుననుండి వెడలువారలు గాని, పట్టణంబుఁ బ్రవేశించువారల్లుగాని యెవ్వరు నగుపడలేదుగదా! ౨౪

మున్ను ఉద్యానవనంబులు మదించి మధురంబుగాఁ గూయుచుండు కోయిలలు మొదలగు పక్షులతో నొప్పుచుఁ జక్కఁగాఁ బిగిరించి యుండుటం జేసి సంతోషంబు నొందినట్లు చూపట్టుచు సురత క్రీడలకై యేతెం

తా న్నేతా న్యదద్య పశ్యామి నిరానన్దాని సర్వశః. ౨౬
స్రస్తపర్ణైరనుపథం విక్రోశద్భి రివ ద్రుమైః,
నా ద్యాపి శ్రూయతే శబ్దో మత్తానాం మృగపక్షిణామ్. ౨౭
సంరక్తాం మధురాం వాణిం కలం వ్యాహరతాం బహూ,
చన్ననాగసుసంపృక్తో ధూపస్సమ్మూర్ఛితో ఽతులః. ౨౮
ప్రవాతి పవన శ్శీఘ్రమా న్నిఘ్నన్ను నాద్య యథాపురమ్,
భేరీమృదఙ్గవీణానాం కోణసఙ్ఘట్టితశ్చ పునః. ౨౯
కి మద్య శబ్దో విరత స్సదా దీనగతిశ్చ పురా,
అనిష్టాని చ పాపాని పశ్యామి వివిధాని చ. ౩౦
నిమిత్తా న్యమనోజ్ఞాని తేన సీదతి మే మనః,

సర్వథా కుశలం సూత! దుర్లభం మమ బన్ధుషు. ౩౧
తథా హ్యసతి సమ్మోహే హృదయం సీద తీవ మే,

విషణ్ణ శ్శ్లథహృదయ స్త్రస్త స్సంలులిత శ్చేన్ద్రియగ్రామః. ౩౨
భరతగ్ర ప్రవివేశా ఽశు పురీ మిక్ష్వాకుపాలితామ్,

ద్వారేణ వైజయన్తేన ప్రావిశ చ్ఛ్రీమ న్తవాహనః. ౩౩
ద్వారస్థైరుత్థితా ఽయు విజయం పృష్ట స్తైస్తు సహితో యయౌ,

తెంచుకామకులకు మిక్కిలియు నుపయుక్తంబులయి యొంతయుఁ బ్రకాశించుచుండినవి. ౨౫

ఆట్టియాయుద్యాననంబులు ఇప్పుడు చారికి సమీపమున నాకులన్నియు నేలరాలి యేచ్ఛనట్లున్న పృథ్వింబులతో నిరానందములైయున్నవి.

సూర్యోదయమయినను మృగములును బక్షులును యథేష్టాహారంబులు మదించి మిక్కిలియు మధురంబుగా ధ్వనింపకున్నవి. ౨౭

మునుపులె చందనగురుసుగంధంబులు గుబాళించుగాలి యిప్పుడేల వీచకున్నది? ౨౮

మున్ను ఎడతెగక గంభీరంబుగా విపచ్చుచుండు భేరీమృదంగ వీణాదుల వాద్యంబులధ్వని యిప్పుడు వినరాకున్న దేమి? ౨౯

అనిష్టసూచకంబులయు క్రూరంబులను దర్శనమాత్రంబున దుఃఖంబు గలిగించునవియు నగు శకుననిమిత్తంబు లనేకంబులు కనుపడుచున్నవి. అందువలన నామనంబునకు దుఃఖంబు గలుగుచున్నది. ౩౦

సారథీ! దుఃఖంబు గలుగుటకుఁ గారణంబు లేకున్నను నామనసునకు దుఃఖంబు గలుగుచున్నది. కావున నేవిధంబునైనను, నాబంధులకుఁ గష్టము ప్రాప్తించియుండునని తోఁచుచున్నది. అని భరతుఁడు సారథితోఁ జెప్పెను ౩౧

అట్లు భరతుఁడు దుఃఖితుఁడును గలుషితహృదయుఁడును భీతుఁడును వ్యాకులతనొందిన యింద్రియంబులు గలవాఁడునై, యిక్ష్వాకువంశజాతులగు రాజులచేఁ బాలితంబగు నాయయోధ్యాపట్టణంబును శీఘ్రంబుగాఁ బ్రవేశించెను. ౩౨

ఆప్పుడు దూరగమనంబునంజేసి యలసట నొందిన గుఱ్ఱంబులు గల భరతుఁడు వైజయంతంబను ద్వారంబునఁ బట్టణంబుఁ బ్రవేశించెను. అంత నచ్చటనున్న ద్వారపాలురు దిగ్గున లేచి విజయం బడిగి తన్ను వెంబడింప వారలతోఁగూడం బోయెను. ౩౩

స త్వనేకాగ్రహృదయో ద్వారస్థం ప్రత్యర్చ్య తం జనమ్.3౮
సూత మశ్వపతేర్గత్వా మబ్రవీ త్తత్ర రాఘవః,

కి మహం త్వరయాఽఽనీతర్ కారణేన వినాఽనఘ!. 3౯
అశుభాశఙ్కి హృదయం శీలంచ పతతీవ మే,

శ్రుతా నో యాదృశాః పూర్వం నృపతీనాం వినాశనే. 3౬
ఆకారాం స్తా నహం సర్వా నిహ పశ్యామి సారథే!,

సమ్మార్జనవిహీనాని పరుషా ణ్యుపలక్షయే. 3౭
అసంయతకవాటాని శ్రీవిహీనాని సర్వశః,
బలికర్మవిహీనాని ధూపసమ్మోదనేన చ. 3౮
అనాశితకుటుమ్బాని ప్రభాహీనజనాని చ,
అలక్ష్మీకాని పశ్యామి కుటుమ్బిభవనా న్యహమ్. 3౯
అపేతమాల్యశోభాని హ్యసమ్మృష్టాజిరాణిచ,
దేవాగారాణి శూన్యాని న చాభా న్తి యథాపురమ్. ౪౦

దేవతార్చాగ్ర ప్రవిద్ధా శ్చ యజ్ఞగోష్ఠ స్తథావిధాః,
మాల్యాపణేషు రాజన్తే నాద్య పణ్యాని వా తథా. ౪౧
దృశ్యన్తే వణిజోఽప్యద్య న యథాపూర్వ మత్ర వై,
ధ్యానసంవిగ్నహృదయా నష్టవ్యాపారయన్త్రితాః. ౪౨

దేవాయతనచైత్యేషు దీనాగ పక్షిగణా స్తథా,

మలినం చాశ్రుపూర్ణాక్షం దీనం ధ్యానపరం కృశమ్. ౪౩

ఆరభతుఁడు మిక్కిలియు వ్యాకులతనొంది యీద్వారపాలకులం బూజించి వారలను వీడ్కొని, ప్రియుఁడగు నేకయుమహారాజుసారథిం జూచి యిట్లని చెప్పెను. ౩౪

పాపరహితుఁడవగు సారథీ! కారణంబు లేక న న్నేల పిలుచుకొనివ చ్చినారు? ఏమి యమంగళము వాటిల్లినదో యని నామనున సందేహము గలు గుచున్నది. నాధైర్యస్వభావంబు నశించుచున్నది. ౩౫

సారథీ! మున్ను, రాజులకు నాకము గలుగునప్పుడు, ఎట్టిచిహ్నము లుండునని మనము వినియున్నామో అట్టిచిహ్నంబు లన్నియు నా కెచ్చట నగపడుచున్నవి. ౩౬

ఇచ్చట గృహస్థులగృహంబులు చిమ్మకుండుటవలన నున్నఁదనములేక తలుపులు మూయఁబడక కాంతిహీనంబులయి పూజాదులును సుగంధిధూపం బులును లేక భోజనంబు సేయక కాంతిహీనులయి యున్న జనులు గల్గి యున్నవి. ౩౭-౩౮

దేవాలయములన్నియు పుష్పమాలికలు మొదలగువానిచే నలంకరింపఁ బడక ముంగిళ్లఁ జక్కఁగా నలుకకుండుటచేఁ బాడుపడియున్నవి. మునుప టివలె బ్రకాశింపకున్నవి. ౪౦

దేవతాపూజలును యాగసభలును లుప్తములయియున్నవి. మఱియుఁ బుష్పమాలికలయంగళ్లయందుఁ బుష్పమాలికలును లేకున్నవి. ౪౧

ఇప్పు డిచ్చట వర్తకులు చింతావ్యాకులితహృదయులై క్రయవిక్ర యాదివ్యాపారంబులు విడిచి పరమోద్విగ్నులయి యున్నారు. మునుపటివలె నగపడలేదు. ౪౨

అట్లు దేవాలయములయందును మంటపంబులయందు నుండు పతాక లన్నియు దీసంబులయి యున్నవి.

పట్టణమునందు స్త్రీలును బురుషులు నందఱును మలినులై కండ్లు

సస్త్రీపుంసం చ పశ్యామి జన ముత్కణ్ఠితం పురే,

ఇ త్యేవ ముక్త్వా భరత స్సూతం తం దీనమానసః. ౪౪
తాన్యనిష్టాన్యయోధ్యాయాం ప్రేక్ష్య రాజగృహం యయౌ,

తాం శూన్యశృఙ్గాటక వేశ్మరథ్యాం
రజోఽరుణద్వారకవాటయన్త్రామ్. ౪౫
దృష్ట్వాపురీ మిన్ద్రపురప్రకాశాం
దుఃఖేన సంపూర్ణతరో బభూవ,
బహూని పశ్యన్మనసోఽప్రియాణి
యా న్యన్యదా నాస్య పురే బభూవుః. ౪౬
అవాక్శిరా దీనమనా న హృష్టః
పితు ర్మహాత్మా ప్రవివేశ వేశ్మ.

ఇతి శ్రీమదయోధ్యాకాణ్డ ఏకసప్తతితమ స్సర్గః. ౭౧.

ద్విసప్తతితమ స్సర్గః.

అపశ్యం స్తు తత స్తత్ర పితరం పితు రాలయే,
జగామ భరతో ద్రష్టుం మాతరం మాతు రాలయే. ౧
అనుప్రాప్తం తు తం దృష్ట్వా కై కేయీ ప్రోషితం సుతమ్,
ఉత్పపాత తదా హృష్టా త్యక్త్వా సౌవర్ణ మాసనమ్. ౨

స ప్రవిశ్యావధార్యాథ స్వగృహం శ్రీవివర్జితమ్,
భరతః ప్రతిజగ్రాహ జనన్యా శ్చరణౌ శుభౌ. ౩

నిండ నీళ్లుగాఁ దుఃఖితులయి చింతించుచుఁ గృశించి తపతపపడుచున్నారు. అని భరతుఁడు సారథితోఁ జెప్పెను. ౪౩

అట్లు భరతుఁడు అయోధ్యాపురియం దాయనిష్ట నిమిత్తంబులం జూచి దుఃఖితుఁడై సారథిం జూచి యీప్రకారము చెప్పి దశరథమహారాజు గృహమునకుం బోయెను. ౪౪

ఆభరతుఁడు పాడుపడియున్న చదుకంబులతోను గృహంబులతోను రాజమార్గంబులతోను జిమ్ముట లేకుండుటవలనఁ బరాగము దగులుటచే నెఱ్ఱనై యుండు ద్వారకవాటదారుబంధంబులతోను బాలుపఱిచియున్న యమరావతీ సమానంబగు నాయయోధ్యాపట్టణంబుఁ జూచి పరమదుఃఖితుఁడయ్యెను.

మహాత్ముఁడగు భరతుఁడు ఇదివఱ కెప్పుడును అయోధ్యాపట్టణంబు నందుఁ గలుగని యప్రియంబులఁ జెక్కులం గని తండ్రియొద్దకు వచ్చినానను సంతోషంబులేక పరమదుఃఖితుఁడై తలవాంచి తండ్రియింటికిఁ బోయెను. ౪౫

ఇది డెబ్బదియొకటవసర్గము.

డెబ్బదిరెండవసర్గము.

అంత భరతుఁడచ్చటఁ దండ్రియింటఁ దండ్రిం గానక తల్లిం జూచుటకై తల్లిగారియింటికిం బోయెను. ౧

కైకేయి యప్పుడు దూరదేశంబునకుఁ బోయియుండిన తనకొడుకు భరతుఁడు వచ్చుటను జూచినంతనె పరమసంతోషంబు నొందికస్సకమయసిం హాసనంబవనుండి లేచెను. ౨

భర్తృహంతృడగు నాభరతుఁడు కాంతివిహీనంబై యున్న తనతల్లియింటికిం బోయినంతనె మంగళకరంబులగు తనతల్లిచరణంబులకు నమస్కరించెను. ౩

సా తం మూర్ధ న్యుపాఘ్రాయ పరిష్వజ్య యశస్వినమ్,
అఙ్కే భరత మారోప్య ప్రష్టుం సముపచక్రమే. ౪

అద్య తే కతిచి ద్రాత్ర్యః చ్యుతస్యాఽర్యకవేశ్మనః,
అపి నాధ్వశ్రమ శ్శీఘ్రం రథే నాఽపతత స్తవ. ౫

ఆర్యక స్తే సుకుశలీ యుధాజి న్మాతుల స్తవ,
ప్రవాసా చ్చ సుఖం వుత్ర! సర్వం మే వక్తు మర్హసి. ౬

ఏవం పృష్ట స్తు కై కేయ్యా ప్రియం పార్థివనన్దనః,
ఆచష్ట భరత స్సర్వం మాత్రే రాజీవలోచనః. ౭

అస్య మే నప్తృకా రాత్రి శ్చ్యుతస్యాఽర్యకవేశ్మనః,
అమ్బాయాగ కుశలీ తాతో యుధాజి న్మాతులశ్చ మే. ౮

య స్మై ధనం చ రత్నం చ దదౌ రాజా పరన్తపః,
పరిశ్రాన్తం ప థ్యభవ త్తతో ఽహం పూర్వ మాగతః. ౯

రాజవాక్యహరై ర్దూతై స్త్వర్యమాణోఽహ మాగతః,

య దహం ప్రష్టు మిచ్ఛామి తదమ్బా వక్తు మర్హతి. ౧౦
శూన్యోఽయం శయనీయ స్తే పర్యఙ్కో హేమభూషితః,
న చాయ మిక్ష్వాకుజనగ ప్రహృష్టగ ప్రతిభాతి మా. ౧౧

ఆకైకేయి యధికంబగు కీర్తిగలయాభరతుని శిరంబు మూర్కొని యతనిం గవుఁగిలించుకొని తనతొడపైఁ గూర్చుండఁబెట్టుకొని సమాచారంబుల నడుగ నారంభించెను. ౪

నీవు నీమాతామహునియిల్లు విడిచి యిప్పటి కెన్నిరాత్రులు గడచినవి? నీవు రథంబు నెక్కి యతివేగంబున వచ్చితివే. నీకు మార్గాయాసంబు గలుగలేదా యేమి? ౫

పుత్రుఁడా! పూజ్యుఁడగు నీమాతామహుఁడును మేనమామ యుధాజిత్తును క్షేమంబుగ నున్నారా! నికును దూరదేశంబుననుండుట సుఖంబుగనె యుండినదా? అంతయు నాకు సవిస్తరముగాఁ జెప్పుము. అనిన కైకేయిభరతుఁ డిట్లనియె. ౬

రాజపుత్రుఁడును గమలంబులవంటి కండ్లుగలవాఁడునగు భరతుఁడు ఇట్లు కైకేయిచే సంతోషంబుగా నడుగంబడినవాఁడై యాసమాచారం బంతయుం జెప్పెను. ౭

నేను తాత యిల్లువిడిచి బయలుదేతి యిప్పటికి ఏడురాత్రులు గడచినవి; నీతండ్రి క్షేమంబుగ నున్నాఁడు; నామేనమామ యుధాజిత్తును క్షేమంబుగ నున్నాఁడు. ౮

శత్రువులం దపింపఁ జేయునట్టి కేకయమహారాజు నాకొసంగినధనంబులను రత్నంబులను గొనివచ్చు నశ్వగజంబులును జనంబులును మార్గాయాసంబు నొందుటంజేసి వానిని గొంతవిశ్రమింపఁబుచ్చి నేను ముందుగా వచ్చినాను. ౯

ఇచ్చటనుండి రాజు చెప్పిపంపినసందేశంబుఁ దెచ్చినదూతలు నన్ను వేగిరపఱచుటం జేసి నే నిచ్చటికి వచ్చినాను.

నే నడుగుదానిని నీవు నాకుఁ జెప్పవలయును. ౧౦

బంగారముచే నలంకృతంబగు నీవు పరుండుపర్యంకము పాడుపడియున్నది. మతియు దశరథసంబంధిజనులు సంతోషంబు లేకుండునట్లు తోఁచుచున్నది. ౧౧

రాజా భవతి భూయిష్ఠ మి హామ్బాయా నివేశనే,
త మహం నాద్య పశ్యామి ద్రష్టు మిచ్ఛ న్నిహాఽగతః. ౧౨

పితు ర్గృహేష్వే చరణౌ తం మమాఽఖ్యాహి పృచ్ఛతః,
ఆహోస్విదమ్బ! జ్యేష్ఠాయాగ కౌస్యలాయా నివేశనే. ౧౩

తం ప్రత్యువాచ కై కేయీ ప్రియవద్ఘోర మప్రియమ్,
అజానన్తం ప్రజానన్తీ రాజ్యలోభేన మోహితా. ౧౪

యా గతి స్సర్వభూతానాం తాం గతిం తే పితా గతః,
రాజా మహాత్మా తేజస్వీ యాయజూక స్సతాం గతిః. ౧౫

త చ్ఛ్రుత్వా భరతో వాక్యం ధర్మాభిజనవా ఞ్శుచిః,
పపాత సహసా భూమౌ పితృశోకబలార్దితః. ౧౬

హా హతోఽస్మీతి కృపణాం దీనాం వాచ ముదీరయన్,
నిపపాత మహాబాహు ర్బాహూ విధి ప్యవీర్యవాన్. ౧౭

తత శ్శోకేన సంవీతగ పితు ర్మరణదుగ్గితః,
విలలాప మహాతేజా భ్రాన్తాకులితచేతనః. ౧౮

ఏత త్సురుచిరం భాతి పితు ర్హే శయనం పురా,
శశి నేవామలం రాత్రౌ గగనం తోయదాత్యయే. ౧౯

దశరథమహారాజు ఇచ్చట నీయింటనే యెప్పటికి నుండువాడని నే నాయనం జూచుటకై యిచ్చటికి వచ్చినాను. ఆయన యిచ్చట లేడు. అదేమి? ౧౨

అమ్మా! నేను నాతండ్రిగారి పాదంబులకు నమస్కరింపవలెను. ఆయన యెచ్చట నున్నాడో చెప్పుము. లేక నాపెత్తల్లియగు కౌసల్యయింట నున్నాడాయేమి? అని భరతుడు కైకేయి నడిగెను. ౧౩

అంతఁ గైకేయి రాజ్యంబుసందలియాసచే మోహంబునొందియున్నది కావున భయంకరంబును మిక్కిలియు నప్రియంబు నగు సమాచారమును బ్రియంబని తలంచి యేమియు నెఱుంగనట్టియాభరతుం జూచి యిట్లని చెప్పెను. ౧౪

సమస్తప్రాణులును దప్పక యేగతిం బొందుదురో మహాత్ముడును దేజస్వియుఁ బెక్కుయాగంబులు చేసినవాడును బెద్దలం బూజించువాడు నగు నీతండ్రి దశరథమహారాజు అట్టిగతిఁ బొందెను. అని కైకేయి భరతునకుం జెప్పినది. ౧౫

ధార్మికుడును సత్కులప్రసూతుడు నగు భరతుడు తండ్రిచావు విన్నంతనె పరమదుఃఖితుడై దుఃఖంబు పట్టంజాలక తటాలున నేలం బడెను. ౧౬

మహాబాహుడును మహాపరాక్రమశాలియు నగు నాభరతుడు "అయ్యో! హతుడ నైతినే!" యని దీనంబగుమాటం జెప్పుచు బాహువులు విదిర్చుచు నేలం బడెను. ౧౭

అంత మహాతేజుడగు నాభరతుడు తండ్రిమరణంబునకుఁ బరమదుఃఖితుడై దుఃఖంబుఁ బట్టఁజాలక హృదయంబు భ్రాంతంబై వ్యాకులత నొంద రోదనంబుఁ జేసెను. ౧౮

శరద్ఋతువునందు రాత్రికాలంబున స్వచ్ఛంబగు నాకాశంబు చంద్రునిచేఁ బ్రకాశించునట్లు మున్ను ఈనాతండ్రిశయనము ఆయనచే మిక్కిలియుఁ బ్రకాశించుచుండినది. ౧౯

తదిదం నవిభా త్యద్య విహీనం తేన ధీమతా,
వ్యోమ వేవశినా హీన మపుష్పమ్ర ఇవ సాగరః. ౨౦

బాష్ప ముత్సృజ్య కణ్ఠేన స్వార్థ పరమపీడితః,
ఆచ్ఛాద్య వదనం శ్రీమ ద్వస్త్రేణ జయతాం నరః. ౨౧

త మార్తం దేవసజ్కాశం సమీక్ష్య పతితం భువి,
నికృత్త మివ సాలస్య స్కన్ధం పరశునా వనే. ౨౨
మత్తమాతఙ్గసజ్కాశం చన్ద్రార్క సదృశం భువః,
ఉత్థాపయిత్వా శోకార్తం వచనం చేద మబ్రవీత్. ౨౩
ఉత్తి ష్ఠోత్తిష్ఠ కిం శేషే రాజపుత్ర! మహాయశః!,
త్వద్విధా నహి శోచన్తి సన్త స్సదసి సమ్మతాః. ౨౪

దానయజ్ఞాధికారా హి శీలశ్రుతివచోనుగా,
బుద్ధి స్తే బుద్ధిసమ్పన్న! ప్రభే వార్కస్య మన్దిరే. ౨౫

స రుదిత్వా చిరం కాలం భూమా విపరివృత్య చ,
జననీం ప్రత్యువా చేదం శోకై ర్బహుభి రావృతః. ౨౬
అభిషేక్ష్యతి రామం ను రాజా యజ్ఞం ను యక్ష్యతే,
ఇ త్యహం కృతసజ్కల్పో హృష్టో యా త్రా మయాసిషమ్.

తదిదం వ్యన్యథా భూతం వ్యవదీర్ణం మనో మమ,
పితరం యో నపశ్యామి నిత్యం ప్రియహి తే రతమ్. ౨౮

అట్టి యీపాన్పు ఇప్పుడు బుద్ధిమంతుఁడగు నాతండ్రి లేకుండుటం జేసి చంద్రుఁడు లేని యాకాశంబుకైవడి, నీళ్లు లేని సముద్రంబుచాడ్పునఁ గాంతి హీనంబయి యున్నది. అని భరతుఁడు రోదనంబుఁ జేసెను. ౨౦

జయించువారలలో ను త్తముఁడగు నాభరతుఁడు అట్లు గట్టిగా రోదనంబు చేసి కన్నీళ్లు గార్చి శ్రీమంతంబగు ముఖంబుపై వస్త్రంబుఁ గప్పికొని యిట్లు పరమదుఃఖితుఁడై యుండెను. ౨౧

దేవతాసమానుఁడును మదపుటేనుంగుతోసరియయినవాఁడును చంద్ర సూర్యులకు సాటివచ్చువాఁడును బరమదుఃఖితుఁడునగు నాభరతుఁడు పనం బున గొడ్డలిచే నఱుకంబడిన మద్ధిచెట్టుబోదివోలె నేలం బడియుండుటఁ జూచి కైకేయి యతని నేలనుండి లేవనెత్తి యీమాటం జెప్పెను. ౨౨,౨౩

ఆధికంబగు క్షీరగల రాచకొమరుఁడవగు భరతుఁడా! లెమ్ము లెమ్ము. ఏలపరుండియున్నావు? నీవంటి సభాపూజ్యులగు సత్పురుషు లెంతమాత్రము దుఃఖింపరు. ౨౪

బుద్ధిమంతుఁడవగు భరతుఁడా! దానంబులయందును యాగంబులయం దును బాండిత్యంబుగలదియు సత్స్వభావంబును వేదవాక్యంబులను దాఁట నిదియు నగు నీబుద్ధి మందరపర్వతంబున సూర్యునికాంతివెలుంగునట్లు మిక్కి లియుఁ బ్రకాశించుచుండును. అని కైకేయి భరతునితోఁ జెప్పెను. ౨౫

ఆభరతుఁడు అట్లు బహుకాలము నేలంబొరలుచు రోదనంబుచేసి యనేకవిధదుఃఖంబులం బీడితుఁడై తల్లిం జూచి యిట్లని చెప్పెను. ౨౬

"దశరథుఁడు నన్నుఁ బిలువనంపినాఁడే రామునకైనఁ బట్టాభిషే కంబుసేయునా? లేక యాగంబేమయినఁ జేయునా?" అని మనంబునం దలం చుచు నేను సంతోషంబునఁ బయనంబయి వచ్చితిని. ౨౭

అట్టి నాతలంపు ఇప్పుడు వేఱువిధమయినది. ఎల్లప్పుడును నాకు సంతోషముసేయుచు మేలు గావించు చుండునట్టి నాతండ్రిం జూడఁజాలకున్నాను గావున నామనంబు భిన్నమయియున్నది. ౨౮

అమ్బ! కేనాత్యగా ద్రాజా వ్యాధినా మయ్యనాగతే,
ధన్యా రామాదయ స్సర్వే యైరహ పితా సంస్కృత స్సమ్యక్.

న నూనం మాం మహారాజహ ప్రాప్తం జానాతి కీర్తిమాన్,
ఉపజిఘ్రే ద్ధి మాం మూర్ధ్ని తాత స్సన్నస్య సత్వరమ్. 30

క్వ స పాణి స్సుఖస్పర్శ స్తాత స్యాక్లిష్టకర్మణహ,
యేన మాం రజసా ధ్వస్త మభీక్ష్ణం పరిమార్జతి. 31

యో మే భ్రాతా పితా బన్ధు ర్యస్య దాసోఽస్మి ధీమతహ,
తస్య మాం శీఘ్ర మాఖ్యాహి రామ స్యాక్లిష్టకర్మణహ. 32

పితా హి భవతి జ్యేష్ఠో ధర్మ మార్యస్య జానతహ,
తస్య పాదౌ గ్రహీష్యామి స హీదానీం గతి ర్మమ. 33

ధర్మవి ద్ధర్మనిత్యశ్చ సత్యసన్ధో దృఢవ్రతహ,
ఆర్యహ కిమబ్రవీ ద్రాజా పితా మే సత్యవిక్రమహ. 34

పశ్చిమం సాధు సందేశ మిచ్ఛామి శ్రోతు మాత్మనహ,

ఇతి పృష్టా యథాతత్త్వం కైకేయీ వాక్య మబ్రవీత్. 35

రా మేతి రాజా విలపన్ హా సీతే! లక్ష్మణేతి చ,
స మహాత్మా పరం లోకం గతో గతిమతాం వరహ. 36

అమ్మా! నేను లేకుండునప్పుడు దశరథమహారా జేవ్యాధిచే మృతిఁ బొందెను.తండ్రికిఁ జేతులార సంస్కారంబు గావించినట్టి రాముఁడు మున్న గువార లందఱును గృతార్థులయిరి. 29

ఆధికమగు కీర్తిగల దశరథమహారాజు నేను వచ్చియుండుట నెఱుంగఁడుకాఁబోలు. ఇదివా స్తవము. ఎఱుంగునేని శీఘ్రముగావచ్చి నన్ను వంచి నాశిరంబును మూర్కొనును. 30

నాతండ్రి దూరంబుననుండి దుమ్ముచేఁ గప్పఁబడివచ్చిన నన్ను వీవా స్తంబునఁ దడవునో యట్టి దుఃఖంబు పోఁగొట్టు కార్యంబులు గల నాతండ్రి గారి సుఖస్పర్శంబగు హస్తం బెచ్చట నున్నది? 31

ఎవ్వఁడు నాకు అన్నయుఁ దండ్రియు బంధువునో, మఱియు నెవ్వని కి నేను దానుఁడనై యున్నానో ఆట్టిదుఃఖంబుఁబోఁగొట్టుకార్యంబులు గల రామునకు శీఘ్రముగా నేను వచ్చియుండుటం దెల్పుము. 32

ధార్మికుఁడు జ్యేష్ఠభ్రాతను దండ్రివలెనే చూచుకొనువలయును గావు న నేను నాజ్యేష్ఠభ్రాతయగు రామునకు సమస్కరించెదను. తండ్రి చనిపో యిన పిమ్మట నింక నతఁడొకఁడా నాకు గతి. 33

ధర్మజ్ఞుఁడును ధర్మంబుదప్పక నడచువాఁడును సత్యసంధుఁడును ఆవలంబించిన ప్రతిజ్ఞను విడువనివాఁడును సత్యపరాక్రముఁడును బూజ్యుఁడుగను నాతండ్రి దశరథమహారాజు ఏమిచెప్పిపోయెను? 34

దశరథమహారాజు మరణసమయంబున నన్నుగుఱించి యేమిచెప్పినాఁడో దానిం జక్కఁగా వినఁగోరెదను. అని భరతుఁడు కైకేయి నడిగెను.

ఇట్లు భరతుఁడడుగఁగా కైకేయి యతనికి జరిగినది జరిగినట్లుగా నిట్లని చెప్పెను. 35

ఉత్కృష్టంబగు గతిగలవారలలోశ్రేష్ఠుఁడును మహాత్ముఁడు నగునా దశరథమహారాజు "ఆయోధ్యారాముఁడా! సీతా! లక్ష్మణుఁడా!"అని విలపించుచుఁ బరలోకంబు నొందెను. 36

ఇమాం తు పశ్చిమాం వాచం వ్యాజహార పితా తవ,
కాలధర్మపరిక్షిప్తగ పాశైరివ మహాగజః. 32

సిద్ధార్థాస్తే నరా రామ మాగతం సీతయా సహా,
లక్ష్మణం చ మహాబాహుం ద్రక్ష్యన్తి పునరాగతమ్. 3౮

తచ్ఛ్రుత్వా విషసా దైవ ద్వితీయా ప్రియశంసనాత్,
విషణ్ణవదనో భూత్వా భూయః పప్రచ్ఛ మాతరమ్. 3౯
క్వ చేదానీం స ధర్మాత్మా కౌసల్యానన్దవర్ధనః,
లక్ష్మణేన సహ భ్రాత్రా సీతయా చ సమం గతః. ౪౦

తథా పృష్టా యథాతత్త్వ మాఖ్యాతు ముపచక్రమే,
మాతాఽస్య సుమహా ద్వాక్యం విప్రియం ప్రియశఙ్కయా.
స హి రాజసుతః పుత్ర! చీరవాసా మహావనమ్,
దణ్డకాన్సహ వైదేహ్యా లక్ష్మణానుచరో గతః. ౪౧

తచ్ఛ్రుత్వా భరత స్త్రస్తో భ్రాతు శ్చారిత్రశఙ్కయా,
స్వస్య వంశస్య మాహాత్మ్యా త్పప్రిష్టుం సముపచక్రమే. ౪౨

కచ్చి న్న బ్రాహ్మణధనం హృతం రామేణ కస్యచిత్,
కచ్చి న్నాథోఽ దరిద్రో వా తే నాపాపో విహింసితః. ౪౩

కచ్చి న్న పరదారాన్వా రాజపుత్రోఽభిమన్యతే,
కస్తా న్తు దణ్డకారణ్యే భ్రూణ హేవ వివాసితః. ౪౪

నీతండ్రి దశరథమహారాజు పాశంబులం గట్టఁబడిన మదపుటేనుంగు పలె మృత్యువశుఁడై విలపించుచు మరణసమయంబున నీమాటను మాత్రము చెప్పెను. 3౭

ఎవ్వరు మరల సీతతోఁగూడ నిచ్చటికివచ్చి రాముని లక్ష్మణునిం జూడఁగలరో వారలు ధన్యులు. అని యీమాటనుమాత్రమే నీతండ్రి మరణసమయంబునం జెప్పినాఁడు. అని కైకేయి భరతునితోఁ జెప్పినది. 3౮

భరతుఁడిది విని రాముఁడు పట్టణంబున లేఁడను రెండవదుఃఖవార్తను వినుటచే మతియు దుఃఖముఁగొంది మరలఁ దల్లిం బృచ్ఛించెను. 3౯

భర్తృడును గౌసల్యకు సంతోషంబును వృద్ధిఁబొందించునాఁడు నగు రాముఁడు తమ్ముని లక్ష్మణుని భార్యను సీతనుం గూడి యిప్పు డెచ్చటికిఁ బోయియున్నాఁడు? అని భరతుఁడు కైకేయి నడిగెను. ౪౦

అట్లు భరతుఁడడుగఁగా నైకేయి భరతున కప్రియంబగు మాటను బ్రియంబను భ్రాంతిచే యథార్థముగా సంతయుం జెప్ప నారంభించెను. ౪౧

పుత్రుఁడా! రాజపుత్రుఁడగు నారాముఁడు లక్ష్మణుని సీతనుఁ గూడి నారచీరలు గట్టుకొని దండకారణ్యంబునకుఁ బోయెను. అని కైకేయి భరతునకుఁజెప్పెను. ౪౨

భరతుఁడు ఆమాటను విని తనపంశస్థుల సదాచారసంపత్తి దలంచి తనయన్నపు సచాదారలోపము సంభవించెనో యేమోయని శంకించి భీతుఁడై మరల నిట్లని యడుగ నారంభించెను. ౪౩

రాముఁడు బ్రాహ్మణునిధనంబు నపహరింపలేదుగదా? మతియు ధనికునిఁగాని దరిద్రునిఁగాని యేపాపమును జేయనివాని నెవ్వని హింసింపలేదుగదా? ౪౪

రాజపుత్రుఁడగు రాముఁడు పరస్త్రీలం గోరఁడుగదా?

రాముఁ డేపాపంబు నెఱుఁగఁడే;దశరథమహారాజెందువలన సమస్తవేదంబులం దెలిసినవానిఁ జంపినవానింబోలె రాముని దండకారణ్యంబునకుఁ బంపినాఁడు? ౪౫

అథాస్య చపలా మాతా తత్కర్మ యథాతథమ్,
తే నైవ స్త్రీస్వభావేన వ్యాహర్తు ముపచక్రమే. ౪౬
ఏవ ముక్తా తు కైకేయీ భరతేన మహాత్మనా,
ఉవాచ వచనం హృష్టా మూఢా పణ్డితమానినీ. ౪౭

న బ్రాహ్మణధనం కించి ద్ధృతం రామేణ కస్యచిత్,
కశ్చి న్నాథోస్య దరిద్రోవా తే నాపాపో విహింసితః. ౪౮
న రామగి పరదారాం శ్చ చక్షుర్భ్యా మపి పశ్యతి,
మయా తు పుత్ర! శ్రు తైవ రామ స్సైన్య వాభిషేచనమ్. ౪౯
యాచిత స్తే పితా రాజ్యం రామస్య చ వివాసనమ్,

స స్వవృత్తిం సమాస్థాయ పితా తే తత్తథాఽకరోత్. ౫౦

రామ శ్చ సహసౌమిత్రిగి ప్రేషిత స్సీతయాసహ,

త మపశ్య న్పితృయం పుత్రం మహీపాలో మహాయశాః. ౫౧
పుత్రశోకపరిద్యూనగి పఞ్చత్వ ముపపేదివాన్,

త్వయా త్విదానీం ధర్మజ్ఞ! రాజత్వ మవలమ్బ్యతామ్. ౫౨
త్వత్కృ తే హి మయా సర్వ మిద మేవంవిధం కృతమ్,
మా శోకం మా చ సన్తాపం ధైర్య మాశ్రయ పుత్రక!. ౫౩
త్వదధీనాహి నగరీ రాజ్యం చైత దనామయమ్,

అంత భరతునితల్లికైకేయి స్త్రీస్వభావంబుసంజేసి మనంబున దాఁచం జాలక తనకార్యము నంతయు యథార్థంబుగాఁ జెప్ప నారంభించెను. ౪౬

కైకేయి మహాత్ముఁడగు భరతుఁడు చెప్పినది విని మూఢురాలను దన కేమియుఁ దెలియకున్నను దానుఁ బండితురాలనని యహంకరించి యున్నది యుఁ గావున దాను జెప్పినది భరతునకు సంతోషకరంబగునని సంతోషించి యిట్లని చెప్పినది. ౪౭

రాముఁడు ఏబ్రాహ్మణునిధనంబు నపహరింపలేదు. మఱియు ధనికునిఁ గాని దరిద్రునిఁగాని పాపముసేయనివాని నెవ్వనిని హింసింపలేదు. ౪౮

రాముఁడు పరస్త్రీలను గన్నెత్తియైనం జూడఁడు.

పుత్రుఁడా! రాముసకుఁ బట్టాభిషేకంబు సేయుఁ బ్రయత్నించుటను విని నేనే నీకు రాజ్యంబిమ్మనియు రాము నడవికిఁ బంపుమనియు నీతండ్రి దశరథుని యాచించితిని. ౪౯

నీతండ్రియగు నాదశరథమహారాజు తనసత్యవ్రతంబు విడువక నాకు వాగ్దత్తముచేసి యున్నట్లు నే నడిగినదాని నట్లే గావించెను. ౫౦

ఆట్లు దశరథుఁడు రాముని లక్ష్మణునితోను సీతతోనుం గూడ నరణ్యంబుసకుఁ బంపెను.

మహాయశుఁడగు నాదశరథమహారాజు ఆట్లు రాము నడవికిఁ బంపిన పిమ్మటఁ బ్రియపుత్రుఁడగు రాముం గానక పుత్రదుఃఖంబునం బరితపించుచు మరణంబునొందెను. ౫౧

ధర్మజ్ఞుఁడవగు భరతుఁడా! నీవు ఇప్పుడు రాజయి భూమి నేలుము. నీకైయే కదా! నే నిదంతయు నీప్రకారము గావించినాను. ౫౨

చిన్నితొమరుఁడా! నీవు దుఃఖంబును సంతాపంబునుం బొందక ధైర్యం బవలంబింపుము. ఈయయోధ్యాపట్టణంబును ఆబాధంబగు నీరాజ్యంబును నీయధీనము గానున్నవిగదా! ౫౩

తత్పుత్ర! శీఘ్రం విధినా విధిజ్ఞై
ర్వసిష్ఠముఖ్యై స్సహితో ద్విజేన్ద్రైః,
సజ్జాల్య రాజాన మదీనసత్త్వ
మాత్మాన ముర్వ్యా మభిషేచయస్వ. ౫౪

ఇతి శ్రీమదయోధ్యాకాణ్డే ద్విసప్తతితమ స్సర్గః. ౭౨.

త్రిసప్తతితమ స్సర్గః.

శ్రుత్వాతు పితరం వృత్తం భ్రాతరౌచ వివాసితౌ,
భరతో దుఃఖసన్తప్త ఇదం వచన మబ్రవీత్. ౧
కింను కార్యం మతస్యేహ మమ రాజ్యేన శోచతః,
విహీన స్యాథ పిత్రా చ భ్రాత్రా పితృసమేన చ. ౨
దుఃఖే మే దుఃఖ మకరో ర్వ్యాజే హ్యౌర మి వాదధాః,
రాజానం ప్రేతభావస్థం కృత్వా రామం చ తాపసమ్. ౩

కులస్య త్వ మభావాయ కాళరాత్రి రివాఽగతా,
అజ్ఞార ముపగూహ్యాస్మ పితా మే నావబుద్ధవాన్. ౪

మృత్యు మాపాదితో రాజా త్వయా మే పాపదర్శిని!,
సుఖం పరివృతం మోహా త్కులేఽస్మి న్కులపాంసని!. ౫

త్వాం ప్రాప్య హి పితా మేఽద్య సత్యసన్ధో మహాయశాః,
తీవ్రదుఃఖాభిసన్తప్తో వృత్తో దశరథో నృపః. ౬

పుత్రుఁడా! ఆట్లగుటంజేసి శాస్త్రజ్ఞులగు వసిష్ఠుఁడు మొదలయిన బ్రాహ్మణోత్తములం గూడి యదీనపరాక్రముండగు దశరథమహారాజునకు యథాశాస్త్రంబుగా శిక్షింబున సంస్కారంబు గావించి సామ్రాజ్యపట్టాభిషిక్తుండ వగుము. అని కైకేయి భరతునితోఁ జెప్పెను. ౪౪

ఇది డెబ్బదిరెండవసర్గము.

డెబ్బదిమూఁడవసర్గము.

భరతుఁడు తనతండ్రి మరణంబు నొందుటయు, రామలక్ష్మణులు వసంబునకుఁ బోవుటయు విన్నంతనె పరమదుఃఖితుఁడై యిట్లని చెప్పెను. ౧

తండ్రిని దండ్రివంటియన్నను విడిచి హతుఁడనై దుఃఖించుచున్న నా కింక నిచ్చట రాజ్యంబుచే నేమి కార్యమున్నది? ౨

నీవు దశరథమహారాజుం జంపి రామునిం దాపసునిఁగా నడవికిఁ బంపి ప్రాణంబుపైఁ గాశము పెట్టినట్లు నాకు గుఃఖముపై దుఃఖము గావించినావు. ౩

నీవు మావంశము నశింపఁ జేయుటకై కాళరాత్రియుం బోలె వచ్చినావు. మాతండ్రి దశరథమహారాజు, అగ్నిహోత్రమని తెలియక నిన్నుఁ గవుఁగిలించుకొని యిప్పుడు నాశంబు నొందెను. ౪

పాపమునే నేయఁ గోరుసట్టి దానవు, వంశమును జెఱుపం బుట్టిన దానవు నగు కైకేయీ! నీచేతనే మాతండ్రి దశరథమహారాజు మరణంబు నొందెను. మావంశంబున నెవ్వరికి నెంతమాత్రము సౌఖ్యంబు లేకుండునట్లు గావించితివి. ౫

మహాత్ముఁడును సత్యసంధుఁడు నగు నాతండ్రి దశరథమహారాజు నీవలననేకదా! దుఃఖంబు సోర్వఁజాలక మృతిఁబొందెను. ౬

వినాశితో మహారాజః పితా మే ధర్మవత్సలః,
కస్మా త్పుత్రవ్రాజితో రామః కస్మా జ్జేవ వనం గతః. ౭
కౌసల్యా చ సుమిత్రా చ పుత్రశోకాభిపీడితే,
దుష్కరం యది జీవేతాం ప్రాప్య త్వాం జననీం మమ. ౮
నను త్వారోష్యోఽపి ధర్మాత్మా త్వయి వృత్తి మనుత్తమామ్,
వర్తతే గురువృత్తిజ్ఞో యథా మాతరి వర్తతే. ౯

తథా జ్యేష్ఠా హి మే మంతా కౌసల్యా దీర్ఘదర్శినీ,
త్వయి ధర్మం సమాస్థాయ భగినీవ మివ వర్తతే. ౧౦

తస్యాస్సి పుత్రం కృతాఽత్మానం చీరవల్కలవాససమ్,
ప్రస్థాప్య వనవాసాయ కథం పాపే! నశోచసి. ౧౧

అపాపదర్శనం శూరం కృతాఽత్మానం యశస్వినమ్,
ప్రవ్రాజ్య చీరవసనం కింను పశ్యసి కారణమ్. ౧౨

లుబ్ధాయా విదితో మన్యే న తేఽహం రాఘువంప్రతి,
తథా హ్యనర్థో రాజ్యార్థం త్వయా నీతో మహా నయమ్. ౧౩

అహం హి పురుషవ్యాఘ్రౌ వపశ్య న్రామలక్ష్మణౌ,
కేన శక్తిప్రభావేన రాజ్యం రక్షితు ముత్సహే. ౧౪
తం హి నిత్యం మహారాజో బలవ న్తం మహాబలః,
అపాశ్రితోఽభూ ద్ధర్మాత్మా మేరు శ్మేరువనం యథా. ౧౫
సోఽహం కథ మిమం భారం మహాధుర్యసముద్ధృతమ్,
దమ్యో ధుర మివాఽసాద్య వహేయం కేన చౌజసా. ౧౬

పగమధార్మికుఁడగు నాతండ్రి దశరథమహారాజును ఎందువలనఁ జంపినావు? ఎంగువలన రాముని ఱొమ్ముపెడలఁగొట్టి వనంబునకుఁ బంపినావు. ౭

నాతల్లియగు నీవలనఁ, గౌసల్యయుఁ సుమిత్రయుఁ బుత్రదుఃఖంబు నొందినారు. ఇంక వారలు జీవింతురేని యదియొ దుర్లభము. ౮

గురుజనుల విషయమయి ప్రవర్తించుకొనవలసినపద్ధతిఁ దెలిసినవాఁడును ధర్మాత్ముఁడునగు రాముఁడును దనతల్లికిఁ జేయునట్లు ఎంతమాత్రము భేదములు లేక నీకు మిక్కిలియుఁ శుశ్రూషఁ జేయుచుండునుగదా! ౯

ఆఱ్ఱె దీర్ఘకాలమునకు రాఁదగినయర్థము వాలోచించుసదియగు నాపెత్తల్లి కౌసల్యయు, ధర్మంబు నవలంబించి నిన్నుఁ బెఱ్ఱెలియట్ల చూచుకొనుచున్నదిగదా! ౧౦

పాపిష్ఠురాలవగు కైకేయీ! అట్టిధార్మికురాలగు కౌసల్యకొడుకునుబుద్ధిమంతుఁడగు రాముని నారిచీరలుగట్టుకొని యడవికిఁ బోవునట్లుచేసి యెట్లు సంతోషముగా నున్నావు? ౧౧

వసంబున నైనఁ బాపంబు దలంపనివాఁడును శూరుఁడును బుద్ధిమంతుఁడును గీర్తిశాలియునగురాముని నారచీరలు గట్టుకొని యడవికిఁ బోవునట్లు చేసితివే దీని కేమి కారణము? ౧౨

నాకు రామునియం దుండు భక్తి లబ్ధురాలవగు నీకుఁ దెలియనట్లున్నది. అంగువలననె నాకు రాజ్యంబు గలుగుటకై నీ విట్లు గొప్ప యనర్థంబుఁ గలిగించితివి. ౧౩

నేను బురుషశ్రేష్ఠులగు రామలక్ష్మణులం జూడకయొ యేసామర్థ్యంబున రాజ్యంబుఁ బాలింపఁగలను? ౧౪

అరణ్యంబువలన నితరులకుఁ జోరభయములవిగాకుండుటంజేసి యరణ్యంబు మేరుపర్వతంబును రక్షించినదగుచున్నది. ౧౫

గొప్పభారంబు మోయంజాలిన పెద్దయెద్దుచే మోయఁబడిన భారమును లేఁతదూడపై నుంచినట్లు మహాబలుఁడగు దశరథమహారాజుచే వహింపఁబడిన యీరాజ్యభారంబును నాపై మోపిన నేనెట్లు మోయఁగలను?

అథ వా మే భవే చ్ఛక్తి ర్యోగై ర్బుద్ధిబలేన వా,
సకామాం న కరిష్యామి త్వా మహం పుత్రగర్ధినీమ్. ౧౬

న మే వికాఙ్క్షా జాయేత త్యక్తుం త్వాం పాపనిశ్చయామ్,
యది రామస్య నావేక్షా త్వయి స్యా న్నాశ్రీవ త్సదా. ౧౭

ఉశ్చన్నాతు కథం బుద్ధి స్త వేయం పాపదర్శిని,
సాధుచారిత్రవిభ్రష్టే! పూర్వేషాం నో విగర్హి తా. ౧౮

అస్మి న్కులే హి పూర్వేషాం జ్యేష్ఠో రాజ్యే ఽభిషిచ్యతే,
అపరే భ్రాతర స్తస్మి న్పర్యవ ర్తన్తే సమాహితాః. ౧౯
న హి మన్యే నృశంసే! త్వం రాజధర్మ మవేక్షసే,
గతిం వా న విజానాసి రాజవృ త్తస్య శాశ్వతీమ్. ౨౧

సతతం రాజవృ త్తే హి జ్యేష్ఠో రాజ్యే ఽభిషిచ్యతే,
రాజ్ఞా మేతత్సనుం తాన్య దిక్ష్వాకూణాం విశేషతః. ౨౧

తేషాం ధర్మైకరక్షాణాం కులచారిత్రశోభినామ్,
అద్య చారిత్రశైథిల్యం త్వాం ప్రాప్య వినివర్తితమ్. ౨౩

త వాపి సుమహాభాగా జనేన్దార్గి కులపూర్వగాః,
బుద్ధే ర్మోహగి కథ మయం సమ్భృత స్త్వయి గర్హితః. ౨౪

ఆటుగాక సామాద్యుపాయంబులచేఁ గాని బుద్ధిబలంబునం గాని రాజపుత్రుఁడ నగుటచే రాజ్యంబుఁ బాలించుటకు నాకు శక్తియున్నను గొడుకునందలియత్యాశచే నిట్టి యసత్థంబు గావించిన నీకోర్కినిమాత్రము నేను సఫలంబు గావింపను. ౧౭

రామునకుఁ దనతల్లియందువలె నెల్లప్పుడును నీయందు గౌరవ మొండుటవలనఁ నీయనకుఁ గోపంబు వచ్చునని నిన్నిప్పుడు నేను విడువకున్నాను. రామునకు నీయం దట్టిగౌరవము లేకుండు నేని యీక్షణమే నిన్నుఁ బరిత్యజింతును. ౧౮

పాపములే సేయుదానవు, సదాచారంబు విడిచినదానవు నగు కైకేయీ! మాపూర్వికులయందఁటిచేతను నిందింపఁబడిన యీయాలోచనము నీకెట్లు గలిగినది? ౧౯

మావంశంబున జ్యేష్ఠునకుఁ బట్టాభిషేకము సేయుట సంప్రదాయము. తమ్ము లందఱు ఆయనయందు భక్తితోఁ బ్రవర్తింపుచుండవలయును. ౨౦

క్రూరురాలవగు కైకేయీ! నీవు రాజధర్మమును సరకుసేయుదానవు కావు రాజులు సాంప్రదాయికపద్ధతి నతిక్రమింపఁగూడదని నీకుఁ దెలియదు. అని తలంచెదను. ౨౧

రాజులయాచారమును జూడఁగా అందఱును జ్యేష్ఠునకే పట్టాభిషేకము సేయుదురని స్పష్టమగును. ఇది రాజుల కందఱకు సమానమెకాని అందును ఇక్ష్వాకువంశపురాజులకు ముఖ్య మయినది ౨౨

ధర్మమునే నమ్మియుండువారలును సద్వంశముతోను సదాచారముతోనుం గూడినవారలు నగు నాయిక్ష్వాకువంశపురాజులకుం గలమావంటిసదాచారసంపన్నులు లేరు' అను గర్వము ఇప్పుడు నీసంబంధమువలన నశించినది.

నీపుట్టింటిరాజులును జ్యేష్ఠునకే పట్టాభిషేకము సేయుచున్నారు మతీయు వారలు మిక్కిలియు యోగ్యులు. నీ కెందువలన నిట్టి నింద్యతంబగు చెడుబుద్ధి గలిగినది? ౨౪

నతు కామం కరిష్యామి త వాహం పాపనిశ్చయే!,
త్వయా వ్యసన మారబ్ధం జీవితా న్తకరం మమ. ౩౫

ఏవ మ్విదానీ మేవాహ మ్ప్రియార్థం త వానఘమ్,
నివ ర్తయిష్యామి వనా ద్భ్రాతరం స్వజన ప్రియమ్. ౩౬

నివ ర్తయిత్వా రామం చ త స్యాహం దీప్తతేజసః,
దాసభూతో భవిష్యామి సుస్థితే నా న్తరాత్మనా. ౩౭

ఇ త్యేవ ముక్త్వా భరతో మహాత్మా
ప్రియేతరై ర్వాక్యగణై స్తుదం స్తామ్,
శోకాతురశ్చాపి ననాద భూయ
స్సింహోయథా పర్వతగహ్వరస్థః. ౩౮

ఇతి శ్రీమదయోధ్యాకాణ్డే త్రిసప్తతితమ స్సర్గః. 73.

చతుస్సప్తతితమ స్సర్గః.

తాం తథా గర్హయిత్వా తు మాతరం భరత స్తదా,
రోషేణ మహతా ఽఽవిష్టో పున రే వాబ్రవీ ద్వచః. ౧
రాజ్యా ద్భ్రంశస్వ కైకేయి! నృశంసే! దుష్టచారిణి!,
పరిత్యక్తా చ ధర్మేణ మా మృతం రుదతీ భవ. ౨

కిను తేఽదూషయ ద్రాజా రామో వా భృశధార్మికః,
యతో ర్మృత్యు ర్వివాస శ్చ త్వత్కృతే తుల్య మాగతో. 3

పాపమునేయ నిశ్చయముగల కైకేయీ! నీకోర్కినిమాత్రము నే నెంతమాత్రము చేయను నీవు నాకు ప్రాణనాశంబుగలుగునంతటి కష్టంబు గావించినావు. ౨౫

ఇదిగో నేను నీకు దుఃఖము గావించుటకై యిప్పుడే యడవికిఁ బోయి యనఘుఁడును బంధుజనులకుఁ బ్రియుఁడునగు నాయన్నను రామున్ దోడ్కొనివచ్చెదను. ౨౬

అట్లు అడవినుండి యిచ్చటికి రాముఁ దోడ్కొనిచ్చి నేనుదృఢంబగు నంతఃకరణంబుస మహాతేజశ్శాలియగు నారామునకు దానుఁడనై యుండెదను. అని భరతుఁడు కైకేయితోఁ జెప్పెను. ౨౭

మహోత్సుఁడగు భరతుఁడు ఇట్లు కైకేయికి మిక్కిలియు దుఃఖంబు గలిగించునట్టి మాటలం జెప్పుచు పుటీయు దుఃఖం బినుమడింపఁ బొరలుచున రోదనంబుఁ జేసెను. ౨౮

ఇది డెబ్బదిమూఁడవసర్గము.

డెబ్బదినాలుగవసర్గము.

అప్పుడు భరతుఁడు తల్లియగు కైకేయిని ఆప్రకారము నిందించి మరల మహాకోపంబుగొంది యిట్లని చెప్పెను. ౧

క్రూరురాలవు, నుష్టకార్యంబులు సేయుదానవునగు కైకేయీ! ధర్మంబును విడిచినావుగదా! నీవు రాజ్యభ్రష్టురాలవై నేను మృతిఁబొందఁగా నన్నుఁగూర్చి రోదనంబు సేయుచుండుము. ౨

నీవు దశరథమహారాజునకు మరణంబును రామునకు వనవాసంబును ఏకకాలంబున సంభవించునట్లు గావించితివే; దశరథమహారాజుగాని పరమధార్మికుఁడగు రాముఁడుగాని, నిన్నుఁగాని నీగుణస్వభావాదులఁగాని యేమి దూషించిరి?

భ్రూణహత్యా మసి ప్రాప్త కుల స్యాస్య వినాశనాత్,
కై కేయి! నరకం గచ్ఛ మాచ భర్తు స్సలోకతామ్. ౪

య త్త్వయా హీదృశం పాపం కృతం ఘోరేణ కర్మణా,
పర్వలోకప్రియం హిత్వా మమా ప్యాపాదితం భయమ్. ౫

త్వత్కృతే మే పితా వృత్తో రామ శ్చారణ్య మాశ్రితః,
అయశో జీవలోకే చ త్వయాఽహం ప్రతిపాదితః. ౬
మాతృరూపే! మమామిత్రే! నృశంసే! రాజ్యకాముకే!,
న తేఽహ మభిభాష్యోఽస్మి దుర్వృత్తే! పతిఘాతిని!. ౭

కౌసల్యా చ సుమిత్రా చ యా శ్చాన్యా మమ మాతరః,
దుఃఖేన మహతాఽఽవిష్టా స్తాం ప్రపద్య కులదూషిణీమ్. ౮
న త్వ మద్యపతేర్గ కన్యా ధర్మ రాజస్య ధీమతః,
రాక్షసీ తత్ర జాతాఽసి కులప్రధ్వంసినీ పితుః. ౯
య త్త్వయా ధార్మికో రామో నిత్యం సత్యపరాయణః,
వనం ప్రస్థాపితో దుఃఖా త్పితా చ త్రిదివం గతః. ౧౦

య త్పుత్రధానాఽసి త త్పాపం మయి పిత్రా వినాకృతే,
భ్రాతృభ్యాం చ పరిత్యక్తే సర్వలోకస్య చాప్రియే. ౧౧

కౌసల్యాం ధర్మసంయుక్తాం వియుక్తాం పాపనిశ్చయే!,
కృత్వా కం ప్రాప్స్యసే త్వద్య లోకం నిరయగామిని!. ౧౨

కైకేయీ! ఈవంశంబును నశింపఁజేసితివి కావున నీ విప్పుడు భూ
ణహత్యాపాపమును బొందితివి. కాఁబట్టి నరకంబునకుఁ బోదువుగాని భర్తృ
లోకమును బొందఁజాలవు. ౪౪

నీవు భయంకరంబగు ప్రయత్నంబు గావించి సమస్తలోకంబులకును
బ్రియుఁడగు రాము నడవికిం దఱిమి సంపాదించిన పాపంబు నాకును గొప్ప
భయంబుఁ గలిగించినది. ౪౫

నీవలన నాతండ్రి దశరథమహారాజు మృతిఁబొందెను. రాముఁ డడవికిఁ
బోయెను. నాకును ఈలోకంబున గొప్ప యపకీర్తి గలిగినది. ౪౬

కైకేయీ! నీవు మాతృరూపంబు వహించిన శత్రువవు. క్రూరురాలవు.
రాజ్యలుబ్ధవు దురాచారము గలదానవు. వెనిమిటిం జంపినదానవు. నాతో
మాటలాడకుము. ౪౭

కౌసల్యయు సుమిత్రయు మఱియు నితరులగు నాతల్లులును అంద
ఱును వంశంబుఁ జెఱుపంబుట్టినట్టి నీవలన నిప్పుడు మహాదుఃఖంబు నొందిరి.

నీవు ఎల్లప్పుడు సత్యపరాయణుఁడును ధార్మికుఁడునగు రాము నడ
వికిఁ బంపి యాదుఃఖంబున నాతండ్రి దశరథమహారాజు మృతిఁ బొందు
నట్లు గావించినావు కావున నీవు ధర్మరాజుఁడును బుద్ధిమంతుఁడు నగు కేక
యమహారాజునకుఁ బుట్టినదానవు కావు. ఆయనవంశంబుఁ జెఱచుటకై
యచ్చట రాక్షసివై పుట్టినావు. ౪౮,౫౦

నీవు గావించిన పాపకర్మపు ఫలము నాకు సంభవించి నేను దండ్రి
చేతను అన్నదమ్ములచేతను విడువఁబడి సమస్తలోకంబులకును అప్రియుండ
నైతిని. ౫౧

పాపము నేయనిశ్చయముగలదానవు, నరకము నొందుదానవు నగు
కైకేయీ! ధార్మికులగు కౌసల్యను బుత్రవియోగము నొందునట్లు చేసి
నీవు నరకంబులలో నేలోకంబును బొందఁగలవు? నీపాపంబునకుఁ దగిన నర
కంబు మాత్రము లేదు. ౫౨

కిం నావబుద్ధ్యసే క్రూరే! నియతం బన్ధుసంక్షయమ్,
జ్యేష్ఠం పితృసమం రామం కౌసల్యాఽఽత్మసమ్భవమ్. ౧౩

అజ్ఞప్రత్యజ్ఞజగ పుత్తో హృదయా చ్చాపి జాయతే,
తస్తా త్ప్రియతమో పుత్తగ ప్రియతా న్నతు బాన్ధవః. ౧౪

అన్యదా కిల ధర్మజ్ఞ సురభి స్సురసమ్మతా,
వహమానా దద ర్శోర్వా ్యం పుత్రౌ విగతచేతసౌ. ౧౫

తా వర్ధదివసే శ్రాన్తౌ దృష్ట్వా పుత్రౌ మహీతలే,
రురోద పుత్రశోకేన బాష్పపర్యాకులేక్షణా. ౧౬

అథస్తా ద్వ్రిజత స్తస్య సురరాజ్ఞో మహాత్మనః,
బిన్దవగ పతితా గాత్రే సూత్రస్థా స్సురభిగన్ధినః. ౧౭

ఇన్ద్రోఽవ్యగ్రనిపాతం తం స్వగాత్రే పుణ్యగన్ధినమ్,
సురభిం మన్యతే దృష్ట్వా భూయసీం తాం సురేశ్వరః. ౧౮
నిరీక్షమాణ శ్శక్ర స్తాం దదర్శ సురభిం స్థితామ్,
ఆకాశే విస్థితాం దీనాం రుదన్తీం భృశదుగ్ఖితామ్. ౧౯

తాం దృష్ట్వా శోకసన్తప్తాం వజ్రపాణి ర్యశస్వినీమ్,
ఇన్ద్రగ ప్రాఞ్జలి రుద్విగ్న స్సురరాజోఽబ్రవీ ద్వచః. ౨౦

క్రూరురాలవగు కైకేయీ ! కాసల్యాపుత్రుఁడగు రాముఁడు పరిశుద్ధుఁ డనియుం బంధువుల కందఱకుఁ బ్రాణంబువంటివాఁడనియుం జ్యేష్ఠపుత్రుఁడగు టచే మా కందఱకుఁ దండ్రివంటివాఁడనియుం నీపుఁ దెలియుదా యేమి? ౧౩

పుత్రుఁడు ముఖకంఠపక్ష్మకుక్షీహ స్తపాదాద్యంగములవలనను నేత్ర నాసికాంగుళ్యాది ప్రత్యంగంబులవలనను బుట్టుటయొక్కాక హృదయంబు వలననుం బుట్టును. కావున నద్దల్లికిఁ దనశరీరమువలనను హృదయమునలనను బుట్టువాఁడు కావునఁ బుత్రుఁడు అందఱికన్నను ప్రియుఁడగును. ఇతర బం ధువులు సాధారణంబుగాఁ ప్రియులుకాని యట్లు ప్రియతములు కాఁజాలరు. కావునఁ దల్లికిఁ బుత్రనియోగమునకన్న వేఱె యధికదుఃఖంబు లేదు.౧౪

పూర్వము ఒకప్పుడు ధర్మజ్ఞయైన దేవతలచేఁ బూజింపఁబడినదియు సగు కామధేనువు భూమియందు నాగేటిని మోయుచు దున్నుచు నలసి మూర్ఛఁబొందిన తీనకొడుకులను (వృషభంబులను) జూచెను. ౧౫

ఆట్లు కామధేనువు నడిమధ్యాహ్నమువఱకు దున్ని యలసియున్న తన కొడుకులం (వృషభంబులం) జూచి తనకొడుకులు ఇట్లు శ్రమపడు చున్నారే యని దుఃఖంబు నొంది కండ్లనిండఁ గన్నీళ్లు గాఁ రోదనంబుఁ జేసినది. ౧౬

అప్పుడు ఆకామధేనువునకుఁ గ్రిందుగాఁ బోవుచున్న మహాత్ముఁడగు దేవేంద్రుని దేహముమీఁద మంచివాసనగల నాకామధేనువు కన్నీళ్ల సూక్ష్మ బిందువులు పడినవి. ౧౭

దేవేంద్రుఁడు తనదేహంబుమీఁదఁ బడినసుగంధిబాష్పబిందువులం జూచి శ్రేష్ఠయగు కామధేనువే రోదనంబు నేయుచున్నదని తలంచెను ౧౮

దేవేంద్రుఁడు నాలుగుప్రక్కలఁజూచి కామధేనువు ఆకాశంబున దీనయయి పరమదుఃఖితయయి రోదనంబు నేయుచుండుటం గనెను. ౧౯

వజ్రాయుధ ధరుఁడగు దేవతలకుఁ బ్రభుఁడునగు నింద్రుఁడు పరమ దుఃఖితయయి యున్న యాకామధేనువుం జూచి దుఃఖితుఁడై, చేమోడ్పు గీలించి ఇట్లని చెప్పెను. ౨౦

భయం కచ్చి న్న చాస్తీను కుత శ్చి ద్వీద్యతే నుహత్,
కుతో నిమి త్త శ్శోక స్తే బ్రూహి సర్వహి తైషిణీ!. ౧౧

ఏవ ముక్తా తు నురభి స్సురరాజేన ధీమతా,
ప్రత్యువాచ తతో ధీరా వాక్యం వాక్యవిశారదా. ౨౨

శా న్తం పాపం న నగి కించి త్కు తశ్చి దమరాధిప!,

అహం తు మగ్నా శోచామి స్వపుత్రౌ విషమే స్థితౌ. ౧౩
ఏతౌ దృష్ట్వా కృశౌ దీనౌ సూర్యరశ్మిప్రతాపితౌ,
భాధ్యమానౌ బలీవర్దౌ కర్షకేణ సురాధిప!. ౧౪

మమ కాయా త్ప్రసూతౌ హి దుగిఖితౌ భారపీడితౌ,
యౌ దృష్ట్వా పరితప్యేఽహం నా స్తి పుత్రసమగి ప్రియః. ౧౫

యస్యాగి పుత్రసహస్రై స్తు కృత్స్నం వ్యాప్త మిదం జగత్,
తాం దృష్ట్వా రుదతీం శక్రో న సుతా న్మన్యతే పరమ్. ౧౬

సదాఽప్రతిమవృత్తాయా లోకధారణకామ్యయా,
శ్రీమత్యా గుణనిత్యాయా స్సుభాపరివేషయా. ౧౭
యస్యాగి పుత్రసహస్రాణి సాఽపి శోచతి కామధుక్,
కిం పున ర్యా వినా రామం కౌసల్యా వర్తయిష్యతి. ౧౮

మాదేవతలలో నెవ్వరివలన నైనను నీ కేమియు మహాభయంబు గలుగ లేదుగదా? నీ విట్లు దుఃఖించుటకుఁ గారణంబేమి? చెప్పుము అని యిం ద్రుఁడు కామధేనువు నడిగెను. ౨౧

కామధేనువు ఇట్లు బుద్ధిమంతుఁడగు దేవేంద్రుఁడు చెప్పినమాటను విని యంతఁ గొంచెము ధైర్యంబునొంది మాటలు చెప్పుటయందుఁ బండితుఁ డగు దేవేంద్రుం జూచి యిట్లని బదులు చెప్పెను. ౨౨

ఇట్టిమహామంగళశ్రవణము ఎప్పటికిని గలుగకయుండుఁగాక. మీలో నెవ్వరివలనను నా కేభయంబును లేదు.

దేవేంద్రుఁడా! కృష్ణునిచేఁ బీడింపఁబడుచుఁ గృశించి దీనములయి యొండలో బాధపడుచున్న యీయెద్దులం జూచి యివి నాపుత్రులు కావున నాపుత్రులు ఇట్టికష్టము నొందియున్నారే యని మిక్కిలియు దుఃఖించుచున్నాను గాని వేఱేమియులేదు. ౨౩, ౨౪

వీరలు నాదేహంబుననుండి పుట్టినవారలు కావున వీరలు భారంబుమోయుచు దుఃఖితులయియుండుటంజూచి పరితపించుచున్నాను. లోకంబున నెచ్చటను బుత్రునకు సరియయిన ప్రియుం డెవ్వండునులేఁడు. అని కామధేనువు దేవేంద్రునితోఁ జెప్పినది. ౨౫

ఇంద్రుఁడు సప్తప్రపంచంబంతయు వ్యాపించియుండు నెక్కువేల పుత్రులుగల యాకామధేనువుగూడ నిద్దఱుకొడుకులు కష్టపడుటకు రోదనంబు సేయుటంజూచి పుత్రునికన్న నధికం బేదియు లేదని నిశ్చయించుకొనెను.

అసదృశంబగుచారిత్రంబుగలిగి యందఱికన్న నధికురాలయి ఎడతెగని సద్గుణంబులుగలదై ఇచ్ఛామాత్రంబున సమస్తంబును సృజింపశక్తయయి లోకరక్షణార్థమయి సంతానపరంపరచేఁ బెక్కువేలపుత్రులం బడసియున్న యట్టి కామధేనువుంగూడ నిద్దఱిపుత్రుల కష్టముంజూచి దుఃఖించుచున్నదే. ఇంక రాముఁ డొక్కఁడే పుత్రుఁడుగల కౌసల్య రాము. నివిడిచి జీవించుటయే దుర్లభము. దుఃఖించునని చెప్పనేల? ౨౭, ౨౮

ఏకపుత్రా చ సాధ్వీ చ విన తేయం త్వయా కృతా,
తస్మా త్త్వం సతతం దుఃఖం ప్రేత్య చేహ చ లప్స్యసే. 29

అహం హ్యపచితిం భ్రాతుః పితుశ్చ సకలా మిమామ్,
వర్ధనం యశస శ్చాపి కరిష్యామి న సంశయః. 30
ఆనాయయిత్వా తనయం కౌసల్యాయా మహాబలమ్,
స్వయ మేవ ప్రవేక్ష్యామి సనం మునినిషేవితమ్. 31
న హ్యహం పాపసజ్కల్పే! పాపే! పాపం త్వయా కృతం,
లోకో ధారయితుం పౌరై రశ్రుకంఠై ర్నిరీక్షితః. 32

సా త్వ మగ్నిం ప్రవిశ వా స్వయం వా దణ్డకా న్విశ,
రజ్జుం బధాన వా కణ్ఠే నహి తేఽన్యత్పరాయణమ్. 33

అహమ ప్యవనీం ప్రాప్తే రామే సత్యపరాక్రమే,
కృతకృత్యో భవిష్యామి విప్రవాసితకల్మషః. 34

ఇతి నాగ ఇ వారణ్యే తోమరాఙ్కుశచోదితః,
పపాత భువి సంక్రుద్ధో నిశ్శ్వస న్నివ పన్నగః. 35

సంరక్తనేత్ర శ్శిథిలామ్బర స్తదా
విధూతసర్వాభరణః పరన్తపః,
బభూవ భూమా పతితో నృపాఙ్గజ
శ్చీపతేః కేతు రివోత్సవక్షయే. 36

ఇతి శ్రీమదయోధ్యాకాణ్డే చతుస్సప్తతితమ స్సర్గః. 74.

ఒక్క డే కొడుకుగలదియుఁ బతివ్రతయు నగు కౌసల్యకొడుకు నడవికిఁబంపి నీవాఁడను కొమికులేనిదానిం గావించినావు; అందువలన నీవు ఈ లోకంబునను బరలోకంబునను ఎల్లప్పుడును దుఃఖంబనుభవింపుచుండుదువు.

నేను నాయన్న రాముని నాతండ్రి దశరథుని ఈవిధంబునం బూజించి యధికమయిన కీర్తినొందెదను; ఇందుకు సంశయములేదు. 30

నేను గౌసల్యాకుమారుఁ డగు మహాబలు రామునిం దోడ్కొనివచ్చి యటుపిమ్మట నే నే మునులు వాసముసేయునడవిలో నుండెదను. 31

పాపముసేయు సంకల్పముగలదానవు, పాపిష్ఠురాలవు నగుకైకేయీ! పట్టణంబునందలిజనులు నన్నుఁ గన్నీళ్లొలుకం జూచుచుండ నేను నీవు చేసి నపాపమును భరించియుండఁజాలను. 32

అట్టిమహాపాతకము చేసినట్టి నీవు అగ్నిహోత్రంబునైనను బడుము; నీవే దండకారణ్యమునకైనను బొమ్ము; లేక రజ్జువును గంఠముసకుఁ గట్టుకొని యురివోసికొనియయినను ప్రాణంబులు విడువుము; నీకింక వేఱొగతి యేమి యులేదు. 33

నేనును సత్యపరాక్రముఁడగు రాముఁడు మరల రాజ్యంబునొందిన వెనుక నాపాపంబుఁ బోఁగొట్టుకొని కృతార్థుఁడ నయ్యెదను. అని భరతుఁడు కైకేయితోఁ జెప్పెను 34

ఇట్లు భరతుఁడు మహాకోపంబునొంది సర్పములవలె నిట్టూర్పులు వుచ్చుచు నడవియందు గజంబు వ్యాధులచేఁ దోమరంబులతోను అంకుశం బులతోను బొడువఁబడి గర్వంబునం బడునట్లు నేలంబడెను. 35

శత్రువులం దపింపఁజేయునట్టి భరతుఁడు కోపంబునఁ గన్నుల నెత్తుఁదనంబుగదుర వ్రస్రంబువీడ నాభరణంబులు చలింప నుత్సవంబయిన పిమ్మట నింద్రధ్వజంబు నేలంబడునట్లు నేలంబడెను. 36

ఇది డెబ్బదినాలవ సర్గము.

పఞ్చసప్తతితమస్సర్గః

దీర్ఘకాలాత్సముత్థాయ సంజ్ఞాం లబ్ధ్వా చ వీర్యవాన్,
నేత్రాభ్యా మశ్రుపూర్ణాభ్యాం దీనా ముద్వీక్ష్య మాతరమ్. ౧
సోఽమాత్యమధ్యే భరతో జననీ మభ్యకుత్సయత్,
రాజ్యం న కామయే జాతు మస్రయే నాపి మాతరమ్. ౨
అభిషేకం న జానామి యోఽభూ ద్రాజ్ఞ సమీక్షితః,

విప్రకృష్టే హ్యహం దేశే శత్రుఘ్నసహితోఽవసమ్. ౩
వనవాసం న జానామి రామ స్యాహం మహాత్మనః,
వివాసనం వా సౌమిత్రే స్సీతాయా శ్చ యథాఽభవత్. ౪
తత స్తైవ క్రోశత స్తస్య భరతస్య మహాత్మనః,
కాసల్యా శబ్ద మాజ్ఞాయ సుమిత్రా మిద మబ్రవీత్. ౫
ఆగతశ్చ క్రూరకార్యాయాః కైకేయ్యా భరత స్సుతః,

త మహం ద్రష్టు మిచ్ఛామి భరతం దీర్ఘదర్శినమ్. ౬

ఏవ ముక్త్వా సుమిత్రాం సా వివర్ణా మలినా కృశా,
ప్రతస్థే భరతో యత్ర వేపమానా విచేతనా. ౭

స తు రామానుజ శ్చాపి శత్రుఘ్నసహిత స్తదా,
ప్రతస్థే భరతో యత్ర కౌసల్యాయా నివేశనమ్. ౮
తత శ్శత్రుఘ్నభరతౌ కౌసల్యాం ప్రేక్ష్య దుఃఖితౌ,
పర్యష్వజేతాం దుఃఖార్తాం పతితాం నష్టచేతనామ్. ౯
రుదన్తౌ రుదతీం దుఃఖా త్సమే త్యార్యాం మనస్వినీమ్,

డెబ్బదియైదవసర్గము.

మహాపరాక్రమశాలియగు భరతుఁడు అంత దీర్ఘకాలంబునకు సంజ్ఞ నొంది లేచి కండ్లునిండఁ గన్నీళ్లుగార్చుచు, దీనముగు తల్లింజూచి యప్పుడచ్చటికివచ్చిన మంత్రులనడుమఁ దల్లిని నిందించెను. ౧

నే నెంతమాత్రము రాజ్యంబుఁ గోరియుండలేదు; అట్లు రాజ్యంబునకై తల్లితో నాలోచింపలేదు; నాపట్టాభిషేకంబునకై కైకేయియు దశరథమహారాజును ఆలోచించినసంగతియుఁ నాకెంతమాత్రము తెలియదు. ౨

నేనును శత్రుఘ్నుఁడును, మిక్కిలి దూరదేశంబున నుంటిమిగదా! మహాత్ముఁడగు రామునకుఁగాని లక్ష్మణునకుఁగాని సీతకుఁగాని వనవాసం బెట్లు గలిగినదో ఆదియు నాకుఁ దెలియదు. అని భరతుఁడు చెప్పెను. ౩

ఆంతఁ గౌసల్య యట్లఅచుచున్న మహాత్ముఁడగుభరతుని కంఠధ్వనిని విని సుమిత్రఁజూచి యిట్లని చెప్పెను. ౪

కూరిరంబగు కార్యముచేసిన కైకేయికొడుకు భరతుఁడు వచ్చియున్నాఁడు.

నేను దీర్ఘాలోచనముగల యాభరతుఁ జూడఁ గోరుచున్నాను. అని కౌసల్య సుమిత్రతోఁ జెప్పెను. ౫

దుఃఖంబునం దెల్లఁబాఱిన దేహముగలదియుఁ మలినాంగియుఁ గృశించియున్నదియునగు నాకౌసల్య గడగడవడంకుచు మాటిమాటికి మూర్ఛపోవుచు భరతుఁ డుండుచోటికిఁ బోయెను. ౬

అప్పుడు రామునితమ్ముఁడగు భరతుఁడును శత్రుఘ్నునింగూడి కౌసల్యాగృహంబునకుం బోయెను. ౭

అంత భరతశత్రుఘ్నులు దుఃఖార్తయయి నేలంబడి విసంజ్ఞయయి రోదనంబుసేయుచున్నదానిఁ బూజ్యయగుదాని మంచిమనస్సుగలదానిఁ గౌసల్యంజూచి పరమదుఃఖితులయి యిద్దఱుంజేరి యాబిడం గవుఁగిలించుకొని రోదనంబుచేసిరి. ౮

భరతం ప్రత్యువా చేదం కౌసల్యా భృశదుఃఖితా. ౧౦

ఇదం తే రాజ్యకామస్య రాజ్యం ప్రాప్త మకణ్టకమ్,

సమ్ప్రాప్తం బత కైకేయ్యా శ్శీఘ్రం క్రూరేణ కర్మణా. ౧౧

ప్రస్థాప్య చీరవసనం పుత్రం మే వనవాసినమ్,
కైకేయీ కం గుణం తత్ర పశ్యతి క్రూరదర్శినీ. ౧౨
క్షిప్రం మా మపి కైకేయీ ప్రస్థాపయితు మర్హతి,
హిరణ్యనాభో యత్రాస్తే సుతో మే సుమహాయశాః. ౧౩
అథవా స్వయ మే వాహం సుమిత్రానుచరా సుఖమ్,
అగ్నిహోత్రం పురస్కృత్య ప్రస్థాస్యే యత్ర రాఘవః. ౧౪

కామం వా స్వయ మే వాద్య తత్ర మాం నేతు మర్హసి,
యత్రాసౌ పురుషవ్యాఘ్రో పుత్రో మే తప్యతే తపః. ౧౫
ఇదం హి తవ విస్తీర్ణం ధనధాన్యసమాచితమ్,
హస్త్యశ్వరథసమ్పూర్ణం రాజ్యం నిర్యాతితం తయా. ౧౬

ఆక్రన్దిబహుభి ర్వీక్ష్యై ర్క్రూరై స్సమ్భర్త్సితో ఽనఘః,
వివ్యథే భరత స్తీవ్రం వ్రణే తు దైవ సూచినా. ౧౭

పపాత చరణౌ తస్యా స్తదా సమ్భ్రా న్తచేతనః,
విలప్య బహుధా ఽసంజ్ఞో లబ్ధసంజ్ఞ స్తతః స్థితః. ౧౮

అప్పుడు కౌసల్య పరమదుఃఖితయయి భరతుం జూచి యీమాటం
బెప్పెను. ౧౦

రాజ్యంబుఁగోరియున్న నీకు ఇదిగో ఎంతమాత్రము శత్రుబాధలేని
రాజ్యంబువచ్చినది.

అయ్యో! కైకేయిచేసిన క్రూరకర్మముచేత శీఘ్రముగా నీకు రాజ్యంబు
దొరకినది. ౧౧

క్రూరంబులగు కార్యంబులం జేయునట్టికైకేయి నాకొడుకును నారచీర
లు గట్టుకొని యడవికిఁబోవునట్లు చేసినదే; దానిసలన నాబిడ కేమిలాభము?

ఇంక శీఘ్రంబుగనే కైకేయి మహాయశుండగు నాకొడుకు బంగారు
కొండ రాముఁడుండుచోటికి నన్నును దటిమికొట్టఁగలదు. ౧౩

ఆంతయేల? నేనే నుమిత్రను వెంటఁబెట్టుకొని సుఖముగా దశరథుని
యగ్నిహోత్రంబును గళేబరంబునుం దీసికొని రాముఁ డుండుచోటికిఁ
బోయెదను. ౧౪

పురుషశ్రేష్ఠుఁడగు నాకొడుకు రాముఁడు ఎచ్చటఁ దపస్సుగావిం
చుచున్నాఁడో ఆచ్చటికి నీవైనను నన్నుఁ దీసికొనిపోయి విడిచిపెట్టిరమ్ము.

విశాలంబును ధనధాన్యంబులచేత నిండినదియు నేనుంగులచేతను
గుఱ్ఱంబులచేతను నిండినదియునగు నీరాజ్యంబంతయు నీకుఁ గైకేయి యొసం
గినదిగదా! అని కౌసల్య భరతునితోఁ జెప్పినది. ౧౬

ఏపాపము నెఱుంగనిభరతుఁడు వ్రణంబుపై నూదితోఁ బొడిచినట్లు
ఈప్రకారము కౌసల్య కఠినవాక్యంబుల నిందింపఁగా విని మొదలె దుఃఖితుఁ
డైనవాఁడు కావున బరమదుఃఖితుండయ్యెను. ౧౭

అప్పుడు భరతుఁడు ఏమియునుఁదోఁచక కౌసల్యపాదంబులపైఁబడి
విసంజ్ఞుఁడై పెక్కుభంగుల రోదనంబు గావించి యంత నొంతవడికిఁ
దేఱెను. ౧౮

ఏవం విలపమానాం తాం భరతః ప్రాఞ్జలిస్తదా,
కౌసల్యాం ప్రత్యువాచేదం శోకైర్బహుభిరావృతామ్.
ఆర్యే! కస్తం దదానన్తం గర్హాసే మామకిల్బిషమ్,
విపులాం చ మమ ప్రీతిం స్థిరాం జానాసి రాఘవే. ౨౦

కృతా శాస్త్రానుగా బుద్ధిర్మాభూత్తస్య కదాచన,
సత్యసన్ధస్సతాం శ్రేష్ఠో యస్యాఽర్యేఽనుమతే గతః. ౨౧

ప్రేష్యం పాపీయసాం యాతు సూర్యంచ ప్రతి మేహతు,
హన్తు పాదేన గాంసుప్తాం యస్యాఽర్యేఽనుమతే గతః. ౨౨

కారయిత్వా మహాకర్మ, భర్తా భృత్యమనర్థకమ్,
అధర్మ్యోఽస్య సోఽస్యాస్తు యస్యాఽర్యేఽనుమతే గతః.

పరిపాలయమానస్య రాజ్ఞో భూతాని పుత్రవత్,
తత స్తం ద్రుహ్యతాం పాపం యస్యాఽర్యేఽనుమతే గతః. ౨౪

బలిషడ్భాగ ముద్ధృత్య నృప న్యాయతశ్చ ప్రజాః,
అధర్మ్యోఽస్యసోఽస్యాస్తు యస్యాఽర్యేఽనుమతే గతః.

సంశ్రుత్య చ తపస్విభ్య స్సత్రే వై యజ్ఞదక్షిణామ్,
తాం విప్రలపతాం పాపం యస్యాఽర్యేఽనుమతే గతః. ౨౬

ఆభరతుఁడు చేమోడ్పుగీలించి నానావిధంబులగుదుఃఖంబులచే నీప్ర కారము రోదనంబుసేయుచున్న కౌసల్యంజూచి యిట్లని చెప్పెను. ౧౯

పూజ్యురాలవగు కౌసల్యా! రామునందు నాకు స్థిరంబుగా నధికభక్తి గలదని నీకుఁ దెలిసియున్నదిగదా? ఈవృత్తాంతం బెంతమాత్రము నెఱుంగ నివాఁడను బాపరహితుండనగు ననున్నేల నిందించెదవు? ౨౦

సత్యసంధుండును సత్పురుషులలో నుత్తముండు నగురాముఁ డరణ్యం బునకుఁ బోవుటకు నేను సమ్మతించి యుండునేని నేను గురుముఖంబుగా నే ర్చిన శాస్త్రానుసారిబుద్ధి నాకెంతమాత్రము లేకపోవుఁగాక. ౨౧

రాముఁ డడవికిఁబోవుటకు నేను సమ్మతించియుండునేని నీచజాతులకు భృత్యుఁడనై యుండుటవలనఁ గలుగుపాపమును నూర్యునికెదురుగాఁ గూర్చుండి మూత్రపురీషోత్సర్జనము సేయువానిపాపంబును నిందురించుచున్నయా వును బాదంబునం దన్నిపవానిపాపంబునుఁ బొందుచునుగాక. ౨౨

రాముఁ డడవికిఁబోవుటకు నేను సమ్మతించియుండునేని భృత్యునిచే గొప్పపనిచేయించుకొని యతనికి డబ్బివ్వనట్టిభర్తకుం గల్గుపాపము నాకుఁ గలుగుఁగాక. ౨౩

రాముఁ డడవికిఁ బోవుటకు నేను సమ్మతించియుండునేని ప్రజలసంద ఱను దనకన్నకొడుకులంబోలె ధర్మంబుగాఁ బాలింపుచున్న రాజునకు ద్రోహముసేయువారలకుం గల్గుపాపంబు నాకుఁ గలుగుఁగాక. ౨౪

రాముఁ డడవికిఁ బోవుటకు నేను సమ్మతించియుండునేని పండినదా నిలో నాఱపాలు కప్పముఁ దీసికొని ప్రజలను రక్షింపకుండు రాజునకుం గలుగుపాపము నాకుఁ గలుగుఁగాక. ౨౫

రాముఁ డడవికిఁ బోవుటకు నేను సమ్మతించియుండునేని యాగమానం దుఁ దపోధనులకు ఋత్విజులకు యాగదక్షిణ నావల నిచ్చెదనని ప్రతిజ్ఞ చేసి యటుపిమ్మట లేదనిచెప్పువారలకుం గలుగుపాపము నాకుఁ గలుగుఁగాక.

హస్త్యశ్వరథసమ్బాధే యుద్ధే శస్త్రసమాకులే,
మామ్కార్షీ త్సతాం ధర్మం యస్యాఽరోఽనుమతే గతః.

ఉపదిష్టం సుసూక్ష్మార్థం శాస్త్రం యత్నేన ధీమతా,
స నాశయతు దుష్టాత్మా యస్యాఽరోఽనుమతే గతః. ౨౮

మా చ తం వ్యూఢబాహ్వంసం చన్ద్రార్కసమతేజసమ్,
ద్రాక్షీ ద్రాజ్యస్థ మాసీనం యస్యాఽరోఽనుమతే గతః.౨౯

పాయసం కృసరం ఛాగం వృథా సోఽశ్నాతు నిర్ఘృణః,
గుహాం శ్చ వ్యవజానాతు యస్యాఽరోఽనుమతే గతః.౩౦

గాశ్చ స్పృశతు పాదేన గురూ స్పరివదే త్సదా,
మిత్రే ద్రుహ్యేత సోఽత్యన్తం యస్యాఽరోఽనుమతే గతః.

విశ్వాసా త్కథితం కించి త్పరివాదం మిథశ్చ కశ్చిత్,
వివృణోతు స దుష్టాత్మా యస్యాఽరోఽనుమతే గతః.౩౩

అకర్తా వ్యాకృతజ్ఞ శ్చ త్యక్తాఽత్మా నిరపత్రపః,

రాముఁడడవికిఁ బోవుటకు నేను సమ్మతించియుండునేని యుద్ధంబున నేనుఁగులను గుఱ్ఱంబులను రథంబులను నారోహించి యిరుతెగలవారునుగలసి పోరుచుండునపుడు శౌర్యంబు వహించి యుద్ధంబు సేయక వెనుకకుఁ దిరిగి పాఱిపోవువానికిం గల్గు పాపము నాకుఁ గలుగుఁగాక. ౨౮

రాముఁడడవికిఁ బోవుటకు నేను సమ్మతించియుండునేని బుద్ధిమంతుఁడగు నాచార్యునిచే నుపదేశింపఁబడిన పరలోకసాధకంబగు రహస్యార్థంబును మఱచినట్టి దుష్టాత్మునిపాపము నాకుఁ గలుగుఁగాక. ౨౯

రాముఁడడవికిఁ బోవుటకు నేను సమ్మతించియుండునేని విశాలంబులగు బాహువులును బాహుశిఖరంబులు గలవాఁడును జంద్రసూర్యులకుం బోలెఁ గాంతిగలవాఁడు నగు నారాముఁడు రాజ్యాధిపతియయి నిండుకొలువున సింహాసనంబునం గూర్చుండి యుండునప్పుడు సందర్శించి యాసౌఖ్యంబనుభవించు భాగ్యంబు నాకుఁ గలుగకుండుఁగాక. ౩౯

రాముఁడడవికిఁ బోవుటకు నేను సమ్మతించియుండునేని పాయసంబును గృసరంబును భాగమాంసంబును దేవతలకుఁగాని పితరులకుఁగాని యతిథులకుఁగాని నివేదింపక తనంతనె భక్షించినవానికిం గల్గు పాపంబును, దలిదండ్రులు మొదలగుగురుజనంబుల నవమానించినవాని పాపంబును నాకుఁ గలుగుఁగాక. ౩౦

రాముఁడడవికిఁ బోవుటకు నేను సమ్మతించియుండునేని గోవులను బాదంబుచేఁ దాఁకినవానికిఁ గల్గుపాపంబును దానై యొ గురువులనునిందించి, వానిపాపంబును స్నేహితునకు ద్రోహంబుఁ దలంచినవానిపాపంబును నాకుఁ గలుగుఁగాక. ౩౧

రాముఁడడవికిఁ బోవుటకు నేను సమ్మతించియుండునేని స్నేహితునడొక్కఁడు రహస్యంబున నమ్మకంబుచేఁ దనయపవాదంబును దనతోఁ జెప్పుకొనఁగా దాని వెల్లడిచేసినవానిపాపంబు నాకుఁ గలుగుఁగాక. ౩౨

రాముఁడడవికిఁ బోవుటకు నేను సమ్మతించియుండునేని కొంచెము

లోకే భవతు విద్వేష్యో యస్యాఽరోఽనుమతే గతః. 33

పుత్రదారైశ్చ భృత్యైశ్చ స్వగృహే పరివారితః,
స ఏతో మృష్ట మశ్నాతు యస్యాఽరోఽనుమతే గతః. 34

అప్రాప్య సదృశౌ దారా నపత్యం ప్రమీయతామ్,
అనవాప్య క్రియాంధర్మ్యాం యస్యాఽరోఽనుమతేగతః. 35

మాఽఽత్మన స్సంతతిం ద్రాక్షీ త్తేష్వేషు దారేషు దుఃఖితః,
ఆయు స్సమగ్ర మప్రాప్య యస్యాఽరోఽనుమతే గతః. 36

రాజస్త్రీబాలవృద్ధానాం వధే యత్పాప ముచ్యతే,
భృత్యత్యాగే చ యత్పాపం తత్పాపం ప్రతిపద్యతామ్. 37

లాక్షయా మధుమాంసేన లోహేన చ విషేణ చ,
సదైవ బిభయా ద్భృత్యా న్యస్యాఽరోఽనుమతే గతః.

సఙ్గ్రామే సముపోఢేస్మ శత్రుపక్షభయఙ్కరే,
పలాయమానో వధ్యేత యస్యాఽరోఽనుమతే గతః. 38

యిన నపకారమునేయునివాని పాపంబును తన కితరు లెంత యుపకారముచే సినను దానినంతయు మఱచిపోవువానిపాపంబును ఊరివోసికొనుట మొదలగువానిచేఁ బ్రాణంబులు విడిచి దుర్మరణంబున నొందినవానిపాపంబును పాపంబుచేసి ప్రాయశ్చిత్తంబయినను జేసికొనక సిగ్గులేక తిరుగుచుండువాని పాపంబును బొంది నేను లోకంబున సందఱిపసు ద్వేషిసగుదునుగాక. 33

రాముఁ డడవికిఁ బోవుటకు నేను సమ్మతించియుండునేని తనయింటఁ గొడుకులను భార్యయును భృత్యులను జూచుచుండఁగా వారలను విడిచి మృష్టాన్నంబులఁ గుడుచువానికిం గల్గుపాపంబు నాకుఁ గలుగుఁగాక. 32

రాముఁ డడవికిఁ బోవుటకు నేను సమ్మతించియుండునేని మంచి భార్యం బొందనేరక ధర్మ్యంబులగు నగ్నిహోత్రాదులు నేయక సంతానంబు గూడ లేక యిట్లు ఈలోకంబునందును బరలోకంబునందును రెంటను జెడిపోదునుగాక. 34

రాముఁ డడవికిఁ బోవుటకు నేను సమ్మతించియుండునేని నేను సంపూర్ణాయుస్సుఁ బొందక దుఃఖితుఁడనై యుందును;మఱియు నాభార్యయుందు నాకు సంతానము గలుగకుండుఁగాక. 35

రాముఁ డడవికిఁ బోవుటకు నేను సమ్మతించియుండునేని రాజునుగాని స్త్రీనిగాని బాలునిగాని వృద్ధునిగాని చంపినను భృత్యుని బోషింపక విడిచిన ను ఏపాపంబు గలుగునో ఆపాపము నాకుఁ గలుగుఁగాక. 36

రాముఁ డడవికిఁ బోవుటకు నేను సమ్మతించియుండునేని యిల్లప్పు డును లత్తుక. మద్యము, మాంసము, లోహము, విషము ఇవిమొదలగు నిషిద్ధ ద్రవ్యంబుల విక్రయించి కుటుంబపోషణము చేసికొనుచుండువానికిఁ గల్గు పాపంబు నాకుఁ గలుగుఁగాక. 37

రాముఁ డడవికిఁ బోవుటకు నేను సమ్మతించి యుండునేని భయంకరం బగుయుద్ధంబునందు భయంబున వెనుకకుఁ దిరిగి పాఱిపోవుచుఁ జంపఁబడిన వానికిఁ గల్గుపాపంబు నాకుఁ గలుగుఁగాక. 38

కపాలపాణిగ పృథివీ మటతాం చీరసంవృతః,
భిక్షమాణో య థోన్మత్తో యస్యాఽరోఽనుమ తే గతః.

పానే ప్రసక్తో భవతు స్త్రీ ష్వక్షేషు చ నిత్యశః,
కామక్రోధాభిభూత స్తు యస్యాఽరోఽనుమ తే గతః. ౪౦

మా స్మ ధర్మే మనో భూయా దధర్మం స నిషేవతామ్,
అపాత్రవర్షీ భవతు యస్యాఽరోఽనుమ తే గతః. ౪౧

సఞ్చితా న్యస్య విత్తాని వివిధాని సహస్రశః,
దస్యుభి ర్విప్రలుప్యన్తాం యస్యాఽరోఽనుమ తే గతః. ౪౨
ఉభే సన్ధ్యే శయానస్య యత్పాపం పరికల్పతే,
తచ్చ పాపం భవే త్తస్య యస్యాఽరోఽనుమ తే గతః. ౪౩

య దగ్నిదాయకే పాపం య త్పాపం గురుతల్పగే,
మిత్రద్రోహే చ యత్పాపం త త్పాపం ప్రతిపద్యతామ్.౪౪

దేవతానాం పితౄణాం చ మాతాపిత్రో స్తథైవ చ,
మా స్మ కార్షీ త్స శుశ్రూషాం యస్యాఽరోఽనుమ తే గతః.

స తాం లోకా త్సతాం కీర్త్యా త్సజ్జుష్టా త్సర్వ స్తథా,
భ్రశ్యతు క్షిప్ర మ ద్వైవ యస్యాఽరోఽనుమ తే గతః.౪౬

రాముఁడడవికిఁ బోవుటకు సమ్మతించియుండునేని నేను గపాలంబు దాల్చి గుడ్డపేలికలం గట్టుకొని యున్నత్తుఁడుంబోలె నీభూమియంతయుఁ దిరిగి బిచ్చ మెత్తుదునుగాక. ౪౦

రాముఁడడవికిఁ బోవుటకు నేను సమ్మతించియుండునేని ఎల్లప్పుడును గామక్రోధంబులకుఁ లోఁబడి మద్యపానంబుసేయుచు స్త్రీపరవశుఁడనై జూదమాడుచు నుందునుగాక. ౪౧

రాముఁడడవికిఁబోవుటకు నేను సమ్మతించియుండునేని నాకు ధర్మబుద్ధిలేక యధర్మముసందే ప్రవృత్తిగలుగుఁగాక. మఱియు యోగ్యులగువారలకుఁ గొంచెమైన నివ్వక యయోగ్యులకె విపరీతముగా దానంబు సేయుచుండునుగాక. ౪౨

రాముఁడడవికిఁ బోవుటకు నేను సమ్మతించియుండునేని నేను నానావిధములుగా సంపాదించిన ధనమంతయుఁ దొంగలపాలగునుగాక. ౪౩

రాముఁడడవికిఁ బోవుటకు నేనుసమ్మతించియుండునేని సూర్యోదయకాలంబునను సూర్యాస్తమయకాలంబునను నిద్రించినవానికిఁ గలుగుపాపము నాకుఁ గలుగుఁగాక. ౪౪

రాముఁడడవికిఁ బోవుటకు నేను సమ్మతించియుండునేని ఇండ్లపైనిప్పు పెట్టినవాని కేపాపంబు గలుగునో గురుభార్యను బొందినవాని కేపాపంబు గలుగునో మిత్రద్రోహము చేసినవాని కేపాపంబు గలుగునో ఆపాపంబు లన్నియు నాకుఁ గలుగుఁగాక. ౪౫

రాముఁడడవికిఁ బోవుటకు నేను సమ్మతించియుండునేని దేవతలకుఁగాని పితృదేవతలకుఁగాని తలిదండ్రులకుఁగాని సేవసేయనివానికిఁ గలుగుపాపంబు నాకుఁ గలుగుఁగాక. ౪౬

రాముఁడడవికిఁ బోవుటకు నేను సమ్మతించియుండునేని నేను సత్పురుషులచే విడువఁబడుదును గాక. మఱియు సత్పురుషులాచరించునట్టి సత్కర్మము లాచరింపక భ్రష్టుఁడ నగుదును గాక. ౪౭

అపాస్య మాతృశుశ్రూషా మనర్థే సోఽవతిష్ఠతామ్,
దీర్ఘబాహు ర్మహావక్షా యస్యాఽరోగోఽనుమతే గతః. ౪౮

బహుపుత్రో దరిద్ర శ్చ బ్రహ్మరోగసమన్వితః,
సభూయా త్సతతక్లేశీ యస్యాఽరోగోఽనుమతే గతః. ౪౯

ఆశా మాళంసమానానాం దీనానా మూర్ధ్వచక్షుషామ్,
అర్థినాం వితథాం కుర్యా ద్యస్యాఽరోగోఽనుమతే గతః. ౫౦

మాయయా రమతాం నిత్యం పరుషఃపిశునోఽశుచిః,
రాజ్ఞో భీత స్సధర్మాత్మా యస్యాఽరోగోఽనుమతే గతః. ౫౧

ఋతుస్నాతాం సతీం భార్యా మృతుకాలానురోధినీమ్,
అతివర్తేత దుష్టాత్మా యస్యాఽరోగోఽనుమతే గతః. ౫౨

ధర్మదారా న్పరిత్యజ్య పరదారా న్నిషేవతామ్,
త్యక్తధర్మరతి ర్మూఢో యస్యాఽరోగోఽనుమతే గతః. ౫౩

విప్రలుప్తప్రజాతస్య దుష్కృతం బ్రాహ్మణస్య యత్,
తదేవ ప్రతిపద్యేత యస్యాఽరోగోఽనుమతే గతః. ౫౪

పానీయదూషకే పాపం తథైవ విషదాయకే,
యత్తదేక స్య లభతాం యస్యాఽరోగోఽనుమతే గతః ౫౫

ఆజానుబాహుఁడును విశాలవక్షుఁడును సుముఖుఁడును నగు రాముఁడడవికిఁ బోవుటకు నేను సమ్మతించి యుండుటనేని మాతృఘాతకత్వమును జేయక యనర్థంబు నొందుదునుగాక. ౪౮

రాముఁడడవికి బోవుటకు నేను సమ్మతించియుండుటనేని నేను బహు పుత్త్రుల నొంది దరిద్రుఁడనై యుండుటను జ్వరాదిరోగంబులచే బీడింపఁబడుచు నిత్తెల్లప్పుడును దుఃఖపడుచుండఁగలను ౪౯

రాముఁడడవికిఁ బోవుటకు నేను సమ్మతించియుండుటనేఁ బ్రాణసనంబుసం గూర్చుండియున్న తన్నుఁ దలపైకెత్తి చూడకుచు నానావిధంబులం బ్రస్తుతింపుచున్న దీనులను యాచకులనుగాకను న్యర్థముచేసినవానికిఁ గలుగు పాపంబు నాకుఁ గలుగుఁగాక ౫౦

రాముఁడడవికిఁ బోవుటకు నేను సమ్మతించియుండుటనేని నేను ఆధర్షుఁడనై కఠినుఁడనై పాపినై రాజభయంబు నొంది మోసముచే జీవింపుచుండునుగాక. ౫౧

రాముఁడడవికిఁ బోవుటకు నేను సమ్మతించియుండుటనేని పతివ్రతయగు భార్య ఋతుస్నాతయయి ఋతుకాలనియమంబు ననుసరించి యుండఁగా నాబిడను విడనాడినవానికిఁ గల్గుపాపము నాకుం గల్గుఁగాక. ౫౨

రాముఁడడవికిఁ బోవుటకు నేను సమ్మతించియుండుటనేని ధర్మంబు విడిచి మూఢుండై తనభార్యను విడిచి పరస్త్రీలం బొందుచున్నవానికిఁ గలుగుపాపము నాకుఁ గలుగుఁగాక. ౫౩

రాముఁడడవికిఁ బోవుటకు నేను సమ్మతించియుండుటనేని భార్యయుండు సంతానంబు సంపాదించుకొనక వేశ్యాపరవశుఁడై యుండుం బ్రాహ్మణునకుఁ గలుగుపాపము నాకుఁ గలుగుఁగాక. ౫౪

రాముఁడడవికిఁ బోవుటకు నేను సమ్మతించియుండుటనేని జలమును దూషించినను ఎవ్వరికైన విషం బిచ్చి చంపినను ఏపాపంబు గలుగునో ఆపాపం బంతయు నాకొక్కనికిఁ గలుగుఁగాక. ౫౫

బ్రాహ్మణా మోవ్యతాం పూజాం విహన్తు కలుషేన్ద్రియః,
బాలవత్సాం చ గాం దోగ్ధుం యస్యాఽరోగ్యఽనుమతే గతః.

తృష్ణార్తం సతి పానీయే విప్రలమ్భేన మోజయేత్,
లభేత తస్య యత్పాపం యస్యాఽరోగ్యఽనుమతే గతః. ౫౭

భక్ష్యా వివదమానేషు మార్గ మాశ్రిత్య పశ్యతః,
తస్య పాపేన యుజ్యేత యస్యాఽరోగ్యఽనుమతే గతః. ౫౮

విహీనాం పతిపుత్రాభ్యాం కౌసల్యాం పార్థివాత్మజః,
ఏవ మాశ్వాసయ న్నేవ దుఃఖార్తో నిపపాత హ. ౫౯

తథా తు శపథైర్ఘ కష్టై శ్శపమాన మచేతనమ్,
భరతం శోకస న్తప్తం కౌసల్యా వాక్య మబ్రవీత్. ౬౦
మను దుఃఖ మిదం పుత్ర! భూయ స్సముపజాయతే,
శపథై శ్శపమానో హి ప్రాణా నుపరుణత్సి మే. ౬౧
దిష్ట్యా నచలితో ధర్మా దాత్మా తే సహలక్ష్మణః,
వత్స! నత్యప్రతిజ్ఞో మే సతాం లోకా నవాప్స్యసి. ౬౨

ఇత్యుక్త్వా చాఙ్క మానీయ భరతం భ్రాతృవత్సలమ్,
పరిష్వజ్య మహాబాహుం రురోద భృశదుఃఖితా. ౬౩

ఏవం విలపమానస్య దుఃఖా ర్తస్య మహాత్మనః,
మోహా చ్చ శోకసంరోధా ద్బభూవ లులితం మనః. ౬౪

రాముఁడడవికిఁ బోవుటకు నేనుసమ్మతించియుండునేని బ్రాహ్మణునకుఁ జేయు నిశ్చయింపఁబడిన సత్కారమునకు విఘాతము గావించినవానికిఁ గలుగుపాపమును ఈని పదిదినములు గాకములుపెట్టుటను బితుకువానికిఁ గలుగుపాపమును నాకుఁ గలుగుఁగాక. ౪౬

రాముఁడడవికిఁబోవుటకు నేను సమ్మతించియుండునేని తనయొద్ద జలముండఁగా దప్పిగొన్నవానికి జలం బీయక మోసపుచ్చినవానికిఁ గలుగుపాపము నాకుఁ గలుగుఁగాక. ౪౭

రాముఁ డడవికిఁ బోవుటకు నేను సమ్మతించియుండునేని ఇద్దఱు జగడమాడుచుండఁగా నందొక్కనియందలి స్నేహంబున నతనికి మాత్రము జయోపాయముఁ జెప్పువానికిఁ గలుగుపాపము నాకుఁ గలుగుఁగాక. ౪౮

రాచకొమరుఁడగు భరతుఁడు పెనిమిటికొడుకులయిద్దఱిచేతను విడువఁబడియుండఁ గౌసల్యకుఁ దనయందు సమ్మకంబు గలిగించుమాటల నిట్లు చెప్పుచుఁ బరమదుఃఖితుఁడై నేలం బడెను. ౪౯

కౌసల్య యంత నట్లు దుస్సహంబులగు శపథంబులుచేసి పరమదుఃఖితుఁడై మూర్ఛిల్లి పడియున్న భరతుం జూచి యిట్లని చెప్పెను. ౫౦

పుత్రుఁడా! నీ విట్లు శపథములు సేయుటచేత నాదుఃఖము మతిమతిపెచ్చగుచున్నది. నాప్రాణంబులే పోవునట్లున్నవి. ౫౧

భరతుఁడా! భాగ్యవశంబువలన లక్ష్మణుండువలె నీవును ధర్మంబు విడువకున్నావు. ఇట్లు నీవు సత్యప్రతిజ్ఞుఁడవై సత్పురుషులు పొందులోకంబు నొందఁగలవు. అని కౌసల్య భరతునితోఁ జెప్పినది. ౫౨

కౌసల్య ఇట్లు చెప్పి తోఁబుట్టువులయందఁ బ్రేమగలవాఁడును మహాభాగుఁడు నగు భరతునిం దనతొడపైఁ గూర్చుండఁబెట్టుకొని కవుఁగిలించి పరమదుఃఖితయయి రోదనంబు చేసినది. ౫౩

ఇట్లు విలపించుచు దుఃఖితుఁడై యున్న మహాత్ముఁడగు భరతుని మనస్సు దుఃఖాతిశయమునను మూర్ఛవలనను జలనంబు నొందినది. ౫౪

లాలప్యమానస్య విచేతనస్య
ప్రణష్టబుద్ధేః పతితస్య భూమౌ,
ముహుర్ముహు ర్నిశ్శ్వసతశ్చ ఘుర్మం
సా తస్య శోకేన జగామ రాత్రిః ౬౫

ఇతి శ్రీమదయోధ్యాకాణ్డే షట్సప్తతితమ స్సర్గః. ౭౫.

షట్సప్తతితమ స్సర్గః.

తం మేవం శోకసన్తప్తం భరతం కైకయీసుతమ్,
ఉవాచ వదతాం శ్రేష్ఠో వసిష్ఠ శ్శ్రేష్ఠవా గృషిః. ౧

అలం శోకేన భద్రం తే రాజపుత్ర! మహాయశః!,
ప్రాప్తకాలం నరపతే ర్గమ సంయాన ముత్తమమ్. ౨

వసిష్ఠస్య వచ శ్శ్రుత్వా భరతో ధారణాం గతః,
ప్రేతకార్యాణి సర్వాణి కారయామాస ధర్మవిత్. ౩
ఉద్ధృతం తైలసంరోధా త్పతు భూమౌ నివేశితమ్,
ఆవీతవర్ణవదనం ప్రసు ప్త మివ భూపతిమ్. ౪
సంవేశ్య శయనే చాగ్ర్యే నానారత్నపరిష్కృతే,
తతో దశరథం పుత్రో విలలాప సుదుఃఖితః. ౫
కిం తే వ్యవసితం రాజ! న్హ్యాపిషి తే మయ్యనాగతే,
విహాస్య రామం ధర్మజ్ఞం లక్ష్మణం చ మహాబలమ్. ౬

క్వ యాస్యసి మహారాజ! హీ న్హ్యేమం దుఃఖితం జనమ్,
హీనం పురుషసింహేన రామే ణాక్లిష్టకర్మణా. ౭

అట్లు భరతుఁడు విలపించుచు మూర్ఛిల్లి విసంజ్ఞుఁడై నేలం బడి వేఁడి నిట్టూర్పులు పుచ్చుచు ఇట్లు దుఃఖించుచుండఁగానే యారాత్రియంతయుఁ గడచినది. ౬౫

ఇది డెబ్బదియైదవసర్గము.

డెబ్బదియాఱవసర్గము.

మంత్రులలోవారిలో శ్రేష్ఠుఁడును మంచిమాటలు గలవాఁడు నగు వసిష్ఠమహర్షి ఇట్లు పరమదుఃఖితుఁడై యున్న కైకేయికొడుకైన భరతుని జూచి ఇట్లని చెప్పెను. ౧

మహాకీర్తిశాలివగు భరతుఁడా! దుఃఖంబు విడువుము. నీకు మంగళము గలుగుఁగాక. దశరథమహారాజునకుఁ జేయవలసిన యుత్తరక్రియం జేయుము. అని వసిష్ఠుఁడు భరతునకుఁ జెప్పెను. ౨

ధర్మవేత్తయగు భరతుఁడు వసిష్ఠునిమాటలువిని కొంతధైర్యంబుగొంది తండ్రికిఁ జేయవలసిన ప్రేతకార్యము లన్నింటిని గావించెను. ౩

భరతుఁడు తైలద్రోణియందుండి యొత్తి నేలం బెట్టఁబడి ముఖంబునఁ బసుపువన్నె మగుచు నిద్రలోయినట్లున్న దశరథమహారాజు కళేబరంబును నానావిధమణులచే నలంకృతంబయిన యుత్తమశయనంబున నునిచి యంతఁ బరమదుఃఖితుఁడై రోదనంబు చేసెను. ౪,౫

దశరథమహారాజా! నేను దూరదేశమున నుండునప్పుడు ధర్మజ్ఞుఁడగు రాముని మహాబలుఁడగు లక్ష్మణునిమనసులో నేమియుంచుకొని వనంబునకుఁ బంపినావు? నీయభిప్రాయ మేమి? ౬

దశరథమహారాజా! అందఱకును సుఖకరంబులగు కార్యములు చేయు నట్టి పురుషశ్రేష్ఠుఁడగు రాముని విడిచి పరమదుఃఖితులమయియున్న మమ్ము విడిచి నీ వెచ్చటికిఁ బోయెదవు? ౭

యోగక్షేమం తు తే రాజన్! కోఽస్మి న్కల్పయితా పురే,
త్వయి ప్రయాతే స్వస్తాత! రామే చ వన మాశ్రితే. ౬
విధవా పృథివీ రాజన్! త్వయా హీనా న రాజతే,
హీనచన్ద్రేవ రజనీ నగరీ ప్రతిభాతి మా. ౯

ఏవం విలపమానం తం భరతం దీనమానసమ్,
అబ్రవీ ద్వచనం భూయో వసిష్ఠ స్తు మహామునిః. ౧౦
ప్రేతకార్యాణి యా న్యస్య కర్తవ్యాని విశాంపతేః,
తా న్యవ్యగ్రం మహాబాహో! క్రియన్తా మవిచారితమ్. ౧౧

త థేతి భరతో వాక్యం వసిష్ఠ స్యాభిపూజ్య తత్,
ఋత్విక్పురోహితాచార్యాం స్త్వరయామాస సర్వశః. ౧౨
యే త్వగ్నయో నరేన్ద్రస్య చాగ్న్యగారా ద్బహిష్కృతాః,
ఋత్విగ్భి ర్యాజకై శ్చైవ తేఽగ్నీ న్తు యథావిధి. ౧౩
శిబికాయా మథారోప్య రాజానం గతచేతసమ్,
బాష్పకణ్ఠా విమనస స్తే మూహుః పరిచారకాః. ౧౪

హిరణ్యం చ సువర్ణం చ వాసాంసి వివిధాని చ,
ప్రకిరన్తో జనా మార్గం నృపతే రగ్రతో యయుః. ౧౫

చన్దనాగరునిర్యాసాన్ సగళం పద్మకం తథా,
దేవదారూణి చాహృత్య క్షేపయన్తి తథాఽపరే. ౧౬
గన్ధా నుచ్చావచాం శ్చాన్యాం స్తత్ర గత్వాఽథ భూమిపమ్,
తతస్సంవేశయామాసు శ్చితామధ్యే తమృత్విజః. ౧౭

నాయనా! దశరథమహారాజా! నీవుమృతుఁడవై దివి రాముఁడడవికిఁ బోయెను. ఇంక నీరాజ్యంబునకు నెవ్వరు యోగక్షేమంబులు సేయుదురు?ర

దశరథమహారాజా! నీవు లేకుండుటవలన నీభూమి విధవయయి ప్రకాశింపకున్నది. నీవు లేకుండుటవలన నీపట్టణము చంద్రుఁడులేని రాత్రివలె నున్నది. అని భరతుఁడు విలపించెను. ౯

అంత వసిష్ఠమహాముని యట్లు విలపించుచు దీనచేతనుఁడై యున్న భరతుంజూచి మరల నిట్లని చెప్పెను. ౧౦

మహాబాహుఁడవగు భరతుఁడా! దశరథమహారాజున కిప్పుడు ప్రేతకార్యంబు లేమి సేయుచలయునో ఆలస్యంబు సేయక వానినన్నింటిని గావింపుము అని వసిష్ఠుఁడు భరతునకుఁ జెప్పెను ౧౧

భరతుఁడు వసిష్ఠుఁడు చెప్పినందుకు ఆలాగేయనిచెప్పి ఋత్విజులను పురోహితుల నాచార్యులను శీఘ్రముగా రావింపుఁడని త్వరపఱచెను. ౧౨

లోపల శవంబుండుటవలన బైట నుంచఁబడియున్న యగ్నిహోత్రంబులను ఋత్విజులను పురోహితులను దెచ్చిరి. ౧౩

అంతఁ బరిచారకులు మృతుఁడయిన దశరథమహారాజుకళేబరంబును బల్లకియం గుంచి పరమదుఃఖితులయి కన్నీళ్లు గార్చుచు మోసికొని పోయిరి ౧౪

జనులు వెండినాణెములను బంగారునాణెములను నానావిధములగు వస్త్రములను మార్గంబున వెదఁజల్లుచు దశరథమహారాజునకు ముందు నడచిరి. ౧౫

ఆట్లు మతికొందఱు చందనాగరుచూర్ణంబులను గుగ్గిలమును చల్లుచు ధూపంబులు వేయుచు పద్మచూర్ణమును దేవదారుచూర్ణంబును మఱియును నానావిధంబులగు గంధద్రవ్యంబులను జల్లుచుండిరి అంత సచ్చటికిఁ బోయి నపిదప ఋత్విజులు దశరథమహారాజుకళేబరంబును జితిపైఁ బరుండఁ బెట్టిరి. ౧౬,౧౭

తథా హ్యుతాశనం దత్త్వా జేపు స్తస్య త మృత్విజః,
జగుశ్చ తే యథాశాస్త్రం తత్ర సామాని సామగాః. ౧౮

శిబికాభి శ్చ యానై శ్చ యథార్హం తస్య యోషితః,
నగరా న్నిర్యయు స్తత్ర వృద్ధైర్గ పరినృతా స్తదా. ౧౯

ప్రసవ్యం చాపి తం చక్రుః ఋత్విజోఽగ్నిచితం నృపమ్,
స్త్రియు శ్చ శోకసంతప్తాః కౌసల్యా ప్రముఖా స్తదా. ౨౦

క్రౌఞ్చీనా మివ నారీణాం నినాద స్తత్ర శుశ్రువే,
ఆర్తానాం కరుణం కాలే క్రోశ న్తీనాం సహస్రశః ౨౧
తతో రుదన్త్యో వివశా విలప్య చ పునఃపునః,
యానేభ్య స్సరయూతీర మవతేరు ర్వ కాఙ్గనాః. ౨౨

కృతోదకం తే భరతేన సార్ధం
నృపాఙ్గనా మన్త్రిపురోహితా శ్చ,
పురీం ప్రవి శ్యాశ్రుపరీతనేత్రా
భూమా వశాహం వ్యసన న్త దుఃఖమ్. ౨౩

ఇతి శ్రీమదయోధ్యాకాణ్డే షట్స ప్తతితమ స్సర్గః. ౭౬.

స ప్తస ప్తతి తమ స్స ర్గః.

తతో దశాహేఽతిగతే కృతశౌచో నృపాత్మజః,
ద్వాదశేఽహని సమ్ప్రాప్తే శ్రాద్ధకర్మాణ్యకారయత్. ౧

బ్రాహ్మణేభ్యో దదౌ రత్నం ధన మన్నంచ పుష్కలమ్,

అట్లు భరతుఁడు దశరథమహారాజున కగ్నిహోత్రము నొసంగినపిదప ఋత్విజులు పైతృమేధికమంత్రంబులం బఠించిరి. అందు సామగులు యథాశాస్త్రంబుగా సామగానములు చేసిరి. ౧౮

అప్పుడు వృద్ధులు పరివేష్టింప నాదశరథునిభార్యలు యథాయోగ్యంబుగాఁ బల్లకీలను రథంబులను ఆరోహించి పట్టణంబుననుండి వెడలియుచ్చటికేతెంచిరి. ౧౯

అప్పుడు ఋత్విజులును దుఃఖితులయియున్న కౌసల్యాదిస్త్రీలను భరతుఁడును పెక్కుయోగంబులు చేసిన దశరథమహారాజునకు అప్రదక్షిణంబునుం గావించిరి ౨౦

అంత నప్పుడు కౌసల్యమొదలగుస్త్రీలు దుఃఖితులయి వేయివిధంబులఁ గ్రొంచపఱులుంబోలె మనోహరస్వరంబున రోదనంబు గావించిరి. ౨౧

అంత నుత్తమవనితలను నాకౌసల్యాదిస్త్రీలు అట్లు రోదనంబుసేయుచుఁ బరవశులయి మాటిమాటికి విలపించి రథాదివాహనంబుల నారోహించి సరయూనదికి వచ్చిరి ౨౨

రాజభార్యలను మంత్రులను పురోహితులును భరతునితోఁగూడ దశరథమహారాజున కుదకదానంబు గావించి పట్టణంబుఁ బ్రవేశించి కన్నీళ్లొలుక రోదనంబుగావింపుచు నేలపై శయనింపుచు నిట్లు పదినినంబులు నియమంబున నుండి ఆశౌచంబుఁ గడపిరి.

ఇది డెబ్బదియవఅవసర్గము.

డెబ్బదియేడవసర్గము.

అంత పదినినములు గడచినపిదప భరతుఁడు ఆశౌచంబు దీర్చుకొని పదునొకండవదినంబునం జేయవలసిన శ్రాద్ధకార్యంబులను బండ్రెండవనాటి శ్రాద్ధకార్యంబులను గావించెను. ౧

భరతుఁడప్పుడు బ్రాహ్మణులకు మణులను ధనమును అన్నమును

వాసాంసిచ మహార్హాణి రత్నాని వివిధాని చ. ౨

భాస్తికం బహుయుక్తంచ గాశ్చాపి శతశస్తదా,
దాసీదాసం చ యానం చ వేశ్మాని సుమహాన్తి చ. ౩
బ్రాహ్మణేభ్యో దదౌ పుత్రో రాజ్ఞస్తస్యార్థ్వదైహికమ్,

తతస్తు ప్రభాతసమయే దివసేఽథ తృతీయదశే. ౪
విలలాప మహాబాహు ర్భరత శ్శోకమూర్ఛితః,
శత్రుఘ్నపిహితకర్ణ స్తు శోధనార్థ ముపాగతః. ౫
చితామూలే పితు ర్వాక్య మిద మాహ సుదుఃఖితః,

తాత! యస్మి న్నివేసృష్టోఽహం త్వయా భ్రాతరి రాఘవే. ౬
తస్మి న్వనం ప్రవ్రజితే మూన్యే త్యక్తోఽస్మ్యహం త్వయా,

యస్యా గతి రనాథాయాస్తి పుత్రస్తి ప్రవ్రాజితో వనమ్. ౭
తా మమ్బాం తాత! కౌసల్యాం త్యక్త్వా త్వం క్వగతోనృప!,

దృష్ట్వా భస్మారుణం తచ్చ దగ్ధాస్థి స్థానమణ్డలమ్. ౮
పితు శ్శరీరనిర్వాణం నిష్టప నిషసాద సః,

స తు దృష్ట్వా రుదన్ దీనస్తి పపాత ధరణీతలే. ౯
ఉత్థాప్యమాన శ్శత్రుఘ్న్య యత్నధ్వజ ఇవ చ్యుతః,
అభిపేతు స్తత స్సర్వే త మన్యమాత్యా శ్శుచివ్రతమ్. ౧౦
అన్తకాలే నిపతితం యయాతి మృషయో యథా,

ఉత్తమవస్త్రంబులను మణియు నానావిధంబులగు నుత్తమపదార్థంబులను బుష్కలంబుగా నొసంగెను. 2

భరతుఁడు మణియు నప్పుడు చాగంబులసమూహమును వెండిని గోవులను దాసీజనంబులను దాసజనంబులను వాహనంబులను విశాలంబులగు గృహంబులను దశరథునిపరలోక క్రియ నుద్దేశించి బ్రాహ్మణులకుఁ బుష్కలంబుగా నొసంగెను 3

అంతఁ బదుమూఁడవదినంబు ప్రాతఃకాలంబున భరతుఁడు ఆస్థిసంచయనార్థమయి దహనప్రదేశంబుసకునచ్చి పరమదుఃఖితుఁడయి పేరెలుంగున రోదనంబుఁ జేసెను. 4,5

ఆట్లు భరతుఁడు పరమదుఃఖితుండై తండ్రిచితియొద్ద నీమాటలం జెప్పుకొనుచు రోదనంబు చేసెను.

నాయనా! నీవు నన్ను ఎవ్వరి కప్పగించి పోవలయునో అట్టినాయన్న రాముఁడును అడవికిఁ బోయినాఁడే! ఇట్లు నన్ను దిక్కులేనిచోట విడిచి పోతివి. 6

మహారాజుఁడవగు నాయనా! అనాథయగు కౌసల్య కొడుకును రాముని పనంబుననుఁ బంపి ఆబిడను దిక్కులేనిదానిఁగాఁ జేసితివే! నీవుగూడ నాబిడను విడిచి యెచ్చటికిఁ బోతివి? అని భరతుఁడు రోదనంబుఁ జేసెను.

ఆభరతుఁడట్లు కాలి యొట్టిగానున్నదియు, దగ్ధములయిన యస్థులు గలదియు, మండలాకారమయినదియు, తండ్రిశరీరమును దగ్ధముగావించిన దియు నగు నాచితిం జూచి గట్టిగా నఱచుచు రోదనంబుఁ జేసెను. 7

భరతుఁడట్లు దీనుఁడై రోదనంబు సేయుచు ఇంద్రధ్వజము పగ్గము లచేఁ బైకెత్తఁబడుచుఁ గొంచెము తప్పి జాటి నేలం బడునట్లు నేలం బడెను.

అంత నాభరతుని మంత్రులు మొదలగువారలు భరతుఁడు పడుటను జూచి యతనిలేవనెత్తుటకై పుణ్యోదయంబునం బడినయయాతిని లేవనెత్తుటకు ఋషులుంబోలె నతనితోఁగూడ వ్రాలిరి 10

శత్రుఘ్నం చాపి భరతం దృష్ట్వా శోకపరివ్లుతమ్. ౧౧
విసంజ్ఞో న్యపత ద్భూమౌ భూమిపాల మనుస్మరన్,
ఉన్మత్త ఇవ నిశ్చేతా విలలాప సుదుఃఖితః. ౧౨
స్మృత్వా పితు ర్గుణాజ్ఞాని తానితాని తథాతథా,
మన్థరాప్రభవ స్స్త్రీవ్యగ్ర కైకేయీగ్రాహసంకులః. ౧౩
వరదానమయో ఽమ్భోభ్యో ఽముజ్జయ చ్ఛోకసాగరః,

సుకుమారం చ బాలం చ సతతం లాలితం త్వయా. ౧౪
క్వ తాత! భరతం హిత్వా విలప న్తం గతో భవాన్,

సను భోజ్యేషు వాసేషు వస్త్రే ష్వాభరణేషు చ ౧౫
ప్రవారయసి నస్సర్వాం స్తన్నః కో ఽస్యగ కరిష్యతి,

అవదారణకాలేతు పృథివీ నావదీర్యతే. ౧౬
యా విహీనా త్వయా రాజ్ఞా భర్త్రాజ్ఞేన మహాత్మనా,

పితరి స్వర్గ మాపన్నే రామే చారణ్య మాశ్రితే. ౧౭
కిం మే జీవితసామర్థ్యం ప్రవేక్ష్యామి హుతాశనమ్,

హీనో భ్రాత్రా చ పిత్రాచ శూన్యా మిక్ష్వాకుపాలితామ్. ౧౮
అయోధ్యాం న ప్రవేక్ష్యామి ప్రవేక్ష్యామి తపోవనమ్,

తయో ర్విలపితం శ్రుత్వా వ్యసనం చాన్వవేక్ష్య తత్. ౧౯
భృశ మార్తతరా భూయ స్సర్వ ఏ వానుగామినః,

శత్రుఘ్నుఁడును భరతుఁడట్లు దుఃఖితుఁడై నేలం బడుటను జూచి తండ్రిం దలంచుకొని పరమదుఃఖితుఁడై మైమఱచి నేలం బడెను. ౧౧

ఆశత్రుఘ్నుఁడు అయ్యో తండ్రిగుణంబులను అవయవంబులను దలంచుకొని పరమదుఃఖితుఁడై మైమఱచి యున్నతునియట్లు రోదనంబు చేసెను. మంథరవలనం బుట్టినదియుఁ గైకేయియను మొసలిగలదియు పరదారసమను జలముగలదియు తీవ్రంబును నక్షోభ్యంబునగు దుఃఖసముద్రంబున మునింగినాము ౧౩

నాయనా! నీచేత నెల్లప్పుడు నుపలాలింపఁబడుచున్న వాఁడను సుకుమారశరీరుఁడను బాలుఁడునగు భరతుఁడు రోదనంబు సేయుచుండఁగా నీ వతని విడచి యెచ్చటికిఁ బోయియున్నావు ?. ౧౪

అయ్యా ! భోజ్యపదార్థములయందును భోగద్రవ్యములయందును వస్త్రంబులయందును ఆభరణములయందును మీ కెద్ది యిష్టమో దానిం దీసికొనుఁడని నిర్బంధముగా మా కిష్టమయినదాని మేమే దీసికొనునట్లు చేయుచుందురుగదా ? అట్లు మా కింక నెవ్వరుచేయుచుగురు ? ౧౫

ధర్మజ్ఞుఁడవు మహోత్సుఁడవు రాజవు నగు నిన్ను విడిచియుఁ బగిలిపోకున్నది కావున నీభూమి ప్రళయకాలమునంగాని బగులదని తోఁచుచున్నది. ౧౬

తండ్రివగు నీవు మృతిఁబొంది రాముఁడును వనంబునకుఁ బోయినపిదప నాకు జీవించియుండుటకు సామర్థ్యంబులేదు. అగ్నిహోత్రంబుఁజొచ్చియుయినం ప్రాణంబులు విడిచెదను. ౧౭

ఇట్లు అన్నను దండ్రిని విడిచి పాడుపడియున్న యిక్ష్వాకుపరిపాలితంబగు సయోధ్యాపట్టణంబునం జేసెంతమాత్రము ప్రవేశింపను. తపోవనంబునకుఁ బోయి తపంబు చేసికొనెదను అని శత్రుఘ్నుఁడు రోదనంబుచేసెను.

ఆభరతశత్రుఘ్నులట్లు రోదనంబు సేయుటను ఆదుఃఖంబునుం జూచి వారివెంబడివచ్చినవార లందఱు మరల మహాదుఃఖంబు నొంది విలపించిరి. ౧౮

తతో విష్ణో ర్విశ్రాన్తౌ శత్రుఘ్న భరతా వుభౌ. ౩౦
ధరణ్యాం సంవ్యవేష్టేతాం భగ్నశృఙ్గౌ వి వర్షభౌ,
తతస్స ప్రకృతిమా నైర్వ్యగ్ర పితు రేషాం పురోహితః. ౩౧
వసిష్ఠో భరతం వాక్య ముత్థాప్య తి ముువాచ హ,

త్రయోదశో ఽయం దివసస్స పితు ర్వృత్తస్య తే విభో! ౩౨
సావశేషాస్థినిచయే కి మిహా స్థాం విలమ్బసే,

త్రీణి ద్వంద్వాని భూ తేషు ప్రవృత్తా న్యవిశేషతః. ౩౩
తేషు చాపరిహా ర్యేషు నైవం భవితు మర్హసి,

సుమన్త్ర శ్చాపి శత్రుఘ్న ముత్థా ప్యాభిప్రసాద్య చ. ౩౪
శ్రావయామాస తత్త్వజ్ఞ స్సర్వభూతభవాభవమ్,

ఉత్థితౌ చ నరవ్యాఘ్రౌ ప్రకాశేతే యశస్వినౌ. ౩౫
వర్షాతపపరిక్లిన్నౌ పృథ గిన్ద్రధ్వజా వివ,
సాశ్రూణి పరిమృజ్యన్తౌ రక్తాక్షౌ దీనభాషిణౌ. ౩౬
అమాత్యా స్త్వరయన్తి స్మ తనయౌ చాపరాగ్ని క్రియాః.

ఇతి శ్రీమదయోధ్యాకాణ్డే సప్తసప్తతితమ స్సర్గః. ౭౭.

అంత నాభరతశత్రుఘ్నులు ఇర్వురును దుఃఖితులయి విలపించి విలపించి యలసటనొంది కొమ్ములు విఱిగిన వృషభంబులవలె నేలం బడి పొరలిరి.

అంతఁ బ్రశస్తంబగు స్వభావంబుగలవాఁడును సర్వజ్ఞుఁడును దశరథమహారాజపురోహితుఁడునగు వసిష్ఠుఁడు నేలం బొరలుచున్న భరతుని లేవనెత్తి యిట్లని చెప్పెను. ౨౧

ప్రభుఁడవగు భరతుఁడా! నితండ్రి చనిపోయి యిది పదుమూఁడవ దినము. ఇంకను అస్థిసంచయనము కొఱఁతపడియున్నది. అట్లుండఁగా నీ విచ్చట జాగునేయుచున్నా వేల? ౨౨

తుత్పిపాసలు, శోకమోహాములు, జరామరణములు ఇవిమూఁడును సమస్తప్రాణులకును గలవు. ఇవిలేనిప్రాణి యేదియుఁ లేదు. అనివార్యములగువీనిని గుఱించి నీయట్టివాఁడు మూఢునియట్లు దుఃఖింపఁ దగదు. అని వసిష్ఠుఁడు భరతునకుం జెప్పెను. ౨౩

అంత సమస్తతత్త్వంబుల నెఱింగినట్టి సుమంత్రుఁడు శత్రుఘ్నుని లేవనెత్తి మంచిమాటలం దేర్చి "సమస్తభూతములకును జన్మమరణంబులు స్వాభావికంబులు వానిని వారింప నలవిగాదు కావున నిప్పుడు దుఃఖించుటచే నేమియుఁ నుపయోగంబు లేదు" అని బోధించెను. ౨౪

ప్రశస్తంబగు కీర్తిగల పురుషశ్రేష్ఠులగు భరతశత్రుఘ్నులలేచి ఇర్వాతపంబులకు గానిలియున్న యింద్రధ్వజంబులవలెఁ బ్రకాశించుచుండిరి. ౨౫

అంత మంత్రులును కన్నీళ్లు తుడుచుకొనుచు నెట్టనికన్నులతో దీనస్వరంబున మాటలాడుచున్న భరతశత్రుఘ్నులను శీఘ్రముగా నపరక్రియలం జేయుండని వేగిరపఱిచిరి. ౨౬

ఇది డెబ్బదియేడవసర్గము.

అష్టసప్తతితమ స్సర్గః

అథ యాత్రాం సమీహన్తం శత్రుఘ్నో లక్ష్మణానుజః,
భరతం శోకసన్తప్త మిదం వచన మబ్రవీత్. ౧

గతి ర్య స్సర్వభూతానాం దుఃఖే కిం పున రాత్మనః,
సరామ స్సత్త్వసమ్పన్నః స్త్రియా ప్రవ్రాజితో వనమ్. ౨

బలవా న్వీర్యసమ్పన్నో లక్ష్మణో నామ యోఽప్యసౌ,
కిం న మోచయతే రామం కృతా స్య పితృనిగ్రహమ్. 3

పూర్వ మేవ తు నిగ్రాహ్య స్సమవేక్ష్య నయానయౌ,
ఉత్పథం య స్సమారూఢో రాజానార్య ఏణాంగతః. ౪

ఇతి సమ్భ్రమమాణే తు శత్రుఘ్నే లక్ష్మణానుజే,
ప్రాదా ద్వేఽభూత్తదా కుబ్జా సరా ద్భరణభూషితా. ౫

లిప్తా చన్దనసారేణ రాజవస్త్రాణి బిభ్రతీ,
వివిధం వివిధై స్తై స్తై ర్భూషణై శ్చ విభూషితా. ౬

మేఖలాదామభి శ్చిత్రై ర్వన్యై శ్చ శుభభూషణైః,
బభాసే బహుభి ర్బద్ధా రజ్జుబ ద్ధేవ వానరీ. ౭

డెబ్బదియెనిమిదవసర్గము.

అటుపిమ్మట లక్ష్మణునితమ్ముఁడగు శత్రుఘ్నుఁడు గృహంబునకుఁ బోయినవెనుక రామునియొద్దకుఁ బోఁగోరుచున్న దుఃఖితుఁడగు భరతుం జూచి యిట్లని చెప్పెను. ౧

దుఃఖంబు గలుగుచప్పుడు సమస్తప్రాణులకును దుఃఖంబుఁ బోఁగొట్టి తోనుంబు గలుగఁజేయుంజాలినట్టి రాముఁడు తనకష్టంబుఁ బోఁగొట్టుకొనఁ జాలుననిచెప్పనేల? ఆట్టిమహాబలశాలియగు రాముఁడు ఒకస్త్రీచేత నడవికిఁ బంపఁబడినాఁడు! ౨

రాముఁడు సరే యపకీర్తిభయంబునఁదండ్రిమాటకు లోఁబడియుండునుగాక! మహాబలపరాక్రమశాలియగువాఁడు లక్ష్మణుఁడని యొక్కఁడున్నాఁడే, ఆతఁడయినను దండ్రిని నిగ్రహించి రామునివనంబునకుఁ బంపకుండునట్లు ఎందులకుఁ జేయలేదు? ౩

దుష్టురాలగు కైకేయి చెప్పినమాటను విని దుర్భాగ్యంబునం బ్రవృత్తుఁడై యున్న దశరథమహారాజును న్యాయాన్యాయంబులం బరిశీలించి యిట్టి యనర్థము సంభవించుటకుమున్నె నిగ్రహింపవలసియుండెను అని శత్రుఘ్నుఁడు భరతునితోఁ జెప్పెను. ౪

లక్ష్మణుని తమ్ముఁడగు శత్రుఘ్నుఁడు ఇట్లు మాటలాడుచుండఁగానే మంథర అప్పుడు సమస్తాభరణాలంకృతయయి, దైవవశంబున నాభరతశత్రుఘ్నులున్న యింటితూర్పుతట్టువాకిలియొద్దకు వచ్చెను. ౫

ఆప్పుడు మంథర యుత్తమంబగు చందనంబుఁ బూసికొని రాజయోగ్యంబులగు వస్త్రంబులు ధరించి నానావిధంబులగు నత్యుత్తమభూషణంబులు ధరించి యెంతయుఁ గోప్పచుండినది. ౬

మంథర మణియు నానావర్ణంబులగు మొలనూళ్లచేతను మణియుఁ బెక్కు భూషణంబులచేతం గట్టఁబడి త్రాటం గట్టినకోఁతివలెఁ బ్రకాశించుచుండినది. ౭

తాం సమీక్ష్య తదా దాస్థాం సుభృశం పాపకారిణీమ్,
గృహీత్వాఽకరుణాం కుబ్జాం శత్రుఘ్నాయ న్యవేదయత్. ౪
యస్యాగకృతే వనే రామో న్యస్తదేహా చ వగ పితా,
సేయం పాపా నృశంసా చ తస్యాగకురు యథామతి. ౯

శత్రుఘ్న శ్చ తదాజ్ఞాయ వచనం భృశదుగఖితః,
అన్తగపురచరా న్సర్వా న్ని ర్యువాచ ధృతవ్రతః. ౧౦

తీవ్ర ముత్పాదితం దుగఖం భ్రాతృణాం మే తథా పితుః,
యయా సేయం నృశంసస్య కర్మణగ ఫల మశ్నుతామ్. ౧౧

ఏవ ముక్త్వా తు తేనాఽశు సఖీజనసమావృతా,
గృహీతా బలన తూ కుబ్జా సా త ద్గృహ మనాదయత్. ౧౨

తత స్సుభృశస న్తప్త స్తస్యా స్సర్వ స్సఖీజనః,
క్రుద్ధ మాజ్ఞాయ శత్రుఘ్నం విపలాయత సర్వశః. ౧౩
ఆమన్త్రయత కృత్స్న శ్చ తస్యా స్సర్వసఖీజనః,
యథాఽయం సముపక్రాన్తో నిశ్శేషా న్నగ కరిష్యతి. ౧౪

సానుక్రోశాం వదాన్యాంచ ధర్మజ్ఞాం చ యశస్వినీమ్,
కౌసల్యాం శరణం యామ సా హి నోఽస్తు ధ్రువా గతిః. ౧౫

స చ రోషేణ తామ్రాక్ష శ్శత్రుఘ్న శ్శత్రుతాపనః,
విచకర్ష తదా కుబ్జాం క్రోశ న్తీం ధరణీతలే. ౧౬

ఆప్పుడు ద్వారపాలకులు మహాపాపిష్ఠురాలునునిర్దయురాలునగునామం థరం జూచి దానిం బట్టుకొని శత్రుఘ్నున కప్పగించిరి. ౪

ఎవ్వతెవలన రాముఁడడవికిఁబోయెనో మీతండ్రి దశరథమహారాజును మృతుఁడయ్యెనో ఆట్టిపాపిష్ఠురాలును, క్రూరురాలును ఈమంథరే ఈబిడకు నీమనసునకు ఇచ్చినటు శిక్షచేయుమూ. అని ద్వారపాలకులు శత్రుఘ్నునకుఁ జెప్పిరి. ౯

వ్రతనియమంబు గలశత్రుఘ్నుఁడు ద్వారపాలకులు చెప్పినమాటను విని పరమదుఃఖితుఁడై యంతఃపురంబున నున్నవారిల నందఱిం జూచి యిట్లని చెప్పెను. ౧౦

ఎవ్వతెనలననాయన్నలకును తండ్రికిని ఇట్లు తీవ్రదుఃఖంబు గలిగినదో ఆట్టి యీమంథర తనక్రూరకార్యమునకుం గల్గుఫలము నిప్పు డనుభవించుఁగాక! అని శత్రుఘ్నుఁడు చెప్పెను. ౧౧

అంత శత్రుఘ్నుఁడిట్లు చెప్పి చెలిక త్తెలచేఁ బరివేష్టింపఁబడియున్న మంథరను బలాత్కారంబునం బట్టుకొనఁగానే యాబిడ యాగృహం బంతయు ధ్వనించునట్లుగట్టిగా నఱచినది. ౧౨

అంత నామంథరచెలిక త్తెలందఱు శత్రుఘ్నుఁడు క్రుద్ధుఁడై యుండుటం జూచి పరమదుఃఖితులయి నానావిధంబులం బాతిరి. ౧౩

ఆమంథరచెలిక త్తెలందఱు నిట్లని యాలోచించుకొనిరి.

ఈశత్రుఘ్నుని యారంభంబుఁ జూడఁగా నితఁడు మనల నందఱ నిశ్శేషంబుగా వధించునట్లుది. ౧౪

దయగలదియు మధురముగా మాటలాడునదియు ధర్మజ్ఞయు మహాకీర్తిశాలినియు నగుకౌసల్యను శరణుఁ జొత్తము. ఆబిడయే మనలం గాపాడగలదు. అని యామంథరచెలిక త్తెలు పరస్పరము నాలోచించుకొనిరి. ౧౫

అంత శత్రువులం దపింపఁ జేయునట్టి శత్రుఘ్నుఁడు కోపంబునఁ గన్నుల నెఱ్ఱఁజేసి గుఱ్ఱ రోదనంబు సేయుచున్న మంథరను నేలం బడ వైచి యీడ్చుకొనిపోయెను. ౧౬

తస్యా హ్యాకృష్యమాణాయా మన్థరాయా స్తతస్తతః,
చిత్రం బహువిధం భాణ్డం పృథివ్యాం తద్వ్యశీర్యత. ౧౭
తేన భాణ్డేన సంస్తీర్ణం శ్రీమ ద్రాజనివేశనమ్,
అశోభత తదా భూయ శ్శారదం గగనం యథా. ౧౮

స బలీ బలవ తో ర్ధా ద్ధృహీత్వా పురుషర్షభః,
కై కేయీ మభినిర్భర్త్స్య బభాషే పరుషం వచః. ౧౯

తై ర్వాక్యై ర్వరుషై ర్దుష్టై ర్దుష్టా కై కేయీ భృశదుఃఖితా,
శత్రుఘ్నభయసన్త్రస్తా పుత్రం శరణ మాగతా. ౨౦

తాం ప్రేక్ష్య భరతక్రుద్ధం శత్రుఘ్న మిద మబ్రవీత్,
అవధ్యా స్సర్వభూతానాం ప్రమదా దీప్యతా మితి. ౨౧

హన్యా మహ మిమాం పాపాం కై కేయీం దుష్టచారిణీమ్,
యది మాం ధార్మికో రామో నానుయే న్నాతృఘాతకమ్.

ఇమా మపి హతాం కుబ్జాం యది జానాతి రాఘవః,
త్వాం చ మాం చ హి ధర్మాత్మా నాభిభాషిష్యతే ధ్రువమ్. ౨౩

భరతస్య వచ శ్శ్రుత్వా శత్రుఘ్నో లక్ష్మణానుజః,
న్యవర్తత తతో రోషా త్తాం ముమోచ చ మన్థరామ్. ౨౪

నా పాపమూలే కై కేయ్యా స్సన్థరా నిపపాత హ,
నిశ్శ్వస్య సీ సుదుఃఖార్తా కృపణం విలలాప చ. ౨౫

శత్రుఘ్నుఁడట్లు మంథరం బట్టి యీడ్వఁగానే యప్పు డామంథర యొడలిపైనున్న నానావిధంబులగు భూషణంబులు నేలపై రాలినవి. ౧౬

అప్పుడు ఆభూషణంబులు రాలియుండుటంజేసి కాంతిమంతంబగు రాజగృహంబంతయు శరదృతువునంగు స్వచ్ఛనక్షత్రంబులతోఁ గూడి యుండు నాకాశంబువలె మిక్కిలియుఁ బ్రకాశించినది. ౧౭

పురుషశ్రేష్ఠుఁడును బలవంతుఁడునగు నాశత్రుఘ్నుఁడు పతిమకోపం బున బలాత్కారముచే నామంథరం బట్టుకొని యీడ్చిడను విడిపింప వచ్చిన కైకేయి నదలించి పరుషంబులగు మాటలం దిరస్కరించెను. ౧౮

కైకేయి శత్రుఘ్నుఁడు చెప్పినపరుషవచనంబులకుం బరమదుఃఖిత యయి శత్రుఘ్నుఁడేమిసేయునోయని మిక్కిలియు భయము నొంది తన కొడుకును భరతుని శరణు చొచ్చినది. ౧౯

అంత భరతుఁడాకైకేయిపాటుం జూచి శత్రుఘ్నుఁడు క్రుద్ధుఁడై యుండుటఁ జెఱంగి యతనిం జూచి "సమస్తప్రాణులయందును స్త్రీలం జంపరాదు; కావున ఓర్పు చెచ్చుకొనుము" అని యీమాటం జెప్పెను. ౨౧

ధార్మికుఁడగురాముఁడు మాతృఘాతకుఁడని నన్ను నిందింపకుండునేని నేనే పాపిష్ఠురాలను దుష్టురాలు సగు నీకైకేయిం జంపివేయుదును. అతఁడట్లు సేయఁడు. నాముఖమైనం జూడఁడు. ౨౨

రాముఁడు ఈమంథరనైనను మనము చంపినట్లు వినునేని భ్రాతృఁడు కావున స్త్రీవధగావించితిమని నీతోఁగాని నాతోఁగాని యెంతమాత్రము మాటలాడఁడు. ఇది నిశ్చయము. అని భరతుఁడు శత్రుఘ్నునకుఁ జెప్పెను.

లక్ష్మణునితమ్ముఁడగు శత్రుఘ్నుఁడు భరతునిమాటను విని యంతఁ గోపంబు చాలించి యామంథరను విడిచిపెట్టెను. ౨౪

అంత నామంథర కైకేయిపాదంబులఁబడి పరమదుఃఖితయయి నిట్టూర్పువుచ్చుచు రోదనంబుచేసెను. ౨౫

శత్రుఘ్నవిషయే పవిమూఢసంజ్ఞాం
సమీక్ష్య కుబ్జాం భరతస్య మాతా,
శనై స్సమాశ్వాసయ దార్తరూపాం
క్రౌఞ్చీం విలగ్నా మివ వీక్షమాణామ్. ౨౬

ఇతి శ్రీమదయోధ్యాకాణ్డేఽష్టసప్తతితమ స్సర్గః, ౭౮.

ఏ కో నా శీ తి త మ స్స ర్గః.

తతః ప్రభాతసమయే దివసే చ చతుర్దశే,
సమేత్య రాజకర్తారో భరతం వాక్య మబ్రువన్. ౧
గతో దశరథ స్స్వర్గం యో నో గురుతరో గురుః,
రామం ప్రవ్రాజ్య వై జ్యేష్ఠం లక్ష్మణం చ మహాబలమ్. ౨
త్వ మద్య భవనో రాజా రాజపుత్ర! మహాయశాః!,
సజ్గత్యా నాపరాధ్నోతి రాజ్య మేత దనాయకమ్. ౩

అభిషేచనికం సర్వ మిద మాదాయ రాఘవ!,
ప్రతీక్షతే త్వాం స్వజన శ్శ్రేణయ శ్చ నృపాత్మజ!. ౪

రాజ్యం గృహాణ భరత! పితృపై తామహం ధ్రువమ్,
అభిషేచయ చాత్మానం పాహి చాస్మా న్నరర్షభ!. ౫

అభిషేచనికం భాణ్డం కృత్వా సర్వం ప్రదక్షిణమ్,
భరత స్తం జనం సర్వ మి త్యువాచ ధృతవ్రతః. ౬

భరతునితల్లియగు కైకేయి శత్రుఘ్నుఁడు పట్టియాడ్చుటచే మూర్ఛితయయి బలలోఁ దగులుకొని భయంబున నలుదిక్కులం జూచుచున్న క్రొంచపక్షివలెఁ బరమదుఃఖితయయి రోదనంబు సేయుచున్న మంథరంజూచి యాబిడను మెల్లమెల్లఁగా నాశ్వాసించెను. ౩౬

ఇది డెబ్బదియొకనిమిదవసర్గము.

డెబ్బదితొమ్మిదవసర్గము.

అంత బదునాల్గవదినంబుప్రాతఃకాలంబున రాజునకుఁ బట్టాభిషేకము సేయువార లందఱు వచ్చి భరతుం జూచి యిట్లని చెప్పిరి. ౧

మనకుఁ బరమగురువైన దశరథమహారాజు జ్యేష్ఠపుత్రుఁడగు రాముని, మహాబలుఁడగు లక్ష్మణుని వనంబునకుం బంపి తానును మృతిఁ బొందెను.

మహాబలశాలివయిన రాజపుత్రుఁడవగు భరతుఁడా! ఇప్పుడు నీవు మాకురాజ వగుము. ఈరాజ్యం బింతవఱకు నానాయకంబయ్యె, దైవయోగంబున జనులు పరస్పరము హింసించుకొనకున్నారు గాని వేఱుకాదు, కావున జాగు సేయక నీవు పట్టాభిషిక్తుండ వగుము. ౩

రాఘవకులోద్భవుఁడవగు భరతుఁడా! పట్టాభిషేకమునకుఁ గావలసిన పదార్థంబుల నన్నింటిని దీసికొని మంత్రులు మున్నగువారలును, బట్టణంబున నుండుజనులును నీ కెదురునూచుచున్నారు. ౪

పురుషశ్రేష్ఠుఁడవగు భరతుఁడా! తండ్రితాతలనాఁటనుండి పరంపరాక్రమంబునవచ్చినదియు స్థిరంబునగు రాజ్యంబును గ్రహించి, పట్టాభిషేకంబు గావించుకొని మాబోంట్ల నందఱం గాపాడుము. అని రాజాభిషేకము సేయువారలు భరతునికిం జెప్పిరి. ౫

భరతుఁడు తననియమంబు వదలక పట్టాభిషేకంబునకై సంపాదింపఁబడియున్న పదార్థంబుల నన్నింటికిని బ్రదక్షిణంబుఁ గావించి, రాజాభిషేకకర్తలగు నాపురుషుల నందఱం జూచి యిట్లని చెప్పెను. ౬

జ్యేష్ఠస్య రాజతా నిత్య ముచితా హి కులస్య నః,
నై వం భవన్తో మాం వక్తు మర్హన్తి కుశలాజనాః. ౭

రామ పూరోవ్ హి నో భ్రాతా భవిష్యతి మహీపతిః,
అహం త్వరణ్యే వత్స్యామివర్షాణి నవ పఞ్చ చ. ౮
యుజ్యతాం మహతీ సేనా చతురఙ్గమహాబలా,
ఆనయిష్యా మ్యహం జ్యేష్ఠం భ్రాతరం రాఘవం వనాత్. ౯

అభిషేచనికం చైవ సర్వ మేత దుపస్కృతమ్,
పురస్కృత్య గమిష్యామి రామహేతో ర్వనంప్రతి. ౧౦

త త్రైవ తం నరవ్యాఘ్ర మభిషిచ్య పురస్కృతమ్,
ఆనేష్యామి తు వై రామం హవ్యవాహ మివాధ్వరాత్.౧౧

న సకామాం కరిష్యామి స్వా మిమాం మాతృగన్ధినీమ్,
వనే వత్స్యా మ్యహం దుర్గే రామో రాజా భవిష్యతి. ౧౨

క్రియతాం శిల్పిభిః పన్థా స్సమాని విషమాణి చ,
రక్షిణ శ్చానుసంయాన్తు పథి దుర్గవిచారకాః. ౧౩

ఏవం సమ్భాషమాణం తం రామహేతో ర్మహాత్మజమ్,
ప్రత్యువాచ జన స్సర్వ శ్శ్రీమదాక్యం మనుత్తమమ్. ౧౪
ఏవం తే భాషమాణస్య పద్మా శ్రీ రుపతిష్ఠతాత్,

మావంశంబున జ్యేష్ఠుఁడు రాజగుటయేకదా యుక్తము! అట్లుండుట వలన సమస్తమును దెలిసినవట్టి మీరు నన్నుఁ జూచి యిట్టిమాట లాడం దగదు. ౭

మాకు జ్యేష్ఠభ్రాతయగు రాముఁడే రాజు కావలయును. నేను అతనికి బదులుగాఁ బదునాలుగుసంవత్సరంబులు వనంబున నుండెదను. ౮

నేను వనంబునకుఁ బోయి నాజ్యేష్ఠభ్రాతయగు రామునిం దోడ్కొని వచ్చెదను. చతురంబలంబులతోఁ గూడిన గొప్పసేనను రావింపుఁడు. దానితోఁగూడఁ బోయెదను. ౯

ఇప్పుడు పట్టాభిషేకంబునకై సంపాదించియున్న పట్టాభిషేకోపయుక్త ద్రవ్యంబుల నన్నింటిని, రామపట్టాభిషేకంబునకై నాతోఁగూడం దీసికొని వనంబునకుఁ బోయెదను. ౧౦

పూజ్యుఁడును బురుషశ్రేష్ఠుఁడు నగురామునకు ఆవసంబునఁ బట్టాభిషేకంబు గావించి, యాగశాలనుండి యగ్నిహోత్రంబును గృహంబునకుఁ గొనివచ్చునట్లు, ఆయనను వనంబుననుండి యిచ్చటికిఁ దోడ్కొని వచ్చెదను. ౧౧

తల్లియనే పేరుమాత్రముగల యీ కైకేయికోరికినిమిత్తము నేనెంతమాత్రము సఫలము గావింపను. నేను గహనంబగు వనంబున నుండెదను. రాముఁడు రాజు కాఁగలఁడు. ౧౨

శిల్పులు, విషమస్థలంబుల సమములుగాఁ జేసి మార్గంబు సేయునట్లాజ్ఞాపింపుడు. మఱియు మార్గంబున దుర్గమప్రదేశంబులు దెలిసిన రక్షకపురుషులను వెంబడింతురుగాక. అని భరతుఁడు రాజాభిషేకకర్తలగు వారితోఁ జెప్పెను. ౧౩

రాజాభిషేకకర్తలగు జనులు ఇట్లు రామునియందు దతిభక్తితో మాటలాడుచున్నయాభరతుం జూచి పరమార్థంబగు నీమాటం జెప్పిరి. ౧౪

నీవు జ్యేష్ఠుఁడగు రామునికి రాజ్యంబీయవలయునని కోరుచున్నావే,

యస్త్వం జ్యేష్ఠే నృపసుతే పృథివీం దాతు మిచ్ఛసి. ౧౫

అనుత్తమం తద్వచనం నృపాత్మజ
ప్రభాషితం సంశ్రవణే నిశమ్య చ,
ప్రహర్షజా స్తం ప్రతి బాష్పబిన్దవో
నిపేతు రార్యాననేత్రసమ్భవాః. ౧౬

ఊచు స్తే వచన మిదం నిశమ్య హృష్టా
స్సామాత్యా స్సపరిషదో వియాతశోకాః,
పన్థానం నరవర! భక్తిమా జ్ఞనశ్చ
వ్యాదిష్ట స్తవ వచనా చ్చ శిల్పివర్గః. ౧౭

ఇతి శ్రీమదయోధ్యాకాణ్డ ఏకోనాశీతితమ స్సర్గః. ౭౯.

అ శీ తి త మ స్స ర్గః.

అథ భూమిప్రదేశజ్ఞా స్సూత్రకర్మవిశారదాః,
స్వకర్మాభిరతా శ్శూరాః ఖనకా యన్త్రకా స్తథా. ౧
కర్మాన్తికాః స్థపతయగ పురుషా యన్త్రకోవిదాః,
తథా వర్ధకయ శ్చైవ మార్గిణో వృక్షతక్షకాః. ౨
కూపకారా స్సుధాకారా వంశకర్మకృత స్తథా,
సమర్థా యే చ ద్రష్టారగ పురత స్తే ప్రతస్థిరే. ౩

అట్టిధర్మిష్ఠంబులగు మాటలు చెప్పుచున్న నీకుఁ బద్మాలయయగు లక్ష్మీప్రసన్నయయి నీయొద్ద నెల్లప్పుడు నుండుఁగాక! అని రాజాభిషేకకర్తలగు పురుషులు భరతునితోఁ జెప్పిరి. ౧౫

రామునిం దోడ్కొనిరావలయునను ప్రతిజ్ఞా విషయమయి రాఁజాలమరుఁడగు భరతుఁడు చెప్పిన యుత్తమంబగు మాటను విని పూజ్యులగు రాజాభిషేకకర్తలు మున్నగువారలు పరమసంతోషంబు నొంది యానందబాష్పంబు లొలికించిరి. ౧౬

అంత నారాజాభిషేకకర్తలును, మంత్రులును, మఱియు నితరులును, సభికులును భరతునిమాటను విని దుఃఖంబు విడిచి పరమసంతుష్టులయి భరతుంజూచి, "పురుషశ్రేష్ఠుఁడా! నీయాజ్ఞచొప్పున రాజభక్తిగల రక్షకులను మార్గమున నుండుఁడనియు, మార్గంబు సరిసేయుఁడనియు శిల్పులకు దిట్టము చేసినాము" అని యీమాటం జెప్పిరి. ౧౭

ఇది డెబ్బదితొమ్మిదవ సర్గము.

ఎనుబదవ సర్గము.

అంత నయ్యో భూప్రదేశంబుల స్వభావంబు దెలిసినవారలును, అగాధంబుసగు వాపీకూపంబులనుండి జలంబుఁ జేదుట తుపయుక్తంబులగు మూత్రంబులు సేయువారలును, దమకార్యంబుసం దతిజాగ్రత్తగల శూరులయిన రక్షకపురుషులును, ద్రవ్యవారలును, యంత్రంబులు సేయువారలును, గూలిపనివాండ్రును, శిల్పులును, ఆధ్యక్షులగు రాజపురుషులును, యంత్రకార్యంబుల సమర్థులగువారలును, వడ్లవాండ్రును, మార్గం జేర్పరచువాండ్రును, మార్గంబున కడ్డముగానుండు వృక్షంబుల నఱికివేయువారలును, బావులు త్రవ్వువారలును, నున్నంబుఁ బూయువారలును, వెదుళ్లతోఁ బుటికలు చేటలు మొదలగువానిని జేయువారలును, సమర్థులును బెక్కుమార్లు మార్గంబుఁ జూచి యనుభవంబు గల వారలందఱును ముందుగాఁ బోయిరి.

స తు హర్షా త్త ముద్దేశం జనౌఘో వివులగి ప్రయాత్,
అశోభత మహావేగ స్సము ద్ర ఇవ పర్వణి. ౪

తే స్వ్వారం సమాస్థాయ వర్త్మ కర్మణి కోవిదాః,
కరణై ర్వివిధో పేతైః పురస్తా త్సంప్రస్థిరే. ౫

లతావల్లీ శ్చ గుల్మాం శ్చ స్థాణూ నశ్మన వీసచ,
జనా స్తే చక్రిరే మార్గం ఛిన్దన్తో వివిధా న్ద్రుమాన్. ౬

అవృక్షేషు చ దేశేషు కేచి ద్వృక్షా నరోపయన్,
కేచిత్కుఠారై ష్టంకై శ్చ దాతై శ్ఛిన్ద న్కచ్చి త్కచిత్. ౭

అపరే వీరణ స్తమ్బా న్బలినో బలవత్తరాః,
విధమన్తి స్మ దుర్గాణి స్థలాని చ తత స్తతః ౮

అపరే ఽపూరయ న్కూపా న్పాంసుభి శ్శ్వభ్ర మాయతమ్,
నిమ్నభాగాం స్తథా కేచి త్సమాం శ్చక్రు స్సము న్తతః. ౯

బబన్ధు ర్బన్ధనీయాం శ్చ శోద్యా న్ముంచతుదు స్తదా,
బిభిదు ర్భేదనీయాం శ్చ తాం స్తా న్దేశా న్న రా స్తదా. ౧౦

అచిరే ణైవ కాలేన పరివాహా న్బహూపకారా,
చక్రు ర్బహువిధా కారా సాగరప్రతిమా న్బహూన్. ౧౧

అసంఖ్యంబగు సామార్గము సరిసేయు జనులసమూహము, రాముని
జూడఁగల్గుసను సంతోషంబున వేగంబున ఇనంబులకుఁ బోవుచుండునపుడు
పూర్ణిమయం దధిక వేగంబుగల సముద్రంబువలెఁ బ్రకాశించెను. ౪

మార్గంబు బాగుపఱచుటయుంగు సమర్థులగు నాపనివాండ్రు, ఒక్కొ
కపనివారు ఒక్కొకగుంపుగాఁ జేరి నానావిధసాధనంబులం దీసికొని
ముందుగాఁ బోయిరి. ౫

వారలు లతలను, గుల్మంబులను, ఎండిపోయిన స్తంభాకారంబులయి
యుండు వృక్షములను, నానావిధవృక్షములను ఛేదించి, గహనంబగు వర
ణ్యంబున మార్గంబు కలుగఁజేసిరి. ౬

కొందఱు వృక్షంబులేని స్థలంబులందుఁ వృక్షంబులు నాటిరి. కొందఱు
దారికడ్డమువచ్చు వృక్షంబులు మున్నగువానిని గొడ్డళ్లచేతను, గడ్డపాఱలచే
తను, అంపములచేతను ఛేదించిరి. ౭

బలవంతులగు మఱికొందఱు ఛేదింపవలవిగాక దట్టముగా మొలిచి
యున్నయావురుగడ్డిని దహించి, పోనలవిగాని ప్రదేశంబుల సమములుగాఁ
జేసిరి. ౮

మఱికొందఱు దారి కడ్డముగా నుండు బావులను, పెద్దపెద్దరంధ్రము
లను మట్టిపోసి పూడ్చిరి. అంతఁ గొందఱు పల్లపునేలలను మట్టిపోసి
సమప్రదేశంబులు గావించిరి. ౯

అప్పుడు వారలు, అయ్యోదేశంబులందు గ్రుమ్మలు మొదలగువానికి
సేతువులుగట్టిరి. మార్గముసేయఁదగిన మార్గమునందలి పొడిటొళ్లను జూర్ణ
ముగావించిరి. చెఱువులు మొదలగువానిజలంబు పోవుటకై వానికట్టలం
బగులఁగొట్టిరి. ౧౦

వారలు అతిశీఘ్రంబున, నల్పప్రవాహంబుల కనేకములకుఁ గట్టలు
గట్టి, యవి యధికజలంబు గలిగి సముద్రంబునకు సాటియయి యుండునట్లు
నానావిధంబులం గావించిరి. ౧౧

నిర్జలేషు చ దేశేషు ఖానయామాసు రుత్తమాన్,
ఉదపానా న్బహువిధా న్వేదికాపరిమణ్డితాన్. ౧౨

ససుధాకుట్టిమతలగి ప్రవుష్పితమహీరుహాః,
మత్తోద్ఘుష్టద్విజగణగి పతాకాభి రలఙ్కృతః. ౧౩
చన్దనోదకసంసిక్తో నానాకుసుమభూషితః,
బహ్వశోభత సేనాయాగి పన్థా స్సురపథోపమః. ౧౪

ఆజ్ఞాప్యథ యథాఽఽజ్ఞప్తి యుక్తా స్తేఽధికృతా నరాః,
రమణీయేషు దేశేషు బహుస్వాదుఫలేషుచ. ౧౫
యో నివేశ స్స్వభిప్రేతో భరతస్య మహాత్మనః,
భూయ స్తంశోభయామాసు ర్భూషాభి ర్భూషణోపమమ్ ౧౬

నష్టత్రేషు ప్రశస్తేషు ముహూర్తేషు చ తద్విదః,
నివేశాన్ స్థాపయామాసు ర్భరతస్య పురోహితాః. ౧౭

బహుపాంసుచయా శ్చాపి పరిఖాపరివారితాః,
తత్రేన్ద్రకీలప్రతిమాగి ప్రతోళీవరశోభితాః. ౧౮
ప్రాసాదమాలావితతా సౌధప్రాకారసంవృతాః,
పతాకాశోభితా స్సర్వే సునిర్మితమహాపథాః. ౧౯
విసర్పద్భి రివాఽకాశే విటఙ్కాగ్రవిమానకైః,
సముచ్ఛ్రితై ర్నివేశాస్తే బభూ శ్శక్రపురోపమాః. ౨౦

జాహ్నవీం తు సమాసాద్య వివిధద్రుమకాననామ్,
శీతలామలపానీయాం మహామీనసమాకులామ్. ౨౧

వారలు, నిర్జలప్రదేశములందు మనుష్యులకును ఏనుంగులకు నుపయోగమగునట్లు, నానావిధములగు నడబావులను ద్రవ్వి నీళ్లు దీసికొనివచ్చునప్పుడలసట దీర్చుకొనుటకై యచ్చటచ్చట వేదికలును నిర్మించిరి. ౧౨

అంత వాసేనామార్గము సున్నముతో గట్టసచేసిన నేలగలదై, చక్కఁగాఁ బుష్పించినవృక్షంబులతో నొప్పుచు, మదించి మధురంబుగాఁ గూయుచుండు పక్షులుగలదై. యచ్చటచ్చటఁ బతాకలచే నలంకృతమై, సుగంధిచందనజలముచేఁ దడుపఁబడినదై, నానావిధపుష్పోపహారాలంకృతమై దేవమార్గముంబోలె నెంతయుఁ బ్రకాశించుచుండినది. ౧౩,౧౪

మార్గంబు చేయఁబడినపిదప, ఆచ్చట నధికృతులను రాజపురుషులు శిబిరనిర్మాణమునకై యందఱు చేరి యాలోచించి, పెక్కురుచ్యస్థలంబులు గల రమణీయప్రదేశములందు మహోత్సుఁడగు భరతుని మనంబునకు ఏది యభిమతంబుగా నుండునో, అట్టిమార్గాలంకారభూతంబులగు ప్రదేశములను గనకకలశాదులచే మటియు సలంకరించిరి. ౧౫,౧౬

జ్యోతిశ్శాస్త్రవేత్తలగువారలు ప్రశస్తంబగు నక్షత్రంబులందు మంచిముహూర్తములను, మహోత్సుఁడగు భరతుఁడు విడియుటకు నయ్యోస్థలంబుల శిబిరంబులు స్థాపించిరి. ౧౭

మార్గంబునందలి యాశిబిరము లన్నియు మంచియిసుకనేలలు గలవై, చుట్టు నగడ్తలచేఁ బరివేష్టితము లయి, ఇంద్రకీలపర్వతంబునకు సాటియైనవై మంచివీథులు గలిగి, దేవాలయంబులతోఁ గూడి, సున్నముఁ బూసి తెల్లఁగానుండు ప్రాకారములచేఁ బరివృతములయి, పతాకాలంకృతములయి, సుందరములగు రాజవీథులతో నొప్పుచు, సత్యున్నతంబు లగుటచే నాకాశంబు నొరయునట్లున్న విటంకాగ్రంబులగు మేడలతోఁగూడి, దేవేంద్రపట్టణసదృశంబులయి యెంతయుం బ్రకాశించుచుండినవి. ౧౮-౨౦

నానావిధవృక్షంబులుగల యడవులతోఁ గూడినదియు, స్వచ్ఛమయిన చల్లని నీళ్లుగలదియు మహామానంబులతో నిండినదియు నగుగంగానదివఱకు

స చన్ద్రతారాగణమణ్డితం యథా
నభః శరత్కాలమలం విరాజతే,
నరేన్ద్రమార్గ స్స తథా వ్యరాజత
క్రమేణ రమ్య శ్శుభశిల్పినిర్మితః. ౨౨

ఇతి శ్రీమదయోధ్యాకాణ్డే ఽశీతితమ స్సర్గః. ౮౦.

ఏ కా శీ తి త మ స్స ర్గః.

తతో నాన్దీముఖం రాత్రిం భరతం సూతమాగధాః,
తుష్టువు ర్వాగ్విశేషజ్ఞా స్తవై ర్మఙ్గళసంహితై ః. ౧

సువర్ణకోణాభిహతాః ప్రాణద ద్యామదున్దుభిః,

దధ్మ శ్శంఖాంశ్చ శతశో నాదాం శ్చోచ్చావచస్వరాన్. ౨

స తూర్యఘోష స్సుమహా న్దివ మాపూరయ న్నివ,
భరతం శోకసన్తప్తం భూయ శ్శోకై ర్ననన్ధ హ. 3
తతః ప్రబుద్ధో భరత స్తం ఘోషం సన్నివర్త్య చ,
నాహం రాజేతి చా వ్యుక్త్వా శత్రుఘ్న మిద మబ్రవీత్. ౪

పశ్య శత్రుఘ్న! కై కేయ్యా లోక స్యాపకృతం మహత్,

విసృజ్య మయి దుఃఖాని రాజా దశరథో గతః. ౫

నాశిబిరములు ప్రకాశించుచుండినవి. ఆటువెనుక నసాధ్యమగుటంజేసి శిబిరంబులు స్థాపింపరైరి. ౨౧

రాత్రియందు, నక్షత్రంబులతోను జంద్రునితోనుం గూడిన యాకాశంబు ప్రకాశించునట్లు, సుందరంబును సమర్థులగు శిల్పులచే నిర్మితమునగు నాభరతునివాసంబు మిక్కిలియుఁ బ్రకాశించుచుండినది. ౨౨

ఇది యెనుబదవసర్గము.

ఎనుబదియొకటవసర్గము.

అంత నభ్యుదయయుక్తంబగు నపరరాత్రియందు, మాటలం బండితులగు వందిమాగధులు మంగళయుక్తంబులగు స్తోత్రంబుల భరతుం బ్రస్తుతించిరి. ౧

జాములు దెలుపుటకై యుంచియున్న భేరి,కనకదండముచే వాయింపఁబడినదై మిక్కిలియుం ధ్వనించినది.

అంత వేలువేలుగా శంఖంబులు పూరించిరి. నానావిధధ్వనులగు కాహళ్యాదివాద్యంబుల వాయించిరి. ౨

ఆవాద్యధ్వని, మిక్కిలియుఁ బెద్దదై యాకాశం బంతయు నిండి చెలంగుచు, దుఃఖితుండగు భరతునకు మతియుం మహాదుఃఖంబు గావించెను.

అంత నాధ్వనికి భరతుఁడు మేల్కొని, "నేను రాజును గాను. రాజును బొగడునట్లునన్నుఁ బొగడరాదు. ఈమంగళవాద్యంబుల వాయింప వలదు" అని చెప్పి, యాధ్వని నిలిపించి శత్రుఘ్నునిం జూచి యిట్లని చెప్పెను. ౪

శత్రుఘ్నుఁడా! కైకేయి లోకంబునకు నెంతయొప్ప యపకారము చేసినదో చూడుము.

దశరథమహారాజు దుఃఖంబుల నన్నింటిని నన్ననుభవించునట్లు చేసి మృతిఁ బొందినాఁడు. ౫

తస్యైషా ధర్మరాజస్య ధర్మమూలా మహాత్మనః,
పరిభ్రమతి రాజ్యశ్రీ ర్నా రివాకర్ణికా జలే. ౬

యో హి నస్సుమహా న్నాథ స్సోఽపి ప్రవ్రాజితో వనమ్,
అనయా ధర్మ ముత్సృజ్య మాత్రా మే రాఘవ స్సుఖమ్. ౭

ఇ త్యేవం భరతం శ్రేష్ఠ్య విలప న్త మచేతనమ్,
కృపణం బహుధా స్సర్వా స్సస్వరం మోహిత స్తదా. ౮
తథా తస్మి న్విలపతి వసిష్ఠో రాజధర్మవిత్,
సభా మిక్ష్వాకునాథస్య ప్రవివేశ మహాయశాః ౯
శాతకుమ్భమయీం రమ్యాం మణిరత్నసమాకులామ్,
సుధర్మా మివ ధర్మాత్మా సగణశ్చ ప్రత్యపద్యత. ౧౦

స కాఞ్చనమయం పీఠం సుఖా స్తరణసంవృతమ్,
అధ్యా స్త సర్వవేదజ్ఞో దూతా నసుశశాస చ. ౧౧

బ్రాహ్మణా న్క్షత్రియా న్వైశ్యా నమాత్యా న్గణవల్లభా న్,
శీఘ్ర మానయ తావ్యగ్రా శ్చ కృత్య మాత్యయికం హి నః.౧౨

సరాజభృత్యం శత్రుఘ్నం భరతం చ యశస్వినమ్,
యుధాజితం సుమన్త్రం చ యే చ తత్ర హితా జనాః. ౧౩

తతో హలహలాశబ్దో మహా న్సముదపద్యత,
రథై ర్హయై ర్గజై శ్చాపి జనానా ముపగచ్ఛతామ్. ౧౪

మహోత్సాహమును ధర్మరాజానకు నాదశరథమహారాజరాజలక్ష్మీ మిక్కిలి యుం ధర్మిష్ఠయయినది అట్టిది, యిప్పుడు జలమునందు కర్ణధారుడు లేని యోడయుంబోలె నల్లాడుచున్నది. ౬

ఎవ్వడు సుఖ కందళికను బరమనాథుడో అట్టిరామునింగూడ, నాతల్లి కైకేయి యగర్హ్యంబు పలెంబించి వనంబునకుఁ బంపినది. అని భరతుఁడు శత్రుఘ్నునితోఁ జెప్పెను. ౭

ఆప్పుడు గుహప్రకారము విలపించుచు విసంజ్ఞుఁడై యున్న భరతుం జూచి, స్త్రీలందఱును బరమదుఃఖితలయి పేరెలుంగున రోదనంబు చేసిరి.

ఆభరతుఁడు విలపించుచుండఁగా రాజధర్మంబు దెలిసినవాఁడును, మహాకీర్తిశాలియు నగు వసిష్ఠమహాముని రాజసభం బ్రవేశించెను. ౯

సున్నిర్మలయంబై, మనోహరంబై, యుత్తమంబులగు గుణంబులచే నలం కృతంబై, దేవసభయుంబోలె వెలుంగుచున్న యారాజసభను, ధర్మాత్ముఁడగు వసిష్ఠుఁడు శిష్యసమూహంబుతోఁ బ్రవేశించెను. ౧౦

సుస్తవేదంబులు దెలిసిన యావసిష్ఠమహాముని, సుఖకరంబైన యా స్తరణంబు వేసియున్న బంగారుపీఠంబుపైఁ గూర్చుండి మాతలం జూచి యిట్లని యాజ్ఞాపించెను. ౧౧

మాకు గొప్పకార్య ముస్నది కావున మీరు ఆలస్యంబుసేయక బ్రాహ్మ ణులను, క్షత్రియులను, వైశ్యులను, మంత్రులను, గణాధ్యక్షులను శీఘ్రి ముగాఁ దోడ్కొనిరండు. ౧౨

రాజాంతరంగభృత్యులగిల శత్రుఘ్నుని, యశశ్శాలియగు భరతుని, యుధాజిత్తును, సుమంత్రుని, మఱియు రాజ్యమువకు హితపరులగువార లెవ్వరు గలరో వారలను దోడ్కొనిరండు. అని వసిష్ఠమహాముఁ దూతల కాజ్ఞాపించెను ౧౩

అంత వసిష్ఠాజ్ఞచొప్పున జనులందఱు వారివారి గౌరవంబుసకుఁ దగి నట్లు రథంబులను గుట్టంబులను ఏనుంగులను ఆరోహించి పయ్యెదంబాం జేసి మహాధ్వని యొక్కటి కలిగినది. ౧౪

తతో భరత మాయాన్తం శతక్రతు మి వామరాః,
ప్రత్యనన్ద న్ప్రకృతయో యథా దశరథం తథా. ౧౫
హ్రద ఇవ తిమినాగసంవృతః
స్తిమితజలో మణిశంఖశర్కరః,
దశరథసుతశోభితా సభా
సదశర థేవ బభౌ యథాపురా. ౧౬

ఇతి శ్రీమదయోధ్యాకాణ్డ ఏకాశీతితమ స్సర్గః. ౮౧.

ద్వ్యశీతితమ స్సర్గః.

తా మార్యగణసంపూర్ణాం భరతః ప్రగ్రహాం సభామ్,
దదర్శ బుద్ధిసమ్పన్నః పూర్ణచన్ద్రో నిశా మివ. ౧

ఆసనాని యథాన్యాయ మార్యాణాం విశతాం తదా,
వస్త్రాగ్రరాగప్రభయా ద్యోతితా సా సభో త్తమా. ౨

సా నిర్వ్యజ్జనసంపూర్ణా సభా సురుచిరా తదా,
అదృశ్యత ఘనాపాయే పూర్ణచన్ద్రేవ శర్వరీ. ౩

రాజ్ఞ స్తు ప్రకృతే స్సర్వా స్సమగ్రాః ప్రేక్ష్య ధర్మవిత్,
ఇదం పురోహితో వాక్యం భరతం మృదు చాబ్రవీత్. ౪

అంత జనులు వచ్చుచున్న యాభరతుంజూచి, దేవతలు దేవేంద్రునిం గొనియాడునట్లు మున్ను దశరథునింబోలెఁ గొనియాడిరి. ౧౫

పెద్దపెద్దమత్స్యంబులతోను నీటియేనుంగులతోనుంగూడి నిశ్చలజలంబై మణులు శంఖంబులునై యిసుకగాఁ గల్గియున్న సముద్రంబునందలి మడుంగునలె, దశరథునిగొడుకులయిన భరతశత్రుఘ్నులతోను వసిష్ఠునితోను మంత్రులు మున్నగువారలతోను ఒప్పుచున్న యారాజసభ, మున్నుదశరథుండుండినపుడువలెనె యెంతయుం బ్రకాశించు చుండినది. ౧౬

ఇది యెనుబదియొకటవసర్గము.

ఎనుబది రెండవసర్గము.

బుద్ధిమంతుఁడగు భరతుఁడు, పూజ్యులగు వసిష్ఠాదులతోఁగూడిన సభను, పూర్ణచంద్రుఁడు బృహస్పత్యాదియుక్తంబగు రాత్రిం జూచునట్లు పరమసంతోషంబుగం జూచెను. ౧

అప్పుడు పూజ్యులగు సభికులు సభం బ్రవేశించి, వారివారి యోగ్యతకుఁ దగినట్లు ఆసనంబులపైఁ గూర్చుండునప్పుడు వారు ధరించియున్న వస్త్రంబులకాంతిచేతను, చందనాద్యంగరాగకాంతిచేతను ఆసభ యెంతయుం బ్రకాశించినది. ౨

అప్పుడు భరతునకుఁ బట్టాభిషేకము జరగునని చక్కఁగానలంకరించికొని వచ్చియున్న పండితులతో నిండి మనోహరంబైయున్న ఆసభ శరద్ఋతువునందు నిండుచంద్రునితోఁ గూడినరాత్రివలె మిక్కిలియు నొప్పుచుండినది. ౩

ధర్మవేత్తయగు వసిష్ఠుఁడు, నానాదేశపురాజులను, ముఖ్యముగా రావలసిన జనులను అందఱు వచ్చియుండుటంజూచి మృగువాక్యంబున భరతుం జూచి యిట్లని చెప్పెను. ౪

తాత! రాజా దశరథ స్స్వర్గతో ధర్మ మాచరన్,
ధనధాన్యవతీం స్ఫీతాం ప్రదాయ పృథివీం తవ. ౫

రామ స్తథా సత్యధృతి స్సతాం ధర్మ మనుస్మరన్,
నాజహా త్పితు రాదేశం శశీ జ్యోత్స్నా మివోదితః. ౬

పిత్రా భ్రాత్రా చ తే దత్తం రాజ్యం నిహతకణ్టకమ్,
తదుభజ్జస్వ ముదితామాత్యగ ణోప్రమే వాభిషేచయ. ౭

ఉదీచ్యా శ్చ ప్రతీచ్యా శ్చ దాక్షిణాత్యా శ్చ కేవలాః,
కోట్యాసరాన్తా స్సాముద్రా రత్నా న్యభిహరన్తు తే. ౮

తచ్ఛ్రుత్వా భరతో వాక్యం శోకే నాభిపరిప్లుతః,
జగామ మనసా రామం ధర్మజ్ఞో ధర్మకాఙ్క్షయా ౯

స బాష్పకలయా వాచా కలహంసస్వరో యువా,
విలలాప సభామధ్యే జగర్హే చ పురోహితమ్. ౧౦

చరిత బ్రహ్మచర్యస్య విద్యాస్నాతస్య ధీమతః,
ధర్మే ప్రయతమానస్య కో రాజ్యం మద్విధో హరేత్. ౧౧

నాయనా! దశరథమహారాజు ధర్మంబును బదలక ధనధాన్యసమృద్ధంబగు భూమిని నీ కొసంగి మృతుండయ్యెను. ×

అట్లు సత్యవ్రతుఁడగు రాముఁడు సత్పురుషులయాచారంబుఁ దలఁచి యుదయించిన చంద్రుఁడు చంద్రికను బదలకుండునట్లు తండ్రియాజ్ఞను విడువక యరణ్యంబునకుఁ బోయెను. ౬

నీతండ్రియును నీయన్నయును ఎంతమాత్రము విరోధిజనము లేకుండుటవలనఁ బరమసుఖంబగు రాజ్యంబును నీ కొసంగినారు; కావున నీవు దాని సుఖంబుగా ననుభవింపుము. శీఘ్రంబుగాఁ బట్టాభిషేకంబుఁ జేసికొనుము. ౭

ఉత్తరదేశపురాజులును, బశ్చిమదేశపురాజులును, దూర్పుదేశపురాజులును, దక్షిణదేశపురాజులును, యవనులును, సముద్రమధ్యంబున ద్వీపంబులనుండు రాజులును నీకుఁ గోట్లసంఖ్యను రత్నంబులుం దెచ్చి కానుక లొసంగుదురుగాక! అని వసిష్ఠమహాముని భరతునకుఁ జెప్పెను. ౮

ధర్మజ్ఞుఁడగు భరతుఁడు వసిష్ఠమహాముని చెప్పినమాటను విని పరమదుఃఖితుఁడై జ్యేష్ఠానువర్తనరూపంబగు ధర్మంబుఁ గోరి మనంబున రాముని సంస్మరించెను. ౯

కలహంసపక్షికిం బోలె మధురంబగు కంఠధ్వనిగల యాభరతుఁడు యౌవనవంతుఁడైనను తత్కాలయోగ్యంబులగు భోగంబులయందు మనంబుంచక కేవలధర్మంబునె గోరి రాముని దలంచుకొని సభామధ్యంబునఁ గన్నీళ్లొలుక రోదనంబుచేసెను. "ఇంతటియధర్మంబు నుపదేశించితివే" యని పురోహితుఁడగు వసిష్ఠమహాముని నిందించెను. ౧౦

బ్రహ్మచర్యవ్రతంబు నాచరించి సమస్తవేదంబుల నధ్యయనించి స్నానంబు నొంది తదర్థంబుఁదెలిసి తనుక్తధర్మంబులం దప్పక యనుష్ఠించుచున్న రామునిరాజ్యంబును నాయట్టిస్త్రీంబునకు లోఁబడినవాఁ డెవ్వఁడపహరించును? ౧౧

కథం దశరథా జ్జాతో భవే ద్రాజ్యాపహారకః,
రాజ్యం చాహం చ రామస్య ధర్మం వక్తు మిహార్హసి. ౧౨

జ్యేష్ఠ శ్శ్రేష్ఠశ్చ ధర్మాత్మా దిలీపనహుషోపమః,
లబ్ధు మర్హతి కాకుత్స్థో రాజ్యం దశరథో యథా. ౧౩

అనార్యజుష్ట మస్వర్గ్యం కుర్యాం పాప మహం యది,
ఇక్ష్వాకూణా మహం లోకే భవేయం కులపాంసనః. ౧౪
యద్ధి మాత్రా కృతం పాపం నాహం తదపి రోచయే,
ఇహస్థో వనదుర్గస్థం నమస్యామి కృతాఞ్జలిః. ౧౫

రామ మే వానుగచ్ఛామి రాజా సద్విపదాం వరః,

త్రయాణా మపి లోకానాం రాజ్య మర్హతి రాఘవః. ౧౬

తదా వాక్యం ధర్మసంయుక్తం శ్రుత్వా సర్వే సభాసదః,
హర్షా న్ముముచు రశ్రూణి రామే నిహితచేతసః ౧౭
యది త్వార్యం న శక్ష్యామి వినివర్తయితుం వనాత్,
వనే తత్రైవ వత్స్యామి యథార్యో లక్ష్మణ స్తథా. ౧౮

సరోపాయం తు వక్ష్యామి వినివర్తయితుం బలాత్,
సమక్ష మార్యమిశ్రాణాం సాధూనాం గుణవర్తినామ్. ౧౯

విష్టికర్మాన్తికా స్సర్వే మార్గశోధకరక్షకాః,
ప్రస్థాపితా మయా పూర్వం యాత్రాఽపి మమ రోచతే. ౨౦

దశరథునకుఁ బుట్టినవాఁడు తనయన్నకు రావలసిన రాజ్యంబు నప హరించునా? ఈరాజ్యంబును రామునిది. నేనును రామునివాఁడనే. ఈవిష యమందు నీవు ధర్మంబుఁ జెప్పవలయును. ౧౨

జ్యేష్ఠుఁడు నుత్తముఁడును ధర్మాత్ముఁడును దిలీపనహుషాదిసదృశుఁ డును ఇట్లు సమస్తసద్గుణసంపన్నుఁడగురాముఁడె దశరథునియట్లు రాజ్యంబు నొందఁదగి యున్నాఁడు. ౧౩

ఇట్లు దుష్టులు చేయఁదగినదియు నరకప్రదంబునగుపాపంబు నేయు దునేని నేను ఇక్ష్వాకువంశంబుఁ జెఱుపం బుట్టినవాఁడ నగుదును. ౧౪

నాతల్లి కైకేయిచేసిన యధర్మంబునకు నే నెంతమాత్రము లోఁబడను. నేను ఇచ్చటనుండియే గహనంబగు నరణ్యంబున నున్న రామునకుఁ జేమోడ్పు గీలించి నమస్కారంబుఁ జేసెదను. ౧౫

నేనునురామునే యనుసరించుచుండెదను. పురుషశ్రేష్ఠుఁడగునారాముఁ డే రాజుకాని మఱెవ్వరును గారు. ౧౬

రాముఁడు ఈరాజ్యమునకుమాత్రమే కాదు. ముల్లోకములకునుఁ గూడ రాజు గాఁదగును అని భరతుఁడు వసిష్ఠమహామునితోఁ జెప్పెను. ౧౭

సభకు లందఱును ధర్మయుక్తంబగు నామాటను విని పరమసంతుష్ట లయి రామాసక్తమానసులయి ఆనందబాష్పంబు లొలికించిరి ౧౮

నే నెంతప్రార్థించినను భూజ్యాఁడగు రాముఁడు వనంబు విడిచి యి చ్చటికిరాకయెయుండునేని పూజ్యుఁడగు లక్ష్మణునితోఁగూడ నేనును అచ్చ టనె వనంబున నుండెదను ౧౯

సత్పురుషులును గుణవంతులు నగుమీసమక్షముసందె రాముని వసం బుననుండి తోడ్కొనివచ్చుటకు నాచేత నైనంతవఱకు సమస్తోపాయంబులం గావించెదను. ౨౦

నేను మున్నె వెట్టికి వచ్చినవారలను కూలికిఁ బనిచేయువారలను మార్గంబును సరిచేసి రక్షింపుచుండుటకై పంపియున్నాను. ఇంక నేను బోవలయును. అని భరతుఁడు చెప్పెను. ౨౧

ఏవ ముక్త్వా తు ధర్మాత్మా భరతో భ్రాతృవత్సలః,
సమీపస్థ మువా చేదం సుమన్త్రం మన్త్రకోవిదమ్. ౧౧

తూర్ణ ముత్థాయ గచ్ఛ త్వం సుమన్త్ర! మమ శాసనాత్,
యాత్రా మాజ్ఞాపయ తీ ప్రం బలం చైవ సమానయ. ౧౨

ఏవ ముక్త స్సుమన్త్రస్తు భరతేన మహాత్మనా,
హృష్ట స్తదా ఽఽదిశ త్సర్వం యథాసందిష్ట మిష్టవత్. ౧౩

తాగి ప్రహృష్టాగి ప్రకృతయో బలాధ్యక్షా బలస్య చ,
శ్రుత్వా యాత్రాం సమాజ్ఞప్తాం రాఘవస్య నివర్తనే. ౧౪
తతో యోధాగ్రగా స్సర్వే భర్తృ స్సర్వా న్నృపే గృహే,
యాత్రాగమన మాజ్ఞాయ త్వరయ న్తి స్మ హర్షితాః. ౧౫

తే హయై ర్గోరథై శ్శీఘ్రై స్స్యన్దనై శ్చ మహాబలైః,
సహాయోధై ర్బలాధ్యక్షా బలం సర్వ మచోదయన్. ౧౬

సజ్జం తు తబ్బలం దృష్ట్వా భరతో గురుసన్నిధౌ,
రథం మే త్వరయ స్వేతి సుమన్త్రం పార్శ్వతో ఽబ్రవీత్. ౧౭

భరతస్య తు తత్ స్యాఽజ్ఞాం ప్రతిగృహ్య చ హర్షితః,
రథం గృహీత్వా ప్రయయౌ యుక్తం పరమవాజిభిః. ౧౮
స రాఘవ స్సత్యధృతిగి ప్రతాపవా
న్భ్రాతు స్సయుక్తం దృఢసత్యవిక్రమః,
గురుం మహారణ్యగతం యశస్వినం
ప్రసాదయిష్యన్భరతో ఽబ్రవీ త్తదా. ౧౯

ధర్మాత్ముఁడును జ్యేష్ఠభ్రాతయందలి భక్తిగలవాఁడు నగు భరతుఁడు, వసిష్ఠాదులతో నీ ప్రకారము చెప్పి తనసమీపంబునన్నను యాలోచనలం బండితుఁడగు సుమంత్రుం జూచి యిట్లని పలికెను. ౨౧

సుమంత్రుఁడా! నీవు నాయాజ్ఞచే శీఘ్రముగా లేచిపోయి పయనము కావలె నని యాజ్ఞాపించి సైన్యంబును దెమ్ము. అని భరతుఁడు సుమంత్రున కాజ్ఞాపించెను. ౨౨

సుమంత్రుఁడు మహాత్ముఁడగు భరతుఁడు చెప్పినది విని పరమసంతుష్టుఁడై తమకోర్కి కనురూపంబుగా భరతుఁడు గావించినయాజ్ఞను సైనికు లకుం దెల్పెను. ౨౩

ప్రజలును సేనాధ్యక్షులును భరతుఁడు రామునిం బిలిచికొని వచ్చుట కై పయనంబగుట కాజ్ఞాపించె ననియాలకించి పరమసంతుష్టులయిరి. ౨౪

అంతఁ బ్రతిగృహమానంగును సైనికులభాగ్యులందఱును రామునియొద్దకుఁ బ్రయాణంబు సిద్ధించెనని తెలిసి సంతుష్టులయి తమతమభర్తలను శీఘ్రముగాఁ బొండని వేగిరపఱచిరి. ౨౫

ఆసేనాధ్యక్షులు గుఱ్ఱంబులు ఏడిగాఁ బోవుసెద్దులబండ్లు మహావేగంబులగు రథంబులు యోధులు మొదలగు సైన్యంబు నంతయు నాయత్తంబు గావించిరి. ౨౬

భరతుఁడు సైన్యం బంతయు నాయత్తంబగుటఁ జూచి వసిష్ఠసన్నిధానంబున "వేగంబ నారథంబుఁ దె" మ్మని తనపార్శ్వభాగంబున నున్న సుమంత్రున కాజ్ఞాపించెను. ౨౭

సుమంత్రుఁడు భరతునాజ్ఞను శిరసావహించి సంతోషంబు నొంది యుత్తమాశ్వంబులం బూన్చి రథంబుఁ దెచ్చెను. ౨౮

అప్పుడు రఘువంశజాతుఁడును మహాధైర్యుఁడును మహాప్రతాపుఁడును మహాపరాక్రమశాలియు నగు భరతుఁడు, పరివారయుక్తంబుగా మాటలాడి మహారణ్యంబున నున్న యశస్వియగు రామునిఁ బ్రసన్నుం జేయఁదలఁచి యిట్లని చెప్పెను. ౨౯

తూర్ణం సముత్థాయ సుమన్త్ర! గచ్ఛ
బలస్య యోగాయ బలప్రధానాన్,
ఆనేతు మిచ్ఛామి హి తం వసన్తం
ప్రసాద్య రామం జగతో హితాయ. 30

ససూతపుత్రో భరతేన సమ్య
గాజ్ఞాపిత స్సంపరిపూర్ణకామః,
శశాస సర్వా న్బలికృతిప్రధానా
న్బలస్య ముఖ్యాంశ్చ సుహృజ్జనం చ. 31

తత స్సముత్థాయ కులేకులే తే
రాజన్య వైశ్యా వృషలా శ్చ విప్రాః,
అయూయుజ న్నుష్ట్ర ఖరా న్రథాంశ్చ
నాగా న్హయాంశ్చైవ కులప్రసూతాన్. 32

ఇతి శ్రీమదయోధ్యాకాణ్డే ద్వ్యశీతితమ స్సర్గః. ౮౨.

త్ర్యశీతితమ స్సర్గః.

తత స్సముత్థితఃకాల్య మాస్థాయ స్యన్దనో త్తమమ్,
ప్రయయౌ భరత శ్శీఘ్రం రామదర్శనకాఙ్క్షయా. 1

అగ్రతః ప్రయయు స్తస్య సర్వే నున్నిపురోధసః,
అధిరుహ్య హయై ర్యుక్తా న్రథా న్సూర్యరథోపమాన్. 2

నవనాగసహస్రాణి కల్పితాని యథావిధి,
అన్వయు ర్భరతం యాన్త మిక్ష్వాకుకులనన్దనమ్. 3

షష్టి రథసహస్రాణి ధన్వినో వివిధాయుధాః,
అన్వయు ర్భరతం యాన్తం రాజపుత్రం యశస్వినమ్. 4

సుమంత్రుఁడా! నీవు శీఘ్రంబుగలిచి సేనాధ్యక్షులయొద్దకుఁబోయి సైన్యంబులం గూర్చునట్లు చేయుము. నేను లోకహితంబుకొఱకు వనంబునకుఁబోయి రాముని బ్రసన్నుంజేసి తోడ్కొని రావలయును. అని భరతుఁడు చెప్పెను. 30

సుమంత్రుఁడు ఆట్లు భరతునిచే నాజ్ఞాపింపఁబడినవాఁడై తనకోర్కులన్నియు ఫలించుటచేఁ బరమసంతోషంబు నొంది ప్రజలలో ముఖ్యులను వారిలకును సేనానాయకులకును సుహృజ్జనులకును ఆందఱకును బయనమయి రావలయునని భరతాజ్ఞం దెలిపెను. 31

అంతఁ బ్రతిగృహంబునందును బ్రాహ్మణులును క్షత్రియులును వైశ్యులును శూద్రులును గొందఱు ఒంటెలను గొందఱు గర్దభంబులనుగొందఱు రథంబులను గొందఱు గజంబులను గొంద ఱుత్తమాశ్వంబులనుఅరోహించి పయనంబయిరి. 32

ఇది యెనుబదిరండవ సర్గము.

ఎనుబదిమూఁడవసర్గము.

అంత భరతుఁడు ఉషఃకాలంబునఁ జనలేచి యుత్తమంబగు రథంబు నారోహించి రామునిం జూచు కాతుకంబున శీఘ్రంబుగాఁ బోయెను. 1

మంత్రులు పురోహితు లందఱు నూర్యరథంబునకుసాటివచ్చున్న యశ్వయుక్తంబులగు రథంబుల నారోహించి భరతునకు ముందు నడచిరి. 2

భరతునియాజ్ఞచొప్పున నయోధ్యయందలి యేనుంగులలోఁ దొమ్మిది వేలయేనుంగులు ఇక్ష్వాకువంశమునకు సంతోషంబుగల్గించునట్టి భరతుని వెంబడించి నడచినవి. 3

అఱువదివేల రథికులును మఱియు నానావిధాయుధధరులగు యోధులును యశస్స్వియు రాజకుమారుఁడు నగు భరతునివెంట నడచిరి. 4

శతం సహస్రా ణ్యశ్వానాం సమారూఢాని రాఘవమ్,
అన్వయు ర్భరతం యా న్తం సత్యసన్ధం జితేన్ద్రియమ్. ౫
కైకేయీ చ సుమిత్రా చ కౌసల్యా చ యశస్వినీ,
రామానయనసంహృష్టా యయు ర్యానేన భాస్వతా. ౬

ప్రయాతా శ్చాగ్యసఙ్ఘాతా రామం ద్రష్టుం సలక్ష్మణమ్,
తే స్మైవ చ కథా శ్చిత్రా శ్చక్రు ర్హృష్టమానసాః ౭

మేఘశ్యామం మహాబాహుం స్థిరసత్త్వం దృఢవ్రతమ్,
కదా ద్రక్ష్యా మహే రామం జగత శ్శోకనాశనమ్. ౮

దృష్ట ఏవ హి నశ్శోక మపనేష్యతి రాఘవః,
తమ స్సర్వస్య లోకస్య సముద్య న్నివ భాస్కరః. ౯

ఇత్యేవం కథయ న్తస్తే సమ్హృష్టాశ్చ కథా శ్శుభాః,
పరిష్వజానా శ్చాన్యోన్యం యయు ర్నాగరికా జనాః. ౧౦
యే చ తత్రాపరే సర్వే సమ్మతా యేచ నైగమాః,
రామం ప్రతి యయు ర్హృష్టా స్సర్వాశ్చ ప్రకృతయ స్తథా. ౧౧

మణికారా శ్చ యే కేచి త్కుమ్భకారా శ్చ శోభనాః,
సూత్రకర్మకృతశ్చైవ యే చ శస్త్రోపజీవినః. ౧౨

ఆశ్వసాదులు లక్ష్మణుండి, రఘువంశజాతుఁడును సత్యసంధుఁ డును ఇంద్రియనిగ్రహంబు గలవాఁడు నగు భరతునివెంబడిం బోయిరి ౫౫

కైకేయియు సుమిత్రయు యశస్వినియగు కౌసల్యయు రాముఁ దోడ్కొని వచ్చుటకుఁ బరమసంతుష్టలయి యుత్తమవాహనంబుల నెక్కిపోయిరి. అంగుఁ గైకేయి తాను జేసినయకార్యంబునకు మిక్కిలియుఁ బశ్చాత్తాపము నొంది మునుముందుగా నడచినది. ౬

పూజ్యులగు జనులు, గువులుగుంపులుగా లక్ష్మణసహితుఁడగు రాముం జూచుటకై యతనికథలనె నానావిధములం జెప్పుకొనుచుఁ బరమసంతోషంబునం బోయిరి. ౭

మేఘంబువలె నల్లనిమేను గలిగి దర్శనమాత్రంబున దాపశాంతిం జేయువాఁడును, మహాబాహుఁడును, మహాబలుఁడును, దృఢవ్రతుఁడును, లోకమున కంతయు గుఃఖంబు పోఁగొట్టి పరమానందంబు నేయువాఁడు నగురాముని ఎప్పుడు చూడఁగలము? ౮

రాముఁడు మనల మంచిమాటలం దేర్చు నక్కఱలేదు. మందస్మితకటాక్షోసులనైనను సమ్మానింపవలసినదిలేదు. దూరంబున నుదితుండగు సూర్యుఁడు, లోకంబునందలి చీఁకటి నంతయు నశింపఁజేయునట్లు, రాముఁడు మనచే దూరంబున దృష్టుఁడయినంతనె మనదుఃఖంబుల నన్నింటిని బోఁగొట్టఁగలఁడు. అని వారలు పరస్పరము చెప్పుకొనిరి. ౯

వార లీప్రకారము మంచిమంచిమాటలం జెప్పుకొనుచుఁ బరమసంతోషంబున నొండొరులం గవుఁగిలించుకొనుచుఁ బోయిరి. ౧౦

మఱియు, రాముని కిష్టులయినవారలెవ్వ రెవ్వరు గలరో వారలందఱును, వర్తకులును ఆట్లు పట్టణంబునందలి ప్రజలందఱు రామునొద్దకుఁ బరమసంతోషంబునం బోయిరి. ౧౧

మఱియుఁ బద్మరాగాదిమణులం జక్కఁజేయువారలును, సుస్వరవాద్యును. గుడ్డలు నేయువారును, ఆయుధోపజీవులును, నెమలిపింఛములచే విసన

మాయూరకాగి క్రాకచికా రోచకా వేధకా స్తథా,
దన్తకారా స్సుధాకారా స్తథా గన్ధోపజీవినః. ౧౩
సువర్ణకారాగి ప్రఖ్యాతా స్తథా కమ్బళధావకాః,
స్నాపకోచ్ఛాదకా వైద్యా ధూపకా శ్చైణ్డికా స్తథా. ౧౪
రజకా స్తున్నవాయాశ్చ గ్రామఘోషమహత్తరాః,
శైలూషా శ్చ సహ స్త్రీభి ర్యయుః కైవర్తకా స్తథా. ౧౫

సమాహితా వేదవిదో బ్రాహ్మణా వృత్తసమ్మతాః,
గోరథై ర్భరతం యాన్త మనుజగ్ము స్సహస్రశః. ౧౬
సువేషా శ్శుద్ధవసనా స్తామ్రమృష్టానులేపనాః,
సర్వే తే వివిధై ర్యానై శ్శనై ర్భరత మన్వయుః. ౧౭

ప్రహృష్టముదితా సేనా సాఽన్వయా త్తైకకియాసుతమ్,
భ్రాతు రానయనే యాన్తం భరతం భ్రాతృవత్సలమ్. ౧౮

తే గత్వా దూర మధ్వానం రథయానాశ్వకుఞ్జరైః,
సమాసేదు స్తతో గఙ్గాం శృఙ్గిబేరపురం ప్రతి. ౧౯
యత్ర రామసఖో వీరో గుహో జ్ఞాతిగణై ర్వృతః,
నివసత్య ప్రమాదేన దేశం తం పరిపాలయన్. ౨౦

ఉపేత్య తీరం గఙ్గాయా శ్చక్రుశ్చాపి రలఙ్కృతమ్,
వ్యవాతిష్ఠత సా సేనా భరత స్యానుయాయినీ. ౨౧

కట్లలు మొదలగునవి చేయుంచారలును, అంగముచే వ్రయకులు వఱకువారలును, దిన్నెలు గోడలు మొదలగువానికి పన్నెలు దీర్చువారలును, కొయ్యలు గత్తములు మున్నగువానికి రంగరింపులవేయువారలును, దంతపుబలిసేయువారలును, సున్నపుబలివారలును సుగంధద్రవ్యంబులచేత్తొనిజీవించువారలును, చక్కగా బంగారుపని సేయుకింసలివాండ్రును, గంబళీములలోని ముఱికిదీయువారలును, వైలాభ్యంగనాదిస్నానంబులు సేయించువారలును, ఒళ్లుపట్టువాండ్రును, వైద్యులును, గృహంబులందు సుగంధిధూపంబు వేయువారలును, నానావిధమద్యంబులు సేయువారలును, చాకలివాండ్రును కుట్రపుబనివాండ్రును, గ్రామంబులందేమి గొల్లపల్లెలందేమి ప్రధానులగువారలును, భార్యలం గూర్చియిచ్చి జీవించుసట్టివారలును, చెంబడివారలును రాముసింహాసనమెక్కుట భరతునివెంబడిం బోయిరి. ౧౨-౧౫

యోగనిష్ఠులును వేదవేత్తలును సదాచారవంతులు నగు బ్రాహ్మణులు వేనవేలుగా నెద్దుబండ్లనెక్కి భరతుని వెంబడిం బోయిరి ౧౬

అట్లు వారలందఱు చక్కగా నలంకరించికొని నిర్మలంబులగువస్త్రంబులు గట్టుకొని రక్తచందనంబుఁ బూసికొని నానావిధవాహనంబులనెక్కి మెల్లగా భరతుని వెంబడించి పోయిరి. ౧౭

అట్లు సైనికులు సంతోషంబున మేనులం బులకలు వొడమ నన్న యను రాముం దోడ్కొనివచ్చు నిమిత్తమయి పోవుచున్న భ్రాతృభక్తిగల భరతుని వెంబడిం బోయిరి. ౧౮

వారలు రథంబులు గుఱ్ఱంబులు గజంబులు మొదలగు నానావిధవాహనంబులచే బహుదూరంబు పోయి, రామమిత్రుండును వీరుఁడు నగుగుహుఁడు బంధుజనపరివృతుఁడై యేమఱుపాటులేక యీదేశం బంతయుఁ బరిపాలింపుచు నెచ్చట వాసంబునేయుచుండునో, ఆశృంగిబేరపురంబుసమీపంబున గంగానదిం జేరిరి. ౧౯,౨౦

భరతుని వెంబడించిపోయిన యీసేన, చక్రవాకపక్షులతో నొప్పుచున్న గంగానదీతీరంబుఁ జేరి యచ్చట నిలిచినది, ౨౧

నిరీ క్ష్యానుగతాం సేనాం తాం చ గఙ్గాం శివోదకామ్,
భరత స్సచివా న్సర్వా న్బ్రువీ ద్వాక్యవిదాం వరః. ౨౨

నివేశయత మే సైన్య మభిప్రాయేణ సర్వతః,
విశ్రాన్తాః ప్రతరిష్యామ శ్శ్వ ఇదానీ మిమాం నదీమ్. ౨౩

దాతుం చ తావ దిచ్ఛామి స్స్వర్గతస్య మహీపతేః,
ఔర్ధ్వదేహానిమిత్తార్థ మవతీ ర్యోదకం నదీమ్. ౨౪

తత స్సైన్యవం బ్రువతోఽమాత్యా స్తథే త్యుక్త్వా సమాహితాః,
న్యవేశయం స్తాం శ్చన్దేన స్వేన స్వేన పృథక్పృథక్. ౨౫
నివేశ్య గఙ్గా మను తాం మహానదీం
చమూం విధానైః పరిబర్హశోభినీమ్,
ఉవాస రామస్య తదా మహాత్మనో
విచిన్తయానో భరతో నివర్తనమ్. ౨౬
ఇతి శ్రీమదయోధ్యాకాణ్డే త్ర్యశీతితమ స్సర్గః. ౮౩.

చతురశీతితమ స్సర్గః.

తతో నివిష్టాం ధ్వజినీం గఙ్గా మన్వాశ్రితాం నదీమ్,
నిషాదరాజో దృష్ట్వైవ జ్ఞాతీ న్స న్తర్వరితోఽబ్రవీత్. ౧

మహాతీయ మిత స్సేనా సాగరాభా ప్రదృశ్యతే,
నా స్యాన్న మధిగచ్ఛామి మనసాఽపి విచిన్తయన్. ౨
యథా తు ఖలు దుర్బుద్ధి ర్భరత స్స్వయ మాగతః,

మాటలయందుఁ బండితుఁడగు భరతుఁడు తనవెంబడివచ్చిన సేనను, మంగళకరంబులగు జలంబులతోఁ నొప్పుచున్న గంగానదినిఁ జూచి మంత్రులయందతితో నిట్లని చెప్పెను. ౨౨

మీయభిప్రాయము చొప్పున నిచ్చటనె నాసైన్యమును అచ్చటచ్చట విడియునట్లు చేయుఁడు. ఇప్పుడిచ్చట విశ్రమించి యీగంగానదిని రేపు దాఁటుదము. ౨౩

మఱియు నేను నదిలోనికి డిగ్గి స్వర్గతుఁడగు దశరథమహారాజునకు, స్వర్గసౌఖ్యంబు గలుగుటకై జలతర్పణంబునుం జేయుఁ దలఁచియున్నాను. అని భరతుఁడు మంత్రులకుఁ జెప్పెను. ౨౪

భరతుఁడు చెప్పినమాటను విని, యామంత్రులు ఎచ్చరికతోఁ దమయిష్టప్రకారము వేఱువేఱ నాసేన కంతయు విడుదు లేర్పఱిచిరి. ౨౫

భరతుఁడు మహానదియగు గంగగట్టున డేరాలలో సేనను విడియఁ జేసి, మహాత్ముఁడగు రాముని దోడ్కొని పచ్చువిషయంబు గుఱించి యాలోచించుచుండెను. ౨౬

ఇది యెనుబదిమూఁడవసర్గము.

ఎనుబదినాలవసర్గము.

అంత నిషాదరాజగు గుహుఁడు గంగానదిగట్టున విడిసియున్న సేనం జూచినంతనె త్వరితంబుగా బంధువులం బిలిచి యిట్లని చెప్పెను. ౧

ఇచ్చట సమ్మర్దంబువలె నతివిస్తీర్ణమయిన సేన యగుపడుచున్నది. ఎంతజూచినను దీనియంతము మనంబునం దలంచుటకును అలవిగాకున్నది. దుర్బుద్ధియగు భరతుఁడు, తానె రాముని బాధింప వచ్చియున్నాఁడు

స ఏష హి మహాకాయశ్శ కోవిదారధ్వజో రథే. ౩

బన్ధయిష్యతి వా దాశౌ నథవాఽస్మా న్వధిష్యతి,

అథ దాశరథిం రామం పిత్రా రాజ్యా ద్వివాసితమ్. ౪
సమ్పన్నాం శ్రియ మన్విచ్ఛం స్తస్య రాజ్ఞ స్సుదుర్లభామ్,
భరతః కైకయీపుత్రో హన్తుం సమధిగచ్ఛతి. ౫

భర్తా చైవ సఖా చైవ రామో దాశరథి ర్మమ,
త స్యార్థకామా స్సన్నద్ధా గఙ్గాఽనూపే వ్రతిష్ఠత. ౬

తిష్ఠన్తు సర్వే దాశా శ్చగఙ్గా మనావృశ్రితా నదీమ్,
బలయుక్తా నదీరక్షో మాంసమూలఫలాశనాః. ౭

నావాం శతానాం పఞ్చానాం కైవర్తానాం శతం శతమ్,
సన్నద్ధానాం తథా యూనాం తిష్ఠన్తి స్మ త్వభ్యచోదయత్. ౮

యదాఽదుష్టస్తు భరతో రామస్యేహా భవిష్యతి,
సేయం స్వస్తిమతీ సేనా గఙ్గా మవ్య తరిష్యతి. ౯

ఇత్యు క్త్వోపాయనం గృహ్య మత్స్యమాంసమధూని చ,
అభిచక్రామ భరతం నిషాదాధిపతి ర్గుహః. ౧౦
త మాయాన్తం తు సంప్రేక్ష్య సూతపుత్రగ్ర ప్రతాపవాన్,
భరతా యాఽచచక్షేఽథ వినయజ్ఞో వినీతవత్. ౧౧

కాఁబోలు. ఇది నిశ్చయము. రథంబునందు సుహోకాయంబును బోవిదారధ్వజంబు కనఁబడుచున్నదే! 3

ఈభరతుఁడు మనచెంబడివారల నందఱను బంధించినను బంధించును. లేక మనల నందఱను వధించినను వధించును.

ఇంక నిశ్చింతకేయికొడుకు భరతుఁడు రాజగుటకు నర్హుఁడగు రాముఁడు మరల నిచ్చినచోఁ దనకు రాజ్యంబు దక్కదని యత్తనికి దుర్లభంబగునట్లు సమస్తసంపదలను దానె పొందఁగోరి, తండ్రిచే నూరుయెడలఁగొట్టఁబడి యరణ్యంబుననున్న రాముని వధించుటకై వచ్చుచున్నాఁడు. ర,౫

దశరథపుత్రుఁడగు రాముఁడు నాకుఁ బ్రభుఁడును, మిత్రుఁడును కావున మీరలు రాముని కార్యంబునిమిత్తమయి సన్నద్ధులరయి గంగాతీరంబున నుండుఁడు. ఒ

మనచెంబడివార లందఱును సైన్యసమేతులయి యొడలమీఁద గంగానది కడ్డముగా నుండి యొడలలోనే మాంసమును గడ్డలను ఫలంబులనుం దినుచు నేటిరేవును రక్షించుకొనుచుండురుగాక. ౭

అయిగుహుండలయొడ లింటికి ఓడయొకటింటికి యుద్ధసన్నద్ధులును యావనపంతులు నగు కైవర్తులు నూర్గురువంతునఁ గాచియుండుఁడు. అని గుహుఁడు చెంబడివారల కాజ్ఞాపించెను. ౮

భరతుఁడు రాముని పట్ల ద్రోహచింతలేనివాఁడగు నేని యతనిసైన్యమును సుఖముగా గంగాదిని దాఁటనిత్తము. అని గుహుఁడు చెంబడివారలతోఁ జెప్పెను. ౯

నిషాదాధీశ్వరుఁడగు గుహుఁ డీప్రకార మాజ్ఞాపించి మత్స్యములను మాంసములను తేనెను గానుకగాఁ దీసికొని భరతునొద్దకుం బోయెను ౧౦

అంత బ్రతాపవంతుఁడును రాజులయెడ వినయంబుతో నుండుటం జక్కఁగాఁ దెలిసినవాఁడు నగు సుమంత్రుఁడు గుహుఁడు వచ్చుటం జూచి వినయంబున నాసంగతిని భరతునకుం జెప్పెను. ౧౧

ఏష జ్ఞాతిసహస్రేణ స్థపతిః పరివారితః,
కుశలో దణ్డకారణ్యే వృద్ధో భ్రాతు శ్చ తే సఖా. ౧౨

తస్మా త్తస్యేతు కాకుత్స్థ! త్వాం నిషాదాధిపో గుహః,
అసంశయం విజానీతే యత్ర తౌ రామలక్ష్మణౌ. ౧౩

ఏత త్తు వచనం శ్రుత్వా సుమన్త్రా ద్భరత శ్శుభమ్,
ఉవాచ వచనం శీఘ్రం గుహమిహేతు మితి. ౧౪

లబ్ధ్వాఽభ్యనుజ్ఞాం సంహృష్టో జ్ఞాతిభిః పరివారితః,
ఆగమ్య భరతం ప్రహ్వో గుహో వచన మబ్రవీత్. ౧౫
నిష్కుటశ్చైవ దేశోఽయం వంచితా శ్చాపి తే వయమ్,
నివేదయామ స్తే సర్వే స్వకే దాసకులే వస. ౧౬

అస్తి మూలం ఫలం చైవ నిషాదై స్సముపాహృతమ్,
ఆర్ద్రం చ మాంసం శుష్కంచ వన్యం చోచ్చావచం మహత్.

ఆశంసే స్వాశితా సేనా వత్స్యతీ మాం విభావరీమ్,
అర్చితో వివిధైః కామై శ్శ్వ స్సైన్యో గమిష్యసి. ౧౮

ఇతి శ్రీమదయోధ్యాకాణ్డే చతురశీతితమ స్సర్గః. ౮౪.

నిషాదప్రభుఁడగు నీగుహుఁడు బంధుజనం బెచ్చుగాఁ గలవాఁడు. వృద్ధుఁడు. దండకారణ్యంబునందు సంచరించుటయందు మిక్కిలియు సమర్థుఁడు. నీయన్నరామునకు స్నేహితుఁడును. ౧౨

భరతుఁడా! అందువలన నీవు నిషాదాధీశ్వరుఁడగు నీగుహునకు దర్శనం బియ్యవలయును. మనరామలక్ష్మణు లెచ్చట నున్నారో అసంగతి యితనికి నిస్సంశయంబుగాఁ దెలిసియుండును. అని సుమంత్రుఁడు భరతునకుఁ జెప్పెను. ౧౩

భరతుఁడు సుమంత్రుఁడుఁ జెప్పిన మంగళకరంబగు మాటను వినినంతనె "శీఘ్రంబుగా గుహుని నాయొద్దకు రానిమ్ము" అని సుమంత్రునితోఁ జెప్పెను. ౧౪

గుహుఁడు ఇట్లనుజ్ఞ నొంది సంతుష్టుఁడై బంధువులంగూడి లోనికిం బోయి భరతుం జూచి నమ్రుఁడై యిట్లని చెప్పెను. ౧౫

ఈనాదేశము నీయింటిపెరటివంటిదేకదా! నీరాక దెలియకపోవుటచే మేమందఱమును మోసపోతిమి. మాకుఁ దెలిసియుండుసేని నీకుఁ జేయవలసిన ప్రత్యుత్థానాదులు గావింతుము. ఇప్పుడును నీదానులమయిన మాయింటనుండి పోవలసిన దని మేమందఱమును ప్రార్థించుచున్నాము. ౧౬

మూలంబులును ఫలంబులును ఆర్ద్రమాంసంబును ఎండినమాంసంబును మఱియు నానావిధంబులయిన నీవారంబులు మొదలగు నడవిధాన్యంబులును సిద్ధంబు గావించికొని యున్నాము. ౧౭

ఈసేనయంతయు మాయింటఁ జక్కఁగా భుజించి యీరాత్రియంతయు నుండఁగలదు. నీవును, మేము గావించునానావిధపూజలం గైకొని రేపు సైన్యసమేతుఁడవై పోవచ్చునని ప్రార్థించుచున్నాను. అని గుహుఁడు భరతునితోఁ జెప్పెను. ౧౮

ఇది యొనుబదినాలవసర్గము.

షష్ట్యశీతితమ స్సర్గః.

ఏవ ముక్తస్తు భరతో నిషాదాధిపతిం గుహామ్,
ప్రత్యువాచ మహాప్రాజ్ఞో వాక్యం హేత్వర్థసంహితమ్. ౧

ఊర్జితః ఖలు తే కామరక్షకృతో మమ గురో స్సఖే!,
యో మే త్వ మీదృశీం సేనా మేకోఽభ్యర్చితు మిచ్ఛసి. ౨

ఇత్యుక్తాస్తేన మహాతేజా గుహం వచన ముత్తమమ్,
అబ్రవీ ద్భరత శ్శ్రీమా న్నిషాదాధిపతిం పునః 3

కతరేణ గమిష్యామి భరద్వాజాశ్రమం గుహ!,
గహనోఽయం భృశం దేశో గఙ్గాఽనూపో దురత్యయః. ౪

తస్య తద్వచనం శ్రుత్వా రాజపుత్రస్య ధీమతః,
అబ్రవీ ద్భాస్కరిం రాక్ష్యం గుహో గహనగోచరః. ౫
దాశా స్త్వాఽనుగమిష్యన్తి ధనుష్మన్త స్సుసమాహితాః,
అహం చానుగమిష్యామి రాజపుత్ర! మహాయశః. ౬

కచ్చి న్న దుష్టో వ్రజసి రామ స్యాక్లిష్టకర్మణః,
ఇయం తే మహతీ సేనా శఙ్కాం జనయతీవ మే. ౭

తమేవ మభిభాషన్త మాకాశ ఇవ నిర్మలః,
భరత శ్శ్లక్ష్ణయా వాచా గుహం వచన మబ్రవీత్. ౮

ఎనుబదియైదవసర్గము.

మహాపండితుఁడగుభరతుఁడు నిషాదాధీశ్వరుఁడగుగుహుఁడు చెప్పినది విని యతనిం జూచి సహేతుకంబుగా సప్రయోజనంబుగా నిమాటం బెవ్వెను. ౧

నాయన్నయగు రామునిస్నేహితుఁడవగు గుహుఁడా! నీవు ఒక్కఁడవె నాయింతటి సేనకునుం బూజనేయుఁ గోరుచున్నావే. ఈమాటవలన నే నీకోర్కికన్న నధికముగా మాకుఁ బూజగావించినవాఁడ వగుచున్నావు. అని భరతుఁడు గుహునితోఁ బెవ్వెను. ౨

మహాతేజుఁడును శ్రీమంతుఁడు నగుభరతుఁడు ఇట్లు నిషాదాధీశ్వరుఁడగు గుహునితోఁ నుత్తమంబగు మాటం బెవ్వి మరల నతనినిజూచి యిట్లని చెవ్వెను. ౩

గుహుఁడా! భరద్వాజాశ్రమంబున కేమార్గంబునఁ బోవలెను?. ఈదేశంబు మిగులగహ్వరప్రవేశంబయి యున్నది. దుర్గంగాజలంబులం దరించుటయొ మిక్కిలియుఁ గష్టము. అని భరతుఁడు గుహునితోఁ బెవ్వెను. ౪

అడవులలందుఁ దిరుగునట్టి గుహుఁడు రాఘవోత్తముఁడును బుద్ధిమంతుఁడునగు భరతునిమాటను విని చేతులు మొగిడ్చి యిట్లని చెవ్వెను ౫

మహాయశుఁడవు రాజపుత్రుఁడ వగు భరతుఁడా! మాచెంబడివారలు ధనుర్ధరులయి మిక్కిలియుం నెచ్చరికతో నీవెంబడి రాఁగలరు. నేనును నీవెంబడి వచ్చెదను. నీకు మార్గచింత యొక్కఁ డులేదు. ౬

నీవు ఎవ్వరికిని దుఃఖంబు గల్గింపనికార్యంబులే చేయునట్టి రామునకు ద్రోహంబునేయుటకై పోవువాఁడవు కావుగదా! నీతోఁ గూడ వచ్చిన యింతగొప్పసేనం జూడఁగా నాకుఁ గొంచెము సందేహము గలుగుచున్నది. అని గుహుఁడు భరతునితోఁ బెవ్వెను. ౭

ఆకాశంబువలె నిర్దోషుఁడైయున్నభరతుఁడు ఈవిధంబునం బెప్పుచున్నగుహుం జూచి మృదువాక్యంబున నిట్లని చెవ్వెను. ౮

మాభూ త్స కాలో యత్కష్టం న మాం శఙ్కితు మర్హసి,
రాఘవ స్సహి మే భ్రాతా జ్యేష్ఠ పితృసమో మతః. ౯

తం నివ ర్తయితుం యామి కాకుత్స్థం వనవాసినమ్,
బుద్ధి రన్యా న తే కార్యాగుహ! సత్యం బ్రవీమి తే. ౧౦

స తు సంహృష్టవదన శ్శ్రుత్వా భరతభాషితమ్,
పున రే వాబ్రవీ ద్వాక్యం భరతం ప్రతి హర్షితః. ౧౧
ధన్య స్త్వం న త్వయా తుల్యం పశ్యామి జగతీతలే,
అయత్నా దాగతం రాజ్యం య స్త్వం త్యక్తు మిచ్ఛసి.౧౨

శాశ్వతీ ఖలు తే కీర్తి ర్లోకా ననుచరిష్యతి,
య స్త్వం కృచ్ఛ్రగతం రామం ప్రత్యానయితు మిచ్ఛసి. ౧౩

ఏవం సమ్భాషమాణస్య గుహస్య భరతం తదా,
బభౌ నష్టప్రభ సూర్యో రజనీ చాభ్యవ ర్తత. ౧౪
సన్నివేశ్య స తాం సేనాం గుహేన పరితోషితః,
శత్రుఘ్నేన సహ శ్రీమా ఞ్ఛయనం సముపాగమత్. ౧౫

రామచిన్తామయ శ్శోకో భరతస్య మహాత్మనః,
ఉపస్థితో వ్యనర్హస్య ధర్మప్రేక్షస్య తాదృశః. ౧౬

అన్తర్దాహేన దహన స్సన్తాపయతి రాఘవమ్,
వనదాహాభిసన్తప్తం గూఢోఽగ్ని రివ పాదపమ్. ౧౭

'నేను రామునకు ద్రోహముచేయుదునని నీకు సందేహము గలిగినదే! ఇట్టి కష్టకాల మింక సంభవింపకుండుఁగాక! నీవు నాయందు సందేహం బుంచ వలదు. రాముఁడు నాకు జ్యేష్ఠభ్రాత కావునఁ దండ్రివంటివాఁడే కదా! ౯

గుహుఁడా! అడవియందున్నరాముని మరలించి తోడ్కొనివచ్చుటకై పోవుచున్నాను. నీవు వేఱువిధమునం దలంపవలదు. నీకు సత్యముఁ జెప్పుచున్నాను. అని భరతుఁడు గుహునితోఁ జెప్పెను. ౧౦

ఆగుహుఁడు భరతుఁడు చెప్పినమాటను విని ప్రసన్నవదనుఁడై పరమసంతుష్టుఁడై భరతుం జూచి మరల నిట్లని చెప్పెను. ౧౧

ఆప్రయత్నంబుగాఁ బ్రాప్తంబయిన రాజ్యంబును గూడ విడువఁగోరుచున్నావే, నీవె పుణ్యవంతుఁడవు. నీయట్టి ధార్మికుని భూలోకంబున నెచ్చటనేని నే నిదివఱకుఁ జూడలేదు. ౧౨

నీవు కష్టంబు నొందియున్న రాముని మరలఁ దోడ్కొనివచ్చి సుఖింపఁజేయం గోరుచున్నావు కావునకీర్తి శాశ్వతంబుగా సమస్తలోకంబులందును వ్యాపించి యుండఁగలదు అని గుహుఁడు భరతునితోఁ జెప్పెను. ౧౩

ఆప్పుడు గుహుఁడిట్లు భరతునితో మాటలాడుచుండఁగానె సూర్యుఁడస్తమించె; నంత రాత్రియు వచ్చినది. ౧౪

అంత శ్రీమంతుఁడగు భరతుఁడు, నేనను ఆయ్యోస్థలంబుల విడియనియమించి గుహునిచే సంతోషింపఁజేయఁబడినవాఁడై శత్రుఘ్నుఁడును దానును బవ్వళించిరి. ౧౫

ఆగర్భశ్రీమంతుఁడుకావున దుఃఖంబనుభవింపఁ దగనివాఁడును ధర్మబుద్ధిగలవాఁడు నగు భరతుఁడు ఎంతధైర్యశాలియయినను, అపరిమితంబగు రామనిమిత్తంబయిన దుఃఖంబు సహింపఁజాలక మిక్కిలియు వగచుచుండెను. ౧౬

సమీపంబుననుండు నడవి దహింపఁబడుచుండఁగా నావేడిమికి సంతప్తమగుచున్న పృథ్వింబును, అగ్నిహోత్రము పైకిఁ గానరాకయే తపిం

ప్రసృత స్సర్వగాత్రేభ్య స్స్వేదం శోకాగ్నిసమ్భవమ్,
యథాసూర్యాంశుసన్తప్తో హిమవాన్ ప్రసృతో హిమమ్.౧౪

ధ్యాననిర్దగ్ధశైలేన వినిశ్శ్వసితధాతునా,
దైన్యపాదపసంఘేన శోకాయాసాధిశృఙ్గిణా. ౧౫
ప్రమోహాన్తస్సలిలేన సన్తాపౌషధివేణునా,
ఆక్రాన్తో దుఃఖశైలేన మహాత్మా కైకయీసుతః. ౧౬

వినిశ్శ్వస న్నిళ్భృశదుర్మనా స్తతః
ప్రమూఢసంజ్ఞ శ్చ పరమాపదం గతః,
శమం న లేభే హృదయజ్వరార్దితో
నరర్షభో యూథహతో యథర్షభః. ౧౭
గుహేన సార్ధం భరత స్సుదుఃఖితో
మహానుభావ స్సచివేన స్సమాహితః,
సుదుర్మనా స్తం భరతం తదా పునః
గుహా స్సమాశ్వాసయ దగ్రజం ప్రతి. ౧౮

ఇతి శ్రీమదయోధ్యాకాణ్డే షడ్ఢాశీతితమ స్సర్గః

షడశీతితమ స్సర్గః.

ఆచచక్షేఽథ సద్భావం లక్ష్మణస్య మహాత్మనః,
భరతా యాప్రమేయాయ గుహో గహనగోచరః. ౧

పఁజేయునట్లు శోకాగ్ని లోపలనుండియే భరతుని మిక్కిలియుఁ దపింపఁ జేయుచుండెఁది. ౧౭

సూర్యునికిరణంబు వేఁడిమికి హిమవత్పర్వతంబుననుండి మంచునీళ్లు కాఁవునట్లు, భరతునియన్నయయవంబులనుండియు గుఃఖాగ్నిచేఁ జెమటనీళ్లు గాఁగినవి. ౧౮

కైకేయికొడుకయిన భరతుఁడు ధ్యానంబె పెనుతొట్లుగా, నిట్టూర్పులె నానావిధంబులగు ధాతువులుగా, దైన్యమె పృక్తసమూహముగా, దుఃఖము నాయాసము మనోవ్యథయునై శిఖరంబులుగా, మోహమె లక్కలేని మృగములుగా, సంతాపమె యౌషధులును వెదుళ్లునుగాఁ బర్వతాకారంబయి యొప్పుచున్న మహాదుఃఖంబు నొంది పరితపించుచుండెను ౧౯,౨౦

పురుషశ్రేష్ఠుఁడగు భరతుఁడు, అట్లు పరమదుఃఖితుఁడై నిట్టూర్పులు పుచ్చుచు, మూర్ఛం బొందుచు నిట్లు పనమాపదం బొంది మనోజ్వరంబున బాధపడుచు, సహింపఁజాలక గుంపుదప్పిన వృషభంబుకరణిం బరితపించుచుండెను. ౨౧

అట్లు మహానుభావుఁడగు భరతుఁడు పరిచారకజనసహితుఁడై, యేకాగ్రచిత్తుఁడై గుహునితోఁ గూడ నుండెను గుహుఁడు భరతునిదుఃఖంబుఁ జూచి తానును బరమదుఃఖితుఁడై, రాముని విషయమయి మాటలు చెప్పుచు భరతుని నాశ్వాసించెను. ౨౨

ఇది యెనుబదియొదవసర్గము.

ఎనుబదియొకటవసర్గము.

అంత నిసంబున నుండునట్టి గుహుఁడు, గొలందిలేని మాహాత్మ్యంబుగల భరతునకు మహాత్ముఁడగు లక్ష్మణునిజ్యేష్ఠభ్రాతృభక్తిరూపమయిన సత్త్వభావంబుఁ జెప్ప నారంభించెను. ౧

తం జాగ్రతం గుహైే ర్వ్యక్తం శరచాపాసిధారిణమ్,
భ్రాతృగు ప్తయ్యర్థ మత్యన్త మహం లక్ష్మణ మబ్రువమ్. ౨

ఇయం తాత! సుఖా శయ్యా త్వదర్థ ముపకల్పితా,
ప్రత్యాశ్వసిహి శే ష్వాస్యాం సుఖం రాఘవనన్దన!. 3

ఉచితోే ఽయం జన స్సర్వో దుఃఖానాం త్వం సుఖోచితః,
ధర్మాత్మం! స్తస్య గు ప్తయ్యర్థం జాగరిష్యామహే వయమ్. ౪

నహి రామా త్పృథగ్భూతరోమ మాస్తి భువి కశ్చన,
మోహాన్నోే ఽభూ ర్బ్భవీ మ్యేత ద ప్యసత్యం త వాగ్రతః. ౫

అస్య ప్రసాదా దాశంసే లోకేే ఽస్మి న్నుమహ ద్యశః,
ధర్మావా ప్తిం చ విపులా మర్థావా ప్తిం చ కేవలామ్. ౬

సోే ఽహం ప్రియసఖం రామం శయానం సహ సీతయా,
రక్షిష్యామి ధనుష్పాణి స్సర్వై స్సైన్యై ర్జ్ఞాతిభి స్సహ. ౭

నహి మేే ఽవిదితం కించి ద్వనేే ఽస్మిం శ్చరత స్సదా,
చతురఙ్గం హ్యపి బలం ప్రసహేమ వయం యుధి. ౮

ఏవ మస్మాభి రుక్తేన లక్ష్మణేన మహాత్మనా,
అనునీతా వయం సర్వే ధర్మ మే వానుపశ్యతా. ౯

అన్నను రక్షించుటకై, ధనుర్బాణంబులను ఖడ్గంబును ధరించి, కంటి పై నెప్పయియున్నను వేయక మేలుకొని యున్న గుణవంతుఁడగు లక్ష్మణునిం జూచి నేనిట్లని చెప్పితిని. 1

రఘువంశంబునం బుట్టినవారలకు సంతోషంబు గలుగఁజేయునట్టి లక్ష్మణుఁడా! సుఖకరంబగు నీపాన్పు నీకొఱకై యేర్పఱుపఁబడినది. నీవు దీనిపై సుఖంబుగాఁ బరుండి యలసట దీర్చుకొనుము. 3

ధర్మాత్ముఁడవగు లక్ష్మణుఁడా! మేమందఱమును దుఃఖం బనుభవింపం దగినవారలమే. నీవు సుఖంబునకుమాత్రముతగినవాఁడవు కావున నింద్రింపుము. రామునిసంరక్షణమునకై మే మందఱమును మేలుకొని యుండెదము. 8

ఈభూలోకంబున రామునికన్నఁ బ్రియుఁడు నా కెవ్వఁడును లేఁడు కావున, నీవు రామరక్షణార్థమయి మేలుకొని యుండవలసినది లేదు. నీయెదుట నేను దీనిగుఱించి యసత్యం బాడుదునా? ౫

ఈరామునియనుగ్రహంబునఁ నేను లోకంబున గొప్పకీర్తిని, అధికమయిన పరలోకసాధనభూతంబగు ధర్మంబును, మఱియు న్యాయప్రాప్తబగు ధనాదికంబును బొందవలెనని కోరుచున్నాను. ౬

అట్లు కావున నేను ధనుస్సు ధరించి, నాబంధువుల యందఱితోఁ గూడ, సీతాదేవిం గూడి పరుండి నిద్రించుచున్న నాప్రియమిత్రు రాముని రక్షింపుచుండెదను. ౭

ఎల్లప్పుడును ఈయడవిలోనే తిరుగుచున్నవాఁడను గావున, నీవనంబునందు నాకుఁ దెలియని కందువ లేవియు లేవు. యుద్ధంబున, మేము చతురంగసైన్యంబు పచ్చినను సరకు సేయము. అని నేను లక్ష్మణునితోఁ జెప్పినాను.

మేము చెప్పినది విని మహాత్ముఁడును ధర్మమును మాత్రమే చూచువాఁడునగు లక్ష్మణుఁడు మమ్మందఱను ఈప్రకారముగా మంచిమాటల ననునయించెను. ౯

కథం దాశరథౌ భూమౌ శయానే సహ సీతయా,
శక్యా నిద్రా మయా లబ్ధుం జీవితం వా సుఖాని వా. ౧౦

యో న దేవాసురై స్సర్వై ర్ధన్ధర్షి స్సహితుం యుధి,
తం పశ్య గుహ సంవిష్టం తృణేషు సహ సీతయా. ౧౧

మహతా తపసా లబ్ధో వివిధై శ్చ పరిశ్రమైః,
ఏకో దశరథ స్యైష పుత్ర స్సదృశలక్షణః. ౧౨

అస్మి న్ప్రవ్రాజితే రాజా న చిరం వర్తయిష్యతి,
విధవా మేదినీ నూనం క్షిప్ర మేవ భవిష్యతి. ౧౩

వినద్య సుమహానాదం శ్రమే ణోపరతాః స్త్రియః,
నిర్ఘోషోపరతం తాత! మన్యే రాజనివేశనమ్. ౧౪

కౌసల్యా చైవ రాజా చ తథైవ జననీ మమ,
నాశంసే యది జీవేయు స్సర్వే తే శర్వరీ మిమామ్. ౧౫

జీవే దపి హి మే మాతా శత్రుఘ్న స్యానృశంసతా,
దుఃఖితా యా తు కౌసల్యా వీరసూ ర్వినశిష్యతి. ౧౬

అతిక్రాన్త మతిక్రాన్త మనవాప్య మనోరథమ్,
రాజ్యే రామ మనిక్షిప్య పితా మే వినశిష్యతి. ౧౭

దశరథమహారాజకుమారుఁడగు రాముఁడు సీతతోఁగూడ నేలఁబరుండియుండఁగా నేను బ్రతికియుండుటయె బహుకష్టముగా నున్నదే! ఇంక నిద్రగాని, ఇతరసుఖంబులనుగాని సొందుట కెట్లలవియగును ? ౧౦

గుహుఁడా! దేవాసుర లందఱుం జేరి యొక్కపెట్టున వచ్చినను, యుద్ధంబున నెప్పనిపరాక్రమంబు సహింప నలవిగాదో! అట్టిమహాపరాక్రమశాలియగు రాముఁ డిప్పుడు భార్యతోఁగూడ పచ్చిక నేలపైఁ బరుండియున్నాఁడు చూడుము. ౧౧

ఈరాముఁడు దశరథునిచే మహాతపస్సుచేసి పెక్కుప్రతంబులు యాగంబులు గావించి పొందఁబడిన పుత్రుఁడు. తండ్రియుంబోలె సమస్త సద్గుణంబులు గలవాఁడు. ౧౨

రాముఁడు వనంబునకు వచ్చినపిదప నింక దశరథమహారాజు బహుకాలము జీవింపఁజాలఁడు. ఇంక శీఘ్రముగనే భూమి విధవ కాఁగలదు. ఇది నిశ్చయము. ౧౩

నాయనా! అంతఃపురస్త్రీలు మహోచ్ఛ్వాసగల్గునట్లు, రోదనంబు గావించి యంతఁగలసి యూరకుండఁగలరు. అట్లు రాజగృహంబు నిశ్శబ్దంబయి యుపరతంబయి యుండఁగలదు. అని తలంచెదను. ౧౪

కౌసల్యయు దశరథుఁడును నాతల్లి సుమిత్రయు వీరలింక నెంతమాత్రము జీవింపరు. ఆట్లు జీవించియుండిరేని యీరాత్రిమాత్రము జీవించియుందురుగాని యాపై జీవింపఁజాలరు. ౧౫

నాతల్లి సుమిత్రగూడ రెండవకొడుకు శత్రుఘ్నునిం జూచుచు బ్రతికియుండంగలదు. దుఃఖితయగు వీరునిఁ గన్నతల్లి కౌసల్యమాత్రము నాశము నొందక తప్పదు. ౧౬

అతిక్రమించిపోయినది! అతిక్రమించిపోయినది! అంతయు వ్యర్థమయినది! నాతండ్రి దశరథమహారాజు రాజ్యమునందు రాము నుంచక తన కోర్కి నొందకయె నాశము నొందుచున్నాఁడే! ౧౭

సిద్ధార్థాగ పితరం వృత్తం తస్మిన్కాలే హ్యుపస్థితే,
ప్రేతకార్యేషు సర్వేషు సంస్కరిష్యన్తి భూమిపమ్. ౧౮

రమ్యచత్వరసంస్థానాం సువిభక్తమహాపథామ్,
హర్మ్యప్రాసాదసమ్పన్నాం సర్వరత్నవిభూషితామ్. ౧౯
గజాశ్వరథసంబాధాం తూర్యనాదవినాదితామ్,
సర్వకల్యాణసంపూర్ణాం హృష్టపుష్టజనాకులామ్. ౨౦
ఆరామోద్యానసమ్పూర్ణాం సమాజోత్సవశాలినీమ్,
సుఖితా విచరిష్యన్తి రాజధానీం పితుర్మమ. ౨౧

అపి సత్యప్రతిజ్ఞేన సార్ధం కుశలినా వయమ్,
నివృత్తే సమయే హ్యస్మిన్ సుఖితాగ ప్రవిశేమ హి. ౨౨

పరిదేవయమానస్య తస్యైవం సుమహాత్మనః,
తిమితో రాజపుత్రస్య శర్వరీ సాఽత్యవర్తత. ౨౩
ప్రభాతే విమలే సూర్యే కారయిత్వా జటా ఉభౌ,
అస్మిన్ భాగీరథీతీరే సుఖం సన్తారితౌ మయా. ౨౪

జటాధరౌ తౌ ద్రుమచీరవాససౌ
మహాబలౌ కుఞ్జరయూథపోపమౌ,
వరేషుచాపాసిధరౌ పరన్తపౌ
వ్యపేక్షమాణౌ సహ సీతయా గతౌ. ౨౫

ఇతి శ్రీమదయోధ్యాకాణ్డే షడశీతితమ స్సర్గః. ౮౬.

తండ్రియగు దశరథమహారాజు మృతిబొందినప్పుడు ఆయనకు ఆయ్యే కాలంబులందు సమస్తసంస్కారంబులు గావించుటి భరతశత్రుఘ్నులు కృతార్థులు. ౧౪

శమనీయంబులగు చతుష్పథంబులు గలదియుఁ జక్కఁగా నేర్పఱుపఁబడిన రాజమార్గంబులు గలదియు మేడలును దేవాలయములును ఎచ్చుగాఁ గలదియు సమస్తములయిన యుత్తమద్రవ్యంబులచే నలంకృతంబును ఏనుంగులచేతను గుఱ్ఱంబులచేతను రథంబులచేతను నిండినదియు నానావిధవాద్యధ్వనుల నొప్పుచున్నదియు సమస్తమంగళసంయుతంబును సంతుష్టులును ధనాఢ్యులం బుష్టులునగుజనులచే నిండినదియు తోఁటలు నుద్యానవనంబులును మెండుగాఁ గలదియు నానావిధోల్బణంబులు గలదియునగు నాతండ్రి రాజధానియయిన యయోధ్యాపురియందు సుఖంబునొందు భాగ్యంబు గలవారలు విహరింపుచుండఁగలరు. ౧౯-౨౧

మేమును ఈపదునాలుగు సంవత్సరంబులును గడచి పిమ్మట సత్యప్రతిజ్ఞుఁడగు రామునితోఁ గూడ క్షేమంబున సుఖితులమై యయోధ్యానగరంబుఁ బ్రవేశింపఁగలమా? అని లక్ష్మణుఁడు మాతోఁ జెప్పెను. ౨౨

మహోత్సుఁడగు రాజపుత్రుండయిన లక్ష్మణుఁడు ఇట్లువిలపించుచుండఁగానే యారాత్రి కడచినది. ౨౩

అంత స్వచ్ఛంబుగా సూర్యుఁడుదయించి పిదప, ఈగంగానది గట్టున నే రామలక్ష్మణు లిద్దఱును జటలు గావించుకొనిరి. అంత నేను వారలను సుఖంబుగా గంగను దాఁటించితిని. ౨౪

మహాబలశాలులును గజగాంభీర్యులతో సమానులును శత్రువులం దపింపఁజేయువారలు నగు నారామలక్ష్మణులు జటలు ధరించి నారచీరం గట్టుకొని యుత్తమంబులగు ధనుర్బాణంబులును ఖడ్గంబులును ధరించి మిక్కిలియు సెచ్చరికతో సీతంగూడి పోయిరి. అని గుహుఁడు భరతునితోఁ జెప్పెను.

ఇది యెనుబదియాఱవ సర్గము.

స ప్త శీ తి త మ స్స ర్గః.

గుహస్య వచనం శ్రుత్వా భరతో భృశ మప్రియమ్,
ధ్యానం జగామ తత్రైవ యత్ర తచ్ఛ్రుత మప్రియమ్. ౧

సుకుమారో మహాసత్త్వ స్సింహస్కన్ధో మహాభుజః,
పుణ్డరీకవిశాలాక్ష స్తరుణశ్చ ప్రియదర్శనః. ౨
ప్రత్యాశ్వస్య ముహూర్తం తు కాలం పరమదుర్మనాః,
పపాత సహసా తూర్ణ మ్నిష్టతివిద్ధ ఇవ ద్విపః. ౩

తమవస్థం తు భరతం శత్రుఘ్నోఽన న్తరస్థితః,
పరిష్వజ్య గురో దోష్మైర్వ్యసంజ్ఞ శ్శోకకర్శితః. ౪

తత స్సర్వా స్సమాసేతు స్తాతరో భరతస్య తాః,
ఉపవాసకృశా దీనా భర్తృన్యసనకర్శితాః. ౫

తా శ్చ తం పతితం భూమా వుదన్త్యశ్చ పర్యవారయన్,
కౌసల్యా త్వనుస్మృత్యై నం దుర్మనాశ్చ పరిషస్వజే. ౬

వత్సలా స్వం యథా వత్స ముపగూహ్య తపస్వినీ,
పరిపప్రచ్ఛ భరతం రుదన్తీ శోకలాలసా. ౭
పుత్ర! వ్యాధి ర్న తే కశ్చి చ్ఛరీరం పరిబాధతే,
అద్య రాజకులస్యాస్య త్వదధీనం హి జీవితమ్. ౮

ఎనుబదియేడవసర్గము.

భరతుఁడు గుహుఁడు చెప్పినదుఃఖకరంబగు మాటను విని, ఆరామ లక్ష్మణులు జటలను ధరించి యరణ్యమునకుఁ బోయిరనువిషయమును గుఱిం చియే తనకోర్కి యీడేరునో యీడేరదో యను మిక్కిలియుఁ జింత నొందెను. ౧

సుకుమారశరీరుఁడును, మహాబలుఁడును, సింహంబునకుంబోలె నున్న తంబులగు భుజశిఖరంబులు గలవాఁడును, మహాబాహుఁడును, బుండరీకంబు లుంబోలె విశాలసుందరంబులగు నయనంబులవాఁడును, యౌవనవంతుఁడును, బ్రియదర్శనుండు నగు భరతుఁడు పరమదుఃఖితుఁడై కొంచెమునేపు దుఃఖం బు నణఁచికొనియుండి యంత సహింపంజాలక బరిగోలన నధికంబుగాఁబొడు వంబడిన యేనుంగుభంగిఁ దటాలున నేలంబడెను. ౨, 3

సమీపంబుననున్న శత్రుఘ్నుఁడు ఆట్టియవస్థ నొందియున్న భరతుం గవుఁగిలించుకొని పరమదుఃఖితుఁడై, విసంజ్ఞుఁడై పెరలుంగున రోదనంబుఁ జేసెను. ౪

అంత నుపవాసముచేసిచేసి కృశించినవారలును దీనులును భర్తృదుఃఖంబునం బరితపించుచున్నవారలు నగు నాభరతునితల్లు లందఱును అచ్చటికి వచ్చిరి. ౫

వారలును నేలంబడియున్నభరతుం బరివేష్టించి రోదనంబుచేసిరి.

అందుఁ గౌసల్యమాత్రము పరమదుఃఖితయయి భరతునిసమీపంబు నకుఁ బోయి కవుఁగిలించికొనినది. ౬

శోచనీయయగు కౌసల్య గోవుతనదూడనుంబోలె భరతుంగవుఁగిలించు కొని పరమదుఃఖితయయి రోదనంబుసేయుచు భరతుని నిట్లని యడిగెను.

కొడుకా! నీదేహంబున కేమైన వ్యాధికలిగియున్నదా యేమి?

ఇప్పుడు మా ప్రాణమంతయు నీయధీనముగా నున్నది. ౭

త్వాం దృష్ట్వా పుత్ర! జీవామి రామే సభ్రాతృకే గతే,
వృత్తే దశరథే రాజ్ఞి నాథ ఏక స్త్వ మద్య నః. ౯

కచ్చి న్న లక్ష్మణే పుత్ర! శ్రుతం తే కించి దప్రియమ్,
పుత్రే వాఽప్యేకపుత్రాయా స్సహ భార్యే వనం గతే. ౧౦

స ముహూర్తం సమాశ్వస్య రుద న్నేవ మహాయశాః,
కౌసల్యాం పరిసాం త్వ్యేదం గుహం వచన మబ్రవీత్. ౧౧
భ్రాతా మే కాన్వవస ద్రాత్రౌ క్వ సీతా క్వచ లక్ష్మణః,
అస్వప చ్ఛయనే కస్మి న్కిం భుక్త్వా గుహ! శంస మే. ౧౨

సోఽబ్రవీ ద్భరతం హృష్టో నిషాదాధిపతి ర్గుహః,
యద్విధం ప్రతిపేదే చ రామే ప్రియహితేఽతిథౌ. ౧౩

అన్న ముచ్చావచం భక్ష్యం ఫలాని వివిధాని చ,
రామా యాభ్యవహారార్థం బహు చోపహృతం మయా. ౧౪

త త్సర్వం ప్రత్యనుజ్ఞాసీ ద్రామ స్సత్యపరాక్రమః,
న తు తత్ప్రీత్యగృహ్ణా త్తు క్షత్రధర్మ మనుస్మర. ౧౫

న హ్యస్మాభిః ప్రతిగ్రాహ్యం సఖే! దేయం తు సర్వదా,
ఇతి తేన వయం రాజ! న్ననునీతా మహాత్మనా. ౧౬

కొడుకా! రాముఁడు లక్ష్మణునితోఁగూడ వనంబునకుఁ బోయి దశరథమహారాజుమరణంబు నొందినపిదప నిన్నుఁజూచి జీవించియున్నాను గాని వేఱు గాదు. ఇప్పుడు మాకందఱకు నీవొక్కండవె నాథుఁడవు. ౯

కొడుకా! లక్ష్మణుని విషయమయిగాని, భార్యతోఁగూడ నడవికిఁ బోయిన యేకపుత్రునకు నాకొడుకు రామునివిషయమయిగాని నీ కెవ్వరైన దుఃఖవార్త్తం జెప్పిరా యేమి? అని కౌసల్య భరతు నడిగెను. ౧౦

మహాయశుఁడగు నాభరతుఁడు కొంచెము సేపునకుఁ దేఱి రోదనంబు సేయుచునే కౌసల్య నాశ్వాసించి గుహునిం జూచి యీమాటం జెప్పెను.

గుహుఁడా! నాయన్న రాముఁడు రాత్రియం దెచ్చటనుండెను? లక్ష్మణుఁ డెచ్చట నుండెను? సీతాదేవి యెచ్చట నుండెను? మఱియు వారలేమి భుజించిరి? ఎచ్చట నిద్రించిరి? దీని నంతయు నాకుఁ జెప్పుము. అని భరతుఁడు గుహునితోఁ జెప్పెను. ౧౨

నిషాదేశ్వరుఁడగు గుహుఁడు భరతునకు రామునందు మిక్కిలియు భక్తి యున్నదనియుఁ దనకు రామవృత్తాంతంబుఁ జెప్పుభాగ్యంబు గల్గెనని యు సంతోషంబు నొంది రాముఁడేమేమిచేసెనో ప్రియుఁడును హితుఁడు నగు నతిథియయిన రామునకుఁ దా నేమేమి గావించెనో దాని నంతయు భరతునకుం జెప్ప నారంభించెను. ౧౩

నేను రామునిభోజనంబునకై నానావిధంబగు నన్నంబును భక్ష్యములును నానావిధంబులగు ఫలంబులును మఱియుఁ బోష్యలేహ్యాదు లనేకంబులును దెచ్చినాను. ౧౪

సత్యపరాక్రముఁడగు రాముఁడు వాని నన్నిటిని మఱల నన్నే దీసికొని పొమ్మనెను. తనదైన క్షత్రియధర్మంబుఁ బలంచుకొని దానిలో నెంతమాత్రము ప్రతిగ్రహింపనే లేదు. ౧౫

భరతుఁడా! మహాత్ముఁడగు రాముఁడు "చెలికాఁడా! మేము క్షత్రియులము కావునఁ బ్రతిగ్రహింపఁగూడదు. దానమును మాత్రమే చేయుటకు లసినది." అని మాకు సమాధానముఁ జెప్పెను. ౧౬

లక్ష్మణేన సమానీతం పీత్వా వారిమహాయశాః,
ఔపవాస్యం తదాఽకార్షీ ద్రాఘువ స్సహ సీతయా. ౧౮
తత స్తు జలశేషేణ లక్ష్మణోఽప్యకరో త్తదా,
వాగ్యతా స్తే త్రయ స్సన్ధ్యాం సముపాసత సంహితాః. ౧౯

సౌమిత్రి స్తు తతశ్చ పశ్చా దకరో త్సాన్వ స్తరం శుభమ్,
స్వయ మానీయ బర్హిష్మ ఉష్ణ్ప్రం రాఘువకారణాత్. ౧౯
తస్మి న్సమావిశ ద్రామ స్సాన్వ స్తరే సహ సీతయా,
ప్రక్షాళ్యచ తయోశ్చ పాదా వపచక్రామ లక్ష్మణః. ౨౦

ఏత త్త దిఙ్గుదీమూల మిద మేవ చ త త్థ్రాణమ్,
యస్మి న్రామశ్చ సీతా చ రాత్రం తాం శయితా వుభౌ. ౨౧
నియమ్య పృష్ఠే తు తలాఙ్గుళిత్ర వాణ్
శరై స్సుపూర్ణా విషధీ పర న్తపః,
మహా ర్హను స్సజ్య ముపోహ్య లక్ష్మణో
నిశా మతిష్ఠ త్పరితోఽస్య కేవలమ్. ౨౨
తత స్త్వహం చోత్తమచాపబాణధృత్
స్థితోఽభవం తత్ర స యత్ర లక్ష్మణః,
అతన్ద్రిభిర్ జ్ఞాతిభి రాత్తకార్ముకై
ర్మహేన్ద్రకల్పం పరిపాలయం స్తదా. ౨౩

ఇతి శ్రీమదయోధ్యాకాణ్డే సప్తాశీతితమ స్సర్గః. ౮౭.

అ ష్టా శీ తి త మ స్స ర్గః.

తచ్ఛ్రుత్వా నిపుణం సర్వం భరత స్సహ మన్త్రిభిః,
ఇఙ్గుదీమూల మాగమ్య రామశయ్యా మవేక్ష్య తామ్. ౧

మహాయశుఁడగు రాముఁడు అప్పుడు లక్ష్మణుఁడు దెచ్చియిచ్చిన జలంబుఁ ద్రావి, సీతయుఁ దానును ఉపవాసముండిరి. ౧౬

అంత నప్పుడు లక్ష్మణుఁడును రాముఁడు ద్రావి మిగిలినజలంబు ద్రావెను. వారలు మువ్వురును, మూసంబు వహించి యేకాగ్రచిత్తులయి సంధ్యనుపాసించిరి. ౧౭

అటువెనుక లక్ష్మణుఁడు తానే శీఘ్రముగాఁ బోయి దర్భలం దెచ్చి రామునికొఱకుఁ జక్కఁగా శయనంబు నేర్పఱిచెను. ౧౮

రాముఁడును సీతయును ఆదర్భశయనంబునం బవ్వళించిరి లక్ష్మణుఁడు సీతారాములపాదంబులను గంగాతీరంబున నడమటచే సంటుకొనిన బురద పోవునట్లు కడిగి యవ్వలికిఁ బోయి దూరంబునం గాచియుండెను. ౧౯

రాముఁడును సీతయు నిర్వురు నారాత్రియంతయు నీగారచెట్టుక్రింద నీదర్భలపైనసే పరుండియుండిరి ౨౧

శత్రువులం దపింపఁజేయునట్టి లక్ష్మణుఁడు, తలంబును హస్తకవచమునుధరించి బాణంబులచే నిండిన నమ్ములపొదులను వీపుసం గట్టికొని ఎక్కువెట్టిన గొప్పధనువు హస్తమునం దాల్చి కొంచెమయినను గంటిపై నెప్పవేయక రామునిచుట్టుం దిరుగుచుఁ గాచియుండెను. ౨౨

అంత నప్పుడు నేను ధనుర్బాణంబులధరించి ధనుర్ధరులగు బంధువులతోఁగూడినవాఁడనై లక్ష్మణున్నచోటనె యేమఱక దేవేంద్రసమానుఁడగు రాముం బరిపాలింపుచు నుంటిని. అని గుహుఁడు భరతునకుం జెప్పెను. ౨౩

ఇది యెనుబదియేడవసర్గము.

ఎనుబదియెనిమిదవసర్గము.

భరతుఁడు మంత్రులతోఁగూడ గుహుఁడు చెప్పినమాట నంతయుఁ జక్కఁగా విని యాగారచెట్టుక్రిందికి వచ్చి యారామశయ్యఁజూచి తల్లుల

అబ్రవీజ్జననీ స్సర్వా ఇహా తేన మహాత్మనా,
శర్వరీ శయితా భూమా విద మస్య విమర్దితమ్. ౨
మహాభాగకులీనేన మహాభాగేన ధీమతా,
జాతో దశరథేనోర్వ్యాం న రామ స్స్వప్తు మర్హతి. 3

అజినో త్తరసం స్తీర్ణే వరా స్తరణసంచయే,
శయితా స్వ పురుషవ్యాఘ్రగ కథం శేతే మహీతలే. ౪

ప్రాసాదా గ్రవిమానేషు వలభీషు చ సర్వదా,
హైమరాజత భౌమేషు వరా స్తరణశాలిషు. ౫
పుష్పసంచయచిత్రేషు చన్దనాగరుగన్ధిషు,
పాణ్డురాభ్ర ప్రకాశేషు శుకసఙ్ఘు తేషు చ. ౬
ప్రాసాదవరవర్యేషు శీతపత్సు సుగన్ధిషు,
ఉషిత్వా మేరుకల్పేషు కృతకాఞ్చనభి త్తిషు. ౭
గీతవాదిత్రనిర్ఘోషై ర్వరాభరణనిస్వనై ఃి,
మృదఙ్గవరశబ్దై శ్చ సతతం ప్రతిబోధితః. ౮
వన్దిభి ర్వన్దితగ కాలే బహుభి ర్నాశమాగధై ఃి,
గాధాభి రనురూపాభి స్స్తుతిభి శ్చ పర న్తపః. ౯

అశ్రద్ధేయ మిదం లోకే న సత్యం ప్రతిభాతి మా,
ముహ్యా తే ఖలు మే భావ స్స్వప్నో ఽయ మితి మే మతిః. ౧౦

యందఱం బిలిచి "ఇచ్చట మహాత్ముఁడగు రాముఁడు రాత్రిఁ బరుండిన స్థలము. ఇది యతఁడు పరుండఁ బచే మర్దితంబయిన శయనము"అని చెప్పెను.

మహాభాగ్యవంతుఁడగు నిక్ష్వాకువుసత్కులంబునఁ బుట్టినవాఁడును, మహాభాగ్యశాలియు,బుద్ధిమంతుఁడు నగు దశరథమహారాజకుమారుపునం బుట్టిన రాముఁడు నేలం బరుండి నిద్రింపఁదగఁడు. 3

పురుషశ్రేష్ఠుఁడగు రాముఁడు ఇంతవఱకుఁ పైన మేలయిన చర్మము పఱిచినవియు నమూల్యంబులగు ననేకాస్తరణంబులు గలవియు నగు వరార్హపర్యంకంబులం బరుండి యిప్పుడు నేలపై నెట్లు పరుండును? ४

శత్రువులం దపింపఁజేయునట్టిరాముఁడు విమానాకారంబులగు ప్రాసాదశిఖరంబులందును మేడమీఁదిగృహంబులందును గాంచనమయంబులును రజతమయంబులు నగు నేలలుగలవియు నుత్తమంబులగు నాస్తరణంబుల నొప్పుచున్నవియు నానావిధపుష్పంబులు చల్లఁబడియుండునవియుఁ జందనాగరుధూపంబుల సుగంధంబు గుబాళించుచున్నవియుఁ దెల్లని మేఘంబుభంగి భాసిల్లునవియుమనోహరంబులగు చిలుకలపలుకులతో నొప్పుచున్నవియుఁ జల్లఁగానుండు నవియుమంచిహాసనగలవియు బంగారుగోడలు గలవికావున మేరుపర్వతంబుబోలె నున్నవియు నగు నుత్తమప్రాసాదంబులందునుబరుండి నానావిధగీతంబులచేతనువీణాదివాద్యధ్వనులచేతను పరిచారికలమేఖలానూపురాద్యాభరణధ్వనులచేతను నిద్రమేల్కొని ప్రాతఃకాలంబున స్తుతిపాఠకులును సూతులును మాగధులు ననేకులు సేయునానావిధస్తోత్రంబులు వినుచు నానందించుచుండెనే! ఇంక నడవినేలలం బరుండి క్షుద్రమృగంబుల భయంకరారావంబులకు మేల్కొని యేకాకియయి యెట్లుండును? ४-८

ఇట్లు రాముఁడు నేలం బరుండుటమొదలగుదానియందు నా కింతమాత్రము సమ్మతము గలుగలేదు. ఇదంతయు సత్యముగా జరుగుచున్నదని నాకుఁ దోఁచలేదు. నామనసున కేమయిన భ్రమంబు గలిగినదేమో. లేక నా కిట్లు స్వప్నమే యయినదో! ౧౦

న నూనం దైవతం కించి త్కా లేన బలవ త్తరమ్,
యత్ర దాశరథీ రామో భూమా వేవ శయీత సః. ౧౧
విదేహరాజస్య సుతా సీతా చ ప్రియదర్శనా,
దయితా శయితా భూమా స్నుషా దశరథస్య చ. ౧౨

ఇయం శయ్యా మమ భ్రాతు రిదం హి పరివర్తితమ్,
స్థండిలే కఠినే సర్వం గాత్రై ర్విమృదితం తృణమ్. ౧౩
మన్యే సాభరణా సుప్తా సీతా ఽస్మి ఇ్ఛయనోత్తమే,
తత్ర తత్ర హి దృశ్యన్తే సక్తాగ కనకబిన్దవః. ౧౪

ఉత్తరీయ మిహా ఽసక్తం సువ్యక్తం సీతయా తదా,
తథా హ్యేతే ప్రకాశన్తే సక్తాః కౌశేయతన్తవః. ౧౫

సున్యే భర్తు స్సుఖా శయ్యా యేన బాలా తపస్వినీ,
సుకుమారీ సతీ దుగఖం న విజానాతి మైథిలీ. ౧౬

హా హన్తా ఽస్మి నృశంసో ఽహం యత్సభార్యగ కృతే మమ,
ఈదృశీం రాఘవ శ్శయ్యా మధిశేతే హ్యనాథవత్. ౧౭

సార్వభౌమకులే జాత స్సర్వలోకస్య సమ్మతః,
సర్వలోకప్రియ స్త్యక్త్వా రాజ్యం సుఖ మనుత్తమమ్. ౧౮
కథ మిన్దీవరశ్యామో రక్తాక్షగ ప్రియదర్శనః,
సుఖభాగీ న దుగఖార్హా శ్శయితో భువి రాఘవః. ౧౯

కాలమునకన్న దైవ మెంతమాత్రము బలిష్ఠముకాదు. కాలమే బలిష్ఠము. అట్టిదశరథమహారాజుకొడుకు రాముఁడు నేలపైఁ బరుండుచున్నాఁడే! ౧౧

జనకమహారాజుకూఁతు ధర్మదశరథమహారాజుకోడలును రాముని ప్రియురాలును జూపరులకు సంతోషంబు గలిగించునదియు నగు సీతాదేవియు నేలపైఁ బరుండినదే! ౧౨

ఇది నాయన్నగారిపాన్పు. ఇదిగో ఆయనకతినంబగు నేలయందు శ్రమవశంబునఁ బొరలుటచే శయ్యారూపంబగు దర్భలన్నియునలఁగియున్నవి ౧౩

ఈగొప్పపాన్పునందు సీతాదేవిమార్గశ్రమంబుచే నాభరణంబులు విడువఁగ యాభరణంబులతోనే పరుండినదని తలంచెదను కావున నే యచ్చటఁ బచ్చట బంగారుపొడి యంటుకొనియున్నది. ౧౪

ఆప్పుడు సీతాదేవియు త్తరీయ మీదర్భలందుఁ దగిలియుండినదనుట స్పష్టము. ఏలయనఁగా నచ్చటచ్చటఁ దగులుకొనియుండు పట్టుపోఁగులు ఎంతయుఁ బ్రకాశించుచున్నవి. ౧౫

శోచనీయయుఁ బతివ్రతయునగు సీతాదేవి బాలయుఁ గోమలాంగియు నయ్యు నేలపై నిట్టిశయనంబుఁ బరుండి దుఃఖం బెఱుంగకున్నది. కావున పతివ్రతయు ఎచ్చటనైనను భర్తతోఁగూడఁ బరుండుటయె సుఖకర మని తలంచెదను. ౧౬

నానిమిత్తమయి రాముఁడు భార్యతోఁగూడ ననాథయుంబోలె నిట్టి కఠినశయనంబునంగుఁ బరుండినాఁడు కావున నేను మిక్కిలియుఁ బాపిష్ఠుఁడ నైతిని! అయ్యో! ౧౭

చక్రవర్త్యవంశంబునం బుట్టినవాఁడును సమస్తలోకసమ్మతుఁడును సమస్తజనులకుఁ బ్రియుఁడును ఇందీవరశ్యామలదేహుఁడును శక్తాంగనయనుఁడును జూపరులకు సంతోషంబు గలిగించువాఁడును ఇట్లు జన్మంబునను గుణంబులను సౌందర్య సౌకుమార్యాదులవలనను సుఖంబు నొందుటకె తగినవాఁడును దుఃఖానర్హుఁడునగు రాముఁడు సుఖకరంబగు నుత్తమరాజ్యంబు విడిచి నేలపై నెట్లు పరుండియుండెను? ౧౮,౧౯

ధన్యశ్చ ఖలు మహాభాగో లక్ష్మణ శ్శుభలక్షణః,
భ్రాతరం విషమే కాలే యో రామ మనువర్తతే. ౨౦

సిద్ధార్థా ఖలు వైదేహీ పతిం యాఽనుగతా వనమ్,

వయం సంశయితా స్సర్వే హీనా స్తేన మహాత్మనా. ౨౧

అకర్ణధారా పృథివీ శూన్యేవ ప్రతిభాతి మా,
గతే దశరథే స్వర్గం రామే చారణ్య మాశ్రితే. ౨౨

నచ ప్రార్థయతే కశ్చి న్మనసాపి వసున్ధరామ్,
వనేఽపి వసతా స్తస్య బాహువీర్యాభిరక్షితామ్. ౨౩

శూన్యసంవరణారక్షో మయస్థితహయద్విపామ్,
అపావృతపురద్వారాం రాజధానీ మరక్షితామ్. ౨౪
అప్రహృష్టబలాం న్యూనాం విషమస్థా మనావృతామ్,
శత్రవో నాభిమన్యన్తే భక్షో న్విషకృతా నివ. ౨౫

అద్యప్రభృతి భూమౌ తు శయిష్యేఽహం తృణేషు వా,
ఫలమూలాశనో నిత్యం జటాచీరాణి ధారయన్. ౨౬
త స్యార్థ ముత్తరం కాలం నివత్స్యామి సుఖం వనే,
తం ప్రతిశ్రవ మాముచ్య నాస్య మిథ్యా భవిష్యతి. ౨౭

వసన్తం భ్రాతు రర్థాయ శత్రుఘ్నో మాఽనువత్స్యతి,

మహాభాగుఁడును శుభలక్షణంబులు గలవాఁడు నగు లక్ష్మణుఁడు అన్న యగు రాముని ఆపత్కాలమునందు అనుసరించియున్నాఁడు కావున నతండు పుణ్యవంతుఁడు. ౨౦

సీతాదేవి పెనిమిటిని వెంబడించి యడవికిఁ బోయినది కావున నాబిడ కృతార్థయయినది.

మనము ఆట్టిమహాత్ముఁడగు రామునిం బాసియున్నాము. ఆతఁడు ఇంక మనల నంగీకరించునో అంగీకరింపఁడో యని సందేహముగా నున్నది. ౨౧

దశరథమహారాజు స్వర్గంబు నొంది రాముఁడును వనంబునకుఁ బోయినపిదప నీభూమి యనాథయయి కర్ణధారుఁడులేని యోడపగిది నాకుఁ దోఁచుచున్నది. ౨౨

ఇట్లు రాజ్యం బంతయు ననాయకంబయినను రాముఁడు వనంబులో నున్నను ఆతనిబాహుపరాక్రమంబునకు భయపడి ఇరుగుపొరుగురాజు లెవ్వరును రామునిరాజ్యంబు నాక్రమింప మనసునందునైనను దలంపరు. ౨౩

ప్రాకారరక్షకులు లేనిదియు సన్నద్ధంబులుగాని గుఱ్ఱంబులును గజంబులును గలదియు తెఱవఁబడిన ద్వారంబులు గలదియు దుఃఖితంబులగు సైన్యంబు గలదియు నిట్లు గుర్రశ నొంది రక్షణములేక యున్న యయోధ్యాపట్టణమును శత్రురాజులు రామభయంబున విషంబు గలిపిన పిండివంటలం బోలె నిచ్చింపకున్నారు. ౨౪,౨౫

నేను ఇదిమొదలు ఫలమూలంబులనే దినుము నారచీరలు గట్టుకొని జటాధారుఁడనై యిట్లు నేలపైననె తృణంబులు పఱచుకొని పరుండెదను.

రాముఁడు చేసినప్రతిజ్ఞను నే నవలంబించి యిదివఱకుఁ గడచినదిగాను ఇంక నుండవలసిన కాలం బంతయు సుఖంబుగా వనంబున నుండెదను. రాముని ప్రతిజ్ఞ యెంతమాత్రము అసత్యము కానేరదు. ౨౬

అన్నయగు రామునినిమిత్తమై వనంబుననున్న నాతోఁగూడ శత్రుఘ్నుఁడు నుండును.

లక్ష్మణేన సహ భ్రాత్రా హ్యయోధ్యాం పాలయిష్యతి. ౨౮

అభిషేక్ష్యన్తి కాకుత్స్థ మయోధ్యాయాం ద్విజాతయః,

అపి మే దేవతా వాచ మిమాం సత్యం మనోరథమ్. ౨౯
ప్రసాద్యమాన శ్శిరసా మయా స్వయం
బహుప్రకారం యది నాభిపద్యతే,
తతోఽనువత్స్యామి చిరాయ రాఘవం
వనే వస న్నార్హతి మా ముపేక్షితుమ్. 30

ఇతి శ్రీమదయోధ్యాకాణ్డేఽష్టాశీతితమ స్సర్గః. ౮౮.

ఏ కో న న వ తి త మ స్స ర్గః.

వ్యుష్య రాత్రిం తు తత్రైవ గఙ్గాకూలే స రాఘవః,
భరతం కాల్య ముత్థాయ శత్రుఘ్న మిద మబ్రవీత్. ౧
శత్రు ఘ్నోత్తిష్ఠ కిం శేషే నిషాదాధిపతిం గుహమ్,
శీఘ్ర మానయ భద్రం తే తారయిష్యతి వాహినీమ్. ౨

జాగర్మ్యహం స్వపిమి తమేవాఽర్యం విచిన్తయన్,
ఇత్యేవ మబ్రవీ ద్భ్రాత్రా శత్రుఘ్నోఽపి ప్రచోదితః. 3

ఇతి సంవదతో రేవ మన్యోన్యం నరసింహయోః,
ఆగమ్య ప్రాఞ్జలిం కాలే గుహో భరత మబ్రవీత్. ౪

పూజ్యుఁడగు రాముఁడు లక్ష్మణునింగూడి యయోధ్యం బాలింపు చుండఁగలఁడు. ఎం

ఆయోధ్యయందు రామునకు బ్రాహ్మణులు పట్టాభిషేకము గావిం తురు.

నాయిష్టదేవతలు నాకోర్కిని ఫలింపఁజేయుదురా? ఎఁ

నేను స్వయముగాఁ బ్రణామపూర్వకంబుగా నానావిధంబులం బ్రార్థించినను రాముఁడు నాప్రార్థన నంగీకరింపఁడేని, యంత నేను వనంబున రాముఁ డుండువఱకు అతనితోఁగూడ నుండెదను. ఇంతమాత్రమయినను రాముఁడు నన్నంగీకరింపకుండఁడు. అని భరతుఁడు విలపించెను. ౩౦

ఇది యెనుబదియెనిమిదవ సర్గము.

— —

ఎనుబదితొమ్మిదవసర్గము.

రఘువంశజాతుఁడగు నాభరతుఁడు రాత్రియంతయు నాగంగాతీరం బునఁ యుండి ప్రాతఃకాలంబునఁ లేచిశత్రుఘ్నుం బిలిచియిట్లనిచెప్పెను.

శత్రుఘ్నుఁడా! లెమ్ము. పరుండియున్నావేమి? శీఘ్రముగా నిషాదే శ్వరుఁడగు గుహుం దోడ్కొనిరమ్ము. నీకు మంగళం బగుఁగాక. యతఁడు మనల నేఱు దాఁటించును. అని భరతుఁడు శత్రుఘ్నునితోఁ జెప్పెను. ఎ

తమ్ముఁడగు శత్రుఘ్నుఁడు అన్నచేనిట్లు ప్రేరింపఁబడినవాఁడై, "నేను ఆర్యుఁడగు నారామునే చింతింపుచు మేలుకొనియేయున్నాను. నిద్రిం పలేదు" అని చెప్పెను. ౩

పురుషశ్రేష్ఠులగు నాభరత శత్రుఘ్నులీప్రకారముగాఁ బరస్పరము మాటలాడుకొనుచుండఁగానే గుహుఁడును తాను భరతుం జూచుటకుఁ దగిన సమయం బని తలంచి లోనికిం బోయి భరతుం జూచి చేతులు మొగు డ్చుకొని యిట్లని చెప్పెను. ౪

కచ్చి త్సుఖం నదీతీరే వాల్మీకి శ్శాకుత్స్థ! శర్వరీమ్,
కచ్చి త్తే సహ్యసై న్యస్య శ్రమ స్తర్వ మనాయయమ్. ౫

గుహస్య వచనం శ్రుత్వా త త్తు స్నేహా దుదీరితమ్,
రామ స్యానువశో వాక్యం భరతో ఽపీద మబ్రవీత్. ౬
సుఖా న శ్శర్వరీ రాజ! పూజితా శ్చాపి తే వయమ్,

గఙ్గాం తు నౌభి ర్బహ్వీభి ర్దాశా స్సన్తారయన్తు నః. ౭

తతో గుహ స్సన్త్వరితం శ్రుత్వా భరతశాసనమ్,
ప్రతి ప్రవిశ్య నగరం తం జ్ఞాతిజన మబ్రవీత్. ౮
ఉత్తిష్ఠత ప్రబుధ్యధ్వం భద్ర మస్తు చ వస్సదా,
నావ స్సమనుకర్షధ్వం తారయిష్యామ వాహినీమ్. ౯

తే తథోక్తా స్సముత్థాయ త్వరితా రాజశాసనాత్,
పఞ్చనావాం శతా న్యాశు సమానిన్యు స్సమన్తతః. ౧౦
అన్యా స్సు స్తికవిజ్ఞేయా మహాఘంటాధరా వరాః,
శోభమానా శ్చతాకాభి ర్యుక్తవాహా స్సుసంహతాః. ౧౧

తత స్సు స్తికవిజ్ఞేయాం పాణ్డుకంబళసంవృతామ్,
సనన్దిఘోషాం కల్యాణీం గుహో నావ ముపాహారత్. ౧౨

భరతుఁడా! నదీతీరంబున నీరాత్రి నీకు సుఖంబుగానే యుండినదా? నీకేమి నీసైన్యంబునకేమి యేమియు బాధ గలుగలేదుగదా? అని గుహుఁడు భరతునితోఁ జెప్పెను. ౫

రామాధీనుఁడగు భరతుఁడు గుహుఁడు స్నేహంబునం బలికినమాటను విని యతనిం జూచి యిట్లని చెప్పెను. ౬

నిషాదరాజాధీనుఁడగు గుహుఁడా! మాకు రాత్రి సుఖంబుగానే యుండినది మతియు మమ్ము నానావిధంబులం బూజించినావు.

నీంబడివారలు ఓడ లనేకంబులు దెచ్చి మమ్మంపఱను ఈగంగానదిని మాత్రము దాఁటింపవలయును. అని భరతుఁడు గుహునితోఁ జెప్పెను. ౭

గుహుఁడు భరతుఁడు త్వరపడి యాజ్ఞాపించినమాటను విని మరలఁ బట్టణంబుఁ బ్రవేశించి తనబంధువులం జూచి యిట్లని చెప్పెను. ౮

మేలొక్కనుఁడు, లెండు. మీ కెప్పుపను మంగళంబు గలుఁగుగాక. ఓడలు దీసికొనిరండు. భరతోదులను ఏఱుదాఁటింతము. అని గుహుఁడు బంధువులతోఁ జెప్పెను. ౯

అంత వారలు గుహునిమాటను విని రాజాజ్ఞవలన లేచి త్వరితంబుగాఁ బోయి యచ్చటనుండి యయిదునూఱులయోడలం దీసికొనివచ్చిరి.

మతియు నాయయిదువందలయోడలకొఱకు గొప్పగంటలుగట్టినవియు సుత్తమంబులును ధ్వజంబులం బ్రకాశించుచున్నవియు పైన మూయఁబడి కిటికీలించి యుండుటచే యుక్తమయిన వాయుసంచారంబుగలవియుఁ జీలలు మొదలగునవి గొట్టి దృఢముగా నిర్మింపఁబడినవియు నగు స్వస్తికంబులను నోడలనుం దీసికొనివచ్చిరి. ౧౦

అంత గుహుఁడు స్వస్తికంబనుపేరుగల యుత్తమంబులగు నోడలలో నొక్కటెల్లకంబళితోఁ గప్పఁబడినతలప్రదేశముగలదియు గంటలధ్వనులతో నొప్పుచున్నదియు సుందరంబు వగు నోడం దెచ్చెను. ౧౧

తా మారురోహ భరత శ్శత్రుఘ్న శ్చ మహాబలః,

కౌసల్యా చ సుమిత్రా చ యా శ్చాన్యా రాజయోషితః.౧౩
పురోహిత శ్చ తత్పూర్వం గురవో బ్రాహ్మణా శ్చ యే,
అనన్తరం రాజదారా స్తథైవ శకటాపణాః. ౧౪
ఆవాస మాదీపయతాం తీర్థం చాప్యవగాహతామ్,
భాణ్డాని చాప్రదానానాం ఘోష స్త్రిదివ మస్పృశత్. ౧౫

పతాకిన్య స్తు తా నావ స్సువ్యం దాశే రధిష్ఠితాః,
మహాన్తో ఽ జన మారూఢం తదా సమ్పేతు రాశుగాః. ౧౬
నారీణా మభిపూర్ణా స్తు కాశ్చి త్తాశ్చ చ్చ వాజినామ్,
కాశ్చి దత్ర వహన్తి స్మ యానయుగ్యం మహాధనమ్. ౧౭

తా స్తు గత్వా పరం తీర మవరోప్య చ తం జనమ్,
నివృత్తాశ్చ కాణ్డచిత్రాణి క్రియన్తే దాశబన్ధుభిః. ౧౮

స పై జయన్తా స్తు గజా గజారోహప్రచోదితాః,
తరన్త స్తు ప్రకాశన్తే సధ్వజా ఇవ పర్వతాః. ౧౯
నావ స్తారయతాం శ్చాన్యే ప్లవై స్తేరు స్తథా పరే,
అన్యే కుమ్భఘటై స్తేరు రన్యే లేరు శ్చ బాహుభిః. ౨౦
సా పుణ్యా ధ్వజినీ గఙ్గాం దాశై స్సన్తారితా స్వయమ్,
మైత్రే ముహూర్తే ప్రయయౌ ప్రయాగవన ముత్తమమ్. ౨౧

ఆశ్వాసయిత్వా చ చమూం మహాత్మా
నివేశయిత్వా చ యథోపజోషమ్,

ఆయోడపై భరతుఁడును మహాబలుఁడగు శత్రుఘ్నుఁడును ఆరోహించిరి.

అంతఁ బురోహితుఁడగు వసిష్ఠుఁడును మఱియుఁ బెద్దలగు బ్రాహ్మణులును ఆరోహించిరి. ఆపిమ్మట రాజభార్యలగు కౌసల్యాదు లారోహించిరి. అంత రథశకటాదులను అంగడిపదార్థంబులను ఎక్కించిరి. ౧౩,౧౪

అంత విడిసినస్థానమును దహించువారలు వేయు ధ్వనియు, నోడలపై నెక్కులకై నీళ్లలోనికి దిగువారలశబ్దంబును, ఆయ్యోయనుపకరణంబులనోడలలోనికిఁ జేర్చుకొనువారల ధ్వనియును స్వర్గలోకంబు ముట్టి చెలంగినది. ౧౫

అప్పుడు ఓడలు గాలిబలంబు గలుగుటకై ధ్వజంబులు గట్టియుండుటంజేసి చెంబడివార లెక్కి యూరకుండఁగానే యతివేగంబునం బోయినవి.

అందుఁ గొన్నియోడలందు స్త్రీలె నిండియుండిరి. కొన్ని గుఱ్ఱంబుల నిండియుండినవి. మఱికొన్నియుత్తమంబులగు రథశకటాదులను వానికిఁ గట్టు సశ్వపృషభాదులను నిండియుండినవి. ౧౬

అంత నాయోడలు ఆవ్వలిగట్టుఁ జేరి జనులను దింపి మరలి వచ్చినపుడు చెంబడివారలు భారము దిగుటవలన నతిలాఘవంబున జలంబులందుఁ జిత్రగతులు గావించిరి. ౧౭

ధ్వజంబులతోఁ గూడిన యేనుంగులు మావటీలు ప్రేరింప నీళ్లకు డిగ్గనదిని దాటుచు ధ్వజసహితంబులగు పర్వతంబులకరణిం బ్రకాశించినవి. ౧౮

కొందఱు ఓడలనెక్కి దాటిరి. కొందఱు తెప్పలపై దాటిరి. కొందఱు కుండలచే దాటిరి. మఱికొందఱు చేతులతో నీదుకొనుచు దాటిరి.

గంగాస్నానంబునం బరిశుద్ధమయిన యాసేన అట్లు చెంబడివారల సాహాయ్యంబున గంగానదినిదాటి, మైత్రేయ్యుపహూతంబునందుఁ బ్రయాగవనంబుఁ జేరినది. ౧౯

మహోత్తుఁడగు భరతుఁడు సైన్యము నాళ్వానించి ప్రయాగవనంబునకు సుఖప్రదేశంబున సైన్యంబు సంతయు విడియ నియమించి వసిష్ఠాదు

ద్రష్టుం భరద్వాజ మృషిప్రవర్య
మృత్విగ్భృత స్సన్భరతః ప్రతస్థే. ౨౨
స బ్రాహ్మణస్యాశ్రమ మభ్యుపేత్య,
మహాత్మనో దేవపురోహితస్య,
దదర్శ రమ్యాటజవృక్షషణ్డం
మహద్వనం విప్రవరస్య రమ్యమ్. ౨౩

ఇతి శ్రీమదయోధ్యాకాణ్డ ఏకోననవతితమ స్సర్గః. ౮౯.

న వ తి త మ స్స ర్గః.

భరద్వాజాశ్రమం దృష్ట్వా క్రోశా దేవ నరర్షభ,
బలం సర్వ మవస్థాప్య జగామ సహ మన్త్రిభిః. ౧
పద్భ్యా మేవ హి ధర్మజ్ఞో న్యస్తశస్త్రపరిచ్ఛదః,
వసానో వాససీ క్షౌమే పురోధాయ పురోధసమ్ ౨
తత స్సుందర్శనే తస్య భరద్వాజస్య రాఘవః,
మన్త్రిణ స్తా నవస్థాప్య జగా మానుపురోహితమ్. ౩

వసిష్ఠ మథ దృష్ట్వైవ భరద్వాజో మహాతపాః,
సఇచ్ఛాలాఽసనా త్తూర్ణం శిష్యా నర్ఘ్య మితి బ్రువన్. ౪
సమాగమ్య వసిష్ఠేన భరతే నాభివాదితః,
అబుద్ధ్యత మహాతేజా స్సుతం దశరథస్య తమ్. ౫
తాభ్యా మర్ఘ్యం చ పాద్యం చ దత్త్వా పశ్చా త్ఫలాని చ,
ఆనుపూర్వ్యా చ్చ ధర్మజ్ఞ పప్రచ్ఛ కుశలం కులే. ౬

లచేఁ బ్రేరితుఁడై బుషిశ్రేష్ఠుఁడును ఆధికపయస్కుఁడు సగు భరద్వాజమ హర్షిం జూచుటకై పోయెను. ౨౨

ఆభరతుఁడు సమస్తవేదవేత్తయును మహానుభావుఁడును దేవపురోహి తుఁడును బ్రాహ్మణోత్తముఁడు నగుభరద్వాజమహర్షి యాశ్రమంబునొద్దకుఁ బోయి యచ్చట రమణీయంబులగు పర్ణశాలలును నానావిధవృక్షంబులును గల రమణీయంబగు గొప్పవనముం జూచెను. ౨౩

ఇది యేనుబదితొమ్మిదవసర్గము.

తొంబదవసర్గము.

పురుషశ్రేష్ఠుడును ధర్మజ్ఞుఁడునగు భరతుఁడు శత్రుఘ్నునకు భరతుఁడు శత్రుఘ్నునకు నీసుదూరంబు ముంగ గానే భరద్వాజమహర్షి యాశ్రమంబుఁ జూచి సైన్యంబునంతయుం నిలిపి ఆయుధంబులను ఆభరణంబులను విడిచి పట్టువస్త్రంబులను గట్టుకొని పురో హితుని ముందిడుకొని మంత్రులం గూడి యాశ్రమంబునకుఁ బోయెను.

ఆంత భరతుఁడు భరద్వాజాశ్రమంబుఁ బ్రవేశించినపిదప మంత్రు లనుం గూడ నిలిపి పురోహితుఁడగు వసిష్ఠునితోఁ గూడఁ దాను భరద్వాజుం జూడఁ బోయెను. ౩

ఆంత మహాతపస్వియగు భరద్వాజమహాముని వసిష్ఠమహర్షిం జూచి "యర్ఘ్యంబు దెమ్ము చెప్పుచు శీఘ్రంబున నాసనంబున నుండి లేచెను. ౪

మహాప్రభావుఁడగు నాభరద్వాజుఁడు వసిష్ఠునితోఁ జేరి యంత భ రతుఁడభివాదనంబుఁ జేసినపిదప నతఁడు - దశరథపుత్రుఁడని యెఱింగెను.

అంత ధర్మజ్ఞుఁడగు నాభరద్వాజుఁడు క్రమంబున వసిష్ఠమహర్షికిని భరతునకును అర్ఘ్యపాద్యంబు లొసంగి ఫలంబుల నిచ్చి యంతట నందఱు క్షేమంబెఱఁ దా? యని యడిగెను. ౬

అయోధ్యాయాం బలే కోశే మిత్రే వ్యపి చ మన్త్రిషు,

జానన్ దశరథం నృత్తం న రాజాన ముదాహరత్. ౭

వసిష్ఠో భరత శ్చైనం ప్రప్రచ్ఛతు రనామయమ్,
శరీరేఽగ్నిషు నృత్విక్షు శిష్యేషు మృగపక్షిషు. ౮

త థేతి త త్ప్రతిజ్ఞాయ భరద్వాజో మహాతపాః,
భరతం ప్రత్యువా చేదం రాఘవస్నేహబన్ధనాత్. ౯

కిమి హాఽగమనే కార్యం తవ రాజ్యం ప్రశాసతః,
వీత దాచక్ష్వ మే సర్వం నహి మే శుధ్యతే మనః. ౧౦
సుషువే య సుమిత్రఘ్నం కౌసల్యాఽఽనన్దవర్ధనమ్,
భ్రాత్రా సహ సభార్యో య శ్చిరం ప్రవ్రాజితో వనమ్. ౧౧
నియుక్తః స్త్రీనియుక్తేన పిత్రా యోఽసౌ మహాయశాః,
వనవాసీ భవే తీహ సమాగ కిల చతుర్దశ. ౧౨
కచ్చి న్న త స్యాపాపస్య పాపం కర్తు మి హేచ్ఛసి,
అకణ్టకం భోక్తుమనా రాజ్యం త స్యానుజస్య చ. ౧౩

ఏవ ముక్తో భరద్వాజం భరతగ ప్రత్యువాచ హ,
పర్యశ్రునయనో దుగఖా ద్వాచా సంసజ్జమానయా. ౧౪

మఱియు నయోధ్యయందును సైన్యంబునందును బొక్కసమునందును అన్నియు క్షేమంబెగదా? స్నేహితులును మంత్రులును క్షేమముగనున్నారా? అని యడిగెను.

భరద్వాజుఁడు దశరథమహారాజు మృతిఁ బొందెనని యెఱిఁగిన వాఁడు కావున దశరథమహారాజు సమాచారమెత్తలేదు. ౭

అంతవసిష్ఠుఁడును భరతుఁడును "దేహమునందు ఆరోగ్యముగా నున్నదా? అగ్నిహోత్రములు చక్కఁగాజరుగుచున్నవా? వృక్షంబులు చక్కఁగా నున్నవా? శిష్యులు క్షేమంబుగానున్నారా? వనంబునందలిమృగంబులును బక్షులును క్షేమంబుగా నున్నవా?" యని భరద్వాజు నడిగిరి. ౮

మహాతిపళ్వాలియగు భరద్వాజుఁడు వసిష్ఠభరతులకు అన్నిటను క్షేమమెయని చెప్పి యంత రామునియందలి స్నేహంబున భరతుం జూచి యిట్లని చెప్పెను. ౯

నీవు రాజ్యంబుఁ బాలించువాఁడవు ఇప్పు డిచ్చటి కేల వచ్చితివి? నాకు సవిస్తరముగాఁ జెప్పుము. నామనంబునకు సంశయము గలుగుచున్నది.

కౌసల్యాదేవి శత్రువులను సంహరించువాఁడును సమస్తజంతువులకును బరమానందంబు గలిగించువాఁడు నగు నెవ్వనిం గన్నదో, యెవ్వఁడు భార్యతోను దమ్మునితోనుంగూడ బహుకాల మరణ్యంబున నుండుటకుఁ బంపఁబడెనో, మఱియు నేమహాయశునిఁ దండ్రి దశరథుఁడు భార్యయాజ్ఞకు లోఁబడి "నీ విప్పుడె పోయి పదునాలుగుసంవత్సరంబు లడవిలోనుండు" మని యాజ్ఞాపించెనో, అట్టిపాపరహితుఁడగు రామునకును అతనితమ్ముఁడు లక్ష్మణునకును నీవు ఎదురులేక యెల్లప్పుడును రాజ్యంబు వనుభవింపఁ గోరి ఏమియు నపకారంబు సేయంగోరవుగదా? అని భరద్వాజుఁడు భరతునితోఁ జెప్పెను. ౧౧-౧౩

భరతుఁడు భరద్వాజమహర్షి చెప్పినమాటను విని యిట్టిమాటలు వినవలసినచ్చెనుగదా యని దుఃఖితుఁడై కండ్లునిండఁ గన్నీళ్లు గాఁ మాటలు దొట్రుపడ భరద్వాజమహాముని౦ జూచి యిట్లని చెప్పెను. ౧౪

హతోఽస్మి యది మా మేవం భగవా నపి మన్యతే,
మత్తో న,దోష మాశఙ్క్య నైవం మా మనుశాధి హి. ౧౫

నచైత దిష్టం మాతా మే య దవోచ న్మదన్తరే,
నాహా మేతేన తుష్ట శ్చ న తద్వచన మాదదే. ౧౬

అహం తు తం నరవ్యాఘ్ర ముపయాతఞ్చ ప్రసాదకః,
ప్రతినేతు మయోధ్యాం చ పాదా తస్యాభివన్దితుమ్. ౧౭
త్వం మా మేవం గతం మత్వా ప్రసాదం కర్తు మర్హసి,
శంస మే భగవ! న్రామఞ్చ క్వ సమ్ప్రతి మహీపతిః ౧౮

వసిష్ఠాదిభి ర్మతిమ్భి ర్యాచితో భగవాం స్తతః,
ఉవాచ తం భరద్వాజఞ్చ ప్రనా దా ద్ధరతం వచః. ౧౯

త్వ య్యేత త్పురుషవ్యాఘ్ర! యు క్తం రాఘవనన్దనే,
గురువృ త్తి ర్దమ శ్చైవ సాధూనాం చానుయాయితా. ౨౦

జానే చైత న్మనఃస్థం తే దృష్టీకరణ మ స్తితి,
అపృచ్ఛం త్వాం తథాఽత్యర్థం కీర్తిం సమభివర్ధయన్. ౨౧

జానే చ రామం ధర్మజ్ఞం ససీతం సహ లక్ష్మణమ్,

అసౌ వసతి తే భ్రాతా చిత్రకూటే మహాగిరౌ. ౨౨
శ్వ స్తు గన్తాసి తం దేశం వ సాద్య సహ మన్త్రిభిః,

భగవంతుఁడవగు నీవును నన్ను దోషినిగాఁ జేతలంతువేని నేను హతుఁడనై తిని. నాయందు దోషం బుండునట్లు నాకెంతమాత్రము సందేహము లేదు. సర్వజ్ఞుండవగు నీ వి ట్లానతీయరాదు ౧౫

నేను లేనప్పుడు నాతల్లి కైకేయి గావించినకార్యము; నేను గోరినది కాదు. దానిచే నాకు సంతోషంబును గలుగలేదు నేను దానికి సమ్మతింపను లేదు. ౧౬

నేను పురుషశ్రేష్ఠుఁడగు నారాముని బ్రసన్నుం గావించికొని యతనిపాదంబులపైఁ బడి యతని సదయోధ్యకుఁ గొనిపోవుటకై వచ్చినాను ౧౭

భగవంతుఁడవగు భరద్వాజుఁడా! నేను వచ్చినకారణంబు వెదనుంచి నన్నను గ్రహింపవలయు. భూనాయకుఁడగు రాముఁ డిప్పు డెచ్చట నున్నాఁడు? నాకుఁ జెప్పుము. అని భరతుఁడు భరద్వాజునితోఁ జెప్పెను ౧౮

భగవంతుఁడగు భరద్వాజమహర్షి వసిష్ఠవామదేవాదిబుత్విజులు భరతునివిషయమయి యనుగ్రహింపుమని ప్రార్థింప బ్రసన్నుఁడై యాభరతుం జూచి యీమాటం జెప్పెను. ౧౯

పురుషశ్రేష్ఠుఁడవగుభరతుఁడా! జ్యేష్ఠానువర్తనంబును ఇంద్రియనిగ్రహంబును సత్పురుషుల ననుసరించుటయు, ఇవన్నియు రఘువంశంబునం బుట్టిన నీకుఁ దగియున్నవి ౨౦

నేను నీమనసులో నున్న యీసంగతిని యోగదృష్టిం దెలిసికొనియే యున్నాను. అయినను అది దృఢీకృతంబగుటకును, నీకు జ్యేష్ఠభ్రాతృవర్తనంబునం గలుగు కీర్తిని మిక్కిలియు వృద్ధిఁబొందించుటకును నిన్నట్లడిగితిని.

ధర్మజ్ఞుఁడగు రాముఁడును సీతాదేవియు లక్ష్మణుఁడును వచ్చట నున్నారో ఆసంగతియు నాకుఁ దెలిసియున్నది. ౨౧

నీయన్న రాముఁడు చిత్రకూటంబను మహాపర్వతంబున నున్నాఁడు.

ఆచిత్రకూటపర్వతంబునకు రేపు పోఁగలవు. ఇప్పు డిచ్చట మంత్రులతోఁ గూడ నుండుము.

ఏతన్మే కురు సుప్రజ్ఞ! కామం కామార్థకోవిద!. 13

తత స్తథే త్యేవ ముదా రదర్శనగ
ప్రతీతరూపో భరతో ఽబ్రవీ ద్వచః,
చకార బుద్ధిం చ తదా తదాశ్రమే
నివాసనాయ నరాధిపా ఽత్మజః. 14

ఇతి శ్రీమదయోధ్యాకాణ్డే నవతితమ స్సర్గఃం ౯౦.

ఏ క న వ తి త మ స్స ర్గఃం

కృతబుద్ధిం నివాసాయ తత్రైవ స ముని స్తదా,
భరతం కైకయీపుత్రమాతిథ్యేన న్యమన్త్రయత్. ౧

అబ్రవీ ద్భరత స్తేనం "న న్వేదం భవతా కృతమ్,
పాద్య మర్ఘ్యం తథా ఽఽతిథ్యం వనే యదుపపద్యతే. ౨

అ థోవాచ భరద్వాజో భరతం ప్రహస న్నివ,
జానే త్వాం ప్రీతిసంయు క్తం తుష్యే స్త్వం యేన కేనచిత్. 3

సేనాయా స్తు త వైతస్యాగ కర్తు మిచ్ఛామి భోజనమ్,
మమ ప్రీతి ర్యథా రూపా త్వ మర్హో మనుజర్షభ!. ౪
కిమర్థం చాపి నిక్షిప్య దూరే బల మిహాగతః,
కస్తా న్నే హోపయాతో ఽసి సబలగ పురుషర్షభ!. ౫

మహాపండితుఁడవు వాంఛితంబుల నొసంగుటయందు సమర్థుఁడవగు భరతుఁడా! నేను గోరినట్లు నేయుము. అని భరద్వాజమహాముని భరతునితోఁ జెప్పెను. ౨౩

అంత నుదారంబగు బుద్ధిగల భరతుఁడు పరమసంతుష్టుఁడై యాలాగే యని యారాత్రి భరద్వాజమహర్షియాశ్రమంబున నుండుటకు అంగీకరించెను. ౨౪

ఇది తొంబదవసర్గము.

తొంబదియొకటవసర్గము.

ఆభరద్వాజమహాముని యట్లచ్చటనె యుండుట కొప్పుకొనిన కైకేయీపుత్రుఁడగు భరతుని భోజనపర్యంతాతిథిసత్కారంబు గైకొనఫలయుఁ నని ప్రార్థించెను. ౧

భరతుఁడును "మీరలు పాద్యంబు నర్ఘ్యంబును ఫలాదులను ఒసంగి యడవియందు దొరకుకొలంది నాతిథ్యంబు గావించితిరే! ఇంక నేమి?" అని భరద్వాజునితోఁ జెప్పెను. ౨

అంత భరద్వాజుఁడు చిఱునగవు మొగంబునం దోఁప భరతుంజూచి యిట్లని చెప్పెను.

నీకు నాయం దధికముగాఁ బ్రేమ యున్న సంగతి నాకుం దెలియును; కావున నీవు ఎంతమాత్ర ముపచారముచేసినను సంతోషంబునొందువాఁడవే.

పురుషశ్రేష్ఠుఁడవగు భరతుఁడా! నీసేన కంతయు విందుసేయవలెనని కోరుచున్నాను. నాకోర్కిప్రకారము నీ వంగీకరింపవలయును. ౪

పురుషశ్రేష్ఠుఁడవగు భరతుఁడా! నీవేల సైన్యమంతయు దూరంబునుంచి నీవుమాత్ర మిచ్చటికి వచ్చినావు. సైన్యసహితంబుగా నేల రాకపోతివి? అని భరద్వాజుఁడు భరతునితోఁ జెప్పెను. ౫

భరతశ్చ ప్రత్యువా చేదం ప్రాఞ్జలి స్తం తపోధనమ్,

సన్తి నో నోపయూతోఽస్మి భగవన్! భగవద్భయాత్. ౬

రాజ్ఞా చ భగవ న్నిత్యం రాజపుత్రేణ వా సదా,
యత్నేతశ్చ పరిహ ర్తవ్యా నివయేషు తపస్వినః. ౭

వాజిముఖ్యా సునుష్యా శ్చ మత్తా శ్చ వరవారణాః,
ప్రచ్ఛాద్య భగవన్! భూమిం మహతీ మనుయూ న్తి మామ్. ౮

తే వృక్షా నుదకం భూమి మాశ్రమే షూటజాం స్తథా,
న హింస్యు రితి తే నాహ మేక ఏవ సమాగతః. ౯

ఆనీయతా మిత స్సేనే త్యాజ్ఞ ప్తశ్చ పరమర్షి ణా,
తత స్స చక్రే భరత స్సేనాయా స్సముపాగమమ్. ౧౦
అగ్నిశాలాం ప్రవి శ్యాథ పీత్వోఽపశ్చ పరిమృజ్య చ,
ఆతిథ్యస్య క్రియా హేతో ర్విశ్వకర్మాణ మాహ్వయత్. ౧౧

ఆహ్వయే విశ్వకర్మాణ మహం త్వష్టార మేవ చ,
ఆతిథ్యం కర్తు మిచ్ఛామి తత్ర మే సంవిధీయతామ్. ౧౨

ఆహ్వయే లోకపాలాం స్త్రీ న్దేవాం శ్చక్రముఖాం స్తథా,
ఆతిథ్యం కర్తు మిచ్ఛామి తత్ర మే సంవిధీయతామ్. ౧౩

భరతుఁడు అందులకుఁ జేమోడ్పుగీలించి యాభరద్వాజమహాముని
జూచి యిట్లని చెప్పెను.

భగవంతుఁడవగు భరద్వాజుఁడా! నీకుఁ గోపంబు గలుగునను భయం
బున సైన్యంబుఁ దీసికొని రాలేదు. ౬

భగవంతుఁడా! రాజుగాని రాజపు త్రుఁడుగాని ప్రయాణకాలంబునఁ
దమదేశంబులఁ దపోధను లుండు మార్గంబు దప్పించి వారలకు సేనాగులచే
బాధగలుగకుండునట్లు వేఱుమార్గంబునం బోవలయును. ౭

భగవంతుఁడా! ఆశ్వోష్ట్రమంబులును మనుష్యులును మదపుటేనుంగు
లును ఇట్లు ఆనంతసైన్యంబు అతివిశాలంబుగా భూమి నావరించి నన్ను
వెంబడించి వచ్చుచున్నది. ౮

ఆపన్నియు నిచ్చటికి వచ్చినపక్షంబున నాశ్రమంబునందలి వృక్షం
బులను సస్యాలను భూమిని బర్ణశాలలను నశింపఁ జేయకపోవని యాకా
రణంబున నే నొక్కఁడనె వచ్చినాను. అని భరతుఁడు భరద్వాజునితోఁ
జెప్పెను. ౯

అంత, ''నేన నిచ్చటికి రావింపుము'' అని భరద్వాజమహర్షి యాజ్ఞా
పింప భరతుఁడు నేన సయ్యాశ్రమంబునకు రావించెను. ౧౦

అంత భరద్వాజమహాముని యగ్నిహోత్రగృహంబునకుఁ బోయి
ముహూర్తాచమించి రెండుమాఱులు పెదవులు తుడిచికొని యాతిథ్యసన్నా
హంబునకై విశ్వకర్మం బిలిచెను. ౧౧

నేను దత్తణంబునఁనె మహాగృహాదుల నిర్మించునట్టి విశ్వకర్మం బిలు
చుచున్నాను. భరతునకును నతనిసేనకును ఆతిథ్యంబు నేయఁగోరియున్నాను.
దానికిఁగా విశ్వకర్మ గృహాదుల నిర్మించుఁగాక. ౧౨

అట్లు యమ వరుణ కుబేరుల మువ్వుర దిక్పాలకులను, దేవేంద్రాదిదేవ
తలనుం బిలిచెదను. భరతునకును ఆతని సేనకును నాతిథ్యంబు గావింప వలె
నని యున్నాను. దానికి వార లందఱుఁ దోడ్పడియుందురుగాక. ౧౩

ప్రాక్సోత్తరస శ్చ యా నద్యో ప్రత్యక్సోత్తరసవవ చ,
పృథివ్యా మన్తరిక్షే చ సమాయా న్త్వద్య సర్వశః. ౧౪

అన్యా స్రన్వన్తు మైరేయం సురా మన్యా స్సునిష్ఠితామ్,
అపరా శ్చోదకం శీత మిక్షుకాణ్డరసోపమమ్. ౧౫

ఆహ్వయే దేవగన్ధర్వా న్విశ్వావసుహాహాహూహూ౯,
త థై వాప్సరసో దేవీ ర్గన్ధర్వీ శ్చాపి సర్వశః. ౧౬

ఘృతాచీ మథ విశ్వాచీం మిత్రకేశీ మలమ్బుసామ్,
నాగదన్తాం చ హేమాం చ హిమా మద్రికృతస్థలామ్.౧౭
శక్రం యా శ్చోపతిష్ఠన్తి బ్రహ్మాణం యా శ్చ యోషితః,
సర్వా స్తుమ్బురుణా సార్ధ మాహ్వయే సపరిచ్ఛదాః. ౧౮

వనం కురుష్వ యు ద్దివ్యం వాసో భూషణపత్రవత్,
దివ్యనారీఫలం శశ్వ త్తత్తో ఽబేర మిహై తు చ. ౧౯

ఇహ మే భగవాన్ సోమో విధత్తా మన్న ముత్తమమ్,
భక్ష్యం భోజ్యంచ చోష్యంచ లేహ్యంచ వివిధం బహు. ౨౦

విచిత్రాణిచ మాల్యాని పాదపప్రచ్యుతాని చ,
సురాదీని చ పేయాని మాంసాని వివిధాని చ. ౨౧

ఏవం సమాధినా యుక్త స్తేజసాఽప్రతిమేన చ,
శిష్టాస్వరసమాయుక్తం తపసా చాబ్రవీ న్మునిః. ౨౨

భూమియందును అంతరిక్షంబునందును తూర్పుపట్టుగాఁ బాఱునవి గాని పడమరపట్టుగాఁ బ్రవహించునవిగాని నదు లెన్నిగలవో అవన్నియు నొక్కమాఱుగానే యిచ్చటి కిప్పుడు వచ్చుగాక. ౧౪

కొన్ననదులు జలంబునకు బదులుగా ఖర్జూరాదులతోఁ జేసిన మైరేయంబను మద్యంబు నొసంగుగాక. కొన్ని మంచిసుర నొసంగుగాక. మఱికొన్ని నదులు చెఱుకుడసంబువంటి చల్లని జలంబుల నొసంగుగాక.

మఱియు గానంబుసేయుటకై దేవగంధర్వజాతులను విశ్వావసువును హాహాయనువానిని హూహూయనువానిని గంధర్వజాతులను నప్సరసలను దేవజాతులను నప్సరసలను అందఱను బిలిచెదను ౧౫

మఱియు భృతాచి, విశ్వాచి, మిశ్రకేశి యలంబుస, నాగదంత, హేమపర్వతంబునందుండు హేమ వీరలు మున్నగునప్సరసలఁ బిలుచుచున్నాను. ౧౬

ఏయప్సరసలు దేవేంద్రుం గొలిచియుండురో, ఎవ్వరు బ్రహ్మదేవునిం గొలిచియుందురో వారల నందఱను వారినృత్తగీతాద్యుపకరణంబులతోను వారిగాసశిక్షకుఁడగు తుంబురువుతోనుం గూడ రావించెదను. ౧౭

మంచివస్త్రాభరణంబులె పత్రంబులుగా ను త్తమవనితలే ఫలంబులుగాఁ గల్గి, యు త్తరకురుదేశంబునఁ జెలువొందుచున్న దేవతార్హంబగు కుబేరుని చైత్రరథవనంబును ఇచ్చటి కేతెంచుగాక. ౧౮

భగవంతుఁడగు చంద్రుఁడు ఇచ్చట నానామి త్తమయి భక్ష్యభోజ్య చోష్యలేహ్యంబులను చతుర్విధాన్నంబులను ఒక్కొకటి వేర్వేఱ సనేకవిధంబులుగా ను త్తమంబగు నన్నంబు యథేష్టంబుగాఁ గల్పించుఁగాక. ౧౯

మఱియు నోషధీశుఁడగు నాచంద్రుఁడు చెట్లనుండి యప్పుడుతోసిన నానావిధపుష్పమాలికలను, నానావిధపానద్రవ్యంబులను, నానావిధమాంసంబులను ఒసంగుఁగాక. అని యాభరద్వాజుఁడు సంకల్పించెను. ౨౦

యోగబలంబును ఆప్రతిమంబగు ప్రభావంబును మహాతపస్సునుం గల యమ్మునీంద్రుఁడు శిక్షలయందుఁ జెప్పఁబడిన స్వరంబులతో నీమాటలం జెప్పెను.

మనసా ధ్యాయత స్తస్య ప్రాఙ్ముఖస్య కృతాఞ్జలేః,
ఆజగ్ము స్తాని సర్వాణి దైవతాని పృథక్పృథక్. ౨౩

మలయం దర్దురం చైవ తత స్సైవనదో ఽనిలః,
ఉపస్పృశ్య వవౌ యుక్త్యా సుప్రియాత్రా సుఖ శ్శివః. ౨౪

తతో ఽభ్యవర్తన్త ఘనా దివ్యాః కుసుమవృష్టయః,
దివ్యదున్దుభిఘోష శ్చ దిక్షు సర్వాసు శుశ్రువే. ౨౫

స్రవన్తు శ్చోత్తమా వాతా ననృతు శ్చాప్సరోగణాః,
జగు శ్చ దేవగన్ధర్వా వీణాః ప్రముముచు స్స్వరాన్. ౨౬

స శబ్దో ద్యాం చ భూమిం చ ప్రాణినాం శ్రవణాని చ,
వివే శోచ్చారిత శ్లక్ష్ణ స్సమో లయగుణాన్వితః. ౨౭

తస్మి న్ముహూర్తే శుభ్రే దివ్యే శ్రోత్రసుఖే నృణామ్,
దదర్శ భారతం సైన్యం విధానం విశ్వకర్మణః. ౨౮

బభూవ హి సమా భూమి స్సమన్తా త్పఞ్చయోజనా,
శాద్వలై ర్బహుభి శ్ఛన్నా నీలవైడూర్యసన్నిభైః. ౨౯

తస్మి న్బిల్వాః కపిత్థా శ్చ వనసా బీజపూరకాః,
ఆమలక్యో బభూవు శ్చ చూతా శ్చ ఫలభూషణాః. ౩౦

ఉత్తరేభ్యాః కురుభ్య శ్చ వనం దివ్యోపభోగవత్,
ఆజగామ నదీ దివ్యా తీరజై ర్బహుభి ర్వృతా. ౩౧

చతుశ్శాలాని శుభ్రాణి శాలా శ్చ గజవాజినామ్,

ఆభరద్వాజమహామునియిట్లు తూర్పుమొగంబై చేమోడ్పుగీలించి మనంబున ధ్యానింపుచుండఁగానే యాదేవత లందఱు వేఱువేఱ నయ్యాశ్ర మంబునకు వచ్చి చేరిరి. 23

అంత వాయువు మలయదుర్దురపర్వతములమీఁదుగా వచ్చి చెమటనీళ్ల నార్పుచు మంచి నువాసనతో నెల్లరకును సుఖంబు గల్గునట్లుగా మంగళకరం బుగా వీచుచుండెను. 24

అంత దేవతలు స్వర్ణంబుసనుండి పుష్పవర్షంబులు సాంద్రంబుగాఁ గురిపించిరిఁ సమస్తదిక్కులందును స్వర్గభేరీధ్వనులు వినంబడుచుండెను. 25

మిక్కిలియు సుఖకరంబుగా వాయువు వీచినది. అప్సరసలు ఆడిరి. దేవగంధర్వులు పాడిరి. మఱియు వీణెలు వాయించిరి. 26

వృత్తగీతవాద్యంబులచేఁ బుట్టిన యాధ్వని, యతిశోభలంబై శ్రుతి సామ్యంబునను లయగుణంబునను ఒప్పుచు నాకాశంబు భూమియు వ్యాపిం చి శ్రవణానందకరంబై చెలంగినది. 27

శ్రవణానందకరంబగు నాదివ్యధ్వని నిలిచినంతనె భరతునిసైనికులు విశ్వకర్తుని నిర్మాణవైచిత్ర్యంబుఁ జూడం గనిరి. 28

భూమి యొట్టుచూచినను ఆయిదామడలవఱకు ఎంతమాత్రమును మిట్ట పల్లములేక నీలవైడూర్యమణులవంటి పచ్చికచేఁ గప్పఁబడినదిగా నైనది.

ఆప్రదేశంబున మంచిఫలంబులుగల బిల్వవృక్షంబులును వెలగచెట్లును బనసవృక్షంబులును మాతులుంగవృక్షంబులును ఉసిరిగచెట్లును మామిడిచె ట్లును ఉండినవి. 30

ఉత్తరకురుదేశంబుననుండి దివ్యభోగద్రవ్యంబులుగల చైత్రరథవనం బును వచ్చినది. దివ్యనదులును దీరంబులఁ బెక్కువృక్షంబులతో నొప్పుచు నచ్చట నావిర్భవించినవి. 31

స్వచ్ఛంబులగు నాలుగిండ్ల బవంతులును మేడలును రాజగృహంబు

హర్మ్యప్రాసాదసమ్బాధా స్తోరణాని శుభాని చ. 32

సితమేఘనిభం చాపి రాజవేశ్మ సుతోరణమ్,
దివ్యమాల్యకృతాకారం దివ్యగన్ధసముత్థితమ్. 33
చతురశ్ర మసమ్బాధం శయనాసనయానవత్,
దివ్యై స్సర్వరసై ర్యుక్తం దివ్యభోజనవస్త్రవత్. 34
ఉపకల్పితసర్వాన్నం ధౌతనిర్మలభాజనమ్,
క్షౌమసర్వాసనం శ్రీమ త్తాన్యాస్తీర్ణశయనోత్తమమ్. 35

ప్రవివేశ మహాబాహు రనుజ్ఞాతో మహర్షిణా,
వేశ్మ తద్రత్నసంపూర్ణం భరతశ్చ కైకయీసుతః. 36

అనుజగ్ముశ్చ తం సర్వే మన్త్రిణ స్సపురోహితాః,
బభూవుశ్చ ముదా యుక్తా దృష్ట్వా తం వేశ్మసంవిధిమ్. 37

తత్ర రాజాసనం దివ్యం వ్యంజనం చ త్రమేవచ,
భరతో మన్త్రిభి స్సార్ధ మభ్యవర్తత రాజవత్. 38

ఆసనం పూజయామాస రామా యాభిప్రణమ్య చ,
వాలవ్యజన మాదాయ న్యషీద త్సచివాసనే. 39

అనుపూర్వ్యా స్నిషేదుశ్చ సర్వే మన్త్రిపురోహితాః,
తత స్సేనాపతిశ్చా త్పశ్చా త్సర్వశాస్త్రా చ నిషేదతుః. 40

లును ఏనుంగులుగట్టు గృహంబులును గుఱ్ఱంబులుగట్టు గృహంబులును మంగళతోరణంబులును ఆవిర్భవించినవి. 30

మఱియు శరత్కాలమేఘంబుంబోలె ధవళంబును మంచిద్వారంబులు గలదియుఁ దెల్లనిపువ్వమాలికలచే నలంకరింపఁబడినదియు దివ్యగంధంబు చల్లఁబడినదియుఁ జతురశ్రాకారంబును సతివిశాలంబును నానావిధంబులగు పాన్పులును ఆసనంబులును వాహనంబులును గలదియు సమస్తదివ్యరసంబులతోఁ నిండినదియు నానావిధములయిన యన్నంబులతోఁగూడినదియుఁ జక్కఁగాఁ గడుగఁబడి నిశ్శలంబయియుండు భోజనపాత్రంబులతో నొప్పుచున్నదియు వేఱువేఱఁ జక్కఁగా నేర్పఱుపఁబడిన భోజనస్నానాద్యాసనంబులు గలదియు నుత్తమాస్తరణాస్తీర్ణంబగు నుత్తమశయ్యసంబుతోఁ గూడినదియు నగు గొప్పరాజగృహంబు నొకటి యావిర్భవించినది. 33-3½

మహాబాహుఁడగు కైకేయి కొడుకు భరతుఁడు భరద్వాజమహర్షిచే నాజ్ఞాపితుఁడై నానావిధోత్తమద్రవ్యసంయుతంబగు నాగృహంబుఁ బ్రవేశించెను. 3౬

అంతఁ బురోహితులును మంత్రులందఱును భరతుని వెంబడించి ప్రవేశించిరి. వార లాశ్చర్యకరంబగు నాగృహసంవిధానంబుఁ జూచి మహాసంతోషంబు నొందిరి. 3౭

భరతుఁడు అచ్చటనుండి దివ్యసింహాసనంబునకును వింజామరయుగమునకును శ్వేతచ్ఛత్రంబునకును రాజసకుం బోలె మంత్రులతోఁ గూడఁ బ్రదక్షిణంబు చేసెను. 3౮

అప్పుడు భరతుఁడు రాముం దలంచుకొని నమస్కరించి యాయన గూర్చుండఁదగిన యాసింహాసనంబుఁ బూజించి తాను జామరంబుఁ బట్టుకొని మంత్రులు గూర్చుండఁదగిన యొకయాసనంబునఁ గూర్చుండెను. 3౯

అంత మంత్రులను బురోహితులును యథాక్రమంబుగాఁ గూర్చుండిరి. ఆటుపిమ్మట సేనానాయకుఁడును, అతనికిఁ బిమ్మట శిబిరనాయకుఁడును గూర్చుండిరి. ౪౦

తత స్తత్ర ముహూర్తేన నద్యాగి పాయసకర్దమాఃి,
ఉపాతిష్ఠన్త భరతం భరద్వాజస్య శాసనాత్. ౪౧

తాసా ముభయతగి కూలం పాణ్డుమృత్తికలేపనాఃి,
రమ్యా శ్చాసన్తథా దివ్యా బ్రహ్మణ స్తు ప్రసాదజాఃి. ౪౨

తే నైవ చ ముహూర్తేన దివ్యాఽభరణభూషితాఃి,
ఆగు ర్వింశతిసాహస్రా బ్రహ్మణా ప్రహితాఃి స్త్రియఃి. ౪౩
సువర్ణమణిముక్తేన ప్రవాళేన చ శోభితాఃి,
ఆగు ర్వింశతిసాహస్రాగి కుబేరప్రహితాఃి స్త్రియఃి. ౪౪

యాభి ర్గృహీతఃి పురుష స్సోన్మాద ఇవ లక్ష్యతే,
ఆగు ర్వింశతిసాహస్రా నన్దనా దప్సరోగణాఃి. ౪౫

నారద స్తుమ్బురు ర్గోపఃి ప్రవరా సూర్యవర్చసఃి,
ఏతే గన్ధర్వరాజానో భరత స్యాగ్రతో జగుఃి. ౪౬
అలమ్బుసా మిశ్రకేశీ పుణ్డరీకాఽథ వామనా,
ఉపానృత్యం స్తు భరతం భరద్వాజస్య శాసనాత్. ౪౭

యాని మాల్యాని దేవేషు యాని చైత్రరథే వనే,
ప్రయాగే తాని న్యదృశ్యన్త భరద్వాజస్య తేజసా. ౪౮

బిల్వా మార్ద్రజికా ఆసఞ్ శమ్యా గ్రాహా విభీతకాఃి,
అశ్వత్థా నర్తకా శ్చాస న్భరద్వాజస్య తేజసా. ౪౯

అంత నప్పుడు స్వల్పకాలంబుననే భరద్వాజమహర్షి యాజ్ఞవలన శ్రీరాన్నమే బురదగాఁ గలయేఱులు భరతునిముందటం బ్రవహింప నారంభించినవి. ౪౧

ఆనదుల రెండుగట్టులందును, భరద్వాజమహర్షి యనుగ్రహంబువలన, తెల్లనిపాలగారతోఁ గూడిన రమణీయంబులును దివ్యంబులు నగు గృహంబులు గావిర్భవించినవి. ౪౨

ఆక్షణంబుననే బ్రహ్మదేవునిపనుపున దివ్యాభరణాలంకృతలగు నిరువదివేలమంది యప్సరసలు వచ్చిరి. ౪౩

అంతఁ గుబేరునిపనుపున సువర్ణాభరణంబులచేతను రత్నమయభూషణంబులచేతను ముక్తాఫలమయాభరణంబులచేతను బ్రవాళభూషణంబులచేతను అలంకృతలగు నిరువదివేలమంది యప్సరసలు వచ్చిరి. ౪౪

పురుషుఁ డెవ్వరిచేఁ గవుఁగిలింపఁబడినచో నున్మాదంబు నొందినట్లు పవనుఁడు తనుఁ బట్టియుత్తమలగు నప్సరసలు ఇరువదివేలమంది నందనవనంబుననుండి కైవేంద్రునిపనుపున నేతెంచిరి. ౪౫

నారదుఁడును దుంబురుఁడును గోపుఁడు నను నీగంధర్వరాజులు సూర్యసమానతేజంబున వెలుంగుచు భరతునిముందటం బొడిరి. ౪౬

అంత భరద్వాజమహర్షి యాజ్ఞవలన సలంబుసయు మిశ్రకేశియుఁ బుండరీకయు హామనయు ననునీయప్సరసలు భరతునిముందట నృత్తంబు గావించిరి. ౪౭

దేవేంద్రు నందనవనంబునను గుబేరునిచైత్రరథవనంబునను ఏయేపుష్పంబులు గలవో అవన్నియు భరద్వాజప్రభావంబువలనఁ బ్రయాగక్షేత్రంబున నావిర్భవించియుండినవి. ౪౮

భరద్వాజమహర్షి యాజ్ఞవలన బిల్వవృక్షములు మృదంగంబులు వాయించినవి. తొండ్రజెట్లు తాళంబులు వాయించినవి. అశ్వత్థవృక్షంబులు నృత్తంబు గావించినవి. ౪౯

తత స్సురశాలా శ్చ తిలకా నక్తమాలకాః,
ప్రహృష్టా స్తత్ర సమ్పేతుర్గ కుబ్జా భూతాస్వేఽథ వామనాః.౫౦

శింశుపామలకీజమ్బ్వో యా శ్చాన్యాః కాననేషు తాః,
మాలతీ మల్లికా జాతి ర్యా శ్చాన్యాః కాననే లతాః. ౫౧
ప్రమదా విగ్రహం కృత్వా భరద్వాజా శ్రమేఽవదత్,

సురా స్సురాపాగ పిబత పాయసం చ బుభుక్షితాః. ౫౨
మాంసాని చ సుమేధ్యాని భక్ష్యన్తాం యావ దిచ్ఛథ,

ఉచ్ఛాద్య స్నాపయ న్తి స్మ నదీతీరేషు వల్గుషు. ౫౩
అ ప్యేక మేకం పురుషం ప్రమదా స్స ప్త చాష్ట చ,
సంవాహ న్త్యస్సమాపేతు ర్నారోగ్యే శుచిరలోచనాః. ౫౪
పరిమృజ్య తథాఽన్యోన్యం పాయయన్తి వరాఙ్గనాః,

వాయూగ్ర జాగ్ర ఖరా నుష్ట్రాం స్తథైవ సురభే స్సుతాగ్.౫౫
అభోజయ న్వాహనపా స్తేషాం భోజ్యం యథావిధి,

ఇక్షూ న్మధు చ లాజాం శ్చ భోజయ న్తి స్మ వాహనాగ్. ౫౬
ఇక్ష్వాకువరయోధానాం చోదయన్తో మహాబలాః,

నాశ్వబన్ధోఽశ్వ మాజానా న్నగజం కుఞ్జర గ్రహాః. ౫౭
మత్తప్రమత్తముదితా చమూ స్సా తత్ర సంభ్రా,

అంత భరద్వాజప్రభావమువలనసరళవృక్షములును దాళవృక్షములును బొట్టుగుచెట్లును గానుగుచెట్లును కుబ్జవామనరూపంబులం దాల్చి తిరుగుచుండినవి. ౪౦

మఱియు సబ్భరద్వాజాశ్రమంబున శింశుపావృక్షములును ఉసిరిగచెట్లును జంబూవృక్షంబులును మఱియు నడవియందుఁ గల యితరవృక్షములును సస్నజాజి మల్లె జాజి మొదలగు నడవియందలి లతలును స్త్రీరూపంబులు దాల్చి భరతసైనికులకు నిట్లని చెప్పినవి. ౪౧

జనులారా! వారివారి కెంత కావలయునో అంత సారాయి ద్రాగువారలు సారాయి ద్రాగుఁడు. భుజింపఁగోరువారలు యథేచ్ఛంబుగాఁ బాయసంబుఁగ్రోలుఁడు. పరిశుద్ధంబులగు నిమాంసంబులను భక్షింపుఁడు. అని యా స్త్రీరూపంబుదాల్చిన వృక్షంబులు చెప్పినవి. ౪౨

ఒక్కొక్కపురుషునికి ఏడెనిమిదిమంది స్త్రీలుచేరి నలుగుపెట్టి రమణీయంబులగు నదీతీరంబుల స్నానముసేయించిరి. ౪౩

సుందరంబులగు కండ్లుగల స్త్రీలు అంతఁ బొదసంవాహనంబుసేయుటకై వచ్చి యాపురుషులదేహమందలి తడియొత్తి వారలచేఁ బరస్పరము సురాపానంబు సేయించిరి. ౪౪

అంత భరద్వాజప్రభావంబున నేర్పడినవాహనపాలకులు, గుఱ్ఱంబులకును ఏనుంగులకును గాడిదలకును ఒంటెలకును ఎద్దులకునుయథాశాస్త్రముగా వానివానికిఁ దగినయాహారంబుల నొసంగిరి. ౪౫

బలవంతులగు వాహనపాలకులు భరతభటులయేనుంగులు మొదలగువాహనంబులం బ్రేరేపించుచు వానికి చెఱుకుగడలను దేనియ గలసిన పేలాలను దినఁబెట్టిరి. ౪౬

గుఱ్ఱపువాఁడు తనగుఱ్ఱము సమాచారమునే మఱచెను. ఏనుఁగువాఁడును దనయేనుంగును విచారింపఁడయ్యె. ఆసైనికు లందఱును మదించి మద్యపానంబున దేహంబు మఱచి స్రక్చందనవనితాదిసమస్తభోగంబులఁ బరమసంతుష్టులయి యుండిరి. ౪౭

తర్పితా స్సర్వకామైస్తే రక్తచన్దనరూషితాః. ౫౮
అప్సరోగణసంయుక్తా సైన్యా వాచ ముదైరయన్,

సైవాయోధ్యాం గమిష్యామో నగమిష్యామ దణ్డకాన్. ౫౯
కుశలం భరత స్యాస్తు రామ స్యాస్తు తథా సుఖమ్,

ఇతి పాదాతయోధాశ్చ హస్త్యశ్వారోహబన్ధకాః. ౬౦
అనాథా స్తం విధిం లబ్ధ్వా వాచ మేతా ముదైరయన్,

సమ్ప్రహృష్టా విసేదుస్తే నరా స్తత్ర సహస్రశః. ౬౧
భరత స్యానుయాతార స్సర్వోఽయ మితి చాబ్రువన్,

నృత్యన్తి స్మ హసన్తి స్మ గాయన్తి స్మ చ సైనికాః. ౬౨
సమన్తా త్పరిధావన్తి మాల్యోపేతా స్సహస్రశః,

తతో భుక్తవతాం తేషాం తదన్న మమృతోపమమ్. ౬౩
దివ్యా నుదీర్ష్యతే భక్ష్యాం స్తా నభవ దృక్షణే మతిః,

ప్రేష్యా శ్చేట్యశ్చ వధ్వశ్చ బలస్థా శ్చ సహస్రశః. ౬౪
బభూవు స్తే భృశం దృప్తా స్సర్వే చాహతవాససః,

కుబ్జారాశ్చ ఖరోష్ట్రాశ్చ గోఽశ్వాశ్చ మృగపక్షిణః. ౬౫
బభూవు స్సుభృతా స్తత్ర నాన్యో హ్యన్య మకల్పయత్,

ఆ ట్లాసైనికులు సమస్తభోగంబులను అనుభవింపుచు రక్తచందనాలంకృతులయి యొక్కొకరు పెక్కుమంది యప్సరసలఁ గూడి పరమసంతుష్టులయి యీమాటం జెప్పిరి. ౫౪

మేము అయోధ్యకును బోము. దండకారణ్యంబునకును బోము. ఇచ్చటనె యుండెదము. భరతునకు క్షేమంబు గలుగుఁగాక. రాముండును సుఖపడుఁగాక. ౫౯

ఇట్లు పదాత్తులును గజసాదులును అశ్వసాదులును ఏనుంగులను గుఱ్ఱంబులను గట్టుటమొదలగు పనిసేయువారలును భరద్వాజమహర్షి గావించిన సత్కారంబు నొంది ప్రమత్తులయి తమకు నాథుఁడు లేఁడనుకొని స్వతంత్రులపగిది నీమాటం జెప్పిరి. ౬౦

భరతునివెంబడివచ్చిన సైనికు లచ్చట వేఱువేఱుగాఁ బరమసంతుష్టులయి గట్టిగా నఱచుచు "ఇదే స్వర్గము. ఇంతికన్న వేఱుస్వర్గ ముండదు" అని చెప్పిరి. ౬౧

ఆసైనికు లందఱు మంచిపుష్పమాలికలు ధరించి గుంపులు గుంపులుగా నృత్తంబు సేయుచును నవ్వుచును బాటలు పాడుచును నలుప్రక్కలకుం బరుగులెత్తుచు నుండిరి. ౬౨

అంత వారలు అమృతంబువంటి యాయన్నంబును యథేష్టంబుగాఁ దినియు దివ్యంబులగు నందలిభక్ష్యంబులంజూచి దనివి చెందక మరలం దినఁ బాగిరి. ౬౩

ఆసేనయందలి పరిచారికలును దాసీలును సైనికాంగనలును మఱియు నందున్నవార లందఱును నూతనవస్త్రంబులు గట్టుకొని పరమగర్వితులయి యుండిరి. ౬౪

ఆసేనయందు ఏనుంగులును గాడిదలును ఒంటెలును గోవులును గుఱ్ఱములును మృగంబులును బక్షులును భరద్వాజమహర్షిప్రభావంబునం గలిగిన పదార్థంబులచే మిక్కిలియుఁ దృప్తిఁ జెందినవి. ఏదియు నెవ్వఁడునువే ఁ

నా శుక్లవాసా స్తత్రాఽసీ త్తుథితో మలినోఽపివా. ౬౬
రజసా ధ్వస్తకేశో వా నరః కశ్చి దదృశ్యత,

ఆజై శ్చాపి చ వారాహై ర్నిష్ఠానవరసంచయైః. ౬౭
ఫలనిర్యూహసంసిద్ధై స్సూనైః గన్ధరసాన్వితైః,
భుమ్భధ్వజవతీం పూర్ణా శ్శుక్లా స్యాన్నస్య చాభితః. ౬౮
దదృశు ర్విస్మితా స్తత్ర నరా లోహీ స్సుహాస్రశః,

బభూవు ర్వసనా శ్చైషు కూపాః పాయసకర్దమాః. ౬౯
తా శ్చ కామదుఘా గావః ద్రుమా శ్చాస న్మధుశ్చ్యుతః,

నాహ్యో మైరేయపూర్ణా శ్చ మృష్టమాంసచయై ర్వృతాః.
ప్రతప్తపిఠరై శ్చాపి మార్గమాయూరకాకుభైః,

పాతీ్రణాం చ సహస్రాణి స్థాలీనాం నియుతాని చ. ౭౧
న్యర్బుదాని చ పాత్రాణి శాతకుమ్భమయాని చ,
స్థాల్యః కుమ్భ్యః కరమ్భ్యశ్చ వధిపూర్ణా స్సుసంస్కృతాః ౭౨

యూపవనస్థస్య గారస్య కపిత్థస్య సుగన్ధినః,
హ్రదాః పూర్ణా రసాలస్య దధ్న శ్శ్వేతస్య చాపరే. ౭౩
బభూవుః పాయస స్యాన్యే శర్కరాయావ సంచయాః,

మతియేఆహారంబునుం జేయలేదు. అందఱు భరద్వాజునిచేతనే తృప్తిఁ బొందింపఁబడిరి. ౬౫

ఆసేనయందు ఒక్కఁడైనను నల్లనిబట్టలు గట్టుకొనినిగాని యూఁకలి గొనినిగాని ముఱికిదగిలినిగాని యుండలేదు. అందఱును దెల్లనివస్త్రములుధరించి మృష్టాన్నంబుఁ గుడిచి పరమతృప్తులయి స్వచ్ఛదేహులయియుండిరి. ఎవ్వఁడును ముఱికిదగిలిన వెండ్రుకలతో నుండలేదు. అందఱును ఆభ్యంగస్నాన మయి యుండినది. ౬౬

ఆసైనికులందఱు మేఁకమాంసములతోనుబందిమాంసములతోను ఉత్త మంబులగు వ్యంజనంబులతోను శర్కరకలిపి సంస్కరింపఁబడిన ఫలరసముల తోను సుగంధరసంబులతోఁ గూడిన సూపములతోను మంచితెల్లనియన్నము తోను నిండి యసంఖ్యంబులుగా నున్నలోహపాత్రలం జూచి యత్యాశ్చర్యంబు నొందిరి. ౬౭,౬౮

అప్పు డరణ్యంబుననుండు బావులన్నియుఁ బరమాన్నంబుతో నిండిన వైనవి. అచ్చటియావులు ఎంతకోరినను అంత పాలుపితుకునవిగా నుండినవి. అచ్చటివృక్షంబు లన్నియుఁ దేనియలు గాఁ బ్రవహించినవి. ౬౯

అచ్చటి నడబావులు మద్యంబుతో నిండి కుండలందుఁ జక్కఁగా పండఁబడిన మృగమాంసము మయూరమాంసము కోడిమాంసము మొదలగు నుత్తమమాంసంబులచేఁ బరిపేష్టింపఁ బడియుండినవి. ౭౦

వేలకొలఁది యన్నపాత్రలును లక్షలకొలఁది వ్యంజనపాత్రలును కోటులకొలఁది బంగారుభోజనపాత్రలును ఖండితములుగునవి వేసి చక్కఁగా సంస్కరింపఁబడిన పెరుఁగుతో నిండిన పాత్రంబులును జిన్న పాత్రంబులును నోరు వెడల్పుగల పెద్దపాత్రలును ఉండినవి. ౭౧,౭౨

కొన్నిసరస్సులు అంతప్రాఁతదియు సంత క్రొత్తదియుఁగాని తెల్లని వెలఁగపండువాసనగల మంచిమజ్జిగతో నిండియుండినవి. కొన్ని ఖండిత పిప్పలి మిరియాలు మొదలగునవి వేసి తాళింపుచేసినపెరుఁగుతో నిండియుండినవి.

సిల్కాం శూర్ణకషాయాం శ్చ స్నానాని వివిధాని చ, ౭౪
దదృశు ర్భాజనస్థాని తీర్థేషు సరితాం నరాః,

శుక్లా నంశుమత శ్చాపి దన్తధావనసంచయాన్. ౭౫
శుక్లాం శ్చన్దనకల్కాం శ్చ సముద్గే ష్వవతిష్ఠతః,
దర్పణా న్పరిమృష్టాం శ్చ వాససాం చాపి సఞ్చయాన్. ౭౬
పాదుకోపానహౌ చైవ యుగ్మాని చ సహస్రశః,
అంజసీశ్చ కబ్కతా న్కార్ష్ణాం శ్చస్త్రాణి చ ధనూంషి చ. ౭౭
మర్మత్రాణాని చిత్రాణి శయనా న్యాసనాని చ,
ప్రతిపానమ్రదా న్పూర్ణా న్గోవ్యగజనాజినామ్ ౭౮
అవగాహ్య సుతీర్థాం శ్చ హ్రదాన్ సోత్పలపుష్కరాన్,
ఆకాశవర్ణప్రతిమాన్ స్వచ్ఛతోయా న్సుఖప్లవాన్. ౭౯
నీపవై దూర్యవర్ణాం శ్చ మృదూ న్యవససంచయాన్,
నిర్యాపార్థాన్ పథూనాం తే దదృశు స్తత్ర సర్వశః. ౮౦

వ్యస్మయ న్త మనుష్యా స్తే స్వప్నకల్పం తదద్భుతమ్,
దృష్ట్వాఽతిథ్యం కృతం తాదృ గ్భరతస్య మహర్షిణా. ౮౧

ఇ త్యేవం రమమాణానాం దేవానా మివ నన్దనే,
భరద్వాజాశ్రమే రమ్యే సా రాత్రి ర్వ్యత్యవర్తత. ౮౨

మఱికొన్ని స్వచ్ఛమయిన పెరుఁగుతోఁ బూర్ణంబులయి యుండినవి. కొన్ని పాయసపూర్ణంబులయినవి. శర్కరతోఁ గూడిన యవాపూపంబులు రానులు రానులుగా నుండినవి. ౭౩

ఆస్థానికులు నదీతీరంబులందుఁ బాత్రంబుల నుంచఁబడియున్న యామలక్యాదికల్కంబులను గంధచూర్ణంబులను అట్లు నానావిధస్నానద్రవ్యంబులనుం జూచిరి. ౭౪

అచ్చట నాస్థానికులు నిర్మలములై తూర్ణములతోఁ గూడిన దంతకాష్ఠంబులను సంపుటంబులం దుంచఁబడియున్న తెల్లనిచండసంబులను జక్కఁగాఁ దుడుపఁబడిన నిర్మలములయియున్న ఆర్ద్రంబులను ఏస్రసమూహంబులను బెక్కువేల పాఁతకోళ్లజతిలను చెప్పుజోళ్లను గాటుకబరణులను దువ్వెనలను మీసములఁ జక్కఁదేయు చిన్నిదువ్వెనలను ఖడ్గాద్యాయుధంబులను ధనుస్సులను గవచంబులను నానావిధంబులగు శయనంబులను ఆసనంబులను గాడిదలు నొంటెలు నేనుంగులఁ గుఱ్ఱంబులఁ ద్రాగుటకై యేర్పరుపఁబడిన నీళ్లు నిండియున్న గుంటలను నల్లకలువలును గమలంబులును గలిగి యాకాశముపలె స్వచ్ఛములయిన నీళ్లు గలిగి యువగాహించి స్నానము సేయుఁదగిన మంచి రేవులతో నొప్పుచు స్నానంబు సేయువారలకు సౌఖ్యంబు గలిగించునట్టి సరస్సులను నిసువై డూర్యంబులకుంబోలె ఏస్మెగల్గి మృదువులయియున్న పశువులకై సంపాదింపఁబడిన తృణసమూహంబులను వీని నన్నింటినిం జూచిరి. ౭౫-౭౦

ఆసైనికులు, భరద్వాజమహామునిభరతునకుఁ గావించిన స్వప్నసదృశంబును ఆత్యాశ్చర్యకరంబు నగు నిదివఱ కెన్నఁడైన విన్నదియుఁ గన్నదియుఁ గాని యనిర్వాచ్యంబగు విందుం జూచి మిక్కిలియు నాశ్చర్యంబు నొందిరి.

నందనవనంబునందు దేవతలు క్రీడించునట్లు, రమణీయంబగు నబ్భరద్వాజాశ్రమంబున నీప్రకారము ఆభరతునిసైనికులు, నానావిధక్రీడలం దేలుచుండఁగానే యారాత్రి గడచినది. ౭౭

ప్రతిజగ్ముశ్చ తా నద్యో గన్ధర్వాశ్చ యథాగతమ్,
భరద్వాజ మనుజ్ఞాప్య తా శ్చ సర్వా వరాఙ్గనాః. ౮౩

త థైవ మత్తా మదిరోత్కటా నరా
స్త థైవ దివ్యాగరుచన్దనోక్షితాః,
త థైవ దివ్యా వివిధా స్సృగుత్తమా
పృథ క్పృక్కీర్ణా మనుజైః ప్రమర్దితాః. ౮౪

ఇతి శ్రీమదయోధ్యాకాణ్డ ఏకనవతితమ స్సర్గః. ౯౧.

ద్వి న వ తి త మ స్స ర్గః

తత స్తాం రజనీ ముష్య భరత స్సహరిచ్ఛదః,
కృతాతిథ్యో భరద్వాజం కామా దభిజగామ హ. ౧
త మృషిగ్ వురుషవ్యాఘ్రం ప్రాఞ్జలిం ప్రేక్ష్య చాఽగతమ్,
హుతాగ్నిహోత్రో భరతం భరద్వాజోఽభ్యభాషత. ౨

కచ్చి దత్ర సుఖా రాత్రి స్త వాస్మద్విషయే గతా,
సముగ్ర స్తే జనగ్ కచ్చి దాతిథ్యే శంస మేఽనఘ!. ౩

త మువా చాఞ్జలిం కృత్వా భరతోఽభిప్రణమ్య చ,
ఆశ్రమా దభినిష్క్రాన్త మృషిము త్తమ తేజసమ్. ౪

సుఖోషితోఽస్మి భగవ! స్సమగ్రబలవాహనః,
తర్పిత స్సర్వకామై శ్చ సామాత్యో బలవ త్త్వయా. ౫

అంత నానదులును దేవగంధర్వులును అయుత్తమస్త్రీలును అందఱును భరద్వాజమహాముని ని పీడోత్సాహని ఏచ్చినరీతినే తమతమనెలవులకుం బోయిరి

తెల్లవాటిన పిమ్మటనుం గూడ మనుష్యులు ఆప్రకారంబునసే మద్యమదంబుచే మోహితులయి, యదేప్రకారంబున దివ్యాగరుచందనాలంకృతులయి యుండిరి. మఱియు దివ్యంబులగు పుష్పమాలికలను అదేప్రకారంబున నచ్చటచ్చట వెదచల్లఁబడి నలిఁగిపోయి యుండినవి. ౪౪

ఇది తొంబదియొకటవసర్గము.

తొంబదిరెండవసర్గము.

అంత భరతుఁడు సపరివారుఁడై యాతిథ్యంబు ఎడసి రాముం జూచుకోర్కిచే భరద్వాజమహాముని యొద్దకుఁ బోయెను. ౧

భరద్వాజమహర్షి అగ్నిహోత్రకార్యం బయినపిమ్మటఁ దనయొద్దకు వచ్చి చేమోడ్పు గీలించి నిలువఁబడియున్న పురుషశ్రేష్ఠుఁడగు నాభరతుం జూచి యిట్లని చెప్పెను. ౨

పాపరహితుండవగు భరతుఁడా! నీకు మాయాశ్రమంబున నీరాత్రి సుఖంబుగానే యుండినదాయేమి? నేను గావించిన యాతిథ్యంబునకు నీసైనికులందఱుఁ దప్పులయి యున్నారాయేమి? ఇది నాకుఁ జెప్పుము. అని భరద్వాజుఁడు భరతునితోఁ జెప్పెను. ౩

భరతుఁడు, ఈప్రకారము చెప్పి తనవెంబడి నాశ్రమంబు వెడలివచ్చిన మహాప్రభావుఁడగు నాభరద్వాజమహర్షికిఁ జేమోడ్పుగీలించి నమస్కరించి యిట్లని చెప్పెను. ౪

భగవంతుఁడవగు భరద్వాజుఁడా! నేనును నామంత్రులును నాసైనికులును గుఱ్ఱంబులు మొదలగు వాహనంబులును సమస్తకామంబులచేతను దృప్తిఁబొందియున్నాము. ౫

అపేతక్లమసన్తాపాః సుభిక్షాః స్సుప్రతిశ్రయాః,
అపి ప్రేష్యానుపాదాయ సర్వే స్మ సుసుఖోషితాః. ౬

ఆమన్త్రయేఽహం భగవన్! కామం త్వాన్యుషిసత్తమ!,
సమీపం ప్రస్థితం భ్రాతుర్భ్రాత్రే దేహస్వ చక్షుషా. ౭

ఆశ్రమం తస్య ధర్మజ్ఞ! తాపస్యస్య మహాత్మనః,
ఆచక్ష్వ కతమో మార్గః కియాన్ని తి చ శంస మే. ౮

ఇతి పృష్ట స్తు భరతం భ్రాతృదర్శనలాలసమ్,
ప్రత్యువాచ మహాతేజా భరద్వాజో మహాతపాః. ౯

భర తార్ధతృతీయేషు యోజనే ష్వజనే వనే,
చిత్రకూటో గిరి స్తత్ర రమ్యనిర్ఝరకాననః. ౧౦

ఉత్తరం పార్శ్వ మాసాద్య తస్య మన్దాకినీ నదీ,
పుష్పితద్రుమసఞ్ఛన్నా రమ్యపుష్పితకాననా. ౧౧

అనన్తరం తత్సరిత శ్చిత్రకూట శ్చ పర్వతః,
తతోగ పర్ణకుటీ తాత! తత్ర తౌ వసతో ధ్రువమ్. ౧౨
దక్షిణే నైవ మార్గేణ సవ్యదక్షిణ మేవ వా,
గజవాజిరథాకీర్ణాం వాహినీం వాహినీపతే!. ౧౩
వాహయస్వ మహాభాగ! తతో ద్రక్ష్యసి రాఘవమ్,

మాపరిచారకుల నారంభించి, మేమందఱమును గతశ్రములమయి గత సంతాపులమయి మంచిభక్ష్యంబులఁ దిని మంచిగృహంబుల మిక్కిలియుఁ సుఖంబుగా నుంటిమి. ఒ

భగవంతుఁడవు ఋషిశ్రేష్ఠుఁడవు సగుభరద్వాజుఁడా! నిన్ను వినయంబున వేఁడొక్కనెదను. నేను నాయన్నసమీపంబునకుఁ బోవుచున్నాను.నన్ను స్నేహదృష్టిం జూడుము. ఒ

భర్మజ్ఞుఁడవగు భరద్వాజుఁడా! ధార్మికుఁడును మహోత్సుఁడునగు నారాముఁడుండు నాశ్రమంబు నాకుఁ జెప్పుము. ఆది యిచ్చటి కెంతదూరము? అచ్చటికిఁ బోవుమార్గమెద్ది? ఇదంతయుఁ సవిస్తరముగాఁ జెప్పుము. అని భరతుఁడు భరద్వాజునితోఁ జెప్పెను. ర

మహాతేజుఁడును మహాతపశ్శాలియుఁ నగు భరద్వాజమహాముని భరతుఁడు చెప్పినది విని యిట్లనుఁ జూచుటకుఁ దొందరపడుచున్న భరతుం జూచి యిట్లని చెప్పెను ౯

భరతుఁడా! నిర్జనంబగు వనంబునందు రెండుస్నాముడ దూరంబు పోయిన వెనుక సుందరంబులగు నెత్తంబులును వనంబులునుం గల చిత్రకూటంబను నొక్కపర్వతం బున్నది. ౧౦

ఆచిత్రకూటపర్వతంబున కుత్తరపార్శ్వంబునఁ దీరంబులఁ బుష్పిత వృక్షంబులు గలదియుఁ జక్కఁగాఁ బుష్పించియుండు వనంబులు గలదియు నగు మందాకినియను నొక్కనది యున్నది. ౧౧

నాయనా! ఆమందాకినీనదికిఁ బ్రక్కనె చిత్రకూటపర్వతమున్నది. అందురామలక్ష్మణులపర్ణశాల. ఆపర్ణశాలయందు వారున్నారు. నిశ్చయము.

సేనానాయకుఁడవు మహాభాగుఁడవగు భరతుఁడా! నీ విచ్చటనుండి దక్షిణదిక్కుగాఁ బోవుమార్గంబునంగాని నిరృతిదిక్కునఁ బోవుమార్గంబునంగాని యేది సేననడచుటకు యుక్తముగా నున్నదో ఆమార్గంబున రథగజతురంగ సమూహసంయుతంబగు సైన్యంబుఁ గొనిపొమ్ము. అంత రాముం జూడఁగలవు, అని భరద్వాజుఁడు భరతునితోఁ జెప్పెను. ౧౩

ప్రయాణ మితి తచ్ఛ్రుత్వా రాజరాజస్య మోహితః. ౧౪
హిత్వా యానాని యానార్హా బ్రాహ్మణం సర్వవారయత్,

వేపమానా కృశా దీనా సహ దేవ్యా సుమిత్రయా. ౧౫
కౌసల్యా తత్ర జగ్రాహ కరాభ్యాం చరణౌ మునేః,

అసమృద్ధేన కామేన సర్వలోకస్య గర్హితా. ౧౬
కైకేయీ తస్య జగ్రాహ చరణౌ సవ్యపత్రపా,

తం ప్రదక్షిణ మాగమ్య భగవన్తం మహామునిమ్. ౧౭
అదూరా ద్భరత స్సైవ తస్థౌ దీనమనా స్తదా,

తతశ్చ ప్రప్రచ్ఛ భరతం భరద్వాజో దృఢవ్రతః. ౧౮

విక్లేమం జ్ఞాతు మిచ్ఛామి మాత్యానాం తవ రాఘవ!,

ఏవ ముక్త స్తు భరతో భరద్వాజేన ధార్మికః. ౧౯
ఉవాచ ప్రాఞ్జలి ర్భూత్వా వాక్యం వచనకోవిదః,

యా మిమాం భగవన్! దీనాం శోకా నళనకర్శితామ్. ౨౦
పితు ర్హి మహిషీం దేవీం దేవతా మివ పశ్యసి,
ఏషా తం పురుషవ్యాఘ్రం సింహం విక్రాన్తగామినమ్. ౨౧
కౌసల్యా సుషువే రామం ధాతారమదితి ర్యథా,

అస్యా వామభుజం శ్లిష్టా యైషా తిష్ఠతి దుర్మనాః. ౨౨

ఇట్లు ప్రయాణవార్త విని, దశరథమహారాజభార్యలు కౌసల్యమొ దలగువారలు వాహనంబులు విడువఁదగనివారలయ్యు వాహనంబులు డిగ్గి నమస్కారంబు నేయుటకై భరద్వాజమహర్షిం బరిపేష్టించిరి. ౧౪

అందుఁ బుత్రదుఃఖంబునం గృశించి దీనయయి యున్న కౌసల్యా దేవి గడగడవడంకుచు, సుమిత్రతోఁ గూడ భరద్వాజమహామునిపాదం బులఁ జేతులం బట్టుకొని నమస్కారము చేసెను. ౧౫

అంత నిష్ఫలమయిన కోరికఁ గోరి సమస్తలోకంబులకును నిందితయ యిన కైకేయి యింతటి యకార్యంబు గావించిన తన్నేమందురో యని సిగ్గు గద్గుర సమ్మునింగ్రునిపాదంబులను నమస్కరించెను. ౧౬

అప్పుడాకైకేయి దీనయయి కౌసల్యాదులుంబోలె భరద్వాజుఁ జెగుట నిలువ మొగంబులేక భగవంతుఁడగు నమ్మహామునిం బ్రదక్షిణించుసామున, భర తునిసమీపంబునకు వచ్చియుండినది. ౧౭

అంత దృఢవ్రతుఁడగు భరద్వాజమహాముని భరతుం జూచి యిట్లని యడిగెను. ౧౮

భరతుఁడా! నీతల్లులలో వారివారిపేళ్లు మొదలగునవి తెలియంగో రెదఁ జెప్పుము. అని భరద్వాజుఁడు భరతు నడిగెను.

మాటలు చెప్పుటయందుఁ బండితుఁడగు భరతుండు బుద్ధిమంతుఁడగు భరద్వాజమహాముని చెప్పినమాటను విని చేమోడ్పు గీలించి యీమాటఁ జెప్పెను. ౧౯

భగవంతుఁడవగు భరద్వాజుఁడా! ఇదిగో దుఃఖితయయి దుఃఖంబు చేతను భోజనంబులేమిచేతను కృశించి దేవతయుంబోలె నున్నదే; ఈబిడ నాతండ్రి కగ్రభార్య. ఈబిడపేరు కౌసల్య. పురుషశ్రేష్ఠుఁడును సింహంబు వలెఁ బరాక్రమయుక్తంబుగా నడచువాఁడునగు నారాముఁడు ఈబిడకుమా రుఁడె. ౨౦, ౨౧

దుఃఖితేయయి యడవియందు రాలినపూలుగల కొండగోఁగుకొమ్మవలె

కర్ణికారస్య శా ఖైవ శీర్ణపుష్పా వనా న్తరే,
ఏతస్యా స్తు సుతౌ దేవ్యాః కుమా రౌ దేవవర్ణి నౌ. 13
ఉభౌ లక్ష్మణశత్రుఘ్నౌ వీరౌ సత్యపరా క్రమౌ,
యస్యాశ్చ కృతే నరవ్యాఘ్రౌ జీవనాశ మితో గతౌ. 14
రాజా పుత్రవిహీన శ్చ స్వర్గం దశరథో గతః,
క్రోధనా మకృతప్రజ్ఞాం దృప్తాం సుభగమానినీమ్. 15
ఐశ్వర్యకామాం కై కేయీ మనార్యా మార్యరూపిణీమ్,
మ మైతాం మాతరం విద్ధి నృశంసాం పాపనిశ్చయామ్. 16
యతో మూలం హి పశ్యామి వ్యసనం మహ దాత్మనః,

ఇత్యుక్త్వా నరశార్దూలో బాష్పగద్గదయా గిరా 17
నిశశ్వాస స తామ్రాక్షః క్రుద్ధో నాగ ఇవ శ్వసన్,

భరద్వాజో మహర్షి స్తం బ్రువన్తం భరతం తథా. 18
ప్రత్యువాచ మహాబుద్ధి రిదం వచన మర్థవత్,
న దోషే ణావగన్తవ్యా కై కేయీ భరత! త్వయా. 19
రామప్రవ్రాజనం హ్యేత త్సుఖోదర్కం భవిష్యతి,
దేవానాం దానవానాం చ ఋషీణాం భావితాత్మనామ్. 30
హిత మేవ భవిష్యద్ధి రామప్రవ్రాజనా దిహ,

అభివాద్య తు సంసిద్ధః కృత్వా చైనం ప్రదక్షిణమ్. 31
ఆమన్త్ర్య భరత శ్చైన్యం యుజ్యతా మి త్యచోదయత్,

దీనయయి యాశాసల్యయొడమచేయఁబట్టుకొనియున్నదే; యాబిడ సుమిత్ర. అశ్వినీదేవతలతో సమానులును సత్యపరాక్రములు నగు లక్ష్మణశత్రుఘ్నులిర్వురును ఈబిడకొడుకులు. ౨౨,౨౩

ఎవ్వనెనిమిత్తమయి పురుషశ్రేష్ఠులగు రామలక్ష్మణులు మహారణ్యంబునకుఁ బోయి జీవనాశంబు నొందినట్లయిరో దశరథమహారాజును గొడుకులను విడిచి స్వర్గంబు నొందెనో మఱియు నెవ్వనెవలన నా కిట్టి మహాదుఃఖంబు సంభవించెనో అట్టికోపస్వభావురాలును బుద్ధిలేనిదియు సౌందర్యంబు గలదాననని గర్వించియున్నదియు నైశ్వర్యంబుఁ గోరుదియు దుష్టరాలును దౌర్భాగ్యురాలవలేఁజూపట్టునదియుఁ గ్రూరురాలును పాపంబు నేయు స్వభావంబుగలదియు నగు నాతల్లి కైకేయి యీబిడ. అని భరతుఁడు భరద్వాజునితోఁ జెప్పెను. ౨౪-౨౬

పురుషశ్రేష్ఠుఁడగు నాభరతుఁడు కన్నుల నెట్టిదుఃఖంబును డగ్గుత్తిక యును గదుర నీప్రకారము చెప్పి కోపంబునొందిన సర్పంబుకరణి నిట్టూర్పులు విడుచుచు నుండెను. ౨౭

మహాబుద్ధిశాలియగు భరద్వాజమహాముని యట్లు చెప్పుచున్న యాభరతుంజూచి అధికార్థంబుగల యీమాటం జెప్పెను. ౨౮

భరతుఁడా! నీవు కైకేయియందు దోషంబున్నదని తలంపవలదు. ౨౯

రాము నడవికిఁ బంపుటవలన నింకముందుఁ జాలసుఖంబులుగలుగును.

ఇప్పుడు రామునడవికిఁబంపుటవలన, దేవతలకును దానవులకును పరమాత్మవేత్తలగు ఋషులకును హితమే కలుగగలదు. కావున దైవప్రేరితయయి కైకేయి యట్లు చెప్పినది కాని వేఱుకాదు. అని భరద్వాజమహాముని భరతునితోఁ జెప్పెను. ౩౦

భరతుఁడు భరద్వాజమహర్షికి నమస్కరించి యాశీర్వాదంబు గొని యాయనకుఁ బ్రదక్షిణంబు గావించి సైన్యంబుఁ బిలిచి ప్రయాణంబువకు సన్నాహంబు గావింపుఁడని యాజ్ఞాపించెను. ౩౧

తతో వాజిరథాఁ యుక్తాఁ దివ్యా స్తోమపరిష్కృతాఁ. 30
అధ్యారోహ తృతీయాణార్థీ బహవో నృపవిధో జనః,
గజకన్యా గజా శ్చైవ హేమకక్ష్యాః పతాకినః. 33
జీమూతా ఇవ ఘర్మాన్తే సఘోషా స్సమ్పరిష్టితాస్తిరే,

వివిధా న్యపి యానాని మహా న్తి చ లఘూని చ. 3౪
ప్రయయు స్సుసుహృద్వాణి పాదై రేవ పదాతయః,
అథ యానప్రవేకై స్తు కౌసల్యా ప్రముఖాః స్త్రియః. 3౫
రామదర్శనకాఙ్క్షిణ్యః ప్రయయు ర్ముదితా స్తదా,
చన్ద్రార్కతరుణాభాసాం నియుక్తాం శిబికాం శుభామ్. 3౬
ఆస్థాయ ప్రయయౌ శ్రీమా న్భరత స్సపరిచ్ఛదః,
సా ప్రయాతా మహాసేనా గజవాజిరథాకులా. 3౭
దక్షిణాం దిశ మావృత్య మహామేఘ ఇ వోత్థితః,
వనాని తు వ్యతిక్రమ్య జుష్టాని మృగపక్షిభిః. 3౮
గఙ్గాయాఞ్చ పరవేలాయాం గిరి ష్వపి నదీషు చ.

సా సమ్పరిహృష్టద్విపవాజియోధా
విత్రాసయన్తీ మృగపక్షిసఙ్ఘాన్,
మహా స్వనం త తృతిగాహమానా
రరాజ సేనా భరతస్య తత్ర. 3౯
ఇతి శ్రీమదయోధ్యాకాణ్డే ద్వినవతితమ స్సర్గః. ౯౨.

త్రిణవతితమ స్సర్గః.

తయా మహత్యా యాయిన్యా ధ్వజిన్యా వనవాసినః,
అర్దితా యూథపా మత్తా సయూథా సమ్పరిద్రువుః. ౧

అంత సేనయందలిజనులు పయసమయి నానావిధంబులుగా బంగారముచే నలంకరింపఁబడిన దివ్యంబులయినగుఱ్ఱపుబండ్లఁ నెక్కిరి. 30

అంత నాఁడేనుంగులును మగయేనుంగులను బంగారముతోఁ జేయఁబడన నడిమిత్రాటితోను నెక్కంబులతోనుగూడినవై వర్షాకాలంబునమేఘంబులువలె గర్జించుచు బయలుదేఱినవి. 33

పెద్దవియుఁ జిన్నవియు నానావిధములయిసయుత్తమములగు వాహనములు బయలుదేఱినవి పదాతులు పాదంబులనే నడచుచుఁ బోయిరి. 3౪

అంత నప్పుడు కౌసల్యమొదలగు స్త్రీలును, రాముం జూడఁగలుగునని సంతుష్టలయి యుత్తమంబులగు వాహనంబులనారోహించి పోయిరి. 3౫

శ్రీమంతుఁడగుభరతుఁడు చంద్రసూర్యుల కాంతివంటికాంతిగలదియు మంగళకరంబునగు సజ్జీకృతఁబయినపల్లకినెక్కి పరివారసమేతుఁడైపోయెను.

ఏనుంగులును గుఱ్ఱంబులును రథంబులును మెండుగా నిండియున్న యామహాసేన గంగానదిదక్షిణపుగట్టునందు ఉత్తరదిక్కునసుండి దక్షిణదిక్కునకు వచ్చుమహామేఘంబుకరణి, దక్షిణదిక్కు నావరించి పర్వతంబులందును నదులందును మృగంబులతోను బక్షులతోనుం గూడిన వనంబుల నతిక్రమించి పోయినది. 3౭, 3౮

అప్పుడు ఏనుంగులును గుఱ్ఱంబులును భటులును మిక్కిలియుసంతోషంబునొంది యుండుటంజేసి యాభరతునిసేన యమ్మహావనంబునందు సింహనాదంబులచే మృగపక్షులను వెఱపించుచు నెంతయు నొప్పుచుండినది 3౯

ఇది తొంబదిరెండవసర్గము.

తొంబదిమూఁడవసర్గము.

ఆట్లు పోవుచున్న యాగొప్పసేనంజూచి యడవులందుండు మదించిన గజయూథపంబులు భయపడి గజయూథంబులతోఁ బరుగెత్తినవి. ౧

ఋక్షౌఘ పృషతసఙ్ఘాశ్చ రురవశ్చ సమన్తతః,
దృశ్యన్తే వనరాజీషు గిరి వ్యపి నదీషు చ. ౨

స సమ్పరిత్యక్తే ధర్మాత్మా పీతో దశరథాత్మజః,
వృతో మహత్యా నాదిన్యా సేనయా చతురఙ్గయా. 3

సాగరౌఘనిభా సేనా భరతస్య మహాత్మనః,
మహీం సంఛాదయామాస ప్రావృషి ద్యామి వామ్బుదః. ౪

తురఙ్గాణాం రవతతా వారణైశ్చ మహాబలైః,
అనాలక్ష్యా చిరం కాలం తస్మి న్నాలే బభూవ భూః. ౫

స యాత్వా దూర మధ్వానం సుపరిశ్రాన్తవాహనః,
ఉవాచ భరత శ్శ్రీమా న్వసిష్ఠం మన్త్రిణాం వరమ్. ౬

యాదృశం లక్ష్యతే రూపం యథా చైవ శ్రుతం మయా,
వ్యక్తం ప్రాప్తాః స్మ తం దేశం భరద్వాజో య మబ్రవీత్. ౭

అయం గిరి శ్చిత్రకూట ఇయం మన్దాకినీ నదీ,
ఏతత్పరిహృతే దూరా న్నీలమేఘనిభం వనమ్. ౮

గిరే స్సానూని రమ్యాణి చిత్రకూటస్య సమ్పరితి,
వారణైః రవమృద్యన్తే మామకైః గిర పర్వతోపమైః. ౯

ముఞ్చన్తి కుసుమా న్యేతే నగాగి పర్వతసానుషు,
నీలా ఇ వాతపాపాయే తోయం తోయధరా ఘనాః. ౧౦

కిన్నరాచరితం దేశం పశ్య శత్రుఘ్న! పర్వతమ్,
మృగైః స్రస్తన్తా దాకీర్ణం మకరైరి వ సాగరమ్. ౧౧
ఏతే మృగగణా భాన్తి శీఘ్రవేగాగి ప్రచోదితాః,

అడవులయందును బర్వతంబులయందును నదులయందును అంతటను ఎలుఁగుగొడ్డులను దేహమునందుఁజొక్కలుగలజింకలను జొక్కలులేక పెద్దశరీరంబును వికటంబులగు కొమ్ములును గల జింకలనుం జూచుచుఁ బోయిరి.

భరత్తుఁడు దశరథపుత్రుఁడుసగు నాభరతుఁడు సంతుష్టుఁడై మహాధ్వనితోఁ గూడిన గొప్పసైన్యముచేఁ బరివేష్టితుఁడై పోయెను. ౩

మహాత్ముఁడగు నాభరతుని సముద్రంబుసంటి గొప్పసేన వర్షాకాలంబున మేఘం బాకాశము నావరించునట్లు భూమినావరించి నడచినది. ౪

అప్పుడు భూమి అధికవేగంబుగల గుఱ్ఱంబులచేతను ఏనుంగులచేతను గప్పఁబడినదై బహుకాలమునకుఁ గానరాకయే యుండినది. ౫

శ్రీమంతుఁడగు నాభరతుఁడు అట్లు వాహసంబు లలసటనొందఁ గొంతదూరంబు పోయి మంత్రిశ్రేష్ఠుఁడగువసిష్ఠుం జూచి యిట్లనిచెప్పెను ఱ

మనము మొదట నెట్లు ఊహించితిమో నే నెట్లు వినియున్నానో భరద్వాజమహాముని యెట్లు మనకుఁ జెప్పెనో అట్టిప్రదేశమునకు వచ్చినాము. ఇది స్పష్టము. చూడు. ౭

ఇదిగో! ఈపర్వతమె చిత్రకూటపర్వతము ఇదే మందాకిని యనునది ఇదిగో దూరంబున నల్లనిమేఘంబువంటి వనంబును గనుపట్టుచున్నది ౮

ఇదిగో! చూడు. కొండలవంటి నాయేనుంగులు ఇప్పుడు సుందరంబులగుచిత్రకూటపర్వతము నెత్తములనే త్రొక్కి మర్దించుచున్నవి. ౯

వర్షాకాలంబున నల్లనిమేఘంబులు నీళ్లువిడుచునట్లు ఈపొగడచెట్లు కొండనెత్తములందుఁ బుష్పంబుల విడుచుచున్నవి చూడుము. అని వసిష్ఠునితోఁ జెప్పెను. ౧౦

శత్రుఘ్నుఁడా! సముద్రంబు మొసళ్లచే నిండియుండునట్లు మృగంబులచే నిండిన కిన్నరసంచారము గల యీచిత్రకూటపర్వతముం జూడుము.

శరదృతువునందు వర్షము గురిసి తేలికగా నుండు మేఘంబులు,

వాయుప్రవిద్ధా శ్శరది మేఘరాజి రి వామ్బరే. ౧౨

కుర్వన్తి కుసుమాపీడాం ఛిరస్సు సురభీ నమీ,
మేఘప్రకాశైర్ ఫలకై ర్దాక్షిణాత్యా యథా నరాః. ౧౩

నిష్కూజ మివ భూ త్వోదం వనం ఘోరప్రదర్శనమ్,
అయోధ్యేవ జనాకీర్ణా సమ్పూర్ణేతి ప్రతిభాతి మా. ౧౪

ఖురై రుదీరిణో రేణు ర్దినం ప్రచ్ఛాదయ త్యుత,
తం వహ త్యనిల శ్శీఘ్రం కుర్వ న్నివ మమ ప్రియమ్. ౧౫

స్యన్దనాం స్తురగో పేతా న్సూతముఖ్యై రధిష్ఠితాన్,
ఏతా న్సంపతత శ్శీఘ్రం పశ్య శత్రుఘ్న! కాననే. ౧౬
ఏతా న్విత్రాసితా న్పశ్య బర్హిణః ప్రియదర్శనాన్,
ఏత మావిశత శ్శీఘ్ర మధివాసం పతత్రిణః. ౧౭

అతిమాత్ర మయం దేశో మనోజ్ఞర్ ప్రతిభాతి మా,
తాపసానాం నివాసో ఽయం వ్యక్తం స్వర్గపథో యథా. ౧౮

మృగా మృగీభి స్సహితా బహవః పృషతా వనే,
మనోజ్ఞరూపా దృశ్యన్తే కుసుమై రివ చిత్రితాః. ౧౯

వాయుప్రేరితంబులయి యాకాశంబున నతివేగంబుగాఁ బోవునట్లు ఈజింకలు మనసైనికులచేఁ దఱుమఁబడినవై యతివేగంబుగాఁ బరుగెత్తుచున్నవి చూడుము ౧౨

దాక్షిణాత్యులు మేఘంబువంటి వెండ్రుకలను పలకలుగాఁ దీర్చి యందుఁ బుష్పంబులు దాల్చినట్లు, ఈవృక్షంబులును మేఘసమానంబగు శిఖరంబునఁ బుష్పంబులు దాల్చియున్నవి. ౧౩

భయంకరంబగు నీయరణ్యంబు మున్ను మనుష్యుల చప్పుడే లేనిదిగా నుండియుండవచ్చును. ఇప్పుడు నాకిది జనులచే నిండిన యయోధ్యానగరంబు పగిదిం గాన్పించుచున్నది. ౧౪

గుఱ్ఱంబులు మొదలగువాని పాదఘట్టనములవలన రేఁగిన పరాగంబు ఏమియుఁ గానరానట్లు, అరణ్యంబంతయు(ఆకాశం బంతయు) నావరించుచున్నది ఆట్లుండిన నాకు రామాశ్రమంబుఁ జూడనలవిగాదు కావునవాయు దేవుండు నాకు సంతోషంబు సేయుటకుంబోలె శీఘ్రంబుగ నాపరాగముం బాఱఁదోలుచున్నాఁడు. ౧౫

శత్రుఘ్నుఁడా! ఉత్తములగు సారథులు రామదర్శనకాతుకంబున నడవియందు గుఱ్ఱపురథంబులను శీఘ్రముగాఁ దోలుచున్నారుచూడుము. ౧౬

మంచిమొక్కలుగలవియుఁ జూపరులకు సంతోషంబు గలిగించునవియు సగునీమయూరంబులు ఈరథంబులధ్వనికి భయముపడి శీఘ్రంబునఁ దమనెలవులం జేరుచున్నవి చూడుము. ౧౭

ఈమార్గము మిక్కిలియుఁ మనోహరముగా నున్నది. నాకు స్వర్గమార్గంబో యని తోఁచుచున్నది. కావున నిది బుషు లుండుస్థలం బనుట స్పష్టము. ౧౮

అడవియందుఁ దెల్లచుక్కలుగల జింక లనేకంబులు ఆఁడుజింకలం గూడి, మేసం బుష్పంబులు చల్లఁబడియుండునట్లుమనోహరంబుగాఁ జూపట్టుచున్నవి చూడుము. ౧౯

సాధు సైన్యాగ్ని ప్రతిష్ఠన్తాం విచిన్వన్తు చ కాననే,
యథా తౌ పురుషవ్యాఘ్రౌ దృశ్యేతే రామలక్ష్మణౌ. ౨౦
భరతస్య వచ శ్శ్రుత్వా పురుషా శ్శస్త్రపాణయఃవివిశు స్తన్వనం శూరా ధూమం చ దదృశు స్తతఃతే సమూలోక్య ధూమాగ్ర మూచు ర్భరత మాగతాఃనామనుష్యే భవత్యగ్ని ర్వ్యక్త మత్రైవ రాఘవౌ. ౨౧

అథవాఽత్ర నరవ్యాఘ్రౌ రాజపుత్రౌ పరన్తపౌ,
మన్యే రామోపమౌ స్యన్తి వ్యక్త మత్ర తపస్వినః. ౨౨

తచ్ఛ్రుత్వా భరత స్తేషాం వచనం సాధుసమ్మతమ్,
సైన్యానువాచ సర్వాం స్తా నమిత్రబలమర్దనఃయత్తా భవన్త స్తిష్ఠన్తు నేతో గన్తవ్య మగ్రతఃఅహ మేవ గమిష్యామి సుమన్త్రో గురు రేవ చ. ౨౩

ఏవ ముక్తా స్తత స్సర్వే తత్ర తస్థు స్సుసన్నతఃభరతో యత్ర ధూమాగ్రం తత్ర దృష్టిం సమాదధాత్. ౨౪
వ్యవస్థితా యా భరతేన సా చమూ
ర్నిరీక్ష్యమాణాఽపి చ ధూమమగ్రతఃబభూవ హృష్టా న చిరేణ జానతీ
ప్రియస్య రామస్య సమాగమం తదా. ౨౫

ఇతి శ్రీమదయోధ్యాకాణ్డే త్రిణవతితమ స్సర్గఃసర్గ 93.

పురుషశ్రేష్ఠులగు నారామలక్ష్మణు లగపడునట్లు సైనికులు పోయి యర
ణ్యంబున నంతియుఁ జక్కఁగా వెదకుదురుగాక! అని భరతుఁడు చెప్పెను.

భరతుని మాటను విని హాయిలగు పురుషులు గొందఱు ఆయుధపాణు
లయి యాయడవిం బ్రవేశించి యంతం గొంతవడికి ధూమంబుఁ బొడగనిరి.

ఆట్లు వారలు ధూమశిఖం బొడగాంచి మరల భరతునొద్దకు వచ్చి
యిట్లని చెప్పిరి.

మనుష్యులులేని ప్రదేశమునందు ఆగ్ని యుండదు కావున నిచ్చటనే
రామలక్ష్మణు లున్నారు స్పష్టము. ౨౨

ఒకవేళఁ బురుషశ్రేష్ఠులును, శత్రువులం దపింపఁజేయువారలు నగు
రామలక్ష్మణులు లేకున్నను ఇచ్చట రామునితో సమానులగు ముగురయినను
ఉన్నారు. ఇందు సందియము లేదు; అని తలంచెదము. అని యాపురుషులు
భరతునకుఁ జెప్పిరి. ౨౩

శత్రుసైన్యంబులను మర్దించుసట్టి భరతుఁడు వారలు చెప్పినసాధు
సమ్మతం బగు మాటను విని సైనికుల సందఱం జూచి యిట్లని చెప్పెను. ౨౪

మీరలు ఇచ్చటనె నిశ్శబ్దంబుగా నుండుఁడు. ఇంతకుఁ బైని మీరు
రావలదు. నేనును సుమంత్రుఁడును వసిష్ఠుఁడును మాత్రమే పోయెదము. అని
భరతుఁడు సైనికుల కాజ్ఞాపించెను. ౨౫

ఆసైనికు లందఱు ఇట్లాజ్ఞాపింపఁబడినవారలై యచ్చటనేయుండిరి.
అంత భరతుఁడు ఆధూమశిఖ కనుపడినస్థలంబును నిదానించి చూచెను.
అప్పుడు భరతునిచే నిల్వరింపఁబడిన సైనికులును ఇంక శీఘ్రంబునఁ
ప్రియుఁడగు రాముఁ జూడఁగల్గునని యొయ్యొంగి సంతుష్టులయి విడువక యా
ధూమశిఖనే చూచుచుండిరి. ౨౬

ఇది తొంబదిమూఁడవసర్గము.

చతుర్నవతితమ స్సర్గఃసర్గము.

దీర్ఘకాలోషిత స్తస్మి న్గిరౌ గిరివనప్రియః,
వైదేహ్యాః ప్రియ మాకాఙ్క న్స్వంచ చిత్తం విలోభయన్.౧
అథ చాశరథి శ్చిత్రం చిత్రకూట మదర్శయత్,
భార్యా మమరసఙ్కాశ శ్శచీ మివ పురన్దరః. ౨

న రాజ్యా ద్భ్రంశనం భద్రే! న సుహృద్భి ర్వినా భవః,
మనో మే బాధతే దృష్ట్వా రమణీయ మిమం గిరిమ్. 3

పశ్యేమ మచలం భద్రే! నానాద్విజగణాయుతమ్,
శిఖరై ర్గగ మివోద్విద్ధై ర్ధాతుమద్భి ర్విరాజితమ్. ర

కేచి ద్రజతసఙ్కాశా కేచి ష్టతజసన్నిభాః,
పీతమాంజిష్ఠవర్ణాశ్చ కేచి న్నీలవరప్రభాః. ౫
పుష్యార్క కేతకాభా శ్చ కేచి జ్జ్యోతీరసప్రభాః,
విరాజన్తే చలేన్ద్రస్య ధాతవిభూషితాః. ౬

నానామృగగణద్వీపితరక్షుగణై ర్వృతః,
అదుష్టై ర్బహుభి ర్నిత్యం శైలో బహుపక్షిసమాయుతః. ౭

తొంబదినాలవసర్గము.

అంత నచ్చట దేవసమానుఁడును బర్వకంబులందును ఆరణ్యంబులం దును బ్రీతిగలవాఁడు నగు రాముఁడు, ఆచిత్రకూటపర్వతంబున నొకమాసం బుఖమకు వాసముచేసి భరతుఁడు వచ్చుదినంబున సీతాదేవికి సంతోషంబు సేయుఁగోరి తనమనంబునకుం గొంచెము వినోదంబు గలిగించుటకై దేవేం ద్రుఁడు శచీదేవికిం బోలెఁ దనభార్యయగు సీతాదేవికిఁ బ్రీతిలబగు నాచి త్రకూటపర్వతంబునందలి విశేషంబులం జూపెను. ౧,౨

మంగళరూపిణివగు సీతా! రమణీయంబగు నీచిత్రకూటపర్వతంబుఁ జూచుచుండుటవలన రాజ్యభ్రంశంబుగాని స్నేహితుల విడిచివచ్చుటగాని నామనంబున కెంతమాత్రము దుఃఖంబుసేయకున్నవి. ౩

మంగళరూపిణివగు సీతా! ఈపర్వతము నానావిధ పక్షులతోఁగూడి ధాతుమంతంబులయి యాకాశంబు నొరయుచున్నతంబులయియున్న శిఖరంబులచే నలంకృతంబయి యున్నది చూడుము. ౪

పర్వతోత్తమంబగు నీచిత్రకూటంబు నానావిధ ధాతువులతోఁ గూడి నదగుటంజేసి యిందు గొన్నిప్రదేశంబులు రజతంబువంటివిగాను గొన్ని నెత్తురువలె నెఱ్ఱనివిగాను గొన్ని పీతంబులుగాను గొన్ని చిత్రవర్ణంబులు గాను గొన్ని యింద్రనీలమణివర్ణంబులుగాను గొన్ని పుష్యరాగవర్ణంబులు గాను గొన్ని స్ఫటికవర్ణంబులుగాను గొన్ని మొగిలిపూవన్నెగలవిగాను గొన్ననత్తకాంతిగలవిగాను గొన్ని పాదరస ప్రభలుగాను నెంతయు నొప్పుచున్నవి చూడుము. ౫,౬

ఈచిత్రకూటపర్వతంబు మునులసన్నిధానంబునంజేసి యతిశాంతం బులయి యుండుసట్టి నానావిధంబులగు జింకలును బెద్దపులులును జిఱుతపు లులును నెలుఁగుగొడ్డులును నానావిధంబులగు పక్షులునుం గల్గి యెంతయు నొప్పుచున్నది చూడుము. ౭

ఆమ్రజమ్బ్వసనై ర్లోధ్రైః ప్రియాళైః పనసైర్ధవైః,
అర్జోకాలై ర్భవ్యతినిశే ర్బిల్వతిన్దుకవేణుభిః. ౭

కాశ్మర్యరిష్టవరుణై ర్మధూకై స్తిలకై స్తథా,
బదర్యాములకై ర్నీపై ర్వేత్రధన్వనబీజకైః. ౮

పుష్పవద్భిః ఫలోపేతై శ్ఛాయావద్భి ర్మనోరమైః,
ఏవ మాదిభి రాకీర్ణ శ్శ్రీమాం పుష్య త్యయం గిరిః. ౯౦

శైలప్రస్థేషు రమ్యేషు పశ్యన్ గోమహిషాన్ వరాన్,
కిన్నరాన్ దర్శనశో భద్రే! రమమాణా న్మనస్వినః. ౯౧

శాఖావసక్తాన్ ఖడ్గాంశ్చ ప్రవరాణ్యమ్బరాణి చ,
పశ్య విద్యాధరస్త్రీణాం క్రీడోద్దేశా న్మనోరమాన్. ౯౨

జలప్రపాతై ర్యద్యేద్దై ర్నిష్యన్దై శ్చ క్వచి త్క్వచిత్,
స్రవద్భి ర్ధాతు భిశ్చిత్ర శ్శైల స్రగివ లమ్బతే ద్విపః. ౯౩

గుహాసమీరణో గన్ధా న్నానాపుష్పభవా న్వహన్,
ఘ్రాణతర్పణ మత్యర్థం కం నరం న ప్రహర్షయేత్. ౯౪

యదీహ శరదో ఽనేకా స్త్వయా సార్ధ మనిన్దితే!,
లక్ష్మణేన చ వత్స్యామి న మాం శోకో ధక్ష్యతి. ౯౫
బహుపుష్పఫలే రమ్యే నానాద్విజగణాయుతే,
విచిత్రశిఖరే హ్యస్మి న్వ్రతవా నస్మి భామిని!. ౯౬

ఈచిత్రకూటపర్వతంబు చక్కఁగాఁ బుష్పించి ఫలవంతంబులయి మనోహరంబులై యున్నమామిడిచెట్లును నేరేడుచెట్లును వేఁగిసచెట్లును లొద్దుగుచెట్లును మోరటిచెట్లును బనసచెట్లును చండ్రచెట్లును ఊడుగుచెట్లును మంచితినాసపుచెట్లును బిల్వవృక్షంబులును తుమ్మికివృక్షములును నెల్లుల్లును గుమ్మడుచెట్లును వేఁపవృక్షములును ఉలిమిరివృక్షములును ఇప్పవృక్షములును బొట్టుగుచెట్లును రేఁగుచెట్లును ఉసిరిగవృక్షములును మంకెనచెట్లును గొమ్ముతీఁగెలును ఏఱుమద్దివృక్షములును దాడిమీవృక్షంబులును ఇవి మొదలగు వనే కవృక్షంబులతో నిండి మిక్కిలియుఁ గాంతిమంతంబయి వఱలుచున్నది చూడుము. ౮-౧౦

మంగళరూపిణివగు సీతా! సుందరంబులగు కొండనెత్తములందు దర్శనమాత్రంబునఁనె గరుప్పు నొందించుచట్టి కిన్నరులు దంపతులుదంపతులుగా బరస్పరబద్ధానురాగులయి క్రీడించుచున్నారు. చూడుము. ౧౧

విద్యాధరులు వృక్షశాఖలందు ఖడ్గంబులను నుత్తమంబులగు వస్త్రంబుల నుంచియున్నారు చూడుము మఱియు మనోహరంబులగు వారలు క్రీడించుస్థలంబులం జూడుము. ౧౨

జలంబులు స్రవించుచున్న సెలయేఱులచేతను భూమిని భేదించివచ్చునట్టి యూటలచేతను చిత్రకూటపర్వతంబు మదమును స్రవించుచున్న యేనుంగుకైవడిం బ్రకాశించుచున్నది. ౧౩

గుహానుండి వచ్చునట్టి యీవాయువు నానావిధంబులగు పూఁదలతావుల సుబాళించుచు ఘ్రాణేంద్రియంబునకు మిక్కిలియు సౌఖ్యంబు గల్గించుచున్నదే; దీని నెవ్వండు సంతోషింపఁడు? ౧౪

నిందితురాలవుకానట్టి సీతాదేవీ! ఇచ్చట నిన్నును లక్ష్మణునిం గూడియు నేకసంవత్సరంబులున్నను నాకెంతమాత్రమును దుఃఖము దోఁచదు. ౧౫

సీతాదేవీ! పెక్కుపుష్పంబులును బెక్కుఫలంబును గల్గి నానావిధపక్షులచే నతిరమణీయంబై యతినుందరంబులగు శిఖరంబులతో నొప్పుచున్న యీపర్వతంబునందు నామనస్సు మిక్కిలియు నానందించి యున్నది.

అనేన వనవాసేన మయా ప్రాప్తం ఫలద్వయమ్,
పితు శ్చానృణతా ధర్మే భరతస్య ప్రియం తథా. ౧౬
వై దేహి! రమసే కచ్చి చ్చిత్రకూటే మయా సహా,
వశ్యన్తీ వివిధా న్భావా న్మనో వాక్కా్యసంయతా. ౧౭

ఇద మే వామృతం ప్రాహు రాజ్ఞి! రాజర్షయ పరే,
వనవాసం భవార్థాయ ప్రేత్య మే ప్రపితామహాః. ౧౮

శిలా శ్శైలస్య శోభన్తే విశాలా శ్చతశోఽభితః,
బహుళా బహుళై ర్వర్ణై ర్నీలపీతసితారుణైః. ౧౯

నిశి భా న్త్యచలేన్ద్రస్య హుతాశనశిఖా ఇవ,
ఓషధ్య స్సవిప్రభాలక్ష్మ్యా భాజమానా స్సహస్రశః. ౨౦

కేచి త్ప్లుతనిభా దేశా కేచి దుదా్యనసన్నిభాః,
కేచి దేకశిలా భా న్తి పర్వత స్యాస్య భామిని!. ౨౧

భి త్త్వేవ వసుధాం భాతి చిత్రకూట స్సముత్థితః,
చిత్రకూటస్య కూటోఽసౌ దృశ్యతే సర్వత శ్శుభః. ౨౨

సుమ్మపున్నాగశ్చగరభూర్జపత్రో త్తరచ్ఛదాః,
కామినాం స్వా స్తరా స్సర్వ్య కుశేశయదళాయుతాః. ౨౩

మృదితా శ్చాపవిద్ధా శ్చ దృశ్యన్తే కమలస్రజః,
కామిభి ర్వనితే! పర్వ్య ఫలాని వివిధాని చ. ౨౪

నే నిప్పుడు వనవాసంబు సేయుటచేతఁ దండ్రి ఋణంబుఁ దీర్చుకొనుటయు భరతుఁడు సంతోషించుటయు రెండుఫలంబులు నాకుఁగలిగిననవి.

సీతాదేవీ! ఇచ్చట మనోనాకాక్రాయంబులను మూఁడిటిని నశీకరించు పట్టి నానావిధంబులగు మలయానిలకోకిలాలాపసుమఫలంబులు మొదలగు భావంబుల ననుభవింపుచు నీచిత్రకూటంబున నాతో నుండుట నీకు సంతోషముగా నున్నదాయేమి? ౧౪

రాజీవనయన సీతా! నాముత్తాతలు మొదలగు మనుపటిరాజర్షులు దేహమును విడిచినపిదప సంసారనాశంబునకై యీవనవాసంబు నే ముఖ్యసాధనంబుగాఁ జెప్పిరి. ౧౫

నలుపుఁ బసుపుఁ దెలుపు నెఱుపు మొదలగు నానావిధవర్ణంబులతోఁ గూడిన విశాలంబులగు శిలలు చిత్రకూటపర్వతంబుఁగ సంతసమును వేసవేలుగాఁ బ్రకాశించుచున్నవి. ౧౦

పర్వతరాజంబగు నీచిత్రకూటపర్వతంబునందలి మహౌషధులు వేనవేలుగా రాత్రికాలంబులందు నిజకాంతిం దేజరిల్లుచు నగ్నిజ్వాలలుం బోలె నెంతయుం బ్రకాశించుచున్నవి. ౧౧

సీతా! ఈచిత్రకూటపర్వతంబునఁ గొన్ని ప్రదేశంబులు గృహంబులువలెఁ గొన్నియుద్యానవనంబులపగిదిఁ గొన్ని విశాలంబగు నొక్కటే శిలగాను బ్రకాశించుచున్నవి. ౧౨

చిత్రకూటపర్వతంబు భూమిని భేదించిపై కుద్గమించియున్నదో యనందగి యొప్పుచున్నది. ఈచిత్రకూటశిఖరం బంతయుం రమణీయంబుగానున్నది. ౧౩

నల్లకలువలును బున్నాగపుష్పంబులును బుత్రజీవిపూలును భూర్జపత్రంబులును గమలదళంబులును బఱచియున్న కాముకులశయనంబులం జూడుము. ౧౪

సీతా! కాముకులచే మర్దింపఁబడి పాఱవేయఁబడిన కమలమాలికలును నానావిధపుష్పంబులును కనఁబడుచున్నవి చూడుము. ౧౫

వసాఽఽకసారాం నళినీ మత్యేతీ వోత్తరా న్కురూ౯,
పర్వత శ్చిత్రకూటోఽసౌ బహుమూలఫలోదకః. ౨౬

ఇమం తు కాలం వనితే! విజహ్రివాం
స్త్వయా చ సీతే! సహలక్ష్మణేన చ,
రతిం ప్రపత్స్యే కులధర్మవర్ధినీం
సతాం పథి స్థాఽఽర్యమిరం పరైః స్థితః. ౨౭

ఇతి శ్రీమదయోధ్యాకాణ్డే చతుర్నవతితమ స్సర్గః. ౯౪.

పఞ్చనవతితమ స్సర్గః.

అథ శైలా ద్వినిష్క్రమ్యా మైథిలీం కోసలేశ్వరః,
అదర్శయ చ్ఛుభజలాం రమ్యాం మన్దాకినీం నదీమ్. ౧

అబ్రవీ చ్చ వరారోహాం చారుచన్ద్రనిభాననామ్,
విదేహరాజస్య సుతాం రామో రాజీవలోచనః. ౨

విచిత్రపులినాం రమ్యాం హంససారససేవితామ్,
కమలై రుపసమ్పన్నాం పశ్య మన్దాకినీం నదీమ్. ౩

నానావిధై స్తీరరుహై ర్వృతాం పుష్పఫలద్రుమైః,

పెక్కు మూలంబులును ఫలంబులును జలంబులును గల యీచిత్రకూటపర్వతంబు అలకాపట్టణంబును సౌగంధికసరస్సును ఉత్తరకురుదేశంబులనుంగూడ నతిశయించునట్లున్నది. 22

సీతాదేవీ! నేను శ్రేష్ఠంబులగునియమంబుల సాధుమార్గంబవలంబించి మనకుల ధర్మం బేర్పడ నిచ్చట నీతోను లక్ష్మణునితోనుం గూడ విహరింపుచు నీ పదునాలుగుసంవత్సరంబులును గడపి యంత సంతుష్టుడ నయ్యోధను. అని రాముడు సీతాదేవికిఁ జిత్రకూటపర్వతంబునందలి చిత్రంబులం జూపుచుఁ జెప్పెను. 23

ఇది తొంబదినాలవసర్గము.

తొంబదియొదవసర్గము.

ఆట్లు రాముఁడు సీతాదేవికిఁ బర్వతంబునందలి విచిత్రంబులం జూపి యంత స్వచ్ఛంబులగు జలంబులు గల్గి రమణీయంబై యున్న మందాకినీ నదిం జూపెను. 1

కమలంబులవంటి కన్నులుగల రాముఁడు శరద్ఋతువునందలి చంద్రుంబోలిన ముఖంబుగలదియు సుందరంబులగు పిఱుందులుగలదియు నగు జనకమహారాజపుత్రియయిన సీతాదేవిం జూచి మనంబున సంతోషంబు నిండార నిట్లని చెప్పెను. 2

నానావిధములగు నిసుకదిబ్బలుగలదియు హంససారసశోభితంబును దామరసపుష్పంబుల నొప్పుచున్నదియు రమణీయంబునగు నీ మందాకినీనదిం జూడుము. ఇది నీపిఱుందులంబోలు నిసుకదిబ్బలును నూపురధ్వనుల ననుకరించు హంసకూజితంబులును గరచరణవదనంబులకు సరివచ్చు కమలంబులును గల్గియుండుటచే నీయట్లు ఎంతయు నొప్పుచున్నది. 3

ఈమందాకినీనది, తీరంబులందు నానావిధంబులగు పుష్పవృక్షంబులను

రాజ న్తీం రాజరాజస్య నళినీ మివ సర్వతః. ౪

మృగయూథనిపీతాని కలుషాంభాంసి సామ్ప్రతమ్,
తీర్థాని రమణీయాని రతిం సఞ్జనయ న్తి మే. ౫

జటాజినధరాః కాలే వల్కలో త్తరవాససః,
ఋషయ స్త్వవగాహ న్తే నదీం మన్దాకినీం ప్రియే.. ౬

ఆదిత్య ముపతిష్ఠన్తే నియమా దూర్ధ్వబాహవః,
ఏతే పరే విశాలాక్షి! ఋషయ స్సంశితవ్రతాః. ౭

మారుతోద్ధూతశిఖరై ర్ప్రనృ త్త ఇవ పర్వతః,
పాదపై ర్ముక్తపుష్పాణి సృజద్భి రభితో నదీమ్. ౮

క్వచి న్మణినికాశోదాం క్వచి త్పులినశాలినీం,
క్వచి త్సిద్ధజనాకీర్ణాం పశ్య మన్దాకినీం నదీమ్. ౯

నిష్ఠూతా న్వాయునా పశ్య వితతా న్పుష్పసంచయాన్,
పోప్లూయమానా నపరా న్పశ్య త్వం జలమధ్యగాన్. ౧౦

తాం శ్చాతివల్గువచసో రథాఙ్గాహ్వాయనా ద్విజాః,
అధిరోహన్తి కల్యాణి! నిష్కాజన్త శ్శుభా గిరః. ౧౧

ఫలవృక్షంబులనుం గల్గి కుబేరునిసౌగంధికసరసికైవడి నెంతయుం బ్రకాశించుచున్నది చూడుము. ౪

జింకలగుంపులు నీళ్లు త్రాగి వచ్చుటచే నిప్పుడు కలంగియున్న రమణీయంబులగు రేవులం జూడఁజూడ నా కెంతయు సంతోషంబు గలుగుచున్నది. ౫

ప్రియురాలా! జటలుఁ గృష్ణాజినంబులను దాల్చినవారలును వల్కలంబులం గట్టుకొనువారలునగు ఋషులు, నియతకాలంబున ఈమందాకినీనదియందు అవగాహనస్నానము సేయుచున్నారు చూడుము. ౬

విశాలనయనవగు సీతా! ఇదిగో తీక్ష్ణంబగు నియమములఁ బూనికొందఱు మునులు నియమంబునఁ జేతులు పైకిఁ జాఁచి సూర్యునిగూర్చి యుపస్థానము సేయుచున్నారు. ౭

సర్తనము సేయఁబోవువాఁడు చేతుల పుష్పంబులం జల్లునట్లు ఈపర్వతము గాలికిం గదలువృక్షంబులచే నదిమట్టును బుష్పంబులను బత్రంబులనుం జల్లుచున్నది చూడుము. ౮

ఈమందాకినీనది యొకానొకచో ముత్తెములంబోలు జలములు గలదై యొక్కచోట నినుకదిన్నెలతో నొప్పుచు నొక్కచో స్నానము సేయవచ్చిన సిద్ధజనులచే నిండి యెంతయు రమణీయంబుగాఁ జూపట్టుచున్నదిచూడుము.

గాలికి రాలినపుష్పములు కొన్ని తీరములం బడియున్నవి చూడుము. కొన్ని జలంబులం బడి కదలుచున్నవి చూడుము. ఆట్లు ఈమందాకినీనది కొంతదూరము పుష్పములచేఁ గప్పఁబడి కొంతదూరము లేకుండుటచేఁ బ్రియునిచే సగ మపహరింపఁబడిన పస్త్రముగల నారీమణికైవడిం గనుపట్టుచున్నది. ౧౦

మంగళస్వరూపిణివగు సీతా! మనోహరంబులగు ధ్వనులుగల చక్రవాకపక్షులు మధురంబగు రతికాలికస్వనంబులు గూయుచు రత్యర్థము ఆపుష్పరాసుల నాహరించుచున్నవి చూడుము. ౧౧

దర్శనం చిత్రకూటస్య మన్దాకిన్యాశ్చ శోభనే,
అధికం పురవాసా చ్చ మన్యే చ తవ దర్శనాత్. ౧౨

విధూతకలుషై స్సిద్ధై స్తపోదమశమాన్వితైః,
నిత్యవిక్షోభితజలాం విగాహస్వ మయాసహ. ౧౩

సఖీవ చ్చ విగాహస్వ సీతే! మన్దాకినీం నదీమ్,
కమలా న్యవమజ్జన్తీ పుష్కరాణి చ భామిని!. ౧౪

త్వం పౌరజనవ చ్ఛూన్యా నయోధ్యా మివ పర్వతమ్,
మన్యస్వ వనితే! నిత్యం సరయూవ దిమాం నదీమ్. ౧౫

లక్ష్మణ శ్చాపి ధర్మాత్మా మన్నిదేశే వ్యవస్థితః,
త్వం చానుకూలా వై దేహి! ప్రీతిం జనయథో మమ. ౧౬

ఉపస్పృశం స్త్రిషవణం మధుమూలఫలాశనః,
నాయోధ్యాయై న రాజ్యాయ స్పృహయేఽద్య త్వయా సహ.

ఇమాం హి రమ్యాం గజయూథశాలినీం
నిపీతతోయాం గజసింహవానరైః,
సుపుష్పితైర్ద్రు పుష్పధరై రలఙ్కృతాం
న సోఽస్తి య స్నాస్య దగతక్లమ స్సుఖీ. ౧౮

మంగళరూపిణివగు సీతాదేవీ! ఏకాంతభోగస్థానం బగుటవలన ఈ చిత్రకూటంబుఁ జూచుచుండుట, అయోధ్యానగరవాసంబుకన్నను నా కధిక ముగాఁ దోఁచుచున్నది. మన్మథోద్దీపనం బగుటవలన నీమందాకినిం జూచుట నిన్నుఁ జూచుటకన్నను అధికముగా నున్నది. ౧౨

ఈమంద కినినిష్కల్మషులను దపస్సు నింద్రియనిగ్రహమును శాంతియుఁ గలసిద్ధులు ఎల్లప్పుడు స్నానముసేయుటచేఁ గలంగిన జలంబులతో నొప్పుచున్నది. ఆట్టిపుణ్యనదియందు నాతోఁ గూడ జలక్రీడ గావింపుము.

సీతాదేవీ! స్తనజఘనంబులతోఁబుడుచే నెఱ్ఱిదామరపూలును దెల్లదామరపూలును జలంబుల మునుంగునట్లు గావించుచుఁ బెలికత్తెతోఁబలె నాతోఁ గూడ మందాకినీనదిలో జలక్రీడ గావింపుము. ౧౩

సీతాదేవీ! నీ వింక నడవిమృగంబులనే పట్టణవాసిజనులనుగాను ఈచిత్రకూటపర్వతంబునేయయోధ్యానగరంబుగాను ఈమందాకినీనదినేసరయూనదినిగాను భావించుకొనుము. ౧౪

సీతాదేవీ! ధర్మాత్ముఁడగు లక్ష్మణుఁడును నీవును నాయాజ్ఞాప్రకారము గావింపుచు నా కనుకూలముగా నాకు మిక్కిలియుఁ సంతోషము సేయుచున్నారు. ౧౫

ఇట్లు మూఁడుకాలంబులను స్నానంబుసేయుచు తేనెయుఁ మూలంబులును ఫలంబులును ఆహారంబుగాఁ గొనుచు నీతోఁగూడ నుందునేని అయోధ్యమగాని రాజ్యంబునుగాని యిచ్చింపను. ౧౬

రమణీయంబును మృగయూథంబుల నొప్పుచున్నదియు నాశ్రమమహిమచే విగతవైరంబులగు గజసింహాది క్రూరమృగంబులచే ననన్యసహితంబుగాఁ ద్రావఁబడు జలంబులు గలదియు జక్కఁగాఁ బుష్పించినవృక్షములచే నలంకృతము నగు నీమందాకినీనదియందు స్నానము గావించియుఁ గతాయాసుఁడై సుఖంబు నొందనివాఁ డెవ్వఁడును లేఁడు. అని రాముఁడు సీతాదేవికిం జెప్పెను. ౧౭

ఇతీవ రామో బహుసఙ్గతం వచ
ప్రియాసహాయ స్సరితం ప్రతి బ్రువన్,
చచార రమ్యం నయనాఙ్జనప్రభం
స చిత్రకూటం రఘువంశవర్ధనః. ౧౯

ఇతి శ్రీమదయోధ్యాకాణ్డే షణ్ణవతితమ స్సర్గః. ౯౬.

షణ్ణవతితమ స్సర్గః.

తాం తథా దర్శయిత్వా తు మైథిలీం గిరినిమ్నగామ్,
నిషసాద గిరిప్రస్థే సీతాం మాంసేన ఛన్దయన్. ౧

ఇదం మేధ్యమిదం స్వాదు నిష్టప్తమిద మగ్నినా,
ఏవ మాస్తే స ధర్మాత్మా సీతయా సహ రాఘవః. ౨

తథా తత్రాసత స్తస్య భరత స్సైన్యనాయినః,
సైన్యరేణు శ్చ శబ్ద శ్చ ప్రాదురాస్తాం నభ స్స్పృశౌ. 3
ఏతస్మి న్నన్తరే త్రస్తా శ్శబ్దేన మహతా తతః,
అర్దితా యూథపా మత్తా స్సయూథా దుద్రువు ర్దిశః. ౪
స తం సైన్యసముద్ధూతం శబ్దం శుశ్రావ రాఘవః,
తాం శ్చ విప్రద్రుతా న్సర్వా న్యూథపా నన్వవైక్షత. ౫
తాం శ్చ విద్రవతో దృష్ట్వా తం చ శ్రుత్వా చ నిస్వనమ్,
ఉవాచ రామ స్సౌమిత్రిం లక్ష్మణం దీప్తతేజసమ్. ౬

హన్త లక్ష్మణ! పశ్యైనా సుమిత్రా సుప్రజా స్త్వయా,
భీమ స్తనితగమ్భీర స్తుములశ్శ్రూయతే స్వనః. ౭

రఘునందనంబును వృద్ధిబొందించునట్టిరాముఁడు ప్రియాసహితుఁడైయిట్లు మందాకినీనదిం గుతించి మనోహరంబులగుమాటలం జెప్పుచు రమణీయంబును గాటుకపలె నల్లనిదియునగు చిత్రకూటపర్వతమునందు విహరించెను.

ఇది తొంబదియొదవసర్గము.

తొంబదియొకటవసర్గము.

రాముండు అట్లు సీతాదేవికి మందాకినీనదిసౌందర్యంబుఁ జూపియంతఁ గొండనెత్తమునందుఁ గూర్చుండి సీతాదేవికి నానావిధమాంసంబులం దినిపించెను. ౧

"ఈమాంసము పరిశుద్ధము. ఇది రుచిగలది. ఇది చక్కఁగాఁ బక్వమయినది" ఇట్లు భర్తృడగు రాముఁడు సీతాదేవికి మధురంబులగు మాటలం జెప్పుచుండెను. ౨

ఆ ట్లచ్చట నారాముఁడు కూర్చుండియుండఁగా భరతునిసైన్యముల త్రొక్కుడుచేఁ గలిగిన పరాగంబును శబ్దంబును నింగి ముట్టి చెలంగినవి. ౩

ఈసమయమునందే ఆశబ్దంబుగకు వెఱచి భయపీడితంబులయి మత్తగజంబులు గజయూథంబులతోఁ గూడ దిక్కులకుం బాఱినవి. ౪

రాముఁడు సైన్యధ్వనిని వినెను. ఆధ్వనికి భయపడి పరుగెత్తుచున్న మదపుటేనుంగులనుం జూచెను. ౫

రాముఁడు భయంబునం బరుగెత్తుచున్న యాయేనుంగులనుం జూచి యమ్మహాధ్వనియు నాలకించి కాంతిమంతుఁడగు సుమిత్రాపుత్రుఁడయిన లక్ష్మణుంజూచి యిట్లని చెప్పెను. ౬

ఆ! ఇది యేమి! లక్ష్మణుఁడా! ఈశబ్దంచూడు. సుమిత్ర నీవలనమంచి పుత్రుఁడు గలదైనది. భయంకరమగు మేఘగర్జనమువంటి మహాధ్వని యొక్కటి వినవచ్చుచున్నది. ౭

గజయూథాని వా ఽరణ్యే మహిషా వా మహావనే,
విత్రాసితా మృగా స్సింహై స్సహసా ప్రద్రుతా దిశః. ౭

రాజా వా రాజమాత్రో వా మృగయాం వటమాశ్రితే,
అన్యదా వా శ్వాపదం కించి త్తౌమిత్రే! జ్ఞాతు మర్హసి. ౯

సుదుశ్చరో గిరి శ్చాయం పక్షిణా మప లక్ష్మణ!,
సర్వ మేవ వ్యథాతత్త్వ మచిరాత్ జ్ఞాతు మర్హసి. ౧౦

స లక్ష్మణ స్సన్త్వరిత స్సాల మారుహ్య పుష్పితమ్,
ప్రేక్షమాణో దిశ స్సర్వా పూర్వాం దిశ ముదైక్షత. ౧౧
ఉపధున్ముఖ ప్రేక్షమాణో దదర్శ మహతీం చమూమ్,
రథాశ్వగజసమ్బాధాం యత్తై ర్యుక్తాం పదాతిభిః. ౧౨

తా మశ్వగజసంపూర్ణాం రథధ్వజవిభూషితామ్,
శశంస సేనాం రామాయ సచనం చేద మబ్రవీత్. ౧౩

అగ్నిం సంశమయ తావార్య స్సీతా చ భజతాం గుహామ్,
సజ్యం కురుష్వ చాపం చ శరాం శ్చ కవచం తథా. ౧౪

తం రామశ్చ పురుషవ్యాఘ్రో లక్ష్మణం ప్రత్యువాచ హ,

అ జ్ఞావేక్షస్వ సౌమిత్రే! కస్యేమాం మన్యసే చమూమ్.౧౫

ఏవ ముక్త స్తు రామేణ లక్ష్మణో వాక్య మబ్రవీత్,

మహారణ్యంబునందు ఏనుంగులుగాని యెనుబోతులుగాని మృగం బులుగాని సింహములుగాని సమస్తమృగంబులను భయంబునొంది నలుది క్కులకుం బాఱుచున్నవి. ౪

రాజుగాని రాజతుల్యుఁడుగాని యెవ్వఁడేని వేఁటాడుచున్నాఁడా? లేక ఏదైన నొకగొప్ప క్రూరజంతువు వచ్చియున్నదా? లక్ష్మణుఁడా! దీనిం దెలిసికొనుము. ౯

లక్ష్మణుఁడా! పక్షులకుఁ గూడ నీచిత్రకూటపర్వతంబున సంచరింప నలవిగాదు. ఎంగువలన నీశబ్దము గలిగినదో చక్కఁగాఁ జూచి శీఘ్రమున యథార్థముఁ దెలిసికొనుము. అని రాముఁడు లక్ష్మణునితోఁ బెప్పెను. ౧౦

అంత నాలక్ష్మణుఁ డవేగంబున నొకపుష్పితవృక్షము నారోహించి యన్నిదిక్కులం జూచుచుఁ దూర్పుదిక్కునం జూచెను. ౧౧

అంత నాలక్ష్మణుఁడు ఊర్ధ్వపుటిట్టు తిరిగి చూడఁగా రథాశ్వగజంబు లతో నిండినదియు సన్నద్ధులగు పదాతులతోఁ గూడినదియు నగు గొప్పసేన యగపడెను. ౧౨

లక్ష్మణుఁడు ఆట్లుగుఱ్ఱంబులతోను ఏనుంగులతోను నిండినదియునానా విధ ధ్వజాలంకృతంబు నగు గొప్పసేన యొకటి వచ్చుచున్నదని రామునకుం దెల్పి యంత నీమాటనుం బెప్పెను. ౧౩

ఇంక నగ్నిహోత్రంబును జల్లార్చి సీతను గుహలోనికిం బంపుము. ధనువు సజ్యంబు గావించుకొనుము. బాణంబులను గ్రహింపుము. కవచంబు దొడుగుము. అని లక్ష్మణుఁడు రామునితోఁ బెప్పెను. ౧౪

అంతఁ బురుషశ్రేష్ఠుఁడగు రాముఁడు లక్ష్మణుం జూచి యిట్లని చెప్పెను.

ఆయ్యా! లక్ష్మణుఁడా! చక్కఁగాఁ జూడుము. ఈసేన యెవ్వని దిగా నీకుఁ దోఁచుచున్నది? అని రాముఁడు లక్ష్మణునితోఁ బెప్పెను. ౧౫

అంత లక్ష్మణుఁడు రాముఁడు చెప్పినమాటను విని కోపంబున నగ్ని

దిధక్షన్నివ తాం సేనాం రుషితగ్ని పావకో యథా. ౧౬

సమ్పన్నం రాజ్య మిచ్ఛంస్తు న్యక్షం ప్రా ప్యాభిషేచనమ్,
ఆవాం హన్తుం సమభ్యేతి కై కేయ్యా భరత స్సుతః. ౧౭

ఏష వై సుమహా ఇష్ట్వీమా న్నివటపీ సమ్పరికాశతే,
విరాజ త్యుద్గతస్కన్ధ్ష్టః కోవిదారధ్వజో రథే. ౧౮

[అసౌ హి సుమహాస్కన్ధో వటపీ చ మహాద్రుమః,
విరాజతే మహాసైన్యే కోవిదారధ్వజో రథే.]
భజ న్త్వేతే యథాకామమితో వా నారుహ్య శీఘ్రగాన్,

ఏతే భాగీరథీ సంహృష్టా గజా నారుహ్య సాదినః. ౧౯

గృహీతధనుషౌ చావాం గిరిం వీర! శ్రయావహై,
అథ వేహైవ తిష్ఠావ స్సన్నద్ధా వుద్యతాయుధౌ. ౨౦

అపి నా నశ మాగచ్ఛే త్కోవిదారధ్వజో రణే,

అపి ద్రక్ష్యామి భరతం యత్కృతే వ్యసనం మహత్. ౨౧
త్వయా రాఘవ! సమ్పిష్టం సీతయా చ మయా తథా,
యన్నిమిత్తం భవా న్రాజ్యా చ్చు క్రుతో రాఘవ! శాశ్వతాత్.
సమ్పిష్టోఽయ మరి ర్వీర! భరతో వధ్య ఏవ మే,

భరతస్య వధే దోషం నాహం పశ్యామి రాఘవ!. ౨౩

హోత్రుడునలె మండిపడి యాసేన దహించుకైవడి జూచుచు నిట్లని చెప్పెను. ౧౬

కైకేయికొడుగు భరతుడు తల్లినడముచొప్పున బట్టాభిషిక్తుడై యంతటితోడ దనని నొందక నిష్కంటకమగురాజ్యముం గోరి మనలం జంపనిచ్చటికి వచ్చుచున్నాడు. ఇది స్పష్టము. ౧౭

ఇదిగో! మిక్కిలియు గొప్పదియు శ్రీమంతంబుగు నృత్తముధ్వజంబు నగుపడుచున్నది. ఉన్నతమయిన స్కంధముగల కాంచనపుచెట్టు ధ్వజము రథంబున వెలుంగుచున్నది. ౧౮

గొప్పస్కంధము గలదియుఁ గొమ్మలుగలదియును నగు కాంచనపుచెట్టు ధ్వజము మహాసేనయంగు రథంబున వెలుంగుచున్నది.

ధ్వజాశ్వికులు వేగమనంబులగు గుఱ్ఱంబుల నెక్కి సంతోషంబున నిచ్చటికి వచ్చుచున్నారు.

ఈగజసాదులు ఏనుంగులమీఁదఁ గూర్చుండి మిక్కిలియు సంతుష్టులయి వెలుంగుచున్నారు. ౧౯

పరాక్రమశాలివగు రాముఁడా! మనము ధనుస్సుం గైకొని పర్వతము నాశ్రయించెదము. ఆటు గాదేని, సన్నద్ధులమయి యాయుధంబులు ధరించియిచ్చటనె యుండెదము. ౨౦

ఇంకఁ గోవిదారధ్వజుఁడగుభరతుఁడు యుద్ధంబునమనచేతులంజిక్కబోవుచున్నాఁడుగదా!

రాముఁడా! ఎవ్వనినిమిత్తమయి నీవును సీతయు నేనును ఇట్టిమహాదుఃఖము నొందితిమో ఆట్టిభరతు నిప్పుడు యుద్ధంబునం జూడఁగలనుగదా!

వీరుఁడవగు రాముఁడా! ఎవ్వనినిమిత్తమయి నీవు శాశ్వతంబగు రాజ్యంబును విడువవలసివచ్చినదో ఆట్టి భరతుఁడు వచ్చినాఁడు. ఇతఁడు నాకు వధ్యుఁడు; సందియము లేదు. ౨౧

రాముఁడా! భరతుని వధించుటయం దేదోషంబు నా కగపడలేదు.

పూర్వాపకారిణాం త్యాగే న వ్యాధస్తో విధీయతే,
పూర్వాపకారీ భరత స్త్వ కృధర్మశ్చ రాఘవ!. ౨౮
ఏతస్మి న్నిహతే కృత్వా మనుశౌధి వసున్ధరామ్,

అద్య పుత్రం హతం సఙ్ఖ్యే కై కేయీ రాజ్యకాముకా. ౨౯
మయా ఽశ్వే త్సుదురిఖార్తా హ స్తిభగ్న మివ ద్రుమమ్,

కై కేయీం చ వధిష్యామి సానుబన్ధాం సబాన్ధవామ్. ౩౬
కలుషే ణాద్య మహతా మేదినీ పరిముచ్యతామ్,

అ ద్యేమం సంయతం క్రోధ మసత్కారం చ మానద!. ౩౭
మోక్ష్యామి శత్రుసై న్యేషు కక్షే ష్వివ హుతాశనమ్,

అ ద్వైత చ్చిత్రకూటస్య కాననం నిశితై శ్శరైః. ౩౮
ఛిన్ద ఞ్ఛత్రుశరీరాణి కరిష్యే శోణితోక్షితమ్,
శరై ర్నిర్భిన్నహృదయా న్భ్రాతృ రాం స్తురగాం స్తథా. ౩౯
శ్వాపదాగ సరికర్షన్తు నరాం శ్చ నిహతా న్మయా,

శరాణాం ధనుష శ్చాహ మనృణో ఽస్మి మహామృధే. ౪౦
ససై న్యం భరతం హత్వా భవిష్యామి న సంశయః.

ఇతి శ్రీమదయోధ్యాకాణ్డే షణ్ణవతితమ స్సర్గఃసర్గము.

ముంగుగా నపకారంబు గావించువారల వధించుటచే నధర్మము లేదుగదా!

రాముఁడా! భరతుఁడు ముంగుగా నపకారము గావించినవాఁడు. సుతీక్ష్ణుఁడు ధర్మంబువిడిచినవాఁడు. అతఁడు నిహతుఁడైనపిమ్మట నీవు సుఖంబుగా భూమిపంతయుం బాలింపుము. 29

రాజ్యకామయగు కైకేయి వీనుంగుచే విజృంభించిన మహావ్యాధిమువంబోలె ఇప్పుడు నాచే యుద్ధంబున నిహతుఁడైన వేలంబడిన కొడుకుం గనుంగొని యిక్కలియుం గుఃఖింపఁగలదు. 31

మంథర మొదలగు గనుబంధములతోను సపుత్రబంధువులతోను కైకేయినింగూడ వధించెదను. భూమి కైకేయీరూపమహాపాపంబు విడిచి సుఖించునుగాక. 32

మానంబుఁ గాపాడుకొట్టి రాముఁడా! ఇన్నిదినములుగా నణఁచిపెట్టిన క్రోధంబును రోషావేశంబును ఇప్పుడు ఎండినగడ్డివామిపై నగ్నిహోత్రుంబోల శత్రుసైన్యంబులపై విడిచెదను. 33

ఇప్పుడు తీక్ష్ణబాణంబులచే శత్రుశరీరంబుల ఖండించి యీచిత్రకూట పర్వతంబునందలి యడవినంతయుం నెత్తురుసెల్లులు గావించెదను. 34

నాబాణంబులచే భిన్నహృదయంబులయి పడినయేనుంగులను గుఱ్ఱంబులను నిహతులయిన మనుష్యులను ఈవసంబునందలి వ్యాఘ్రాదులు గడ్చుకొనిపోవుఁగాక! 35

నేను ఇదివఱకుఁ బెక్కుయుద్ధంబులందు బాణంబులకును ధనస్సునకును గావలసినంత యాహారం బొసంగి యప్పుడీర్చుకొనియె యున్నాను. ఇప్పుడును యుద్ధంబున భరతునిసపైన్యంబుగా సంహరించి ధనుర్బాణంబుల ఋణంబు దీర్చుకొనియెదను. ఇందు సంశయము లేదు. అని లక్ష్మణుఁడు రామునితోఁ బల్కెను. 30

ఇది తొంబదియాఱవ సర్గము.

సప్తనవతితమస్సర్గః.

సుసంరబ్ధం తు సౌమిత్రిం లక్ష్మణం క్రోధమూర్ఛితమ్,
రామస్తు పరిసాన్త్వ్యేదం వచనం చేదమబ్రవీత్. ౧
కిమత్ర ధనుషా కార్యమసినా వా సచర్మణా,
మహేష్వాసే మమాగ్రే తే భరతే వక్తుమాగతే. ౨

పితుస్సత్యం ప్రతిశ్రుత్య హత్వా భరతమాగతమ్,
కిం కరిష్యామి రాజ్యేన సాపవాదేన లక్ష్మణ!. ౩

యద్ధిరణ్యం బాన్ధవానాం వా మిత్రాణాం వా ఋయే భవేత్,
నాహం తత్ప్రతిగృహ్ణీయాం భక్షాన్విషకృతానివ. ౪

ధర్మమర్థం చ కామం చ పృథివీం చాపి లక్ష్మణ!,
ఇచ్ఛామి భవతా మధ్యే హ్యేతత్ప్రతిశృణోమి తే. ౫
భ్రాతౄణాం సంగ్రహార్థం చ సుఖార్థం చాపి లక్ష్మణ!,
రాజ్యమప్యహమిచ్ఛామి సత్యేనాయుధమాలభే. ౬

నేయం మమ మహీ సౌమ్య! దుర్లభా సాగరామ్బరా,
సహీచ్ఛేయమధర్మేణ శక్రత్వమపి లక్ష్మణ!. ౭

యద్వినా భరతం త్వాం చ శత్రుఘ్నం చాపి మానద!,
భవేన్మమ సుఖం కించి ద్దహ్యేయం తత్కురుతాం శిఖా. ౮

తొంబదియేడవసర్గము.

అంత రాముఁడుమాత్రము ఇట్లుపలుమఱుపలుతుఁడై మహాసంరంభంబున నున్న లక్ష్మణు నోదార్చి యిట్లని చెప్పెను. ౧

మహాసత్త్వసంపన్నుఁడును మహాపండితుఁడు నగు ధీరుఁడు ఇతరప్రేరణము లేక తానే మయొద్దకు వచ్చిపోవుట్లు స్వప్నమోగాని కత్తితోఁగానియేమి కార్యము? ౨

లక్ష్మణుఁడా! పితృవాక్యముఁ బాలించెదనని ప్రతిజ్ఞచేసి నాయొద్దకు వచ్చినభరతుఁడు జటాపుగుసెలు ధరించు తండ్రి మరణమునకు రాజ్యం బొసంగఁగా రాముఁ డెవఁడని యడిగి రాజ్యం బుపహారించెనఁ జనులచే నందితుండ నగుదునే; అట్టిరాజ్యంబు నా కెందుకు? ౩

బంధుపులకుఁడాని స్నేహితులకుఁగాని నాశము గలుగుటచే నేద్రవ్యంబు వచ్చునో అది విషమిశ్రితాన్నంబు వంటిది. దాని నే నెంతమాత్రము ప్రతిగ్రహింపను. ౪

లక్ష్మణుఁడా! భూమండలంబును, భూమిని మీనిమిత్తమయి నేను గోరుదునన్నఁబుగాని వేఱుగాదు. నీవు నమ్మవే ఇట్లని ప్రతిజ్ఞచేసెదను. ౫

లక్ష్మణుఁడా! రాజ్యమునుగూడ తెమ్ములు గ్రుమ్మంత లగుటకును వారలు సుఖంబు నొందుటకునే కోరుదునన్నాను గాని నాకై గాదు. సత్యముగా నాయాయుధమును బట్టి శపథము సేయుచున్నాను. ౬

సౌమ్యుఁడవగు లక్ష్మణుఁడా! సముద్రపర్యంతంబగు నీభూమిని సంపాదింప నేను సమర్థుఁడు గాకపోలేదు. అయితే అనర్థంబున నైనవో నింద్రత్వంబునేని యిచ్చియింపను. ౭

మాసంబును గాదా ట్టి లక్ష్మణుఁడా! భరతుఁడును నీకును శత్రుఘ్నునకును లేక నాకు ఏసుఖంబు గలుగునో దాని నగ్నిహోత్రము భస్మము గావించుఁగాక! అది యెట్టిదైనను నే నంగీకరింపను. ౮

మన్యే హ మాగతో ఽయోధ్యాం భరతో భ్రాతృవత్సలః,
మమ ప్రాణా ప్రియతరా కులధర్మ మనుస్మరన్. ౯
శ్రుత్వా ప్రవ్రాజితం వాం హి జటావల్కలధారిణమ్,
జానక్యాసహితం వీర! త్వయా చ పురుషర్షభ!. ౧౦
స్నేహా నాఽక్రాన్తహృదయ శ్శోకే నాఽకులితేన్ద్రియః,
ద్రష్టు మభ్యాగతో హ్యేష భరతో నాన్యథా ఽఽగతః. ౧౧

అమ్బాం చ కైకయీం రుష్య పరుషం చాప్రియం వదన్,
ప్రసాద్య పితరం శ్రీమా న్రాజ్యం మే చాతు మాగతః. ౧౨

ప్రాప్తకాలం య దేషోఽస్మా న్భరతో ద్రష్టు మిచ్ఛతి,

అస్తాసు మనసా ఽప్యేష నాప్రియం కించి దాచరేత్ ౧౩

విప్రియం కృతపూర్వం తే భరతేన కదా నుకిమ్,
ఈదృశంవా భయం తేఽద్య భరతం యోఽత్ర శఙ్కసే.౧౪

నహి తే నిష్ఠురం వాచ్యో భరతో నాప్రియం వచః,
అహం హ్యప్రియ ముక్త స్యాం భరతస్యాప్రియే కృతే ౧౫
కథంను పుత్రాః పితరం హన్యుర్వ కస్యాంచి దాపది,
భ్రాతా వా భ్రాతరం హన్యా త్సౌమిత్రే! ప్రాణ మాత్మనః ౧౬

యది హ్యస్య హితో స్త్వ మిమాం వాచం ప్రభాషసే,
వక్ష్యామి భరతం దృష్ట్వా రాజ్య మస్మై ప్రదీయతామ్. ౧౭

తోఁబుట్టువులయందధిక ప్రేమగలవాఁడును నాకుఁ బ్రాణంబుకన్నం బ్రియుఁడునగు భరతుఁడు కులధర్మంబు దలంచుకొని "ఎల్లప్పుడును మామయింటనె యుండఁగూడదు.పిత్రృభ్రాతృ నేయపవలె" ననియయోధ్యకుపచ్చి యుండును. అంత నేను దండ్రియాజ్ఞచే జటావల్కలంబులు ధరించి నీతోను సీతతోనుం గూడ నడవికి వచ్చుటను విని మనయందధిక స్నేహము గలవాఁడగుటచేత బరమదుఃఖితుఁడై మునులంజూడ వచ్చినాఁడుగాని వేఱుగాదు. అని నాకుం దోఁచుచున్నది. ౯-౧౧

శ్రీమంతుఁడగు భరతుఁడు పరమకుపితుఁడై తల్లియగు కైకేయితో నిష్ఠురంబులు వ్యప్రియంబులు నగు వాక్యంబులాడి తండ్రినిబ్రార్థించి ప్రసన్నుఁ గావించి నాకు రాజ్యం బొసంగుటకై యిచ్చటికి వచ్చియున్నాఁడు.

ఈభరతుఁ డిప్పుడు మనలం జూడవచ్చుట యీసంయమునకుం దగినపనిగానే యున్నది

ఈభరతుఁడు మనసునన్నైనను మనకుఁ గొంచమేనియు పరాభవము సేయం దలంపఁడు. ౧౩

ఇంతకు ముందు చెప్పుడేని భరతుఁడు నీకపకారము గావించియున్నాఁడా? లేక ఇట్టిదారుణమును గలిగించుటట్టి మాటనైనను జెప్పియున్నాఁడా? ఏల యిప్పుడిచ్చలు భరతునియందు సందేహించుచున్నావు? ౧౪

నీవు భరతుం జూచి యెంతమాత్రము పరుషవచనముగాని యప్రియవాక్యముఁగాని చెప్పనిలుగు ఆతఁడె జెప్పిన న్నుఁ జెప్పినట్లె యగును. ౧౫

లక్ష్మణుఁడా! ఏదోయొకయాపదవచ్చినగాని తోడుకులు తమప్రాణభూతుఁడగు తండ్రిగాని, అన్నుతోఁబుట్టువుగాని యెట్లుచంపుకొందురు? ఇట్టి యనుచితవచనంబు లాడదవేల? ౧౬

నీవు రాజ్యంబు గావలెనని కోరి వచ్చి భరతుని హింసింపవలెనని చెప్పుగుచే భరతుఁడు రాఁగానే యతనినంజూచి "అప్పుడు నీవు రాజ్యమును లక్ష్మణున కిచ్చివేయుము అతఁడు రాజ్యంబు గావలెనని కోరుచున్నాఁడు" అని చెప్పెదను. ౧౭

ఉచ్యమానోఽపి భరతో మయా లక్ష్మణ! తత్త్వతః,
రాజ్య మస్మై ప్రయ చ్ఛేతి బాఢ మి త్యేవ వక్ష్యతి. ౧౪

త థోక్తో ధర్మశీలేన భ్రాత్రా తస్య హితే రతిః,
లక్ష్మణః ప్రవివే శేవ న్వాసి గాత్రాణి లజ్జయా. ౧౫
త దాశ్వాస్యం లక్ష్మణం శ్రుత్వా ప్రీళితది ప్రత్యువాచ హ,
త్వాం మన్యే ద్రష్టు మాయాతది పితా నరవధ స్నుషయమ్. ౧౦

ప్రీళితం లక్ష్మణం శ్రుత్వా రాఘవది ప్రత్యువాచ హ,
ఏవ మన్యే మహాబాహు రి హాస్తాక్ ద్రష్టు మాగతః ౧౧

అథవా నౌ ధ్రువం మన్యే మన్యమానః సుఖోచితౌ,
వనవాస మసుధ్యాయ గృహాయ ప్రతి నేష్యతి. ౧౨

ఇమాం వాఽప్యేష వై దేహీ మభ్య న్తసుఖ నేవినీమ్,
పితా మే రాఘవ శ్శ్రీమా న్వినా దాదాయ మాస్యతి. ౧౩
ఏతౌ తౌ సమ్ప్రకాశేతే గోత్ర సన్తౌ మనోరమౌ,
వాయు వేగ సమౌ వీర! జవనౌ తురగో త్తమౌ. ౧౪

స ఏష సుమహాకాయది కమ్పతే వాహినీముఖే,
నాగ శ్శత్రుంజయో నామ నృద్ధ స్తాతస్య ధీమతః. ౧౫
న తు పశ్యామి తచ్ఛత్రం పాణ్డురం లోకసత్కృతమ్,
పితు ర్దివ్యం మహాబాహో! సంశయో భవ తీహ మే. ౧౬

లక్ష్మణుఁడా! ''నీవు రాజ్యమును లక్ష్మణున కి''మ్మని నేను మాటమాత్ర
ము చెప్పినంతనే భరతుఁడు తత్క్షణంబున ''ఆజ్ఞయిచ్చెద'' నని చెప్పుము వే
ఱొండుమాటనఁడు. అని రాముఁడు లక్ష్మణునితోఁ జెప్పెను. ౧౮

రామహితంబుకొఱ కి - యన్నిమాటలుం జెప్పినట్టి లక్ష్మణుఁడు రాముఁ
డిట్లు చెప్పినమాటలను విని యంతి లజ్జితుండై తెలవంచుకొని యుండెను.

లక్ష్మణుఁడు రామునిమాటను విని లజ్జితుఁడై ప్రస్తాపంబు దప్పింపఁద
లంచి''మనతండ్రి దశరథుఁడే నిన్నుఁ జూచుకై యిచ్చటికి వచ్చియున్నాఁ
డు'' అని తెలంచెదను నని చెప్పెను. ౧౯

రాముఁడు లక్ష్మణుఁడు లజ్జనొందినాఁడని యొయ్యొంగి యిట్లనుచెప్పెను.
మహాభాహుఁడైన దశరథుఁడు - మునుల జూచుటకై యిచ్చటికి వ
చ్చినాఁడని తెలంచెదను. ౨౦

లేక దశరథుఁడు మాకు సుఖం బనుభవింపఁదగినవార మనయు,వన
వాసంబు కష్టం బనియుఁ దలఁచి మునుల నింటికిఁ దీసికొనిపోవుటకై వచ్చి
యుండునని తెలఁచెదను. ౨౧

శ్రీమంతుఁడగు నాతండ్రి దశరథుఁడు మిక్కిలియుం సుఖితుఁడాలను
సీసీతాదేవినైనను అడవినుండి యింటికిఁ దోడ్కొనిపోఁగలఁడు. ౨౨

పరాక్రమశాలినగు లక్ష్మణుఁడా!మంచిమలంబునంబుట్టినవియు సుంద
రంబులును వాయుప్రకంపితములు వేగంబుగలవియు నగు రాజోపవాహ్యంబు
లయిన యీ యుత్తమాశ్వంబులు రండును ఎంతయు నొప్పుచున్నవి చూ
డుము. ౨౩

మహాకాయంబు నత్యున్నతంబునగు నాయనగారి శత్రుంజయంబను
పట్టపేనుంగును ఇదిగో నేనాముఖంబున వచ్చుచున్నది ౨౪

మహాబాహుఁడవగు లక్ష్మణుఁడా! సమస్తజనపూజితంబును దివ్యంబు
నగు నాయనగారిశ్వేతచ్ఛత్రము మాత్ర మగపడకున్నది; దీనివలన నాయనవి
షయమునందు నాకు సందేహము గలుగుచున్నది. ౨౫

వృత్తోగ్రా దవరోహా త్వం కురు లక్ష్మణ! మద్వచః,

ఇతీవ రామో ధర్మాత్మా సౌమిత్రిం తు మువాచ హ. ౨౭
అవతీర్య తు నాలాగ్రా త్తస్మా త్స మితింజయః,
లక్ష్మణశ్చ ప్రాఞ్జలి ర్భూత్వా స్థితో రామస్య పార్శ్వతః. ౨౮

భరతో నాపి సందిష్టా సమ్యగ్దో నభవే దితి,
సమన్తా త్పర్యశైలస్య సేనా వాస మకల్పయత్. ౨౯
అధ్యర్ధయోజనో త్సేధ మధ్యారోహ మనుత్తమం,
పార్శ్వే న్యనిశ దావృత్య గజవాజిరథాకులా ౩౦

సా చిత్రకూటే భరతస్య సేనా
ధర్మం పురస్కృత్య విధూయ దర్పమ్,
ప్రసాదనార్థం రఘునన్దనస్య
విరాజతే నీతిమతా ప్రణీతా. ౩౧

ఇతి శ్రీమదయోధ్యాకాణ్డే సప్తనవతితమ స్సర్గః. ౯౭.

అష్టనవతితమ స్సర్గః.

నివేశ్య సేనాం తు విభుర్మహద్భ్యాం పావనవతాం వరః,
అభిగన్తుం స కాకుత్స్థ మియేష గురువర్తనమ్. ౧

నివిష్టమాత్రే సైన్యే తు యథోద్దేశం వినీతవత్,
భరతో భ్రాతరం వాక్యం శత్రుఘ్న మిద మబ్రవీత్. ౨

లక్ష్మణుఁడా! నీవు చెట్టుమీఁదనుండి దిగుము. నేను జెప్పినట్లు వినుము

ధర్మస్వభావుఁడగు రాముఁడు లక్ష్మణునితో నీప్రకారమునం జెప్పెను. శత్రుసైన్యంబుల జయించుటయందు సమర్థుఁడగు నాలక్ష్మణుఁడు ఆంతఁ జెట్టుమీఁదనుండి దిగి చేమోడ్పుగీలించి రాముని పార్శ్వభాగంబుం గొలిచియుండెను. ౨౮

రామాజ్ఞనుంబ్రకు భాగ్యములుగఁగుఁడదని భరతుం డాజ్ఞాపించుటం జేసి యానేన చిత్రకూటపర్వతమునట్లును మండలాకారంబున విడిసెను. ౨౯

గజవాజిరథసంపూర్ణమగు నాయిక్ష్వాకుసైన్యము ఒకటియు నూఁబదూరము చిత్రకూటపర్వతపార్శ్వభాగమునందుఁ బండలాకారంబున విడిసినది. ౩౦

ధర్మంబు నవలంబించి సత్యంబు బదలి రామునిఁ బ్రసన్నుఁజేయుటకై వచ్చినట్టినితిమంతుఁడగు భరతునిచేఁ దోడ్బడిన సైన్యమంతయుఁ జిత్రకూటపర్వతమునకు సమీపంబునం బ్రకాశించుచుండినది. ౩౧

ఇది తొంబదియేనవసర్గము

తొంబదియెనిమిదవసర్గము.

అట్టిపరమధార్మికుఁడగు రామునొద్దకు నడచిపోవు భాగ్యంబు గలుగుటచేఁ బాదంబులుగలవారలలోఁ నుత్తముఁడగు నాభరతుఁడు నేనను విడియనాజ్ఞాపించి యంతఁ బిత్రాజ్ఞానుపర్తియగు రామునొద్దకుఁ బాదంబులతోఁ నడచి పోఁగోరెను. ౧

ఆంత సర్వైశ్వర్యసంబుల నేవిడిసినవెనుక భరతుఁడు వినీతవేషధారుండయి తమ్ముని శత్రుఘ్నుం బిలిచి యీమాటం జెప్పెను. ౨

శీఘ్రం వన మిదం సౌమ్య! సరసం ప్రాప్య సమంతతః,
లుబ్ధా శ్చ సహితా హ్యేభిః త్వ మన్వేషితు మర్హసి. 3

గుహో జ్ఞాతిసహస్రేణ శరచాపాసిధారిణా,
సమన్వేషతు కాకుత్స్థా వస్మి న్పరివృత స్సఖా మమ్. ౪

అమాత్యై స్సహ పౌరై శ్చ గురుభి శ్చ ద్విజాతిభిః,
వసం సర్వం చరిష్యామి సుఖ్యం పరివృత స్సరయమ్. ౫

యావ న్న రామం ద్రక్ష్యామి లక్ష్మణం వా మహాబలమ్,
వై దేహీం చ మహాభాగాం న మే శాన్తి ర్భవిష్యతి. ౬

యావ న్న చన్ద్రసంకాశం ద్రక్ష్యామి ముఖ మాననమ్,
భ్రాతుర్ వ్యస్తసలాటం న మే శాన్తి ర్భవిష్యతి. ౭

యావ న్న చరణౌ భ్రాతుర్ పార్థివవ్యఞ్జనాన్వితౌ,
శిరసా ధారయిష్యామి న మే శాన్తి ర్భవిష్యతి. ౮

యావ న్న రాజ్యే రాజ్యార్హం పితృపై తామహే స్థితమ్,
అభిషేకజలక్లిన్నం న మే శాన్తి ర్భవిష్యతి. ౯

సిద్ధార్థకా ఖలు సౌమిత్ర్యా శ్చన్ద్రవినులోపమమ్,
ముఖం పశ్యతి రామస్య గాఢం మహోద్యతి. ౧౦

కృతకృత్యా మహాభాగా వై దేహీ జనకాత్మజా,
భర్తారం సాగ - న్తాయాః పృథివ్యా యాఽనుగచ్ఛతి. ౧౧

సుఖగ శ్చిత్రకూటోఽ సౌ గిరిరాజోపమో గిరిః,

సౌమ్యుఁడవగు భరతుఁడా! నీ విష్వడు ఈబోయవాండ్రను గిటుల తోనుంగూడి శిక్షముగా నీవిషంబంతయు వెదకుము. 3

గుహుఁడు ధనుర్బాణఖడ్గంబులం దాల్చి బంధుఫల వేషిరంగూడి యాచిత్రకూటపర్వతంబంతయు రామలక్ష్మణులను వెదకునుగాక! 4

నేనును మంత్రులను బౌరులను గురువ్రులను బ్రాహ్మణులనుంగూడి వనం బంతయుఁ బాదంబులతోనే తిరిగెదను. 5

రాముఁడెగాని మహాబలుఁడగు లక్ష్మణుఁడెగాని మహాభాగయగు సీతాదేవి వినిగాని చూచినవెనుకు నాకు సుఖశాంతి గలుగదు. 6

చంద్రబింబసమానంబును దామరపూతేఁకులుంబోలె విశాలసుందరంబులగు నేత్రంబులుగలదియు సుందరంబునగు రాముని ముఖంబుఁ జూచువఱకు నాకు సుఖశాంతి గలుగదు. 7

వజ్రధ్వజారవిందాంకుశకలశాదిరేఖాలక్షణలక్షితంబులగు రామునిపాదంబులను శిరసుపై ధరించుకొనువఱకు నాకు సుఖశాంతి గలుగదు. 8

రాజ్యార్హుఁడగు రాముఁడు పట్టాభిషేకజలముచేఁ దడుపఁబడి పితృపైతామహంబగు రాజ్యంబు నవలంబించువఱకు నాకు సుఖశాంతి గలుగదు. 9

నిర్మలంబగు చంద్రబింబముతో సమానంబును కమలంబులంబోలు కండ్లుగలదియు మహాతేజంబునగు రాముని ముఖంబుఁ జూచుచున్నలక్ష్మణుండెంతయుఁ గృతార్థుఁడుగదా! 10

సముద్రపర్యంతం బగు భూమికి నాథుఁడగు రామునివెంబడిఁ బోవుటచేత మహాభాగయు జనకమహారాజపుత్రియునగు సీతాదేవి కృతార్థయయినది. 11

కుబేరుఁడు నందనవనంబునందుంబోలె రాముఁడీపర్వతంబునందు వా

యస్మి న్వసతి కాకుత్స్థ కుబేర ఇవ నన్దనే. ౧౨

కృతకార్య మిదం దుర్గం వనం వ్యాళనిషేవితమ్,
య దధ్యాస్తే మహాతేజా రామ శ్శస్త్రభృతాం వరః. ౧౩

ఏవ ముక్త్వా మహాతేజా భరతః పురుషర్షభః,
పద్భ్యా మేవ మహాబాహు ర్ప్రయి నేత మహా ద్వనమ్. ౧౪

స తాని ద్రుమజాలాని జాతాని గిరిసానుషు,
పుష్పితాగ్రాణి మధ్యేన జగామ వసతాం వరః. ౧౫
స గిరే శ్చిత్రకూటస్య సాల మాసాద్య పుష్పితమ్,
రామాశ్రమగత స్యాగ్నే ర్దదర్శ ధ్వజ ముచ్ఛ్రితమ్. ౧౬
తం దృష్ట్వా భరత శ్శ్రీమా న్సుమోహా సహా బాన్ధవః,
అత్ర రామ ఇతి జ్ఞాత్వా గతక్లి పారి మి వాబ్భవత్. ౧౭

స చిత్రకూటే తు గిరౌ నిశామ్య
రామాశ్రమం పుణ్యజనోపపన్నమ్,
గుహేన సార్ధం త్వరితో జగామ
పున ర్నివే శైవ చమూం మహాత్మా. ౧౮
ఇతి శ్రీమదయోధ్యాకాణ్డేఽష్టనవతితమ స్సర్గః. ౯౮.

ఏ కో న శ త త మ స్స ర్గః.

నివిష్టాయాం తు సేనాయా ముత్సుకో భరత స్తదా,
జగామ భ్రాతరం ద్రష్టుం శత్రుఘ్న మనుదర్శయన్. ౧

సమునేయుచున్నాఁడు కావున హిమనత్పర్వతిసమానంబగు నీచిత్రకూటపర్వతంబును మిక్కిలియుఁ భాగ్యవంతంబు. ౧౨

మహాతేజుఁడును ఆయుధధారులలోఁ నుత్తముఁడు నగురాముఁడు వాసమునేయుచున్నాఁడు కావున దుష్టమృగాకీర్ణంబును దుర్గమంబునగు నీయరణ్యంబును గృతార్థము. అని భరతుఁడు శత్రుఘ్ననితోఁ జెప్పెను. ౧౩

మహాతేజుఁడును మహాబాహుఁడును పురుషశ్రేష్ఠుఁడునగు భరతుఁడు ఈప్రకారముగ శత్రుఘ్ననితోఁ జెప్పి యంతఁ బాదంబులతోనే యమ్మహారణ్యంబుఁ బ్రవేశించెను. ౧౪

మాటలం జెప్పుచుండియందు సమర్థుఁడగు భరతుఁడు పర్వతసానువులందుఁ నట్టి పుష్పితాగ్రంబులగు వృక్షంబులనడుమం బోయెను. ౧౫

ఆభరతుఁడుపోయి చిత్రకూటపర్వతమునందలి యొకపుష్పితవృక్షంబుఁజేరఁగానే రామాశ్రమంబునందలి యగ్నిహోత్రంబుపొగ యగపడినది.

శ్రీమంతుఁడగు భరతుఁడు ఆధూమముంజూచి 'రాముఁడిచ్చటనేయున్నాఁ' డని యెంతేగి బంధువులుం దానును సంతోషహర్షకులయిరి. అప్పుడు భరతుఁడు సముద్రంబునం బడినవాఁ గట్టునకు వచ్చినట్లుండెను. ౧౭

మహోత్సుఁడగుభరతుఁడు చిత్రకూటపర్వతంబును సత్పురుషోపపన్నంబగు రాముని యాశ్రమంబుఁ జూచి రాముని వెదకవచ్చినసైనికులంగూడ నిలుపనియమించి గుహసహితుఁడై వేగంబుగం బోయెను. ౧౮

ఇది తొంబదియొనిమిదవసర్గము.

తొంబదితొమ్మిదవ సర్గము.

అట్లు సైన్యమును విడియ నియమించినపిమ్మట భరతుఁడు రామదర్శనోత్సుకుఁడయి శత్రుఘ్ననకు రామాశ్రమచిహ్నంబులం జూపుమ రాముం జూచుటకై పోయెను. ౧

ఋషిం వసిష్ఠం స్సన్దిశ్య మాతృ ర్హే శీఘ్ర మానయ,
ఇతి త్వరిత మగ్నే స జగామ గురువత్సలః. ౨
సుమన్త్ర స్త్వపి శత్రుఘ్న మదూ రం దన్వపవ్యత,
రామదర్శనజ స్తర్షో భరత స్యేవ చోస్య చ. ౩
గచ్ఛన్నే వాథ భరత స్సాపసాలయసంస్థితామ్,
భ్రాతుర్గ పర్ణకుటీం శ్రీమా నటజం చ దదర్శ హ. ౪

శాలాయా స్త్వగ్రత స్తస్యా దదర్శ భరత స్తదా,
కాష్ఠాని చాపభగ్నాని పుష్పాణ్యుపచితాని చ. ౫

స లక్ష్మణస్య రామస్య దదర్శా శ్రమ మాయుషః,
కృతం వృక్షే ష్వభిజ్ఞానం కుశచీరై ర్గ క్వచి త్క్వచిత్. ౬

దదర్శ చ వనే తస్మి న్మహత స్సంచయా న్కృతాన్,
మృగాణాం మహిషాణాం చ కరీషై శ్శీత కారణాత్. ౭
గచ్ఛ న్నేవ మహాబాహు ర్భ్రాతృవాత్సల్యవా న్భరత స్తదా,
శత్రుఘ్నం చాబ్రవీ ద్ధృష్ట స్సా నమాత్యాం శ్చ సర్వశః. ౮

మన్యే ప్రాప్తాః స్మ తం దేశం భరద్వాజో య మబ్రవీత్,
నాతిదూ రే హి మన్యేఽహం నదీం మన్దాకినీ మితః. ౯

ఉచ్చై ర్బద్ధాని చీరాణి లక్ష్మణేన భవే దయమ్,
అభిజ్ఞానకృతగ పన్థా అకాలే గన్తు మిచ్ఛతా. ౧౦

గురుభిక్షుడగు నాభరతుఁడు వసిష్ఠమహర్షి యొద్ద కేఁగి "నీవు నాతల్లులం దీసికొనిరమ్ము" అని చెప్పి తాను ముందుగా వేగంబునం బోయెను. 2

సుమంత్రుఁడును శత్రుఘ్నుని వెనువెంబడింపఁబోయెను. రాముఁడు జూడ వలె ననుకోర్కి— భరతశత్రుఘ్నులమధ్యంబోలె సతనికిం గల్గియుండినది. 3

అంత శ్రీమంతుఁడగుభరతుఁడు కొంతదూరము పోయి తాపసగృహము వలె నున్నరామని పర్ణశాలను, చూడవచ్చినవారలతో సుఖముగాఁ గూర్చుండుటకై యేర్పఱుపఁబడిన పర్ణమంటపమునుం జూచెను. 4

అప్పుడు భరతుఁడు ఆపర్ణశాలకుముందు రాత్రి మంటవేయుటకై సంపాదింపఁబడియున్నకట్టెలను బూజార్థమయి యుంచఁబడిన పుష్పంబులనుం జూచెను. 5

భరతుఁడు మఱియు రామలక్ష్మణులు ఆశ్రమంబుకు మార్గంబు చక్కఁగాఁ దెలియుటకై యచ్చటచ్చట వృక్షములయందు దర్భలచేతను వల్కలంబులచేతను ఉంచుకొనిన గుఱుతులం జూచెను. 6

ఆభరతుఁడు అచ్చట వనంబున శీతనివారణార్థమయి చేర్చిపెట్టియున్న మృగమహిషంబుల యొండిసేఁడకడుపుల గొప్పరాసులనుం జూచెను. 7

అప్పుడు మహాబాహుఁడును శాంతిమంతుఁడు సగుభరతుఁడు పోవువానినంతయుంజూచి సంతుష్టుఁడై శత్రుఘ్నుని ఆమంత్రించి సందఱనుంగూర్చియిట్లని చెప్పెను. 8

భరద్వాజమహర్షిచెప్పిన ప్రదేశమునకు వచ్చినామని తలంచుచున్నాను. మందాకినీనదిగూడ నిచ్చటికి సమీపంబుననె యున్నదని తోఁచుచున్నది. 9

ఎందుఁగో నారచీరపేలికలను పైనివృక్షంబులం గట్టియున్నారు. ఇది లక్ష్మణుఁడు సాయంకాలాదిసమయములందు ఫలజలాద్యాహరణార్థమయి పోయి రావలసినప్పుడు దారి చక్కఁగాఁ దెలియుటకై గుఱుతులం బెట్టిన మార్గముగా నుండును. కావున నీమార్గంబుననె పోయెదము. 10

ఇదం చోదా త్తదన్తానాం కుఞ్జరాణాం తరస్వినామ్,
శైలపార్శ్వే పరిక్రాన్త మన్యోన్య మభిగర్జతామ్. ౧౧

య మే వాధాతు మిచ్ఛన్తి తాపసా స్సతతం వనే,
త స్యాసౌ పృశ్యతే ధూమ స్సుఙ్కులగ కృష్ణవర్త్మనః. ౧౨

అత్రాహం పురుషవ్యాఘ్రం గురుసంస్కారకారిణమ్,
ఆర్యం ద్రక్ష్యామి సంహృష్టో మహర్షిమివ రాఘవమ్. ౧౩

అథ గత్వా ముహూర్త న్తు చిత్రకూటం స రాఘవః,
మన్దాకినీ మనుప్రాప్త స్తం జనం చేద మబ్రవీత్. ౧౪
జగత్యాం పురుషవ్యాఘ్రో' ఆస్తే వీరాసనే రతః,
జనేన్ద్రో నిర్జనం ప్రాప్య ధి క్తే జన్మ సజీవితమ్. ౧౫

మత్కృతే వ్యసనం ప్రాప్తో లోకనాథో మహాద్యుతిః,
సరాజ్యా న్మామ నుత్యజ్య వనే వసతి రాఘవః. ౧౬
ఇతి లోకసమాక్రుష్టగ పాదే మ్వవ్యవ ప్రసాదయన్,
రామస్య నిపతిష్యామి సీతాయా లక్ష్మణస్యచ. ౧౭

ఏవం సంవిలపం స్తస్మి న్వనే దశరథాత్మజః,
దదర్శ మహతీం పుణ్యాం పర్ణశాలాం మనోరమామ్. ౧౮
సాలతాలాశ్వకర్ణానాం పర్ణై ర్బహుభి రావృతామ్,
విశాలాం మృదుభి స్తీర్ణాం కుశై శ్చోది మి వాధ్వరే. ౧౯
శక్రాయుధనికాశై శ్చ కార్ముకై ర్భారసాధనై ఃశ,

ఇచ్చట బలవంతంబులగు సేనుంగులు కోపంబునఁ బరస్పరము మహాదంతింబులం బొడుచుకొనుచు గర్జించుచు సంరంభంబున సంచరించినవని గుఱుతులచేఁ దెలియవచ్చుచున్నది. ౧౧

అడవియంగు బుషులు హోమార్థమయి ఎల్లప్పుడును దేనిం గాపాడుచుందురో అట్టి యగ్నిహోత్రమునుండి దట్టమయినపొగ వెడలివచ్చుచున్నది. చూడుము. ౧౨

ఈయాశ్రమమునందే యుత్తమోపదేశంబులుసేయు మహర్షివలె నున్నపురుషశ్రేష్ఠుఁడును భూజ్యోఁడునగు రాముని బరమసంతోషంబునం జూడఁగలను. అని భరతుఁడు శత్రుఘ్నులతోఁ జెప్పెను. ౧౩

అంత నాభరతుఁడు మఱికొంతదూరము పోయి మందాకినీనదిం బొంది యాశత్రుఘ్నులం జూచి యిట్లని చెప్పెను. ౧౪

జనాధిపుఁడును బురుషశ్రేష్ఠుఁడునగు రాముఁడు నిర్జనంబగు వనము నొంది నేలపై పీఠసంబుఁ గూర్చుండియున్నాఁడే! ఇంక నాప్రాణంబును జన్మంబును ఎంగుకు? ౧౫

లోకనాథుఁడును గాంతిమంతుఁడు సగురాముఁడు నానిమిత్తమయి మహాకష్టముంబొంది సనుస్థకాపంబుల విడిచి యరణ్యంబున నున్నాఁడే!.

ఇట్లు నానావిధంబుగా లోకులచేనిందింపఁబడుచున్న నేను రామునిఁ బ్రసన్నుంజేయుటకై రామునిపాదంబులకును సీతాదేవిపాదంబులకును లక్ష్మణుండు విష్ణుము సేయుసేవి యతని పాదములకును నమస్కారములు చేసెదను. ౧౭

దశరథమహారాజపుత్రుఁడగు భరతుఁడు అట్లు వనంబుల విలపించుచు మద్ది యినుమద్ది తాటిచెట్ల పత్రంబులచేఁ గప్పఁబడినదియు, విశాలంబును యాగవేదికయుంబోలె మృదుదర్భలచే నాస్తీర్ణంబును ఇంద్రాయుధంబులకు సరిపచ్చనవియు, నూఱుపలముల యెత్తుగలవియు బంగారముతోఁ బూయఁబడిన పృష్ఠప్రదేశంబులుగలవియు, మహాసారంబులు శత్రుబాధకంబులనగు నుత్తమధనుస్సులచే నొప్పుచున్నదియు, బ్రదీప్తవదనంబులును సూర్యకిరణం

రుక్మపృష్ఠైర్మహాసారైశ్శోభితాంశత్రుబాధకైః. ౨౦

అర్కశశిప్రతీకాశైర్ముక్తాజాలవిభూషితైః,
శోభితాం దీప్తవక్త్రైస్సర్వైర్భోగవతీమివ. ౨౧

మహారజతవాసోభ్యామసిభ్యాం చ విరాజితామ్,
రుక్మబిన్దునిచిత్రాభ్యాం చర్మభ్యాం చాపి శోభితామ్. ౨౨

గోధాఙ్గులిత్రైర్విమలైశ్చిత్రైర్దారుమయైస్తథా,
అరిసంఘైరనాధృష్యాం మృగైస్సింహగుహామివ. ౨౩

ప్రాగుదక్ప్రవణాం వేదిం విశాలాం దీప్తపావకామ్,
దదర్శ భరతస్తత్ర పుణ్యాం రామనివేశనే. ౨౪

నిరీక్ష్య స ముహూర్తం తు దదర్శ భరతో గురుమ్,
ఉటజే రామమాసీనం జటామణ్డలధారిణమ్. ౨౫

తం తు కృష్ణాజినధరం చీరవల్కలవాససమ్,
దదర్శ రామమాసీనమభిషిక్తమివోపమమ్. ౨౬

సింహస్కన్ధం మహాబాహుం పుణ్డరీకనిభేక్షణమ్,
పృథివ్యాస్సాగరాన్తాయా భర్తారం ధర్మచారిణమ్. ౨౭

ఉపవిష్టం మహాబాహుం బ్రహ్మాణమివ శాశ్వతమ్,
స్థణ్డిలే దర్భసంస్తీర్ణే సీతయా లక్ష్మణేన చ. ౨౮

తం దృష్ట్వా భరతశ్శ్రీమాన్ దుఃఖశోకపరిప్లుతః,
అభ్యధావత ధర్మాత్మా

బులుంబోలె వెలుంగుచున్నవియుసగు తూణీరగతంబులయిన బాణంబులచే సర్పంబులచే భోగవతికైవడి నెంతయుం గ్రాలుచున్నదియు, బంగారుతోఁ జేయఁబడిన యొరలుఁగల దివ్యాళ్వడ్గంబులతోఁ గూడినదియు, సలంకారార్థమై యచ్చటచ్చటఁ బంగారముచే నలంకరింపఁబడియున్న డాలువాఁలచే భూషింపఁబడినదియు, సునర్ణశోభితంబులయిన యల్లెత్రాటిదెబ్బ దగులకుండుటకై చేతికిఁ గట్టుకొనునట్టి యుడుముతోలుతోఁ జేయఁబడిన కవచంబులతోను అంగుళికవచంబులతోనుం గూడినదియు, మృగంబులకు సింహమువాయుంబోలె శత్రుసంఘంబులకుం దొరరానిదియుఁ బవిత్రంబును మనోహారంబునగు పర్ణశాలం జూచెను. ౧౮-౨౩

భరతుఁ డాపర్ణశాలయందు విశాలంబును మండుచున్నయగ్నిహోత్రముగలదియుఁ బుణ్యంబును ఈశాన్యభాగంబునందుఁ బల్లమయినదియు నగు నగ్నివేదికం జూచెను. ౨౪

అంతే నాభరతుఁడు నాలుగుప్రక్కలం జూచి పర్ణశాలయందుఁ గూర్చుండియుండిన జటామండలధరుండగు తమ్ముఁడగు రాముం గనెను. ౨౫

సింహంబులకుంబోలె నున్నతంబులగు భుజశిఖరంబులు గలవాఁడును మహాబాహుఁడును బుండరీకములుంబోలె విశాలసుందరంబులగు కన్నులుగలవాఁడును అట్లు మహోచక్రవర్తిచిహ్నంబులతోఁ గూడినవాఁడయ్యు సమస్తభూమండలంబుసకును నాయకుఁ డగాఁదగినవాఁడయ్యు ధర్మంబు నాచరించుటకై జటామండలధరుఁడై నారచీరం గట్టుకొని కృష్ణాజినంబు ను త్తరీయంబుగాఁదాల్చి దర్భాస్తీర్ణంబగు నేలపై లక్ష్మణుఁడు గొలువ శాశ్వతుండగు బ్రహ్మదేవుఁడుంబోలె సీతతోఁగూడ వీరాసనంబునం గూర్చుండి మహాతపం బాచరించుచున్నవాఁడును అగ్నిహోత్రుఁడుంబోలె నెట్టివారికిని నలవిగానివాఁడనగు రాముని భరతుఁడు సందర్శించెను. ౨౬-౨౮

భర్తృత్వుఁడును శ్రీమంతుఁడు సగుభరతుఁడు అట్టి రాముంజూచి పడి మదుఃఖితుఁడై యతనియొద్దకుఁ బరుగెత్తిపోయెను.

భరతగ కైకయీసుతః. ౨౯

దృష్ట్వైవ విలలాపార్తో బాష్పసందిగ్ధయా గిరా,
అళక్ష్ణువర్ధారయితుం ధైర్యా ద్వచన మబ్రవీత్. 30
య స్సంసది ప్రకృతిభి ర్భవే ద్యుక్త ఉపాసితుమ్,
పనైర్ వ్యళైగు పాసీన స్సోఽయ మాస్తే మమాగ్రజః. 31
వాసోభి ర్బహుసాహస్రై ర్యో మహాత్మా పు రోచితః,
మృగాజినే సోఽయ మిహ ప్రవస్తే ధర్మ మాచరన్. 32

అధారయ ద్యో వివిధా శ్చిత్రా స్సుమనస స్సదా,
సోఽయం జటాభార మిమం వహతే రాఘవః కథమ్. 33

యస్య యజ్ఞై ర్వ్యథోద్దిష్టై ర్యుక్తో ధర్మస్య సంచయః,
శరీరక్లేశసంభూతం సధర్మం పరిమార్గతే. 34

చన్దనేన మహార్హేణ య స్సాయ్జ్ఞ ముపసేవితమ్,
మలేన త స్సాయ్జ్ఞ మిదం కథ మార్యస్య సేష్యతే. 35

మన్నిమిత్త మిదం దుఃఖం ప్రాప్తో రామ స్సుఖోచితః,
ధి గ్జీవితం నృశంసస్య మమ లోకవిగర్హితమ్. 36

ఇత్యేవం విలప న్దీనగ ప్రస్విన్నముఖపఙ్కజః,
పాదా వప్రాప్య రామస్య పపాత భరతో రుదన్. 37

దుఃఖాభితప్తో భరతో రాజపుత్త్రో మహాబలః,

క్షేయిొడుకైన భరతుఁడు రాముఁడుం బిధంబును జూచినంతనె పరమదుఃఖితుఁడై దుఃఖంబు నణఁచుకొనఁజాలక యెట్టకేలకుఁ గొంతధైర్యం బు నవలంబించి దుఃఖమున మాటలు దొట్రుపడ నీమాటం బెవ్వెను. 29, 30

సభయందు యోగ్యులను సభికులచే సేవింపఁదగిసట్టి నాయన్న యీ రాముఁ డిప్పుడు అడవియందలి మృగంబులచే సేవింపఁబడుచున్నాఁడు! 30

ఏమహాత్ముఁడు మున్నుమిక్కి లియుం వెలగలయుత్తమవస్త్రంబులకం దగి యుండెనో అట్టిరాముఁ డిప్పుడు ధర్మము నాచరించుటకై కృష్ణాజినంబు లం దాల్చియున్నాఁడు! 31

ఎవ్వఁడు మున్ను నానావిధంబులగు నుత్తమపుష్పంబుల శిరస్సునందు ముడుచుకొనుచుండెనో అట్టిరాముఁ డిప్పుడు జటాభారంబు ధరించుచున్నాఁ డేల? 33

నానావిధయాగంబులు యథావిధిం గావించుటచే ధర్మసంగ్రహంబు చేయఁదగినట్టి రాముఁ డిప్పుడు వానప్రస్థులంబోలె శరీరక్లేశంబుచే ధర్మంబు నాచరించుచున్నాఁడు! 34

ఎవ్వనిహేము నిరంతరమును ఉత్తమంబగుచందనముచే నొప్పుచుండి నదో అట్టిపూజ్యుఁడగు రామునిశరీర మిప్పుడు ముతికితోఁ గూడియున్న దేల? 35

సుఖార్హుఁడగు రాముఁడు సానిమిత్తమయి యిట్టిమహాదుఃఖమున బొందినాఁడు; కావున నిట్లు సమస్తజనులచేతను నిందింపఁబడుచున్ననాప్రా ణం బుండి యేమిప్రయోజనము? అని భరతుఁడు విలపించెను. 36

భరతుఁడు దుఃఖితుఁడై ముఖకమలంబునం దెమటగాఁ గన్నీరు గారఁ బాదంబులం గానక వీలం బడెను. 38

మహాబలుఁడగు రాఘవోత్తముఁడు వసుధరతుఁడు పరమదుఃఖితుఁ

ఉక్తాఽఽ ర్యేతి సకృ ద్దీనం పున ర్నోవాచ కించన. 3౮

బాష్పాపిహితకణ్ఠ శ్చ ప్రేక్ష్య రామం యశస్వినమ్,
ఆర్యే త్యే వాథ సంక్రుశ్య వ్యాహర్తుం నాశక త్తదా. 3౯

శత్రుఘ్న శ్చాపి రామస్య పాదౌ చరణౌ రురుక్,
తా వుభౌ స సముల్లిఙ్గ్య రామోఽప్యశ్రూ ణ్యవర్తయత్. ౪౦

తత స్సుమన్త్రేణ గుహేన చైన
సమీయతూ రాజసుతా వరార్హ్యే,
దివాకరశ్చైన నిశాకర శ్చ
యథాఽమ్బరే శుక్రబృహస్పతిభ్యామ్. ౪౧
తా న్వార్షివా న్వాసణయూథపాభా
న్సమాగతాం స్తత్ర మహా త్యరణ్యే,
వనౌకస స్తేఽపి సమీక్ష్య సర్వే-
వ్యశ్రూ ణ్యముఞ్చ న్వివిహాయ మార్షమ్. ౪౨

ఇతి శ్రీమదయోధ్యాకాణ్డ ఏకోనశతతమ స్సర్గః. ౯౯.

శ త త మ స్స ర్గ ః.

జటిలం చీరవసనం ప్రాఞ్జలిం పతితం భువి,
దదర్శ రామో దుర్ధర్షం యుగా న్తే భాస్కరం యథా. ౧

కథంచి దభివిజ్ఞాయ వివర్ణవదనం కృశమ్,
భ్రాతరం భరతం రామగ పరిజగ్రాహ బాహునా. ౨

పగటివలన "ఆర్యుఁడా" అని యొక్కమాఱు చెప్పి యంత నేమియుఁ బలుకఁజాలక యూరకుండెను. 36

అప్పుడు భరతుఁడు కీర్తిశాలియగు రాముం జూచి "పూజ్యుఁడా!" అని యొక్కమాఱు పిలిచి యంత గుఱుతాతిశయంబునందేసి యటువైపు మాటాడంజాలఁడయ్యె. 37

శత్రుఘ్నుఁడును రోదనంబుసేయుచు రామునిపాదంబులకు నమస్కరించెను. రాముఁడు భరతశత్రుఘ్నుల నిర్వారను గవుఁగిలించికొని కన్నీళ్లు విడిచెను. 40

అంత నరణ్యంబున రామలక్ష్మణులు చంద్రసూర్యులు బృహస్పతితోను శుక్రునితోనుం జేరినట్లు సుమంత్రునితోను గుహునితోనుం జేరిరి 41

అచ్చట నరణ్యంబుననుండు బుషు లందఱు ఆహ్వహారణ్యంబునందుఁ గలిసిన రాజపుత్రులనీతిం జూచి సంతోషంబు విడిచి పరమదుఃఖితులయి కన్నీళ్లు రాల్చిరి. 42

ఇది తొంబదితొమ్మిదవసర్గము.

నూఱవసర్గము.

నారచీరలుగట్టుకొని జటలుధరించి ప్రళయకాలంబునందలి సూర్యుఁడుంబోలె దుర్ధర్షుండై చేమోడ్పు గీలించి సేలం బడినభరతుని రాముఁడు చూచెను. 1

అంత రాముఁడు విషర్ణముఖుఁడైను బరమకృశుండు నగు భరతునిఁ గొంతపడికి గుఱుతుపట్టి బాహువులం గ్రుచ్చి లేవనెత్తెను. 2

ఆఘ్రాయ రామ స్తం మూర్ధ్ని పరిష్వజ్య చ రాఘవః,
అఙ్కే భరత మారోప్య పర్యపృచ్ఛ త్సమాహితః. 3

క్వను తేఽభూ త్పితా తాత! య దరణ్యం త్వ మాగతః,
సహి త్వం జీవత స్తస్య వన మాగన్తు మర్హసి. ౪
చిరస్య బత పశ్యామి దూరా ద్భరత మాగతమ్,
దుష్ప్రతీక మరణ్యేఽస్మి న్కిం తాత! వన మాగతః. ౫

కచ్చి ద్ధారయతే తాత! రాజా యత్త్వ మిహాఽగతః,

కచ్చి న్న దీన స్సహసా రాజా లోకా న్తరం గతః. ౬
కచ్చి త్సౌమ్య! న తే రాజ్యం భ్రష్టం బాలస్య శాశ్వతమ్,

కచ్చి చ్చుచ్ఛ్రూషసే తాత! పితరం సత్యవిక్రమమ్. ౭

కచ్చి ద్దశరథో రాజా కుశలీ సత్యసఙ్గరః,
రాజసూయాశ్వమేధానా మాహర్తా ధర్మనిశ్చయః. ౮

స కచ్చి ద్బ్రాహ్మణో విద్వా న్ధర్మనిత్యో మహాద్యుతిః,
ఇక్ష్వా కూణా ముపాధ్యాయో యథావ త్తాత! పూజ్యతే. ౯

సా తాత కచ్చి త్కౌసల్యా సుమిత్రా చ ప్రజావతీ,
సుఖినీ కచ్చి దార్యా సా దేవీ నన్దతి కైకయీ. ౧౦

రఘువంశమునందుఁబుట్టినట్టి రాముఁడు భరతుని శిరంబున మూర్కొని కవుఁగిలించికొని తొడపైఁ గూర్చుండఁబెట్టి సమాహితుఁడై యిట్లని యడిగెను. 3

నాయనా! నీ వడవికి వచ్చినావే! నితండ్రి దశరథమహారాజు వైకుంఠమునకుఁ బోయినాఁడు? అతఁడు బ్రతికియుండఁగా నీవు అడవికి రాఁగూడదుగదా!

బహుకాలమునకుఁగా బహుమూరంబునఁ గేకయనగరంబునుండి వచ్చిన భరతుం జూడఁగంటిని; సంతోషము; నేహము చాలామారియుండుటచే గురుతుపట్టుట కష్టముగా నున్నది నాయనా! అడవికేల వచ్చినావు? ౪

నాయనా! నీ విచ్చటికివచ్చితివే! దశరథమహారాజు బ్రతికియుండు నేని నిన్ను వదలఁడే! ఇప్పుడు జీవించి యున్నాఁడాయేమి?

దశరథమహారాజు దుఃఖంబున మృతుండు గాకయున్నాఁడాయేమి?

సౌమ్యుఁడవగు భరతుఁడా! నీవు బాలుండవుగానున్నావు కాపున ఆశక్తిచే శాశ్వతంబగు నీరాజ్యము నష్టమయినదాయేమి?

నాయనా! సత్యపరాక్రముఁడగు తండ్రియయిన దశరథమహారాజు నకు శుశ్రూషసేయుచున్నావాయేమి? ౭

సత్యప్రతిజ్ఞుండును వెక్కుఁగాజసూయాశ్వమేధ మహాయాగంబులు గావించినవాఁడునుఁ బరమధార్మికుండునగు దశరథమహారాజు క్షేమముగా నున్నవాఁడాయేమి? ౮

నాయనా! బ్రహ్మవేత్తయుఁ బండితుఁడును బరమధార్మికుఁడును అధికమయిన బ్రహ్మవర్చస్సుగలవాఁడును ఇక్ష్వాకువంశంబునఁ బుట్టినవారలకుఁ గులగురుండు నగువసిష్ఠమహాముని ముసుపటివలెఁ బూజించుచున్నావాయేమి? ౯

నాయనా! దుఃఖితయగుకౌసల్య సుఖముగా నున్నదాయేమి? సత్ప్రత్రయగు సుమిత్ర సుఖముగా నున్నదా? పూజ్యురాలును రాణియునగుకైకేయి సంతోషంబున నున్నదాయేమి? ౧౦

కచ్చి ద్వినయసమ్పన్నో కులపుత్రో బహుశ్రుతః,
అనసూయు రనుద్రష్టా సత్కృతస్తే పురోహితః. ౧౧

కచ్చి దగ్నిషు తే యుక్తో విధిజ్ఞో మతిమా నృజుః,
హుతం చ హోష్యమాణం చ కాలే వేదయతే సదా. ౧౨

కచ్చి ద్దేవా న్పితౄ న్మాతౄ ర్గురూ న్పితృసమా నపి,
వృద్ధాం శ్చ తాత! వై ద్యాంశ్చ బ్రాహ్మణాం శ్చాభిమన్యసే.౧౩

ఇష్వస్త్రసరసమ్పన్న మర్థశాస్త్రవిశారదమ్,
సుధన్వాన ముపాధ్యాయం కచ్చి త్త్వం తాత! మన్యసే. ౧౪

కచ్చి దాత్మసమా శూరా శ్చిరా త్ప్రశ్నితసమ్మో జితేన్ద్రియాః,
కులీనా శ్చేఙ్గితజ్ఞా శ్చ కృతా స్తే తాత! మన్త్రిణః. ౧౫

మన్త్రో విజయమూలం హి రాజ్ఞాం భవతి రాఘవ!,
సుసంవృతో మన్త్రధరై రమాత్యై శ్శాస్త్రకోవిదైః. ౧౬

కచ్చి న్నిద్రావశం నైషీ ర్కచ్చి త్కాలే ప్రబుధ్యసే,
కచ్చి చ్చాపరరాత్రేషు చిన్తయ స్యర్థనై ష్పుణమ్ ౧౭

కచ్చి న్న స్తయసే నైకకచ్చి న్న బహుభి స్సహ,
కచ్చి త్తే మన్త్రితో మన్త్రో రాష్ట్రం న పరిధావతి. ౧౮

వినయవంతుఁడును సత్కులప్రసూతుఁడును విద్యావంతుఁడును అసూయలేనివాఁడును ఏనిష్ఠోపదిష్టంబులగు నర్థంబులం జక్కఁగాఁ దెలుపఁగలవాఁడును నీపురోహితుఁడైనగు ఏనిష్ఠపుత్రుని నుయజ్ఞుం బూజించుచున్నావాయేమి? ౧౧

శాస్త్రజ్ఞుఁడును బుద్ధిమంతుఁడును గపటంబులేనివాఁడును అగ్నిహోత్రములయందు నియుక్తుండయిన నీపురోహితుఁడు సుయజ్ఞుఁడు ఆజ్యేకాలంబుల హోమములు గావించినసంగతిని హోమముచేయువలసినదానిని నీకుఁ దెలుపుచున్నాఁడాయేమి? ౧౨

నాయనా! నీవు దేవతలను దండ్రులను దల్లులను గురువులను దండ్రితో సమానులగు జ్ఞాతులను ముసలివారలను బండితులను బ్రాహ్మణులను బూజించుచున్నావాయేమి? ౧౩

నాయనా! ఉత్తమబాణంబులును దివ్యాస్త్రంబులునుం గలవాఁడును నీతిశాస్త్రముసందుఁ బండితుండునగు నుగ్రన్వాఁడును ధనుర్వేదాచార్యుని బహుమానించుచున్నావాయేమి? ౧౪

నీకు సమానులును శూరులును విద్యావంతులును జితేంద్రియులును సత్కులప్రసూతులును ముఖంబు జూచినంతనె హృదయాభిప్రాయంబు నెఱుంగునట్టివారలు సగువారలను మంత్రులఁగాఁ జేసికొంటివాయేమి? ౧౫

భరతుఁడా! నీతిశాస్త్రంబునఁ బండితులును ఆలోచనమును దాఁచువారలునగు మంత్రులతో బహురహస్యముగాఁ జేయఁబడు నాలోచనము రాజులకు జయంబు గల్గించును. ౧౬

నిద్రకు లోఁబడవుగదా! యుక్తకాలంబున మేలుకొనుచున్నావు గదా! మఱియు నర్ధరాత్రంబులందు నేకాంతంబునఁ గార్యంబులంగుఱించి యాలోచించుచున్నావాయేమి? ౧౭

నీవు ఒక్కఁడవై యాలోచింపవుగదా? పెక్కుమందితో నాలోచింపవుగదా? మఱియు నీ వాలోచించినమంత్రము రాజ్యంబునం దెవ్వరికిని దెలియదుగదా? ౧౮

కచ్చి ధర్మం వినిశ్చిత్య లఘుమూలం మహోదయమ్,
క్షిప్ర మారభసే కర్తుం నదీర్ఘయసి రాఘవ!. ౯౯

కచ్చి త్తు సుకృతా న్యేవ కృతరూపాణి వా పునః,
విదు స్తే సర్వకార్యాణి న కర్తవ్యాని పార్థివాః ౧౦౦

కచ్చి న్న తరై ర్ముక్త్యా వా యేచా ప్యపరికీ ర్తితాః,
త్వయా వా తవ వాఽమాత్యై ర్బుద్ధ్యసే తాత! మన్త్రితమ్

కచ్చి త్సహస్రా న్మూర్ఖాణా మేక మిచ్ఛసి పణ్డితమ్,
పణ్డితో హ్యర్థకృచ్ఛ్రేషు కుర్యా న్నిశ్శ్రేయసం మహత్. ౧౨

సహస్రా ణ్యపి మూర్ఖాణాం య ద్యుపా స్తే మహీపతిః,
అథవా ప్యయుతా న్యేవ నా స్తి తేషు సహాయతా. ౧౩
ఏకోఽప్యమాత్యో మేధావీ శూరో దక్షో విచక్షణః,
రాజానం రాజమాత్రంవా ప్రాపయే న్మహతీం శ్రియమ్. ౧౪

కచ్చి న్ముఖ్యా మహా స్త్వేవ మధ్యమేషు చ మధ్యమాః,
జఘన్యా శ్చ జఘన్యేషు భృత్యాశ్చ కర్మసు యోజితాః. ౧౫

అమాత్యా నుపధాతీతా న్పితృపై తామహాం శ్చిరీ,
శ్రేష్ఠాం శ్చేష్ఠేషు కచ్చి త్త్వం నియోజయసి కర్మసు. ౧౬

కచ్చి న్నోత్సేధ దణ్డేన భృశ ముద్వేజితప్రజమ్,
రాష్ట్రం త వానుజాన న్తి మన్త్రిణశ్చ కైకయీసుత!. ౧౭

భరతుఁడా! స్వాప్రయత్నంబుచేత సిద్ధించునదియు మహాఫలంబు గలదియునగు కార్యంబునేయు నిశ్చయించి శీఘ్రముగా దాని నారంభింతువు గదా? అలస్యము సేయువుగదా? ౧౯

సామంతులగు రాజులకు నీచక్రంగాఁ జేయఁబడినకార్యములుగాని కృతప్రాయములై ఫలోన్ముఖములగు కార్యములుగాని మాత్రమే తెలియును గదా? నీవు చేయువలసినకార్యములు ఎంతమాత్రము తెలియువుగదా? ౨౦

నాయనా! నీవుగాని నీమంత్రులుగాని యాలోచించినట్టిమంత్రమును ఇతరులు ఊహలచేఁగాని యుక్తిచేఁగాని యితరములగు నింగితాదులచేఁగాని యెంతమాత్రము దెలిసికొనఁజాలరుగదా? ౨౧

నీవు వేయిమంది మూర్ఖులను విడిచియుయిసఁ బండితు నొక్కనిసంపాదింతువుగదా? సంకటము గల్గినప్పుడు పండితుఁడు మిక్కిలియుం మేలుగావించును. ౨౨

రాజు, మూర్ఖులను వేనవేలుగానైనను, లేక పదివేలు పదివేలుగానైనను సంగ్రహించినను వారలవలన నెంతమాత్రము నుపయోగములేదు.

బుద్ధిమంతుఁడును శూరుఁడును విచారముసందు సమర్థుఁడును బండితుఁడు నగు మంత్రి యొక్కఁడున్నం జాలు. అతఁడు రాజునకుగాని రాజంతటివానికిఁగాని గొప్పయైశ్వర్యంబు గలిగించును. ౨౪

ఉత్తమభృత్యుల నుత్తమకార్యంబులందును మధ్యమభృత్యుల మధ్యమకార్యంబులందును అధమభృత్యుల నధమకార్యంబులందును ఇట్లు క్రమముగా నియోగించుచున్నావాయేమి? ౨౫

నీవు చక్రంగాఁ బరీక్షింపఁబడినవారలను దండ్రితాతలనుండి క్రమముగా నున్నవారలను బరిశుద్ధులను నుత్తములు నగు మంత్రులను గొప్పగొప్పకార్యంబులందు నియోగింతువాయేమి? ౨౬

భరతుఁడా! నీవు జనులకుఁ దీవ్రమగు శిక్షలు చేయుచు రాజ్యంబును బీడించుచుండఁగా నీమంత్రులు నిన్ను నివారింతురుగదా? ౨౭

కచ్చి త్త్వాం నావజానన్తి యాజకాగ్ని సతిథం యథా,
ఉగ్రప్రతిగ్రహీతారం కామయాన మివ స్త్రియః. 27

ఉపాయకుశలం వైద్యం భృత్యసంమూషణే రతమ్,
శూరం మైశ్వర్యకామంచ యో న హన్తి స వధ్యతే. 28

కచ్చి ద్దృష్టశ్చ శూరశ్చ మతిమాగ్ధృతిమా ఞ్శుచిః,
కులీన శ్చానురక్తశ్చ దక్ష స్సేనాపతిగ్ కృతః. 29

బలవన్తశ్చ కచ్చి త్తే ముఖ్యా యుద్ధవిశారదాః,
దృష్టాపదానా విక్రాన్తా స్త్వయా సత్కృత్య మానితాః. 30

కచ్చి ద్బలస్య భక్తం చ వేతనం చ యథోచితమ్,
సమ్ప్రాప్తకాలం దాతవ్యం దదాసి నవిలమ్బసే. 31
కాలాతిక్రమణా చ్చైవ భక్తవేతనయో ర్భృతాః,
భర్తుగ్ కుప్యన్తి దుష్యన్తి సోఽనర్థ స్సుమహాగ్ స్మృతః. 32

కచ్చి త్సర్వేఽనురక్తా స్త్వాం కులపుత్రాగ్ ప్రధానతః,

దుర్జనములచే ద్రవ్యము సంపాదించి యాగముసేయ నిచ్ఛయించు నట్టి పతితుని యాజకులు నిందించునట్లు, బలాత్కారముగా గ్రహించునట్టి కాముకుని స్త్రీలు దూషించునట్లు తీక్ష్ణములగు పన్నులు విధించి దానిచే ధనము సంపాదించునట్టి నిన్నుఁ బ్రజలు నిందింపకున్నారుగదా? 29

సామాద్యుపాయంబులంగు బండితుఁడును రాజనీతి చక్కఁగాఁ దెలిసినవాఁడును యోగ్యులగు నంతరంగభృత్యులపై లేనిదోసంబులు మోపి వారిలఁదొలఁగించుమండువాఁడు నుగు శూరుఁడును బ్రభుత్వంబుగోరువాఁడు నగు పురుషుని రాజు వధింపకుండునేని అతఁడు రాజును దప్పక వధించును. అట్టిపురుషుఁడు నీయొద్ద లేఁడుగదా? 30

నీవలనఁ బెక్కుసత్కారంబులంబొంది సంతుష్టుఁడైనవాఁడును వ్యవహారంబులంుఁ బ్రగల్భుఁడును శూరుఁడు ను ఆయ్యోసమయంబులనుఁ దగినట్లు నానావిధవ్యూహంబులు గూర్పంజాలినవాఁడును ఆపత్కాలమునందుమిక్కిలియుద్ధైర్యముగలవాఁడును స్వామివిషయమయి యెంతమాత్రము కపటములేనివాఁడును సత్కులప్రసూతుఁడును నీయందధికానురాగంబు గలవాఁడును గార్యంబుల సమర్థుఁడు నగువాని సేనాపతిం గావించుకొంటివాయేమి? 31

మహాబలశాలులును యుద్ధంబులంగు సమర్థులును బెక్కుమార్లు రణరంగంబున విజయంబు గొని పేరు వహించినవారలును శూరులుసగు ప్రధానవీరులను జక్కఁగా సమ్మానించుచున్నావా యేమి? 32

సైనికులకు ఆయ్యోకాలంబుల నియ్యవలసిన బత్తెమును సంబళమును యథాయోగ్యముగా జాగుసేయక యిచ్చుచున్నావుగదా? 33

భటులు సంబళముచేతనే జీవించువారలు కావున బత్తెము సంబళము నివ్వవలసినకాల మతిక్రమించినచో బ్రభువుపైఁ గోపంబునొంది కీడు గావింపఁజూతురు. అది మిక్కిలియు గొప్పయనర్థము. 34

ప్రధానభూతులగు మంత్రియు మండలు నీయందు బద్ధానురాగులై

కచ్చి త్కాణాం స్త వార్థేషు న న్త్యజ న్తి సమాహితాః. 33

కచ్చి జ్ఞానసదో విద్వా న్దక్షిణాగి ప్రతిభానవాగ్,
యథోక్తవాదీ దూత స్తే కృతో భరత! పణ్డితః. 34

కచ్చి దష్టాదశాన్యేషు స్వపక్షే దశపఞ్చ చ,
త్రిభిస్త్రిభి రవిజ్ఞాతై ర్వేత్సి తీర్థాని చారకైః 35

కచ్చి ద్వ్యపాస్తా నహితా న్ప్రతియాతాం శ్చ సర్వదా,
దుర్బలా ననవజ్ఞాయ వ గ్తసే రిపుసూదన!. 36

కచ్చి న్న లోకాయతికా న్బాహ్యాణాం స్తాత! సేవసే,
అనర్థకుశలా హ్యేతే బాలాగి పణ్డితమానినః. 37

ధర్మశాస్త్రేషు ముఖ్యేషు విద్యమానేషు దుర్బుధాః,
బుద్ధి మాన్వీక్షికీం ప్రాప్య నిరర్థం ప్రవద న్తి తే. 38

యున్నారాయేమి? వారలు మనఃపూర్తిగా నీకుఁగా దమప్రాణంబులు విడుచునంతటిభక్తిగలిగియున్నారా? 32

భరతుఁడా! నీదేశంబున నే పుట్టినవాఁడును, బరాభిప్రాయంబు దెలిసికొనంజాలినవాఁడును, సమర్థుఁడును, నవనవోన్మేషయుక్తంబగు నధికబుద్ధిగల వాఁడును, తనకుఁ జెప్పఁబడినమాటలను విడువకి చెప్పువాఁడును, యుక్తాయుక్తంబులు దెలిసినవాఁడు సగు పురుషుని దూతగాఁ జేసికొంటివిగదా? 33

నీవు నిశ్శత్రువులలోఁ జేరిన మంత్రులు పురోహితులు యువరాజులు సేనాపతి దౌవారికులు అంతర్వంశికులు కారాగారాధికృతులు ధనాధ్యక్షులు కార్యనిరూపకులు ప్రాడ్వివాగులు సేనానాయకులు నగరాధ్యక్షులు కర్మాంతికులు సభాధికృతులు ధర్మాధికారులు దండపాలురు గుర్గపాలురు, రాష్ట్రాంతపాలకులు అను నీపగుసెనిమిదితీర్థములకును ఒక్కొకనికిని ముగ్గురు ముగ్గురు చారుల నుంచి వారలునేయు రహస్యప్రయత్నముల నన్నింటిని దెలిసికొనుచున్నావాయేమి? అట్లు నీరాజ్యంబునను ఎల్లప్పుడును నిసన్నిధానంబుగనే యుండునట్టి మంత్రిపురోహితయువరాజులు దక్కఁ దక్కిన పదునెనిదుతీర్థములను బ్రత్యేకప్రత్యేకముగా ముగ్గురుముగ్గురు చారులచేఁ జక్కఁగా విచారించుకొనుచున్నావుగదా? 34

శత్రువులంజంపునట్టి భరతుఁడా! నిచేఁ దఱుముఁగొట్టఁబడిన శత్రువులు కొంతకాలమునకు మరల వచ్చినప్పుడు దుర్బలులని వారల నలక్ష్యము సేయక వారలవిషయమయి యెచ్చరికతో నుందువాయేమి? 35

నాయనా! నాస్తికులను బ్రాహ్మణులను సేవింపవుగదా? వీరలు ఆజ్ఞానులు. తమకేమియుఁ దెలియకపోయినను బండితులమని గర్వించియుండువారలు. దురోబ్ధవలు చేసి ధర్మలోపము అధర్మాచరణము మొదలగు వెక్కసర్థములు గల్గింతురు. 36

దుగ్బుద్ధులగు నాస్తికులు ప్రధానములును సజ్జనాదరణీయములు నగు ధర్మశాస్త్రములుండఁగా వానిని విడిచి కేవలశుష్కతర్కంబు సవలంబించి నిష్ప్రయోజనములగుమాటలు చెప్పుదురు. 37

పీరైర్ రధ్యుషితాం పూర్వ మస్మాకం తాత! పూర్వకైః,
సత్యనామాం దృఢద్వారాం హస్త్యశ్వరథసంకులామ్. ౪౦
బ్రాహ్మణైః క్షత్రియైర్ వైశ్యైర్ స్వకర్మనిరతైర్ సదా,
జితేన్ద్రియైర్ మహోత్సాహైర్ వృతా మాత్యైర్ యసహస్రశః.
ప్రసాదైర్ వివిధాకారైర్ వృతాం వైద్యజనాకులామ్,
కచ్చి త్సుముదితాం స్ఫీతా మయోధ్యాం పరిరక్షసి. ౪౧

కచ్చి చ్చిత్యశతైర్ జుష్ట స్సునివిష్టజనాకులః,
దేవస్థానైశ్చ ప్రపాభిశ్చ తటాకైశ్చోపశోభితః. ౪౩
ప్రహృష్టనరనారీక స్సమాజోత్సవశోభితః,
సుకృష్టసీమా పశుమాన్ స్ఫీంసాభిః పరివర్జితః. ౪౪
అదేవమాతృకో రమ్యః శ్వాపదైశ్చ పరివర్జితః,
పరిత్యక్తో భయైస్సర్వైశ్చ ఖనిభిశ్చోపశోభితః. ౪౫
విసర్జితో నరైశ్చాపై ర్ధనవాన్ పూర్ణకోశవాన్ సురక్షితః,
కచ్చి జ్జనపద స్స్ఫీత సుఖం వసతి రాఘవ!. ౪౬

కచ్చి త్తే దయితా స్సర్వే కృషిగోరక్షజీవినః,
వార్తాయాం సంశ్రిత స్తాత! లోకో హి సుఖ మేధతే. ౪౭

తేషాం గుప్తిపరీహారైశ్చ కచ్చి త్తే భరణం కృతమ్,
రక్ష్యో హి రాజ్ఞా ధర్మేణ సర్వో విషయవాసినః. ౪౮

కచ్చిత్ స్త్రియ స్సాన్త్వయసి కచ్చి త్తాశ్చ సురక్షితాః,

నాయనా! మహాపరాక్రమశాలులను మనఃపూర్వికులచేఁ బరిపాలింపఁ బడినదియు, యథార్థమయిన యయోధ్యయను పేరుగలదియు, దృఢంబులగు బహిరంతర్ద్వారంబులుగలదియు, గజహయములచే సంపూర్ణంబును స్వకర్మనిరతులును జితేంద్రియులు నుత్సాహవంతులును బూజ్యులు నగు బ్రాహ్మణక్షత్రియ వైశ్యులు పెక్కండ్రచే నిండియుండునదియు, నానావిధాకారంబులగు రాజగృహంబులచే సలంకృతంబును బండితజనులచేనిండినదియు, సంతుష్టులగు జనులుగలదియు, సమస్తసంపత్సమృద్ధంబు నగు నయోధ్యాపురం బరిపాలించుచున్నావుగదా? ౪౦-౪౨

భరతుఁడా! ఆశ్వమేధాదిమహాయాగంబులు చేయుటండేసి వానిచిహ్నంబులతోఁగూడిన పెక్కుస్థలంబులు గలదియు నుపప్రతిష్ఠితులగు జనులచే నిండినదియు దేవాలయప్రపాతటాకాదులచే సలంకృతంబును సంతుష్టులగు స్త్రీపురుషులు గలదియు సమాజోత్సవాలంకృతంబును జక్కఁగా దున్నఁబడిన భూమిగలదియు గోపృథ్వాదిపశుసంపన్నంబును హింసావర్జితంబును నగులపాఱదలచేసంపూర్ణ సస్యంబును రమణీయంబును శూరమ్యగంబులు లేనిదియు, చోరాదిభయరహితంబును, అమూల్యరత్నస్వర్ణాదిఖనిశోభితంబును బాపజనరహితంబును మనపూర్వికులచే సురక్షితంబు నగు దేశంబంతయు సమృద్ధంబయి సుఖంబుగ నున్నదాయేమి? ౪౩-౪౬

నాయనా! కృషిగోరక్షణాదులచే జీవించునట్టి వైశ్యులందఱు నీకు అభిమతముగా సడుచుకొన్నారాయేమి? వారలు అనుకూలులై వ్యవకము సేయుచుందురేని జనులకు సౌఖ్యము గలుగును. ౪౭

నీ వావైశ్యులకు అభీష్టంబుల నొందించుచు అనిష్టంబుల నివారించుచు సౌఖ్యంబు సేయుచున్నావాయేమి? రాజు ధర్మంబునఁ దనదేశమునందుఁ జనుల నందఱను దప్పక రక్షింపవలయును. అందు విశేషించి వ్యవకుల రక్షింపవలయును. ౪౮

అంతఃపురస్త్రీలను మంచిమాటలచే సంతోషింపఁజేయుచున్నావుగదా?

కచ్చి న్నశ్రద్దధా స్యాసాం కచ్చి ద్దుష్యాం న భాషసే. ౮౯

కచ్చి న్నాగవనం గుప్తం కచ్చి త్తే సంతి ధేనుకాః,
కచ్చి న్న గణికాశ్వానాం కుఞ్జరాణాం చ తృప్యసి. ౯౦

కచ్చి ద్దృశ్యసే నిత్యం మనుష్యాణాం విభూషితమ్,
ఉత్థా యోత్థాయ పూర్వాహ్ణే రాజపుత్ర! మహాపథే. ౯౧

కచ్చి న్న సర్వే కర్మాన్తాః ప్రత్యక్షాస్తే2విశఙ్కయా,
సర్వే వా పున రుత్సృష్టా మధ్య మే వాత్ర కారణమ్. ౯౨

కచ్చి త్సువ్రీహి దుర్గాణి ధనధాన్యాయుధోదకైః,
యన్త్రైశ్చ పరిపూర్ణాని తథా శిల్పిధనుర్ధరైః. ౯౩

ఆయస్తే వివులశ్చ కచ్చి త్కచ్చి దల్పతరో వ్యయః,
అపాత్రేషు న తే కచ్చి త్తోకశో గచ్ఛతి రాఘవ!. ౯౪

దేవతార్థే చ పిత్రర్థే బ్రాహ్మణాభ్యగతేషు చ,
యోధేషు మిత్రవర్గేషు కచ్చి ద్గచ్ఛతి తే వ్యయః ౯౫

కచ్చి దారోగ్య విద్వాన్ధా ర్మికః శ్మశ్రుకర్మణా,
అప్లుష్టశ్మశ్రుకుశలై ర్న లోభా ద్వ్యధ్యతే శుచిః. ౯౬

వారలకుఁ బరపురుషసంభాషణాదులు సంభవింపకుండునట్లు రక్షణము సేయుచున్నావుగదా? వారలమాటలను నమ్మవుగదా? వారలకు రహస్యమును జెప్పవుగదా? ౪౯

ఏనుంగులయుత్పత్తిస్థానమగు శరణ్యమునుఁ జక్కఁగా రక్షించుకొనుచున్నావుగదా? అడవియేనుంగులను వశీకరించునట్టి యాఁడేనుంగులు నీయొద్ద నున్నవిగదా? మఱియు నాఁడేనుంగులను ఏనుంగులను సుబ్బంబులను సంగ్రహించుటయందుఁ దృప్తిగొందవుగదా? ౫౦

రాచకొమరుఁడవగు భరతుఁడా! నీవు ప్రతిదినంబునందును బ్రాతఃకాలంబున లేచి యలంకృతుఁడవయి సభయందు జనులకు దర్శనం బొసంగుదువుగదా? ౫౧

పనివాండ్రు నిన్నుఁ జూచుటకు భయపడుచుందురుగదా? వారలకు కార్యహాని గలుగునను గావున ఎంతమాత్రమును దర్శన మివ్వకయె యుండఁగూడదు ఎల్లప్పుడును దర్శనము నిచ్చుచుండిన సర్వకార్యములగుచుఁ గావున నిదియుఁ గూడదు. కావున, బనిపడినప్పుఁ డారుచుఁగా దర్శన మివ్వవలెను ఆట్లు సేయుచుండుట వాయేమి? ౫౨

కోటలన్నియు ధనధాన్యజలంబులతోను నానావిధాయుధంబులతోను యంత్రంబులతోను సంపూర్ణంబులయి శిల్పులచేతను ధనుర్ధరులచేతను నిండియున్నవిగదా? ౫౩

భరతుఁడా ! నీవచ్చుబడి యధికముగా నున్నదిగదా? సెలవు మిక్కిలియుఁ గొంచెముగాఁ జేయుచున్నావుగదా? సకలవిటగాయకాదిదుష్టపాత్రములకు ఎచ్చుగా ధనము నివ్వకుందువుగదా? ౫౪

నీ సేవలంతయు దేవతలు పిత్రదేవతలు బ్రాహ్మణులు అతిథులు యోధులు మిత్రులు వీరికొఱకు వినియుక్తమగుచున్నదిగదా? ౫౫

పరిశుద్ధహృదయుండును గరుణాహృదయుండునగు బరిశుద్ధుఁడు నగు పూజ్యుఁడయిన పురుషునిమీఁద దొంగతనమొపిదీసికొనివచ్చినప్పుడు ఆతనిఁ బండితులచేత నడిగించి శోధింపక లంచమునందలియాశచే బధింపవుగదా? ౫౬

గృహీత శ్చైన పృష్ట శ్చ కాలే దృష్ట స్సకారణఃం,
కచ్చి న్న ముచ్యతే చోరో ధనలోభా న్నరర్షభ!. ౫౭

వ్యసనే కచ్చి దాఢ్యస్య దుర్గతస్య చ రాఘవ!,
అర్థం విరాగాగి పశ్యస్తి తవ వాముతాన్య బహుశ్రుతాఃం ౫౮

యాని మిథ్యాభిశస్తానాం పత న్త్యస్రాణి ం ఘవ!,
తాని పుత్రా న్పశూ న్ఘ్నన్తి ప్రీత్యర్థ మనుశాసతఃం. ౫౯

కచ్చి ద్వృద్ధాం శ్చ బాలాం శ్చ వైద్యముఖ్యాం శ్చ రాఘవ!,
దానేన మనసా వాచా త్రిభి రేతై ర్బుభూషసే. ౬౦

కచ్చి ద్గురూం శ్చ వృద్ధాం శ్చ తాపసాన్ దేవతాతిథీ౯,
చైత్యాం శ్చ సర్వా న్సిద్ధార్థా న్బ్రాహ్మణాం శ్చ నమస్యసి.౬౧
కచ్చి దర్థేన వా ధర్మ మ్ధర్మం ధర్థేన వా పునఃం,
ఉభౌ వా ప్రీతిలోభేన కామేన చ న బాధసే. ౬౨

కచ్చి దర్థం చ కామం చ ధర్మంచ జయతాం వర!,
విభజ్య కాలే కాలజ్ఞ! సర్వా న్వరద! సేవసే. ౬౩

కచ్చి త్తే బ్రాహ్మణా శ్శూర, సర్వశాస్త్రార్థకోవిదాఃం,
ఆశంసన్తే మహాప్రాజ్ఞ! పౌరజానపదై స్సహ. ౬౪

పురుషశ్రేష్ఠుఁడవగు భరతుఁడా! దొంగిలించుకొని పాతిపోవునప్పుడు దొంగిలించిన ద్రవ్యముతోఁ బట్టుకొనఁబడి పండితులచే శోధింపఁబడి దొంగయని నిశ్చయింపఁబడినవాని లంచము దీసుకొని విడువవుగదా! ౫౫

భరతుఁడా! బుద్ధిమంతులగునీమంత్రులు, ధనికునకు దరిద్రునకును వ్యవహారము వచ్చినప్పుడు వారలవ్యవహారమును ధనాశ విడిచి నిష్పక్షపాతముగాఁ జూతురుగదా? ౫౬

భరతుఁడా! తప్పనేరము మోపఁబడినవారిని జక్కఁగా విచారింపక రాజు దండించునేని వారల కంట్లనుండి కాఱుకన్నీళ్లు, అట్లు ఆలత్యముగాఁ దనమనస్సంతోషప్రకారము దండించునట్టి రాజాయొక్కకొడుకులను బశువులను అట్లు సమస్తసంపదలను నశింపఁజేయును ౫౭

భరతుఁడా! వృద్ధులను బాలురను బండితులను ధనరత్నాదుల నొసంగుట స్నేహంబుఁ జూపుట మంచిమాటలు చెప్పుట తమూఁడుపాయంబుల చేతను వశీకరించుకొందువాయేమి? ౬౦

గురువులను వృద్ధులను దపస్వులను దేవతలను అతిథులను జతుష్పథవృక్షంబులను గర్భిణులను బ్రాహ్మణులను నమస్కరింపుచుందువాయేమి? ౬౧

ధర్మమును విడిచి యర్థమును మాత్రమె యార్జింపవుగదా? అట్లు అర్థమునుమాత్ర మార్జింపుచు ధర్మార్జనంబు విడువవుగదా? సుఖేచ్ఛచేఁగాని కామేచ్ఛచేఁగాని ధర్మార్థంబుల రంటిని విడువవుగదా? ౬౨

జయశీలురలో సుత్తముఁడవు కాలజ్ఞుఁడవు నరప్రగుఁడవునగు భరతుఁడా! ధర్మార్థకామంబుల మూఁడింటిని విభజించి తత్తగుచితకాలంబునఁగాఁ బూర్వాహ్ణంబున ధర్మంబును, అపరాహ్ణంబున నర్థంబునను, సాయంకాలంబునఁగామంబును సేవింపుచున్నావాయేమి? ౬౩

మహాపండితుఁడవగు భరతుఁడా! సమస్తశాస్త్రవేత్తలగు బ్రాహ్మణులును, బట్టణంబులను గ్రామంబులను నివసించుజనులును నీసుఖంబు గోరుచుందురుగదా. ౬౪

నా స్తిక్య మనృతం క్రోధం ప్రమాదం దీర్ఘసూత్రతామ్,
అదర్శనం జ్ఞానవతా మాలస్యం పఞ్చవృత్తితామ్. ౪౫
ఏకచిన్తన మర్థానా మనర్థజ్ఞై శ్చ మన్త్రణమ్,
నిశ్చితానా మనారమ్భం మన్త్ర స్యాపరిరక్షణమ్. ౪౬
మఙ్గళాద్యప్రయోగం చ ప్రత్యుత్థానం చ సర్వతః,
కచ్చిత్త్వం వర్జయ స్యేతా న్రాజదోషాం శ్చతుర్దశ. ౪౭

దశపఞ్చచతుర్వర్గా న్సప్తసర్గం చ శాశ్వతీః,
అష్టవర్గం త్రివర్గం చ విద్యా స్తిస్రశ్చ రాఘవ! ౪౮
ఇన్ద్రియాణాం జయం బుద్ధ్వా సామ్నుణ్యం దైవమానుషమ్,
కృత్యం వింశతివర్గం చ తథా ప్రకృతిమణ్డలమ్. ౪౯
యాత్రాదణ్డవిధానం చ ద్వైధీభావ స్సన్ధివిగ్రహౌ,
కచ్చి దేతా న్మహాప్రాజ్ఞ! యథావ దనుమన్యసే. ౫౦
మన్త్రిభి స్త్వం యథోద్దిష్టై శ్చతుర్భి స్త్రిభి రేవ వా,
కచ్చి త్సునుసై ర్వ్యస్తై శ్చ మన్త్రం మన్త్రయసే మిథః. ౫౧

కచ్చి ద్ధే సఫలా వేదాః కచ్చి ద్ధే సఫలాః క్రియాః,
కచ్చి ద్ధే సఫలా దారాః కచ్చి ద్ధే సఫలం శ్రుతమ్. ౫౨

కచ్చి దే ష్వేవ తే బుద్ధి ర్నఖోక్తా మమ రాఘవ',
ఆయుష్యా చ యశస్యా చ ధర్మ్యా కామార్థసంహితా. ౫౩

నాస్తికత అబద్ధమాడుట మహాపాపము గలిగియుండుట ఏపతియుండుట యాలస్యముగాఁ బనిసేయుట జ్ఞానవంతుల లక్ష్యముసేయకుండుట మత్తత యింద్రియపరవశత మంత్రి లెందుకని తానొక్కఁడే కార్యంబుల నాలోచించుట యేమియుఁ దెలియనివారలతో నాలోచించుట యాలోచనంబునఁ జేయ నిశ్చయింపఁబడినవాఁ డారంభింపకుండుట యాలోచితారంభమును బయలుపఱచుట ప్రతికూలంబున నద్ధంబుఁ జూచుటమొదలగు మంగళప్రయోగంబులఁ జేయకుండుట యేకకాలంబున సమస్తశత్రువులతోను యుద్ధంబుసేయుట యను పదునాల్గురాజదోషంబులు విడుతువాయేమి? ౬౭

మహాపండితుఁడవగు భరతుఁడా! నీవు దశవిధధర్మమును పంచవిధధర్మమును జతుర్వర్గంబును సప్తవర్గంబును అష్టసంగంబును త్రివర్గంబును మూఁడువిద్యలను ఇంద్రియవశీకరణంబును షడ్గుణంబులను దైవంబును మానుషంబును భేదకార్యంబును వింశతివర్గంబును బ్రకృతిమండలంబులను జక్కఁగాఁ దెలిసికొని విడువవలసినవానివిడిచి యంగీకరింపవలసినవానినంగీకరింతువాయేమి? ౬౮

నీవు శాస్త్రోక్త లక్షణలక్షితులగు మంత్రులసలుపురఁ గాని మువ్వురఁ గాని యించుకొనిరహస్యముగా నాలోచించి యంతనారలలో నొక్కొక్కరితో నాలోచించి వారివారియభిప్రాయంబు దెలిసికొంగువా యేమి? ౬౯

నీ వధ్వరనిర్మించిన వేదములు అగ్నిహోత్రాద్యనుష్ఠానములచే సఫలములుగా నున్నవాయేమి? నీవు సంపాదించిన ధనములు దానభోగములచే సఫలములాయేమి? నీభార్యలు రతిచేతను సంతానముచేతను సఫలలా యేమి? నీవు విన్నశాస్త్రములు సత్స్వభావము సదాచారముఁ గలుగుటచే సఫలములుగా నున్నవాయేమి? ౭౨

భరతుఁడా! దీర్ఘాయుఃప్రదంబును యశస్కరంబును ధర్మకామార్థప్రదంబు నగు నిప్పుడు చెప్పఁబడిన బుద్ధి నా వుండునట్లు నీకును నున్నదా యేమి? ౭౩

యాం వృత్తిం వర్తతే తాతో యాం చ నగ ప్రపితామహాః,
తాం వృత్తిం వర్తసే కచ్చి ద్యా చ సత్పథగా శుభా. ౭౪

కచ్చి త్వాన్వీదు కృతం భోజ్య మేకో నాశ్నాసి రాఘవ!,
కచ్చి దాశంసమానేభ్యో మిత్రేభ్య స్సమ్ప్రయచ్ఛసి. ౭౫
రాజా తు ధర్మేణ హి పాలయిత్వా
మహామతి ర్దణ్డధరగ ప్రజానామ్,
అవాప్య కృత్స్నాం వసుధాం యథావ
దిత శ్చ్యుత స్స్వర్గ ముపైతి విద్వాన్. ౭౬

ఇతి శ్రీమదయోధ్యాకాణ్డే శతతమ స్సర్గః.

ఏ కో త్త ర శ త త మ స్స ర్గః.

రామస్య వచనం శ్రుత్వా భరతగ ప్రత్యువాచ హ,
కిం మే ధర్మా ద్విహీనస్య రాజధర్మగ కరిష్యతి. ౧

శాశ్వతోఽయం సదా ధర్మ స్థితోఽస్మాసు నరర్షభ!,
జ్యేష్ఠపుత్రే స్థితే రాజ! న్న కనీయా న్నృపో భవేత్. ౨

స సమృద్ధాం మయా సార్ధ మయోధ్యాం గచ్ఛ రాఘవ!,
అభిషేచయ చాత్మానం కుల స్యాస్య భవాయ నః. ౩

రాజానం మానుషం ప్రాహు రేవత్వే సమ్మతో మమ,
యస్య ధర్మార్థసహితం వృత్త మాహు రమానుషమ్. ౪

మనతండ్రిదశరథుఁడే వృత్తి నవలంబించియున్నాఁడో, మఱియు మనతాతముత్తాత లేవృత్తి నవలంబించి యుండిరో, ఏది సన్మార్గయుక్తంబును ఆనందితంబునైయుండునో అట్టివృత్తిని నీ వనవలంబించియున్నావాయేమి?

భరతుఁడా! మధురాన్నమును నీ వొక్కఁడవే భుజింపవుగదా స్నేహితులకు ఆభీష్టంబుల నొసంగు చుందువుగదా?

రాజు పండితుఁడై మహాబుద్ధిశాలియై ప్రజల శిక్షించుచూ పరిపాలించి యథాన్యాయముగా భూమిం బాలించినచో నతఁడు గడుపున సమస్తభూనాథుఁడై సకలసుఖంబుల ననుభవించి యంతంబున నొందును. అని రాముఁడు భరతునితోఁ జెప్పెను.

ఇది నూఱవసర్గము.

నూటొక్కటవసర్గము

భరతుఁడు రామునివచనమును విని త్వత్సేవాఁ
నుండి విడువఁబడిన నాకు రాజ్యపరిపాలనరూపధర్మ
చెప్పెను.

పురుషశ్రేష్ఠుఁడవగు రాముఁడా! మనపూర్వులయందు
ఈధర్మ మెల్లప్పుడు కలదు. రాజవగు రాముఁ! పెద్దకొ
జిన్నకొడుకు రాజుగానుండుట లేదు.

రఘుకులతిలకుఁడవగు రాముఁడా! నాతోఁగూడ
బడు నయోధ్యాపట్టణమును బొంది మనవంశమునకు మంగ
కు ని న్నభిషేకించికొనుము.

దేవత్వప్రాపకంబగు తపశ్చరణంబు వదిలి
పురుషార్థంబని శంకింపవలదు. తపశ్చరణ
రాజ్యపరిపాలనమే భోగద్వారముగ

కేకయస్థే చ మయి తు త్వయి చారణ్య మాశ్రితే,
దివమారోహ్య గతో రాజా యాయజూక స్సతాం మతః. ౫

[illegible]ర్వ నమాత్రే భవతి ససీతే సహలక్ష్మణే,
[illegible]కాభిభూత స్తు రాజా త్రిదివ మభ్యగాత్. ౬
పురుషవ్యాఘ్ర క్రియతా ముదకం పితుః,
[illegible]యం చ శత్రుఘ్నగ పూర్వ మేవ కృతోదకా. ౭

[illegible]త్తం హి పితృలోకేషు రాఘవ!,
తాన్యహ ర్భవాం శ్చైవ పితుః ప్రియః. ౮

[illegible]ప దర్శనేవ్ను
[illegible] నివర్త్య బుద్ధిమ్,
[illegible] శోకరుగ్ణ
[illegible]స్మర ర్క్షే మితః పితా [illegible]. ౯
[illegible]ండ ఏకో త్తరశతతమ స్సర్గః. ౧౦౧.

ద్వ్యుత్తరశతతమ స్సర్గః.

[illegible]ణాం వాచం పితు ర్మరణసంహితామ్,
క్ష్మాం బభూవ గతచేతనః. ౧
[illegible]ష్య మూహావే దానవారితా,
[illegible]మనోజ్ఞం పరన్తపః. ౨
[illegible]వ పుష్పితాగ్రో యథా ద్రుమః,

తండ్రి జీవించి యుండఁగా నా కెట్లు రాజ్యాభిషేకాధికారమని తలంతువేమో; నేను కైకయరాజు పట్టణంబున్నుండఁగా నీ వరణ్యంబునకుఁ బోయినపిదప యీ యజ్ఞాకుఁడును సత్పురుషులలో మేటియును బూజ్యుఁడు నగు తండ్రి దశరథమహారాజు స్వర్గంబునొందెను. ౪

నీవు సీతాలక్ష్మణులంగూడి బయలు దేఱఁగానే దశరథమహారాజు దుఃఖశోకములచేఁ గొట్టువడినవాఁడై స్వర్గస్థుఁడాయెను. ౫

పుత్ర శ్రేష్ఠుఁడవగు రామఁడా! నీవింక శీఘ్రంబుగా లేచి తండ్రికి జలతర్పణాదిక్రియలం గావింపుము. నేనును, నీశత్రుఘ్నుఁడును మునుపే అంతియుఁ గావించినాము. ౬

రామఁడా! తండ్రికి ప్రియుఁడగు పుత్రుఁడు చేసిన జలతర్పణాదులే పితృలోకంబున మహాఫలప్రదం బగునని పెద్దలు చెప్పుదురు గదా? అట్లు నీవు దశరథమహారాజునకు ప్రియపుత్రుఁడవు కాఁబట్టి శీఘ్రముగా నాయనకు నపరక్రియలం జేయుము. ౭

నీ తండ్రి దశరథమహారాజు నిన్ను విడిచి నీవిరహంబు సహింపఁజాలక, నిన్నుంజూడం గోరుచు నిన్ను గుఱించియే దుఃఖించుచు, నీయందు నాటుకొన్న మనస్సునం నివర్తింప నశక్తుఁడై పరమదుఃఖితుఁడై నిన్నే ధ్యానించుచు మృతిఁబొందెను. అని భరతుఁడు రామునితోఁ జెప్పెను. ౯

ఇది నూటొక్కటవ సర్గము.

నూటరెండవ సర్గము.

రామఁడు భరతుఁడు చెప్పిన పితృమరణవృత్తాంతమును విని పరమదుఃఖితుఁడై దుఃఖంబు సహింపంజాలక మూర్ఛిల్లెను. ౧

శత్రువులం దపింపఁజేయునట్టి రామఁడు, యుద్ధంబున దేవేంద్రునిచేఁ బ్రయోగింపఁబడిన వజ్రాయుధముంబోలె దుస్సహంబగు భరతుఁడు చెప్పిన దుఃఖవార్తను విని పరమదుఃఖితుఁడై చేతులు మోడించుకొని

వనే పరశునా కృత్త స్థధా భువి పపాత హ. ౩

తథా నిపతితం రామం జగత్యాం జగతీపతిమ్,
కూలఘాతపరిశ్రాన్తం ప్రసు ప మివ కుఞ్జరమ్. ౪
భ్రాతర స్తే మహేష్వాసం సర్వాతి శ్రోకకర్శితమ్,
రుదన్త స్సహ వైదేహ్యా సిషిచు స్సలిలేన వై. ౫

స తు సంజ్ఞాం పున ర్లబ్ధ్వా నేత్రా భ్యా మస్ర ముత్సృజన్,
ఉపాక్రామత కాకుత్స్థః కృపణం బహు భాషితుమ్. ౬
స రామ స్స్మృ ర్గతం శ్రుత్వా పితరం పృథివీపతిమ్,
ఉవాచ భరతం వాక్యం ధర్మాత్మా ధర్మసంహితమ్. ౭
కింకరిష్యా మ్యయోధ్యాయాం తాతే దిష్టాం గతిం గతే,
క స్తాం రాజవరా ద్ధీనా మయోధ్యాం పాలయిష్యతి. ౮

కిం ను తస్య మయా కార్యం దుర్లభేన మహాత్మనః,
యో మృతో మమ శోకేన మయా చాపి న సంస్కృతః. ౯

అహో భరత! సిద్ధార్థో యేన రాజా త్వయాఽనఘ!,
శత్రుఘ్నేన చ సర్వేషు ప్రేతకృత్యేషు సత్కృతః. ౧౦

నిష్పీథానా మనేకాగ్రాం నరేన్ద్రేణ వినాకృతామ్,
నివృత్తవనవాసోఽపి నాయోధ్యాం గన్తు ముత్సహే. ౧౧

నమా ప్తవనవాసం మా మయోధ్యాయాం పర న్తప!,

అరణ్యంబున గొడ్డలిచే నఱకంబడిన పుష్పించి స్నిగ్ధము నేనంబడునట్లు పర
పతుఁడై భూమిపయింబడెను. ౩, 3

అంత గట్లు యిసుకదిబ్బ నంతయు స్వేచ్ఛమెయి నిచ్చల్లి ఆసి
నిద్రించు మత్తిమాతంగంబుచాన్పు నూగ్చి పవనసుతుఁడై నేలం బడియున్న
వాఁడును మహాత్మునిద్ధుఁడు నును బరమదుఃఖితుఁడగు లక్ష్మణుం జూచి, భరత
లక్ష్మణశత్రుఘ్నులను సీతాదేవియు నాహాదుఃఖంబు నొంగి రోదనంబు
నేయుచు మూర్ఛిల్లి పతి చెల్లనిచలిబింగ పృథివీ నాథుఁడిగి ౪,౫

అంత నాయుధంబు లొంతవడికి మూర్ఛనేసి కన్నులు తెఱచి గన్నీళ్లుగాఱ
బరమదుఃఖితుఁడై యిట్లు చెప్పందొడంగెను. ౬

భరతాగ్రజుఁడను గాయుఁడు తండ్రి మృతిఁ బొందఁబను విని భరతుం
జూచి ధరిత్రంబగు నేమాటం జెప్పెను. ౭

అయ్యో! నే నేమిసేయుదును? దశరథనృపాలుఁడు అయోధ్యాపట్టణం
బున మృతిఁబొందినాఁడే! యింక నట్టిమహారాజు పోయి నెనుకఁ నయోధ్యం
బాలింపఁజాలినవాఁ డెవ్వఁడున్నాఁడు? ౮

దశరథుఁడు గుప్తుఁడను నాగుఃఖముచేతనే మృతిఁబొందెను నే నతనికి
సంస్కారంబైనను కాలంబునఁ గావింపనయితిని అట్టినృపాలునకు గుప్తపు
త్రుఁడను నే నుండ నేమిప్రయోజనము? ౯

కాలంబునఁ దండ్రికిఁ బ్రేతకార్యంబులు గావింపకుండుటవలనం
గలుగు మహాపాపంబులోఁ భరతుఁడా! నీవును శత్రుఘ్నుఁడును యుక్తకా
లంబున దశరథునకు శ్రద్ధమెయి సమస్తప్రేతకార్యంబులం గావించినారు
కావున మీ రిద్దఱుఁ గృతార్థుల గైతిరి. ౧౦

దశరథుఁడు మృతి బొందుటచే ప్రధానాధారహితమై వ్యాకులమై
అలంకారంబుచెడియున్న యయోధ్యాపట్టణంబునకు వనవాసమతిక్రమించిన
పిమ్మటికిని నేను బోవను. ౧౧

శత్రువులం దపింపఁ జేయుసమర్థుఁడా! భరతుఁడా! నాయన మృతిఁబొంది

కో ఽ ద్య శాసిష్యతి పున స్తావే లోకా న్తరం గతే. ౧౨

పురా ప్రేష్యసుపన్న స్తం మాంపితాయా న్యాహసా న్న్యయ్,
వాక్యాని తాని స్మోష్యామి కుత స్మోత్రసుఖా న్యహమ్. ౧౩

ఏ ముక్వా స భరతం భార్యా ముభ్యేత్య రాఘవః,
ఉవాచ శోకసన్త పగ పూర్ణ చన్ద్రనిభాననామ్ ౧౪
సీదే మృత స్తే శ్వశురగ పిత్రా హీనోఽసి లక్ష్మణ!,
భరతో దుగఖ మూచట్టే స్వర్గతం పృథివీపతిమ్. ౧౫

తతో బహుగుణం తేషాం బాష్పో నేత్రే ష్వజాయత,
తథా బ్రువతి కాకుత్స్థే కుమారాణాం యశస్వినామ్. ౧౬
తత స్తే భ్రాతర స్సర్వే భృశ మూశ్వాస్య రాఘవమ్,
అబ్రువ న్జగతీభర్తుగ క్రియతా ముదకం పితుః. ౧౭

సా సీతా శ్వశురం శ్రుత్వా స్వర్గలోకగతం నృపమ్,
నేత్రాభ్యా మశ్రుపూర్ణాభ్యా మశక న్నీక్షితుం పతిమ్. ౧౮

సా న్తర్ధయిత్వా తు తాం రామో గురు స్తీం జనకాత్మజామ్,
ఉవాచ లక్ష్మణం వాక్య దుగఖితో దుగఖితం వచః. ౧౯

ఆనయేఙ్గుదిపిణ్యాకం చీర మాహర చోత్తరమ్,
జలక్రియార్థం తాతస్య గమిష్యామి మహాత్మనః. ౨౦

నాఁడే; యిఁక నే నరణ్యంబున పరునాగ్నిసంస్కారములును కడపి ఆయో ధ్యను పోయినపిదప అచ్చట నన్ను పులయందు యోగింపుము శిక్షించునాఁ డెవఁడు? ౧౨

ముందు పాయన నాయందలి సదాచారమునకు సంతోషించి మెచ్చి నన్ను సంతోషింపఁజేయుటకై చెవుల కింపుగా సుస్వరములను మాటలను చెప్పు చుండునే, ఇంక నా కష్టమును ఎవ్వరు చెప్పఁగలరు? అని రాముఁడు గద్గ దస్వరుఁడై తోఁ జెప్పెను. ౧౩

రాముఁడు ఆట్లు గద్గదస్వరుఁడై చెప్పి యుండుచంద్రబింబముతో సమా మైన ముఖముతో నొప్పుచున్న సీతాదేవిం జూచి యిట్లనుట చెప్పెను.

సీతా! నీయందు మృతి కొందెను. లక్ష్మణుఁడా! నీవు తండ్రిలేనివాఁడవై తివి. భరతుఁడు మాతండ్రిచెంతకుఁ బోయినాఁడని యీయుఃఖవార్త చెప్పినాఁడు. అని రాముఁడు చెప్పెను. ౧౪

రాముఁడట్లు చెప్పఁగానే యయోధ్యంతలగు రాముస్త్రీపురుషుల నేత్ర ప్రస్రవణములు కన్నులయుంగు అధికముగా కన్నీళ్లు కలిగినవి. ౧౬

అంత సహోదరులును నాగరకస్త్రీపురుషులు, రాముని మిగుల నూరడించి లోకనాథుఁడు మన తండ్రి దశరథుఁడు దివంగతుఁ డైనమ్మిరు జేయఁబడుఁ గాక యని చెప్పిరి. ౧౭

ఆసీతాదేవి మామయగు దశరథమహారాజు స్వర్గమును బొందినవాని గా విని కన్నీళ్లచే నిండిన నేత్రములచేతి భర్తయగు రామునిం జూచుటకు సమర్థురాలు గాకపోయెను. ౧౮

అప్పుడు రాముఁడు యేడ్చుచున్న జనకమహారాజు కూఁతురగు సీతాదే వియు సమాధానపరచి దుఃఖితుఁడగుచు లక్ష్మణునింగూర్చి దుఃఖముతోఁగూడి మాటలు చెప్పెను. ౧౯

లక్ష్మణుఁడా! తపస్వి భోజ్యంబగు నింగుదీపిణ్యాకమును దెమ్ము. స్నా నార్థము తృతీయ మొసంగుము. మహాపూజ్యుఁడగు నాయన కుదకదాన మిచ్చుటకుఁ బోవుచున్నాను. ౨౦

సీతా పురస్తా ద్వ్రజతు త్వ మేనా మభితో వ్రజ,
అహం పశ్చా ద్గమిష్యామి గతి ర్హ్యేషా సుదారుణా. ౧౧

తతో నిషాదా ధిపతి ర్గుహ స్తేషాం విధాతా ద్భుత మాత్మవత్తామ్,
మృదు ర్దాన్తశ్చ శాన్తశ్చ జ్ఞాత్వా చ మృష్టాన్నఫలా ద్రసజ్ఞ:. ౧౨
సుమన్త్ర మాసాద్య రథప్రతిష్ఠం మాతా శ్వస్య రాఘవమ్,
అవాతారయ దాత్మబన్ధు ర్నదీం మన్దాకినీం శివామ్. ౧౩

సుపుష్కలాం తత్ర కృచ్ఛ్రా ద్దురుత్తరమయ్ యసిన్ధునగమ్య యశస్వినం,
నదీం మన్దాకినీం రమ్యాం సదా ఫుల్లితకాననామ్. ౧౪
శీఘ్రస్రోతస మాసాద్య తీర్థం శివ మకర్దమమ్,
సిషిచు స్తూదకం తత్ర తే తత్ర తే భృశ దు:ఖితా:. ౧౫

ప్రగృహ్య చ మహీ మాత్మా జాపూరితఘటా మఞ్జలిమ్,
దిశం యామ్యా మభిముఖో రుదన్నవచన మబ్రవీత్. ౧౬
ఏత త్తే రాజశార్దూల విమలం తోయ మక్షయమ్,
పితృలోకగత స్యాద్య మన్దద్దష్ట ముపతిష్ఠతు. ౧౭

తతో మన్దాకినీతీరా త్పుత్రిత్యు త్తీర్య సరాఘవ:,
పితు శ్చకార తేజస్వీ సివాని భాగీరథీ సహా. ౧౮
ఇఙ్గుదం బదరీమిశ్ర పిణ్యాకం దర్భసంస్తరే,
న్యస్య రామ సుదుఃఖార్తో రుదన్వచన మబ్రవీత్. ౧౯

సీత నుండు గడమగాక! ఆటువెనుక నీవు పొమ్ము. నేను మీవెంట వచ్చుచున్నాను. ఇప్పుడు మనము చరణనిమిత్తకస్నానాగులు నేయఁబోవుచున్నాము. కాఁబట్టి స్త్రీలును బాలురును నుండు పోలరుగాఁ. అని రాముఁడు లక్ష్మణునితోఁ జెప్పెను. ౭౧

అంత వారలయొక్క— కుల క్రమాగతుఁడును, అనుచరుఁ డును, బహుమాత్మజ్ఞానముగలవాఁ డును, సుబుద్ధిశాలియును, స్వామిస్వభావజ్ఞుఁడును, జితేంద్రియుఁడును, ఁ దంతుఁడును, రాముని యందు దృఢభక్తియుగల భక్తిగలవాఁడునగు సుమంత్రుఁడు ప్రాతఃస్నానత్రుగ్ధములను రాముని నోదార్చి వారలను దిన్నఁగా మందాకినీనదికిఁ దీసుకొనిపోయెను. ౭౨,౭౩

మహాయశస్కాంబులగు నాసీతారామ లక్ష్మణుల సుందరమ్మై రెవులుగ లదియు రమణీ యంబును దీపంబులుం బుష్పలోత్సర్గంబుఁగాదియు శీఘ్రప్ర వాహముగలదియు నగు మందాకినిదిం జేరి స్నానంబుగావించి అందు బుగ దలేరి యొకసుందరమయి రేవునందు "నా యన్నా! యీజలము నెయుఁ దృష్టి గలిగించుగాక" అని సంకల్పంబుగా నుదుచ్చి తండ్రి యగు దశరథమహారాజు నుద్దకంబు విడిచిరి. ౭౪,౭౫

అంత రాముఁడు దోసిలించిండి జలంబుపట్టుకొని దక్షిణాదిక్కు తట్టుగా దిరిగి రోదనముసేయుచు మిట్లని చెప్పెను. ౭౬

రాజశ్రేష్ఠు డైనను దశరథుఁడా! పత్నీలోకగతుఁడవును నీకు నే నిప్పు డొసంగెఁ బిండోదకము అక్షయమై పొందుగాక! అని రాముఁడు చెప్పెను. ౭౭

అంతఁ గైజస్వీయుఁడు రాముఁడు తెమ్ములతో మందాకినీనదీతీర్థంబువిడిచి ఆవలికిపోయి తెచ్చిన తండ్రికి సపిండీకరణము గావించెను. ౭౮

రాముఁ డు గారగానుగపిండిని రేగుపండ్లతోకలిపి ముద్దలుచేసి దర్భలు పరిచి స్వయంబుపై నుంచి పరమదుఃఖితుఁడై రోదనంబుసేయుచు నిమాటం జెప్పెను. ౭౯

ఇదం భుఙ్క్ష్వ మహారాజ! ప్రీతో యదశనా వయమ్,
యదన్నో హి పురుషో భవతి తదన్నాస్తస్య దేవతాః. ౩౦

తత స్తే నైవ మార్గేణ స్రత్యక్ తీర్త్వా నదీం శుభామ్,
ఆరురోహు ర్నరవ్యాఘ్రో రమ్యసానుం గిరిధరమ్ ౩౧
తతశ్చ పర్ణకుటీద్వార మూర్ధ్వాగ్ర్యా దదృశే ఽగ్నయః,
పరిజగ్రాహ బాహుభ్యా మిభౌ భరతలక్ష్మణౌ. ౩౨
తేషాం తు రుదతాం శబ్దా త్పృథివ్యాం శ్రుత్వా ఽశ్వపద్ధతిమ్,
భ్రాతృణాం సహ వైదేహ్యా సింహానా మివ నర్దతామ్. ౩౩

మహాబలానాం రుదతాం కుర్వతా ముదకం పితుః,
విజ్ఞాయ తుములం శబ్దం త్రస్తా భరతసైనికాః. ౩౪
అబ్రువం శ్చాపి సంహేణ భరతం స్సజ్జతో ధ్రువమ్,
తేషా మేవం మహా ఞ్ఛబ్ద శ్శ్రుత్వా తాం పితరం మృతమ్. ౩౫

అథ వాసా న్పరిత్యజ్య తం సర్వే ఽభిముఖా స్సమమ్,
అ భ్యేకమనసో జగ్ము ర్యత్ర తస్థౌ ప్రథావితాః. ౩౬
హయై రన్యే గజై రన్యే రథై రన్యే స్సలజ్జ్ఞైః,
సుకుమారా స్తథై వాన్యే పద్భి రేవ నరా యయుః. ౩౭

అచిరప్రోషితం రామం చిరవిప్రోషితం యథా,
ద్రష్టుకామో జన స్సర్వో జగామ సహసా ఽఽశ్రమమ్. ౩౮

భ్రాతృణాం త్వరితా స్తత్ర ద్రష్టుకామా స్సమాగమమ్,

దశరథమహారాజా! మా కిచ్చిన నీ ఇంగుదీపిణ్యాకమే ఆహారము కాఁబట్టి దీనినే నీ కిప్పుడు సమర్పించినాను. సంతోషంబుతో నారగింపుము. పురుషుఁడు తాను చేసి నాహారముగాఁ గొనునో దానినే తన దేవతలకును సమర్పించవలసినది. అని రాముఁడు చెప్పెను. 30

అంతఁ బురుషశ్రేష్ఠుఁడగు రాముఁడు ఆచారినచే ఏటిగట్టుననుండి పోయి రమణీయములయిన పానప్రదేశములుగలపర్వతప్రదేశంబు నొందెను.

అంతి రాముఁడు పర్ణశాలాద్వారంబు జేరఁగానే భరతశత్రుఘ్నులు నిద్ద అను బాహువులచేత కౌగలించుకొనెను 31

ఆరామభద్రభరతశత్రుఘ్నులు సీతయుఁ జేరురోదనధ్వనులన సింహగర్జనధ్వనులవలెంబోలె ఆచిత్రకూటపర్వతమునందు గొప్పప్రతిధ్వని కలిగినది. 33

భరతుని సైన్యులలో బలవంతులగు రామానుజులు తండ్రి యపరక్రియలం జేయుము రోదనంబు సేయుఁగా నాతుములధ్వని విని భయమునొందిరి 34

"భరతుఁడు రాముఁతోఁ జేరియున్నది. ఇది నిశ్చయము. వారలం దఱు పితృమరణమును గుఱించి గుఱిపించుచున్నారు. ఆధ్వని గొప్పగా వి వచ్చుచున్నది" అని యీపరతసైనికులు చెప్పుకొనిరి. 35

అంతి నాభరతసైనికులందఱు నొకటియై ఆధ్వని పుట్టినదిక్కునబట్టి అతివేగంబున బఱుగెత్తిపోయిరి. 36

కొందఱు గుఱ్ఱంబులనెక్కియుఁ గొందఱు మాతంగంబులనారోహించియు మఱికొందఱు చక్కఁగా నలంకరింపఁబడిన రథంబులనెక్కియుఁ బోయిరి. ఈత్సాహవంతులను మఱికొందఱు కాలినడకం జనిరి. 37

ఆజనులందఱు రాముఁడు జనంబునొంది కొంతకాలంబె యయిగప్పటికిని బహుకాలవియోగమును నొందినవారలవలె రామునిం జూచుటయందు అత్యాతురతగలవారలై అతివేగంబున రాముని యాశ్రమంబునకుం బోయిరి.

అప్పుడు వారలు రామలక్ష్మణభరతశత్రుఘ్నులసమాగమంబుఁ జూడఁ

యయు ర్బహువిధై ర్యుక్తై ర్ముహూర్తేనమిస్వనాకులైః. 3౯

సా సూనుం బహుభి ర్యానైర్ముహూర్తేనసమూహితా,
ముమోచ తుముు లం శబ్దం ద్యౌరి వాభ్రసమూగమే. ౪౦

తేన విత్రాసితా నాగాగి కరేణుపరినారితాః,
ఆబాసయన్తో గనేన జగ్ము ర్వన్య స్వనం తతః. ౪౧

వరాగాం న్మహీపంసూ శ్చ మహిషా స్సన్నివానరాః,
వాల్పుష్ప గోగ్ధ్ర సూ విత్రేపుర్మృషతై స్సహ. ౪౨
రథాజ్ఞ సింహో ఎుాహాహో హంసారి కారణ్డవాది ల్లనాః,
తథా ఎుంస్కోకలాగ క్రౌఞ్చా పసంఘా భేజిరే దిశేః. ౪౩

తేన శబ్దేన విత్రస్తై ర్గాకాశం పక్షీభి స్సృ ృతమ్,
మనుష్యైక రా ఎుాం సూమి ముభయుం ప్రబభౌ తదా. ౪౪

తత స్తం ఘుుషమాశ్రుత్య యశస్వీన మరిన్దమమ్,
ఆసీనం స్థణ్డిలే రామం బదర్శ సుహాసా జనః. ౪౫

విగస్మా యూఢ కే కేయూం సహితో మన్త్రరా మపి,
అభిగమ్య జనో బాహుం బాష్పపూర్ణముఖో ఒభవత్. ౪౬
తా స్సగా న్బాష్పపూర్ణాక్షా నసమీ క్ష్యాథ సుదుఃఖితాన్,
పర్యష్వజత ధర్మజ్ఞః పితృ న్మాతృవ చ్చ సః. ౪౭

గోరి నానావిధవాహనంబుల నారోహించి ఖురనేమిస్వనంబులు సెలంగ నతివేగంబునం బోయిరి. 3౯

అప్పుడు వేగంబున నడచు నానావిధరథాదియానంబుల ఖురనేమి భూతంబునంజేసి ఎగ్గాకాలంబున మేఘంబులచే నాకాశంబుసంగుంబోలె భూమియందు మహోధ్వని గలిగినది. ౪౦

అంత నాధ్వనికి భయపడి మత్తగజంబులన్నియు నాఁడేనుంగులం గూడి యానవనంబువిడిచి మతియొకవనంబునకుం బోయినవి అప్పుడు గజంబులు పోయిన్నప్పటికిని ఆదినాఱకుఁ గలిగిన మదజలసంబంధంబు రంజేసి యావనంబునందంతయు సుగంధంబు గుబాళించుచుండినది. ౪౧

హరిణులు గోడేళ్లు గున్న పోతులు స్వామలు కోఁతులు గురుపోతులు పులులు జింకలు మొదలగుమృగంబులన్నియు భయంబునం బాఱినవి. ౪౨

చక్రవాకంబులు నీరుకోడులు హంసలు కారండవములు కొంగలు కోవిలంబులు క్రౌంచములు మొదలగుసమస్తపక్షులును భయవిహ్వలంబులై దిక్కులకుం బాఱినవి ౪౩

ఆట్లు ఆధ్వనికి భయపడి పక్షులన్నియు నాకాశంబున విహ్వలంబులయి సంచరించినవి; భరతిసైనికులు భూమియంతయు వ్యాపించియుండిరి ఆట్లు ఆకాశభూములు రెండును ఎంతయుఁ బ్రకాశించినవి. ౪౪

అంత నాజనులు ఆట్లు వేగంబునంబోయి సర్వశాలామధ్యంబున నేలం గూర్చుండియున్నవాఁడును శత్రువులు నడంగఁ బ్రోకలంజాలినవాఁడును మహాయశశ్శాలియుఁ బురుషశ్రేష్ఠుఁడునగు రాముని సందర్శించిరి ౪౫

వారలఁదఱు నొక్కటిగాఁజేరి రాముసొద్దకుఁ బోయి కైకేయీ మంథరలను దూఱుచు గన్నీళ్లొలికించుచు రాము నెగుటఁ జెలఁచుండిరి ౪౬

అంత భరతుఁడును రాముఁ డిరవగుశోకితులయి కన్నీళ్లొలికించుచున్న యాజనులందఱుచి పురుషులను దండ్రులంబోలె స్త్రీలను దల్లులవలె సగౌరవంబుగాఁ గవుఁగిలించుకొనెను. ౪౭

స తత్ర కాంశ్చి త్పరిషస్వజే నరా
న్నరా స్తు కేచి త్తు శ మభ్యవాదయత్,
చకార సంవ్ స్నవయస్య బాన్ధవా
న్యథార్హ మాసాద్య తదా నృపాత్మజః. ౪౪
స తత్ర తేషాం చిదతాం మహాత్మనాం
భు ం చ ఖం చానునినాద సు స్వనః,
గుహా గిరీణాం చ దిశ శ్చ సన్తతం
మృదఙ్గఘోషప్రతిమ ప్రతిశ్రుతే. ౪౫
ఇ ి శ్రీమదయోధ్యాకాణ్డే ద్వ్యుత్తరశతతమ స్సర్గః ౧౦౨

త్ర్యుత్తరశతతమ స్సర్గః.

వసిష్ఠ పురతశ్చ కృత్వా దారా న్దశరథస్య చ,
అభిచక్రామ తం దేశం గాయదర్షినతర్షి ణః. ౧
రాజపత్న్యశ్చ గచ్ఛన్త్యో మన్దం మన్దాకినీం ప్రతి,
దదృశు స్తత్ర తత్తీర్థం రామలక్ష్మణసేవితమ్. ౨

కౌసల్యా బాష్పపూర్ణేన ముఖేన పరిషస్వజే,
సుమిత్రా మబ్రవీద్దీన యా శ్చాన్యా రాజయోషితః. ౩
ఇదం తేషా మనాథానాం క్లిష్ట మక్లిష్టకర్మణామ్,
వనే ప్రా క్షీలం తీర్థం యే నే నిర్విషయీకృతాః. ౪

ఇత స్సుమిత్రే! పుత్ర స్తే సదా జల మతన్ద్రితః,
స్వయం హరతి సౌమిత్రి ర్బ్ర పుత్రస్య కారణాత్. ౫

జఘన్యమపి తే పుత్రం కృతవా న్నతు గర్హితం,

అప్పుడు రాముఁడు కొందతీని గవుఁగిలించుకొనెను.కొందఱు రాము నకు నమస్కారము గావించిరి. రాముఁడు స్నేహితులను అందఱను వారివా రియోగ్యతకుఁ దగినట్లు గౌరవించెను. ౪౨

అచ్చట మహోత్సులగు నారామాదుల రోదనధ్వని భూమియందును ఆకాశంబునందును బద్వాతగుహాలయంగును దిక్కులఁదగును ప్రతిధ్వనులు సెలంగ ధ్వనియింబోలె గంభీరంబై వినవచ్చుచుండిఁది. ౪౯

ఇది నూట రండవసర్గము.

నూటమూఁడవసర్గము.

అంత వసిష్ఠ హాముని దశరథు భార్యలను దోడ్కొని రామదర్శ కాతుకంబుస రామాగులఁడు ప్రదేశంబునకు నచ్చుచుండెను. ౧

కౌసల్య మున్నగురాజభార్యలు మందగమనంబున మందాకినీనదికిం బోవుచు రామలక్ష్మణులచే సేవింపఁబడిన ఆమందాకినీనదియందలి చెవును జూచిరి. ౨

అంతఁ గౌసల్య కండ్లునిండఁ గన్నీళ్లుగాఁ నోరెండఁ బరమగుఃఖిత యయి సుమిత్రను ఇతరులగు రాజభార్యలనుం జూచి యిట్లని చెప్పెను ౩

దేశమునుండి వెడలగొట్టఁబడిన యనాథులను యితరులకు గుఃఖక రంబులుకాని కార్యములు జేయువారుగాను సీతారామలక్ష్మణులు అడవియందు స్నానము నేయుస్థలం బిది. నిశ్చయము. ౪

సుమిత్రా! నీకొడుకైన లక్ష్మణుఁడు నాకొడుకు రామునినిమిత్తమై యేమరుపాటులేక యెల్లప్పుడును యీస్థలంబుగనుండి జలమును గొని పోవును. ౫

నీకొడుకు యిట్టినీచకార్యము చేయుటవలన నిందితుం డెంతమా

భాగీతు ర్య దర్థసహితం సర్వం త ద్విహితం గుణైః. ౬

అద్యాయ మం తే ప్రుశ్నర్థ క్లేశానా మతథోచితః,
నీచానర్థసమాచారం సజ్జం కర్త్మ ప్రముఞ్చతు. ౭

దక్షిణాగ్రేషు దర్భేషు సా దదర్శ మహీతలే,
పితు రిఙ్గుదిపిణ్యాకం న్యస్త మాతురచోచనా. ౮

తం భూమౌ పితు రాజ్ఞేన న్యసం రామేణ పీతృ్య సా,
ఉవాచ దేవీ కౌసల్యా సర్వా నశరథస్త్రియః. ౯

ఇద మిక్ష్వాకునాథస్య రాఘవస్య మహాత్మనః,
రాఘవేణ పితు ర్దత్తం పశ్య త్తైత న్మృదావిధి. ౧౦

తస్య దేవసమానస్య పార్థివస్య మహాత్మనః,
నైత దాపయికం మన్యే భుక్తభోగస్య భోజనమ్. ౧౧

చతురన్తాం మహీం భుక్త్వా మహేన్ద్రసదృశో విభుః,
కథ మిఙ్గుదిపిణ్యాకం స భుఙ్క్తే వసుధాధిపః. ౧౨

అతో దుఃఖతరం లోకే న కించి త్పృతిభాతి మామ్,
యత్ర రామస్య పితు ర్దద్యా దిఙ్గుదీపిణ్డోదకమృద్ధిమాన్. ౧౩

రామే ణేఙ్గుదిపిణ్యాకం పితు ర్దత్తం సమీక్ష్య మే,

త్రిము కాచాలుడు జ్యేష్ఠభ్రాత యేతెంచుచున్నచేసినను ఆదియంతయు సరోత్తమమే. ౬

ఇక రాముడు భరతప్రార్థనచే లబ్ధరాజ్యుండైన పిమ్మట ఇట్టికష్టంబుల కనర్హుడగు సీతా లక్ష్మణుడు, ఇప్పుడు గావించు నీచకార్యంబులను విడిచి రాజసౌఖ్యంబు నొందగలడాక. అని కౌసల్య సుమిత్రతో చెప్పెను. ౭

అంత సుందరంబులగు మొందకన్నులుగల కౌసల్యాదేవి అచ్చట భూమిపై దక్షిణాగ్రంబులను దర్భలయందు సీత్పీత్యర్థమై రాముని చేత సభక్తికంబుగా నుంచబడిన గాత్రగానుంగుపిండి పిండంబులు జూచెను. ౮

ఆకౌసల్యాదేవి రాముడు గుణభితుండయి సీత్పీతినిమిత్తమై భూమియందుంచి పిండంబులంగని దశరథభార్యల నందఱంజూచి యిట్లని చెప్పెను. ౯

ఇక్ష్వాకునాథుడు మహోత్సుడును దండ్రియనగు దశరథమహారాజునకు రాముడు యథాశాస్త్రముగా సభక్తికముగా నొసంగినపిండంబులివిగో వీనిం జూడుడు. ౧౦

దేవేంద్రతుల్యుడును మహానుభావుడును నానావిధసమస్తమనోహరభోగంబులనుభవించినవాడును మహారాజుడు నగు దశరథునకు యీగాత్రగానుంగుపిండి తగినయాహారం బెంతమాత్రముకాదు. ౧౧

చతుస్సముద్రమధ్యంబుననుండు సమస్తభూమండలంబును పాలింపుచు దేవేంద్రునికి సరియై యెంతయు నొప్పుచుండినట్టి దశరథునుమహారాజు గారగానుంగపిండి నెట్లు భుజించును? ౧౨

మహైశ్వర్యసమేతుడగు రాముడు తండ్రికి శ్రాద్ధంబున గారపిండి నొసంగవలసివచ్చిదే! ఇంతకన్న లోకంబున దుఃఖంబు మఱియేమి యున్నది? ౧౩

రాముడు తండ్రికి శ్రాద్ధంబున గారగానుంగపిండి నిచ్చుటను జూ

కథం దుఃఖేన హ్యావయం న సోఢవతి సహస్రధా. ౧౪
శ్రుతిస్తు ఖల్వియం సత్యా లోకేషు ప్రథితా భవి మా,
యదస్మాఃపురుషో భవతీ తదన్నాస్తస్య దేవతాః. ౧౫

ఏవ మార్తాం సుమిత్రా స్తా జగ్ము శ్చాశ్వాస్య తాం తదా,
సమృశ్య శ్చాశ్రమే రామం స్మరన్త్యశ్చుక్రుశు ర్మిథ. ౧౬

సర్వాభోగైఃపరిత్యక్తం రామం సమ్ప్రేక్ష్య సూతరః,
ఆర్తా బాష్పముచు స్సర్వాః సస్వరం సోపరుద్ధితాః. ౧౭

తాసాం రామ స్సముత్థాయ జగ్రాహ చరణా ఞ్ఛుభాన్,
మాతౄణాం మనుజవ్యాఘ్ర స్సర్వాసాం సత్యసఙ్గరః. ౧౮
తాః పాణిభి స్సుఖస్పర్శై ర్మృదుపల్లవలోహితై ర్ముఖైః,
ప్రసుమూర్ష్ణా గజః పృష్టా ద్రామ స్సాయతలోచనాః. ౧౯

సౌమిత్రి రపి తా స్సర్వా స్సూతృ స్సమ్ప్రేక్ష్య దుఃఖితాః,
అభ్యవాదయ తాసా క్తం శనై రాసూ దస స్తదా. ౨౦
యథా రామే తథా తస్మి న్సర్వా స్సవృతిరే స్త్రియః,
వృత్తిం సకరధా జ్ఞాతే లక్ష్మణే శుభలక్షణే. ౨౧

సీతాఽపి చరణా న్తాసా ముపసఙ్గృహ్య దుఃఖితా,
శ్వశ్రూణా మశ్రుపూర్ణాక్షీ సా బభూ వాగ్రతః స్థితా. ౨౨
తాం పరిష్వజ్య దుఃఖార్తాం మూతా దుహితరం యథా,
వనవాసకృశాం దీనాం కౌసల్యా వాక్య మబ్రవీత్. ౨౩

చియు నామసస్సు దుఃఖంబుచే జేయుక్రియలు గాఁ బగులకున్నదే? ౧౪

పురుషుఁడు దేని నాహారముగా నొనుచున్నాఁడో యతని దేవతల కును ఆదేయాహారము అను సత్యార్థ ప్రతిపాదకమును లోకప్రసిద్ధంబునను నీస్మృతిమూర్తిను నాబుద్ధి స్మరించుచున్నది. అని కౌస్య దశరథుని భార్య లతోఁ జెప్పినది. ౧౫

ఆదశరథుని భార్యలందఱు ఆల్లు నఁ దుఃఖిత్తులై రోదనంబు చేయుచున్న కౌసల్యను మంచినూఁబులందేల్చి యూఱిం దీసుకొనిపోయి యూశ్రమంబున స్వర్గమునఁనుండినచ్చి దేవతలలె నున్నరాముని జూచిరి. ౧౬

కౌస్య మొదలగుతల్లులు రాముఁడు సమస్తభోగంబులను విడిచి అర ణ్యంబు నుండుటనుజూచి ఎముఁ దుఃఖితుఁడై మహోగ్ర కలుగునటు రోద నంబుసేయుచు కన్నీళ్లు విడిచిరి ౧౭

అంత పురుషశ్రేష్ఠుఁడును సత్యప్రతిజ్ఞుఁడు ఎగురాముఁడు లేచి సవిన యంబుగా తల్లులకందఱకును సాష్టాంగనమస్కారములు గావించెను. ౧౮

వెడందపక్ష్మాలుగల కౌసల్యాదులను తమము సాష్టాంగముగ నమస్కా రించిన రాముని పిఱుపెనుండు గుప్పుమ హృదుపులైన వ్రేళ్లగల సుఖస్పర్శం బులను సుందరహస్తంబుచేఁ దుడిచిరి ౧౯

లక్ష్మణుఁ డు తల్లులందఱుం జూచి దుఃఖితుఁడై రాముఁడు నమ స్కరించియయినపిమ్మట దానును సభక్తికముగా నమస్కారము గావించెను.

ఆదశరథభార్యలందఱు గాముని నాదరించినవిధంబునఁ దశరథపు త్రుండును మంగళకరంబులను లక్షణంబులతోఁ గూడినవాఁడునను లక్ష్మణు నింగూడ నాదరించిరి. ౨౧

అంత సీతాదేవియు దుఃఖంబుచఁ గన్నీళ్లొలికించుచు అత్తలకు నమ స్కరించి వారలముందట నిలువఁబడి యుండినది. ౨౨

కౌసల్యాదేవి ఏవనవాసంబునంజేసి కృశగాత్రయై దీనయైపరమదుఃఖిత యయియున్న సీతను తల్లికోమార్తెను కవుఁగిలించుకొన్నట్లు కవుఁగిలించుకొని యిట్లని చెప్పెను. ౨౩

విదేహరాజస్య సుతా సుషా దశరథస్యచ,
రామపత్నీ కథం దుఃఖం సంప్రాప్తా విజనే. ౨౯

పద్మ పూతపలాశాక్షం పరిక్లిష్ట మివోత్పలమ్,
కాఞ్చనం రజసా ధ్వస్తం క్లిష్టం చన్ద్ర మివాంబుదైః. ౩౫
ముఖం తే ప్రేక్ష్య మాం శోకో బహు త్వయ్యేవ వాశ్రయమ్,
భృశం మనసి వైదేహీ! వ్యసనాదణిసమ్భ వః. ౩౬

బ్రువన్త్యా మేవ మార్యాయాం జనన్యాం భరతాగ్రజః,
పాదా వాసాద్య జగ్రాహ వసిష్ఠస్య చ రాఘవః. ౩౭

పురోహిత స్యాగ్నిసమస్య వై తదా
బృహస్పతే రిన్ద్ర ఇ వామరాధిపః,
ప్రగృహ్య పాదౌ సుసమృద్ధతేజస
స్సహైవ తే నోపవివేశ రాఘవః. ౩౮
తతో జఘన్యం సహితైత్య సర్వతు స్త్రిభిః
పురప్రధానై శ్చ సహైవ సైనికైః,
జనేన ధర్మజ్ఞతమేన ధర్మవా
నుపోపవిష్టో భరతస్తదాఽగ్రజమ్. ౩౯
ఉపోపవిష్ట స్తు తదా స ధైర్యవాం
స్తపస్వివేషేణ సమీక్ష్య రాఘవమ్,
శ్రియా జ్వలన్తం భరతః కృతాఞ్జలి
ర్యథా మహేన్ద్రం ప్రయతః ప్రజాపతిమ్. ౪౦
కి మేష వాక్యం భరతోఽద్య రాఘవం
ప్రణమ్య సత్కృత్య చ సాధు వక్ష్యతి,

జగత్ప్రకమహారాజుకూఁతుఁగును, దశరథమహారాజుకోడలును, రామునిభార్యయుఁగను నీసీతాదేవి నిర్జనంబగు నరణ్యంబున నిట్లు దుఃఖింపవలసి వచ్చిన దేల? ౨౪

సీతాదేవీ! ఎండకు వాడిన కమలంబునలె నలంగిన కలువయుంబోలె గుమ్ముచేఁ గప్పఁబడిన బంగారముంబోలె మేఘావృతంబగు చంద్రబింబంబు పగిది కాంతిహీనంబయియున్న నీముఖంబుఁ జూచుచేఁ గట్టెలు మున్నగు వాని నగ్ని దహించునట్లు నన్ను దుఃఖంబు మిక్కిలియు దహించుచున్నది. అని కౌసల్యాదేవి సీతింజూచి చెప్పినది. ౨౫ ౨౬

ఇట్లు కౌసల్యాదేవి దుఃఖితయయి చెప్పుచుండఁగా భరతాగ్రజుఁడగు రాముఁడు కౌసల్యయొద్దకుఁబోయి యాబిడతను వసిష్ఠమహాముననికి నమస్కారము గావించెను. ౨౭

అప్పుడు రాముఁడు దేవేంద్రుఁడు బృహస్పతికి నమస్కరించునట్లు అగ్నిహోత్రంబునకు సరివచ్చువాఁడును మహాప్రభావుఁడు నగు వసిష్ఠమహాముననికి నమస్కారంబు గావించి యాయనతోఁగూడనే కూర్చుండెను. ౨౮

అంత నారాముపసిష్ఠులు కూర్చుండినపిమ్మట ధార్మికుఁడగు భరతుఁడు మంత్రులను బురప్రధానులను సైనికులను బరమధార్మికులగు జనులనుంగూడి రామునకు సమీపంబునం గూర్చుండెను. ౨౯

మహాపరాక్రమశాలియగు భరతుఁడు అట్లు రాముని సమీపంబునం గూర్చుండి తపస్వివేసంబునను మహాకాంతిం దేజరిల్లుచున్న రాముని దివ్యరూపంబుఁ బొడగని యాతనియెదుట బ్రహ్మదేవునియెదుట దేవేంద్రుఁడుం బోలెఁ జేమోడ్పుగీలించియుండెను. ౩౦

"ఇఁక భరతుఁడు రామునకు నమస్కారంబు గావించి సత్కారపూర్వకంబుగా నేమిచెప్పును?" అని యప్పు డచ్చటనున్న జనుల కందఱకుఁ

ఇతీవ తస్యార్యజనస్య తత్త్వతో
బభూవ కౌతూహల ముత్తమం తదా. 30
స లక్ష్మణ స్సత్యధృతి శ్చ లక్ష్మణో
మహానుభావో భరత శ్చ ధార్మికః,
వృతాః సుహృద్భి శ్చ విరేజు రధ్వరే
యథా సదస్యై స్సహితా స్త్రయోఽగ్నయః. 31

ఇతి శ్రీమదయోధ్యాకాణ్డే ష్ట్యుత్తరశతతమ స్సర్గః.

చతురుత్తరశతతమ స్సర్గః.

తం తు రాము స్సమాజ్ఞాయ భ్రాతరం గురువత్సలమ్,
లక్ష్మణేన సహ భ్రాత్రా ప్రష్టుం సముపచక్రమే. 1

కి మేత దిచ్ఛేయ మహం శ్రోతుం ప్రవ్యాహృతం త్వయా,
యస్మా త్త్వ మాగతో దేశ మిమం చీరజటాజినీ. 2

కిన్నిమి త్త మిమం దేశం కృష్ణాజినజటాధరః,
హిత్వా రాజ్యం ప్రవిష్ట స్త్వం తన్మమం వక్తు మర్హసి. 3

ఇత్యు క్తస్తు కైకయీపుత్త్రః కాకుత్స్థేన మహాత్మనా,
ప్రగృహ్య బలవ దూభయుః ప్రాఞ్జలి ర్వాక్య మబ్రవీత్. 4

ఆర్యం తాతః పరిత్యజ్య కృత్వా కర్మ సుదుష్కరమ్,
గత స్స్వర్గం మహాభాగ్యుః పుత్త్రశోకాభిపీడితః. 5

గౌతుకంబు గలిగియుండినది. 30

సత్యమయిసధైర్యముగల రాముఁడు మహానుభావుఁడగు లక్ష్మణుఁడును ధార్మికుఁడగు భరతుఁడును వీరు ముఫ్ఫురును స్నేహితులం గూడినవారలయి యాగంబున సదస్యులతోఁగూడిన త్రేతాగ్నులుంబోలె నెంతయుం బ్రకాశించిరి. 31

ఇది నూటమూఁడవసర్గము.

నూటనాలవసర్గము

రాముఁడు జటాధారిణరాజ్యత్యాగులచే భరతుఁడు తనయం దధికభక్తిగలవాఁడె యని యెఱింగి తమ్ముఁడగు లక్ష్మణునితోఁ గూడి ఆతని నిట్లని యడిగెను. 1

నీవు జటలు దాల్చి నారచీరలు గట్టుకొని కృష్ణాజినము ధరించి యీయారణ్యంబున కలవచ్చినావు? యింగుమఁ గారణమేమి? నీవు చెప్పఁగా వినవలెనని యున్నాను? చెప్పుము. 2

నీవు రాజ్యంబు విడిచి కృష్ణాజినంబును జటలను ధరించి యీయరణ్యంబున కేలవచ్చినావు? అదంతయు సవిస్తరముగాఁ జెప్పుము. అని రాముఁడు భరతుని అడిగెను. 3

అంత మహాత్ముఁడగు రాముఁడు మరల భరతుని బలాత్కారంబునం గ్రుచ్చి కవుఁగిలించి యిట్లు పృచ్ఛింపఁగానే భరతుఁడు చేమోడ్పుగీలించి యిట్లని చెప్పెను. 4

మహాభాగుఁడగు మనతండ్రి దశరథమహారాజు ని న్నడవికిఁ బంపి యిట్లు దుష్కరంబగు కార్యంబు గావించి పుత్రదుఃఖంబు సహింపఁజాలక స్వర్గంబునొందెను. 5

స్త్రియా నియుక్తః క్రై కేయ్యా మమ మాత్రా పరన్తప!,
చకార సుమహా త్సాప మిద మాత్మ్యయశోహరమ్. ౬

సా రాజ్యఫల మప్రాప్య విధవా శోకకర్శితా,
పతిష్యతి మహాఘోరే నిరయే జననీ మమ. ౭

ఆర్య మే దానభూతస్య ప్రసాదం కర్తు మర్హసి,
అభిషిఞ్చస్వ చాద్యైవ రాజ్యేన మధువా నివ. ౮
ఇమాః ప్రకృతయ స్సర్వా విధవా మాశర శ్చ యాః,
త్వత్ప్రకాశ మనుప్రాప్తాః ప్రసాదం కర్తు మర్హసి. ౯

త దానుపూర్వ్యా యుక్తం చ యుక్తం చాత్మని మానద!,
రాజ్యం ప్రాప్నుహి ధర్మేణ సకామా న్సుహృదః కురు. ౧౦

భవ త్వవిధవా భూమి స్సమగ్రా పతినా త్వయా,
శశినా విమలే నేవ శారదీ రజనీ యథా. ౧౧
ఏభి శ్చ సచివై స్సార్ధం శిరసా యాచితో మయా,
భ్రాతు శ్శిష్యస్య దాసస్య ప్రసాదం కర్తు మర్హసి. ౧౨
తదిదం శాశ్వతం పిత్ర్యం సర్వం ప్రకృతిమణ్డలమ్,
పూజితం పురుషవ్యాఘ్ర! నాతిక్రమితు మర్హసి. ౧౩

ఏవ ముక్త్వా మహాబాహు స్సౌమ్యః కై కయీసుతః,
రామస్య శిరసా పాదౌ జగ్రాహ విధివ త్పునః. ౧౪

శత్రుఘ్నులం దపింపఁజేయుఁగట్టి రాముఁడా! స్త్రీయగు నాతల్లి కైకేయి ప్రేరించిన మాత్రానఁ దశరథుఁడు తనకీర్తియంతయు నశించుఁగట్లు మహాపాపంబు గావించినాఁడు. ౬

అట్టిమహాపాపిష్ఠురాలగు నాతల్లి కైకేయి, తాను గోరినరాజ్యంబు నొందకయే విధవయయి పరమదుఃఖితయయి పరమభయంకరంబగు నరకంబు నొందఁగలదు. ౭

అట్టిమహాపాపిష్ఠుఁడనగు దాసుఁడనయిన నాయం దనుగ్రహాంబుంచుము.

ఇప్పుడెనీవు దేవేంద్రుఁడుంబోలెరాజ్యంబునఁబట్టాభిషిక్తుఁడవగుము ఈప్రజలును విధవలగు తల్లు లందఱును నీయొద్దకు వచ్చియున్నారు; కావున ననుగ్రహింపుము. ౯

మనవంశమువారి గౌరవంబుఁ గాపాడుఁగట్టి రాముఁడా! జ్యేష్ఠక్రమంబునను యోగ్యతవలననను నీకుఁ దగియుండు రాజ్యంబును ధర్మంబున ంగీకరించి స్నేహితుల నందఱ సంతుష్టులం గావింపుము. ౧౦

నీర్మలుఁడగు చంద్రునిచేత శారదారాత్రియుంబోలెఁ బెనిమిటివగు నీచేత భూమి వైధవ్యము విడుచుఁగాక. ౧౧

నేనును మంత్రులును అందఱమును శిరసా యాచించుచున్నాము. తమ్ముఁడును శిష్యుఁడును దాసుఁడును అగు నాపై ననుగ్రహంబుంచుము.

పురుషశ్రేష్ఠుఁడవగు రాముఁడా! పరంపరాగతులును తండ్రితాతల నాటినుండి పూజితులు నగు నీమంత్రులు ముస్సగువారల నందఱను విడకంర్తవ్యముగాఁ జెప్పుమాట సతిక్రమింపకుము. అని భరతుఁడు రామునకుం జెప్పెను. ౧౩

మహాబాహుఁడగు కైకేయికొడుకు భరతుఁడు ఈప్రకారముఁ జెప్పి కన్నీరొలుక ముదల రామునిపాదంబులు శిరంబుసోఁక సాష్టాంగముగ నమస్కరించెను. ౧౪

తం తు తథా మితప్రజ్ఞం నిశ్శ్వసన్తం పునఃపునః,
భ్రాతరం భరతం రామః పరిష్వజ్యేదమబ్రవీత్. ౧౫
కులీన స్త్వత్సమ్పన్న స్తేజస్వీ చరితవ్రతః,
రాజ్యహేతోఃకథం పాపమాచరేత్త్వద్విధో జనః. ౧౬

న దోషం త్వయి పశ్యామి సూక్ష్మమప్యరిసూదన!,
న చాపి జననీం బాల్యాత్త్వం విగర్హితుమర్హసి. ౧౭

కామకారో మహాప్రాజ్ఞ! గురూణాం సర్వదాఽనఘ!,
ఉపపన్నేషు దారేషు పుత్రేషు చ విధీయతే. ౧౮

నయ మస్మా యదా లోకే సంఖ్యాతా స్సాధ్వ్యా! సాధుభిః,
భార్యాఃపుత్రాశ్చ శిష్యాశ్చ త్వమనుజ్ఞాసు మర్హసి. ౧౯

వనే వా చీరవసనం సౌమ్య! కృష్ణాజినామ్బరమ్,
రాజ్యే వాఽపి మహారాజో నూనం వాసయితుమీశ్వరః. ౨౦

యావత్పితరి ధర్మజ్ఞే గౌరవం లోకసత్కృతమ్,
తావద్ధర్మభృతాం శ్రేష్ఠ! జనన్యామపి గౌరవమ్. ౨౧
ఏతాభ్యాం ధర్మశీలాభ్యాం వనం గచ్ఛేతి రాఘవ!,
మాతాపితృభ్యా ముక్తోఽహం కథ మన్య త్సమాచరేత్. ౨౨
త్వయా రాజ్య మయోధ్యాయాంప్రాప్తవ్యం లోకసత్కృతమ్,
వస్తవ్యం దణ్డకారణ్యే మయా వల్కలవాససా ౨౩

అంత రాముఁడు అట్లు నిట్టూర్పులు నిగుడించుచు మత్తమాతంగసదృశుఁడగు తమ్ముని భరతునిం గవుఁగిలించుకొని యీమాటం బెప్పెను. ౧౫

సత్కులప్రసూతుఁడవును బలలవంతుఁడవును శూరుఁడవును బెక్కు మహావ్రతంబులు నాచరించినవాఁడవు గాన నీవంటిసత్పురుషుఁడు తుచ్ఛం బగు రాజ్యముకొఱకై యిట్టిపాపకార్య మెట్లు చేయును? ౧౬

పగవాఁడ్రంజంపునట్టి భరతుఁడా! నీయందు నే నెంతమాత్రము కపటమున్నట్టుఁ దలంపఁబోను. నీవు పిన్నతనమువల్లఁ బూజ్యురాలగు తల్లిని దూషించుచున్నావు. అది నీకు యుక్తము కాదు. ౧౭

పాపరహితుఁడవును మహాప్రాజ్ఞుఁడవు గాన భరతుఁడా! ఎల్లప్పుడును గురుజనంబులు శిక్షల్సెయ్యుట తగు దారాపుత్రులయందు నిచ్చవచ్చినట్లు నియమించుట సహజము. ౧౮

సౌమ్యుఁడవగు భరతుఁడా! లోకమునందు సాధువులచేత భార్యాపుత్రులు శిష్యులును ఎల్లప్పుఁడు బహుగురో మునమును నిదశరథున కట్టిగాన మము నీవు నెఱుంగవలయును. ౧౯

సౌమ్యుఁడవగునోయి భరతుఁడా! నిగ్రహానుగ్రహసమర్థుఁడగు దశరథుఁడు గృష్ణాజినము గట్టుబట్టగాను, నారచీర యుత్తరీయముగాను గలవస్త్ర డవియందుఁగాని సుఖార్హాంబగు రాజ్యముంగాఁగాని ఏసీమచుండునట్లో నర్పటకు సమర్థుఁడు. ౨౦

భర్తృవైత్తలో మేటివగు భరతుఁడా! భర్తృశుశ్రూషణము తండ్రియంగులో కస్తుత్యంబగు గారవం బెంతటిదో దల్లియంగు నంతటిగౌరవం బుంచవలెను.

ఓభరతుఁడా! భర్తృత్వులగు మనతలిదండ్రులచేఁ నీ వరణ్యంబునకుఁ బొమ్మని యాజ్ఞాపింపఁబడిన నే నిప్పుడు వేరువిధంబుగ నెట్లు సేయుదును? ౨౧

భరతుఁడా! నివయోధ్యం జేరి శ్లాఘ్యంబగు రాజ్యంబుఁ బరిపాలింపుచుండవలెను. నేను నారచీర ధరించికొని దండకారణ్యమునందు వాసముఁ జేయుచుండవలెను. ౨౨

ఏవం కృత్వా మహారాజో విభాగం లోకసన్నిధౌ,
వ్యాదిశ్య చ మహాతేజా దివం దశరథో గతః. ౨౪
స చ ప్రయాణం ధర్మాత్మా రాజా లోకగురు స్తవ,
పిత్రా దత్తం యథాభాగ ముపభోక్తుం త్వ మర్హసి. ౨౫

చతుర్దశ సమా సౌమ్య! దణ్డకారణ్య మాశ్రితః,
ఉపభోక్ష్యే త్వహం దత్తం భాగం పిత్రా మహాత్మనా. ౨౬

య దబ్రవీ న్మాం నరలోకసత్కృతః
పితా మహాత్మా విబుధాధి పోపమః,
త దేవ మన్యే పర మాత్మనో హితం
న సర్వలో కేశ్వరభావ మప్యహమ్ ౨౭
ఇతి శ్రీమదయోధ్యాకాణ్డే చతుర్ధిక శతతమ స్సర్గః. ౧౦౪.

ష ష్ట్యు త్త ర శ త త మ స్స ర్గః.

తతస్తు పురుషసింహానాం వృతానాం తైస్సుహృద్గణైః,
శోచతా మేవ రజనీ దుఃఖేన వ్యత్యవర్తత. ౧

రజన్యాం సుప్రభాతాయాం భ్రాతర స్తే సుహృద్వృతాః,
మన్దాకిన్యాం హుతం జప్యం కృత్వా రామ ముపాగమన్. ౨

తూష్ణీం తే సముపాసీనా న కశ్చి త్కించి దబ్రవీత్,
భరత స్తు సుహృన్మధ్యే రామం వచన మబ్రవీత్. 3

సౌమ్యేయం మామికా మాతా దత్తం రాజ్య మిదం మమ,
తద్దదామి తవ వై వాహం భుఙ్క్ష్వ రాజ్య మకణ్టకమ్. ౪

మహాపరాక్రమశాలియు మహారాజుడు నగు తండ్రిదశరథుఁడు ప్రజలసముత్కమునం దిట్లువిభాగ మేర్పరచియాజ్ఞయొసంగి స్వర్లోకంబునొందెను.

లోకగురుడును భర్తృడును రాజు నగు నాదశరథుఁడు నీకుం బ్రమాణంబు గావున నీవు యథాభాగంబుగఁ దండ్రిచే నియ్యఁబడిన రాజ్యము ననుభవించుటకుం దగుదువు. 2½

సౌమ్యుడవగు భరతుఁడా! నేను దండకారణ్యంబునఁ బదునాలుగు సంవత్సరంబు లుండి సుహృత్తుఁడైన మనతండ్రి యగు దశరథమహారాజుచేత నియ్యఁబడినభాగము ననుభవింపఁగలవాఁడను. 2½

సకల జనంబులకు స్తోత్రపాత్రుఁడును, ఇంద్రునితో సమానుఁడును మహానుభావుఁడు గు నాతండ్రి దేనిని యాజ్ఞాపించి యున్నాఁడో అది యే నాకు ముఖ్యముగా శ్రేయస్కరముగాని సకలలోకములం బరిపాలించుటయైనను నాకు శ్రేయస్కరమును హితమును గాదని రాముఁడు చెప్పెను.

ఇది నూటనాలుగవసర్గము.

నూటయయిదవసర్గము.

అట్లు పురుషశ్రేష్ఠులగు నారామలక్ష్మణభరతులు స్నేహితులతోడంగూడి దుఃఖించుచుండఁగానే యారాత్రి గడచినది. 1

అంత రాత్రిగడచి సూర్యోదయం బయినపిమ్మట ఆతోఁబుట్టువులు వారలస్నేహితులును మందాకినీనదియందు నారలు ప్రాతఃకాలజపహోమంబులం గావించుకొని రాముని సమీపంబుఁ జేరిరి. 1

ఆస్థానము వారలందఱు చూచుకయి కూర్చుండియుండిరి. ఒకఁడును ఒకమాటనైనను చెప్పఁడయ్యె. అంత భరతుఁడు మాత్రము సుహృన్మధ్యంబునం రాముండిట్లాచి యీమాటం బెల్పెను. 3

నీవు నాతల్లిని గౌరవించినావు. నాకు యీరాజ్యంబు నొసంగితివి. ఇఁక నేను ఆరాజ్యమును మరల నీకే యిచ్చెదను అంగీకరించి యేవిధమైన శత్రుబాధయు లేకుండుటవలన నతిసుఖకరంబగు నీరాజ్యంబునంతయు యథేచ్ఛమయి ననుభవింపుము. 8

మహా తేజా వామ్బువేగేన భిన్న స్సేతు ర్జలాగమే,
దురావారం త్వదన్యేన రాజ్యఖణ్డ మిదం మహత్. ౫

గతిం ఖర ఇ వాశ్వస్య తార్క్ష్య స్యేవ పతత్రిణః,
అనుగన్తుం న శక్ష్యామి గతిం తవ మహీపతే!. ౬

సుజీవం నిత్యశ స్తస్య యది పర్యుపజీవ్యతే,
రామ! తేన తు దుర్జీవం యది పరా నుపజీవతి. ౭

యథా తు రోపితో వృక్షో పుష్పేణ ఫలహేతునా,
హ్రస్వకేన దురారోహో మహాస్కన్ధో మహాద్రుమః. ౮
స యదా పుష్పితో భూత్వా ఫలానీ న విదర్శయేత్,
సతాం నానుభవే త్ప్రీతిం యస్య హేతోర్ధ ప్రరోపితః. ౯
ఏషోపమా మహాబాహో! త మర్థం వేత్తు మర్హసి,
యదిత్వ మస్మా న్నృషభో భర్తా భక్తా న్న బాధి హి ౧౦

త్రాణయ స్వాం మహారాజ! పత్నీ న్నప్రాకృ శ్చ సర్వశః,
ప్రతపన్త మి వాదిత్యం రాజ్యే స్థిత మరిన్దమమ్. ౧౧

త మానయానే కాకుత్స్థ! మాతా సర్దన్తు కుఞ్జరాః,
అనఘి పురగతా నార్యో నన్దన్తు సుసమాహితాః. ౧౨

వర్షాకాలంబున మహాజలవేగముచేఁ దెగిన నీటికట్టం గట్టుటకు నెవరికి యుం నలి కాదుగదా! అట్లు యీగొప్పరాజ్యమును వహించుట మిక్కి_లియు కష్టము. అందుకు నీవు తక్క_ మఱియొక్కఁడును సమర్థుఁడుకాఁడు. ౫

భూనాయకుఁడవగు రాముఁడా! సుష్టమువలె గాడిదె సగ్గంబాలదు. సాధారణపక్షి గరుత్మంతుఁడుంబోలె నాకాశంబున నెగురంజాలదు. అట్లు నీగమనము సనుసరించుటకునాకు శక్తిలేదు. ౬

రాముఁడా! ఎవ్వనిచేత నెక్కు_జనులు జీవించున్నారో ఆతని బ్రతుకు మంచిది. ఇతరుల నాశ్రయించి జీవించువాని బ్రతుకు మాత్రము మిక్కి_లియు నీచమయినది. ౭

మహాబాహుఁడవగు రాముఁడా! ఒ_నొకపురుషుఁ_ విత్తెసము నాటి నీళ్లుపోసి పెంచి కష్టపడఁగా నావృక్షము కొంతకాలమునకు పొట్టి వాఁడ్రు కొరోహింప సశక్యమగునట్లు చువోస్_ంధాదులతోఁగూడి పెద్ద వృక్షమై కాలంబుసఁ బుష్పించి ఫలంబు లొసంగకుండునేని దాని నాటిన వాని కభీష్టసిద్ధిగాక దానికిఁజేసిన కష్టంబంతయు వ్యర్థంబగునుగదా! ఇది యుపమానము. అట్లు అధిక్షఁడవయ్యు మాకు ధర్మనయ్యు నీవు పట్టాభిషేకం బంగీకరించి భృత్యులమగు మమ్ముం బాలింపనేని, ఆవృక్షమునుబెంచినవానికష్టము వ్యర్థమైనట్లు నీవలన రాజ్యఫలానాగులగునని కోరి నిన్ను జిన్ననాట నుండి యెంతో కష్టంబుం బెంచిన నితండ్రి దశరథుని పాటంతయు వ్యర్థమగునని యేఱుంగుము ౮-౧౦

మహారాజుఁడవగు రాముఁడా! శత్రువులు నడంగఁ_ద్రొక్కఁ_ంజాలిన నీవు రాజ్యంబునఁ బట్టాభిషిక్తుఁడవయి నూర్యుఁడుంబోలె వెలుంగుచుండఁగాఁ బౌరులు దనివిదీర నిన్నుఁజూచి సంతసింపఁగలరు. ౧౧

రాముఁడా! మదపుటేనుంగులు నీవెంబడివచ్చుచు సంతోషంబొనగర్జించుచుండునుగాక! మఱియు నంతఃపుర స్త్రీలందఱును దుఃఖంబును విడిచి సంతోషింతురుగాక! ౧౨

తస్య సాధ్వీ త్వమన్యన్త నాగరా వివిధా జనాః,
భరతస్య పద శ్రుత్వా రామం ప్రత్యనుయాచతః. ౧౩
త మేవం దుఃఖితం ప్రేక్ష్య విలపన్తం యశస్వినమ్,
రామః కృతాత్మా భరతం సమాశ్వాసయ దాత్మవాన్. ౧౪

నాఽత్మనః కామకారోఽస్తి పురుషోఽయ మనీశ్వరః,
ఇత శ్చేతరత శ్చేచ్ఛం కృతాన్తః పరికర్షతి. ౧౫
సర్వే క్షయాన్తా నిచయాః పతనాన్తా స్సముచ్ఛ్రయాః,
సంయోగా విప్రయోగాన్తా మరణా న్తం చ జీవితమ్. ౧౬

యథా ఫలానాం పక్వానాం నాన్యత్ర పతనా ద్భయమ్,
ఏవం నరస్య జాతస్య నాన్యత్ర మరణా ద్భయమ్. ౧౭

యథాఽగారం దృఢస్థూణం జీర్ణం భూత్వాఽవసీదతి,
తథైవ సీదన్తి నరా జరామృత్యువశంగతాః. ౧౮
అత్యేతి రజనీ యాతు సా న ప్రతినివర్తతే,
యా త్వేవ యమునా పూర్ణా సముద్ర ముదకాకులమ్. ౧౯
అహోరాత్రాణి గచ్ఛన్తి సర్వేషాం ప్రాణినా మిహ,
ఆయూంషి క్షపయ న్త్యాశు గ్రీష్మే జలమి వాంశవః. ౨౦

ఆత్మాన మనుశోచ త్వం కిం మన్య మనుశోచసి,
ఆయు స్తే హీయతే యస్య స్థితస్య చ గతస్య చ. ౨౧

నానావిధములగు పౌరజనులందఱు అట్లు రామునిఁ బ్రార్థించుచున్న భరతుని మాటను విని సాధువాదంబులం బ్రశంసించిరి. ౧౩

బుద్ధిమంతుఁడును ధైర్యవంతుఁడునగు రాముఁడు అట్లు తనప్రార్థన సంగీకరింపకుండుటవలన గుఃఖితుఁడై రోదనంబు సేయుచున్న కీర్తిమంతుఁడగు భరతుండుఁ చి యిట్లని యాశ్వాసించెను. ౧౪

పురుషుఁడు స్వతంత్రుఁ (కాఁడుకావున యిచ్చచొప్పున నడచుటకు లేదు; పురుషుఁ డైవము ఇటు అటు ఆకర్షించుచున్నది. ౧౫

ధనసంచయములు ఎంతగూర్చినను ఎట్లయినను తుదకు నాశముఁ బొందకమానదు ఉచ్ఛ్రితస్థానమును బొందినవారలు పతనమును బొందవలసిన దేకాని వేఱుగాదు. భార్యాపుత్రమిత్రాదులసంబంధము ఎంతకాలమున కుఁగాని విరహము నొందింపకమానదు. అట్లు జనమునొందినవాఁడు అవశ్యము మరణమునొందును. ౧౬

చక్కఁగఁ బండినఫలమునకు చెట్టునుండి తునిసిపడుటకన్న వేఱు భయము లేనట్లు జననము నొందినవానికి మరణంబు నొందుటకన్న వేఱు భయము లేదు. ౧౭

ద్వృష్టస్తంభంబులు గలగృహంబు జీర్ణమయి నశించునట్లు మనుష్యులును జరామృత్యువశంగతులయి నాశము నొందుదురు. ౧౮

గడచినరాత్రి మరల నెంతేమాత్రము రాదు; ఏటిప్రవాహము సముద్రమునుబొంది మరల రాదుగదా! ౧౯

వేసంగికాలంబున సూర్యునికిరణంబులు జలమును బీల్చునట్లు గడచిపోవునట్టి యహోరాత్రములు ప్రాణులయాయుస్సును నశింపఁజేయుచున్నవి. ౨౦

నీవు లేచినను పండినను నీయాయుస్సు క్షీణించుచున్నదే! నిమ్మఁజూచియే నీవు దుఃఖించుకొనుము; నీగతియెయిట్లుండ నితరులఁజూచి దుఃఖించెదవేల? ౨౧

స్నేహేన మృత్యుర్వ్రజతి సహ మృత్యుర్నిషీదతి,
గత్వా సుదీర్ఘమధ్వానం సహ మృత్యుర్నివర్తతే. ౨౨

గాత్రేషు వలయః ప్రాప్తాశ్చేష్టితా శైత్యమేవ చ,
జరయా పురుషో జీర్ణః కిం హి కృత్వా ప్రభావయేత్. ౨౩

నన్ద న్త్యుదిత ఆదిత్యే నన్ద న్త్యస్తమితే రవౌ,
ఆత్మనో నావబుధ్యన్తే మనుష్యా జీవితక్షయమ్. ౨౪

మృత్యు ర్నయతి మాదాయ పూర్వాహ్ణే వాపరాహ్ణికమ్,
యదేవ కురుతే కర్మ తదేవ నిధనాయ చ. ౨౫

యథా కాష్ఠం చ కాష్ఠం చ సమేయాతాం మహార్ణవే,
సమేత్య చ వ్యపేయాతాం కాలమాసాద్య కంచన. ౨౬
ఏవం భార్యాశ్చ పుత్రాశ్చ జ్ఞాతయశ్చ వసూని చ,
సమేత్య వ్యవధావన్తి ధ్రువో హ్యేషాం వినాభవః. ౨౭

నాత్ర కశ్చిద్యథాభావం ప్రాణీ సమభివర్తతే,
తేన తస్మిన్న సామర్థ్యం ప్రేత స్యాన్వనుశోచతః. ౨౮

యథా హి సార్థం గచ్ఛన్తం బ్రూయా త్కశ్చి త్పథి స్థితః,
అహం మ ప్యాగమిష్యామి పృష్ఠతో భవతా మితి. ౨౯

మనుష్యుఁడు పోవునప్పుడు మృత్యువును గూడనే పోవుచున్నది; కూర్చుండునప్పుడు కూడనే కూర్చుండును, అట్టి మనుష్యుఁడు బహుదూరము పోయివచ్చినను మృత్యువు కూడనే పోయివచ్చును; కావున మృత్యువును దప్పించుకొనలవిగాదు. 31

దేహమంతయు మడతలు పడినది; వెండ్రుకలన్నియుఁ దెల్లనైనవి; ఇట్లు మిసలితనమునొంది పురుషుఁడైనపిమ్మటఁ బురుషుఁడేమియుపాయముచేయఁగలఁడు? కావున యీవనమునే యాత్మవిచారము చేయవలసినది. 32

మనుష్యులు సూర్యుఁడుదయింపఁగానే యర్ఘ్యార్ఘనసమయము వచ్చినదిగదా యని సంతోషముగొందెదరు; సూర్యుఁడస్తమించినపుడు కామోపభోగకాలము వచ్చినదిగదా యని సంతోషించెదరు; ఎవ్వరును ఆట్లు సూర్యోదయాస్తమయములచేఁ దమ యాయుస్సు నశించుచున్నదని యెఱుంగరు. 33

ఋతువులు అతిక్రమింప నతిక్రమింపఁ బ్రాణులకు ఆయుస్సు నశించుచున్నది; ఇదిచెలియొక ఒకఋతువుపోయి క్రొత్తక్రొత్తఋతువువచ్చినప్పుడెంతయు దుఃఖించుటను మాని సంతోషంబు నొందుచున్నారు. 34

మహాసముద్రంబున రండుకొయ్యలు ఏకటి నొకటి చేరియుఁ గొంతకాలమునకు విడివడినట్లు భార్యలును బుత్రులును బంధువులును ధనాదులును అందఱును కొంతకాలము ఒకరితోనొకరుసంబంధించి యటుపిమ్మటవిడిపోవుదురు; వీరలకు సంబంధములేకుండుట నిత్యముగాని సంబంధ మెంతమాత్రము నిత్యముగాదు. 35,36

ఈలోకంబున నేప్రాణియుఁ దన యిచ్చచొప్పున నడచుకొనుటకు శక్తుఁడుకాఁడు. కావున మృతిబొందినవానింగుఱించి యెంత దుఃఖించిననువాని మరల బ్రతికింప నలవిగాదు. 37

దారిం బోవుచున్న బాటసారులగుంపుంజూచి పయినమయి దారిలోనున్నవాఁడు "నేనును మీవెంబడివచ్చెదను" అనిచెప్పి వారల వెంబండించి

ఏవం పూర్వైర్నృపతిభిర్మార్గః పితృపితామహైః ధృతిమాన్,

తమాపన్నమకథం శోచే దృష్యస్య నాస్తి వ్యతిక్రమః. 29

వయసశ్చ పరిమాణస్య స్రోతసో వానివర్తినః,
ఆత్మా సుఖే నియోక్తవ్య స్సుఖభాజశ్చ ప్రజాః స్మృతాః. 30

ధర్మాత్మా సతుభిః కృత్స్నైః క్రతుభిశ్చాప్తదక్షిణైః,
భూతపూర్వో గత స్స్వర్గం పితా నః పృథివీపతిః. 31
భృత్యానాం భరణాత్సమ్యక్ ప్రజానాం పరిపాలనాత్,
అర్థదానాచ్చ ధర్మేణ పితా నస్త్రిదివం గతః. 32

కర్మభిస్తు శుభైరిష్టైః క్రతుభిశ్చాప్తదక్షిణైః,
స్వర్గం వసగతః ప్రాప్తః పితా నః పృథివీపతిః. 33
ఇష్ట్వా బహువిధైర్యజ్ఞైర్భోగాంశ్చావాప్య పుష్కలాన్,
ఉత్తమం కాయు రాసాద్య స్స్వర్గతః పృథివీపతిః. 34
ఆయు రుత్తమ మాసాద్య భోగాన్ చ రాఘవః,
న నశోచ్యః పితా తాత! స్వర్గతస్సత్కృతస్సతామ్. 35

నజీర్ణం మానుషం దేహం పరిత్యజ్య పితా హి నః,
దైవీ మృద్ధిమనుప్రాప్తో బ్రహ్మలోకవిహారిణీమ్. 36

తం తు నైవంవిధః కశ్చి చ్ఛోచితుం మర్హతి,
తద్విధో యద్విధశ్చాసి శ్రుతివా న్బుద్ధిమత్తరః. 37

పోవ్యట్లు, ఇంతసుమున్ను పూర్వీకులచే సంపింపఁబడి తండ్రితాతలనాఁటనుండి వచ్చుచుమార్గమునే యనుసరింపవలెను. దాని నెంతమాత్రము విడువఁగూడు

ఆట్టి తిరుగులేని పూర్వులమార్గము ననుసరించి యేల దుఃఖింపవలెను? 30

ప్రవాహమువలె వయస్సు తిరుగులేక గడచిపోవుచుండును గావునఁ బరలోకసుఖసాధనమగుధర్మంబు నాచరించుచుండవలయును. అట్లు ధర్మాచరణము సేయుమానవులే మనుష్యులనంబడుదురు తక్కినవారలు మృగములు. 31

ధర్మాత్ముఁడగు మనతండ్రిదశరథమహారాజు సమస్తక్రతువులును సంపూర్ణదక్షిణలతోఁ గావించి యాపరమపుణ్యంబుచే స్వర్గంబునొందినాఁడు.

మనతండ్రిదశరథమహారాజు చక్కఁగా భృత్యులఁ బోషించుటవలనను బ్రజలం బాలించుటవలనను ధనంబు నొసంగుటవలనను ధర్మంబుసఁబన్ని దీసికొనుటవలనను స్వర్గంబునొందెను. 33

మనతండ్రిదశరథమహారాజు నానావిధసత్కర్మములు గావించియుఁ సంపూర్ణదక్షిణలతో యాగంబులుచేసియుఁ స్వర్గంబునొందెను 34

దశరథమహారాజు పెక్కుయాగంబులు గావించి పుష్కలముగా దివ్యభోగంబుల ననుభవించి పెద్దకాలము జీవించి స్వర్గమునొందెను. 35

నాయనా! పెద్దకాలము జీవించి నానావిధదివ్యభోగంబులం బుష్కలంబుగా ననుభవించి సత్పురుషులచే గౌరవింపఁబడిస్వర్గంబునొందిన మనతండ్రినిగూర్చి యెంతమాత్రము దుఃఖింపరాదు. 36

మనతండ్రి దశరథమహారాజు జీర్ణమయిన మనుష్యదేహమును విడిచి దేవదేహమునుబొంది బ్రహ్మలోకంబున విహరించుచున్నాఁడుగదా! అతనికి దుఃఖింపనేల? 37

నీవు సమస్తశాస్త్రంబులం దెలిసినవాఁడవు; మిక్కిలియుఁ బుద్ధిమంతుఁడవు; నీయట్టిపండితుఁడెవ్వఁడును దశరథమహారాజుంగుఱించి యెంతమాత్రము దుఃఖింపఁడు. 38

ఏతే బహువిధా శోకా విలాపరుదితే తథా,
వర్జనీయా హి ధీరేణ సర్వావస్థాసు ధీమతా. ౩౯
స స్వస్థో భవ మా శోచే రాజ్యాత్వా చావసతాం పురీమ్,
తథా పిత్రా నియుక్తోఽసి వశినా వదతాం వర!. ౪౦

యత్రాహా మపి తే నైవ నియుక్తః పుణ్యకర్మణా,
తత్రై వాహం కరిష్యామి పితు రార్యస్య శాసనమ్. ౪౧

న మమాపి శాసనం తస్య త్యక్తుం న్యాయ్యం మరిందమ!,
తత్త్వయాఽపి సదా మాన్యం స వై బన్ధు స్సనఃపితా. ౪౨

తదృచ్ఛ పితు రేవాహం సమ్యగ్భం ధర్మచారిణః,
కర్మణా పాలయిష్యామి వనవాసేన రాఘవ!. ౪౩
ధార్మికే ణానృశంసేన నరేణ గురుపర్తినా,
భవితవ్యం నరవ్యాఘ్ర! పరలోకం జిగీషతా. ౪౪

ఆత్మాన మనుతిష్ఠ త్వం స్వభావేన నరర్షభ!,
నిశామ్యతు శుభం వృత్తం పితు ర్దశరథస్య నః. ౪౫

ఇత్యేవ ముక్త్వా వచనం మహాత్మా
పితు ర్నిదేశ ప్రతిపాలనార్థమ్,
యయౌ యసం భ్రాతర మర్థవ చ్చ
ప్రభు ర్మహార్హా ద్విరరామ రామః. ౪౬
ఇతి శ్రీమదయోధ్యాకాణ్డే షఢుత్తరశతతమ స్సర్గః. ౧౦౬.

ఏడ్చుచు కన్నీళ్లువిడుచుట ఆట్లు బహువిధదుఃఖంబులను సమస్తావస్థలయంగును ధీరుండును బుద్ధిమంతుడు నగువాడు విడువవలయును. ౩౯

మాటలు చెప్పువారలలో శ్రేష్ఠుడవగు భరతుడా! నీవు నెమ్మదినొందియుండుము; దుఃఖింపనేలగు; పోయి యయోధ్యాపట్టణంబు బాలింపుము; ఆట్లు జితేంద్రియుడగు మనతండ్రి నీ యాజ్ఞ యొసంగియున్నాడు. ౪౦

పుణ్యకర్తుండగు మనతండ్రి దశరథమహారాజు ఏకార్యమునంగు వన్నాజ్ఞాపించియున్నాడో నేనును పూజ్యుడగు తండ్రియాజ్ఞను శిరసావహించి యాకార్యంబు గావించెదను. ౪౧

శత్రువుల నడంగదొక్కంజాలిన భరతుడా ! దశరథమహారాజాజ్ఞాపనంబు నతిక్రమించుట నాకు యుక్తముకాగు, ఆట్లు నీవును ఆయనయాజ్ఞ నెల్లప్పుడును బూజింపవలయును; ఆయన మనకు అందతిబంధువులకన్న నెక్కుబంధువు; తండ్రి. ౪౨

భరతుడా! ఆంగువలన నేను బదునాలుగుసంవత్సరంబులు వనంబున నుండి యిట్టి పరమధార్మికుడగు తండ్రియాజ్ఞను సార్థకంబు గావించెదను. పురుషశ్రేష్ఠుడవగు భరతుడా! పరలోకంబున సుఖంబు నొందగోరువాడు ధార్మికుడుగాను దయగలవాడుగాను గురువాజ్ఞాప్రకారము నడచుకొనువాడుగాను ఉండవలయును. ౪౪

పురుషశ్రేష్ఠుడవగు భరతుడా! నీవు మనతండ్రియగుదశరథుని సదాచారమంతయు మనంబున నుంచుకొని రాజ్యంబు బాలింపుము. అని రాముడు భరతునితో నెప్పెను. ౪౫

ఈప్రకారంబున మహోత్సుడును మహోసమర్థుండు నగురాముడు తన తమ్ముడగు భరతునింజూచి తండ్రియాజ్ఞ నవశ్యము పాలింపవలె ననుసార్థము ఐచ్చునట్లు ఉత్తమంబగుమాటం జెప్పి యంత నూరకుండెను. ౪౬

ఇది నూటయైదవ సర్గము.

షడుత్తరశతతమ స్సర్గః.

ఏవ ముక్త్వా తు విరతే రామే వచన మర్థవత్,
తతో మన్దాకినీతీరే రామం ప్రకృతివత్సలమ్. ౧
ఉవాచ భరత శ్చిత్రం ధార్మికో ధార్మికం వచః,

కోహి స్యా దీదృశో లోకే యాదృశ స్త్వ మరిన్దమ. ౨
న త్వాం ప్రత్యథయే ద్దుఃఖం ప్రీతి ర్వా నప్రహర్షయేత్,

సమ్మత శ్చాసి వృద్ధానాం తాంశ్చ పృచ్ఛసి సంశయాన్. ౩

యథా మృత స్తథా జీవ న్యథా సతి తథా సతి,
య స్యైష బుద్ధిలాభస్య త్పరితప్యేత కేన సః. ౪

పరావరజ్ఞో యశ్చ స్యా త్తథా త్వం మనుజాధిప!,
న ఏవం వ్యసనం ప్రాప్య న విషీదితు మర్హతి. ౫

అమరోపమస త్త్వ స్త్వం మహాత్మా సత్యసఙ్గరః,
సర్వజ్ఞ స్సర్వదర్శీ చ బుద్ధిమాం శ్చాసి రాఘవ!. ౬

న త్వా మేవంగుణై ర్యుక్తం ప్రభవాభవకోవిదమ్,
అవిషహ్యతమం దుఃఖ మాసాదయితు మర్హతి. ౭
ప్రోషితే మయి యత్పాపం మాత్రా మత్కారణా త్కృతమ్,
తద్రయా తదనిష్టం మే ప్రసీదతు భవా న్మమ. ౮

నూటయాఱవసర్గము.

అట్లు రాముఁడు మహార్థంబగు మాటంజెప్పి ముగించినపిమ్మట ధార్మికుఁడగు భరతుఁడు మందాకినీతీరంబున స్వభావంబునఁ బ్రకృతిలుండఁగ రాముఁజూచి మిక్కిలి యుక్తియుక్తంబగుటచే నాశ్చర్యకరంబును ధర్మసంబునగు నీమాటం జెప్పెను. 1

శత్రువు లడంగఁద్రొక్కి జాలినట్టి రాముఁడా! నీయట్టివాఁడు లోకంబున నెవ్వఁడును లేఁడు; నీవు దుఃఖంబువచ్చిననుఁ దుఃఖింపవు; సంతోషంబు వచ్చినప్పుడును సంతోషింపవు. 2

సర్వజ్ఞుండవు గావున నీధృతులు నూడనిన్నుఁ బూజించెదరు. అయినను నీవు వారిలను గౌరవించుటకై వారల నడిగి సందేహంబులు దీర్చుకొనుచున్నావు. 3

చచ్చినవానియందు ఎట్లు ద్వేషం బుంచరో, అట్లు బ్రతికియున్నవానియందును ద్వేషం బుంచకుండుట; లేనివస్తువునందు రాగం బుంచకుండినట్లు ఉన్ననస్తువునం దనురాగం బుంచకుండుట; ఇట్టిబుద్ధి యెవనికిఁ గలుగునో ఆతఁడు దేనికిని ఎంతమాత్రము పరితపింపఁడు. 4

నరాధిపుఁడవగు రాముఁడా! ఆత్మానాత్మలం దెలిసినవాఁడు ఎట్టికష్టంబులనొందియుఁ దుఃఖింపరాదు; అట్లు నీవు ఆత్మానాత్మజ్ఞుఁడవు గావున దుఃఖంబునొందవు. 5

దేవతుల్యుఁడవగు రాముఁడా! నీవు. సత్త్వగుణసంపన్నుండవు; మహాధైర్యుండవు; సత్యప్రతిజ్ఞుండవు; సర్వజ్ఞుండవు, సర్వదర్శివి; మిక్కిలియు బుద్ధిమంతుఁడవు. 6

ఇట్టి సద్గుణంబులతో నొప్పువాఁడవును ఉత్పత్తివినాశంబులు దెలిసినవాఁడవుగను నీవు ఇట్టి దుస్సహంబగు కష్టమునొందుట సరిగాదు. 7

నేను దేశాంతరంబునకుండఁగా దుష్టురాలగు నాతల్లి నానిమిత్తమయి గావించినపాపకార్యము నాకిష్టముగాదు; కావున నీవు నాపైఁగోపంబుసేయకుము; అనుగ్రహింపవలయును. 8

ధర్మబన్ధేన బద్ధోఽస్మి తే నేమాం నేహా మాతరమ్,
హన్మి తీవ్రేణ దణ్డేన దణ్డార్హాం పాపకారిణీమ్. ౯

కథం దశరథా జ్జాత శ్శుద్ధాభిజనకర్మణః,
జానన్ ధర్మ మధర్మిష్ఠం కుర్యాం కర్మ జుగుప్సితమ్. ౧౦

గురుః క్రియావా న్వృద్ధశ్చ రాజా ప్రేతః పితేతిచ,
తాతం న పరిగర్హేయం దైవతం చేతి సంసది. ౧౧

కో హి ధర్మార్థయో ర్జ్ఞాన మాదృశం కర్మ కిల్బిషమ్,
స్త్రియాః ప్రియం చికీర్షన్ను స్కుర్యా ద్ధర్మజ్ఞ! ధర్మవిత్. ౧౨
అన్తకాలే హి భూతాని ముహ్యన్తీతి పురా శ్రుతిః,
రాజైవం కుర్వతా లోకే ప్రత్యక్షం సా శ్రుతిః కృతా. ౧౩

సాధ్వర్థ మభిసన్ధాయ క్రోధా న్మోహాచ్చ సాహసాత్,
తాతస్య యదతిక్రాన్తం ప్రత్యాహారతు తచ్ఛ్వాఃకృ. ౧౪

పితుర్హి సమతిక్రాన్తం పుత్రో యస్సాధు మన్యతే,
తదపత్యం మతం లోకే విపరీత మతో ఽన్యథా. ౧౫
తదపత్యం భవా నస్తు మా భవాన్ దుష్కృతం పితుః,
అభిపత్తా కృతం కర్మ లోకే ధీరవిగర్హితమ్ ౧౬
కై కేయీం మాం చ తాతం చ సుహృదో బాన్ధవాం శ్చ నః,
పౌరజానపదా న్సర్వాం స్త్రాతు సర్వ మిదం భవాన్. ౧౭
క్వ చారణ్యం క్వచ క్షత్రం క్వజటాః క్వ చ పాలనమ్,
ఈదృశం వ్యాహతం కర్మ న భవా న్కర్తు మర్హతి. ౧౮

నేను ధర్మంబునకు భయపడియున్నాను; అంగుచేతనే పాపిష్ఠురాలును దండింపదగినదియునగు నాతల్లి నిష్ఠుర తీక్ష్ణదండంబున వధింపకున్నాను. ౯

సత్కులంబునం బుట్టినవాడును సత్కర్మంబుల గావించుచున్నవాడునగు దశరథమహారాజునకుఁ బుట్టి ధర్మంబుదెలిసియుఁ సధర్మిష్ఠంబును లోకనిందితంబునగు కార్యంబును నే నెట్లు గావింతును? ౧౦

గురువు, యజ్ఞాగాదిక్రియలం గావించినవాఁడు; వృద్ధుఁడు; రాజు; మృతిఁబొందినవాఁడు; తండ్రి; దైవమువంటివాఁడు; అని నాయనను సభయంగు నిందింపకున్నాను. ౧౧

ధర్మజ్ఞుఁడనగు రాముఁడా! ధర్మంబు దెలిసినవాఁ డెవ్వఁడు స్త్రీకి సంతోషంబుగల్గుటకై యిట్టి ధర్మార్థవిరుద్ధంబగు పాపిష్ఠకార్యముఁ జేయును? ౧౨

ప్రాణులకు వినాశకాలంబుఁ విపరీతబుద్ధిగలుగునని పురాతనగాథ చెప్పుచున్నది; దశరథమహారాజు ఇట్టి యుక్తకార్యంబు గావించి యీగాథార్థంబు లోకంబున సందఱకును బ్రత్యక్షము గావించెను. ౧౩

కైకేయి విషంబుఁ ద్రావెదనని కోపంబుఁ జూపుటవలనను కైకేయీవిషయకమోహమువలనను సాహసమువలనను మనతండ్రి గావించిన ధర్మాతిక్రమణమును నీవు చక్కఁగా నర్థము నాలోచించి చక్కఁజేయుము ౧౪

ఏపుత్రుఁడు తండ్రిగావించిన యకార్యంబును సరిచేయఁగోరునో ఆతఁడే తండ్రికి సరియైనకొడుకు; ఆటుగానివాఁడు కొడుకేకాఁడు.౧౫

నీవు ఇట్టి సత్పుత్రుండవగుము; మనతండ్రి గావించినలోకనిందితమయిన పాపకార్యమును నీ వెంతమాత్ర ముపేక్షింపరాదు. ౧౬

నీవు కైకేయిని నన్నును నాయనను మనస్నేహితులను బంధువులను బారులను గ్రామవాసిజనులను ఈరాజ్యంబంతయుఁ రక్షింపవలయును. ౧౭

నసవాస మెచ్చట? క్షత్రియధర్మ మెచ్చట? జటాధారణాదిమునివృత్తి యెచ్చట? రాజ్యపరిపాలనం బెచ్చట? ఇట్టివిగుద్ధకార్యము నీ వెంతమాత్రమును జేయవలదు. ౧౮

ఏషహి ప్రథమో ధర్మ ఃక్షత్రియస్యాభిషేచనం,
యేన శక్యం మహాప్రాజ్ఞ! ప్రజానాం పరిపాలనమ్. ౧౯
కశ్చ ప్రత్యక్షమున్ముచ్య సంశయస్థం మలక్షణమ్,
ఆయతిస్థం చరేద్ధర్మం క్షత్రబన్ధు రసిక్షితమ్. ౨౦

అథ క్లేశజ మేవస్వం ధర్మం చరితు మిచ్ఛసి,
ధర్మేణ చతురో వర్ణా న్పాలయక్లేశ మాప్నుహి. ౨౧

చతుర్ణా మాశ్రమాణాం హి గార్హస్థ్యం శ్రేష్ఠ మాశ్రమమ్,
ప్రాహు ర్ధర్మజ్ఞ! ధర్మజ్ఞా స్తం కథం త్యక్తు మర్హసి. ౨౨

స్త్రీతేన బాలఃస్థానేన జన్మనా భరతోహ్యహమ్,
స కథం పాలయిష్యామి భూమిం భవతి తిష్ఠతి. ౨౩

హీనబుద్ధిగుణో బాలో హీనఃస్థానేన చాప్యహమ్,
భవతా చ వినాభూతో న వర్తయితు ముత్సహే. ౨౪

ఇదం నిఖిల మవ్యగ్రం రాజ్యం పిత్ర్య మకణ్టకమ్,
అనుశాధి స్వధర్మేణ ధర్మజ్ఞ! సహ బాన్ధవైః. ౨౫

ఇహైవ త్వాఽభిషిఞ్చన్తు సర్వాఃప్రకృతయ స్సహ,
ఋత్విజ స్సవసిష్ఠాశ్చ మన్త్ర విన్మన్త్రకోవిదాః. ౨౬
అభిషిక్త స్త్వ మస్మాభి రయోధ్యాం పాలనే వ్రజ,

మహాపండితుఁడనగు రాముఁడా! ప్రజాపరిపాలనంబునకు మూలమయిన పట్టాభిషేకమే త్రిత్రియుఁడుకుఁ బ్రథమధర్మము. ౧౯

త్రిత్రియుఁ డెప్పుఁడు త్యాగభోగప్రదంబగుటచేఁ బ్రత్యక్షఫలంబగు ప్రజాపాలనరూపధర్మంబును విడిచి సందేహాగతంబునులక్షణంబు లేకుంటచే నిరూపింప నలనిగానిదియుఁ గాలాంతరఫలప్రదంబును బ్రమాణరహితంబునగు తాపసధర్మంబు నాచరించునను? ౨౦

ఇంక మిక్కిలియుఁ శ్రమముగలిగించు ధర్మమునే యాచరింపవలయునని నీకుఁ గోరిక్కయుండుచేని ధర్మంబున బ్రహ్మత్రియువై శ్యశూద్రుల నాలుగువర్ణంబులను తత్తద్ధర్మంబుల నతిక్రమింపకుండఁగట్లు పాలింపుము; ఇది మిక్కిలియుఁ శ్రమకరమయిన ధర్మము. ౨౧

ధర్మజ్ఞుఁడవగు రాముఁడా! ధర్మవేత్తలు నాలుగాశ్రమంబులలోను గృహస్థాశ్రమమే శ్రేష్ఠమని చెప్పుగురుగదా! అట్టి గృహస్థాశ్రమంబు నెట్లు విడిచిపెట్టుగువు? ౨౨

నేను విద్యచేతను స్థానంబునను జన్మంబునను ఆన్నిటను నీకన్నుంజిన్నవాఁడను; అట్టి నేను జ్యేష్ఠుండవు నీవుండఁగా భూమి నెట్లు పాలింపఁగలను? ౨౩

నేను బాలుండనుమాత్రమె కాను; హీనబుద్ధిని; హీనస్థితి నున్నవాఁడను; నీవును నన్ను విడిచినచో జీవింపఁజాలను; ఇంక నెట్లు రాజ్యంబుఁ బాలింతును? ౨౪

ధర్మజ్ఞుఁడవగు రాముఁడా! నీవు నిజగర్భంబు నవలంబించి బంధువులందుఁడి యకంటకంబగు నీపితృరాజ్యంబుసంతయుఁ జక్కఁగాఁ బాలింపుము. ౨౫

జనులందఱును, వసిష్ఠుఁడు మొదలగు మంత్రకోవిదులును ఋత్విజులను ఇచ్చటనే నీకు సమంత్రకంబుగాఁ బట్టాభిషేకంబు గావింతురుగాక! లోకంబుల సంతయు జయించినపిదప దేవతలచేఁ బట్టాభిషిక్తుండయిన

విజిత్య తరసా లోకా న్మరుద్భి రివ వాసవః. ౨౮

ఋణాని త్రీ ణ్యపాకుర్వ న్దుర్హృద స్సాధు నిర్దహ౯,
సుహృద స్తర్పయ న్కామై స్తవ మే వాత్రానుశాధి మామ్. ౨౯

అ ద్యాఽర్య! ముదితా స్సన్తు సుహృద స్తే ఽభిషేచనే,
అద్య భీతాః పలాయన్తాం దుర్హృద స్తే దిశో దశ. ౩౬

ఆక్రోశం మమ మాతుశ్చ ప్రమృజ్య పురుషర్షభ!,
అద్య మత్ర భవన్తం చ పితరం రక్షి కిల్బిషా౯ ౩౭

శిరసా త్వాఽభియాచేఽహం కురుష్వ కరుణాం మయి,
బాన్ధవేషు చ సర్వేషు భూతే ష్వివ మహేశ్వరః. ౩౮

అ థైత శ్పృష్ఠతః కృత్వా వనమేవ భవా నితః,
గమిష్యతి గమిష్యామి భవతా సార్ధ మ ప్యహమ్. ౩
తథాహి రామో భరతేన తాస్యతా
ప్రసాదయిషూన శ్శిరసా మహీపతీ౯,
నచైవ చక్రే గమనాయ సత్త్వవా
న్మతిం పితు స్తద్వచనే ప్రతిష్ఠితః. ౩౩
తదద్భుతం స్థైర్య మవేక్ష్య రాఘవే
సమం జనో హర్ష మవాప దుర్గతః,
నయా౯ త్యయోధ్యా మితి దుర్గతో ఽభవత్
స్థిరప్రతిజ్ఞత్వ మవేక్ష్య హర్షితః. ౩౪

యింద్రుఁడునలె నీవు మాచే నభిషిక్తుఁడవై ప్రజలం బాలించుపొంపె నయో
ధ్యాపురికిం బొమ్ము. 28

దేవర్షిపితృఋణంబుల మూఁడింటిని దీర్చుకొని శత్రువులను సంహరింపుచు స్నేహితులకు సమస్తాభీష్టంబులు నొసంగి సంతోషంబు గల్గించుచు అట్లు రాజ్యంబును నన్నును నీవే పాలింపవలయును 29

పూజ్యుఁడవగు రామచంద్రా! ఇప్పుడె నీపట్టాభిషేకమయినపిమ్మట నీస్నేహితులందఱు సంతోషింతురుగాక! ఇప్పుడే నీశత్రువులందఱు భయంబున దశదిశలనుం బాఱిపోవుగాక! 30

పురుషశ్రేష్ఠుఁడవగు రామచంద్రా! నాతల్లి గావించినదుష్కార్యమును సరిచేసి పూజ్యుఁడవగు మనతండ్రికి బాధంబు గలుగకుండునట్లు నీవు గావింపవలయును. 31

నిన్ను సాష్టాంగముగ నమస్కరించి ప్రార్థించుచున్నాను; మహేశ్వరుండు ప్రాణులయందుంబోల నీవు నాయందును బంధువులయందతియందును అనుగ్రహంబు సేయవలయును. 32

ఇంక నీవు నెంతప్రార్థించినను విడువక వనమునకుఁబోగువేఁ చేసెను నీవెంబడి వనంబునకు వచ్చెదను. అని భరతుఁడు రామునితోఁ జెప్పెను 33

మహాభాగ్యశాలియగు రాముఁడు భరతుం డతివినయంబున నెంతప్రార్థించినను దండ్రియాజ్ఞం బాలించుటయందు స్థిరుఁడై యయోధ్యకుఁ బోవనిచ్చింపఁడయ్యె. 34

జనులందఱు అత్యద్భుతంబగు రాముని స్థైర్యంబుఁజూచి యేకకాలంబున సంతోషంబును దుఃఖంబునుం బొందిరి; అయోధ్యకు రాఁడని దుఃఖమునొందిరి; స్థిరప్రతిజ్ఞుండని సంతోషంబునొందిరి. 35

తతస్తృత్విజో నైగమయూథవల్లభా
స్తదా విసంజ్ఞాస్త్రకలా శ్చ మాతరః,
తథా బ్రువాణం భరతం ప్రతుష్టువుః
ప్రణమ్య రామం చ యయాచిరే సమా. ౩౫

ఇతి శ్రీమదయోధ్యాకాణ్డే షడుత్తరశతతమ స్సర్గః. ౧౦౬.

సప్తోత్తరశతతమ స్సర్గః.

పున రేవం బ్రువాణం తం భరతం లక్ష్మణాగ్రజః,
ప్రత్యువాచ తత శ్శ్రీమాన్ జ్ఞాతిమధ్యేఽభిసత్కృతః. ౧

ఉపపన్న మిదం వాక్యం యత్త్వ మేవ ముభాషథాః,
జాతశ్చ పుత్రో దశరథా త్తైకే క్ష్వాకు రాజసత్తమాత్. ౨
పురా భ్రాతృశ్చ పితా న స్స మాతరం తే సముద్వహన్,
మాతామహే సమాశ్రౌషీ ద్రాజ్యశుల్క మనుత్తమమ్. ౩

దైవాసురే చ సంగ్రామే జనన్యై తవ పార్థివః,
సమ్ప్రహృష్టో దదౌ రాజా వరం మాంధాతృశ్చ ప్రభుః. ౪
తత స్సా సమ్ప్రతిశ్రావ్య తవ మాతా యశస్వినీ,
అయాచత నరశ్రేష్ఠం త్వా మేకం వరవర్ణినీ. ౫
తవ రాజ్యం నరవ్యాఘ్ర! మమ ప్రవ్రాజనం తథా,

తౌ చ రాజా తదా తస్యై నియుక్తః ప్రదదౌ వరౌ. ౬

తేన పిత్రాఽహ మప్యత్ర నియుక్తః పురుషర్షభ!,

అప్పుడట్లు యుక్తియుక్తంబుగా రామునకుఁ జెప్పుచున్న భరతుం జూచి ఋత్విజులును బౌరముఖ్యులును కన్నీళ్లఁ జేఁ దడఁబడుమాటలుగల తల్లులును మిక్కిలియుఁ బ్రస్తుతించిరి; అంత వారలందఱు రామునకు నమస్కారంబు గావించి సవినయంబుగాఁ బ్రార్థించిరి. ౩౫

ఇది నూటయాఱవసర్గము.

నూటయేడవసర్గము.

అంత శ్రీమంతుఁడగు లక్ష్మణునియన్న రాముఁడు భరతునిచేఁ బూజితుండై బంధుమధ్యంబున మరల నిప్రకారంబునం జెప్పుచున్న భరతుంజూచి యిట్లని బదులుచెప్పెను. ౧

నీవుచెప్పినమాట రాజశ్రేష్ఠుండగు దశరథమహారాజునకుఁ గైకేయియందు జన్మించినట్టి సత్పుత్రుండవగు నీకు యోగ్యముగనేయున్నది. ౨

మున్ను మనతండ్రి దశరథమహారాజు నీతల్లిని కైకేయిని వివాహమాడునప్పుడు నీతాతయగు కేకయమహారాజునకుఁ గైకేయికిఁ బుట్టినవానిరాజ్యంబు నొసంగెదనని వాగ్దానంబు గావించెను. ౩

ప్రభుండగుదశరథమహారాజు, మఱియుఁ దేవాసురయుద్ధంబునందు నీతల్లి గావించినసేవకు సంతోషించి యీవిడకు రెండువరంబు లొసంగెను.

పురుషశ్రేష్ఠుండవగు భరతుఁడా! అంత యశస్వినియుఁ సత్యమునీతయు నగు నీతల్లి కైకేయి పురుషశ్రేష్ఠుండగు దశరథమహారాజుచే శపథము చేయించి యీరెండువరంబులకును ఒకదానికి నీకు రాజ్యంబును, రెండవదానికి నాకు వనవాసమును ఆడిగెను. ౫

అప్పుడు దశరథమహారాజు ఆవిడయిష్టప్రకారము ఆరెండువరంబుల నొసంగెను. ౬

పురుషశ్రేష్ఠుండవగు భరతుఁడా! అట్లు తండ్రియగుదశరథమహారాజు

చతుర్దశ వనే వాసం వర్షాణి చరదానికమ్ ౬

సోఽహం వన మిదం ప్రాప్తో నిర్జనం లక్ష్మణాన్వితః,
సీతయా చాప్రతిద్వన్ద్వ స్సన్న్యస్త ఇవ స్థితగి పితుః. ౭

భవా నపి తథే త్యేవ పితరం సత్యవాదినమ్,
కరు మర్హసి రాజేన్ద్ర! తీవ్ర మే వాభిషేచనాత్. ౮

ఋణా న్మోచయ రాజానం మత్కృ తే భరత! ప్రభుమ్,
పితరం చాపి ధర్మజ్ఞం మాతరం చాధనన్దయ. ౧౦

త్రాయతే హి పుం తాత! శ్రుతి ర్గీతా యశస్వినా,
గయేన యజమానేన గయే ష్వేవ పితృ న్ప్రతి. ౧౧
పున్నామ్నో నరకా ద్యస్మా త్పితరం త్రాయతే సుతః,
తస్మా త్పుత్త్ర ఇతి ప్రోక్తః పితృ న్య త్పాతి వా సుతః. ౧౨

ఏష్టవ్యా బహవగి పుత్త్రా గుణవన్తో బహుశ్రుతాః,
తేషాం వై సమవేతానా మపి కశ్చి ద్గయాం వ్రజేత్. ౧౩

ఏవం రాజర్షయ స్సర్వే ప్రతితా రాజనన్దన!,
తస్మా త్త్రాహి నరశ్రేష్ఠ! పితరం నరకా త్ప్రభో!. ౧౪

అయోధ్యాం గచ్ఛ భరత! ప్రకృతీ రనురఞ్జయ,
శత్రుఘ్నసహితో వీర! సహ సైన్యై ర్ద్విజాతిభిః. ౧౫
ప్రవేక్ష్యే దణ్డకారణ్య మహ మప్యవిలమ్బయన్,
ఆభ్యాం తు సహితో రాజన్! వైదేహ్యా లక్ష్మణేన చ. ౧౬

నీకు రాజ్యంబు నొసంగి నన్ను వరదానముచొప్పుఁ బదునాలుగుసంవత్స రంబు లడవి నుండుమని యాజ్ఞాపించెను. ౭

అట్లు నేనును తండ్రిమాటను శిరసావహించి యాయన సత్యవచ నంబుఁ గాపాడుటకై యివ్వారుచెప్పినను నిలువకి లక్ష్మణుని సీతనుం గూడి నిర్జనంబగు నీవనంబునకు వచ్చినాను. ౮

రాజశ్రేష్ఠుండగుభరతుఁడా! నీవును తండ్రియాజ్ఞచొప్పున శీఘ్రం బునం బట్టాభిషేకము గావించుకొని తండ్రిమాటను సత్యము గావింప వలెను. ౯

భరతుఁడా! నీవు నామాటవిని మహారాజుండగుదశరథుని కైకేయీ ఋణవిముక్తుం గావించి ధర్మజ్ఞుండగు నాయనకును, నితల్లికిని సంతోషంబు గలుగఁజేయుము. ౧౦

నాయనా! మున్ను గయాఖ్యక్షేత్రంబునఁ బితృయజనంబు గావిం పుచు మహాత్ముండగు గయుండు నుడివిన గాథయు వినుచున్నాముగదా! ౧౧

తండ్రిని "పుత్" అనుపేరుగల నరకమునం బడనీక రక్షించుటవల నను తండ్రిపేర నిష్టాపూర్తాదులు గావించి పరలోకంబునఁ దండ్రికి సుఖంబు గలిగించి రక్షించుటవలనను కొడుకునకుఁ బుత్రుఁడనుపేరు గలిగినది. ౧౨

గుణవంతులును విద్యావంతులనగు పెక్కుపుత్రులం బొందవలెనని తోరవలెను. పెక్కుపుత్రులన్నయెడ వారలలో నొక్కఁడైన నాగయాక్షే త్రంబునకుఁ బోవును. అని గయుండు గాథం బెప్పెను. ౧౩

రాజపుత్రుండవు సమర్థుండవు పురుషశ్రేష్ఠుండవునగు భరతుఁడా! ఇట్లు రాజర్షులందఱును అనుష్ఠించుచున్నారు. అందువలన మనతండ్రియగు దశరథ మహారాజునకు నరకము గలుగకుండునట్లు గావింపుము. ౧౪

పరాక్రమశాలివగుభరతుఁడా! నీ వయోధ్యకుంబోయి శత్రుఘ్నుని వసిష్ఠుండుమున్నగు బ్రాహ్మణోత్తములంగూడి జనులం బాలింపుము. ౧౫

రాజవగుభరతుఁడా! ఇంక నేనును ఆసల్యముసేయక ఈసీతాలక్ష్మణుల నిర్వ్యాకులంగూడి దండకారణ్యంబునకుఁ బోయెదను. ౧౬

త్వం రాజా భరత! భవ స్వయం నరాణాం
వన్యానా మహ మపి రాజరా ణ్మృగాణామ్,
గచ్ఛ త్వం పురవర మద్య సమ్ప్రహృష్ట
స్సంహృష్ట స్వహ మపి దణ్డకా న్ప్రవేక్ష్యే. ౧౬
ఛాయాం తే దినకరభా గ్వి ప్రబాధమానాం
వర్షత్రం భరత! కరోతు మూర్ధ్ని శీతామ్,
వీతోహా మహ మపి కాననద్రుమాణాం
ఛాయాం తా మతిశయినీం సుఖి శ్రయిష్యే. ౧౭
శత్రుఘ్నం కుశలమతి స్తు తే సహాయ
స్సౌమిత్రి ర్మమ విదితం ప్రధానమిత్రమ్,
చతాన్వర స్తనయవరా వయం న రేన్ద్రం
సత్యస్థం భరత! చరామ మా విషాదమ్. ౧౮

ఇతి శ్రీమదయోధ్యాకాణ్డే సప్తోత్తరశతతమ స్సర్గః. ౧౦౭.

అష్టోత్తరశతతమ స్సర్గః.

ఆశ్వాసయన్తం భరతం జాబాలి ర్బ్రాహ్మణోత్తమః,
ఉవాచ రామం ధర్మజ్ఞం ధర్మాపేత మిదం వచః. ౧

సాధు రాఘవ! మాభూ త్తే బుద్ధి రేవం నిరర్థికా,
ప్రాకృతస్య నర స్యేవ హ్యార్యబుద్ధే ర్మనస్వినః. ౨
కగ కస్య పురుషో బన్ధుగ కి మాప్యం కస్య కేనచిత్,
యదేకో జాయతే జన్తు రేక ఏవ వినశ్యతి. ౩

తస్మా న్మాతా పితా చేతి రామ! సజ్జేత యో నరః,

భరతుఁడా! నీవు మనుష్యులకంటెను రాజవు. నేను వనంబున
నుండు మృగంబుల కంతయు రాజుగానుండెదను. నీవు నీమ్రుంబు సయోధ్య
కుంబొమ్ము. నేనును ఇంపొడెడండకారణ్యంబునకుఁ బోయెదను. ౧౭

భరతుఁడా! శ్వేతచ్ఛత్రము శీతరసుని సూర్యకిరణంబులం బాఱఁదో
లునట్టి చల్లనినీడం గావించుగాక! నేనును సర్వోత్తమమయిన ఈయడవి
వృక్షంబులనీడ నాశ్రయించి సుఖంబుగ నుండెదను. ౧౮

నీకు సహాయుఁడు మిక్కిలియు బుద్ధిశాలి శత్రుఘ్నుండున్నాఁడు.
నాకును ముఖ్యస్నేహితుండు లక్ష్మణుఁడున్నాఁడు. మనము నలువురమును
అన్యోన్యసాహాయ్యంబు మనత డ్రీ ఈగు దశరథమహారాజుమాటను సత్యం
బు గావింతము. దుఃఖంబు నొందకుము. అని రాముఁడు భరతునకుం
జెప్పెను. ౧౯

ఇది నూటయేడవసర్గము.

నూటయొకమిదవసర్గము

బ్రాహ్మణశ్రేష్ఠుండగుజాబాలి, యట్లు భరతు నాశ్వాసించుచున్న సకల
ధర్మజ్ఞుండగు రాముంజూచి చార్వాకమతము నాశ్రయించి యధర్మారంభముగలి
మాటం జెప్పెను. ౧

రాముఁడా! మూఢునకుంబోలె మహాబుద్ధిశాలివి. మహాధైర్యశాలివగు
నీకు ఇట్టి నిష్ప్రయోజన మయినబుద్ధి గలుగకుండుఁగాక! ౨

ఎవ్వని కెవ్వఁడు బంధువు? దేనిచేత నెవ్వని కేమికార్యమున్నది?
పుట్టినప్పుడును ఎవ్వరును గూడఁబుట్టలేదు. చచ్చునప్పుడును ఎవ్వరును
గూడఁజావరు. ౩

రాముఁడా! ఆట్లుండుటవలన నెవ్వఁడు తల్లియని తండ్రియని మిక్కి-

ఉన్మత్త ఇవ సజ్ఞోయో నాస్తి కశ్చి ద్ధి కస్యచిత్. ౪

యథా గ్రామాన్తరం గచ్ఛన్నరః కశ్చి త్క్వచి ద్వసేత్,
ఉత్సృజ్య చ తమావాసం ప్రతిష్ఠే తాపరేఽహని. ౫
ఏవ మేవ మనుష్యాణాం పితా మాతా గృహం వసు,
ఆవాసమాత్రం కాకుత్స్థ! సజ్జన్తే నాత్ర సజ్జనాః. ౬

పిత్ర్యం రాజ్యం పరిత్యజ్య స నార్హ్యసి నరోత్తమ!,
ఆస్థాతుం కాపథం దుఃఖం విషమం బహుకణ్టకమ్. ౭

సమృద్ధాయా మయోధ్యాయా మాత్మాన మభిషేచయ,
ఏక వేణీధరా హి త్వాం నగరీ సమ్ప్రతీక్షతే. ౮

రాజభోగా ననుభవ న్మహార్హా న్పార్థివాత్మజ!,
విహరత్వ మయోధ్యాయాం యథా శక్ర స్త్రివిష్టపే. ౯

న తే కశ్చి ద్దశరథ స్త్వం చ తస్య నకశ్చన,
అన్యో రాజా త్వ మస్యాస్తస్మా త్తూ ష్ణీ మయ ముచ్యతే. ౧౦

బీజమాత్రం పితా జన్తో ర్శుక్లం రుధిర మేవచ,
సంయుక్త మృతుమన్మాత్రా పురుష స్యేహ జన్మ తత్. ౧౧

లియు శ్రద్ధతో శ్రమపడుచున్నాడో అతడు పిచ్చివాడు. ఒకరికొకరికి నెంతమాత్రము సంబంధములేదు. ౪

రాముడా! ఎట్లు ఒకానొకడు గ్రామాంతరంబునకుఁ బోవుసప్పుడు విశ్రమార్థం బొక్కచో నిలిచి యచ్చట నాదినమంతయునుండి మఱునాఁడు దానివిడిచిపోవునో విడిచిపోయినఎప్పుడు నాస్థలముతో నతనికెంతమాత్రము సంబంధములేదో, అట్లు తల్లితండ్రి గృహము ధనము అంతయు మనుష్యులకు వాసస్థానములు. వానిలోఁ జేరియుండుఐఅనును సంబంధముగలదు. విడిచిన పిమ్మట తలంచుకొనుటయు నానావ్యాకులము. అట్లుండఁ దత్ప్రీత్యర్థము ప్రేతాదులు గావించుట వ్యర్థమని చెప్పనేల? ౫, ౬

పురుషశ్రేష్ఠుండవగురాముఁడా! ఆట్టిమహాబుద్ధిశాలివగునీవు పిత్ర్యంబగురాజ్యమును విడిచి దుఃఖకరంబును అనుచితంబును మిక్కిలియు నుపద్రవంబులు గలదియునగు నీకుత్సితమార్గంబు నవలంబించుట యెంతమాత్రము సరిగాదు. ౭

సగ్వసమృద్ధమయిన యయోధ్యాపట్టణంబునకుఁబోయి పట్టాభిషేకంబుఁ జేసికొనుము. అయోధ్య ఏకవేణీధరయయి పతివ్రత భర్తనుంబోలెని న్నెదురుచూచుచున్నది. ౮

రాఘవోత్తమండవగురాముఁడా! నీవు సర్వోత్తమములగు రాజభోగంబుల ననుభవించుచు స్వర్గమున దేవేంద్రుఁడుంబోలె నయోధ్యాపట్టణంబున విహరింపుము. ౯

నీకు దశరథునితో నేవిధమయినసంబంధమును లేదు. నీతో దశరథునకును ఏవిధమయిన సంబంధమును లేదు. నీవు ఒకరాజువు. ఆంత డొకరాజు. మీయిద్దఱకు నేమియు సంబంధము లేదు. కావున నేను జెప్పినది సేయుము.

జంతువునకుఁ దండ్రి యంత గొప్పకారణము కాఁడు.స్వల్పకారణమె. ఋతుకాలమునందు మాతృయోనియందు మిళితమయిన శుక్లశోణితములే ప్రధానకారణము. దానివలనఁ యీలోకంబునఁ బురుషుఁడు జన్మించుచున్నాఁడు. ౧౧

గత స్సన్నపతి స్తత్ర గన్ధర్వం యత్ర తేన వై,
ప్రవృత్తి రేషా మర్త్యానాం త్వం తు మిథ్యా విహన్యసే. ౧౨

అర్థధర్మపరం యే యే తాం స్తాం ఛోచామి నేతరాన్,
తే హి దుఃఖ మిహా ప్రాప్య వినాశం ప్రేత్య భేజిరే. ౧౩

అష్టకా పిన్మదై వత్య మిత్యయం కస్మృతో జనః,
అన్న స్యోపద్రవం పశ్య మృతో హి కి మశిష్యతి. ౧౪

యది భుక్త మిహాన్యేన దేహా మన్యస్య గచ్ఛతి,
దద్యా త్పిణ్డనసక్తా శ్రాద్ధం న తప్తి ర్భవేత్. ౧౫

దానసంవననా హ్యేతే గ్రన్థా మేధావిభిః కృతాః,
యజస్వ దేహి దీక్షస్వ తప స్తప్యస్వ సన్నయజ. ౧౬

స నా స్తి పర మి త్యేవ కురు బుద్ధిం మహామతే!,
ప్రత్యక్షం యత్త దాతిష్ఠ పరోక్షం పృష్ఠతః కురు. ౧౭

స తాం బుద్ధిం పురస్కృత్య సర్వలోకనిదర్శినీమ్,

దశరథమహారాజు ఎచ్చటికిఁబోవలయునో అచ్చటికి పోయినాఁడు. మఱేమియుం విశేషములేదు. ఇది మనుష్యుల కెందఱికిని స్వభావము. నీవు మాత్రము లేనిసంబంధము నొకటిఁ బెట్టుకొని బాధపడుచున్నావు. ౧౨

కేవలధనసంపాదనముకొఱకుమాత్రమే యాగాస్తులుగాని కేవలధర్మాచరణంబునందుమాత్రమే యాగాస్తులుగాని యయి గ్రుహక్షేత్ర భోగంబులు విసుచ్చుట్టివారలం జూచిమాత్రము నాకు మిక్కిలియును గ్రుశముగలుగుచున్నది. వారలు ఇచ్చుటను జేడి యిచ్చటను జేడెదరు. ౧౩

అట్టిశ్రాద్ధమనియెఁడు ప్రత్యాబ్దికమునుం బితరులనుగుఱించి జనులు శ్రాద్ధములు నేయుచున్నారు. సుఖముగాఁ బాలు భుజింపవలసిన తమ యన్నమునకుఁ దెచ్చిపెట్టుకొన్న నాశయును చూడుము. చచ్చినవాఁ డేమి తినఁగలఁడు? కాకులుంతసేపు వ్యర్థమేకదా! ౧౪

ఒక్కచో నుతీయొక్కఁడు భుజింపనున్నను జేశాంతరముననుండు మఱియొకనిదేహమునుబొంది యతని యుపయోగపడునేని దూరదేశంబున నున్నవానికిని అతనిపుత్రులు శ్రాద్ధంబుఁ బెట్టుచుండగాక! అట్లుచేసినచో నా శ్రాద్ధమునందు నిమంత్రితులచే భుక్తమయినయన్నము అదూరదేశంబున నున్నవానికి దారిబత్తెము కావచ్చును? ౧౫

"దేవతల నారాధింపుము; దానంబులు సేయుము; యాగాదులంగు దీక్ష వహింపుము; తపస్సు గావింపుము; అన్నిటిని విడుతుము." ఇట్లు బుద్ధిమంతులగువారలు ఉపాయంబున ద్రవ్యంబు నాకర్షించుటకై ఈగ్రంథంబులను వచియించిరి. ౧౬

మహాబుద్ధిశాలివగురామాఁడా! అట్లుకావున నీవు పరలోకమే లేదని నిశ్చయించుకొనుము; ప్రత్యక్షఫలదములయిన రాజ్యభోగాదుల నవలంబింపుము; పరోక్షఫలకములగు పితృవచనపరిపాలనాదిధర్మములను విడువుము. ౧౭

నీవు అట్లుసర్వసమ్మతమయిన ప్రత్యక్షమునకన్న సధికమేదియుం లేదను

రాజ్యం త్వం ప్రతిగృహ్ణీష్వ భరతేన ప్రసాదితః. ౧౮

ఇతి శ్రీమదయోధ్యాకాణ్డేఽష్టోత్తరశతతమ స్సర్గః. ౧౦౮.

నవోత్తరశతతమ స్సర్గః.

జాబాలేస్తు వచశ్శ్రుత్వా రామ స్సత్యాన్తినాం వరః,
ఉవాచ పరయా భక్త్యా స్వబుద్ధ్యా చావిపన్నయా. ౧
భవాన్మే ప్రియకామార్థం వచనం యది హోక్తవాన్,
అకార్యం కార్యసఙ్కాశ మపథ్యం పథ్యసమ్మితమ్. ౨

నిర్మర్యాదస్తు పురుషః పాపాచారసమన్వితః,
మానం న లభతే సత్సు భిన్నచారిత్రదర్శనః. ౩

కులీన మకులీనం వా వీరం పురుషమానినమ్,
చారిత్ర మేవ వ్యాఖ్యాతి శుచిం వా యది వాఽశుచిమ్. ౪

అనార్య స్త్వార్యసఙ్కాశ శ్చోద్దీన స్తథా శుచిః,
లక్షణ్యవదలక్షణ్యో దుశ్శీల శ్శీలవా నివ. ౫
అధర్మం ధర్మవేషేణ య దీమం లోకసఙ్కరమ్,
అభిపత్స్యే శుభం హిత్వా క్రియావిధివివర్జితమ్. ౬
కశ్చేతయానగం పురుషగం కార్యాకార్యవిచక్షణః,
బహుమంస్యతి మాం లోకే దుర్వృత్తం లోకదూషణమ్. ౭
కస్య ధాస్యామ్యహం వృత్తం కేనవా స్వర్గ మాప్నుయామ్,
అనయా వర్తమానో హి వృత్త్యా హీనప్రతిజ్ఞయా ౮

నిశ్చయంబు నవలంబించి భరతునిప్రార్థనను విని రాజ్యంబు సంగీకరింపుము. అని జాబాలి రామునకుం జెప్పెను. ౧౮

ఇది నూటయొకనిమిదవసర్గము.

నూటతొమ్మిదవసర్గము.

సత్యబుద్ధులలో నుత్తముండగురామునిండు జాబాలిచెప్పినమాటను విని తనకుంగల వైదికశ్రద్ధను విడువక బుద్ధిం జలనంబునొందక ఇట్లని చెప్పెను.

నీవు నాకుం బ్రియంబులగుపట్టాభిషేకాదులంగూర్చి గలుగుట కై చెప్పినమాట యుక్తమునలె నగుపడుచున్నదిగాని మిక్కిలి నయుక్తము. హితముఁబలెనే యున్నదిగాని నిక్కి లియుఁ గీడుదెచ్చునది. ౨

మర్యాదారహితుండును, బాపిష్ఠమయిన యాచారముగలవాఁ డును, వేదవిరుద్ధమయిన యాచారమును విధించునట్టిమతంబు నవలంబించినవాఁడు నగు పురుషుని సత్పురుషు లెంతమాత్రము గౌరవింపరు. ౩

మంచికులంబునం బుట్టుటనుగాని దుష్టకులంబునం జన్మించుటనుగాని పరాక్రమశాలి యగుటనుగాని భయశీలుఁ డగుటనుగాని పరిశుద్ధుఁడగుటను గాని అపరిశుద్ధుండగుటనుగాని యాచారమే తెలుపును. ౪

నేను దుష్టుండనై యోగ్యుండనుంబోలె, నపరిశుద్ధుండనై శుద్ధుండనుం బోలె, దుష్టలక్షణంబులుగలవాఁడనై మంచిలక్షణంబులుగలవాఁడనుంబోలె, దుస్స్వభావంబుగలవాఁడనై సత్స్వభావంబుగలవాఁడనుంబోలె మంగళకరంబు గుధర్మంబువిడిచి వైదికక్రియావిధులను వర్జించి లోకసంకరకారణంబగు నీవు చెప్పినయధర్మంబు నవలంబింతు నేని ఆట్టిదురాచారుండను లోకదూషకుండ నగునన్ను లోకంబునందుఁ గార్యాకార్యంబులు దెలిసినవాఁడును జ్ఞానవం తుఁడునగు పురుషుం డెవ్వఁడు గన్నాఁడంచును? ౫-౭

నేను నాప్రతిజ్ఞనుఁ బడిచి నీవు చెప్పినట్లు ఈయధర్మాచారంబు నవలంబింతునేని యటుపిమ్మట నామాట నెవ్వరు వింతురు? నాకును వీయు పాయంబున స్వర్గంబు గల్గును? ౮

కామవృత్తా స్స్వయం లోకే కృత్స్నా స్సముపభుఞ్జతే,
యదవృత్తా స్సన్తి రాజాన స్తన్నవృత్తా స్సన్తి హి ప్రజాః. ౯

సత్యే మే వావృతం సంచ రాజవృత్తం సనాతనమ్,
తస్మా త్సత్యాత్మకం రాజ్యం సత్యే లోకః ప్రతిష్ఠితః. ౧౦

ఋషయ శ్చైవ దేవా శ్చ సత్య మేవ హి మేనిరే,
సత్యవాదీ హి లోకేఽస్మి న్పరం గచ్ఛతి శోభనమ్. ౧౧
ఉద్విజన్తే యథా సర్పా న్నరా దనృతవాదినః,
ధర్మ స్సత్యం పరో లోకే మూలం సర్వస్య చోచ్యతే. ౧౨
సత్య మే వేశ్వరో లోకే సత్యం పద్మా శ్రితా సదా,
సత్యమూలాని సర్వాణి సత్యా న్నాస్తి పరం పదమ్. ౧౩

దత్త మిష్టం హుతం చైవ తప్తాని చ తపాంసి చ,
వేదా స్సత్యప్రతిష్ఠానా స్తస్మా త్సత్యపరో భవేత్. ౧౪

ఏకస్య పాలయతే లోక మేకస్య పాలయతే కులమ్,
మజ్జ త్యేకో హి నిరయ ఏక స్స్వర్గే మహీయతే. ౧౫

సోఽహం పితు ర్నియోగం తు కిమర్థం నానుపాలయే,
సత్యప్రతిశ్రవ స్సత్యం సత్యేన సమయీకృతః. ౧౬

నైవ లోభా న్న మోహా ద్వా న హ్యజ్ఞా ద్వా తమోన్వితః,
సేతుం సత్యస్య భేత్స్యామి గురో స్సత్యప్రతిశ్రవః. ౧౭

నేను ప్రజ్ఞాధర్మంబు నవలంబింతునేని జనులందఱు యథేచ్ఛంబుగా నాచరించుచు నధర్మమార్గంబు ననుసరించి చెడిపోవుదురు. రాజు ఏయాచారము నవలంబించునో ఆయాచారమునే గదా జనులుగూడ నవలంబింతురు! ౯

దయయే ప్రధానముగాఁగల శాశ్వతంబగు రాజర్షిధర్మము సత్యరూపముగాఁగల రాజ్యమంతయు సత్యస్వరూపమయినది. ఆసత్యముసందే లోకమంతయుఁ బ్రతిష్ఠితమయియున్నది. నేనట్టిసత్యము నెట్లువదలుదును? ౧౦

ఋషులును దేవతలును సత్యమునే పరమోత్కృష్టముగాఁ జెప్పిరి. ఈలోకంబున సత్యవాది యగువాఁడు పరమపదంబు నొందు. ౧౧

జనులు అబద్ధమును జెప్పినా ం జూచి సర్పమును జూచినట్లు భీతి పడుదురు. సత్యమే పరమధర్మము. సజ్జనస్వర్గమునకును కారణమనిచెప్పెదరు. ఈశ్వరుఁడును సత్యస్వరూపుఁడే, లక్ష్మీయును సత్యమునే యొల్లప్పుడు నాశ్రయించియుం ను; సమస్తమునకు సత్యమే యాధారము; సత్యమునకన్నను అధిక మేదియులేదు. ౧౩

దానములను యాగములను హోమములును దపస్సులును వీనికన్నిఁటికిని సత్యమేయాధారము; వేదములకును సత్యమేయాధారము; కావున సత్యమును వదలఁగూడదు. ౧౪

లోకంబున నొకఁడు లోకంబుఁ బాలించును; ఒకఁడు కులమును బాలించును; ఒకఁడు పురకంబునంబడును; ఒకఁడు స్వర్గంబునఁ జేరిల్లుచుం ను, అట్లు సత్యవంతు ను ఆసత్యవంతుఁడును దత్తత్ఫలంబులం బొందుదురు. ౧౫

సత్యప్రతిజ్ఞుండను, సత్యముగ వనవాసంబు గావించెదనని శపథము గావించినవాఁడనగు నేను సత్యస్వరూపమయిన తండ్రియాజ్ఞను ఎట్లుగావింపకుందును? ౧౬

సత్యప్రతిజ్ఞుండగు నేను రాజ్యలోభంబునంగాని చిత్తచ్ఛర్యంబునంగాని యజ్ఞానంబునంగాని తిమోగుణంబునొందిగాని యేదియొట్లయినను నా తండ్రి దశరథమహారాజసత్యంబును భేదింపను. ౧౭

అసత్యసన్ధస్య సతశ్చలాస్థిరచేతసః,
నైవదేవా నపితరగి ప్రతీచ్ఛ న్తీతి న శ్రుతమ్. ౧౯

ప్రత్యగాత్మ మిమం ధర్మం సత్యం పశ్యా మ్యహం స్వయమ్,
భార స్సత్పురుషాచీర్ణ స్తదర్థ మభిమన్యతే. ౧౮

ఋత్తం ధర్మ మహం త్యక్ష్యే హ్యధర్మం ధర్మ సంహితమ్,
ఋద్ధై ర్మ్లేచ్ఛనిషే ర్ముష్టై శ్చ సేవితం పాపకర్మభిః. ౧౭

కాయేన కురుతే పాపం మనసా సమ్ప్రధార్యచ,
అనృతం జిహ్వయా చాహా త్రివిధం కర్మ పాతకమ్ ౧౬

భూమిః కీర్తి ర్యశో లక్ష్మీ ర్పురుషం ప్రార్థయన్తి హి,
స్వర్గస్థం చానుపశ్యన్తి సత్య మేవ భజేత తమ్. ౧౫

శ్రేష్ఠం హ్యనార్య మేవ స్యా ద్యస్మాచ్చా నవధార్య మామ్,
ఆహ యుక్తికరై ర్వాక్యై ర్ధిరం భద్రం ఖరుష్వ హా. ౧౪

కథం హ్యహం ప్రతిజ్ఞాయ వనవాస మిమం గురౌ,
భరతస్య కరిష్యామి వచో హిత్వా గురో ర్వచః. ౧౩
స్థిరా మయా ప్రతిజ్ఞాతా ప్రతిజ్ఞా గురుసన్నిధౌ,
ప్రహృష్యమాణా సా దేవీ కైకేయీ చాభవ త్తదా. ౧౨

వనవాసం వస న్నేవం శుచి ర్నియతభోజనః,
మూలైఃపుష్పైఃఫలైఃపుణ్యైఃపితౄన్ దేవాంశ్చతర్పయన్.

ఆసత్యంబుఁ జెప్పువాఁడును జపలుండును ఆస్థిరహృదయుండైనను వాఁడు హవ్యకవ్యంబు లొసఁగినను, దేవతలుగాని పితరులుగాని యంగీకరింపరని మేము వినియున్నాము. ౧౮

సత్యరూపంబగు నీధర్మము ఆత్మస్వరూపమని నాయభిప్రాయము; కావునసే సత్పురుషులాచరించినట్లు ఈజటాపల్కలాదిభారమును అంగీకరించియున్నాను. ౧౯

ఋగ్రులును గ్రూరులును లుబ్ధులును బాపులునగునాలచే నేవింపఁబడునట్టిక్షత్రియధర్మమును నేను విడిచెదను; అంగుధర్మము మిక్కిలియు స్వల్పము; ఆధర్మ మధికము ౨౦

మనుష్యుఁడు మొదలు మరణమున నిశ్చయించుకొనును, ఆపిమ్మట దేవముచేఁ జేయును; నాలుక నబద్ధమాడును; ఇట్లు మానసిక మైయికవాచికములని పాపము మూఁడువిధములు. ౨౧

భూమియుఁ గీర్తియు లక్ష్మీయు సత్యనంతుఁడగు పురుషునే పొందవలయునని గోరుచుండును. ఆతఁడు స్వర్గస్థుఁడైనను ఆతనియందే దృష్టియుంచియుండును. కావున సత్యమునే యవలంబింపవలయును. ౨౨

నీవు ఉత్తమంబనియెంచి "ఇది మంగళకరము; దీనిఁజేయుము" అని యుక్తియుక్తంబుగా నాకుఁ జెప్పినావే; ఈమాట యెంతమాత్రము యుక్తమయినదిగాదు. ౨౩

నేను దండ్రియొద్ద వనవాసంబు జేసెదనని ప్రతిజ్ఞచేసి యిప్పుడు దండ్రిమాటను విడిచి భరతునిమాట నెట్లుచేయుదును? ౨౪

నేను నాతండ్రిసన్నిధానంబున స్థిరమయి ప్రతిజ్ఞ చేసినాను; ఆప్పుడందుకుఁ గైకేయీదేవియు మిక్కిలియు సంతోషంబునొందినది. అట్టిదాని నిప్పుడు విడుచుట సరిగాదు. ౨౫

నాకుఁ గార్యకార్యంబులు దెలియును. నేను శ్రద్ధతోఁ గృత్రిమబుద్ధిఁబరిత్యజించిపరిశుద్ధుండనై స్వల్పాహారుండనై వనవాసంబుగావింపుచుఁబవి

సన్తుష్టశ్చ ధర్మోఽహం లోకయాత్రాం ప్రవర్తయే,
అకుహా శ్రద్దధానస్య నాకార్యకారిణవిచక్షణః. 28

కర్మభూమి మిహా ప్రాప్య కర్తవ్యం కర్మ యచ్ఛుభమ్,
అగ్నౌ రాఘవ శ్చ సోమశ్చ కర్మణాం ఫలభాగినః. 29

శతం క్రతూనా మాహృత్య దీనా ట్టిదివం గతః,
తపాం స్యుగ్రాణి చాస్థాయ దివం యాంతా మహర్షయః 30

అస్మృష్యమూణాః పున ర్గురోర్జా
నిశమ్య తం నా స్తికవాక్యహేతుమ్,
అ థాబ్రవీ త్తం నృప తే స్తనూజో
విగర్హమాణో వచనాని తస్య. 31
సత్యం చ ధర్మం చ పరాక్రమం చ
భూతానుకమ్పాం ప్రియవాదితాం చ,
ద్విజాతి దేవాతిథిపూజనం చ
పన్థానమాహు స్త్రిదివస్య సన్తః. 32
తే నైన మాజ్ఞా మను యథావదర్థ
మేకోనశతం సమ్ప్రతిపద్య విప్రాః,
ధర్మం చరన్త స్సకలం యథావ
త్తా ఞ్జగ్ముస్తి లోకాగమ మప్రమత్తాః. 33
నిన్దా మ్యహం కర్మ పితుర్నికృతం త
ద్య స్త్వే మగృహ్ణా ద్విషమస్థబుద్ధిమ్,
బుద్ధ్యాఽన యైవం విధయా చరన్తం
సునా స్తికం ధర్మపథా దపేతమ్. 34

త్రములగుమూలంబులచేతనుబుష్పంబులచేతనుఫలంబులచేతనుబితృదేవతలకును దేవతలమనుదృప్తిగావింపుచు సంతుష్ట సర్వేంద్రియుండవైకాలంబుగడపెదను.

జనులు కర్మభూమి నుం ఏఱుకుఁ గర్మము నవశ్యముజేయవలయును. ఆట్లు అగ్నియును వాయువును జంగ్రుఁడును గర్మభూమియం దుండినప్పుడుకర్మములు గావించి అగ్నిత్వ, వాయుత్వ, చంద్రత్వములం బొందిరి. ఇంద్రుఁడు దేవేంద్రుఁడు నూఱుయాగంబులు సేయుఁ బలస స్వర్గాధిపత్యంబునొందెను. మహర్షులును భయంకరంబగు తపస్సుగావించి స్వర్గంబు నొందిరి అని రాముఁడు జాబాలికిం జెప్పెను. 29

ఆంత భయంకరతేజుండగు దశరథమహారాజపుత్రుండు రాముండు ఆ జాబాలిచెప్పిన నాస్తికవాక్యంబునందలి కుయుక్తిందలంచి సహింపంజాలక యతనిమాటలను నిందింపుచు మరల నతనింజూచి యిట్లని చెప్పెను. 30

సత్యము ధర్మము పరాక్రమము భూతదయ ప్రియభాషణము దేవతార్చనము బ్రాహ్మణపూజ అతిథిసత్కారము ఇవన్నియు స్వర్గమునకు మార్గమని సత్పురుషులు చెప్పుదురు. 31

కావునను బ్రాహ్మణోత్తములందఱు యథార్థముగ నీయర్థముఁ దెలిసియందఱు నైకమత్యంబుగ నేమఱక స్వస్వవర్ణాశ్రమ విహితంబులగు ధర్మముల నన్నింటిని యథాశాస్త్రంబుగ నాచరింపుచు స్వర్గాదిదివ్యలోకంబులం బొందఁగోరుమన్నారు. 32

ఇట్లు వేదవిరుద్ధంబగు బుద్ధిగలవాఁడవు, వైదికవేషంబు ధరించి యంతరంగంబున మహానాస్తికుండవై నాస్తికమతంబు బోధించువాఁడవు, ధర్మార్థంబు ఐదలినవాఁడవునగు నిన్ను దగ్గిఱకుఁ దీసినట్టి నాతండ్రిగూడ నింద నీయుఁ డగుచున్నాఁడు. 33

యథాహి చోర స్తథాహి బుద్ధ
స్తథాగతం నా స్తిక మత్ర విద్ధి,
తస్మా ద్ధి యశ్శఙ్క్యతమ స్ప్రజానాం
న నా స్తికే నాభిముఖో బుధ స్స్యాత్. 31

త్వత్తో జనాః పూర్వతరే వరా శ్చ
శుభాని కర్మాణి బహూని చక్రుః,
జిత్వా స దేవం చ పరం చ లోకం
తస్మా ద్ధి జా స్సన్తి హితం కృతం చ. 32

ధర్మే రతా స్సత్పురుషై స్సమేతా
స్తేజస్వినో దానగుణప్రధానాః,
అహింసకా ధీతమలా శ్చ లోకే
భవన్తి పూజ్యా మునయశ్చ ప్రధానాః. 33

ఇతి బ్రువన్తం వచసం సరోషం
రామం మహాత్మాన మదీనసత్త్వమ్,
ఉవాచ తథ్యం పున రా స్తికంచ
సత్యం వచ స్తానునయం చ విప్రః. 34

న నా స్తికానాం వచనం బ్రవీ మ్యహం
న నా స్తికోఽహం నచ నా స్తి కించన,
సమీక్ష్య కాలం పున రా స్తికోఽభవం
భవేయ కాలే పున రేవ నా స్తికః. 35

సచాపి కాలోఽయ ముపాగత శ్శనై
ర్వ్యథా మయా నా స్తికవా గుదీరితా,

బుద్ధుఁడు నొంగపంటివాఁడుగదా! నాస్తికునకును బుద్ధునకును ఎంత మాత్రము భేదములేదు. కావున, నాస్తికుని జనులు కనిపెట్టి యుండవలెను. పండితుఁడగువాఁడు నాస్తికుఁడయినుటఁ నిలువరాఁడు. 38

నీకు మునుపటివారలును, నీకన్న నుత్తములునగువార లనేకులు శుభకర్మంబు లనేకంబులం గావించి ఇహపరలోకంబుల రంటినిజయించి సర్వోత్కర్షంబున నాకాశంబుసందు చంద్రనక్షత్రాదిరూపంబున వెలుంగుచున్నారు. అందువలన ద్విజులు యాగాదిశుభకర్మంబులం గావింతురు. 39

మిక్కిలియు ధార్మికులను సత్పురుషులతో మాత్రము సహవాసము సేయువారలును దేజశ్శాలులును పరమదాతలును అహింసకులును నిర్మలులు నగు మునిశ్రేష్ఠులు లోకమునకంతయుఁ బూజనీయులు. అని రాముండు జాబాలితోఁ జెప్పెను. 3౬

అంత జాబాలి యిట్లు సరోషంబుగాఁ జెప్పుచున్నమహాత్ముండును మహాబలుండునగు రాముఁజూచి సవినయంబుగ ననునయింపుచు సమస్తశాస్త్రసమ్మతంబును ఆస్తికమతబోధకంబును సత్పురుషసమ్మతంబును యథార్థంబునగు నీమాటం జెప్పెను. 3౭

నేను నాస్తికమతంబుఁ జెప్పలేదు. నేనును నాస్తికుండను గాను. పరలోకము మొదలగునది లేదని నాయభిప్రాయము గాదు. నాస్తికు లెవ్వరైన ను నాస్తికయుక్తులు చెప్పినపుడు వానినన్నిఁటిని నేను ఖండించుచుందును. మఱియు మహాధర్మసంకటకాలము వచ్చినపుడుమాత్రం బెట్లయినను కార్యంబు కావలయునని నాస్తికమతోపన్యాసము గావింతునుగాని వేఱు గాదు. 3౮

రాముఁడా! ఇప్పుడు అట్టిమహాధర్మసంకటకాలము వచ్చినదికావున నేను నాస్తికవాక్యంబులాడితిని. నిన్నుఁ బ్రసన్నుంగావించి యయోధ్యకు

నివర్తనార్థం తవ రామ కారణా
త్ప్రసాదనార్థం చ సుదైవతైశ్చ నీరితమ్. 3౯
ఇతి శ్రీమదయోధ్యాకాణ్డే నవోత్తరశతతమ స్సర్గః. ౧౦౯.

దశోత్తరశతతమ స్సర్గః.

క్రుద్ధ మాజ్ఞాయ రామంతు వసిష్ఠ ప్రత్యువాచ హ,

జాబాలి రపి జానీతే లోక స్యాస్య గతాగతిమ్. ౧

నివర్తయితు కామ స్తు త్వా మేత ద్వాక్య ముక్తవాన్,

ఇమాం లోకసముత్పత్తిం లోకనాథ! నిబోధ మే. ౨

సర్వం సలిల మే వాసీ త్పృథివీ యత్ర నిర్మితా,
తత స్సమభవ ద్బ్రహ్మా స్వయమ్భూర్ దైవతై స్సహ. 3
స వరాహ స్తతో భూత్వా ప్రోజ్జహార వసున్ధరామ్,

అసృజచ్చ జగ త్సర్వం సహపుత్రైర్ మహాత్మభిః. ౪

ఆకాశప్రభవో బ్రహ్మా శాశ్వతో నిత్య అవ్యయః,
తస్మాన్మరీచి స్సంజజ్ఞే మరీచే ర్ కాశ్యప స్సుతః. ౫

వివస్వా న్కాశ్యపా జ్జజ్ఞే మను ర్వైవస్వతః స్మృతః,
సతు ప్రజాపతిర్ పూర్వ మిక్ష్వాకు స్తు మనో స్సుతః. ౬
య స్యేయం ప్రథమం దత్తా సమృద్ధా మనునా మహీ,

మరలింపవలెనని చెప్పితినిగాని వేఱుగాదు. అని జాబాలి రామునకుఁ జెప్పెను. 38

ఇది నూఱతొమ్మిదవసర్గము.

నూటపదియవసర్గము.

అంత వసిష్ఠుఁడు రాముఁడు జాబాలినాస్తికవచనంబులకుఁ గోపంబు నొందినాఁడని తెలిసికొని రాముం జూచి యిట్లని చెప్పెను.

జాబాలియు జనులు పరలోకంబు నొందుదురనియుఁ బుణ్యాంతంబున మరల నీలోకంబునకు వత్తురనియు నెఱుంగుము నాస్తికుండుగాఁడు 1

అతఁడు నిన్ను ఎట్లయినను ఆయోధ్యకు వచ్చునట్లు చేయవలయునని యే యీమాటం జెప్పినాఁడు.

లోకనాథుఁడవగు రాముఁడా! నేను లోకోత్పత్తిప్రకారము సంతయుఁ జెప్పెదను; వినుము. 2

భూమిని సృజించిగపిదప భూమిపై సంతయు జలమునిండియుండెను. అందు బ్రహ్మదేవుఁడును దేవతలును జన్మించిరి. 3

అంత విష్ణుదేవుఁడు వరాహరూపంబున నవతరించి భూమి నుద్ధరించెను.

అంత నా బ్రహ్మదేవుఁడు పండితులగు తనపుత్రులను మరీచ్యాదులం గూడి ప్రపంచంబంతయు సృజించెను. 4

పరబ్రహ్మంబువలన శాశ్వతుండును సత్యుండును నాశరహితుండు నగు బ్రహ్మదేవుఁడు పుట్టెను. ఆ బ్రహ్మదేవునివలన మరీచి జన్మించెను. మరీచికిఁ గశ్యపుఁడు పుట్టెను. 5

కశ్యపునకు సూర్యుఁడు జన్మించెను. సూర్యునకువై వస్వతమనువుసంభవించెను. ఈవైవస్వతమనువె మొదటిప్రజాపతి. ఇతనికి ఇక్ష్వాకువు పుట్టెను.

వైవస్వతమనువు ఇక్ష్వాకువునకు సర్వసమృద్ధంబగునీభూమినొసఁగెను.

ప్ర ముక్తోఽకు మయోధ్యాయాం రాజానం విద్ధి పూర్వకమ్. ౭
ఇక్ష్వాకో స్తు సుత శ్శ్రీమా న్కుక్షీ రే వేతి విశ్రుతః,
కుక్షే రధాశ్చ జో వీరో వికుక్షీ రుదపద్యత. ౮
వికుక్షే స్తు మహా తేజా బాణది పుత్రది ప్రకాపవాన్,
బాణస్య తు మహా భాగ రనరణ్యో మహా యశాః. ౯

నానావృష్టి ర్బభూ వాస్మి న్న దుర్భిక్షం సతాం నరే,
అనరణ్యే మహా బా హౌ తస్కరో నాపి నిశ్చసన. ౧౦

అనరణ్యా న్మహా భాగా త్పృథూ రాజా బభూవ హ,
తస్మా త్పృథో ర్మహా రాజ స్త్రిశఙ్కు రుదపద్యత. ౧౧
స సశ్వ్యవచనా ద్వీర స్సశరీరో దివం గతః,

త్రిశఙ్కో ర్భవ తూన్ను ర్దున్దుమారో మహా యశాః. ౧౨
దున్దుమారా న్మహా తేజా యువనాశ్వో వ్యజాయత,
యువనాశ్వసుత శ్శ్రీమా న్మాన్ధా తా సమపద్యత. ౧౩
మా న్ధాతు స్తు మహా తేజా స్సుసన్ధి రుదపద్యత,
సుసన్ధే రపి పుత్రౌ ద్వౌ ధ్రువసన్ధి ప్రసేనజిత్. ౧౪
యశస్వీ ధ్రువసన్ధే స్తు భరతో రిపుసూదనః,
భరతా త్తు మహా బాహు రసితో నామ జాయత. ౧౫
యస్యై తే ప్రతిరాజాన ఉదపద్యన్త శత్రవః,
హైహయా స్తాలజఙ్ఘాశ్చ శూరా శ్చ శశిబిన్దవః. ౧౬
తాం స్తు సర్వా న్ప్రతివ్యూహ్య యుద్ధే రాజా ప్రవాసితః,

ఆయిక్ష్వాకువే యయోధ్యయంగు మొదటిరాజని యొఱుంగుము. ౭

ఇక్ష్వాకువునకు శ్రీమంతుఁడగు కుక్షి యుద్భవించెను. కుక్షికి పరాక్రమశాలియగు వికుక్షి జన్మించెను. ౮

వికుక్షికి మహాతేజుఁడను మహాపరాక్రమశాలియు నగుబాణుఁడు పుట్టెను బాణునకు మహాబాహుఁడును మహార్షిశాలియునగు ననరణ్యుఁడు జన్మించెను. ౯

సత్పురుషశ్రేష్ఠుఁడగు నీయనరణ్యమహారాజు రాజ్యంబుఁ బాలించు చప్పుడు సప్తములచక్కఁదనంగురియించుండినవి గుర్భిక్షంబులేదు. ఒకదొంగయు నుండలేదు. ౧౦

అనరణ్యునకు మహాబాహుండగు పృథువు పుట్టించెను. ఆపృథువునకుఁ ద్రిశంకుమహారాజు జన్మించెను. ౧౧

పరాక్రమవంతుఁడగు నాత్రిశంకుమహారాజు సత్యప్రతిజ్ఞుఁడగు విశ్వామిత్రప్రభావంబున శరీరంబుతో స్వర్గము నొందెను.

త్రిశంకుమహారాజునకు మహాతేజుఁడగు యువనాశ్వుఁడు పుట్టెను. అతఁడే గుందువను ;నుయిం జంపుటవలన గుందుమానుఁ డనఁబడెను.

యువనాశ్వునకు శ్రీమంతుఁడగు మాంధాత పుట్టెను, మాంధాతకు మహాతేజుఁడగు సుసంధి జన్మించెను. ౧౩

సుసంధికి ధ్రువసంధి యనియుఁ బ్రసేనజిత్తనియు నిద్దరుకొడుకులు జన్మించిరి. అందు ధ్రువసంధికి శత్రుసంహర్తయగు భరతుఁడు గలిగెను.

భరతునకు అసితుఁ డనువాఁడు పుట్టెను. అయసితునకు హైహయులును తాలజంఘులును హూరులగు శశిబిందువులును శత్రువులయిరి. ౧౫,౧౬

ఆయసితుఁడు ఆహైహయాదిశత్రువుల నెదుర్కొని యుద్ధంబుచేసి పరాజితుఁడై యరణ్యంబునకుఁ బాటిపోయెను.

స చ శైలవనే రమ్యే బభూవాభిరతో మునిః. ౧౬

ద్వే చాస్య భార్యే గర్భిణ్యౌ బ్రహ్మదత్తసుతే శ్రుతిః,
ఏకా గర్భవినాశాయ సపత్న్యై సగరం దదౌ. ౧౭

భార్గవశ్చ్యవనో నామ హిమవన్తముపాశ్రితః,

తమృషిం సముపాగమ్య కాళిన్దీ త్వభ్యవాదయత్. ౧౮

సా తమభ్యవదద్విప్రో వరేప్సుం పుత్రజన్మని,

పుత్రస్తే భవితా దేవి! మహాత్మా లోకవిశ్రుతః. ౧౯
ధార్మికశ్చ సుశీలశ్చ వంశకర్తాఽరిసూదనః,

కృతాన్వై ప్రదక్షిణం హృష్టా మునిం తమనుమాన్య చ. ౧౦
పద్మపత్రసమానాక్షం పద్మగర్భసమప్రభమ్,
తత సా గృహమాగమ్య దేవీ పుత్రం వ్యజాయత. ౧౧

సపత్న్యాస్తు గరస్తస్యై సతో గర్భజిఘాంసయా,
గరేణ సహ తేనైవ జాత స్స సగరోఽభవత్. ౧౨

స రాజా సగరో నామ యస్సముద్ర మఖానయత్,
ఖట్వా పర్వణి వేగేన త్రాసయన్త మివాగతి ప్రజాః. ౧౩

అసమఞ్జ స్తు పుత్రోఽభూ త్సగరస్యేతి నశ్రుతమ్,
ఇహైవ స పితుర్వాక్యా న్నిరస్తో పాపకర్మకృత్. ౧౪

ఆయసితుఁడు రమణీయంబగుహిమవత్పర్వతంబునకుఁబోయి యచ్చట విరక్తుఁడై మునివృత్తి నవలంబించియుండెను. ౧౬

ఈయసితునిభార్యలిద్దఱును గర్భమునొందిరని వినికి.

ఆందొక్కభార్య చవతిగర్భము సహింపఁజాలక యాబిడ్డకు విషముగల్పిన భక్ష్యము దినఁబెట్టెను. ౧౭

భృగువంశజాతుఁడగు చ్యవనమహర్షి యాహిమవత్పర్వతంబునం డెను.

విషభక్ష్యంబుదినియున్న యసితునిభార్య కాళింది యనుసతి, యాచ్యవనమహర్షియొద్దకుఁ బోయి యాతనకు నమస్కారము గావించెను. ౧౮

ఆచ్యవనుఁడు కొఱకు పుట్టవలెనని వరంబు గోరుచున్న యాకాళిందిం జూచి యిట్లని చెప్పెను.

కాళిందీ! మహాత్ముఁడును లోకప్రసిద్ధుఁడును బరమధార్మికుఁడును సద్వంశసంపన్నుఁడు నగు పుత్రుఁడు నీకుఁ గలుగును. అని చ్యవనుఁడు కాళిందీదేవికిఁ జెప్పెను. ౧౯

అంత నాకాళింది పరమసంతుష్టయయి యాచ్యవనమహామునికిఁ బ్రదక్షిణనమస్కారములు చేసి యాయనయొద్ద సెలవుగొనీ యింటికి వచ్చి తామరపూఁతీవులవంటి కండ్లుగలవాఁడును బ్రహ్మదేవునకు సరివచ్చువాఁడునగు కొడుకుఁ గనెను. ౨౦

ఆకాళిందికి గర్భమును జంపుమిత్తమయి చవతి విషంబిడి యుండినది గదా! ఇమ్మహాత్ముఁడగుపుత్రుఁడుఆవిషంబుతోఁగూడఁ బుట్టుటంజేసి సగరుఁడనఁబడెను. ౨౧

ఆసగరుఁడు అశ్వమేధయాగంబులు చేసి నష్టమయిన యశ్వమును వెదకునిమిత్తమయి పర్వకాలంబున నతివేగంబున గర్జించుచుఁ జూపరులకు భయంబు గలిగించునట్టి యాసముద్రంబుఁ ద్రవ్వించెను. ౨౨

సగరునకు అసమంజుఁడును పుత్రుఁడుండినట్లు విన్నాము. ఆతఁడు పాపకర్మంబులం జేయుటవలన నతని సగరుఁడరణ్యంబునకుఁ దగిలెను.

అంశుమాన్ సితి పుత్రోఽభూ దసమఞ్జస్య వీర్యవాన్,
దిలీపోఽంశుమతః పుత్రో దిలీపస్య భగీరథః. 25
భగీరథా త్కకుత్స్థస్తు కాకుత్స్థా యేన విశ్రుతాః,
కకుత్స్థస్య తు పుత్రోఽభూ ద్రఘు ర్యేన తు రాఘవాః. 26

రఘోస్తు పుత్ర స్తేజస్వీ ప్రవృద్ధః పురుషాదకః,
కల్మాషపా స్సౌదాస ఇతి లోకేషు ప్రథితో భువి. 27

కల్మాషపాదపుత్రోఽభూ చ్ఛఙ్ఖణ స్త్వితి విశ్రుతః,
యస్తు తద్వీర్య మాసాద్య సహసైన్యో వ్యసీసదత్. 28
శఙ్ఖణస్య తు పుత్రోఽభూ చ్ఛూరశ్శీఘ్రమ నువర్మనః,
సువర్మణ స్సుతస్త్వగ్ని ర్వహ్నివర్ణస్య శీఘ్రగః. 30

శీఘ్రగస్య మరు ర్నామ పుత్రో మరోరి పుత్రః ప్రశుశ్రుకః,
ప్రశుశ్రుకస్య పుత్రోఽభూ దమ్బరీషో మహాద్యుతిః. 30
అమ్బరీషస్య పుత్రోఽభూ న్నహుష స్సత్యవిక్రమః,
నహుషస్య చ నాభాగ ఇతి పుత్రాః పరమధార్మికాః. 31
అజశ్చ సువ్రత శ్చైవ నాభాగస్య సుతా వుభౌ,
అజ స్త్వేన చ ధర్మాత్మా రాజా దశరథ స్సుతః. 33
తస్య జ్యేష్ఠోఽసి దాయాదో రామ ఇత్యభివిశ్రుతః,

త ద్గృహాణ స్వకం రాజ్య మవేక్ష్వస్వ జనం నృప!. 34

ఇక్ష్వాకూణాం హి సర్వేషాం రాజా భవతి పూర్వజః,
పూర్వజే నావరః పుత్రో జ్యేష్ఠో రాజ్యేఽభిషిచ్యతే. 35

అసమంజసునకుఁ బరాక్రమపరుఁడగు సంశుమంతుఁడు జన్మించెను. అంశుమంతునకుఁ బుత్రుఁడు దిలీపుఁడు, దిలీపునకు భగీరథుఁడు పుట్టెను. 29

భగీరథునకుఁ గకుత్స్థుఁడు దుర్దర్శించెను. ఆతనిచేతనే మీరలు కాకుత్స్థులని ప్రతిరి ఆకకుత్స్థునకు రఘువు పుట్టెను. ఆరఘువుచేతనె మీకు రాఘవులను పేరు వచ్చినది. 28

రఘువునకుఁ దేజస్వియగు నొకపుత్రుఁడు గలిగెను. ఆతఁడు ప్రవృద్ధుఁడనియుఁ బరాక్రమకుఁ డనియుఁ గల్మాషపాదుఁ డనియుఁ సౌదాసుఁ డనియుఁ లోకంబున వినుతి కెక్కెను. 27

కల్మాషపాదునకుఁ శంఖణుఁడను పుత్రుఁడును పుట్టెను ఆశంఖణునఁ గల్మాషపాదునిచేతనే పుత్రోత్పత్తిబొందఁ జనసఁబడెను. 26

శంఖణునకు మారుఁడును శ్రీసుంతుఁ డనఁగ సుదర్శనుఁ డుపుట్టెను. సుదర్శనునకు అగ్నివర్ణుఁడు దుర్భవించెను. అగ్నివర్ణునకు శీఘ్రుగుఁడు జన్మించెను. 30

శీఘ్రుగునకు మరువు పుట్టెను. మరువునకుఁ బ్రశుశ్రుకుఁడు పుట్టెను. ప్రశుశ్రుకునకు శ్రీసుంతుఁడగు సంబరీషుఁడు పుట్టెను 31

అంబరీషునకు సత్యవ్రతాక్రముఁడగు నహుషుఁ డుపుట్టెను నహుషునకుఁ బరమధార్మికుఁడగు నాభాగుఁడు జన్మించెను. 32

నాభాగునకు అజుఁడనియుఁ సువ్రతుఁడనియుఁ సిద్ధసుతోడుఁగులు జన్మించిరి. అజునకు ధర్మాత్ముఁడగు దశరథమహారాజు కలిగెను 33

ఆ దశరథమహారాజునకు దాశుభాగార్హుఁడగు జ్యేష్ఠపుత్రుఁడు రాముఁడనువాఁడున్నాఁడు.

రాముఁడా! నీ వట్లు జ్యేష్ఠపుత్రుఁడవు కాఁపున నీవె రాజు కాఁదగినవాఁడవు. కాఁబట్టి నీరాజ్యంబు దీసికొని జనులం బాలించుకొనుము. 34

ఇక్ష్వాకులంబునఁ జ్యేష్ఠపుత్రుఁడు రాజగుటయే సుర్యాద జ్యేష్ఠుండుండఁగా ఁ గనిష్ఠుఁడు పట్టాభిషేకంబు నొంద నర్హుఁడు గాఁడు జ్యేష్ఠునకే

స రాఘవాణాం కులధర్మ మాత్మన
స్స నాతనం నాద్య విహంతు మర్హసి,
ప్రభూతరత్నా మనుశాధి మేదినీం
ప్రభూతరాష్ట్రాం పితృవ న్మహీయశాః. ౩౬

ఇతి శ్రీమదయోధ్యాకాణ్డే దశోత్తరశతతమ స్సర్గః. ౧౧౦.

ఏకాదశోత్తరశతతమ స్సర్గః.

వసిష్ఠ స్తు తదా రామ ముక్త్వా రాజపురోహితః,
అబ్రవీ ద్ధర్మసంయుక్తం పున రే వాపరం వచః. ౧
పురుష స్నేహ సాతస్య భవన్హి గురవ స్సుతుః,
ఆచార్య శ్చైవ నాకు శ్రేష్ఠ పితా మాతా చ రాఘవ!. ౨
పితా హ్యేనం జనయతి పురుషం పురుషర్షభ!,
ప్రజ్ఞాం నదాతి చాచార్య స్తస్మా త్స గురు రుచ్యతే. ౩

సోఽహం తే పితు రాచార్య స్సఖా చైవ పరన్తప!,
మమ త్వం వచనం కుర్వ న్నాతివర్తే స్సతాం గతిమ్. ౪

ఇమా హి తే పరిషద శ్శ్రేణయ శ్చ ద్విజా స్తథా,
వసు తాత! చర ధర్మం నాతివర్తే స్సతాం గతిమ్. ౫

వృద్ధాయా ధర్మశీలాయా మాతు ర్నాగ్ర్యా స్వయ ర్థితుమ్,
అస్యా స్తు వచనం కుర్వ న్నాతివర్తే స్సతాం గతిమ్. ౬

పట్టాభిషేకము గావింపవలయును. 3½

మహాకీర్తిశాలివగు రాముఁడా! అట్టిపరమధార్మికుఁడవగు నీవు జ్యేష్ఠపుత్రుఁడు రాజగుటయను రాఘవుల కులధర్మమును జెఱుపరాదు. నీతండ్రి యయిం బోలె సమస్తసంపూర్ణభూమిని బాలింపుము. అని వసిష్ఠుఁడు రాముని తోఁ జెప్పెను. 3౬

ఇది నూటపదియవ సర్గము.

నూటపదునొకండవసర్గము.

రాజపురోహితుఁడగు వసిష్ఠుఁడు ఆట్లు రాముఁడు జెప్పి మరల నతనిం జూచి యుక్తంబగు నీమాటం జెప్పెను. ౧

కనుత్పన్నవంశంబునం బుట్టినట్టి రాముఁడా! పురుషునకు ఆచార్యుఁ డును దండ్రియును దల్లియును వీరలు మువ్వురును గురువులగుచున్నారు. ౨

పురుషశ్రేష్ఠుఁడవగు రాముఁడా! తండ్రియుఁ దల్లియు నీపురుషుం బుట్టించువారలు కావున వార లితనికి గురువులు ఆచార్యుం డతనికి జ్ఞానము నొసంగును గావున గురుండనఁబడును. 3

శత్రువులఁ దపింపఁజేయుఁనట్టి రాముఁడా! నేను నీతండ్రికిని నీకును ఆచార్యుఁడను గాన నీవు నామాట ప్రకారము చేయుగుఁవేని సన్మార్గమును వదలినవాఁడవు కావు. ౪

నాయనా! ఈబ్రాహ్మణులును బౌరజనులును క్షత్రియులును వైశ్యులును నీవారలు. నిన్ను సేవించుచున్నవారలు. వీరలం బాలించుట యనెడు ధర్మం బనుష్ఠింతువేని సత్పురుషమార్గమును వదలినవాఁడవు కావు. ౫

వృద్ధురాలును బరమధార్మికురాలు నగు తల్లికి శుశ్రూష సేయకుండుట యెంతమాత్రము యుక్తముకాదు కావున ఈచిఱుమాటచొప్పున నడచుకొందువేని సన్మార్గమును వదలినవాఁడవు కావు. ౬

భరతస్య వచశ్శ్రుత్వా న్యాచమానస్య రాఘవ!,
ఆత్మానం నాతివర్తే న్త్వం సత్యధర్మపరాక్రమ'. ౬

ఏవం మధుర ముక్తస్తు గురుణా రాఘవ స్స్వయమ్,
ప్రత్యువాచ సమాగమ్య వసిష్ఠం భూరిమన్త్రిణం: ౮
య న్మాతాపితరౌ వృత్తం తనయే కురుతే సదా,
న సుప్రతికరం తత్తు మాత్రా పిత్రా చ యత్కృతమ్. ౯
యథాశక్తిప్రదానేన స్నానసోచ్ఛాదనేన చ,
నిత్యం చ ప్రియవాదేన తథా సంపూజనేన చ. ౧౦

సహి రాజా జనయితా పితా దశరథో మమ,
ఆజ్ఞాతం యన్మయా తస్య న తన్మిథ్యా భవిష్యతి. ౧౧

ఏవ ముక్తస్తు రామేణ భరతః ప్రత్యనన్దనమ్,
ఉవాచ పరమోదారం సూనృతం పరమదుర్మనాః. ౧౨

ఇహ మే స్థణ్డిలే శీఘ్రం కుశా నాస్తర సాధ్వితి',
ఆర్యం ప్రత్యుపవేక్ష్యామి యావన్మే న ప్రసీదతి. ౧౩

అనాహారో నిరాలోకో ధనహీనో యథా ద్విజః,

రాముఁడా! నీవు యాచకుల యభీష్టము నెఱవేర్చుటయందు బద్ధదీక్షులగు రాఘవులవంశంబునం బుట్టినవాఁడవు. సత్యధర్మంబులం దప్పనివాఁడవు. అట్టినీవు యాచించుమన్న భరతునిమాఁ నంగీకరింతువే? నీధర్మస్వభావంబును బదలినవాఁడవు కావు. అని విసిష్ఠమహాముని రామునకుఁ జెప్పెను. ౭

పురుషశ్రేష్ఠుఁడగు రాముఁడు ఇట్లు ఆచార్యుఁడగు విసిష్ఠుఁడు చెప్పిన సమధురవచనములు విని యితఁడుం జూచి యిట్లు వచనములు చెప్పెను. ౮

తలిదండ్రులు మొదలఁ గొడుకుఁ బుట్టుటచే గాంచిన ప్రతోషవాసాదులకును మఱియుఁ గొడుకు పుట్టినవేళకి అలనికి స్తన్యము అన్నము వస్త్రములు మొదలగువాని యుత్థాశక్తి నొసఁగుచు నలుగుపెట్టి స్నానంబు సేయించుచు నెల్లప్పుడుఁ బ్రియవచనంబు లాడుచు నతనిఁ బెంచుటమొదలుగా వారలతనికిఁ గావించిన యుపకారంబులకుఁ బ్రతిచేయనలవి కాదు. కావున ధర్మసాధనంబగు నీదేహంబునకుఁ గారణము కాఁబట్టి తలిదండ్రులే యాచార్యునకన్న నధికులు. ౯,౧౦

నాతండ్రి దశరథమహారాజు నిన్నుఁ బుట్టించినవాఁడు కావున నేనతనికిఁ గావించిన ప్రతిజ్ఞ యెంతమాత్రము ప్రబద్ధము కాఁగూడదు. అట్లు నేను దల్లివిషయమయి ప్రతిజ్ఞచేయులేదు. కావునఁ దల్లిమాట నతిక్రమించుట యనునదియె సంభవింపదు. అని రాముఁడు చెప్పెను. ౧౧

పరమోదారుఁడగు భరతుఁడు రాముఁడు చెప్పిన మాటను విని పరమదుఃఖితుఁడై తనసమీపంబున నున్న సుమంత్రుం జూచి ఇట్లని చెప్పెను. ౧౨

సుమంత్రుఁడా! శీఘ్రముగా నా కిచ్చట నేలపై దర్భలం బఱచిపెట్టుము. రాముఁడు నాకుఁ బ్రసన్నుఁడగునంతవఱకు నతని కడ్డముఁ బరుండియుండెదను. ౧౩

ఆప్పుదీసికొన్నవాఁడు మఱల నివ్వకపోవుటనువలన ఆప్పిచ్చినబ్రా

శేషేయ పురస్తా చ్ఛాలాయా యావ న్న ప్రతియాస్యతి ౧౪

సతు రామ మవేక్ష్య న్తం సుమత్రం ప్రేక్ష్య దుర్మనాః,
కుశోత్తర ముపస్థాప్య భూమా వేవా ఽస్తర త్సవ్యమ్. ౧౫

త ముచాచ సుహోత్రజా రామో రాజర్షి సత్తమః,

కిం నూం భరత! కుర్వాణం తాత! ప్రత్యుపవేక్ష్యసి. ౧౬

బ్రాహ్మణో హ్యేకపార్శ్వేన నరా న్నోద్ధు మిహార్హతి,
న తు మూర్ధాభిషిక్తానాం విధిః ప్రత్యుపవేశనే. ౧౭

ఉత్తిష్ఠ నరశార్దూల! హి త్వైవోత్త ద్దారుణం వ్రతమ్,
పురనద్యా మితిగతీ ప్ర మయోధ్యాం యాహి రాఘవ!. ౧౮

ఆర్తేన త్వేవ భరతః పౌరజానపదం జనమ్,
ఉవాచ సర్వతః ప్రేక్ష్య కి మార్యం నానుశాసథ. ౧౯
తే తం మూను ర్మహాత్మానం పౌరజానపదా జనాః,
కాకుత్స్థ సుభిజానీమ స్సున్యా గ్వతి రాఘవః. ౨౦

ఏషోఽపి హి సుభాగః పితు ర్వచసి తిష్ఠతి,
అతఏవ న శక్తాః స్మో వ్యావ ర్తయితు మఞ్జసా. ౨౧

హ్మణుఁడు అతనివాకిలి కడ్డముగాఁ బరుండువిధంబున నేను రాముఁడయోధ్యకు వచ్చునంతవఱకు ఆహారంబు వర్జించి ముఖంబుపై గుడ్డవేసికొని రోదనంబు సేయుచుఁ బర్ణశాలవాకిటం బరుండెదను. ౧౪

అంతి గుఃఖితుఁడగు నాభరతుఁడు తాను చెప్పినట్లు దర్భలం బఱపక నుమంత్రుఁడు రామాజ్ఞం గోరుటను జూచి తానేదర్భలు తెచ్చి పఱచుకొని శయనించెను. ౧౫

అంత మహాతేజుఁడును రాజర్షి ముఖ్యుఁడు నగు రాముఁడు భరతుం జూచి యిట్లని చెప్పెను.

నాయనా! నీవు నాకొఱకుఁ జేయుఁబట్టి నీవునావాకిలి కడ్డముగాఁ బరుండెదవు? ౧౬

బ్రాహ్మణుఁడుమాత్రమె తినయొద్దనప్పుడీసికొని యొగవేయఁ గోరువానివాకిట నడ్డముగాఁ బరుండుటకుఁ దగునుగాని క్షత్రియుల కట్లు వాకిలి కడ్డముగాఁ బరుండి పీడించుట యెంతమాత్రము యుక్తముగాదు. ౧౭

పురుషశ్రేష్ఠుఁడవగు భరతుఁడా! లెమ్ము. ఈభయంకరవ్రతంబు విడిచిశీఘ్రంబున నిచ్చటనుండి పట్టణోత్తమంబగు నయోధ్యాపట్టణంబునకు బొమ్ము అని రాముఁడు భరతునకుఁ జెప్పెను. ౧౮

భరతుఁడు పరుండియే పౌరులను జానపదులను జనులనందఱం జూచి "మీరలయినను రాముని నేమియుఁ జెప్పరా యేమి?" అని యడిగెను. ౧౯

అంతి నాజను లందఱు మహాత్ముఁడగు భరతుంజూచి యిట్లని చెప్పిరి.

రాముని మేము చక్కఁగా నెఱుంగుదుము. రాముఁడు చెప్పినది బాగుగా నున్నది. ౨౦

మహాభాగుఁడగు నీరాముఁడును పితృవచనపరిపాలనంబను ధర్మంబు నవలంబించియున్నాఁడు. కావునను! యితని మఱలింపుటకు మాచేతఁ గాదు. అని జనులు భరతునతోఁ జెప్పిరి. ౨౧

తేషా మాజ్ఞాయ వచనం రామో వచన మబ్రవీత్,

ఏవం నిబోధ వచనం సుహృదాం ధర్మచక్షుషామ్. ౨౧
ఏత చ్చైవోభయం శ్రుత్వా సన్యో న్యమ్ప్రేష్య రాఘవ!,
ఉత్తిష్ఠ త్వం మహా బాహో! మాం చ స్పృశ తథోదకమ్ ౨౨

అథోత్థాయ జలం స్పృష్ట్వా భరతో వాక్య మబ్రవీత్,
కృణ్వన్తు మే పరిషదో మన్త్రిణ శ్చైణేయ స్థదా. ౨౩

న యాచే పితరం రాజ్యం నానుశాస్మి మాతరమ్,
ఆర్యం పరమధర్మజ్ఞం నానుజానామి రాఘవమ్. ౨౪

యది త్వమేష్యం న స్తవ్యం కర్తవ్యం చ తథా వచః,
అహమేవ నివత్స్యామి చతుర్దశ సమా వనే. ౨౫

ధర్మాత్మా తస్య తద్వాక్యేన భ్రాతు ర్వాక్యేన విస్మితః,
ఉవాచ రాము స్సమ్ప్రేక్ష్య పౌరజానపదం జనమ్. ౨౬
విక్రీత మాహితం క్రీతం యత్పిత్రా జీవతా మమ,
న తల్లోపయితుం శక్యం మయా వా భరతేన వా. ౨౭

ఉపధి ర్న మయా కార్యో వనవాసే జుగుప్సితః,
యుక్త ముక్తం చ కైకేయ్యా పిత్రా మే సుకృతం కృతమ్. ౨౮

రాముఁడును పౌరజానపదజనులు చెప్పినమాటను దెలిసికొని భరతు నిం జూచి యిట్లని చెప్పెను.

భరతా నీ స్నేహితులును ఇట్లు చెప్పుచున్నారు వినుము. ౨౨

మహాబాహుఁడవగు భరతుఁడా! నేను జెప్పినమాటను ఈపౌరజాన పదులమాటను రెంటిని చక్కఁగా నాలోచింపుము శీఘ్రంబున లేచి నన్నును జలంబును స్పృశింపుము.అని రాముఁడు భరతునితోఁ జెప్పెను ౨౩

అంత భరతుఁడు లేచి జలంబును రాముని స్పృశించి యిట్లనిచెప్పెను. బ్రాహ్మణులను మంత్రులను బౌరులును అందఱును నేను జెప్పుమాటను సావధానముగా వినుఁడు. ౨౪

నేను నాకు రాజ్యంబు కావలెనని తండ్రిని యాచింపలేదు. నీవునా రాజ్యంబు నిచ్చినను గానింపను మని నాతల్లికైకయిం బ్రేరింపలేదు మము ధర్మజ్ఞుఁడగు రాముఁ డడవినుం డుకు నెనెంతమాత్రము సమ్మతింపలేదు ౨౫

ఇంకి నవశ్యము పితృవచనముచొప్పున మంబున నుండవలసినవాఁడ యగునేని నే రామునకు బదులు వనంబుఁ బదునాలుగుసంవత్సరంబు లుండెదను. రాముఁడు నామ బదులుగా రాజ్యంబుఁ బాలించుఁగాక. అని భరతుఁడు చెప్పెను. ౨౬

ధర్మాత్ముఁడగు రాముఁడు తమ్ముఁడగు భరతుని యథార్థవచనంబున కచ్చెరువొంది పౌరజానపదజనులం జూచి యిట్లని చెప్పెను. ౨౭

నాతండ్రి ప్రతికియుండునప్పుడు దేని విక్రయించునో దేని గుఱువ యుంచునో దేనిని గొనునో దానిని మార్చుటకు నాకుఁగాని భరతునకుఁగాని యెంతమాత్ర మలవిగాదు మనతండ్రి సత్యపాలనార్థమయి నాకు వనవా సంబు నొసంగి అందుకు బదులుగా రాజ్యంబు గ్రహించి భరతుని కిచ్చియు న్నాఁడు. దీని మార్చుట కెవ్వరికి నలవిగాదు. ౨౮

నేను వనవాసమునకు బదులు ప్రతినిధిగా రాజ్యపాలనము నంగీకరిం పఁగూడదు. ఇది మిక్కిలియు నిందితము. అట్లంగీకరింతునేని నాతండ్రి

జానామి భరతం హ్యస్తం గురుసత్కారకారిణమ్,
సర్వ మే వాత్ర కల్యాణం సత్యసన్ధే మహాత్మని. 30

అనేన ధర్మశీలేన వనా త్పిత్ర్యాగతః పునః,
భ్రాత్రా సహ భవిష్యామి పృథివ్యాగ పతి రుత్తమః. 31
వృతో రాజా హి కైకేయ్యా మయా తద్వచనం కృతమ్,
అనృతా న్మోచయానేన పితరం తం మహీపతిమ్. 32

ఇతిశ్రీమదయోధ్యాకాణ్డ ఏకాదశోత్తరశతతమస్సర్గః. ౧౧౧.

ద్వాదశోత్తరశతతమస్సర్గః.

తమప్రతిమతేజోభ్యాం భ్రాతృభ్యాం రోమహర్షణమ్,
విస్మితా స్సంగమం ప్రేక్ష్య సమవేతా మహర్షయః. 1
అన్తర్హితా స్తవ్ఋషిగణా స్సిద్ధా శ్చ పరమర్షయః,
తౌ భ్రాతరౌ మహాత్మానౌ కాకుత్స్థౌ ప్రశశంసిరే. 2
సధన్యో యస్య పుత్రౌ ద్వౌ ధర్మజ్ఞౌ ధర్మవిక్రమౌ,

శ్రుత్వా వయంహి సమ్భాషా ముభయోస్సన్నిహాయామహేం

తత స్తవ్ఋషిగణాగ ఉత్ప్రం దశగ్రీవవధైషిణః,

మాట యసత్యమగును. నాతల్లి కై కేయి యుక్తియుక్తముగానే చెప్పినది. నాతండ్రి మంచికార్యమునే చేసెను. 27

భరతుఁడు తుమగలవాఁ డనియు గుణస్థిగలవాఁ డనియు నెఱుంగుదును. సత్యసంధుఁడును మహాత్ముఁడు గను నాభరతునకు సమస్తమును మంగళకరంబు గాఁగలదు. 30

నేను బదునాలుగుసంవత్సరంబులు గడచినపిమ్మట నడవినుండి వచ్చి ధర్మస్వభావుఁడగు తమ్ముని భరతుం గూడి భూమిం బాలించెదను 31

కైకేయి దశరథమహారాజును యాచించినది ఆయనచెప్పినట్లు నేను వనవాసము గావించుచున్నాను నీవును ఆయనయాజ్ఞచొప్పున రాజ్యపరిపాలనంబు గావించి యాయన కిసత్యదోషంబు గలుగకుండునట్లు సేయుము. అని రాముఁడు భరతునకుఁ జెప్పెను. 32

ఇది నూటపదునొకండవసర్గము.

నూటపండ్రెండవసర్గము.

అచ్చటికి వచ్చియున్న మహర్షులు కాంతిమంతులగు నారామభరతుల యద్భుతసమాగమంబుఁ జూచి మిక్కిలియు నాశ్చర్యంబు నొందిరి. 1

అప్పు డంతర్ధానము నొందియున్న ఋషులును సిద్ధులును దేవర్షులును నన్నదమ్ముల నారామభరతులం బ్రశంసించిరి. 2

ఎవ్వనికి ధర్మవేత్తలును ధర్మానుష్ఠానమునందు ధృఢవ్రతములు గల వారలు నగు నిద్దఱుకొడుకులున్నారో అట్టిదశరథమహారాజు మిక్కిలియుఁ బుణ్యవంతుఁడు.

మనము ఇద్దఱితోసంభాషణమును వినుటచేత నీయిద్దఱియందును మక్కువపుట్టుచున్నది. అని ఋషులు మున్నగువారలును రామభరతులం బ్రశంసించిరి. 3

అంత నాఋషులు రావణవధంబు గోరి యందఱు నేకకంఠంబున

భరతం రాజశార్దూల మిత్యూచు స్సంగతా వచః. ౮
కులే జాత! సుహాప్రాజ్ఞ! మహావృత్త! మహాయశః!,
గ్రాహ్యం రామస్య వాక్యం తే పితరం యది పశ్యసే. ౯

సదాఽనృణ మిమం రామం వయ మిచ్ఛామహే పితుః,
అనృణత్వాచ్చ కైకేయ్యా స్స్వర్గం నరథో గతః. ౧౦

ఏతావ దుక్త్వా వచనం గన్ధర్వా స్సమహాస్మయాః,
రాజర్షయ శ్చైవ తదా సర్వే స్వాం స్వాం గతిం గతాః. ౧
హ్లాదిత స్తేన వాక్యేన శుభేన శుభదర్శనః,
రామ స్సంహృష్టవదన స్తా నృషీ నభ్యపూజయత్. ౨

త్రస్తగాత్రస్తు భరత స్స వాచా సజ్జమానయా,
కృతాఞ్జలి రిదం వాక్యం రాఘవం పున రబ్రవీత్. ౩

రాజధర్మ మనుప్రేక్ష్య కులధర్మానసన్తతిమ్,
కర్తు మర్హ సి కాకుత్స్థ! మను మాతు శ్చ యాచనామ్. ౧౦

రక్షితుం సుమహా ద్రాజ్య మహ మేక స్తు నోత్సహే,
పౌరజానపదాం శ్చాపి రక్తా స్త్ర క్ష్యయితుం తథా. ౧౧

జ్ఞాతయశ్చ హి యోధా శ్చ మిత్రాణి సుహృద శ్చ నః,
త్వామేవ ప్రతికాఙ్క్షన్తే ప్రర్జన్య మివ కర్ష కాః. ౧౨

రాజశ్రేష్ఠుడగు భరతుం జూచి యిట్లని చెప్పిరి. ౪

భరతుఁడా! నీవు మహాపండితుఁడవు సదాచారసంపన్నుఁడవు. మహాయశుఁడవు సత్కులంబునం బుట్టినవాఁడవు. నితండ్రి పరలోకసుఖంబు నొందవలయునని కోరుగువేని నీవు రాముఁడు చెప్పినట్లు గావింపుము. ౫

రాముఁడు ఎల్లప్పుడును దండ్రిఋణంబు నొందకుండనెలసినిమాకొఱ్ఱి ఆట్లు దశరథుఁడు కైకేయి ఋణంబు దీర్చుకొనుటవలన స్వర్గంబు నొందినాఁడు. మీరలు ఆదశరథుఁడు కైకేయి కొసంగినవరమును అబద్ధము గావింతురేని దశరథుఁ స్వర్గము నొందఁజాలఁడు. అని ఋషులు మున్న గువారలు భరతునితోఁ జెప్పిరి. ౭

అప్పుడు మహర్షులును గంధర్వులును రాజర్షులును, భరతున కింత మట్టుకుఁ జెప్పి యందఱును దపస్తేమునెలవులకుం బోయిరి. ౮

చూపరులకు మంగళంబు నొసంగుట్టి రాముఁడు ప్రియకరంబగు నాఋషుల మాటను విని పరమసంతోషంబు నొంది యాఋషుల వందఱం బూజించెను. ౯

ఆంత భరతుఁడు తనమనోరథము లేశమయినను సిద్ధింపకుండుటఁ జూచి భయవిహ్వలుఁడై చేమోడ్పు గీలించి రామునిం జూచి మాటలు తొట్రుపడ నిట్లని చెప్పెను. ౯

రాముఁడా! రాజధర్మముచొప్పున రాజ్యపరిపాలనము సేయవలసియుండుటను కులధర్మముచొప్పున జ్యేష్ఠునకే పట్టాభిషేకము కావలసి యుండుటను ఆలోచించి నాతల్లిప్రార్థనను గావింపుము. ౧౦

ఈమహారాజ్యంబు రక్షించుటకుఁ గాని మనయందనురాగముగల యీపౌరజానపదుల రంజిల్లఁజేయుటకుఁగాని నాయొక్కనిచేత వల్లనిగాదు. ౧౧

మనబంధువులును సేనానాయకులును స్నేహితులును మనయందుఁ బ్రేమగలవారలును సేద్యముచే జీవించువారలు మేఘమును గోరునట్లు నిన్నే గోరుచున్నారు. ౧౨

ఇదం రాజ్యం మహాప్రాజ్ఞ! స్థాపయ ప్రతిపద్య హి,
శక్తిమా నసి వానుత్స్థ! లోకస్య పరిపాలనే. ౧౩

ఇత్యుక్త్వా న్యపతా ద్భూతిః పాదయో ర్భరత స్తదా,
భృశం సమ్భావ్యయా మాస రామ మేవ ప్రియంవదః. ౧౪
త మశ్రు భ్రాతరం కృత్వా రామో వచన మబ్రవీత్,
శ్యామం నలినపత్రాక్షం మత్తహంసస్వరం స్వయమ్. ౧౫

ఆగతా త్వా మిమం బుద్ధి స్సృజా వై నయకోవిద యా,
భృశ ముత్సహసే తాత! రక్షితుం పృథివీ మపి. ౧౬

అమాత్యై శ్చ సుహృద్భి శ్చ బుద్ధిమద్భిశ్చ మన్త్రిభిః,
సర్వకార్యాణి సమ్మన్త్ర్య సమహా న్యపి కారయ. ౧౭

లక్ష్మీ శ్చన్ద్రా దపేయా ద్వా హిమవా న్వా హిమం త్యజేత్,
అతీయా త్సాగరో వేలాం న ప్రతిజ్ఞా మహం పితుః. ౧౮

కామాద్వా తాత లోభాద్వా మాత్రా తుభ్య మిదం కృతమ్,
న త న్మనసి కర్తవ్యం వర్తితవ్యం చ మాతృవత్. ౧౯

ఏవం బ్రువాణం భరతః కౌసల్యాసుత మబ్రవీత్,
తేజసాఽఽదిత్యసఙ్కాశం ప్రతిపచ్చన్ద్రదర్శనమ్. ౨౦

అధిరోహార్య! పాదాభ్యాం పాదుకే హేమభూషితే,
ఏతే హి సర్వలోకస్య యోగక్షేమం విధాస్యతః. ౨౧

మహాపండితుఁడవగు రాముఁడా! నీ వీరాజ్యంబు సంగీకరించిపాలింపుము. ఈశోసలదేశంబును మాత్రమె కాదు. సలోకంబు నంతయుఁ బాలింప సమర్థుఁడవు. అని భరతుఁడు రామునితోఁ జెప్పెను. ౧౩

అంత భరతుఁడు తనమాట లన్నియు వ్యర్థము లగుటంజేసి రామునిపాదంబులం బడి ప్రియవచనంబుల నతనిం బలువిధంబులఁ బ్రార్థించెను. ౧౪

రాముఁడు శ్యామలదేహుఁడును గమలపత్రంబులంబోలె విశాలసుందరంబులగు కండ్లుగలవాఁడును మదించిన హంసకునుంబోలె మనోహరంబులగు పలుకులుగలవాఁడు నగు భరతు నంకంబునంజేర్చి యిట్లని చెప్పెను ౧౫

నాయనా! నీకు సహజంబగు బుద్ధి యధికముగాఁ గలదు. గురుశిక్షలను గలుగుబుద్ధియుఁ గలిగియున్నది. కావున నీ కీభూమండలమునంతయు రక్షింపమిక్కిలియుఁ శక్తి యున్నది. ౧౬

నీవు ప్రధా మంత్రులతోను స్నేహితులతోను బుద్ధిసంతులగు నుపమంత్రులతోనుం జక్కఁగా నాలోచించి గొప్పకార్యంబు లన్నియుంగావింపుము. ౧౭

కాంతి చంద్రుని విడిచినను విడుచును; మంచు హిమవత్పర్వతమును విడిచినను విడుచును; సముద్రము చెలియలికట్ట నతిక్రమించిన నతిక్రమించును. నేనుమాత్రము తండ్రికిఁగావించిన ప్రతిజ్ఞ నతిక్రమింపను. ౧౮

నాయనా! కామమువలననో లోభమువలననో నీతల్లి నీకొఱకు యీకార్యంబు చేసినఁది దాని నీవు మనసునందుంచవలదు. నీవు తల్లియందువలెఁ జూడియందు వర్తింపనలయును. అని రాముఁడు భరతునితోఁ జెప్పెను.౧౯

భరతుఁ డిట్లు చెప్పుచున్న, కాంతిచే సూర్యసమానుఁడైన పాండ్యమినాఁటిచంద్రుఁడుఁబోలె వర్ధిష్ణువైన బాజనీయుఁడు నగు రాముం జూచి యిట్లని చెప్పెను. ౨౦

పూజ్యుఁడవగు రాముఁడా! కాంచనాలంకృతంబులగు నీపాదుకలపై నీ పాదంబుల నుంచుము. ఈపాదుకలె సమస్తప్రపంచమునకును యోగక్షేమంబులు గావింపఁగలవు. ౨౧

సోఽధిరుహ్య నరవ్యాఘ్రౌ పాదుకే హ్యవరుహ్య చ,
ప్రాయచ్ఛ త్సుమహాతేజా భరతాయ మహాత్మనే. ౧౨
సపాదుకే సమ్ప్రణమ్య రామం వచన మబ్రవీత్,

చతుర్దశ హి వర్షాణి జటాచీరధరో హ్యహమ్ ౧౩
ఫలమూలాశనో వీర! భవేయం రఘునన్దన!,
తవాఽగమన మాకాఙ్క్షన్వసన్నైవ నగరా ద్బహిః. ౧౪
తదా పాదుకయో ర్న్యస్తరాజ్యతన్త్రః పరన్తప!,

చతుర్దశే హి సంపూర్ణే వర్షేఽహని రఘూత్తమ!. ౧౫
న ద్రక్ష్యామి యది త్వాం తు ప్రవేక్ష్యామి హుతాశనమ్,

తథేతి చ ప్రతిజ్ఞాయ తం పరిష్వజ్య సాదరమ్. ౧౬
శత్రుఘ్నం చ పరిష్వజ్య భరతం చేద మబ్రవీత్,
మాతరం రక్ష కైకేయీం మా రోషం కురు తాం ప్రతి. ౧౭
మయా చ సీతయా చైవ శప్తోఽసి రఘునన్దన!,

ఇత్యుక్త్వోఽపరివృత్తాత్మా భ్రాతరం విససర్జ హ. ౧౮

స పాదుకే తే భరతః ప్రతాపవాన్
స్వలఙ్కృతే సమ్పరిపూజ్య ధర్మవిత్,
ప్రదక్షిణం చైవ చకార రాఘవం
చకార తే చోత్తమనాగమూర్ధని. ౧౯
అథాఽనుపూర్వ్యా త్పరితోషయన్ప్రజా తం జనం
గురూం శ్చ మన్త్రిప్రకృతీ స్తథాఽనుజౌ,

పురుషశ్రేష్ఠుఁడైను మహాప్రభావుఁడు నగు నారాముఁడు ఆపాదుకలం దొడుగుకొని మఱల విడిచి మహాత్ముఁడగు భరతున కొసంగెను. 22

ఆంత భరతుఁడు ఆపాగుకలకు ప్రమస్కరించి రాముని జూచి యిట్లని చెప్పెను.

శత్రువులం దపింపఁజేయునట్టి మహాపరాక్రమశాలివగు రామఁడా! నేను బదునాలుగుసంవత్సరములును జటలు దాల్చి నారచీరలం గట్టుకొని ఫలమూలముల నాహారంబుగాఁ గొనుచు నీపాగుకలకు రాజ్యతంత్రంబు లొప్పగించి పట్టణంబునకు వెలుపల వాసంబు సేయుచు నీకాక కెదురు సూచుచుండెదను. 23

రామఁడా! పదునాలుగుసంవత్సరంబులును నిండినవెనుక మఱుచటి దినమున నిన్నుఁ జూడకుండునేని తెప్పకి యగ్నిహోత్రముం బ్రవేశించెదను. అని భరతుఁడు రామునకుఁ జెప్పెను. 24

ఆంత రాముఁడు భరతుఁడు చెప్పినమాట కొప్పుకొని యతని గవుఁగిలించికొని భరతుం జూచి యీమాటం జెప్పెను. 25

భరతుఁడా! నీతల్లియగు కైకేయిని రక్షింపుము. ఆబిడపైఁ గోపంబు సేయకుము. ఆమ్ము నాపేరిటను సీతపేరిటను; ఆనపెట్టుచున్నాను. అనిరాముఁడు భరతునితోఁ జెప్పెను. 26

రాముఁడు ఇట్లు ప్రకారము భరతునితోఁ జెప్పి యంతఁ గన్నుల నీళ్లు గాఁ భరతుం బొమ్మనెను. 27

మహాపరాక్రమశాలియు ధర్మవేత్తయు నగు నాభరతుఁడు కాంచనాలంకృతంబులగు నా పాగుకలం జక్కఁగాఁ బూజించి రామునకుఁ బ్రదక్షిణంబు గావించి యాపాదుకలను మృత్యుంజయుఁడను నుత్తమగజంబు శిరస్సున నుంచెను. 28

ఆంత, హిమవత్పర్వతమువలె స్వధర్మంబున మిక్కిలియు ధైర్యము గల రాముఁడు గురువులను మంత్రులను జనులను హరివారికిం దగువిధంబులఁ

వ్యసర్జయ ద్రామవవంశవర్ధన
స్తిసర స్సర్వధర్మే హిమవా నివాచలః. ౩౦
తం మాతరో బాష్పగృహీతకణ్ఠ్యో
దుఃఖేన నామన్త్రయితుం హి శేకుః,
స త్వేవ మూర్ధ్నా రభివాద్య సర్వా
గుదన్ముటీం స్వాం ప్రవివేశ రామః. ౩౧
ఇతి శ్రీమదయోధ్యాకాణ్డే ద్వాదశోత్తరశతతమ స్సర్గః. ౧౧౨

త్రయోదశోత్తరశతతమస్సర్గః.

తత శ్శిరసి కృత్వా తు పాదుకే భరత స్తదా,
ఆరురోహ రథం హృష్ట శ్శత్రుఘ్నేన సమన్వితః. ౧
వసిష్ఠో వామదేవ శ్చ జాబాలి శ్చ దృఢవ్రతః,
అగ్రతః ప్రయయు స్సర్వే మన్త్రిణో మన్త్రపూజితాః. ౨
మన్దాకినీం నదీం రమ్యాం ప్రాఙ్ముఖా స్తే యయు స్తదా,
ప్రకక్ష్యిణం చకురాపా శ్చిత్రకూటం మహాగిరిమ్. ౩
పశ్యా న్థాతుసహస్రాణి రమ్యాణి వివిధాని చ,
ప్రయయౌ తస్య పార్శ్వేన ససైన్యో భరత స్తదా. ౪
అదూరా చ్చిత్రకూటస్య దదర్శ భరత స్తదా,
ఆశ్రమం యత్ర స ముని ర్భరద్వాజఃి కృతాలయః. ౫
స తత మాశ్రమ మాగమ్య భరద్వాజస్య బుద్ధిమాన్,
అవతీర్య రథా త్వాదా వవన్దే భరత స్తదా. ౬
తతో హృష్టో భరద్వాజో భరతం వాక్య మబ్రవీత్,

బూజించి యందఱనుం బొమ్మనెను. 30

తల్లులు కన్నీళ్లొలుకుచుండుటచేత గుఱుతుంబున రాముని వీడ్కొనం జాలరైరి. ఆరాముఁడే తల్లుల కందఱకు నమస్కరించి రోదనంబు సేయుచు దనపర్ణశాలం బ్రవేశించెను. 30

ఇది నూటయేడవసర్గము

నూటపదుమూఁడవసర్గము.

అంత నప్పుడు భరతుఁడు రామపాదుకలను శిరసున నుంచుకొని పరమసంతోషంబున శత్రుఘ్నుం గూడి రథంబు నారోహించెను. ౧

వసిష్ఠుఁడును వామదేవుఁడును దృష్టసుతుఁడు జాబాలియు నాలోచనంబున సమర్థులగు మంత్రులు నందఱును ముందటం బోయిరి ౨

అప్పుడువారలు చిత్రకూటపర్వతంబునకుఁ బ్రదక్షిణముగాఁ దూర్పు దిక్కుఁబట్టి రమణీయంబగు మందాకినిదిం బొందిరి. ౩

అప్పుడు భరతుఁడు సైన్యముం గూడి రమణీయంబులగు నానావిధ ధాతువులం జూచుచు నాచిత్రకూటపూర్వపార్శ్వమార్గంబునం బోయెను. ౪

అంత భరతుఁడు చిత్రకూటపర్వతంబునకు సమీపంబున భరద్వాజ మహాముని యుండుపట్టి యాశ్రమపదంబుఁ జూచెను. ౫

అంత బుద్ధిమంతుఁడగు నాభరతుఁడు ఆయ్యాశ్రమంబునకుఁ బోయి రథంబు డిగ్గి భరద్వాజమహామునిపాదంబులకు నమస్కారంబు గావించెను. ౬

అంత భరద్వాజమహర్షి భరతాగమనంబునకు సంతోషంబు నొంది భరతుం జూచి యిట్లని చెప్పెను.

అపి కృత్యం కృతం తాత! రామేణ చ సమాగతమ్. ౭

ఏవ ముక్త స్తతో భరద్వాజేన ధీమతా,
ప్రత్యువాచ భరద్వాజం భరతో భ్రాతృవత్సలః. ౮
స యాచ్యమానో గురుణా మయా చ దృఢవిక్రమః,
రాఘవః పరమప్రీతో వసిష్ఠం వాక్య మబ్రవీత్. ౯
పితుర్ని ప్రతిజ్ఞాం తా మేవ పాలయిష్యామి తత్త్వతః,
చతుర్దశ హి వర్షాణి యా ప్రతిజ్ఞా పితుర్మమ. ౧౦

ఏవ ముక్తో మహాప్రాజ్ఞో వసిష్ఠః ప్రత్యువాచ హ,
వాక్యజ్ఞో వాక్యకుశలం రాఘవం వచనం మహా. ౧౧

ఏతే ప్రయచ్ఛ సంహృష్టః పాదుకే హేమభూషితే,
అయోధ్యాయాం మహాప్రాజ్ఞ! యోగక్షేమకరే తవ ౧౨

ఏవ ముక్తో వసిష్ఠేన రాఘవస్ర్ పాఙ్ముఖ స్థితః,
పాదుకే హ్యధిరుహ్యాతే మమ రాజ్యాయ వై దదా. ౧౩

నివృత్తోఽహ మనుజ్ఞాతో రామేణ సుమహాత్మనా,
అయోధ్యా మేవ గచ్ఛామి గృహీత్వా పాదుకే శుభే. ౧౪

ఏత చ్ఛ్రుత్వా శుభం వాక్యం భరతస్య మహాత్మనః,
భరద్వాజ శ్శుభతరం మునిర్వాక్య మువాచ తమ్. ౧౫

నాయనా! నీవు పోయినకార్యం బయినదా యేమి? రామునిం జూచితివా యేమి? అని భరద్వాజమహాముని భరతునితోఁ జెప్పెను ౭

భ్రాతృవత్సలుఁడగు భరతుఁడు బుద్ధిమంతుఁడగు భరద్వాజమహాముని యడిగినది విని యతనిం జూచి యిట్లని బదులు చెప్పెను. ౮

దృఢవ్రతుఁడగు రాముఁడు నేనును ఏనిష్ఠుఁడును రాజ్యంబుఁ బాలింపమ్మని యాచింపఁగా సంతోషించి ఏనిష్ఠుం జూచి యిట్లని చెప్పెను

రాముఁడు పదునాలుగు సంవత్సరంబు లుండవలయును అని నాతండ్రి కైకేయికిఁ గాఁ గావించినప్రతిజ్ఞ నే యథార్థంబుగాఁ బాలించెదను. అని ఏనిష్ఠునితోఁ జెప్పెను. ౧౦

మాటలు చెప్పనేర్చినవాఁడును మహాపండితుఁడు పగు నిష్ఠుఁడు రాముఁడు చెప్పి ది విని యిట్టిమాటలు చెప్పుటయందుఁ బ్రయత్నుఁడగు రాముని జూచి యధికార్థంబగు నీమాటం జెప్పెను. ౧౧

మహాపండితుఁడవగు రాముఁడా! నీవు సంతోషంబున బంగారముతో నలంకరింపఁబడిన నీపాదుకల నిమ్ము. ఇవే యయోధ్యయందుఁ యోగక్షేమంబులు నేయఁగలవు. అని ఏనిష్ఠుఁడు రామునకుఁ జెప్పెను. ౧౨

రాముఁడు ఏనిష్ఠుఁడు చెప్పినమాటనువిని తూర్పుమొగంబుగా నిలిచి యీపాదుకలపైఁ బాదంబు లుంచి నాకు రాజ్యాలంబనార్థమయి వాని నొసంగెను. ౧౩

అంత నేను మంగళకరంబులగు పాదుకలం దీసికొని మహాప్రభావుండగు రాముననుజ్ఞం బడసి మఱల నయోధ్యాపట్టణంబునకే పొఁదుమన్నాను. అని భరతుఁడు భరద్వాజునితోఁ జెప్పెను. ౧౪

భరద్వాజమహాముని మహాత్ముఁడగు భరతుఁడు చెప్పిన మంగళకరంబగు నామాటను విని యాభరతుం జూచి మిక్కిలియు మంగళకరంబగు నీమాటం జెప్పెను. ౧౫

నైతచ్చిత్రం నరవ్యాఘ్ర! శీలవృత్తవతాం వర!,
యదార్యం త్వయి తిష్ఠేత్తు నిమ్నే సృష్ట మివోదకమ్. ౧౬

అమృతస్య మహాబాహుర్ పితా దశరథస్తవ,
యస్య త్వ మీదృశర్ పుత్రో ధర్మజ్ఞో ధర్మవత్సలః. ౧౭

తమృషిం తు మహోత్సాన ముక్త్వావాక్యం కృతాఞ్జలిః,
ఆమన్త్రయితు మారేభే చరణా వుపగృహ్య చ. ౧౮

తతర్ ప్రదక్షిణం కృత్వా భరద్వాజం పునర్మునిమ్,
భరత స్తు యయౌ శ్రీమా నయోధ్యాం సహ మన్త్రిభిః. ౧౯

యానై శ్చ శకటై శ్చైవ హయై ర్నాగై శ్చ సా చమూః,
పున ర్నివృత్తా వి స్తీర్ణా భరత స్యానుయాయినీ. ౨౦

తత స్తే యమునా దివ్యాం నదీం తీర్త్వోర్మిమాలినీమ్,
దదృశు స్తాం పున స్సర్వే గఙ్గాం శుభజలాం నదీమ్. ౨౧

తాం రమ్యజలసంపూర్ణాం స తీర్త్వా సహ బాన్ధవః,
శృఙ్గిబేర పురం రమ్యం ప్రవివేశ ససైనికః. ౨౨

శృఙ్గిబేరపురా దూర్ధ్వ మ్ప్లవయో ధ్యాం సందదర్శ హ,

అయోధ్యాం చ తతో దృష్ట్వా పితృ భ్రాతృ నివర్జితామ్. ౨౩
భరతో దుఃఖసన్తప్త స్సారథిం చేద మబ్రవీత్,

పురుషశ్రేష్ఠుఁడవు సదాచారసత్త్వభావసంపన్నులలోఁ దమ్ముఁడవు నగు భరతుఁడా! పల్లపునేలయందుఁ నీళ్లు నిలుచునట్లు నీయందుఁ జ్యేష్ఠానువర్తన మనుధర్మము స్థిరమయి యుండుట యెంతమాత్రము ఆశ్చర్యకరము గాదు. ౧౬

మహాబాహుఁడగు నీతండ్రి దశరథమహారాజునకు భర్తృజ్ఞుఁడవును పరమధార్మికుఁడవు నగు నీయట్టిసత్పుత్రుఁ డున్నవు కావున నతఁడింకను బ్రతికియున్నాడు. అని భరద్వాజుఁడు భరతునితోఁ జెప్పెను. ౧౭

అంతి నాభరతుఁడు మహాత్ముఁడగు భరద్వాజమహాముని చెప్పినమాటను విని చేమోడ్పు గీలించి యాయన పాదంబులు పట్టుకొని పోయి వచ్చెదనని చెప్పెను. ౧౮

అంత శ్రీమంతుఁడగు భరతుఁడు భరద్వాజమహర్షికిఁ బలుమాఱు ప్రదక్షిణంబులు గావించి మంత్రులం గూడి యయోధ్యాపట్టణంబునకుఁ బోయెను. ౧౯

విస్తీర్ణంబగు నాభరతునిసేన శిబికాయులతోను శకటంబులతోను గుఱ్ఱంబులతోను ఏనుంగులతోను ఆభరతుని వెంబడించి పోయినది. ౨౦

అంత వారలందఱు సుస్థిమనదియు నధికముగా నలలు గలదియు నగుయమునానదిం దాఁటి మంచినీళ్లుగల గంగానదిం జూచిరి. ౨౧

ఆభరతుఁడు బంధుజనులను సైనికులనుం గూడి రమణీయజలముగల యాగంగానదిం దాఁటి రమణీయంబగు శృంగిబేరపురంబునకుఁ బోయెను.

భరతుఁడు శృంగిబేరమువనుండి వెడలిపోయి యయోధ్యాపురిని జూచెను.

భరతుఁడు తండ్రియన్నల యిద్దఱిచేతను విడువఁబడిన యయోధ్యాపట్టణంబుఁ జూచినంతనె పరమదుఃఖంబు నొందిసారథిం జూచి యిట్లనుఁ జెప్పెను. ౨౩

సారథే' పశ్య విధ్వస్తా సాఽయోధ్యా న ప్రకాశతే ౨౪
నిరాకారా నిరానన్దా దీనా ప్రతిహతస్వరా

ఇతి శ్రీమదయోధ్యాకాణ్డే త్రయోదశోత్తరశతతమ స్సర్గఃసర్గము.

చతుర్దశోత్తరశతతమ స్సర్గఃసర్గము.

స్నిగ్ధగమ్భీరఘోషేణ స్యన్దనే నోపయా స్పృభుఃసర్గము,
అయోధ్యాం భరతఃసర్గము శీఘ్రం ప్రవివేశ మహాయశాఃసర్గము. ౧
బిడాలోలూకచరితా మాలీనరవారణామ్,
తిమిరాభ్యాహతాం కాళీ మప్రకాశాం నిశా మివ. ౨

రాహుగ్రస్తోఃసర్గము ప్రియాం పత్నీం శ్రియా ప్రజ్వలితప్రభామ్,
గ్రహేణాభ్యుత్థితే నైకాం రోహిణీ మివ పీడితామ్. ౩

అల్పోష్ణతుబ్ధసలిలాం ఘర్మోత్తప్త విహఙ్గమామ్,
లీనమీనఝషగ్రాహాం కృశాం గిరినదీ మివ. ౪

విధూమా మివ హేమాభా మధ్వరాగ్నే స్సముత్థితామ్,
మావిరభ్యుత్థితాం పశ్చా చ్ఛిఖాం విప్రలయం గతామ్. ౫

విధ్వస్తకవచాం రుగ్ణగజవాజిరథధ్వజామ్,
హతప్రవీరా మాపన్నాం చమూ మివ మహాహవే. ౬

సఫేనా సస్వనా భూత్వా సాగరస్య సముత్థితామ్,

సారథీ! అయోధ్యాపురి మిక్కిలియు గామదుఃఖపీడితయయి వికారము నొంది నిరానంద యయి దీన యయి హీనస్వరంబు గలదై కాంతిహీన యయి యున్నది చూడుము. అని సారథితోఁ జెప్పెను. 57

ఇది నూటపదుమూఁడవసర్గము.

నూటపదునాల్గవసర్గము.

మహాయశుఁడును బ్రభుఁడు నగు భరతుఁడు శ్రాన్యంబును గంభీరము నగు ధ్వనిగల రథంబునం బోవుచు శీఘ్రంబున నయోధ్యాపురిం బ్రవేశించెను. ఆప్పు డయ్యయోధ్యాపురి పిల్లలును ముదుసలులును దిరుగుటగల్గి మనుష్యసంచారముగాని గజంబులసంచారముగాని యెంతమాత్రము లేక కాంతిహీనయయి చీఁకటిక్రమ్మిన కృష్ణపక్షరాత్రివలెఁ జూపట్టుచుండినది. 1

చంద్రునిప్రియపత్నియును గాంతిమతియు నగు రోహిణి యంగారకగ్రహముచేఁ బీడింపఁబడి దుఃఖించునట్లు అయ్యయోధ్యాపురి రామదుఃఖంబునం బీడింపఁబడి యుండినది. 3

జలం బంతయు నెండకుఁ గాఁగి వేఁడిమి నొందఁ బక్షులు దల్లడింప మీనంబులును మొసళ్లును మొదలగు జలజంతువులు నాశంబు నొందఁ గాంతిహీనయయి యుండునట్టి యెండకాలమునందుఁ గృశించిన నదియుంబోలె నయోధ్యాపట్టణంబు కాంతిహీనయయి యుండినది. 2

మొదట ధూమములేక బంగారమువలె వెలుంగుచుండి పిదప దధ్యాది హవిస్సుఁ బ్రోక్షింటచే లీనమయి యుండు యాగాగ్నియందలి జ్వాలకైవడి నయోధ్య కాంతిహీనయయి యుండినది. 4

మహాయుద్ధంబునందు మేటివీరులు మడిసియుఁ గవచంబులు విడిగియు నేనుంగులును గుఱ్ఱంబులును జచ్చియు రథంబులును ధ్వజంబులును భిన్నంబులయ్యుఁ జిక్కువడియున్న సేనపగిది నయోధ్యాపురి కనుపట్టుచుండినది. 5

నురుగుతోను మహాధ్వనితోనుఁ గూడి లేచి యంత నాలియణంగుట

ప్రభా న్త మారుతోద్ధూతాం జలోర్మి మివ నిస్వనామ్. ౬

త్యక్తాం యజ్ఞాయుధై స్సర్వై రభిమూ ర్ధ్వై శ్చ యాజకైః,
సుత్యాకాలే వినిర్వృత్తే వేదిం గతరవా మివ. ౭

గోష్ఠమధ్యే స్థితా మార్తా మచర న్తీం తృణం నసమ్,
గోవృషేణ పరిత్యక్తాం గవాం పఙ్క్తిమి వోత్సుకామ్. ౮

ప్రభాకరాద్యై స్సుస్నిగ్ధైః ప్రజ్వాలద్భి రివో త్తమైః,
వియుక్తాం మణిభి ర్జాత్యై ర్న వాం ముక్తావళీ మివ. ౯

సహసా చలితాం స్థానా న్మహీం వ్యుత్క్షయా ద్దతామ్,
సంహృతద్యుతివిస్తారాం తారా మివ దివ శ్చ్యుతామ్. ౧౧

వ్యవసన్నదాం వసన్తా న్తే మత్తభ్రమరనాదితామ్,
ద్రుతదావాగ్ని విష్టప్తాం క్లాన్తాం వనలతామివ. ౧౨

సమ్మూఢనిగమాం స్థభాం సంక్షి ప్తవిపణాపణామ్,
ప్రచ్ఛన్నశశినక్షత్రాం ద్యా మి వామ్బుధరై ర్వృతామ్. ౧౩

క్షీణపానో త్తమై ర్విన్నై శ్చరాపై రభిసంవృతామ్,
హతశౌణ్డా మివాఽకాశే పానభూమి మసంస్కృతామ్. ౧౪

వ్యక్తభూమితలాం నిమ్నాం వ్యక్తపాత్రై స్సమావృతామ్,

పలన విగతకాంతిస్వభావమయి గూఢమూర్ఖుడైనట్టి సముద్రతరంగములాలనయోధ్యాపురి దీనమయి యుండినది. ౬

యాగసమాప్తి యయినపిమ్మట బ్రహ్మాదులందరును యాగమునకుఁ గావలసినవస్తువులు నిచ్చుటం దీసికొని పోవుటంజేసి స్వర్గలోకమయిండు యాగనేత్రకపలె సాయ్యోధ్యాపురి యుండినది. ౭

ఆకాశాతుచే విసువఁబడి యాఫలకొట్టబునంగు ఆఁబోతునె దలంపు కొనిమ లేఁతకొచ్చి వానిం దినుటకు గుఱిఖితమయి యుండు గోసమూహమువలె నయ్యోధ్యాపురి దీనమయి యుండినది. ౮

కాంతిచే జ్వలించుచుండు సుందరమయిన పద్మరాగాదిమణులు గూర్చి నపతకములేనినూతనముక్తాహారములవలె నయ్యోధ్యాపురి కాంతిహీనమయి యుండినది. ౧౦

పుణ్యంబంతయుఁ గుశించినపిదప వటాలుస నాకాశంబుననుండి నేలం బడి కాంతిహీనమయి యుండు నక్షత్రమువగిది నయోధ్యాపట్టణము పాడు పడియుండినది. ౧౧

వసంతాంతంబునఁ బుష్పంబులచే నలంకారమయి మధురంబుగా ధ్వనించుచుండు భ్రమరంబులతో నొప్పుచుండి దావాగ్నిచేఁ గొంచెము దహింపఁబడి వాడుచుండెనే కాంతిహీనమయి యుండు వనస్థలియుం బోలె నయోధ్యాపురి కాంతిహీనమయి యుండినది ౧౨

ఆయోధ్యాపురి మూర్ఖునంగు జనసంచారములేక యుంగట్లు మూయఁ బడి యుండుటంజేసి మేఘముచేఁ గప్పఁబడిన చంద్రసహస్రములుగల యా కాశంబువగిదిం జూపట్టినది ౧౩

అనావృతప్రదేశంబున మధురమంతయుఁ తీసిం చి పాత్రంబులు పగిలి మత్తజలు చంపఁబడి యుండ నసలంకృతమయిన పానభూమివలె నయ్యో ధ్య కాంతిహీనమయి యుండినది. ౧౪

పగిలినపాత్రములును గలిగి జలమంతయు తీసిం చి

ఉపయుక్తోపకారాం భర్త్రా ప్రపాం నిపతితాం మమ. ౧౫
విపులాం విశతాం చైవ యుక్తపానాం తరస్వినామ్,
భూమౌ బాణైర్వినిష్కృత్తాం పతితాం జ్యామివాయుధాత్.

సహసా యుద్ధశౌణ్డేన హరిణా వాహితామ్,
విష్ణు స్వభాణ్డా ముత్సృష్టాం కిశోరీ మివ దుర్బలామ్. ౧౬

శుష్కతోయాం మహామత్స్యకూర్మైశ్చ బహుభిర్వృతామ్,
ప్రభిన్నతటవిస్తీర్ణాం వాపీ మివ హృతోత్పలామ్. ౧౭

పురుష స్యాప్రమృష్టస్య ప్రతిషిద్ధానులేపనామ్,
సన్తప్తామివ శోకేన గాత్రయష్టి మధూషణామ్. ౧౮

ప్రావృషి ప్రవిగాఢాయాం ప్రవిష్ట స్యాభ్రమణ్డలమ్,
ప్రచ్ఛన్నం నీలజీమూతై ర్భాస్కరస్య ప్రభా మివ. ౧౯

భరత స్తు రథస్థస్సన్ శ్రీమా న్దశరథా ఽత్మజః,
వాహయ న్తం రథశ్రేష్ఠం సారథిం వాక్య మబ్రవీత్. ౨౧
కిం ను ఖల్వ్య గమ్భీరో మూర్ఛితో న నిశమ్యతే,
యథాపుర మయోధ్యాయాం గీతవాదిత్రనిస్వనః. ౨౧
వారుణీమదగన్ధశ్చ మాల్యగన్ధ శ్చ మూర్ఛితః,
ధూపితాగరుగన్ధ శ్చ న ప్రవాతి సమన్తతః. ౨౩
యాన ప్రవరఘోషశ్చ స్నిగ్ధశ్చ హయనిస్వనః,
ప్రమత్తగజనాద శ్చ మహాం శ్చ రథనిస్వనః. ౨౪

వితిగి నేలంబడిన చలిపందిలివలె నయ్యయోధ్యకాంతిహీనయయి యుండినది.

వింట నారోపింపఁబడి యుద్ధకాలంబునం బ్రతివీరులబాణంబులచే ఖండింపఁబడి వింటనుండి నేలం బడిన దృఢంబగు నల్లెత్రాటికైవడి నయ్యయోధ్య ప్రకాశహీనయయి యుండెను. ౧౬

యుద్ధసమర్థుఁడును హయగజోహాకుశలుఁడు సగువానిచే నారోహింపఁబడి యలసి యతఁడు విడుచుటం జేసి భూషణంబులు దీయఁబడిన పిదప డస్సి కాంతిహీనయయియుండు గుగ్గుళం బయిన లేత యాఁడుగుఱ్ఱమువలె నాయయోధ్య దీనయయి యుండినది ౧౭

ఎండిపోయిన జలముగలదియుఁ బెక్కు మత్స్యకూర్మంబులతోఁ గూడి నదియుఁ నెండిన కలువలు గలదియు గట్లుపగులుటచే విశాలమయినదియు నగు నడబావివలె నయోధ్యాపురి కాంతిహీనయయి యుండినది ౧౮

మైపూఁతలేనిదియు సుఖముచేఁ దపంపఁజేయఁబడినదియు భూషణపరిత్యాగంబునఁ గుశితుఁడయిన పురుషుని దేహమువలె నాయయోధ్యాపట్టణము నిస్తేజస్కమై యుండినది. ౧౯

మంచివర్షాకాలంబున సూర్యుఁడు మేఘంబులం జిక్కియుండునప్పుడుసల్లనిమేఘంబులచేఁ గప్పఁబడినయాతని కాంతియుం బోలె నయోధ్యపొలుపొయియుండెను. ఆట్టియయోధ్యను భరతుఁడు ప్రవేశించెను. ౨౦

శ్రీమంతుఁడును దశరథమహారాజకుమారుఁడు సగు భరతుఁడు రథంబుసనేయుండి రథంబుఁ దోలుచున్న సారథిం జూచి యిట్లని పల్కెను. ౨౧

మునుపటియట్లు ట్లిప్పు డయోధ్యాపట్టణంబున గీతవాద్యంబులధ్వని గంభీరముగా వినఁబడదేల? ౨౨

మద్యగంధమును బుష్పమాలికల వాసనయును అగరుధూపగంధమును మునుపటియట్లు పట్టణమంతయు వ్యాపించి గుబాళింపకున్నది. ౨౩

రాముఁడు వనంబునకుఁ బోవుటంజేసి యిప్పు డయోధ్యాపురియందు శిబికాద్యుత్తమవాహనముల ధ్వనియును మదపుటేనుంగులగర్జితంబునురథంబుల శబ్దంబులును వినరాకున్నవి. ౨౪

నేదానీం స్రుయతాం పుత్ర్యా మమాస్యాం వామమే వివాసితే,
చన్దనాగరుసారాంశ్చ మహార్హాంశ్చ సమాహర. 27
గతే హి మయి సంసుప్తా నోపభుఞ్జ్యుస్తే,

బహిర్యాత్రాం న గచ్ఛన్తి చిత్రమాల్యధరా నరాః. 28
నోత్సవాస్సమవర్తన్తే రామశోకార్దితే పురే,

సహ సూనం మమ భ్రాత్రా భరతస్సాస్రకణ్ఠికా. 29
నహి రాజ్యమయో ధ్యేయం నాసాధ్యం వాపి కేవలమ్,

కదాను ఖలు మే భ్రాతా పరిష్వజ్య మహోత్సవమ్ ఇవాగతమ్. 30
జనయిష్యతి కోసల్యాయాం హర్షం గ్రీష్మ ఇవామ్బుదః,

తరుణైశ్చారువేషైశ్చ నరైరున్నతగామిభిః 31
సమ్పతద్భిరయోధ్యాయాం నాభిభాన్తి మహాపథాః,

ఏవం బహువిధం జల్పన్నివేశం సతిం పితుః. 32
తేన హీనాం సరేన్ద్రేణ సింహహీనామివ గుహామివ.

తదా తదన్తఃపుర ముజ్ఝితప్రభం
సురైరివోత్సృష్ట మభాస్కరం దినమ్,
నిరీక్ష్య సర్వం తు వివిక్త మాత్మవా
న్ముమోచ బాష్పం భరత స్సుదుఃఖితః. 33

ఇతి శ్రీమదయోధ్యాకాణ్డే చతుర్దశోత్తరశతతమస్సర్గః. ౧౧౪.

రాముఁడడవికిఁ బోవుటవలనఁ బ్రాణప్రదాతృవియోగదుఃఖితులయి చందనాగరుసంఘంబులను, ఉత్తమంబులగు నూతనపుష్పమాలికలను ధరింపకున్నారు. 27

అయోధ్యాపట్టణమునందు జనులందఱు రామదుఃఖపీడితులయి యుండుటంజేసి ఘనుఁడులు మంచి పుష్పమాలికలు దాల్చి విహారార్థము బహిష్కృలంబులు సంచరింపకున్నారు. ఉత్సవంబులును జరగకున్నవి. 28

నాయన్న రాముతోఁగూడనే యీయయోధ్యాపురికాంతి పోయినట్లున్నది. ఇది వాస్తవము. మహాపర్వముతోఁగూడిన పున్నమపట్టరాత్రివలె నాయయోధ్య యీయంతమాత్రము ప్రకాశము లేకున్నది. 29

నాయన్న రాముఁడు మహోత్సవంబువోలెవచ్చి గ్రీష్మర్తువునంగు మేఘంబుపగిది నియయోధ్యయందలిజనుల కెప్పుడు సంతోషంబు గలిగింపఁగలఁడు? 30

సుందరంబగు నలంకారంబు దాల్చిగర్వంబుగా నడమనట్టి ప్రాయపువాండ్రు సంచరింపకుండుటచే నయోధ్యారాజమార్గంబులు ప్రకాశింపకున్నవి. అని భరతుఁడు పారథితోఁ జెప్పెను. 31

ఇట్లాభరతుఁడు నానావిధంబులసారథికిం జెప్పుచు దశరథమహారాజవిహీనంబగుటవలన సింహాసనంబను సుహృద్గిదిం జూపట్టుచున్న దశరథమహాగారాజ్యనామకుం ప్రవేశించెను. 32

అప్పుడు మహాత్ముఁడగు నాభరతుఁడు దేవాసురయుద్ధంబున దేవతలు పరాజితులయి రాహువుచే సూర్యుఁడు గొట్టఁబడినపిదప దినారాత్రివిభాగశూన్యంబుగా నుండిన దినంబుపగిదిఁ గాంతిహీనంబయి జనరహితం బయియున్న యాయంతఃపురం బంతయుం జూచి పరమదుఃఖితుఁడై కన్నీరు విడిచెను. 33

ఇది నూటపదునాలవసర్గము.

పఞ్చదశోత్తరశతతమస్సర్గః.

తతో నిహీప్య మాతౄస్సు అయోధ్యాయాం దృఢవ్రతః,
భరత శ్శోకసన్తప్తో గురూ నిద మువాచ హ. 1
నన్దిగ్రామం గమిష్యామి సర్వా నామన్త్రయేఽద్య వః,
తత్ర దుఃఖ మిదం సర్వం సహిష్యే రాఘవం వినా. 2

గత శ్చ హి దివం రాజా వనస్థ శ్చ గురు ర్మమ,
రామం ప్రతీక్షే రాజ్యాయ సహి రాజా మహాయశాః. 3

ఏత చ్ఛ్రుత్వా శుభం వాక్యం భరతస్య మహాత్మనః,
అబ్రువ న్మన్త్రిణ స్సర్వే వసిష్ఠ శ్చ పురోహితః. 4
సుభృశం శ్లాఘనీయం చ య దు క్తం భరత! త్వయా,
వచనం భ్రాతృవాత్సల్యా దనురూపం తవైవ తత్. 5
నిత్యం తే బన్ధులుబ్ధస్య తిష్ఠతో భ్రాతృసౌహృదే,
ఆర్యమార్గం ప్రపన్నస్య నానుమన్యే తతః పుమాన్. 6

మన్త్రిణాం వచనం శ్రుత్వా యథాభిలషితం ప్రియమ్,
అబ్రవీ త్సారథిం వాక్యం రథో మే యుజ్యతా మితి. 7
ప్రహృష్టవదన స్సర్వా మాతౄ స్సమభి వాద్య సః,
ఆరురోహ రథం శ్రీమాన్ శత్రుఘ్నేన సమన్వితః. 8
ఆరుహ్య చ రథం శీఘ్రం శత్రుఘ్న భరతా వుభౌ,
యయతుః పరమప్రీతౌ వృతౌ మన్త్రిపురోహితైః. 9

నూటపదునైదవ సర్గము.

అంత దృఢవ్రతుఁడగు నాఘరతుఁడు అయోధ్యయందుఁ దల్లులను విడిచి పరమగుఃఖితుఁడై వసిష్ఠాగులఁ జూచి యీమాటం జెప్పెను. ౧

నే నిప్పుడు నందిగ్రామంబునకుఁ బోయెదను. ఇప్పుడె మిమ్ముల నందఱను వేఁడుకొనుచున్నాను. అచ్చట రామవియోగంబునం గలిగిన యీదుఃఖమునంతయు సహించియుందును. అయోధ్యయం దెంతమాత్రము సహింపఁ జాలను. ౨

నాతండ్రి దశరథమహారాజు మృతిఁబొందినాఁడుగదా! నాయన్న రాముఁడును అడవికిఁ బోయినాఁడు. ఇంక మహాయశుఁడగు నారాముఁడె కదా రాజు గావలసినది కావున రాజ్యంబున కాయన వచ్చువఱకును గాచియుండెదను. అని భరతుఁడు వసిష్ఠాదులతోఁ జెప్పెను. ౩

మహాత్ముఁడగు భరతుఁడు చెప్పినధర్మస్థంబగు నీమాటను విని మంత్రులును బురోహితుఁడగు వసిష్ఠుఁడును భరతుం జూచి ఇట్లని చెప్పిరి. ౪

భరతుఁడా! నీ విప్పుడు భ్రాతృవాత్సల్యంబునం జెప్పినమాట మిక్కిలియు శ్లాఘనీయమయి యున్నది ఇట్టిమాట చెప్పుటకు నీకే తగును. ౫

నీవుఁ బంధువులయందుఁ బ్రేమగలవాఁడవై అన్నదమ్ములయందు స్నేహము నుంచి సన్మార్గము నవలంబించి యుండఁగా నెవ్వఁడు సమ్మతింపఁడు? అని మంత్రులు భరతునితోఁ జెప్పిరి. ౬

అంత భరతుఁడు మంత్రులు తనయిష్టప్రకారము చెప్పుటకు సంతసించి సారథిం జూచి తనరథంబు నాయత్తంబుగావింప నియోగించెను. ౭

శ్రీమంతుఁడగు భరతుఁడు సంతోషంబు నొంది తల్లుల కందఱకు నమస్కరించి శత్రుఘ్నునితోఁ గూడ రథంబు నారోహించెను ౮

అట్లు ఆభరతశత్రుఘ్నులిద్దఱు పరమసంతోషంబున రథంబు నారోహించి మంత్రులను బురోహితుఁడగు వసిష్ఠుఁడును బరివేష్టించి నడవ శీఘ్రంబునఁ బోయిరి. ౯

అగ్రతో గురవ స్తత్ర వసిష్ఠప్రముఖా ద్విజాః,
ప్రయయుః ప్రాఙ్ముఖా స్సర్వే నన్దిగ్రామో యతోఽభవత్.
బలం చ తదనాహూతం గజాశ్వరథసఙ్కులమ్,
ప్రయయౌ భరతే యాతే సర్వే చ పురవాసినః. ౧౧

రథస్థ స్తు హి ధర్మాత్మా భరతో భ్రాతృవత్సలః,
సన్దిగ్రామం యయౌ తూర్ణం శిర స్యాధాయ పాదుకే. ౧౨
తత స్తు భరతః శీఘ్రం నన్దిగ్రామం ప్రవిశ్య సః,
అవతీర్య రథా త్తూర్ణం గురూ నిద మువాచ హ. ౧౩
ఏత ద్రాజ్యం మమ భ్రాత్రా న్యస్తం సంన్యాసవ త్సర్వమ్,
యోగక్షేమవహే చేమే పాదుకే హేమభూషితే ౧౪

భరతస్య శిరసా కృత్వా సన్న్యాసం పాదుకే తతః,
అబ్రవీ ద్దుఃఖసన్తప్త స్సర్వం ప్రకృతిమణ్డలమ్. ౧౫
ఛత్రం ధారయత శీఘ్ర మార్యపాదా వమూ మతౌ,
ఆభ్యాం నిర్జిత్య స్థితో ధర్మ్య పాదుకాభ్యాం గురో ర్మమ.
భ్రాత్రా హి మయి సన్న్యస్తో నిక్షిప్త స్స్నేహ్యదా దయమ్,
త మిమం పాలయిష్యామి రాఘునాగమనం ప్రతి. ౧౭
శీఘ్రం సంయోజయిత్వా తు రాఘవస్య పున స్సువమ్,
చరణౌ తౌ తు రామస్య ప్రక్ష్యామి సహ పాదుకౌ. ౧౮
తతో నిక్షిప్తభారోఽహం రాఘవేణ సమాగతః,
నివేద్య గురవే రాజ్యం భజిష్యే గురువృత్తితామ్. ౧౯

రాఘవాయ చ సన్న్యాసం దత్త్వేమే వరపాదుకే,
రాజ్యం చేద మయోధ్యాం చ ధూతపాపో భవామి చ. ౨౦

అందు వసిష్ఠుడు మున్నుగా గురువులందఱు అగ్రభాగంబున ప్రాజ్ముఖులయి నందిగ్రామం బుండు స్థలమునకుఁ బోయిరి. ౧౦

భరతుఁడు పోఁగానే యతఁడు రాముని చెప్పమన్నను గజాశ్వరథసంకులంబుగ నాసైన్యం బంతయు నతని వెంబడించినది. ఆయోధ్యయందుండుజను లందఱును అతని వెంటం బోయిరి. ౧౧

భ్రాతృవత్సలుఁడును భర్తృభక్తుఁడు నగు భరతుఁడు రథగతుఁడై రామపాదుకల శిరంబున నుంచుకొని శీఘ్రంబుగ నందిగ్రామంబునకుఁ బోయెను.

ఆంత భరతుఁడు శీఘ్రంబు నందిగ్రామంబుఁ బ్రవేశించి రథంబు డిగ్గి గురువులను జూచి యిట్లనియె నిట్లనియె ౧౨

నాయన్న రాముఁడు రాజ్యంబున నాయొద్ద రక్షణార్థమయి యుండియున్నాఁడు. బంగారముచే నలంకృతములగు నీపాదుకలు మహారాజ్యసుఖమునకు యోగక్షేమంబులు గలిగించును అని గురువులతోఁ జెప్పెను ౧౩

ఆంత భరతుఁడు రాము ప్రతినిధిభూతములయిన పాదుకలను శిరసా వహించి పరమసుఖితుఁడై జనులనందఱఁ బిలిపించి యిట్లని చెప్పెను. ౧౪

ఈపాదుకలకు శ్వేతచ్ఛత్రాగ్రం బట్టుఁడు. ఇవే రామునిపాదములు ఈపాదుకలచేతనే రాజ్యంబున ధర్మము సురక్షితమయి యుండును. ౧౫

నాయన్న రాముఁడు స్నేహంబున నాయొద్ద నీనిక్షేపంబు నుంచి నాఁడు. కావున నేను అతఁడు వచ్చువఱకును దీని బాలింపుచుండెదను. ౧౬

రాముఁడు వచ్చినపిదప శీఘ్రంబున నీపాదుకల నతనిపాదంబులకుఁ దొడిగి పాదుకాసహితంబులగు నతనిపాదంబులం జూచెదను. ౧౭

ఆంత రాముఁడు వచ్చినపిదప నీరాజ్యభారంబు నాయన కప్పగించి తండ్రికిం బోలె నాయనను శుశ్రూష నేయుచుండెదను. ౧౮

అట్లు రామప్రతినిధిభూతములయిన యీపాదుకలను రాజ్యంబును అయోధ్యాపురిరామున కొప్పగించి నాతిల్లికై కేయివలనం గలిగిన యపకీర్తిం బోఁగొట్టుకొనెదను. ౧౯

అభిషిక్తే తు కాకుత్స్థే ప్రహృష్టముదితే జనే,
ప్రీతిర్మమ యశశ్చైవ భవేద్రాజ్యచ్చతుర్గుణమ్. 10

ఏవం తు విలపన్నేవ భరతస్సు మహాయశాః,
నన్దిగ్రామేఽకరోద్రాజ్యం దుఃఖితో మన్త్రిభిస్సహ. 11
స వల్కలజటాధారీ మునివేషధరః ప్రభుః,
నన్దిగ్రామేఽవస దీవీర స్సుసైన్యో భరతస్తదా. 13

రామాగమన మాకాఙ్క్షన్భరతో భ్రాతృవత్సలః,
భ్రాతుర్వచనకారీ చ ప్రతిజ్ఞాపారగస్తథా. 12

పాదుకే త్వభిషిచ్యాథ నన్దిగ్రామేఽవస త్తదా,
భరత శ్శాసనం సర్వం పాదుకాభ్యాం న్యవేదయత్. 14

తతస్తు భరత శ్శ్రీమా నభిషిచ్యాఽర్యపాదుకే,
తదధీన స్తదా రాజ్యం కారయామాస సర్వదా. 15

తదా హి యత్కార్య ముపైతి కించి
దుపాయనం చోపహృతం సుహార్ద్భిమ్,
స పాదుకాభ్యాం ప్రథమం నివేద్య
చకార పశ్చాద్భరతో యథావత్. 12
ఇతి శ్రీమదయోధ్యాకాణ్డే షట్చత్వారింశోత్తరశతతమస్సర్గః. ౧౧౬.

షోడశోత్తరశతతమస్సర్గః.

ప్రతిప్రయాతే భరతే వసన్గ్రామ స్తపోవనే,

రాముఁడు పట్టాభిషిక్తుఁడై జనులందఱుఁ బరమసంతుష్టులయినపిదప నాకు రాజ్యమునకు నాలిగింతలయిన కీర్తియును సంతోషంబును గలుగును అని భరతుఁడు జనులతోఁ జెప్పెను. 11

మహోత్సాహుఁడగు నాభరతుఁడు ఈప్రకారముఁ దలపించుచు దీనుఁడై దుఃఖితుఁడై మంత్రులం గూడి నందిగ్రామమున దొరతనంబుఁ గావించెను.

పరాక్రమవంతుఁడును బ్రభుఁడు నగు నాభరతుఁ డట్లు జటావల్కలంబులు దాల్చి మునివేషధరుఁడై సమస్తసేనాసమేతుఁడై నందిగ్రామంబున వాసంబు సేయుచుండెను. 13

భ్రాతృవత్సలుఁడగు భరతుఁ డతనయన్న రాముసరాకి కిదురు చూచుచు రామునియాజ్ఞ నొప్పున నడమకొనుచుఁ దనప్రతిజ్ఞను నిర్వహించుకొనుచుండెను. 14

భరతుఁడు రామపాదుకలకుఁ బట్టాభిషేకంబు గావించి నందిగ్రామంబున వాసంబుసేయుచు రాజకార్యంబు సంతయుఁ రామపాదుకలకు విన్నవించుచుండెను. 15

అట్లు శ్రీమంతుఁడగు భరతుఁడు రామునిపాదుకలకుఁ బట్టాభిషేకము గావించి యెల్లప్పుడు నాపాదుకలకు సేవసేయుచు రాజ్యంబుఁ జేయుచుండెను. 16

రాచకార్య మేమైనఁ గలిగినప్పుడుగాని యెప్పుడైన సామంతులు గొప్పకానుకం దెచ్చినప్పుడుగాని దాని భరతుఁడు మొదలఁ బాదుకలకు నివేదించి యటుపిమ్మట గార్యంబు నడుపును. 17

ఇది సూటపదునాలుగవసర్గము.

సూటపదునాఱవసర్గము

అంత భరతుఁడు పోయినపిదప రాముఁ డాతపోవనంబునఁ దాను వాసము

లక్ష్మణస్యాపి సోద్వేగ మథాత్మన్యం తపస్వినామ్. ౧

యే తత్ర చిత్రకూటస్య పురస్తా త్తాపసాశ్రమే,
రామ మాశ్రిత్య నివసా స్తాం నలక్ష్మయ దుత్సుకా. ౨

నయనై ర్గృధ్రజటిభి శ్చ రామం నిర్దిశ్య కైకేయీ,
అనోకస్య ముపజగ్ము శ్చ శ్మనై శ్చిత్ర్ర కథాః. 3

తేషా మాసీన్మహా రాజ మాలక్ష్మ్య రామ స్తాన్ని కైకేయీ,
కృతాఞ్జలి రువా చేద మృషిం సురపతిం యథా. ౪

న కచ్చి చ్ఛ్వశురం నిన్దం చి తూర్వ్యా మృష్ట మసుం మయి,
దృశ్యతే వికృతం యేన విక్రియ న్తే తపస్వినః. ౫

ప్రసూదా చ్చరితం కచ్చి త్కించి న్నావగజస్య మే,
లక్ష్మణ స్యర్షిభి ర్వ్యక్తం నానుహూసమి వాత్మనః. ౬

కచ్చి చ్చుశ్రూషమాణా వ శ్శుశ్రూణపరా మయి,
ప్రసు ంఽభ్యచితాం వృత్తిం సీతా యుక్తం నవర్తతే. ౭

అథైన ర్గర్హయా వృష్ట స్తపసా చ జరాం గతః,
వేపమా న ఇవో వాచ రామం భూతకృతూపరమ్ ౮

కుతస్తి కల్యాణసత్త్వే యూదృక్కల్యాణాభిరతే సథా,
చలనం తాత! వై దేహ్యా స్తపస్వీషు విశేషతః. ౯

త్వన్నిమిత్త మిదం తావ త్తాపసా న్ప్రతి వర్తతే,
రక్షోభ్య స్తేన సంవిగ్నా కథయన్తి మిథ కథాః. ౧౦

నేయుచు నందలిబుషులు భీతిం బొంది యాశ్రమాంతరమునకుం బోఁ గోరియుండుటను వారియింగితాకారములఁ దలిసికొనెను. ౧

మున్న చిత్రకూటవాస్తవ్యులందలి బుష్యాశ్రమమునంగు రాము నాశ్రయించియున్న బుషు లందఱు నయ్యాశ్రమంబు విడుచునఁగోరి యుండుటను రాముఁడు వారియింగితాకారములనుఁ గనుంగొనెను. ౨

ఆబుషులు భయంబున నయనపంబులను గన్నుబొమ్మచేతను రాముం జూపుచు నొండొరులతోఁ బరోక్షంబున మాటలు చెప్పుకొనిరి. ౩

రాముఁడును ఆబుషు లందఱు నయ్యాశ్రమంబు విడిచిపోఁ గోరుటం జూచి తెఱవ నేమైన నపరాధము సంభవించినదో యని తలపడి తులపతియగు బుషిం జూచి చేమోడ్పు గీలించి యిట్లని చెప్పెను. ౪

భగవంతుఁడా! మబుషు లందఱు మనస్సున వికారము నొందియు న్నారే నామునుపటి స్నాత్తాంతములో నేదియు తప్పులేదు గదా? ౫

నాతమ్ముఁడు లక్ష్మణుఁడు తన కనుసూపుమాత్రముచేఁ యాకార్యమునుఁ బ్రమాదవశంబునం గావింపలేరుగదా? ౬

మీకును నాకును శుభార్థిసేయునట్టి నాభార్య సీత యేమైన మీవి షయంబున నడచుకొనఁ దగినట్లు యుక్తముగాఁ బ్రవర్తింపఁ జాలదా యేమి? అని రాముఁడు తులపతియగు బుషితోఁ జెప్పెను. ౭

అంతఁ మిక్కిలియుఁ బుసలివాఁడును మహాతపస్సంపన్నుఁడు నగు నాతులపతి సుసలితస్వరముచే బడలంగుచు భూతదయాశాలియగు రాముఁ జూచి యిట్లని చెప్పెను. ౮

నాయనా! మంగళస్వభావురాలగు మంగళాత్మసాధ్వియగు సీతా దేవికి ఎప్పుడును ధర్మవ్యతిక్రమము గలుగదే; అందు బుషులవిషయమయి యెట్లు గలుగును. ౯

నీవమి త్తమయి రాక్షసులవలన మునులకు మహాభయము సంభవించుచున్నది. అందువలన భయపడి బుషులు ఒకరితో నొకరు చెప్పుకొనుచున్నారు.

రాక్షసానాం వరబలం కశ్చి త్ఖరో నా మేహా రాక్షసః,
ఉత్పాట్య తాపసాన్సర్వా న్వై ష్ణవస్థాన మిదం కృతమ్. ౧౧
ధృష్టశ్చ జితకాశీ చ నృశంసశ్చ పురుషాదకః,
అపలిప్తశ్చ పాపశ్చ త్వాం చ హన్యా! న్మృషా తే. ౧౨

త్వం యదా ప్రభృతి హ్యస్మి న్నాశ్రమే హన్యా! వర్తసే,
తదా ప్రభృతి రక్షాంసి విప్రకుర్వన్తి తాపసాన్. ౧౩
దర్శయన్తి హి బీభత్సై ర్భీమై ర్భీషణకై రపి,
నానారూపై ర్విరూపై శ్చ రూపై ర్వికృతదర్శనైః. ౧౪

అప్రశస్తై రశుచిభి స్సమ్పర్కోద్యై శ్చ తాపసాన్,
ప్రతిషేధన్త్యపరా స్తిష్ఠ మనార్యా పురతః స్థితాః. ౧౫
తేషు తే పాపశ్రద్ధానే ష్వబుద్ధ మవలీయ చ,
రమన్తే తాపసాం స్తత్ర నాశయన్యోల్పచేతసః. ౧౬

అపకీర్యన్తి స్రుగ్భాణ్డా నగ్నీ న్నిక్షిప్యన్తి వారిణా,
కలశాం శ్చ ప్రముధ్నన్తి హవనే సముపస్థితే. ౧౭

తై స్తదాత్మని రాక్షుష్టా నాశ్రమా న్పర్జిహాసవః,
గమనా యాన్య దేశస్య చోదయన్త్యృషయోఽద్య మామ్.

తత్పురా రామ! శారీరా ముపహింసాం తపస్వినామ్,
దర్శయన్తి హి దుష్టా స్తే త్యక్ష్యామ ఇమ మాశ్రమమ్. ౧౯

బహుమూలఫలం చిత్ర మతిదూరా దితో వనమ్,

నాయనా! ధృష్టుండును యుద్ధంబును సరభసుడైన నివాతుడును గ్రూరుడును బురుషమాంసభక్షకుడును గర్వితుడును బాపిష్ఠుడును నగు రావణాసురుడు ఖరుడు మున్నగు రాక్షసుడొక్కడు జనస్థానంబునం జేరి యచ్చటనుండు మునుల నందఱం బాఱఁదోలినాఁడు. ఆతఁడు నిశ్శంకుఁడై యోర్వఁజాలక యిచ్చట మునులను బాధించుచున్నాఁడు. ౧౧-౧౨

నాయనా! నీ వియోగశ్రమముగాకు వచ్చి చేరినది మొదలు రాక్షసులు మునుల నానావిధముల బాధించుచున్నారు. ౧౩

ఆరాక్షసులు బీభత్సరూపములును గ్రూరములును భయంకరములును వికృతములును వికృతనేత్రములు నగు నానావిధరూపములు చూపి మునులకు భయంబు గలిగించెదరు. ౧౪

పూర్వవైరులగు రాక్షసులు కొంద ఱీమునులకయి నిందితములును అపరిశుద్ధంబు లగు ద్రవ్యంబులఁ బడవైచి మఱికొందఱు బాధింపుచున్నారు. ౧౫

క్షుద్రబుద్ధులగు నారాక్షసులు కొందఱు అగ్నిహోత్రశ్రమంబులం దెలియకుండునట్లు దాఁగియుండి యచ్చటిమునులను బాధింపుచు విహరింపుచున్నారు. ౧౬

హోమము సేయునప్పుఁడు వచ్చి స్రుక్స్రువంబులను హోమద్రవ్యంబులను బాఱవైచి యగ్నిహోత్రంబుల జలంబులం జల్లార్చి సమిత్కుండంబులను విటిచి చూర్ణము గావించెదరు. ౧౭

ఆట్లగుటంజేసి బుషులందఱు గురాత్ములగు నారాక్షసులసంచారము గల యాశ్రమంబులను విడిచి యితరప్రదేశంబునకుఁ బోవలయునని ఇప్పుడు నాతోఁ జెప్పుచున్నారు. ౧౮

రాముఁడా! ఆట్లుకావున ఆదుష్టరాక్షసులు ఇంకముందు ఇయ్యాశ్రమంబున మునుల బాధింప నారంభింతురు. కాఁబట్టి యీయాశ్రమంబు విడిచెదము. ౧౯

ఇక్కడికి బహుదూరంబున సమృద్ధమూలఫలంబగు నొకమహావనంబు

పురాణాశ్రమ మే వాహం శ్రయిష్యే సగణం పునః. ౨౦

ఖర స్త్వయాప్యపి చాకాలక్షం పురా తాపస! ప్రవర్తతే,
స హాస్థాయి రతో గన్తు యాది బుద్ధిర్ న వర్తతే. ౨౧
సకిళత్రస్య సద్దేహో విస్రం భేణ న్యస్తో రాఘవ !,
సమర్థ స్యాపి హి సతో విశ్వాసో దుఃఖ మిహాన్యతే ౨౨

ఇత్యుక్తవన్తం రామ స్తం బాహుభ్యా స్సముత్థితమ్,
న భశాం తోత్థరై ర్వాక్యై ర్వివరోద్ధుం సముత్సహే. ౨౩
అభినన్ద్య సమాపృచ్ఛ్య సమాధాయు చ రాఘవమ్,
స జగా మాశ్రమం త్యక్త్వా కులైర్ కులపతి స్సహ. ౨౪

రామ స్సంనాధ్య త్వృషిగణ మనుగమనా
ద్దేశా ద్దస్మా త్కులపతి మభివాద్య ఋషిమ్,
సమ్యక్ప్రీత్యా స్తై ర్వనమత ఉపదిష్టార్థగ
పుణ్యం వాసాయ స్వనిలయ ముపసంపేదే. ౨౫
ఆశ్రమం త్వృషివిరహితం ప్రభుర్
ఋణమపి విజహౌ స సంశ్రుచ,
రాఘవం హి సతత మనుగతా
స్తాపసా శ్చార్చ చరితధృతగుణాః. ౨౬

ఇతి శ్రీమదయోధ్యాకాణ్డే షోడశోత్తరశతతమ స్సర్గః ౧౧౬.

గలదు. నేను ఈబుషిసమూహముంగూడి యుండగన్న మునుపటి యాశ్రమంబున కేమఱక బోయెదను. ౨౦

ఇంగు ముంగు ఖురుడు నీకును బాగుగావించును. నీకు సమ్మతి యగునేని నీవును మాతోడగూడ నచ్చటనుండి రమ్ము. ౨౧

రాముడా! శుద్ధసన్మార్గుడగు వాడు భార్యాసహితుడై యుండునేని యతని కెప్పుడు సందేహమే కావు. నీవు సన్మార్గుడవైయినను నీ కిప్పుడిచ్చట వాసమునేయుటచే మిక్కిలియుద్వేగము సంభవించును. అని కులపతి రామునితోడ జెప్పెను. ౨౨

రాఘవోత్తముడగు రాముడు ఈప్రకారమునం జెప్పి పయనంబయిన యమ్మహర్షిని ఎన్నిమాటలు చెప్పియు నిలుపజాలక డెయ్యె. ౨౩

కులపతియగు నామహర్షి రాముని సంతోషపఱచి వీడ్కొని సమాధానపుమాటలు చెప్పి యొప్పించి బుషిసమూహసహితుండై యయ్యాశ్రమంబు విడిచిపోయెను. ౨౪

రాముడు కులపతియగు మహర్షికి నమస్కరించి బుషుల సందఱుం గొంతదూరము వెంబడించిపోయి వారలనెల్ల నుపసేశంబు గొని యనుజ్ఞ నొంది పవిత్రంబగు తనపర్ణశాలకుఁ బోయెను. ౨౫

రాముడు మునిజనార్హంబులగు నాచారమును విడువకుండుటచే సంతోషితులై బుషులందఱు వెళ్లినప్పుడు రాముని ననుసరించియే యుండిరి. కావున రాముడును బుషులు పోయినవెనుక సయ్యాశ్రమము తత్క్షణము విడువనగినదయ్యు వారలయుండలి ప్రేమచేఁ గొంతకాలము మునులకు నివాసముగానుండిన యయ్యాశ్రమమును శీఘ్రంబున విడువజాలకుండెను. ౨౬

ఇది నూటపదునాఱవసర్గము.

సప్తషష్ట్యుత్తరశతతమ స్సర్గః.

రాఘవస్త్వథ యాతేషు తపస్విషు విచిన్తయన్,
న తత్రారోచయద్వాసం కారణైర్బహుభిస్తదా. ౧
ఇమా మే భరతో దృష్ట్వా మాతరశ్చ సనాగరాః,
సా చ మే స్మరతి ప్రేమ్ణా తా న్నిత్యమనుశోచతః. ౨

సక్థ్నానారనినేషేణ తేన తస్య మహాత్మనః,
హయహస్తికరీషైశ్చ ఉపమర్దగతో భృశమ్. 3
తస్మా దన్యత్ర గచ్ఛాయ ఇతి సంచిన్త్య రాఘవః,
ప్రతిష్ఠత సవైదేహ్యో లక్ష్మణేన చ సంగతః. ౪

సోఽత్రే ర్ధాశ్రమ మాసాద్య తం వవన్దే మహాయశాః,
తం చాప్యభగవా నత్రిః పుత్రవ త్ప్రత్యపద్యత. ౫

స్వయ మాతిథ్య మాదిశ్య సర్వ మస్య సుసత్కృతమ్,
సౌమిత్రిం చ మహాభాగాం సీతాం చ సమసాన్త్వయత్. ౬

పత్నీం చ సమనుప్రాప్తాం వృద్ధా మామన్త్ర్య సత్కృతామ్,
సాన్త్వయామాన ధర్మజ్ఞ స్సర్వభూతహితే రతః. ౭

అనసూయాం మహాభాగాం తాపసీం ధర్మచారిణీమ్,
ప్రతిగృహ్ణీష్వ వైదేహీ మబ్రవీ దృషిసత్తమః. ౮

రామాయ చాఽచచక్షే తాం తాపసీం ధర్మచారిణీమ్,

నూటపదునేడవసర్గము.

ఆబుషు లందఱుఁ బోయినపిమ్మట రాముఁడు వెక్కి కారణంబుల నాలోచించి యయ్యాశ్రమంబున నుండఁగూడదని నిశ్చయించెను. ౧

నేను నీయాశ్రమమునుండి భరతుని చూపులను నాతల్లులనుం జూచి నాను. కావున నీయాశ్రమమును జూచినప్పు డంతయు వారిలు జ్ఞప్తికి వచ్చి నాకు మిక్కిలియు గుఃఖమును గలుగుచుండును. ౨

మహోత్సుండైను నాభరతుని సేన యిచ్చలు విడచుటవలన ఆశ్వగజంబుల బద్దులచే నాశ్రమం బంతయుఁ జెడియున్నది ౩

ఆమ్లగుండంజేసి ఈస్థలంబు విడిచి సుతీక్ష్ణంబునకుఁ బోవలయును ఇట్లు రాముఁడాలోచించి సీతాలక్ష్మణులం గూడి బయలుదేఱిపోయెను. ౪

మహాయశుఁడైను నారాముఁడు అత్రిమహాముని యాశ్రమంబునకుఁ బోయి యమ్మహామునికి నమస్కారంబు గావించెను. ఆమునియు రాముని గొడుకునుంబోలె నాదరించెను. ౫

ఆ యత్రిమహాముని రాముఁకుఁ దానే యతిథిసత్కారమంతయుఁ జక్కఁగాఁ గావించి లక్ష్మణు మహాభాగురాలను సీతాదేవినిం బ్రియవచనంబుల నాదరించెను ౬

ధర్మజ్ఞుఁడును సమస్తప్రాణిహితరతుఁడునగు నత్రిమహాముని సమీపంబునున్న వృద్ధురాలను సర్వలోకపూజితయును నగు తనభార్యం బిలిచి భార్యయుం దానును రామాగుల నాదరించిరి. ౭

ఋషిశ్రేష్ఠుఁడగు నత్రిమహాముని సీతాదేవిం జూచి మహాభాగురాలును దపస్వినియు ధర్మాపస్థానపరయు నగుననసూయాదేవికి నమస్కారంబు గావింపుమని చెప్పెను. ౮

ఆయత్రిమహాముని రామునకును మహాతపశ్శాలినియుఁ బరమధార్మికురాలనగు ననసూయాదేవినిఁ జెప్పెను.

దశసర్వా ణ్యనావృష్ట్యా దగ్ధే లోకే నిరన్తరమ్. ౯
యయా మూలఫ లే సృష్టే జాహ్నవీ చ ప్రవ ర్తితా,
ఉగ్రేణ తపసా యుక్తా నియమై శ్చా ప్యలఙ్కృతా. ౧౦
దశవర్ష సహస్రాణి తయా త ప్తం పుహా త్తపః,
అనసూయా వ్రతై స్సాధ్వీ తా ప్రత్యూహా శ్చ నివ ర్తితాః.౧౧
దేవకార్యనిమి త్తం చ యయా స న్ధారమాణయా,
దశరాత్రం కృతా రాత్రి స్సేయం మా తేవ తోనఘ!. ౧౨

తా మిమాం సర్వభూతానాం నమస్కా ర్యాం యశస్వినీమ్,
అభిగచ్ఛతు వై దేహీ వృద్ధా మక్రోధనాం సదా. ౧౩
అననూయేతి యా లోకే కర్మభి ర్ఖ్యాతి మాగతా,

ఏవం బ్రువాణం తం ఋషిం తథే త్యుక్త్వా స రాఘవః. ౧౪
సీతా మువాచ ధర్మజ్ఞా మిదం వచన ముత్తమమ్,

రాజపుత్రి! శ్రుత మిదం మునే రస్య సమీరితమ్. ౧౫
శ్రేయో ఽర్థ మాత్మన శ్శీఘ్ర మభిగచ్ఛ తపస్వినీమ్,

సీతా త్వేత ద్వచ శ్శ్రుత్వా రాఘవస్య హితై షిణః. ౧౬
తా మత్రిపత్నీం ధర్మజ్ఞా మభిచక్రాను మైథిలీ,
శిథిలాం వలితాం వృద్ధాం జరాపాణ్డురమూర్ధజామ్. ౧౭
సతతం వేపమానాఙ్గీం ప్రవా తే కదళీ యథా,
తాం తు సీతా మహాభాగా మనసూయాం పతివ్రతామ్. ౧౮
అభ్యవాదయ దవ్యగ్రా స్వం నామ సముదాహరత్,

పాపరహితుఁడవగు రాముఁడా! గంయసనూయాదేవి మున్ను పదిసం వత్సరములు వ్రస్ముులేక మహోగ్రోమముసంభవించి లోకంబు లన్నియు దగ్ధము లగుచుండుసప్పుడు బుషులకు ఫలమూలంబుల సృజించి గంగానదినిం గూడ ప్రవహించు చుండుస్లలు గావించినది. పది వేలసంవత్సరంబు లత్యుగ్రతపం బు గావించినట్టి మహాప్రభావురాలును, కృచ్ఛ్రచాంద్రాయణాదివ్రతంబులు వెస్క- లాచరించినదియు.బుషులకుం గల్గు తిరోవిఘ్నంబు లన్నియునివారిం చుచుండును. మఱియు మున్నొకప్పుడు దేవకార్యనిమిత్తమయి పతిరాత్రులు ఒకటేరాత్రిగాఁ జేసి మన్నన వడసియున్నది. నీ విమ్మహాదేవిని దల్లినింబోలె బూజింపుము శ్రేయస్సు గలుగును. ౯-౧౨

ఆద్యుబ్రహ్మకర్ణంబులచేత లోకంబునం బ్రగీతయు ననసూయాదేవియని ప్రఖ్యాతి గాంచినట్టిదియు సమస్తప్రాణులకును నమస్కార్యయును మహా యశోశాలినియు వృద్ధురాలును గోపరహితయునగు నీయనసూయాదేవిని సీతాదేవి నమస్కరించుఁగాక. అని ఆస్మహాముని రాముని తోఁ జెప్పెను. ౧౩

అంతి నారాముఁడు ఆత్రిమహాముని చెప్పినమాటను విని యాయన కల్లే యని చెప్పి ధర్మజ్ఞులగు సీతాదేవిం జూచి యిట్లనుంబగు నీమాటం జెప్పెను ౧౪

రాజపుత్రివగు సీతా! యిమ్మహాముని చెలవిచ్చినమాటను విన్నావు గదా. కావున నిశ్రేయస్సుసొందె శీఘ్రంబుగ నీయనసూయాదేవిని సేవిం పుము. అని రాముఁడు సీతాదేవికిం జెప్పెను. ౧౫

అంతి సీతాదేవి తనమేలుగోరుటి రాముఁడు చెప్పినమాటను విని ధర్మజ్ఞులగు నాయనసూయాదేవికిఁ బ్రదక్షిణము గావించెను. ౧౬

సీతాదేవి శిథిలాంగియు దేహమునందు ముడతలుగలదియు వృద్ధురా లును ముసలితనంబునం జేసి తెల్లనైన వెండ్రుకలుగలదియుఁ బ్రవాతంబునఁ గదళీస్తంభముంబోలె గడగడవడంకుచున్నదియు మహాభాగురాలును బతివ్రత యునగు నయ్యనసూయాదేవికి స్వనామోదాహరణపూర్వకముగా నమస్కా రంబు గావించెను. ౧౭-౧౮

అభివాద్య చ వైదేహీ తాపసీం తా మనిన్దితామ్. ౧౯
బద్ధాఞ్జలిపుటా హృష్టా పర్యపృచ్ఛ దనామయమ్,

తత స్సీతాం మహాభాగాం దృష్ట్వా తాం ధర్మచారిణీమ్, ౨౦
సాన్త్వయ న్త్వబ్రవీ ద్ధృష్టా దిష్ట్యా ధర్మ మవేక్షసే,

త్యక్త్వా జ్ఞాతిజనం సీతే! మాన మృద్ధిం చ భామిని!. ౨౧
అవరుద్ధం వనే కామం దిష్ట్యా త్వ మనుగచ్ఛసి,

నగరస్థో వనస్థో వా పాపో వా యది వా శుభః ౨౨
యాసాంస్త్రీణాంప్రియో భర్తాతాసాం లోకామహోదయాః,

దుశ్శీలగ కామవృత్తో వా ధనై ర్వా పరివర్జితః. ౨౩
స్త్రీణా మార్యస్స్వభావానాం పరమం దైవతం పతిః,
నాతో విశిష్టం పశ్యామి బాన్ధవం విమృశ న్త్యహమ్. ౨౪
సర్వత్ర యోగ్యం వైదేహీ! తపగ కృత మి వాక్షయమ్,
న త్వేవ మవగచ్ఛన్తి గుణదోష మసత్ స్త్రియః. ౨౫
కామవక్తవ్యహృదయా భర్తృనాథా శ్చరన్తి యాః,
ప్రాప్నువ న్త్యయశ శ్చైవ ధర్మభ్రంశం చ మైథిలి!. ౨౬
అకార్యవశ మాపన్నాః స్త్రియో యాగ ఖలు తద్విధాః,

తద్విధాస్తు గుణై ర్యుక్తా దృష్టలోకపరావరాః. ౨౭
స్త్రియ స్స్వర్గే చరిష్యన్తి యథా ధర్మకృత స్తథా,

అట్లు సీతాదేవి ఆనందింతయును నాయనసూయామహాదేవికిని మస్కారంబు గావించి పరమసంతోషంబున చేమోడ్పుగీలించి యారోగ్యంబు వడిగెను. ౧౯

అంతి నసూయాదేవి మహాభాగురాలును బరమధార్మికురాలు నగు నాసీతాదేవిం జూచి పరమసంతోషంబు నొంది మధురవాక్యంబున నిట్లని చెప్పెను. నీభాగ్యవశంబుండేని నీ కిట్లు పాతివ్రత్యధర్మబుద్ధి గలిగి యున్నది. ౨౦

సీతాదేవీ! నీవు బంధుజనమును అహంకారమును విశ్వాస్యమును అన్నింటిని విడిచి అడవికిం దయుమఁబడిన రాముని వెంబడించి వచ్చి యున్నావే! నీభాగ్యమేమని చెప్పనెచ్చును. ౨౧

ఏస్త్రీలు వెనిమిటిపట్టణంబున నున్నను ఆడవిలో నున్నను, దరిద్రుఁడైనను భాపిష్ఠుఁడైనను అతని విడువక సేవించుచుందురో ఆట్టిస్త్రీలకు ఉత్తమలోకములు కలుగును. ౨౨

దుష్టస్వభావుఁడైనను స్వేచ్ఛాచారసంపన్నుఁడైనను దరిద్రుఁడైనను వెనిమిటియే ధార్మికస్త్రీలకుఁ బరమదైవత. ౨౩

సీతాదేవీ! నీవెంత యాలోచించినను వెనిమిటికన్న మహితపున్యులెవరు సర్వావస్థలయందును రక్షించినట్టి బంధువెవ్వరును నాకుఁగనుపడలేదు.

మన్నథాధీనమానసలయి పరపురుషులం గోరుచుండునట్టి దుష్టస్త్రీలకు ఈధర్మసూక్ష్మము దెలియదు.

అట్లు కామాధీనులయి దుర్మార్గంబునం బ్రవర్తించునట్టి దుష్టస్త్రీలు ఇహలోకంబున నపకీర్తి నొంది పరలోకంబునను భయంకర నరకంబు నొందుదురు. ౨౪

నీయట్టిగుణవతులును మంచి చెడుగులు దెలిసినవారలు నగు నుత్తమస్త్రీలు ధార్మికులచాడ్పున స్వర్గంబున విహరింపుచుందురు. ౨౫

తథైవ మేనం త్వ మనువ్రతా సతీ
పతివ్రతానాం సమయానువర్తినీ.
భవ స్వభర్తు స్సహధర్మచారిణీ
యశశ్చ ధర్మం చ తత స్సమాప్స్యసి. ౨౮
ఇతి శ్రీమదయోధ్యాకాణ్డే సప్తదశోత్తరశతతమ స్సర్గః. ౧౧౭.

అష్టాదశోత్తరశతతమస్సర్గః.

సా ఏవ ముక్తా వైదేహీ అనసూయామనసూయయా,
ప్రతిపూజ్య వచో ఽగ్రం స్రగ్ధర్మ ముపచక్రమే. ౧

నైతదాశ్చర్యమనసూ ర్యాయా యన్వాం త్వ మభిభాషసే,
విదితన్తు మమాప్యేత న్మహదా నార్యాణ పతి స్గురుః. ౨

యస్య ప్యేష భవేద్భర్తా మహాఽరణ్యే వృత్తపర్ణితః,
అదైవ ముపచర్తవ్య స్సథా ప్యేష మయా భవేత్. ౩

కింపున ర్యో గుణశ్లాఘ్య స్సానుక్రోశో జితేన్ద్రియః,
స్థిరానురాగో ధర్మాత్మా మాతృవ త్పితృవ త్ప్రియః. ౪

యాం పృథ్వీం వర్తతే రామ కౌసల్యాయాం మహాబలః,
తా మేవ నృపనారీణా మన్యాసా మపి వర్తతే. ౫
సకృద్దృష్టాస్వపి స్త్రీషు నృపేణ నృపవత్సలః,

ఆట్లగుం జేసి నీ విప్పటివలెనే వెనిమిటిని ననువర్తింపుచుఁ బతివ్రత లయాచారము ననుసరించి వెనిమిటితోఁ గూడ ధర్మంబు నాచరింపుచుం డుము. నీకుఁ గీర్తియును ధర్మంబును గలుగును. అని యననాయ సీతకుఁ జెప్పెను. ౨౮

ఇది నూటపదునేడవసర్గము.

నూటపదునెనిమిదవసర్గము.

అంతి ననూయారహితయగు సీతాదేవి యసనూయాదేవి చెప్పినమా టను విని యమ్మహాదేవిం బూజించి వినయంబునఁ దిన్నఁగా నిట్లని చెప్పెను. ౧

నీవు నా కిట్లుపదేశించుట సకలలోకపూజ్యయగు నీ కార్ష్యగ్యకరము గాదు. స్త్రీకిఁ బెనిమిటియే దైవ మనునది నాకును దెలిసియున్న సం గతియే. ౨

పూజ్యురాలవగు ననసూయాదేవీ! ఒకవేళ నాపెనిమిటి యాచారహీ నుఁడై యున్నను, అప్పటికిని, నే నతనికి సేవసేయువలసినదిగానే యున్న దిగదా!. ౩

ఆట్లుండఁగా గుణవంతుఁడును దయాశాలియు జితేంద్రియుఁడును నాయందు స్థిరమయిన యనురాగము గలవాఁడును ధర్మాత్ముఁడను నాకు దల్లియుంబోలెఁ బ్రియంబు సేయువాఁడును దండ్రియుంబోలె హితం బొన గూర్చువాఁడును మోహనాకారుఁడు నగు పెనిమిటిని సేవించుటకుఁ జెప్పవల యునా యేమి?. ౪

మాహాబలుఁడగు రాముఁడు కౌసల్యయం దెట్లు పుత్రుఁడుగా నవ తరించునో ఆదేప్ర కారమున దశరథరాజస్త్రీలయందును జనించెను. ౫

పితృవత్సలుఁడును ధర్మవేత్తయు సగుపరాక్రమవంతుఁడురాముఁడు

మాతృవ త్స్వర్తతే వీరో మాన ముత్స్సృజ్య ధర్మవిత్. ౬

ఆగచ్ఛన్యా శ్చ విజనం వన మేవం భయావహమ్,
సమాహితం మే శ్వశ్రూ శ్చ హృదయే త ద్ధృతం మహత్. ౭

పాణిప్రదాన కాలే చ యత్పురా త్వగ్ని సన్నిధౌ,
అనుశిష్టా జనన్యా౽స్మి వాక్యం తదపి మే ధృతమ్. ౮

నవీకృతం తు తత్సర్వం వాక్కై ర్యస్తే ధర్మచారిణి!,
పతిశుశ్రూషణా న్నార్యా స్తపో నాన్య ద్విధీయతే. ౯

సావిత్రీ పతిశుశ్రూషాం కృత్వా స్వర్గే మహీయతే,
తథావృత్తి శ్చ యాతా త్వం పతిశుశ్రూషయా దివమ్. ౧౦

ఏతిష్ఠా సర్వనారీణా మేషా చ దివి దేవతా,
రోహిణీ న వినా చన్ద్రం ముహూర్త మపి దృశ్యతే. ౧౧
ఏసంవిధా శ్చ ప్రవరాః స్త్రియో భ ర్తృదృఢవ్రతాః,
దేవలోకే మహీయన్తే పుణ్యేన స్వేన కర్మణా. ౧౨

తతో౽నసూయా సంహృష్టా శ్రుత్వో క్తం మైథిలీం హర్షయ న్నృత. ౧౩

నియమై ర్వివిధై ర్ధా ప్తం తపో హి మమ దస్తి మే,
త త్సంశ్రిత్య బలం సీతే! ఛన్దయే త్వాం శుచివ్రతే!. ౧౪

తండ్రి యొక్కమాఱు కంటం జూచినట్టి స్త్రీలకుం గూడఁ దల్లికింబోలె మానంబు విడిచి శుశ్రూష సేయుచుండును. ఆ

నేను భయంకరంబును విజనంబునగు నరణ్యంబునకు వచ్చునప్పుడు నాకుఁ బాతివ్రత్యమును గుఱించినాయత్త కౌసల్య యుపదేశించినది. నేను దానిమనంబున నుంచుకొనియె యున్నాను. ఇ

మున్ను నావివాహకాలంబున నగ్నిహోత్రసన్నిధానంబున నాతల్లి యుఁ బాతివ్రత్యధర్మంబు నుపదేశించియున్నది. దానినింగూడ మఱవక మనసులో నుంచి కొనియున్నాను. ఈ

పరమధార్మికవగు ననసూయాదేవీ! నీవు చెప్పినమాటలవలన నాకిప్పుడుదంతయుంజక్కగాఁ దృప్తికి నచ్చినట్లయినది స్త్రీకిఁ బతిసేవకన్న మఱియేమి తపస్సును లేదు. ఉ

సావిత్రీదేవి పతిశుశ్రూషంగాంచి స్వర్గలోకంబున వెలుంగుచున్నది. నీవును అదేప్రకారమయిన పతిశుశ్రూష సేయుటంజేసి స్వర్గంబునొందఁగలవు. ఊ

సమస్తస్త్రీలలో నుత్తమయగురోహిణీదేవి యాకాశంబునఁ జంద్రునివిడిచి కొంచెముసేపైనను ఆగుపడగు. ఋ

మఱియుఁ బెక్కుపుణ్యస్త్రీలు ఇట్లుదృఢంబగు పాతివ్రత్యంబునను మించి తమపుణ్యబలంబు స్వర్గలోకమునందుఁ వెలుఁగుచున్నారు. అని సీతాదేవి యనసూయాదేవితోఁ జెప్పెను ఎ

అంత నయ్యనసూయాదేవిసీతాదేవి చెప్పినమాటలువినిపరమసంతుష్టయయి సీతాదేవి గనుగ్రవ్వలు నొందునట్లు శిరంబు మూర్కొని యిట్లని చెప్పెను. ఏ

తెల్లనిచిఱునగవుగల సీతాదేవీ! నానావిధనియమంబుల సంపాదింపఁబడినతపస్సు నాకు మిక్కిలియు నధికముగా నున్నదికావున నీయిష్టంబు నెఱవేర్తును. నీకేమి కావలయును? చెప్పుము. ఐ

ఉపపన్నం మనోజ్ఞం చ వచనం తవ మైథిలి!,
ప్రీతా చాస్మ్యుచితం కిం తే కరవాణి బ్రవీహి మే. ౧౫

తస్యా స్తద్వచనం శ్రుత్వా విస్మితా మన్దవిస్మయా,
కృతమిత్యబ్రవీ త్సీతా తపోబలసమన్వితామ్. ౧౬

సా త్వేవ ముక్తా ధర్మజ్ఞా తయా ప్రీతతరాఽభవత్,

సఫలం చ ప్రహర్షం తే హన్త సీతే! కరోమ్యహమ్. ౧౭

ఇదం దివ్యం వరం మాల్యం వస్త్రం మాభరణాని చ,
అఙ్గరాగం చ వైదేహి! సుహృద్దాం చానులేపనమ్. ౧౮
మయా దత్తమిదం సీతే! తవ గాత్రాణి శోభయేత్,
అనురూప మసంశ్లిష్టం నిత్య మేవ భవిష్యతి. ౧౯

అఙ్గరాగేణ దివ్యేన లిప్తాఙ్గీ జనకాత్మజే!,
శోభయిష్యసి భర్తారం యథా శ్రీర్విష్ణు మవ్యయమ్. ౨౦

సా వస్త్రమఙ్గరాగం చ భూషణాని స్రజ స్తథా,
మైథిలీ ప్రతిజగ్రాహ ప్రీతిదాన మనుత్తమమ్. ౨౧

ప్రతిగృహ్య చ తత్సీతా ప్రీతిదానం యశస్వినీ,
శ్లిష్టాఞ్జలిపుటా తత్ర సముపాస్త తపోధనామ్. ౨౨

సీతాదేవీ! నీమాటయుపపన్నముగాను మిక్కిలియు మనోహరముగానున్నది. నాకు మిక్కిలియు సంతోషము గలిగినది. నీకోర్కియేమి? నేనేమి సేయవలయును? చెప్పుము, అని యనసూయాదేవి సీతకుం జెప్పెను.

సీతాదేవియు నయ్యనసూయాదేవిమాట విని యాశ్చర్యము నొంది చిఱునగవు మొగంబున వంకరింప నయ్యనసూయాదేవిం జూచి "ఈమాటతో చాలును నాకుఁ గావలసినంత చేసినట్లే"యని చెప్పెను. ౧౬

ధర్మజ్ఞురాలగు నాయనసూయాదేవి సీతాదేవి చెప్పినమాటను విన్నంతనె మతియు నధికసంతోషంబు నొందినది.

సంతోషము! నాకు నీయం దిప్పుడు గలిగిన సంతోషంబును నీయంగు సఫలము గావింపవలెను. ౧౭

సీతాదేవీ! ఈదివ్యాంబరపుష్పమాలికయును, వస్త్రమును, ఆభరణంబులును, అంగరాగమును నుత్తమంబగు పరిమళగంధమును ఈస్త్రీది. ౧౮

సీతాదేవీ! నేనొసంగినట్టి యీదివ్యమాలికాదులు నీదేహంబునకుమిక్కిలియుఁ బ్రకాశంబు సేయుచుండును. ఇది యెప్పటికిని నశింపదు. నీసౌందర్యంబునకును గుణంబుగా దివ్యతేజంబున వెలుంగుచుండును. ౧౯

జనకమహారాజుకూఁతవగునుసీతాదేవీ! నీవీదివ్యాంబరపుష్పమాలికాంగరాగమును బూసికొని లక్ష్మీదేవి యవ్యయుఁడగు విష్ణువునకు సంతోషంబు సేయునట్లు నీభర్తకు మిక్కిలియు సంతోషంబు గలిగింతువు. అని యనసూయాదేవి సీతకుం జెప్పెను. ౨౦

ఆసీతాదేవి యట్లనసూయాదేవిచేఁ బ్రీతిపూర్వకంబుగా నీయఁబడిన యుత్తమంబులగు వస్త్రమును అంగరాగమును సొమ్ములను పుష్పమాలికలను బ్రతిగ్రహించెను. ౨౧

అంత మహాయశశ్శాలినియగు సీతాదేవియనసూయాదేవిచేఁ బ్రీతిపూర్వకంబుగా నొసఁగబడినవస్త్రాదులం బ్రతిగ్రహించి యచ్చటనే చేమోడ్పు గీలించి యమ్మహాదేవిని సేవింపుచుండెను. ౨౨

తథా సీతా ముపాసీనా మనసూయా దృఢవ్రతా,
వచనం ప్రష్టు మారేభే కాంచి త్పృథ్వీయకథా మను. ౨౩
స్వయంవరే కిల ప్రాప్తా త్వ మనేన యశస్వినా,
రాఘవే ణేతి మే సీతే! కథా శ్రుతి ముపాగతా. ౨౪
తాం కథాం శ్రోతు మిచ్ఛామి వి స్తరేణ చ మైథిలి!,
యథాఽనుభూతం కార్త్స్న్యేన తన్మే త్వం వక్తు మర్హసి. ౨౫

ఏవ ముక్తా తు సా సీతా తాం తతో ధర్మచారిణీమ్,
శ్రూయతా మితి చోక్త్వా వై కథయా మాస తాం కథామ్.
మిథిలాధిపతి ర్వీరో జనకో నామ ధర్మవిత్,
ఋత్విగ్భిరథ ధర్మే ణ్యాయత శ్చాస్తి మేదినీమ్. ౨౭

తస్య లాఙ్గలహ స్తస్య కర్షతః క్షేత్రమణ్డలమ్,
అహం కి లోత్థితా భిత్త్వా జగతీం నృపతే స్సుతా. ౨౮

స మాం దృష్ట్వా నరపతి ర్ధృష్టవిక్షేపతత్పరః,
పాంసుకుణ్ఠితసర్వాఙ్గీం జనకో విస్మితోఽభవత్. ౨౯

అనపత్యేన చ స్నేహా దజ్ఞా మారోప్య చ స్వయమ్,
మ మేయం తనయే త్యుక్త్వా స్నేహో మయి నిపాతితః. ౩౦

అన్తర్వేదే చ వా గుక్తాఽప్రతిమాఽమానుషీ కిల,
ఏవ మేత న్నరపతే! ధర్మేణ తనయా తవ. ౩౧

దృష్టవ్రతయగు ననసూయాదేవి యట్లు సేవాపరయయియున్నసీతాదేవిం జూచి యొకానొకప్రియకథం గుఱించి యడుగ నారంభించెను. 23

సీతాదేవీ! మహాయశశ్శాలియగు రాముఁడు నిన్ను స్వయంవరంబునం బొందినాఁడుగదా! ఈసంగతిని నేనును వినియున్నాను. 24

సీతాదేవీ! ఆకథ నంతయు సవిస్తారంబుగా వినవలెనని కోరుచున్నాను. కాఁబట్టి జరగినది జరగినట్లుగా నా కాకథ నంతయు నీవు చెప్పవలయును. అనియననసూయాదేవి సీత నడిగెను. 25

అంత నాసీతాదేవి యనసూయమాటను విని పరమధార్మికయగు నమ్మహాదేవిం జూచి వినుము యాకథఁ జెప్పం దొడఁగెను. 26

పరాక్రమవంతుఁడును ధర్మవేత్తయు నగు మిథిలానాథుఁడు జనకమహారాజనువాఁడు త్రిక్రియాధర్మంబు నవలంబించి యథాన్యాయంబుగ భూమిం బాలింపుచుండును. 27

ఆజనకమహారాజు నాఁగలి చేఁబూని యాగోపయుక్తమగు మండలాకారక్షేత్రమును గున్నచుండఁగా నేను భూమిని భేదించి యుద్భవించి యామహారాజునకుఁ గూఁతు రైతిని. 28

అప్పుడు ఓషధులను బిడికిళ్లను జల్లుచున్న యాజనకమహారాజు దేహమంతయు దుమ్ముతోఁ బ్రాదుర్భవించిన నన్నుం జూచి పరమాశ్చర్యంబు నొందెను. 29

అంత జనకమహారాజు సంతానహీనుఁడగుటంజేసి స్నేహంబున నన్ను త్సంగంబునం జేర్చి నాకొమార్తె యిది యని చెప్పుచు నాయందు స్నేహంబుంచెను. 30

అప్పుడు "జనకమహారాజా! ఇది వాస్తవము. ఈచిన్నది ధర్మమున నీకొమార్తెయే యగుచున్నది." అని యాకాశంబున నసదృశంబగు నమానుషవాక్కు పుట్టినది. 31

తతగ ప్రహృష్టో ధర్మాత్మా పితా మే మిథిలాధిపః,
అవాప్తో విపులా మృద్ధిం మా మనాస్య నరాధిపః. 3౨
దత్తా చా స్మిప్రవ ద్దేవ్యై జ్యేష్ఠాయై పుణ్యకర్మణా,
తయా సమ్భావితా చాస్మి స్నిగ్ధయా మాతృసౌహృదాత్.33

పతిసంయోగసుఖం వయో దృష్ట్వా తు మే పితా,
చిన్తా మభ్యగమ ద్దీనో వి త్తనాళా ది వాధనః. 3౪

సదృశా చ్చాపకృష్టా చ్చ లోకే కన్యాపితా జనాత్,
ప్రధర్షణా మవాప్నోతి శక్రే ణాపి సమో భువి. 3౫
తాం ధర్షణా మదూరస్థాం దృష్ట్వా చాత్మని పార్థివః,
చిన్తార్ణవగతగ పారం నాససా దాప్లవో యథా. 3౬

అయోనిజాం హి మాం జ్ఞాత్వా నాధ్యగచ్ఛ ద్వీచిన్తయన్,
సదృశం చానురూపం చ మహీపాలగ పతిం మమ. 3౭
తస్య బుద్ధి రియం జాతా చి న్తయానస్య స న్తతమ్,
స్వయంవరం తనూజాయాగ కరిష్యా మీతి ధీమతః. 3౮
మహాయజ్ఞే తదా తస్య వరుణేన మహాత్మనా,
దత్తం ధను ర్వరం ప్రీత్యా తూణీ చాక్షయసాయకౌ. 3౯

అసంచాల్యం మనుష్యై ర్భ య త్నేనాపి చ గౌరవాత్,
తన్న శక్తా నమయితుం స్వర్వే ష్వపి నరాధిపాః. ౪౦

తద్ధనుగ ప్రాప్య మే పిత్రా వ్యాహృతం సత్యవా దినా,
సమవాయే నరేన్ద్రాణాం పూర్వ మామన్త్ర్య పార్థివాన్.౪౧

అంత ధర్మాత్ముడగు నాతండ్రి జనకమహారాజు ఆకాశవాణిని విని సంతసించి నన్నుఁ దీసికొని పరమసంతోషంబు నొందెను. 30

పుణ్యాత్ముడగు జనకమహారాజు నన్నుఁ దీసికొనిపోయి తన మొదటి భార్య కొసంగెను. ఆబిడయుఁ దల్లివలెనే స్నేహంబుగ నన్నుఁ బోషించుచు వచ్చినది. 33

అంత నాతండ్రి జనకమహారాజు నాకు వివాహయోగ్యవయస్సు వచ్చుటంజూచి దీనుఁడై ధననాశంబు నొందిన దరిద్రుఁడువలె దుఃఖంబు నొందెను. 36

లోకంబునఁ గూఁతురు కన్నతండ్రి దేవేంద్రసదృశుఁడైనను సరివారిలోను దక్కువవారిలోను దిరస్కారము నొందును. 39

జనకమహారాజు ఆట్టి తిరస్కారము తనకింక శిష్యుంబుగనే కలుగుటకున్నదని దుఃఖసముద్రంబునం బడి తెప్పలేనివాఁడు సముద్రంబుగట్టు చేరిం జాలనట్లు దాని సంతెంబు నొందఁ డయ్యెను. 42

జనకమహారాజు నే నయోనిజనగుటం దలపోసి యెంత యాలోచించినను నాకుఁదగినవెనిమిటి యాయనకు దొరకఁ డయ్యెను. 45

ఆట్లు నిరంతరము నాలోచింప నాలోచింప బుద్ధిమంతుఁడగు నాజనకునకు, "కూఁతుర్తెపు స్వయంవరంబు గావించెదను" అని బుద్ధి పుట్టినది. 48

మున్నుమహాయజ్ఞంబున దేవతలు సంతసించి ప్రేరేపింపఁ బుత్రుఁడగు వరుణుఁడు జనకమహారాజునకు ఉత్తమంబగు ధనుస్సును తూణీరంబులు గల యమ్ములపొదులును నొసంగియుండెను. 51

ఆధనుస్సు మిక్కిలియు బరువగుటవలన మనుష్యమాత్రులు దాని నెంత కష్టపడినను గదలింపఁజాలరు. ఆట్లుండుటవలన రాజులు స్వప్నంబునందైనను దాని నెంచుటకు సమర్థులు కాఁజాలరు. 54

అంత సత్యవాదియగు నాతండ్రిరాజుల నందఱం బిలిచి రాజులారా మనధనువుం జూచి యిట్లని చెప్పెను. 57

ఇదం చ ధనురుద్యమ్య సజ్యం యః కురుతే నరః,
తస్య మే దుహితా భార్యా భవిష్యతి న సంశయః. ౨౨

తచ్చ దృష్ట్వా ధనుశ్శ్రేష్ఠం గౌరవా ద్గిరిసన్నిభమ్,
అభివాద్య నృపా జగ్ము రశక్తా స్తస్య తోలనే. ౨౩
సుదీర్ఘస్య తు కాలస్య రాఘవోఽయం మహాద్యుతిః,
విశ్వామిత్రేణ సహితో యజ్ఞం ద్రష్టుం సమాగతః. ౨౪
లక్ష్మణేన సహ భ్రాత్రా రామ స్సత్యపరాక్రమః,
విశ్వామిత్ర స్తు ధర్మాత్మా మమ పిత్రా సుపూజితః. ౨౫
ప్రోవాచ పితరం తత్ర భ్రాతరౌ రామలక్ష్మణౌ,
సుతౌ దశరథ స్యేమౌ ధనుర్దర్శనకాఙ్క్షిణౌ. ౨౬

ధనుర్దర్శయ రామాయ రాజపుత్త్రాయ దైవికమ్,

ఇత్యుక్త స్తేన విప్రేణ తద్ధను స్సముపానయత్. ౨౭

నిమేషాన్తరమాత్రేణ తదాఽనమ్య స వీర్యవాన్,
జ్యాం సమారోప్య ఋజుతి పూరయామాస వీర్యవత్. ౨౮

తేన పూరయతా వేగా న్మధ్యే భగ్నం ద్విధా ధనుః,
తస్య శబ్దోఽభవద్భీమ పతిత స్యాశనే రివ. ౨౯

తతోఽహం తత్ర రామాయ పిత్రా సత్యాభిసన్ధినా,
నిశ్చితా దాతు ముద్యమ్య జలభాజన ముత్తమమ్, ౩౦
దీయమానాం న తు తదా ప్రతిజగ్రాహ రాఘవః,

ఎవ్వఁడు ఇమ్మహాధనుస్సును ఎత్తి సజ్యంబు గావించునో నా కొమార్తె ఆతనిభార్య కాఁగలదు. ఇంక సందేహము లేదు. అని జనకమహారాజు చెప్పెను. ౪౨

అంత రాజు లందలి పర్వతాకారమయిన యాధనుస్సుం జూచి దానిం గదలింపఁజాలక దానికి నమస్కారము గావించి పోయిరి. ౪౩

అంత బహుకాలమునకు కాంతిమంతుఁడును సత్యపరాక్రముఁడు నగు నీరాముఁడును ఆతనితమ్ముఁడు లక్ష్మణునితో విశ్వామిత్రసహితుఁడై యజ్ఞము ం జూడ వచ్చినాఁడు. ౪౪

ధర్మాత్ముఁడగు విశ్వామిత్రుఁడు నాతండ్రిచేఁ బూజితుఁడైనాతండ్రిం జూచి రామలక్ష్మణులు వచ్చిసవృత్తాంతముం జెప్పెను. ౪౫

వీర లిర్వురు దశరథునికొడుకులు. నీయొద్దనుండు ధనుస్సుం జూడ వచ్చినారు. ౪౬

రాజపుత్రుఁడగు రామునకు దేవత లొసంగిన ధనుస్సుం జూపుము. అని విశ్వామిత్రుఁడు నాతండ్రితోఁ జెప్పెను.

అంత జనకుఁడు విశ్వామిత్రవచనంబు విని యాధనుస్సుం దెచ్చి చూపెను. ౪౭

పరాక్రమవంతుఁడగు నారాముఁడు నిమేషాంతరమాత్రంబున నీ సారవంతంబగు నాధనువు వంచి యల్లెత్రాటి నెక్కుఁబెట్టి శీఘ్రంబునం బూరించెను. ౪౮

రాముఁడు పూరించునప్పుడు ఆవేగంబునకు ధనుస్సు నడుమ రెండు గావితెగినది. ఆశబ్దము పిడుగుపడునప్పుడు గలుగు శబ్దమువలె భయంకరంబు గా వినఁబడినది. ౪౯

అంత సత్యప్రతిజ్ఞుఁడగు నాతండ్రి నన్ను రామున కొసఁగ నిశ్చయించి జలకలశంబు నెత్తినాఁడు. ౫౦

అప్పుడు నాతండ్రి నన్ను రామునకు ఈయఁబోఁగా అయోధ్యా

అవిజ్ఞాయ పితు శ్చన్ద మయోధ్యాధిపతేర్గ ప్రభోః. ౨౧

తత శ్శ్వశుర మామన్త్ర్య వృద్ధం దశరథం నృపమ్,
మమ పిత్రా త్వహం దత్తా రామాయ విదితాత్మనే. ౨౨
మమ చైవానుజా సాధ్వీ ఊర్మిళా ప్రియదర్శనా,
భార్యార్థే లక్ష్మణస్యాపి దత్తా పిత్రా మమ స్వయమ్. ౨౩
ఏవం దత్తాఽస్మి రామాయ తదా తస్మి న్స్వయంవరే,
అనురక్తాఽస్మి ధర్మేణ పతిం వీర్యనతాం వరమ్. ౨౪

ఇతి శ్రీమదయోధ్యాకాణ్డేఽష్టాదశో త్తరశతతమ స్సర్గః.

ఏకోనవింశో త్తరశతతమస్సర్గః.

అనసూయా తు ధర్మజ్ఞా శ్రుత్వా తాం నుపతీం కథామ్,
పర్యష్వజత బాహుభ్యాం శిర స్యాఘ్రాయ మైథిలీమ్. ౧
వ్యక్తాక్షరపదం చిత్రం భాషితం మధురం త్వయా,
యథా స్వయంవరం వృత్తం త త్సర్వం హి శ్రుతం మయా. ౨
రమేఽహం కథయా తే తు దృఢం మధురభాషిణి!,

రవి రస్తఙ్గత శ్శ్రీమా నుపోహ్య రజనీం శివామ్. 3

దివసం ప్రతికీర్ణానా మాహారార్థం పతత్రిణామ్,
సన్ధ్యాకాలే నిలీనానాం నిద్రార్థం శ్రూయతే ధ్వనిః. ౪
ఏతే చా ప్యభిషేకార్ద్రా మునయ శ్శకలోద్యతాః,

నాథుండగు తనతండ్రి దశరథుని యభిప్రాయంబు దెలిసికొనక ప్రతిగ్ర హింప నని చెప్పెను. ౫౧

అంత నాతండ్రి నామాత్యుయిన వృద్ధుఁడగు దశరథమహారాజును రప్పించి పరమాత్తవేత్తయగు రామునకు నన్నొసంగెను. ౫౨

మఱియు, నాతండ్రి సాధ్వియుఁ బూపరులకు సంతోషంబు సేయు నదియు నగు నాచెల్లెలు నూర్మిళను లక్ష్మణునకు భార్యగా నొసంగెను. ౫౩

ఆస్వయుంవరంబునందు ఈప్రకారంబున నాతండ్రి నన్ను రామున కొసంగెను. అంత నేనును బరాక్రమవంతులలో నుత్తముఁడగు నాపెనిమిటియందు ధర్మంబుచొప్పున ననురాగంబు గలిగియున్నాను. అని సీతాదేవి యనసూయాదేవికిం జెప్పెను. ౫౪

ఇది నూటపగుసెనిమిదవసర్గము

నూటపందొమ్మిదవసర్గము.

ధర్మజ్ఞాలగు ననసూయాదేవి ఆకథ సంతయు విని సీతాదేవిని శిరంబున మూర్కొని బాహువులం గవుఁగిలించుకొనెను. ౧

ఆత్మరములును బదములును స్పష్టములుగా నాశ్చర్యకరంబుగా మధురంబుగాఁ జెప్పితివి. స్వయుంవరము నడచినవిధము వంతయు వింటిని. ౨

మధురముగా మాటలాడుసట్టి సీతాదేవీ! నీకథను వినుటవలన నాకు మిక్కిలియు సంతోషంబు గలిగినది. ౩

శ్రీమంతుఁడగు సూర్యుఁడు మంగళకరంబగురాత్రిని సమీపింపఁ జేసి యస్తమించెను. ౪

ఆహారార్థము పగలంతయుఁ దిరిగి సంధ్యాకాలంబున నిద్రించుటకొ ఱకు వృక్షంబులం జేరిన పక్షులు సేయుకలకలధ్వని వినంబడుచున్నది. ౫

ఇదిగో యీమునులును సాయంకాలికస్నానము గావించి జలకలశం

సహితా ఉపవర్తన్తే సలిలాప్లుతవల్కలాః. ౫

ఋషీణా మగ్నిహోత్రేషు హవనేషు విధిపూర్వకమ్,
కపోతాఙ్గారుణో ధూమో దృశ్యతే పవనోద్ధతః. ౬

అల్పపర్ణా హి తరవో ఘనీభూతా స్సమన్తతః,
విప్రకృష్టేఽపి దేశేఽస్మిన్న ప్రకాశన్తి వై దిశః. ౭

రజనీచరసత్త్వాని ప్రచరన్తి సమన్తతః,
తపోవనమృగా హ్యేతే వేదితీర్థేషు శేరతే. ౮

సమ్పీవృత్తా నిశా సీతే! నక్షత్రసమలఙ్కృతా,
జ్యోత్స్నాప్రావరణ శ్చన్ద్రో దృశ్యతేఽభ్యుదితో ఽమ్బరే. ౯

గమ్యతా మనుజానామి రామ స్యానుచరీ భవ,
కథయన్త్యా హి మధురం త్వయాఽహం పరితోషితా. ౧౦

అలఙ్కురు చ తావ త్త్వం ప్రత్యక్షం మమ మైథిలి!,
ప్రీతిం జనయ మే నన్దే! దివ్యాలఙ్కారశోభితా. ౧౧

సా తదా సమలఙ్కృత్య సీతా సురసుతోపమా,
ప్రణమ్య శిరసా తస్యై రామం త్వభిముఖ యయౌ. ౧౨
తథా తు భూషితాం సీతాం దదర్శ వనితాం వరః,
రాఘవశ్ప్రీతిదానేన తపస్విన్యా జహర్ష చ. ౧౩

న్యవేదయత తత స్సర్వం సీతా రామాయ మైథిలీ,
ప్రీతిదానం తపస్విన్యా వసనాభరణస్రజమ్. ౧౪

బులం బట్టుకొని నీటం దడిసిన వల్కలంబులతో గుంపులు గుంపులుగా వచ్చి
మున్నారు. ౫

ఋషులు అగ్నిహోత్రంబుల యథావిధి వ్రేల్చుటంజేసి పావురము
మెడవలె నవ్యక్తరాగమయిన ధూమంబు గాలికి గగనంబున కెగసి చూపట్టు
చున్నది. ౬

స్వల్పముగాఁ బత్రములుగలవృక్షములుగూడఁ జీఁకటిబలంబునఁ జేసి
దట్టముగా నాకులు గలిగినట్లు చూపట్టుచున్నవి. ఎచ్చుగా వృక్షంబులలేని
యీప్రదేశంబునం గూడ దిక్కులు ప్రకాశింపకున్నవి. ౭

రాక్షసులును బిశాచంబులును సంచరించుచున్నారు తపోవనముసందలి
మృగంబులు వేదిస్థానంబులందుఁ బరుండియున్నవి చూడుము. ౮

సీతా! సత్పత్రములతోఁగూడ రాత్రివచ్చినది. చంద్రికాలంకృతుఁ
డగు చంద్రుఁడు ఆకాశంబునఁ గన్నులపండువుగఁ జూపట్టుచున్నాఁడు ౯

నీ వింకఁ బోయి రామునితోఁగూడ నుండుము. నే ననుజ్ఞ నొసం
గెదను. నీవు మధురంబుగాఁ గథం జెప్పుటంజేసి నాకు మిక్కిలియుఁ సంతో
షంబు గలిగినది. ౧౦

సీతాదేవీ! నీవు నాయొసటనె యలంకారంబుఁ జేసికొనుము. దివ్యా
లంకారంబున నొప్పుచున్నదానవై నాకు సంతోషంబు గలిగింపుము. అని
యనసూయాదేవి సీతతోఁ జెప్పెను. ౧౧

దేవకన్యకతోఁ బోల్చఁగల సీతాదేవి చక్కఁగాసలంకరించుకొనియ
య్యనసూయాదేవికి సాష్టాంగముగ నమస్కరించి రాము నొద్దకుఁ బోయెను.

మాటలు చెప్పువారిలో నుత్తముఁడగు రాముఁడు ఆలంకృతయయివచ్చి
నసీతాదేవిం దాఁచి అనసూయాదేవి గావించిన ప్రీతిదానంబునకు మిక్కి
లియుఁ సంతోషించెను. ౧౩

అంత సీతాదేవి యనసూయాదేవి తనకుఁ బ్రీతిచే నిచ్చిన దివ్యాభరణాదులు
నొసంగుటమొదలగు వృత్తాంతమును వంతయు రామునకుఁ జెప్పెను. ౧౪

ప్రమృష్ట స్సంభ్రమో లక్ష్మణ శ్చ మహారథః,
మైథిల్యా స్సుత్కయాం దృష్ట్వా మానుషేషు సుదుర్లభామ్.

తత స్తాం శర్వరీం వీరౌ పుణ్యాం శశినిభాననః,
అర్చిత స్తాపసై స్సిద్ధై రువాస రఘునన్దనః. ౧౬

తస్యాం రాత్ర్యాం వ్యతీతాయా మభిషిచ్య హుతాగ్నికాన్,
ఆపృచ్ఛేతాం సమాగమ్య తాపసా న్వనగోచరాన్. ౧౭

తా వూచు స్తే వనచరా స్తాపసా ధర్మచారిణః,
వనస్య తస్య సంచారం రాక్షసై స్సనుభిర్ముతమ్. ౧౮
రక్షాంసి పురుషాదాని నానారూపాణి రాఘవ!,
వస న్త్యస్మి న్మహారణ్యే వ్యాళా శ్చ రుధిరాశనాః. ౧౯

ఉచ్ఛిష్టం వా ప్రమత్తం వా తాపసం ధర్మచారిణమ్,
అవ న్త్యస్మి న్మహారణ్యే తా న్నివారయ రాఘవ!. ౨౦
ఏష పన్థా మహర్షీణాం ఫలా న్యాహరతాం వనే,
అనేన తు వనం దుర్గం గన్తుం రాఘవ! తే క్షమమ్. ౨౧

ఇతీవ తైర్మహాప్రాజ్ఞై రృషిభి స్తపసిద్ధిభి
ర్ధర్మజ్ఞై ర్ధృతస్వ స్త్యయనై ర్వనం సభార్యం ప్రవివేశ రాఘవ
సులక్ష్మణ స్సూర్య ఇవాభ్రమణ్డలమ్ ౨౨
ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే అయోధ్యాకాణ్డే
ఏకోనవింశోత్తరశతతమ స్సర్గః. ౧౧౯.

మనుష్యుల కెవ్వరికిని బొందనలవిగానట్టి సీతాదేవివలసం గలిగిన సతోషరసముం జూచి రాముండును మహారథుండగు లక్ష్మణుండును మిక్కిలియు సంతోషంబు నొందిరి. ౧౫

ఆంతఁ జంద్రుండోలు ముఖంబుగల రాముఁడు తపస్సిద్ధిసంపన్నులగు ఋషులచేఁ బూజింపఁబడుచుఁ బరమసంతోషంబు నొంది పుణ్యంబగు నారాత్రి యంతయుం నచ్చట నుండెను. ౧౬

ఆరాత్రి గడచినపిమ్మట బ్రాతఃకాలంబున ఋషులందఱు స్నానంబు గావించి హోమాగ్నులు నిర్వర్తించుకొన్నపిదపఁ బురుషశ్రేష్ఠులగు రామలక్ష్మణులు వారియొద్దకుఁ బోయి పోయివచ్చెద మని చెప్పిరి ౧౭

వనచరులును ధర్మానుష్ఠానపరులు నగు నామునులు ఆరామలక్ష్మణులం జూచి యవ్వనంబునం గలుగురాక్షసభీతి నిట్లని చెప్పిరి. ౧౮

రాముఁడా! ఇమ్మహారణ్యంబునంగుఁ బురుషభక్షకులగు నానావిధ రూపములుగల రాక్షసు లున్నారు. రక్తమే యాహారముగాఁగల క్రూరమృగంబు లనేకంబు లున్నవి. ౧౯

రాముఁడా! ఇమ్మహారణ్యంబుఁ రాక్షసులు చేరి మునులు;ఉచ్ఛిష్టులుగా నుండినప్పుడుగాని యేమునీశ్వరుండునప్పుడుగాని పట్టిభక్షింపుచుందురు

రాముఁడా! మహార్షులడవియందు ఫలంబులు దెచ్చుకొనుటకుఁ బోయి వచ్చుమార్గం బిది నీమార్గంబునఁ దుర్గంబగు వనంబుఁ బ్రవేశించుము యుక్తము అని మునులు రామలక్ష్మణులకుం జెప్పిరి. ౨౧

శత్రువులఁ దపింపఁజేయునట్టి రాముఁడు ఇట్లామునులు సవినయంబుగాఁ బ్రార్థించి గావించుమంగళాచరణంబుఁ గైకొని సీతాలక్ష్మణులం గూడి సూర్యుఁడు మేఘమండలంబుఁ బ్రవేశించువిధంబున దండకారణ్యము ప్రవేశించెను. ౨౨

ఇది నూటపందొమ్మిదవసర్గము.

అయోధ్యాకాండము సమాప్తము.

చెన్నపురి : 'వావిళ్ల' ప్రెస్సున ముద్రితము—1924.

సంస్కృతగ్రంథములు.

		ప్రతి 1-కి రూ.	అ.
కార్తీకమాహాత్మ్యము,	...	0	6
బాలరామాయణము, సటీక	...	0	3
పద్మపురాణాంతర్గత మాఘపురాణము, ఆంధ్రతాత్పర్య సహితము		2	0
శ్రీమద్రామాయణము	...	6	0
డిటో సుందరకాండము	...	1	0
డిటో ఉత్తరకాండము సాధారణప్రతి	...	0	12
డిటో ,, మేలుప్రతి	...	1	4
డిటో వ్యాఖ్యానచతుష్టయవిశిష్టము 2 సంపుటములు, చిన్న సైజున చక్కగముద్రితము	...	15	0
సుందరకాండము, సవ్యాఖ్యానము	...	1	8
శ్రీమద్రామాయణము, బాలకాండము, ఆంధ్రతాత్పర్యసహితము		1	8
డిటో సుందరకాండము, ఆంధ్ర తాత్పర్యసహితము	...	2	0
డిటో అయోధ్యాకాండము ,,	...	2	8
సుందరబాలకాండలవలె అరణ్య కిష్కింధాయుద్ధకాండలు ఆంధ్ర తాత్పర్యసహితము అచ్చుచున్నవి.			
అమావాస్యతర్పణము	...	0	1
ఆపస్తంబగృహ్యసూత్రములు	...	0	3
ఆపస్తంబధర్మసూత్రములు, ఉజ్జ్వలాభాష్యసహితము	...	1	8
ఆంధ్రద్రావిడసంధ్యావందనము	...	0	2
ఋగ్వేదదేవతార్చన, బ్రహ్మయజ్ఞము, సస్వరము	...	0	2
ఋగ్వేదపూర్వప్రయోగాదర్శము	...	1	8
ఋగ్వేదశ్రాద్ధప్రయోగము, ఆశ్వలాయనము, చిన్నసైజు	...	0	4
ఋగ్వేదసంధ్యావందనము, సటీక,	...	0	2
తిథిమంత్రములు, (ఆరాధ్యులది)	...	0	2
దేవతార్చన, చిన్నసైజు	...	0	1
పంచసూక్తములు, సస్వరము	...	0	2

	ప్రతి	1-కి రూ.	ఆ.
పంచోపనిషత్తులు, తైత్తిరీయము, సస్వరము	...	0	12
పంచోపనిషత్తులు, తైత్తిరీయము, బ్రహ్మమేధసహితము	...	0	4
పితృతర్పణము, చిన్నసైజు	...	0	1
బ్రహ్మయజ్ఞము, సస్వరము	...	0	2
మహావ్యాసము, చిన్నసైజు	...	0	6
మంత్రప్రశ్నములు, మూలము	...	0	3
మంత్రపుష్పము, సటీక	...	0	1
కృష్ణయజుర్వేదము, మూలము, సస్వరము, బహుదేశానీతకోశసాహాయ్యముతోను, శ్రీవావిళ్ల. రామస్వామిశాస్త్రులువారు సంగ్రహించి యుంచిన అపూర్వములగు వ్రాతిప్రతులతోను సంప్రతిపఁబడ్డ సంహిత బ్రాహ్మణము అచ్చుచున్నది. తైత్తిరీయఆరణ్యకోపనిషద్భాగము, సస్వరము	...	3	0
యజ్ఞోపవీతధారణవిధి	...	0	2
యజుర్వేదసంధ్యావందనము, మూలము, సస్వరము	...	0	2
డిటో పురుషసూక్తము, శ్రీసూక్తము, సాంగ్రటీకాతాత్పర్య సహితము, చిన్నసైజు	...	0	4
యాజుషపూర్వప్రయోగచంద్రిక, సస్వరము —అనేకవిషయములఁజేర్చి యాంధ్రమహాజనసంప్రదాయానుసారముగఁ బరిష్కరించి ముద్రించి యున్నాము, చక్కనిప్రతి	...	2	0
రుద్రము, పురుషసూక్తము వగైరాలు, చిన్నసైజు	...	0	2
శ్రీవైష్ణవాహ్నికము	...	0	4
శ్రీవైష్ణవశ్రాద్ధప్రయోగము	...	0	4
వ్రతకల్పాకరము, ప్రథమభాగము-ఇందు వ్రతసంకల్పము మొదలు పూజముగియు వఱకు చేయవలసినవిధులచెల్పి ప్రాణప్రతిష్ఠ, కలశపూజ, గణాధిపతిపూజ, షోడశోపచారశ్లోకములు మొదలగువానిని తాత్పర్యముతోడముద్రించినారము. ఇందు వినాయకవ్రతము, వరలక్ష్మీవ్రతము, సరస్వతీవ్రతము, శాంతివ్రతము, కేదారేశ్వరవ్రతము, గరుడపంచమీవ్రతమువఱకు 6 వ్రతములు గలవు	...	0	10

వ్రతరత్నాకరము, ద్వితీయభాగము.—ఇందు ఋషిపంచమీ, మధన ద్వాదశీ, అమావాస్యసోమవతీ, కృష్ణాష్టమీ, శ్రీ రామనవమీ, ఆముక్తాభరణసప్తమీ, భీష్మైకాదశీ, శతభిషర్క్ష, లక్షవర్తి, త్రికోటి, చిత్రగుప్త, క్షీరాబ్ధిశయన, సావిత్రిగౌరీ, సంపద్గౌరీ, సత్యనారాయణ, రథసప్తమీ, సంకటచతుర్థీ, ఏకాదశీసురుచావ్రతము, శ్రవణద్వాదశీ, శరన్నవరాత్రి, నృసింహజయంతీ మున్నగు వ్రతములు గలవు	...	1	2
వ్రతచూడామణి 360 వ్రతములు, మంచికాగితములపై చక్కగ ముద్రితము	...	2	0
వైశ్యసంధ్యావందనము	...	0	2
సూర్యనమస్కారము, చిన్నసైజు	...	0	1
జలార్గళశాస్త్రము, ఆంధ్రతాత్పర్యసహితము	...	0	4
జాతకచంద్రికి, గోపాలరత్నాకరము, సాంధ్రతాత్పర్యము	...	0	8
కాలామృతము, సటీక, మేలుప్రతి	...	1	4
బృహజ్జాతకము ఆంధ్రటీకాతాత్పర్యసహితము, చక్కనిప్రతి, నూతన ముద్రితము	...	2	0
ముహూర్తదర్పణము, సటీక, చక్కనికూర్పు	...	0	14
షోడశ ప్రశ్నరత్నావళి, కెపోలియర్ అనుష్ఠించిన ప్రశ్నగ్రంథము నకు తెనుగు.	...	0	3
ఛప్పన్నము, ప్రశ్నశాస్త్రము, ఆంధ్రతాత్పర్యసహితము	...	0	6
నక్షత్రచూడామణి, చక్కనిప్రతి.	...	0	6
సర్వార్థచింతామణి	...	0	8
లఘుతాచకము, సాంధ్రతాత్పర్యము	...	0	12
భృగుసూత్రములు ,,	...	0	6
భావార్థచంద్రిక ,	...	0	8
వృద్ధపరాశరము ,,	...	0	10
కేరళీప్రశ్నము ,,	...	0	3
మయవాస్తువు ,,	...	0	3
వాస్తుసర్వస్వము ,,	...	0	4
ఐనమాల (ఐన్షణి) ,,	...	0	3

		ప్రతి	రూ.	ఆ.
సనత్కుమార గృహవాస్తుపు, సాంధ్రతాత్పర్యము	...		0	3
స్వప్నశాస్త్రము ,,	...		0	3
గాళిశాస్త్రము తెనుఁగు	...		0	2
సాముద్రికశాస్త్రము, సటీక	...		0	4
అష్టకవర్గ, సాంధ్రతాత్పర్యము.	...		0	4
శకునశాస్త్రము (శిఖినరసింహశతకము), తాత్పర్యసహితము			0	4
సారావళి, సాంధ్రతాత్పర్యము	...		3	0
ఆయుర్ధరత్నసిద్ధాంజనము,,	...		0	14
ఆపరోక్షానుభూతి, సాంధ్రతాత్పర్యము, చిన్నసైజు	...		0	2
అద్వైతపంచరత్నమ్	...		0	2
అద్వైతోపదేశపంచరత్నములు (సాధనపంచకము)	...		0	2
అద్వైతానుభూతి, ఆంధ్రతాత్పర్యవివరణసహితము	...		0	2
ఆత్మబోధము, సటీక, చక్కనికూర్పు	...		0	4
ఆత్మపూజ ,,	...		0	1
ఆత్మవిద్యావిలాసము,సటీక	...		0	6
ఆత్మానాత్మవివేకము ,,	...		0	4
ఉత్తరగీతా, సటీక, చిన్నసైజు, మంచికాకితములు	...		0	12
భగవద్గీతలు, మూలముమాత్రము, చిన్నసైజు	...		0	6
,, ఆంధ్రతాత్పర్యసహితము, చక్కనికూర్పు			1	4
,, ,, చిన్నసైజు [redacted]	...		0	10
,, అనిబిసెంటుగారి ఇంగ్లీషు తర్జుమాతో	...		0	8
,, శ్రీరామచంద్ర సరస్వతీకృత ఆంధ్రటీకాతాత్పర్య సహితము, మత త్రయ భాష్యములనుండి అనేకఅంశములందు చేర్చిశ్లోకానుక్రమణికతోముద్రింపఁబడినది	...		2	12
,, శంకరభాష్యము, (సంస్కృతము)	...		1	0
,, మేలుప్రతి	...		1	8
,, రామానుజభాష్యము (సంస్కృతము)			1	4
వారిమోడే స్తవము, సటీక, చక్కనికూర్పు	...		0	4
అమృతబిందూపనిషత్తు, సాంధ్రతాత్పర్యము	...		0	2
అద్వయతారకోపనిషత్తు ,,	...		0	2

		ప్రతి	1-కి	రూ.	అ.
జాబాల్యుపనిషత్తు, సాంధ్రతాత్పర్యము		...		0	2
అథర్వశిఖోపనిషత్తు	,,	...		0	2
ఆత్మబోధోపనిషత్తు	,,	...		0	2
ఆరుణేయ్యుపనిషత్తు	,,	...		0	3
ఈశావాస్యోపనిషత్తు	,,	...		0	4
ఐతరేయోపనిషత్తు	,,	...		0	8
కేనోపనిషత్తు	,,	...		0	4
కృష్ణోపనిషత్తు	,,	...		0	3
గర్భోపనిషత్తు	,,	...		0	2
తైత్తిరీయోపనిషత్తు, ఆంధ్రటీకాతాత్పర్య వివరణసహా		...		3	0
ద్వాదశోపనిషత్తులు, తెనుఁగునవనము		...		3	0
నిరాలంబోపనిషత్తు, సాంధ్రతాత్పర్యము		...		0	2
పరమహంసోపనిషత్తు	,,	...		0	4
బ్రహ్మోపనిషత్తు	,,	...		0	2
ముక్తికోపనిషత్తు	,	...		0	8
మండలబ్రాహ్మణోపనిషత్తు	,,	...		0	3
యోగతత్త్వోపనిషత్తు	,,	...		0	3
వజ్రసూచికోపనిషత్తు	,,	...		0	2
వాసుదేవోపనిషత్తు	,,	...		0	2
శారీరకోపనిషత్తు	,,	...		0	2
స్కందోపనిషత్తు	,,	...		0	2
సర్వసారోపనిషత్తు	,,	...		0	2
కాదంబరి, క్రొత్తకూర్పు		...		1	0
కుమారసంభవము, సవ్యాఖ్యానము, మేలుప్రతి		...		0	14
డిటో సంస్కృతాంధ్రటీకాతాత్పర్యసహితము		...		1	8
గీతాగోవిందము, (అష్టపది) ఆంధ్రటీకాతాత్పర్యవివరణసహితము				1	4
నైషధము, సవ్యాఖ్యానము, 6సర్గలు		...		1	0
పుష్పబాణవిలాసము, సంస్కృతాంధ్రవ్యాఖ్యాసహా		...		0	4
పంచబాణవిజయము		...		0	4
ప్రహసనము, కాళిదాసకృతము		...		0	4